శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంపూర్ణగ్రంథావళి

రంగనాథరామాయణము

గ్రంథకర్త

గోన బుద్ధారెడ్డి

పరిష్కర్త

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

ప్రచురణ

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

2014

RANGANATHA RAMAYANAMU

By **Gona Buddha Reddy**

Edited by
Sri Veturi Prabhakara Sastri

T.T.D. Religious Publications Series No.1080

© All Rights Reserved

First Edition : 2014

Copies : 1000

Price.Rs.....

Published by

Sri M.G. Gopal I.A.S.
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati -517 501

D.T.P.
SVPSVP., T.T.D. Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams, Press.
Tirupati.

ఓం నమో వేంకటేశాయ

ముందుమాట

యం.జి. గోపాల్, ఐ.ఏ.ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తి.తి.దేవస్థానములు,
తిరుపతి.

తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన ధార్మికప్రచారంలో ఒక భాగంగా రామాయణ, భారత, భాగవతాది ఆధ్యాత్మిక, సాహిత్య, ధార్మిక గ్రంథాల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ముద్రించి ప్రజలకందించేందుకు తి.తి.దేవస్థానం ప్రయత్నం చేస్తున్నది. ఈ ధార్మికప్రచారభాగంలోనే అనేక ప్రాజెక్టులను నెలకొల్పింది. వాటిలో ఒకటి 'శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం".

సంస్కృతాంధ్రాల్లో గొప్ప పండితులైన శ్రీ శాస్త్రిగారు మద్రాసులోని ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారంలోను, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనసంస్థలోను పనిచేసే సమయంలో అనేక అముద్రిత తాళపత్ర గ్రంథాలను పరిశీలించి, పరిష్కరించినారు. అన్నమయ్య సంకీర్తనలను వెలుగులోనికి తీసుకొనివచ్చి, వెలికితీసి, వాటిని పరిష్కరించడంలోనూ, తాళపత్రగ్రంథాలను సేకరించి పరిరక్షించడంలోనూ, ప్రాచీనశిల్పకళాసంపదను సేకరించి శ్రీ వేంకంటేశ్వర మ్యూజియంను స్థాపించడంలోను శ్రీ శాస్త్రిగారు చేసిన నిర్విరామకృషి ప్రశంసనీయమైనది. శ్రీ శాస్త్రిగారు పరిష్కరించిన గ్రంథాలను శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం పక్షాన ఇప్పటికి సుమారు 20కి పైగా ముద్రించడం జరిగింది. ప్రస్తుతం శాస్త్రిగారిచే పరిష్కరింపబడిన గోనబుద్ధారెడ్డి రచించిన **రంగనాథరామాయణం** ప్రచురింపబడుతుంది.

వాల్మీకి రామాయణము ననుసరించి ఎందరో ప్రసిద్ధమైన కవులు తెలుగులో రామాయణాన్ని రచించినప్పటికి ద్విపదకావ్యంగా సులభశైలిలో రచించిన

రంగనాథరామాయణం లోకంలో పండిత పామరుల ప్రశంసల నందుకొని ఎంతో ప్రసిద్ధి పొందింది. ఈ రామాయణంలో యుద్ధకాండలో శ్రీ రాముడు ఇసుకతో శివలింగ ప్రతిష్ఠ చేయటం, సులోచనా పాతివ్రత్య మహిమ మొదలైనవి సంస్కృత, తెనుఁగు రామాయణాల్లో లేనివి ఎన్నో ఇందులో విపులంగా వర్ణింపబడ్డాయి. పాటగా పాడుకొనేవారికి, కావ్యంగా చదువుకొనేవారికి సమాదరపాత్రమై పండితులకేగాక పామరులకు కూడా ఉపయోగపడే సార్వజనీనమైన గ్రంథమిది. కావున తెలుగు సాహిత్యాభిమానులతో పాటు ప్రతిఒక్కరు తప్పక పఠించి ఆదరించగలరని ఆశిస్తున్నాను.

ఇంతటి బృహద్గ్రంథాన్ని పాఠకులకు అందించిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం అధికారులను అభినందిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో...

యం. జి. గోపాల్

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి.

విషయానుక్రమణిక

(రంగనాథరామాయణము)

విషయము	పుటలు
పీఠిక	I
అనుబంధపీఠిక	XXIII
(బాలకాండము)	
కృత్యవతరణిక	1
సంగ్రహరామాయణము	5
కథారంభము: అయోధ్యావర్ణనము	9
దశరథవైభవ వర్ణనము	9
పుత్త్రకామేష్టిచింత	10
ఋశ్యశృంగకథ	11
దశరథ యజ్ఞదీక్ష	15
శ్రీరామావతారము	21
దాశరథుల బాలక్రీడలు	21
విశ్వామిత్రాగమనము	23
విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులఁదోడ్కొని పోవుట	25
తాటకాహననము	28
రామునకు విశ్వామిత్రుఁడస్త్రశస్త్రముల నిచ్చుట	30
విశ్వామిత్రాశ్రమగమనము	32
విశ్వామిత్ర యజ్ఞరక్షణము	34
మిథిలాప్రయాణము	35
సగర వృత్తాంతము	43
అమృతమథనకథ	51
మరుత్తుల కథ	53

వైశాలికుల వృత్తాంతము 54
గౌతమాశ్రమ వృత్తాంతము 56
మిథిలాగమనము 58
విశ్వామిత్ర ప్రభావము 59
శివధనుర్వృత్తాంతము 72
శివధుర్భంజనము 73
దశరథాహ్వానము 75
దశరథాన్వయక్రమము 77
జనకాన్వయక్రమము 79
సీతాకళ్యాణము 80
పరశురామ సమాగమము 86
అయోధ్యాప్రవేశము 89

అయోధ్యాకాండము

శ్రీరామపట్టాభిషేక సంకల్పము 95
మంథర దురాలోచనము 100
రామాభిషేక సన్నాహము 107
సుమంత్రుఁడు కైకనగరి కేఁగుట 108
సుమంత్రుఁడు రాముసన్నిధి కేఁగుట 108
రాముఁడు కైకనగరి కేఁగుట 109
కైక తనవాంఛితము రామున కెఱిఁగించుట 109
రాముఁడు కౌసల్యనగరి కేఁగుట 111
లక్ష్మణప్రకోపము 113
రాముఁడు లక్ష్మణుని యుద్రేకముడిగించుట 114
రాముఁడు కౌసల్యనోదార్చుట 115
రాముఁడు సీత కెల్ల వృత్తాంతము నెఱిఁగించుట 117
సీతాలక్ష్మణుల రామానుగమన నిశ్చయము 118

రామలక్ష్మణులు సర్వసంపదలు దానముచేయుట 119
రాముఁడు సీతాలక్ష్మణులతో దశరథు దర్శింప నేఁగుట 121
సీతారాములు నారచీరలు దాల్చుట 124
వసిష్ఠుఁడు కైకపైఁగోపగించుట 125
దశరథుఁడు కైకను దెగడుట 126
రాముఁడు దశరథు నూరార్చుట 126
కౌసల్య సీతను దీవించుట 127
రామాదులు సుమిత్రను దర్శించుట 127
రామాదుల యరణ్యప్రయాణము 128
గుహదర్శనము 131
జటాధారియై రాముఁడు సుమంత్రుని వీడ్కొనుట 132
రామాదులు గంగదాటి యరణ్యములకేఁగుట 133
శ్రీరామాదులు చిత్రకూటమునఁబర్ణశాలలోనుండుట 134
కాకాసురకథ 135
సుమంత్రుఁడయోధ్యకు వచ్చుట 135
దశరథుఁడు పూర్వశాపముఁగౌసల్యకెఱిఁగించుట 137
దశరథ నిర్యాణము 142
భరతునిఁబిలిపించుట 144
భరతుఁడు రాముసన్నిధికేఁగుట 148
భరతుఁడు భరద్వాజాశ్రమముఁజేరుట 150
భరతుఁడు రాముని దర్శించుట 153
పాదుకాప్రదానము 160

అరణ్యకాండము

అత్ర్యాశ్రమగమనము 165
దండకారణ్యప్రవేశము 166
విరాధవధ 166

శరభంగాశ్రమగమనము	168
సుతీక్ష్ణాశ్రమాదిగమనము	169
అగస్త్యవృత్తాంతము	172
అగస్త్యాశ్రమగమనము	173
జటాయుదర్శనము	174
పంచవటీప్రవేశము	174
హేమంతవర్ణనము	174
జంబుమాలివృత్తాంతము	176
శూర్పణఖావృత్తాంతము	179
ఖరదూషణాదిహననము	183
లంకలో నకంపన రావణ సంభాషణము	191
మారీచ హితబోధ	192
రావణునితోఁజుప్పనాతి మొఱ్ఱ	192
రావణుఁడు మఱల మారీచుకడ కేఁగుట	194
మారీచ పునర్బోధము	195
మారీచమాయామృగము	197
రాముఁడు మాయామృగము వెంటాడుట	199
సీతాపహరణము	202
జటాయుయుద్ధము	206
లంకలో సీత నుంచుట	209
శ్రీరామదుఃఖము	210
జటాయుమరణము	217
కబంధహననము	219
శబరీ సందర్శనము	220
ఋశ్యమూకగమనము	222

కిష్కింధాకాండము

పంపాసరోవర్ణనము	227
సుగ్రీవసఖ్యము	229
సుగ్రీవుఁడు సీతనగలను రామునకొసఁగుట	232
వాలిసుగ్రీవుల కలహకథ	234
వాలిసుగ్రీవుల ద్వంద్వయుద్ధము	238
వాలిని దార వారించుట	240
వాలి రామాస్త్రహతుఁడగుట	242
వాలి రామునిదూఱుట	243
తారశోకించుట	246
వాలి సుగ్రీవునకు బుద్ధులుగఱపి హేమదామమిచ్చుట	248
రాముఁడు సుగ్రీవునిఁగిష్కింధకుఁబట్టముగట్టుట	249
రాఘవులు మాల్యవంతము చేరుట	250
వర్షాకాలవర్ణనము	251
లక్ష్మణుఁడు కిష్కింధకుఁబోవుట	253
సుగ్రీవుఁడు కపియూథములతో మాల్యవంతముఁజేరుట	256
సీతాన్వేషణకై సుగ్రీవుఁడు వానరులఁబంపుట	258
రాముఁడంగుళీయకమును హనుమకొసగుట	259
వానరులు కండుమహర్షి యాశ్రమమునకుఁబోవుట	262
హనుమదాదులు స్వయంప్రభచే సత్కృతులగుట	263
సీత గానమికి వానరులు పలవించుట	264
సంపాతి సందర్శనము	265
సీతజాడను సంపాతి వానరులకెఱిఁగించుట	267
వానరులు తమతమ పరాక్రమముల నంగదునకెఱిఁగించుట	268
సముద్రలంఘనమునకై జాంబవంతుఁడు హనుమంతునిఁ బ్రోత్సహించుట	270

హనుమంతుని సముద్రలంఘనము: మైనాక సందర్శనము 271

సుందరకాండము

లంకాప్రవేశము 277
లంకిణి హనుమనడ్డగించుట 278
హనుమ లంకనంతయు వెదకుట 279
హనుమ రావణాంతఃపురము ప్రవేశించుట 280
హనుమ రావణుని క్రీడారామముఁబ్రవేశించుట 282
సీతఁగానమికి హనుమ దురపిల్లుట 283
హనుమ సీతనుగాంచుట 284
రావణుఁడు సీతయొద్దఁబ్రలాపించుట 286
సీత రావణునిదూఱుట 288
మందోదరి రావణునకు హితోపదేశముచేయుట 289
దానవాంగనలు సీతనుబాధించుట 290
సీతపనవుట 290
త్రిజటా స్వప్నవృత్తాంతము 291
హనుమరాఘవులవృత్తాంతము సీత కెఱిఁగించుట 293
అంగుళీయకప్రదానము 294
సీతా ప్రతిసందేశము 298
మారుతి తనవిశ్వరూపము సీతకుఁజూపుట 299
అశోకవన విధ్వంసము 299
రాక్షసులను హనుమ మడియించుట 300
అక్షయకుమారుఁడు హనుమపై నెత్తివచ్చుట 305
ఇంద్రజిత్తుచే హనుమ బంధింపఁబడుట 307
హనుమ తనరాక రావణునకెఱిఁగించుట 309
దూతఁజంపరాదని విభీషణుఁడు రావణు వారించుట 310
లంకాదహనము 310

హనుమ యంగదాదులఁగూడుట 314
మధువనమందు వానరులు విహరించుట 315
సీతాకుశలవృత్తాంతమును రామున కెఱిఁగించుట 317

యుద్ధకాండము

శ్రీరాముఁడు హనుమఁగొనియాడుట 323
లంకావైభవమును హనుమ రామునకెఱిఁగించుట 324
కపిసేనలు బయలువెడలుట 327
రాముఁడు మహేంద్రాద్రినుండి సముద్రముఁగాంచుట 329
సాయంసంధ్యాది వర్ణన 330
రావణుఁడు మంత్రులతో నాలోచించుట 332
దనుజసైనికులు బీరములువల్కుట 333
విభీషణుఁడు రాక్షసవీరులకు హితముపదేశించుట 334
విభీషణుఁడు రావణునకు హితోపదేశ మొనర్చుట 336
రావణుఁడు కుంభకర్ణునకు సీతానయనమెఱిఁగించుట 338
ఇంద్రజిత్తు తన పరాక్రమమును విభీషణునకుఁ దెల్పుట 341
ఇంద్రజిత్తుబీరములను విభీషణుఁడు గర్హించుట 342
రావణుఁడు విభీషణుఁబురి వెడలనడచుట 342
విభీషణుఁడు మాతృమందిరమున కేఁగుట 345
విభీషణ శరణాగతి 347
విభీషణు యోగ్యతను హనుమ రామునకెఱిఁగించుట 349
విభీషణస్తోత్రము 350
త్రికూటాచలోత్పత్తి కథనము 351
రావణువైభవమును విభీషణుఁడు రామున కెఱిఁగించుట 352
రాముఁడు విభీషణుని లంక కభిషిక్తునిఁజేయుట 354
శుకసందేశము 355
దర్భశయనము 356

రాముఁడబ్ధిపై బ్రహ్మాస్త్రము ప్రయోగించుట	357
సముద్రుఁడు రామునిఁబ్రార్థించుట	360
సేతుబంధనము	362
చంద్రోదయ వర్ణనము	364
రాముఁడు సేతువుఁగాంచి సంతసించుట	367
రాఘవులు సువేలాద్రి కేఁగుట	369
కైకసి రావణునకు నీతిగఱపుట	369
అతికాయుని హితోపదేశము	372
శుకసారణులు రాముసేనలఁజూచి వచ్చుట	372
సారణుఁడు పేర్పేర వానరవీరుల రావణుని కెఱిఁగించుట	374
మాయాశిరోధనువులఁజూపి రావణుఁడు సీతను వెఱపించుట	380
మాల్యవంతుని హితోపదేశము	383
రాఘవులు సువేలాద్రినుండి లంకఁజూచుట	384
రావణుసుగ్రీవుల మల్లయుద్ధము	386
వానరులు లంకలోఁబ్రవేశించుట	388
అంగదు రాయబారము	390
రావణుఁడు తన వైభవమును మెఱయించుట	392
రాముఁడు రావణుచామరాదులపై నస్త్రప్రయోగమొనర్చుట	395
రాముని ధనుర్విద్యాకౌశలమును రావణుఁడు గొనియాడుట	396
వానరులు లంకను విధ్వంసమొనర్చుట	397
దనుజవానరుల సంకులసమరము	398
యుద్ధభూమి వర్ణన	402
ఇంద్రజిత్తు మాయాయుద్ధమొనర్చుట	405
నాగపాశబద్ధులగు రాఘవులఁజూచి సీత శోకించుట	408
త్రిజట సీతనూఱడించుట	410
రాముఁడు మూర్ఛదేఱి లక్ష్మణునికై వాపోవుట	411

విభీషణాంగదులు వానరులకు ధైర్యముగొల్పుట	412
నారదాగమనము	414
వైనతేయాగమనముచే రాఘవులు నాగపాశ విముక్తులగుట	415
ధూమ్రాక్షుని యుద్ధము	417
అకంపనుని యుద్ధము	419
మహాకాయుని యుద్ధము	421
వానరరాక్షసుల భీకరసమరము	422
అంగదుఁడు మహాకాయుని మడియించుట	423
ప్రహస్తుని యుద్ధము	429
నీలుఁడు ప్రహస్తుని మడియించుట	432
మందోదరి హితోపదేశము	433
మందోదరి హితోపదేశమును రావణుఁడు తిరస్కరించుట	434
రావణుని ప్రథమయుద్ధము	435
విభీషణుఁడు దనుజనాయకులఁబేర్పేర రామున కెఱిఁగించుట	437
హనుమ రావణునితో యుద్ధమొనర్చి మూర్ఛిల్లుట	440
నీలుఁడు రావణునితోఁబోరుట	441
రావణుఁడు బ్రహ్మశక్తిచే లక్ష్మణుఁగూలనేయుట	443
హనుమ రావణుని నేలఁగూలఁబొడుచుట	444
రామరావణుల మొదటిసమరము	444
రావణుఁడు చిన్నవోయి లంకకు మరలుట	445
దనుజులు కుంభకర్ణుని నిద్ర మేల్కొలుపుట	446
రాఘవులు దండెత్తుటవిని కుంభకర్ణుఁడు కుపితుఁడగుట	449
కుంభకర్ణుని శాపవృత్తాంతము	452
కుంభకర్ణ హితోపదేశము	454
కుంభకర్ణోపదేశమును రావణుఁడు తిరస్కరించుట	456
కుంభకర్ణుఁడు ప్రగల్భములు పలుకుట	458

కుంభకర్ణుఁడు యుద్ధమునకు వెడలుట	460
కుంభకర్ణుఁడనికేఁగునపుడు దుశ్శకునములు పొడసూపుట	461
వానరకుంభకర్ణుల యుద్ధము	461
హనుమ కుంభకర్ణునితోఁబోరుట	465
సుగ్రీవుఁడు కుంభకర్ణునితోఁబోరి మూర్ఛిల్లుట	467
అవశుఁడై పడిన సుగ్రీవునిఁగుంభకర్ణుండు లంకకుఁగొంపోవుట	468
సుగ్రీవుఁడు మూర్ఛదేరి కుంభకర్ణుని వికృతునిఁగావించుట	469
కుంభకర్ణుఁడు వానరులఁజంపుట	469
విభీషణకుంభకర్ణుల ప్రసంగము	472
శ్రీరాముఁడు కుంభకర్ణునిఁజంపుట	473
కుంభకర్ణుఁని మరణమునకై రావణుఁడు శోకించుట	477
రావణు నూఱడించి త్రిశిరఃప్రభృతు లని కేఁగుట	477
వానరు లసురవీరులతోఁదలపడుట	480
అంగదుఁడు నరాంతకుఁజంపుట	482
దేవాంతకత్రిశురు లంగదుఁదలపడుట	483
హనుమదాదులు త్రిశిరఃప్రభృతులఁజంపుట	484
అతికాయుని వృత్తాంతము	487
అతికాయుఁడు బీరములు పల్కుట	488
లక్ష్మణుఁడతికాయునిఁజంపుట	490
ఇంద్రజిత్తు ద్వితీయయుద్ధము	493
ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముచే రామాదుల మూర్ఛనొందించుట	496
హనుమ యోషధీశైలముఁదెచ్చి మూర్ఛితులఁదేర్చుట	499
వానరులు లంకఁగాల్చుట	501
కుంభనికుంభులు యుద్ధమునకు వెడలుట	504
సుగ్రీవుఁడు కుంభుని మడియించుట	508
మకరాక్షుని యుద్ధము	509

రాముఁడు మకరాక్షు సంహరించుట	510
ఇంద్రజిత్తు తృతీయయుద్ధము	511
ఇంద్రజిత్తు హోమమొనర్చి కృత్తియను శక్తివడయుట	512
రాముఁడాగ్నేయాస్త్రముచే నింద్రజిత్తు మాయ మాయించుట	514
ఇంద్రజిత్తు యాగమొనర్చి రథము వడయుట	517
ఇంద్రజిత్తు మాయాసీతను దెచ్చి తలదఱుగుట	520
ఇంద్రజిత్తు నికుంభిలయాగ మొనర్చుట	522
లక్ష్మణుశోకము	523
ఇంద్రజిత్తు మాయను విభీషణుఁడు రాఘవుల కెఱిఁగించుట	524
లక్ష్మణుఁడు యుద్ధమునకు వెడలుట	526
నికుంభిల హోమవిఘ్నము	527
లక్ష్మణేంద్రుజిత్తుల పరస్పరాధిక్షేపణము	528
ఇంద్రజిల్లక్ష్మణుల ద్వంద్వయుద్ధము	530
లక్ష్మణునిచే నింద్రజిత్తు మడియుట	534
ఇంద్రజిన్మరణమునకు రావణుఁడు శోకించుట	538
రావణుఁడు సీతఁజంపఁబోవుట	540
రావణుఁడు మూలబలమును బంపుట	541
హనుమదాదులు యుద్ధమునకు వానరులఁబ్రోత్సహించుట	545
రాక్షసస్త్రీలు రావణుని నిందించుట	547
రావణుని ద్వితీయయుద్ధము	549
సుగ్రీవునిచే విరూపాక్షాదులు మడియుట	553
రావణుఁడు రాఘవులపైఁగవియుట	556
రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట	559
విభీషణాద్యుపదేశములఁదలఁచి రావణుఁడు చింతించుట	561
లక్ష్మణు మూర్ఛకు రాముఁడు శోకించుట	563
సంజీవనికై హనుమ ద్రోణాద్రికరుగుట	565

కాలనేమి కథ	566
మకరి హనుమఁగబళించుట	569
ధాన్యమాలినికథ	570
కాలనేమిహననము	572
చిత్రసేనాదులుహనుమనడ్డగించుట	574
భరతుని స్వప్నము	575
మాల్యవంతుఁడు హనుమతోఁబోరుట	576
లక్ష్మణునికై రాఘవుఁడు శోకించుట	578
హనుమ ద్రోణాద్రిఁగొనివచ్చుట	580
సంజీవకరణిచే లక్ష్మణుఁడు మూర్ఛదేఱుట	581
రావణుఁడు శుక్రునొద్ద మొఱవెట్టుట	584
పాతాళహోమము	585
అంగదుఁడు మందోదరిని రావణునొద్ద కీడ్చుకొనివచ్చుట	588
రాఘవుమాహాత్మ్యము మందోదరి రావణున కెఱిఁగించుట	590
రావణుని తృతీయయుద్ధ ప్రస్థానము	593
ఖడ్గరోముఁడాదిగా రాక్షసులు వానరవీరులతోఁబోరి మడియుట	596
ఇంద్రుఁడు మాతలిచే రామునకు రథమంపుట	598
రాముఁడు రావణుని బాణములకుఁబ్రతిబాణము వేయుట	600
రావణుఁడు రామునిపై శూలము ప్రయోగించుట	601
రామున కగస్త్యుఁ డాదిత్యహృదయముపదేశించుట	602
రామరావణుల పరస్పరాధిక్షేపణము	603
రావణుఁడు మూర్ఛిల్లుట	605
రాముఁడు రావణు కరచరణముల ఖండించుట	608
ఆగ్నేయాస్త్రప్రయోగముచే రాముఁడు రావణు నిస్సత్త్వునిఁజేయుట	611
బ్రహ్మాస్త్రముచే రావణుఁడు మడియుట	612

విభీషణశోకము	614
పడియున్న రావణునొద్దకు మందోదరి వచ్చుట	615
మందోదరీ విలాపము	617
రాముఁడు విభీషణునిచే రావణునకుఁబ్రేతకృత్యములు చేయించుట	619
విభీషణ పట్టాభిషేకము	620
రాము విజయమును హనుమ సీత కెఱిఁగించుట	621
రామ నియోగముచే విభీషణుఁడు సీతఁదోడ్కొనివచ్చుట	623
సీతయగ్నిప్రవేశము	625
సీతాపరిగ్రహణము	627
దశరథసందర్శనము	628
దివిజాభినందనము	629
పుష్పకారోహణము	630
రాఘవుఁడు సీతకుఁబ్రయాణదృశ్యవిశేషములఁజూపి చెప్పుట	632
భరద్వాజునాతిథ్యము	635
హనుమఁభరతునకు రాఘవులసేమ మెఱిఁగించుట	638
భరతుని ప్రత్యుద్గమనము	641
అయోధ్యాప్రవేశము	644
పట్టాభిషేకము	646
ఆప్తసంప్రీణనము	648

అనుబంధము-1

బాలకాండము

అయోధ్యాకాండము

అరణ్యకాండము

కిష్కింధాకాండము

సుందరకాండము

యుద్ధకాండము

అనుబంధము-2

బాలకాండము
అయోధ్యాకాండము
అరణ్యకాండము
కిష్కింధాకాండము
సుందరకాండము
యుద్ధకాండము

పీఠిక

ఈ రామాయణము రచించినకవి గోన బుద్ధారెడ్డి. తన తండ్రి విట్ఠలధరణీశుని పేర దీనిని వెలయించి రంగనాథరామాయణమని పేరిడెను. ఈ యంశము గ్రంథావతారికలో శిలాశాసనమువలె నుదాహరింపఁబడి యున్నను, ఈ గ్రంథ కర్తృత్వము వివాదగ్రస్తమగుట శోచనీయము. గ్రంథకాల కర్తృత్వాదినిర్ణయమునకు అక్కరకు వచ్చు సాధనములలో గ్రంథస్థనిదర్శనము పరమసాధనము. గ్రంథాంతరనిదర్శనములు దాని యభావమున అనుమాన ప్రమాణములుగాఁ బర్యాలోచింపఁదగినవేకాని, దానివలె స్వతఃప్రమాణములుగా గ్రహింపఁదగినవికావు. ఈ ధర్మము నుజ్జగించి కొందఱీ రామాయణ రచనాఖ్యాతిని రంగనాథుఁడను నొక కవికి నంటఁగట్టఁజూచుచున్నారు. వాల్మీకి రామాయణమును వాల్మీకియు, భాస్కరరామాయణమును భాస్కరుఁడును వలె, ఈ రామాయణమును రంగనాథుఁడు రచించుటచేతనే రంగనాథ రామాయణమను పేరు వచ్చినదని వారి వాదము. ఆ రంగనాథుఁడు గోన బుద్ధారెడ్డికిఁగవి యశమును సమకూర్పఁదలఁచి, యవతారికలో నాతనిపేరు పెట్టినను, సత్యము దాఁగదు కనుక రంగనాథుని పేరనే ఈ గ్రంథము జగత్ప్రసిద్ధమైనదని వారొక చిత్రమైన యుక్తి చెప్పుదురు. అట్లేకానిచో బుద్ధరామాయణమనియో విట్ఠల రామాయణమనియో పేరుండవలెనుగాని, రంగనాథరామాయణమను పేరెట్లు పొసఁగునని యెదురు సవాలు వేయుదురు. "ఎవరయా? ఈ రంగనాథుఁడ"ని ప్రశ్నింతుమేని, యాతనిని బేర్కొన్న కొన్నియైతిహ్యములను లక్షణగ్రంథములను జూపి యా రంగనాథుఁడే యీ రామాయణ కర్తయని బోడితలకు మోకాలికి ముడిపెట్టుదురు. ఎంత చిత్రమిది! రంగనాథుఁడను నొక కవి ఆంధ్రకవిలోకమున నుండవచ్చును. ఆతఁడే యీ రామాయణకర్తయనుట యెట్లు? ఏ లాక్షణికుఁడేని యీ రామాయణము రంగనాథునిదే యని యుదాహరించి యుండవచ్చును. ఆ లాక్షణికులు లక్ష్యసంగ్రహపరాయణులేకాని చరిత్రపరిశోధకులుకారు. వారి కా పరిశోధనతోఁ బ్రసక్తిలేదు. బహుగ్రంథపరిశీలకుఁడని పేరువడసిన అప్పకవికే యా లోపముగలదు. ఇంతకును, ఈ తొట్రుపాటంతయు గ్రంథనామమునకు

నుపపత్తి కుదుర్చుటకే కదా! అగుచోఁ బ్రత్యక్షముగా గోచరించు నాధారములఁ బురస్కరించుకొని యీ పేరు సమర్థింపఁ జూడవలెనుగాని, వానిని ద్రోసిపుచ్చి సత్యమునకు దూరము తొలఁగిపోనేల? ఈ గ్రంథము బుద్ధభూవిభుఁడు రచించెను. తన తండ్రి విట్ఠలునిపేర వెలయించెను. గ్రంథమున గోచరించు నాధారములివి. **"వెలయించుట"** యనఁగా నాతనిపేర రామాయణమును బిలుచుట. ఈ యర్థమే యా తండ్రికొడుకుల యిరువురిమనస్సులందును గలదని యీ క్రింది పంక్తులు ఘోషించుచున్నవి.

"భూమిఁగవీంద్రులు బుధులును మెచ్చ
రామాయణంబు పురాణమార్గమునఁ
దప్పక నా పేరఁదగ నంధ్రభాషఁ
జెప్పి ప్రఖ్యాతంబు సేయింపు మూర్వి" (పుట. 4)

"పనిపూని యరిగండ భైరవుపేర
ఘనుపేర మీసరగండనిపేర
లలితనిర్మలగుణాలంకారుపేర
నలఘు నిశ్చలదయాయతబుద్ధిపేర
నాతతకృతిపేర నతిపుణ్యుపేర
మా తండ్రి విట్ఠలక్ష్మాపాలుపేర
.....
.....
.....శ్రీరాముచరిత
మొప్పఁజెప్పెద." (పుట. 4)

ఈ యర్థమున దీనికి విట్ఠలరామాయణమనియో విట్ఠలనాథరామాయణ మనియో పేరుండఁదగును. అటులలేదు. రంగనాథరామాయణమనియున్నది. ఇటులున్నను విట్ఠలుపేరనే **వెలయించుట**యే యగునేమో మన మాలోచింప వలయును. అగుననియే యొక యూహచే నాకుఁ దోఁచుచున్నది. విట్ఠలుని పూర్తిపేరు "పాండురంగవిట్ఠలనాథుఁ"డై యుండవచ్చును. దీనిలో నుచ్చారణ

సౌలభ్యముగల 'రంగనాథ'యను నేకదేశమును రామాయణ శబ్దమునకు లగించి కవి, 'రంగనాథ రామాయణ'మని కర్ణపేయమైన పేరు పెట్టియుండవచ్చును. 'నామైకదేశే నామగ్రహణం' శాస్త్రసమ్మతమేకదా! అథవా **వెలయించుట** యనఁగాఁ గృతియిచ్చుట యగునేని, తండ్రికిఁ గృతియిచ్చిన యీ కావ్యమును ధర్మపురి, లేపాక్షి రామాయణములవలె నే క్షేత్రదేవతాపరముగనో కవి పిలిచియుండవచ్చును. ఈ రెంటిలో మొదటిపక్షమే నాకు బలవత్తరముగాఁదోఁచుచున్నది.

మొదలు, రంగనాథరామాయణమన్న పేరు తొల్లింటినుండియుఁగలదా? మధ్యకాలమున వచ్చినదా? నడుమవచ్చినదని చెప్పసాహసించువారెవరును నుండరు. ఉన్నచోఁ దొలినాఁటిపేరేమై యుండునని యడిగినపుడు చెప్పలేరు సరిగదా, యూహింపనైనను నూహింపలేరు. అదిగాక, యెంతప్రయత్నించి ప్రచారము చేసినను నడుమవచ్చినపేరులు తొల్లింటివానిని దుడిచివేయలేవు. కావున నీ గ్రంథమునకు మొదటినుండియు రంగనాథరామాయణమనియే పేరు. రంగనాథుఁడు రచించుట చేతనే రంగనాథరామాయణమయ్యెనేని యాతని యశము తన కాపాదించుకొన్న బుద్ధారెడ్డి తన దుష్కార్యమును యుగాంతరముల దనుక మూదలించుచుండెడి యీ పేరున కెట్లంగీకరించియుండును. మఱి తన కీర్తి నాతనికి ధారపోసిన రంగనాథుఁడు ఆత్మవంచనకును మిత్రవంచనకును బాల్పడి తన పేరనే గ్రంథమెటుల వెలయించి యుండును.

అదిగాక, **"ఆతతకృతిపేర నతిపుణ్యుపేర, మా తండ్రివిట్ఠలక్ష్మాపాలుపేర"** అనెడి పంక్తి విట్ఠలుని పుత్రుఁడుతప్ప మఱెవ్వఁడు వ్రాయఁగలఁడు.

ఇంకొక సంగతి. ఈ బుద్ధారెడ్డి కొడుకులు, కాచవిభుఁడు, విట్ఠలుఁడు, అనువారు, ఈ రామాయణ పరిశిష్టభాగమగు నుత్తరకాండను రచించి దానికి రంగనాథ రామాయణమనియే పేరిడిరి. రంగనాథునిబట్టియే రంగనాథ రామాయణ మయ్యెనేని ఈ రంగనాథుఁడే యా తరమువఱకు బ్రతికియుండి వారికిని దన కవితాతపస్సును ధారపోసెననుట హాస్యాస్పదము కాదా!

కావున, రంగనాథరామాయణము రంగనాథకృతముకాదు. రాజకర్తృకము లైన గ్రంథములలో, ఆముక్తమాల్యదకును దీనికిని మాత్రమే యిట్టి దుష్కీర్తి

యాపాదింపఁబడినది. నన్నెచోడుఁడు, రఘునాథుఁడు, అనంతభూపాలుఁడు మొదలగు రాజకవుల నెవరిని శంకింపని విమర్శకులు, బుద్ధారెడ్డి, కృష్ణదేవ రాయలను మాత్రమే శంకించి వారి యశము నితరులపరము చేయఁజూచుట వింతలలో వింత.

అవతారికలోఁగవివర్ణించుకొన్న యాతని వంశవృక్ష మీ క్రిందిరీతిగానున్నది:–

గోన కాటభూపతి
|
రుద్రభూపతి
|
బుద్ధభూపతి
|
విట్ఠలుఁడు
|
బుద్ధభూపతి (రామాయణకర్త)

వీరు భూవిభులనియు భూపతులనియు వ్యవహరించుకొనుట రాచరికమును బట్టి. పుట్టుకచే రెడ్డికులజులు. వీరు వేయించిన శాసనములలో ఈ విషయము స్పష్టముగా నున్నది. కాకతీయాంధ్రచక్రవర్తులకు వీరు సామంతులై యిప్పటి నిజాముమరాష్ట్రములోని రాయచూరు ప్రాంతముల నేలుచుండిరి. ఈ వంశములో రామాయణకర్తయగు బుద్ధారెడ్డి యెప్పటివాఁడో సరిగా నిర్ణయించుటకుఁ దగిన యాధారము లీ గ్రంథమునఁగాని ఉత్తరకాండమునఁగాని లేవు. అయ్యెడ శాసనములే శరణ్యము. ఈ వంశ్యనామచిహ్నితములైన శాసనములు, క్రీ.శ. పదమూడవ శతాబ్దివి, మూఁడు కానవచ్చుచున్నవి. వానిలో రెండింటికి [1]బూదపూరు శాసనములనిపేరు. మూఁడవది [2]రాయచూరు శాసనము.

1. A Corpus of Inscriptions in the Telangana Districts of H.E.H. the Nizam's Dominions. No.50. PP140-141; no 51,pp. 142-149; no 52, pp. 152-157.

2. కాకతీయసంచిక: శాసనానుబంధము. 33వ శాసనము. ఈ శాసనాధారములను జూపిన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారికిఁ గృతజ్ఞత.

ఈ బూదపూరు శాసనములలో మొదటి దానినిబట్టి కాకతిగణపతిదేవచక్ర వర్తి సైన్యాధిపతులలో మల్యాల గుండదండాధీశుఁడను నతఁడొకఁడు కలఁ డనియు, నతఁడు గోన బుద్ధభూపాలుని పుత్రికయగు కుప్పమాంబకు భర్తయనియు దెలియుచున్నది. ఈ శాసనము క్రీ.శ.1259లోఁ బుట్టినది. రెండవ బూదపూరు శాసనము క్రీ.శ.1276లో, ఆ కుప్పమాంబికయే వేయించినది. అప్పటి కామె భర్త గుండదండాధీశుఁడు పరలోకగతుఁడైనట్లును, కుప్పమాంబిక లింగప్రతిష్ఠ చేసి భూదానాదులు కావించినట్లును దానిలో వివరింపఁబడియున్నది. దీని యందును కుప్పమతండ్రి గోన బుద్ధభూవిభుఁడుగానే పేర్కొనఁబడెను.

ఈ కుప్పమ రామాయణావతారికలోని వంశవృక్షమునఁగానవచ్చు బుద్ధ భూపతులిరువురిలో రంగనాథరామాయణకర్తయైన బుద్ధభూపతికేని ఆతని తాతయైన బుద్ధభూపతికేని పుత్రిక కావచ్చును. రామాయణకర్తకే కొమార్తె యయ్యె నేని యీ గ్రంథరచనాకాలము పదమూఁడవశతాబ్ది పూర్వార్థమై యుండును. ఎట్లనఁగా– క్రీ.శ. 1259 నాఁటికి అత్తింటకాఁపురముచేయుచు శాసనములోఁ బ్రస్తుతింపబడఁదగిన వయస్సులో నున్న కూఁతురుగల బుద్ధారెడ్డికి ఆనాఁటికిఁ గనీసము నలుబదియైదు సంవత్సరముల ప్రాయమైనను నుండవలయును. రామాయణ రచన నాఁటికాతఁడింకను జిన్నవాఁడు. రాజ్యమేలుచున్న తండ్రి యానతిని రామాయణరచన కుపక్రమించిన యా కుమారుని వయస్సు ముప్పది ముప్పదియైదు సంవత్సరములై యుండవచ్చును. ఈ యూహ నిజమగునేని యీ కవి క్రీ.శ.1210 ప్రాంతమున జనించి క్రీ.శ. 1240 ప్రాంతమున గ్రంథరచన చేసియుండును.

అటుగాక కుప్పమాంబ, రామాయణకర్త తాతకే కొమార్తె యనుకొన్నచోఁ దండ్రికి సమవయస్కురాలగు మేనత్తకంటె నీ కవి సుమారిరువదియైదు సంవత్సర ములు చిన్నవాఁడై యుండఁదగును. క్రీ.శ.1259 నాఁటికి శాసనములోఁ బ్రస్తుతింపఁబడిన కుప్పమకు నిరువదియైదు సంవత్సరములైనను వయస్సుండ వలయును. అప్పట్టున రామాయణ కర్త క్రీ.శ.1260 ప్రాంతమున జనించి, క్రీ.శ.1290–95 ప్రాంతమున గ్రంథము రచించియుండవలయును.

ఈ రెండింటిలో నాకు మొదటిపక్షమే సమంజసముగాఁ దోఁచుచున్నది- కుప్పమ రామాయణకర్తకుఁ గొమార్తెయని, రామాయణము క్రీ.శ. 1240 ప్రాంతమున రచింపఁబడినదని. ఏమన, ఈ పూర్వరామాయణ మాఱుకాండలు తనకంటె మున్నురచింపఁబడినవి కనుకనే ఉభయకవిమిత్రుఁడు తిక్కన, తెనుఁగున రామాయణమును బూర్తిచేయు తలంపుతో నుత్తరకాండను, ద్విపదగాఁ గాకున్నను, నిర్వచనోత్తరరామాయణమను పేరఁ బద్యకావ్యముగా రచించియుం డును. లేనిచో రామాయణ రచనాకుతూహలముగల తిక్కన యున్నట్లుండి పూర్వ కాండలనువదలి యుత్తరకాండనే చేపట్టవలసిన యావశ్యకతలేదు. ఈ నిర్వచనో త్తర రామాయణము క్రీ.శ. 1260 ప్రాంతమున రచింపఁబడినదని చరిత్రపరిశో ధకులు నిర్ణయించిరి. దాని పూర్వరచనమైన రంగనాథరామాయణము పైని చెప్పినట్లు క్రీ.శ. 1240 ప్రాంతమునఁబుట్టినదనుకొనుటలో విప్రతిపత్తి యేమియు నుండదని నా యభిప్రాయము.

అటుగాక రెండవపక్షమునుబట్టి యిది క్రీ.శ. 1290 ప్రాంతమునఁబుట్టెనేని, క్రీ.శ. 1320 ప్రాంతమునఁబుట్టిన భాస్కరరామాయణమునకుఁజాల సన్నిహిత ముగానుండును. ఆ పద్యరామాయణము ఈ ద్విపదరామాయణమునకు నించు మించు ఛాయవలె నడచినట్లు చూపఁగల గుర్తులనేకములుకలవు. అవన్నియు భాస్కరాదులకు బుద్ధారెడ్డియందుఁగల గౌరవమునకు సూచకములు. భాస్కరునివంటి ప్రౌఢకవిచే నట్టి గౌరవము పొందఁదగిన యీ ద్విపద, యానాఁ టికిఁబ్రాచీనగ్రంథముగా సుప్రసిద్ధికి వచ్చియుండవలయును గాని, యాతని కించుమించు సమకాలికమగుటమాత్రము తటస్థింపదు. సన్నిహితులకును సమకాలికులకును విద్యాస్పర్థలు మెండుగానుండునుగాని, యిట్టి గౌరవ ప్రపత్తు లుండుట యరిది. అందును సమానేతివృత్తములను రచించిన కవులలో, అది మఱియు శూన్యము. పాల్కురికి సోమనాథుని ద్విపద కావ్యములు, అర్వాచీన కాలమునఁ బద్యకావ్యములైనట్లుగనే, యీ రంగనాథరామాయణము సైతము, ఇంచుమించు నొక శతాబ్ది గడచినపిమ్మటనే యనుకరణయోగ్యమయ్యెనని తలంచుట సత్యదూరముకాదు.

ఈ యంశములన్నియుఁబర్యాలోచించి చూడఁగా గోనబుద్ధారెడ్డి యీ రామాయణము పదుమూఁడవశతాబ్ది పూర్వభాగముననే రచించినట్లు నిశ్చయింప వీలగుచున్నది.

ఈతని పుత్రులు రచించిన యుత్తరకాండలో వీరి వంశక్రమమును గూర్చి పొసఁగని వాక్యమొకటి కలదు. పూర్వరామాయణమునుబట్టి బుద్ధారెడ్డి తండ్రి పేరు విట్ఠలుఁడు. ఈ యుత్తరరామాయణమున నాతని పేరు గన్నక్షితీంద్రుఁడు (గన్నారెడ్డి) అని కలదు. దీనిని సమర్థించుటకు నూహతప్ప మఱియొక యాధారము లేదు. సంపన్న రెడ్డివంశములలో సాధారణముగాఁ బ్రతిపురుషునకును రెండేసి పేరులుండునఁట. ఒక పేరు గృహమునను, మఱియొకటి లోకమునను బ్రసిద్ధమై యుండునఁట. విట్ఠలునకుఁగూడ గన్నారెడ్డియని రెండవపేరుండియుండవచ్చును. లేదా బుద్ధారెడ్డి, విట్ఠల గన్నారెడ్లిరువురిలో నొకరు కన్నతండ్రియు మఱియొకరు పెంపుడు తండ్రియునైనఁగావచ్చును. నిరపాయమైన యీ స్వల్పవిషయమును మిషగాఁగైకొని యుత్తర రామాయణకర్తలు పూర్వరామాయణకర్తకుఁ బుత్రులేనా యని శంకించుట తప్పు. పూర్వరామాయణము రచించిన తమ తండ్రి బుద్ధ భూవిభుని యాదేశానుసారమే, తా ముత్తరకాండను బూర్తిచేసితిమని యీ సోదరకవు లెలుగెత్తి యుగ్గడించిరి. దీనిని కాదనుట యెట్లు?

"గోన కులార్ణవకువలయేశుండు
నా నొప్పు గోనగన్నక్షితీంద్రునకు
ననఘాత్మయగుచున్న నన్నమాంబికకుఁ
దనయుండు సాహిత్యతత్త్వకోవిదుఁడు
దాన ప్రసిద్ధుండు ధర్మశీలుండు
భూనుతాచారుండు బుద్ధభూవిభుఁడు
.....
.....
తెలుఁగున నొప్పఁగా ద్విపదరూపమున
నలిపూర్వరామాయణము మున్ను చెప్పి
.....
.....మము బిల్వఁబంచి
.....
.....

నా కులదీపకుల్ నా గుణాన్వితులు
నా కీర్తివర్ధనుల్ నా కూర్మిసుతులు
గాన నా పూనిన కథయెల్లజనులు
మానుగాఁగొనియాడ మధురవాక్యముల
నెమ్మిఁజెప్పుఁడు మీరు నిపుణులైయనుచు
మమ్ముఁబంచిన మేము మా తండ్రిప్రతిన
చిరకీర్తులెసఁగంగఁ జెల్లింపఁగనుట
పరమధర్మంబని భక్తితోఁగోరి
.....
.....
రామావతారంబు రమణీయమగుట
రాముపావనచరిత్రము దివ్యభాష
లోకానురంజన శ్లోకబంధములఁ
జేకొని వాల్మీకిఁజెప్పినజాడ
మా తండ్రి బుద్ధక్షమానాథు పేర
నాతత నృపకైరవాప్తుని పేర
ఘనుఁడు మీసరగండ కాచవిభుండు
వినుతశీలుఁడు పినవిఠలభూపతియు
నని జనుల్ మముగొనియాడంగ మేము
వినుత నూతనపద ద్విపదరూపమునఁ
బ్రాకటంబుగ నాంధ్రభాషనుజెప్పఁ
గైకొన్న యుత్తరకథయెట్టిదనిన" (ఉత్తరకాండావతారిక)

"భూసుతుఁడగు గోనబుద్ధభూవిభుని
సూను లుదారులు సుగుణభూషణులు
ఘనుఁడు మీసరగండ కాచభూవిభుఁడు
వినుతపుణ్యుండగు విట్ఠభూపతియు
రచియించి రుత్తరరామాయణంబు

రుచిరమై నిత్యమై రూఢిపెంపెసఁగ
నా చక్రవాళ శైలావనియందు
నా చంద్రతారార్కమై యొప్పుఁగాత." (కాండాంతము)

ఈ కాచవిట్ఠలవిభులు పూర్వరామాయణకర్తయైన బుద్ధభూవిభుని పుత్రులనియు, ఉత్తరకాండరచయితలనియు స్పష్టమేకదా. ఇఁక వీరిని గుఱించిన చరిత్రాంశము లింతకుమించి కానవచ్చుటలేదు. పైని పేర్కొన్న శాసనములలో మూఁడవదియైన రాయచూరుశాసనమున (క్రీ.శ.1294) "గన్నారెడ్డి విట్ఠలనాథులు' అను నిరువురి పేరులుదాహరింపఁబడియున్నవి. వారిలో గన్నారెడ్డికి "**కాకతీయ కటకసన్నాహరుద్రదేవ దక్షిణభుజాదండాది**" బిరుదములు కలవు. విట్ఠలుఁడా గన్నారెడ్డికి "**రాజ్యరక్షామణి.**"

"శ్రీమతు మీసియరగండ గోన గన్నయరెడ్డివారు వర్ధమానపురమందు సుఖసంకథావినోదంబున పృథివీరాజ్యంబు సేయుచుండగాను తద్రాజ్యరక్షామణియైన విట్ఠలనాథభూనాథుండు రాచూరిపట్టణ ప్రవేశాభిముఖుండై"

(రాయచూరు శాసనభాగము)

ఈ గన్నారెడ్డి విట్ఠలనాథులును, ఉత్తరకాండలోఁదాతమనుమలుగాఁ గానవచ్చు గన్నారెడ్డివిట్ఠలనాథులును నొక రేయనుటకుఁ దగిన యుపపత్తులులేవు. శాసనములోని విట్ఠలుఁడు గన్నారెడ్డికి రాజ్యరక్షామణి. ఉత్తరకాండకర్త విట్ఠలుఁడు గన్నారెడ్డికి మనుమఁడు. ఆ యిరువురే యీ యిరువురైనచో నంతటి దగ్గఱ బంధుత్వము శాసనమున విస్మరింపఁబడుట పొసఁగదు. అదిగాక తాతగారికి మనుమఁడు రాచరికమున రాజ్యరక్షామణి యనిపించుకొనఁదగినంతగా నండయై నిలిచెననుట సులువుగా నమ్మరానిది. ఒకవేళ నట్టి మనుమలుందురనుకొన్నను గొడుకులను గోల్పోయిన తాతలకు వార్ధకమునఁగుడిభుజములైయుండి యౌవరాజ్య సూచకమైన బిరుదమేదో వహింతురుగాని, యుద్యోగసూచకమైన రాజ్యరక్షామణి బిరుదము తాల్పరు. అందుచేత, వీరిరువురకును దూరబంధుత్వమేమైన నుండవచ్చును గాని, తాతమనుమలవరుసమాత్రములేదు. ఒకవేళ నీ విట్ఠలుఁడా విట్ఠలుఁడైనఁ గావచ్చునుగాని, యీ గన్నారెడ్డిమాత్ర మా గన్నారెడ్డి కాఁడు.

తెనుఁగునఁ గల రామాయణములన్నింటిలో రంగనాథరామాయణము మొదటిది. పుట్టువుచేతనేకాక గుణముచేతను నగ్రగణ్యమే. భాస్కరరామాయణము కొంతకుఁగొంత దీనినతిక్రమింపఁజూచినను దీని ప్రఖ్యాతి దానికి రాలేదు. దేశికవిత్వమును మెచ్చని మార్గాభిమానులు(Neo- Classists) ఈ ద్విపద కావ్యమును ద్రోసిపుచ్చి యా పద్యకావ్యమునే యాదరించినను దీని ప్రశస్తిని దానికిఁగొనితేఁ జాలకపోయిరి. భాస్కరరామాయణము బహుకర్తృకమగుటచేతను, అందును మల్లికార్జునభట్టాదులు భాస్కరునివంటి ప్రౌఢకవులు గాకపోవుటచేతను, ఆ రచన సర్వత్రసమముగా లేక, కొన్నిపట్టుల బాగుగాఁ, గొన్నిపట్టుల నోగుగా, అతుకులమారి కూర్పుగాఁబరిణమించినది. ఇఁక రంగనాథరామాయణమో, ఆద్యంతము నొకచేతి మీఁదనే ధారావాహినిగా నడచిన రచనయగుటచేత నట్టిలోటులేక ప్రతిప్రకరణ గుణాస్పదమై నెగడినది. మఱియు వాల్మీకి రామాయణమువలె నిదియు "పాఠ్యే గేయే చ మధుర" మై, పాటగాఁ బాడుకొనువారికిని, కావ్యముగాఁ జదువుకొను వారికిని సమాదరపాత్రమై, పండితులకే గాక పామరులకును వినియోగపడి సార్వజనీనమైన పేరును గడించినది. ఈ రామాయణములోని కొన్ని ప్రకరణములను బాటలుగాఁబాడు నారీమణు లిప్పటికిని గలరు. రామాయణకథా ప్రదర్శనములవేళఁ దోలు బొమ్మలవాండ్రు గానముచేయు గ్రంథమిదియే. అసలు మన దేశికవిత్వము ప్రాయికముగా గేయకవిత్వము. ద్విపదకావ్యము లా గేయభావమును సంరక్షించునవి యగుటచేతఁబ్రజాలోకమున వీనివ్యాప్తి పద్యకావ్యములకుండదు. ఈ రహస్యము గుర్తెఱింగియేకాఁబోలు సోమనాథాది శివకవులు తమ మతప్రచారమును ద్విపదకావ్యములద్వారా సాగించిరి. వానివ్యాప్తి నరికట్టుటకు నితరులకు దుర్ఘటమయ్యెను. ఈ ద్విపదరామాయణ వ్యాప్తియు నట్లే యప్రతి హతముగా నేఁటికిని ఆంధ్రలోకమున సాగుచున్నది. అందును, బశ్చిమాంధ్రులు సారస్వతమహోత్సవములలో బుద్ధారెడ్డికే యగ్రతాంబూల మిచ్చెదరు. ఆ సీమలో రంగనాథరామాయణము చదువని యక్షరాస్యుఁడులేఁడు. ఒరులు చదువఁగానైనను వినని నిరక్షరాస్యుఁడునులేఁడు. వారికది పూర్వార్జితమైన యక్షయధనము.

పశ్చిమాంధ్రులకును బ్రాగ్దేశాంధ్రులకును సారస్వతసృష్టిలోను, సారస్వత సేవలోను, గొంతభేదమున్నది. మన వాఙ్మయమునఁగల 'మార్గ–దేశి' శాఖలలోఁ బూర్వకాలమున మార్గశాఖ ప్రాక్సీమలోను, దేశిశాఖ పశ్చిమసీమలోను నెక్కువ వృద్ధియైనదని బాహుళ్యముమీఁదఁ జెప్పవచ్చును. ఇట్లనుటచేఁ, బడమట మార్గకవిత్వము పుట్టలేదనికాని, తూర్పున దేశిరచనలు లేవనికాని యర్థముకాదు. మఱి యీ విభాగము ప్రాధాన్యమునుబట్టి చేసినదనుట. ఈ భేదమునకు నైసర్గికమైన యొక కారణము పొడకట్టుచున్నది. ప్రాక్సీమ, పర్వతారణ్య రహితమును, ఫలవంతమునునైన భూభాగమగుటచే నౌత్తరాహుల ప్రవేశమునకు, వారి విద్యాసభ్యతల వ్యాప్తికి నెక్కువ యవకాశమబ్బినది. ఈ ప్రాంతముల సంస్కృతవిద్య యెక్కువగా వ్యాపించుటయు, సంస్కృత సారస్వతానుకరణముగా సారస్వతసృష్టి జరుగుటయు దానిఫలమే. ఎన్నఁటి మాటలో యెందుకు, వర్తమానకాలమున గూడ వంగసాహిత్యానుకరణము ఈ సర్కారులలోవలెఁ బశ్చిమాంధ్రమునలేదు. ఇఁకఁబశ్చిమాంధ్రులు వీరియంత యదృష్టవంతులుకారు. నిరంతరము ప్రకృతితోఁ బోరుచుఁబాటుపడవలసిన కష్టజీవులు. ఆ కష్టజీవనమే వారిని దృఢకాయులుగా, వీరులుగా స్వాతంత్ర్యతత్పరులుగాఁ జేసినది. తాతలనాఁటి తల్లిభాషయే వారికిఁ జాలును. పరభాషల యావశ్యకతగాని, నేర్వవలెనను కుతూహలముగాని, నేర్వఁదగినయవకాశముగాని వారికుండదు. పరసంప్రదాయములకు మురిసి హత్తుకొను మెత్తఁదనము వారి మనస్సులకును ఉండదు. తమ సంఘములో మహోదారమైన జీవితముగడపి తరలిపోయినవీరుల చరిత్రలే వారి కావ్యములకు నితివృత్తములు. అవియే వీరపదములు. ఒక వేళ నితరచరిత్రలు మహత్త్వమునుబట్టి సంఘము లోనికిఁ జొచ్చుకొని వచ్చినను, అవి దేశీయతాముద్రలతో రూపాంతరముపొంది యాత్మీయములగునే కాని యెరవుసొమ్ములవలె వింతదనమును దాల్పవు. ఇది యా సీమలో నుత్పన్నమైన ప్రాచీనసారస్వతమునకు సాధారణమైన ధర్మము. కాలప్రభావమునుబట్టి యీ ధర్మమర్వాచీనకాలమునఁగొంత సడలినను, ఆ జనుల సారస్వతాభిరుచిమాత్రము పూర్వ సంప్రదాయముదెసకే మొగ్గుచూపు చుండును. దేశీయతా మహితమైన యా యభిరుచిని తృప్తిపఱచఁగల కవులే మహాకవులుగా, జాతీయ కావ్యకర్తలుగాఁ బూజింపఁబడుదురు. గోనబుద్ధారెడ్డి యట్టి మహాకవి. ఇతఁడు సంస్కృత

మహాకావ్యమును దెనిఁగించినను ఆంధ్రీకరణమును దేశీయ చిహ్నములతో విలక్షణతా శోభితమొనర్చి తన స్వతంత్రతా తృష్ణను, తన దేశీయుల సారస్వ తాభిరుచులను దనిపెను. ఈ కావ్య విఖ్యాతికిది యింకొక కారణము.

నిజమునకు శుద్ధదేశికవిత్వమున ఇతివృత్తము, భాష, ఛందస్సు– అనెడి మూఁడును దేశీయములేయై యుండవలెను. గీతి, దానికి నాయువుపట్టు. అట్టి లక్ష ణముగల వాఙ్మయమే మన పదకవిత్వము. దానికి కేవలభిన్నమైనది శుద్ధమార్గ కవిత్వము. దీనియందు ఇతివృత్తము సంస్కృతపురాణసంబంధి, భాషయు సంస్కృత మయము, ఛందముకూడ సంస్కృతవృత్తానుకరణము. కాలక్రమమున నీ యనుకరణవాఙ్మయమే ప్రబలి, ప్రౌఢసాహిత్యమనిపించుకొని, స్వతంత్రమును, సజీవమును నగు దేశికవితను వెనుకకు నెట్టినది. దానిని సృష్టించువారును సేవించువారును బామరులుగాఁ దిరస్కరింపఁబడిరి. తుదకు ననుకరణశీలమైన వాఙ్మయమే పట్టముకట్టుకొనెను. దీని దాడికిఁ దాళలేక యా కోమల దేశికవిత, నగరములు రాచబాటలు వదలి పల్లెపట్టుల, సందుగొందుల నడయాడఁదొడఁ గెను. సహజసౌందర్యము గల యా ముగ్ధసరస్వతికి నేదో కొంతప్రౌఢవేషమువేసి నాగరమర్యాదలు నేర్పి, సభాప్రవేశార్హత కలిగింపవలెనని పాటుపడినవారే ద్విపదకావ్యకర్తలు. వీరొకవంక తమ దేశికవితాభిమానమును, ఇంకొకవంక విద్వత్కవి కీర్తికాంక్షను నణఁచుకొనలేక, యుభయతారకమైన మార్గముత్రొక్కి కొంతవఱకుఁజరితార్థులైరి. ఇట్లనుటచే సంస్కృతమువలన మనభాషకు సమకూడిన మేలును దలఁపనివాఁడననికాని, కొంచెపఱచువాఁడననికాని యెంచకుఁడు. తత్సాహాయ్యమువలననే, తెలుఁగుబాస యింతసంపన్నమును, దెలుఁగు వాఙ్మయమింతవిస్తృతమును నయినవి. కాని, యా సాంస్కృతికశాఖతో పాటు నానాఁటికి పెంపొంది యంతకంటెను నెక్కువ విస్తృతికి రాఁదగిన దేశిశాఖ యుపేక్షింపఁబడినదనియే నా విచారము. ఈ దుర్దశకుఁగారణము ప్రజలో, రాజులో, కవులో, ఎవరు చెప్పగలరు?

సహజముగాఁబ్రాచీన ద్విపదకావ్యకర్తల చిత్తవృత్తి దేశికవితా ప్రవణమే. కాని, యా దారినే పోయినచో దృఢస్థానకమును విద్వల్లోక ప్రతిష్ఠితమునునైన

సారస్వతాలయమునకు వెలివారమగుదుమన్న భయముచేఁ దత్ప్రవేశార్హతనిచ్చు సంస్కారములఁ గొన్నింటిని స్వయముగాఁ జేసికొనిరి. అనఁగా పైని పేర్కొన్న దేశికవితాలక్షణములలో, నే యొకటి రెండింటినో పాటించి మిగిలిన వానిలో మార్గశాఖానుయాయులేయై, యిటు ప్రజాసామాన్యమునకును, అటు సాహిత్యపరులకును నిష్టులై వారి హృదయములలోను వీరి కోశములలోను స్థానములను దక్కించుకొనిరి. వీరిది పదకవిత్వమయ్యుఁ బామరకవిత్వముకాదు. పండిత కవిత్వమయ్యు దేశికవిత్వము కాకపోదు. ఇదియే ద్విపద కావ్యకర్తలకుఁ గల ప్రత్యేకత.

కాలమునుబట్టి యీ వర్గములో మొదటివాఁడు సోమనాథుఁడు. ఆ సోమన నతిశయించి, ప్రథమగౌరవము దక్కగొన్నవాఁడు బుద్ధారెడ్డి. వీరిరువురు నించు మించు సమకాలికులని చెప్పఁదగినవారు. సోమన ద్విపదకావ్యములు వ్యాకరణ చ్ఛందోలక్షణాదులలో నిర్దుష్టములు కాకపోవుటచేతఁ బండితకవులకును, శైవమత విషయకములే యగుటచేత శైవేతరులైన బహుళాంధ్రజనమునకును, ఎక్కువ యాదరపాత్రము కావయ్యెను. ఇఁక బుద్ధారెడ్డి ద్విపదకావ్యము, లక్షణయుక్తమును సర్వపూజార్హమగు రామచరితమును నగుటచే వారు వీరనక యెల్లరకును శిరోధార్య మయ్యెను. అందువలన రామాయణములలో నగ్రగణ్యమగుటయేకాక ద్విపద వాఙ్మయశాఖలో సైతము రంగనాథరామాయణమగ్రగణ్యమే.

మఱి యింకొకసంగతి, సంస్కృతపురాణాంధ్రీకరణమున కంకురార్పణము చేసిన నన్నయభట్టు భారతానువాదములో మూలకథావిధేయముగా నడచెనేకాని, తానై స్వతంత్రించి యా కథలో నెట్టి మార్పులను జేయలేదు. ఒకచోఁగథ తగ్గించుట, ఒకచోఁబెంచుట, ఒకచోవదలుట, అను పద్ధతి దానియందును గలదు గాని, యది మూలభిన్నమని చెప్పఁదగిన స్వతంత్రకల్పనకాదు. రచనాసరణి కనుకూలముగా వేసికొన్న యనువాదమార్గము. కేవలానువాదకుఁడు స్వతంత్ర మూలభిన్న కల్పనలేవియు చేయఁడు. స్వతంత్రానువాదకుఁడట్టి కల్పనలు చేయుటకు వెనుదీయఁడు. ఆతని గ్రంథము నామమాత్రమునకే యనువాదము గాని, నిజమునకుఁగాదు. రంగనాథరామాయణ మీ మాదిరి యనువాదము. ఆంధ్రపురాణేతిహాసకర్తలలో నింతస్వేచ్ఛగా నూతన గాథాకల్పన చేసినకవి యింకొకఁడులేఁడు.

ఈ రామాయణమునకు విశిష్టత నాపాదించిన యంశమే మూలభిన్నగాథా కల్పన. ఆ గాథలు రామకథాప్రస్తావముకల పద్మపురాణాదులలోఁగాని, నవవిధ రామాయణములలో గాని యుండిన యుండవచ్చును. ఉండుఁగాక; కవి యా పురాణములనన్నింటిని వెదకి గాలించి యేర్చి యిందు కూర్చుకొనెనని చెప్పుట కష్టము. ఆ కథలన్నియు నే మార్గముననో, యేనాఁడో యాంధ్రప్రజల చెవులఁ బడి, వారినోటఁబదములుగాఁ బాటలుగాఁ గీర్తనలుగా నలిగి రక్తమున జీర్ణించి సంఘమున వేరు నాటుకొనిపోయి యుండును. ఆ పదకవిత్వఖనినుండియే యీ కవీశ్వరుఁ డా జాతిరత్నములనుదీసి సానలఁదీర్చి రామాయణమహామాలలోఁ గూర్చి యుండును. ఈ కావ్యమునకు దేశితనము నాపాదించిన యింకొకలక్షణ మిదియే. అట్లుగాక దీక్షకొఱకు యథావాల్మీకముగానే కవి దీనిని దెనిఁగించి యుండునేని పరిచితవస్తురహితమైన యా రచన దేశీయుల కాశాభంగము కలిగించె డిది. కావ్యమునెడ వారు విముఖులును నయ్యెడివారు.

"ఆదికవీశ్వరుఁడైన వాల్మీకి
యాదరంబునఁబుణ్యులందఱు మెచ్చఁ
జెప్పిన తెఱఁగున శ్రీరాముచరిత
మొప్పఁజెప్పెదఁ గథాభ్యుదయ మెట్లనిన"

అని కవి ప్రతినచేసినను దద్భిన్నముగాఁ బ్రతికాండమునందును నేదోయొక యవాల్మీకాంశమును గల్పించుచునే కథనడపెను. వానిలోఁ బెక్కు కావ్యమునకు గుణసంపాదకములును దద్విశిష్టతకు హేతుభూతములు నైనవి. వీనిలోఁ గొన్నింటికి లోకమే యాధారమనుటకు నిదర్శనముగా స్త్రీల పాటలను, బదములను, భజనకీర్తనలను బెక్కింటిని జూపవచ్చును. నేఁటి యీ పాటలే కవికి, ఆ నాఁడాధారములయ్యెనని నే ననఁజాలనుగాని యీ పాటల యర్థముగల ప్రాచీనపదములేవో తప్పక యైయుండునని మాత్రము చెప్పఁగలను. సంస్కృతపురా ణములు పండితకవు లాంధ్రీకరింపకమున్నే, యందలి గాథలు విడివిడిగాఁ బదకవిత్వరూపమునఁ దెనుఁగు దేశమున వ్యాపించెనని చెప్పుట సారస్వతధర్మ విరుద్ధముగాదు.

కీర్తన:- "రాతినాతిగఁజేసె నీ పదరజమటంచును ఖ్యాతిగా విని
చరణము: ప్రీతితో నెఱనమ్మితిని నాపాతకములెడబాపు తండ్రీ!
పల్లవి:- సీతామనోహరా! రారా! సేవకుఁడ ననుబ్రోవవేరా!"

అహల్య రాతిగాఁ బడియున్నదనెడి యర్థముగల యిట్టి కీర్తనలు- ఇంత కంటెను బ్రాచీనమైనవి, తెనుఁగు దేశమున నెప్పటినుండికలవో యెవనికెఱుక.

"అడరి గౌతముఁ డహల్యాదేవిఁజూచి
పడఁతి పాషాణరూపముదాల్చి యిచట
కరముగ్రమగునెండ గాలిఁబెంధూళిఁ
బొరలుచుండుము నీవు పొడగానఁబడక"

(రంగనాథరామాయణము,బాలకాండ పుట.57)

ఈ పంక్తులలో బుద్ధారెడ్డి గ్రహించిన దా కీర్తనలోని యర్థమేకదా. "లక్ష్మణ దేవరనవ్వు," "ఊర్మిళాదేవి నిద్ర," "లక్ష్మణమూర్ఛ" అనునవి ఆంధ్రస్త్రీలు నిరంతరము పాడుకొను పాటలలోఁబ్రశస్తములై పేరుమోసినవి. ఈ కవి యుద్ధకాండాంతమున "ఆత్మసంప్రీణనము"లోఁజొనిపిన "సౌమిత్రినవ్వు" "లక్ష్మణదేవరనవ్వు" నకు ఛాయగాక మఱేమగును? (చూడు పుట 649 యుద్ధకాండము)

ఇవియు, మఱి యిట్టివేయైన మఱికొన్నియు నంశములుకాక, కావ్యసౌందర్య సంపాదనదృష్టిచే నరణ్య యుద్ధకాండలలో నీ కవి ప్రవేశపెట్టిన యమూలక గాథలు ముఖ్యమైనవి మూఁడుకలవు. వానిలో మొదటిది జంబుమాలి వృత్తాంతము.(పుట 176-179) దీని యునికి యీ రామాయణమునకుఁ గ్రొత్తవన్నెను బెట్టుచున్నది. అనతివిస్తృతిగల యీ చిన్నకథ స్వయం సంపూర్ణమై వెలుగొందుటేగాక ప్రధాన కథకుసైతము పోషకముగా నున్నది. ఈ వృత్తాంతమే లేనిచో శూర్పణఖా ప్రవేశము సోపపత్తికమేకాదు. లోకులకు పరిహాసపాత్రమైన యా యవివేకురాలి చరితము దీనివలననే శోచనీయమును దయనీయమును నయ్యెను.

రెండవది కాలనేమి వృత్తాంతము. (పుట 566–581యుద్ధకాండ) ఇందు, మనల నాశ్చర్యమగ్నులఁ జేయునది రాక్షసుల ప్రతిక్రియాకల్పనాచతురత. అది యటుండ, రావణశక్తిచే మూర్ఛపడియున్న లక్ష్మణుఁడెప్పుడు పునరుజ్జీవితుఁ డగునా యని తహతహపడు పాఠకులకు, నీ యవాంతరకథవలనఁ గలిగిన కాలయాపనము, భరింపరాని యుత్కంఠను గలిగించి, దుర్భరసంశయాస్పదమైన పరిస్థితి సృష్టించి, యంతమునఁ జేకూరిన మేలును నినుమడిగా, ముమ్మడిగా నాస్వాదయోగ్యమొనర్చుచున్నది.

మూఁడవది సులోచనావృత్తాంతము. దీనిని వేఱొకచో వివరించెదను.

ఇవిగాక ప్రత్యేకముగా యుద్ధకాండకథకు వన్నెతెచ్చిన కల్పనలు, వేఱు విధములైనవి మఱికొన్నికలవు. బాలకాండమున నయోధ్యలో బయలుదేరిన రామకథ క్రమముగా, ఆర్యావర్తమును దండకారణ్యమును కిష్కింధారాజ్యమును సముద్రమునుదాటి, యుద్ధకాండమున లంకలోఁ బ్రవేశించి కించిదవశిష్టముగా నచటనే ముగియును. ఈ తుదిఘట్టమునఁగాని రావణునియొక్కయు నాతని సంసారము యొక్కయు స్థితిగతులనుగూర్చి పాఠకులకు యథార్థజ్ఞానముకలుగు నవకాశముండదు. అందుచే లంకాపట్టణము దయ్యాలకొఠారమనియు, రావణుఁడు దయ్యాల దైవమనియు, నాతని దారపుత్రాదులు భూతప్రేత పిశాచములనియుఁ దలఁచుకొని భయపడుదురు. ఆ సంసారముయొక్క నిజస్వరూపము నెఱుఁగవలెనన్నచో, ఈ రంగనాథరామాయణమునే చదువవలయును. వారి మేలిగుణములదెస ఈ కవికున్న చూపు వాల్మీకికి లేదు. ఆ రావణగృహము దైవభక్తులకు, నీతిశాలులకుఁ, బతివ్రతలకు, వీరమాతలకు, వీరపత్నులకు నాకరము. ఆ రావణుని స్వభావమైనను పైకి గానవచ్చు నంత యాసురముకాదు. ఇతరులమాట యెట్లున్నను నాతని సుగుణములను వాల్మీకి బీజప్రాయముగానైనను సూచింపలేదు. అతని మహత్త్వమును గుర్తించి వెల్లడించిన వా డీ రామాయణకర్త. కావ్యశిల్పధర్మమునుబట్టి చూచినను నాయకునివలెఁ బ్రతినాయకుఁడును నుదాత్త మూర్తియై యుండుటయే సమంజసముగాని, నీచ ప్రకృతి యగుట తగదు.

రావణుఁడెంత లోకభీకరుఁడైన శూరుఁడో అంత మహోదారుఁడైన వీరుఁడు. క్షుద్రములైన క్రౌర్యాసూయలచేఁ గన్నులు మూసికొనిపోయి యెదిరి ఘనతను

మెచ్చని యంధుఁడుకాఁడు. ప్రపంచము, అరావణమో, అరామమో కావలెనని గట్టిపగఁబూనియుండియు, ఆ రాముని ధనుర్విద్యా కౌశలమును జూచినంతనే తలలూఁచి యూఁచి మెచ్చి బట్టుకైవడిఁ బొగడిన గుణగ్రహణపారీణుఁడు.

"నల్లవో రఘురామ! నయనాభిరామ!
విలువిద్యగురువ వీరావతార!
కరశరలాఘవ క్రమకళానిపుణ
స్ఫురదురుచాప సంశోషితకృపణ
భుజసారదృఢముష్టి భువనవిఖ్యాత
విజిత రిపువ్రాత విజయసమేత
మానవరాజకుమార కంఠీర
వా, నవ్యదివ్యశస్త్రాస్త్ర సంపన్న
స్ఫారఘోరాక్షయ బాణతూణీర
వీరాగ్రగణ్యయో విశ్వశరణ్య
బాపురే! రామభూపాల! లోకముల
నీ పాటి విలుకాఁడు నేర్చునే కలుగ
పాటించి పురములపైఁ బడ్డహరుని
ఏటొప్పునిందు నీ యేటొప్పుఁగాక"

ఈ పొగడ్త యా దైత్యవిభుమంత్రులకు వెగటయ్యెను.

"**పగవాని నీ రీతి పంతంబువిడిచి,**" పొగడరాదనియు "**పొగడిన భయ మందఁబోలు నటంచు,**" **పగవారు తనవారు పలుచఁగాఁ జూతు**" రనియు మందలించిరి. వారి మాటలకు దశకంఠుఁడు నవ్వి "**మేటిశూరులపెంపు మెచ్చంగ వలదె**" యని నీతిచెప్పుచు నచ్చోటువాసి పోయెను. (పుట. 396)

ఇంతమాత్రమేకాదు. రాముఁడు సాక్షాద్విష్ణుస్వరూపుఁడని యెఱిఁగిన మహాజ్ఞాని, యీ రావణుఁడు. ఆ జ్ఞానమును మనమున నిగూఢముగా నుంచుకొని శత్రుసాధనచే నా రామునిచేతిలోఁ గడతేరి సాయుజ్యసుఖమును బొందఁగోరు ముముక్షువు.

"శ్రీరాము శరములచేఁ జత్తునేని
నాకవాసులుమెచ్చ నా కోరుచున్న
వైకుంఠమెదురుగావచ్చు నిచ్చటికి
లలన! నీవేటికి? లంక యేమిటికిఁ?
దలకొన్నముక్తి సత్పథముఁగైకొందు" (పుట. 592)

మహారాక్షసత్వములోఁబరమదివ్యత్వమును జూడగల్గిన యీ కవి యీ రాక్షస రాజును అసురలోకమునుండి యాధ్యాత్మిక లోకమునకుఁగొంపోయెను.

ఇఁక రావణుని తమ్ములలో విభీషణుఁడు లోకమెఱిఁగిన రామభక్తుఁడే. ఆతని చరితమిచటఁ బ్రస్తుతముకాదు. ఇంచుమించు రావణునివంటివాఁడే యనుకొన్న కుంభకర్ణుఁడెట్టివాఁడో చూతము. ఇతఁడు "ధర్మోజయతి" యని యెఱిఁగియు స్వపక్షమును వీడక యన్నకై యసువులనర్పించిన మహాత్యాగి. ఈతని ధర్మబుద్ధి వ్యక్తము చేయుటకోయన, ఈ కవి యుద్ధభూమిలో విభీషణ కుంభకర్ణుల కొక ప్రసంగము కల్పించి యాతనిచే నమూల్యములైన యీ క్రిందివాక్యములు పలికించెను:–

"విను విభీషణ! నీదు విక్రమంబునకు
ననువైనతఱి యిది యవనీశునెదుర
నన్నదమ్ములపాఁడియని స్రుక్కవలవ
దిన్నరనాథునిహృదయంబె పట్టు
పూని యెన్నఁడు నిన్నుబొందవాపదలు
భానువంశ్యునికృప పడసితిగాన
నా రాముదయగల దటుమీఁదసిద్ధ
సారదయోదయశ్లాఘ్యుచిత్తుఁడవు
లంక సద్గుణగణాలంకృతినేల
నింక నెవ్వరుగలరిట నీవెకాక
సాహసబలమహోత్సాహంబుమెఱసి
యాహవంబున వేగమడరినన్ గడక

మగతనంబునుబాఁడి మదిలోనఁదలఁచి
తగనీవునాతోడఁ దాకెదవనుచుఁ
బలికితిగాని యీ పట్టున నిలువ
నలవియె బ్రహ్మరుద్రాదులకైన
తొలఁగుము తమ్ముఁడా త్రుంగకీ వైన
వలయు నీ రాక్షసవంశంబుమనుప" (పుట. 472)

ఇఁకవీరి తల్లి కైకసి, యిట్టికొడుకులఁగన్న వీరమాతయేగాక, కులమునకు రానున్న చేటు నూహించి పెద్దకొడుకునకు బుద్ధులుగఱపఁ బాటుపడిన సత్యనిరత. ఈ వృద్ధమాత, తెగువతోఁ దనంత పుత్రు కొలువుకూటముచేరి రామునితోడి పగ వలదని నయభయములబోధించి ఫలములేక "ఏ తెఱంగునఁ బోవదిది దైవకృతము: నీతి సెప్పిన విననేర్చునే" యని యిల్లుచేరి యూరడిల్లిన ప్రశాంతహృదయ.

ఈమెను బోలినదే యీ యింటి పెద్దకోడలు మండోదరి. పురాణవేత్త లీమెను మహాపతివ్రతలలో గణించి ప్రస్తుతించుట లోకవిశదమే. పతివ్రత కనుకనే పతిహితము కోరి యాతనిబుద్ధి మరల్ప మాటి మాటికిఁ బ్రయత్నించిచూచెను. అందు విశేషమేమియునులేదు. మఱి, "రాము విశిఖసంతాన వేగము సైరింపలేక, జర్జరితాంగుడై రజనీచరేంద్రుఁడు రణభూమివిడిచి" యిల్లుచేరి చింతాక్రాంతుడై నపు డాతని పౌరుషోత్సాహము లెసకొల్ప

".....ఓ పంక్తికంధర! నీకుఁ
జనునె దీనునిభంగి శౌర్యంబువిడువ
.....
.....
జగములు నీవన్నఁ జలియించు, నేల
మగఁటిమి సెడియిట్టి మతముగైకొంటి?
నేఁడింత ధైర్యంబు నీకు లేకున్న

నాఁడేల తెచ్చితి నరనాథుదేవి?
.....
.....
వలదని చెప్పినవారి వాక్యములు
తలకూడెనే నేఁడు దనుజలోకేశ!
భుజవిక్రమంబెల్లఁ బోవంగవిడిచి
నిజముగా మునివృత్తి నీవు గైకొంటి
విం(ద్రుండెయని నోడనెఱుఁగవు రామ(?)
చంద్రుగెల్వకయున్న జనులెల్ల నగరె
యని చేసి గెలుతుగా కసురేశ! నీకు
ననదచందములేల"? (పుట. 562)

అని దూఱఁబలికి పతిని రణభూమికి మరల్చిన వీరవనిత. పగవీడుమని పలుమార్లు చెప్పిన హితముకంటెఁ బౌరుషము వీడవలదని తుదిసారిచేసిన యీ యుపదేశము ఇంద్రజిత్తునుగన్న వీరమాతకే తగును.

మండోదరికోడలైన సులోచన, అత్తగారికిని అత్తగారి యత్తగారికిని నెందును దీసిపోని సకలసద్గుణసంపన్న. ఈమె వారి యింటికొక మాణిక్యదీపము. ఈ ధీరపతివ్రత యుద్ధరంగమున శత్రుమధ్యమునకుఁబోయి వారిని మెప్పించి రణనిహతుఁడైన పతికళేబరమును సహగమనార్థమై తెచ్చికొన్నపుడు,

"ఆ యింతి తెగువకు నా యింతి తెలివి
కా యింతిసమబుద్ధి కా మహామహిమ
కా యింతి పతిభక్తి కా యింతివేగఁ
గాయముదెచ్చిన క్రమశక్తియుక్తి
కేమనఁజాలక"

ఎందును నాశ్చర్యమెఱుఁగని రావణుఁడే మహాశ్చర్యచకితుఁడయ్యెను. ఈ కథను జదివిన యెల్లవారు నాశ్చర్యచకితులేయగుదురు.

ఈ సులోచనావృత్తాంతము నీ గ్రంథపరిష్కర్తలు తెరమఱుఁగున నిలుపక రంగముననే ప్రదర్శించియుండవలసినది. ఈ కథ పూర్వముద్రణమునందున్నట్లు వ్రాతప్రతులందుఁ గానరాకపోవుటచే వారనుబంధములోఁ జేర్చిరఁట. (చూడు. అనుబంధము 1 పుట 680–685) ఆ పూర్వముద్రణము వేయించిన వారికైనను నేదో యొక వ్రాతప్రతియే యాధారమైయుండునుగాని స్వంతకవిత్వము చెప్పి యుండరు గదా. ఆ వ్రాతప్రతి యిప్పుడు లభ్యము కానంతమాత్రమున దాని యునికిని ఏల సందేహింపవలెను? ఈ రమణీయగాథ, అనుబంధమునఁగాక ప్రధాన గ్రంథమునఁ జేరియుండవలసినది. ఒకటవ యనుబంధములోని యీ కథారచన ప్రధాన గ్రంథరచనకు ననుగుణముగా నున్నదిగాని యన్యకర్తృక మనిపించుటలేదు.

ఏవం విధ మహితమైన యీ పౌలస్త్యకుటుంబమును జిత్రించుటలో నీ కవి చూపిన స్వతంత్రతకు, సమబుద్ధికి, విశాలదృష్టికి, భావుకలోకమే ప్రమాణము.

ఈ మహాగ్రంథమును ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారి కోరికపై నెంతయో శ్రమకోర్చి బహుతాళపత్రగ్రంథపరిశీలనమున నిర్దుష్టముగాఁ బరిష్కరించి ముద్రణ యోగ్యముగా నొనర్చి యిచ్చిన పండితవర్యులు శ్రీయుత వేటూరి ప్రభాకరశాస్త్రి గారికి ఈ విశ్వకళాపరిషత్తువారి పక్షమున నా కృతజ్ఞతాభివందనములర్పించు చున్నాను. వారి మేలెన్నఁడును మఱువరానిది.

ఈ రంగనాథరామాయణమునకు నెంతో విపులమైన విమర్శ వ్రాయవలెనని యున్నది. కాలానుకూల్యమునుబట్టి, ఆ పని భావికాలమున నెఱవేర్పఁగలనని యాశపడుచున్నాను. అందుచేతఁ బ్రస్తుత మీ సంగ్రహ పీఠికనే వ్రాసితిని.

ఈ పీఠికను శ్రీ డాక్టరు. సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారు వ్రాయవలసి నది. వారికి బొత్తుగా నవకాశములేక నన్ను వ్రాయమని ప్రోత్సహించి, తమ యభిప్రాయములను గొన్ని నాకు సూచించిరి. వారికి నా యెడఁ గల విశ్వాసము నకుఁ జాల కృతజ్ఞుడఁను. నేను సాధ్యమైనంతవఱకు వారి యభిప్రాయములను నా యభిప్రాయములతో జోడించి, పొందించి యథాశక్తి యీ పీఠికను బూర్తి

చేసితిని. కాని, యిది వారే వ్రాసియున్నచో నింతకంటె నెన్నోమడుఁగులు బాగుగ నుండెడిది. ఆ లోటును వారి యనుబంధపీఠిక తీర్చినదని సంతోషించుచున్నాను. విద్వల్లోకముగూడ సంతోషించుఁగాక.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు **పింగళి లక్ష్మీకాంతం**
15-5-1942

అనుబంధపీఠిక

కొన్ని మీమాంసలు

డాక్టరు సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారి నివేదన

నాయొక్క ప్రథమకర్తవ్యము వందనసమర్పణము. ముఖ్యముగా వేటూరి ప్రభాకరశాస్త్రికిని, పింగళి లక్ష్మీకాంతమునకును, మల్లంపల్లి సోమశేఖరశర్మకును. శ్రీశాస్త్రిగారు, సమకాలికాంధ్రలోకోత్తరులలో నొక్కరు. పాండిత్యము, పరిశోధన, విమర్శనము అను నీ మూటియందును బ్రగల్భులు. అతఁడీ రామాయణ సంపాదక కార్యమునను, ముద్రణమునను జేసిన విద్యాకైంకర్యము వర్ణనాతీతము. లక్ష్మీ కాంతమునకు వచ్చిన శ్రమ నా వలన. శాస్త్రిగారి యనారోగ్యముకతనఁ బీఠికా కర్తృత్వభారము నాపైఁబడెను. నాయొక్క యనారోగ్యముకతన అది లక్ష్మీకాంతమును జెందెను. భాషయందును, నా యందును గలయభిమానముచేత నతఁడీ భారము వహించుట కంగీకరించి యెంతో చక్కఁగా నిర్వహించెను. దానికిఁ బాఠకలోకమే ప్రమాణము. ఆతని పీఠికయే ప్రధానము. నా యీ చిన్ని వ్యాసము దాని యనుబంధము. లక్ష్మీకాంతము, ఆ పీఠికాస్వరూపమును గూర్చి, నాతోఁ బెక్కుమారులు సంప్రదించి, మొత్తముమీఁద నా యభిప్రాయానుసారముగాఁ దనపరేంగిత జ్ఞానశక్తికిని స్వీయాభిప్రాయములకును దీటుగ దానిని రచించి నా కృతజ్ఞతకుఁ బాత్రుఁడాయెను. ఇట్లనుటచే నాతని పీఠికకు నా వాక్కు మూలమనుట కాదు. విషయములు, భావములు, యోజనలు, పెక్కులు వానివ. నావి కొన్ని సూచనలు మాత్రమ. ఒక వ్యక్తి యింకొకవ్యక్తిని సంపూర్ణముగఁ బ్రతిఫలింపఁ జేయుట యసాధ్యమైనయోగము. కొన్ని చిల్లరవిషయములలో వ్యత్యాసము లుండుట యనివార్యము. అయినను లక్ష్మీకాంతుని యీ పీఠికారచన యొక యద్భుతమైనకళ. గోనబుద్ధారెడ్డిని గూర్చిన చరిత్రాంశములను బరిశోధించి నాకుఁ దెలిపినవాఁడు సోమశేఖరుఁడు. నా కీ విషయముననుండు జ్ఞానమునకు నాతఁడే గురువు.

ఈ యనుబంధములో నేనుగొన్ని వివాద్యాంశములను నివేదించుచున్నాను. సిద్ధాంతములు నా వలనఁగాదు. ఆ పనికిఁబూనుకొని నిర్ణయములఁ జేయవలసిన వారు విజ్ఞానవిధానములలో సమర్థులైన పండితులు.

1.గ్రంథకర్తృత్వము: – రంగనాథుఁడను నొక కృత్రిమపురుషునికిఁ గొందఱీ గ్రంథకర్తృత్వము నారోపించియున్నారు. ఈ విషయమై లక్ష్మీకాంతము చెప్పిన దానికంటె నేనెక్కువ చెప్పలేను. చెప్పఁదగినదియులేదు. కాని, హిందూసంఘము లోని జాతిమతాదివైషమ్యజనితభావములు, ఇట్టి కల్పనలకు నెంతమాత్రము ప్రేరేపకములో విచారింపనగును. ఈ సందర్భమునఁగొన్ని సంగతులు విచార్యములు: –

1. అప్పకవి, తన లక్షణగ్రంథములో, బ్రాహ్మణుడు తప్ప నితరుఁడు కవి కానేరఁడని జన్మనిరోధము కల్పించి యుండుట. బ్రాహ్మణులెల్లరు కవులు గాక పోవచ్చును. కవులెల్లరు బ్రాహ్మణులుగాఁబుట్టియే తీరవలయును!

2. ఎక్కువజాతివాఁడు తక్కువజాతివానిని స్తుతింపఁగూడదుగదా! బ్రాహ్మణులు సరిసమాన నమస్కారములు, అనులోములకుఁజేయఁజాలరు– అనఁగా నాచారమురీతిని. ఇదియేగదా కారణము, బ్రాహ్మణకవులు, శూద్రకవులను సకృత్తుగాఁదప్ప స్తుతింపకుండుటకు.

3. పాల్కురికి సోమనాథుఁడు మొదలైన యుత్తమకవులకు స్తుతి పాఠములలోఁ బేరులేకుండుటకు మతభేదముతప్ప, వేఱు హేతువులున్నవా? కవిత్రయముతోఁ దులఁదూఁగఁదగిన వారెవ్వరనిన, నన్నెచోడునిజెప్పి మఱియొకరి నెన్నవలయును. అట్టి నన్నెచోడుఁడు మన కవులయొక్క పూర్వకవిస్తుతులలో నిర్నాముఁడుగదా? ఈ వింత, యాతని సాహిత్యమందలి యనాదరణచే సంభవించినదా, మతభేదము వలననా?

4. నిర్నాములమాట యట్లుండనిండు. దుర్నామప్రయత్నములు లేక పోయెనా? ధూర్జటియొక్క కవితామాధుర్యమునకు ఉత్పత్తిస్థానము "సుకుమార వారవనితాధరపాన"మఁట? "రామరాజవిభూషణ రత్నఖచితచారుమస్త కలాపాపహారి" యఁట, అయ్యలరాజు రామభద్రుఁడు.

5. అసూయాదివైషమ్యములఁ బ్రభవింపఁజేయుటలోను, బ్రబలింపఁ జేయుటలోను మతభేదమువంటిదే జాతిభేదము. కొన్ని దృష్టాంతములు చూడుఁడు: – ఆముక్తమాల్యద కృష్ణదేవరాయకృతమని ప్రత్యక్షప్రమాణముండఁగా గూఢవాదము

లచే అల్లసాని పెద్దనదని ప్రచురించుట; చిన్నయసూరి తన బాలవ్యాకరణసూత్ర ములను కృష్ణమూర్తి కారికలనుండి దొంగిలించినాఁడనుట మొదలైనవి.

సిద్ధాంతనిర్ణయములోఁ బ్రత్యక్షప్రమాణములకుండు ప్రాధాన్యముఁ బరోక్ష ములకిచ్చుట సమంజసము కానేరదు. ఎన్నియో యమోఘములైన పరోక్షము లున్నఁదప్పఁ బ్రత్యక్షమును అసత్యమనుట సాహసకార్యము.

ఈ విషయములు పరామర్శింపనగును. ఈ యసూయ వ్యక్తిజన్యముకాదు. ఉద్దేశపూర్వకముగాఁ గొందఱు కూర్చుండిచేసిన సృష్టియు నేరమునుగాదు. మఱి సాంఘిక వాతావరణముఁబట్టి పరిస్థితులు కుదిరినచో స్వచ్ఛందముగ మొలచెడు విషవృక్షము. వ్యష్టికృతముకాదు. సమిష్టిభవము. ఆ ప్రాచీనవిషమదర్శిత్వము నేఁడు లేదు. మన సంఘము మాఱినది. గుణమునుబట్టి పోవుదుముకాని, కులగోత్రములఁబట్టికాదు.

2. సులోచనాది అవాల్మీకవృత్తాంతములు, అనుబంధములుగాఁజేర్పఁబడి యుండుట:– ఇది పరిశోధన పద్ధతులకుఁజెందిన విషయము. కొన్ని శతాబ్దుల క్రిందట వ్రాయఁబడిన గ్రంథముయొక్క ప్రామాణిక మాతృత్వమును, నేఁడు నిష్కర్షగ సంపూర్ణసత్యముగ నిర్ణయించుట సాధ్యమౌనా? కాదా? కొంచెమో, ఘనమో యైన ప్రాయోభావము మాత్రమేనా సాధ్యమైనసిద్ధి? అట్లయినచో " ఏ భాగము కవికృతము? ఎయ్యది యితరులచేఁ బ్రక్షిప్తము?" అని స్థిరముగ నెట్లు చెప్పఁగలము? చూడుఁడు– లోక ప్రసిద్ధులైన పండితులు, సుక్తంకరుఁడు మొదలైనవారు, భండార్కరు సంస్థయొక్క యాజమాన్యమున, మహాభారతము, – వ్యాసప్రోక్తమును– ప్రకటించుచున్నారు. ఈ కార్యముపక్రమింపఁబడి యిప్పటికి నిర్వదిసంవత్సరములైనది. ప్రకటనకు వచ్చినవి, సుమారు రెండుమూఁడు పర్వములు. నానా ప్రతులను దేశమంతయు సీతాన్వేషణముచేసి తెప్పించి పరిశీలింపగా అన్ని ప్రతులకు సామాన్యముగానుండు గీటులు, ఒక్కొక్కపుటలోఁ బదిపండ్రెంటికంటె నెక్కువ లేవని తేలినది. అసామాన్యములనన్నిటిని అనుబంధముల కర్పించిరా? సామాన్యాసామాన్యముల నిరూపించుచుఁ డిప్పణములలోఁ బ్రచురించిరా? పోనిండు. డెమోక్రాటిక్ పద్ధతిని, బహుళప్రతులు ప్రమాణములని, అల్పసంఖ్య లసత్యములని చెప్పనౌనా? సత్యమునకు సంఖ్యకు నేమి సంబంధము? మఱి, ప్రతికాలమందుఁ బ్రతిస్థలమునందుఁబుట్టిన ప్రతుల

నన్నింటిని దెప్పించిచూడ సాధ్యమా? కవియొక్క సొంతప్రతి నిర్వివాదముగఁ బ్రమాణము. అతనికి సమీపకాలమందు, సమీప స్థలమునందు వ్రాయఁబడిన ప్రతులు, బహుశః, ఆదిమాతృకయొక్క నిర్వికారావతారములుగ నుండును. కాలాంతర స్థలాంతర పుత్రికలు సంకరజాతి కావచ్చును. ఇప్పుడు మనకుదొరకిన ప్రతులను, కాలమునుబట్టి ప్రాచీనార్వాచీనములని వేర్పాటు చేయవశమా? ఉత్పత్తిస్థలముల నేర్పఱుపనౌనా? ఇంతయుఁ జేసినను, ఏ పొరపాటునులేని సత్యమాతృకానిర్ణయముఁజేయఁగలమా? యోజింపుఁడు. కొంతవఱకీ విషయములో నిగ్రహానుగ్రహము లభిరుచినిబట్టి యుండవా? గోనబుద్ధ రామాయణములో వాల్మీకేతరము లనేకములుండిన వనుకొందము. ఇవి నిరాధారములని కొందఱు లేఖకులు, ఆక్షేపణీయములని మఱికొందఱు వదలిపెట్టి యుండవచ్చును. ప్రతిక్రియయు సాధ్యమ. అనఁగా నూతన విషయములఁ బొందించి, యాదిగ్రంథమును విపులతర మొనర్చుట. ఇది భారతమునకైన సంభావన. కాలముకొలఁది మాతృకలు సన్యాస విన్యాసములఁ జెందును– కొన్ని ప్రతులలో సన్యాసము, కొన్నింట విన్యాసము, మఱికొన్నింటఁగొన్ని భాగముల నొకగతి, వేఱు భాగముల నింకొక గతి.

ఒకే వృత్తాంతము, నానా ప్రతులలో నానా రీతులఁ గనుపించిన నెట్లు? అను మఱియొక విచారముకలదు. శైలినిబట్టి నిర్ణయించుట సర్వసమ్మతమైన పద్ధతి. ఇందు వివాదము లేదు.

సులోచనావృత్తాంతము– అనఁగాఁ బూర్వముద్రణములఁ బ్రకటితమైనది– శైలిలో బుద్ధకృతమట్లున్నదా, లేదా? ఉన్నదని నా యభిప్రాయము. రెండవది– ఆ ప్రాచీనముద్రితప్రతులు, మాతలులేని సంతానములా? అప్పటి సంపాదకులకు లభించిన ప్రతిలోనో, ప్రతులలోనో సులోచనా వృత్తాంతము లేకయుండెనా? ఆనాఁటి సంపాదకులకు లభించిన ప్రతులలో– అన్నింటిలోనో, ఎక్కువలోనో– సులోచన యుండి, నేఁడు లభించినవానిలో నంత ప్రముఖురాలుగ లేకయుండిన యెడల, ఆ కారణమున, ఆపె బుద్ధప్రతిలో నుండియుండదనుటెట్లు? నేఁడు చచ్చినవారు నాఁడు బ్రతికియుండఁగూడదా? తిక్కన్న, తా రచించిన భారతములో భగవద్గీతను సంక్షేపముగాఁ దెనిఁగించినాఁడని కొందఱందురు. నిజము కావచ్చును, కాకయుఁ బోవచ్చును. తిక్కన యొక్క సంస్కృత ప్రతిలో నిప్పటి 18 అధ్యాయముల గీత యుండినదని యేమి నిజము.

3. గోనబుద్ధరామాయణమునకుఁబండితులలోఁబ్రసిద్ధి తక్కువ. పామరులలో సర్వవ్యాప్తము. మఱియు, సాగరతీర ప్రాగాంధ్రమునందుఁగంటెఁ బార్వతీయ పాశ్చాత్యాంధ్రమున, ఈ గ్రంథపఠనము, పెక్కుమడుఁగుల నాదిగ విస్తరించి యుండుట ముఖ్యముగ గుర్తింపవలసిన విషయము. ఈ బుద్ధరామాయణ చర్చలకుఁ బ్రధాన బీజములలో నిది యొక్కటి.

ఈ వ్యాప్తికిని, వ్యత్యాసమునకును గారణములెవ్వియై యుండవచ్చును?

సాగరాంధ్రులకుఁ బార్వతేయాంధ్రులకుఁగొన్ని భేదములున్నవి. అనఁగా, జాతిచేత వచ్చినవికావు; బ్రదుకుచేత. బ్రదుకు, చాలమట్టునకుఁ, గొండలు, నదులు, యానసౌకర్యములు, మొదలగు ప్రకృతిస్థితులచేత నిర్ధారితము.

సాగరులు:– నీటి సౌఖ్యమెక్కువ. కృష్ణాగోదావరీ పినాకినీ పోషితులు. పాడిపంటలు, సమృద్ధి, ధనాఢ్యులు. దేహబలము, కాయకష్టము– ఈ రెండును గొంతతక్కువ. సుఖలాలసులు, పరాక్రమము క్షీణము. పరులయొక్క ఆక్రమణ మునకు లొంగువారు. వీరిమీఁద పశ్చిమమునుండి నదులు ప్రవహించినట్లె, దండయాత్రలును బ్రవహించినవి. ఓడలద్వారా, ఇతర విధముల ఆర్యస్థానమైన ఉత్తర హిందూదేశముతో నెక్కువ రాకపోకలు గలిగినవారు. అఖిలభారతులు. విద్యలు దట్టముగ వ్యాపించినవారు. ముఖ్యముగ, అఖిలభారత భాషయైన సంస్కృతము. ఈ నానా హేతువులవలనఁ గలిగిన ఫలము లనేకములు. అందులోఁ గొన్ని 1.**సాంఘికము**:–బ్రాహ్మణులకు నెక్కువ ప్రాముఖ్యము. సాత్త్విక దేశకాలములలో నది సహజమ. 2. **సాహిత్యము**:– అనుకరణ ప్రియత్వము: సాహిత్యాది కళలలో సంస్కృతాది పూర్వధోరణులను మెండుగ నవలంభించుట. ఇత్యాదు లూహ్యములు. కావుననే భాషాంతరీకరణములు, పరివర్తనములువలె, స్వతంత్ర కృతులు, జనసామాన్య భావప్రకటన గ్రంథములు, రమారమిగాఁ జూచిన, ఈ ప్రాంతముల రచనకు రాలేదు. విద్యాధురీణులు కావుటంజేసి, రాజకార్య ధౌరం ధర్యమునఁ బ్రగల్భులు.

పార్వతేయాంధ్రులు:– ఈ నానా విషయముల విపరీతులు. ఆర్యసంపర్కము తక్కువ. ద్రావిడ సంపర్కము, పోల్చిచూచిన నెక్కువ. స్వాతంత్ర్యము, స్వచ్ఛందోత్పత్తులు బహుళములు. ఇవి వారి జీవితములో నెన్ని ముఖములుదాల్చి, యెన్ని

దిక్కుల నెన్నిదారులఁబ్రవహించినవో పరీక్షింపనగును. వీరి వ్యక్తిత్వమునకు వేమన్న ప్రబలదృష్టాంతము. యక్షగానాది వీథినాటకములు, ద్విపదలును.

ఈ రామాయణము పార్వతేయాంధ్రములో విపులవ్యాప్తిని గడించినందులకు, ఆ దేశభాగస్థుల మనస్సు నాకర్షించిన విశేషకారణము లెవ్వియైయుండును? ఇందులోని అవాల్మీక ఘట్టము లా కారణములలోఁ జేరియుండవా? వీనిలో ముఖ్యములెవ్వి? అవి యే రీతిని బాశ్చాత్యాంధ్రుల వైఖరికి, విశేషించి యన్వయించి యుండును. ఊహింతము.

విశేష ఘట్టములు:– జంబుమాలి వృత్తాంతము. లక్ష్మణునినవ్వు మొదలైనవి. అన్నింటికంటె ముఖ్యము, మనోహరము, సులోచన.

విశేషభావద్యోతకములు:– అంగదునికి మూలములోలేని ప్రాధాన్యము, ఇందుఁ గల్పింపఁబడియున్నది. వాలియెడ శ్రీరాములుచేసిన యన్యాయమునకుఁ బరిహారముగనా? వాలియందలి పక్షపాతముననా? ఆర్యుఁడుచేసిన నేరమునకు, అనార్యుఁడు చూపిన యౌదార్యమనియా?

కుంభకర్ణుఁడు:– వీఁడును న్యాయపరుఁడు. పరచింతయు, దైవములో లీనమైన మనస్సును గలవాఁడనియు వర్ణింపఁబడియున్నాఁడు. కేవలము రాక్షసుఁడు గాఁడు. బ్రహ్మసంతతి కుండవలసిన జ్ఞానదయాపరవశాత్ముఁడు – అప్పుడప్పుడు.

రావణుఁడు:– ఇతఁడు సీతను నపహరించినది కామముచేఁగాదు. మతి ముముక్షుత్వముచేతనని వాని వర్తన ముత్కృష్టముగ నుద్ధరింపఁబడియున్నది. ఒక్కొకప్పుడు పరధ్యానములో మునిఁగి, తన్నుఁ దన ప్రపంచమును మఱచి విష్ణు సాయుజ్యమునకు శ్రీరామునిచేత సంహరింపఁబడుట సాధనమనియెంచి, తత్సిద్ధిని గోరిన మహాత్ముఁడని వానిని గూర్చిన మహోత్తరమైన వ్యాఖ్యకు నీ గ్రంథము ముఖ్యాలవాలము. ఈ విషయమై, నుమారిరువది సంవత్సరములకుఁబూర్వము, ఇంగ్లీషున నొక వ్యాసముప్రాసి, నేను బ్రచురింపఁగా, సర్. శంకర నాయరుగారు దానిని జదువుట తటస్థించి, మళయాళములోను, రావణుఁడు శుద్ధరాక్షసుఁడుగాఁ జిత్రింపఁబడి యుండలేదనియు, ఒక విధమైన యోగిగాఁ బరిగణింపఁబడినాఁడనియు నాకుప్రాసి, బహుశః ఇది ద్రావిడదృష్టిని వ్యక్తీకరించెడు నంశమని తెల్పిరి.

4. ఆర్యదృష్టి : ద్రావిడదృష్టి

రావణుఁడు, వాలి మొదలైనవారు దాక్షిణాత్యులు. ఆనాఁటి యార్యులకు మనము వానరులముగానో రాక్షసులముగానో పొడకట్టి యుండినట్లు తోచెడిది. హీనులమో? దుష్టులమో? సమానులము, సజ్జనులముగాము. ఆర్యులయెడ భక్తి చూపితిమేని మంచివారము; లేనియెడలఁ జెడ్డవారము. ఇది, మొత్తముమీఁద వాల్మీకి చిత్రించిన దాక్షిణాత్యరూపపటము. దీనిని జదివిన దాక్షిణాత్యుల మనస్సు, ఏ మాత్రమును నొవ్వకయుండునా? వారు తమ తిరస్కారమును జూపకపోయిరా? అట్టి ఘట్టములు, వ్యాఖ్యానములు ద్రావిడులకు హృదయానందముఁ గల్పించి యుండవా? గోనబుద్ధుఁడు ద్రావిడదృష్టిని దన రచనలోఁ బ్రసరింపఁజేసినాడా? అందుచేత, ఆర్యసంపర్కమునకుఁ గొంతవఱకు విదూరులైన పాశ్చాత్య పార్వతే యాంధ్రులలో ననితరతుల్యమైన ప్రసిద్ధిని వ్యాప్తిని బడసినాఁడా? ఊహ్యములు. తుదకు రాజద్రోహి, భ్రాతృద్రోహియైన విభీషణునికిఁ గూడ శత్రుశరణము, తన తల్లియైన కైకసి బోధవల్లఁ జేసినట్లు సమాధానము కల్పించి, వాని వర్తనము, అంత చెడ్డదికాదని చూపించియుండుటయుఁ జింత్యము. ఎందఱో స్త్రీలను, అన్నగారు చెఱఁబట్టుచుండఁగాఁ జూచిచూచి యూరకుండినవాఁడు, హఠాత్తుగా ధర్మకర్తృత్వము వహించుట చోద్యము.

ఇఁక సులోచన:– "ఆర్యులైన మీకు సీతమ్మ యున్నది. ద్రావిడులమైన మాకు నామెతో నీఁడుజోఁడగు సులోచన యున్నది." అని తమ జాతి గౌరవమును జాటుటకేమో యీ మహోత్తరపాత్ర ప్రదర్శనము. "ఆర్యులకుఁ దీసిపోము" అని గర్వించెడు ద్రావిడుల కిదియెంత యానందదాయకముగనుండునో భావింపుఁడు.

రామేశ్వరపురాణమును దాక్షిణాత్యస్పర్ధవలనఁ గలిగినదేమో? "మీకు కాశి, మాకు రామేశ్వరము, మా యీశ్వరుఁడు మీ యవతారదైవముచేఁ బ్రతిష్ఠింపఁ బడినవాఁడు. మీకంటె మేము తక్కువవారము కాము" అని సమత్వ ప్రకటనఁ జేసిరా? ప్రాచీనుల భావములను, తద్ద్వారా ప్రజలలో వ్యాపించిన పాటలయుఁ గథలయుఁ బండుగలయు నైజమును నేఁడు కనుగొనుట దుస్తరము. ఊహా మాత్రములని యెన్నఁదగును. సమంజసములుగానున్న మన్నింపఁబోలును. లేదని తోఁచినయెడల సరసనిరసనమే వానిగతి.

వాల్మీకమునందలి కొన్ని మీమాంసలు

వాల్మీకమునందును గొన్ని సంశయాస్పదములైన వృత్తాంతములున్నవని నా మనవి. వానిని 1919వ సంవత్సరములో మైసూరులోని కొందఱు గొప్ప పండితులకు విన్నవించి యలబ్ధసమాధానుండనైతిని. ఇప్పుడాంధ్రలోకమున కర్పించెదను. నా యీ యపరాధమును మన్నింపుఁడు.

1. శ్రీరామపట్టాభిషేకము: భరతశత్రుఘ్నులూరిలో లేనప్పు డీ ప్రయత్న మేలపెట్టుకొనిరి? బహుశః భరతునికి విశేషించిన హక్కు ఏమైననుండెనా? భ్రాతృ వత్సలుఁడైన రాముఁడు భరతుని బిలిపింపుమని తండ్రికి నొక్క మాటయైనను ఏల చెప్పలేదు? తమ్ముఁడు లేకుండినను బట్టముఁ గట్టుకొనుటకు సంసిద్ధుఁడై యుండెనా? లేదా, ఇందును బితృవాక్యపరిపాలనాసూత్రము నవలంబించెనా?

2. ఆ కాలమున 20 వేలు, 30 వేలు ఏండ్లు జీవించి యుండెడివారు రాజులు:- రాజులు మాత్రము. కైకేయి భరతునికై రాజ్యమును గోరినది 14 ఏండ్లే కదా! అనఁగా నొక్కవారము రోజులనుట- ఆనాటి గణనరీతిని. స్పష్టముగదా, ఆపె, తనకుఁజేసిన యవమతికి సూచకాకార ప్రతీకారమును గోరినదనియు, నిజముగా శ్రీరామునికిఁ గీడెంచలేదనియు.

3. రావణుఁడు నిర్నాముఁడుగాఁడు. శ్రీరామునికిఁ బూర్వుఁడైన అనరణ్యుని జంపినవాఁడు. వాని విషయ మయోధ్యలో నందఱు నెఱిఁగినదే. లంకకు రాజనుట రహస్యముగాదు. సీతను నపహరించినవాఁడు రావణుఁడని జటాయువు మాటల వలన శ్రీరామునికిఁ దెలియును. సంపాతివలన వానరులెఱిఁగిరి. ఇఁక, సీతను ఎక్కడ నుంచినాఁడని యన్వేషించుట యేల? లంకలోనా, మఱి వాని రాజ్యాలలో నింకొకయెడ పెట్టినాఁడాయని నిశ్చయముగాఁ దెలియుటకొఱకా? తెలిసి యేమి లాభము? ఎట్లును వానిని జయింపవలసినది ప్రథమకర్తవ్యము. దొంగతనముగా సీతను దెచ్చుకొనుతలంపు శ్రీరామునకు లేదు. క్షత్రమార్గమతనివ్రతము. దండెత్తు సరికి, రావణుఁడింకొక తావున కామెను మార్చలేఁడా? కాబట్టి, సీతాన్వేషణ మెందులకు? సుందరకాండ మనివార్యమైన ఘట్టమా కాదా? అది యద్భుతమైనను, గథాకల్పనకుఁ బ్రధానమా? సహేతుకమా?

పద్మప్రభాస
చిత్తూరు
1-6-42

కట్టమంచి రామలింగారెడ్డి

రంగనాథరామాయణము

1

బాలకాండ

కృత్యవతరణిక

శ్రీ కామినీనాథు జితదైత్యయూథు
లోకరక్షణకృత్యు లోకైకనిత్యు
నిత్యచిదానంద నిర్వాణకృత్యుఁ
గృత్యవిదూరు నకృత్రిమాధారు
నాధారకమలమధ్యామోదభేద
సాధనక్రమసమాచరణషట్చరణు[1]
సింధురవరదు నాశ్రితలోకబంధు
బంధమోచను బలిబంధనోదగ్రు
[2]నారూఢ పంచాశదక్షరప్రసవ
పారిజాతాకారుఁబ్రణవానుకారు
నగ్రామ్య గోపికాభ్యంతరవ్యగ్రు
నగ్రేసరాకారు నాకారరహితు
యోగిమానస లసదోంకార [3]దీప్త
యోగసందర్శనాభ్యుదయప్రచారు
శ్రుతిశిరోభాగ విశుద్ధచైతన్యు
నతిలోకు సర్వలోకాశ్రయశ్లోకు
నఖిలాండమౌక్తికాయతనిత్యసూత్రు
నఖిలతత్త్వాతీతు నాద్యంతరహితు
నమలాత్ము నక్షరు నామ్నాయకమల
కమలాప్తు నక్షీణకల్యాణసదను
శంకావినిర్ముక్తసద్భక్తవర్య
కైంకర్యవత్సలుఁగారుణ్యశీలు
బోధకుండై వచ్చి బోధ్యుఁడై తోచి
బోధమై దీపించు పూర్ణస్వరూపు
నాది తత్త్వముఁ 'దత్త్వమ' స్యాదివాక్య
[4]భేదాతిరూపు నభే [5]ద్యప్రతాపుఁ
గడుకొని నియతులై కర్మబంధములు
గడచి యేకతమునఁగదలక నిలిచి
యరుదార నింద్రియ [6]వ్యాప్తుల నణఁచి
పరిచితాసనములఁ బదిలులై [7]యుండి
వెలయు డెబ్బదిరెండువేల నాళములు
గలయ [8]నాలోకించి కసటువోఁదుడిచి
కవరెండు [9]ద్రోవలఁగైకొని [10]మేఁగు
పవనుని [11]రోధించి పశ్చిమవీథిఁ
జొనిపి [12]కోణత్రయశుద్ధి గావించి
[13]మనసుతోడనె కూడ[14]మరగించి తెచ్చి
కుండలి నిజశక్తిఁగూర్చి సంప్రీతి
నొండొండ కమలంబులొగి నాఱుఁగడచి
అట చంద్రమండలి [15]యవ్వలఁబేర్చి
యట పరమవ్యోమమై తమ్ము మఱచు
పరమయోగీంద్రులభావంబుకీలు
పరికింపఁ దానయౌబ్రహ్మస్వరూపు

1.చరణాబ్జసేవక జనమునిరక్షు, ఖరకరవిధునేత్రు గాంభీర్య సింధు–సింధుర... 2. ఆరూఢిపంచషడక్షర (ఆరూఢపంచదశాక్షర)ప్రసవ. 3.రూపు. 4.భేదాది 5.దస్వభావు 6.వ్యాప్తులు మఱచి. 7.నిలిచి. 8.వివేకించి,కసవు. 9.త్రోవలై కైకొని. 10.మెలఁగు 11.శోధించి, బంధించి. 12.కాలత్రయ 13.నొడఁగూర్చి. 14.మఱపించి, మగుడించి. 15.నల్లనఁజేర్చి.

మొగిరెంటఁ బొరయక మూఁట నేర్పడక
[1]తగ నాలుగింటను దావు గైకోక
యైదింట [2]నెయిదిపై నాఱింటఁ గడచి
యాదికి నాదియై యమరినదేవుఁ
దనుతరనిర్మలాంతర్నాడి యూప,
మనురూపమగు మనం బా బద్ధపశువు,
నిష్ఠాభిరతి వేది, నిఖిలేంద్రియములు
గాష్ఠముల్, బోధ మఖండపావకుఁడు,
యోగామృతముఘృత, ముజ్జ్వలానంద
యోగంబు ఫలము, గానొగిఁ [3]జెల్లుచున్న
యభిమతాంతర్యజనానూనకర్మ
విభవంబు కడపట విలసిల్లు పరముఁ
బరమాత్ము నవ్యయుఁబరమకల్యాణుఁ
బరపక్షు నపరోక్షుఁ బ్రక్షీణకర్ము
మా దేవుఁగమలాక్షు మమ్మేలువేల్పు
నాదినారాయణు నఖిలలోకేశు
భావించి కీర్తించి ప్రార్థించి మ్రొక్కి
సేవించి యభిమతసిద్ధిఁ [4]బాటించి,
హారకర్పూర నీహార గోక్షీర
తారకాకృతి శారదాదేవిఁ గొలిచి,
చారురామాయణచంద్రాబ్ధి [5]యగుచు
వారక విలసిల్లు వాల్మీకిఁదెలిచి,
భారతమంజరీపారిజాతంబు
సారమానసుఁ బరాశరసూనుఁదలఁచి
యతని తనూభవు నా శుకయోగి
నతిభక్తియుక్తిమై నభినుతి సేసి,
యే కథ సెప్పిన నెల్లసజ్జనులు
[6]సేకొని కీర్తనల్ సేయుచునుందు?
రే కథ సెప్పిన నిహపరోన్నతులు
ప్రాకటంబుగఁబేర్చి ఫలియించు [7]నుర్వి?
నే కథ సెప్పిన నీప్సితార్థములు
గైకొని పుణ్యముల్ [8]గడఁగి [9]కావించు?
ననువిచారములు నా యంతరంగమునఁ
గొనకొని కృతిసేయఁగోరుచున్నంత:
[10]శ్రీరమణీయమౌసృష్టి నుత్తములు
గోరి వర్ణనసేయు గోనవంశమున
ఫలిత సదాచార భానుఁడై పొడమి
కలికాల దోషాంధకారంబు దోలి
గురుబుధ [11]పదములకొలఁదులు దెలిసి
[12]పరరాజనక్షత్రపంక్తుల నణఁచి
నిత్యపుణ్యోదయ నియతిఁబెంపొందు
నత్యున్నతప్రతాపాభిరామునకుఁ
గర [13]దీప్తనిజఖడ్గగంగాంబుధారఁ
బరధరణీపాలఫాలాక్షరములఁ
గలపూర్వగర్వపంకము లొప్పఁగడుగు
నలవుమై [14]నసహాయుఁడగు శౌర్యనిధికి

1.తగిలి నాల్గవత్రోవఁదత్త్వమైయుండి. 2. నాదియై యాఱింట. 3. వేల్చుచున్న, జేయుచున్న. 4. గాఁదలఁచి. 5. ఁదేలి . 6. చేకొనుకీర్తులు సిద్ధించునుర్వి– నే. 7.నెలమి, భక్తి. 8.గడఁకఁ గా. 9. కాన్పించు. 10. శ్రీరమణీయులై కృష్టిసత్తములు. 11.పథముల. 12.పరువడి మనమునఁ బరిపాటినిలిపి. 13.ధృత. 14.నసమానుఁడగు సత్త్వనిధికి.

శరణార్థి రాజన్యషట్పదాధార
కరపద్మునకు గోన కాటభూపతికి
నయనయోదయ దయాయతనిత్యమతికిఁ
బ్రియతనూజన్ముఁడై పృథివిఁ బెంపొందు
రుద్రప్రతాపుండు రుద్రనిర్మలుఁడు
రుద్రాత్ముఁడగు గోన రుద్రనరేంద్రు
పౌత్రుఁడభంగుఁ డప్రతిమవర్తనుఁడు
గోత్రధీరుఁడు కులగోత్రవర్ధనుఁడు
దివిజేంద్రవిభవుండు [1]ధీరసన్నుతుఁడు
భువనవిఖ్యాతుఁడౌ బుద్ధభూవిభుని
తనుజన్ముఁ దక్షీణదాక్షిణ్య [2]ధనుఁడు
ధనధాన్యధనదుండు ధర్మధర్మజుఁడు
[3]అతిపుణ్యసౌజన్యుఁ డరిభీమజన్యుఁ
డతిశౌర్యశరజన్ముఁ డా జన్మశుభుఁడు
కామినీకాముఁ డఖండవిక్రముఁడు
రామత్రయోదార రణవిశారదుఁడు
చందనమందార చంద్రికాహార
కందళకుందేందు ఘనకీర్తిధనుఁడు
పరగు గోనాన్వయపారిజాతమునఁ
బరిపక్వఫలభాతిఁ బరగినవాఁడు
పొలుచు గోనాన్వయపూర్వాద్రియందు
వెలయు భానుఁడువోలె విలసిల్లువాఁడు
దొరయు గోనాన్వయదుగ్ధాంబురాశిఁ
బరిపూర్ణచంద్రుఁడై భాసిల్లువాఁడు
నిక్కి యంతంతకు నిర్మలుండగుచు
దిక్కులఁ దన పేర్మి దీపించువాఁడు
దానధర్మక్రియా తాత్పర్యకేళిఁ
దానయై వినుతులఁ దనరారువాఁడు
మగఁటిమి నసమానమహిమ దీపింపఁ
బగతుఱ ననిలోన భంజించువాఁడు
బలవదుగ్రారాతి బలపయోరాశిఁ
గలఁచుచో మంథాద్రిగతిఁబేర్చువాఁడు
విమతోగ్రరాజన్య [4]విపులాంధకార
కమలాప్తబింబఖడ్గప్రభావిభవ
విలసితామర వధూవిమలాస్యకమల
ముల వీరమధుకరంబులఁ గూర్చువాఁడు
అరినృపప్రాణానిలాహారభుజగ
వరభుజస్థాపితావని నేలువాఁడు
కురు [5]కుంతళావంతి గూర్జర ద్రవిళ
నరనాథసభల వర్ణన కెక్కువాఁడు
ఆతతసామభేదాదుల నొప్పు
నీతిక్రమంబున నెగడెడువాఁడు
రమణమై నాదిమ రాజన్యరీతి
నమితవైభవముల నలరెడువాఁడు
వినయ [6]నయోదయవిభవసుస్థిరుఁడు
మనుమూర్తి విట్ఠలక్ష్మాపాలవిభుఁడు
రాజసర్వజ్ఞుండు రాజసింహుండు
రాజశిరోమణి రాజపూజితుఁడు
సకలజగద్ధితచాతుర్యధుర్యుఁ
డొకనాఁడు గొలువున [7]నున్నతోన్నతిని

1దృఢసూనృతుండు. 2.పరుఁడు,శాలి. 3.సహజన్ను. 4.విభవాంధకార. 5.కేరలావంతికుంతళద్రవిళ 6.నయోపాయవిజయ. 7.నున్నతోన్నతుఁడు, నున్నతుండగుచు.

బహుపురాణజ్ఞులు బహుశాస్త్రవిదులు ప్రత్యర్థి రాజన్యబలవజ్రపాణి
బహుకావ్యనాటక ప్రౌఢమానసులు ప్రత్యర్థినృపదావపావకోజ్జ్వలుఁడు
హితులు మంత్రులు పురోహితులు నాశ్రితులు భీకర నిజఖడ్గ బింబిత స్వర్గ
సుతులు రాజులు బహుశ్రుతులునుగొల్వ లోకానురక్తారి లోకదుర్దముఁడు
దీపించు భూలోకదేవేంద్రు పగిది సరసార్థిజలజాత జలజాతహితుఁడు
[1]నేపారియున్నచో నింపు వుట్టించి పురుషచింతామణి [10]బుద్ధయాహ్వయుఁడు
రసికులు భారతరామాయణాది నీ కతిభక్తుండు నిఖిలశబ్దార్థ
రసగోష్ఠి [2]ప్రకటింప రసికశేఖరుఁడు పాకజ్ఞుఁడత్యంత పాండిత్యఘనుఁడు
రామకథాసుధా [3]రసరక్తుఁడగుచు మఱియు రామాయణమర్మమాతండ
నా మహాసభలోన నందఱఁజూచి యెఱుఁగు నాతనిఁబంపు[11]మీ కథఁజెప్ప"
"రమణమైఁదెనుఁగున రామాయణంబు ననిన మజ్జనకుఁ[12]డుదాత్తవర్తనుఁడు
క్రమమొప్పఁ [4]జెప్పెడు ఘనకావ్యశక్తి నను నర్థిఁబిలిపించి నను గారవించి
గల కవులెవ్వరుగలరుర్వి" [5]ననినఁ "భూమిఁగవీంద్రులు బుధులును మెచ్చ
దలపోసి విట్ఠలధరణిపాలునకు రామాయణంబు పురాణమార్గమునఁ
నున్నతమూర్తికి నురుయశోనిధికి దప్పక నా పేరఁదగ నంధ్రభాషఁ
విన్నవించిరి ప్రీతి విబుధపుంగవులు జెప్పి ప్రఖ్యాతంబు సేయింపు మ్రుర్వి"
"నీ తనూజన్ముండు నిపుణమానసుఁడు నని యానతిచ్చిన నా మృదూక్తులకు
ధూతకల్మషుఁడు బంధుర [6]నీతిధనుఁడు ననయంబు హర్షించి యట్ల కావింపఁ
సర్వజ్ఞుఁడనఘుండు చతుర [7]వర్తనుఁడు బనిపూని యరిగండభైరవుపేర
సర్వ [8]పురాణ విచారతత్పరుఁడు ఘనుపేర మీసరగండనిపేర
కమనీయబహుకళాగమవిచక్షణుఁడు లలితనిర్మలగుణాలంకారు పేర
సుమనీషిపోషణోత్సుక సుఖోన్నతుఁడు నలఘు నిశ్చలదయాయతబుద్ధిపేర
కవిసార్వభౌముండు కవికల్పతరువు నాతతకృతిపేర నతిపుణ్యుపేర
కవి [9]లోకభోజుండు కవిపురందరుఁడు మా తండ్రి విట్ఠలక్ష్మాపాలుపేర

1 నేపారుచున్నచో. 2.సేవింప, సెల్లింప. 3.రక్తుఁడైయప్పు-డామహా. 4. ద్విపద మార్గమున నా పేర, కలితమై చెప్పెడి ఘనకావ్యశక్తి. 5.ననుచుఁ-దలపోయ. 6.కీర్తిరతుఁడు,నీతియుతుఁడు. 7.మానసుఁడు 8.శాస్త్రార్థ. 9.రాజ. 10. బుద్ధభూవిభుఁడు, బుద్ధాహ్వయుండు. 11. ఁడీకృతిఁ జెప్ప. 12. దుదార.

రాజులు బుధులును రసికులు సుకవి
రాజులు [1]సుఖగోష్ఠి రాజిల్లి పొగడఁ
బదము లర్థంబులు భావముల్ గతులు
పదశయ్య లర్థసౌభాగ్యముల్ [2]యతులు
రసములు గుంభనల్ [3]ప్రాససంగతులు
నసమాన [4]రీతుల నన్నియుఁగలుగ
నాదికవీశ్వరుఁడైన వాల్మీకి
యాదరంబునఁ [5]బుణ్యులందఱు మెచ్చఁ
జెప్పిన [6]తెఱఁగున శ్రీరాముచరిత
మొప్పఁ జెప్పెదఁగథాభ్యుదయ మెట్లనిన:

సంగ్రహ రామాయణము

ఘనుఁదపస్స్వాధ్యాయకమనీయశీలు
మునినాథు నారదముని లోకవంద్యు
ననఘతపోనిధియైన వాల్మీకి
గనుఁగొని యొకనాఁడు గరమర్థి నడిగె:
"నెవ్వఁడు శ్రీమంతుఁ, డెవ్వఁడు దాంతుఁ
డెవ్వఁడు సువ్రతుం, డెవ్వఁడున్నతుఁడు;
ఎవ్వఁడు నీతిజ్ఞుఁ,డెవ్వఁడు ప్రాజ్ఞుఁ,
డెవ్వఁడు దుర్దముం,డెవ్వఁడుత్తముఁడు;
ఎవ్వఁడు జితకోపుఁ, డెవ్వఁడజేయుఁ
డెవ్వఁడు నిరసూయుఁ, డెవ్వఁ డాధ్యుండు
ఎవ్వఁడు ఘనపుణ్యుఁ,డెవ్వఁడు దారుఁ
డెవ్వఁడు సుచరిత్రుఁ, డెవ్వఁడు సముఁడు
ఎవ్వనికిన్కకు నింద్రాదిసురలు
దవ్వుదవ్వులయందుఁ దలఁకుచుందుదురు
అట్టివాఁడిలఁబుట్టి యరిగెనో యిపుడు
పుట్టెనో యిటమీఁదఁ బుట్టనున్నాఁడొ"
అనినఁ ద్రిలోకజ్ఞుఁడైన నారదుఁడు
దన బుద్ధినెంతయుఁదలపోసి చూచి
"ఈ మహిపై విష్ణుఁ[7]డిపుడు జన్మించె
రాముఁడై దశరథరాజున;[8]కతఁడు
నియతాత్ముఁడతిశౌర్యనిధి, కృపాజలధి,
జయశాలి, స్వజనరక్షణవిచక్షణుఁడు,
కంబుకంధరుఁడు, సక్కనిమేనివాఁడు,
బింబారుణోష్ఠుండు, పీనవక్షుండు,
వెడఁదకన్నులవాఁడు,విపులాంసతలుఁడు,
నిడుదచేతులవాఁడు, నియతవర్తనుఁడు,
వేదవేదాంగకోవిదుఁడు, కోదండ
వేదవిదుండు వివేక భూషణుఁడు
కమలాప్త తేజంబుఁ, గడలిగాంభీర్య
మమరాద్రిధైర్యంబు, నవనిసైరణయు,
ధనదునిత్యాగంబుఁ దనయందు మిగుల
ననువొందునిత్యకల్యాణవిగ్రహుఁడు
కౌసల్య కానందకరుఁడట్టి రాము
నాసక్తి యౌవరాజ్యాభిషిక్తునిఁగఁ
బట్టంబుగట్ట భూపతి సమకట్టఁ
గట్టిఁడి కైక సంగరమునఁ దొల్లి
రెండువరంబు లర్థించిన దౌటఁ
జండించి కాననస్థలికి రాఘవునిఁ
బనిచిన జనకునిప్రతినకై పూని
జనకజాలక్ష్మణసహితుఁడై [9]వెడలి

1 గోష్ఠినిరాగిల్లి (విరాజిల్లి) (విరాజులై)పొగడఁ. 2.మితులు. 3.ప్రాసముల్ గలిగి. 4.రీతుల (లు)నవనిపైఁబరగ. 5.గవు. 6.చందంబు. 7.డింకజన్మించు. 8.కనుచు. 9.పోయి.

తేవనంబునను నెంతేవనంబునను
బావనమునిచర్యఁబరగుసంయములఁ
గరుణమైఁగాపాడి ఖరదూషణాది
శిరములు శరములఁజెండుబెండాడి
ఋశ్యమూకంబున నినజుఁజేపట్టి
వశ్యత నొకకోల వాలిఁదూలించి
సీతకై చలపట్టి సేతువు గట్టి
పాతకి దశకంఠుఁ బరిమార్చి యంత
సీతతోఁగూడి యాశ్రితలోకపారి
జాతంబు వనచరజాతంబు గొలువ
నింద్రాదివినుతుఁడై యేతెంచి రామ
చంద్రుండు నిజపూజ్యసామ్రాజ్యలక్ష్మిఁ
బాలించుచున్నాఁడు ప్రజలకు వేడ్కఁ
గీలించుచును గృతకృత్యుఁడై" యనుచు
నా రాముచరిత మాద్యంతంబుసెప్పి
నారదముని వోయె నలినజుపురికి
మునిపతి వాల్మీకి ముదముతో నంతఁ
దన శిష్యుఁడగు భరద్వాజుండుఁదానుఁ
బ్రకటింప సజ్జనభావంబపోలె
నకలుషజీవనంబై కరంబలరు
తమసానదికిఁ బోయి తన్నదిఁదోఁగి
తమయనుష్ఠానముల్దగఁ [1]జేయుచుండి
యా యేటిదరిఁ [2]గొంచలర్థిమై రెండు
గాయజుకేళిమైఁగవయుచో నొకటి
నొక బోయ సంపిన నున్నక్రౌంచంబు
ప్రకటశోకంబునఁ [3]బనవుట సూచి[4]
"యోరినిషాదుండ! యోరి పాపాత్మ!
యోరి, నీ కెగ్గేమి యొనరించెఁదొల్లి?
కామించి క్రౌంచముల్ గవయుచో నొకటి
నేమిటికై చంపి తిబ్బంగిఁగడఁగి?
ఈ పాపమున నీ వనేక దుఃఖములు
ప్రాపించి తిరుగుము బహువత్సరంబు"
లని బోయ శపియించి యంత వాల్మీకి
దన శిష్యుఁడగు భరద్వాజునిఁజూచి
"ఛందోనిబద్ధమై సమవర్ణపంక్తిఁ
బొంది నాలుగుపాదముల హృద్యమగుచు
నిది చాలవిస్మయం బీ శాపవాక్య
పదములు దమయంతఁ బద్యమై పొలిచె"
ననిన భరద్వాజుఁడాదిగా శిష్యు
లనురక్తిఁబఠియించి రా పద్యమంత;
ననఘుండు వాల్మీకి యాశ్రమంబునకుఁ
[5]జనియున్నచో బ్రహ్మసనుదెంచుటయును
నెదురేఁగి పదముల కెఱఁగి తోడ్తెచ్చి
కుదురుగాఁ గుశపీఠిఁగూర్చుండఁబెట్టి
కరమర్థిఁబూజించి కరములు మొగిచి
పరగ శాపాక్షర పద్యంబుఁజదువ
విని బ్రహ్మనగి "పద్యవిషయమై వాణి
యనఘ! నీ ముఖమున నవతరించినది.
శ్రీరాముచరిత మశేషంబు నీకుఁ
[6]గోరి నారదుఁడు సంకోచించి చెప్పె
నది విస్తరించి నీ వర్థితోఁజెప్పు
మది సర్వమును దోచు" నని చెప్పిచనియె

1 దీర్చివచ్చి. 2.గ్రౌంచయమళంబుప్రేమఁ. 3.బనువుట. 4.తగవును ధర్మంబుఁ దలపోసిమౌని– పగదాయ నబ్బోయపై నల్క వొడమి– యోరినిషాదుండ... 5.జనినయచ్చో. 6.జేరి నారదుఁ

నీ రీతిఁగృపవరంబిచ్చి మన్నించి
సారసగర్భుండు సనినపిమ్మటను
మఱి నిర్మలధ్యానమతిఁబూని మౌని
దఱిగొని సకలంబుఁ దలపోసి [1]పోసి
రఘుచరిత్రము దశరథుచరిత్రంబు
రఘురాముజన్మంబు రామువర్తనము
తాటకవధయు నుద్దండరాక్షసుల
యాటోపహరణంబు యజ్ఞరక్షణముఁ
దనరుగంగామహత్త్వమును గౌతముని
వనితను శాపంబువలనఁ బాపుటయు
ధనువు ద్రుంచుటయు సీతావివాహంబుఁ
జనుచోట జమదగ్నిజాతునాగ్రహము
రామాభిషేకసంరంభంబు [2]దుష్ట
కామిని కైకేయి కష్టభాషణము
నభిషేకవిఘ్నంబు నడవికి రామ
విభుఁడు వోవుటయు భూవిభుఁడడలుటయుఁ
దశరథుమరణంబు దశరథరాముఁ
గుశలసంభాషియై గుహుఁడు గాంచుటయు
నురుపుణ్యులట గంగ నుత్తరించుటయు
వరమునీశ్వరు భరద్వాజుఁగాంచుటయు
నరిగి యా చిత్రకూటాద్రి నిల్చుటయు
భరతుండు రఘురాముపజ్జ వచ్చుటయు
నన్నచేఁబాదుక లర్థిమైఁబడసి
మన్ననలింపొంద మరలిపోవుటయు
దండకా గమనంబుఁ దగిలి విరాధుఁ
జండవిక్రమమున సంహరించుటయుఁ
బరమపుణ్యుఁడు శరభంగుదర్శనముఁ
బరువడి మునులకుఁ బ్రతిన లిచ్చుటయుఁ
జని యా యగస్త్యునాశ్రమముఁజొచ్చుటయు
మునిచేత దివ్యాస్త్రములు వడయుటయు
స్రుక్కక రామానుజుండు శూర్పణఖ
ముక్కును జెవులును మ్రోడుసేయుటయు
నది వోయి ఖరదూషణాదిరాక్షసుల
కది సెప్ప వారంత నలిగి వచ్చుటయు
నురువడి రఘురాముఁడొక్కఁడే కడఁగి
ఖరదూషణాదిరాక్షసులఁ జంపుటయు
నట రావణునిబుద్ధి నలుక వుట్టుటయుఁ
గుటిలమారీచుండు గ్రొవ్విసచ్చుటయు
నసురాధిపతి సీత నపహరించుటయు
విసువక రాముండు విలపించుటయును
నని జటాయువుచావు నవలఁగబంధుఁ
గనుటయు మఱి పంపకడకుఁబోవుటయుఁ
గరమర్థి ఋశ్యమూకమున సుగ్రీవుఁ
డరుదెంచి కనుటయు నతనిసఖ్యంబు
వాలిసుగ్రీవుల [3]వైరంబు తెఱఁగు
వాలి నొక్కమ్మున వధియించుటయును
దారా విలాపంబు దశరథసూనుఁ
డా రవిసూను రాజ్యమున నిల్పుటయు
మానవపతి యంత మాల్యవంతమున
వానకాలంబెల్ల వసియించుటయును
గాకుత్స్థుకోపంబుఁ గపిసమాగమము
నేకతంబున [4]ముద్రయిచ్చిపుచ్చుటయు
నలయక కపులు సీతాన్వేషణంబు
సలుపుటయును బిలసందర్శనంబు

1 చూచి. 2. దోష.. 3. వైరవర్తనము. 4.నుంగ్రమిచ్చి.

[1]నక్షతంబుగ మహేంద్రాద్రి యెక్కుటయుఁ
బక్షీంద్రుఁడైన సంపాతిఁగాంచుటయు
వనధిలంఘనమును వనధిమధ్యమునఁ
జనుచోట మైనాక సందర్శనంబు
మదమెత్తి సింహిక మారుతసూనుఁ
గదిసి చచ్చుటయు లంకాప్రవేశంబు
నంతఃపురంబెల్ల నతఁడరయుటయు
[2]నంత నశోకవనావలోకనముఁ
దెఱఁగొప్ప నందు వైదేహిఁగాంచుటయు
నెఱుకకు నానవాలిచ్చి తేర్చుటయుఁ
భూనాథుకుశల మింపుగఁ దెల్పుటయును
మానినీమణి శిరోమణి యిచ్చుటయును
బెనఁచి యా వనమెల్లఁ బెఱికివైచుటయు
హనుమంతుఁడత్తఱి నక్షుఁజంపుటయుఁ
బవనజుఁడటు పట్టుపడిపోవుటయును
గవిసి లంకాపురిఁ గలయఁ గాల్చుటయు
మారుతాత్మజుఁడబ్ధి మరల దాఁటుటయు
వారక కపులతో వచ్చి కూడుటయు
మధువనహరణంబు మణి ప్రీతినొసగ
నధిపతి మారుతి [3]నగ్గలించుటయు
నినకులాధిపుఁడు దండెత్తి పోవుటయు
వననిధితటమున వచ్చి నిల్చుటయు[4]
నంత విభీషణుఁడధిపుఁగాంచుటయుఁ
జింతించుటయు మఱి సేతుబంధనముఁ
జడధి దాఁటుటయును జని లంకమీఁద
విడిసి పేర్చుటయు దోర్వీర్యంబు మెఱసి
కర [5]ముగ్రులగు కుంభకర్ణాది వీర
వరులఁజంపుటయు రావణునిఁ ద్రుంచుటయు
నా విభీషణుని లంకాధినాయకునిఁ
గావించి పట్టంబు గరుణఁ గట్టుటయు
ననుపమ [6]శుద్ధి బ్రహ్మాదులు మెచ్చ
జనకజ రఘురామచంద్రుఁ [7]జేరుటయు
నెలమిఁబుష్పకమెక్కి యెందును గీర్తు
లలర నయోధ్యకు నరుగుదెంచుటయు
భరతుఁగాంచుటయును బట్టాభిషేక
మరుదార రఘురాముఁడవధరించుటయుఁ
గపి [8]దైత్యపతుల నర్కజవిభీషణుల
విపులసంపద లిచ్చి వీడుకొల్పుటయుఁ
బరికించి ప్రజల నాపదలొందకుండఁ
గరుణఁబ్రోచుట యనుకథలెల్లఁ [9]దెలిసి
వెలయ నిర్వదినాల్గువేల శ్లోకములు
గలిగి యేనూఱుసర్గల విస్తరిల్లి
కాండంబు లాఱింటఁ [10]గర మొప్పుమిగిలి
యుండ రామాయణ [11]మోలిఁగావించి
యొనరఁదక్కిన కథ లుత్తరకాండ
మునఁజెప్పి వాల్మీకి [12]ముదముతో నంత
"నీ కథఁబఠియింప నెవ్వరునేర్తు?
రీ కథ జగముల నెబ్బంగిఁ [13]బరగు?"

---

1 నక్షయంబగు, నక్షణంబున. 2.వంతుకెక్కు నశోకవనముఁజొచ్చుటయు. 3.నాశ్వసించుటయు. 4.పనివడి వారిధిఁబ్రార్థించుటయును-గొనకొని రావణుఁగోపించుటయును, నిన కులా.... 5.ముగ్రముగఁగుంభ. 6.స్థితిని. 7.బొందుటయు, గూడుటయు. 8.సైన్య. 9.దెలియ. 10.గడునింపు. 11.మొప్పఁ. 12.మునినాథుఁడంత. 13.నెగడు.

ననుచుండఁ గుశలవు లనఘమానసులు
మనసిజాకారులు మంజుభాషణులు
జననుతుల్ సంగీతసాహిత్యనిధులు
మునివేషధారు లిమ్ముల వచ్చి మ్రొక్కి
"యనఘ! రామాయణ మర్థితోఁజదువఁ
జనుదెంచితిమి మమ్ముఁజదివింపవలయు"
ననిన సంతోషించి యమ్మునీశ్వరుఁడు
తన మనోరథమెల్లఁ దలకూడె ననుచు
గేయమై పాఠ్యమై కేవల పుణ్య
దాయకంబగు రఘూత్తముచరిత్రంబు
ననుపమ తంత్రీలయాన్విత ఫణితి
మునిపతి సదివింప ముదమొప్పఁజదివి
రమణ శృంగారాది రసములుప్పొంగ
సమవృత్తభేదముల్ సంధిసమాస
సమధికశబ్దార్థ సంగతులెఱిఁగి
క్రమమొప్పఁ బాడుచుఁగవగూడి వారు
మునిజనసభల నిమ్ములఁబూజనములు
గొని వినోదింపఁ గాకుత్స్థవల్లభుఁడు
వెలయఁదమ్ములుఁ దాను వేడ్కలింపొందఁ
గొలు [1]విచ్చి వారలఁగోరి [2]రావించి
వారి రూపంబులు వారి నిల్కడలు
వారి నిర్మలతర [3]స్వరవిశేషములుఁ
దనకు నింపొదవింపఁ దత్కథాక్రమము
వినుచుండె రాముఁడవ్విధ మెట్టిదనిన:

కథారంభము

అయోధ్యావర్ణనము

ద్వాదశయోజనవ్యాయతంబగుచు
నైదుయోజనముల నది వెడల్పగుచు (5)
నిపుణత మనువుచే నిర్మితంబగుచు
నెపుడు శాత్రవకోటి కెదురుచుక్కగుచుఁ
గొలఁదిమీఱిన భానుకులజులకెల్లఁ
గులరాజధానియై కొనియాడఁబరగి
సరయువుపొంతఁ గోసలభూమియందు
ధరణికిఁదొడ వయోధ్యాపురి యొప్పు.
మణిగోపురంబుల మణితోరణముల
మణికుట్టిమంబుల మణిగవాక్షములఁ
గేళీగృహంబులఁ గృతకశైలముల
బాలానిలంబుల [4]బహువినోదముల
మహితవారణముల మానితాశ్వముల
బహురథప్రతతుల భటకదంబముల
విమలసౌధంబుల విపణిమార్గములఁ
గమనీయవనములఁ గమలాకరములఁ
జెఱువుల బావులఁ జెఱకుఁదోఁటలను
దఱచైన శాలికేదారవారములఁ
బరిఖలఁ గోటలఁబసిఁడిమాడువులఁ
గరమొప్పి లోకవిఖ్యాతమై పరగు

దశరథవైభవవర్ణనము

నా పురి దశరథుండను మహారాజు
చాపవిద్యాపరశైలకార్ముకుఁడు
చతురుపాయజ్ఞుండు షాడ్గుణ్యశాలి
సతతశక్తిత్రయసంధానకర్త
ధర్మోత్తరుఁడు గృతాధ్వరుఁడు శ్రీకరుఁడు
ధర్మశాస్త్రపురాణతాత్పర్యపరుఁడు

1.వుకు,వుండి. 2.రప్పించి. 3. వాగ్విశేషములు. 4.బటహనాదముల.

అజునినందనుఁడు బాల్యాదిగా నియతిఁ
బ్రజలఁబాలించిన పరమపావనుఁడు
జంభారికై [1]పోయి శంబరాసురుని
దంభంబు నడఁచి సుత్రామునిచేత
మందారపుష్పదామంబుఁ గైకొన్న
యిందుమతీపుత్త్రుఁడినకులాధిపుఁడు
తేజంబుఁగాంతియుఁ దెగువయు [2]నోర్పు
రాజసంబును నుదారతయు ధైర్యంబు
మొదలైన సద్గుణంబుల [3]ప్రోఁక యగుచు
నుదయార్కుగతిఁ దన యుగ్రతేజంబు
దీపితంబై యేడుదీవులఁబర్వ
భూపాలతిలకమై పొలుపొంద నేలు.
నన్నరనాథు కులాంగనాజనము
మున్నూట యేఁబండ్రు; ముఖ్యలై యందు
నచలిత సౌశీల్య యైన కౌసల్య
కుచకుంభనిర్జిత కోకయౌ కైక
యనఘ చరిత్రయౌ నా సుమిత్రయును
వినుతి కెక్కిరి [4]ద్రయీవిద్యలో యనఁగ.
నిలమీఁద నతనికి హితపురోహితులు
పొలుచు వసిష్ఠాది పుణ్యసంయములు.
అనఘాత్మకుఁడు ధృష్టియనువాడు విజయుఁ
డనువాఁడు సిద్ధార్థుఁడనువాఁడు మఱియు
నర్థసాధకుఁడు, జయంతుండు, నీతి
[5]తీర్థుఁడశోకుండు, ధీరవర్తనుఁడు,
మంత్రపాలకుఁడు, సుమంత్రుండు, ననఁగ
మంత్రులు గల రెనమండ్రాతనికిని.
నా మంత్రులందఱు నన్యోన్యహితులు
స్వామికార్యవిచారచతురమానసులు
పరమర్మభేదనోపాయధౌరేయు
లరసి ప్రజారక్ష యాచరింపుదురు.
అట్టివారెనమండ్రు నఖిలకార్యములుఁ
బట్టున దిద్దఁదీర్పనుఁజాలి కొలువ
నష్టాక్షరముల బాహాష్టకంబునను
స్రష్టయై వెలయు నారాయణుకరణి
దశరథుండలరె. నాతని దేశమునను
గృశుఁడుఁ,గొండీఁడు, రోగియు, దరిద్రుండు,
జారుండు, మఱి యనాచారుండుఁ,బుణ్య
దూరుండుఁ,గ్రూరుండుఁదుచ్ఛుండు,శఠుఁడు,
మందుండు, మఱిలేరు మందునకైన.
నందఱు మణికుండలాద్యలంకృతులు;
నందఱు ధర్మపరాయణచిత్తు;
లందఱు విహితకులాచారరతులు
ఈ చందమున రాజ్యమేపు దీపింప
భూచక్రమెల్ల నిమ్ముల నేలి యేలి

పుత్రకామేష్టిచింత

ప్రకట రాజ్యాంగ [6]సంపదఁదేలితేలి
యొకనాఁడు దశరథుండుల్లంబులోనఁ
దనకు సంతతి లేమిఁదలపోసి [7]వగచి
తన మంత్రివరులనందఱఁజూచి పలికెఁ:
"బెక్కుదానంబులుఁబెక్కు ధర్మములుఁ
బెక్కుయాగంబులుఁబెక్కువఁజేసి
పెక్కేండ్లు మంటి; [8]శోభితకీర్తిఁగంటి;

1.పోరి 2.నేర్పు 3.ప్రోది. ప్రోకను నన్నిచోడఁడు నిరనుస్వారముగాను, పాల్కురికి సోమనాథ, భాస్కరులు సానుస్వారముగాను వాడిరి. 4.ద్రయి. 5.సార్థుఁ.... నార్యవర్తనుఁడు. 6. సంపన్నుఁ డైయుండి. 7. పోసి. 8. ప్రబ్బినకీర్తులంటె.

మక్కువ మీవంటిమంత్రులు గలుగఁ
గొదవలే దేమిటఁ గొడుకులులేని
కొదవ యొక్కటిగాని; కుల ముద్ధరించు
కొడుకులు లేకున్నఁగోటిపుణ్యములఁ
బడయరుత్తమలోక [1]పదములెవ్వారుఁ;
గాన పుత్త్రులఁగానఁగా నాకు వలయుఁ
గాన యేనింక లోకములెల్ల మెచ్చఁ
దలకొని యశ్వమేధము సేసి పిదప
నెలమితోఁబుత్త్రకామేష్టి [2]సేసెదను."
అని తగుపనులకు నందఱఁబనుప
ననఘులు మఱి వసిష్ఠాదులు వచ్చి
"యలవడ నీచేయు హయమేధమఖము
నెలకొని యే మింక నిర్వహించెదము;
మది నెన్నశక్యమే మఖరాజమహిమ.
యిదిగాక పుత్రకామేష్టియుఁ జేయఁ
దనయులఁగాంచెదు ధన్యమానసుల."
ననవుడు హర్షించి యవనినాయకుఁడు
నందఱఁబనిచి శుద్ధాంతంబు సొచ్చి
సుందరీమణుల కా శుభవార్తఁదెలిపి
యనురక్తి నేకాంతమై యున్నవేళ
ననఘుండు సూతుఁడిట్లనియె భూపతికి:
"ధరణీశ! నీకు సంతానసంప్రాప్తి
వెరవైన కథ మున్ను విన్నాఁడ నేను;

ఋశ్యశృంగకథ

భూమీశ! విను: మంగభూపతిసుతుఁడు
రోమపాదుఁడు గుణారూఢుండు దొల్లి
తా నేలి పాలించుధరణిపై నెందు
వానలు లేకున్న వగలచేఁ బొగిలి
వరమునీంద్రులచేత వర్షహోమములు
పరువడిఁ జేయించి పడయ [3]రాకున్న
భూరిశోకంబునఁబొగులుచునున్న
యా రాజుఁగనుఁగొని యమ్మును లనిరి:
"పరహితోన్నతుఁడు విభండకసుతుఁడు
చిరపుణ్యనిధి ఋశ్యశృంగుఁడన్వాఁడు
నగధైర్య!పుట్టిననాఁటనుండియును
నగరరాష్ట్రముల నెన్నఁడు నెఱుంగమిని
నతఁడెందు నాఁడువారను పేరెఱుంగఁ;
డతఁడు దాపసవృత్తి నడవుల నుండు;
వసుధేశ! యతఁడిందువచ్చినఁజాలు
వెసఁబాయు నీ యనావృష్టిదోషంబు"
నావుడు "మునినాథు నగరి కే రీతి
రావింతు?"నని విచారము సేసి తెలిసి
యనురక్తిఁగడుఁబ్రోడలగు వారసతుల
వినుతయౌవనరూపవిభ్రమవతుల
మనసిజమోహనమంత్ర దేవతలఁ
బనిచె నొప్పెడువారిఁబ్రార్థించి యతఁడు
అతివ లమ్మునియున్న యడవికిఁబోయి
యతని యాశ్రమభూమి నల్లనఁగదిసి
చతురనర్తనకళాసంగీతగతుల
నతనికిఁదమయొప్పులర్థిఁ జూపుటయు
నా పుణ్యనిధి వార లాఁడువారగుట
రూపింపనేరక రుచులఁజొప్పడక
యలసయానముల నీ యడవిలో నొప్ప
[4]మెలఁగెడు నివి వింతమృగములో కాక

1పదవు, పథము. 2. వేల్చెదను. 3. గాకున్న. 4 మెలఁగుచున్నవి.

యనుచుండ నొక్కనాఁడతివలు ప్రీతిఁ
దనుఁజేరవచ్చినఁ దప్పక చూచి
చన్నులపేరడ్గి చన్నుల మీఁద
నున్నహారములకు నుద్దేశమడిగి
"మాకుఁగొమ్మొక్కటిమస్తకమ్మునను
మీకుఁగొమ్ములు రెండు మెఱసె ఱొమ్మునను[1]
నే వృక్షములఁగల్గె నివి యపూర్వములు
మీ వల్కలము లతిమృదులంబు లరయ;
మా జటాబంధంబుమాడ్కివి గావు
మీ జటాబంధముల్ మెఱుఁగులఁబొదలె;
మేని బూడిదపూఁత మేల్తావి గొట్టు;
వీనులవిందు మీ వేదనాదములు
కని విని యెఱుఁగ మిక్కాననభూమి;
మునులకు నీ వేషములు గలవొక్కొ?
ఎక్కడిమును?"లన్న [2]నింతు లా ఘనుని
చిక్కుట భావించి చెలఁగి నవ్వుచును
"నానుపూర్విగ శ్రుతిహారియౌ సామ
గానంబు వాడి చక్కఁగఁబదక్రమము
శుద్ధమార్గంబునఁజూపంగ నేర్తు;
మిద్ధర మాచర్యలెఱుఁగ మీ తరమె?"
యని నేర్పుమాటల నమ్మునిస్వామిఁ
గనుఁబ్రామి మఱియు నక్కన్యకామణులు
"ఎవ్వరితనయుఁడ?వెవ్వఁడ? వేల
యివ్వనంబుననుండు? టెఱిఁగింపు"మనుడ
"నడరుకీర్తులఁబుణ్యుఁడగు విభండకుని
కొడుకును? ఋశ్యశృంగుండు నా పేరు;
విపులమనోనిష్ఠ వెలయ నీ యడవిఁ
దపము సేయుటకునై తగిలి వర్తింతు;[3]
వినుఁడు: మీరిచటికి విచ్చేయుకతన
ననఘుండనైతిఁ గృతార్థుండనైతి."
నని [4]మునులని వారి నాశ్రమంబునకుఁ
గొనిపోయి ఋశ్యశృంగుఁడు పూజసేసె.
నెలనాఁగ లమ్ముని యిచ్చినపూజ
లలరుచుఁగైకొని యతని [5]వీక్షించి
"మునివర, మా వనంబునఁదెచ్చినార
మనుపమఫలరాజి" యనుచు లడ్వములు
నతిరసంబులు మనోహరములు నైన
యతిరసంబులు[6]మనోహరములు మఱియు
సారరసంబుల చవులగ్గలింపఁ
బేరు సెప్పఁగరాని పెక్కుభక్ష్యములు
నిచ్చిన నమలుచు నెడనెడఁజవులు
మెచ్చుచుఁదనిసి యా మెలఁతలఁజూచి
"మున్నిట్టి ఫలముల మునివరులార!
యెన్నఁడు [7]నెఱుఁగమ యే వనంబులను.
మీ తపంబె తపంబు; మీ తపోవనమె
యీ తపోవనముల కెక్కుడు తలఁప."

1.మా మెడపేరులమాడ్కిగాకలరె– మీ మెడపేరులు మృగధరుకాంతి, నే వృక్షముల.. 2. నింతలో నతఁడు (ని)...చెలఁగి కామినులు (యంగనలు),నింతులు మౌని (ఘనుని) 3. భాగీరథీ స్నానపరత మా తండ్రి– యోగిపుంగవులతో నొగినేఁగినాఁడు, వినుఁడు...4. వారలను దనయా. 5. తో ననిరి. 6. వడఁలలరుమండెఁగలు. 7. ఁబొడఁగానమే వనంబునను.

నని పల్క నయ్యింతు లల్లన నగుచు
ననువొందఁ దనులత [1]లరసోఁకఁ గదిసి
తావి యూర్పులచేతఁదాలిమి దూలి
పోవ నొయ్యన ముఖాంబురుహంబు [2]లెత్తి
పలుకులఁదళుకులఁ బాట[3]తేటలను
బిలుపుల సొలపుల బెల్లించి యతని
హృదయంబు గరఁగంగ నిఱిచన్నుఁగవలు
గదియించి బిగియారఁ గౌగిళ్ల మరపి
"యనఘ! పోయెద మింక నాశ్రమంబునకు"
నని విభాండకుదెస నడరినభీతి[4]
నరిగి చేరువనుండి రావనంబునను
నరవిందలోచన లరిగిన పిదప
వారింక నెప్పుడు వత్తురో యనుచు
నా ఋశ్యశృంగుఁడు నట నిద్రలేక
యా రాత్రి వేగించి యా మఱునాఁడు
నా రమణులఁ గన్న యచటి కేతేర
నందియల్ మొరయంగ నసదుఁగౌఁదీగ
లందంద వడఁకాడ నంచల నడల
మగువలు వచ్చి యమ్మహితాత్ముఁగాంచి
నగు మొగంబులతోడ [5]నలువొందఁజేరి
"మునివర! మా వనంబునకు రావలయు"
నని పల్క రాకకు ననుమతించుటయుఁ
దమవిలాసంబులఁ దమ యుపాయములఁ
దమకంబు వుట్టించి తరలాక్షులంత
నొనర దీమంబుల నొక వింతమృగముఁ
గొనివచ్చు తెఱఁగునఁగొనివచ్చిరతని.
నతఁడు సొచ్చుటయును నయ్యంగదేశ
మతుల వర్షముల సస్యంబుల నొప్పె.
ననఘుఁడారాజన్యుఁడాత్మజ శాంత
యను కన్య నిచ్చిన నా నృపునింట
నతఁడుండు; దశరథుండమ్మునిఁ దెచ్చి
హితమతిఁబుత్త్రకామేష్టినాఁ బరగు
క్రతు వమ్మునీంద్రుచేఁ గావించెనేని
సుతుల నల్వుర బహుశ్రుతుల నున్నతుల
[6]నాతనిచేఁగాంచునని చెప్పెఁదెలియ
నా తోడఁ దొల్లి సనత్కుమారుండు.
అటుగాన నీ వింక నా ఋశ్యశృంగుఁ
బటుభక్తియుక్తిమైఁబ్రార్థించి తెమ్ము."
అనవుడు దశరథుం డా రోమపాద
జననాథువీటికిఁజని ఋశ్యశృంగుఁ
గ్రతువున కాచార్యుగా వరియించి
యతులిత చతురంతయానాఢ్యుఁ జేసి
యతని విరోధ్యసాధ్యకు నయోధ్యకును
జతురుఁడై తోడ్తెచ్చె శాంతతోఁగూడ.
వచ్చుచో దూతలవలను వీక్షించి
పుచ్చి ముందర వారిఁ"బురమును నగరు
వాసవపురికంటె వైభవంబెసగఁ
గైసేయవలయును గడువేగ మీర"
లని పల్క వారును నరిగి పౌరులకు
వినుపింపఁ, జేసిరి వివిధశిల్పములు.

1.లట,లలరంగఁ 2.లొత్తి 3.లాటలను 4. బెనఁగొన నతనిపైఁ బెక్కువనలిగి-రనఁగఁ జేరువ నుండి రావనంబునకు... 5. నలుదట్లఁ(గడల్) 6. నాతతోన్నతిఁ.

దుందుభి శంఖాది తూర్యనాదంబు
లందంద మ్రోయఁగ నంత భూపతియుఁ
ముందుగా రథమెక్కి ముదము సిత్తమునఁ
జెంది శాంతయు ఋశ్యశృంగుండు నడవఁ
బురమున [1]కేతెంచెఁ బురజనుల్ సేయు
పరమ మంగళతతుల్ పరగఁగైకొనుచు.
నీ రీతి నా ఋశ్యశృంగునిఁదెచ్చి
భూరమణుం డంతిపురమున నునిచి
వితతార్ఘ్యపాద్యాది విధులఁ బూజించి
యతికృతార్థుఁడ నైతినని సంతసిల్లె.
నా సమయంబున నా రాజసతులు
కౌసల్యమొదలుగాఁ [2]గడు వేడ్కతోడ
మహితభూషణ వస్త్రమాల్యాదులిచ్చి
బహువిధంబుల వారిఁబ్రార్థించి. రంతఁ
గొంతకాలమునకుఁగువలయజనులు
సంతోషమంద వసంతమేతేర
నడరెడు వేడుక నా ఋశ్యశృంగు
కడకు [3]భూపతి వచ్చి కడుభక్తి మ్రొక్కి
"సన్నుతస్థితి నన్ను సంయమిప్రవర!
చెన్నొంద జన్నంబు సేయింపవలయు."
నని విన్నవించిన "నౌఁగాక" యనుచు
నినకులోత్తముఁజూచి యిట్లని పలికె:
"వేగంబె తెప్పింపు విహితంబులైన
యాగసంభారంబులన్నియు నధిప!"
యనవుడుఁదగువారి "నయ్యెతెఱంగు
లొనరింపుఁ"డనుచు నియోగించి యప్పు
డఖిల సంభారంబులర్థిఁదెప్పించి
మఖము సూచుటకు సుమంత్రునిఁబంపి,
కేకయక్ష్మానాథుఁ గీర్తిసనాథు
నా కాశిరాజు నవ్యాహతతేజు
జనకాంగ రాజాది జననాథ వరుల
ననఘ చరిత్రులనర్థి రప్పించి,
మనుజనాయకుఁడు సుమంత్రుతో ననియె
"ననఘుల వేదవేదాంగపారగుల
గృహమేధులగువారిఁ గృతతంత్రభాష్య
మహితార్థనిశ్చయమతుల భూసురులఁ
బరగు సుయజ్ఞ జాబాలిఁగశ్యపుని
సురుచిరాత్ముని వసిష్ఠుని వామదేవు
రయమునఁ దోడ్కొనిరమ్ము నీ" వనినఁ
బ్రియమున నాతండు వెంపార నరిగి
యురుభక్తి నందఱ నొగిఁదోడితేరఁ
బరువడితో నర్ఘ్యపాద్యాదులిచ్చి
నిర్మలవ్రతనిధి నియతార్థమతము
ధర్మార్థయుతముగాఁ దగుమాటఁబలికె:
"మునులార!కొడుకులు మును నాకు లేమి
మనమున నే నొక్క మతముఁజింతించి
మిత్రసూక్తుల నశ్వమేధయాగమును
పుత్త్రులకొఱకునై పుత్త్రకామేష్టిఁ
జేయంగ నీ ఋశ్యశృంగుఁదోడ్తెచ్చి
మీ యనుగ్రహముఁగామించియున్నాఁడ."

1.కేతెంచి. 2. గలవారువేడ్క. 3. నేతెంచి భూకాంతుండు మ్రొక్కి..

ననవుడు నా వసిష్ఠాది సంయములు
జననాథుమాటకు సంతోషమంది
"యినకులోత్తమ!లోకహిత మాచరింపఁ
దనయులఁగోరు నీ తలఁపొప్పు నింక
నశ్వంబు విడువు మీ యశ్వమేధమున
విశ్వరక్షకులైన విక్రమోజ్జ్వలులు
నలుగురు గొడుకులు నరనాథ! నీకుఁ
గలిగెద."రని పల్కఁగడు సంతసిల్లి[1]
సవనయోగ్యంబైన జవనాశ్వమరసి
భువనపావనమూర్తి పూజించి నొసటఁ[2]
బ్రకటిత బిరుదాంక [3]పట్టికఁగట్టి
యొకయేఁడు దన యిచ్చ నుర్విఁజరింప
సమకట్టి విడిచె నశ్వంబు రక్షింప
విమతోగ్రులగు సైన్యవిభులతోఁగూడ.
నంత వసిష్ఠాదులనుమతి సేయ
వింతగా శిల్పకోవిదుల రావించి
సరయువు నుత్తరస్థలి యాగశాల
విరచింపఁగాఁబంచె వేదోక్తసరణి;
మఱియు నానా దేశమనుజవల్లభుల
వఱలువిప్రనృపాలవైశ్యశూద్రులను
రప్పించె. నంత వర్షము పూర్ణమైన
నెప్పటిమధుమాస మేతేర నృపుఁడు
చిరతపోనిధి ఋశ్యశృంగుసమ్మతియు
గురునియానతియుఁగైకొని మంచివేళ
నిహితసంభారవర్ణితహోమకుండ
సహితమై యేకవింశతిరమ్యయూప
మహితమై శ్రౌతధర్మక్రియాచార
విహితమై మాయాప్రవీణదైతేయ
రహితమై సకలా[4]మరహితమై యొప్పు
మహనీయమగు యాగమంటపంబమర

దశరథయజ్ఞదీక్ష

యాగవాటముసొచ్చి హయమువచ్చుటయు
యాగ [5]దీక్షవహించి యతిశుద్ధిఁబొంది
మును వసిష్ఠాదుల మునిజనోత్తముల
ఘనుల ఋత్విక్కులుగా వరియించి
సవనత్రయం[6]బభిషవము నొనర్చి
ప్రవిమలయూపాగ్రబద్ధంబులైన
జలచరంబు లరణ్యచరములు విహగ
ములు నురగంబులు మొదలుగా నొప్పు
పశువుల మున్నూటిఁబ్రథితాశ్వ మొకటి
విశసించి క్రతుకర్మవేదులు ప్రీతి
నే మంత్రములతోడ నే పలలములు
గామించి వేలువఁగాఁజెప్పు శ్రుతులు
నా మంత్రములతోడ నా పలలములు
గామించి వేల్చిరి ఘనులు ఋత్విజులు;

1.యాగసన్నాహంబు (గోపకరణంబు,గోపచారంబు)లలవడ హయము– వేగంబె విడిచి ఋత్విజుల వీక్షించి, ఎక్కువతక్కువలెందు లేకుండ–నొక్కటఁ గావింపుఁడొప్పుగా మీరు, కర్మాపచారంబు గలిగినఁబాప–కర్ములై చెఱుతురు క్రతువు రాక్షసులు, అని పల్కి దీక్షితుండై యశ్వమేధ–మొనరించి భూవిభుఁడుక్తమార్గమున. 2.సురుచిరతేజుండు సూర్యవంశజుఁడు– నిరుపమోన్నతదాననిధి పంక్తిరథుఁడు, విడిచిన నా (యీ)హరివెనువెంటఁ దగిలి–వడితో జయంతుండు వచ్చుచున్నాఁడు; ఘనపరాక్రమములు గలిగిన నృపులు–పనివడి యశ్వంబుఁబట్టుఁడీ యనుచు. 3.పట్టంబుఁ, పత్రిక. 4.ఘ. 5.దీక్షాయుక్తుఁడై శుద్ధిఁ. 6. బభిష్టవము.

అనలుండు సప్తజిహ్వులఁబ్రజ్వరిల్లె;
ననిమిషుల్ దనిసి రాహవిరాదికముల;
నా యాగదినముల నాఁకొన్నవాఁడు
నాయాసపడినవాఁ డరసినలేఁడు
సారమృష్టాన్న వస్త్ర పటీర కనక
హీరభూషాదిసంతృప్తులేకాని,
యే క్రియలందును నెడపడకుండ
నీ క్రియ హయమేధ మీ డేరుటయును
వెనుక జ్యోతిష్టోమ విశ్వజిదాది
ఘనయాగతతులు సాంగముగా నొనర్చి[1]
యధ్వరదక్షిణకై పూర్వదేశ
మధ్వర్యునకును బ్రహ్మకు దక్షిణంబుఁ
బొనరంగఁబశ్చిమభూమి హోతకును
దనర నుత్తరము నుద్గాతకు నిచ్చె.
నిల నయోధ్యయుఁదక్క నెల్లదేశములు
నలరి యిచ్చిన ముదమంది ఋత్విజులు
"నెప్పుడేలుదుము నీ విచ్చిన [2]దేశ?
మెప్పుడనుష్ఠానమేము సేయుదుము?
[3]ఏ మేడ? దేశంబులేలుట యేడ?
భూమికి వెల యిమ్ము భూమీశ! మాకు."
ననవుడుఁ బదిగోటులగు సువర్ణములుఁ
గనకంబు నలుమడిగల ధౌతచయముఁ
గోరంగఁదగు లక్షగోవులు నిచ్చె.
నా ఋశ్యశృంగాదులైన ఋత్విజులు
నవి వంచుకొని ముదమందిరి. మఱియుఁ
బ్రవిమలాధ్వరకర్మపరిచారకులకు
నరనాయకుఁడు సువర్ణములు గోటియును
వరభూషణంబులు వలయువారలకుఁ
గామితార్థంబులు గామించువారి
కేమి వాక్రుచ్చిన నింపార నిచ్చి
పరగ భూసురులకు భక్తితో మ్రొక్కి
వరుస వారిచ్చుదీవనలు గైకొనుచుఁ
బ్రకటదివ్యాంబరాభరణాదులొసగి
యకలంకచిత్తుఁడై యవభృథంబాడి
శ్రీమహితుఁడు ఋశ్యశృంగుచేఁబుత్త్ర
కామేష్టిఁజేయింపఁగా నంత వచ్చి
క్రమమొప్ప యాగభాగములు గైకొన్న
యమరులు రావణు నాత్మలోఁ దలఁచి
బ్రహ్మఁగనుంగొని ప్రణమిల్లి నిలిచి
"బ్రహ్మ! నీ వరశక్తిఁబంక్తికంధరుఁడు
ప్రవిమలాచారుల బ్రహ్మర్షివరుల
దివిజుల మునుల బాధించుచున్నాఁడు.
దారుణవరశక్తిఁ దగిలి మా చేత
వారిజాసన! వాఁడు వారింపఁబడఁడు.
సురగణంబులతోడ సుత్రాముఁబట్టి
పరిభవించుచు నేఁచు బాహుదర్పమున;
గంధర్వ[4]యక్షాదిగణముల మునుల
బంధించు; సాధులఁబట్టి బాధించు.
వాఁడన్నఁగులగిరుల్ వడవడ వడఁకు;
వేఁడిమి సూపఁగ వెఱచు భాస్కరుఁడు;
వీఁకతో ననలుండు వెలుఁగ శంకించుఁ
దేఁకువసెడి గాలి దిరుగంగ వెఱచు;

1. అప్పుడు దశరథుం డా ఋత్విజులకు– నొప్పుగా దక్షిణ లొసగంగఁ దలఁచి. యధ్వర....
2. భూమి. 3. ఏమిటి కీ దేశమేలంగమాకు. 4. సురయక్షగణములనెల్ల.

నన్నిశాచరుఁగన్న నాటోపమెసగ
మున్నీరు కడ[1]లెత్తి మ్రోయంగ వెఱచు;
నేపునఁగన్నప్పుడెల్ల మమ్మేఁచుఁ
బాపాత్ముఁడగు నట్టి పంక్తికంధరుని
నంతంబు నొందించు నా యుపాయంబుఁ
జింతింపవలయు నీ చిత్తంబులోన."
ననవుడు నా తెఱంగంతరంగమునఁ
గని బ్రహ్మ మునిదేవగణము నీక్షించి:[2]
"యమరులచేఁజావఁ; డసురులచేత
సమయఁడు; గంధర్వసమితిచేఁజెడఁడు;
రజనీచరులచేతఁగ్రాఁగఁ డెన్నఁడును;
భుజగసంఘములచేఁబొలియడు వీఁడు;
యక్షులచేఁద్రెళ్లఁ డాలంబులోనఁ;
బక్షియూథంబుచేఁబడఁడు; వానికిని
వరమిచ్చునప్పుడు వాక్రువ్వఁడయ్యె
నరులఁ; గావున వాఁడు నరులచేఁజచ్చు
విశదంబుగా నింక వినుఁడు: హిరణ్య
కశిపుఁడు లోకముల్ గారించునాఁడు
నరసింహరూపంబు నారాయణుండు
ధరియించి వాని విదారించినాఁడు;
వాఁడెవీఁడై విశ్రవసునకుఁబుట్టి
నాఁడు గావున నేఁడు నారాయణుండు
వీని నిర్జించు; నవ్విష్ణుని నభయ
దానంబు [3]మనకింకఁదగ వేఁడవలయు."
నని దేవతలతోడ [4]నటువల్కుతఱిని
వనజమిత్రునిమీఁది వనదంబుఁబోలి
గరుడాధిరూఢుఁడై కరపంకజముల
సరిసుదర్శనపాంచజన్యాదులమర,
నురమున శ్రీదేవి యొద్దికఁబరగ
స్థిరలీలఁగౌస్తుభశ్రీ సెన్నుమిగుల,
భువనకారణునకుఁ బుట్టినిల్లైన
నవవికసితనాభినలినంబు వెలుఁగఁ,
గుక్షి జగంబులు గొమరొప్పుచుండఁ,
బక్షీంద్రకేతువు పటుగతి మెఱయ,
సరిదివారాత్రముల్ సందడిఁబొరయఁ
గరమొప్పు రవిశశుల్ గన్నులై చెలఁగ,
ననిమిషవర్యు లందంద మ్రొక్కంగ,
సనకాదిమునివరుల్ సన్నుతుల్ సేయఁ,
గలసి విద్యాధర గంధర్వసంఘ
విలసితగానముల్ వేడుకఁ జెలఁగఁ,
బీతాంబరం బొగిఁబృథుతటిల్లతిక
భాతిమై నమరంగఁ బంకజోదరుఁడు
భానుకోటిప్రభా భాసితుండగుచు
మేనికాంతులు దిశల్ మిఱుమిట్లుగొలుపఁ
గువలయహితబింబ గురుకాంతిఁదెగడి
ధవళాతపత్రంబు దళతళ మెఱయ,

1. లొత్తి. 2.దేవదానవయక్షదివిజులచేతఁ– జావక యుండంగ సమరంబునందు; నాచేతఁ బడయుచో నరులఁజింతింపఁ – డాచలపలాత్మకుండటుగాన వాఁడు; మనుజులచేఁజచ్చు మనుజుఁడై పుట్ట– వనజోదరుని విష్ణు వలయుఁబ్రార్థింప; ననవుడు దేవత లా విష్ణుఁగాంచి – వనజాక్షు మాకు.... 3. మనమింక. 4. నా బ్రహ్మపలుక, ఈ ద్విపదలోని – నటువల్కు తఱిని, ఆదిగా నొక పదము, పది ద్విపదలు, నొక ప్రతిలోని యధికపాఠము.

వినువీధిరాఁగ నవ్విష్ణునిఁ గాంచి
ఘనభక్తితో నమస్కారముల్ సేసి
వినయసంభ్రమములు వెలయ నిట్లనిరి:
"కనకాక్షశిక్ష! లోకత్రయాధ్యక్ష!
వనజాలయావక్ష! వసుమతీరక్ష!
వనజాక్ష! మాకు నెవ్వరు లేరు దిక్కు!
నీ వొకండవు దక్క; నిక్క మీ మాట.
గోవింద! పరిపూర్ణగుణ! చిదానంద!
దేవ! జగన్మయ! దేవాదిదేవ!
దేవనిస్తారక! దివ్యావతార!
శుభమూర్తి!శరణంబుఁజొచ్చినఁ[1]గరుణ
నభయమిచ్చితి [2]గాదెయమృతాబ్ధిఁదొల్లి.[3]
తలపోయ దానవదళన! నీ బాహు
బలవిక్రమంబులఁ బరగు లోకములు.
భక్తవత్సల! నిన్నుఁ[4]బరికింప [5]నగునె
భక్తియోగముదక్క బయలుమాటలను?
మధు నిషూదన! నిన్ను మదిలోనఁదలఁచు
నధికపుణ్యులకెందు నాపదల్ గలవె?
జగదుద్భవస్థితి సంహారకృతులు
దగ వినోదంబులై తనరు నీ మాయ.
నాధారభూతమై యఖిలలోకముల
మాధవ! తాల్చు నీ మహనీయతనువు.
అహిరాజతల్ప! నీ యమితవైభవము
మహిమ సూడఁగ నవాఙ్మానసగోచరము.
శరణాగతప్రియ! సర్వలోకేశ!
శరణార్థులగుమమ్ముఁ జనుఁగావ నీకుఁ
గావునఁ ద్రైలోక్యకంటకుండైన
రావణుఁబొలియించి రక్షింపు మమ్ము.
మా కొకకార్యంబు మసలక చేసి
లోకకీర్తులఁబొందు[6] లోకైకవినుత.
నిర్మల [7]చిత్తుండు నిశ్చలవ్రతుఁడు
ధర్మశీలుండు నుత్తమగుణాన్వితుఁడు
నగుచున్నదశరథుఁ డశ్వమేధంబుఁ
దగఁజేసి మఱి శుచిత్వమున నున్నాఁడు.
కాకుత్స్థతిలకునికాంతలు దలఁప
[8]హ్రీకి శ్రీకిని గీర్తి కెనవత్తు; రందు
నరమూర్తులొప్పంగ నాలుగంశముల
సరసిజోదర! నీవు జనియింపవలయు.
వరశక్తి సురల కవధ్యుఁడై లోక
పరితాపకరుఁడైన పంక్తికంధరుని
మునుల గంధర్వకింపురుషుల సురలఁ
బనివడి నొంచిన పాపాత్ముఁజంపి
సవనముల్ సేయింపు సకలసంయముల;
భువనముల్ రక్షింపు పుండరీక్షాక్ష!"
యని విన్నపముసేయు నమరులఁజూచి
[9]వనజనాభుండంత వారితో ననియె:

1.మాకు. 2. మాకు నమృ 3. మానవాకృతి నేఁడు మర్త్యంబునందు – భానువంశంబునఁ బరమ పుణ్యునకు; దశరథేశునకు నందనుఁడవై పుట్టి – దశకంఠుఁద్రుంచి దుర్దశ మాన్పుదేవ; అనవుడు సురలతో నటుసేయనియ్య– కొని యేఁగె నంత వైకుంఠవల్లభుఁడు; అప్పుడు విమల..... 4. బ్రణుతింపఁ. 5.దరమె. 6.లోకేశ నీవు. 7. చరితుండు. 8. నేకాంతలను వారికెనసేయరాదు. 9.వనదగర్జితగతి వనజాక్షుఁడనియె.

"సురలార! మీ రింక సుఖమున నుండుఁ
దరిగి మర్త్యమున నే నవతారమొంది
యాదట బంధు[1]పుత్రామాత్య పౌత్ర
సోదరయుతు దశాస్యుని గీటడంచి
నిండార నేలెద నియతితోఁ బదునొ
కొండు వేలేఁడులు గుంభినీతలము."
ననుచు వరంబిచ్చి యజుని వీడ్కొలిపి
యనిమిషు[2]ల్ నుతియింప నసురారి సనియె.
నప్పుడు విమలహోమాగ్నిలోనుండి
యొప్పెడు పుణ్యాత్ముఁడొక దివ్యమూర్తి
హరినీలనీలాంగుఁ దరుణాంబరుండు
తరుణార్కతేజుఁ డుదగ్రవిక్రముఁడు[3]
పరగఁబాయసముతోఁబసిఁడిపాత్రంబుఁ
గరమున ధరియించి గ్రక్కున వెడలి
తనుఁజూచి యద్భుతాదరమున లేచి
వినయాఢ్యుఁడై యున్నవిభుని వీక్షించి:
"భూనాథ! విను యజ్ఞపురుషుండ; సుతుల
నేను నీ కీఁగోరి యేతెంచినాఁడ;
నాదట నీ పాయసాన్నంబు పంచి
నీ దేవులకుఁబెట్టు నిష్ఠతో." నన్న
ననురాగమునఁబొంది యవనీశుఁడతని
ననయంబుఁబూజించి యా పాయసంబుఁ
దా నందుకొనియె సుధాకలశంబుఁ
జే నందుకొన్న శచీపతి మాడ్కి
నంతఁబ్రాజాపత్యుఁడటుమాయమైన
నంతఃపురంబున కరిగి భూవిభుఁడు
రమణు లెదుర్కొని ప్రమదాబ్ధిఁదేల
నమరనిర్మితమైన యా పాయసంబు
సగము గౌసల్యకు సగములోఁబుచ్చి
సగము సుమిత్ర, కా సగములో సగముఁ
గైకకు నిచ్చి యుత్కంఠ నా సగముఁ
బ్రాకటంబుగ సుమిత్రకు నిచ్చె; మఱియు
నప్పాయసాన్నంబులర్థి భుజించి
యప్పుడు గర్భిణులైరి వారెలమిఁ.
దగిలి వారలఁజూచి దశరథేశ్వరుఁడు
మిగుల నానందించి [4]మెచ్చుచు మఱియు
మొగి ఋశ్యశృంగాదిమునుల భూపతులఁ
దగునర్చనములిచ్చి తగ వీడుకొల్పి
పరమానురాగుఁడై పడఁతులుఁదాను
ధరణీశుఁడపు డయోధ్యకు నేఁగుదెంచెఁ.
దమ యాగభాగముల్ దగిలి గైకొన్న
యమరులు దమలోక మరిగెడుచోట
నా కంజ[5]గర్భుఁడింద్రాదులఁజూచి:
"లోకరక్షణకళాలోలుఁడై శౌరి
ధారుణిపై నవతారంబు సేయ
మీరును దోడ్పాటు మేకొనవలయు;
నటుగాన లోకహితార్థవర్తనులఁ
బటుపరాక్రమరూపబల[6]పయోనిధుల
బలగర్వముల మిమ్ముఁబ్రతివోల్పఁజాలు
బలియుర వానరపతులఁబెక్కండ్రఁ
గిన్నర గంధర్వ ఖేచర యక్ష
పన్నగామర సిద్ధభామినులందుఁ

1. మిత్రా. 2.లనుబంపియు. 3.భ్రాజితబహురత్నపంక్తుల మెఱసి– రాజిల్లు రజతపాత్రముమీఁద మూసి; పరగఁ..... 4.మెఱసె జూడ్కులకు. 5. గర్భుండు నమరులఁ. 6.వయో.

బుట్టింపుఁ; డే మున్ను పుట్టించినాఁడ
నెట్టన బలపయోనిధి జాంబవంతు.
నది యెట్టిదనిన: నే నావులించుటయు
నుదయించెఁజిరతరాయుష్మంతుఁడతఁడు"
అని బ్రహ్మ దమతోడ నానతిచ్చుటయు
విని [1]సంతసిల్లి యా వేల్పులందఱును
అనిమిషపతి వాలి, ననలుండు నీలు,
నినుఁడు సుగ్రీవు, సురేజ్యుండు దారు,
సింధువల్లభుఁడు సుషేణు, గుహ్యకుఁడు
గంధమాదను, విశ్వకర్ముండు నలుని,
దివిజవైద్యయుగంబు ద్వివిదమైందులను
దివిరి పర్జన్యాధి దేవత శరభుఁ,
గరువలి హనుమంతుఁ, గడఁగి పుట్టింప
ధరణిఁబుట్టించిరి తక్కిన సురలుఁ
దమతమ [2]యంశముల్ దగఁబుచ్చి పేర్చి
యమితశౌర్యుల వానరాధీశవరుల.
నా వానరులు జగ [3]దాప్తవర్తనులు
దావాగ్నితుల్యు లుదగ్రవిక్రములు;
పర్వతాకారులై భాసిల్లువారు
[4]గర్వదుర్వారులై కడునొప్పువారు
భీమసాహసికులై పెంపారువారుఁ
గామరూపంబులఁ గరమొప్పువారుఁ
దఱిమి యంబుధులైన దాటెడువారు
మెఱమి కొండలనైన మీటెడువారు
నఖదంష్ట్రహేతులై నలిఁగ్రాలువారు
నఖిలలోకోత్తరులై యొప్పువారు
ధారుణినైన విదారించువారు
నై రూఢికెక్కి యుదాత్తులై [5]వారు
కొందఱు సుగ్రీవుఁ,గొందఱు వాలిఁ
గొందఱు హనుమంతుఁ, గొందఱు నీలుఁ
గొందఱు నలమైందకుముదులఁ గొలిచి
యెందు నభేద్యులై యేపు [6]దీపించి
మలయదర్దురగంధమాదన వింధ్య
ములు మొదలగుశైలములఁగాననముల
బహు నదీ జలనిధి ప్రాంతదేశముల
విహరించుచుండిరి వేడ్కతో. నంత
మహనీయ పాయస మహిమచేఁజేసి
యహిమాంశుకులు పత్నులందు గర్భంబు
లలవడ నాధానమైనది మొదలు
కలిమిఁగైకొనెఁ బేదకౌనులెంతయును;
నమృతాన్నరుచి లోన నడఁగక వెలికి
గమకించె నన దేహకళ వెల్కఁబాఱె;
రావణుసామ్రాజ్యరమముక్కు నల్పు
గావించుటకు సూచకము లివి యనఁగ
ననపత్యతాదోష మంతయు వెడల
మొనసెనాఁదగెఁ జన్ను ముక్కుల నల్పు;
చెక్కులు [7]పలుకెక్కెఁ; జిట్టుముల్ బలిసె;
నిక్కెనాభులు; వళుల్ నెఱులకుఁబాసెఁ;

1.కడంకలు పెల్లువిలసిల్లఁబోయి, ర. 2. సత్త్వ. 3.దంత. 4. సర్వలోకములందు సరిలేని వారు. 5. మించి. 6. దీపింప. 7.పలచె (కె)క్కె, తెలుపెక్కె.

దలచూపెఁ[1]గోర్కులంతటఁగ్రమంబునను
[2]నెలలోలిఁబండ్రెండునిండె; నిండుటయు

శ్రీరామావతారము

వర్ణితమధుమాస వరశుక్లపక్ష
[3]పూర్ణయౌ నవమిని బుధవాసరమున
మహిఁబునర్వసుతార మధ్యాహ్నవేళ
గ్రహపంచకము [4]నుదగ్రస్థితిఁదనరఁ
దొలఁగక గురుఁడుఁజంద్రుఁడుఁగూడియుండ
లలితమౌ కర్కట లగ్నంబునందు
సర్వలోకాధారు జగదేకవీరు
శర్వాదిదేవతా సంస్తూయమాను
దివ్యలక్షణకళా దేదీప్యమాను
నవ్యయు నసమాను నార్తార్తిహరణు
నా కమలోదరు నర్ధాంశ [5]మయిన
కాకుత్స్థకులు రాముఁగనియెఁగౌసల్య
యదితి యింద్రునిఁగన్నయనువునఁ,దూర్పు
సుదతి చంద్రునిఁగన్న [6]చొప్పున. నంత
భూలోక వినుతమౌ పుష్యనక్షత్ర
లాలితంబగు మీనలగ్నంబునందుఁ
గమలాప్తసమతేజుఁ గమలాప్తవంశుఁ
[7]గమలాక్షు భరతునిఁ [8]గైకయి గనియెఁ.
బ్రణుతింపఁదగినట్టి ఫణితారయందు
గణితకర్కటకలగ్నంబునఁ గవలఁ
దరళలోచన సుమిత్రాదేవి మిత్ర
చరితుల [9]లక్ష్మణశత్రుఘ్నులఁగనె.
దివిమ్రోసె నప్పుడు దేవదుందుభులు;
దివినాడి రప్పుడు దేవకామినులు
సొరిదిఁబువ్వులవాన సోనయై కురిసెఁ;
బరితోషమందిరి బ్రహ్మాది సురలుఁ;
గలయ నయోధ్యలోఁ గలవారలెల్ల
వెలసి రుత్సవముల వీరు వారనక.
అప్పుడు దశరథుఁ డనఘు వసిష్ఠు
రప్పించి జాతకర్మములు సేయించెఁ;
బుత్రోత్సవంబును బొరయించె నెలమి
నేత్రోత్సవంబుగా నిఖిలపౌరులకుఁ.
బురుడు దీఱినయంతఁ బుణ్యాహవేళ
వరుస నా సుతులకు వంశోన్నతులకు
లక్ష్మీసమన్వితులకు రామభరత
లక్ష్మణశత్రుఘ్నులలితాఖ్య లెసఁగ
నొగి నామకరణంబు లొప్పఁ జేయించి
తగ నర్థికోట్లకు దానముల్ సేసె.
వారును దల్లులు వరుస దాదులును
బోరామిఁదము నర్థిఁబోషింపఁబెరిగి,

దాశరథులబాలక్రీడలు

కల్లరినగవులఁగన్నులు దెఱచి,
యల్లనల్లనఁదప్పుటడుగులు వెట్టి,
మల్లడిగొను త్రొక్కుమాటలు నేర్చి,
యెల్లవారికిఁ [10]జాల నింపులొనర్చి,

1. నంతఁగోర్కులు. 2. నెలలు దొమ్మిదియును నిండినపిదప. 3.పూర్ణంపు. 4.శుభగ్రహదృష్టి. 5.మునను. 6.సొంపున. 7.కమలాక్షి (ప్ర). 8.గైకేయి. 9.లక్ష్మణు శత్రుఘ్నుఁగనియె. 10.జూడ

కొద్దిగా ముత్తెంపు [1]గొనబువజ్రాల
మద్దికాయలడాలు మలయఁజెక్కిళ్లఁ,
బ్రాకటంబుగ ఫాలబాలేందు కళల
శ్రీకరాకృతి రావిరేకలల్లాడఁ,
బొగడొందు మగరాలపులిగోళ్లగొలుసు
జిగి డెందములయందుఁ జిందులుద్రొక్క,
నెడనెడ బలుపచ్చలే యద్ది [2]గలుగఁ
గడునొప్పు మొలనూళ్లగంటలు [3]మొరయ,
మువ్వలందెలు పదంబుల రొదల్ సేయ,
నవ్వు [4]లాటల బాల్యనటన లేర్పడఁగ,
విద్దెలు నెఱపుచు విభునిముందఱను,
ముద్దులు గులుకుచు మోహనాకృతుల
నంత నా నలువురు నభివృద్ధినొంది
సంతతపుణ్యులు సమసత్త్వు లగుచుఁ
దమలోనఁ గవగూడి దశరథాత్మజులు
రమణీయమూర్తులు రామలక్ష్మణులు
భరతశత్రుఘ్నులు పాయక పుణ్య
నిరతులై చౌలోపనీతులై ప్రీతి
నఖిలవేదంబులు నఖిలశాస్త్రములు
నఖిలశస్త్రాస్త్రవిద్యలు నేర్చి. రంత
వారిలో రాముఁడవార్యశౌర్యమున
సారవివేకాది సద్గుణావళులఁ
దేజరిల్లుచు విష్ణుదేవుండు గాన
రాజిల్లె; నా దశరథుఁడును నంతఁ

విశ్వామిత్రాగమనము

గొడుకుల పెండిండ్లు కొమరొప్పఁజేయ
నడరి చింతింప విశ్వామిత్రమౌని
వచ్చి నిల్చుటయు దౌవారికుల్ సూచి
వచ్చి యా దశరథవసుధేశుతోడ
"నవధారు దేవ! విశ్వామిత్రమౌని
దివిరి వాకిట నేఁగుదెంచియున్నాఁడు."
అనవుడు దశరథుం డాప్తులతోడ
ముని వసిష్ఠుఁడుఁదాను ముదమొప్ప నపుడు
పరమేష్ఠి కెదురేఁగు పాకశాసనుని
కరణి నెదుర్కొని కడుభక్తి నెఱఁగి
యమ్మునిఁగొనిపోయి యర్ఘ్యపాద్యముల
నెమ్మితో నిచ్చిన నృపుఁజూచి యతఁడు
"కుశలమే ప్రజలకుఁ? [5]గుశలమే నీకుఁ?
గుశలమే నీ ముద్దుఁగొడుకుఁగుఱ్ఱలకు?
విశదవ్రతాచారవినుత! వసిష్ఠ!
కుశలమే? మునులార!కుశలమే?"యనిన
"నే వెంటఁగొఱఁతలే;దేము ధన్యులము;
నీవు విచ్చేసితి నేఁడు మా కడకుఁ
గాన లోకములఁబ్రఖ్యాతుండనైతి;
మానవాధిపులలో మాన్యుండ నైతి;
వచ్చినకార్యంబు వలనొప్పఁజెప్పుఁ
డిచ్చమైఁ జేసెద నే కార్యమైన."
ననిన విశ్వామిత్రుఁడారాజుఁజూచి
"జననాథ! దశరాత్రసవనంబుఁదొడరి

1. ఁగొనలప్రాఁగెంపు. 2.గలును. 3.మెఱయ. 4.మా(టా)టల. 5.గువలయంబునకుఁ–గుశలమే దశరథక్షోణీశ నీకు?

కోరి యేఁ జేయుచోఁగ్రూరరాక్షసులు
దారుణాకారులిద్దఱు వచ్చిపేర్చి
మా యాగశాలలో మాంసరక్తములు
పాయక కురియించి ప్రబలవిఘ్నములు
సేయుచునున్నారు క్షితిపాల! మాకు
నా యాగమధ్యంబునం దల్గరాదు;
అటుగాన నీ పుత్త్రు నభిరాము రాముఁ
బటుసత్త్వుఁగ్రతు వొప్పఁబాలించుకొఱకుఁ
గొనిపోవ వచ్చితిఁ; గ్రూరు లద్దనుజు
లనిఁజావ రొరులచే నతనిచేఁగాని;
యితనిమహత్త్వమే నెఱుఁగుదు; బ్రహ్మ
సుతుఁడైన యీ వసిష్ఠుండును నెఱుఁగు;
ననఘ! రాముఁడు బాలుఁడనుబుద్ధిమాను;
మనఘ! నీ పుత్త్రకుండను లోభముడుగు;
క్రతుకర్త క్రతుమూర్తి క్రతుభాగభోక్త
యతఁడు లోకారాధ్యుఁడతనిఁబుత్తెమ్ము;
అతులశస్త్రాస్త్రంబులతని కే నిత్తు;
నతనిచేఁ గ్రతురక్ష యగు మాకు." ననుడుఁ
బెలుకుఱి మూర్ఛిల్లి పెద్దవ్రొద్దునకుఁ
దెలిసి వెల్వెలఁబాఱి దీనుఁడై మిగులఁ
గలఁగి కంపించి గద్గదకంఠుఁడగుచుఁ
బలికె విశ్వామిత్రుఁబ్రార్థించి నృపతి:
రాముఁడు ముగ్ధుండు; రాముఁడు నిసువు;
రాముఁడెఱుంగఁడు రణ[1]కౌశలంబు
పదియునునైదేండ్లప్రాయంబువాఁడు;
కదలెడు చిప్పకూఁకటిగలవాఁడు;
పరికించి తనయందుఁ బగవారియందు
నురుబలాబలగతు లూహింపలేఁడు.
ఇటువంటి పసిబిడ్డ నెట్లు వేఁడితివి
కటకటా! ఘనదయాకలితుండవయ్య!
బహు[2]చిత్రశస్త్రాస్త్ర [3]పతులు రాక్షసులు
మహితమాయోపాయమతులు రాక్షసులు,
నిపుణసంగరకళా[4]నిధులు రాక్షసులు,
విపుల బాహా [5]టోపవిధులు రాక్షసులు,
వారితోఁ[6]బోరాడ వశమె రామునకు?
వారేడ?యితఁడేడ?వరమునిచంద్ర!
అఱువదివేలేఁడు లవనిఁబాలించి
తఱి దప్పి ముదిసి యీతనిఁగంటి నేను;
ఇతనిఁబుత్తేరఁగా నేఁజాలనయ్య
క్రతురక్షకై విచారములేల మీకు?
నేను సేనలఁగూడి యీ ప్రొద్దె కదలి
పూనివచ్చెద నిదె [7]పొదఁడు మీ వెనుక.
మునినాథ! మీ యాగమున విఘ్నకర్త
లను రాక్షసులశక్తులవి యెంతగలవు?
వారెవ్వరెవ్వరు? వారిపేరేమి?
యీ రాఘవుఁడు వారి నెబ్బంగి గెలుచు?"
ననినవిశ్వామిత్రుఁడనియె భూపతికి:
"[8]మును పులస్త్యబ్రహ్మమునిమనుమండు

1.కళాకేళి. 2.దివ్య. 3. పరులు. 4.న్వితులు. 5.బలాన్వితులు, బలవిభులు. 6.ర నెవ్వడు (నోపఁడు) రాముఁడనఁగ (ఘ!). 7.పొందు. 8.మనుపులస్త్యబ్రహ్మమనుమండు ఖలుఁడు!

ఆ విశ్రవసు కొడుకఖిలకంటకుఁడు
రావణుఁడుగ్రసంరంభుఁడై పనుప
బలిమి మారీచసుబాహు లన్వారు
నలిరేఁగి యాగవిఘ్నములు సేయుదురు.
[1]రాముఁడొక్కఁడుఁదక్క రణభూమి వారి
నేమిచందంబున నెదుర లేరొరులు."
[2]అనిపల్క నమ్మక యధిపతి మఱియు
మునినాథుతోఁబల్కె మోమోటలేక:
"బ్రహ్మనాలవవాఁడు పరమసాహసుఁడు
బ్రహ్మచే వరములఁబడసినవాఁడు;
అట్టిరావణుచేత నట [3]పంపువడసి
నట్టివారల గెల్వ నతఁడేమిచాలు?"
ననవుడు రోషతామ్రాక్షుఁడై చూచి
కనలుచుఁగటము లుత్కటములై యదర
నొడలెల్లఁగంపింప నుదరుచుఁబలికె
నడరి విశ్వామిత్రుఁ [4]డారాజుఁజూచి:
"కాకుత్స్థకులజులగతి విచారింప
కీ కష్టదుర్భాష లేలభాషింప?
నేను వచ్చినపని యెఱిఁగింపు మంటి;
పూని చేసెదనంటి; బొంకెద విపుడు.
క్రతురక్షకై రాముఁగడఁగి వేఁడుటయు
ధృతి [5]దూలి యీనని [6]తెగిపల్కెదీవు;
సూనృతేతర! నిన్నుఁజూడఁగా [7]రాదు;
కాన పోయెద." నని కడఁగి పల్కుటయు
జలనిధులింకె; భూచక్రంబుగ్రుంకెఁ;
గలఁగెలోకములు; దిగ్గజములు మలఁగె,
దివిజులు వెఱచిరి; దిశలు గీడ్వడియె;
నవశముల్ గాఁజొచ్చె నఖిలభూతములు.
అప్పుడు మౌనికోపాటోపవృత్తి
దప్పక భావించి దశరథుఁజూచి
యా వసిష్ఠుఁడు వల్కె: "నర్కవంశజులు
భూవలయంబున బొంక రెన్నఁడును;
మిన్నందు నీ కీర్తి మీ వారికీర్తు
లన్నియుఁ జెడుఁగల్లలాడితివేని.
'నిచ్చెద'నని పల్కి యీకున్నఁబొలియు
నచ్చుగాఁ జేసినయఖిలధర్మములు.
'దశరథాధీశుండు ధర్మాత్ముఁ'డనఁగ
విశదకీర్తుల నీవు వినఁ బ్రసిద్ధుఁడవు.
పుడమిలో నవనీశ! భువనరక్షణముఁ
గడవంగ ధర్మముల్ గలవె రాజులకు?
గాన రాముని నిచ్చి గాధినందనుని
మాననీయునిఁ బంపు మానవాధీశ!
'ఘనబలోన్న[8]తులు రాక్షసులీకుమారుఁ
డనికి దక్షుండు గాఁ' డనుచు నీ కొడుకు
శైశవంబున కింత శంకింపనేల?
కౌశికుఁడుండంగఁ గలుగునే భయము?
అధిప! విశ్వామిత్రు నత్యుగ్రతపము
లధికసామర్థ్యంబు లతివిచిత్రములు.
భూనాథ! యిమ్మహాపుణ్యుండు దేవ
దానవ గంధర్వదైత్యులకంటె

1.రామునిఁదప్పించి రణములో. 2.అనిన నమ్మక్కని. 3.పంపఁబడిన–యట్టి. 4.డవనీశుతోడ 5.మాలి. 6.తెగనాడెదీవు. 7.గాదు. 8.లరాక్షసులఁ బెక్కండ్ర–నని దక్షుఁడైత్రుంచు నచట నీ కొడుకు.

నెఱుఁగు దివ్యాస్త్రంబు; లిమ్మహాబాహుఁ
డెఱుఁగనివిషయంబు లెందును లేవు.
జనలోకనాయక! జయయు సుప్రభయు
ననఁగ దక్షునికూఁతు; లాజయవలన
సుప్రభవలన రక్షోవధార్థముగ
సుప్రభుండగుభృశాశ్వుండు వేర్వేర
నస్త్రాకృతులఁబుత్త్రులరయ నేఁబండ్రఁ
శస్త్రాకృతులఁ దనూజన్ములేఁబండ్రఁ
గామరూపంబులు గలవారిఁగాంచి
భూమీశ! యిచ్చె నీ పుణ్యాత్మకునకు.
నది గారణంబుగా నఖిలశస్త్రాస్త్ర,
విదుఁడిమ్మునియు; నీవు వెఱవంగవలవ.
దీ ముని మహిమ పెంపెఱుఁగలేవకట!
యీ మునితో నాడి యేలతప్పెదవు?
ఈ మునిచంద్రుతో నేఁగ రామునకు
సేమంబు జయమును సిద్ధమ్ము సుమ్ము!
ఇతఁడు రక్కసుల జయింపఁగాలేఁడె?
హితమతి నీ పుత్త్రు నిద్ధచారిత్రు
నలఘుశస్త్రాస్త్రవిద్యలఁబెద్దసేయ
వలసి యిచ్చటికి భూవర! వచ్చెఁగాక;
[1]కాన రామునిఁబంపు క్రతువు రక్షింప;
నీ నిర్మలాత్ముని కిచ్చుట [2]మేలు."
అని వసిష్ఠుఁడు వల్క [3]నాత్మలో నమ్మి
జననాథుఁడా రామచంద్రునిఁబిలిచి
బాలభావముఁజూచి బాష్పముల్ నించి
యాలింగనముసేసి యర్థి దీవించి
చిప్పకూఁకటి దువ్వి చెక్కిలి వుడికి
తప్పక యొక్కింత దడవు సింతించి
పుణ్యాహవాచనపూర్వంబు [4]గాఁగఁ
బుణ్యవ్రతంబులుఁబుణ్యహోమములు
గ్రహపూజనలు సేసి కమనీయవస్త్ర
మహితభూషణములు మనమార నిచ్చి
యొగిఁదానుఁ గౌసల్యయును వసిష్ఠుండు
దగిన దీవనలిచ్చి దశరథేశ్వరుఁడు
పుణ్యలగ్నంబునఁ బుత్త్రరత్నంబుఁ
బుణ్యాతుఁడగు గాధిపుత్త్రునకిచ్చి
నెమ్మియుఁ దెగువయు నెఱిఁబిరిగొనఁగ
"నమ్మునిఁగొలిచి పొ"మ్మని వీడుకొలిపె.

విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులఁ దోడ్కొని పోవుట

నప్పుడు లక్ష్మణుండా రాముఁగొలిచి
తప్పనిభక్తితోఁ దానును జనియెఁ.
బొదివి పువ్వులవాన బోరనఁగురిసె;
వదలక యనుకూలవాయువుల్ వీచె;
వరఘోషమంగళవాద్యముల్ మ్రోసె;
సురలాకసము నిండి చూచిరి ప్రీతి;[5]
నక్షీణ తూణ గోధాంగుళిత్రాణ
కక్షలంబి కృపాణకలితులై దివ్య

1.మానవాధీశ్వర! మఖరక్షణకును. 2. లెస్స. 3. నౌఁగాకయనుచు. 4.లైన-పుణ్య. 5. ఆ రాఘవులు నంత నంగుళిత్రములు-నారిత్రాళ్ళును మహోన్నతచాపములును, మహితతూణీరముల్ మండలాగ్ర ములు-బహురత్నభూషణప్రభలు శోభిల్ల, నరవిందభవువెంట నాశ్వినుల్ సనిన-కరణి నమ్మునికులాగ్రణివెనువెంట, నురుపుణ్యమతు....

శరచాపహస్తులై సంయమిపిఱుఁదఁ
గరము సంప్రీతిమైఁగదలి రాఘవులు
నా వనజాసను నర్థితోఁగొలిచి
పోవు నాశ్వినులనఁబోవుచో వేడ్క
నురుపుణ్యమతు లర్ధయోజనంబరిగి
సరయువు దగ్గఱి శ్రమముఁబొందుటయు
రామసౌమిత్రుల రమ్మని యపుడు
దా మున్ను దారుణతపముచేఁగన్న
కనకగర్భునిపుత్రికల సర్వమంత్ర
జననుల సర్వదాసౌఖ్యదాయినుల
బల యతిబల యనఁబరగుమంత్రముల
నెలమి[1]మై వారలకిచ్చెఁగౌశికుఁడు.
ఆ రామలక్ష్మణు లా మంత్రశక్తి
నారూఢ[2]రవితేజులై [3]సొంపుమిగిలి
నాఁకలి నీరువట్టాదిగా రుజలు
సోఁకక బలవృద్ధి శోభిల్లి; రంత-
సరయూనదీ తటస్థలి నాఁటిరాత్రి
దరుణకోమలదర్భతల్పంబులందుఁ
గౌశికుచేఁబుణ్యకథ లొప్ప వినుచు
దాశరథులు ప్రమోదమున నిద్రింప
నా గాధితనయుండు నా ప్రభాతమున
వేగంబె మేల్కని వేడ్క చిత్తమునఁ
దనరంగ నట [4]తృణతల్పంబులందుఁ
గనుమోడ్చియున్న రాఘవుల నీక్షించి
"యరుణోదయంబయ్యె ననఘాత్ములార ;
నిరుపమపూర్వాహ్ణనిత్యకృత్యములు
వలయునేమంబులు వరుసఁగావింప
వలయుట మేల్కనవలయు మీ." రనినఁ
దెలిసి [5]సంధ్యావిధుల్ దీర్చి కౌశికున
కలరుచిత్తములతో నతిభక్తి మ్రొక్కి
తరణి వంశోత్తముల్ దారర్థిఁజనుచు
సరయూసురాపగాసంగమంబునను
బహుసహస్రాబ్దముల్ [6]పాయని నియతి
బహుతపంబులుసేయుపరమసంయములఁ
గనుఁగొని సంతోషకలితులై గాధి
తనయుతోఁబలికి రా దశరథాత్మజులు:
"ఎవ్వరియాశ్రమంబిది సంయమీంద్ర?
యెవ్వ[7]రుండుదురయ్య!యీతపోభూమి?"
ననవుడు [8]"రామ! యనంగాశ్రమ మన
వినఁబడు నిది లోకవిఖ్యాత మగుచు;
నీ యాశ్రమంబున నెలమితోఁదపము
సేయుచు లీలమై శివుఁడున్నఁజూచి
కందర్పుఁ[9]డతి దర్పగర్వితుం డగుచు
నిందు శేఖరుమీఁద [10]నేయఁజూచుటయు[11]
నదరి యా దేవుఫాలాక్షానలమునఁ
జెడుట ననంగాఖ్యఁ జెందె లోకముల.
నంగసంగతిఁదదీయాశ్రమ భూమి
యంగదేశంబయ్యె నంతనుండియును.

1.రాఘవులకు నిచ్చె. 2.బల. 3.బడలికయు. 4.పర్ణతల్పంబునందు. 5.కాల్యక్రియల్. 6.పాయక. 7.రుండుదురు మున్నీతపోభూమి. 8.ఁగందర్పు నాశ్రమంబనఁగ. 9.డత్యంత. 10. నేయంగఁ జూచి. 11.యదరి మహాదేవుఁడధికరోషమున-తడయక ఫాలనేత్రము విచ్చిచూడ, వడిచెడి భస్మమై వసుమతిఁబడియెఁ-బడుట ననంగాఖ్యఁబరగె మన్మథుఁడు.

అరుదారఁదపము లీయాశ్రమభూమిఁ
జరియించుపుణ్యులు చరితార్థులెందు."[1]
ననుచు విశ్వామిత్రుఁ డత్తెఱఁగెల్ల
వినుపించి యా రఘువీరులుఁదాను
నిలిచి నాఁడా వాహినీసంగమమున
విలసిత స్నానాది విధులనుష్ఠింప
నానందమంది రయ్యాశ్రమవాసు
లైన మునీశ్వరు లాత్మల నెఱిఁగి
రమణీయమూర్తుల రామలక్ష్మణుల
నమిత తపోధనుఁడైన కౌశికునిఁ
గొనిపోయి వేడ్కలు గొనలొత్త నపుడు
వినుతార్ఘ్యపాద్యాదివిధులఁబూజించి
పుణ్యకథాగోష్ఠిఁబొదలి యా రాత్రి
పుణ్యరాత్రముఁజేసి పుణ్యసంయములు
మఱునాఁడు నిత్యకర్మంబు లా యేటఁ
దెఱఁగొప్ప నందఱుఁదీర్చినపిదప
"నీ నావికుఁడు నేర్చు నీ యేఱు గడప;
భానువంశజులకుఁబదిల మీ నావ;"
యనుచు విశ్వామిత్రుఁడలరంగఁ బలుక[2]
విని రామలక్ష్మణుల్ వెరవొప్ప నపుడు
వారికిఁబ్రణమిల్లి వారు దమ్మనుప
నా ఋషితోఁగూడి యా నావయెక్కి
సరయువు దాటుచో సరయువునడుమఁ
గరము విస్మయయంది [3]కౌశికుఁజూచి
"యివెమహోధ్వనులు వెల్లెసగుచున్నవియు;
దివినుబ్బియిదియేమి తెలుపవే."యనుడుఁ
"గరమొప్పు మీఱుచుఁగైలాసశిఖరి
సరయువు మానససరసి జన్మించి
పొంగారి సాకేతపురి [4]చుట్టుఁగవిసి
గంగతోఁగూడెడు కరడులమ్రోఁత."
యని ముని సెప్పిన నర్థితోమ్రొక్కి
యనఘులన్నది దాటి యరుగుచో[5]నెదుటఁ[6]
గరులు సూకరములుఁగాసరంబులును
హరిణముల్ శరభంబు లజగరంబులును
బులులుభల్లుకములుఁబొదలుసింగములు
గలమహాటవిఁ[7]జొచ్చిఘనుఁడు రాఘవుఁడు

1.నాయనంగుని శిష్యులగువార లిచట–ధీయుతులగుచు వర్తించుచుండుదురు. 2.మునివర్యులెల్లను ముదితాత్ములగుచు, సరసోక్తి సంసారజలధి దాఁటించు – పరతారకబ్రహ్మభావనావికున,కరుదైన సరయువు నర్థిదాఁటింపఁ–గరకౌశలము చాలఁగల్గు నావికుల, వారక నియమింప వసుధేశసుతులు – వారికిఁబ్రణమిల్లి వారి దీవనలు, వారకకైకొని వారు దమ్మనుప. 3.కరములు మొగిచి 4.చుట్టి వచ్చి. 5.ఁద్రోవ 6.బెలుచైన శరభముల్ భేరుండములును–బులులు భల్లూకముల్ పొలుచు సింహములు, కదుపులై తిరుగు సూకరములు కరులు– మొదలగునురుసత్త్వముల నిండినదియుఁ, బెల్లుగాఁ గాకోలభీకరోలూక–ఝిల్లికాధ్వనుల నచ్చెరువారునదియు, ఖదిరతిందుకబిల్వకకుభాశ్వకర్ణ–బదరీవటాశ్వత్థపాటలీతరుల, నరుదారునాశ్రమంబనఘ, యెవ్వరిది–పరికింప? నని మహీపాల నందనులు, నడుగ విశ్వామిత్రుఁ... 7.జూచి.

"ఖదిరతిందుకపూగ ఖర్జూర నింబ
బదరీ వట ప్లక్ష పాటలీ తరులు
బహుళకంటక లతాపరివృతవృక్ష
సహితంబు నిర్మానుషంబును నైన
యివ్వనభూమి మునీశ్వరచంద్ర!
యెవ్వరియాశ్రమంబెఱిఁగింపు."మనుచు
నడుగ విశ్వామిత్రుఁడంతయుఁ జెప్పఁ
గడఁగి యా రామలక్ష్మణులతో ననియె:
"నలుక నింద్రుండు వృత్రాసురుఁజంపి
మలకలుషప్రాప్తి మలినాంగుఁడైన
సురలును మునులును సుత్రాము నిటకు
దురితముక్తునిఁజేయఁదోడ్కొనివచ్చి
పుణ్యోదకమ్ములఁబుణ్యమంత్రములఁ
బుణ్యాభిషేకముల్ పొలుపారఁజేయ
నా మలకలుషంబు లనఘ! యీ రెండు
[1]భూముల నిడ శుద్ధిఁ [2]బొంది వాసవుఁడు[3]
"మలయుక్తమైనది మలదంబుఁ; గలుష
కలితమైనది యొప్పుగాఁగరూశంబు;
[4]ననియుఁ బాపఘ్నంబులనియుఁబేరొసగి
నలవృత్రువధపాప మందుఁదీఱుటయు
విలసితధనధాన్యవిభవముల్ వొదలఁ
బొలుపార వరము లాపురములకిచ్చి
వెలయించె; నిఁక నొందు విను రఘురామ!

తాటకాహననము

ధరణిఁదాటక యనుదానవురాలు
కరులు వేయింటికిఁ గలలావు గలిగి
పొలుపొందు నీ పురంబులు రెండు సొచ్చి
యలవుమై బాధించు" ననుడు రాఘవుఁడు
"ఎవ్వరు లావిచ్చి రీ యింతికింత?
యెవ్వరి నిజపుత్రి యీ దుష్టబుద్ధి?
యీ పురంబులు రెండు నేల కారించు
నీ పాపకర్మురా? లెఱిఁగింపుఁ"దనిన
"నవని సుకేతుఁడన్ యక్షుండు దొల్లి
తవిలి పద్మజుఁగూర్చి తపమాచరించి
యదరెదునిష్ఠమై నతని మెప్పించి
కొడుకు వేఁడుటయును "గొడుకు నీ కీను
వెలసినగజముల వేయింటిలావు
గలకూఁతు నిచ్చితిఁగనుము పొ."మ్మనిన
నా వరంబునఁగూఁతు నాతఁడు గాంచి
భావించి సుందుని భార్యగా నిచ్చె.
నతఁడవ్వధూటియందతి ఘోరసత్త్వ
పతుల మారీచ సుబాహులన్ సుతులఁ
బడసి లోకాంతరప్రాప్తుఁడౌటయును
గొడుకులుఁదానునుఁ గూడి గర్వించి
యా యింతి మఱి యగస్త్యాశ్రమంబునకుఁ
బోయి [5]తపస్వులఁబొదివి కారింపఁ

1.భూములచే. 2.బొందె. 3.నలవృత్రవధపాప మందుఁదీఱుటయుఁ–బొలుపొంద వరములు పురముల కిచ్చు, మలయుక్తమైనది మలదంబుఁగలుష–కలితమైనది యొప్పుగాఁగరూశంబు, ననునామములతోడ నవి ధనధాన్య–వినుతంబులై మించె వినుఁడని పలికి, ధరణిఁదాటక... 4.ననఘ, పాపఘ్నంబులన నివితనరు. 5.మౌనుల సారెఁబొదివి.

గలశఱుఁడా పాపకర్ములఁజూచి
యలిగి'రాక్షసులు గం'డని శాపమిచ్చె.
నదియాదిగా రాక్షసాకృతుల్ పూని
[1]యదయత మానవాహారమున్ గొనుచుఁ
దానుఁబుత్త్రులుఁగూడి ధరణిఁగారించు;
దీనిఁజంపఁగలేరు తెగువ నెవ్వరును
నీవొక్కఁడవుఁదక్క; నీ చేతఁగాని
చావ; 'దాటది' యని చంపఁగాదనకు;
మెనయ గోబ్రాహ్మణహితమైనఁజాలుఁ
జనుఁజంపఁ గామినీజనుల రాజులకుఁ
దొల్లి ధారుణియెల్లఁ ద్రుంపఁజింతించు
ప్రల్లదురాలైన [2]పడఁతి మంథరను
సంపన్నమతి విరోచనుకూఁతు[3] వజ్రి
చంపఁడే యిది ప్ర[4]శస్తముగాదె యెందు
నెఱయ[5]లోకమ్ము లనిద్రముల్ గాఁగఁ
జెఱుపఁజిత్తంబునఁజింతించుటయును
నలిగి దృఢవ్రతయగు భృగుపత్నిఁ
జలమొప్ప విష్ణుండు సంపఁడే తొల్లి!
యదిగాన లోక [6]రక్షార్థ మంగనలఁ
బొదివి చంపుటయును బుణ్యంబు లనఘ!"
యనిన విశ్వామిత్రు నతులవాక్యములుఁ
దన తండ్రిపనుపును దలఁచి రాఘవుఁడు
"హాటకగర్భాభుఁడగు మౌనిమాటఁ
దాటక తాటక దండింతు" ననుచు
ఘనధనుర్ఘోషంబు గగనంబు నిండ
నినుచుటయును [7]విని నిండఁగోపించి[8]
విదితాట్టహాసంబు వెలి దంష్ట్రరుచులు
వెదసల్ల దివియెల్ల వెసఁబెల్లగిల్లఁ
జరణఘట్టనములఁ జటులసత్త్వంబు
ధరణికిఁదెలుపుచుఁ దఱిమి యే తెంచు
తాటకఁజూచి యా దశరథరాముఁ
డాటోప ముప్పొంగ ననియెఁదమ్మునికి:
"చూచితే లక్ష్మణ! చూచితే దీని;
[9]నీ చంద మీ యంద మీ యుగ్రదృష్టి!
దీనిఁజూచిన గుండెదిగులేరికైన
మానునే? యటుగాన మర్దింతు దీని."
ననుచుండ గర్జన నాకసం [10]బద్రువఁ
జనుదెంచు పదధూళి సకలంబుఁగప్ప
నలి మీఱి[11]ఘోర దానవురాలు ఱాలు
గలఁగొని కురియ రాఘవుఁడు గోపించి
యనుపమాస్త్రంబుల నమ్మహాశిలలు
దునుమాడి దానిచేతులు రెండుఁద్రుంచె.
[12]నదియు విలూనభుజార్గళ యగుచుఁ
గదిరిన కినుకతో గర్జింపఁజూచి

1.యదనత. 2.ఁబర్జన్యుఁడలిగి (డదరి). 3.ఁబట్టి. 4.సిద్ధము. 5.లోకంబు లనింద్రముల్ గాఁగ. 6.హితార్థమై నతుల. 7.మండి. 8.కర్ణకఠోరమౌకార్ముకధ్వనికి–ఘూర్ణితారుణనేత్ర కుటిలాస్యయగుచు, రెండు హస్తము లెత్తి ఱెక్కలతోడి – కొండ ఱివ్వునవచ్చు కొమరుదీపింప. 9.ఏ చందమేయందమే యుగ్రదృష్టి! 10.బగల. 11.మీఱి. 12. నప్పుడు లక్ష్మణుం డసురేశుచెలియ–కిప్పాటు గావింతునని యన్నకరణి, ముక్కును జెవులును మొదలంటఁగోసె (నమ్మునఁజెక్కివైవ)–నక్కామ రూపిణి యక్కజం బొదవ.

ముక్కును జెవులును మ్రోడుగా నేసెఁ
దక్కక సౌమిత్రి దారుణాస్త్రముల,
మాయలుధరియించి మఱియుఁబెక్కమ్ము
లా యింతి గురియ విశ్వామిత్రుఁడనియె:
"ననఘ!సంధ్యాకాల మగుచునున్నదియు;
దనుజుల నెందు సంధ్యల గెల్వరాదు;
నీ వింకఁగృపమాలి నెలకొని దీని
నీ విశ్వహితముగా నిట సంపు."మనుడు
గాధేయమునిమాట గడపక శబ్ద
వేధిబాణముల నవ్వెడమాయ లడఁచి
[1]పెడపెడ నార్చుచుఁబిడుగుచందమున
నడతెంచుచున్నదాన విని వీక్షించి
మహితాస్త్రమొకటి సన్మఱఁగాఁడనేయ
బహురక్తధారలు పర్వ నా వనిత
యసురశిక్షారంభమందది రాముఁ
డొసగెనో శరముల కుపహార మనఁగఁ
బ్రళయమారుతమునఁబగిలి సంధ్యాభ్ర
మిలఁగూలు తెఱఁగున నిలఁగూలెఁదూలి.
యప్పుడానందించిరమరులు మునులు;
నప్పుడానందించె నఖిలభూతములు.
నా రాము దీవించి యాలింగనంబు
గారవంబునఁ జేసెఁగౌశికుఁ. దంత-
దేవగంధర్వాది దివిజులతోడ
దేవేంద్రుఁడచటి కేతెంచి శ్రీరామ
దేవునిఁగాంచి ప్రార్థించి పూజించి
దేవవిధేయు గాధేయు నీక్షించి
"మమ్ము రక్షింపంగ మహిఁబుట్టినట్టి
యిమ్మహాత్మునకు నీవిమ్ము భృశాశ్వ
సంతానమైన యస్త్రముల శస్త్రముల
నెంతయు." నని చెప్పి యేఁగె నద్దివికి.
నినుఁడంతఁగ్రుంక నయ్యెడను నాఁడుండి
ముని మఱునాఁడు రామునిఁబ్రేమఁజీఱి

రామునకు విశ్వామిత్రుఁడస్త్ర శస్త్రము లిచ్చుట.

"రామ! నీ విక్రమ రణకేళి సూచి
యేము మెచ్చితిమి నీ కిచ్చెద మింక
నమరోరగాసుర యక్షయుద్ధముల
[2]సమధికమగునస్త్రశస్త్రంబు" లనుచుఁ
దనుశుద్ధితోడ సుస్థలిని గూర్చుండి
మునిపతి రాముఁబ్రాఙ్ముఖునిఁ గావించి
యమలమనస్కుఁడై యఖిలంబుఁదలఁచి
క్రమమునఁ దండచక్రంబును ధర్మ
చక్రంబు మఱికాలచక్రంబు విష్ణు
చక్రంబు శక్రువజ్రంబును నసియుఁ
బాశిపాశము ధర్మపాశంబుఁ గాల
పాశంబు నీశాను భయదశూలంబు
నొగి శక్తియుగ్మంబు నుగ్రమై మిగుల
నెగడు నుష్ణానుష్ణ నిర్మితాశనులు
నఖిలదారుణమైనయమర మోదకియు
శిఖరియు నన నుల్లసిలు గదల్ రెండు

1.వెడవెడనార్చుచు విపులకోపమున. 2.నమితసత్త్వములైన యస్త్రంబు.

గంకాళమును ఘోర కాపాలముసల
కంకణాఖ్యంబులుఁ గ్రౌంచ బాణాది
శస్త్రంబులొగి నిచ్చి సమ్మదంబడర
నస్త్రంబు లాగ్నేయ మన నొప్పునదియు
బ్రాహ్మంబు తేజఃప్రభంబు నైంద్రంబు
బ్రహ్మశిరంబును బ్రస్వాపనంబు
నారాయణంబుఁ బైనాకంబు శిఖర
దారుణసౌర సుదామనంబులును
ప్రశమనమును విలాపనము సత్యంబు
విశదప్రభలఁబొల్చు విద్యాధరంబు
వాయవ్యసౌమ్య సంవర్తాస్త్రములును
మాయాధరాస్త్రంబు మానవమదన
శామన పైశాచ సంతాపనములుఁ
దామస మౌసల [1]ధర్షణాస్త్రములు
హయశిరంబును మాయ [2]లడరించి చాల
జయమిచ్చుగాంధర్వసమ్మోహనములు
సొరిది నైషికమును శోషణాస్త్రంబు
నరుదుగ నాగ్నేయమను సాయకంబు
నెలమి నిచ్చిన వానినెల్లఁ గైకొనుచు
నలరి రాముండమ్మహాత్మునిఁజూచి
"మునినాథ! సకలాస్త్రములు భవత్కరుణఁ
గని కృతార్థుఁడనైతిఁగావున నింక
సలలితంబుగ నుపసంహరణాస్త్ర
ములనొసగు" మటన్న ముదమంది యతఁడు
సత్యవంతము రభసముఁ బరాఙ్ముఖము
సత్యకీర్తియు దశాక్షము నవాఙ్ముఖముఁ
బ్రతిహారతరము మారణమును శుచియు
శతవక్త్రదైత్యధృష్టములు లక్ష్యములుఁ
గ్రశనంబుఁ గరవీరకనికామరుచియు,
దశశీర్షమును శతోదరము జ్యోతిషము
విమలంబు మకరంబు విరుచి నిష్కుళియుఁ
బ్రమథనంబును సునాభంబును సర్వ
నాభంబు మఱిదుందునాభంబుఁ బద్మ
నాభంబు దృఢనాభనైరాశ్యములును
గామరూపంబు యౌగంధరావరణ
సౌమనస వినిద్రసంధానములును
మోహనవిషమాక్షములు మహానాభ
బాహువిధూతజృంభకములు ధాన్య
ధనములు వృత్తిమంతము రుచిరంబు
నెనయ నర్చిర్మాలి ధృతిమాలి యనఁగఁ
గామరూపంబులు గల మహాస్త్రములు
భూమీశునకుఁజెప్పి పొలుపొంద మఱియు
నివియునుగాక యనేక శస్త్రాస్త్ర
నివహముల్ రఘువంశనేతకు నొసఁగి
తత్ ప్రభావంబులుఁ దన్మంత్రములును
దత్ప్రయోగంబులుఁ దదుప సంహృతులు
విలసిల్లు శస్త్రాస్త్ర విద్యారహస్య
ములు సర్వమునుఁదెల్ప మొగి రామునెదుట
నంగారసదృశంబులై కొన్ని ఘోర
భంగుల ధూమ నిభంబులై కొన్ని
యనుపమదీప్తి రమ్యంబులై కొన్ని
తనరారు బహుదివ్య తనువులై కొన్ని,

1. వర్షణా. 2. లడఁగించి.

పరువడిఁ జంద్రప్రభంబులైకొన్ని,
పరికింప భానుదీప్తంబులై కొన్ని,
బహుళాంధకార విభ్రమములైకొన్ని,
మహితాట్టహాస భీమంబులైకొన్ని,
యకలంకమూర్తులిట్లమర నేతెంచి
ముకుళిత కరయుగ్మములతోడ నిలిచి
"యే కార్యమొనరింతు? మేమిట వనుపు?
మా కేమియానతి? మనుజలోకేశ!"
యనుడు "నేఁదలఁచిన యప్పుడు మీరు
చనుదెంచుపొం." దన్న సకలాస్త్రములును
వలగొని భక్తి నవ్వసుమతీపతికి
నెలమితో మ్రొక్కుచు నేఁగె. నంతటను–
మునినాథుఁజూచి కేల్మొగిచి రాఘవుఁడు[1]
వినయంబు భక్తియు విశ్వాసమెసగ
"ననఘ! కృతార్థుఁడనైతి మీ కరుణ."
నని వినుతించి విశ్వామిత్రువెంట
నరుగుచో నట వామనాశ్రమభూమి
గరమొప్పుటయుఁజూచి కాకుత్స్థకులుడు
"ఈ పర్వతముచెంత నిది యొక్కవనము
చూపుల కింపారి సొంపుల నలరి
పొలుచు నానామృగంబులుఁగల ధ్వనులు
గల పక్షికులములుఁగలిగి చెన్నగుచు
నున్నది యాశ్రమం బోసంయమీంద్ర!
యెన్ననెవ్వరిది? యిందెల్లజంతువులు
సుఖలీల నున్నవి చూడ; నిక్కడికి
నిఖిలజ్ఞ! యెక్కడ నీ యజ్ఞభూమి?
ఎటనుండి చనుదెంతు రేచి రాక్షసులు?
[2]చటులోద్ధతంబు నీదు జన్నంబుసెఱుప?
యాగరక్షణముగా నఖిలరాక్షసుల
వేగంబె నిర్జింతు[3]విశిఖాళి." ననిన
నక్కౌశికుఁడు జగదభిరాము రాముఁ
జెక్కిలి వుడికి సంస్నేహుఁడై పలికె:
"ననఘ! నీవెఱుఁగనియర్థంబు గలదె?
వినుము! నాచే విన వేడుకయేని.

విశ్వామిత్రాశ్రమగమనము

మును విష్ణుదేవుండు ముదమునఁదపము
గొనకొని కావించుకొఱకునై యిచట
యుగములనేకంబు లుండఁగా ననఘ!
మగువామనాశ్రమమందురు దీని;
మఱియును సిద్ధాశ్రమంబును ననఁగ
వఱలు నీ యాశ్రమవనము లోకముల.
జననాథ! బలి విరోచనతనూజుండు
ఘనరాజ్యమదమున [4]గర్వంబు మిగిలి
యేచి మరుత్తుల నింద్రాదిసురుల
వేచి కారింపంగ విబుధులు మునులు
నీ యాశ్రమంబున కేతెంచి మ్రొక్కి
తోయజనాభునితో నిట్టులనిరి:

1.పయనమై చనుచు భూపతి సముల్లసిత– నయనాబ్జుఁడై గాధినందనుఁజూచి, యీ పర్వతము చెంత... 2. చటులబలోద్ధతుల్. 3.విశిఖజాలముల, నని పల్కఁగౌశికుం డా రాముఁజూచి –" ఇనకులోత్తమ, మున్ను నీ యాశ్రమమున– విను దేవదేవుండు విష్ణుండు తపముఁ– గొనకొని..." 4. గర్వించిమిగిలి.

"శరణాగతప్రియ! సర్వలోకేశ!
సరసిజోదర! నీవ శరణంబు మాకుఁ.
బన్నుగా మమ్మేఁచు బలి యనువాఁడు;
చెన్నొంద జన్నంబు సేయుచున్నాఁడు;
అవ్వారి దాన మయ్యజ్ఞవాటమున;
నెవ్వరేమడిగిన నిచ్చు[1]చున్నాఁడు.
క్రతువు దీఱకమున్నె కావింపు మాకు
హిత." మంచుఁబ్రార్థింప [2]నెల్లదేవతలు;
నా సమయంబున నదితితోఁగూడ
భాసురవ్రతనిష్ఠఁ బరగు కశ్యపుఁడు
ఇమ్ములఁదపము వెయ్యేఁడులు సేయ
సమ్మదంబున విష్ణు సాక్షాత్కరించె.
నా వేళఁ గశ్యపుఁ డానందమంది
వేవేగ నుతులు గావించి "సర్వేశ!
నీ మహాతనువున నిఖిలలోకములు
సోమార్కలోచన! [3]చూచుచున్నాఁడ;
నాద్యంతరహితుండవగు నిన్ను వేద
వేద్యుని శరణంబు వేఁడెద." ననినఁ
గరుణ నా విష్ణుండు గశ్యపుఁజూచి:
"వరము నీకిచ్చెద వాంఛితం[4]బెద్ది?
యడుగుదుగా." కన్న నలరి కశ్యపుడు
కడుభక్తితోఁగరకమలముల్ మొగిచి;
"యతి [5]బలోద్ధతి నాకు నదితికి నీవు
సుతుఁడవై జన్మించి సురల రక్షింపు[6]
మిది కోర్కి నాకును నీ దేవతలకు;
మదిలోన మన్నింపు మమ్ము నందఱను."
అనవుడు నా విష్ణువదితి గర్భమున
ననుపమంబగు తేజ [7]మదర జన్మించి
వామనత్వముఁ దాల్చి వచ్చి యద్దనుజు
భూమి మూఁడడుగులు[8] పొసఁగంగ నడిగి
రెండడుగులనే ధరిత్రియు దివియు
దండిమైఁగొలిచి యాదైత్యు బంధించి
"లోలత నీ మూఁడులోకముల్ [9]వెలయ
నేలుము నీ."వంచు నింద్రున కిచ్చె. [10]
నదిమొద లిది వామనాశ్రమంబయ్యె.
[11]నిది మదీయాశ్రమం; [12]బీ పుణ్యభూమి
సిద్ధించు నిటు తపస్సిద్ధులు గాన
సిద్ధాశ్రమంబునాఁజెల్లు [13]నెల్లెడల;
నీవె వామనుఁడవై నెగడి త్రివిక్ర
మావతారముఁదాల్చినట్టి విష్ణుఁడవు;

1.నీవింక. 2.చిరెల్ల. 3.చూపుమమాకు. 4. బేమి. 5.లోకనాయక. 6.మిష్టసిద్ధులు గల్గి యీ యాశ్రమంబు– సృష్టి సిద్ధాఖ్యమై చెలువొందనొసగు, మిదియ కోరిక మాకు నీ దేవతలకు– మదిలోన మమ్మును మన్నింపవలయు, నని వేఁడుకొన నిచ్చి హరితేజమదరఁ–బనిపూని యదితిగర్భమున జన్మించి, వామనత్వము.... 7.మలర. 8.పోలంగ–పోలమున్నడిగి. 9.మెఱయ. 10. నట్టివామన మూర్తి హతదేవతార్తి–గట్టిగాఁజేసె నిక్కడ ఘోరతపము, అదిగాన...; ఈ యాశ్రమంబున నినవంశ వర్య– పాయకరాక్షసబాధ వర్తించు, సర్వరాక్షసులను సమయింపవలయు– నుర్వీశ! యేము నేఁ డుండుదు మిచట, అని యా వనంబున కరుగ నందున్న– మునివరు లేతెంచి మునివరోత్తమునిఁ గౌశికు రామలక్ష్మణులఁ బూజించి– యాశీర్వదించి రయ్యర్కవంశజుల, నంత రాఘవుడు... 11. నిదియ మా యాశ్రమం. 12. బినవంశతిలక. 13. నీ వనము.

నాఁడును నిది నీ వనంబు శ్రీరామ;
నేఁడును నా రీతి నీ [1]వనంబయ్యె."
ననుచుఁగౌశికుఁడు నిజాశ్రమంబునకుఁ
జని యందు రామలక్ష్మణులఁబూజించె.
నచ్చటి మునిజనంబంతయు మదిని
ముచ్చట మీఱ రామునిఁ బూజసేసె.

విశ్వామిత్రయజ్ఞరక్షణము

నంతరాఘవుఁడు విశ్వామిత్రుఁజూచి
సంతసంబున: "మునీశ్వర! మీరు నేఁడు
యాగ[2]దీక్ష వహింపుఁడనుమానముడిగి;
యాగశత్రుల నెల్ల నడఁచెద నేను."
అనిన [3]హర్షించి విశ్వామిత్రమౌని
మునుల [4]రప్పించి యిమ్ముల దీక్ష వడసి
యాగవేదులు మునులర్థిఁ గావింప
యాగాంగములు పూర్ణమై [5]వేది యొప్పె.
[6]నంచితాజ్యాహుతు లందంద దొరుగ
మించి యగ్నులుమండిమింటికిఁ బ్రాఁక;
హోమాగ్నిఁబ్రభవించు నున్నతధ్వనులు,
సామాదివేద [7]ప్రసంగఘోషములు,
నాతత దేవతాహ్వాన రావములు,
హోతలపుణ్యమంత్రోరునాదములు
దిక్కులెల్లను నిండి తివిఱి ఘోషింప;
నక్కజంబై యాగమటు చెల్లుచుండ
రామచంద్రుఁడు ధనుర్ధరుఁడు [8]దానగుచు
సౌమిత్రియును దాను జాగరూకతను
రక్కసుల్ వచ్చుమార్గము మున్నె యెఱిఁగి
యక్కౌశికుని మౌనియై యున్నవాని
విశ్వమంతయుఁదమోవృతము గాకుండ
శశ్వత్ ప్రభలఁ గాచుచంద్రార్కు లనఁగఁ
గాచిరి కంటికిఁ గనుఱెప్ప కరణి
నేచినభక్తి నయ్యెడ నైదునాళ్లు
[9]అలుకమైఁగవగూడి యా మఱునాఁడు
బలిమి మారీచ సుబాహు లేతెంచి
మేలిఖడ్గద్యుతుల్ మెఱుఁగులు గాఁగఁ
గ్రాలు కాలాంబుదోత్కరములో యనఁగ
బలములుఁదారు నుద్భటవృత్తి మింట
నిలిచి గర్జనములు నిగుడిచి మించి
వదలక యయ్యజ్ఞ వాటంబులోన
మదమున నుప్పొంగి మాంసరక్తములు
గురియుచో హోతలకోలాహలంబు
గరిమ సదస్యుల కలకలధ్వనియుఁ,
బరిచారకుల దీనభాషణధ్వనియుఁ
బరికించి విని రామ[10]భద్రుండు[11]వొంగి;
"లక్ష్మణ! చూడు నా లా."వంచు విజయ
లక్ష్మీధనుర్ఘోష [12]లక్షణం బెసగ
నెలకొని వినువీధి నిజదృష్టి నిలిపి
బలువిడి వాయవ్యబాణ మేయుటయు
నురువడి మారీచు [13]నువ్వెత్తుగాఁగ
సరభసవృత్తివై శతయోజనములు

1.వశం 2. దీక్షకుఁజొరుం 3.విశ్వామిత్రుఁడట్ల (డంత)హర్షించి. 4.వరించి. 5.వేదులందు. 6.నంచితఘృతధార. 7.ప్రసన్న. 8.నైమైత్రి. 9.అలవు. 10.భద్రుఁడుప్పొంగి 11. కినిసి. 12. లక్ష్యంబునె. 13.నురమునోనాటి.

గొనిపోయి యతిముతిఁగ్రూరరాక్షసుని
వనధిలోపలఁ బాఱవైచె నాశరము;
అడరి వజ్రమునకు నలికి యంభోధిఁ
బడిన మైనాకమై [1]పడినయయ్యసుర
యొకరీతి దరిఁజేరి యుగ్రాంశుకులుని
యకలంకవిక్రమం బందంద పొగడి
దనుజులఁబాసి యాతత నిష్ఠతోడ
ననయంబు నాసుచంద్రాశ్రమభూమి
శూరత విడిచి యాసురవృత్తి నడిచి
ఘోర [2]తపంబుఁగైకొని సేయుచుండె.
నతిముతి రఘురాముఁడగ్నిబాణమున
నుఱక సుబాహుని నురమేసి చంపెఁ.
దక్కిన రాక్షస దళముల నొకటఁ
జక్కాడె [3]మానవశరమహత్త్వమున.
సురలు మోదించి యచ్చోఁబుష్పవృష్టిఁ
గురిసిరి; మునికోటిగొనియాడె [4]నతని.
నతినిష్ఠ వెలయ విశ్వామిత్రమౌని
గ్రతుకర్మమంతయుఁ గడతేర్చి వచ్చి
"నెలకొని రఘురామ, నీ [5]ప్రసాదమునఁ
[6]గలఁగక చెల్లింపఁగంటి [7]నీ క్రతువు
[8]నతికృతార్థుఁడనైతి." నని కౌఁగిలించి
[9]యతని దీవించి సంయమియు [10]హర్షించె[11]
మఱునాఁడు రామలక్ష్మణు లిరువురును
నఱలేనిమైత్రి విశ్వామిత్రుఁజూచి [12]
"యింక నెయ్యదికార్యమెతిఁగింపు;[13]నీకు
గింకరులము; నీదు కృపకుఁబాత్రులము.'
అనిన నచ్చటిమౌనులందఱు గాధి
తనయు మున్నిడికొని తా మిట్టులనిరి:

మిథిలాప్రయాణము

"జలజాప్తకులవర్య! జనకభూవిభుఁడు
చెలువొప్ప జన్నంబు సేయుచున్నాఁడు;
మనమందుఁబోద; మమ్మనుజేశునింటఁ
[14]ద్రినయనుపాటించు దివ్యకార్ముకము
గంధాధిపూజలఁ గరమొప్పు;దేవ
గంధర్వ యక్ష రాక్షస వీరవరులు
మొదలైనవారికి మున్ననేకులకు
నది యెత్త నెక్కిడ నలవి గాకుండు;
జననాథ! యా శరాసనలలామంబు
జనకునిజన్నంబుఁజనుఁజూడ నీకు."
ననుచు విశ్వామిత్రుఁడాదిగా సకల
మునులు నా [15]వీరోత్తముల దాశరథుల
లలితపుణ్యుల మిథిలాపురంబునకుఁ
జెలువారఁ బయనంబు సేసి, సమ్మదము

1. పడియెనాయసుర. 2. తపము సేయఁగూర్చుండెనంత. 3. మానవ్య, మహనీయ. 4. నపుడు. 5 ప్రసాదంబు. 6. గలుగఁగఁజె. 7. నా. 8. నని. 9. వినుతించి రాము దీవించి హర్షించి. 10. హర్షించి. 11. యనఘమానసుఁడు విశ్వామిత్రుఁడంత – ననురాగమునఁబొంది యిచ్చోటఁ దాను, భూవరు లా రాత్రిఁ బుచ్చి యచ్చోటఁ– వేవిన పుర్వాహ్ణవిధు లాచరించి, మునులకుఁ బ్రణమిల్లి మునులతో గాధి– తనయునిఁ గనుఁగొని తాపసప్రవర! యింక నెయ్యది.... 12. ఇంతటి మీఁద మా కేది కర్తవ్యఁ–మంతయు నెఱిగింపుఁ మనినఁ జిత్తమున. నలరి విశ్వామిత్రుఁ డాదిగారాము– నెలమిఁగనుంగొని యెల్లసంయములు. 13. మాకు. 14. గననొప్పుఁగఱుకంతు ఘనకార్ముకంబు. 15. ధీరోత్తములు...రథులు...పుణ్యులు

నొంది భాగీరథి యుత్తరతటముఁ
జెంది, [1]హిమాద్రియు సిద్ధాశ్రమంబు
వలపట నిడి, యక్షవల్లభుదిశకుఁ
బొలుపారఁ[2]జాగిన భూరిమార్గమున
మూఁడుయోజనములు మూఁడుజాములకు
నాఁ డేఁగి యట శోణనదముతీరమున
విడిసి తీర్థస్నానవిహితకృత్యములు
నడపి రమ్యస్థలి నరనాథసుతులు
సంతోషమున మునీశ్వరులతో నుండి.
రంతఁ గౌశికునితో నా రాముఁడనియెఁ:
"గరము ప్రజావృద్ధి గలుగు నీ దేశ
మరయ నెవ్వరిదేశ మనఘాత్మ!?" యనిన:
"భూనాథ! వినుబ్రహ్మపుత్త్రుండుకుశుఁడు
నా నొప్పు మునిమహోన్నతకీర్తి గలఁడు;
అతఁడును వైదర్భియను [3]నింతివలన
సుతుల నల్వురఁ గాంచె సురుచిరాకృతులఁ
బ్రశమితాత్ము నధూర్తరజునిఁగుశాంబుఁ
గుశనాభు వసువు; నక్కొమరులు[4]మిగిలి
యనివార్యశౌర్యులై యనుపమ లీలఁ
[5]దనరుమహాక్షత్త్ర ధర్మంబు నడపఁ;
గొడుకులచరితంబు గుణములుఁజూచి
యడరుసంతసముతో నా కుశుం డనియె:
"నిలఁబ్రజాపాలనం బెలమిఁ గావింపుఁ
డలఘుకీర్తులుగల్గు." నన ముదమంది
కౌశలంబున నొప్పుగాఁగుశాంబుండు
కౌశాంబి యనుపేరఁగావించెఁబురము;
దశరథాత్మజ! మహోదయమనుపురముఁ
గుశనాభుఁడొనరించెఁగుశలుఁడై ధరణి;
శూరుం డధూర్తరజుండు నిర్మించె
నారంగఁ బురము ధర్మారణ్యమనఁగ;
వసువు నిమ్ముల గిరివ్రజమనుపేరఁ
బసనుగా నిర్మించెఁ బట్టణంబొకటి.
యిది ప్రీతి నవ్వసువేలుదేశంబు;
ముదమంద గిరులైదు ముందట నొప్పు;
నా నగమధ్యంబునందును మాగ
ధా నామమున నొక్కతటిని సెన్నొందుఁ.
జాలి యమ్మగధదేశంబెల్ల వసువు
[6]పాలించుచుండును బరమధర్మమున.
నచ్చెరు [7]వడరంగ నా కుశనాభుఁ
డచ్చరలేమ ఘృతాచియం దెలమిఁ
గన్నులు మరునంపగములు నా నొప్పు
కన్నెల నూర్వురఁ గడురూపవతులఁ
గనియె; నత్తరుణులు గమనీయకాంతి
వినుత యౌవనకళా విస్ఫూర్తులమర
మంజీరమేఖలా మధురవాచాల
మంజులకంకణమణిశింజితములు
గరమొప్పఁగాఁదాళగతు లనఁగూడి
మొరయ లీలాలాస్యములు సల్పువారు,
మురిపంబు లింపార మొగి మృదంగాది
వరవాద్యములు వేడ్క వాయించువారుఁ,
బాణిపల్లవ లఘు [8]స్ఫాలితలలిత
వీణామృదుక్వాణవితతంబు గాఁగ

1. హేమాద్రియు. 2. బొందిన 3. కాంత. 4. మీఱి. 5. దనరిమహోన్నత. 6. పాలించునెప్పుడుఁ. 7. వందంగ. 8. స్ఫారితలీల.

మాకందమంజరీ మధుపానమత్త
కోకిలధ్వనిఁగూడికొని పాడువారు[1]
నగుచు నుద్యానంబునందుఁగ్రీడింపఁ
దగిలి యా చెలువలఁదప్పక చూచి
కామాంధుఁడై సర్వగతుఁడైన పవనుఁ
డా మానినులఁజూచి యర్థితోఁబలికె:
"నన్ను వరింపుడు నలినాక్షులార!
చెన్నార నమరత్వసిద్ధి గైకొనుఁడు;
ఎన్నఁడు జరలేని యెలజవ్వనంబు
[2]నున్నతయశము మీ కొప్పారఁగలుగు."
ననిన నల్లన నవ్వి: "యనిలుండ! సకల
జనహృదయంబులఁజరియింతు వీవు;
నీ వెఱుంగవె మమ్ము? నీ మహత్త్వంబు
భావింప కిది యేమి పలికెద వకట!
నియతుఁడై వర్తించు నిర్మలధర్మ
నయశీలుఁడగు కుశనాభుకూఁతులము;
ఓడక మా తండ్రి యుండ మాయంతఁ
గూడునే యిటుసేయఁ గులహానిగాదె?
యిరవార మా తండ్రి యెవ్వరికిచ్చుఁ
బరికింప నాతండె పతి మాకు." ననినఁ
బవనుండు గోపంబుఁబట్టలే కప్పు
డవయవంబులఁజొచ్చి యా తలోదరులఁ
గుదియంగఁదివిచినఁగుబ్జలై తండ్రి
కదియెల్ల నెఱిఁగింప నందఱు వచ్చి
విన్నని వదనారవిందముల్ వాంచి
సన్నిధి నిల్చి బాష్పములు నించుటయుఁ
గుశనాభుఁడప్పు డా కూఁతుల కైన
[3]దశఁజూచి వెఱఁగంది [4]తా వారికనియె:
"నిట్టిరూపములు మీ కెలనాఁగలాఁర!
యెట్టువాటిలె? నెవ్వఁడిటు సేసె మిమ్ము?
మీ రేల పలుకరు? మీ కింత కేమి
కారణం?" బనవుడుఁగరములు మొగిచి
తమ తండ్రితోడ నా ధవళాక్షులనిరి:
"మముఁజూచిపవనుండుమానంబువిడిచి
"తన్ను వరింపుఁడు [5]దరళాక్షులార!"
యన్న నా మాటకు 'నౌఁగాక.' యనక
"మా తండ్రి నడుగు మీమాట నీ."వనిన
నాతండు కామాంధుఁడై యల్గి మమ్ముఁ
గుబ్జలఁగాఁజేసెఁ గ్రూరాత్ముఁ."డనిన
నబ్జలోచనలతో [6]నవనీశుఁ డనియెఁ:
"దగవును ధర్మంబుఁ[7] దలపోసి మీరు
తగదని [8]కులసీమ దాట నోడితిరి;
కన్నియలార! మీ గౌరవంబునను
నున్నతసత్కీర్తి నొందె నాకులము;
దేవతావిషయమై [9]తెగి యల్గరైతి
రీ విధి మీరు సహించుటే లెస్స;

1.నెఱికప్పుగొప్పులు నిటలంబు లొప్పు–మఱి వాలుఁజూపులు మాటతీపులును, నిక్కినముక్కులు నిగ్గుఁజెక్కులును– జక్కెరమోవులు జారునీవులును, జక్కవకవనవ్వు చన్నులక్రొవ్వుఁ– జుక్క రాయల గోముసొబగు నెమ్మోము, దబ్బఱకౌనులుఁ దళుకు మేనులును – అబ్బురంబగుతొడ లంచలనడలు, నగుచు...2. నున్న తాయువును. 3.దెసఁ. 4.తెరవల. 5.ధవళాక్షులార! 6.నతఁడప్పుడనియె. 7.దలఁచి మీరిపుడు. 8.శీలంబు. 9. తెగనొల్లరైతి .

క్షమయె సత్యంబును; క్షమయె శీలంబు;
క్షమయె తపంబును; క్షమయె కీర్తియును;
క్షమయె ధర్మంబును; క్షమయె లోకంబు
నమరంగ రక్షించు." నని వారిఁబంచి
తన మంత్రివరులతోఁ దగ విచారించి
యనఘాత్ముఁడగు చూళియను
మునీంద్రునకుఁ
దనుజన్ముఁడగు గుణోత్తరు బ్రహ్మదత్తు
ననువార రప్పించి యా మహాత్మునకు
ధర్మపత్నులుగాఁగఁ దనదు[1]కన్నియల
నిర్మలబుద్ధిమై నెమ్మి నిచ్చుటయుఁ
జూళిపుత్త్రుఁడు వారిఁజూచి కైకొనఁగ
వ్రీలె నా నూర్వురవికృత [2]రూపములు.
అవనీశ! యదిమొద లాపురోత్తమము
నవనిఁ గన్యాకుబ్జ మనుపేరఁబరగె.
నా కుశనాభుండు నప్పుడొప్పారు
నా కృతుల్ గలతనయలఁ [3]గనుంగొనుచు
నలరి యా కూఁతుల నల్లుని ననిచి
యెలమిమైఁ బుత్త్రకామేష్టి గావింపఁ
గొడుకైన కుశనాభుఁ గుశుఁడు వీక్షించి:
"పడసెదు పుత్త్రునిఁబరమ ధార్మికుని
వినుతనిర్మలకీర్తి విఖ్యాతు గాధి
యనుపేరు గలపుణ్యు." నని యెఱిఁగించి
పరమప్రియంబున బ్రహ్మలోకమున
కరిగె. నా కుశుమన్మఁడై గాధి వుట్టె.

దశరథాత్మజ! గాధితనయుండ నేను;
గుశవంశ మనికౌశికుం డంద్రు నన్ను.
[4]మతిధర్మ [5]నిష్ణాత మా యక్క సత్య
వతి భక్తిమై సురేశ్వరలోకమునకు
[6]వేడుకఁ దన ప్రాణవిభుఁడైన రుచికు
[7]తోడ శరీరంబుతోడఁ దా[8]నరిగి
యీ లోకమున లోకహిత [9]ము గావింపఁ
బ్రాలేయపర్వత ప్రాంతదేశమున
నలిఁగౌశికీనామ నది యయ్యెఁ దాను;
వెలయ నన్నది చెంత విహరింతు నేను;
సిద్ధాశ్ర [10]మముఁబ్రవేశించినకతన
సిద్ధంబుగాఁ దపస్సిద్ధుండ నైతి.
నాది నుండియు మదీయాన్వయస్థితియు
నీ దేశవిధమును నేర్పడ వింటి
నదురాత్రి[11]యరు(గు?) దెంచె[12]నర
లోకనాథ!;
కడుదస్సినాఁడవుకనుమోడ్తుగాక;
చలియింపకున్నవి సకలవృక్షములు;
మెలఁగవు వనభూమి మృగసమూహములు;
నెఱి విహంగంబులు నీడముల్ సేరి
మఱచియున్నవి తమ మంజులధ్వనులు;
యామినీచరులైన యక్షరాక్షసులు
భూమి విచ్చలవిడిఁబొరిఁ జరించెదరు;
[13]దీటుగాఁజీకటి దెసలు నాకసముఁ
గాటుక పూసినకరణి నున్నదియు;

1.కూఁతులను. 2.వేషములు. 3.ఁదగఁజూచి, యలరి. 4. నతి... నాయక్క. 5.నిష్ఠాత్మ. 6. విడువక. 7. ఁదొడరి. 8.నరిగె-నీ. 9. మాచరింప. 10.మంబుఁబ్రసేవించు. 11. యేతెంచె, చనుదెంచె. 12.నరనాథచంద్ర. 13. దీటుకొన్ చీ.

నీలాంబరంబున [1]నిండుముత్తెములు
గీలించి బ్రహ్మాండగేహ గోళమునఁ
గడునొప్పుగా మేలుక ట్లెత్తినట్టు
లుడుగణంబులతోడ నున్నది [2]నభము;
అడరంగ జనులకు నానంద మొదవ
నుడురాజు వొడతెంచు [3]చున్నవాఁ."డనిన
నా మాటలకు మెచ్చి యఖిలసంయములు
నా మునీంద్రునితోడ [4]నని రప్పు డలరి:
"నెఱయ నీ వంశంబు నిర్మలం బనఘ;
గుఱిలేని మహిమ నీ కులమువారెల్ల
బ్రహ్మసమానులు పరికింప; [5]నీదు
బ్రహ్మవర్చసమును బ్రణుతింప నొప్పు;
నా కౌశికియు నీ నిజాన్వయంబునకు
దీకొని తా వన్నె దెచ్చె నీ జగతి."
ననుచు విశ్వామిత్రు నమ్మునీశ్వరులు
వినుతించి; రంత భూవిభులు సంయములు
నా రాత్రి [6]నిద్రింప నా ప్రభాతమున
నా ఋషిపుంగవు లా గాధిసుతుఁడు.
"జననాథ! నిద్రలు సాలింపుఁ." డనిన
విని [7]తేఱి పూర్వాహ్ణవిధు [8]లాచరించి
కౌశికుఁజూచి:"యగాధమై [9]చూడ
నీ శోణనద [10]రత్న మింత యొప్పగునె?
యా కీర్ణమీనంబు నతిరమణీయ
సైకతంబును సుప్రసన్న తోయంబుఁ
బరిచితహంసాదిపక్షి సంఘంబుఁ
దరుణానిలోచ్చలత్తరళ తరంగ
మైయున్న దీయేఱు; [11]ననఘాత్మ! మనము
నే యెడ దాటుద? [12]మే తెఱం?"గనినఁ:
"దఱచుగా మునులెల్ల దాటెడుమార్గ
[13]మెఱిఁగి పోద." మటంచు నెడదవ్వు వోవఁ
గలహంస సారసకారండవాది
జలపక్షిరవములు సరిదమ్ముఁ బిలుచు
విధమునఁ జెలఁగంగ వీనులింపార
నధిపుఁడాలించి మధ్యాహ్న కాలమున
సిద్ధమునీంద్రసంసేవ్యతీరమును
శుద్ధపుణ్యోదక సుప్రవాహమును
గలిగి నదీతిలకంబై ధరిత్రిఁ
బొలుపారు జాహ్నవిఁబొడగాంచి మ్రొక్కి:
"గాధేయ! చూడ నగాధమైతోచు
నా ధునీరత్నంబు నట దాటి పోవఁ
దెరువింక నెయ్యది తెలుపవే." యనిన:
"నరనాథ! [14]యీశోణనద ముత్తరించి
మొగి మూఁడుయోజనంబులు దాటిపోవ
నగు నమ్మహానది; యందాఁక మనకుఁ
దోయఫలాదులు ద్రోవఁ బె"క్కనుచు
నా యేఱుదాటి వా రటుపోవు చోటఁ
జెలఁగుసారస గణసేవ్యమై పుణ్య
సలిలమై యుత్ఫుల్లజలజమై విమల

1.నిండ. 2.నింగి. 3.చున్నాఁడటన్న. 4.నపుడిట్టులనిరి. 5.నెందు– బ్రహ్మర్షివర, నీవు భవ్యశీలుఁడవు. 6.నిద్రించి యా విభాతమున– నా ఋషిపుంగవులట మేలుకాంచి. 7.లేచి. 8. లనుష్ఠించి– తోయఫలాదులఁదృప్తిఁబొందుచును, నా యేఱుదాఁటి వారటుపోవుచోట. 9.యున్న. 10.మాత్మకింత. 11.అనఘాత్ములార–యే. 12.మెఱిఁగింపుఁడనుడు. 13.మరసిపోవుదమంచునట. 14.యిట,యిదె.

ఫేనమై నిత్యగంభీరమై చారు
మీనమై యతిపుణ్యమిళితమై యొప్పు
గంగాతటంబున ఘనలతా [1]కుంజ
సంగతంబగు సమస్థలమున [2]విడిసి
మనుజేంద్రతనయులు మాధ్యాహ్నికంబు
లొనరించి ముదమంది యుచితభోజ్యముల
నోజ [3]మై మునిగోష్ఠి నొప్పుచున్నంత;
రాజన్యతిలక మా రామచంద్రుండు
రాజహంసోద్ధూత రాజీవరేణు
రాజీ విరాజిత రంగత్తరంగ
గంగ నాలోకించి కౌశికుఁజూచి:
"గంగ యీ వసుధ కే క్రమమున వచ్చె?
నే తెఱంగునఁబోయె నిట నాకమునకుఁ?
బాతాళమునకు నెబ్బంగిఁదా నరిగె?
నేచి పారావార మే గతిఁజొచ్చె?
నే చందమునఁ బుట్టె నిమ్మహాతటిని?
చెప్పవే." యనవుడు శ్రీరాముఁజూచి
యప్పుణ్యధనుఁడు విశ్వామిత్రుఁడనియె;
"గమనీయకాంతులు గల రూపవతులు
హిమవంతునకుఁ గూఁతులిరువురు గలరు.
అమరులందఱుఁగూడి యాగంబుకొఱకు
హిమవంతు వేఁడి యా యిరువురిలోనఁ
గురుపుణ్య [4]యగుపెద్దకూఁతురు గంగ
నరుదారఁగొనిపోయి [5]రమరలోకమున;
కటమీఁదఁబార్వతియనుపిన్న [6]కూఁతుఁ
బటుతపోనిష్ఠకుఁబరితృప్తుఁడగుచు
ఫాలలోచనునకుఁబత్నిగా నిచ్చె
నా లోలలోచన నా నగాధిపుఁడు.
సురుచిరగతి గంగ సురలోకమునకు
నరిగి తా సురనది యనుపేరఁబరగె."
నని చెప్పిమునినాథుఁడవనీశుఁజూచి
"వినుము! వృత్తాంతంబు వెండియునొకటి.
పార్వతి వరియించి పరమానురక్తి
సార్వకాలంబును జంద్రశేఖరుఁడు
నతిలోకగతిలోలుఁడై దివ్యవర్ష
శతము దా రతికేళి సలుపుచున్నెడను
కమలాసనుండాదిగా సర్వసురలుఁ
దమలోన నెంతయుఁదారు సింతించి:
"వెలయ నీ యిరువుర [7]విషమ తేజంబు
తలఁప నెవ్వరి[8] కైన ధరియింప వశమె?"
యనుచు నందఱు నమ్మహాదేవుకడకుఁ
జనుదెంచి వినతులై సద్భక్తి మ్రొక్కి:
"[9]దేవదేవ! మహేశ! దేవ! సర్వేశ!
దేవనిస్తారక! దేవ! నీ మహిమ
సర్వగీర్వాణులు సంస్తుతించె [10]దరు;
సర్వజ్ఞ! మాకుఁబ్రసన్నుండ వగుము;
ఏ పారు మీ తేజమెవ్వరు దాల్ప
నోపుదు?రటుగాన యుడుగు మీ విధము.

1.సంఘ. 2.నిలిచి. 3.నమ్ముని. 4.వతిఁబెద్దకూఁతురి. 5.రటనాకమునకు. 6.కూఁతుపటు...తృప్తుఁడైన. 7.విమల. 8.కిది.... వచ్చు-ననుచు. 9.దేవదేవుఁడ! పార్వతీనాథ! సకల-దేవనిస్తారక! దేవ! నీ మహిమ. 10.చెదము.

[1]కరుణఁదపోవృత్తిఁగైకొని మీరు
సరి బ్రహ్మచర్యంబుఁజరియింపవలయు."
ననవుడు"నౌఁగాక."యనుచు నా సురులఁ
గనుఁగొని ముదముతో గౌరీశుఁడనియెఁ
[2]"జలియించినది నిజస్థానంబువలన;
నెలకొని మీలోన నిర్జరులార!
యెవ్వరు దాల్చెద రీ తేజ?" మనిన
"నివ్వసుంధర దాల్చు నింపార." ననిన
హరుఁడు నా సురలతో"నౌఁగాక" యనుచు
ధరణిపైఁగావించెఁ దద్విమోక్షణము.
దివిజు లయ్యెడ నగ్నిదేవు నీక్షించి:
"పవనునితోఁగూడి పావక! నీవు
ఇలమీఁదఁబడియున్న యిమ్మహాతేజ
మెలమిఁ [3]బ్రవేశింపు మింపార" ననినఁ
బవనసఖుండు నబ్భంగిఁగావింప
నవనిపై శ్వేతాద్రియనఁ గడు నొప్పె.
నరయ నా శైలంబునందుఁగుమారుఁ
డరుదార జన్మించె హరునితేజమున;
జననప్రదేశంబు శరవణంబగుట
జననాథ! యతఁడొప్పె శరజన్ముఁడనఁగ;
[4]నిలఁగృత్తికలు సన్నులిచ్చుటఁజేసి
యలరుచుఁగార్తికేయాఖ్యఁ జెన్నొందె;
నారయ నమ్మాత లార్వురు గాన
వారు సంతోషింప వదనంబు లాఱు
ధరియించి సముచితస్తన్యపానంబు
సరినొప్పఁజేయుట షణ్ముఖుండయ్యెఁ;
దరుణేందుమౌళి రేతస్స్కందమునను
నరుదారఁగా స్కందుఁడన నొప్పె; నంతఁ
బరువడిఁదముసురల్ [5]ప్రణుతింపనెఱిఁగి
గిరిపుత్రి కన్నులు గెంపారఁజూచి
"సురలార! సంతానశూన్యత మీకు,
నిరవంద ధరణికి నెల్లకాలంబు
బహునాయకత్వంబుఁ బాటిల్లనిమ్ము
బహువిధంబుల." నని పలికెఁగోపించి.
కలఁగిరి సుర; లంత గౌరితోఁదపము
సలుప హిమాద్రికిఁజనియె నీశ్వరుఁడు.
నమరేంద్రుఁడాదిగా నఖిలదేవతలుఁ
గమలసంభవుఁడున్నకడకుఁ దా రేఁగి
"జలజసంభవ! భుజాసత్త్వసంపన్ను
నెలమి సేనాపతి నిమ్ము మా."కనిన
వారిజగర్భుండు వారి నీక్షించి:
"గౌరీశుసుతుఁడైన కార్తికేయుండు
సేనాధిపత్యంబు సేయు [6]మీ." కనిన
నా నిలింపులు వేడ్క "నౌఁగాక."యనుచుఁ
జేకొన నాఁతడు సేనాని యయ్యె
నాక నాయకున కున్నతసౌఖ్య [7]మొదవ."[8]

1.సురలకు నింపుగా సుముఖుండ వగుము– అరయ మా విన్నపంబాలించి యింక. 2.జలియించె నిదె. 3.బ్రాశింపుమి యింపార. 4.ఎలమిఁగృత్తికలు చన్నిచ్చుటఁ. 5.ప్రణతులుసేసి, సురత సౌఖ్యము మాన్ప సురలపై నలిగి–గిరిపుత్రి... 6.ఁగాక. 7.మెసఁగ. 8.(1). కార్తికేయుని జన్మకథ యొప్ప వినినఁ– గీర్తియు సుకృతంబుఁ గెలుపును గలుగు, నొప్పుగా స్కందసాయుజ్యపదంబుఁ– దప్పక కాంతురెంతయును మీఁదటను, ననిపల్క... (2).కార్తికేయునిజన్మకథ లివి విన్నఁ–గీర్తియు సుకృతంబుఁ గెలుపునుగలుగు, గంగావతారప్రకార మా మీఁద– మంగళంబుగ వినుమనుచు నిట్లనియె, ననఘుఁడయోధ్యకు.

నని పల్క రఘురాముఁడధికసంతోష
మునఁబొంది మఱియునమ్మునినాథుఁజూచి:
"యీ మహానది సంయమీశ్వర! త్రిపథ
గామిని యగు టేమికారణం?" బనిన
ననఘుఁడు కౌశికుం డా రాముఁజూచి
వినుమని యా కథ [1]వినుపింపఁదొడఁగె:
"ననఘుఁడయోధ్యకు నధిపుఁడు సగరుఁ
డనుచక్రవర్తి [2]యుద్ధతకీర్తి గలఁడు.[3]
హిమవంతమున నతఁ[4]డిచ్చలో సుతులఁ
దమకించి భృగునకుఁ దపమాచరింప;
నంత నా భృగుఁడును నా తపంబునకు
సంతుష్టహృదయుఁడై సగరు నీక్షించి:
"పృథివీశ! కొడుకులు పెక్కండ్రు నీకుఁ
బ్రథితోరుకీర్తులు పరగఁబుట్టెదరు;
అంచితకీర్తి నీ యతివలందొకతె
గాంచు నొక్కని వంశకరుఁడైన పుత్త్రు;
మఱియొక్కసతి గాంచు మానుగా సుతుల
నఱువదివేవుర [5]నమితవిక్రముల."
నని వరంబిచ్చిన నా రాజ[6] సతులు
విని కరంబులు మోడ్చి వినయంబుతోడ
"మునినాథ! నీ యాగిముదమొప్పనొక్క
తనయుఁ[7]డేసతి? కున్నతనయులేసతికి?
ననవుడు "మీ కోరినట్టిద పుత్త్ర
జననంబు." లనిపల్క సంతోషమంది
యందగ్రమహిషి నిజాన్వయకరుని
నందను నొక్కని నరనాథ! కోరె.
మఱికోరె నా యున్నమగువయు సుతుల
నఱువదివేవుర నధికమోదమున.
సగరుండు భృగునకు సతులతోఁగూడ
నొగిఁబ్రదక్షిణ మంత నొనరించి మ్రొక్కి
పురమున కేతెంచి పొలుపార నంతఁ
గరము వేడుకఁగొంతగాలంబు సనఁగ
మానుగాఁదన యగ్రమహిషి కేశినియు
సూనుని నసమంజసుండనువానిఁ
గనియె; నా సుమతి యన్ కాంతకుఁబుట్టె
ఘనతరంబైనట్టి గర్భతుంబంబు.
[8] కఱకైన యా సొఱకాయలోఁబుట్టి
రఱువదివేవు రత్యద్భుత లీల.
నంత దాదులు వారి నాజ్యభాండములఁ
గొంతగాలము వెంపఁగొమరారి వారు
రూపయౌవనముల రూఢిగాఁబెరిగి;
రా పెద్దవాఁడం దుదగ్రదర్పమున
వాపోవఁదమ్ముల వడిఁబట్టిపట్టి
చాపలంబునఁగట్టి సరయువులోన
వైచుచు నవ్వుచు వచ్చిన మగుడఁ
ద్రోచుచు నుండు; నా దుష్టాత్ముఁడైన
యసమంజసున కంత నంశుమంతుండు
దెసలఁదేజంబులు దీపింపఁబుట్టె.

1.వివరింపఁ. 2.యున్నత. 3.అతఁడు సంతతిలేమి కనిశంబు వగచి– మతిలోనఁదలపోసి మంత్రుల నునిచి. 4. డింతులుఁ దానుఁ. 5.నతుల. 6.వరుఁడు. 7. దర్వదివేల తనయులే సతికి. 8.వేగంబె యఱువదివేవురు కొడుకు– లా గర్భమవియంగ నందువెల్వడిరి.

నా యసమంజసుం డతిదుష్టచిత్తుఁ
డై యుగ్రుఁడైనఁ బోనడఁచి యా రాజు
శాశ్వతధర్మ నిష్ఠాపరుండగుచు
నశ్వమేధము సేయ ననురక్తిఁదొడఁగె."

సగర వృత్తాంతము

ననినఁగౌశికుఁజూచి[1] యా రాముఁడనియె:
మునినాథ! మా వంశమున వారి కథలు
విన [2]వేడుకయ్యెడు వివరింపు మాకు."
ననినఁవిశ్వామిత్రుఁడనియె రామునకు:
"విడువక హిమశైలవింధ్యశైలముల
నడుమ నా సగరుజన్నంబు వర్తింప
యాగంబుచేరువ నంశుమంతుండు
రాగిల్లి యశ్వంబు రక్షించుచుండ
ననిమిషపతి దైత్యుఁడై మ్రుచ్చిలించి
కొనిపోయి పాతాళకుహరంబు సొచ్చి
కపిలసంయమివెన్కఁ గడఁకతోఁగట్టి
యపరిమితానందుఁడై యేఁగె దివికి.
భూపాలుఁడశ్వంబుఁ బొడఁగాన [3]కిచ్చఁ
గోపించి మండుచుఁగొడుకులఁబిలిచి:
"యిట గాన మశ్వంబు; నెవ్వఁడోకాని
కుటిలుఁడై మ్రుచ్చిలి కొనిపోయినాఁడు.
మూఁడులోకంబులు మునుమిడి వెదకి
వాఁడెవ్వఁడైనను వాని [4]వధించి
తెండు గుఱ్ఱము [5]నిట తెగువమై; [6]మీరు
పొం."దన్న సగరులు భుజశక్తిమెఱసి
నెఱసి బ్రహ్మాండంబు నిండ గర్జించి
యఱువదివేవురు నాప్రొద్దె కదలి
యానాక [7]లోకంబు నవనియు వెదకి
కానక ధరణి ప్రక్కలు సేయఁగడఁగి
"యొక్కొక్కఁడొక్కొక్క యోజనంబుర్వి
నక్కజంబుగఁద్రవ్వుఁ"డని [8]యేరుపఱచి
"పరువడిఁబూర్వదిగ్భాగంబుఁ[9]దొడఁగి
ధరఁబ్రదక్షిణముగాఁద్రవ్వుద"మనుచుఁ.
బొరిఁ[10]బొరిఁగుద్దాలభూరిశూలములు
ధర రసాతలము[11] నందాఁకఁ ద్రవ్వుచును
బాతాళవాసులఁబ్రకటసత్త్వముల
భూతసంతతులఁజంపుచుఁ జెలంగుచును
వెస నప్పుడఱువదివేల యోజనము
లసమునఁద్రవ్వి రా యసమానబలులు.
భూరిసత్త్వమున జంబూద్వీప మిట్లు
వారిక తిరిగిరా వడిఁద్రవ్వు టెఱిఁగి
యమరగంధర్వసిద్ధాదులు బెదరి
కమల [12]సంభవుఁడున్న కడకుఁ దా రేఁగి:
"వనపర్వతద్వీపవతియైన భూమి
[13]చనఁద్రవ్వుచున్నారు సగరనందనులు;
బలువడి సత్త్వసంపన్నంబులైన
జలచరంబులఁబట్టి చంపుచు మఱియు
'వీఁడు యజ్ఞమునకు విఘ్నంబు [14]సేసె;
'వీఁడశ్వహరుఁ;'డంచు[15]వీఁడువాఁడనక

1.యవనీశుఁ. 2.వేడ్కవుట్టెడు వివరించి చెప్పు–మనిన. 3.కాత్మఁ. 4.నిర్జించి, బంధించి. 5.వేగ. 6.ఁగడఁగి, ఁగదలి. 7.మర్త్యంబులంతము. 8.యేర్పఱించి. 9.దొడరి. 10. గుంతములవడి 11.దాఁకంగఁ. 12.గర్భునిఁజేరి కడఁకతో మ్రొక్కి. 13.చనిత్రవ్వు. 14. బొనర్చె. 15. విడువక పట్టి.

[1]బలియులై తమదృష్టిఁ బడువారినెల్ల
జలజసంభవ! [2]పట్టి చంపుచున్నారు;
తలఁచి నీ విది సమాధానంబుసేయ[3]వలయు
[4]నన్నను బ్రహ్మవారితోననియెఁ:
"గపిలమునీంద్రుఁడై కైకొన్నవాఁడు
తపము నవ్యయుఁడైన దామోదరుండు;
అమ్మునికోపాగ్ని యందంద వారిఁ
గ్రమ్మిన భస్మంబు గాఁగలవార."
లని పల్క సురలెల్ల "నౌఁగాక" యనుచుఁ
జని. రంత నక్కడ సగరనందనులు
పిడుగులఁ బోలెడి భీకరధ్వనులు
కెడమ్రోయ నిలఁబ్రదక్షిణముగాఁగలయఁ
జుట్టును ద్రవ్వి యెచ్చోట ఘోటకము
పట్టుగానక తండ్రిపాలి కేతెంచి:
"యశ్వంబుఁబొడగాన; మఖిలంబు వెదకి
యశ్వచోరకుఁగానమైతి [5]మెక్కడను;
నే మేమిసేయుదు మిటమీఁద?" ననిన
భూమీశుఁడలిగి యా పుత్త్రుల కనియె:
"విశ్వంబు [6]గలయంగ వెదకి నా యెదుటి
కశ్వంబుఁదేక మీ రరుదేర వలవ."
దని పల్క "నౌఁగాక"యనుచు నా సగర
తనయు లుద్ధతి రసాతలమున కరిగి[7]
దొరకొని యందఱుఁదూర్పుదిక్కెల్ల
నరసి గుఱ్ఱముఁగాన కచ్చోట సకల
ధారుణీమండలోద్ధరణముకుంద
చారుభుజాదండసమదంతకాండ
చతురగ్రముల ధరాచక్రంబు మోవఁ
జతురతగల శుభ్రసామజేంద్రంబు,
కమలాప్తవంశసాగరసుధాకిరణ!
కమలజనిభనేత్ర! కాకుత్స్థతిలక!
పరువడి నొక మహాపర్వకాలమున
ధరణిభారంబు నెంతయు సహింపమికి
నెలమి శిరఃకంప మెద్ది గావింపఁ
దలకొన నందంద ధరణి గంపించు
నా కుంజరము విరూపాక్ష మన్దానిఁ
బాకశాసను దిశాభాగంబునందుఁ

1.పరువడి....సరసిజాసన పట్టి. 2.వృథాచంపు. 3. వలవదా యన.... వారి కిట్లనియె. 4.నావిని. 5.మేమింక. 6. వలగొని, కలగొని. 7.ఎలమి శిరఃకంప మేది (మలుకఁగా) కావింపఁ– దలకొని యందంద ధరణి గంపించు, నా కుంజరము విరూపాక్షమన్దాని– పాకశాసనదిశాభాగంబు నందుఁ, బొడఁగాంచి వలగొని పూజ సేయుచును (గావించి), గడఁకతో యామ్యదిగ్భాగంబుఁ ద్రవ్వి, యచట మహాపద్మమునుదంతిఁ గాంచి – యుచితప్రదక్షిణ మొనరించి మఱియు, దమకించి పడుమరఁ ద్రవ్వి యచ్చోట– సుమనసకరిఁ గాంచి సుప్రదక్షిణము, వచ్చి యందఱు నురవడి నుత్తరంబు– విచ్చలవిడిఁ ద్రవ్వి విపులదేహంబు, భద్రోరుపాండురప్రభ నుల్లసిల్లు– భద్రాఖ్యగల యట్టి భద్రసామజము, నరుదారఁబొడఁగాంచి యా గజంబునకుఁ – గరమర్థితోఁ బ్రదక్షిణముగా వచ్చి, మునుమిడి యీశాన్యమునకు నేతెంచి– యనఘాత్ము.....

బొడఁగాంచి [1]వలగొని పూజించి యచటఁ
దడయక మఱి బృహద్భానుదిక్కునకుఁ
బోయి నానా విధంబుల నందు వెదకి
యా యశ్వరత్నంబు నరయఁజొప్పడక
సతతదానచ్ఛటా సమ్మదామోద
భృతశిలీముఖపుండరీకాఖ్యగజముఁ
[2]గనుఁగొని పూజించి కడువేడ్కతోడ
వినుతించి యవ్వల వెదకుచు యామ్య
భాగంబునకు నేఁగి పరికించి హయము
లా గొకయింతయు లక్షింపలేక
ఘనతరత్వము ద్రివిక్రము నాక్రమించు
నన మించువామనంబనుదంతిఁ గాంచి
యర్చించి యవ్వలి కరిగి నైరృతిని
జర్చించి యందు నశ్వముఁ గానలేక
కుముదమార్దవమునఁగుముదవర్ణమునఁ
గుముదంబునా [3]నొప్పు కుంజరేంద్రంబుఁ
గని నమస్కారంబు గావించి యవలఁ
జనిచని పశ్చిమాశాప్రదేశమున
శోధించి తురగంబుచొప్పింతయైన
సాధింపలేక యంజనశైల మనఁగ
రంజితమదనిర్జరంబులు గలిగి
యంజనంబను గజంబచ్చోటఁగాంచి
వివిధసత్కృతులు గావించి యా మీఁదఁ
బవమానుదెస కేఁగి బహువిధంబులను
నెమకి యశ్వముఁగాననేరక యచట
నముచి [4]హరప్రహణప్రతిమాన
దంత మయ్యును బుష్పదంతాఖ్యఁబరగు
దంతి నీక్షించి మోదమునఁబూజించి
యటవాసి చని కుబేరాశాంతరమునఁ
దటుకున నరసి సైంధవముఁగానంగ
లేక యచ్చట నొక్కలేఖాధినాథ
లోకగజాధిక [5]లోకైక సార్వ
[6]భౌమమో యన సార్వభౌమాభిధాన
సామజేంద్రముఁగాంచి సద్భక్తిఁగొలిచి
సార్వభౌమునిపుత్త్రసంఘంబు గదలి
శర్వునిదెస కేఁగు సమయంబునందు
ననతిదూరమున హుతాగ్నినిబోలి
కనుఁగవ మోడ్చి యేకతమ కూర్చుండి
తన నిష్ఠపెంపునఁ దప మాచరించు
ననఘాత్ముఁ గపిలమహామునిఁగాంచి
యతని [7]చెంగటనున్న హయము నీక్షించి[8]
యతని భర్జించిన నతఁడుగ్రదృష్టి
నఱిముఱి సగరుల నలిగి చూచుటయు
నఱువదివేవురు నట భస్మమైరి.
కొడుకులు నశ్వంబుఁగొనిరాక చాలఁ
దడసిన [9]గురుఁడు సంతాపంబు నొంది
మనుమని నయ్యంశుమంతుఁబంచుటయుఁ
జని యంశుమంతుఁడా జాడనే పోయి

1.సంప్రీతిఁబూ. 2.గనిచాలఁబూ. 3.నొక్క. 4. మారణహరణ, హరప్రహరణ. 5.ప. 6.భౌముఁడో. 7.వెన్కనయున్న. 8.యతులగర్వోక్తులై యదరి యొండొరులు, గుఱ్ఱపుదొంగఁగన్గొని యద్దిరయ్య–కొఱ్ఱుమింగినరీతిఁ గొమరొప్ప బిగిసి, మునిమ్రుచ్చు వీఁడె యీ మూలనున్నాఁడు–తునుముఁడు, త్రుంపుడు తోడ్తోడ ననుచుఁ, బ్రతిలేనిగర్వ దుర్వారవాక్యముల– నతని... 9.సగరుండుఁదాపంబు.

యమరేంద్రుదెస విరూపాక్షంబుఁగాంచి
[1]కొమరు మీఱఁగవలగొని వచ్చిమ్రొక్కి
"మాతంగపుంగవ! [2]మా తండ్రు లిచట
కేతెంచి; రెటువోయి? రెందున్నవారొ?
తురగచోరకుఁడెందుఁ దూఱినవాఁడొ?
వరుస నీ వెఱిఁగింపవలయు నా."కనిన
నా దిగ్గజాధీశుఁడా యంశుమంతు
నాదరంబునఁజూచి యతనితో ననియెఁ:
"బ్రియ [3]మార [4]నొక్కెడఁబృథివీశతనయ
హయముఁగాంచెద."వన్న "నౌఁగాక" యనుచు
నున్న [5]దిక్కరులను నొగినేఁగివాని
నన్నిటి నిబ్బంగి నడుగంగ నవియుఁ
బరువడి [6]నా పల్కె పల్కంగ వినుచు
[7]నరిగి యా ముందర నధ్వరాశ్వంబు
నరయుచుఁగపిలసంయమి [8]వరుఁగాంచి
సరిప్రోవు [9]లైయున్న సగరభస్మములు
గని చాల శోకించి కడఁగి తండ్రులకుఁ
బొనరఁ దిలోదకంబులు వోయఁ[10]దలఁచి
యుదకంబు గానకయున్న నయ్యెడకు
సదయుఁడై గరుడుండు సనుదెంచి పలికెఁ:
"గపిలుని నలుకమైఁగలఁచి యమ్మౌని
కుపితాగ్ని సగరులు గూలి నీతైరి.
యిది యేల [11]శోకించె? దీశోకమునకు
నిది వేళగా; [12]దిప్పుడేర్పడ వినుము:
సరసిజాసనవంద్యచరణారవిందుఁ
డరవిందదళనేత్రుఁ డాదిపూరుషుఁడు
బలిదానవేశ్వరు[13] బంధించునప్పు
డలుకఁద్రివిక్రముఁడై నిండఁబెరిగి
యగణితశక్తి రెండడుగులయందు
జగతీతలంబెల్ల సరి నాక్రమించి
జలజాతజలచరశంఖచక్రముల
నలవడవెలయు[14]మూఁడగు పదాంబు జముఁ
[15]గడుకొని బ్రహ్మలోకముదాఁకఁజాపఁ
గడువేగమున వచ్చి కమలసంభవుఁడు
తలకొన్నభక్తితోఁదన [16]కమండలువు
జలములఁ దత్పాదజలజంబు గడుగఁ
బొగడొందఁ [17]దజ్జలంబులు నభోవీథిఁ
దగిలి వర్తించు మందాకిని యనఁగఁ;
గావున నీ వింకఁ గమలసంభవుని
భావించి తప మతిభక్తిఁ గావించి
కడఁకమై నాకాశ [18]గంగఁ దోడ్తెచ్చి
తడయక భస్మముల్ దడిపినఁగాని
పరలోకసుఖములు పడయరువీరు;
గురుబుద్ధిఁదురగంబుఁగొనియేఁగు"మనినఁ

1.సముచితస్థితిఁబ్రదక్షిణముగా వచ్చి(గావించి). 2.మా పినతండ్రులే. 3.మాఱునొక్కటపృథి 4.నీజాడ ... గాంచెదవేఁగుమననట్లపోయి. 5. దిగ్గజముల నొగిఁగాంచియప్పు-డన్నిటి. 6.నట్లనే, నటువలెఁ బ,తామిట్టు. 7.నరిగిముందట నధ్వరాశ్వంబుఁగాంచి, యురయుచుఁ. 8.పొంతఁ గనియె. 9.లైనయా. 10.వెదకి. 11.శోకింప నిటుశోకమంద. 12.దొకటేర్పడ. 13.బంధించి (న)యప్పు. 14.మూఁడవ. 15.గడఁకతో. 16. కమండలము. 17.ది,దు. 18.గంగనుదెచ్చి.

దురగంబుఁగొనిపోయి తొడరి [1]యొండొండ
తరమిడి యాతఁడు దమ తాతతోడఁ
జెప్పిన శోకించి చేయఁ గైకొన్న
యప్పుణ్యమఖము సమాప్తంబు సేసి
[2]కామించి యాకాశగంగ నీ యుర్వి
కేమెయిఁదెత్తునో యే నంచు నతఁడు
విడువక ముప్పదివేలేండ్లు దపము
పుడమి నెంతయుఁజేసి పోయెను దివికి.
నా రాజుమనుమఁడయ్యంశుమంతుండు
ధారుణి గంగకుఁదప[3] మొప్పఁబూని
[4]వరుస ముప్పదివేల వర్షముల్ సలిపి
పరలోకగతుఁడయ్యె [5]బదపడి యతఁడు.
[6]నతనిపుత్త్రుఁడు దిలీపావనీనాథుఁ
డతినిష్ఠతోడ జాహ్నవి[7]ని దెచ్చుటకు
విడువక ముప్పదివేలేం[8]డ్లు సలిపి
కడపల నతఁడు రోగములచేఁజచ్చె.
ననఘుఁడాతనిపుత్త్రుఁడగు భగీరథుఁడు
దన రాజ్య[9]మరయఁబ్రధానుల నునిచి
సారధర్మజ్ఞులు [10]సద్గుణోజ్వలులు
శూరులు నగునట్టి సుతులఁగోరియును
ఎల్లపాపంబులు[11]నిలమీఁద[12]బాయఁదెల్ల
దెల్లంబుగా గంగఁదెచ్చెద ననుచుఁ
గర[13]మర్థిఁదపము గోకర్ణాశ్రమమున
నరుదుగాఁబదివేలయబ్దముల్ [14]సేయ
ననుపమంబగుచున్న యాతపంబునకు
వనజసంభవుఁడంత వరదుఁడై వచ్చి:
"యడుగుము వర."మన్న నా భగీరథుఁడు
కడుభక్తి బ్రహ్మకుఁ గరములు మొగిచి:
"ధాత! మా తాతలుదగ్రులై వచ్చి
యాతత కపిలకోపాగ్నిచేఁ గాలి
నూఱు [15]వేలేండ్లు సన్నుతగతి లేక
యాఱడిపడి భస్మమైయున్నవారు;
కడఁగి యాభస్మంబు గంగోదకములఁ
దడుపక గతిలేదు దయసేయు;"మనుడు:
"హరుఁడొక్కరుఁడుఁదక్క [16]నన్యులా గంగ
ధరియింపనేరరు దవిలి యెవ్వరును;

---

1. యంతయును. 2. (గంగాయాశ్చాగమే రాజా నిశ్చయం నాధ్యగచ్ఛత, అకృత్వానిశ్చయం రాజా కాలేన మహతా మహాన్; త్రింశద్వర్షసహస్రాణి రాజ్యంకృత్వా దివంగతః. మూ. 'విధ్యుక్తక్రమంబున నయ్యజ్ఞంబు సంపూర్ణంబుసేసి, తన పురంబునకేఁగి సతులుం దాను ననురాగంబున. క. సురుచిర భోగము లందుచుఁ। బొరిఁబొరి జనులెల్లఁ దన్నుఁ బొగడఁగఁ గీర్తుల్॥ పరగఁగ ముప్పదివేల్ వ। త్సరములు రాజ్యంబుచేసి చనియెన్ దివికిన్' భా.రా.) 3. మర్థిఁ. 4. (ద్వాత్రింశచ్చ సహస్రాణి వర్షాణి. మూ. 'ముప్పదిరెండువేలు వత్సరములు... తపంబుసేసి' (భా.రా.) 5. బరువడి నతఁడు. 6. (దిలీపస్తు మహాతేజా యజ్ఞైర్బహుభి రిష్టవాన్, త్రింశద్వర్షసహస్రాణి రాజా రాజ్యమకారయత్. మూ.) 7. దెత్తుననుచు, దెచ్చుకొఱకు. 8. డ్లతపము. 9. మేల. 10. సద్గుణాన్వితులు. 11. నిట. 12. బాప. 13. మొప్పఁ. 14. సేసె. 15. వేలేండ్లయ్యెనుత, వేలేండ్లునున్నత. 16. నల్పు, నన్యులు.

నీవింక హరు[1]నకు నిష్టఁదపంబు
గావించి [2]ప్రార్థింపు గంగ ధరింప."
నని పల్కి మదిలోన నాతఁడర్థించు
తనయుల నిచ్చి యద్ధరణీశుకొఱకుఁ
దనరంగ నా గంగ"ధరకేఁగు."మనుచు
జనియెఁబద్మజుఁడంతఁజనిభగీరథుఁడు
అంగుష్ఠ మొక్కటి యవనిపై మోపి
యంగజహరునకు నతిఘోరతపము
తలకొని చేయఁబ్రత్యక్షమై శివుఁడు:
తలఁదాల్తుఁదెమ్ము మందాకిని." ననియె
నంత భగీరథుండర్థిఁ బ్రార్థింప
నంతరిక్షంబునయందుండి గంగ
గగనమండలము నక్షత్రమండలముఁ
బగుల లోకములెల్లఁబ్రబలి మ్రోయుచును
గులపర్వతములతోఁగుంభినితోడ
బలిసి మహాదేవుఁబాతాళమునకుఁ
గొనిపోవు [3]కడఁకతో ఘోరమై పర్వి
చనుదెంచుభంగికి జగములు బెదర
వచ్చు నా గంగగర్వ మడంప శివుఁడు
[4]నిచ్చ జూటముఁబెంప నింతలో గంగ
వచ్చి మహాదేవు వరజూట వీథిఁ
జొచ్చి వెల్వడుత్రోవ సొప్పడకున్న
హరుజటా [5]రణ్యంబు నందులఁజిక్కి
తిరుగుడువడుచు వర్తించుచునుండె.
నంత భగీరథుం 'డతుల ప్రవాహ
మంతయు నిప్పుడెందరిగెనొ?'యనుచు
వెఱఁగంది వెండియు విషకంధరునకుఁ
దఱిగొని యత్యుగ్ర తపమాచరింప
నపరిమితప్రీతి నా భగీరథుని
తపమిచ్చ మెచ్చి కందర్పసంహరుఁడు
లోలతఁ దన మౌళిలోనున్న గంగ
'భూలోకమున కింకఁబొ.'మ్మని యనుప
వలనొప్పుజూటంబు వాకిలి వెడలి
పొలుపొందఁ బాతాళమున దృష్టి నిలిపి
తన దివ్యదృష్టి మందాకిని కపిలుఁ
గని మునిమహిమకుఁగడు భీతిఁగలఁగి
"తగిలి నిన్నలఁచిన దారుణాత్మకుల
సుగతికిఁబుచ్చ వచ్చుచునున్న దానఁ
గినియకుమా."యని కే లర్థి మొగిచె
ననఁబద్మకుళంబు లమరఁజూపఱకు;
నడరు నమ్ముని కిన్క కటువోవ వెఱచి
సుడివడుచాడ్పున సుళ్లొప్ప మిగుల;
"మా మీఁదఁజనుదెంచె మలయుచుగంగ
యే మెక్కడికిఁబోదుమిటమీఁద."ననుచు
బఱతెంచి [6]సగరసంభవులపాపములు
మొఱపెట్టుచున్నవి ముక్కంటి కనఁగ
[7]నోలిఁబంకజముల నుండరాకున్నఁ
దూలి యాకసమునఁదుమ్మెదల్ మ్రోయ
భూతాధిపతి జూటముననుండి ధరణి
కేతెంచు గంగకు నెండ [8]గాకుండ

1.ఁగూర్చి నెమ్మితోఁదపము. 2.ప్రార్థించి గంగదోడ్తెమ్ము. 3.తెఱఁగున. 4.హెచ్చి. 5.జూట మహాటవిఁ. 6.సగరులపాలి పాప(భస్మ)ములు. 7.బలిసి పంకజములపై నుండరాక- తొలఁగి యాకసమున. 8.రాకుండ.

గొడుగులు [1]వట్టినకొమరున నంచ
లుడువీథిఁ[2]జనుదెంచియొప్పారుచుండఁ
దొడరి యా సగరుల[3]దోషోత్కరములు
గడఁకమైఁబోఁద్రోచు[4]కరములోయనఁగఁ
గమనీయతరములై ఘనతరంగముల
గములంతకంతకుఁగర మొప్పుమిగులఁ
దన వారిలోపలఁ దగ భగీరథున
కనుపమసితకీర్తు లందంద పుట్టి
నెఱసి భూతలమెల్ల నిండ నేతెంచు
[5]పఱువుననురువులు పరగంగ గంగ
యప్పటికప్పటి కతులఘోషంబు
లుప్పొంగి యుప్పొంగి యుడువీథి నిండి
బ్రహ్మాండభాండముల్ పగులఁబెల్లుబ్బి
బ్రహ్మాదిదేవతల్ భక్తితోఁబొగడఁ
జనుదెంచి బిందు వన్‌సరసిలోఁజొచ్చి
యెనయఁబ్రవాహంబు లేడయి పాఱె.
ననఘాత్మ! పావని ప్రోదిని నలిని
యనుప్రవాహములు మూఁడరిగెఁదూర్పునకు;
సీత సుచక్షువు సింధువు నాఁగ
భాతిగా మూఁడేఁగెఁ బడుమటిదెసకు;
నడరుచు[6]నిబ్భంగి నందులో నొకటి
కడఁగి భగీరథక్ష్మాపాలు పిఱుఁద
ఘనతర విశదోదక ప్రవాహంబు
వినువీథి శరదభ్రవిభ్రమం బొలయ
దివికేఁగ మదిలోనఁ దివుఱుభూజనుల
కవిరళ నిశ్రేణు లమరుచందమున
నిలయు నింగియు మ్రోయునెడఁబ్రవాహంబు
గలయ [7]నానామాలికా వీచులమర;
"నీ భంగిఁద్రిప్పుదు నెల్లపాపముల
నా భంగిఁజూడుఁడు."నా సుడులమరఁ
జెలమి దారలతోడఁ జేయఁజన్కరణిఁ
బెలుచ నింగికి నంబుబిందువు లెగయ;
"ధర్మాత్ములగువారి ధర్మకీర్తులకు
నిర్మల [8]సారమై నెఱిఁ [9]బొల్తు."ననుచుఁ
గేలి[10]నన్యాపగాకీర్తుల నవ్వు
లీల డిండీరమాలిక లుల్లసిల్లఁ;
"బెక్కుకన్నులఁజూతుఁబృథివిపెంపెల్ల
మక్కువ."ననుభంగి మత్స్యముల్ వొలయఁ;
జరియించు[11]మకరాది జలచరావళులు
పొరినొప్ప నేతెంచె భూలోకమునకు.
నంత శతార్మమై యమరుచందమునఁ
గాంతిమద్బహురత్న ఖచితంబులైన
నిజభూషణంబుల నెఱి నింగి వెలుఁగ
గజవిమానాదులు గరమర్థి నెక్కి
యమరగంధర్వసిద్ధాదులు[12]సూడ
[13]నమరంగ[14]నేతెంచి; రజుఁడునేతెంచె.
నటమహానాగంబులా ప్రవాహంబు
చటులవేగముఁజూచి సరి[15]మ్రొగ్గుటయును

1.ధరియించు, చనుదెంచు. 2.సుడివడి. 3.దోషంబులోలిఁ(లెల్ల). 4.కరములు వోలె. 5.పఱుసున 6.నుప్పొంగి నదులలో. 7.నాలోకంబుగా. 8. స్థానమై. 9.బోల్తు, బోలు. 10.క(న) య్యాప. 11.కొమరారు. 12.గొలువ. 13.నమరేంద్రుఁడే తెంచెన. 14.వేడ్కమైనజుఁడు. 15.నడ్డపడిన.

అంతయు నా నిర్జరావళి సూచి
చింతించి జపములు సేసి యాలోన
నా నది [1]లోపల నవగాహమంది
యానందమునఁ[2]బొంది; రాడిరచ్చరలు;
నమరమునీంద్రాదు [3]లాత్మ సంతోష
మమరఁగాఁ బువ్వుల నర్చించి రెలమి;
నా పుణ్యనదిలోన నతిపాపరతులు
శాపదగ్ధులు గృతస్నానులై దివికిఁ
జనుచుండ సురలు నచ్చరలు గంధర్వ
దనుజపన్నగ యక్ష దైత్యరాక్షసులు
కిన్నరాదులు నా భగీరథురథము
వెన్నాడి కనుఁగొంచు వేడ్క నేతేరఁ
బెరిగి పర్వతములు భేదించుకొనుచు
నరుగ జహ్నుఁడు[4]యాగ మా త్రోవఁజేయ
యాగోపకరణంబు లవి [5]వెల్లివోయి
యాగవిఘ్నంబైన నమ్మునీశ్వరుఁడు
నింగికి నుప్పొంగి నెఱి నేఁగుదెంచు
గంగ[6]నాకర్షించి కలుషించి క్రోలె;
ననిమిషుల్ మునివరు లా భగీరథుఁడు
వినుతించి జహ్నుని వేఁడినఁ జూచి
యుమిసి యెంగిలిసేయ నొల్లక యతఁడు
రమణమైఁ దన కర్ణరంధ్రంబులందు
వెడలింప నెప్పటివిధమున గంగ
యడరుచు జాహ్నవియను పేరఁబరగెఁ.
బురుషపురాకృతపుణ్యంబు [7]వలన
దొరకొన్న విఘ్నంబుఁద్రోచి యేతెంచు
వెరవున నా రాజు వెనుక నేతెంచి
శరనిధిఁజొచ్చి యా జాహ్నవీదేవి
దిగి రసాతలమునఁ[8]దిరిగి యందున్న
సగరులభస్మముల్ సరినిండఁబాఱె.
నంత నంబుజగర్భుఁ డా భగీరథుని
సంతోషమునఁజూచి:"జననాథ!వినుము
జలనిధి నెందాఁక సలిలంబులుండుఁ
దలఁప మీ సగరుని తనయు లందాఁక
దివ్యభూషణములు దివ్యాంబరములు
దివ్యమాల్యంబులు దివ్యగంధములు
దివ్యమూర్తులు నొప్పి దివిజలోకమున
దివ్యభోగముల వర్తించుచు నుందు.
రదరంగ నిదిమొద లనఘ! నీ పేర
నడచు భాగీరథీనామ మీ నదికిఁ;
ద్రిపథగ యనఁగ, సరిద్వర యనఁగ
నృప, జాహ్నవి యనంగ నెగడు నీ గంగ
తగఁబితాళ్లకుఁదిలోదకములు[9]నడపి
జగములన్నిట సత్యసంధుండ వగుము;
అనఘ! మీసగరుండు, నంశుమంతుండు
ఘనుఁడు దిలీపుండుఁ గైకొన్నప్రతిన
నెఱపఁజాలరు; నీవు నెఱపంగఁదివిఱి
తెఱఁగొప్ప నీగంగఁదెచ్చితికాన
[10]గంగాతరంగ రంగదభంగ తుంగ
మంగళ [11]చిరకీర్తిమహితుండ వగుము;

1.గట్లసేయవ,కట్లైనయవరోధ ముడిపి. 2.బాడియాడి. 3.లంత. 4.జన్న. 5.యెల్లఁబోవ. 6.నాలోకించి. 7.లందు. 8.దిన్నెలైయున్న. 9.వోసి. 10.గంగాంబు నిర్మలకమనీయపరమ. 11.సిత.

కాకుత్స్థ కులజుల గౌరవశ్రీల
కాకరంబగు తనయావళిఁ గనుము;
లలితధర్మముల మూలస్తంభ మైతి;
పొలుపార నీ వింకఁబుణ్యోదకముల
వెలయఁదీర్థస్నాన విధిసల్పి పుణ్య
ఫలముఁగైకొను"మంచుఁబద్మసంభవుఁడు
తన లోకమునకేఁగెఁ. దదనంతరంబ
తనర నా గంగఁగృతస్నానుఁడగుచు
నఱువదివేవుర కా భగీరథుఁడు
నెఱిఁ దిలోదకములు నిష్ఠతో నిచ్చె.
నా తిలోదకముల నమరులై సగరు
లాతని దీవించి యరిగిరి దివికి.
ననఘుఁడై మఱి యయోధ్యాపురంబునకుఁ
జని భగీరథుఁడు రాజ్యము సేయుచుండెఁ.
గలుషఘ్ను మీ యుపాఖ్యానంబు; భక్తి
చెలువారఁజదివినఁ జెప్పఁగా వినిన
నొనరఁబుణ్యముల నాయుష్మంతులగుచు
ధనధాన్య చయములఁదనరుచుండుదురు;
ఎప్పుడు వారల కెల్ల దేవతలు
నొప్పఁబ్రసన్నులై యుండుదు రెలమి;
నమరంగ సిద్ధించు నఖిలకార్యములు;
సమకొను నంచిత స్వర్గభోగములు;
పెనుపార నట వారి పితృగణంబులకు
ననుపమసద్గతు లనిశంబుఁ గలుగు."
ననిన రాఘవుఁడు గంగావతారంబు
విని కౌశికునిఁజూచి వినుతులు సేసి
"నేఁడు విశ్వామిత్ర! నీచేత వింటిఁ
బోఁడిగా నీ గంగ భూలోకమునకు
వచ్చినవిధమును వారిధి విధము
నచ్చెరువడరంగ." నని ముదంబంది
యా రాత్రి యందుండి యఖిలలోకముల
నారూఢికెక్కిన యా నదిఁగ్రుంకి
యాహ్నికకృత్యంబులన్నియుఁదీర్చి
జాహ్నవిదాటి విశ్వామిత్రుతోడ
నుత్తరతటమునందున్న సంయములఁ
జిత్తంబు లలరఁ బూజించి వీడ్కొనుచుఁ
జనిచని యెదుట విశాల యన్పురముఁ
గని గాధినందనుఁ గనుఁగొని పలికె:

అమృతమథనకథ

"నే రాజు వాలించు నీ రాజధాని
నా రాజునెఱిఁగింపు మనఘాత్మ! నాకు."
ననుడు విశ్వామిత్రుఁడా రాముఁజూచి:
"వినుమింద్రు కడమున్ను విన్నాఁడ నేను:
ప్రథమయుగంబున బల్లిదుల్ దితికిఁ
గథితోరువిక్రముల్ గలరు నందనులు;
అదితికి ధర్మాత్ములగుచున్న తనయు
లుదయించి యమరత్వ మొందఁజింతించి
యోలి రసంబులు నోషధుల్ నించి
పాలసముద్రంబు బలువిడిఁ ద్రచ్చి
యా పయోనిధిఁ బుట్టినట్టి సారములు
రూపింప నమరత్వరుచిరకాంతులును

కడునొప్పనిమ్ములఁ గైకొందమనుచుఁ
[1]గడఁక మందరగిరిఁ గవ్వంబు సేసి
వాసుకిఁద్రాడుగా వడిఁ [2]జుట్టి తరువ
నా సమయంబున నా సముద్రమున
[3]వంచన మన్మథవార్ధి లోకముల
ముంచియెత్తగఁజాలుమురిపంబులమరఁ
గాంచీఝణత్కార ఘననితంబములు
నించుక [4]నడుములు నిఱియుచన్గవలుఁ
గోమల భ్రూలతా కోదండుఁడైన
కామునివిలువిద్యగతిఁ జూడ నొప్పు
కడకంటిచూపులుఁ గక్షదీధితులు
వెడలించు భుజలతా విక్షేపణములు
[5]నమర నూతనయౌవనాభిరామముల
నమరు నర్వదికోట్లయప్సరస్ స్త్రీలు
నొగిఁబుట్ట, మఱియు నయ్యుత్పలాక్షులకు
నగవులు మురిపెంపునటనలు గలుగు
పరిచారికలు నందె ప్రభవించి రెలమి
నరుదార లెక్కింప నలవిగాకుండ;
లీల నయ్యచ్చర లేమలనెల్ల
నోలి దేవతలు దైత్యులును గైకొనిరి;
వారు సాధారణ వనితలై రపుడు;
వారక మదిలోన వరుణతనూజ
వరుని నపేక్షింప వారుణిఁజూచి
వరియింపనొల్లనివారు గావునను
దితి సుతులసురాభిధేయులై; రదితి
సుతులు వరించుట సురనాములైరి;
అంత నుచ్చైశ్శ్రవ మనుతురంగమముఁ,
గాంతిమించిన మణికౌస్తుభాఖ్యమును,
నమృతంబుఁబుట్టెను; నమృతంబువెనుక
నమరుసుధాపూర్ణమగు కమండలము
[6]వెలుఁగ ధన్వంతరి [7]వేడ్కతోఁ బుట్టె;
వెలయంగ మఱిపుట్టె విషముగ్రమగుచుఁ
బరుషరోషానల [8]భావమై యున్న
హరుఁడదియును మ్రింగె నద్భుతంబుగను.
అంత సురాసురు లమృతంబు కొఱకు
నెంతయుఁదమలోన నేచి దర్పమున
ననుపమస్థితిఁబోర, నసురుల సురలఁ
గనుఁగొని సురలపైఁగరుణించి యపుడు
మానిని రూపమై మధుమర్దనుండు
తా నమృతముఁబంచి తగనిచ్చె సురల;
కరయ నా దితిసూనులడ్డమేతెంచి
సురలచేఁజచ్చిరి; సురపతి యంత
నరినాశమొనరించి యధికతేజమున
సరసిజాక్షుని కృప సంపదల్ గలిగి
సకలలోకంబులు సంతోషమంద
సకలంకముగ రాజ్యమనుభవింపఁగను;
సుతులీల్గుటయు దితి శోకంబు నొంది
పతి కశ్యపునిఁజూచి పలికె దైన్యమున:

1.గడఁగి. 2.జేసి. 3.పంచిన. 4. కౌనులు నిఱి చన్నుగవలు. 5.కమనీయభూషణ కాంతి ధామములు. 6.కలిగి.. కరమొప్ప. 7.వెలయంగ. 8.భావంబు (భయదంబు)లైన – యురగముల్ ధ(వ)రియించె నోలి నవ్విషము – నంత.

మరుత్తుల కథ

"నా తనయులనెల్ల నాథ! నీ తనయు
లాతతగతి నుగ్రులై చంపి; రింక
నొనర నింద్రునిఁజంపనోపెదునట్టి
తనయునికై యేను తపము సేసెదను;
నాకు దయాబుద్ధి నందను నిత్తు
గాక నీ." వనిన నా కశ్యపుఁడనియె:
"నిద్ధచిత్తమున వేయేఁడులదనుక
శుద్ధాత్ములరాలవై సుభగవై యున్న
మూఁడులోకంబులు మొగి గెల్చువాని
వాఁడిమి నింద్రుని వధియించువానిఁ
గనియెద వొకపుత్త్రుఁగాంత! నా వలన."
నని పల్కి దితిమేను హస్తాంబుజమున
నయమారఁబరిమార్జనము సేసి మఱియు
దయఁజూచి యతఁడేఁగె దప మాచరింపఁ
జనియె; నా దితియుఁగుశప్లవంబునకుఁ.
జని యుగ్రతపమందుఁజరియించుచుండ
ననిమిషాధిపుఁడంత నచటి కేతెంచి
తన తల్లియగు దితిఁ దగఁజేరఁబోయి
పాయకకుశసమిత్ఫలమూలహవ్య
తోయాదు లతిభక్తితోడఁదెచ్చుచును
జరణంబులొత్తుచు సత్కృతుల్మఱియుఁ
బరిపాటి సేయుచుఁబరిచర్య సేయఁ
గడచన్న యేఁడులు గణనంబుసేయ
బడి తొమ్మనూటతొంబదియు నిండుటయుఁ
నలరి యా దితియప్పుడమరేంద్రుఁజూచి:
"బలభేది!వినుము నా పలుకు నీవొకటి;
తనయునిఁగోరి మీ తండ్రి నేనడుగ:
"వినుము వెయ్యేఁడులు వెడలిన మీఁద
నిచ్చితి సుతు."నంచు నింపార నాకు
నచ్చుగా వరమిచ్చె; నటుగాన నీకు
[1]నిటమీఁదఁబదియేఁడు లేఁగినపిదపఁ
బటుశక్తి దమ్ముఁడు ప్రభవింపఁగలఁడు;
అలవుమై నీవును నతఁడును గూడి
పొలుపార నేలుఁడు భువనత్రయంబు;
వినుతకీర్తుల మీరు విలసిల్లుచుండుఁ."
డని పల్కి యంత మధ్యాహ్నకాలమునఁ
దల[2]వీడి కాల్గడ దలయంపి గాగఁ
నలఁతమై నిద్రించు నా దితిఁజూచి
శతమన్యుఁడెంతయు సంతోషమంది
వితతవైఖరి "నిది వేళ నా."కనుచు
[3]దితిగర్భ మతియోగ ధీశక్తిఁజొచ్చి
శతకోటిచేఁ దన శత్రు[4]వౌ శిశువు

1.ఁజటులప్రతాపనిశ్శంకుఁడైనట్టి– ప. 2.విడి. 3. అతులవేగంబున నాకుక్షిఁజొచ్చి, గర్భంబు నొగి నేడుఖండముల్ సేయ–గర్భమెరియ (మేడువ) మేలుకాంచె నా దితియు, నెఱయఁ గోపంబున నిర్జరాధిపుఁడు– మఱియును "మారుద, మారుద" యనుచుఁ, దునియ లొక్కొక టేడుతునియలు సేయఁ–" జనదింకఁ జంపకు చంపకు" మనిన, నా మాటవిని యతఁడౌఁగాక యనుచు – నా మాత యుద(జఠ)రంబు నప్పుడు వెడలి, కరములు ముకుళించి.... 4. నా.

నేడు దున్కలుసేయ, నెలుఁగెత్తి బాలుఁ
డేడువ, దితియు నయ్యెడ మేలుకాంచె.
మఘవుఁడు 'మారుద,మారుద'యనుచు
లఘురీతిఁబలుక "బాలకుఁజంపవలదు,
వల."దనియెడు దితివాక్య మాలించి
వెలువడి గర్భమవ్వేళ వాసవుఁడు
కరములు ముకుళించి కరముఁజిత్తమునఁ
దిరమైన భక్తి నా దితితోడఁబలికెఁ:
"దనరంగఁగాల్గడ దలయంపి గాఁగఁ
గొని ముక్తకేశివై కూర్కుటఁ జేసి
యార్య! నీ వశుచివై; తటుగాన తెగువఁ
గార్యంబుకొఱకు నీ కడుపేను సొచ్చి
గొనకొని ననుఁజంపఁ గోరుగర్భంబుఁ
దునిమితి నే నేడుతునియలుగాఁగ.
సన్న కసన్న నా శత్రుండుగాన
చిన్ని పాపనిఁబరిచ్ఛిన్నుఁజేసితిని;
[1]జనని! ధర్మజ్ఞవై సైరింపవలయు."
ననిన దుఃఖించుచు నా యింద్రుఁజూచి,
[2]"నా నేర మింతయు నాకలోకేశ!
నీ నేరమదిలేదు నిక్కువంబరయ;"
నని పల్కి "మరుదాఖ్యలమరఁదేజంబు
లెనయంగ ఖండంబు లేడ్వురు నగుచు
నిమ్ముల నా పుత్త్రులెలమి నెల్లెడల
సమ్మద మింపారఁ జరియింపనిమ్ము.
[3]సప్తఖండంబులై సరినొప్పు వీరి
సప్తమారుతగణస్కంధనాయకులఁ
గావింపు."మని వేఁడఁగా నట్లు చేసి
దేవేంద్రుఁడమరావతికిఁబోయె; నంత
వారును దేవతావల్లభు చెలిమి
మారుతగణసంజ్ఞ మఱి దివ్యులైరి.

వైశాలికుల వృత్తాంతము

దేవేంద్రుఁడతి భక్తి దితికి శుశ్రూష
గావించె నీ పుణ్యగణ్యదేశమున.
నీ పుణ్యభూమి మున్నిక్ష్వాకుఁడనెడు
భూపవర్యుం డలంబుసయందుఁగన్న
కొడుకు విశాలుఁడన్ కువలయాధిపుఁడు
పుడమినేలి విశాలపురి యిందొనర్చె.

1.నావిని దితిపల్కె నముచిసూదనుని –నావల్ల నేర మన్నా, (మున్నను) వీరిఁగావు, సప్తఖండంబులై...
2. నేరమికి 'నేరము' ప్రయోగము. 3. పరగ నందొక్కఁడు బ్రహ్మలోకమున – నిరవొప్పగా నొక్కఁ డింద్రలోకమున, నరయ (దరు) విష్వగ్వాయు వనుతృతీయుండు – వడి దిశల్ వదియింట వర్తింపనిమ్ము, మొగి మరుత్తులు నాఁగ మూఁడు లోకముల – నెగడని మ్మమరేంద్ర, నీ నిమిత్తమున, ననిపల్క ముకులితహస్తాబ్జుఁ డగుచు – ననిమిషలోకేశుఁ డా తల్లి, జూచి " నీ పుత్త్రులందఱు నిర్జరత్వమున – నేపారఁ జరియింతు రిమ్ముల" ననుచు, ననువారఁగాఁబల్కి (ల్క) నాకలోకమున – కెలమిమైఁ దా రంత నిరువురుఁ జనిరి, దేవేంద్రుఁడతిభక్తి.....

[1]నా విశాలునిపుత్త్రుఁడై హేమచంద్రుఁ
డావిర్భవించెను; నతఁడు సుచంద్రు,
నతఁడు ధూమ్రాశ్వుని,నతఁడు సృంజయుని,
నతఁడంత సహదేవు, నతఁడుకుశాశ్వు,
నాతండు సోమదత్తాఖ్యుఁ, గకుత్స్థు
నాతఁడు, సుమతిని నతఁడును గనిరి;
తావుగాఁగాకుత్స్థతనయుఁ డాసుమతి
యీ విశాలాపురం బేలెడి నిపుడు;
అనఘ! వైశాలికులన వీరు జగతి
వినుతికెక్కిరి ధర్మవిభవసంపదల;
[2]నిచ్చమై రఘు[3]రామ! యిచట నీ రాత్రిఁ
బుచ్చి వేగినఁజూడఁబోదము జనకు."
[4]ననునంత గాధేయుఁడటవచ్చు టెఱిఁగి
మనమున సంతోషమగ్నుఁడై సుమతి
తన పురోహితులును దన[5]బంధుజనులుఁ
దనతోడఁ [6]జనుదేరఁ దన పట్టణంబు
వెలువడి చనుదెంచి విహితమార్గమున
నెలమితో నా సంయమీంద్రుఁబూజించి
కరములు [7]ముకుళించి[8]కడుభక్తిఁబలికె:
"ధరణిలో నేఁడు నే ధన్యుఁడ నైతిఁ;
జరితార్థమయ్యె నా జన్మం." బటంచుఁ
బరమ[9]ప్రియంబులు పలికి యొండొరులు
నమరంగఁగుశలంబు లడిగినమీఁద
సుమతి విశ్వామిత్రుఁజూచి తా ననియె:
"మునినాథ! యసమానమూర్తు లీ ఘనులు
ఘనభుజు, లనిమిషక్రమపరాక్రములు,
కరిరాజ[10]గమనముల్,కంఠీరవములఁ
బురుడింపఁజాలెడు[11]భూరి [12]సత్త్వములు,
[13]లలితయౌవనము,లుల్లసితారవింద
దళములఁదెగడు నేత్రములఁజెన్నొందఁ
గరవాలములుఁగార్ముకంబు దొనలు
ధరియించి తమదుపదన్యాసములను
జగతి నా రవిచంద్రసంచార కలిత
మగు [14]నాకసంబు నా నలరించువారు;

1. అనుపమసిత (స్థిర) కీర్తి యా విశాలునకు –జనియించెఁదగ హేమచంద్రుఁడన్ రాజు, ఇంపారఁ బుట్టె నా హేమచంద్రునకు – సంపూర్ణ(బలు) యశుఁడైనసౌభద్రుఁ డెలమి, నా సుభద్రునకు ధూమ్రాక్షుఁడన్ రాజు (వాఁడు) – భాసురస్థితిఁబుట్టెఁబటుబాహుబలుఁడు, అతనికి సృంజయుండను వాఁడు వుట్టె– నతులవిక్రముఁడైన యా సృంజయునకు, సహదేవుఁడనువాఁడు జనియించె నీతి – సహితుఁడై పరగు నా సహదేవునకును, సుతుఁడు కుశాశ్వుఁడన్ శూరుఁడు వుట్టె – నతి బలుండగుచున్న యా కుశాశ్వునకు, సోమదత్తుండను సుతుఁడుద్భవించె – సోమప్రకాశుఁడు సోమదత్తునకు, జనమేజయుండన జనియించె గొడుకు – జనలోకవినుతుఁ డా జనమేజయునకు, సుమతినా నుదయించె సూనుఁడింపారఁ – నమర నీ పురమిప్పుడతఁ డేలుచుండు, నెలమి నీ పురవరం బేలెడిరాజు – లలఘు విక్రములును నధికధార్మికులు, ఘనమైన యాయువుల్ గలవారు నగుచు– వినుతికెక్కినవారి విభవంబుఁజెప్పి (వారు వెలయ నందఱును). 2.నిచ్చట రఘురామ, యీ రాత్రి మనము. 3. రఘువీర యెలమి నీ రాత్రిఁ. 4. ననఁగ విశ్వామిత్రుఁడట. 5.మంత్రివరులు 6.నేతేర. 7.మొగుడించి. 8.కరమర్థిఁ. 9.ప్రియంబునఁబ. 10.గమనులు. 11.భుజసత్త్వములును. 12.విక్రములు. 13.లలితంబులైన ఫుల్లసితారవింద. 14.నాకసమునట్టులలరించు.

నిరువురుఁదమలోన నెల్లచందముల
సరియగుచున్నారు జనులచూడ్కులకు;
నీ కుమారకు లెవ్వ?రెవ్వరి సుతులు?
నాకు నేర్పడ గాధినందన! చెపుమ."
యనిన విశ్వామిత్రుఁడంతయుఁదెలుప
విని విస్మయంబంది వేడ్క నా సుమతి
యా రాఘవుల నప్పుడర్థిఁ బూజింప
వారు నా పూజలు వరుసఁగైకొనుచు
నా రాత్రియందుండి యా ప్రభాతమున
నా రాజు దముఁబంప నర్థితోఁజనిరి.

గౌతమాశ్రమవృత్తాంతము

చనిచని గౌతమాశ్రమము రాఘవుఁడు
గనుఁగొని పలికె నా గాధినందనుని:
"సమధిక మిట్టియాశ్రమభూమి సకల
రమణీయమయ్యు నిర్జనమేటి కయ్యె?
మున్నిందుఁదపమున్న మునివరుఁడెవ్వఁ?
డన్నియు నెఱిఁగింపు."మనిన నిట్లనియె:
"గౌతముఁడిక్కడ గడువేడ్కఁదొల్లి
యాతతనిష్ఠ నహల్యతోఁ గూడి
యతిఘోరతపముసేయఁగ నింద్రుఁడెఱిఁగి
యతని తపంబుఁదానంతయుఁజెఱుప
మనమునఁజింతించి మఱియొక్కనాఁడు
ముని నిజానుష్ఠానమునకుఁబోవుటయు
గౌతమాకారంబుఁ గైకొని వచ్చి
యాతనిసతి నహల్యాదేవిఁగదిసి:
"ఋతుకాలమనరు కోరికగలవారు;
మతిఁదలంపఁగఁబ్రొద్దు మఱిచాలఁగలదు;
పొలఁతుక!ఋతుకాలమునఁగ్రీడసలుప
వలయుటఁదలపోసి వచ్చితి."ననిన
నెఱిఁగి యహల్య:"నీ విం(ద్రుండవగుట
యెఱుగుదు;నౌఁగాక;యిందుర."మ్మనుచు
జలజాక్షి [1]తమపర్ణశాలలోపలికి
బలభేదిఁగొనిపోయి పరగఁగ్రీడించె.
సురనాథుఁడంతట స్రుక్కుచు భీతి
నరుగుచో గౌతముఁడంతలో వచ్చి:
"యోరి పాపాత్మక! యుచితమే నీకు
నారూపు గైకొని నా పత్నిఁగవయ?
నీ పాపఫలమున [2]నీవు నిష్ఫలుఁడ
వైపొమ్ము;పొ."మ్మని[3]యటశపించుటయు
గౌతమశాపమఖండమై [4]తాఁకి
యాతని వృషణంబు [5]లవనిపైఁబడియె.
నదరి గౌతముఁడహల్యాదేవిఁజూచి:
"పడఁతి పాషాణరూపముఁదాల్చి యిచట
కరముగ్రమగు నెండఁగాలి, పెంధూళిఁ
బొరలుచుండుము నీవు పొడగానఁబడక.'
యనిన: శాపమునకెయ్యది తుది నాకు?"
ననిన నహల్యకిట్లనియె గౌతముఁడు:

---

1. తన. 2. నీవముష్కుండ. 3. యతని (యంత) శపించె. 4. తాఁక – నాతని. 5. లటతెగి పడియె, లంతలోఁదెగియె.

"వైకుంఠధాముఁ డవాప్తకాముండు
లోకరక్షణకళాలోల మానసుఁడు
రాముఁడై వచ్చి పురాణపూరుషుఁడు
భూమిపై జనియించి పొగడు దీపింపఁ
జనుదెంచి కౌశికుజన్నంబుఁగాచు;
నినకులాధీశ్వరుఁ డీ త్రోవ వచ్చి
తొలఁగిపోవక నిన్నుఁద్రొక్కినఁజాలు,
జలజలోచన! నీదు శాపంబు దీఱు."
నని చెప్పి శీతాద్రికరిగె గౌతముఁడు;
మునిపత్ని ఱా రూపమున నుండె. నంత:
సురరాజు దనపాటు సురలతోఁదెలుపఁ
దరమిడి పితృదేవతల వారు వేఁడి
వెరవరులై మేషవృషణముల్ దెచ్చి
సురలు సంధించిరి సురలోకపతికి.
నతులపుణ్యాత్మకులది యాదిగాఁగఁ
గ్రతువులఁ[1]జంపరు కడఁగి మేషముల.
నాఁడాదిగా మునినాథుశాపమునఁ
బోఁడిమిసెడి యా తపోవని నున్న
యా యహల్య నతుల్య హతమనశ్శల్యఁ
జేయవే శ్రీరామ! శ్రితపుణ్య [2]నామ!"
యని చెప్పి గౌతమునాశ్రమంబునకుఁ
జనుదేర శ్రీరాముచరణముల్ సోఁక
మొగులెల్ల విరియ సోమునికళవోలెఁ
బొగ యడంగిన హవ్యభుక్కీలవోలెఁ
గలఁకదొలంగిన కమలినివోలె
బలు[3]మసటుడిగిన బంగారువోలె
శ్రీరామపాద రాజీవపరాగ
దూరీకృతాఘసందోహయై యపుడు
వెలఁది యంతట శిలావేషంబు మాని
తిలకించి తనతొంటిదేహంబుఁబూని
మునిపతిచేత రామునిమహత్త్వంబు
వినినదిగాన యా వేదండయాన
యా మహామహునకు నాతిథ్య మొసగి:
"శ్రీమీఱ నిటకు విచ్చేసితి గాన
చరితార్థనైతి నీ చరణపద్మములు
దరిసించి శ్రీరామ! త్రైలోక్యనాథ!!
మీ పాదతీర్థమౌ మిన్నేఱు భువన
పాపంబు లెడఁబాపఁబాల్పడె ననఁగ
నిలయెల్లఁగొలిచి మిన్నెక్కటి గెలిచి
బలిమెట్టి బ్రహ్మాండభాండముల్ ముట్టి
వేదశిరోవీథి విహరించునీదు
పాదముల్ నాదు[4]శాపముఁబాపుటరుదె!"
యని రాము వినుతించె. నంత గౌతముఁడు
సనుదెంచి రఘురామచంద్రుఁ[5]బూజించి
ప్రాకటజన్మసాఫల్య నహల్యఁ
గైకొని తొల్లింటిగతి విలసిల్లెఁ;
గ్రొవ్విరిజడివాన కుంభినిఁ గురిసె;
నవ్వేళ దివ్యతూర్యంబులు మొరసె.

---

1. జంపుదుర్కడఁగి. 2. ధామ. 3. మష్టుగడి. 4. పాపము. 5. దీవించి.

మిథిలాగమనము

ఘనపుణ్యులందుండి కదలి మిన్నంది
తనరుప్రాకారయూధముల సౌధముల
నమరినరత్న గేహముల వాహముల
రమణీయ రాజమార్గముల దుర్గముల
వలనొప్పుశృంగార వనుల జవ్వనులఁ
బొలుచు సంతతశుభంబుల నిభంబులను
ననువొందువైరివర్గాశిథిలకును
జనకుని మిథిలకుఁజనుదెంచి. రంతఁ
గాళింగ నేపాళ కర్ణాట లాట
మాళ సౌవీర మగధ పాంచాల
కురు పాండ్య బర్బర కుంత లావంతి
మరుతురుష్కాభీరమనుజవల్లభుల
ఘనతరయాగోపకరణ భాగముల
ననురూపపశుగణాయతనయూపముల
భూరి దధి క్షీర పూర్ణకుంభముల
సారసమిద్భారచారుదేశములఁ
దగుపంక్తులై యున్న దర్భాసనములఁ
దగు పీఠములనున్న తాపసోత్తముల
లలిఁగ్రాలురత్నపల్లవతోరణముల
మలఁగి పై చేసాచు మదవారణముల
నడరి ఘోషించు సామాదివేదముల
నుడుగక చనుదెంచుచున్న తాపసుల
నుడువీధి నుప్పొంగు హోమధూమముల
నడరెడుదేవతాహ్వాన రావములఁ
బూజలు గైకొను పుణ్యసంయములఁ
బూజింప సొలయని భూసురోత్తముల
నరుదారు జనకుని యజ్ఞవాటంబుఁ
గరమర్థితోఁజొచ్చె, గాధినందనుఁడు.
అంత నా జనక మహారాజవరుఁడు
నెంతయుఁబ్రియముతో నెదురుగా వచ్చి
మునినాథునకుఁజాగి మ్రొక్కి తాఁ దోడు
కొనిపోయి పూజించి కుశలంబు లడిగి:
"నీవు విచ్చేసితి; నేఁడు నేఁ బరమ
పావనాత్ముఁడనైతిఁ; బ్రబలె నా క్రతువు."
నని చాలఁగొనియాడి యమ్మునిచంద్రు
వెనుకనె వినతులై విలసిల్లుచున్న
గురుతరస్ఫీతవక్షులఁ గాక పక్ష
ధరుల మహాధనుర్ధరుల శ్రీకరులఁ
గోమలాంగుల నభంగుర యశోనిధుల
భూమిఁజరించు వేల్పులఁబోలుఘనుల
సదయాంతరంగుల సతతప్రసన్న
వదనుల భువనపావన చరిత్రులను
జారుప్రభాభానుచంద్ర సన్నిభుల
ధీరుల [1]నాశ్విన దేవతాకృతుల
నాజానుబాహుల నతులవిక్రముల
రాజీవనేత్రుల రామలక్ష్మణులఁ

1. 'సయ్యశ్విదేవతా' ముద్రితపాఠము. ఇది సాధువు; కాని వ్రాఁతప్రతులందెందును గానరాదు. 'నశ్వినీ దేవతా' అని వ్రాఁతప్రతులు.

జూచి:"యీ శరచాపశోభితహస్తు
లీ చతురాత్మకు లెవ్వరివారు?
ఈ పల్లవారుణమృదుపాదపద్ము
లే పగిదిని వచ్చి రిచటికి నడచి?"
యనుడు విశ్వామిత్రుఁ:"దనఘులు వీరు
జననాథ! దశరథజననాథసుతులు;
ఆయతశక్తి నా యాగంబుఁగాచి
యా యహల్యనుబ్రోచి యనుకంప నేచి
నిరుపమతరశక్తి నీ యింటనున్న
హరునిచాపముఁజూడ నరుదెంచి" రనుడుఁ
గౌశికుఁగనుఁగొని గౌతమసూనుఁ
డాశతానందుఁడిట్లనియె రాగిల్లి:
"నీవు రాఘవుఁదెచ్చి నెమ్మి మమ్మేలి;
తీ విశ్వవిభుఁ దేర నెవ్వరితరము?
అడరి మా తల్లి యహల్యపాపములు
గడిగె రాఘవుపాదకమల రేణువులు;
గౌతమశాపదుర్గము నిస్తరించి
గౌతముఁగ్రమ్మఱఁ గలసె మా తల్లి;
రామచంద్రునిపాద రాజీవమహిమ
లేమందు!" నని రాము నీక్షించి పలికె:
"నీ కౌశికుఁడు పుణ్యుఁ డీ క్షితిమీఁద
నీకు రక్షకుఁడట! నీ కేమికొఱఁత?

విశ్వామిత్రప్రభావము

యరయ విశ్వామిత్రు నతులప్రభావ
మరుదు ప్రస్తుతిసేయ; నైనను వినుము:
దశరథాత్మజ! బ్రహ్మతనయుండు గుశుఁడు;
కుశుఁడర్థితోడుతఁ గుశనాభుఁగనియెఁ;
గుశనాభునకు గాధికొడుకయ్యె; నట్టి
కుశపవిత్రుఁడు గాధికొడుకయ్యె నీతఁ;
డతిధర్మనిరతుఁడై యతులసత్త్వమున
నితఁడు మహీచక్ర మేలుచునుండి
యొలసినవేడుక నొకనాఁడు దన్ను
బలసి యక్షౌహిణిబలములు గొలువ
వెడలి కాననముల వేఁటలు సల్పి
పుడమియంతయుఁజరింపుచుఁజాలబడలి
బహుగంధబంధుర ప్రసవమంజరుల
బహుఫలంబుల నొప్పు పాదపావళుల
బహుపక్షిరవముల బ్రహ్మఘోషముల
బహుసరోవరముల బహువేదికలను
నలరుచు జాతివైరాదులు లేక
మెలఁగు నానావిధ మృగములు గలిగి
యనిలాంబుజీర్ణ పర్ణాశులై తపము
నొనరించు మునులచే నుల్లసిల్లుచును
బన్నగ సిద్ధ సుపర్వ గంధర్వ
కిన్నరాదుల వాలఖిల్యాదిమునులఁ
గడునొప్పి బ్రహ్మలోకముఁబోలి ఘనత
నడరు వసిష్ఠుని యాశ్రమంబునకు

నతి[1]ముదంబున వచ్చి యా వసిష్ఠునకు
నతిభక్తి మ్రొక్కిన నతఁడు దీవించి
యుచితాసనంబున నునిచి పూజించి
ప్రచుర రసస్వాదుఫలమూల తతుల
వరుసతో నిచ్చిన వానిఁగైకొనుచుఁ
గరములు మొగుడించి కడుభక్తిఁబలికె:
"ననఘాత్మ! తపములు నగ్నిహోత్రములు
జనలోకనుతములై జరగుచున్నవియె?
మీరు మీ శిష్యులు మీ యాశ్రమమున
నారయ వీరు వారన కెల్లవారు
ముదముననున్నారె మునినాథ!?" యనిన:
"నొదవుసమ్మదముతో నున్నారమేము.
నీతితోఁజేయుదె [2]నీవు రాజ్యంబుఁ?
బ్రీతిమై భరియింతె భృత్యవర్గముల?
ముదమున రాజ్యాంగములు పరీక్షింతె?
వదలక నిర్జింతె వాలుశాత్రవులఁ?
గుశలమే సర్వంబుఁ? గుశలమే నీకుఁ?
గుశలమే నీ పుత్త్రకులకుఁబత్నులకు?"
ననిపల్క:"మీ కృప నఖిలంబుఁగుశల."
మనియెఁగౌశికుఁ.డంత నవ్వసిష్ఠుండు:
"కరమొప్ప మా యింటికడ విందుగుడిచి
యరుగు[3]ము నీ."వని [4]యతనిఁబ్రార్థింప
నందుకుఁగౌశికుఁడనుమతించుటయు
విందు సేయుటకునై వేగంబె యతఁడు
తన హోమధేనువుఁదలఁచి రప్పించి:
"జననాథవరునకు సకల సేనలకు
వివిధభక్ష్యంబులు వివిధ భోజ్యములు
వివిధ [5]భంగులవిందు వేడ్కఁగావింప
వలయుఁగావున నీవు వలయువస్తువులు
గలిగింపు" మనవుడుఁ గామధేనువును
కలమాన్నతతులు శాకములు భక్ష్యములు
కలవంటకము లూరుఁగాయ లంబళ్లు
ఫలవిశేషంబులు పాయసాన్నములు
జిలుఁగుపాలును వెన్న చీనిచక్కెరలు
సద్యోఘృతంబు రసాయనంబులును
మద్యవిశేషముల్ మాంసభేదములు
వావిరి మఱియు నెవ్వారి కే మేమి
కావలె నవి [6]యెల్లఁగల్పింప నపుడు
నా ధేనుమహిమ కత్యాశ్చర్యమంది
గాధేయుఁడప్పుడు కడి మాడసేయఁ
గుడిచి సేనలుఁదానుఁగోర్కి దీపింపఁ
గడుఁదృప్తిఁబొంది యా గాధినందనుఁడు
"ఈ కామధేనువు నెబ్బంగినైనఁ
జేకొందు."ననుచు వసిష్ఠునిఁజేరి:
"లక్షగుఱ్ఱంబులు లక్షయేనుఁగులు
లక్షధేనువులు వేలక్షలు మణులు
నిచ్చెద నీ గోవు నిమ్మునా." కనిన
నిచ్చ నా మునినాథుఁడెంతయు వగచి:

1. వేడ్కవచ్చి యాయతివర్యునకును. 2.నిఖిల. 3. మ యీవని. 4. యర్థిఁ బ్రార్థించి, యం. 5. విధంబుల విందు. 6. యడుగకయ కల్పింప, యడుగంగఁ గావింప.

"ఇది నాకు జీవనం; బిది నాకుఁబ్రాణ;
మిది నా తపంబునకెల్ల సాధనము;
హవ్యకవ్యంబులు నతిథిసత్కార
మవ్యాహతముగ నీ యావుచే [1]నమరు;
నీ పుణ్యధేనువు నీ జాల." ననిన
నా పూర్ణబలుఁడు విశ్వామిత్రుఁడలిగి:
"యిమ్మని బతిమాలి యే వేఁడనేల?
ర"మ్మని భటసహస్రంబులుఁదాను
గోవు నుద్ధతిఁబట్టుకొని పోవ, నదియుఁ
బోవక యమ్మునిపుంగవుఁజూచి
"యనఘ!వసిష్ఠసంయమిచంద్ర! నన్నుఁ
గొనిపోవుచున్నాఁడు గ్రొవ్వి కౌశికుఁడు;
వారింప వకట! దుర్వారుండవయ్యు;
నూరక తగునయ్య, యొప్పింప [2]నన్ను?
ననఘాత్మ! నీయెడ నప[3]రాధిఁగాను;
నను నుపేక్షించుట న్యాయమా నీకు?"
ననుడు, ధేనువు [4]మాట కావసిష్ఠుండు
మనమునఁగృప వుట్టి మఱుమాట వలికె:
"నే నేలవిడుతు నిన్నెంతయు బలిమి
భూనాయకుఁడు గొని [5]పోయెడుఁగాని;
క్షత్రియు లుద్దండ [6]చరితులైరేని
ధాత్రీసురోత్తముల్ దా రెంతవార?
లీ క్షోణి కధిపతి యీ గాధితనయుఁ;
డక్షౌహిణీబలం [7]బమరు నీతనికి;
నే విధంబున గెల్తు నితనినే?" ననిన
నా వసిష్ఠునితోడ నా ధేనువనియె:

"మునినాథ! నృప తేజమునకంటె నెందు
వినుతింప నెక్కుడు విప్రతేజంబు;
కావున నీ కంటెఁగౌశికుం డధికుఁ
డే వెంటఁగాకుండు టే నెఱుంగుదును;
పనుపుము నను వీనిబలములనెల్ల
మునుమిడిఁద్రుంచెద మునినాథ!" యనుడు
నా వసిష్ఠుఁడు గోవునపుడు:"సైన్యములఁ
గావింపు;బలముల ఖండింపుముఱక."
యనవుడు హుంకార మడరించుటయును:
గనుకని ధేనుహుంకారమాత్రమున
భూరివిక్రములు కాంభోజులు వుట్టి;
రారంగ నత్యుగ్రులగుచుఁ బల్లవులు
ఘనవాలలతయందుఁగర్ణంబులందుఁ
దనురుహంబులయందు దంతంబులందు
ఖురపుటంబులయందుఁగొమ్ములయందు
నురులోచనములందు నూరువులందు
జననంబు నొందిరి; జఠరగోళమున
నొనరంగ యవనులు; యోని వెల్వడిరి
తెరలి శకులు; జత్రుదేశంబులందుఁ
బొర నుద్భవించిరి భువనభీకరులు
కూడి మ్లేచ్ఛులు హాలికులుఁగిరాతులును;
క్రోడంబునఁబుళిందగుహ్యకాదులును;
చిత్రరూపంబులుఁజిత్రాయుధములుఁ
జిత్రలోచనములుఁజిత్రహుంకృతులు
నై వీరులై ధీరులై మహోదారు
లై వీరభటకోటు లందంద వుట్టి

1. నడచు. 2.నీకు. 3. కారి. 4.ఁజూచియా. 5.పోవును. 6.గతిఁజరించినను. 7.బతనికిఁ గలదు.

హరులతోఁగరులతో నందంద[1]కడిమిఁ
బరుగు విశ్వామిత్రబలములఁ[2] ద్రుంపఁ
జూచి యా కౌశికసుతులు నూర్వురును
నేచి నానా [3]హేతిహేతులు నిగుడ
వచ్చి వసిష్ఠుని వధియింపఁగడఁగి
యచ్చట భస్మమై రతని హుంకృతిని.
అంత, విశ్వామిత్రుఁడఖిలసైన్యములు
నంతకువీటికి నరిగిన వగచి
యతులపరాక్రములగుచున్న తనదు
సుతుల [5]చావునుఁజూచి శోకించి యంతఁ
దనరాజ్యమున నొక్కతనయుని నునిచి
చని హిమాచలమునఁజలమున నిలిచి
త్రిపురారిఁగూర్చి యతిప్రయత్నమునఁ
దపమొనరింపఁబ్రత్యక్షమౌటయును
హరుచేత వివిధ దివ్యాస్త్రముల్ వడసి
యురువడిఁజనుదెంచి యుగ్రుఁడై కడఁగి
మొగి వసిష్ఠాశ్రమంబున వహ్నిశిఖలు
నెగయఁ బెల్లేసె నాగ్నేయబాణమున.
నప్పుడా బాణాగ్ను లాశ్రమంబెల్లఁ
గప్పి మండుటయును గని వసిష్ఠుండు
కాలదండముఁగొన్నకాలుఁడో యనఁగఁ
గేల దండముఁదాల్చి కినుకతో వెడలి:
"యోరి విశ్వామిత్ర![6]యోడక వచ్చి
భూరిపుణ్యాశ్రమంబులు గాల్పఁ[7]దగునె?
యెనయ నీ వెక్కడ? యే నెక్క?"దనిన
ఘనరోష దీప్తుఁడై కౌశికుం[8]డదరి
యతనిపై రౌద్రంబు, నైంద్రంబుఁ,బాశు
పతము, నైషము, [9]జృంభణము,శోషణముఁ,
జటుల మోహనమును, సంతాపనంబుఁ,
బటుతరవజ్రంబు, బ్రహ్మపాశంబుఁ,
గనలు, పైశాచంబుఁ,గాలపాశంబు,
ఘన [10]విష్ణుచక్రంబుఁ,గాలచక్రంబు,
వారుణ,గాంధర్వ,వాయవ్య, సౌర,
ఘోరాస్త్రములు కోటికోటు లేయుటయుఁ
గలయంగ విస్ఫులింగంబులు సెదర
బలువడి నుగ్గాడె బ్రహ్మదండమున.
నలుక విశ్వామిత్రుఁడంత బ్రహ్మాస్త్ర
[11]మలవడ సంధించి యార్చి యేయుటయు
సకలగీర్వాణులు సకలసంయములు
సకలగంధర్వులు సకలపన్నగులు
సకలభూతంబులు సకలదిక్పతులు
సకల[12]తారకములుఁజంద్రసూర్యులును
సకలలోకంబులుఁ జలనంబునొంద
సకలదిక్కులు మండఁ[13]జటులవేగమున
బ్రహ్మాండ మద్రువంగ[14]బలువడి[15]నెగడి
బ్రహ్మదండము దాటి పఱతేరఁజూచి

1.కదిసి, బలమి. 2.నణఁప. 3.నహేతిప్రహేతులు. 4.విధ. 5.యా చావులు చూచి చింతించి. 6. యురువడి, యోరి పాపాత్మ. 7.దగుర. 8.డప్పు-డ. 9.ను బరగు మానవము. 10.ధర్మ. 11.మలఘు ప్రభాజాల మదర నేయుటయు. 12.తారాగ్రహ. 13.చండ. 14. బరువడి, బరగింపఁ 15. నిగిడి, బరగి.

బ్రహ్మాదులకు నడ్డపడరానియట్టి
బ్రహ్మాస్త్ర మవలీలఁ [1]బాఱంగ మ్రింగె.
సురుచిరబ్రహ్మతేజోమూర్తి వెలుఁగ
నరుదార యమ్మునియంగరోమముల
నెఱమంట లెగయ ననేకబాణంబు
లఱిముఱి వెడలి విశ్వామిత్రుఁ దాఁకి
చుఱువుచ్చఁదొడఁగిన స్రుక్కి కౌశికుఁడు
నెఱి సెడి యెంతయు నిజసత్త్వ మెడలి:
"తరమిడి యా బ్రహ్మదండ మొక్కటనె
వరశస్త్రకోటులు వ్రయ్యలై పొలిసె;
నత్రస్త, మచల మీయన బ్రహ్మబలము;
క్షత్రబలం బిది కాల్పనే." యనుచుఁ
జెనఁటియై మగుడి కౌశికుఁడాలుఁదానుఁ
జని ఘోర[3]తపమర్థిఁజలుపుచునుండె.
నటమీఁద సుతుల విశ్వా [4]మిత్రమౌని
పటుసత్త్వవంతులఁబడసె నల్వురను
విను మధుష్యంద హవిష్యందనాము
లన దృఢనేత్ర మహారథులనఁగఁ.
జలము డింపక వేయిసంవత్సరమ్ము
లలఘు [5]నిష్ఠను దపంబర్థితోఁజేయ
వనజసంభవుఁడంత [6]వచ్చి కౌశికునిఁ
గనుఁగొని యెంతయుఁగరుణించి పలికె:
"నీతపంబున మెచ్చి యిచ్చితి [7]నీకుఁ
బ్రీతిమై నిట రాజ[8]ఋషిపదంబనఘ!"
యని పోవ గాధేయుఁడతిదీనుఁడగుచు:
"నెనయంగ [9]నేఁ దప మెంతసేసినను
గడచని బ్రహ్మర్షిఁగానేర నైతి;
[10]నెడపడి చెడిపోయె నీ యుగ్రతపము
నీరాజఋషి [11]పదంబే నొల్ల."ననుచు
ఘోరతపంబు గైకొని సేయుచుండె.
నంత నిక్ష్వాకు కులా [12]గ్రణియైన
సంతతకీర్తి త్రిశంకుఁడన్ రాజు
తన శరీరముతోడఁ దా నాకమునకు
నొనరంగఁజనుజన్న మొనరింపఁదలఁచి:
భక్తి వసిష్ఠ రాఁబనిచి ధర్మాను
రక్తుఁడై యా మునిప్రవరు నీక్షించి:
"దివిజలోకమున కీ దేహంబుతోడఁ
జవరఁగా జన నొక్కసవనంబు మీర
లనురక్తిఁజేయింపుఁ డనఘ! నా చేత;
మునులరప్పింపుఁడు ముదమొప్ప." ననిన
"నరనాథ! యొడలితో నాకలోకమున
కరుగ నసాధ్య మీ నవనీశులకును."
అనవుడు రాజన్యుఁడట దక్షిణమున
ఘననిష్ఠఁదప మొప్పఁ గావింపుచున్న
చిరపుణ్యులగు నా వసిష్ఠపుత్రులకుఁ
గరమర్థిఁ బ్రణమిల్లి కరములు మొగిచి:

1.బట్టుక. 2. వమ్ములై, వమ్మైనఁజూచి. 3.తపముఁదాఁ. 4.మిత్రుఁడొప్పఁ–బటు. 5. నిష్ఠలఁ దపం బటుసేయమెచ్చి. 6. వరదుఁడైవచ్చి. 7. నింక, వరము. 8.ఋషివిగా నీవు. 9. నీతప... చేసియును. 10.నడుమన... నాయుగ్ర, నెడవున. 11.తనం. 12.న్వయవిభుఁడు.

"దేవలోకమున కీ దేహంబుతోడఁ
బోవచ్చుయాగంబుఁ[1] బూని నాచేతఁ
జేయింపుఁ."దనిన"వసిష్ఠుఁ'డీ తెఱఁగు
[2]సేయింపుఁ'డనెనేనిఁజేయింతు."మనుడు
నా రాజచంద్రుఁడిట్లనియె: "వసిష్ఠుఁ
'డే రాజులునుజేయ రీక్రతు' వనుడు
మీకడ కిటు రాక; మీరైన నన్నుఁ
జేకొని జన్నంబు సేయింపవలయు.
నరయఁ బురోహితులగువారు గారె
ధరణీశులకు సర్వధర్మసాధకులు."
[3]అనిన వాసిష్ఠులా యవనీశుఁజూచి:
"ఘనుఁడు వసిష్ఠుండు గాదన్న తెఱఁగు
నిర్మలమతి నొరుల్ నేర్తురే చేయ
దుర్మతివగు నీకుఁదోపదుగాక?"
యనవుడు నిర్విణ్ణుఁడై సంయమీంద్రు
తనయుల నీక్షించి ధరణీశుఁడనియె:
"మీ తండ్రి నిరసించె; [4]మీరును జేయ
రైతి రే తెఱఁగునైన నీ క్రతువు;
హితబుద్ధిలేని మీ రేల నాకింక?
నితరులచేతఁ జేయించెదఁగాక."
యనిన:"జండాలుండవగు."మంచు నలుకఁ
గనుఁగొని పల్కి రా ఘనపుణ్యులంత.
భాసురంబగు మహీపాలుతేజంబు
వాసిష్ఠకోపాగ్ని వడిఁగాలె ననఁగ
నారయ నీలదేహంబును నీలి
చీరయు విరిసిన శిఖయును దనర
[5]నంటిన శుద్ధంబునైన మాలిన్య
మంటించు నీ రూపమనుభంగి దోపఁ
బ్రణుతవర్ణస్ఫూర్తిఁ బరిగిన కనక
మణిభూషణము లయోమయములై తనర
నోజమైఁ గష్టనామోక్తి భేదములు
నా జాతికనురూప[6]మై వింతమీఱ
జననాథుఁ డతిఘోరచండాల [7]రూప
మొనరంగఁ[8]జొప్పడియున్న నీక్షించి
పౌరభృత్యామాత్య బంధువర్గంబు
లారాజు [9]వర్జించి; రంత నా రాజు
నొదవిన భయమున నొయ్య మెట్టుచును
నొదుఁగుచు జనులకు నోసరింపుచును
జని మహాతేజు విశ్వామిత్రుఁగనినఁ
గనికరం బొదవ నా గాధినందనుఁడు:
"ఇల నయోధ్యాపురం బేలెడి నీకు
నెలమిఁజండాలత్వ మేల వాటిల్లె?
నే తెఱంగున వచ్చె? నెఱిఁగింపు."మనిన
నాతండు ముకుళితహస్తుఁడై పలికె:
"నిరవొంద బొందితో నింద్రలోకమున
కరుగఁ జొప్పడునట్టి యాగంబు నన్నుఁ
జేయింపుఁడనిన వసిష్ఠుఁ డత్తెఱఁగు
సేయింపరాదని చెప్పె నుత్తరము.
నా వసిష్ఠునిపుత్త్రులగువారు 'నతఁడు
గావింపరా దన్నఁగా' దనిపల్కి

1.బొలుపారనన్ను. 2. సేయింపరాదిట్లు సిద్ధింపదనిన, మీకడ కిదె (కీ)రాక. 3.అనవుడు సిద్ధింప దవనీశ వినుము (దవనీశులకును). 4.మీరైనఁ. 5.అంట...లైన. 6.మైనరూపమున. 7.భావ 8.జేడ్పడి. 9.నిరసించి.

రితరులచేతఁ జేయింతు నన్మాట
కతిరోషమున 'మాలవగు'మన్న నైతి;
ననఘ![1]నేఁ జేసెదనన్న యధ్వరము
[2]నొనరింతు;[3]బొంక నే నుర్వినెన్నఁడును
నెట్టి యాపదలందు; నిటమీఁదనైన
నెట్టన సత్యంబు[4]నెగడఁబాలింతుఁ;
బెక్కుజన్నంబులుఁబెక్కు ధర్మములుఁ
బెక్కువతోఁ జేసి పెంపు గైకొంటి;
గురులఁబూజించితి; గురులు నా వలనఁ
గరుణ సాలమి ధర్మకార్యంబు [5]నిలిచెఁ;
బౌరుషంబది దైవబలము లేకున్న
నేరమి వాటించు; నిక్కువం బరయ.
నే విధంబునైన[6]నీవు నా పాలి
దైవమై రక్షింపఁదగుదు [7]గా కనఘ!"
యనిన విశ్వామిత్రుఁడతని వీక్షించి:
"జననాథ! నీవింక [8]సంతాప ముడుగు;
దీనునిఁజేపట్టితిని; త్రిశుద్ధిగను
మౌనుల రప్పించి మఖము సేయించి
దేహంబుతోడనే తివిఱి నీ పలుక
పోహంబు గాకుండఁబుచ్చెద దివికి;
విను, నిన్నుఁబరమపవిత్రుఁగావింతు."
నని పల్కి శిష్యులనందఱఁ జూచి:
"మునుకొని మీ రెల్లమునుల ఋత్విజుల
గొనిరండు వెసఁద్రిశంకునియాగమునకు."
నని నియోగించిన నట్ల వారరిగి
మునివరేణ్యులనెల్ల మొగిఁదోడుకొనుచుఁ
గదియ విశ్వామిత్రుకడ కేఁగుదెంచి
"ముదమంద ననఘాత్మ! మునులదెచ్చితిమి;
రారు వసిష్ఠనాశ్రమ[9]మువారెల్ల;
వారలు దక్కంగ వచ్చిరందఱును.
[10]ఆ వసిష్ఠనిపుత్త్రులాడిరి గొన్ని;
[11]యా వాక్యములు విను."మంచు వారనిరి:
"మతి విచారింపక మఖము సేయించు
నతఁడు రాజట! మాలఁడట సేయువాఁడు
చండాలుమఖమున సకల [12]మునీంద్రు
లుండి భోజనము లే యుక్తిఁజేసెదరు?
ఆడ కే మొగముల నర్థివచ్చెదరు
వేడుక సురలు హవిర్భాగములకుఁ?
బరగ విశ్వామిత్రపాలితుండైన
నరుఁడెట్లు పొందెడు నాకలోకంబు?
విన విస్మయం!"బని వెలయ దూషించి
రనిన విశ్వామిత్రుఁడగ్నియై మండి:
"కడునిష్ఠఁదప మిట్లు గావించునన్ను
నడరి దూషించుపాపాత్ము లందఱును
నూతనగతి నేడునూఱు[13]వేలేండ్లు
భాతిగాఁగ్రవ్యాదభావంబుఁ దాల్చి
మానుగా శునకాదిమాంసముల్ దినుచు
హీనులై చరియింపనిమ్ము లోకముల;

1.నాచేసెద. 2.నొనరింపు. 3.నా మాటకొగిబొంకులేదు. 4.నేను బాటింతు, నెపుడు. 5.దప్పె. 6.నింక. 7.నీవనఘ. 8.సంతోషమొందు. 9.వాసులెల్ల, వాసులైన–వారు దక్కఁగనున్న వారెల్లవచ్చి, రావసిష్ఠుని.. 10.అని. 11.వినుఁడుతద్వచనముల్ విశదంబుగాఁగ. 12.భూసురులు–నుండి. 13.జన్మములు.

నసమున నన్నాడు నా మహోదయుఁడు
వసుధ నిషాదుఁడై [1]వర్తింపనిమ్ము."
అని శపియించి సంయముల నీక్షించి:
"మునులార! యీ రాజముఖ్యుఁద్రిశంకు
[2]నున్నతకులశీలు నురుకీర్తిలోలు
సన్నుతధర్మజ్ఞు సత్యప్రతిజ్ఞుఁ
గ్రతువుసేయింపుఁడు గాత్రంబుతోడ
నితఁడింద్రపురి [3]కేఁగ నిరవొప్ప."ననిన
నా ఋషిమాటల కఖిలసంయములు
దారు విచారించి తమలోన ననిరి:
"గాధిసూనునిమాట గాదంటిమేనిఁ
గ్రోధించి శపియించు ఘోరవాక్యములఁ;
గాన చేయింతము క్రతువు గౌశికుఁడు
మానుగాఁజెప్పిన మహితమార్గమున."
నని పల్కి మునులెల్ల నధ్వరకర్మ
మొనరింప[4]మంత్రప్రయోగాదు లమర
నా గాధితనయుండు యాజకుండగుచు
యాగభాగములకు నమరులఁబిలిచెఁ.
బిలిచిన"రా."మంచుఁ బేరెలుంగెత్తి
పలికిరి సుర. లటు పలుకఁగౌశికుఁడు
దిశల రోషానల[5]దీప్తులు నిగుడఁ
గుశపవిత్రము చేతఁగొని స్రువంబెత్తి:
"నాకేంద్రలోకంబునకుఁద్రిశంకుండ,
నీ కోరినట్ల నే నిన్నుఁబుచ్చెదను;
నడరంగ నే బాల్యమాదిగా నియతి
విడువక తపము గావించితినేని
బొందితోడనెకూడఁబోయి స్వర్గంబు
నందుము పొ."మ్మన్ననతఁడు వోపుటయుఁ
"జండాలుఁడవు నీవు; స్వర్గంబునందు
నుండనీ."నని యింద్రుఁడు దరిత్రోచుటయుఁ
గడఁక"విశ్వామిత్ర,కావవే."యనుచు
వడిఁదలక్రిందుగా వచ్చుచుఁబలుక:
శరణార్థియగు నా త్రిశంకునిఁజూచి
కరుణావిధేయుఁడై గాధినందనుఁడు:
"జననాథ! నీ వాకసమునందె నిలువు."
మని పల్కి నిలుపుచు నట[6]దక్షిణమున
నలుకఁద్రిశంకున కమరేంద్రుతోడి
చలమున వేఱొక్కస్వర్గంబు సేసి
లలి నందు సప్తర్షులను దారకముల
నలవడఁబుట్టించి యానాకమునకు
వేఱు దేవతలఁగావింప, నింద్రునకు
మాఱింద్రుఁగల్పింప మదిఁదలంచుటయుఁ
జాల భీతిల్లుచు సంయముల్ సురలు
నోలి విశ్వామిత్రునొద్దకు వచ్చి:
"యిలలోన మునినాథ! యీ త్రిశంకుండు
దలపోయ గురుశాపదగ్ధుండు గాన
తగ నాకముననుండఁదగ." దన్నమాట
దగవుగాఁగొని గాధితనయుండువలికె:
"సురలార!'యీత[7]ఁడు సురలోకమునకు
[8]నరిగెడు మేనితో'నని పల్కినాఁడ;

1. వర్తించుఁగాక. 2.నున్నతగుణలోలు(శీలు) నురుదానశీలు (లోలు). 3.కేగు. 4.శాస్త్ర.. 5.దృష్టులు. 6.తత్క్షణమున. 7.ని. 8. నరిగింతు, నరుగుము.

నా మాట నిజముగా నౌట కీ నాక
మీ మహీనాథున కిట సెల్లనిండు;
ప్రభ నొప్ప లోకముల్ పరగునందాఁక
నభమునఁబొల్చు నీ నక్షత్రపంక్తిఁ
గలసి యచ్చరవీథి కంటెను మీఁదఁ
దొలఁగని తేజంబుతో వెలుఁగొంది
బృందారకస్ఫూర్తిఁబెంపొంది శిరము
క్రిందై త్రిశంకుండు కృతపుణ్యుఁడగుచుఁ
గరమొప్ప నీ తారకంబులనడుమ
నురుతరకీర్తిమై నుండనిం." దనిన
ననుమతింపుచు నప్పు డా యనుగ్రహముఁ
గొనియాడి ముని వీడుకొని సురల్ మునులు
లలి నిజస్థానంబులకు నేఁగి; రంత,
నెలమిఁగౌశికుఁడు మునీంద్రులఁజూచి:
"యిమ్ముగా దిటమీఁద[1]నిది దపంబునకు;
సమ్మర్ద మిక్కడ సాలంగఁగలిగె;
మునులార!మనమింక ముదము సిత్తమునఁ
దనరనొందెడకుఁబో[2]దందురం."దనుచు
గడఁక నక్కడ వాసి కదలి విశాల
కడ కేఁగి యందుఁబుష్కరతీర్థమునను
అంబుఫలాహారి యగుచుఁ బెక్కేండ్లు
పంబిననిష్ఠఁ దపంబు గావింప
నంబరీషుం డయోధ్యాపుర విభుఁడు
శంబరరిపుమూర్తిసముఁడట్టియెడను
వెలయంగఁగ్రతువు గావింపంగఁబూని
బలభేదిచే యాగపశువుఁ గోల్పోయి
యరసి లేకున్నఁబ్రాయశ్చిత్తవిధికి
నరపశు వడుగుచు నానాశ్రమముల
భృగుతుంగమునయందుఁ బృథుతపోనిష్ఠఁ
దగ నున్నరుచికునొద్దకుఁబోయిమ్రొక్కి:
"కరుణాఢ్య!యేను యాగము సేయఁబూని
పరికింపనేరక పశువుఁగోల్పడితిఁ;
గొనకొని యొకలక్షగోవుల నిత్తుఁ;
గొని [3]నాకుఁబశువుగాఁగొడుకు నీ వయ్య."
నావుడు [4]నతఁ:డేను నా పెద్దకొడుకు
పై వేడ్కసేయుదుఁ; బశువుగా నీను."
నావుడు మునిపత్ని: "నా పిన్నకొడుకు
పై వేడ్కసేయుదుఁ; బశువుగా నీను."
అని పూని యిరువురు నాడు వాక్యములు
విని శునశ్శేపుఁ డుర్వీపాలుఁజూచి:
"తనపెద్దకొడుకు మాతండ్రి వాటించుఁ;
దనపిన్నకొడుకు మా తల్లి వాటించు;
వారేల నీ? కేనువచ్చెద; నన్నుఁ
గోరి వారికి నిమ్ము గో సహస్రములు."
ననిన నట్ల యొనర్చి యమ్మునిపుత్త్రుఁ
గొని రథంబెక్కించుకొని శీఘ్రవృత్తి
జననాథుఁడెంతయు సంతోషమొప్పఁ
జనిచని పుష్కరాశ్రమభూమి విడిసె.
నచట శునశ్శేపుఁడతి తపోనిష్ఠ
నచలుఁడై యున్న విశ్వామిత్రుఁగాంచి
తన మేనమామ యాతఁడు గాన ప్రేమ
ననలొత్త రచితప్రణాముఁడై పలికె:

1. నీ దక్షిణమున. 2.బోదమురండటంచు. 3.యాగపశువు... నాకిమ్మ. 4. నాతఁడు, నతఁ డెంత.

"ననుఁదల్లిదండ్రు లీ నరవరాగ్రణికి
ననఘాత్మ!పశువుగా నమ్మి పొమ్మనిరి.
చెలువొంద నీ రాజు సేయుజన్నంబు
ఫలియింపఁజేసి నా ప్రాణము ల్గావు;
తల్లియుఁదండ్రియు దైవంబు గురువు
నెల్ల [1]చుట్టములు నా కీవేళ నీవ."
యని [2]దైన్యపడఁగ విశ్వా[3]మిత్రమౌని
దన తనూభవుల నందఱఁజూచి పలికెఁ:
"బ్రాకటంబుగఁదమపరలోకమునకు
నైక దా సుతులఁబుణ్యాత్ములు [4]గంద్రు.
పరలోక మిదియ నా పాలికి; నన్ను
శరణంబు [5]సొచ్చు నీ సంయమిసుతుఁడు;
ఇతఁడు నా మేనల్లుఁ;డితని రక్షింపుఁ;
డితనికై ప్రాణంబు లిందు మీరొకరుఁ;
డడిగెద మి."మ్మన్న నటు సేయఁగొడుకు
లొడఁబడకున్న నత్యుగ్రుఁడై [6]కినిసి:
"శునకమాంసముఁ[7]దించు స్రుక్కి వేయేఁడు
లనుభవింపుఁడు దుఃఖ"మని శాపమిచ్చి
కౌశికుఁ డత్యంత కారుణ్యబుద్ధి
నా శునశ్శేపు నొయ్యనఁజేరఁబిల్చి:
"యేను మంత్రములు రెండిచ్చెద[8]నీకు;
వాని ననుష్ఠింపు వదలక నీవు;
అవి నిన్ను రక్షించు; నంబరీషునకు
సవనతంత్రంబెల్ల సఫలంబు సేయు."
ననిచెప్పి మంత్రంబు లారెండు నిచ్చె;
ననుపమభక్తితో నతఁడుఁగైకొనియె.
మఱునాఁడు వచ్చి యమ్మనుజవల్లభుఁడు
వఱలెడు నిజయజ్ఞవాటంబు సొచ్చి
విశసింపఁబూని యవ్విమలాత్ముఁదెచ్చి
పశుపూజసేసి యూపమున బంధించె.
నంత[9]నా మునిపుత్త్రుఁడా మంత్రయుగము
శాంతుఁడై[10]జపియించి చలియింప[11]కున్న
నచటికి[12]దేవేంద్రుఁ డర్థితో వచ్చి
సుచరిత్రుఁడంబరీషుఁడు భక్తిఁజేయు
క్రతువుఁబూర్ణము సేసి కడనున్నరుచికు
సుతుఁజిరాయువుఁజేసి సురలతోఁ[13]జనియె.
నరుదైనతపమున నంత వేయేఁడు
లరిగిన బ్రహ్మ, విశ్వామిత్రుఁగదిసి:
"నీకు ఋషిత్వంబు నీ తపశ్శక్తిఁ
జేకూరె."నని యొప్పఁజెప్పి విచ్చేసె.
నంతటఁదనియక యత్యుగ్రతపము
సంతతనియతితోఁజలుపుచు నుండఁ
గామరూపము లీలఁ గైకొననేర్చు
కామునిబాణంబు కమనీయకంబు
చెలువంద నప్సరస్ స్త్రీమూర్తిఁదాల్చి
మెలఁగెడుగతి దోప మేనక యపుడు

1.చందముల. 2.దీనుఁడగుచు (డైన), దైన్యమొంద. 3.మిత్రుఁడెలమిఁ. 4.గనుట. 5.వేఁడె. 6.మండి. 7.దిని. 8.ఁబ్రీతి. 9.శునశ్శేఫు... జపము. 10.చేయుచుఁజ .11. కుండె. 12.కింద్రోపేంద్రులాదిగా సురలు (లర్థితోవచ్చి)- సుచరిత్రు నంబరీషుని జేరవచ్చి (బిలిచి). 13 జనిరి.

[1]లలితయౌవనకళాలావణ్య [2]మొప్ప
జలకేళిఁదేల నా సతిజాఱుకొప్పుఁ?
జికిలిచూపులు నునుఁజెక్కులు ముద్దు
మొకముఁగెంపులమోవి మొలకనవ్వులును
బొంగారుకుచకుంభములుఁబదార్వన్నె
బంగారుపొడిరాలు బాహుమూలములుఁ
జిన్నారి నూఁగారు సింగంపుఁగౌనుఁ
బొన్నపూపొక్కిలిఁ బొదలెడిపిఱుఁదు
లూరులతీరు నోరూరఁగాఁ జూచి
పేరువాఁడి మరుండు పెళపెళ నార్వ
ధ్యానంబు మౌనంబుఁదపముఁబోకార్చి
మేనఁగళల్ గ్రమ్మ మేనకఁజూచి:
"నన్నుఁ[3]గాయజుకేళి నలినాక్షి! పొందు."
మన్న [4]నామాటకు నంగీకరించి
పది[5]యేండ్లు మదిసోలి భావజుకేళి
సదమదంబుగ సౌఖ్యసరసిఁదేలించె.
[6]నంత విశ్వామిత్రుఁడంతరంగమున
నెంతయుఁజింతించి యిదియెల్లఁదెలిసి
'నా తపోవిఘ్నంబునకునై నిలింపు
లీ తలోదరిఁబుచ్చు; టెఱిఁగితి.'ననుచు
సురలోకమునకు నా సుదతి వీడ్కొలిపి
పరగంగ నుత్తరపర్వతంబునకు
నరిగి కాముని గెల్తు ననువిచారమున
నరుదార[7]వేయేఁడు లతిఘోరతపము
కౌశికీతీరంబుఁ[8]గదిసి యచ్చోట
నా శైలవనభూమి నతినిష్ఠఁ జలుప
నమరులు భీతిల్లి యజునితో ననిరి:
"కమలజ! నీచేత గాధినందనుఁడు
పరగ మహర్షి యన్పలుకున కర్హుఁ;
డరయంగనిటమీఁద."ననిన బ్రహ్మయును
జనుదెంచి యెంతయు సంతోషమంది
కనుఁగొని కౌశికుఁగరమర్థిఁబలికె:
"నీవు మహర్షివై నెగడులోకముల."
నావుడు నమ్మునినాథుండు వలికె:
"నీరజాసన! నన్ను నీవు నీ చిత్త
మారంగ బ్రహ్మర్షి వన్నంతదాఁకఁ
జరియింతుఁడు"మన్న:"జరియింపు"మనుచు
నరవిందభవుఁడేఁగె;నంతఁగౌశికుఁడు
బ్రహ్మదేవుఁడు వోవఁ"బరమపావనత
బ్రహ్మర్షి[9]తన మేను బడసెద."ననుచు

1. నెలమి జలక్రీడకేతెంచి పొలయ– నలరి విశ్వామిత్రుఁడంతరంగమున (డాలేమఁజూచి),వలరాజు వలఁజిక్కి వలనేది పలికె (యలివేణిఁబలికె) నన్నుఁగామాతురు నలినాక్షి, పొందు – మన్న యా మాటకు నౌఁగాకయనుచు. 2.గణ్య. 3.గామాతురు. 4.యాతనిమాట కంగీకరించి. 5.యేఁడు లందుండి భావజక్రీడ– ముదమునొందించె నా ముని నా లతాంగి. 6.మఱి వివేకము పూని మౌనియెంతేని – దఱుఁగని తన తపోధనము వోవుటకుఁ, బరితపించుచు మదిఁ, బదిలంబు సేసి– సురలోకమునకు నా సుదతి వీడ్కొలిపి, ఇంద్రుని యత్నంబు లివి యని తెలిసి, యింద్రియజయ సిద్ధియేఁగాంతుననుచు, శీతాద్రి కరిగి కౌశికిచెంతఁజేరి – యా తపంబుననుమహాతపంబపుడు, వర్షముల్ పెక్కైన వచ్చి విరించి –హర్షించి నీవు మహర్షివై తనిన, నీరజాసన... 7.ఁదపమున నంత వేయేండ్లు. 8.గదిసినచోట. 9.పద.

[1]నాహారములు మాని యతినిష్ఠ నూర్ధ్వ
బాహుఁడై మఱి వాయుభక్షుఁడై నిలిచి
[2]పనివడి వేసవిఁబంచాగ్ని మధ్య
మున వానకాల మిమ్ముల బట్టబయల
మంచుకాలంబున మడుఁగులయందు
నంచితగతిఁ జేసె నత్యుగ్రతపము.
నీ భంగి వేయేఁడు లేఁగినపిదప
సౌభాగ్యవతి రంభ జంభారి సూచి:
"యెలమిమై దేవతాహితకార్య మొకటి
చెలువార నీకు నేఁ జెప్పెద వినుము:
కామగోచరుఁజేసి కౌశికుఁదపము
వామలోచన! నీవు వారింపు." మనిన:
"నాకేశ! కోపించి నన్ను శపించు
నా కౌశికుఁడు;[3]సైఁపఁ; డటుగాన వెఱతుఁ;
గ్రూరతపంబుఁగైకొనియున్న యతనిఁ
జేర నా తరమె? శచీనాథ! నీకు
మ్రొక్కెద; నమ్మహామూర్ఖునిదిక్కు
నిక్కి చూడఁగ నోప; నీ పాద మాన;
యెఱిఁగియెఱింగి తా రెట్టివెంగలులుఁ
గొఱవితోఁదలఁగోఁకుకొనువారు గలరె?"
[4]యనిపల్క నారంభ ననిమిషేంద్రుండు
గనుగొని: "నీకేల? కమలాక్షి!వెఱవఁ.
గుసుమాయుధుఁడు గండుగోయిలల్దాను
నెసకంబు దోడుగా నేతెంచు."ననిన
నడతీగ కైవడి నవ విలాసంబు
లదర విశ్వామిత్రునాశ్రమంబునకు
రాయంచనడపున రంభ యేతెంచి
కోయిల గూయంగఁగుసుమాస్త్రుఁడేయఁ
గడునొప్పఁబాడుచుఁ గదియఁగౌశికుఁడు
పడఁతుక నింద్రుఁడు పంచు టెఱింగి
"పదివేలవర్షముల్ పాషాణ భావ
మొదవంగఁగైకొనియుండి యా పిదప,
నురుతపోనిధియైన యొక విప్రువలన
సరసిజానన! పొందు శాపమోక్షణము."
అని పల్కఁబాషాణమయ్యె నా రంభ;
మనసిజుండును నేఁగె మది భీతినొంది.
తన తపమొక్కింత దఱిగిన నెఱిఁగి
తనలోన నగ్గాధితనయుఁ డూహించి.
"[5]అపుడు కామంబుననడఁగె నా తపము;
ఇపుడు క్రోధంబున కిచ్చితి."ననుచు

1. ఊరుపువుచ్చక యూర్ధ్వబాహుండు –మారుతాహారుండు మౌనియు నగుచు. 2. మండు వేసవి నగ్నిమధ్యంబునందు– పుండువంటిచలిని పుక్కిటి బంటి, జలములో బయట వర్షాసమయ మున – నిలిచి తపం బతినిష్ఠఁగావించె, నంత నా తపమున కమరవల్లభుఁడు – చింతింపుచును రంభఁజేరంగఁ బిలిచి, యెలమి. 3.క్రూరు. 4. యన విని యింత భయంబేల (ని) నీకు– మన సిజమాధవుల్ మఱిసహాయముగ, వత్తురు చనుమన్న వనితయు నతని – చిత్తమెఱింగి చెచ్చెర భూమి కరిగె, గాధిసూనుండున్న ఘనతపోవనము – మాధవమన్మథుల్ మఱిసహాయముగ (ధమలయ సమీర), కీరకోకిలసుధాకిరణ (సమాకీర్ణ) మయూర – శారికానిజసఖీసహితయై సొచ్చి, యా రంభయును మనోహరలాస్యగరిమ (మునకు) – నారంభమొనరింప నలిగి కౌశికుఁడు, పదివేల.. 5.అచ్చెరువుగ నిరాహారుడై యూర్పు– పుచ్చక మౌనంబు పూని చిత్తమున– విజితేంద్రి...

మదిలోన వగచి:"కామంబుఁగ్రోధంబు
వదలి నిరాహారవంతుఁడై [1]నియతి
విజితేంద్రియుండునై వేయువత్సరము
లజుఁడు మెచ్చఁగఁదపంబతినిష్ఠఁజేసి
అనయంబు బ్రహ్మర్షి ననిపించుకొందు,
ననియుత్తరమువాసియటతూర్పు[2]దెసకు
నెనసి వెండియును దేవేంద్రుండుసేయు
ఘనవిఘ్నకోట్లకుఁగలఁగక నిలిచి
యరుదెంచి యంత సిద్ధాశ్రమభూమి
నురుఘోరతపముసేయుచు నుండఁదొడఁగె
వరతపోనియతిమై వర్షసహస్ర
మరుగఁబారణ సేయనని[3]యున్నచోట[4]
బలభేది [5]కపటంబుఁ[6]బాఱుఁడై వచ్చి
నిలిచి గ్రాసము వేఁడ[7]నెమ్మితో నిచ్చె;
నా యమరాధీశుఁడడరి భోజనము
సేయుచో నన్నంబు శేషింపకున్న
మఱియును వేయేండ్లు మౌనియై నిలిచి
తఱుఁగని నిష్ఠతోఁదప మాచరింప
నప్పుడమ్మునినాథు నౌఁదలఁబుట్టి
కప్పె లోకముల నుత్కటమైన పొగలు;
కలఁగెఁబయోనిధుల్; గంపించెధరణి;
కులగిరుల్ గదలె; దిక్కులు [8]వ్రక్కలయ్యె;
నమరులు గంధర్వులఖిలసంయములుఁ
గమలగర్భుని భక్తిఁగని మ్రొక్కియనిరి:
"ఆయతచిత్తుఁడై యత్యుగ్రతపము
సేయు[9]చునున్నాఁడు సెలఁగి కౌశికుఁడు;
అతనిమనోరథం బర్థి [10]సిద్ధింప
మతి[11]నిచ్చి తపమింక మానుపకున్న
ననఘ! విశ్వామిత్రు నత్యుగ్రమైన
ఘనతపోవహ్నిచేఁగాలు లోకమ్ము."
లనవుడు వారితో నప్పుడ కదలి
వనజాసనుఁడు వచ్చి వరదుఁడై నిలిచి:
"వినుము[12]విశ్వామిత్ర!విపరీతతపము
పనిలేదు చాలింపు; బ్రహ్మర్షివైతి."
వనినఁగౌశికుఁడు బ్రహ్మాదిదేవతలఁ
గనుఁగొని పల్కె నక్కజమైన భక్తి:
"బ్రహ్మర్షి [13]తన మేను పడసితినేని
బ్రహ్మపుత్త్రుఁడు లోకపావనమూర్తి
చిరపుణ్యరాశి వసిష్ఠుండు వచ్చి
యరసి నన్ బ్రహ్మర్షి [14]వనకున్న నమ్మ."
ననిన వసిష్ఠుని నబ్జసంభవుఁడు
[15]ననిమిషులును బిల్వనతఁడేఁగుదెంచి:
"బలితంపుఁదపమున బ్రహ్మర్షివైతి;
తెలిసితి; మిందు సందేహంబు[16]వలదు.

1.నిలిచి. 2.దెసను. 3.యిచ్చఁదలఁచి. 4.నివ్వరిబియ్యంబు నెఱినెఱిఁ దెచ్చి – యవ్వి యన్నియుఁ బాకయత్నంబుసేసి, ఆరయ దేవతార్హణము గావించి – వారక భుజియింపఁ, వడిఁదలంచుటయు, బలభేది... 5.యొక ముదిబాప. 6. బ్రాహ్మ (బాప)ఁడై. 7.నిచ్చె నాతనికి, నియతితో నిచ్చె. 8.వ్రయ్య. 9.చున్నాఁడు కౌశికుఁడుర్విమీఁద. 10.దీపింపఁ, నిప్పించి. 11.మెచ్చి. 12. కౌశిక యింకఁ (త) (యిట్టి). 13.పద, (ఋషిత్వమేఁ బడసితి). 14. యన. 15. ననిమిషుల్ పిలిపింప నపు. 16. లేదు.

ముదమొప్పఁజను."మన్న మునివసిష్ఠునకుఁ
బదిలుఁడైమ్రొక్కి సద్భక్తిఁ బూజించె.
నంత విశ్వామిత్రు నఖిలదేవతలు
నెంతయు దీవించి యేఁగిరి దివికి.
నా రూఢపదుఁడు విశ్వామిత్రుమహిమ
లారయ నిట్టిమహాద్భుత క్రమము."
లని పల్క రఘురాముఁడాలక్ష్మణుండు
జనకాదులగు సభాసదులు మోదిలిరి.
'ఇల్లడ జనకునియింట నుగ్రాక్షుఁ
డెల్లరు నెఱుఁగ మున్నిడిన చాపంబు
కడఁకమై విఱిచి రాఘవుఁడేపు మిగిలి
కడుమోదమున సీతఁగైకొను నెల్లి.'
యని రసాతలమున కంతయుఁజెప్పఁ
జనినచందమున భాస్కరుఁడస్తమించె.
జనకు వీడ్కొని గాధిసంభవుఁడొక్క
యునికిపట్టున రామయుక్తుఁడై యుండె.
ననుపమప్రీతిమై నా రాత్రి గడపి
యినుపొడుపున నిత్యకృత్యముల్ దీర్చి
జనకుచెంతకు రామసహితుఁడైపోయి
యనియె విశ్వామిత్రుఁడందఱు వినఁగ:
"నినకోటిసమతేజు లీ దివ్యమూర్తు
లనఘకీర్తులు వీ రనన్యగోచరులు;
ఈ పుణ్య ధనులు నీ యింట నున్నట్టి
చాపంబు సూడంగఁజనుదెంచినారు;

శివధనుర్వృత్తాంతము

ఆ విల్లుఁదెప్పింపు." మనవుడు, జనక
భూవరుండప్పు డద్భుతమంది పలికె:
"భవుఁ డంధకాసుర భస్మాసురాది
దివిజారివరుల మర్దించె నా వింట;
విపులకోపాటోపవిభవుఁడై భవుఁడు
త్రిపురదుర్గములు సాధించె నా వింట;
నుల్లోకుఁడై రుద్రుఁ డుగ్రదానవులఁ
దొల్లి యనేకులఁద్రుంచె నా వింట;
నా వింట మఱి దక్షయాగంబు నాఁడు
దేవేంద్రముఖ్యులఁ ద్రిదశులఁదోలి
నియతాత్మ! మాతాత నిమిచక్రవర్తి
కయ నయాన్వితునకు నాఱవతరము
నగు దేవరాతుచే హరుఁడిచ్చెఁదొల్లి
యగణితబలమైన యా విల్లుఁబిదప;
నదియాదిగానుండు ననఘ! మా యింట
విదితమై యా విల్లు వినుతుల నొప్పి.
జన్నంబు గావింప సమకట్టి యేను
సన్నుతనియతి భూస్థలిశుద్ధికొఱకుఁ
గ్రతుశాల దున్న నాఁగటిచాలిలోన
నతివ యొక్కతె వుట్టె నాశ్చర్యలీలఁ.
బ్రీతితో సీత యన్‌పేరొప్పఁ బెట్టి
యాతన్వి నాకూఁతురని పెంచుచుండ;
నిల వసంతంబున నెలదీగఁబోలి
నలినారికళఁ బోలి నానాఁటఁ బొదలి
యింతయై యంతయై యెలజవ్వనమున
వింతగా నా యింతి వెలయుట దెలిసి

తలకొని తరుణికై ధరణివల్లభులు
బలియులై యేతెంచి పడుచును దమకు
నడిగిన వారల కంటి నేనప్పు:
"దుదురాజబింబాస్య కుంకువగాఁగ
హరునివిల్లున్నది; యతిసత్త్వయుక్తిఁ
బెరిగి యేతెంచి మోపెట్టినఁజాలు;
నతనికి నాకూఁతు నబ్జాక్షి నిత్తు
నతిమోదమున."నన్న నా నరేశ్వరులు
నెత్తినకడఁకతో నేతెంచి చాప
మెత్త నోపకపోదు రెందఱేనియును.
ధనువెత్తఁ జాలని ధరణీశులెల్లఁ
దనరారు సిగ్గునఁ దలలెత్త లేక:
"కూఁతునిచ్చెదనంచుఁ గోదండమొకటి
బ్రాఁతిగా నెపమిడి భంగించె మనల
జనకు; డాతని నింక సకలయత్నముల
నని సేసి సాధింత."మని విచారించి,
చనుదెంచి కోటపై సంవత్సరంబు
ఘనసైన్యములతోడఁగడిమిమై విడియఁ
దగ మున్ను గూర్చినధాన్యాదులెల్ల
నొగిఁదీఱఁ మదిలోన నొకటి సింతించి
వడిఁదేవతలఁగొల్చి వారిచే నేను
బడసినచతురంగబలముఁ గైకొనుచు
విడిసినబలముపై వీఁకతో నడవఁ
దొడరఁజాలక భీతితోఁగొందఱురుగఁ
గొందఱు మా తోడ ఘోరాజిఁబెనఁగి
చిందఱవందఱై చెడిపోయి రోడి;
యక్కజమగుశక్తి నా విల్లు రాముఁ
డెక్కువెట్టిన గూఁతు నిచ్చెద." ననుచు

శివధనుర్భంజనము

[1]"విల్లున్న మందస వేగఁదెం."దనుచు
బల్లిదులగువారిఁ బదివేలఁబనిచె
నది లోహమయమును నత్యాయతంబు
విదితాష్టచక్రంబు విపులంబునగుచు
నమరెడుమందస యా వింటితోడఁ
దమతమసత్త్వముల్ దలకొన వారుఁ
గనకాద్రితోఁగూడఁగమలజాండంబుఁ
గొనివచ్చుగతిఁ[2]ద్రోచికొనివచ్చి దాని
సభలోన నునుపంగ జనకభూవిభుఁడు
శుభమూర్తి నా గాధిసుతుని వీక్షించి:
"కిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ రాక్షసప్రవరులెవ్వరును
ఎక్కువెట్టఁగఁ జాల రీ చాప మనినఁ
దక్కిన నరులకుఁ దలఁపంగఁదరమె?
కౌశిక!రామలక్ష్మణులకుఁజూపు
మీ శరాసన." మన్న నెలమి నమ్మౌని

---

1. ననుచు నచ్చటనున్న యలఘుసత్త్వులను – గనుఁగొని జనకుండు ఘనులార! మీరు, విల్లు మందసముతో వేగ దెండనుచు. 2. మోచికొని, నీడ్చికొని.

రామచంద్రునిఁజూచి: "రఘు[1]వీర!వత్స!
యీ మహాధనువెత్తి యెక్కిడితివియు."[2]
మనియిట్లు మునివరుఁ డానతిచ్చినను
మనువంశతిల[3]కుండు మందస దెఱచి
ధరణిభరంబెల్లఁ దనమీఁదఁ బెట్టి
చిరనిద్రఁ[4]బడియున్న శేషాహియనఁగఁ,
గాలమేఘములోనఁ గదలక రుచులు
దూలక పొలుచువిద్యుద్దండ మనఁగ
నిరుపమాకారత నిండారి యందుఁ
గరమొప్పు విల్లెత్తి గవుసెన దిగిచి
గర్వించి తను[5]దివ్వఁగడఁగి యేతెంచు
నుర్వీశబలము లాహుతులుగా మ్రింగి
యరుణరత్నప్రభలను మంటలొలుకఁ
బెరుగుచు నిలుచున్న పెనుఁజిచ్చువోలె
నక్కజంబగు చాప మవలీల రాముఁ
డెక్కువెట్టుచు నుండ నెఱిఁగి కౌశికుఁడు:
"హరునిచాపము రాముఁడతిసత్త్వయుక్తిఁ
బెరిగి నేఁ డిదె యెక్కుపెట్టుచున్నాఁడు:
అదరకు భూదేవి! యాత్మలో నీవు;
చెదరి చలింపకు శేషాహి! నీవు;
కడఁక ధరింపుము కమఠేంద్ర! నీవు;
కడు నేమరకుఁడు దిక్కరులార! మీరు;
గడగడవడఁకకు కమలబాంధవుఁడ!
జడియకుఁడీ జంతుసంతతులార!
యనియనిపల్కుచో నా మేటివిల్లు
గొనయమెక్కించి కైకొనక రాఘవుఁడు
తన బాహుసత్త్వంబు దర్పంబు మెఱసి
జనకుతో ననియె నా చాపంబు సూపి:
"యిది చాలఁజులకన; యిది చాలఁబ్రాఁత;
యిదిచాల[6]నిస్సార; మిది చాల నలఁతి;
తెగగొన నిలువదు; దీని నా యెదురఁ
బొగడితి పలుమాఱు భూపాల!"యనుచు
సురలు[7]ఖేచరులు భూసురులఁగిన్నరులు
నరులును నృపవరుల్ నలిఁబర్వి చూడ
నెడపక తన జయంబెల్లెడఁ జాటు
వడువున విలుగుణధ్వని [8]సెలంగించి
సీతగుణంబులు సెవి సోఁకె ననఁగఁ
జేతివింటిగుణంబు సెవి సోఁకఁదిగిచి.
వడి రక్కసులపట్టు వదలె నన్నట్టు
పిడి [9]పట్టు వదలినఁబెటిలి పేడెత్తి
పెళపెళధ్వనులును బెటపెట ధ్వనులుఁ
గలయ దిక్కులఁబర్వఁగా విల్లు విఱిగె.
విఱిగె రాజన్యుల [10]విపులమానములు;
పఱియలువాఱె భూభాగమంతయును;
[11]చిదిసె దిగ్గజములు; శేషాహిమ్రొగ్గె
బెదరె భూతములుఁ; గంపించె లోకములు;
జనకుఁడు రామలక్ష్మణులును గాధి
తనయుండు నొగిఁదక్కఁదక్కినవారు

1. వంశవర్య. 2.మాది వరాహమై యవలీలఁగోఱ–మేదినీతలమెత్తి మెఱసిన నీకుఁ, దనర నీ విల్లెంత దలపోయ ననిన– మనువంశ... 3.కంబు. 4. సుఖియించు. 5.నెత్తఁ;దివ్య. 6.నిస్సత్వ. 7.ఖేచరులునుసొరిదిఁ. 8.చేసిచెలఁగి. 9.కట్టు. 10.వీపులునభము (విపులసత్త్వములు)– పఱియలువారె భూభాగంబు వగిలె. 11. చెదరె.

బిట్టుల్కి మూర్ఛిల్లి పృథివిపైఁబడిరి
నెట్టనఁబొడము నా నిష్ఠురధ్వనికి.
జనకభూవరుఁడంత సంతోషమంది
ఘనవిస్మయముతోడఁగౌశికుఁజూచి:
"నామాట దప్పక నా ముద్దుఁగూఁతు
నీ మహితాత్మున కిచ్చెద నింకఁ

దశరథాహ్వానము

దడయక పెండ్లికై దశరథాధీశుఁ
గడుసమ్మదమున నిక్కడికి రావింతు."
నని దశరథునకు నత్తెఱంగెల్ల
వినుపించి తోడ్తేర వేడ్కతో నపుడు
తన యాప్తమంత్రులఁదడయక పనుపఁ
బనిపూనివారుఁ దత్పరబుద్ధి నేఁగి
జవనాశ్వములమీఁద సాకేతపురికి
దివసత్రయమున కేతెంచి వేగమునఁ
దనయులసేమంబుఁ దలపోసి పోసి
వనరుచు నున్న యా వసుధేశుఁగాంచి
వినతులై జనకభూవిభుఁ డంపినట్టి
జననుతవస్తువుల్ సన్నిధిఁబెట్టి:
"నీకుమారుఁడు శౌర్యనిధి రామచంద్రుఁ
డా కౌశికుని యాగమర్థి రక్షించి
జనకుజన్నముఁజూడఁజనుదెంచి యందు
మునులు రాజన్యులు ముదముతోఁజూడ
ధర సురాసురులకు ధరియింపరాని
హరువిల్లు మోపెట్టి యవలీల విఱిచె;
విఱిచిన జనకభూవిభుఁ డిచ్చె సీత
నఱలేక తన కూఁతు నా రాఘవునకుఁ;
బ్రియమారఁబెండ్లికై పిల్వఁబుత్తెంచె;
రయమున విచ్చేయు రాజన్యతిలక!"
యనవుడుఁ దనమది నానందమంది
జనపతి పెండ్లికిఁజాటింపఁ బనిచి
ఘనరత్నభూషణకనకాంబరములు
జనకుమంత్రులకు నుత్సవమొప్ప నిచ్చి
యారంగఁ గులగురుఁడైన వసిష్ఠ
ధీరాత్ముఁడగు వామదేవు జాబాలి
ఘనునిఁగశ్యపుని మార్కండేయు మహిమఁ
దనరుకాత్యాయనుఁ దనయమాత్యులను
నిమ్ములఁబిలిపించి యింపారఁబలికె:
"సమ్మదంబడర విశ్వామిత్రునొద్దఁ
దేజంబుతోడ విదేహుగేహమున
రాజిల్లుచున్నారు రామలక్ష్మణులు.
అందు రాముఁడు రాజులందఱుఁబొగడ
నెందు నసాధ్యమౌ నిందుశేఖరుని
చాపంబు విఱిచిన జనకుండు సీత
నేపార రామున కీ నిశ్చయించి
యెలమిఁబెండ్లికి మమ్ము నేఁగుదెండనుచుఁ
బొలుపార వీరలఁబుత్తెంచినాఁడు;
జననుతంబగుఁగదా జనకుసంబంధ."
మనిన నందఱుమెచ్చి. రా మఱునాఁడు
మొగి వసిష్ఠాదిసన్ముల్లతోఁ గూడఁ
దగు బంధురాజన్యతతులతోఁగూడ
రమణీయదివ్యాంబరములతోఁగూడఁ
గమనీయరత్న సంఘములతోఁగూడఁ

గరి రథ భట తురంగములతోఁగూడఁ
బరమాప్తపదమంత్రిపతులతోఁగూడ
వినుతపుణ్యాంగనా వితతితోఁగూడ
ననుపమ వైభవంబలరఁ గైసేసి
కరమొప్ప రథమెక్కి కల్యాణమునకు
నరనాథతిలకుఁడానంద ముప్పొంగఁ
గడఁ గెలంకుల గజస్కంధంబులెక్కి
కొడుకులు ముత్యాలగొడుగులనీడఁ
బరమసమ్మదమున భరతశత్రుఘ్ను
లిరువురుఁగొలిచి రా నేపు దీపింపఁ
గ్రందుగా నిండి మంగళవాద్యకోటు
లందంద మ్రోయ మహాభూతి మెఱసి
యెడనెడ విడుదు లనేక వస్తువుల
నడపింప మంత్రులు నాల్గుపైనములఁ
జనియె నమ్మిథిలకు;జనకుండు నంత
నినకులాధిపునకు నెదురుగా వచ్చి
కొనిపోయి వేడ్కలు కొనలొత్త నపుడు
జనపతి కుచితోపచారముల్ సేసి:
"నా కూఁతు దశరథనరనాథచంద్ర!
నీ కుమారునికిచ్చి నిన్నుఁబెండిలికి
నిట విల్వఁబంచిన నీవు విచ్చేసి;
తటుగాన యేను గృతార్థుండ నైతి.
నీ వసిష్ఠమహామునీంద్రుఁడీ వామ
దేవాదిమునులు నేతెంచుటఁజేసి
నా కోర్కి సిద్ధించె; నా జన్మమొప్పె;
నా కులంబతిపావనంబయ్యె నేఁడు;
రవికులోత్తములైన రాజులతోడి
యవిరళసంబంధమది నాకుఁగల్గె;
నెల్లి పెండిలిలగ్న; మిష్టులఁబిలిచి
తెల్లంబుగాఁబ్రవర్తింపంగవలయు."
ననవుడు దశరథుండతని వాక్యముల
కనురాగమునఁబొంది; "యట్లకా."కనుచు
జనకుఁడమర్చిన సదనరాజమున
ననురక్తి వసియించె; నంత నక్కడికిఁ
గడుఁబ్రీతి రామలక్ష్మణులు దోనడవ
నడరి విశ్వామిత్రుఁడరుగుదెంచుటయు
ననఘుఁడు దశరథుండమ్మహామునికి
వినతుఁడై తగఁబల్కె వినయంబుతోడఁ:
"దనరార నీ దయ ధన్యుండనైతి
ననఘాత్మ!"యన విని యా కౌశికుండు:
"అకలంకచరితుండవైతి వీ వధిప;
సుకృతంబుఁగావించి శుద్ధుండవైతి;
రవికులోత్తముఁడైన రాముండు పుత్త్రుఁ
డవుట విశేషించి యధికశుద్ధుఁడవు.
క్రతురక్షణార్థమై రామలక్ష్మణుల
హితబుద్ధినాఁడు మాకిచ్చితి వీవు;
నెమ్మది నున్నారు నీ సుతుల్; వీరి
నెమ్మిఁగైకొను." మన్న నృపతికి వారు
నా లోన మ్రొక్కిన నలరి దీవించి
యాలింగనము సేసె ననురాగమునను.
జనకుండు నా దివసంబున నంతఁ
దన యాగకర్మమంతయు నెఱవేర్చి
మఱునాఁడు కల్యాణమంటపవేది
నెఱసి మంత్రులుఁదాను నెమ్మిఁగొల్వుండి
యిమ్ములఁదన పురోహితు శతానందు
సమ్మదంబునఁజూచి జనకుండు వలికె:

"ననఘాత్మ! నాతమ్ముఁడగు కుశధ్వజుఁడు
గనుఁగొనవలయు నీ కల్యాణ;మతఁడు
దిరముగా నిక్షుమతీ తీరభూమిఁ
బొరినొప్పు సాంకాశ్యపురి నున్నవాఁడు."
అని పిల్వఁబంపిన నా కుశధ్వజుఁడు
[1]దనరారు వేడుకఁ దగ నేఁగుదెంచి
యనఘమానసుఁడు శతానందునకును
జనకభూవిభునకు సద్భక్తి మ్రొక్కి
యెలమి[2]నమ్మానవాధీశుసమ్మతిని
నలువొంద సింహాసనమునఁగూర్చుండె.
నంత సుదామనుండనుమంత్రి జనకుఁ
డెంతయు ముదమున నీక్షించి: "నీవు
సని వసిష్ఠునితోడ సచివులతోడఁ
దనయులతోఁగూడ దశరథేశ్వరుని
వెరవారఁదోడ్కొని వేగ ర."మ్మనిన
నరిగి యాతఁడు ప్రీతి నమ్మహీపతికి
[3]వినయంబుతో మ్రొక్కి: "వేడ్కతో నన్ను
జనకుఁడు వుత్తెంచె జనలోకనాథ!
మీ యుపాధ్యాయులు మీ తనూభవులు
మీ యమాత్యులు మీరుమెఱసిరావలయు."
ననిన నా దశరథుండందఱతోడఁ
జని సుఖాసీనుఁడై జనకుతో ననియెఁ:
"బరగ వసిష్ఠుండు పరమదేవతయు
గురువు నీ యిక్ష్వాకుకులమునకెల్ల;
సర్వజ్ఞుఁడగుట నీ సంయమీశ్వరుఁడు
సర్వకార్యములకుఁ జాలు మా."కనిన
నప్పుడు దశరథునన్వయక్రమము
చెప్ప నూహించి వసిష్ఠుఁడిట్లనియె:

దశరథాన్వయక్రమము

"భూమీశ! బ్రహ్మకుఁబుట్టె; మరీచి
యా మరీచికిఁబుట్టె నమరఁగశ్యపుఁడు;
నతని కర్కుఁడు సుతుఁ;డాజగదాప్త
మతికి వైవస్వతమనువు జన్మించె;
నతనికిఁనిక్ష్వాకుఁడను [4]మహారాజు;
నతనికి మఱి కుక్షి యనునాత్మజుండు;
కుక్షి యన్ భూమీశుకొడుకు వికుక్షి;
యక్షతాత్ముఁడు బాణుఁడతని నందనుఁడు;
నతనికి ననరణ్యుఁ; డతనికిఁబృథుఁడు;
చతురమానసుఁడు త్రిశంకుఁడాతనికి;
సతతపుణ్యుఁడు హరిశ్చంద్రుఁడాతనికి;
నతనికి లోహితుండను రాజవర్యుఁ;
డతనికి ధుంధుమారావనీ నాథుఁ;
డతనికి యువనాశ్వుఁడనునరేశ్వరుఁడు;
అతనికి మాంధాత యనుమహీవిభుఁడు;
సుతుఁడు మాంధాతకు సుతుఁడు సుసంధి;

1. తనయాద్వయముతోడఁ. 2.తో నమ్మానవేశ్వరుండనుప. 3.వినతుఁడైయిట్లను వేడ్కతోనన్ను.
4.రాజరత్న– మతనికిఁ గుక్షియౌ నాత్మసంభవుఁడు.

యతనికి ధ్రువసంధి; యన్నరేంద్రునకు
సితకీర్తిరతుఁడు ప్రసేనజిత్తుండు;
దొరయఁబ్రసేనజిత్తుకు భరతుండు;
నరయ నా భరతున కసితుండు వుట్టె;
నతఁడు రాజ్యముసేయ నాతని శత్రు
లతులపరాక్రములైన హైహయులు,
దారుణాకారులు తాళజంఘులును,
నారంగ శశిబిందు లనువారుఁగూడి
యతిఘోరముగఁబోరి యనిలోన నతని
హతుఁజేయ నారాజునతివ లిద్దఱును
గర్భిణులై యుండఁగడగి [1]యొండొకతె
గర్భంబుఁజెఱుప నొక్కతె విచారించి
యోవక విషము ప్రయోగించె; నంత
నా వనితయుఁ దుషారాద్రికి నరిగి
చ్యవనునిఁగాంచి యా సంయమీంద్రునకు
నవిరళభక్తిఁ బుత్రార్థిని యగుచు
నందంద కాళింది యనునాతి మ్రొక్కఁ
బొందుగాఁగరుణ నా పుణ్యుండు సూచి:
"ప్రతిపక్షభయదుండుఁబరమధార్మికుఁడు
నతులతేజుండు మహాత్ముండునగుచుఁ
బొగడొంద గరముతోఁబుత్రుండు నీకు
[2]నగుఁగాక కాళింది!"యనుచు దీవింప
వలగొని యమ్మునీశ్వరునికి మ్రొక్కి
యెలమితోఁదనయింటి కేఁగి యా యింతి
గరమొప్పఁబుత్రునిఁగాంచె; నాతండు
గరముతో జన్మించెఁగాన లోకమున
సతతంబు విలసిల్లె సగరుఁడన్ పేర;
నతనికిఁదనుజన్ముఁడసమంజసుండు;
అతనితనూజాతుఁడంశుమంతుండు;
అతనిపుత్త్రుఁడు దిలీపావనీవిభుఁడు;
అతని కున్నతపుణ్యుఁడగు భగీరథుఁడు
సుతుఁ;డతనికిఁగకుత్స్థుండను రాజు;
అతని సూనుఁడు రఘువను మహీపాలుఁ;
డతనిపుత్త్రుఁడు పురుషాదుఁడన్ రాజు
కమనీయసితకీర్తి కల్మాషపాదుఁ;
డమితవిక్రముఁడైన యా ధార్మికునకుఁ
బంకజహితవంశపాథోధివిధుఁడు
శంకణుండనఁబుట్టెఁ జతురత; నతని
సుతుఁడు సుదర్శనక్షోణీశచంద్రుఁ;
డతనితనూజాతుఁడగ్నివర్ణుండు;
అతనికి శీఘ్రుగుం; డతనికి మరువు
సుతుఁ; డాతనికిఁబ్రశుశ్రుకుఁడు; నాతనికి
సుతుఁడయ్యె నంబరీషుండనురాజు;
సుతుఁడాతనికి నహుషుఁడు; నహుషునకు
సుతుఁడు యయాతి విశ్రుతయశోధనుఁడు
నతనికి నాభాగుఁ; డతనికి నజుఁడు;
నతనికి నతిరథుండగు దశరథుఁడు
సుతుఁడయ్యె; సఫలనిస్తులమనోరథుఁడు

---

1. యందొకతె. 2. ఁగలుగుఁగాకనుచు నాకాంతదీవింప.

రాముఁడీ దశరథరాజతనూజుఁ;
దేమనివర్ణింతు నే నింక నితని?
నితనికి నీ కూఁతునీఁ గంటి; [1]వీవు
కృతకృత్యుఁడవు; శుభాంకితమయ్యెఁ
గులము."
నని యిట్లురఘువంశ మభినుతి సేయ
విని శతానందుండు విమల[2]మానసుఁడు
సంతోషమునఁబొంది సమయజ్ఞుఁడగుచుఁ
[3]బంతంబు మెఱసి శుంభద్వాక్యసరణి

జనకాన్వయక్రమము

జనకానుమతి సభాసదులెల్ల వినఁగ
మునివసిష్ఠునిఁ[4]జూచి ముదమొప్పఁబలికె:
[5]"మునినాథ! మీ చేత ముదమార వింటి
మనఘాత్ము దశరథునన్వయక్రమము.
సన్నుతికెక్కు నీ జనకునన్వయము
సెన్నొంద మీ కేనుజెప్పెద వినుఁడు:
నిర్మలచరితుఁడు నీతికోవిదుఁడు
ధర్మశీలుండు నుత్తమగుణాన్వితుఁడు
[6]విమలమూర్తి త్రిలోక విశ్రుతకీర్తి
నిమి యను రాజు మానితతేజుఁడొప్పు;
నతనిపుత్త్రుఁడు మిథి; యతనికి జనకుఁ;
డతని కుదావసుం [7]డనుమహారాజు;
వర్ధిష్ణుఁ డాయుదావసునకు నంది
వర్ధనుండుదయించె వంశదీపకుఁడు;
పొలుపార నతనికిఁబుట్టె సుకేతుఁ;
డలఘువిక్రముఁడగు నా సుకేతునకు
రాజర్షియగు దేవరాతుఁడెల్లెడల
రాజిల్లె; మఱి బృహద్రథుఁడు దత్సుతుఁడు;
నతనినందనుఁడు మహావీరుఁ; డతని
సుతుఁడయ్యె సుధృతి; యా సుధృతికి ధృష్ట
కేతుఁ;డాతని కురుకీర్తి హర్యశ్వుఁ;
డాతనికిని మరుం; డా మరునకును
సుతుఁడు ప్రతీంధకక్షోణీశుఁ; డతని
సుతుఁడు కీర్తిరథుండు; సుతుఁడావిభునకు
దేవమీఢుండు; తదీయుఁడౌ [8]విబుధుఁ;
డావిబుధునిపుత్త్రుఁడగు మహీధ్రునకుఁ
గీర్తిరాతుఁడు; వానికిని మహారోముఁ
డార్తిదూరుఁడు; వాని కా స్వర్ణరోముఁ;
డా స్వర్ణరోముండు హ్రస్వరోమాఖ్యు
భాస్వరగుణశాలిఁబడసె; నాతనికి

---

1. విపుడు. 2.భాషణుఁడు, వాక్యముల. 3.నెంతయు సభవారి కింపారఁబలికె మునినాథ.... 4.తోడ. 5. రఘుకులక్రమము సర్వంబునువింటి – మఘదూర, జనకాన్వయము వినుమింక. 6.ఈ వంశక్రమమును దెలుపు గ్రంథభాగము నానా విధములఁ గన్పట్టుచున్నది. సంస్కృతమునకు, భా.రా.కు సరిపోవుచున్నది గాన, ప్రాఁతప్రతులలో లేకున్నను ముద్రితగ్రంథభాగమే యిందు గ్రహింపఁబడెను. 7. దమ్మహీజాని– తనయుండు నందివర్ధనుఁడు సుకేతుఁ– దను విభుఁ (సుతుఁ) డతనికి నమ్మహాత్మునకు రాజర్షి– యగు. 8.సువిదు.

[1]నీ జనకుండును నీ కుశధ్వజుఁడు
పూజితకీర్తులై పుట్టి; రా పిదప
జనకుఁబట్టముగట్టి సంతోషమంది
మునివృత్తి హ్రస్వరోముఁడు దపంబునకుఁ
జన సుధన్వుండను సాంకాశ్యవిభుఁడు
తనరిన మిథిలపై దండెత్తి వచ్చి
సీతాసమేతంబు శివుని విల్లడుగ
దూతఁబుత్తెంచినఁ ద్రోపించి వెడల
గాసిల్లి జనకుండు కయ్యంబులోన
నా సుధన్వునిఁజంపి యధికతేజమునఁ
బొలుపొంద సాంకాశ్యపురిఁగుశధ్వజుని
నెలమిఁబట్టముగట్టె నింపార."ననుచు
జనకునివంశంబు సద్వర్తనంబుఁ
గొనియాడి యా సీతగుణములు వొగడి
విశదప్రతాపుని విమలభాషణుని
దశరథుఁగనుఁగొని:"దశరథాధీశ!
నీ తనూజుని రాము నిత్యాభిరాము
సీతతోడుతఁబెండ్లి సెలువొప్పఁజేసి
యలఘుకీర్తులు వొందు."మను శతానందు
పలుకుల దశరథపతి యుత్సహించి
ఘనుని వసిష్ఠుని గాధినందనునిఁ
గనుఁగొని వారితోఁగడువేడ్కఁబలికెఁ:
"జారువిచారుఁడీ జనకభూవిభుని
మీరడుగుండు సౌమిత్రి కూర్మిళను;
బ్రకటగుణోన్నతుల్ భరతశత్రుఘ్ను
లకుఁగుశధ్వజుకూఁతులను నడుగుండు."
అన వారు జనకున కత్తెఱంగెల్ల
వినుపించి యనుమతి వేడ్కతోఁబడసి
జనకునివాక్యముల్ సంతోషమదర
దనతోడఁజెప్ప నా దశరథుండలరె.

సీతాకళ్యాణము

ననురాగ ముప్పొంగ నమ్మఱునాఁడు
ఘనశుభగ్రహదృష్టి గలుగుటఁజేసి
పనివడి యుత్తరఫల్గునియందు
జనకుండు లగ్ననిశ్చయము గావించి
పురమును దనయంతిపురముఁగైసేయఁ
బరిచారకుల వేగఁ బంచిన వారు
గంధకస్తూరికా కలితాంబుపూర
గంధిలసకలమార్గ ధరాతలంబు
చీని చీనాంబర శ్రేణీ వితాన
నానామణీతోరణ ధ్వజాంచితము
ఫలభారనమ్రరంభాస్తంభపూగ
కలితప్రతిద్వార కక్ష్యాంతరంబు

1. జనకభూపాల కుశధ్వజు ల్వీరు – జనియించి రిరువురు సౌజన్యనిధులు, జనకుఁడంతట మహీజనులఁబాలింపఁ – గని యొక్కనాఁడు సాంకాశ్యభూవిభుఁడు, ధన్యవిక్రముఁడు సుధన్వుఁ డన్వాఁడు – సైన్యసమేతుఁడై చనుదెంచి మిథిల, సీతాసమేతంబు శివుని విల్లడుగ – దూతఁ బుత్తెంచినఁ ద్రోపించె వెడలఁ, బైవచ్చి హరునిచాపంబు సీతయును – గావెలెనని ఘోరకలహంబుఁ జేయ, జనకుండు సంగరస్థలి వానిఁగూల్చి– తనతమ్ముఁబూన్చెఁదద్ధరణికి ననుచు, జనకునివంశంబు..

సాంకవలిప్తవిస్తార వితర్ది
కాంకిత రంగవల్యాదిశోభితము
మణిశాతకుంభకుంభవితర్కి తార్క
గణసౌధగోపురోత్కరశిరోగ్రంబు
దీపితమాణిక్య దీపసాంబ్రాణి
ధూపపుష్పకలాపధూర్వహాపణము
నై పుర [1]మెల్లెడ నలరఁ గైసేసి
నైపుణి మెఱసి యంతఃపురంబంతఁ
గరమొప్పఁ గైసేసి "కల్యాణవేది
విరచింపుఁ"డన శిల్పవేదు లెంతయును.
బచ్చఱాజగతిపైఁ బసిఁడికంబములు
మెచ్చురా నిల్పి యా మీఁద నీలంపు
బోదెలు గురువిందములదూలములును
బాదుగా నిడి తీరు పడుచెక్కడంపు
గోమేదికంబుల కొణిగలు బవిరి
గా మల్చి[2]వజ్రాలగార యొసంగి
(యునొనగి)
హాటకమణిమయాయతకవాటముల
వాటంబుగా నాల్గువాకిం డ్లమర్చి
యందుల[3]బంగరు హరువుచిత్తరువు
లందంబుగాఁదీర్చి హరినీలకరుల
గమిఁగమిచినపటికంపు సింగముల
గమకమౌ సోపాన గతులేర్పఱించి
కలితలా [4]మజ్జకకాయమానములఁ
గలువడంబులు డంబుగాఁజుట్టుఁగట్టి
యా లోన నేకాండమౌబలుపచ్చ
మేలిపెండ్లియరంగు మృగనాభి నలికి
ముత్తెంపునిగ్గుల ముగ్గు లేర్పఱిచి
చిత్తజ జనకలక్ష్మీవివాహంబు
గుజరాతికెంపుల గోడ లిఖింపఁ
బ్రజలకుఁ గన్నులపండువై యొప్పె.
నంత వసిష్ఠవిశ్వామిత్రమునుల
సంతతపుణ్యుల జనకుండు సూచి:
"మీర లయోధ్యకు మిథిలకుఁగర్త;
లే రూప ముచితమై యిటమీఁదఁజెల్లు
నది సేయుదురుగాక."యనవుడు వారు
సదురొప్ప దశరథజననాథచంద్రు
నాయతశుభ[5]యుక్తి నాభ్యుదయికముఁ
జేయింప నర్థితోఁజేసి యా విభుఁడు
ఎక్కుడుసంతోష మెసగఁజిత్తమున
నొక్కొక్కసుతున కభ్యుదయంబుకొఱకు
వెలయంగ నన్నూఱు వేల యా లెక్కఁ
గలయఁబదాఱు లక్షల ధేనువులను
గలధౌతఖురములుఁ గనకశృంగములుఁ
దలకొని చెలువొందు తామ్ర[6]పుచ్ఛములు
దొరసిమించిన కాంస్యదోహనంబులును
వరుస వేష్టించిన వరవస్త్రములును
గలిగి సవత్సలై కరమొప్పువాని
లలి భూసురోత్తములకు భక్తి నిచ్చి

1.మెల్లనుగైసేసి యంత – నైపుణి మెఱయ నంతఃపురంబెల్లఁ. 2. వజ్రగార. 3.పొదపని (పగు), లోవని. 4.పణ్యైక. 5.మూర్తినభ్యుదయంబు. 6.పృష్ఠములు.

మఱియు నసంఖ్యాతమహితహేమములు
తఱచుగా[1]నంతట దక్షిణ లొసగి
భూదాన [2]వసుదానములు మొదలైన
వేదోక్తదానముల్ వేర్వేరనొసగెఁ.
దదవసరమున యుధాజిత్తు ప్రేమ
తుదమీఱఁగా భరతుని మేనమామ
తనతండ్రి కేకయ ధరణీశ్వరుండు
మనుమని భరతుని మైత్రిఁ[3]దోడ్తేరఁ
దనుఁబంపఁగా నయోధ్యకు వచ్చి యచట
దనయులపెండ్లికై దశరథేశ్వరుఁడు
జనకునివీటికిఁజనుట యెఱింగి
యనురక్తి[4]వేవేగ నచటి కేతేర
దశరథుండతని నాదరణఁబూజించి
కుశలంబులెల్లఁ బేర్కొనుచుండె. నంత,
మఱునాఁడు స్నాతకమహితకృత్యములు
తఱితోడఁగావించి తమ్ములుఁదాను
రాముఁడత్తఱి దశరథునొద్ద నిలువ
శ్రీమీఱనతనిఁ[5]గైసేయించె నృపుఁడు:
నా రామునౌఁదల నమరెఁ గిరీట
మారోహణాద్రిశృంగాగ్రమో యనఁగ;
బద్ధకంకణుఁడయ్యె భక్తులఁ బ్రోవ
సిద్ధమన్నట్లు దాల్చెను గంకణమ్ము;
లెద మున్నువుట్టిన యిందుదీధితులు
పొదలె నేఁడన హారములు సెన్నుమీఱెఁ
దన కనకాంబరత్వము భూమిఁదెల్పె
ననఁ గనకాంబరం బలరారెఁగటిని;
[6]గష్టరావణునిచే[7]గాసిల్లినట్టి
యష్టదిక్పాలుర యశము లిర్వంక
మౌక్తికచ్ఛలమున మనవులు దెల్పు
యుక్తిమైఁజౌకట్టు లొప్పె వీనులను;
వదనశృంగార మీ వైఖరి [8]నొప్పు
పొదలినఁగస్తూరిబొట్టు సూపట్టెఁ..
బదపడి లక్ష్మణభరతశత్రుఘ్ను
లుదయార్క తేజు లొండొరులు వేర్వేర
కుండలకేయూర కోటీర హార
మండనావళి సుకుమార దేహములు
గైసేయ నందు దిక్పాలమధ్యమున
వాసవుండన రామవసుధేశుఁడొప్పె.
నంత, నిక్కడ జనకావనినేత
కాంతిమై నలువురు కన్యకామణులఁ
గైసేయ సైరంధ్రికలఁబంప వారు
భాసురమణిపీఠిపై వారి నునిచి
పేరఁటాం[9]డ్రొగిఁబాడు పెండ్లిపాటలకు
శారికాకీరముల్ సందడి సేయఁ
గుంకుమ కస్తూరి గోరోచనంబు
సంకుమదంబు వాసన గదంబింప
నలుగురి కొక్కట నలుఁగులు వెట్టి
కలమృదుధ్వనులఁగంకణములు మొరయఁ
గురుల[10]సంపెఁగనూనె గూర్చి, యిం[11]పొంద
హరిచందనంబున నటకలి వెట్టి,

1.నందందదానంబు. 2.గోదాన. 3.దోతేరఁ. 4.నచటికి నప్పుడే. 5.గైసేయించునపుడు,చిరపుడు. 6.కష్టు. 7.గాసిల్లు. 8.నొప్పఁ-బొదలన?(లేక?). 9.టాండ్లులు(రు),డ్రును,(లు). 10.వంపుగ నొనగూర్చి. 11. యందంద.

ఘనసార సురభి[1]నఖంపచాంబువుల
జనకపుత్త్రికలకు జలకముల్ [2]దీర్చి,
జిలుఁగులఁదడియొత్తి,చెంగావివన్నె
చలువపావడలపై జాళువా [3]సరిగ
కొంగుల నొప్పుదుకూలముల్ గట్టి,
శృంగారములు గుప్పసేసిరో యనఁగ
గొప్పగా[4]నొప్పుగాఁ గొప్పులమర్చి,
విప్పుగా జాజిక్రొవ్విరు లందుఁదుఱిమి,
పచ్చకప్పురముతోఁ బన్నీటితోడఁ
బచ్చికస్తురికలపము గూర్చి యలఁది,
బంగారు సరిగ గన్పడుకుట్టుపనుల
కంగులఱైకలు గనుపట్టఁదొడిగి,[5]
చనుకట్లమీఁదఁ బచ్చలబన్నసరము
లును దారహారంబులును బొందుపఱిచి,[6]
ముద్దుమోము[7]ల కొక్కమురువు[8]రా గోర
[9]దిద్దుచుఁగర్పూరతిలకముల్ దీర్చి,
చెక్కుల మకరికల్ సిత్రించి, గొప్ప
ముక్కఱల్ నాసాగ్రములఁగీలుకొల్పి,[10]
మగఱాలతళుకుఁగమ్మలును గట్టాణి
[11]బొగడలుఁజుఱుకుఁగెంపులబవిరలును
బచ్చ[12]లకడియముల్ పద్మరాగములు
గ్రుచ్చిన[13]మొలనూళ్లు గోమేదకముల
యందియల్ మొదలైన [14]హారిభూషణము
లందంబుగాఁజేర్పనపుడు కన్నియలు
శారదపూర్ణిమా[15]చంద్రబింబములొ,
చారువసంతవాసర పుష్పలతలొ,[16]
సానలఁ[17]దీఱిన జాతిరత్నములొ,
శ్రీనిండఁబటిక నార్చినకుందనంపుఁ
[18]గమ్ములో,మఱి పులుగడిగిన ముత్తి
యమ్ములో, నెఱతావియలరుగంధంపుఁ
గొమ్మలో యనఁ బెండ్లికూఁతులొప్పారి
'రమ్మక్క'యని సతు[19]లక్కజంబంద.
వారిలో సీత లావణ్యవిఖ్యాత
సారగుణోపేత జగదేకమాత
యాదిమలక్ష్మి దానై పుట్టెఁగాన
యా దేవి చెలువ మింతంతని తెలిసి
భూషింప శక్యమే భూషణంబులకు
భూషణంబై[20]యొప్పె భూదేవికరణి
[21]మెఱసి రత్నాకరమేఖల యగుచు,
మఱి గంధవతి వసుమతియుఁదా నగుచు.

1.సద్గంగోదకముల. 2.లార్చి,ల్వోసి,(జలము)లాడించి. 3.పనుల. 4.నొప్పగుకొ. 5.నిగ్గైనసకినల నిరసించి తమ్మి- మొగ్గలకును సిగ్గు మొలపించి పసిఁడి, తాలంబులను గేరి తరమైన విరుల - మేలి బంతులతోడ మేలంబులాడు, చనుకట్ల.... 6.తళుకుటద్దంబుల దట్టించి నిండు- నెలసోయగంబు నెంతే మఱపించు, ముద్దు... 7.న. 8.గా. 9. దిద్దిన కర్పూర తిలకంబు లమర. 10. ముదురు వెన్నెలలు నల్ మొగముల మిగుల - వెదచల్లుచును వింతవింతలొపనుల, మగరాల. 11.బొగడలజోడు. 12.ని. 13.మెడ. 14.హరిభూషణంబు. 15.చంద్రునికళలొ. 16. రూపముల్ పూను మెఱుంగులో చికిలి- చూపట్టు మదనుని సూనబాణములొ, సానల. 17.దే. 18.గమ్మలో కఱి. 19.లచ్చెరువంద. 20.యొప్పు. 21.మెఱసె.

నంత వసిష్ఠసంయమి లగ్నసమయ
మంతయు జనకుని నరసి యేతెంచి
దశరథుతోడ నంతయుఁదెల్ప నతఁడు
కుశికపుత్త్ర వసిష్ఠగురులతోఁ గదలి
యమరేంద్రవిభవుఁడై యర్హయానములఁ
గొమరొప్పఁగైసేసి కొడుకులు నడవ,
[1]సంగడిఁగొల్చి రాజన్యులు నడవ,
శృంగార మలవడఁజెలువలు నడవఁ,
గ్రంతలుగొని పుణ్యకాంతలు నడవ,
నంతంతఁబొగడుచు నర్థులు నడవఁ;
గైసేసి గణికా నికాయముల్ నడవఁ,
[3]గైసేసి మంత్రివర్గంబుతో నడవఁ,
గైసేసి మదమత్తగజములు నడవఁ
గైసేసి భటతురంగమకోటి నడవ,
వేదనాదములతో విప్రులు నడవ,
మోదంబుతో మునిముఖ్యులు నడవ,
నడచి యజ్జనకుని నగ రొప్పఁజొచ్చి
పుడమిఱేఁడప్పుడు పుత్త్రులుఁదాను
వనజలోచనలు నివాళిక లొసగ
జనకుఁడెదుర్కొన [4]సంభ్రమంబెసగ
ఖచితోరు నవరత్న కల్యాణవేది
నుచితపీఠంబుల నున్నచోఁబ్రీతిఁ;
దన పురోహితులతోఁదడయక [5]జనకుఁ
డనలుఁబ్రతిష్ఠించి హైమవేదికల
వేదోక్త[6]గతి హోమవిధులాచరించి
యా దేవకన్యకలననొప్పు [7]తనదు
[8]కన్యకామణుల నగణ్యలావణ్య
మాన్యల నలువుర మైత్రి రావించి
జనకుండు మధుపర్కసమయంబుఁదీర్చి
తన కూర్మిపుత్త్రి సౌదామనీగాత్రిఁ
గామినీజనమణిఁ[9]గల్యాణి సీతఁ
గోమలిఁదెరమఱుంగున వేడ్క నిలిపి
రామాభిరాముఁడౌ రామచంద్రునకుఁ
గామితసిద్ధి సంకల్పపూర్వముగ:
"శ్రీరామ! నా పుత్త్రి సీత సద్ధర్మ
చారిణిఁగొను మగ్నిసాక్షిగా."ననుచు
ధారవోసెను దేవతాపుష్పవృష్టి
ధారతో దివ్యవాద్యధ్వనుల్ మీఱ.
నంతట సుముహూర్తమని తెర దీయఁ
గాంతనెమ్మోము మున్గనుఁ[10]గొని యలరె
రామునికనుఁగవ రాకాసుధాంశు
గోమున నలరెడు కుముదంబులనఁగ;
భామచూపులు నిల్చెఁబతిపాదయుగళిఁ
దామరపైఁ దేఁటితండంబు లనఁగ;
నింతిలావణ్యాబ్ధి కెదురెక్కు మీన
సంతానమై రామచంద్రు చూపడరె;
వరుదేహకాంతిప్రవాహమధ్యమునఁ
దరుణిచూపులు పద్మదళములై క్రాలె;

1. సంగతిఁ. 2. కేచేసి. 3. కాచి యిమ్ములమంత్రిగణములు నడవ. 4. సమ్మదం. 5.వచ్చి - య. 6. విధి. 7. నట్టి. 8. కన్యలధన్యలగణ్య. 9. గమలాక్షి (కంజాక్షి) సీత. 10. గొననలరె .

సతిచూపుఁబతిచూపు సరసతఁజూపు
రతి[1]రూపు, రతిమనోరమణుని[2]రూపు
నెలసినొండొరు[3]మేనులెఱుఁగరాకుండఁ
గళలంటఁదాఁకినగతిఁ గొంతసేపు
వెలసె; నంతట రఘువీర కుంజరము
చెలికేలు కెందమ్మిచెలువునఁబట్టె;
నొండొరుల్ పులకించి యొక్క పీఠమున
నుండి హోమము సేయుచుండి[4]రాపిదప:
నురు వయోధన్య నా యూర్మిళాకన్యఁ
గరము సంప్రీతి లక్ష్మణకుమారునకు,
వలనొప్పు నా కుశధ్వజుకూఁతులందు
[5]నలినాయతాక్షి మాండవి భరతునకు,
నత్రిజబింబాస్యయగు శ్రుతకీర్తి
శత్రుఘ్నునకు నిచ్చె జనకుండు ప్రీతి;
నిగమోక్తవిధిని బాణిగ్రహణములు
దగిలి కావించిరి దశరథాత్మజులు;
తలఁబ్రాలు వోసి రందఱు;లాజహోమ
ములు దీర్చి కాంచిరి మునులదీవనలు;
దివినుండి ఘోషించె దేవదుందుభులు;
భువి నిండఁగురిసెను బుష్పవర్షములు;
అప్పుడానందించి రఖిలదేవతలు;
నప్పుడానందించి రఖిలసన్మునులు;
పాడిరి గంధర్వపతు లుత్సహించి;
యాడిరి సంప్రీతి నప్సరోజనులు;
తెఱఁగొప్పఁబెండిలిదినములు [6]నాల్గు
నెఱసి యిత్తెఱఁగున నిండె; నిందుటయు
నన్నిశోభనములు నన్ని వేడుకలుఁ
గన్నులపండువుగాఁజూచి ప్రీతిఁ
ధరణివంశాధీశు దశరథాధీశు
శరధిసన్నిభశీలు జనకభూపాలు
వెరవొప్ప దీవించి వేడ్క వారనుప
నరిగెఁగౌశికుఁడుత్తరాచలంబునకు.
ధరణీశులును దమతమదేశములకుఁ
గరమర్థిఁజనిరి సత్కారముల్ వడసి.
యప్పుడు మిథిలేశుఁడానంద కేళి
నుప్పొంగి నిజవైభవోన్నతి మెఱసి
కరమర్థి బుద్ధులు గఱపి కూఁతులకు
వరరత్నభూషణావళులు విచిత్ర
చిత్రాంబరములు దాసీజనంబులును
నేత్రోత్సవంబుగా నెమ్మితో నొసగి
కరిరథహయభటగణభూషణాదు
లరణంబుగాఁదన యల్లుండ్ర కిచ్చె;
నా వసిష్ఠాదిసంయములకు దశర
థావనీశునకు ననర్ఘ్యమాణిక్య
భూషణంబు లొసగి పూజించి వినయ
భాషణంబుల యుక్తపద్ధతి ననుపఁ;
గొడుకులఁగోడండ్రఁగొమరొప్పఁగొనుచుఁ
గడఁకతో దశరథక్ష్మాపతి గదలి
యడరి యయోధ్యకు నరుగుచోఁ: ద్రోవ
వడిఁబేర్చి ప్రతికూలవాయువుల్ వీచెఁ;

1. తూ. 2. తూ. 3. మేననె 4. రావేళ,రిప్రీతి. 5. లలితాయతాక్షిమాళవి. 6. నైదు.

పరశురామసమాగమము

దడయక దుర్నిమిత్తము లనేకములు
పొడసూపె; నప్పుడు భూపతి గలఁగి :
"యేలొకో మునినాథ! యిబ్భంగిఁదొడరి
పోలనీ శకునముల్ పొడసూపఁజొచ్చె."
ననవుడు దశరథు ననుకంపఁజూచి
యనియె వసిష్ఠసంయమి నిశ్చయించి:
"యుర్వీశ! ముందఱ నొకమహాభయము
పర్వి యంతటిలోన పాయు నోడకుము.'
అనుచుండ వాయువు లందంద విసరెఁ;
గనుకనిఁబెంధూళి గప్పెఁ;గప్పుటయుఁ;
గరులు జోదులు తురంగములు రాహుతులు
విరథులై రథులు నివ్వెఱపాటు వడిరి;
సేనలు నలుగడఁ జీకాకువడిరి;
భానుమండలమునప్రభ మాసె; నంత:
నిరువదియొక్క మాఱేచి రాజులను
దరమిడి చంపినధన్యవిక్రముఁడు
క్రమ్మినజడలలోఁ గాఁపున్నగంగ
చెమ్మనా నుదుటఁబెంజెమ రుబ్బుచుండ,
ఘోరమై మండెడుకుత్తుకవిషము
క్రూరదైత్యులమీఁదఁ గోపించి యుమిసి
పరమేశ్వరుఁడు దనఫాలనేత్రమునఁ
బెరిగి మండుచునున్న పెనుమంటవుచ్చి
తనరెండుకన్నులఁ దగఁబంచిపెట్టి
కొని వచ్చుపగిదిఁగన్గొనలఁ గెంపెసగఁ,
దెగి లోన మండెడు తీవ్రకోపాగ్ని
యెగసి పైసుడిగొన్న యెఱమంట లనఁగ
వెలసి కెంజాయల వెదసల్లుజడలు
బలిసిన జూటంబు భాసిల్లుచుండఁ,
దమకించి భుజలక్ష్మి దగఁబట్టియుండు
విమలనాళముతోడి విరిదమ్మియనఁగఁ
బరశువు మూపున భరియించి వచ్చు
పరశురామునిఁజూచి భయమునఁ[1]బొంది
రయమున దశరథరాజును మునులు
భయనివారణమంత్రపరతంత్రు లగుచు
ననఘులై యెదురుగా నర్ఘ్యపాద్యములు
గొనిపోవ [2]మునులచేఁగొని జామదగ్ని
దశరథభూపాలుఁ దర్జించి త్రోచి
దశరథరామముందఱ వచ్చి నిలిచె.
నిలిచిన భార్గవు నిజమూర్తిఁజూచి
తలయూఁచి [3]మెచ్చి సద్భక్తితో మ్రొక్కి
చక్కఁగట్టెదుర హస్తము లొప్ప మొగిచి
యొక్కింతభయమున నున్న వీక్షించి:
"నీవెంత మ్రొక్కిన నిన్ను మన్నించి
పోవ:[4]నాతోఁబోరు భూపాల!"యనుడు
"భూసురోత్తమ! కశ్యపుఁడు మొదలైన
భూసురోత్తములకు భువియెల్ల నిచ్చి
యతిజితేంద్రియవృత్తి నడవుల నుండు
నతులతపోరాశి వగుటఁగాఁ జేసి

1.గలఁగి. 2. ముదముచే, వానిఁగైకొనకరౌద్రమున. 3.మ్రొక్కిసద్భక్తితోనపుడు. 4.నిన్జంపుదు.

యొనర నీ కెఱఁగుట యుచితంబుగాన
మునినాథ!నీ కేను మ్రొక్కితిఁగాని
వెఱచి మ్రొక్కుటగాదు; [1]వెరవేది నన్ను
నుఱక పోనాడుట యుచితమే నీకు?"
ననవుడుఁ:"దాపసుండని నన్నుఁ[2]బలికి;
తనిలో సహస్రబాహార్జునుఁ[3]దొట్టి
యిరువదియొక్కమా ఱేచిరాజులను
దరమిడి చంపి యీ ధరణిపైఁదొల్లి
నెఱిఁదిలోదకములు నెత్తుట నొసగఁ
దెఱఁగొప్ప మా పితృదేవతలెల్ల
భూపాలశవములు పొలుపొంద దివికి
సోపానములు సేసి సొరిదిమైఁజనిరి;
[4]అట్టిభార్గవరాము[5]ఁడొట నన్నెఱుఁగ
కిట్టేల రాముఁడై యిలఁబుట్టి తీవు?
రాజన్నఁబొరిగొందు; రామ[6]నామకుల
రాజుల సైఁతునే రణభూమి నేను?
రాజ[7]కులుండవౌ రాముని నిన్ను
నాజి మన్నింతునే? యదియునుంగాక:
కరమొప్ప విలువిద్యఁగడిమిమై నేను
[8]హరునితోఁదొల్లి యభ్యాసంబు సేయ
నాఁడు కుమారుండు నా తోడఁదొడరి
పోఁడిమిసెడి యోడిపోయినఁజూచి
నా పెంపు మెచ్చిన నాగకంకణుని
చాపంబు విరిచిన సైఁతునే నిన్ను?"
ననిన నా భార్గవుం డాడు వాక్యములు
విని పల్కె రఘురామవిభుఁడు నవ్వుచును
"ఏను వినోదమై యెక్కిడి తివియఁ
బూనినచాప మప్పుడ[9]తెగెఁగాక!
నా తెగ కేల పినాకివిల్ నిలుచు?
నాతత భుజ[10]సత్త్వమట్టిది నాకు.
నెసగి యుద్ధతులయి యిక్ష్వాకుకులులు
పసుల బ్రాహ్మణుల[11]జంపఁదలంపరెందు.
నీ వెన్ని పలికిన నీ కవిసెల్లు;
నీవు బ్రాహ్మణుఁడవు; నిను[12]నొంప నొల్ల;
నిదె నాదు కంధర; మిదె నీదు పరశు;
[13]వదయత నుచితకృత్యము సేయుమింక."
ననవుడు రఘురాము నలుక దీపింపఁ
గనుఁగొని పలికె భార్గవరాముఁడడరి:
"భావింప నాకు నీ పలుకులు సూడ
నీవు క్షత్రియుఁడవు; నేను బ్రాహ్మణుఁడ;
నను గర్వమున్నది; యటు చూడవలదు;
వినుతవిక్రమశక్తి [14]వెండి చూచెదవు;
వఱలు నజ్జనక భూవరునింట నీవు
విఱిచినవిల్లు నీ విల్లును దొల్లి
యర్మిలి నిండార నమరులు విశ్వ
కర్మచే నొక్కటఁ గావింపఁబనిచి

1.వెరవరివయ్యు. 2.బలికె–దని. 3.గిట్టి,గొట్టి,ద్రుంచి. 4.ఇట్టి. 5.నెఱుఁగవే నన్ను–ని. 6.నామముల 7.కులుండవు. 8.హరుతోడ, హరునిచే. 9.విర్గెఁ. 10.శక్తియట్టిది. 11.నుబరిమార్ప, జంపఁ గజాల. 12.జంప. 13.వదల(ర)కయు. 14.వేఁడి చూచెదను, వెండి చూపెదను.

పురములు నిర్జింపఁబోయెడునాఁడు
హరునకుఁదగనిచ్చిరందులో నొకటి.
సురలున్నవిల్లు విష్ణునకిచ్చి పిదప
హరిహరసత్త్వంబు లారయ వేఁడి
సరసిజాసనుఁగానఁజని విచారించి
యిరువురకెంతయు నెరవు సేయుటయు
హరియు రుద్రుఁడుఁబోర నమరులుజూచి
హరిశక్తి ఘనమని యందఱునెఱిఁగి
యిరువుర మాన్పిరి; యీశ్వరుఁడంత
సురలచిత్తస్థితిఁ జూచి యా విల్లు
రయమున నా దేవరాతున కిచ్చె;
జయశీలుఁడది దెచ్చి జనకున కిచ్చె;
వనజోదరుండును వలనొప్ప నిచ్చెఁ
దనచేతిచాప మత్తఱి ఋచికునకు;
జమదగ్ని [1]కతఁడిచ్చెఁజాపరాజంబు;
జమదగ్ని నా కిచ్చె సదయుఁడైదీని;
నెలకొని యీ విల్లు నీ వెక్కువెట్టి
[2]తలకొని బాణసంధానంబు సేసి
కడిమి సూపక నిన్నుఁగదలనీ."ననినఁ
దడయక కోపించి దశరథాత్మజుఁడు
కన్నులఁ గనదగ్నికణములు దొరుగఁ
దన్నెఱుంగని జామదగ్నితో ననియె:
"నిరుపమభుజశక్తి నీకుఁగల్గుటయుఁ
దరమిడి రాజులఁ[3]దఱిమి చంపుటయు
నెఱుఁగుదు; నన్ను నీ వితరుని మాడ్కి
వెఱవక పలికెదు [4]వీరంబు మెఱసి;
నీవెఱుంగవు నాదు [5]నిజబాహుశక్తి;
నీవెంతవాఁడవు? నీ చాప మెంత?
తె."మ్మని [6]విలుదీసి[7]తిగిచి మోపెట్టి
[8]క్రమ్మఱ నత్యుగ్రకాండంబు దొడిగి:
"నీ కాళ్లు దెగనేసి నీ గర్వ [9]మడఁచి
నీ కోప[10]ముడిపెద[11]నే."ఁడన్నఁదలఁకి
యురుబాహు గర్వంబు నుబ్బునుదూలి
పరశురాముఁడు రాముఁబ్రార్థించి పలికె:
"నేను గశ్యపునకు నిల యిచ్చినాఁడఁ;
గాన రాత్రులు నిల్వఁగా [12]నేర నిచట;
ననుదినంబునుమహేంద్రాచలంబునకుఁ
జనవలయుటఁజేసి చరణముల్ వలయు;
నా కాళ్ల నేయక నా పాలి పుణ్య
లోకమార్గంబు[13]లాలోకించి యేయు."
మనవుడు రఘురాముఁడాజామదగ్ను
ఘనపుణ్యలోక [14]మార్గములేసె. నంత,
[15]జడభావమున నున్న జమదగ్నిరాముఁ
గడు నుగ్రుఁడైయున్న కాకుత్స్థరాముఁ
జూచుచు నుండిరి సురసిద్ధసాధ్య
ఖేచరు లద్భుతక్రీడలఁ దనరి.
అంత భార్గవరాముఁడా రాముఁజూచి
యంతరంగంబున నతని భావించి:

1.కిచ్చెనిశ్చలమతి(వృత్తి)నతఁడు. 2.తలర (ఁక)క. 3.దవిలి. 4.బీరంబు. 5.నిత్యసత్త్వంబు,నెఱిలావు కొలఁది. 6.యా విల్లు దిగిచి. 7.తెగువ,తివిరి. 8.క్రమ్మన. 9.ముడిపి. 10.మణఁచెద. 11.నేనన్న. 12.రాదయి. 13.లులోపింపనేయు. 14.మార్గంబును నేసె . 15.జడురీతినిలుచున్న.

"యనఘ! నీసత్త్వమే నాత్మలోఁజూచి
నిను వివేకించితి; నీవు విష్ణుఁడవు;
కాకుత్స్థకులదీప! కల్యాణరూప!
నీకు నోడుట నాకు నిందగా దెందు;
నిరుపమతరశక్తి నీ శక్తి."యనుచు
నరిగె రాముఁడు మహేంద్రాచలంబునకుఁ.
బరశురామునివిల్లు ప్రార్థింప నొసగె
వరుణుచేతికి రఘువర్యుఁ డా క్షణమె.
అప్పుడు వాయువు లనుకూల [1]మగుచు
నొప్పె; నుత్సాహంబు నొడవె సేనలకు;
[2]నరుదరుదని సుర లభినుతుల్ సేయ
వరజయశ్రీఁగూడి వచ్చి రాఘవుఁడు
[3]తమతండ్రి దశరథధరణిపాలునకు
[4]నమర వసిష్ఠున కతిభక్తి మ్రొక్కె.
మ్రొక్కిన దీవించి మొగిఁగౌఁగిలించి
యక్కున నందంద యౌఁదలఁజేర్చి

అయోధ్యాప్రవేశము

పరమసమ్మదమున బలములుఁదాను
నరిగె నయోధ్యకు నవనివల్లభుఁడు.
పుణ్యచిహ్నములతోఁబుణ్యులతోడఁ
బుణ్యమంగళ వాద్యములతోడ వచ్చి
తానును గొడుకులు దశరథాధీశుఁ
డానందమున నయోధ్యాపురిఁజొచ్చి
రాజితాలంకారరచనఁ జూపట్టు
రాజమార్గంబున రా రాజముఖులు
సఖులు దారును [5]వేడ్క సౌధంబు లెక్కి
సుఖతరాకృతుల రాసుతులఁగన్గొనుచు
సేసలు సల్ల నాశీర్వాదమెల్ల
భూసురు లొసగ విస్ఫురణ వెంపెసగ
నగణితశృంగారమై యొప్పు తనదు
నగరుఁబ్రవేశించె నరనాథుఁడంత,
గౌసల్య కేకయ క్ష్మా[6]నాథపుత్త్రి
యా సుమిత్రాదేవి యాదిగాఁగలుగు
నంతఃపురాంగన లందఱు [7]నప్పు
డెంతయుఁబ్రియమున నెదురుగా వచ్చి
చేరి వారలమీఁద సేసలు సల్లి
నీరాజనంబులు నెఱి నిచ్చి. రంతఁ,
గొడుకులందఱు మ్రొక్కఁగోడండ్రు మ్రొక్కఁ
గడుఁబ్రీతి దీవించి కౌఁగిళ్లఁజేర్చి
సీతాదికాంతలచెలువంబు బుద్ధి
చాతురిఁగన్నులు సల్లఁగాఁజూచి
తనరారుచుండిరి. దశరథుఁ[8]డంతఁ
దనయులు [9]నలువురుఁదను భజియింప
నాల్గుచేతుల నొప్పు నలినాక్షుఁడనఁగ
నాల్గుకొమ్ముల నొప్పు నాకేభమనఁగ
సకలజనానంద చరితుఁడై రాజ్య
మకలంక రక్షకుఁడై యేలుచుండె.
నొకనాఁడు దశరథుండుచిత [10]మెఱింగి
[11]ప్రకటితశుభరతు భరతునీక్షించి:

1.గతుల. 2.నరుదుగా సురమును లభినుతి. 3.తన. 4.ననఘ. 5.గేళి. 6.రాజ. 7.గూడియె. 8.డట్లు. 9.దాను నుత్సవమునఁబొంది. 10.తంబుమెఱసి. 11.ప్రకటపుణ్యోదయు.

"ఘనుఁడు మీ మామ కేకయ[1]రాజసుతుఁడు
గొనిపోదు నిన్నని కోరియున్నాఁడు
గాన శత్రుఘ్నుతోఁగదలి మీ మామ
తో నేఁగి యతనిసంతోషంబు నెఱపు"
మనవుడుఁదల్లుల కవనినాథునకు
వినతుఁడై రఘురామవిభునకు మ్రొక్కి
తాను శత్రుఘ్నుండుఁదన మేనమామ
తో నేఁగె నా భరతుఁడు పుణ్యరతుఁడు.
అంత శ్రీరాముండు యౌవరాజ్యమున
నెంతయుఁజతురుఁడై యేకాగ్రబుద్ధిఁ
దమతండ్రిఁగొలుచుచు ధారుణిప్రజకు
సమచిత్తుఁడై ధర్మచరితంబుఁబూని
సీతయుఁదానును జెలువొప్పఁగూడి
నూతనరతి సుఖార్ణోరాశిఁ దేలి
చంద్రశాలలఁగేళిసౌధ వీథికలఁ
జంద్రకాంతమణి విశాలవేదికల
గాజుటోవరుల బంగరుపడుకిండ్ల
జాజిపూఁబాన్పులఁజంపక క్రముక
నారికేళ రసాల నారంగ రంగ
దారామములఁగృతకాద్రిసానువులఁ
గొలఁకులకెలఁకులఁగుంజపుంజములఁ
జలువచప్పరముల సైకతస్థలులఁ
జాతురి మెలఁగుచు సకలభోగములు
నాతతసుఖములు నందుచునుండె.

నని యంధ్రభాష భాషాధీశనిభుఁడు
వినుత [2]కావ్యాగమవిమలమానసుఁడు
పాలితాచారుఁడపార ధీశరథి
భూలోకనిధి గోనబుద్ధభూవిభుఁడు
తమ తండ్రి విట్ఠలధరణీశుపేరఁ
గమనీయ[3]తరధైర్యకనకాద్రిపేరఁ
[4]బనుగొన నరిగండభైరవుపేర
ఘనుపేర మీసరగండనిపేర
నలఘునిశ్చలదయాయతబుద్ధిపేర
లలిత[5]సద్గుణగణాలంకారుపేర
నా చంద్రతారార్కమై యొప్పుమిగిలి
భూచక్రమున నతిపూజ్యమై వెలయ
నసమానలలితశబ్దార్థసంగతుల
రసికమై చెలువొంద రామాయణమునఁ
బరగ నలంకారభావనల్ నిండఁ
గరమొప్పు నీ బాలకాండంబుఁజెప్పె.*
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు
నివ్వసుమతి నొప్పు నీ పుణ్యచరిత.
మెవ్వరు సదివిన నెవ్వరు వినిన
సామాదిబహువేదచయధామరామ
నామచింతామణి నవ్యభోగములు
పరహితాచారముల్ ప్రభువిచారములు
పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు

1.రాజునిన్ను– గొనిపోదునని వచ్చికోరి. 2.వాక్యా 3. గుణ 4.వనజోదరుని పేర వనమాలిపేర. 5. నిర్మల.

*ఇటమీఁది ద్విపదలు గ్రంథాంతమందుండఁదగినవి. కాని వ్రాఁతప్రతులలోఁబ్రతికాండాంతము నను గూడఁ గానవచ్చుచున్నవి.

నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు
ధర్మైకనిష్ఠలు దానాభిరతులు
నాయురారోగ్యంబు లధికసంపదలుఁ
బాయక పాటిల్లుఁ; బాపక్షయంబు
వరపుత్త్రలాభంబు వైరినాశనము
సరినొప్పు; ధనధాన్యచయసమృద్ధియును
నే విఘ్నములు లేక యిండ్లలో నధిక
లావణ్యవతులైన లలనలపొందు,
నన్నలుఁదమ్ములు నభివృద్ధిఁబొంది
మన్ననతోఁగూడి మలసియుండుటయు,
సతతంబు దేవతాసంతర్పణంబుఁ
బితృగణతృప్తియుఁబెంపొందుచుండు;
నిది మోక్షసాధనం,బిది పాపహరము
నిది దివ్య, మిది భవ్య, మిదియు శ్రీకరము;
రమణీయలీల నీ రామాయణంబుఁ
గ్రమమొప్పఁబూజింపఁగల్గుఁబుణ్యములు;
వ్రాసినవారికి వరశుభోన్నతులు
వాసవలోకనివాసంబుఁగలుగు.
నెందాఁకఁగులగిరు లెందాఁక జలధు
లెందాఁక రవిచంద్రు లెందాఁకఁ దార
లెందాఁక వేదంబు లెందాఁక దిశలు
నెందాఁక భువనంబు లేపు దీపించు
నందాఁక నీకథ యక్షరానంద
సందోహదోహళాచారమై పరగు.

* * * *

రంగనాథరామాయణము

2

అయోధ్యాకాండము

శ్రీరామపట్టాభిషేక సంకల్పము

శ్రీలీల దశరథోర్వీపాలుఁ డవనిఁ
బాలించుచుండి చొప్పడ నొక్కనాఁడు:
సుతులు నల్వురలోన శుభతరమూర్తి
నతులయశోనిధి యగుచున్నవాని,
నురుసత్యమును యుక్తియుక్తంబు మితముఁ
బరహితంబునుగాఁగఁబలికెడువానిఁ,
బన్నుగాఁదనబహిఃప్రాణంబులనఁగ
సన్నుతి గైకొంచుఁజరియించువాని,
ననుదినంబును బెద్దలగువారినెల్ల
మనముల ముదమంద మన్నించువాని,
హితబుద్ధియగువాని, నెల్లభూతముల
హితమునఁగరుణ నన్వేషించువానిఁ,
బోలఁజతుర్విధపురుషార్థ గతుల
నోలిఁజిత్తంబున నూహించువాని,
ననిశంబు సంతుష్టుఁడైయుండువాని,
వినుత విచారుఁడై విలసిల్లువాని,
వెరవరియగువాని, విహితకార్యంబు
లరయ ననాలస్యుఁడై చేయువాని,
గాఢవిచారంబు గలవానిఁ,బరమ
గూఢమంత్రంబునఁగొమరొందువానిఁ
దప్పనికోపంబుఁ దగు ప్రసాదంబు
నొప్పగుప్రభుశక్తి యొనరెడువాని,
నని సురాసురులకు నవిజేయుఁడగుచు
ఘనభుజబలమునఁగడువాలువాని,
గజహయారోహణక్షముఁడైనవాని,
విజయలక్ష్మీసమన్వితుఁడైనవాని,
మాననిరోషంబు మది లేనివాని,
మానుగా భృత్యుల మన్నించువాని,
నతిరథుఁడగువాని, ననసూయవృత్తిఁ
బ్రతిదినంబును బుద్ధిఁబాటించువానిఁ,
గుముదబాంధవుభంగిఁగొమరొందువాని,
నమితప్రజానంద మలరించువానిఁ,
గరుణాసముద్రుఁడై కడు మించువానిఁ,
బరులగుణంబులు పాటించువాని,
బుద్ధి బృహస్పతిఁబురుడించువాని,
నిద్ధతేజంబున నినుఁ బోలువాని,
వెలయు ధనుర్వేద వేదశాస్త్రముల
వలయువిద్యలయందు వలనొప్పువాని,
న్యాయమార్గంబున నర్థార్జనంబు
పాయక చేయనేర్పరి యగువాని,
సైరణ ధరతోడ సరివచ్చువాని,
భూరిగుణంబులఁబొలుపారువాని,
శ్రీరాముఁ బట్టాభిషేకంబు సేసి
ధారుణి యేలింపఁదలపోసి చూచి
తలకొన్నకడఁకతో దశరథేశ్వరుఁడు
గొలువుకూటమునకుఁగొమరొప్ప వచ్చి
యందు వసిష్ఠాదులగు పురోహితుల
నందు సుమంత్రాదులగు మంత్రివరులఁ
జేరువనృపతులఁజెలులఁజుట్టములఁ
బౌరవర్యుల జానపదుల నాశ్రితుల
ధారుణీదివిజుల దండనాయకుల
ధీరుల రాజనీతిజ్ఞుల నెల్ల

వారల రావించి వారిద నినద
చారుగంభీర సుస్వరమునఁబలికె:
"మాపెద్ద లిక్ష్వాకుమనుజేశ ముఖ్యు
లీ పృథివీతలం బేలిరింపెసగ;
వారలరీతి నవారిత నీతి
నీ రాజ్యమంతయు నే నోపినట్లు
నిజకులాగతధర్మనిరతుండ నగుచుఁ
బ్రజల నేలితిని మీ ప్రాపునఁజేసి;
యిదియంతయును మీర లెఱిఁగినయదియ;
విదితంబుగా నింక వినుఁడొక్కమాట:
యఱువదివేలేఁడు లవనిఁబాలించి
నెఱి సితచ్ఛత్రంబునీడన యుండి
ముదిసితి భూభారమునకంటె ఘనతఁ
బొదలు జరాభారమును దాల్చుకతన;
నా మేను వికసిత నలినషండంబు
గౌముదిచేఁ బోలె గర్వంబు దక్కెఁ.
రమణీయగుణముల రామచంద్రునకు
సములు లే;రధికులు నర్చింపఁగలరె?
తలఁప నీతఁడు దల్లిదండ్రు లర్భకుల
నలరించుగతి మిమ్ము నలరింపఁగలఁడు;
ప్రజలెల్ల రామునిపట్టంబునకును
నిజముగా సురలకు నిష్ఠ మ్రొక్కుదురు;
జనమనోరథములు సఫలంబు లగుచు
ననుపమసుఖలీల నలరుఁగావుతమ;
కావున నిఁక రాముఁగల్యాణనాము
దేవతాహితకాము ధీగుణస్తోము
నిందీవరశ్యాము నినకోటిధాము
సౌందర్యజితకాము జగదభిరాముఁ
బ్రజలఁబాలింపంగఁబట్టంబుగట్టి
సుజనులు గొనియాడ సుఖకరంబైన
యూరట గోరుచు నున్నాఁడ;మీకు
నీ రీతి సమ్మతంబే."యంచుఁబలుక;
ఘనగర్జితంబు లాకర్ణించి యలరు
వనమయూ[1]రంబుల వడువు వహించి
మొగిఁగలకలశబ్దముఖరితాశాంతు
లగుచు భూసురముఖ్యులగు భూమిప్రజలు
దమలోనఁదారు మంతనమాడి కూడి
కమలాప్తకులున కుత్కంఠ నిట్లనిరి:
"మీ రానతిచ్చిన మేలిమిమాట
వారువీరన కెల్లవారికి హితము,
హృదయరంజకము, నభీష్టదంబయ్యె;
నదిగాక సకలప్రజానందకరుని,
రాజనీతిజ్ఞు, నిర్మలధర్మనిపుణుఁ,
దేజోజగద్బంధు, దీనైక బంధు,
సత్యసంధుఁ, బ్రసన్నుఁ, శాంతిసంపన్ను,
నిత్యవిప్రార్చనానిరతు, సచ్చరితు,
నీతియుఁబ్రీతియు నేర్పును నోర్పు
ఖ్యాతియు భూతియుఁగాంతియు దాంతి
శాంతియు మొదలైన సద్గుణావళుల
నెంతయు నీకన్న నెక్కుడై యున్న
రాముని, లోకాభిరాముని నీవు
భూమికి రాజుగాఁబూన్చుట దగదె?
త్రైలోక్యమైన నాతండేలఁజాలు
నీ లోకమేలుటదెంతమాత్రంబు?

1.రములనవారుత్స.

నీ సుతాగ్రణి రాజ్యనిరతుఁడౌనేని
భూసతి సేసిన పుణ్యంబు గాదె?
కావునఁబట్టంబు గట్టు మీ వతని;
కే వేళ మేమును నిదియె కోరుదుము."
అనుచు బద్ధాంజలులై విన్నవింప
విని తన మదిలోన వేడ్క రెట్టింప
భూమీశుఁడప్పు డుప్పొంగి వసిష్ఠ
వామదేవులఁజూచి వలనొప్పఁబలికె:
"నీ మధుమాసంబభీష్టదంబగుట
రాముని సకల సామ్రాజ్యలక్ష్మికిని
రాజుఁజేయుదము; దద్ద్రవ్యవస్తువులు
యోజించి తెప్పింపుఁడుచితవైఖరిని."
నని పల్క వారు నయ్యభిషేకయోగ్య
ఘనవస్తువులు గూర్పఁగాఁబంచి. రంత,
నాదిత్యకుల గురుండగు వసిష్ఠుండు
మేదినీపతియాజ్ఞ మెయికొని యపుడు
పరిచారకులఁజూచి పలికె:"మీ రింకఁ
బొరి సువర్ణంబులుఁబొలుచు రత్నములు
నెల్ల యోషధులును నెసగుగంధంబు
తెల్లఁబుష్పంబులుఁదేనియఘృతము
లాజలు నూతన లలితవస్త్రములు
రాజయోగ్యంబగు రథవరేణ్యమును
మణికాంచ[1]నాంచితమహితాయుధములుఁ
బ్రణుతలక్షణమైన భద్రసామజము
నవదాతహయమును నాలవట్టములు
ధవళాతపత్రంబుఁ దగుచామరములు
ఘనకేతనము హేమకలశముల్ నూఱుఁ
గనకశృంగంబులు గలవృషోత్తమము
వఱలుసమంచితవ్యాఘ్రచర్మంబు
మఱియును వలసిన మహితవస్తువులు
నొగిఁదెండు మీ రగ్నిహోత్రశాలకును;
నగరివాకిండ్లను నగరవీథులును
బురగోపురంబులుఁబొరి నొప్పుసేయుఁ
దరుదార శిల్పంబు లందంద మెఱయఁ;
గలువడంబులుఁబతాకలుఁదోరణములు
గలయంగఁబురలక్ష్మి గైసేయుఁడెలమి;
[2]నోలి భూసురులకు నొక లక్షకైనఁ
[3]బోలనన్నంబు లొప్పుగఁజేయుఁడెలమి;
దక్షిణార్థంబైన ద్రవ్యంబులెల్ల
[4]నక్షీణముగఁగూర్పుఁ[5] దఖిలయత్నముల;
నందఱుఁబూజోపహారాది విధులఁ
బొందుగాఁగొలువుఁడు [6]పురదేవతలను;
వారాంగనలు వీరు వారన కెల్ల
వారును గైసేసి వారక నగరి
రెండవవాకిట రీతితో వచ్చి
యుండుఁడు; నగరి భటోత్తముల్ గొలువ
నెఱిఁగింపు"డనిన వారెల్ల కార్యములు
మఱవక కావించి మది ముదం[7]బొదవ
నా వసిష్ఠునితోడ నంతయుఁ జెప్పఁ
గా విని దశరథక్ష్మాపాలుఁ డపుడు
క్ష్మావల్లభుండు సుమంత్రాది[1]మంత్ర
కోవిదులను బంధుకోటిఁబేర్వేర

1.నాంకిత. 2.నోజ. 3.భోజనా. 4.నక్షయంబు. 5.దధిక...న. 6.భూ. 7.బలర.

రావించి చెప్పి వారలు సమ్మతింప
వేవేగ రఘురామవిభుని రప్పించి
తన చూపులను సుధాధారలు దొరుగ
జననాథుఁడారామచంద్రుతో ననియెఁ:
"బెనుపొందఁగడిమిమైఁబెద్దగాలంబు
జనులెల్లఁబొగడ రాజ్యము సేసి యేను
దానముల్ ధర్మముల్ దనరుయాగములు
నూనిననిష్ఠతో నొగిఁ బెక్కు సేసి
కడపట నీ యట్టి కల్యాణశీలుఁ
గొడుకుఁగాఁ బడసితిఁగోర్కి దీపింప.
నే నింక భూభార మిట మోవఁజాలఁ;
గాన నిన్ బట్టంబు గట్టెదఁబ్రీతిఁ.
జెలువారఁబట్టాభిషేకంబు సేయ
లలిత[2]మై యొప్పెడు లగ్న మెల్లుండి.
యొనర సీతయు నీవు నుపవాసముండుఁ
డెనసిన భక్తితో నెల్లి సంప్రీతి."
నని పల్కుటయు రాముఁడవనీశుఁజూచి
వినయధైర్యంబులు వెలయ నిట్లనియె:
"జననాథ!నాకు మీ చరణపద్మములు
గొనకొన్నభక్తితోఁ గొలుచుటకంటెఁ
గడచినకార్యంబు గలదె లోకమున?
నుడుగుఁడీ పలుకులయోగ్యంబు."లనుడు
"ననఘచారిత్రుఁడ!వతి[3]పుణ్యధనుఁడ!
వినకులరత్నంబ; వీవు దక్కంగఁ
దగువార లెవ్వరు ధరణి[4]వాలింపఁ?
దగిలి[5]కైకొను మిఁక ధాత్రేకవీర."
యని పల్కుటయు రాముఁ"డట్లకా."కనుచు
దన నగరికిఁబోయెఁ. దదనంతరంబ,
పౌరుల రాజుల బంధులనెల్ల
వారల వీడ్కొల్పి వనజాప్తకులుఁడు
అంతఃపురంబున కరిగి శ్రీరాముఁ
జెంతనున్న సుమంత్రుచేఁబిలిపించి
తన సమీపమున నా తనయుఁగూర్చుండఁ
బనిచి యానందబాష్పము లుప్పతిలఁగ:
"నాపాలిభాగ్యంబ, నా నిధానంబ
నా పుణ్యసారంబ, నా తపఃఫలమ,
నా పుత్త్రరత్నంబ, నా కలలందు
దీపించె నశుభవర్ధితనిమిత్తములు;
ఘనదుర్గ్రహములు నుల్కాపాతములును
గనుఁగొంటి; మనసు వైకల్యంబు నొందెఁ;
గావునఁబుష్య[6]యోగంబున నిపుడు
నీవు పట్టముఁబూన నిండు నా కోర్కి.
యాలస్యమేల? నీ యభ్యుదయమున
కీ లోకమంతయు నెపుడుఁగాంక్షించు."
నన విని దశరథునానతి నీయ
కొని మ్రొక్కి తండ్రి వీడ్కొని రాఘవుండు
తన తల్లికిని సుమిత్రకు నట్టివార్త
జనకనందనకు లక్ష్మణునకుఁజెప్పి
వారల సంతోషవార్ధిఁ దేలించి
యా రామవిభుఁడు శీతాంశు సన్నిభుఁడు
తన నగరికివచ్చెఁ దాను సీతయును
ఘనమైనహృదయ వికాసంబు తోడ.

1.మంత్రి. 2.పుణ్యోదయలగ్న. 3.సత్త్వధనుఁడ. 4.పాలనము. 5. కావింపుముత్రైలోక్యవీర. 6.యోగము లెస్స నీకు.

నంత వసిష్ఠతో ననియె భూవరుఁడు:
"సంతోషమెసగంగఁజని రామచంద్రు
మునినాథ! యుపవాసమునకు సంకల్ప
మొనరింపఁజేయుము యుక్తమార్గమున.
ననవుడు బ్రహ్మరథారూఢుఁడగుచుఁ
జని వసిష్ఠుఁడు రామచంద్రుని నగరి
యమ్ముఁడువాకిండ్ల యందాఁకఁబోవ
నిమ్ముల రాముఁడు నెదురేఁగుదెంచి
[1]యవరోహణంబుదా నమరఁజేయించి
యవతీర్ణరథుఁడైన యతనికి మ్రొక్కి
లోనికిఁదెచ్చి యా లోకవంద్యునకు
మానుగా సత్కృతుల్ మనసారఁజేయఁ
బుణ్యాహవాచనంబును నుపవాస
పుణ్యసంకల్పంబుఁబొసఁగఁ జేయించి
వెలయ రాముఁడు పదివేలధేనువుల
నెలమి దక్షిణగాఁగ నిచ్చినఁ గొనుచు
వచ్చి వసిష్ఠుఁడు వసుమతీపతికి
నచ్చుగాఁజెప్పి గృహంబున కరుగ
నంతఃపురంబున కరిగె భూవిభుఁడు.
నంత నక్కడ రాముఁడానంద [2]మొదవ
జానకితోఁగృతస్నానుఁడై విష్ణు
మానుగాఁ[3]గూర్చి హోమంబు గావించి
యాహవిశ్శేషంబు నమరఁబ్రాశించి
యూహ విష్ణుధ్యాన మొనరఁజేయుచును
విశదనిశ్చయబుద్ధి విష్ణుగేహమునఁ
గుశశయ్యపైఁబొల్చి కులగురుండైన
యావసిష్ఠుఁడు సెప్పినట్టిచందమున
ధీవరిష్ఠుఁడు రామదేవుండు నిష్ఠ
నుపవాసముండె. నయోధ్యలో నంత
విపులసమ్మదమున విలసిల్లువారు,
గలయంగఁగస్తూరి కలయంపిఁజల్లి
కొలఁదిముత్తెముల మ్రుగ్గులు వెట్టువారు,
నరుదార నుత్తుంగ హర్మ్యంబులందు
సరినొప్పుదేవతా సదనంబులందు
విపణిమార్గములందు వివిధచిత్రముల
విపులపతాకలు వెస నెత్తువారుఁ,
జెలువార గృహములు సిత్రించువారు,
నలిమీఱ మణితోరణము లెత్తువారు,
విరులచప్పరములు విరచించువారుఁ,
బురవీథిఁగేతనంబులు నిల్పువారుఁ,
గలువడంబులు డంబుగాఁగట్టువారుఁ,
గలిమి నొండొరు లర్థిఁగైసేయువారు,
బెరయంగ నిస్సాణ భేరీ మృదంగ
మురజశంఖాదులు మొరయించువారుఁ
బొలుచుదివ్యసుగంధపుష్పాక్షతములు
వెలయంగఁగైకొని విలసిల్లువారు;
నభిషేకసుముహూర్తమరయించువారు,
విభుఁడైనదశరథు వినుతించువారు,
నిలువేల్పులకుఁబూజ లిచ్చెదువారుఁ,
గలకొద్దిదానముల్ గావించువారుఁ,
బురరాజవీథి గుంపులు గూడువారు,
సరసకథాగోష్ఠిఁ జరపెడువారు,

1. యవతీర్ణరథునికి నతిభక్తిమ్రొక్కి – సవినయంబుగ నంతసంబున నపుడు 2. మంద 3.గౌరి.

రాముఁడే రాజుగాఁబ్రార్థించువారు,
రామునిఁగొలువ సంభ్రమపడువారు,
రామకీర్తనముల [1]రాగిల్లువారు
నై మహోత్సవకోటు [2]లలరించుచుండ;

మంథర దురాలోచనము

నప్పుడు మంథరయను కైకదాసి
తప్పక తన మేడఁదా నెక్కి చూచి
"యిదియేమి [3]సంభ్రమ మీ పురలక్ష్మి
పొదలుచున్నది మహాద్భుతవైభవములఁ.
బౌరులందఱును నపార శృంగార
చారుశరీరులై [4]సంచరించెదరు.
కౌసల్యనగరిలోఁగల కాంతలెల్లఁ
గైసేసియున్నారు గడు[5]వేడ్కతోడ.
నేలకో కౌసల్య యెద నుబ్బియుబ్బి
వేలసంఖ్యధనంబు వెచ్చపెట్టెడిని."
అనుచుఁబ్రమోదాదియగు రాముదాదిఁ
గనుఁగొని యడిగి యక్కామినివలన
రాముఁబట్టముగట్టి రాజుఁగావింప
నా మహోత్సవకోటులని నిశ్చయించి
[6]పనివడి"రాముఁడు బాల్యంబునందుఁ
దన కాలువిఱిచిన తప్పు సాధింప
నిది నాకుఁదఱి."యని యిచ్చఁజింతించి
యది హెచ్చి కైకతో నంతయుఁజెప్ప
వచ్చి తత్కేళీ నివాసంబుఁజొచ్చి
మచ్చిక నుయ్యెలమంచంబుమీఁదఁ
బ్రవిమలమృదులతల్పంబుపై వేడ్కఁ
బవళించి [7]యున్న యప్పద్మాక్షిఁజూచి
"లెమ్ములెమ్మో భామ! లీలాభిరామ!
యిమ్మెఱుంగవు కార్యమేమియు."ననుచుఁ
గొనరెట్టవట్టి గ్రక్కున లేవనెత్తి
తన నేర్పుమాటలఁదరుణి కిట్లనియె:
"వామలోచన!నీకు వచ్చిన భయము
నీ మదిఁదలపోయ నేర వెంతయును.
'వసుధాధిపతి నాకు వలచు; నా భాగ్య
మసమాన'మని చెప్పు; దది బొంకులయ్యె.
నది యెట్టిదనఁ: బెద్దయాలికి వెఱచి
మదిరాక్షి! నిను[8]నేఁడుమఱి మోసపుచ్చి
భరతుని నొకవంకఁ బరభూమి కనిచి
పరికించి రఘురాముఁ బట్టంబుగట్టఁ
దలఁచుచునున్నాఁడు దశరథేశ్వరుఁడు.
నెలఁత! యిట్టిదయైన నీ కేటి బ్రతుకు?
రాజుల మది నమ్మరాదు. నీ వేల
వేజాడలను విఱ్ఱవీఁగె దో బాల?
యిట్టి మోహవిదూరు నిట్టివంచకుని
నిట్టిబూమెలకాని నెందు నేఁగాన.
మగఁడె యాతఁడు మైత్రి మాలినయట్టి
పగవాఁడుగాక యీ పట్టున నీకు!

1.రాజనిరంజిల్లు. 2.లటుసెల్లు. 3.చందమో యీ. 4.సంతసించెదరు. 5.వింతగాఁగ. 6.ఈ ద్విపదప్రక్షిప్తము కాఁబోలును చూ. బాలకాండ. అను "తొల్లి కౌసల్యాతనయుచేతం దనకునైన చరణతాడన భంగంబు వైరకారణంబుగాఁగొని." భాస్కర రా. 7.నిదురించుపద్మాక్షి. 8.వేడ్క.

సవతికుమారుని జగతియంతటికి
ధవునిగాఁ జేసిన ధవళాయతాక్షి!
నీ కుమారునకును నీకును నాకు
శోక మబ్బుటెకాక సుఖమేల కలుగు?
నీ కరణంబుగా నీ తండ్రి వనుపఁ
జేకొన్నప్రేమ వచ్చినదానఁ [1]గాన,
నీ లెస్స నాలెస్స నీకైన లేమి
నా లేమి గాన నానావిధంబులను
హితవు సెప్పితి నీకు నిందుబింబాస్య!
మతి నీదు పుత్త్రుండు మనుట దలంపు:'
మనిన వేడుక పూని యా కైక దాని
వినుతించి కౌఁగిట వేగంబ చేర్చి:
"శ్రీరాముపట్టాభిషేకోత్సవంబు
సేరి నా కెఱిఁగించి చెవులకు విందు
సేసితి; వేమందుఁజెలువ! నీ పొందు
వాసిగా ఫలియించె; వక్రోక్తులుడుగు.
భరతునకంటె నా భరతాగ్రజుండు
దిరమైనభక్తి విధేయుండు నాకు.
నీ మేలువార్తల కేను మెచ్చితిని
భామరో!"యనుచు నేర్పడ[2]నొకసొమ్ముఁ
"గొమ్ముకొ"మ్మని యొసగుటయు నా సొమ్ము
నమ్మాయలాఁడి యల్లటు పాఱవైచి
పాపంబు హృదయతాపంబుఁగోపంబు
దీపింపఁబలికె నత్తెఱవతో మఱియు:
"నిది యేమిమేలుగా నిచ్చ నుబ్బితివి?
యిది యేమిమెచ్చుగా నిచ్చితి నాకు?
నిది యేమి కైక? యీ హితవు గైకోక
వదరి పల్కితి నీతి భావింపలేక."
సవతికుమారుఁ డీ సామ్రాజ్యమునకు
ధవుఁడైన సకలభూధవులు బాంధవులు
బ్రజలు మంత్రులు రాముపంపు
సేయుదురు.
గజహయాదిబలంబు కైవసంబగును.
దశరథునకు స్వతంత్రము లేదు పిదప.
శశిముఖియైన కౌసల్య సంపదల
విఱ్ఱవీఁగఁగ [3]సరివెలఁదివై యుండి
వెఱ్ఱిదానవె యెట్లు వేగించె దీవు?
అది యిది యేల? నీ వావధూమణికి
నొదుఁగుచు దాసివై యుండంగవలయు;
భరతుఁడు నా రఘుపతికి భీతిలుచు
వెరవేది భృత్యుఁడై విహరింపవలయు;
రాచదేవులటంచు రమణి సీతకును
నీ చిన్నికోడ లెన్నికఁ గొల్వవలయు;
నెలఁత! యిట్టిదయైన నీకేటి బ్రతుకు?
కలదుపాయం [4]బిట్టికార్యంబునకును.
వనదుర్గముల రాము వసియింపఁబనుపు;
[5]పనుపుము భరతునిఁబట్టంబు[6]గట్ట."
ననవుడుఁగైకేయి:"యక్కటా!నాకు
జననాథుఁ[7]డింతటి చనవేల యిచ్చు?
నా రాజు నేమని యడుగుదు నేను,
నీ రెండు? దశరథుఁడేల నాకిచ్చు?
నెక్కడిమాట! నీవెన్ని సెప్పినను
నిక్కార్యఘటన నా కే రీతిఁబొసఁగు?"

1.నేను. 2.గొంత. 3.నీవు వెలితిగానుండి – వెఱ్ఱిదానాయెట్లు వేగింపఁగలవు? 4.బునీ కార్యం. 5.పనివడి. 6.గట్టు– మ. 7.డెంతైనఁ జనవిచ్చునేని.

ననుచున్న కైకతో నా యుపాయంబు
తన[1]కీడు మెఱసి మంథర సెప్పఁదొడఁగె:
"బడఁతుక!తొల్లి శంబరుఁడు నింద్రుండుఁ
దొడరి పోరాడ నింద్రునకునై పూని
నినుఁదోడుకొని సైన్యనివహంబుఁదానుఁ
జని రాత్రి మార్కొన్న శంబరుతోడఁ
బోరాడు దశరథభూపాలుమీఁద
నా రాక్షసుఁడు మాయ[2]లలుకఁబన్నుటయు
ధవళాంగుఁడనుమునిదయ నీవు గన్న
యవిరళంబగుమాయ నమ్మాయ లణఁచి
నీ విభునా దైత్యు నిశితాస్త్రనిహతిఁ
జావకుండఁగఁగాచి సంప్రీతిఁ జేసి
వసుధేశుచే నాఁడు వరములు రెండు
మసలక పడసితి; మఱచితే వాని?
నీవె నా కీ కథ యెఱిఁగించి మఱచి;
తీ వాత్మమఱచిన నే నేల మఱతుఁ?
బట్టంబుఁబెడఁబాసి పదునాలుగేండ్లు
గట్టిగా మునిచర్యఁ గౌసల్యకొడుకు
దారుణకాంతారతలము నేలుటకు
ధారుణీతలము నీ తనయుఁడేలుటకు
నా రెండువరములు నవనీశు నడిగి
యీ రెండుతెఱఁగుల నిటు సేయఁబనుపు.
పడఁతుక! యతఁడెంతప్రార్థించెనేనిఁ
దొడవులెన్నేనిఁ దోడ్తో నిచ్చేనేని
జడమతి లోఁగాక సత్యంబు నెఱపి
విడువక యీ కార్యవిధము సాధింపు.
పతి బొంక వెఱచు; నీ పై నెయ్య మెక్కు
డతకరింపఁడు సేయు."ననిన రాగిల్లి:
"నీ వంటి ప్రియురాలి, నీ వంటి సఖిని,
నీ వంటి నయగుణనిధి నెందుఁగాన.
నీవు నా చే విన్న యీ వరద్వయముఁ
గావరంబునఁగానఁగా వరారోహ!
యీ వెంచినటువలె నీ భూమికెల్ల
నా వరతనయుండు నాయకుండైన
బాగుగా నపరంజిబంగారుచేత
నీ గూను వొదిగించి నీ ముఖేందువునఁ
దిలకంబుఁగస్తూరి దిద్ది నీ మేను
వలనొప్ప భూషణావళులఁగైసేసి
నటియించుమరుని [3]యందలపుఁగొమ్మనఁగఁ
గుటిలకుంతల! నీవు గ్రుమ్మరుచుండ
సఖులెల్ల నీ మాట జవదాటకుండ
సఖియ![4]నిన్నలరింతు సతత మే."ననుచుఁ
గైక మంథరకు సత్కారముల్ సేసి
యేకాంతమునఁదనయింటికిఁబోయి
పెట్టినసొమ్ములు పెట్టెలోఁ[5]బెట్టి
దట్టమౌ కస్తూరిఁదలపట్టు వెట్టి
మలినవస్త్రము గట్టి మది నల్కఁ[6]దొట్టి
చలము [7]సేపట్టి భూస్థలిఁబండె. నంతఁ
దనలోన నూహించి తనుఁగొల్చివచ్చి
మనమార నున్న యా మంథరఁజూచి:
"జననాయకుఁడు రామచంద్రునిఁబిలిచి
వనమున మునివృత్తి వర్తింపఁబనిచి

1.రెడుననుచు. 2. లడరించుటయును. 3.యందపుఁగొమ్మయనఁగ. 4. నిన్నేలింతు. 5.వైచి. 6.బుట్టి, దోఁప, తోడ. 7. సాధింప.

భరతునిఁ దన రాజ్యభరమునకెల్లఁ
గరమర్థిఁబట్టంబు గట్టినఁగాని
యన్నపానములొల్ల; నాభరణంబు
లెన్ని యిచ్చిన నొల్ల; నేమియు నొల్ల;
నిట లేచిరా నింక నే." నంచు నలుక
నటుపూని మదిలోన నలయుచున్నంతఁ;
గైకేయితోడ రాఘవుని పట్టాభి
షేకోత్సవంబుఁ దాఁ జెప్పెదననుచు
నా రాత్రి దశరథుండచటి కేతెంచి
చారుమాణిక్యకాంచనధగద్ధగిత
కేళీగృహంబునఁ గేకయపుత్త్రిఁ
బోలంగఁబరికించి పొడగాన కపుడు
దౌవారికునిఁగాంచి దశరథుండడుగఁ
గా వాఁడు [1]వణఁకుచుఁగరములు మొగిచి:
"దేవ! యా కోపమందిరములోపలికి
దేవి విచ్చేసె; నేతెఱఁగొకో యెఱుఁగ."
నని వాఁడు వలికిన[2]నా మాట గుసుమ
ధనురుగ్రటంకారదారుణంబగుచు
వీనులఁబడ మోము వెలవెలఁబాఱ
మానవాధీశుండు మానసంబునను
మానైన ధృతి దూలి మ్రాన్పడి కలఁగి
మానంబు డోలాయమానంబు గాఁగఁ
బ్రేమానుబంధంబుఁ బ్రీతి రెట్టింప
నా మందిరంబున కల్లన వచ్చి
యనిమిషపురినుండి యచ్చరలేమ
సనుదెంచి పడియున్నచందంబు దోప
నూరక ధరణిపై నున్న యా వికచ
నీరజాననఁజూచి నివ్వెఱఁగంది
వెఱవెఱపాటొంది వేదనఁజెంది
తెఱవడగ్గఱఁ జేరి దీనుఁడై యపుడు
యా యింతియొడలెల్ల నంటి దువ్వుచును
గాయజవివశుఁడై కడువేఁడఁదొడఁగె:
"నిందీవరాక్షి! పూర్ణేందుబింబాస్య!
యిందిందిరాలక! యీ నేల నలుకఁ
బవళింప నీకేల? బాలేందుఫాల!
యవిరళమృదులపర్యంకంబు లుండఁ?
గోమలధవళ దుకూలంబు లుండ
నీ మైలచేల నీ వేల కట్టితివి?
పసిఁడిశలాకకుఁబ్రతియైన మేనఁ
బొసఁగ భూషణములు పూనవేమిటికిఁ?
జలపట్టి కొఱనెలచందమౌ నుదుటఁ
దలపట్టు వెట్ట నీ తలఁపెట్టుపుట్టె?
నీలాలకంబులు నిగ్గులుదేర
నేల పాపట దీర్ప విన్నాళ్లరీతిఁ?
గెమ్మోవి కిన్మడికెంపు సంధిల్లఁ
గమ్మఁదమ్ముల మేల కాక్షింప వబల!?
జిలుఁగువెన్నెలతేట [3]జిగి నవ్వుమొలక
మొలపింపవేటికి ముఖచంద్రునందు?
నిదియేమి కైక, నీ విటు సిన్నవోవ?
మదిఁదూలి నీ కింత మఱుఁగ నేమిటికి?
నెవ్వరు నీ దెస నెగ్గులు[4] వలికి?
రెవ్వరు మాఱాడి రెదిరి నీ తోడ?

---

1. వగచుచు. 2.యా మాటలెల్ల. 3. చిఱు. 4. వట్టి.

వారి నెఱింగింపు వారిజనయన!
వారి వారింతు నెవ్వారలనైన."[1]
నని పల్కి కన్నుల నందంద[2]క్రమ్ము
ఘనబాష్పపూరముల్ గరములఁదుడిచి
"లేమ! నీ వొకదిక్కులేని చందమున
భూమిపై నిటు ధూళిఁబొరల నేమిటికి?
గాము సోఁకెనొ, లేక ఘనమైనరోగ
మేమి వాటిల్లెనో, యెఱిఁగింపు నాకు.
[3]వెజ్జులఁబిలిపించి, వేగ మాన్పెదను.
లజ్జింప నేటికి లలితాంగి! నీకు?
నటుగాక నీ తలంపరయ నొండైన
నిటు సేయుమని పల్కు; మేనెచేసెదను;
వనిత! నీ కొఱకునై వధ్యులు గాని
యనఘచరిత్రులనైనఁజంపెదను;
చంపంగఁదగిన దుర్జనకోటినైనఁ
గంపించి నీ మాటఁగాచి పుచ్చెదను;
నీకుఁబ్రియంబైన నిరుపేదనైనఁ
జేకొని రాజుగాఁజేసెద నెలమి;
భామ! నీ కరుణకుఁబాసినయట్టి
శ్రీమంతునైన దరిద్రుఁజేసెదను;
నేను నా వారు నీ హితబుద్ధి గడవఁ
గానేర;మిట్లుండఁ గారణంబేమి?
లేమ! నా మాట లాలించి నీ విపుడు
మో మెత్తు నా మదిముచ్చట దీఱ;
నడిగిన ప్రాణంబులైన నీ కిత్తు;
నడుగుము నీ." వన్న నా నందమంది
యన్నాతి విభునినెయ్యముఁదియ్య మెఱిఁగి
సన్నపుటెలుఁగున జననాథుఁబలికె:
"దేవ! నేఁజెప్పిన తెఱఁగున నీవు
గావింతు నని బాస గావించి తేని
మఱి యెఱింగింతు నమ్మాట నీ."కనినఁ
దెఱవతో దశరథాధిపుఁ[4]డప్పుడనియె:
"వీరుఁడెవ్వఁడు మేటివిలుకాండ్రలోన;
సార మెవ్వఁడు ధర్మసమితిలోనెల్ల;
నెవ్వనిఁజూడక యే నుండఁజాల;
నెవ్వఁడు[5]నను భక్తి నే ప్రొద్దుఁగొలుచు;
నట్టి రాఘవునితో డతివ! నీ కోర్కి
నెట్టన గావింతునే."నన్న నలరి
మరుదగ్ని శశి నభోమణిముఖ్యులైన
సురలఁ బేర్పేర సాక్షులుగా నొనర్చి
ధరణీశుమదిలోనితమకంబుఁదెలిసి
కరుణకుఁబెడఁబాసి కైకేయి వలికె:
"నొలసి దేవాసురయుద్ధంబునందు
వలనొప్ప నిచ్చితి వరములు రెండు
భూవర! మఱచితే బుద్ధిఁజింతింపు;
మా వరద్వయము నిన్నడిగెద నిపుడు.
నాదిత్యకులజుండవగు మహారాజ!
వాదిరాజులకంటె నధికపుణ్యుఁడవు;
తప్పాడ; వాడినఁదప్పవు; నాకుఁ
దప్పక వరములు దయ నిచ్చితేని
ధరణికంతటికిని [6]దగు రాజుగాఁగ
భరతుఁబట్టముగట్టఁ బనుపు మొక్కటికిఁ;

1.నెవ్వరు నీమాటలిటమీఱిచనిరి?- యివ్వగ నీకేల? యిట్లుండనేల?-ననిపల్క...2.దొరుగు
3.వెజ్జులఁబిల్చిన (లువచ్చిన)వేగమాన్పెదరు. 4.డిట్టుల. 5.భక్తినన్నెప్పుడు. 6.దగ.

బరగఁదాపసవృత్తిఁ బదునాలుగేఁడు
లురుదుర్గముల రాము నునుపు మొక్కటికి."
ననుపల్కు నిర్ఘాతమై వచ్చి చెవులఁ
గొని[1]కాఁడి నొప్పింపఁగుంభినిఁద్రెల్లి
పెలుకుఱి[2]మూర్ఛిల్లి పెద్దవ్రొద్దునకుఁ
దెలివొంది కైకేయిదెసఁజూచి పలికెఁ :
"గోమలి! కేకయకులమునఁబుట్టి
యీ మాటలాడ నీ కెట్లాడెనోరు?
అడవులపాలు గమ్మని రాముఁద్రో[3]వ,
నెడపక తొల్లి నీ కె గ్గేమిసేసెఁ?
గౌసల్యకంటె నిన్ ఘనముగాఁజూచు;
నీ సేవ లొనరించు; నీ పంపు సేయు;
నటువంటి సుగుణాఢ్యుఁడైన శ్రీరాము
నెటువలెఁబొమ్మంటివే దయమాలి?
యడవుల కతని నీ వంపుమటన్న
నెడ సూచి చూచి నేనెట్లు పొమ్మందు?
నా మహాత్ముని రాము నడవుల కనిచి
యీ మేనఁబ్రాణంబు[4]లే నెట్లు దాల్తు?
నృపపుత్రివని నిన్ను నెమ్మిఁగైకొంటిఁ;
జపలలోచన! కాలసర్పంబవైతి.
నా రాజ్యమైనఁ బ్రాణములైన [5]విడుతు;
నా రాము విడిచి పొమ్మని పల్కఁజాల.
నను వృద్ధుదీను ననాథు దుర్బలుని
మనికితపడకుండ మగువ! రక్షింపు.
చక్కఁగా నీ పాదజలజంబులకును
మ్రొక్కెద నేను రాముని[6]యెడాటమునఁ
జెలువ! యీ [7]పాపంబు సింతింపనీకు
వల."దన్నఁగోపించి వామాక్షి వలికె?
"రాజేంద్ర! సత్యపరాక్రమస్ఫూర్తిఁ
బూజితకీర్తి[8]వై బొంకంగఁదగునె?
యిట్టు దేవత లింద[9]ఱెఱుఁగంగ నొట్టు
వెట్టి తప్పెద వెట్టి పృథ్విపాలుఁడవు?
ఒక గువ్వకై తనయొడలి మాంసంబు
నొకడేగకును శిబి యొసగఁడే తొల్లి?
క్షోణిదేవున కలర్కుండను రాజు
త్రాణతో నొసగఁడే తన లోచనములు?
చెలరేఁగి జలధియుఁజెలియలికట్ట
బలిమి దాటక లోనుబడి యుండలేదె?
అది యట్టులుండె: నీ యన్వయోద్భవులు
మదిలోన నవ్వులమాటలకైనఁ
గలనైన బొంక; రిక్ష్వాకుండ వయ్యు
వెలయఁగౌసల్యకు వెఱచి బొంకెదవు!
బొంకెడువాఁడొక్కపురుషుఁడే యకట!
బొంకితి; నినుఁ[10]జూడ బుద్ధిగా;దింక,
విచ్చలవిడి నేను విషమైన మ్రింగి
చచ్చెద; నటమీఁదఁజంపింపు భరతుఁ;
బావనుండగు రాముఁ బట్టంబు గట్టి
నీవుఁ గౌసల్యయు నెమ్మది నుండుఁ.
దని పల్కుటయు శోక మాత్మరెట్టింప
జననాథుఁ[11]డెంతయుసంతాపమంది

1.కాఁడమూర్ఛిల్లి. 2.భూపతి. 3.య. 4 లెట్లునిల్పుదును. 5.నిత్తు. 6.బాయఁ(విడ్వఁ)జాల. 7.పాపంపుఁజింత చింతింప. 8.మై. 9.టెఱిఁగినమాటలెట్టు. 10.బొంద. 11.డెంతేని.

వెలవెల[1]పాటు వివేకహీనతయుఁ
గలిగి యా కైకతోఁగ్రమ్మఱఁ బలికె:
"నేల కైకేయి, నీ కిట్టిపాపంబు
బాలిశత్వంబును బ్రాపించె మదిని?
అన్నయుండఁగఁ దమ్ముఁడవినీతితోడ
నిన్నేల యేలునా? యిన్నియు నేల?
నీ కుమారుఁడు ధర్మనిరతుండు భరతుఁ
డీ కలుషక్రియ కెట్లొడికట్టు?
మా కులాగతమైన మర్యాదఁదలఁపు;
శోకార్తుననుఁదెగఁజూడక [2]మనుపు.
మెప్పుడు నిల్లాలు హితము భక్తియును
దప్పక సఖిరీతిఁ, దల్లిచందమున,
దాసివైఖరి, సహోదరితెఱంగునను
నా సేవ లొనరించు నానా విధముల;
నట్టి కౌసల్య మోహపుఁబట్టిఁబాసి
పట్టైనధృతి నెట్లు ప్రాణముల్ వట్టు?
సౌదామనీ లతాసంకాశదేహ
వైదేహి యేరీతి వగల వేగించు?
నా సుమిత్రాపుత్త్రుఁడతనితల్లియును
నీ[3]సుద్ది విని శోక మెట్లడంచెదరు?[4]
"అకట!కామాంధుఁడై యాలిమాటలకు
సకలభూభువనరక్షణదక్షుఁడైన
యగ్రనందను రాము నడవుల కనిచె;
నుగ్రాంశుకులకీర్తులుడిగెఁబొ."మ్మనుచు
వెఱగంది రచ్చలు వీథులు గలయఁ
దఱచు మూఁకలు గట్టి తలపోసి చూచి
కల్లుద్రావిన విప్రు గర్హించినట్టు
లెల్లరు నెంత గర్హింతురో నన్నుఁ!
గావున నెల్లలోకములకుఁ గీడు
గావించి యే సౌఖ్యగతులందె దీవు?
ఇది[5]యది యేల? నేనిఁక నొక్కమాట
ముదిత!సెప్పెద నిక్కముగ;నీవు వినుము:
కలువరేకులఁబోలు కన్నులవాని,
మొలకనవ్వులమోము మురిపంబువాని,
బలువైనయాజాను బాహులవాని,
వలరాజు[6]నేలు చెల్వము గలవాని,
నల్లఁగల్వలకాంతినగు మేనివానిఁ,
జల్లఁజూపులు వెదసల్లెడువానిఁ,
గెంపుపెంపడఁగించు కెమ్మోవివాని,
నింపుగుల్కెడునడ నెసగెడువాని,
జిగియద్దములఁబోలు చెక్కులవాని,
మగఁటిమి దివిజుల మఱపించువాని,
సుధలొల్కుతియ్యని సుద్దులవాని,
బుధులకు హిత మాత్మఁ బూనెడువాని,
[7]వలసి నా కెపుడు సేవలు సేయువాని,
నిలువెల్ల ధర్మమై నెగడెడువాని,
రాముని, జితభృగురామునిఁ,గాంతి
సోముని, సద్గుణస్తోమునిఁ, గీర్తి
కాముని, సౌందర్యకాముని, శాంతి
ధాముని, రవిసమధామునిఁ బాసి

1.ఁబోయి. 2.నిలుపు. 3.సొద. 4.శ్రీరాముపట్టాభిషేకంబుఁ గోరి – పౌరులందఱు వేడ్కఁబడి యుండుచోట, నా రాము నడవుల కనిచితినేని – ధీరాత్మకులు నన్నుఁ(త్మననుఁబ్రువ్వ) దిట్టకుండెదరె? – కావున నెల్ల.... 5.యేలకో కైక యింకొక్క 6.గేరు. 7.వలచి.

నిమిషమాత్రంబైన [1]నే నోర్వఁజాలఁ;
గమలాక్షి! నీ వెఱుంగవె యిట్టి [2]దౌట.
ఆ యుత్తమోత్తముండడవుల కెపుడు
వోయె నా ప్రాణముల్ వోవు నాక్షణమ.
కఠినాత్ముఁరాల! యీ కల్మషంబేల?
శఠమతిఁగోరెదు సాధ్వివైయుండి?
ఆలవై ప్రాణాపహారంబు సేయు
కాలరాత్రివిగాక కాంతవా నీవు?
నడచి రాముఁడు గాననముల కెట్లరుగు?
నడవుల నెట్లుండు నందఱఁబాసి?
మెత్తనిపాన్పున మే[3]నొత్తు భోగి
యెత్తెఱుఁగున నుండు నిలఁదృణశయ్య?
బంతి నిష్టాన్నముల్ బంధులుఁదాను
నెంతయునియతితో నిట యారగించు
కడుపుణ్యదేహికిఁ గందమూలములు
నెడపక భుజియింప [4]నెట్లు సిద్ధించు?
నతివ! నీ కతిభక్తుఁడైన రామునకు
మతిఁగీడు దలఁపక మన్నింపు."మనుచు
నడరుశోకంబున నడుగులమీఁదఁ
బడిన మ్రొక్కొల్లక పాదముల్ దిగువ
భూకాంతుఁడిలఁబడి [5]పొగులుటఁజూచి
కైకేయి దశరథుఁగని యిట్టులనియెఁ:
"జాలుఁ[6]జాలునువట్టిజగజాలిమాట;
చాలింపుమీ; యిట్టిజాడ లేమిటికి?
ధర్మంబు విడిచి, సత్యము వీటిఁబుచ్చి,
నిర్మలయశమెల్ల నీటిలోఁ గలపి,
యీ వరద్వయము నీ కీలేదటంచు
భూవర! బొంకి నీ పుత్త్రుండు నీదు
దేవులు నీవు వర్ధిల్లుము; నేను
నా వరుతుఁడుఁబ్రాణములు వాసెదము."
అనునంత మాఱాడ కనువేది విభుఁడు
దనమదిఁజింతించి తలవాంచియుండె.

రామాభిషేక సన్నాహము

నంత వేగుటయుఁదూర్యములు ఘోషింప
నంతంత వందిజనావళి వొగడఁ
గల[7]గొనఁగర్పూరగంధముల్ సల్లు
జలముల జలకంబు సదురొప్ప నాడి
పరగ దివ్యాంబరాభరణముల్ వూని
చిరకీర్తి రాముఁడు సీతతోఁగూడి
తెఱఁగొప్ప శచితోడ దేవేంద్రుఁ డొప్పు
తెఱఁగున సంపూర్ణతేజుఁడై యొప్పె.
మఱియంత నభిషేకమంటపంబునకు
నెఱి వసిష్ఠాదులు నిండ నేతెంచి
యా యరుంధతి మొదలగుపుణ్యసతుల
నాయతమతులగు నమ్మంత్రివరులఁ,
దగనొప్పుమకుటవర్ధన చక్రవర్తు
లగు మహారాజుల నపుడు రప్పించి
పంచపల్లవములుఁబంచవల్కములుఁ
బంచామృతంబులుఁ బట్టపేనుంగు

1.నిల్వనేఁ. 2.వాని-నా. 3.నెత్తు. 4.నెటుసమ్మతించు, టెటులని తలఁప- వ. 5.పొగులఁ గైకొనక. 6. జాలీవట్టి. 7.గొనిక.

నెనమంద్రుకన్యలు హేమవృషంబు
నొనర నౌదుంబర యోగ్యపీఠంబు
గంగాదితీర్థోదకము లాదిగాఁగ
మాంగల్యవస్తుసామగ్రిఁ దెప్పించి,
వరరత్నభూషణావళులుఁ దెప్పించి,
తరమిడి వేదోక్తదానముల్ సేయ
నొకలక్షకన్యలు నొక లక్షగోవు
లొక లక్ష[1]యుక్షంబు లొప్పఁదెప్పించి,
జపములు సేయించి శాంతి సేయించి
విపులహోమంబులు వేడ్కఁ జేయించి

సుమంత్రుఁడు కైక నగరి కేఁగుట

యనుపమంబగు లగ్న మాసన్నమైన
మనుజేంద్రుఁబిలువ సుమంత్రునిఁబనుపఁ
గైకేయినగరికిఁ[2]గడఁకతోఁ బోయి
వాకిట నిలుచుండి వలనొప్ప[3]ఁబలికె:
"దేవ! సూర్యుఁడు వొడతెంచుచున్నాఁడు;
వేవేగ మీ[4]రట[5] విచ్చేయవలయు;
శ్రీరాముపట్టాభిషేకంబు సేయ
నారూఢమగు లగ్న మాసన్నమయ్యె;
మనుజేశ! యభిషేక[6]మంటపంబునకు
మునులు రాజులు మహాత్ములు వచ్చినారు
పౌరులు బంధులు భటు లెల్లవారు
మీ రాకఁగోరి యిమ్మెయి నున్నవార."
లని విని దశరథుఁ డా వార్తలెల్లఁ
దనకుఁగేవల [7]ము సంతాపంబు సేయ
వినియు నిద్రించిన విధమున నుండె
వనట"నీవును నొంపవచ్చితే!"యనుచు.
నా సమయంబున ననియెఁగైకేయి:
"యోసుమంత్రుఁడ! వేగ యుర్వీశుకడకు
రామునిఁదోడ్తెమ్ము రాజుపం."పనుడు
నా మాట విని యతఁడప్పుడే పోయి

సుమంత్రుఁడు రాముసన్నిధి కేఁగుట

శీతపటీరాంబుసిక్తాంగణంబుఁ
గేతనాన్వితము నికేతనాంచితముఁ
జందనాగురుధూప సౌరభాన్వితము
మందానిలాలోల మాలికాయుతముఁ
బ్రతిగృహద్వారరంభాస్తంభవర్గ
మతులితమణి తోరణాభిరామంబుఁ
బౌర[8]జానపద సంభ్రమనిసర్గంబు
నౌరాజమార్గ మొయ్యనఁగనుంగొనుచు
నింద్రుగేహము హసియించి, యాకిన్న
రేంద్రు మందిరముతో నీడుజోడగుచు
సాంద్రవైభవరమాసహితమౌ రామ
చంద్రునినగరికిఁజనుదెంచి లోనఁ
జనవరులైయున్న జనులచే వేగ
తనరాక యెఱిఁగించి తదనుజ్ఞ వడసి

1.యశ్వంబు, యుష్ట్రంబు? 2.గడువేగపో. 3. నతఁడు. 4.రిటు. 5.వేంచేయ. 6. మహిమ వీక్షింప. 7.మనస్తాపంబు. 8.జనాదిసంభ్రమ దుర్గమంబు.

చిత్రాఖ్యతారతో సిరులుల్లసిల్ల
మైత్రి1నొప్పెడు చందమామచందమున
సీతాసమేతుఁడై చెలువొందు రామ
భూతలనాథునిఁబొడఁగాంచి మ్రొక్కి:
"రా,దేవ!మిము దశరథచక్రవర్తి
యా దేవి కైకగృహంబున నుండి

రాముఁడు కైకనగరికేఁగుట

యాదటఁబిలిచితెమ్మని పంచె."ననుడు
మోదించి చిఱునవ్వుమొలకలు నిగుడ
ధరణిజ నట2యించి తాను లక్ష్మణుఁడుఁ
గరమర్థి రథమెక్కి కడఁకతో 3వెడలి
చతురంగబలము లసంఖ్యముల్ గొలువ
నతులవాద్యములు మిన్నంది ఘోషింప
వందిబృందంబు గైవారంబు సేయఁ
జెందిపుణ్యాంగనల్ సేసలు సల్లఁ
బురజను లానందమున జయవెట్ట
నరనాథునగరి కున్నతగతి వచ్చి
యరదంబు డిగి రాముఁడర్థిఁ గైకేయి
వరమందిరముఁజొచ్చి వలనొప్ప4నచట
వదనంబు వాంచి వైవర్ణ్యంబు మించి
పెదవులు దడుపుచుఁ బెంపెల్ల నుడిగి
5యుడుగక కన్నీళు లొలుక శోకాగ్నిఁ
బడి6కాలు దశరథపతిఁ జేరఁబోయి
కరము భీతిలి మ్రొక్కి కైకకు మ్రొక్కి
కరములు ముకుళించి కడు7విస్మయంబు
వెఱవెఱపాటును విహ్వలత్వంబు
వెఱపును మఱపును వీడుజోడాడ:
"నో దేవి! యిది యేమి యుర్వీశ్వరుండు
నా దెసఁజూడఁడు? నా తప్పులేమి?
ఈ విన్నదనమును నిట్టిదుఃఖంబు
నీ విచారము రాజు కే వెంటఁగలిగె?"
ననవుడుఁగైకేయి:"యధిపుచందంబు
వినుపింతు నీవు గావించెదవేని."
నని8పల్క రఘురాముఁ"డది యేమితెఱఁగు
వినుపింపుమో యమ్మ! విశదంబుగాఁగఁ;
దండ్రివాక్యములకై దారుణశిఖల
వేండ్రమౌనగ్నిలో విషధిలోనైనఁ
బడియెద; విషమైన భక్షించువాఁడ;
జడియక వినుపింపు; సత్యమీ9పలుకు."
అనవుడుఁగైకేయి యా రాముఁజూచి
మనమునఁగృపమాలి మఱి సెప్పఁదొడఁగెఁ:

కైక తన వాంఛితము రామునకెఱిఁగించుట

"గరుణ దేవాసుర కదనంబునందు
వరములు రెండు భూవరుఁడు నా కొసగె:
నవనీశు నవిరెండు నడిగి మా భరతు
నవనికిఁ బతిసేయుమంటి నొక్కటికి;
నెడపక పదునాలుగేండ్లును నిన్ను
నడవులఁగా 10పున్పుమంటి నొక్కటికి;

1.నుండెడు, యొప్పెడు. 2.డించి. 3.ఁగదలి. 4.ఁబోవ. 5. యుడుగని. 6.యున్న. 7. భీతినొంది. 8. పల్కుటయు. 9.మాట. 10.పుంచు.

ననవుడు"నౌఁగాక."యని[1]యిచ్చ నీకు
వినుపింప [2]మీ తండ్రి వెఱచియున్నాఁడు.
కావున జడలు వల్కలములు గట్టి
నీ వింకఁదపసివై నృపవేష ముడిగి
[3]జనులచే దశరథజనపతి బొంకఁ
దనిపింపవలతేని నడవుల [4]కరుగు;
పొ."మ్మన్న[5]విని మొగంబునఁజిఱునవ్వు
గ్రమ్మ మాటలనొందుగసటులేకుండఁ,
గరుణయుఁ[6]దెగువయు గరిమంబుఁదోపఁ
బరమపుణ్యుఁడు రామభద్రుఁడు వలికె:
"నిటు సేయుమన్నవాఁ డినకులాధీశుఁ
డట;నా సహోదరుండట రాజ్యకర్త;
యటమీఁద నీ కోర్కియట; వేఁడనేల?
కటకటా! కైకేయి, కడుముగ్ధవైతి?
వింతమాత్రమునకై యిన[7]వంశవిభుఁడు
సింతింపనేటికిఁజిత్తంబులోనఁ?
దన జనకునిమాట దాటినవాఁడు
దనయుఁడే తలపోయ ధర దాయగాక!
యే నేమి, నా తమ్ముఁడేమి, యీ భూమి,
బూనుటకును? బుణ్యపురుషుఁడైయున్న
భరతునిదెస నాకుఁబ్రాణంబులైన
సరకుగావనిన, రాజ్యము నాకు సరకె?
యనవుడు ముదమంది యా కైక పలికె:
"మనుజేంద్రతనయ![8]నీ మాట కేనిపుడు
భరతునిఁ దోడ్తేరఁబనిచెద;[9]నీవు
నరుగు; మీ వడవుల కరుగునందాఁకఁ
గుడువఁడు,వలుకఁడు,గూర్చుండఁ,డిట్ల
పడియుండునృపుఁ."దంచుఁబల్కెఁ
బల్కుటయు
"గటకటా!తగునె యీ కఠినోక్తు."లనుచుఁ
బటుమూర్ఛతో నేలఁబడియె నా రాజు.
అయ్యెడ శ్రీరాముఁ డవనీశచంద్రు
నొయ్యనఁబట్టి శైత్యోపచారములఁ
దెలిపి యెంతయును బోధింపుచు మఱియుఁ
బలికెఁగైకను జూచి పరమహర్షమున:
"నింత యేటికిఁ[10]జింత?యిదియెంత నాకు?
నంతరంగంబున ననుమానపడకు.
పరికించి ధర్మంబు పాటింతుఁగాని
కరమర్థి[11]నర్థంబుఁగామింప నేను.
వేయేల? విభునాజ్ఞ వినఁబడకున్న
నీ యాజ్ఞఁగడవను; నిక్కువంబరయఁ.
జారుల శీఘ్రసంచారుల ఘోట
కారూఢులుగఁజేసి యనిచి వేవేగ
కరమర్థి[12]నీ లగ్నఘటికలయందె
భరతునిఁబిలిపించి పట్టంబు[13]గట్టు;
మిదె యరణ్యములకు నేఁగెద."ననుచు
వదనాబ్జ మలరంగ వలగొని వచ్చి
"తనతల్లికిని సుమిత్రావధూమణికి
జనకనందనకు నీ చందమంతయును
వినుపించి వారల వెస నూఱడించి
చనుదెంతు నోయమ్మ!సందియపడకు."

1.యిచ్చి. 2.జాలక. 3.చనుదెమ్ము. 4.నుండు. 5.నెమ్మొగం. 6.దగవును. 7.వల్లభుండు. 8.యీ. 9 నింక. 10.దీని కిది. 11.వ్యర్థంబుగావింప. 12.లగ్నంబుగడియల. 13.గట్టి-యే.

మని రాజునకు మ్రొక్కియా కైకకెఱఁగి
తనుఁగొల్చి సౌమిత్రి దగిలిరాఁగదలి,
చెలువారఁబట్టాభిషేకంబుకొఱకు
లలి నమర్చినమంగళద్రవ్యములకు
నుచితప్రదక్షిణ మొనరించి, చిత్త
మచలమై యవికారమై వికసింప
నీ వార్త దమతల్లి కెఱిఁగింపఁదలఁచి
పోవంగ నట యంతిపురములోపలను.
'రాజ్యపట్టము మాని రాముండు లోక
పూజ్యుండు కాననభూమి కేఁగెడిని.'
అనుమహాకలకలం బంతఃపురమున
వినఁబడ దశరథువెలఁదులు గలఁగి:
"యే భక్తి కౌసల్యయెడను గావించు
నా భక్తి మనయందు నట్ల కావించు
నా గుణాలంకారు నా మహోదారు
నా గిరివరధైర్యు నా శౌర్యధుర్యు
నా పుత్రరత్నంబు నకట! కానలకు,
భూపాలుఁడేమని పొమ్మన నేర్చె?
వీఱిఁడియై రాము విపినవాసమున
కాఱడిఁబుచ్చంగ నౌనమ్మ!" యనుచు
మీఱిన వగలతో మేదినీనాథు
దూఱుచు శోకింపఁదొడఁగి రందఱును

రాముఁడు కౌసల్య నగరికేఁగుట

ఆ సమయంబున నా రామవిభుఁడు
కౌసల్యయింటికిఁగడఁకతో వచ్చె.
నటమున్న తొడరి యా యభిషేకమునకుఁ
బటువిఘ్ను మొరులు సంపాదింపకుండ
జపములు శాంతులు [1]సకలహోమములు
విపులై కనిష్ఠఁగావింపుచుఁబ్రేమఁ
గరమర్థి నేమముల్ గైకొని భక్తి
పరత[2]జనార్దనుఁ బ్రార్థింపుచున్న
కౌసల్య రాముర్రాకకు సంతసిల్లి
భాసిల్లువరపుణ్యభామలుఁ దాను
నెలమి సేసలు గొంచు నెదురుగా వచ్చి
వెలయ శుభాచార విధులాచరించె.
నంత నా కౌసల్య యడుగుల కెఱఁగ
సంతోషమున రామచంద్రుని నెత్తి
యాలింగనము సేసి:"యాయువు యశము
భూలాభమును బొందు పుత్త్ర,నీ."వనుచు,
దీవించుతమతల్లి తెఱఁగొప్ప రామ
దేవుఁడు వీక్షించి [3]ధీరుఁడై పలికె:
నీ కార్యమును దల్లి! యెఱుఁగరు మీరు.
మీకు సుమిత్రకు మిథిలేంద్రసుతకుఁ
గడుభీతిఁబుట్టించుకార్యంబు[4]వుట్టె.
విడువక ధృతిఁబూని వినుఁడు సెప్పెదను:
వసుధేశుచే రెండువరములు దొల్లి
యసమాన[5]గతిఁ గైక యాజిలోఁబడసెఁ;
గొడుకుఁబట్టముగట్టఁగోరె నొక్కటికి;
నడవికి ననుఁబంప నడిగె నొక్కటికి.
నడిగిన దశరథుండధికశోకమునఁ
[6]బడుటయు మా తండ్రిపలుకు రక్షింప.

1.చతుర,చారు. 2.వేల్పులను. 3.దీనఁత. 4.గలిగె. 5.మతి,కృతి. 6.బడియుండ...ప్రతినసెల్లింప.

నడవులఁ బదునాలుగబ్దంబులుండఁ
గడఁగి వచ్చితి."నన్నఁగౌసల్యమదిని
గలఁగి నివ్వెఱఁగంది కడుఁజిన్నవోయి
పలుకనేరక మ్రానుపడి యుస్సురనుచు
ముడిగొన్నవగలతో మొదలంటఁద్రెవ్వి
పడియున్నలతవోలెఁ[1]బడిమూర్ఛవోయె.
నడలుచు రఘురాముఁడప్పు డాతల్లి
నెడపని భక్తితో నెత్తి నెమ్మేనఁ
గమియనంటినధూళిఁగరములఁదుడిచి
కొమ[2]రారుగద్దియఁగూర్చుండఁ[3]బెట్టి
శ్రమము దీరంగ లక్ష్మణుఁడును దాను
సముచితగతి నుపచారముల్ సేయ
నొదవిన వగలతో నొయ్యనఁ[4]దెలిసి
పెదవులు దడుపుచు బింబోష్ఠి వలికె:
'ననఘ!రాఘవ! నిన్ను నడవులనుండు.'
మనుపల్కువిననెందు నరిది వీనులకుఁ
బెలుచనక్కట నిన్నుఁబిలిపించి యిట్లు
పలుక నెమ్మెయిఁజాలెఁబార్థివేశ్వరుఁడు?
ధరణికంతటికిని దనమాఱు గాఁగ
భరతుఁబట్టముగట్టి పతిసేయుఁగాక;
కడుఁగృపాశూన్యుఁడై కాకుత్స్థతిలకుఁ
డడవికి నిన్నుఁబొమ్మనకున్న నేమి?
యవివేకిఁగాఁ;డొండె; యధముఁడుఁగాడు;
సవతిమాటలు వినఁజనునయ్య,తనకు?
'నిదిధర్మ; మిదికార్య;మిదిలెస్స.'యనుచు
మదికెక్క హితులైన మఱి మంత్రులైనఁ
గులగురుండైన లోకులు మెచ్చ నతనిఁ
దెలుపలేరై రె నీ దెస మైత్రి గలిగి?
యింత పాపముసేసెనే నేఁడు కైక?
యింత నేరమి సేసెనే నేఁడు నాథుఁ?
'డడవులనుండు పొ.'మ్మని నిన్నుఁజూచి
నొడువఁగఁగైకకు నో రెట్టులాడె
ననుపునఁజేరి ప్రాణములైన నడుగ
జననాథు[5]నకుఁదాను చనవురాలైన
గైకకుఁబుట్టి లోకము లేల కీవు
నా కేలపుట్టితి నా రామచంద్ర!?
యీవు నా కడుపున నిటు పుట్టకున్న
నీ విషాదము నాకు నేల వాటిల్లుఁ?
గొడుకులు లేని యా గొడ్రాలికంటెఁ
గడలేని శోకంబు గలిగె నా కకట!
నరనాథనందన! ననుడించి నీవు
కరము తెంపున ఘోరకాంతారములకు
నరిగినప్పుడె నాకు నారసిచూడ
మరణంబు [6]దప్పించి మఱియొండు లేదు.
నన్నెట్లు డించి కాన కేఁగె[7]దింక?
నన్న,నే నేమిట నడ లార్చుకొందుఁ?
బెక్కుదానంబులుఁ బెక్కుధర్మములుఁ
బెక్కు వ్రతంబులుఁ బెక్కువఁజేసి
పెద్దగాలమునకు బిడ్డలు లేక
తద్దయు[8]వేడ్క నిన్ దనయుఁగాఁగాంచి
యూఱడియున్నచో నుండ[9]రాదయ్యె.
నాఱడిఁజెడిపోయె నకట! నా తపము!

1.బలు. 2.రార. 3.నునిచి. 4.జూచి. 5.ముందరఁజనవు. 6.సిద్ధించు. 7.దకట. 8.ఁబ్రీతి,వెనుక. 9.లే.

ఎలమిమై [1]నిరువదియేనువత్సరము
లలరి పెంచితి నిన్ను నఖిలంబు [2]నెఱుఁగ
నిట్టి నన్నిట డించి [3]యెట్లు పోయెదవు?
పట్టి! నీ కొఱకునై[4]పాటించినట్టి
వివిధవ్రతంబులు వివిధదానములు
చవుట విత్తనములు సల్లినట్లయ్యె.
భరతుఁడు రాజైనఁ[5]బరిచారజనము
కరుణమాలినయట్టి కైకకు వెఱచి
ననుఁగొల్వవత్తురే? నరనాథునందుఁ
జనవులేకుండెడు చందంబుఁగాంచి.
వాసియు వన్నెయు వైభవం బెడలి
యీ సవతులలోన నెట్లు వర్తింతుఁ?
గైక రాజసము లే కరణి సైరింతు?
నీ కార్యమిట్లౌట యెఱుఁగలేనైతి?
వీనుల నీ వార్త [6]వినుటకుమున్నె
యే నేలచా[7]నైతి? నినవంశతిలక!
కడఁగి యీ రాజ్యంబుఁగైకొని కైక
కొడుకుఁబట్టముగట్టుకొని యేలుఁగాక,
భూరిదుర్గములకుఁబోవ నేమిటికి?
నూరక నాయొద్ద నుండు మో తండ్రి!
యా వసిష్ఠాదిసంయములు బాల్యమున
భావించి [8]నీ పాణిపాదపద్మముల
జలజాతహలకులిశధ్వజకలశ
ములు మొదలగుచిహ్నములు విలోకించి
'యీ విశ్వమంతయు నితఁడేలు'ననిరి;
యా వార్త కైక నేఁ దన్నృతంబు సేసె."

లక్ష్మణప్రకోపము

నని పెక్కుభంగుల నడలుకౌసల్యఁ
గనిలక్ష్మణుండు శోకముఁగోప మెసగ
ముడిపడుబొమలతో మొగము గంపింప
నుడుగక రోషాగ్ను లొగిఁ బర్వుచుండ
రాము [9]మాతనుజూచి రామునిఁజూచి
సౌమిత్రి యడిదంబు జళిపించిపలికె:
"మగఁటిమి దిగ[10]నాడి మానంబు[11]విడిచి
తగ నుత్తమక్షత్త్ర ధర్మంబు వదలి
వాలినతేజంబు వమ్ముగాఁ జేసి
యేల యీ దీనోక్తులిట్లాడ నీకు?
నక్కటా! నీతిజ్ఞుఁడగు తండ్రిపనుపు
స్రుక్కక ధిక్కరించుట [12]గాదుకాక;
కామాతురుఁడు[13]వృద్ధు గడుఁబాపకర్ముఁ
డేమిటి కీ రాజు నింత వాటింపఁ?
గైకేయి కిచ్చి 'బొంకఁగనేర'ననుచు
నీ కిచ్చి యోడక నేఁ[14]డెట్లు బొంకె?
నడరి వసిష్ఠాదు లందఱు వినఁగఁ
గడఁగి నిన్ 'బట్టంబు గట్టెద' ననిన
పలుకు సత్యంబుగాఁబాటింప వలదె?
తలపోయ నిది యసత్యముగాదె తొలుత!

1.(దశసప్తచ వర్షాణి తవ జాతస్య రాఘవ. మూ. (ఉపనయనాఖ్య ద్వితీయజన్మనేతి శేషః ఉప నయనం రాజన్యస్య గర్భైకాదశే - తిలక వ్యాఖ్యా) 2.ఁబొగడ. 3.యెందుఁబో. 4.పాలించి. 5.బరివార జనులు. 6.వినకట. 7.చావనో యి. 8.చూచినీపాద. 9.నేరమిఁ. 10.ద్రావి. 11.దూలి. 12.పాడిగాదు. 13.పాపకర్ముండు వృద్ధుఁ-డేమిటి. 14.డేల.

నెక్కడిదశరథుం? డెక్కడివరము?
లెక్కడిభరతుం[1]డు? నెక్కడి కైక?
విను మేను నిజముగా విల్లెక్కువెట్టి
కొనియున్న నన్ను మార్కొన నెవ్వఁడోపు?
భరతుండు మొదలుగాఁబగవారిఁజంపి
నెరసి యీ పురమెల్ల నీఱుగా[2]వింతు.
హరిహరబ్రహ్మాదు లడ్డమైరేనిఁ
[3]దరమిడి తోలి తొప్పరలాడువాఁడ.
నాలికై సుతుఁబాఱనడఁచు నా ధరణి
పాలునిఁదునిమినఁబాపంబు లేదు.
తగవును ధర్మంబుఁదప్పినమీఁదఁ
దగఁజూచి గురునైన దండింపవలయు.
నృపసూనుఁ డీ మాట నిరసించి పుచ్చి
విపినభూమికిఁజన్న, వెనుకన చనుదు.
వనవహ్నిఁజొచ్చిన, వారక మ్రోయు
వనధిఁజొచ్చినఁదోన వడిఁజొచ్చువాఁడ.
జనని!నీవును రామచంద్రుండు నాదు
ఘనపరాక్రమలీలఁగనుఁగొనుఁ."దనిన
నిడుదఱెప్పలఁగన్ను నీ రప్పళించి
కడుదైన్యమున రాముఁగౌసల్య సూచి:
"తనయ! నీ కూరిమితమ్ముండు గాఁడె;
చనవిచ్చి వినవయ్య! సౌమిత్రిమాట.
శౌర్యంబు సేపట్టి జనులెల్లఁ బొగడ
నార్యసమ్మతముగా నవనిఁబాలింపు.
సవతిమాటలకు రాజ్యము మాని యడవి
నివసింపఁ బోవుట నీకు ధర్మంబె?
నా యింట నుండుము; నాకు శుశ్రూష
సేయు; మింతటికంటె క్షితి ధర్మమెద్ది?
జనకువాక్యము సేయఁజాలిన నీకు
జననివాక్యంబెన్న సన్నమే? యన్న!"
యని పెక్కు తెఱఁగుల నడలుచునున్న
తనతల్లి నూరార్చి తగవెల్లఁదెలిపి
"యేమిటి కీ మాట? లింతశోకింప
నేమిటి?"కని రాముఁడేర్పడఁబలికె:

రాముఁడు లక్ష్మణుని యుద్రేక ముడిగించుట

"బలువిడిఁ దమతండ్రిపనుపునఁదొల్లి
చలమునఁదమ తల్లిఁజంపె భార్గవుఁడు.
[4]తఱుగనికినుకమైఁదమతండ్రి వనుపఁ
దఱిగొని యొక గోవుఁదఱిగెఁగుండినుఁడు.
తన మనోహరమైన తారుణ్య మొసగి
తన తండ్రిముదిమిని దాల్చెఁబూరుండు.
తమతండ్రి[5]పనుపునఁద్రవ్వరే? తొల్లి
తమకించి సగరనందను లంబునిధిని?
[6]గడఁగి తండ్రిపనుపుఁగైకొని నాకు
నడవుల నుండుట యది యెంతవెద్ద?
నీ వల్లభునిమాట నీకును నాకు
భావించి చేయుట పరమధర్మంబు.

1.డింకెక్కడి. 2.ఁజేసి. 3.బరువడి...తొం(వెం)పరలాడువాఁడ, యుద్ధముసేయువాఁడ. 4.తవిలిన... చవిగొని (సరగున)...జంపె. 5.మాటకు దాటక సగరు- లమితపరాక్రములందఱుఁ దెగిరి. 6.తడయకపోయి మా తండ్రి పంపునను.

ఈ లక్ష్మణుఁడు బాలుఁడేమియు నెఱుఁగఁ
జాలఁడు వీర విచారంబెకాని."
యని నవ్వుచును రాముఁడను జన్ముఁజూచి
తనలోని శాంత[1]మంతయుఁదోపఁబలికె:
"నీ విక్రమంబును నీ భుజాబలము
నీ విలువిద్యయు నీ సుబుద్ధియును
నీ మగతనమును నే నెఱుంగుదును
సౌమిత్రి! నా యెడ సద్భక్తి గలిగి
యెంతసాహసము నీ విపుడు గోరితివి;
యెంతటిబుద్ధి నా కీవు సెప్పితివి?
గొనకొని యిటు వేఁడుకొన్నది దల్లి;
యనుకంప నిచ్చి పొమ్మన్నాఁడు దండ్రి;
యిలయెల్లఁజేకొని యీ రాజ్యపదము
నలి నేలువాఁడింక నా సహోదరుఁడు;
బలువిడి నెవ్వరిపై నల్గె దీవు?
బలగర్వములు సూపఁబాడియే నీకు?
నర్మిలిఁదండ్రివాక్యము సేయుకంటె
ధర్మంబు గలదె? యా తండ్రివాక్యంబు
[2]సేయమికంటె దుష్కృతమును గలదె?
వేయువిధంబుల వెదకిచూచినను
జనకుని పనుపవశ్యము నీకు నాకు;
జననులకును జేయ సహజధర్మంబు;
గాన యాతనిపంపు గైకొని యేను
కానల[3]కేఁగుట గాదనవలదు.
పరమపావనులైన భానువంశజుల
చరితంబు నీకు విచారింప [4]దగదె?
కావలసినపనుల్ గా కేల మాను?
దైవయత్నము[5]లవి దాటంగ[6]వశమె?"
యని పెక్కుభంగుల ననునయంబెసగ
ననుజన్ము బోధించి:"యనఘాత్మ! నీవు
నాకు భక్తుఁడ వయ్యు నాపంపు నెమ్మిఁ
గైకొని కావింపు గారవం బెసగ.
నీ నిష్ఠురక్రమమెల్లఁ బోవిడువు;
మే నరణ్యములకు నేఁగెద; వెనుక
నెల్లభంగుల భక్తి నెడపక కొలిచి
తల్లిదండ్రులమనస్తాపంబు మాన్పు."
మనిన లక్ష్మణుఁడప్పుడా[7]కోప ముడిగి
తన మది[8]రఘురాము తలఁపెల్ల నెఱిఁగి
జడిసి యూరకయుండె. సాధ్వికౌసల్య
గొడుకు తెంపునకు మిక్కుటమైన వగలఁ

రాముఁడు కౌసల్య నోదార్చుట

బొగులుచుఁ గళలచేఁ బున్నమచంద్రుఁ
దెగడు, రాముని మోము దృష్టించి [9]వలికె:
"నాకులభూషణ! నా ముద్దులయ్య!
నా కూర్మి[10]కొమరుండ! ననుఁగన్నతండ్రి!
క్రేపుఁబాసినయావుక్రియ నిన్నుఁబాసి
యీ పదునాలుగేం డ్లిందుండఁజాల.
నినుఁగూడి చనుదెంతు నిష్ఠురాటవుల."
కని ప్రలాపించు నయ్యంబ నూరార్చి
యనున యాలాపదీనాస్యుఁడై రాముఁ
డనియె:"నోయమ్మ!యిట్లాడంగఁదగునె?

1.మెంత. 2. త్రోయుటకంటెను దురితంబు. 3.నుండుట. 4.వలదె. 5.లిల. 6.ఁదరమె. 7.టో. 8.రాముని. 9.చూచి, మఱియు. 10. తనయుండ.

పతియె ప్రాణపదంబు; పతియె చుట్టంబు;
పతియె దైవంబును బరికింప; నట్టి
పతిఁబాసి నావెంటఁబఱతెంతు ననుట
మతిఁదలంపఁగ ధర్మమా తల్లి! నీకు?
వసుధేశునానతి వసుమతీ[1]భాగ
మెసగ [2]నా భరతున కిచ్చుట దప్పె?
యవనీశుఁడిచ్చెదనన్న యా వరము
లవి రెండుగైకేయి యడుగుట దప్పె?
యనృతంబునకు నోడి యకట! రాజేంద్రుఁ
డొనరంగ వరములిట్లొసగుట దప్పె?
మా తండ్రి యానతి మహి నిర్వహింప
నీ తెఱంగునఁ బూను టిది నాకుఁదప్పె?
చేకొని పతిపంపు సెల్లింపకున్న
[3]నీకొక్కతెకుఁ దప్పు నిక్కువంబరయఁ
బూని కానల కేను బోయిన [4]పిదప
దీనుఁడై పొగులుపార్థివుని నీ వెపుడు
ననునయింపుచు సపర్యల నొనర్పుచును
మనసునుమ్మలికంబు మాన్పంగవలయు.
దురితదూరుండు బంధురపుణ్యరతుఁడు
భరతుఁడు నాకంటె భక్తి నిన్నరయు;
నీవు శోకింపకు. మిఁకఁగలనైన
భావింప దశరథపతియొప్పఁడనకుఁ;
గైకేయి విడువక కలసి వర్తింపు;
నాకు సేమముఁ[5]గోరు; నను వీడుకొల్పు;
మేను నెమ్మదితోడ నేతెంచుకొఱకుఁ
బూని భూసురుల వేల్పుల నర్థిఁగొలువు."
మని పల్కి మ్రొక్కిన నా రామచంద్రుఁ
గనుఁగొని కౌసల్య గౌఁగిటఁజేర్చి
క్రమ్మెడుశోకాశ్రుకణము లందంద
వెమ్ముచు రఘురాము వీపున రాల
"నడవికిఁబోయెదే యకట! నీ!"వనుచుఁ
గొడుకు మై నివిరి డుగ్గుత్తిక వెట్టి
యొక్కింత ధృతిఁబూని యుల్లంబులోనఁ
జెక్కుల కన్నీరు సేతులఁ దుడిచి
పావనజలములఁ బ్రక్షాళితాస్య
యై వచ్చి పుణ్యాహమపుడు సేయించి
"సురలును ఖేచరుల్ శ్రుతులును యతులుఁ
దరులును గిరులును దాంతియు శాంతి
నదులును నిధులు నర్ణవము లాకసము
నుదకంబు మారుతం బుర్వియు నగ్ని
దిక్పాలకులు దశదిశలుఁ జంద్రార్క
వాక్పతిప్రముఖులు వలనొప్ప నీకు
స్వస్తి యెల్లప్పుడొసంగుదు." రనుచుఁ.
బ్రస్తుతి సేసి యా భామాలలామ
పొలుపొంద వేల్పులఁబూజించి రాము
వలచేత నొకరక్ష వలనొప్పఁ గట్టి:
"యలిగి వృత్రాసురు ననిఁజంపబోవు
బలభేదియగు వజ్రపాణికిఁ దొల్లి
యే మంగళములిచ్చి రెల్ల దేవతలు
నా మంగళములు నీకగు రామచంద్ర!
యరుదుగా దివినున్న యమృతంబు దేరఁ
గరమొప్ప నరిగెడు గరుడుని కెలమి
నే మంగళము లిచ్చె హితమతి వినత
యా మంగళములు నీకగు రామచంద్ర!

1.భార 2.నే 3.నీకైనఁదప్పదు 4. మిగుల 5. గోరి.

ఆ తారకాసురు ననిఁజంపఁబోవు
నాతత బలశాలియైన షణ్ముఖుని
కే మంగళము లిచ్చె నింపార గౌరి
యా మంగళములు నీకగు రామచంద్ర!"
అని రాము దీవించి యక్కునఁజేర్చి
కొని మస్తకంబు మూర్కొని నిండుమదిని
ననిపిన తమ తల్లియడుగుల కెఱఁగి
యనుజన్మసహితుఁడై యచ్చోటు[1]గదలి
యభిషేకవిఘ్నవృత్తాంతంబు దెలిసి
సభికులు రాజులు సచివులు సకల
పౌరులు శోకింపఁబాదచారమునఁ
జారుచామర సితచ్ఛత్రముల్ మాని

రాముఁడు సీతకెల్ల వృత్తాంతము నెఱిఁగించుట

యనురాగ మొందుచు నంత రాఘవుఁడు
దన నగరికి వచ్చి తగవొప్ప [2]మఱియు
నంతిపురంబున కరుగుచో సీత
యింతులుఁదానును నెదురేఁగుదెంచి
తనుఁజూచి మది విన్నఁదనము గైకొన్న
ఘనుని రాఘవుఁజూచి కడుఁజిన్నవోయి:
"యిదియేమి నా ప్రాణహృదయేశ! నీదు
వదనాంబుజము గడువాడువాఱినది?
గట్టిగాఁబుష్యయోగము దప్పకుండఁ
బట్టంబుఁగట్టెనే పార్థివేశ్వరుఁడు?
సోమమండలముతో జోడగునట్టి
నీ మోముఁదమ్మికి నీడ[3] రాదేల?
చామరద్వయము పార్శ్వంబుల నెవ్వి?
యేమొకో[4]మును పట్టపేనుంగు రాదు?
శ్రీరామ నీ మౌళి సేసఁబ్రా లెవ్వి?
పౌరులు నినుఁగొల్చి బలసిరా రేల?
దుందుభిపటహాది తూర్యఘోషములు
వందిమాగధుల కైవారంబు లెవ్వి?
సౌమిత్రి మోమునఁ జాలదుల్లాస
మేమిచందమొ! నాకు నెఱిఁగింపు మధిప!"
యనిపల్కుసీతముగ్ధాలాపములకు
మనమునఁగుంది, యమ్మానినిఁజూచి:
"మునులకు నృపచిహ్నములగొడవేల?
విను మది యెట్లన్న వివరింతు నీకుఁ :
గైక మా తండ్రిచేఁ గరమొప్పఁదొల్లి
గైకొన్నవరములు గాంక్షించి నేఁడు
కొడుకు పట్టముఁగట్టుకొని రాజ్యమేల,
నడవుల నన్నుండ నడిగెఁ గావునను
బనివడి వనములఁబదునాలుగేండ్లు
జనకుశాసనమునఁజరియింపవలసెఁ.
దల్లిదండ్రులమాట దాటక చేయు
బల్లిదులకును సంపదలుఁ, గీర్తియును,
నాక లోకాది నానావిధ పుణ్య
లోకంబు లరచేతిలో నుండుఁగాన
యే నరణ్యములకు నేఁగెద." ననిన
జానకి రఘురామచంద్రునిఁజూచి
కదిరిన భీతిమై గాలికిఁ గదలు
కదళిచందంబున గడగడ వడఁకి
బెదరి డగ్గుత్తికవెట్టి [5]పెన్వగలఁ
జెదరి యంతంతకుఁజెలు వేది పలికె:

1. వదలి,వాసి. 2.మెఱసి. 3.గాదేల. 4.మన. 5.పల్వగల.

సీతా లక్ష్మణుల రామాను గమననిశ్చయము

"నిదియె నిశ్చయమైన నేను నీ వెంట
వదలక పైనమై వత్తు నీ క్షణమె.
నినుఁబాసి యే నిల్వనేరఁ; బ్రాణములు
ననుఁబట్టనేరవు నా ప్రాణనాథ!?
యడవుల కేనును నర్థితో వత్తుఁ;
[1]దొడుకొనిపొ."మ్మన్నఁదూలి రాఘవుడు
"కమలాక్షి!యడవులఁగందమూలములు
నమలుచు,రానేల? నడచుచు, నీవు
నారచీరలు గట్టి నవయుచు, వగలఁ
గూరుచుఁ,బేరెండకును గాలి కోర్చి,
నేలలఁబవళించి, నిచ్చలుఁ బర్ణ
శాలలయందుండఁజాలుదే[2] యకట!
కోమల[3]దేహవు,గోలవు,బేల;
వేమియు నే పాటు నెఱుఁగవు నీవు.
తలఁప నీవెక్కడ? దంతులఁబులుల
నెలుఁగులఁదోఁడేళ్ల నిఱ్ఱులఁ[4]గరులఁ
బాముల గాములఁబైఁబ్రాఁకునెఱ్ఱ
చీమల గిరిగుహాసీమలఁ జఱుల
ఝురుల నిమ్నోన్నతాశ్చర్యమార్గముల
విరస కంటక లతావృక్షవర్గములఁ
దలఁప నక్కజమైన దారుణాటవుల
మెలఁగుట యెక్కడ మేదినీ తనయ!?
కావునఁగౌసల్యకడ నుండి నీవు
సేవింపు మా సాధ్విచిత్తంబు వడసి;
గృహదేవతలఁగొల్వు; కీర్తింపు నన్ను;
నహరహంబును మామయడుగులకెఱుఁగు;
భరతుఁడు నిను మాతృభావనఁగొలుచుఁ
బరుసంబు లాతనిఁ బలుకకు మబల.
యిదెపోయి పదునాలుగేండ్లు నిండించి
ముదమొప్పఁజనుదెంతు ముదితి!చింతిలకు."
మనవుడుఁబ్రణయశోకార్తయై రాముఁ
గనుఁగొని సీతనిక్కము దోపఁబలికె:
"జననాథ! సహధర్మచారిణిగాఁగ
జనకుచే నన్నగ్నిసాక్షిఁ గైకొంటి.
జనలోక[5]నుతుఁడవు సత్యసంధుఁడవు;
ననుడించి [6]నీకుఁగానల కేఁగఁదగునె?
యెన్ని దుఃఖములు నీ వెన్నితి వడవి
నన్నియు సౌఖ్యంబు లనఘ! నీదయను.
ఈ వాడ లీ మేడ లీ బంధుబృంద
మీ వస్తుసంపద లీ జీవనంబు
నీవు లేకున్నచో నిస్సార మరయఁ.
గావున నిచట నే కరణి వేగింతు?
సావిత్రియనుపుణ్యసతి దనపతిని
సేవించి పోయినచెలువున నేను
నీ వెంటఁజనుదెంతు నీ నీడవోలె.
నే వెంట సాధ్విఁకి నిదియ ధర్మంబు.
నినుఁబాసి యిచ్చట నిముస మే నోర్వ;
వనముల నినుఁగూడి వర్తింప నేర్తుఁ,
బదునాలుగేండ్లేల [7]ప్రాణేశ! నిన్నుఁ
గదిసి వేయేండ్లైనఁ [8]గాపుందు నందు.

1.దొడుక పొమ్మనవుడుఁ. 2.యబల! 3.దేహవు. 4.గిరులఁ. 5.హితు. 6.నీవు... దగదు. 7.పాసెద. 8.గడువేడ్కఁగొలుతు.

సతులకు[1]జగముల జనులెంచఁదగిన
మతముఁబ్రతిష్ఠింపు; మఱి వేయునేల?
యీ వరణ్యములకు నిట నన్ను డించి
పోవుట నిజమైనఁబోవుఁబ్రాణములు
నలుకమైఁ గాదేని నగ్నిచే నైన
జలముల నైన విషంబుచే నైన.
నేచిన వగలోర్వ నే; నిటె చత్తు;
నా[2]చావు సూచి పో; ననుడించి పోకు."
మని[3]విలాపించుచు నడుగులమీఁద
జనకజ వడియున్న చందంబు సూచి
కరుణతో నల్లనఁ గరపల్లవమున
ధరణీశతనయుండు దనుమధ్య నెత్తి:
"యలివేణి! నిను[4]డించి నాకంబునందు
నలువంద విహరింప నా కిచ్చలేదు.
నినుఁదోడుకొనిపోదు; నీవు నాతోడఁ
జనుదేరఁగుశలంబు సకలంబు నాకు.
నిమ్ముల నీ చిత్త మెఱుఁగంగఁదలఁచి
యిమ్మాట లాడితి నేతెంతుగాక."
యనుచు నా రఘురాముఁడతికృపామూర్తి
జనకజరాకకు సమ్మతుం డగుచు
"వలయుదానంబులు వరుసఁగావింపు
నెలఁత!నీ."వనుటయు నెమ్మనంబలరఁ
గాంచనరత్నాదికంబులై[5]మెఱయు
నంచిత దానంబు లమ్మహీసుతయుఁ
వరుసఁబ్రియంబగు వారలకెల్లఁ
గరమర్థి నందంద గావించె. నంత
నా వేళ లక్ష్మణుండన్న నిశ్చయము
భావించి తన పాణిపద్మముల్ మొగిచి:
"యినకులాధిప! యింక నిట్టిదయేనిఁ
దనకిట వనియేమి ధనువు మోపెట్టి
మునుపుగా నడవికిమ్ముల మిమ్ముఁగొల్చి
చనుదెంతు."నని వేఁడుసౌమిత్రిఁజూచి:
"నా తోడ నీవు గానకు వచ్చెదేని
నా తోడ నినుఁబాసి నానావిధముల
మిడుకు కౌసల్యాసుమిత్రల నెవ్వ
రుడుకార్చిపోషింతు రుడుగనిభక్తి."
ననవుడు లక్ష్మణుండనియె: "మీ వెంట
వనభూములకు వత్తు; వలదన్నఁజత్తు;
నిమ్ముల నామర్మమిట్టిద." యనినఁ
దమ్మునిరాక కెంతయు సమ్మతించి

రామలక్ష్మణులు సర్వసంపదలు దానము చేయుట

యనుకూలమతియైన యాతనిచేతఁ
దనపురోహితుని నుత్తమగుణాన్వితుని
నా వసిష్ఠునిపుత్త్రుఁడైన సుయజ్ఞు
రావించి బహురత్నరాజిఁ బూజించి
హారకుండలవలయాంగద[6]కటక
చారుకోటీరాది సకలభూషలను
మాతులుండొసగినమదగజేంద్రంబు
ఖ్యాతశత్రుంజయాఖ్యము మొదలైన
కరిసహస్రంబును గమనీయ వస్త్ర
సురుచిరదివ్యవస్తువులెల్ల నొసగి,

1. ఁబతులకు. 2. చూపుడించి. 3.ప్రలాపించుచు. 4. బాసి యా వనంబునను. 5. వెలయు, నట్టి. 6.కనక.

పసిఁడి యేర్పడఁబుచ్చి పదికోటులొసగి
యసమానవస్తువు లర్థితో నిచ్చి,
చెలిమి నగస్త్యకౌశికు లనువారి
కిల రత్నరాసు లనేకంబు లొసగి,
మొగి వసిష్ఠాదిసన్మునిజనంబులకుఁ
దగుతాపసులకు నర్థము లొప్ప నొసగిఁ
పేదసాదులకును బృథ్విదేవతల
కాదట బంధుమిత్రాశ్రిత తతికి
వందిమాగధులకు వరదాన[1]యుక్తి
నెందును బొగడొంద నిలుసూర[2]లిచ్చె.
నా యరుంధతికి సుయజ్ఞునిసతికి
నాయతంబగుభక్తి నప్పుడు సీత
తనభూషణము లిచ్చి తన యర్థమిచ్చి
తన యింటఁగలపదార్థములెల్ల నిచ్చె.
[3]నత్తఱి సౌమిత్రి యాత్మీయమైన
విత్తమంతయు[4]వేదవిదులకు నొసగె.
నా వేళఁ ద్రిజటాఖ్యుఁడను ధరామరుని
దేవి రాముని యీవి తెఱఁగెల్లఁదెలిసి
పతిఁజూచి:"దారిద్ర్యభరముచే నేల
యతిదుఃఖములఁబొందె? దదెరామవిభుఁడు
నివ్వటిల్లెడు వేడ్క నిఖిలవస్తువులు
నెవ్వరేమడిగిన నిచ్చుచున్నాఁడు.
నీ కుటుంబముఁజెప్పి నీ[5]లేమిఁజెప్పి
కైకొమ్ము రాముచేఁగామితార్థముల."
ననిన నా భూసురుండారాముకడకుఁ
జనుదెంచి దీవించి:"జనలోకనాథ!
సమ్ముదంబుగ నర్థిజనులకు నెల్లఁ
గొమ్మని వస్తువుల్ గోరినవెల్లఁ
దనియంగ నిత్తు వెంతయుసంతసమున
నని యేను మీకడ కరుదెంచినాఁడ.
బేదను;బిడ్డలు వెక్కండ్రు గలరు;
ఏదైన నొకదాన మిమ్ము నా."కనిన:
"నావులమంద[6]లయ్యా! యున్న విపుడు;
నీవు నీచేయష్టి నిజశక్తి మెఱసి
యెందాఁక నేసితి వీలోనిపసుల
మంద[7]లు నీ."వన్న మది సంతసిల్లి
యఱ[8]వి దోవతి [9]మొదలంటంగ బిగిచి
కుఱుచైన సిగముడిగొని యొడు గఱచి
నరము[10]లుఁబ్రాణముల్ నలి నంటఁ[11]బట్టి
బిరబిరఁదనయష్టి బెట్టుగాఁ ద్రిప్పి

1.శక్తు-లెం. 2.లిచ్చి,పన్నుగా నిబ్బంగి బహుదానతతులు-సన్నుతమతి నిచ్చి సౌమిత్రిఁజూచి, నీవును దానంబు నెమ్మిఁగావింపు-నావుడు నా రాజనందనుఁడలరి, ఘటజన్ముఁగౌశికు గార్గిఁ గౌండిన్య- నటకు రప్పించి పెక్కర్థంబులిచ్చి; వీరువారన కెల్లవిధములవారు-నారంగ నెవ్వరే మడిగిన నిచ్చె, ధరణీశునానతి దనబుద్ధిలోనఁ-గరమొప్పనిడి మహాకల్యాణియైన, యాయరుంధతికి... 3.అప్పు డరుంధతి యకట! యిక్ష్వాకు-లిప్పాటు పడుచుండనిటు చూడఁదగునె, యని వసిష్ఠునడుగ నమ్మహామౌని- తన బుద్ధి నెంతయుఁదలపోసి చూచి, యే రూపమునఁబోవ దిది దైవయాగ - మూరకుండుము చూచుచుండుద మనియె. 4. బేఁదవిప్రుల కొసఁగె. 5.పేరు. 6.లయ్యవి. 7.నీదియటన్న. 8.చి,ది. 9.మొల నంట బిగించి. 10.లఁ. 11.గట్టి.

యురమున జందెంబులుఱ్ఱూఁతలూఁగ
సరయువుదాఁక విచ్చలవిడి నేసి
'బ్రదుకు జీవమ'యని బ్రాహ్మణుండట్టి
మొదవులుగొన్న రాముఁడు చోద్యమంది:
"[1]యనఘ!మీ సత్త్వమే నరయుట కిట్లు
పనిచితి."నని చాలఁబ్రార్థింప నలరి
సంతోషమున నట సనెఁద్రిజటుండు.
నంత నా రఘురాముఁడనురాగ మెసగఁ
గృతకృత్యుఁడైవచ్చి గృహదేవతలకుఁ
జతురుఁడై మునులకు సద్భక్తి మ్రొక్కి

రాముఁడు సీతాలక్ష్మణులతో దశరథు దర్శింప నేఁగుట

[2]మును జనకునియజ్ఞమున వరుణుండు
తన కొసగిన తనుత్రాణ కోదండ
ఘనతరతూణీర ఖడ్గాయుధములు
తన కులగురునింట దాచుటఁజేసి
యనుజచేఁదెప్పించి యవి ధరియించి
జనకజాలక్ష్మణసహితుఁడై తనదు
నగరంత వెడలి నానా ప్రకారములఁ
బొగులుచుఁ దనుఁజూచి పురజనులెల్ల
రాజవీథులనుండి రచ్చలనుండి
రాజితోన్నత సౌధరాజిపై నుండి
పుట్టినశోకాగ్నిఁ[3]బొగులుచుఁ,గొంద
"ఱిట్టిదుర్దశ కర్హుఁడే?రాముఁ."దనుచు,
"నెందు రాముఁడు[4]వోయెనింకనందఱము
నందెపోద[5]ముఁగాక."యని కొందఱనుచుఁ
గొంద"ఱీ రాజన్యకుంజరువెనుక
మందిరంబులు డించి మనమెల్లఁజనఁగ
నే పాఱి పెంపెల్ల నెడ[6]లి పాడైన
యీ పట్టణముఁగైక యేలుఁగా."కనుచుఁ,
బరికిం[7]పఁగొందఱుప్రజ"లీ పురంబు
పొరిఁబొరి నెలుఁగులుఁబులులు సింగములు
నక్కలు వఱళులు నలిఁబిశాచములుఁ
బెక్కు భూతంబులుఁబ్రేతసంఘములుఁ
బాయనియడవియై, పతిరాముఁడున్న
యా యరణ్యమెపురంబగు."[8]నంచుఁబలుకఁ
గ్రందయ్యె బహువిధాక్రందనరవము.
లందంద యవి వించు నధికధైర్యమున
జగతీశునగరికిఁజనుదెంచి మఱియుఁ
దగ సుమంత్రునిఁగాంచి ధరణీసుతుఁడు:
"వినుపింపు మా రాక విభునితో."ననినఁ
జని శోకమునఁజాలసంతాపమందు
రాజేంద్రుఁ[9]గనుఁగొని"రామలక్ష్మణులుఁ
బూజితచరితయౌ భూతనూజయును

1.మఱి వేయుగోవుల మహితవస్త్రముల–నఱలేక యిచ్చెద నడుగు మీ యనిన, జన్నంబునకు నీవు చాలినయర్థ–మెన్న నెక్కుడుగాను నిమ్మంచు నడుగఁ, దనియంగ నిచ్చినఁదద్దయు నలరి–తన పత్నితోఁ గూడ ధనములు గొనుచు, సంతోషమున నట... 2.ధరణిజఁదోడ్కొని తాను లక్ష్మణుఁడు – శరచాప తూణీరసహితులైవెడలి, రాజునొద్దకు నేఁగ రాజచిహ్నంబు – లోజఁగానక పౌరులుల్లంబు లరయ? 3.బొక్కుచు. 4.వోవు. 5.మటంచునని కొందఱనఁగ. 6.సి,రి.7.ంచి కొం. 8.ఁగాకయనినఁ 9.గని దేవ.

వచ్చినా."రని చెప్పవడి మూర్ఛవోయి
[1]చెచ్చెరఁ దెలివొంది చెందినవగల
నల్లన గద్దియ నాసీనుఁడగుచు
నుల్లంబులో ధైర్యమొక్కింత నిలిపి:
"వత్తురుగాక నా వనిత లందఱును
[2]నిత్తఱి రఘురాము నెలమితోఁజూడ."
ననుచు[3]గద్గదికతో నల్లనఁబలుక
విని యా సుమంత్రుండు [4]వినయంబుతోడ
నంతఃపురంబున కరిగి యా రాజు
నింతుల మున్నూట యేఁబండ్రఁదెచ్చి
మఱిపోయి [5]రామలక్ష్మణుల నా సీతఁ
దెఱఁగొప్పఁ దోడ్కొనితేర వీక్షించి
యాలింగనముసేయ నర్థితో లేచి
యా లోన రాలేక[6]యవశుఁడై పడియె.
నంత నా శ్రీరాముఁ డా రాజుఁబట్టి
యెంతయు [7]సంభ్రమంబెసగంగఁదిగిచి
తొడలపై నిడుకొని దుఃఖింపఁగొంత
వడికిఁజైతన్యంబు వచ్చి కూర్చుండి
తనుఁజూచుచున్న యా తండ్రినిఁజూచి
జననుతుండగు రామచంద్రుండు వలికె:
"ననఘాత్మ! నీదుసత్యము నిల్ప నేను
వనభూములకుఁబోవువాఁడనౌ టెఱిఁగి
యీ సాధ్వి జనకమహీపాలసుతయు
నీ సుమిత్రాపుత్త్రుఁడిద్దఱు మిగుల
వలదని యే నెంతవారింప వినక
నలరి తామును బైనమై యున్నవారు;
గాన వీరును నేనుఁగానల కేఁగ
నానతి యి."మ్మన్న నా నరేశ్వరుఁడు:
"మదిఁదూలి కైకేయిమాటకు నిన్ను
నదయతఁ[8]బొమ్మంటి నకట! కానలకుఁ
జేకొని నా మాట సేయంగనేల
నీ కిట్లు నందన!? [9]నీవు నీ యంతఁ
జెన్నొంద రాజ్యంబు సేయుదుగాక."
యన్న నా మాటకు హస్తముల్ మోడ్చి:
"తలపోయ గురుఁడవు; ధారుణీపతివి;
యెలమిమై రక్షింప నిష్టబంధుఁడవు;
నటుగాన నీ వాక్యమర్థితోఁజేయ
నిట నాకు నానతి యిచ్చి నన్నునుపు.
సత్యసంధుండవై జనలోకనాథ!
నిత్యంబుగా నేలు నిఖిలలోకములు."
[11]ననిన దీర్ఘాయువు నత్యంతయశము
వినుత[12]బలంబును విమలవిక్రమము
నకలంకధర్మంబు నమరంగఁబొందు;
మొకబాధయునులేక యుండు మో పుత్త్ర!
యారంగ నన్నును నలయు మీ తల్లి
నీ రాత్రి యూరార్చి యెల్లి పొ."మ్మనిన
"నేఁడేమి? యెల్లేమి?నిలువరా దిచట,
నేఁడె పోయెద; నన్ను నెమ్మివీడ్కొలుపు.

1.నొచ్చినచిత్తంబు నూల్కొనఁదెలిసి. 2.వత్తురుగాక నావరపుత్త్రుఁజూడ. 3.దగ్గుత్తిక. 4.వెసభయంబు నను. 5. యా రాము మహనీయతేజు. 6.యవనిపైఁ బ. 7. ఁబ్రేమచే సె. 8.బొమ్మన్న. 9.నీకు. 10.పొమ్మనుము. 11.నని పల్కి యా. 12. ప్రశస్తియు.

నరనాథ! నీ[1]యీగి నా తమ్ముఁడైన
భరతుఁడీ వసుమతిఁబాలింపనిమ్ము;
వగపు నీ కిటమీఁద వల."దన్న రాము
తెగువకు దశరథాధిపుఁడు శోకించి:
"నీవంటి సత్పుత్రు నిష్ఠురాటవుల
[2]కే వెంటఁబొమ్మ[3]ందు? నెట్లునోరాడుఁ?
గైకేయి[4]మాయలఁగడు మోసమాయెఁ
గా,కటకట!"యని కరుణ రా నేడ్వ,
నంతఃపురాంగన లందఱు నడల,
నంతఁగౌసల్యయు నా సుమిత్రయును
వంతల వాలుచు వగలఁదూలుచును
వింతగా విభుఁజేరి విలపించుచుండ;
[5]నపుడు సుమంత్రుఁడాయతివలయేడ్పు,
[6]నృపుశోకమునుజూచి నిట్టూర్పువుచ్చి
ఘనతరశోకసంకలితుఁడై కైకఁ
గనుఁగొని పలికె నుత్కటకోపుఁడగుచు:
"నీ యత్నమునఁగదా నృపునకు మాకు
నీ యవస్థలు వచ్చె; నేమనఁగలదు?
పతిహితంబేమియుఁబరికింప[7]వెట్టి
సతివైతి? వకట!రాక్షసి[8]వి నీ వరయ!
నీ తల్లియట్లనే నీవు ప్రాణేశ
ఘాతిని; వది యెట్టిగతియన్న వినుము:
సకలభాషలు నీదు జనకుఁడెఱుంగు.
నొకనాఁడు మీ తల్లియును దానుశయ్య
నొఱపుగాఁబవళించి యొకకీటవార్త
లెఱిఁగి యాతఁడు[9]నవ్వ నెద సంశయించి
"యిదియేల నవ్విత వెఱిఁగింపు."మనిన:
[10]"నది సెప్పినను బ్రాణహానియౌ నిప్పు."
దనవుడు:"నీ ప్రాణహాని కే వెఱవ;
వినుపింపు." మనిన వివేకించి యతఁడు
నదయతఁబురి వెళ్ళనడచె మీ తల్లి.
నది గాన యా[11]జంత కాత్మజవైన
నీ కేలకల్గు మానితపతిహితము
నో కైక!?"యనిన నా యువిద యెంతయును
దలవాంచి కొండొకతడవు సింతించి
పలికె నా దశరథపతిఁజూచి యపుడు:
"మున్ను మీ కులమున ముఖ్యుఁడై సగరుఁ
డున్నత కీర్తియై యుర్వియేలుచును
అసమంజసునిఁ దన యగ్రనందనునిఁ
గొసరక పురి వెళ్లఁగొట్టంగ లేదె?
రామచంద్రుని నీ వరణ్యభూములకుఁ
దామసింపక పంపు; తప్పేమి దీన."
నన విని దశరథుఁ డధికశోకాబ్ధి
మునిఁగి ప్రత్యుత్తరంబున కోపకున్న
నపుడు సిద్ధార్థకుండను మంత్రివరుఁడు
కపటాత్ములాలైన కైక కిట్లనియె:
"[12]నసమంజసుఁడు గ్రొవ్వి యఖిలబాలకుల
వెస సరయువులోన వేయు నిచ్చలును.

1.యాజ్ఞ. 2.కీ. 3.న. 4.మాటల. 5.అంత.. 6.నెంతయునృపుశోకమేర్పడఁజూచి. 7.నట్టి. 8.వైతివరయ. 9.నవ్వుదెద. 10.నదియ చెప్పిన. 11.చండి, కాంత. 12.అసమంజసుండు దర్పాతిరేకమున–నెసగ బట్టణములో నెల్లబాలురను, సరిపట్టికట్టి యా సరయువులోనఁ–బరువడి వైవంగఁబౌరు లందఱును, సగరునితోఁజెప్ప జనహితంబునకుఁ (గనుఁ)– దగవు చింతించి యా తనయుఁబోనడిచె.

నీ రామునందొక్క యెగ్గైనఁగలదె?
చారువర్తన [1]గణ్యసౌజన్యుఁడితఁడు."
నావుడు:"సత్యంబు నాతోడఁబలికెఁ
గావునఁదండ్రివాక్యము సేసి సుకృతి
యగుఁగాక రఘురాముఁ."డనవుడుఁగైక
తెగువకు దశరథాధిపుఁడు [2]శోకించి
చాల సంతాపించి జడిగొన్న వగలఁ
దూలుచు నా సుమంత్రునిఁజూచి పలికె:
ధనముల మణుల గోధనముల బంధు
జనముల నవరోధజనముల హితుల
గజముల రథముల ఘనతురంగములఁ
బ్రజల మంత్రుల రామభద్రునివెనుక
వెడలింపు; మీ రిత్తవీడు గైకేయి
కొడుకుఁబట్టము గట్టుకొని యేలుఁ
గాక!"
యని యిట్లు దశరథుఁడాడువాక్యములు
విని కైక గోపించి విభుఁదూఱఁబలికె:
"[3]సౌమిత్రియును దాను జనకనందనయు
రాముఁడు నారచీరలు ప్రీతిఁ గట్టి
యేను జూచుచునుండ నెల్లభోగములు
మాని దుర్గములఁగ్రుమ్మరఁ బోకయున్నఁ
బొసగదు నీ యీగి; బొంకు నీ పలుకు;
వసుధేశ! నీ యిచ్చువరము లే నొల్లఁ.
దప్పితి వీ."వన్న దశరథాధీశుఁ
డప్పుడు మూర్ఛిల్లి యవనిపైఁద్రెళ్లె.
ధరణిపైఁబడియున్న తండ్రినిఁజూచి
పరితాపమందుచుఁబలికె రాఘవుఁడు:
"ఏలమ్మ! కైకేయి! యిమ్మహారాజుఁ
[4]దూలిపోఁబలుమాఱుఁ[5]దూలనాడెదవు?
గురుఁడును రాజును గూరిమి తండ్రి
పరమదైవం బిట్టిపతి నన్నుఁబనుప
విషమైన మ్రింగుదు, విషమాగ్నినైన
విషధియైనను జొత్తు వేడ్కతో ననిన
వనముల మునులతో వర్తింపుమన్న
ననుమతించుట నాకు నది యెంతవెద్ద?

సీతారాములు నార చీరలు దాల్చుట

తే,నారచీరలు దేవి! నా."కనిన
నా నాతి నిర్లజ్జయై తానె యపుడు
నారచీరలు దెచ్చి: "నరనాథపుత్త్ర!
గారవంబున నీవు గట్టుకొ."మ్మనుచుఁ
బేరెలుంగునఁబల్కఁబ్రియముతో రాముఁ
డా రాజసభయును నా రాజు నడల
నా తల్లిచే నున్న యవి పుచ్చుకొనుచు
భాతిగా మున్నున్నపటములు విడిచి
యారంగ ధరియించె. నట లక్ష్మణుండు
వారక యా రామువలెనె ధరించె.
సీతకు నా నారచీరలు రెండు
చేతి కిచ్చినఁగొని చిత్తంబులోనఁ
గలఁగి రామునిఁజూచి: "కాంతారవాసు
లెలమిమై నీ చీరలెట్లు కట్టుదురొ?

1.గుణ. 2.కోపించి, కోపమున. 3.రాజపుంగవ! నీవు రామచంద్రునకు– రాజిల్లు నీ సర్వరాజ్య సంపదలు, నిచ్చి పాడైయున్న యీ పురంబేల – యిచ్చెదు భరతున కీ పల్కులేల? సౌమిత్రియును. 4.దూలఁబో. 5.దూఱ.

మును."లంచు నొక్కటి మూపుపై వైచి
తనరార నొక్కటి దనకేలఁ దాల్చి
కట్టనేరకయున్నఁగని రాముఁడతివ
యట్టిచందముఁగాంచి యా పూవుఁబోఁడి
ఘననితంబునఁబొంకము మీఱఁగట్టఁ
గని రాజసతులు రాఘవుని వీక్షించి
"నారచీరలు గట్టి నరనాథపుత్త్ర!
యీ రాజవరపుత్త్రి నీ సీత నిట్లు
దారుణగతి మీఱ తాపసిఁబోలె
ఘోరాటవికి నీవు గొనిపోవ[1] వలదు.
మా మాట మన్నించి మా యొద్దనునిచి
సౌమిత్రియును నీవుఁ[2]జనుఁడు కానలకు.'

వసిష్ఠుఁడు కైకపైఁగోపగించుట

ననఁగ వసిష్ఠుండు నలుకతోఁగైకఁ
గనుఁగొని: "కులనాశకారిణి వీవు
భూపాలుఁగడు మోసపుచ్చితికాన.
యీ పాపమరయంగ నెందును గలదె?
రాజపత్నులయొద్ద రఘురామునాజ్ఞ
నీ జనకజ నుండ ని; మ్మట్లు గాక
వలదన నేల? యీ వైదేహి సనఁగఁ
గలయఁబౌరులతోడఁగాంతారములకు
నేమునుఁజనువార; మింతియె కాదు;
రామచంద్రునిఁగొల్చి రమణీయలీల
భరతశత్రుఘ్నులు బలసి వచ్చెదరు;
పరికింప నీవ యీ పాడూరనుండు.'
పోలంగ రాముండు పుణ్యశీలుండు
లీల'నున్నదియూరు లేనిది పాడు.'
కరమర్థి నడవి రాఘవుఁడు వర్తింప
భరతుఁడీ సామ్రాజ్యభార మెట్లేలు?
[3]నెఱుఁగవు భరతునిహృదయమేమియును
మఱి యీ తెఱఁగువిన్న మండు నీమీఁదఁ;
గావున నిది మేలుగా నెన్నవలదు
నీ; వదియునుఁగాక, నిష్ఠురవృత్తి
శ్రీరామునకును నీ సీతకు నార
చీర లిచ్చుటకు నీ చేతు లెట్లాడె?
నారచీరలు మాని నవరత్నఖచిత
చారుభూషణములు [4]సకలంబులైన
చీనాంబరంబులు సెలువారఁబూని
జానకి దన పరిచారికల్ గొలువఁ
జనుఁగాక."యనుచు నా సంయమీశ్వరుఁడు
వినుతభూషాంబరవితతు లిచ్చుటయు
సీత యప్పుడు నారచీరలు [5]దాల్ప
కాతతమతి నుండె. నా సమయమునఁ

1.దగునె? 2.జనుము. 3.పతినిట్లు వంచించి పాపంబుఁదలఁచి – యతి లోభమున రాము నడవుల కనిచి, భరతు నయోధ్యకుఁబట్టంబుగట్టి – చిరలీల రాజ్యంబు సేయఁజూచెదవు, పతియాజ్ఞఁ దప్పఁడు భరతుండు తండ్రి –ప్రతియని యా రామభద్రునిఁజూచు, నీ మాటవిని ధర్మనిష్ఠఁ బోనడచి – రాము నడంచి (ని,విడిచి) యీ రాజ్యంబుఁగొనునె, తలపోసి చూడంగ దశరథేంద్రునకు – బొలుపార నతఁడు దాఁబుట్టినట్లైన, నీ తప్పు నీ మీఁద నెఱిఁగినంతటనె–మాతఁగాఁదలఁ చునే మదిలోన నిన్ను, నెవ్వరికై నీకు నీ నిష్ఠురంబు – లివ్వెల్ల భరతున కియ్యకోలగునె? కావున నిది మేలుగా ... 4.సరసంబు. 5.దాల్చియా (ల్పనా)...నుండ.

దశరథుఁడు కైకను దెగడుట

గైక నందఱుఁదిట్టఁగా రాజు వినుచు
నా కాంతదెసఁజూచియలుకతోఁబలికె:
"దక్కక పాపంబు దలఁచి రామునకు
నక్కటా! వనవాస మడిగితి గాక
మేదినీసుతయు సౌమిత్రియు నార
లాదరంబునఁగట్ట నడిగితే నన్ను?
నీ మానవతి సీత యింతకుఁదగునె?
యేమి చేసితి నీకు నీతెంపు సేయ?
రాముని వినయాభిరాముఁగాంతార
భూమికిఁదపసియై పొమ్మనుకంటె
మఱియొండుపాపంబు మహిమీఁదఁగలదె?
తఱిమి[1]చేయుట నాకు ధర్మేతరంబె?
పాపజాతికి నీకుఁబతియైననాకుఁ
బాపంబు గడమయే పరికింప." ననఁగ
నామాట విని రాముఁడధిపుతో ననియె:
"భూమీశ!ననుఁబాసి[2]పొడముశోకమున
మా తల్లి కౌసల్య మదిఁగుందకుండ
భాతిగాఁ గృప మీరు పరగ రక్షింపుఁ."
డనుడు నా దశరథుం డా వాక్యములకుఁ
దనరారుశోకాగ్నిఁ దన చిత్తమెరియ:
"నెట్టిపాపము దొల్లి యేను జేసితినొ?
పట్టి, నా కనుభవింపకపోవ దదియుఁ.
దల్లుల బిడ్డలఁ[3]దగఁబాపి మిమ్ము
నుల్లంబు లోలిమై నొప్పింపవలసెఁ.
గైక మాటకు నిన్నుఁగాంతారభూమిఁ
బైకొని[4]యిడుమలఁబఱపఁగావలసె;
హాపుత్త్ర! హా రామ!"యనుచు మూర్ఛిల్లి
భూపాలుఁడెంతయు బోధింపఁదెలిసి
[5]వారక పదునాల్గు వత్సరంబులకు
నారంగఁ బరిపూర్ణమగునట్లుగాఁగ
మెచ్చైనతొడవులు మేలివస్త్రములు
నచ్చుగా జానకి కవనీ విభుండు
వలనొప్పఁదెప్పించి వరుస నిప్పింప
వలువలు గట్టి యా వరభూషణములుఁ
దనరంగ జానకి ధరియించె. నంత
ననయంబు మదిలోన హర్ష ముప్పొంగ

రాముఁడు దశరథునూరార్చుట

రాముఁడా దశరథరాజు నీక్షించి
యా మహితాత్ముతో నచలుఁడై పలికెఁ:
"బదునాలుగేఁడులుఁబ్రకటదుర్గములఁ
బదునాల్గుదినములపగిది వర్తించి
ధరణీశ!వత్తు; సంతాపింపవలదు.
భరతుండు నా కంటె భక్తుండు నీకు;
నతనిఁబట్టముగట్టు; మాత్మఁ గైకేయి
కృతకంబునకు మదిఁ గింకిరిపడకు.

1.(తఱిమి) చేసితి యింక (త)? దయలేక యకట, సేసియు నేల తతిగొనెదకట! (తఱమఁ) జేసియు నేల తండారవైతి. 2.పొదలు. 3.దయమాలిపాప- నుల్లంబులోపల నోర్వంగఁగలనె? 4.యదయతఁబడ నేఁగుమంటి. 5.ఇటనుండి 'వారికరంబులు వలనొప్పనూది' అను ద్విపద పూర్వార్ధమువఱకుఁగల రచనాభాగము ముద్రితాముద్రిత గ్రంథములయందుఁదార్మారుగా నున్నది. కొన్నిట నధికముగను, గొన్నిట న్యూనముగను గూడఁగలదు..

మా తల్లి నీకు నెమ్మది సేవసేయు;
నా తన్వి మీరును నరయుఁడు కరుణ."
నని ప్రదక్షిణముగా ననుజుండుఁదాను
జనకజయును వచ్చి చాగిలిమ్రొక్క;
"నడవికిఁబోయి మీ రరుగుదెం."డనుచుఁ
గొడుకులఁగోడలిఁ గోర్కి దీవించె.
నా సమయంబున నర్థి ముప్పురును
గౌసల్య పాదపంకజముల కెఱఁగ
వెలఁది రాఘవుఁడున్న వేషంబుఁజూచి
పలుమాఱు [1]విధిఁదూఱి పలవించి పిదప

కౌసల్య సీతను దీవించుట

ఘనుని రాఘవుని లక్ష్మణుని దీవించి
జనకజఁ జూచి కౌసల్య శోకించి:
"యడుగక యితఁడు మహాచక్రవర్తి
కొడుకని మీ తండ్రి కోరి నిన్నిచ్చెఁ;
[2]గడవనిదైవయోగంబునఁ జేసి
కడపట మఱి యిట్టిగతి యయ్యె[3]నేఁడు.
తాపసవృత్తిమైఁ దగిలి కానలకు
నీ పతితోఁ గూడి నీ కేఁగవలసె
దీనికి వగవకు; తివిఱి శ్రీరాముఁ
డీ నిఖిలోర్వియు నేలెడి మగుడఁ.
బతి పేదవాఁడైనఁ బాయంగరాదు
సతులకు; నిదియ విచారింపఁదగవు.
చేకొని పతిపంపు సేయు పత్నులకుఁ
గైకొను నుభయలోకములందు[4] సుఖము."
నన విని కౌసల్య నా సీత సూచి
వినుతంబుగాఁబల్కె వినయంబు మెఱసి:
"యనుకూలనై పతి నతిభక్తిఁగొలిచి
తనర వర్తించెద ధర్మమార్గమున.
మానుగాఁబతిఁ[5]బాయుమగువ సక్రంబు
లేని తేరును, దంత్రిలేని వీణయును
బోలెఁ బుత్రులు గల పుణ్యురాలైనఁ
జాలంగఁగొఱగాక చను; నట్లుగాన,
పతికిఁబ్రియంబైనఁబ్రాణంబులైన
హితబుద్ధి వంచింప కిత్తునే."ననిన
నా దేవి వైదేహి నలరారఁజూచి:
"భూదేవి పుత్రివై పుట్టిన నీకు
నీ గుణంబులు దగు. నెలమి లక్ష్మణుని
నీ గుణోజ్జ్వలు రామహితుని మన్నింపు."
మనిన సీతాదేవి"యౌగాఁక."యనుచుఁ
దనకు మ్రొక్కిన నెత్తి తగఁగౌఁగిలించి
దీవించె. నప్పుడు దెఱఁగొప్ప రామ
దేవుండు గౌసల్య దీవనల్ వడసి

రామాదులు సుమిత్రను దర్శించుట

వచ్చి సుమిత్రకు వలగొని భక్తి
చెచ్చెరఁగార్యమ్ము సెప్పి మ్రొక్కుటయు
శ్రీరాము దీవించి సీత దీవించి
ధారుణీపతి[6]మాట దలపోసి వగచి
మెలుపొంద[7]నపుడు సుమిత్ర లక్ష్మణునిఁ
బిలిచి యింపలర గభీరోక్తిఁ బలికె:
"రాముని దశరథరాజుగాఁజూడు;
భూమిజ నన్నుఁగా బుద్ధిఁజింతింపు;

1.పతిఁజూచి. 2.గడుకొని. 3.నీకు. 4.శుభము. 5.లేని. 6.సేఁత. 7.పిదప.

మదవి యయోధ్యగా నాత్మలోఁదలఁపు;
కడుభక్తియుక్తి రాఘవుఁగొల్చియుండు;
మాయతజయసిద్ధు లభివృద్ధిఁబొందుఁ;
బోయిర."మ్మని ప్రీతిఁ బుత్రు దీవించి
రామచంద్రునిఁజూచి: "రఘువీర! నీకు
సేమంబు [1]దలఁచి నీ చిత్తంబులోన
నఱలేనిసఖుఁడన్న ననుజన్ముఁడన్న
నెఱయ[2]నీతఁడె కాక నిక్కువం బరయ.
నటుగాన లక్ష్మణునరసి రక్షింపు
మటవులలో."నన్న"నౌఁగాక."యనుచుఁ
గృతకృత్యుఁడై యంత గృహదేవతలకుఁ
జతురుఁడై మునులకు జననుల కెఱఁగి
ధరణిజఁదోడ్కొని తాను లక్ష్మణుఁడు
శరచాపతూణీర సహితుఁడై వెడలె.

రామాదుల యరణ్య ప్రయాణము

నప్పుడరుంధతి:"యకట! యిక్ష్వాకు
లిప్పాటువడుచుండ నిటు సూడవలసె!'
నని వసిష్ఠునిఁ బల్క నమ్మహామౌని
తన బుద్ధి నెంతయుఁదలపోసి చూచి
"యే రూపమునఁబోవ దిది దైవయోగ
మూరకుండుము;సూచుచుండుద."మనియె
నప్పుడు రఘురాముఁడడవికై [3]పూని
తప్పక వెడలె.నా దశరథాధిపుఁడు
మదిలోన వగచి సుమంత్రునిఁజూచి:
"యిదె రాముఁడడవుల కేఁగుచున్నాఁడు;
కొనిపొమ్ము రథ."మన్నఁగువల[4]యాధీశు
పనుపునఁగొనిపోయి భక్తితోమ్రొక్కి:
"రథమిదె పుత్తెంచె రాజు[5]నీ కడకు;
రథమెక్కి విచ్చేయు రఘురామచంద్ర!"
యనవుడు దశరథునాజ్ఞకు వెఱచి
మును సీత నెక్కించి మొగి నాయుధములుఁ
[6]దనరుజోడునుబెట్టి తాను లక్ష్మణుఁడు
ఘనమైనరథమెక్కి కదలె రాఘవుఁడు.
అంతఁబౌరులు వృద్ధులాప్తులు మంత్రు
లింతులు బాలురు హితులు నాశ్రితులు
వంత బ్రాహ్మణరాజవైశ్యశూద్రాదు
లంతంత నలుగడ నడలుచు వెడలి
ముందట నిరుపార్శ్వములఁబిఱుందటను
సందడింపుచు మది జడిగొన్న వగలఁ
"గడఁగి యిక్ష్వాకుల గౌరవంబెల్ల
నడఁచెనే మంథర"యని తిట్టువారుఁ;
"దగవేది రఘురాముఁదపసిగాఁజేయ
నగునమ్మకైకేయి!"కని దూఱువారుఁ,
"దాలిమి దిగ[7]నాడి దశరథాధీశుఁ
డాలికి వెఱచెనే!"యని రోయువారుఁ,
"జనవెల్లఁజెడి రామసౌమిత్రులింత
యనదలై పోదురే!" యని వేఁగువారుఁ;
"బనుగొన్న సామ్రాజ్యభారంబు మాని
పొనుపడ నిట్లేల పోదు!"రన్వారు;

1.దలఁచిన. 2.భృత్యుఁడు నీకు. 3.పూన్కి. 4.యేశ్వరుని. 5.మీకొఱకు. 6.జనకనందనయు లక్ష్మణుఁడును దాను – జనులెల్ల (దముజూచి) దనుమూఁగి సందడింపఁగను. 7.ఁద్రావి.

"నీ పదునాలుగేండ్లెట్లు వీ రడవి
నాపద వేగింతు."రని పొక్కువారు;
"నే నోము నోచెనో యీ మహీతనయ
తా."నంచు మదిలోనఁదలపోయువారు;
"నతి దుఃఖమున రాముఁడడవికి నేఁగ
హితమతి భరతుఁడే యేలు."నన్వారు;
"నతిమృదుగాత్రి యీ[1]యబల భూపుత్రి
పతిఁబాయలే."దని ప్రణుతించువారు;
"నీ సుతుఁడడవుల కేఁగంగఁబూనఁ
గౌసల్య యెట్లోర్చెఁగా."యనువారు;
నై రామునరదంబు నందంద కదిసి
భూరిశోకాగ్నులఁ బొగులుచుఁ బోవ
నంతఁగౌసల్యయు నా సుమిత్రయును
జింతాపరంపరఁ జిక్కి శోకింప
వారికరంబులు వలనొప్ప [2]నూది
వారిపై వ్రాలుచు వగలఁదూలుచును
గలయ నంతఃపురకాంతలు దన్నుఁ
గొలిచి రా దశరథక్షోణిపాలకుఁడు
భూరిలోచనబాష్పపూరంబు దొరుగ
"హారామ! హారామ!"యని పలుమాఱు
నెలుఁగెత్తి యేడ్చుచు నేచిన వగల
నలిఁదూలి పొగులుచు నగరంబు వెడలె.
నప్పుడు రవిదీప్తులణఁగె; నల్దెసల
నుప్పొంగెఁదమము; వహ్నులు మండవయ్యె;
ధరణి బీఁటలువాఱెఁ; దారలు మాసె;
విరసించి గ్రహములు వినువీథిఁబోరె;
నెలసినమదధార లింకె దంతులకుఁ;
గలయ నశ్వములకుఁగన్నీరు రాలె;
వారు వీరన కెల్లవారుఁ బెల్లడలఁ
బొరుల యేడ్పు లంబరమెల్ల నిండె.
సురవరకామినీశోకరావంబుఁ
బొరిఁబొరి వినవచ్చెఁబురజనంబులకు.
నప్పుడు దశరథుం డా రాముర థము
చొప్పు బాష్పములచేఁజూడఁజొప్పడక:
"చంద్రబింబముతోడ సరియైన రామ
చంద్రునిమొగ మొకసారి చూచెదను.
ఓ సుమంత్రుండ! రథమునుపవే."యనుచు
నా సుమంత్రుఁడు వినునట్లు చీఱుచును
వెనుకొని పురి దాటి వెస నేఁగుదేర
మను[3]జేశుఁగాంచి సుమంత్రుతో ననియె:
"నిదె వచ్చుచున్నవాఁడినకులేశ్వరుఁడు;
పొద,పొద,పోనిమ్ము,పోనిమ్ము రథము."
ననియని రఘురాముఁడందంద పలుక
మొనసి యాతఁడురయంబునఁదేరుఁబఱప
నంత వసిష్ఠుఁడయ్యవనీశుఁ జూచి
యంతరంగంబున నడలుచుఁబలికె:
"ననఘ! శోకించుచు ననుపఁగా రాదు.
మనుజేశ! నీ వింక మఱలు మిచ్చోట."
నన విని దశరథుఁ[4]డచ్చోట నిలిచి
తన[5] సూను[6]రథమటు తప్పక చూచి,
యదియుఁగానక ధూళియటు సూచిచూచి,
యదియుఁగానక బయలటుసూచిచూచి,

1.యతివ. 2.ఁబూని. 3.జేశసుతుఁడు. 4.డటపోక. 5.దృష్టినిల్పి రథముఁజూచి చూచి. 6.రథము తప్పక చూచిచూచి.

"హా!"యని యెలుఁగెత్తి"హారామ!రామ!
హా!"యని [1]యేడ్చుచు నవనిపైఁద్రెళ్లి
పొరలుచుఁగెంధూళి[2]బ్రుంగి కన్విచ్చి
కరముగ్రమగు దృష్టిఁ గైకేయిఁజూచి:
"నీ పాపమెఱుఁగక నిన్ను మన్నించి
నా పుత్త్రరత్నంబు నటు కోలుపోతి;
నిన్నుఁ బెండ్లాడి నే నీచుండ నైతి;
నన్నిట మేటినై యల్పుండ నైతి;
నడరునిందలకెల్ల నాధారమైతిఁ;
గడపటఁజెఱిచితిఁ గాకుత్స్థకులము.
నినుఁజూడఁగారాదు; నిను ముట్టరాదు;
చెనఁటి, నీ తోడ భాషింపఁగారాదు."
అని దశరథుఁడాడ నా[3]రాజసతులు
కనుకనిఁదనుఁదిట్టఁగైకేయి వినుచుఁ
దల వాంచికొనియుండె.దశరథుండంత
నలయుచుఁజని యయోధ్యాపురిఁజొచ్చి
పాడు[4]వాఱినయట్టి పట్టణవీధి
నాడాడ నిలుచుచు[5]నపుడు కౌసల్య
నగరంతఁజొచ్చి యానన ధూళితోడఁ
బొగులుచు, సెజ్జపైఁ[6]బొరలుచు, మిగుల
నలయుచు,సొలయుచు,నసురుసురనుచు
నలుదెసల్ సూచుచు, నాలుక యెండ
"హారామ!హారామ!"యనుచు దైవంబు
దూఱుచుఁ,దనుఁదానెదూషించుకొనుచు,
నే పాటు నే దుఃఖమెఱుఁగని యట్టి
నా పుత్త్రరత్నంబు నాదు కోడలును
నెంతదవ్వరిగిరో?యెందున్నవారొ?
యెంతలోఁగుందిరో? యెట్టులేఁగెదరొ?
కందమూలములు శాకములు నేరీతిఁ
దిందురో? యెట్లు వర్తింతురో యడవి?
నని రామసీతలయాయాసములకుఁ
దనమది[7]నడలుచుఁదలఁపోయుచుండెఁ.
గౌసల్యయును నంతకంటె శోకింప
నా సుమిత్రాదేవి యడలార్పుచుండె.
నంత రాముఁడు పౌరులందఱుఁగొలువఁ
గొంత దవ్వేఁగి పేర్కొని వారిఁ[8]బలికె:
"ననఘాత్ములార! మీరందఱు మగుడి
చనుఁడయోధ్యకు నాకు జయముగోరుండు
భరతుని యాజ్ఞలోపలను వర్తించి
పొరయుఁడు సౌఖ్యముల్.పొందు మీ."రనిన
వారలందఱు నేకవాక్యులై పలికి.
"రో రామ! యిట్లాడ నుచితమే నీకు?
భరతుఁడు మా కేల? పట్టణంబేల?
వరమందిరము లేల వనుల కీ వరుగ!
వత్తుము నీ వెంట;వల [9]దంటివేనిఁ
జత్తుము; దీనికై సందేహ మేల?"
యని[10]యని పలుకుచు నఖిలభూప్రజలు
దనుఁగొల్చి రా రఘూద్వహుఁడు[11]నాఁడేఁగి
తమసా నదీతీర [12]తటమున విడిసి
తమసలో సాంధ్యకృత్యములెల్లఁదీర్చి

1.మూర్ఛిల్లి యవనిపైఁ. 2.ఁబుడమికంపింపఁ–గర. 3.పౌరజనులు(సతులు). 4.దేరి. 5.నడలు. 6.బొరలియాడుచును. 7.వేఁగుచు. 8.కనియె. 9.దన్నఁజత్తు మిత్తఱి మాకెల్ల నిదియచూ నిజము. 10.యిటు. 11.తానేఁగి. 12.తల.

తగుసౌధమున మృదుతల్పంబునందు
మొగిఁబవ్వళించు నా మోహనమూర్తి
తరుమూలమునఁబర్ణతల్పంబునందు
ధరణిజయును దానుఁదగ విశ్రమించి,
తనుఁజుట్టి పౌరులు దమయిండ్లు మఱచి
తనయుల భార్యలతగులు వోవిడిచి
వనములఁదనవెంట వచ్చువారగుచు
నినుపారు భక్తితో నిద్రింపఁ జూచి
వారల[1]మరలింప వలనొందు లేక
యా రాత్రి మధ్యంబునందు సుమంత్రుఁ
"దే రాయితముసేసి తెమ్మ"ని పలికి
పౌరుల వంచించు భావమాతనికిఁ
దెలిపి యయోధ్యకై[2]తేరు వోనిచ్చి
తలకొని మగుడించి తమస దాటించి
తృణశిలావృతభూమిఁదేరు దోలించి
గణుతింపరానివేగమునఁబోవుచును
దమరాకయును మహీధవునిచేఁతయును
దమకించి విని మనస్తాపంబు నొంది
తెరువుపల్లెలవారు ధృతిదూలి యేడ్చు
పరుసంపుటెలుఁగులు పలుమాఱు వినుచు
వనతతుల్ సీతకు వరుసఁజూపుచును
నినకులమణియైన యిక్ష్వాకునకును
మనువు మున్నొసగినమహిఁగనుంగొనుచుఁ
జని[3]వేగవతి దాటి సరయువు దాటి
నరనాథుఁడమ్మఱునాఁడు మాపటికిఁ
గరము వేగమున గంగానదిఁ జేరి
తడయక యింగుదీతరుసమీపమున
విడిసి యచ్చటఁబ్రీతి విశ్రాంతి నొందె.
నారయఁదమసలో నట నిద్రవోవు
పౌరులందఱును బ్రభాతంబునందుఁ
గరమర్థితో మేలుకాంచి నల్దెసలు
పరికించి నివ్వెఱపడి శోకమెసగ
రామునిఁగానక రథము చొప్పరసి
"రాముఁడయోధ్యాపురమున కీ రాత్రి
యవనినాథుఁడు విల్వనంపిన మరల
భువనభారముఁబూనఁబోనోపు."[4]ననుచు
నని యయోధ్యకు వచ్చి యచ్చట రాముఁ
గనుఁగొనఁ జాలక ఘనశోకవహ్ని
ననయంబుఁబొగులుచు"నకట!రాఘవుడు
మనలవంచించిక్రమ్మఱఁబోయె."[5]ననుచు
నా రాముకృపయు సత్యంబు ధర్మంబుఁ
జారువర్తనము నిచ్చలు నుతించుచును
నితరవస్తువులపై నిచ్చలు మాని
యతనిఁదలంచుచు నతనిఁబాయుటకు
నంతరంగంబున[6]నడలుచునుండి.
రంత నక్కడ గుహుండను చెంచురాజు

గుహదర్శనము

శృంగిబేరం బేలు చిరపుణ్యశాలి
గంగాతటమున రాఘవుఁడుండుటెఱిఁగి
చనుదెంచి రామలక్ష్మణులకు మ్రొక్కి
కనకాంబరాదులు కానుకలిచ్చి
యచ్చెరువగురామునాకృతిఁజూచి
యిచ్చలో వెఱఁగంది:"యిదియేమి దేవ!?

1.మగుడింప. 2.తెరువు. 3.వేదవతి. 4.ఁదెలియ. 5.వనికి. 6.నలయుచు.

నీ వరణ్యములకు[1]నిఖిలంబు విడిచి
యీ విధి విచ్చేయు టేమికారణము?
నలినాప్తకులనాథ!నా యట్టిబంటు
గలుగ నీ[2]వేషంబు [3]గలిగెనే నీకుఁ.
[4]జెనసి [5]నీ కింత సేసిన నీచమతుల
ననిఁబట్టి చంపెద."ననిన రాఘవుఁడు
నతని సద్భక్తికి నతని శక్తికిని
నతని ధీరోక్తుల [6]కాత్మలో మెచ్చి
యతనిఁగౌఁగిటఁజేర్చి యాదరంబెసగ
నతనితోఁదనదు వృత్తాంతంబు దెలుప
నంతయు విని గుహుండాత్మలోఁబెద్ద
చింతించి కైకేయి చేఁతకు వగచి
దశరథునేరమిఁ దలపోసి [7]రోసి
దశరథాత్మజుల దుర్దశకు శోకింప
రాముఁడప్పుడు దయారసమగ్నుఁడగుచు
సౌమిత్రియును దాను సముచితఫణితి
గుహుశోకముడుప నర్కుఁడుగ్రుంకుటయును
విహితసంధ్యాకాలవిధు లొప్పఁదీర్చి
గంగోదకముల నాఁకలి దీర్చి సూత
శృంగిబేరాధిపుల్ సేరి సేవింప
ధరణీతనూజయుఁదాను రాఘవుఁడు
ధరణిపైఁదృణశయ్యఁదగ విశ్రమింప
శరచాపహస్తుఁడై సౌమిత్రి యంతఁ
గరమొప్పఁదమయన్నఁగాతు నన్‌బుద్ధిఁ
బదునాలుగేండ్లును బగలును రేయు
నిదుర వోవకయుండ నియమంబుసేసి
తమయన్న సెజ్జకు దవ్వుల నిలిచి
యమలమానసుఁ[8]డనై యటు గొల్చియుండి
సుకుమారతారుణ్య [9]శోభనాకృతులు
ప్రకటితధైర్యసంపన్నులైయున్న
యా రామసీత లత్యంతదుఃఖములఁ
గూరెడు[10]తెఱఁగెల్ల గుహునకుఁ[11]జెప్పి
యదరి కౌసల్యయు నా సుమిత్రయును
బడియెడుపాటులు పలుమాఱుఁజెప్పి
సొరిది నిద్దఱు[12]ఁగూడి శోకించుచుండ
నరుణోదయంబయ్యె. నంత రాఘవుఁడు

జటాధారియై రాముఁడు సుమంత్రుని వీడ్కొనుట

నేమంబులన్నియు నిష్ఠతోఁ దీర్చి
సేమ మేర్పడ గుహుచే మఱ్ఱిపాలు
దెప్పించి కోమలదీర్ఘకేశములు
విప్పి యా వైదేహి వివశయై [13]తూల
నా మఱ్ఱిపాలచే నందంద తడిపి
సౌమిత్రియును దాను జడ లొప్పఁదాల్చి
ఘనుఁడు రాఘవుఁడు వైఖానసవృత్తి
ననుజుండు దానుఁబాయనినిష్ఠఁబూని:
"యనఘ!సుమంత్ర ర."మ్మని చేరఁబిలిచి
తనరార రథమెక్కఁదగదు మా; కింక
నరదంబు గొని యయోధ్యాపురంబునకు
మరలిపొ;మ్మధిపు నెమ్మదిఁగొల్చియుండు;

1.నృపవేషముడిగి. 2.ధైర్యంబు. 3.గలుగు.....4.జెనఁటియై మిమ్మిట్లుచేసిన నీచు. 5.మిమ్మింత. 6.కానందమంది. 7.పోసి. 8.డప్పుడటు. 9.సురుచిరా. 10.చందంబు. 11.జూపి. 12.నందు. 13.పొగుల.

పార్థివేశ్వరునకుఁబరగఁ దల్లులకు
నర్థితో మ్రొక్కితిమని చెప్పు."మనుడు:
"నేమిటి కీ మాట లిటమీఁద."ననుచు
సౌమిత్రి యధికరోషమున నిట్లనియె:
"భూమీశుఁ డాలిపంపున నీతిమాలి
యేమియుఁబరికింప కిటుసేసి మమ్ముఁ
దనయాలుఁదానును దన [1]కూర్చుకొదుకు
ఘన రాజ్యభోగముల్ గైకొనుఁగాక."
యని యేను జెప్పితి నని పల్కు మీవు;
చను."మన్నవిని రామచంద్రుండు గినిసి:
"మాను సౌమిత్రి!"సుమంత్ర! నీవింక
భూనాథుతో [2]నివి పుట్టింపవలవ.
దా నృపుఁడివి విన్న నధికదీనాయ
మానమానసుఁడునై మఱి పొక్కుకున్నె?"
యనిన సుమంత్రుఁడత్యంతశోకమున
మునిఁగి భీతిల్లి రామునిఁజూచి పలికె:
"గానల మిముఁద్రోచి కడుదీనవృత్తి
నే నయోధ్యాపుర మేమని చొత్తు?
నేమని చెప్పుదు నీ వార్త పతికి?
నేమని కొనిపోదు నీ శూన్యరథము?
నేమని కౌసల్య నే నూఱడింతు?
నేమని కైక మో మేను వీక్షింతు?
వనమున కేనును [3]వచ్చెదఁగాక."
యనిన రాముఁడు నవ్వి యాతనిఁజూచి:
"కడఁకతో నేము గంగానది దాటి
యడవులు సొచ్చితి మనువార్తఁగైక
నీవు సెప్పినఁగాని నిజముగాఁగొనదు.
నీవు శోకింపక నెమ్మితోఁబొమ్ము.
నా మాఱుగా నీవు నయవాక్యసరణి
వేమాఱుఁదెల్పుచు విభుఁగొల్చియుండు.
మనవుడు రథమెక్కి యతిదీనుఁడగుచుఁ
జనియె సుమంత్రుండు సాకేతపురికి.

రామాదులు గంగదాటి యరణ్యముల కేఁగుట

[4]భవభంగ ధవళాంగ భవమౌళిసంగ
నవనిజ యా గంగ నర్థిఁబ్రార్థింప
గుహుఁడు వెట్టినయోడఁగొమరొప్ప నెక్కి
యహిమాంశుకులు లంత నట గంగదాటి
గుహునిసంభావించి గుహువీడుకొల్పి
గుహుఁడుసెప్పినత్రోవ[5]ఁగొమరొప్పఁబ్రీతి.
ముందఱఁ గూర్మితమ్ముఁడు వెన్కఁదాను
సుందరి నడుచక్కిఁజూపట్టఁగదలి
చనిచని మూఁడుయోజనములు [6]గడచి
చని[7]సుదర్శన మనుసరసి నాఁడుండి
యా రాత్రి భూపుత్త్రి యతిమృదుగాత్రి
కారడవిని నొంటిగా శయనించి
యున్నచందంబుఁ,దానున్న చందంబుఁ,
గన్నతల్లులకైన కడిఁదిశోకంబుఁ
గైకేయికోర్కులు గడముట్టుటయును,
భూకాంతుసత్యంబు, భూపుత్త్రివగపుఁ,
గన్నీరు దొరుగ రాఘవుఁడు లక్ష్మణున
కన్నియుఁజెప్పఁగా నట వేగెఁబ్రొద్దు.

1.కూర్మి. 2.నీవు. 3.వత్తును. 4.నంత రాఘవుఁడయోధ్యాపురి కపుడు– నంతరంగంబున నతిభక్తి మ్రొక్కి. 5.గొనకొని ప్రీతి. 6.నడచి. 7.సుధర్మద.

మనువంశతిలకంబు మఱునాఁడు గదలి
మునుమిడి యోజనంబులు మూఁడుగడచి
[1]యనఘ గంగానది యమునయుఁగూడి
[2]కన నొప్పు నా ప్రయాగకుఁబోయి యందు
మునిలోకనుతుఁడైన మునిభరద్వాజుఁ
గని నమస్కారముల్ గావించి తనదు
వృత్తాంతమంతయు విన్నవించుటయు;
నత్తపోధనముఖ్యుఁడా రాఘవులను
దీవించి రఘురామదేవు[3]వర్తనము
భావించి యచ్చెరుపడి తత్త్వమెఱిఁగి
కందమూలఫలాదికంబుల వారిఁ
బొందుగా సంతుష్టిఁబొందించి ప్రేమ
నమ్ముని పూజింప నా రాత్రియందు
నెమ్మి దీపింపంగ నిల్చి మర్నాఁడు
ఘననిష్ఠ సంధ్యాదికర్మముల్ దీర్చి
మునులయాశీర్వాదములు సాలఁబడసి
యరుదైనచిత్రకూటాద్రికిఁదెరువు
వరపుణ్యుఁడగు భరద్వాజుచే నెఱిఁగి
యరుగుచో రాముఁడయ్యడవులనడుమ
[4]నురుచాపరవమున కులుకుచుఁబాఱు
మృగములఁజూపుచు మేదినీసుతకు
నగవుఁబుట్టించుచు నడతెంచునెడల
నలసి[5]డస్సినచోట నవనీతనూజ
నిలిచినచోటను నిలిచి తోడ్కొనుచుఁ
గరమర్థిఁ[6]జనిచని కాళింది దాటి
వరపుణ్యులట సిద్ధవటము నీక్షించి
[7]యా రాత్రి యందుండి యమ్మఱునాఁడు
ఘోరాటవులు సొచ్చి కుశలమార్గమున
వలనొప్పఁజని మాల్యవతి[8]సుట్టి పాఱి,
యలఘుసంయములకు నాటపట్టగుచు
సలలితతరులతా సానుకూటములు
సెలువు దీపించిన చిత్రకూటాద్రిఁ

శ్రీరామాదులు చిత్రకూటమునఁ బర్ణశాలలో నుండుట

గని యెక్కి యందున్న ఘనమునీశ్వరులఁ
గని మ్రొక్కి[9]ప్రీతి సత్కారముల్ వడసి
యమ్మునీంద్రులచేత ననుమతిఁజెంది
తమ్ముఁడుఁదాను నత్తఱి మహీజముల
కొమ్మలు రెమ్మలు గొట్టి వింతగను
సమ్మదమ్మునఁబర్ణశాలఁగావించి
కృష్ణసారముఁజంపి గృహశాంతిహోమ
ముష్ణాంశుకులుఁడు శాస్త్రోక్తిమైఁజేసి
యందుఁబ్రవేశించి యా పర్ణశాల
చందంబు మెచ్చుచు సాధ్వియుఁదాను
మునులసేవించుచు మునులెల్లఁబొగడ
[10]మునిచరిత్రంబుల మోదించు చుం[11]డ

1.ననిచి గంగాయమునలు గూడి యునికి. 2. కనుఁగొని యట. 3.వేషంబు. 4.దరమిడి పెక్కు చోద్యములు సూపుచును, గరమర్థిఁబెక్కుదుర్గంబులు గడచి, యురుచాపరవమున కూరకపాఱు – మృగముల 5.మ్రాఁకులనీడ. 6.బెక్కుదుర్గంబులుగడచి. 7.సీత యప్పుడు కార్యసిద్ధులుగోరి – యా తరువరమున కంజలి సేసి, ప్రార్థింప నప్పు డా పార్థివతనయు – లర్థితో యమునామహానది దాటి, యా రాత్రి యందుండి... 8.చుట్టుఁబా. 9.మిగుల. 10.ననుపమ వైఖానసాచార నియతి– తనరార నిష్ఠతోఁదద్దయు నొప్పి – ముని...11.డె.

కాకాసుర కథ

[1]నొగిఁగంద[2]మూలాదు లుపహారమునకుఁ
దగ నాయితము సేయుతఱి నొక్కనాఁడు
కడఁకతో నొకదుష్టకాకంబు [3]సేరి
యొడియుచు గాసిసేయుచు నున్నఁజూచి
సీత యా కాకిఁజెచ్చెరఁజోఁపఁజోఁప
నే తెఱంగునఁ బోవ కీడాడఁజూచి
కడునల్గి రాముఁడా కాకంబుమీఁద
వడి నిషీకముఁ[4]బుచ్చి వైచె; వైచుటయు
విడువక యది దానివెనువెంటఁదగులఁ
దడయక యది జగత్త్రయమును దిరిగి
"కావు కా,"వనుచు దిక్పాలుర బ్రహ్మ
దేవుని నమ్మహాదేవుఁ బ్రార్థింప
వారలు దమచేత వారింపఁ[5]బడక:
"శ్రీరాముశరణంబుఁజేరు."మటన్నఁ
జనుదెంచి [6]మఱి తనశరణుసొచ్చుటయు
ఘనమైనకృపతోడఁగాకంబుఁజూచి:
"నా యస్త్రమెందు నెన్నఁడు రిత్తవోదు;
నీ యంగ మొకటి దానికి నిచ్చిపొమ్ము."
అనవుడుఁదననేత్ర మా యస్త్రమునకు
ఘనభక్తితో నిచ్చి కాకంబు వోయెఁ.
జెలఁగి రాఘవుఁడంత సీతచే నున్న
ఫలములు దేవతార్పణములు సేసి
యా యున్నఫలముల నందఱుఁదృప్తు
లైయుండి రిమ్ముల. నంత నక్కడను

సుమంత్రుఁడయోధ్యకు వచ్చుట

రామువర్తనము లారయ మూఁడునాళ్లు
నేమించి గుహుచెంత నిలిచి మర్నాఁడు
[7]మలఁగనివగల సుమంత్రుండు సాల
నలయుచుఁజని యయోధ్యాపురంబునకు
సహజవైభవములు సర్వంబు[8]నెడలి
రహి సెడియున్న యా రాజమార్గమున
నరుగుచోఁబురజను లా రథధ్వనులు
పరికించి:"యిదె రామభద్రుండు వచ్చె."
నని సుమంత్రునిఁజేర నరుదెంచి రథముఁ
గనుఁగొని రఘురాముఁగానక వగచి:
"క్రూరకర్ముఁడు రాముఁగొనిరాక[9]డించి
యీ రిత్తరథమేల యిటదెచ్చె."ననుచు
గుంపులుగుంపులుగొని తన్నుదూఱ
సొంపేది రామునిసుద్ది సెప్పుచును
రాజగేహము సేరి రథమటు డిగ్గి
రాజున్న యంతఃపురంబున కరిగి
ధూళిగప్పిన మేనితో బాష్పపూర
లోలనేత్రములతో లోలోనఁ బొదలు

1.ఁదనతోడ యొకనాఁడు తలయంపి(గడ)గాఁగ – నునిచి రాముఁడు గూర్క నుర్వీతనూజ, చనుఁగవ నడుచక్కిఁజంచునఁ బొడువ – ఘనశోణితం బొల్కఁగా నిద్రదేఱి; కడునల్గి.... (ఇది మూలము ననుసరించినది. ఈ కాకాసురవృత్తాంతము మూలమున 95–వ సర్గయందుఁగలదు. 2.మూలంబు లాహార. 3.వచ్చి. 4.బట్టి. 5.బడునె–శ్రీరాముశరమన్న శ్రీఘ్రంబె మగుడఁ. 6.యది. 7.మలుఁగని. 8.నుడిగి. 9.మరల–నీ.

కడలేనివగలతోఁగౌసల్యయింటఁ
బడి ప్రలాపించుభూపతిఁ[1]గాంచి మ్రొక్కి:
"భూమీశ! మీ పుణ్యపుత్త్రరత్నంబు
రాముఁడు సత్యపరాక్రమశాలి
సౌమిత్రియును దాను జడలొప్పఁదాల్చి
తామసింపక గంగదాటి కాల్నడల
ననఘుఁడై చిత్రకూటాద్రికిఁబోయె."
ననవుడు దశరథుఁడాత్మ శోకించి:
"యనఘ!సుమంత్ర!ర."మ్మని చేరఁబిల్చి
తనయుచరిత్రమంతయుఁజాల నడిగి:
"గౌరవమతి నీవు గల్గితిగాన
మా రామ[2]చంద్రుసేమములెల్ల వింటిఁ.
గన్నుల కఱవు శోకంబును దీరఁ
జెన్నార నతనిఁజూచినఁగాని యకట!
తనువునఁబ్రాణముల్ ధరియింపఁజాలఁ;
గొనిపోయిరఘురాముఁగూర్పవే."యనుడు:
"విను నీవు శ్రీరాము వెనుకొనిపోవఁ
గని ప్రజశోకించుఁ;గైక[3]దూషించు;
నిది విచారంబు గా;దిది బుద్ధిగాదు;
మది నింత వగువకు మనుజేశ! నీవు;
ధైర్యంబు[4]వదలకు; ధర్మంబు[5]నిలుపు;
మార్యులు గొనియాడననఘుండవగుము;
అఱలేక యడవుల నఖిలభోగములు
మఱచి నీ సుతులు నెమ్మది నున్నవార.'
లని పల్కిలక్ష్మణుఁడన్న వాక్యములు
వినిపించుటయును భూవిభుఁడు, శోకించి:
"సౌమిత్రిమాట నిజంబు; నేనట్టి
కామాంధుఁడను, క్రూరకర్ముండ,ఖలుఁడ."
నని సుమంత్రుని[6]ఁబల్కి [7]యటు వీడుకొల్పి
తనమది శోకించు[8]ధరణీశుఁజూచి:
"హారామ!హారామ!హారామ! యనుచు
శ్రీరాముఁబలుమాఱుఁజింతింపనేల?
యేల నటించెద? వీ లేనిశోక
మేల[9]తాల్చెద? వింతయెఱుఁగనే యేను?
నీవు లోకములలో నిందకు వెఱచి
యావలఁగైకేయి కన్నియుఁగఱపి
"రాముఁబట్టముగట్టి రాజుఁగావించి
భూమి యేలించెదఁబొగడొంద."ననుచు
నడవులఁద్రోయించి తాలిచేఁబనిచి,
కడు[10]దుష్టుఁడవు; నీకుఁగలవె ధర్మములు?
తిట్టుపాటున కోడి తివిటి నా కొడుకు
పట్టంబు మాన్పింపఁబనిచెఁగా కధిప!
సొంపేది రాముని స్రుక్కక కైక
చంపుమన్నను బట్టి చంపవే [11]నీవు?
పెద్దగాలము నాకు బిడ్డలు లేక
పెద్దయు శోకించి పెక్కులు నోఁచి
కడపట నొక్కనిఁగని యేను గొంత
యుడుకాఱి యున్నచో నుండ నీవైతి."

1.జేరి. 2.చంద్రునిమాటలు. 3.కోపించు. 4.పరికింపు. 5.ఁబూను. 6.వేగ. 7.యతని. 8.దశరథు. 9.ప్రలాపించె దెఱుఁగవే నీవు. 10.గష్టుఁ. 11.యకట.

దశరథుఁడు పూర్వశాపముఁగౌసల్య కెఱిఁగించుట

వని దూఱుకౌసల్య నధిపతి సూచి
తనపూర్వకథయెల్లఁదాఁ జెప్పఁదొణఁగె:
"నీవు సెప్పిన[1]వెల్ల నిజము, [2]కౌసల్య!
భావింప నే నట్టిపాపకర్ముండ.
నొడలఁబ్రాణములింక నుండవు నాకుఁ
గడుబెట్టిదములాడి కారింపవలదు.
కౌసల్య! నా తొంటికర్మఫలంబు
లోనరించిన [3]నేల యూరకపోవు?
దైవంబునకునైనఁ దన కర్మఫలము
భావించి కుడువక పాయరాదెందు.
'నదియెట్టి'దంటేని నది[4]చెప్పఁజోద్య;
మది దెల్లమిగ విను."మనిచెప్పఁదొడఁగె:
"నాఁడెల్ల నేలెడు నా పిన్నదనము
నాఁడొక్కనాఁ డేను నడురేయిఁబోయి
యరుదైనవేఁటల నాసక్తిఁ[5]దగిలి
శరచాపములు వూని సరయువుపొంత
తేసి చూడఁగరానితేవు చక్కటికి
డాసినపొదలలో డాఁగి యే నుండ
నఱిముఱి మృగకోటులయ్యేటినీరు
పఱతెంచి [6]త్రావుశబ్దములచక్కటికి
వీనుల దృష్టించి వెస శబ్ద[7]వేధు
లైన బాణములేసి యందంద [8]చంపి
తనియక కాపున్న తఱి యజ్ఞదత్తుఁ
డనునొక్క మునిపుత్త్రుఁ డమ్మహానదికి
దీమమై విధి దన్నుఁ దెచ్చిన వచ్చి
కామించి యయ్యేటఁగలశంబు ముంపఁ
గుదియక వెస[9]మ్రోయుగుటగుట[10]ధ్వనికి
నది మత్తగజమని యదరి యేయుటయు
నా తీవ్రతరబాణ మదరంటఁగొన్న
"హా తాత! హామాత!"యను నార్తరవము
పొరిఁబొరి నా మర్మములుగాఁడి పాఱ
వరమునిసుతుఁడిల వ్రాలి యిట్లనియెఁ:
"గ్రమమొప్ప నడవులఁగందమూలములు
నమలుచుఁదపసినై ననుఁగన్నగురులఁ
గొలిచి యేరికిఁగీడు గోరని నాకుఁ
గలిగెనే నేఁడిట్టి కష్టంపుఁ జావు?
ఎట్టి పాపాత్ములు నీ [11]రాత్రులందు
నెట్టన చంపరు నెఱసి జంతువులఁ;
బగళుల రతికేళిఁబాయక [12]మెలఁగు
మృగములఁజంప; రిమ్మెయి నోటలేక
యెవ్వఁడొకో నన్ను నీ నడురేయిఁ
గ్రొవ్వాఁడిశరమునఁగూల్చినవాఁడు?
వాఁడేమిగతిఁబోవువాఁడొకో! యింక
వాఁడేమిసేయును? వగవ నా మృతికి:
నక్కటా! వృద్ధులై యంధులై తమకు
దిక్కెవ్వరును లేక దీనులై యున్న
తల్లిదండ్రులు నేఁడు దమకైనవగల
వెల్లి నే[13] తేపల వెడల నీఁదెదరొ?

1.దె. 2.గాఁగలదు. 3.నదియుఱకేలపోవు. 4.యొక్కచోద్య. 5.బొంది. 6.క్రోలు. 7.భేదు. 8.కెడపి. 9.మ్రోయగుమగుమ. 10.ధ్వనులు. 11.రాత్రివేళ. 12.మలఁగు. 13.విధమున.

కడుఁబ్రొద్దువోయె;నొక్కఁడుఁబోయి తడసెఁ
గొడు?'కని మది నెంతగుందునో తల్లి!
ననుఁగన్నతల్లితో నా రామిఁజెప్పి
యనుమానపడి యెంతయడలునో తండ్రి!
'యాటలు మరగి రాఁ'డని చూతురొక్కొ!
'నీటికందువ లేమి నిలిచె' నంద్రొక్కొ!
యేమని వగతురో యీ చావు విన్న?
నేమి గాఁగలవారొ యిటమీఁద వార?
[1]లెవ్వరీ యుదకంబు లిచ్చెద రింక?
నెవ్వరు[2]ప్రోచెద రిటమీఁద వారిఁ?
గడఁగి యీ బాణమొక్కటనె మువ్వురముఁ
బడితి; మిం కేమని పలవింతు విధికి!"
నని విలాపించుచో నా విలాపములు
విని:"యెప్పుడెప్పుడు విరియునో తమము?
ఎప్పుడు సూతునో యిమ్మహాపురుషు?
నిప్పాటు వాటిల్లెనే నేఁడు [3]నాకు?"
ననుచుండనుదయించె నంతఁజందురుఁడు
వనధితో నా శోకవనధి యుప్పొంగఁ.
జందురుఁడుదయింప సరయువు దాటి
యం[4]దుఁదత్తీరంబు[5]నందేను[6]వెదకి
తన చేతికలశంబు ధరణిపై [7]డించి
తన చెక్కు గలశమస్తకమునఁజేర్చి
యురమున వీపున [8]నుడుగక వెడలు
నురురక్తధారల నొడలెల్లఁదోఁగి
వీడిన జడలతో విశిఖ వేదనల
వాడినమోముతో వసుమతి వ్రాలి
శరముపదేశమై చనఁజొచ్చి [9]యాత్మఁ
బరికించి దేహసంబంధంబు లణఁచి
యే కర్మములయందు నీడాడనీక
కైకొని యింద్రియగతు లుజ్జగించి
కడపటియోగంబుఁగని తన్ను మఱచి
పడియున్న యోగియై పడియున్నవాని
మునికుమారుని జగన్మోహనాకారుఁ
గనుఁగొని బాణంబుఁ[10]గనుగొని[11]బెదరి
యన్నదీజలము లేనప్పుడు తెచ్చి
కన్నులు దుడిచి యంగములెల్ల[12]ఁదడిపి:
"యక్కటా! మునినాథ!యడరి నా శరము
[13]తెక్కలి దాఁకి వధించెనే నిన్ను!
నీ నదీజలముల కేలవిచ్చేసి?
తే నింక నీ పాపమేమిటఁగడతు?"
ననుచుండఁదనకన్ను లల్లన విచ్చి
ననుఁజూచి తనుఁజూచి నా భీతిఁజూచి:
"నీ వేమిచేయుదు? నీ కేల వగవ?
నీ వెవ్వఁడవు నాకు నికృతి గావింప?
దైవయోగంబున ధరణీశ! నాకు
నీ విధియయ్యె;[14]నింకేల శోకింప?
[15]నే నేనుఁగనుబుద్ధి నేసితిగాని
పూని నా[16]యెడఁగోపమున నేయ వీవు.
ఏను బ్రాహ్మణుఁడఁగా; నెలమి వైశ్యునకు
భూనాథ! శూద్రకుఁబుట్టినవాఁడ.

1.లెవ్వారలు. 2.మోసెద. 3.దనకు. 4.దుత్తరంబున నంతయువెదుక. 5.నందును. 6.వెనుక. 7.వైచి. 8.నొండొండ నెడలు. 9.లోన. 10.గనియేను. 11.గలఁగి. 12.నంటి. 13.దిక్కుతితాఁకి. 14.నీ. 15.ఏనుంగు(గ)నను. 16.దెసఁ.

నటుగాన యిది బ్రహ్మహత్యయుఁగాదు;
పటుపాప[1]ఫలము నిన్‌బ్రాపింప లేదు;
నరనాథ![2]తలఁకకు నా చావుఁజూచి;
యరిగి నా గురువుల కంతయుఁజెప్పు.
నీవు సెప్పకమున్న నిజయోగదృష్టి
భావించి చూచి యేర్పడఁ[3]గాంచిరేనిఁ
గోపించి ననుఁగన్న[4]గురువులు నిన్ను
శాపింప[5]రఘుకులక్షయము గాఁగలదు.
కావున [6]వారికిఁ గలశోదకములు
వేవేగ కొనిపోయి వినిపింపు దీని.
మనుజేశ! యీ యస్త్రమరణంబు నాకు
ననుచిత; మీ బాణమల్లనఁబెఱుకు;
మీ శరవేదన కే నోర్వఁజాల;
నా శరీరమునఁబ్రాణము లుండ వింక.'
ననవుడు నేనప్పుడల్లనఁ జేరి
ఘనమైనశోకాగ్నిఁగాలుచు [7]ఁగదిసి
యమ్ము [8]వెఱుకఁ[9]బూని యటు ముట్టవెఱచి
[10]క్రమ్మఱఁదెగువమైఁ[11]గడఁగి కంపించి
పనుగొనువగలతో బాణంబు వెఱుక
ముని[12]కుమారుఁడు ప్రాణముల్[13]వాసె.నంత
గలఁగుచు నేను నా కలశంబుతోడ
జలములు గొని తదాశ్రమభూమి కరిగి
యతివృద్ధులై యంధులై తా రనన్య
గతికులై నిజసుతాగమన ముల్లముల
నెడపక కోరుచు నెఱకలు విఱిగి
పడియున్న పక్షులపగిది నట్లున్న
ఘనపుణ్యులగు వారిఁగనుఁగొని చేరఁ
జనుదెంచు నా కాలిచప్పు డాలించి
"యోపుత్త్ర![14]తడవుగానుండుదురయ్య;
"మాపట్టిరా;[15]ఁడేలమసలెనో?"యనుచుఁ
దలఁకుచుండితిమి[16]మీ తల్లియు నేను.
నిలుతువె యొకచోట నీ వింతదడవు?
తనయ! నీ వెక్కడ[17]ఁదడసితివయ్య?
కనుఁగొనఁగా మాకుఁగన్నులు నీవ.
యతివృద్ధుల[18]గు మాకు నాధారమీవ.
గతిలేనిమాకు సద్గతి[19] యును నీవ.
[20]యది యేలపలుక?[21]వేమంటిమి నిన్ను?
నుదకముల్ దెమ్మంటి మో కుమారకుఁడ!
యని పల్కు మునిపల్కు లంతరంగమునఁ
బెనఁగొనుశోకంబు భీతియుఁబెనుపఁ
[22]జె[23]ప్పెదనని వచ్చి చెప్ప[24]రాకుండి
చెప్పకపోదని చెప్ప నూహించి,
చలియించి గద్గదస్వరమున వెడలు
పలుకులు దడఁబాటు పడఁగ నిట్లంటిఁ

1. ములు నిన్ను బాధింపలేవు. 2.తలఁకక, యడలకు. 3.దెల్సిరేని. 4.గురులు నిన్‌బట్టి. 5.గాఁగుల క్షయ. 6.గురుల కీకల. 7.వగచి. 8.దీయఁగ. 9.జూచి. 10.క్రమ్మినతెగువ. 11.గలగి. 12.కుమారుని....ముల్‌వోయె. 13.విడ్చె. 14.యిటు తడవుండుదువయ్య! 15.కేల. 16.నీ. 17. దడయకుమయ్య. 18.కు. 19.యగుదీవ. 20.యిది. 21.వీ వేమంటి. 22.జెట్టెక్కి కావిడి శీఘ్రంబ డించి – యట్టిట్టు వడఁకుచు నతిదీనవృత్తిఁ; జెప్పెదనని... 23.ప్ప నప్పుడు. 24.రాకుండఁజెప్పక.

"దాపసోత్తమ! యేను దశరథమేది
నీ పాలకుఁడఁగాని నీ పట్టిఁగాను.
నీచకర్ములు విన్న[1]నిందించునట్టి
నీచకర్మము నాకు నేఁడు సిద్ధించె.
నే యుగంబులయందు నెవ్వఁడేనియును
జేయనిపాపంబు సేసి మీకడకు
వచ్చితి; నేమని వాక్రువ్వనేర్తుఁ?
దెచ్చె నన్ దైవ మీతెంపు సేయుటకు.
సరయువుపొంత నిశావేళ వేఁటఁ
దిరుగుచు మృగము లే తెంచు [2]చక్కటికి
[3]వీనుల దృష్టించి వెస శబ్దవేధు
లైన బాణములేసి యందంద చంప
నీరుకందువనుండి నీ కుమారుండు
నీరు ముంపఁగఁగుంభనినద మాలించి
యేనుఁగన్తలఁపున నేసితి; [4]నెఱుఁగ;
నానతి నాకేమి యనఘ? మీ తనయు
ప్రాణముల్గొనియె నా పటుబాణ."మనినఁ
బ్రాణముల్ జల్లనఁబడి మూర్ఛవోయె.
నా ముని;పత్నియు"హా పుత్త్ర!"యనుచు
భూమిపైఁబడి రిత్తబొందియట్లున్న,
నప్పుడే నడలుచు నల్లనఁ దెలుపఁ
దెప్పిరి వారు నా దెస మోము లెత్తి:
"యేలయ్య, దశరథ! యేముశోకాగ్నిఁ
గాల మా తనయు[5]ఁదెక్కలి[6]దాఁచితీవు?
అడవులఁదపసులై యంధులై యున్న
బడుగులఁజంపి పాపముఁగట్టుకొంటి?
వడరి నీ దగుబాణమదరంటఁగొన్నఁ
బడునప్పుడేమనిపలికెనో కొడుకు?
పాయనివేదనఁ బ్రాణముల్ విడిచి
పోయెనో; విడువక పొరలుచున్నాఁడొ?
మృతికైన నొందునిమిత్తంబు లేదె?
యతిసుతుండట బాణమట చంప విధియె!
పుడమి వానప్రస్థుఁబొలియించెనేనిఁ
జెడు నింద్రుఁడైనను జెడఁడె భూవిభుఁడు.
అవనీశ! మా పుత్త్రు నజ్ఞానబుద్ధిఁ
దవిలి[7]యేసితిగాన దగదు[8] మా కలుగ.
మా[9]కుఱ్ఱఁజూడక మముఁగొని కాలు
శోకాగ్నులాఱవు; చూపవే వాని."
ననియని శోకించు నత్తపోధనులఁ
గొనిపోయి"వీఁడె మీ కొడు;"కనుటయును:
"వేఁడి దయోదారవిమలమానసుఁడు?
వేఁడి తపోధన విపులపుణ్యుండు?
వేఁడి సుధీజన వినుతవర్తనుఁడు?
వేఁడి నిరంతర వేదతత్పరుఁడు?"
ననుచుఁజేతులు సాచి యందంద[10]తడవి
తనయునిపైఁబడి తల్లి శోకించి
తొడలపై నునిచి నెత్తుటఁ దోఁగియున్న
జడలతోఁదలఁజేర్చి సంతాపమంది:
"యో విమలాత్మక! యోయజ్ఞదత్త!
యో విశ్రుతాచార! యో ధర్మ[11]నిరత!

1. నిందింతు రట్టి. 2.నచ్చోట. 3.శరము లేయుచు మృగసమితిని జంపి – యతిముతి నే వేఁట లాడుచునుండ. 4.ఁగాన. 5.నెక్కడ. 6.నేసి. 7.చంపితి. 8.మారలుగ, నిన్నలుగ. 9.పట్టిఁగానక...కోపాగ్ను. 10.వెదకి. 11.నిపుణ.

యెందు మా తోడ నీ విటు సెప్పికాని
[1]యెందునుఁబోవు నీ. విదియేమి నేఁడు?
నాకలోకమునకు [2]న్నతిఁబోవుచుండి
నాకేల [3]చెప్పవు? నా వంశతిలక!
[4]కడవఁజేసితిఁ; బాపకర్మురాలైతి.
నడురేయి నిన్నేల నదికిఁబొమ్మంటి?
నేచిన గురుభక్తి నెల్లలోకముల
[5]ఆచినకొడుకు నాఅడిఁజంపుకొంటి.
నా కేటితపమింక? నాకు నీతోడి
లోకంబె గతియగు లోకైకవినుత!
ఎక్కడి ప్రాణంబు? లెక్కడి బాణ;
మెక్కడి దశరథుం? డెక్కడి నీవు?
ఇన్నియు నొడఁగూర్పనిటు [6]నేర్పుగలిగి
[7]నిన్నుఁద్రెక్కొనియెనే నీ కర్మఫలము?"
అని తల్లి శోకింప నమ్మునీశ్వరుఁడు
తనయునిపైఁబడి తద్ద[8]యు వగచి:
"నీవు నా కడ కతినిష్ఠతో వచ్చి
కావింతు ప్రీతి సత్కారముల్ దొల్లి;
యేను నీ కడ కిప్పు[9]డే తెంచియుండ
నే నెయ్యములు సేయ; [10]విటు నీకుఁదగునె?
కొడుక! నీ నిర్మలగుణకలాపములు
వెడలెనే యీ బాణవివరంబునందు?
నెవ్వరిఁజదివింతు నింక వేదములు?
ఎవ్వరిఁజదివింతు నింక శాస్త్రములు?
ఎవ్వరి[11]వినిపింతు నింక ధర్మములు?
ఎవ్వరి కెఱిఁగింతు నింకఁగావ్యములు?
[12]ఫలమూల[13]జలములు పరగంగఁదెచ్చి
యలయకుండఁగ నెవ్వ రరసి పెట్టెదరు?
దీర్ఘాయువని నిన్ను దీవింతుఁ గాని
నిర్ఘాత పటుబాణ నిహతి వల్కితినె?
జమునైనఁబుత్త్రభిక్షము వేఁడుకొనెదఁ
[14]గొమర! నన్నచటికిఁగొనిపోఁగదయ్య.
[15]పనివడి యెందును బరలోకవిధులు
దనయు[16]లొనర్తురు తల్లిదండ్రులకుఁ;
బరిపాటి దప్పించి పరలోకవిధులు
మరలించి విధి నీకు మముఁజేయఁబనిచె.
నీ కలదినముల నిష్ఠ వెంపారఁ
జేకొని మమ్ము రక్షించితి వీవు.
నీయట్టి కొడుకును నిజముగాఁబూని
యే యుగంబునఁగందు మేమింక ననఘ!
దురితదూరుఁడవు"బంధుర[17]తపోనిధివి
గురుభక్తుఁడవు నీవు గురుభక్తియుతులుఁ
బరలోకపరులార్య [18]పరులు ధర్మైక
పరులును నిజదారపరు [19]లాత్మపరులు
నన్న దానాది మహాదానపరులుఁ
గన్నలోకంబులు గనుము." నీవనుచుఁ

1.యెందైనఁబోనోడు దిది. 2.నలి. 3.తెల్పవు. 4.కడమ నోఁచితి. 5.గాచిన... నిక్కడఁజంపు. 6.నేఁడుఁ. 7.నన్ను... నా కర్మ (పాప). 8.శోకించి. 9.డిటువచ్చియున్న. 10.విదియేమినేఁడు. 11.కెఱిఁగింతు. 12.ఫలములు జలములు పరికించి మాకు. 13.ములు దెచ్చి.... మాకు-నలయ. 14.గొమరారనచటికిఁ. 15.పనుపడి. 16.లు సేతురు. 17.పుణ్య. 18.వరులు. 19.లార్తిహరులు.

గరమర్థి నగ్ని సంస్కారాదివిధులు
దరమిడి చేసిరి తమతనూజునకు.
నమరుఁడై యతఁడంత నాకాశవీథి
నమర విమానంబునందుండి పలికె:
"నో గురులార! యే నుత్తమలోక
భోగభాగ్యుఁడ నైతిఁ, బుణ్యుఁడనైతిఁ,
గరమర్థి మిముఁ[1]గొల్చుకతమున;నాదు
మరణంబునకు మీరు మఱుఁగకుఁడింక.
నే కాల మే త్రోవ నేది గావలయు
నా కాల మా త్రోవ నది గాకపోవ.
దయ్యెడు కార్యంబు లగుఁగాక మాన
వయ్య! మీరితనిపై నలుఁగకుఁ."దనుచు
ననిమిషపురి కేఁగ నతఁ; డంత వారుఁ
దనయునిపైఁగూర్మిఁదరియింపలేక:
"పోయెద మేమిదె పుత్త్రశోకమున;
మాయట్ల నీవును మరణంబు నొందు."
మని ఘోరమగుశాప మలిగి నా కిచ్చి
తనువులు విడిచి రత్తపసులచ్చోట
నగ్నిసమానుల కాపుణ్యధనుల
కగ్నిసంస్కా[2]రంబు నట యేను జేసి
చేకొన్నవగల వచ్చితిఁ బురంబునకు.
నా కర్మఫల మిప్పుడాసన్నమయ్యె.

దశరథనిర్యాణము

ధీరత సెడి బుద్ధి దిరుగు[3]దువడియె;
నో రెండఁజొచ్చెఁ;గన్నులుగాన[4]రావు;
పలుకులు వినరావు; ప్రాణంబు లింక
నిలువ వీ యొడలిలో;[5]నిలువంగలేను.
నా పాలికల్పద్రు నా ధీసముద్రు
నా పరాక్రమరుద్రు నా గుణోన్నిద్రు
నా భాగ్యపదభద్రు నా రామభద్రు
శోభనగుణముద్రుఁ జూడలే నైతి.
నీ రాత్రితోఁగూడ నేడు నా ళ్లయ్యె
శ్రీరాముఁబాసి నా జీవమెట్లుండు?"
నని ప్రలాపించుచు"హారామ! రామ!"
యనుచు నంతనె మృతుండయ్యె నా రాజు.
"వనటల డస్సి భూవరుఁడు నిద్రించె."
నని తాను నిద్రించె నంతఁ గౌసల్య.
[6]పరికింప నంతఁబ్రభాతమౌటయును
గరమర్థి వందిమాగధులు గీర్తింప
దొరకొని మంగళతూర్యముల్ మ్రోయఁ
బురి[7]నెల్లరు ని [8]యోగములవారు వచ్చి
ధరణీశదర్శనోత్కంఠులై యుండ:
"నిరవొప్ప నేఁ దేల యిన్నాళ్ళరీతి
దొర మేలుకొనఁ."దంచు దొరకొన్నచింతఁ
బరిచారికలు వచ్చి పతి[9]సెజ్జడాసి:
"ధరణీశుఁడున్న చందము వోల."దనుచు
నురుభయంబునఁబొంది యూరుపు లరసి
యడుగులుఁజేతులు[10]నంట్లంటిచూచి
యొడలఁబ్రాణములు లేకునికి భావించి

1.గొల్చి కావున. 2.రాదుల. 3.చున్నదియు. 4.వయ్యె. 5.నిలువలే నేను. 6.పరికించియంత. 7.నెల్లవిని. 8.మంత్రిపుంగవుల్. 9.సజ్జ. 10.నంటంటి.

యందఱుఁ బెలుచ మహారోదనంబు
లందందసేయ [1]దిగ్గన మేలుకాంచి
యదరి కౌసల్యయు [2]నా సుమిత్రయును
బెదరి యందఱఁజూచి పృథివీశుఁజూచి
"హా"యని యెలుఁగెత్తి: హానాథ! నాథ!
పోయితే దశరథభూనాథ!" యనుచు
విలపింపఁగైకేయి విని రాఁగఁ జూచి
పలుమాఱు[3]నాపె పైఁబడి మోఁదుకొనుచు:
"గైక! నీ కోర్కులు గడముట్టె నేఁడు.
కైకేయి![4]కలఁచితే కాకుత్స్థకులము?
"నడవులపాలు గ."మ్మని రాముఁద్రోచి
సడి కోర్చి దశరథేశ్వరుఁజంపుకొంటి.
నెలకొని యిటమీఁద నీవు నీ కొడుకు
నిలయెల్లఁ గైకొని యెలమి భోగింపుఁ."
డనుచు నా కౌసల్య యాదిగా సతులు
తనుఁబేరుకొని యేడ్వఁ దలవాంచికొనుచు
నలిఁదూలి చనుదెంచి నాథుపై వ్రాలి
పలుదెఱంగులఁగైక పలవించుచుండె.
నా సమయంబున నడలు దీపింపఁ
గౌసల్య దశరథుఁ గనువిచ్చి చూచి:
"ధరణీశ! నీ యట్టి ధర్మానురూప
చరితున కీ చావు సమకూరఁదగునె?
మోసపోయితి నిన్ను ముదలింపలేక;
నీ సత్యసంపద నిన్నింతసేసెఁ.
గడుఁగష్టమతియైన కైకేయి [5]గడఁగి
యడవికి రాముఁబోనడచిన వగపు
పరికించి నీ కేను బరిచర్య [6]సేసి
[7]తరియింపఁజూచితి; దైవ మీదయ్యె.
నీ యిచ్చ [8]నోకుండ నీ పంపు సేసి
పోయి సత్కీర్తులు పొందె రాఘవుఁడు;
నెల[9]కొన్న సత్యంబు నీవు వాటించి
బలిసి నిలింపసంపదలు గైకొంటి;
ధరణీశ! నాకు నుత్తముఁడైన నిన్నుఁ!
బరుసంబులాడినపాపంబు దక్కె."
నని నాథుఁబలవింప నా సుమిత్రాది
వనితలు నెలుఁగెత్తి వాపోవుచుండి.
రంతంత నీ వార్తలంతట మ్రోసె
నంతసూర్యోదయంబయ్యె;నౌటయును
జేరువనృపులు వసిష్ఠాదిమునులు
ధారుణీసురులుఁబ్రధానులు వచ్చి
భూరిశోకంబునఁబొగుల వసిష్ఠుఁ
డారూఢమతి మంత్రులనుమతిసేయఁ
దడయక దశరథధరణీశు మేనుఁ
గడఁకతోఁదైలపక్వంబు సేయించి
చెలువైన మణిమయ సింహాసనమునఁ
గొలువున్న తెఱఁగునఁగూర్చుండఁబెట్టి
మంత్రుల సకలసామంతుల రాజ
తంత్రజ్ఞు[10]లను గూర్చి తగవొప్పఁబలికె:
"నీ రాజు సామ్రాజ్యమెల్లఁబాలించి
స్వా రాజునగరికిఁజనియె నేఁడకట!

1.చయ్యనఁ. 2.నంతరంగమున. 3.ఁగైకేయిపై మోదు. 4.చెఱచితే. 5.ఁజూచి. 6.సేయ. 7.భరియింపలే నైతిఁ బార్థివోత్తంస! 8.లోనుండ, చెడకుండ. 9.కొని. 10.ఁడపుడు మంతనమునఁ

యితనిపూనికిఁదీర్పనింతియుఁదాను
హిత[1]మతి[2]మఱి రాముఁడేఁగె గానలకు;
భరతుండుఁదమమామ పట్టణంబునకు
నరిగె శత్రుఘ్నుసహాయుఁడై మున్నె.
మనము రామునిఁబిల్వ మగుడిరాఁడతఁడు
తన పూన్కి దీర్పక ధర్మ [3]వర్తనుఁడు.

భరతునిఁబిలిపించుట

కావున భరతు వేగమ పిలిపింపఁ
గావలయును[4] రాచకార్యముల్ దీర్ప.
రాజు లేకున్నఁ బురంబు రాష్ట్రంబు
రాజిల్ల[5]దెల్లవర్ణంబులు గలయు;
దండనీతిక్రియల్ దానధర్మములు
మెం[6] డోడి చెడిపోవు; మింతురు[7]రిపులు;
జారులుఁ జోరులు సందడింపుదురు;
కోరి నొంతురు సాధుకోటి దుర్జనులు;
దొరలు సామంతులు దుర్గాధిపతులు
నరి యప్పనము లీయ."రని నిశ్చయించి
యలఘుమానసుఁడు జయంతుండు మొదలు
నలువురుమంత్రుల నయమొప్పఁబిలిచి:
"పలువన్నెచీర లాభరణముల్ గొనుచుఁ
బొలుచు గిరివ్రజపురికి మీ రేఁగి
యీ వార్త లాతనికేమియుఁ దెలుప
"కా వసిష్ఠుండు రమ్మనె మి."మ్మటంచుఁ
గడువేగ భరతు నక్కడ నుండనీక
తొడితెండు;పొం."డనఁదోరంపుఁగడఁక
వారలు హరుల దువాళిగా నెక్కి
సారె నానాపురజనపదంబులును
నదములు నదులుఁగాననములు గిరులు
బొదలుఁబెక్కులు దాటి పొదలినధాటిఁ
గరముఁ[8]జెన్నొందు కేకయరాజపురికి
నరిగి వారంత నేడవనాఁటిరాత్రి
బలమేది గోమయపంకమధ్యమునఁ
దల విరియఁగఁబోసి తండ్రి గూలుటయు,
జలనిధి శూన్యమై సంపూర్ణచంద్రుఁ
డిలఁగూలుటయుఁ,బట్టపేనుంగుఁగొమ్ము
విఱుగుట మొదలైన విషమంపుఁగలలు
దఱచుగాఁగని లేచి తద్దయు[9]భీతిఁ
దన యిష్టసఖులతోఁదత్ ప్రకారంబు
వినుపించి వగల[10]చే వెతవడుచున్న
భరతుసన్నిధి కేఁగి ప్రణతులై నిలిచి,
కరమర్థిఁ దమచేతి కానుకలిచ్చి:
"యా వసిష్ఠుఁడు గార్యమక్కడ గల్గి
దేవ! నిన్నట తోడితెమ్మన్నవాఁడు
విచ్చేయు."మనవుడు విని దూతచేష్ట
లచ్చుగాఁబొడఁగని యతిభీతిఁబొంది
తమ మామకడ కేఁగి తత్ప్రకారంబు
క్రమమొప్పఁజెప్పి సత్కారముల్ వడసి
యతఁడంపఁగదలి రథారూఢుఁడగుచుఁ
జతురంగబలములు సచివు లే తేర
నతులితచింత నేడవనాఁడు వచ్చి
యతిరయంబున నయోధ్యాపురి సొచ్చి

1.వృత్తిమై. 2.యై. 3.వర్ధనుఁడు. 4.రాజ్య. 5.కెల్ల. 6.డాడి; డొడ్డి. 7.ప్రజలు. 8.వేగమునఁ గేకయ. 9.వెఱచి. 10.మై వెనుబడు.

పతిలేనిసతి నిశాపతిలేనిరాత్రి
గతి నెంతయును భోగకళలకుఁబాసి
కన్నుల కాపురి కడుఁబాడువాఱి
యున్నచందముఁగాంచి యుల్లంబు గలఁగి;
"యిది యేమివిధమొకో యీ పట్టణంబు
దుదముట్ట శూన్యమై తోచుచున్నదియుఁ
బౌరులు ననుఁజూచి బాష్పముల్ దొరుగఁ
దూరుచు దవ్వులఁదొలఁగిపోయెదరు
[1]అంగళ్ల సకల[2]సామగ్రి వస్తువులు
పొంగారవేటి[3]కిఁబురములో?"ననుచు
నగరివాకిట సమున్నతి రథంబు డిగి
[4]మొగచెడితానుఁదమ్ముఁడు శూన్యమైన
యంతఃపురంబున [5]కరుదేరఁ గైక
యెంతయుఁబ్రియముతో నెదురుగా వచ్చి
కవుఁగిలించుటయును గరమర్థిఁ గైక
కవిరళతరభక్తి నప్పుడు మ్రొక్కి
యిచ్చమైఁ దమమామ యిచ్చినతొడవు
లిచ్చి వారలసేమ మేర్పడఁ జెప్పి:
"యెంతయు శూన్యమై యిదియేమి నగరు
వింతయైయున్నది విభవంబు[6] లెడలి?
రామలక్ష్మణులకు రాజవర్యునకు
సేమమే?"యనవుడుఁజింతించి కైక
భరతునిఁజూచి సంభ్రమము రెట్టింప
దరహాసవదనయై తగవేది పలికెఁ:
"దలకొని తొల్లి మీ తండ్రి నా కర్థి
[7]వలనొప్పఁగా రెండువరములిచ్చుటయు
"నొకటికి భరతుని నుర్వియేలింపు;
మొకటికి రఘురాము ననుపు దుర్గముల."
నని వేఁడుటయుఁదండ్రియానతిఁబూని
జనకజాలక్ష్మణసహితుఁడై మునుల
యనువున రఘురాముఁడడవికిఁబోవఁ
దనయుని నెడఁబాసి ధరణీశుఁడీల్గె.
నీసున నీకుఁగా నీ యుపాయంబు
సేసితి; రాజ్యంబుఁజేకొను మింకఁ;
బ్రజలఁబాలింపు; సంపద[8]లోలి నింపు;
భుజశక్తి నేలుము; బుద్ధి నొందనకు."
మనవుడు మూర్ఛిల్లి [9]యంతన తెలిసి
ఘనకోపదృష్టితోఁ గైకేయిఁజూచి:
"కైక! నా తల్లివై కరుణకుఁ బాసి
యీ కష్టవర్తన మేల కైకొంటి?
మునివేషమున వనమ్మున రాము నుండు
మని పల్కనెట్లు నోరాడెనే తల్లి?
యరయ నిర్మలధర్ములైన రాఘవుల
చరితంబు నీకు విచారింపవలదె?
యే నింక మా తండ్రి కేమని వగతు?
నేను రామునిమొగం బేమని చూతు?
నెంత గందెనొ కదా యిచ్చలో రాముఁ?
డెంత గోపించెనో యేచి లక్ష్మణుఁడు?
యెంత [10]దూఱెనొ కాన కేఁగుచో సీత?
యింత కేమయ్యెనో యింతి కౌసల్య?

---

1. అంగళ్లు. 2. సమగ్రవస్తువులఁ-బొం. 3. కిప్పుడటంచువచ్చి. 4. మొగి. 5. కరుగఁ గైకేయి. - యింతులు దానును. 6.దఱిఁగి. 7.వలనుమీఱఁగ. 8. లఁదే(గీ)లింపు. 9. యల్లనఁదె. 10. దూలెనొ.

యంతఃపురాంగన లా సుమిత్రయును
వంతచే నేమని వగచుచున్నారొ?
వీరలకడ కేఁగి విలపింప నాకు
నోరేది? యెట్లు మనోవ్యథ దీర్తు?
నింక నీ పురమేల?యీ భోగమేల?
శంకింప కడవియే శరణంబు నాకు.
ఘనపాప[1]రతిఁజేసి కడఁగి మీ తల్లి
నిను నొక్కరక్కసునికిఁగననోపుఁ.
గాని కేకయరాజుగన్నకూఁతురవు
కానేర; వేమందుఁ గైక నీ తోడ?"
[2]ననుమాటలన్నియు నల్లనఁబొంచి
వినుచున్న మంథర వెసఁజూచి సతులు:
"ఇన్ని పాపంబులు నిదియ చేయించె."
నన్న శత్రుఘ్నుఁడు నా వృద్ధవనిత
గూను డొంకులు దీరఁగ్రుమ్ముడి జాఱ
మేనిసొమ్ములు వీడ మెలఁతలు సూడఁ
గడకాలు వట్టి యాకసమునఁద్రిప్పి
పుడమిపై వైవ నప్పుడు సాలఁగలఁగి
కైకేయి[3]సతులెల్లఁగను[4]కనిఁబఱవఁ
గైకేయి వధియింపఁగడఁగి [5]వచ్చుటయు
భరతుఁడు సూచి:"యీ పాపాత్మురాలిఁ
బొరిగొని పాపంబుఁబొంద నేమిటికిఁ?
"బెనుపేది తల్లిఁజంపిననీచు."లనుచు
మనలఁజూడఁగ రోయు మది రామవిభుఁడు.
అటుగాన వల."దని యతని వారించి
యట వోయి కౌసల్యయడుగుల కెఱఁగి
తానుఁ దమ్ముఁడు శోకదందహ్యమాన
మానసుఁడై పలుమాఱెలుఁగెత్తి
పలవింప నప్పుడా భరతునిఁజూచి
యలిగి కౌసల్య యిట్లని [6]తూఱఁబలికె:
"బతిఁబాసి సుతుఁబాసి బహుళదుఃఖముల
మతి మాకు శోకింప మఱితగుఁగాక!
నీకేల శోకింప[7]నెలకొని యింత?
నీ కోరినట్లెల్ల నీ తల్లి సేసె.
నన్న! నీవింక రాజ్యము సేయుచుండు.'
మన్నఁ జేతులు మోడ్చి యతఁడు భీతిల్లి
వెనువెన్క కేఁగి యవ్వెలఁది కౌసల్యఁ
గనుఁగొని:"వాక్కాయకర్మచిత్తముల
శ్రీరామునకుఁ గీడు సేసితినేని,
ధారుణి యే నేలఁ దలఁచితినేని,
నేను గైక తలంపు నెఱిఁగితినేని,
నే నొక్కకీడైన నెఱిఁగితినేని,
వినుము మద్యంబు ద్రావినవానిగతికిఁ,
బెనుపేది విప్రుఁజంపినవానిగతికిఁ,
దెగి గురుపత్నిఁబొందిన వానిగతికి,
జగతిపై ననినోడి చనువాని గతికిఁ,
జెనఁటియై పసిఁడి మ్రుచ్చిలువానిగతికిఁ,
జెనసి గోహత్య సేసినవాని గతికిఁ,
న్యాయంబు దప్పిననరపతిగతికి,
నే యెడఁగొండెకాఁడేఁగెడుగతికిఁ,

1.మతి. 2.నా చిత్తమెఱుఁగక నా మాటఁగొనక– నీచవృత్తికిఁజొచ్చి నీ వింతసేసి, లోకులచేత నీ లోకంబులోన – నాకు నిందలు దెచ్చినావని కైక, ననుమాటలన్నియు. 3.వారెల్ల. 4.ఁగొని. 5.నయంత. 6.దూఱఁ,తూలిప. 7.నీకేల వగవ.

దల్లిదండ్రులఁదిట్టుతనయునిగతికిఁ,
గల్లలాడెడు పాపకర్మునిగతికిఁ,
బరులసొమ్ముల కాసపడు వానిగతికి,
శరణార్థిఁబ్రోవని చపలాత్ముగతికి,
ఘనతరధర్మవిక్రయుఁ డేఁగుగతికిఁ
జనువాఁడ; దేవతల్ సాక్షులింతటికి.
నా పాపమునఁజేసి నాకు నీపాప
మీ పాపకర్మురా లిటు [1]గట్టెఁగాక!
యేను రామునకు నెగ్గేలకావింతు?
నీ నీచకర్మంబులేడ? నే నేడ?"
నని యేడ్చుభరతుశోకాగ్నులపెంపు
గనుఁగొని కౌసల్య గరము శోకించి:
"యిటువంటిపుణ్యాత్ము నేల దూఱితిని?
కటకటా!"యని పొక్కి కౌఁగిటఁజేర్చి
భరతశత్రుఘ్నులపై వ్రాలి తూలి
పరితాపమొందుచుఁబలవింపుచుండె.
నంత వసిష్ఠసంయమి వారిఁగొనుచు
నంతఃపురంబున కడలుచుఁ బోవఁ
"గనుఁగొనఁగా [2]రాదు కైకేయి గన్న
తనయుండు వీఁ."దని తనమీఁద నలిగి
పెనుపొంద మాణిక్య [3]పీఠిపై నొఱగి
తనుఁజూడనొల్లని తలఁపున [4]రోసి
కనుఁగవ మూసినగతి నున్నతండ్రిఁ
గనుఁగొని భరతుండు గడుమూర్ఛనొంది
తెలిసి క్రమ్మఱఁజూచి తీవ్రంపువగల
వెలువరింపఁగరాక విలపింపఁ[5]దొడఁగి:
"వసుధేశ! కేకయావనిపాలుచేత
నసమానమణిభూషణాదులు నీకుఁ
గొనివచ్చినాఁడఁగైకొన నొల్లవేమి?
ననుఁజూడ విదియేమి? [6]నా తప్పులేమి?
"కడుఁబాపమతియైన కైకేయి గన్న
కొడు"కని ననుఁజూడఁగూడదుగాక!
ధర[7]ణీశ!యీ సుమిత్రా[8]పుత్రుఁజూడు
పురపురఁబొక్కుచుఁబొరలుచున్నాఁడు;
కడఁగి నీ హస్తపంకజములఁబట్టి
తుడువ వేమిటికి శత్రుఘ్నుపై ధూళి?
యితనిఁగటా[9]క్షింపు; మితనితోఁబల్కు
మితనిఁగౌఁగిటఁజేర్పు; మితఁడేమిసేసె?
నీ మంచితనమును నీ దయారతియు
నీ మొగమోటయు నేఁ డెందుఁబోయెఁ?
గైకేయి నీ బుద్ధిఁగలఁచెనే తండ్రి?
నీ కిట్టిమరణంబు నేర్చునే కలుగఁ?
జావరే నృపు, లిట్లు చావరుగాక!
లేవె నెయ్యము, [10]లిట్లు లేవుగా కెందుఁ?
బడఁతులు మెప్పించి ప్రాణవల్లభుల
నడుగరే,[11]యీ యీవులడుగరుగాక!
యీ కష్టవర్తనంబేమిటఁ గడవఁ
జేకుఱు? నే నేమిసేయుదు?"ననుచు
[12]బలుమఱుఁబలవించుభరతునిఁజూచి
తెలిపి వసిష్ఠుండు దెఱఁగొప్పఁబలికె:

1. సేసెఁ. 2.ఁగాదు. 3.భిత్తి. 4.జేసి. 5.దొడఁగె. 6.ననుఁగన్నతండ్రి! 7.మీఁద. 8.తనూభవుఁడు. 9.క్షింప వితని.... బల్కవిత....జేర్పవితఁ.... 10.లెందు...గాకిట్లు. 11.యాయువు. 12.పనివడి.

"నన్నఘాత్మ! మీ తండ్రి యవనియంతయును
వినుతింప నఱువదివే లేఁడు లేలె;
మనుమార్గ[1]నియతి ధర్మములెల్లఁజేసెఁ;
గొనకొని మీయట్టి కొడుకులఁగనియెఁ;
గావున నింక శోకము మాని నిష్ఠఁ
గావింపు మగ్నిసంస్కారాదివిధుల."
ననవుడు"నౌఁగాక."యని మఱునాఁడు
మునుల రాజుల మహాత్ములఁబిలిపించి
వలనొప్ప దశరథేశ్వరుకళేబరము
కలగొని తీర్థోదకము[2]లార్చి పేర్చి
వరరత్న భూషణావళులు గైసేసి
తరమిడి వేదోక్త దానముల్ సేసి
పరగ విమానంబుపైఁ దెచ్చి పెట్టి
యరుదైన [3]మంత్రపూతాగ్ని సేపట్టి
తనతమ్ముఁడును దానుఁదగ వసిష్ఠాది
మునులతో భరతుండు ముందఱ నడవ
నా విమానమునకు నంతంత గదిసి
వావిరి నేడ్చుచు వగలఁదూలుచును
మునుకొని కౌసల్యమొదలుగాఁగలుగు
వనితలందఱుఁగూడి వరుస నేతేర
సరయువుచేరువ[4]శవభూమియందుఁ
దిరముగా సొదఁబేర్చి త్రేతాగ్నులిచ్చి
యొలసినభక్తి వేదోక్త మార్గమున
నెలకొని దశరథనృపతి దహించి
[5]తగురీతి మఱి తిలోదకములు వోసి
తగవుతోఁబిండప్రదానంబు సేసి
తెఱఁగొప్పఁబండ్రెండుదినములు వలయు
తెఱఁగుల నడపి వర్తించుచో నంతఁ
గొనకొని యిక్ష్వాకుకులగురుండైన
ముని వసిష్ఠుఁడు గార్యమునువిచారించి
తాను రాజన్యులుఁ[6]దగమంత్రివరులు
భానుసన్నిభతేజు భరతు నీక్షించి:
"[7]భరతేశ! మీ తండ్రి పరలోకమునకు
నరిగె; శ్రీరాముఁడు నరిగెఁగానలకు;
నుర్విపై రాజు లేకున్నఁగార్యములు
నిర్వహింపఁగరాదు; నిలువరు ప్రజలు;
ధారుణి చలియించు; ధర్మంబు[8]లడఁగు;
వైరులు మింతురు; వర్ణముల్ గలయు;
నవని యరాజకమైయుండఁదగదు;
ప్రవిమలమతి[9]నీవు పట్టంబుఁ[10]బూను."

భరతుఁడు రామసన్నిధికేఁగుట

మనిబుద్ధి సెప్పిన నమ్మునినాథుఁ
గనుఁగొని భరతుండు[11]గరముఁగోపించి:
"యిదియేమి మునినాథ!యింతమూఢుఁ
డవె?
మదినింత యెఱుఁగవె మా కులక్రమము?
నన్నఁగానలఁద్రో[12]చె; నక్కటా! నన్నుఁ
గన్నతండ్రిని జంపెఁగడఁగి మా తల్లి.

1.వృత్తి. 2.లాచరించి. 3.యగ్నిహోత్రాగ్ని. 4.సమ. 5.తగవొప్ప. 6.దగు. 7.వరతేజ. 8.లుడుగు. 9.ఁబూని. 10.గట్టు 11.గరములు మొగిచి, గరమర్థిఁబలికె. 12.చి యక్కటా!

యింత సాలదె నాకు;[1]నింక రాజ్యంబుఁ
జింతింతునే యేను! జెప్పకు మింకఁ.
గైకేయికొడుకని కడఁగి పల్కెద[2]వు
కాక, యీ తలఁపులు గలవె నా యందు?
నిట్టున్నరూపున నేను మా యన్నఁ
బట్టంబు గట్టెదఁ బ్రార్థించి తెచ్చి;
కాకున్న మాయన్న గైకొన్న[3]నియతిఁ
గైకొందు[4]గా; కొందుగలుగునే నాకు?"
నని నిశ్చయముసేసి యపుడు మంత్రులను
గనుఁగొని;"మా యన్నఁగానఁబోవలయు
దెరువులు సక్కఁగా దిద్దింపుఁ[5]డోలిఁ
బురజనులకు నేఁగఁబొసఁగినరీతి;
నెడనెడ విడుదు లనేక వస్తువులుఁ
గడుసమగ్రములుగాఁ[6]గావింపుఁ"డనిన.
ననుకూలమతి వారునట్ల చేయిం[7]ప
ననుపమోత్సాహులై యమ్మఱునాఁడు
నవసహస్రములు దంతావళ ఘటలు
జవనాశ్వమణులు లక్షయుశతాంగములు
నఱువదివేలును నమితపదాతి
తఱచుగా నడవ నత్తఱిఁబౌరజనుల
జనపదస్థల నెల్లజాతులవారి
ధనరత్న రాసులఁ దగవసిష్ఠాది
మునుల రాజుల మంత్రిముఖ్యులఁగొనుచుఁ
దన తమ్ముఁడును,దానుఁ,దల్లులందఱును
ననువుగాఁజతురంతయానంబులెక్కి
వెనుక రా భరతుం[8]డు వేగమె కదలి
పోయి గంగానదిపొంతను విడియ
నాయతశుభశీలుఁడగు గుహుండెఱిఁగి
"కడఁగి రామునిమీఁదఁగైకేయికొడుకు
నడచుచున్నాఁడు సేనలతోడ."ననుచు
[9]నలవుమైఁగోపించి[10]యగణితంబైన
బలములతో వచ్చి భరతున కనియె:
"భరత!రాముఁడు రాజ్య[11]పదవి నీకిచ్చి
యరు[12]దైన మునివృత్తి నడవుల నుండ
నీవు సేనల[13]తోడ నిజశక్తి మెఱసి
పోవుచున్నాఁడవు; పోలునే నీకు?
నేను రామునిబంట; నే[14]నింక నిన్నుఁ
బోనీను; నీ బలంబుల సంహరింతు.
నడరి నీతోడఁబోరాడి ప్రాణములు
విడిచిన మఱి రామవిభునిపైఁబొమ్ము."
అని రోషమున గుహుఁడాడు వాక్యములు
విని భరతుఁడు నవ్వి విమలుఁడై పలికెఁ:
"బరమాత్ముఁడగు రాముఁబ్రార్థించి తెచ్చి
పరగ నయోధ్యకుఁబట్టంబు గట్టఁ
బోవుచున్నాఁడ [15]ను; బుద్ధిలోఁగీడు
భావింప; నీవిట్లు[16]పలుకంగ వలవ."
దనియని యాతని నక్కునఁజేర్చి
తన మదిఁ [17]బొగులునాతని చిత్తమెఱిఁగి

1.నీరాజ్యమేల. 2.రొ. 3.వ్రతము. 4.నాయందుఁగలదె వేఱొందు. 5.డఖిల-పుర. 6.గట్టింపుఁ. 7.చి-రను. 8.డావేళను, దవ్విధమునఁగ. 9.బలువిడిఁ(నలువుమైఁ) గోపించి ప్రళయాగ్నివోలె. 10.నావలాగించి. 11.పదము. 12.దుగా. 13.ఁగూడి. 14.మైన. 15.నాబుద్ధిలోనొందు-భావించి. 16.భావింప (ఁదగునె?)పలవ-ద(య)నపుడు భరతేశు. 17.బొగుల.

యనురక్తి భరతేశు నడుగుల కెఱఁగి
యనుపమవన్యంబులైన వస్తువులు
గను దనియఁగ[1]ఁబెక్కు కానుకలిచ్చి
కొనిపోయి గుహుఁడు కాకుత్స్థుండు దొల్లి
విడిసిన చోటనె విడియించి ప్రీతి
జడలు[2]గట్టినచోటు సని యటు సూప
జననులు మునులును సచివులుఁదానుఁ
గనుఁగొని భరతుండు గడు శోకమంది
[3]పనవుచు మఱి మఱ్ఱిపాలు దెప్పించి
తన తమ్ముఁడును దాను ధరియించె జడలు.
భరతుండు మఱునాఁడు బ్రాహ్మిక కర్మ
పరుఁడునై గుహుఁడొప్పఁబన్నించినట్టి
యేనూఱుబలు నావలెక్కి వేర్వేఱ
తానుఁదల్లులు మునుల్ దగమంత్రివరులు
సకలసేనల[4]తోడ జాహ్నవి దాటి
యకలంకుఁ[5]డగు గుహు[6]నపుడు
దోడ్కొనుచు

భరతుఁడు భరద్వాజాశ్రమముఁ జేరుట

నతఁడు సూపినత్రోవ నట వోయిపోయి
క్రతుహోమతతధూమకబళితవ్యోమ
కృతకాంబుదస్తోమ కేవలముదిత
కృతలాస్యవిపినబర్హిణబర్హజాల
రచితాంతరాంతర రత్నవిచిత్ర
ఖచితతోరణ[7]పథిక్రమమయి యొప్పు
నా భరద్వాజసంయమి యాశ్రమమున
కా భరతుఁడు వోయి యనతిదూరమునఁ
జతురంగబలములఁ జతురత నిలిపి
యతులపుణ్యాత్మకుండగు భరద్వాజుఁ
గని భక్తితో నమస్కారముల్ సేయఁ
గని యమ్మహాముని కడు నల్గి పలికె:
"భరత! యీ చతురంగబలములఁగొనుచు
భరితసన్నాహసంభ్రముఁడవై [8]నీవు
గడుశాంతవృత్తి రాఘవుఁడరణ్యములఁ
బడియుండ నాతనిపైఁబోవ[9]ఁదగునె?"
యనుచున్న మునికోప మంతయు[10]నెఱఁగి
వినతుఁడై భరతుండు వెఱ[11]చుచుఁబలికె:
"జానకీవల్లభు'సకలరాజ్యంబుఁ
బూనుము నీ.'వనఁబోయెదఁగాని
యొందుభావమునఁ[12]బో నో మునినాథ!
యొందుగాఁదలఁపకు [13]ముల్లంబులోన."
ననిన సంతోషించి యమ్ముని వలికె:
"ననఘాత్మ! నీవు నీ యఖిలసైన్యములు
మనమార మా యాశ్రమమున నేఁడుండి
వినుతి మే మొనరించు విందారగింపు."
మని విశ్వకర్మను [14]నటకు రప్పించి:
"ఘనచిత్రపురి యొందు గల్పించి యందు
వారు వీరన కెల్లవారికిఁ దగిన
మేరల నిండ్లు నిర్మింపు మీ."వనిన
నైదుయోజనముల నతఁడొక్కపురము
భూదేవిచరణనూపురము నిర్మించె.

1. మఱి. 2.దాల్చిన. 3.పనుపడి. 4.ఁగూడి చని గంగదాటి. 5.డై. 6.నటవీడుకొల్పి. 7.పథ,పద. 8.పేర్చి. 9.నేల? 10.సరసి. 11.పుతోఁ,వొప్పఁ. 12.గాదోముని. 13.ఁడు. 14.నపుడు.

నందుఁగాంచనమయంబై యొక్కరాజ
మందిరంబమరెఁ; [1]దన్మధ్యభాగమున
శ్వేతాతపత్రోరుసింహాసనమునఁ
జాతురి నొక సభాస్థాన మింపొందె.
నప్పుడు మునియాజ్ఞ నట భరతుండు
విప్పైనగృహముఁ బ్రవేశించి యందు
సింహాసనముఁగాంచి,"శ్రీరామనృపతి
సింహార్హమిది."యని చేతులు మొగిచి,
యా సమీపంబున నతఁ డొక్కపీఠి
నాసన్నుఁడై మంత్రులందఱుఁగొలువ
నున్నచో మునియాజ్ఞ[2]నొక్కట వచ్చి
కిన్నర గంధర్వ ఖేచరాంగనలు
[3]నచ్చరనెచ్చెలు లాటపాటలును
నచ్చెరువుగఁజూపి రతనిసన్నిధిని.
ఆ రీతి సకలజనావళి యిండ్ల
నారూఢి వెలసె నాట్యప్రసంగములు.
నిలమీఁద దివిమీఁద నే యే విశేష
ములు గలవన్ని యా మునియాజ్ఞ వచ్చె.
జానపదుల్ పౌర[4]జనము లందఱును
స్నానంబు లొనరించి చలువలుగట్టి
మందారపుష్పదామము [5]లూని దివ్య
చందనంబలఁది భూషణములు దాల్చి
వేవేలతెఱఁగుల వింతగా వేల్పు
టావు చతుర్విధాహారంబు లొసగఁ
బరితృప్తులై దివ్యభామలు దమకు
సురతవిశేషముల్ [6]సొక్కుచుఁదెలుప
జన్మసాఫల్యంబు సమకూడె ననుచుఁ
దన్మయావస్థలఁ దవిలి క్రీడింప
నమ్మునియాశ్రమంబటు సూడ నొప్పె
నిమ్ముల నా స్వర్గ మేవగింపుచును.
ఈ రీతి భరతేశుఁ డెల్ల సైన్యములు
నా ఋషిఁబొగడుచు నా రాత్రి దీర్చి
మఱునాఁడు పురముఁదన్మందిరావళులు
దెఱగంటిచెలులు నదృశ్యమౌటయును
భరతుఁడత్యాశ్చర్యభరితుఁడై యంత
వరతపోనిధి భరద్వాజునిఁ జేరి
ప్రణమిల్లి:"మీ తపోబలమహత్త్వములు
ప్రణుతింప[7]ఁదరమె యప్పరమేష్ఠికైన?
నేనింక రఘురాము నినకోటిధాముఁ
గానఁబోయెద."నంచుఁగన్నతల్లులను
నవ్వేళ మ్రొక్కింప నతఁడు: "వీ రెవ్వ
రెవ్వరు? వేర్వేర నెఱిఁగింపు"మనుడు
"ధీరాత్మ!నృపుపెద్దదేవులై యెల్ల
వారిలో వన్నెయు వాసియుఁ[8]గాంచి
కడుపు సల్లఁగ రాముఁగాంచియు వగల
నుడుకుచున్నది తద్వియోగాగ్నిశిఖలఁ
బరిచిత[9] ధర్మసాఫల్య కౌసల్య;
పరికింపు మిదె మునిపతిసార్వభౌమ,
కౌసల్యసతివామకర [10]ము సేపట్టి
కైసేఁత లుడివోయి గతపుష్పకర్ణి
కార శాఖయుఁబోలి కైవ్రాలియున్న
యీ రామ శ్రీరామునెడఁబాయలేని

1.దన్మందిరంబునను. 2.నొయ్యన. 3.నచ్చట నప్పుడు నాట. 4.జనులెల్లవారు. 5.లూది, పూని. 6.సూపుచు నుండ. 7.వశమె. 8.దాల్చి. 9.జన్మ. 10.మంటఁబట్టి.

యా లక్ష్మణునిఁగన్నయట్టిపుణ్యాత్ము
రాలు సుమిత్ర,పరాకు, మునీంద్ర!.
ఏ తల్లికై కానకేఁగె మా యన్న,
యే తల్లికతమున నీల్గె మా తండ్రి,
ఏ తల్లికోర్కి నన్నింతకుఁదెచ్చె,
నా తల్లి మా తల్లి హతపుణ్యపాక,
కైక గన్గొను"మంచు గద్గదకంఠుఁ
డై కడపట శోక మగ్గలంబైన
నూరకయున్నచో నూరార్చి యతని
నా ఋషి భావికార్యము[1]ఁజూచి పలికె:
"నీ కైక లోకైకహిత మొనరించె
మీ[2] కెల్లఁదెల్లమౌ మీఁదఁదా."ననుచు
మఱి రాముఁడున్నట్టిమార్గంబు దెలిపి
తెఱఁగొప్ప నమ్ముని దీవింప వెడలి
సింధురబృంహిత సేనానులాప
సైంధవహేషిత స్యందన నేమి
రవముల[3]కలికి యరణ్యమృగాళి
దివిఱినభీతి నల్దెసలకుఁ బాఱ
బలచరణోద్ధూతపాంసుసంఘాత
మలినీకృతాదిత్యమండలుండగుచు
నా చిత్రకూటాద్రి కర్థితో భరతుఁ
డేచి సేనలుఁదాను నేఁగు చున్నంత
నటచిత్రకూటాద్రి యందు రాఘవుఁడు
కుటిలకుంతల సీతఁగూడి మోదమునఁ
"గనుఁగొంటివే యిన్నగంబు బింబోష్ఠి!
కనుదమ్ములకు విందుగావించె మనకు.
నిన్నగమహిమ దానెన్నంగ వశమె?
పన్నగ పతికైన భామాలలామ!
గుఱుతైన సెలయేటి ఘుమఘుమధ్వనుల
నుఱుములటంచుఁబెల్లుబ్బి నీ కురులఁ
బురుడించు తనగొప్పపురి విచ్చి నెమలి
పొరిఁబొరి నాడెడుఁ; బూఁబోఁడి సూడు.
కాంతరో! యీ చెంచుకాంతలఁగంటె;
దంతికుంభంబులు దమ[4]చన్నుఁగవకు
నెనవచ్చు టెట్లని యిభకుంభదళన
మొనరించి తన్మణు[5]లొప్పఁదాల్చెదరు.
దివ్యుల సంకేత దేశంబుగాన
దివ్యవాసనలు సంధించె నీ కోన.
పదతలాలక్తక భాసురం[6]బల్ల
పొదసూడు గంధర్వభోగ గేహంబు.
కిన్నరకంఠి! యీ గిరికందరంబు
కిన్నర కిన్నరీ గీతసద్గోష్ఠి.
కలకంఠరవసహకారపల్లవము
కలకంఠి! యీ సహకారంబుఁజూడు.
పరిపరివిధముల పరువంపువిరుల
పరిమళంబులు గదంబముగఁగూర్చుచును
మలయానిలుండు గోమలయానలీల
మలయుచున్నాఁడిదె మనమీఁద నబల!
యల్లదె చూచితే హల్ల [7]కనికర
ఫుల్లకైరవకంజపుంజరంజితము
సాల తమాల రసాల తక్కోల
తాల హింతాల కుద్దాలకూలమును

1. నిశ్చయించి - యీ. 2.కది తెల్ల మీమీఁద నౌ. 3.కులికి. 4.కుచంబులకు. 5.లొనర. 6.బైన. 7. కానీక.

నమలిన పులిన మధ్యాసనాసీన
సముచిత మునిబృందసందీప్తమైన
మందాకినీనదీ మణిఁగన్నులలర
మందయానవిలాసమథితమరాళ."
యనియని పలుకుచు నవనీరుహములఁ
గనుపట్టుపొదరిండ్ల ఘనకందరముల
శైలశృంగంబుల సానుదేశముల
నోలి వినోదించుచున్నచోఁ గడఁగి

భరతుఁడు రాముదర్శించుట

బలువిడి నేతెంచు భరతసైన్యముల
కలకలధ్వనుల నాకర్ణించి బిట్టు
కలఁగి నల్గడఁబాఱుకరివరాహముల
బలుమృగంబులఁజూచి బలధూళిఁజూచి:
"యిట ధూళి దివిఁబర్వనేమి కారణమొ?
యటువోయి యరసి ర."మ్మనిన

లక్ష్మణుఁడు

వేవేగ నొక మహావృక్షాగ్ర మెక్కి
భావించి యుత్తరభాగంబునందు
బలములఁబొడగని భానువంశజుల
బలుబిరుదులతోడి పడగలు సూచి
యిచ్చలో:"భరతేశుఁడిట రాముమీఁద
వచ్చుచున్నాఁ."డని వడి నిశ్చయించి
పటువజ్రమద్రిపైఁ బడుభంగి దోపఁ
జటులసత్త్వమున వృక్షము డిగ్గనుఱికి
వారక రోషదుర్వారుఁడై వచ్చి
యా రామవిభుఁజూచి యనియె లక్ష్మణుఁడు:
"అడవికి నినుఁబోవనడచి నీ రాజ్య
మదరి యంతయుఁగొని యంతటఁబోక
ఘనశక్తి[1] నీ మీఁదఁగైకేయికొడుకు
సనుదెంచుచున్నాఁడు సబలుఁడై[2]వీఁడె.
అవె చూడు కోవిదారాది ధ్వజంబు;
లవె చూడు భటులవీరాలాపములును;
శరచాపకవచముల్ సరిఁబూని నీవు
భరతుని కెదురుగా బలువిడి నడవు;
నిలువకు; కాదేని నీవు సీతయును
దొలఁగుము; నీ శాంతి దుది నింతసేసె;
నేనింక సైరింప; నిటవచ్చెనేని
వీనిఁజంపెద."నన్న విని రామవిభుఁడు:
"నాకుఁదమ్ముఁడవయ్యు నా తోడఁబుట్టి
నీకిట్టియవినీతి నేఁడేల కలిగె?
భ్రాతృవత్సలమూర్తి పరమపావనుఁడు
నీతికోవిదుఁడు మానిత ధర్మరతుఁడు
భరతుండు నీకంటె భక్తుండు నాకు;
భరతునిదెస[3] నొందుపాపంబు లేదు;
మనల నయోధ్యకు మఱలఁబ్రార్థింపఁ
జనుదెంచుచున్నాఁడు సందేహముడుగు,
కడవకు."మనుడు రాఘవునాజ్ఞపెంపు
గడవ భీతిల్లి లక్ష్మణుఁడూరకుండె.
భరతేశుఁ[4]డప్పుడు [5]పౌరులహితుల
దొరలసమస్త యోధుల నొక్కచోట

1.మన. 2.నేఁడు. 3.నొక్క. 4.దంతటఁబౌ, దంతంతఁబౌ 5.బలములనునిచి- యరిగి తమ్ముఁడు...

విడియించి, తల్లుల వెనుకఁదోడ్తేరఁ
గడఁక వసిష్ఠునిఁ గట్టఁడ సేసి,
గురుభక్తి[1]సూతుఁడు గుహుఁడుఁదోడుగను
నరిగి తమ్ముఁడుఁదాను నగ్గిరి యెక్కి
వరుస నయ్యడవిత్రోవలు దెలియుటకుఁ
గరమర్థి సౌమిత్రి గట్టినయట్టి
గుఱుతులు గొన్ని గన్గొనుచు నల్గడల
నెఱిఁబరికించుచు నిఖిలాస్త్రశస్త్ర
జాలపాలితసువిశాలాంగణములఁ
జాలఁ జెన్నగు పర్ణశాల కేతెంచి
మునివేషమునఁజాలముదమొందురాముఁ
గనుఁగొని[2]యాత్మలోఁ[3]గలఁగి శోకించి
"పొలుచు కాంచనగృహంబుల నుండువాఁడు
లలి దూలి పర్ణశాలల నున్నవాఁడు;
పొగడొందుపువ్వుఁబాన్పున నుండువాఁడు
జగతిపైఁ బూరిసెజ్జల నున్నవాఁడు;
నెఱసి కిరీటంబు నెఱిఁదాల్చువాఁడు
తఱచైన జడలొప్పఁ[4]దాల్చియున్నాఁడు;
నోలి రాజులు గొల్వ నుండెడువాఁడు
లోలత మృగములలో నున్నవాఁడు;
మేలిచందనమును మెయిఁబూయువాఁడు
ధూళిధూసరితుఁడై తూలియున్నాఁడు;
[5]పొనర దివ్యాంబరంబులు గట్టువాఁడు
మునివృత్తి వల్కలంబులు గట్టినాఁడు;
పొసఁగ రసాన్నముల్ భుజియించువాఁడు
కసరుఁగాయలఁబ్రొద్దు గడపుచున్నాఁడు;
చూచితే శత్రఘ్న! శుభమూర్తి రాముఁ
డీచందమున దుఃఖ మీఁదుచున్నాఁడు;
కైకేయి పాపంపుఁ గడుపునఁబుట్టి
యీ కష్టదుర్దశ[6] లిటు సూడవలసె."
ననుచుఁదమ్ముడుఁదాను నా రామవిభునిఁ
గని మ్రొక్కుటయు వారిఁగౌఁగిటఁజేర్చి
కన్నుల హర్షాశ్రుకణములు దొరుగ
వెన్నులు నివిరి భావించి దీవించె.
నహిమాంశుకులునకు నా సుమంత్రుండు
గుహుఁడు మ్రొక్కిరి భక్తికొనసాగ నపుడు.
ధరణిజకును సుమిత్రా తనూజునకు
భరతశత్రుఘ్నులు ప్రణమిల్లి [7]నిలువఁ
గుశపీఠముల [8]నుండఁగోరి రాఘవుఁడు
దశరథుసేమంబుఁ దల్లుల శుభము
పలుమాఱు నడుగుచు: "[9]భరత! నీవేల
యిల యేల కింత [10]దవ్వేఁగుదెంచితివి?
భూతలాధీశు పంపున రాజవగుచు
నీతితోఁ జేయుదే నీవు రాజ్యంబు?
దశరథేశునకు సత్య [11]ప్రతాపునకు
విశదపుణ్యునకుఁగావింతువే పూజ?
తల్లులనెల్ల నాదరము [12]ల్లసిల్ల
నుల్లంబు సల్లఁగా నూఱడింపుదువె?
కోవిదు మత్కులగురుఁ దపోనిష్ఠ
నా వసిష్ఠ గరిష్ఠ నలరింతె నీవు.

1.యుక్తుఁడా. 2.భరతుండుగరము. 3.గడుశోకమంది. 4.దాల్చినవాఁడు. 5. మొనసి. 6.యేఁ జూడఁగలిగె. 7.కొలువఁ. 8.వారిఁగూర్చుండఁబనిచి. 9.బలికెరాఘవుఁడు. 10.దవ్వేలవచ్చితివి. 11.ప్రకాశునికి. 12.తోడుతను.

అగ్నిహోత్రముల సంధ్యాకాలనియతి
[1]భగ్నత లేకుండఁ బాలింతె నీవు?
సుజనులౌమంత్రులచొప్పెల్లఁ దెలిసి
విజయమూలము మంత్రవిధి
యెఱుంగుదువె?
అపరరాత్రుల లేచి యర్థచింతనము
నిపుణతఁజేయుదె నీవు నిత్యంబు?
నరసి యుత్తమమధ్యమాధమజనుల
వెరవుతోఁ బనిగొందువే తగినట్లు?
తనవారియెడనైనఁదగ [2]వూది దండ
మనురక్తిఁజేయుదె యపరాధ మెఱిఁగి?
మతిమంతు సకలసమ్మతు స్వామిహితుని
వితతవిక్రము సైన్యవిభుఁ జేసినావె?
కొలిచినవారికిఁ గోరి జీతములు
నిలువ గాకుండ సన్నిధి నొసగుదువె?
చారులవలన రాష్ట్రముల [3]వార్తలును
వైరుల తెఱఁగు సర్వము నెఱుంగుదువె?
జాలి[4]ఁదూలెదు పేదసాదుల మొఱలు
వాలాయముగ విందువా గర్వముడిగి?
యర్మిలి వర్ణాశ్రమాచారవిహిత
ధర్మంబు లరయుదె తడఁబడకుండఁ?
జోరుల జారుల సుడియంగనీక
వారల దండింతె వదలక పట్టి?
చతురంగబలముల సన్నాహ[5]పటిమ
నతియుక్తిఁజేయుదె యప్పటప్పటికి?
ధనధాన్యవస్తుసద్భటసమేతముగ
మునుపుగా గడిదుర్గముల [6]బలియింతె?
యన్యాయములు సేసి యర్థముల్ గొనక
మాన్యతఁబ్రోతువె మఱి కాపు[7]గడల?
నర్థలోభమున విప్రాగ్రహారముల
నర్థ మెత్తవుగదా యరవీసమైన?
నెపుడు గోబ్రాహ్మణహితముఁగోరుచును
నిపుణుఁడవై ధర్మనిష్ఠ నుండుదువె?
శక్తిత్రయంబును షడ్గుణంబులును
సక్తిఁబంచాంగముల్ చతురుపాయములుఁ
బదునాల్గురాజపాపంబులుఁదెలిసి
[8]సదయత మనుధర్మశాస్త్రపద్ధతిని
దేవతా పితృ మహీదేవతాపూజ
గావించి స్వర్గంబుఁగాంచు భూవిభుఁడు;
నీవును నా రీతి నీతి రాజ్యంబుఁ
గావింతువే?"యంచుఁ గాకుత్స్థుఁడడుగఁ
గరములు మొగిచి గద్గదకంఠుఁడగుచు
భరతుండు రామభూపాలుతో ననియె:
"నీ ధర్మసరణి నా కేమియుఁదెలియ
దో ధర్మనిపుణ! యింకొక వార్త వినుము:
నృపకులాధీశ్వర! నిన్నుఁగానలకుఁ
గృపమాలి [9]కైకేయి కినిసి పొమ్మనినఁ
దడయక నీ విట్లు తాపసవృత్తి
నడవికి విచ్చేసి: తది యాదిగాఁగ
నలఁతలఁదూలి యేడగునాఁడు నిన్నుఁ
దలఁచుచు మృతుఁడయ్యె దశరథేశ్వరుఁడు.
ఏనును బితృమేధ మెల్లను జేసి
కానల మీరుండఁ గాన వచ్చితిని."

1. భగ్నంబు గాకుండ. 2.వూని, వున. 3.వర్తనము. 4.మాలెడు. 5.గరిమ. 6.నుంచినావె. 7.జనుల. 8.సదయుఁడవైధర్మ. 9.పిలిచికైకేయి,మా తల్లికైక.

అనుపల్కు నిర్ఘాతమై [1]తాఁక రామ
జనపతి మూర్ఛిల్లి జగతిపై[2]ఁద్రెళ్లె.
మేదినీసుతయు సౌమిత్రియుఁదూలి
మేదిని వ్రాలిరి మృతులైన [3]పగిది.
నొలసినధృతి రాముఁడొకకొంత దెలిసి
పలుమాఱు [4]విలపింప భరతుండు వలికెఁ:
"గృతమతివయ్యుఁబ్రాకృతుని చందమున
నతిదుఃఖమునఁబొంద నగునయ్యనీకు?
దేవ! లక్ష్మణుఁడు వైదేహియు నీవు
వేవేగ దశరథోర్వీనాథమణికిఁ
బరలోకవిధులెల్ల భక్తితోఁజేయుఁ;
దరయంగ నదికృత్య."మనిన రాఘవుఁడు
మందాకినికి [5]వచ్చి మది నిష్ఠవెలయ
నందుఁగృతస్నానుఁడై తండ్రికపుడు
పొనరఁదిలోదకంబులు వోసి, వగలు
పెనఁగొన మఱి గారపిండిచేఁబుణ్య
ధనుఁడర్థిఁ బిండప్రదానంబు సేసి,
ఘనతరశోక సంకలితుఁడై మగుడి
సన్నుత [6]గతిఁబర్ణశాల కేతెంచి
యున్నచో రఘురాముఁడున్నచక్కటికిఁ
బౌరవర్గముతోడ బంధులతోడఁ
జారువర్తనులైన సచివులతోడ
ఘనుఁడు వసిష్ఠుండు కౌసల్యమొదలు
జననులఁదోడ్కొని చనుదెంచుటయును
[7]నూనినశోకాగ్ని లొదవ రాఘవుఁడు
దాను సీతయు సుమిత్రాతనూభవుఁడు
వారి[8]యంఘ్రులమీఁద వ్రాలి శోకింప
వారును శోకింప వారించె[9]నంత
నా వసిష్ఠమునీంద్రుఁడమలవాక్యముల;
నా వేళఁగౌసల్య యవనినందనను
వనవాసకలితవివర్ణాంగిఁ జూచి
తనమది విధి దూఱి తద్దయుఁబొగుల;
గిరిమీఁదవర్తించుకిన్నర యక్ష
గరుడోరగామర కామినుల్ వచ్చి:
"రామునిసతి దశరథరాజుకోడ
లీ ముగ్ధ జనకమహీపాలుపుత్రి
వివిధసంకటముల వేఁగుచునుండె;
భువి[10]నసాధ్యము లేదుపో యెందువిధికి?
నని సీతఁ[11]బేర్కొన నప్పు డా రాముఁ
డనఘుఁడైన వసిష్ఠనడుగుల కెఱఁగి
జననులఁ జుట్టాల సచివుల హితుల
మునులను గుశపీఠముల నుండఁబనిచి
తనతమ్ములును దాను దర్భాసనముల
జనలోచనోత్పలచంద్రుఁడై యుండి,
యా వేళ భరతుని యాకృతిఁ జూచి:
"యో వత్స!జడలును నురువల్కలములు
నీవేల తాల్చితి? నృపునాజ్ఞఁ బూని
వేవేగ చని మహీవిభుఁడవై యుండు."
మని పల్కుటయు రామునాననాంబుజముఁ
గనుఁగొని భరతుండు గరములు మొగిచి

1. వచ్చిచెవులఁ-గొని కాఁడ మూర్ఛిల్లి కుంభిని. 2.వ్రాలె. 3.యట్లు. 4.పలవింప. 5.నేఁగి. 6.మతి. 7.పూనిన...గ్ని పొదువ. 8.యడ్గుల. 9.వంత. 10.సోద్దెములుగాదె పొలఁతి యీ విధికి. 11.గైకొని యడలు వారించి - ముని వారిఁదగు .... బనిచె.

"దేవ!రాఘవ! కైకధృతి [1] దూలి నిన్ను
భావింపనేరక పాపంబు సేసి
"యడవుల నుండు వొ."మ్మన్న మాటలకుఁ
దడయక [2]చనుదేరఁదగునయ్య నీకు?
మిముఁబాసి దశరథమేదినీపతియు
నమరలోకంబున కరిగె; నీ ఘోర
పాపంబు మా తల్లి పచరించె; నరక
కూపకోటుల నింకఁగూలకయున్నె!
యేను నీ దగురాజ్య మే మెయిఁబూనఁ
గానేర; నా చేతఁగాదు భూనాథ!
నీ వయోధ్యకు[3]నింక నెమ్మి విచ్చేసి
పావనమతితోడఁ బట్టంబుఁబూను;
వల్లభు నెడఁబాసి వగలఁబెల్లడలు
తల్లుల నూరార్పు; [4]తక్కినహితుల
సచివులఁజుట్టాల సకలపౌరులను
సుచరిత్ర! కృపతోడఁజూచి పాలింపు.
నన్ను నీ బంటు మన్ననచేసి నాదు
విన్నపంబాలింపవే దయామూర్తి."
యని పాదముల వ్రాలి యటులేవకున్నఁ
దనదు తమ్మునినెత్తి [5]దయఁగౌఁగిలించి
"భరత! నీ విది యేమి బాలుండవైన
కరణిఁబల్కెదు ధర్మగతి దప్పనాడి?
యా కైక నేల పోనాడెదు; తండ్రి
పోకకు నీవేల [6]పొగిలె దీ వేళ?
డాకతో నదిని గాష్ఠంబుఁగాష్ఠంబు
జోకయై పాసినచొప్పు దీపింపఁ
బుత్త్రమిత్రకళత్రములు డాయుఁబాయు
మైత్రి ఋణానుబంధరూపమున.
నవనిపైఁబుట్టినయప్పుడె చావు
ధ్రువము జీవునికని రూపించి నరుఁడు
తనకులోచితమైన ధర్మమార్గమున
మనినవాఁడిహపరమాన్యుఁడై యుండుఁ
గావున మనతండ్రి కమనీయసత్య
భావుఁడై నీతితోఁబ్రజలఁ బాలించి
ఘన దానయాగ సత్కర్మముల్ వెక్కు
లొనరించి రాజ్యసౌఖ్యోన్నతిఁగాంచి
మనవంటితనయుల మనమారఁగాంచి
జనులెల్లఁగొనియాడ స్వర్గస్థుఁడయ్యె.
నతనికై వగచుట యనుచితంబింక;
నతనివాక్యము మన[7]కటు సేయఁదగవు.
పితృవాక్యకరణంబె ప్రియధర్మమెందు
సుతునకు; నటుసేయుసుతుఁడె
విశ్రుతుఁడు
వనమునఁబదునాల్గు[8] వర్షముల్ నన్నుఁ
దనపంపుఁ గైకొని తాపసవృత్తి
నుండఁగట్టడసేసె నుర్వీశుఁ;డట్ల
యుండెద; నందుకై యొండాడవలవ."
దని తెల్పుచోనంత నర్కుండు గ్రుంకె.
ననుపమప్రీతిమై నా రాత్రి దీర్చి
మఱునాఁడు సంధ్యాసమాధులొనర్చి
మఱి వసిష్ఠాదులు మంత్రివర్గములు

1.మాలి. 2.వచ్చితితగు. 3.నెమ్మి (నింక)నేడు... 4.తక్కక. 5.తగఁ. 6.పొగిలెదు వినుము. 7.మటు సేయఁదగదు. 8.వర్షంబు లేను– ఘనరాజ్యభోగముల్ గైకొని నీవు, నుండఁగట్టడచేసె నుర్వీశుఁడట్ల– యుండుద మిందుకు నొం.

విశదంబుగాఁబరివేష్టించి కొలువఁ
గుశపీఠమున రఘుకుంజరుఁడుండె.
నా సభామధ్యంబునందుండి భరతుఁ
డా సమయంబున హస్తముల్ మొగిచి:
"దేవ! మీ యానతి తెఱఁగున నీతి
భావించి పితృవాక్యపద్ధతిఁ బుడమిఁ
గైకొంటి; నా భువిఁగడపట యేను
మీకిత్తు; నిందు కేమియు ననవలదు.
సర్వసర్వంసహా చక్రభారంబుఁ
బర్వి తాల్పఁగ ఫణిపతి యోపుఁగాని
యసల డింభకజలవ్యాళ మెట్లోపు?
వసుధేశ! యే నట్టివాఁడ, బాలుండ;
నీ ధారుణీభార మేడ? నేనేడ?
సాధురక్షణ మేడ? చర్చించిచూడ!
బాలార్కుచే నొప్పుప్రథమాద్రియందుఁ
బోలింప మిణుఁగురుఁ బురువున్నయట్లు
శ్రీనిధి! నీ వుండు సింహాసనమున
నేనుండఁగనుపట్టునే? భూమిప్రజకుఁ
గావున మౌనిలక్షణములు మాని
నీ వయోధ్యకు వచ్చి [1]నీతిచే హెచ్చి.
యెల్లవారలకోర్కు లీడేర రాజ్య
మెల్లఁబాలింపు; మిం కేమియు ననకు.
మొనర నీ వటు సేయ నొల్లవైతేని
విను మేను నీ[2]మీఁద విడుతుఁబ్రాణములు.
కాకున్న సౌమిత్రి[3]గతి నిన్నుఁగొలిచి
కాకుత్స్థతిలక! యిక్కడ నుండువాఁడ."
నని దర్భశయనుఁడై యటు లేవకున్న
యనుజన్మునెత్తి యిట్లనియె రాఘవుఁడు:
"ఇదియేమి భరత! నీ విట్లాడఁదగునె?
[4]పదునాల్గువర్షముల్ పరికింప నెంత?
యిదె తీర్చి వచ్చెద; నిందుకై మనము
తుదిఁదండ్రివాక్యంబు ద్రోయంగఁదగునె?
[5]దశరథేశునకు మీ తల్లిని మున్ను
విశదంబుగా నిచ్చువేళ మీ తాత:
"నా కూఁతునకుఁగల్గునందను నఖిల
భూకాంతుఁగా నీవు పూన్పుమీ."యనుచు
నమ్మిక వడసి వెన్కను బెండ్లిసేసె
నమ్మాటపట్టున; నమరదైతేయ
యుద్ధంబులో విభుండొసగినవరము
బుద్ధిఁదప్పక కైక[6] భూమీశు నడిగె.
ధారుణి నీకుఁగాంతారంబు నాకుఁ
గోరిన దశరథక్షోణిపాలకుఁడు
సత్యంబు దప్ప కీఁజాడ గావించి
నిత్యకీర్తులు గాంచి నెగడె నిందందు.
మనమున మనుజేంద్రుమాట వాటించి
ఘనకీర్తిసుకృతముల్ గైకొంద[7] మవని.

1.నిపుణత. 2.యొద్ద. 3.గైకొన్నవ్రతము– గైకొని యే నిన్నుఁగడుభక్తిఁగొలిచి; కైకకుఁ బ్రీతిగాఁ గడువేడ్కతోడ – ఁగాకుత్స్థ.... 4.మదిఁదలపోయవో మనతండ్రియాజ్ఞ, దశరథేశునకు. 5.(పురా భ్రాతః, పితా నః సమాతరం తే సముద్వహన్, మాతామహే సమశ్రౌషీ ద్రాజ్యశుల్క మనుత్తమమ్, దేవాసురేచ సంగ్రామే జనన్యై తవ పార్థివః, సంప్రహృష్టో దదౌ రాజా వర మారాధితః ప్రభుః .వా.రా). 6.పుడమీశు. 7.మెలమి.

"నరుగఁడే? గయకొక్కఁడైనఁ; గన్యకను
[1]నరసి దానంబు సేయఁడె? యొక్కఁడైన;
విడువఁడే యొకఁడైన వృషభ."మటంచుఁ
గొడుకులఁగాంచుట గోరి పితాళ్లు.
ధాత్రిఁ"బున్నరకసంత్రాత"యౌకతనఁ
బుత్త్రుఁడై యొప్పు; నీ పుణ్యంబులెఱిఁగి
[2]యేనె [3]నా తండ్రి పల్కిటు సేయనైతి
నేనిఁ దండ్రుల పలుకెవ్వఁడు సేయు
ధర?'యథా రాజా తథా ప్రజా'యనుచు
నరులెల్ల మనయట్ల నడతురు; గాన
వరబుద్ధిఁ గైకొన్న వ్రతము నిండించి
యరుగుదెంచెదను; నీ వాగ్రహముడుగు
నా మాట వాలింపు; నా మాటమీఁద
భూమికిఁబతిగమ్ము; పురికింకఁబొమ్ము."
అనిన:"రావణుఁడింక నాజిలోఁజచ్చె."
నని నిశ్చయముసేసి యందున్న మునులు
సురలు దిగ్వరులు"భాసురధర్మనిరత!
భరత!రామునిమాట పాటింపు."మనిరి.
అప్పుడు జాబాలియను [4]మౌనిరాముఁ
దప్పక [5]కనుఁగొని [6]తానిట్లుపలికె:
"రామ! యిదేమి నిరర్థకబుద్ధి
నేమించి మునివోలె నృపవేష ముడిగి
రాజోపభోగ్యమౌ రాజ్యంబు విడిచి
యీ జాడనుండుట కేమికారణము?
ఎక్కడి తలిదండ్రు? లెక్కడి సత్య?
మెక్కడి సుతధర్మ? మిదియెల్లఁ గల్ల.
తలిదండ్రులొండొరుల్ దమసౌఖ్యమునకు
గలయుచో శుక్లరక్తము లైక్యమొంది
యోజఁబిండాకృతి నుదయించు నరుఁడు;
బీజమాత్రము దండ్రిపెక్కేల యింక?
నిముడక యాఱిపోయినదీపమునకుఁ
జమురు వోసిన [7]యట్లు సచ్చినయట్టి
వారికిఁ బరలోకవైదిక కర్మ
మూరక జనులు సేయుటలు వ్యర్థంబు.
కావున నా మాట గైకొని రామ!
నీవయోధ్యకుఁబోయి నృపుఁడవైయుండు".
మని యిట్లు జాబాలి యాడువాక్యములు
విని కోపమున రఘువీరుఁడిట్లనియె:
"నిట్టి నాస్తికబుద్ధి యెవ్వరికైనఁ
బట్టి బోధింపు జాబాలిమునీంద్ర?
మాకు మాపెద్ద లే మర్యాద నడచి
రాకైవడి మెలంగు టదియ సమ్మతము.
సత్యమూలంబులు సకలధర్మములు;
సత్యంబుకంటె నెంచఁగ ధర్మమెద్ది?
యట్టిసత్యము దప్ప కనఘ! మా తండ్రి
పట్టినధృతి నన్నుఁబనిచెఁగానలకుఁ.
గాన యాతనియాజ్ఞఁ గడచినఁబుణ్య
హీనుండు నా కంటె నితరుఁడు గలఁడె?
సత్యంబు ధర్మంబు శమమును దమము
నిత్యభూతి దయయు నీతి విక్రమముఁ

1.పరగదానము సేసి వఱలఁడే యొకఁడు. 2.యిరవందఁదండ్రిపల్కిటు సేయకున్న– నరయఁ దండ్రులమాటలవియెట్లు సాఁగు? 3.తండిరిపలుకి. 4.మునీశ్వరుఁడు. 5.రాముతోఁదా నిట్టులనియె. 6.తగవేది. 7.క్రియఁజచ్చిన.

బ్రియవాక్యమును దేవపితృ [1]విప్రపూజ
రయమొప్ప స్వర్గమార్గములంద్రు బుధులు.
ఇవియెల్లఁ గల్లగా నీవు బోధించి;
తవునవు; నీ వెట్టియగ్రజన్ముఁడవు?
నిన్ననఁబనియేమి నిన్ను నాస్తికుని
మన్నన [2]సేసిన మా తండ్రి [3]ననక?"
యని రామవిభుఁడాడునట్టి వాక్యములు
విని [4]భీతి జాబాలి వెండియుఁబలికె:
"నన్ను నాస్తికునిఁగా నరనాథచంద్ర!
యెన్ని; తయోధ్య కెట్లేని విచ్చేసి
భూమి[5] యేలుదువనుబుద్ధి నిట్లంటి
రామ!యోర్వు."మటంచుఁబ్రార్థనసేసె.
నంత వసిష్ఠసంయమి సూర్యవంశ
మంతయు నిక్ష్వాకుఁడాదిగా నెన్ని
"యనఘ! మీ కులమున నగ్రజుఁడుండ
ననుజుండు రాజౌట యరసిన లేదు.
కావునఁబెద్దల క్రమమున నీవు
భూవలయంబెల్లఁ బూనుట లెస్స.
యెంతైనఁబితృవాక్యమే దాటననుచు
నెంతయు నిశ్చయ మిట్టిద యేని

పాదుకాప్రదానము

యాదట నినుఁగొల్చునట్ల నీదైన
పాదుకాయుగళంబు భరతుండు గొల్చి
నెమ్మది నుండెడు; నీ పాదుకమ్ము
లి."మ్మన్నఁదల్లులు హితులు నాశ్రితులు
బౌరులు మంత్రులు బాంధవులప్పు
"డోరామ!యిటునేయు;[6]ముచిత."మటంచుఁ
బలుకంగ వేవేగ భరతుండు హేమ
విలసితపాదుకాద్వితయంబు రాము
ముందట నిడిన సంపుల్లారుణార
విందపల్లవ [7]గర్వవిభవ భేదములు,
యతి వధూతిలకశాపాపనోదములు,
శ్రుతిశిరోభవనవిశ్రుత వినోదములు;
తనదుపాదములు సంతత సనకాది
మునివివాదములు రాముఁడు
మోపియొసగఁ
జేకొని యవిరెండు శిరమునఁదాల్చి
కైకేయి కొడుకు రాఘవునకిట్లనియె:
"నీవేషమున నేను నృపవేషముడిగి
తావకపాదుకా ద్వంద్వంబునందుఁ
బదిలంబుగా రాజ్యభారంబు నిలిపి
పదునాల్గువర్షముల్ పాలించువాఁడ.
నా మీఁద మీరయోధ్యకు రాకయున్న
స్వామిపాదములాన వహ్నియేఁజొత్తు."
ననిపల్కి యన్నకు నతిభక్తి మ్రొక్క
ననుజుని దీవించి యక్కునఁజేర్చి
తల్లుల నూరార్చి ధన్యులౌ మౌని
వల్లభులను మంత్రివరుల బాంధవుల

1.ప్రపూజనము. 2.నరసిన. 3.నందు 4.ప్రీతి. 5.యేలెడున (లడెయ)ను. 6.టుచిత. 7.గర్భ.

నెల్లవారలఁబ్రియంబెసగ వీడ్కొలుప
నుల్లంబులో శోకముప్పొంగుచుండ
[1]భరతుఁడప్పుడు రాముపాదుకంబులకు
సరి ప్రదక్షిణ నమస్కారముల్ సేసి
పట్టంపుటేనుంగుపై నొప్పఁ దెచ్చి
పెట్టి లోకంబులు ప్రీతిఁ గీర్తింప
ఛత్రచామరములు సరిఁదాల్చి పొల్చి
శత్రుఘ్నుఁడును దాను [2]సంగడిఁగొల్చి
చెలఁగి నల్దిక్కుల సేనలు గొలువఁ
గులపవిత్రుఁడు చిత్రకూటంబుడిగ్గి
[3]యబ్భంగి భరతేశుఁడడలుచు నరిగి
యబ్భరద్వాజు [4]ని యడుగులకెఱఁగి
యతనితోఁదనదు వృత్తాంతంబు దెలిపి
యతఁ[5]డర్థిఁ బనుప సైన్యంబులుఁదాను
నటపోయి గంగామహానది దాటి,
యట శృంగిబేరంబు [6]నందు నా గుహునిఁ
బటుయశో[7]ధనుని సంభావించి నిలిపి,
యట పోయి మఱి యయోధ్యాపురిఁజొచ్చి
తడయక నగరిలోఁ దల్లుల[8]నిలిపి
కడు మూలబలములఁగావలి వెట్టి
మణిలేని పెట్టియమాడ్కి నాకాశ
మణిలేని పగలింటిమాడ్కిఁ జూడ్కికిని
జతురపుణ్యుఁడు రామచంద్రుండు లేని
యతిశూన్యమగు నయోధ్యాపురిఁజూచి
యాయతశుభశీలుఁ డందుండరోసి
పోయి నందిగ్రామమున వసియించి
[9]పనివడి రఘురాముపాదుకాయుగళ
మున రాజ్యభారమిమ్ముల నావహించి
శ్రీరామునకుఁబోలె సేవసేయుచును
నారచీరలు జడల్ నవయుచుఁదాల్చి
యా రాఘవునిపునరాగమనంబుఁ
గోరుచు నతనిసద్గుణము లెన్నుచును
సరససజ్జనమంత్రి సమ్మతితోడ
భరతుండు మహియెల్లఁబాలించుచుండె*.
నిది యయోధ్యాకాండ మెల్లలోకముల
విదితమై బుధలోక వినుతమౌఁగాక!
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు
నివ్వసుమతి నొప్పు నీ పుణ్యచరిత
మెవ్వరు సదివిన నెవ్వరు వినిన
సామాదిబహువేదచయధామరామ
నామ చింతామణి నవ్యభోగములు
పరహితాచారముల్ ప్రభువిచారములు
పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు
ధర్మైక్యనిష్ఠలు దానాభిరతులు.

1.భరతుండుభక్తిఁదత్పా. 2.సద్భక్తి. 3.యిబ్భంగి...డింపార. 4.నకంతయుఁదెలిపి, యట సని గుహునకు నన్నియుఁజెప్పి – అటవోయి మఱి యయోధ్యా... 5.డంపఁగదలి.(నర్థి). 6.నందుండి. 7.నిధిని. 8.నునిచి. 9.పనుగొన.

*మూలమున, భాస్కరరామాయణముననుగల ఈ తరవాయి (116,117,118,119 సర్గల) కథాభాగ మిందరణ్యకాండము నాదిని గలదు.

నాయురారోగ్యంబు లధికసంపదలుఁ
బాయక పాటిల్లుఁ; బాపక్షయంబు
వరపుత్త్రలాభంబు వైరినాశనము
సరినొప్పు; ధనధాన్యచయసమృద్ధియును,
నే విఘ్నములు లేక యిండ్లలో నధిక
లావణ్యవతులైన లలనలపొందు,
నన్నలుఁదమ్ములు నభివృద్ధిఁబొంది
మన్ననతోఁగూడి మలసియుండుటయు,
సతతంబు దేవతాసంతర్పణంబుఁ
బితృగణతృప్తియుఁ బెంపొందుచుండు;
నిది మోక్షసాధనం,బిది పాపహరము,
నిది దివ్య,మిది భవ్య, మిదియు శ్రీకరము;
రమణీయలీల నీ రామాయణంబుఁ
గ్రమమొప్పఁబూజింపఁగల్గుఁబుణ్యములు;
వ్రాసినవారికి వరశుభోన్నతులు
వాసవలోకనివాసంబుఁగలుగు.
నెందాఁకఁగులగిరు లెందాఁక జలధు
లెందాఁక రవిచంద్రు లెందాఁకఁదార
లెందాఁక వేదంబు లెందాఁక దిశలు
నెందాఁక భువనంబు లేపు దీపించు
నందాఁక నీ కథ యక్షరానంద
సందోహదోహళాచారమై పరగు.

****

రంగనాథరామాయణము

3

అరణ్యకాండ

[1]అత్ర్యాశ్రమగమనము

శ్రీచిత్రకూటమౌ చిత్రకూటాద్రి
వాచంయమశ్రేణి వర్ణింప నుండి
యంత రాముఁడు భరతాగమనంబు
చింతించి 'యిచట వసింపరా'దనియు,
'నిచ్చట నే నున్న నెల్లపౌరులును
ముచ్చటపడి దినంబును వత్తు'రనియు,
'దంతిరథాశ్వపదాతి వర్గముల
నెంతయుఁగాసిల్లు నీ వనం'బనియు,
'ఖరదూషణాదిరాక్షసకోటిబాధ
పరిహరింపు'మటంచుఁబరమసంయములు
చెంతలఁజేరి సూచించినా రనియుఁ
జింతించి మఱునాఁడు చిత్రకూటాద్రి
మునుల వీడ్కొని యత్రిమునియాశ్రమమున
కనురాగమున నేఁగ నమ్మహామౌని
తన శిష్యులును దానుఁదగ నెదుర్వచ్చి
కొనిపోయి పలుదెఱంగులఁబూజసేసె.
నమ్మునిపత్నియు ననసూయ ప్రీతి
నమ్మహీతనయకు నాతిథ్య మొసగి
తెఱఁగొప్పఁగొన్ని పతివ్రతాగుణము
లెఱిఁగించి, రఘురాము నెడఁబాయలేక
తన బంధుజనులనందఱ నెఁడబాసి
వనముల కా సీత వచ్చుట పొగడి
పిమ్మట ననసూయ ప్రీతిదానముగ
నమ్మహీతనయకు నంగరాగములు
వాడని విరుల చెల్వపుదండతోడఁ
గూడ మాయనిమడుంగులను దా నొసగి:
"రమణి! నిన్ను స్వయంవరమున
రాఘవుఁడు
క్రమమొప్పఁగైకొన్న కథదెల్పు."మనిన,
జిలిబిలిసిగ్గును జిఱునవ్వుఁదొలఁకఁ
బలికె జానకి దన పతిని వీక్షించి:
"వినవమ్మ! మిథిలకు విభుఁడైన యట్టి
జనకుఁడొక్కెడ యాగశాల దున్నింపఁ
గలిగితి నే; నది గారణంబునను
కలిత సీతానామకమున నొప్పితిని;
అనపత్యుఁడౌట నయ్యవనిపాలకుఁడు
దనయఁగా నన్ను మోదంబునఁబెనిచె.
నంత యౌవనవతినగు నన్నుఁజూచి
చింతించి:"తన యింటి శివునిచాపంబు
నెక్కువెట్టినవాని కెలమి పెంపొంద
నిక్కన్యకామణి నిత్తునే."ననుచు
వరబుద్ధిమై స్వయంవరము సాటింప
ధరణినాయకులు మొత్తంబులై వచ్చి
శైలజరమణుని చాపమెత్తంగఁ
జాలక, మోపెట్టఁ జాలక చనిరి.
అంతరాఘవుఁడు విశ్వామిత్రుఁగొలిచి
కొంత గాలంబునకును నటవచ్చి
కరి యిక్షుకాండంబు ఖండించునట్లు
హరువిల్లు విఱిచి చయ్యన నన్ వరించె."

1.అత్రి వృత్తాంతము మూలమునను, భాస్కరరామాయణమునను అయోధ్యాకాండాంతమున ఁగలదు.

నని తన పెండ్లివృత్తాంతమంతయును
వినిపింప ననసూయ విని ముదమందె.
నప్పుడు రవి పశ్చిమాంబుధి మునుఁగఁ
దప్పక సాంధ్యకృత్యములెల్లఁ దీర్చి
శ్రీరాముఁడత్రి పూజింప సద్గోష్ఠి
నా రాత్రి [1]గడపి కాల్యక్రియల్ దీర్చి
ముదమొప్ప నయ్యత్రిముని వీడుకొల్పఁ
గదలి యమ్మఱునాఁడు కాకుత్స్థకులుఁడు

[2]దండకారణ్య ప్రవేశము

సరళతాలతమాలసాలహింతాల
కురవకాగురువటకుటజగణ్యంబు
చండాంశునిభమునిజనశరణ్యంబు
గండకహర్యక్షగవయ వేదండ
గండభేరుండాదిఖగమృగోద్దండ
దండకారణ్యంబు దరియంగఁజొచ్చి
వేదనాదములచే విస్తార హోమ
వేదులచేతఁ బవిత్రంబులైన
పర్ణశాలలయందుఁబవనాంబు జీర్ణ
పర్ణాదులగుచుఁ దపంబుగావించు
మునులచే మిగుల సమున్నతి నొప్పు
జననుత తాపసాశ్రమములు వెక్కు
గనుఁగొంచు వారలు గావించుపూజ
లనురక్తిఁగైకొంచు ననుజుండుఁదాను

విరాధవధ

నరుగుచో నా దండకారణ్య [3]భూమి
నురుపర్వతాకారుఁ డుగ్రలోచనుఁడు
ఘన[4]వక్త్రనాసుండు కఠినవిగ్రహుఁడు
ఘనుఁడు విరాధుఁడన్ కడిఁది రక్కసుఁడు
[5]గరుడండు బాలనాగము వేగ నొడిసి
యిరవొందఁగా దివికెగయు చందమునఁ
బటుశూలముఖచంచు భాగుఁడై సీతఁ
గుటిలకుంతల నెత్తికొని మింటి కెగసి
జనకజ[6]దెసఁజూచి చాలఁ జింతించు
ఘనుల శ్రీరామలక్ష్మణుల నీక్షించి:
'యోరి![7]వీరులవలె నోడక వచ్చి
యీ రసంబున మీర లేనున్నయడవి
శరచాపహస్తులై చరియింప నెంత?
[8]బిరుదులు! భుజశక్తి పేర్కొన నెంత!
తల్లి [9]శతహ్రద; తండ్రి జయుండు;
తొల్లి యాయుధములఁద్రుంగకయుండ
బ్రహ్మచే వరములు పడసినవాఁడ;
బ్రాహ్మణాశనుఁడ; విరాధుఁడన్వాఁడ;
నే నల్గి చూచిన నింద్రాదిసురుల
నైనను మ్రింగుదు నట మర్త్యులెంత?

1. గడపియు నమ్మఱునాఁడు. 2.వాల్మీకి భాస్కరరామాయణములయందు దండకారణ్య ప్రవేశ గాథతో నరణ్యకాండము మొదలిడుచున్నది. 3.వీథి. 4.వక్ర. 5.అట్టహాసము సేసి యాకసం బద్రువ బెట్టుగా వనమెల్ల భేదిల్ల వచ్చి, గరుడండు.... 6.దశ. 7.మానవులార యోడక. 8.బిరుదులై...ఁబేర్కొన్నవారు(ననాదు). 9.శత(తా)హ్లోద..

యీ యింతి నొప్పించి యీ[1]యెడ వెడలి
పోయి[2]మీమీ ప్రాణముల గాచికొనుఁడు;
కాదేని నా చేతి ఘనశూలహతికి
నాదట[3]నఱిమి రం."డని పేర్చి పలుక
సౌమిత్రి యప్పుడు జనకజభయము
నా మహారాక్షసు నదటును జూచి:
"యోరి! రామునిదేవి నురుపుణ్యసాధ్వి
ధారుణినందనఁ [4]దగ దోరి! నీకుఁ
గొనిపోవ; నెక్కడ గొనిపోయె[5]దింక!
నినుఁబట్టి వధియింతు నేఁడు నా కడిమి.
నని బాణసంధాన మలుకమైఁజేసి
ఘనబాణతతులు వక్షముగాఁడ నేయ
నరుదుగా వాఁడట్టహాసంబు సేసి
కెరలుచు శూలమంకించి వైచుటయు
ఘనఘనాఘనము [6]సంగతిఁబాసి పిడుగు
చనుదెంచుకరణి రా జానకీవిభుఁడు
నది రెండుశరముల[7]నలుకమైఁద్రుంపఁ
బదరివాఁడట సీతఁబడవైచెఁ బుడమి.
నా రాక్షసునిఁబాసి యాకాశవీథి
ధారుణీసుత సీత దల్లడిల్లుచును
జలదంబు నెడఁబాసి చనుదెంచుమెఱపు
చెలువునఁ[8]జనుదేరఁజెచ్చెరఁ[9]గదిసి
గరుడాస్త్రమున డించి కడఁగి రాఘవుఁడు
వరబాణములు పెక్కు వానిపై నేయ
నవి లెక్కసేయక యట్టహాసంబు
భువనభయంకరంబుగ బిట్టొనర్చి
కరముల రామలక్ష్మణుల నిద్దఱను
గరమర్థిఁబట్టి రక్కసుఁడుక్కుమీఱి
మూపులనిడి రయంబునఁద్రోవఁబట్టి
[10]వే పోవ సీతయు వెనువెంటఁదగిలి
వాపోవ నట గొంతవడి పోయిపోయి
ప్రాపిత కోపులై రామలక్ష్మణులు
మెఱుఁగుఁదీగలరీతి మెఱయుఖడ్గంబు
లొఱలూడ్చి వాని బాహులురెండుఁదునుమ
గిరి వజ్రమునఁ గూలుక్రియ దిక్కులద్రువ
నురువడి నొఱలుచు నుర్విపైఁగూలి
యసువులు వీడకయ్యసుర యుండుటయు
నసమానపదముష్టిహతుల నందంద
ముద్దగాఁజేసి సముద్ధతిఁజంపి
'రద్దిరా!'యని మునులాశ్చర్యమంద.
నతఁడు గంధర్వుఁడై యా రాముఁజూచి
యతులవిమానంబునందుండి పలికె:
"నేను గంధర్వుఁడ; నేను తుంబురుఁడ;
భూనాథ!మును రంభఁబొంది కొల్వునకు
రాని గర్వ మెఱింగి రాక్షసాకృతిగ
నేను గుబేరుచే నిటు శాపమంది
నేఁడు మీ భుజశక్తి నిజశాపముక్తి
పోఁడిగాఁబొందితిఁ; బోయెద నింక;
నిరవొంద నా దేహ[11]మిలఁబూడ్చి చనుఁడు
శరభంగమౌని యాశ్రమమున."కనుచుఁ

1.కానవిడిచి. 2.మీదగు. 3.ఁబేర్చిరండని పల్కఁదడవ. 4.దగురోరి. 5.దీవు. 6.సంగడి. 7.నలవు. 8.బఱతేర. 9.జూచి. 10.సాపుగా నడచుట జనకజగాంచి. 11.మిట.

బోయె మ్రొక్కుచు. నంతఁబొలుపొందువాని
కాయంబు ధరఁబూడ్చికడు[1]భయంబందు
ధరణీతనూభవఁ దగఁ గౌఁగిలించి
పరమసమ్మదమున భయమెల్లఁబాపి
తలకొన్న పేర్మితోఁ దమ్మునిఁజూచి:
"యిలమీఁదఁగల్గునే యిట్టి దుర్గములు
కావున వేగ మీ గహనంబు దాటి
పోవలె మనము భూపుత్రిఁదోడ్కొనుచు."

శరభంగాశ్రమగమనము

నని యంత శరభంగుఁడనుమునీశ్వరునిఁ
గనుఁగొనుతలఁపునఁగాకుత్స్థకులుఁడు
చనుచోట నుదయార్కసంకాశ మగుచు
నొనర నమ్మునియాశ్రమోపరివీథి
హరితహయాకీర్ణమై సితచ్ఛత్ర
పరివృతంబై దేవభరితంబు నగుచు
నకలంకమణిరోచు లందంద పర్వ
నొక విమానముఁగాంచె నుడువీథి నంతఁ
గని విమానములోనికల్యాణశీలుఁ
గనుఁగొనుతలఁపునఁగదియవచ్చుటయు
నది యదృశ్యంబయ్యె. నంత రాఘవుఁడు
ముదమొప్ప శరభంగమునిఁగాంచి మ్రొక్కి
మునిచేత [2]సత్కారములు సాలఁబడసి
యనురాగమునఁబొంది యతనికిట్లనియె:
"నే మిమ్ము దర్శింప నేతెంచుచోట
నో మునీశ్వరచంద్ర!యొక విమానంబు
చదలెల్లవెలుఁగ నిచ్చటనుండి పోయె.
నది యెందులకు వచ్చె? నదియెందుఁబోయె?
నా విమానములోని యతఁడెవ్వఁ?డనిన
భూవరునకు మునిపుంగవుఁడనియె:
"దేవేంద్రుఁడాతఁడు దేవేంద్రవంద్య!
దేవ! నా కడకును దివినుండి ప్రీతి
ననిమిషులును దాను నర్థి దీపింప
నను బ్రహ్మలోకంబునకుఁబిల్వవచ్చె.
వచ్చిన రామభూవరచంద్ర! నీవు
విచ్చేయు టిచ్చ భావించి యే నెఱిఁగి
నెఱసిన[3]భక్తితో నిన్నుఁబూజించి
మఱి పోవువాఁడనై మది నిశ్చయించి
'యంతకు రా'నని యతనిఁబొమ్మంటిఁ.
జింతించి వజ్రియు శ్రీరామ! నిన్నుఁ
గాంతారఖిన్ను నిక్కడ సూడకరిగె.
నింతలో విచ్చేసి తినవంశతిలక!
ధరణీశ! నీ ప్రసాదమున నా తపము
నరుదార నొక విఘ్నమైనను లేక
సలిపితి నిష్ఠతో; సఫలంబు నయ్యె.
నెలకొని రఘురామ, నినుఁజూడఁగంటి;
ననఘ! సుతీక్ష్ణసంయమి నింక నీవు
గనుఁగొని యతని చెంగట నుండు;మేనుఁ
బనివినియెద నింక బ్రహ్మలోకమున."
కనిచెప్పి రాముసమక్షంబునందు
ననలముఖంబున నమ్మునీశ్వరుఁడు
తనమేను మంత్రపూతము సేసి వేల్చి

1.సంతసిల్లి. 2.దీవనల్ ముదమొప్పఁ. 3.నిష్ఠతో, కడిమిమై.

యెడపక యింద్రాదులెల్లను గొల్వఁ
గడునొప్పుబ్రహ్మలోకమునకుఁజనియె.
నా యాశ్రమావాసులైనసంయములు
వాయుభక్షకులును వైఖానసులును
వాలఖిల్యులు, మౌనవంతులుఁ, బర్ణ
శాలావిహీనులు, స్థండిలశయులు,
మననశీలురు, దాంతిమంతు లేకాంతు
లనశన వ్రతులుఁ,బంచాగ్ని మధ్యగులు
మొదలైన తాపసుల్ మూఁకలుగట్టి
సదయాత్ముఁడగు రామచంద్రునిఁజేరి:
"పితృవాక్యపాలనప్రియుఁడవు, సత్య
రతుఁడవు, నీవు నిర్మలయశోనిధివి.
రామ! నీ యంతటిరాజు గల్గియును
నేము రాక్షసబాధ నిట గుందఁదగునె?
వ్రతిని రక్షించిన రాజుకుఁ గలుగు
నతని పుణ్యమున నాలవపాలు; గాన,
యీ తటి దైత్యులనెల్ల ఖండించి
మా తపోవ్రతములు మైత్రి నిండింపు;
సొరిది నీ శరణంబు సొచ్చితి."మనిన
శరణాగతత్రాణచరితుండు గాన
యా యాశ్రమమ్మునయందుండు మునుల
కాయతమతి రాముఁడభయమ్ములిచ్చి:
"మీ యనుగ్రహమున మేటిరక్కసుల,
దాయల ఖండింతుఁదలఁకకు."దనుచు

సుతీక్ష్ణాశ్రమాదిగమనము

వారి వీడ్కొని ఘోరవనసీమ దూరి
యారూఢమతి సుతీక్ష్ణాశ్రమంబునకు
వచ్చి యమ్మునిచంద్రు వలగొని పేరు
గ్రుచ్చి సద్భక్తి నెక్కొన మ్రొక్కుటయును
[1]వారలఁ దోడ్కొనివచ్చి సుతీక్ష్ణుఁ
డా రాముఁబూజించి యక్కునఁజేర్చి:
"యనఘాత్మ! చిత్రకూటాద్రికి నీవు
మునివృత్తి వల్కలంబులు గట్టి వచ్చి
యునికి యాకర్ణించి యుల్లంబులందుఁ
గొనకొని నీ రాకఁగోరుచు[2]ండుదుము;
నీవు విచ్చేసితి; నినుఁజూడఁగంటి;
మే విధంబున నింక నేము ధన్యులము.
ఆయతభుజసత్త్వులైన రాక్షసులు
మా యాశ్రమంబులున్మత్తులై చొచ్చి
హోమవేదులగల్చి యూపముల్ గూల్చి
సోమపానము గ్రోలి సురలఁబోఁద్రోలి
తపములు సెఱిచి పాదపములు విఱిచి
జపమాలికలు ద్రెంచి శాటికల్ సించి
ఫలములు దుల్చి పుష్పములెల్లరాల్చి
కొలఁకులు[3]డాసి [4]దిక్కులు గాసిసేసి
పెక్కండ్రమునులఁజంపిరి దురాత్మకులు
దిక్కులే;దిప్పాటు దీర్పవే దేవ!

1.వారల దీవించి వలనొప్ప నతఁడు – గారవం బలరారఁ గౌఁగిటఁజేర్చి, యారూఢమతితోడ నర్థి సుతీక్ష్ణుఁ– డా రాముఁగొనిపోయి యలరిపూజించి, యనఘాత్మ... 2.నుండ. 3. గలఁచి. 4. పెక్కులు.

యేచినదనుజుల నేము గోపించి
చూచిన నీఱుగాఁజూడ[1]ఁజాలుదుము.
నెలకొని మహిమీఁద నీయట్టి రాజు
గలుగుటఁజేసి యెక్కడ నల్గ మేము.
కావున దుష్టరాక్షసుల మర్దించి
నీవు మా తపములు నిష్ఠఁబాలింపు."
మనిన రాముఁడు:"రాక్షసాధీశ్వరులను
ననిలోనఁజంపెద."నని యూఱడించి
శరభంగునాశ్రమస్థలమున మునుల
కిరవొంద నభయంబు లిచ్చుట [2]దెలిపి
రక్కసులను జంప[3]రాముండు ప్రతిన
లక్కజంబుగఁ బట్టి యా రాత్రి గడవ
మఱునాఁడు వెక్కండ్రుమౌనులు వచ్చి
మఱి తమతమ యాశ్రమములకై పిలువ
దిననాథకులుఁడు సుతీక్ష్ణ వీడ్కొనుచు
మునులపుణ్యాశ్రమంబులు సూడఁగోరి
చనుచోట రఘురాము జానకి సూచి:
"యనఘ!రాజ్యము మాని యడవికి వచ్చి
[4]సముచితవృత్తిమై జడలును వల్క
లములు ధరించి మెలంగుచు నుఱక
యసురులపై నీకు నలుగ నేమిటికి?
పొసఁగ వీ మాటలు బుద్ధిఁజింతింప.
మునులతో"రాక్షసముఖ్యులఁద్రుంతు."
నని యూఱడించినయంతనుండియును
గలఁగుచున్నది మది కాకుత్స్థతిలక!
వలవ దీ తెఱఁగులు; వర్జింప[5]వలయుఁ.
బ్రాణులఁజంపఁబాపము[6]రాదె; తొల్లి
ప్రాణేశ! యొక ముని బహుతపోనిష్ఠ
నుండుచో భటరూపయుక్తుడై యింద్రుఁ
డొండుఖడ్గము మౌనియొద్ద దాఁచుచును
"ఇదె పోయివచ్చెద."నే నని చనియె.
దదనంతరమున నాతఁడు ఖడ్గమంది
యూరకుండక తీవ లొకట వృక్షములు
సారె[7]ద్రుంచుచును హింసారతుండగుచు
జడమతియై తపశ్చర్యకుఁ బాసి
కడపట నతఁడు దుర్గతిఁగూలెఁ;గాన
దపమేడ? మఱి రాజధర్మంబు లేడ?
విపులాయుధము [8]లేడ? విడువవే దేవ!"
యనవుడు విని నవ్వి యధిపతి సీతఁ
గనుఁగొని: "[9]యిట్లొట గలదు.నీ పలుకు
క్షత్రధర్మము గాదు; సాధ్వి! నా వలని
మైత్రిఁబల్కెదవు నా మతమెఱింగియును.
[10]తరుణి! యుత్తమరాజధర్మైకపరులు
శరచాపములు వూని చరియించుటెల్ల
శరణాగతులఁ గావఁ జర్చించికాదె?
పరికింప[11]వేల యీ పరమధర్మంబు?
నమ్మహామునులతో నాడిన ప్రతిన
నెమ్మెయిఁగావింతు; నిదియ నిశ్చయము
విడుతుఁబ్రాణమునైన; విడుతు నిన్నైన;
విడుతుఁదమ్మునినైన; విడుతునే ప్రతిన?"

1. నోపు. 2.ఁజేసి. 3.ప్రతినలు వలికి- యక్కడ సుఖగోష్ఠి నా రాత్రి దీర్చి (నిలిచె). 4.సమచిత్తవృత్తిని. 5.వయ్య. 6.గాదె. 7.ఖండించి. 8.లేల. 9.యిట్లెడగాదు, విప్రమార్గంబు. 10.ధరణి నుత్తమ. 11.వెయ్యేల పరమధర్మములు.

ననిన నూరకయుండె నవనిజ యపుడు;
విని లక్ష్మణుఁడు సాలవిస్మయంబందె.
నటమీఁద నొక్కొక్క యాశ్రమంబునను
పటుధర్మనిధి రామభద్రుఁడు ప్రీతి
[1]మూఁడేసినెలలు నిమ్ముల[2]నాల్గునెలలుఁ
బోఁడిమి నిలుచుచుఁబుణ్యాశ్రమముల
ధీయుక్తిఁజూచుచుఁ దెరువున యోజ
నాయతంబైన మహాతటాకంబుఁ
గని గీతవాద్యమంగళ నినాదములు
దనర నయ్యుదకమధ్యమున[3]
మ్రోయుటయుఁ
గదుఁజోద్యపడి తటాకము సేరి దాని
కడ ధర్మభృతుఁడుండఁగని చేరి మ్రొక్కి:
"యిదియేమి? మునినాథ! యీ తటాకమున
నుదకంబులో ఘోషముబ్బుచున్నదియుఁ
గదుఁజిత్ర."మనుడు రాఘవుఁజూచి పలికె
నడరెడు వేడుక నా ధర్మ[4]భృతుఁడు:
"కదలక మును మాందకర్ణి యన్మౌని
యుదకమధ్యంబున నురునిష్ఠ నిలిచి
యెనసిన మహిమ ననేక వర్షములు
తనియక యత్యుగ్ర తపమాచరింప
నా తపంబునకు నింద్రాదిదేవతలు
భీతిల్లి మునిపతిపెంపెల్లఁ [5]గలఁప
నమ్ముని కడ కేవు రప్సరఃస్త్రీల
నిమ్ములఁ బుత్తేర నేతెంచి వార
లతనికి భార్యలై యంబుమధ్యమున
నతఁడు నిర్మించిన [6]హైమసౌధముల
మునినాథుముందట ముదమొప్పనిలిచి
యనురక్తి వా రిప్పు డాడుచున్నార.
లదిగాన కొలను పంచాప్సరంబయ్యె;
నిది వారి బహువాద్యహృద్యశబ్దమ్ము."
లన విని రఘురాముఁ డతిభక్తితోడ
ఘనపుణ్యుఁడగు మాందకర్ణికిఁమ్రొక్కి
మఱియు మహాటవీమార్గంబునందు
నెఱసిన కడిమిమై నెఱి నేఁగునపుడు
మునులకు మ్రొక్కుచు, మును లున్న పుణ్య
వనులకుఁ జొక్కుచు, వనజకహ్లార
సరసులఁ దేలుచు, సత్కథాలాప
సరణులఁ[7]గ్రోలుచుఁ జల్లనిగాలి
రాకలఁ బొగడుచు, రణితఝిల్లికల
జోకలఁ దెగడుచు, శుక మయూరాది
ఖగములఁ బట్టుచుఁ, గరివరాహాది
మృగములఁ గొట్టుచుఁ, మేఘాస్త్రమేసి
[8]తాపంబు లడఁచుచుఁ,దముఁజూచువారి
[9]పాపంబు లుడుపుచుఁ,బరువంపులతలఁ
బువ్వులు సిదుముచుఁ,బొదలుతుమ్మెదల
నవ్వలఁగదుముచు, నభమంటఁ దాఁకు
శైలంబు లెక్కుచు, జానకి[10]యలయ
మేలంబు దక్కుచు, మృదుగతి గుహల
మెల్లనఁ దార్పుచు, మెలఁతకు నెక్కు
డల్లన నేర్పుచు, నచటి చెంచెతల

1. పదియువాసరములు పదునేనుదినము – లదిగాక నెలనెల యట రెండు నెలలు మూడేసి నెలలు... 2.నాఱు. 3.మించుటయు. 4.రతుఁడు. 5.గలఁగ. 6.యమల. 7.నానుచు. 8.దపముల నడఁచు. 9.భవముల నుడు. 10.యలర.

బీరముల్ మెచ్చుచు, భేదింపరాని
యీరముల్ సొచ్చుచు, నినరశ్మి లేని
కోనలఁగానలఁ గ్రుమ్మరు, చిట్లు
[1]జానకి దాను లక్ష్మణుఁడుఁగొన్నేండ్లు
పుణ్యతీర్థంబులుఁ బుణ్యవాహినులుఁ
బుణ్యతపోవనభూములు గలయఁ
దిరుగుచుఁ బదియేండ్లు దీరినపిదప
మరలి సుతీక్ష్ణాశ్రమమునకు మఱియు
వచ్చి [2]యమ్మౌనిక్రేవను గొన్నినాళ్లు
మచ్చిక నుండి రామక్షితీశ్వరుఁడు
ఒకనాఁడు ఘను నగస్త్యునిఁజూడఁగోరి
యకలంకభక్తి సంయమి కిట్టులనియె.

అగస్త్యవృత్తాంతము

"[3]నిందు నగస్త్యమునీశ్వరుఁడుండు
నందు;[4]రెందొక్కొ తదాశ్రమభూమి
తెలుపవే."యనిన సుతీక్ష్ణుండు గుఱుతు
లలవడఁ దన్మార్గమంతయుఁ దెలిపి
దీవించి యనుప గాదిలితమ్ముతోడ
దేవితో దక్షిణదిక్కుకై నడచి
చనిచని నాల్గుయోజనములు గడచి
వనములు శైలముల్ వాహినుల్ పెక్కు
గనుఁగొంచు నేఁగి యగస్త్యానుజన్మ
ననఘాశ్రమంబున కరిగి సంప్రీతి
నా యతీశ్వరచంద్రు నడుగుల కెఱఁగి
యా యాశ్రమంబున నా రాత్రి నిలిచి
మునితోడ సుఖగోష్ఠి మొగిఁ[5]జేయుచుండి
యినకులాధీశ్వరుం డిట్లని పలికె.
"నయ్య! యగస్త్యమహాముని తొల్లి
యియ్యెడ వాతాపి నెబ్బంగిఁజంపె?"
ననిన నమ్మునిచంద్రుఁడారామచంద్రుఁ
గనుఁగొని యా పుణ్యకథసెప్పఁదొడఁగె.
"నురు[6]తాపి వాతాపియును నిల్వలుండు
ధరణిపై నిర్వురుద్దండ రాక్షసులు
గల;రందు వాతాపి ఘనమేషమూర్తి
[7]యిల నిల్వలుఁడు నొక్క ఋషియునై నిలిచి
యిచ్చటఁబెనుత్రోవ కెదురేఁగి మిగులఁ
దచ్చనఁదమయింటఁ దద్దినంబనుచు
మునుల నిమంత్రించి ముదమొప్ప దెచ్చి
యెనయ నమ్మేషంబు నేర్పడఁజంపి
ప్రీతిఁ గూరలు సేసిపెట్టి [8]భుజింప
"వాతాపి ర."మ్మని వడిఁ బేరఁజీఱఁ
దడయక యపుడు వాతాపి యమ్మునుల
కడుపులు ప్రయ్య నగ్గలికతో వెడలు.
నీ రీతి మునుల ననేకులఁ జంపి
యా రాక్షసాధము లడరియుండుదురు.
కొనకొని యొకనాఁడు కుంభసంభవుడు
చనుదేరఁ గపటభోజన మొప్పఁబెట్టి
వాతాపిఁబిల్వ నిల్వలుఁజూచి నగుచు:
"వాతాపి[9]యెందుండి వచ్చు! జీర్ణించె."

---

1. జానకీజాని. 2.యమ్ముని చంద్రువద్దఁగొన్నాళ్లు. 3.నందు. 4.బోవలయు. 5.జెల్లుచుండ - ని. 6.శక్తి. 7.నిలువ నిల్వలుఁడును నియతితో. 8.కుడ్చుటయు. 9.యిఁకనెట్లు.

నని యగస్త్యుడు వల్క నా యిల్వలుండు
కనలి[1]రాక్షసుఁడయికదియ వచ్చుటయుఁ
గలశసంభవుఁడు హుంకారమాత్రమున
బలియు నిల్వలు బిట్టు భస్మీకరించి
మునులకునెల్లఁ బ్రమోదంబు సేసె.
విను మదియునుఁగాక వింధ్యంబడంచె;
సరి[2]గాఁగ దక్షిణాశాస్థలి నిలిచె.
నరుదుగా నంబుధి నాపోశనించెఁ;
బెనుబాముగాఁగ శపించె నానహుషు.
మునిమాత్రుఁడే పుణ్యమూర్తి కుంభజుఁడు
మునివేషమున నున్న ముక్కంటిగాక!"
యన విని రఘురాముఁడానందమంది
మఱునాఁడు మునిపతి మార్గంబు సూపి
తెఱఁగొప్పఁబూజించి దీవింప వెడలి
చనిచని యొక్కయోజనముత్తరించి
పనస, దాడిమ, శమీ, బదరికాశ్వత్థ,
సాల, ప్రియాళు, రసాల, తమాల,
మాలూర, ఖర్జూర, మందార [3]తరుల,
తరులఁగ్రిక్కిరిసిన తావిక్రొవ్విరుల,
విరుల తేనియలాని వెలయుతుమ్మెదల,
మెదలనింపగునట్టి మేటిపూఁబొదల,
పొదలలోఁబగ లేక పొదలుమృగముల,
కలకంఠకలకుహూకార నాదముల,
విలసిల్లు బహుశాస్త్ర వేదనాదముల,
[4]పొలుచుననేక తపోవినోదముల
కలిమి దీపించునగస్త్యునాశ్రమముఁ

అగస్త్యాశ్రమగమనము

గనుఁగవవిందుగాఁగాంచి యందొక్క
మునిచేతఁదమరాక [5]మున్నెఱింగించి
[6]చని చొచ్చి మునిపతిచరణపద్మముల
కనురాగమున మ్రొక్క నక్కునఁజేర్చి
దీవించి వేవేల తెఱఁగుల భక్తి
భావించి సంతుష్టిపరులఁ గావించి:
"యోరామ! శుభనామ! యుత్పలశ్యామ!
క్రూరదానవభీమ! గుణధామ! నీవు
మునులభాగ్యమ్మున మునివృత్తిఁ[7]దాల్చి
వనములఁ[8]దపసివై వర్తింప వచ్చి
'దనుజులఁజంపెదఁ దలఁకకుఁడింక.'
నని ప్రీతి మునులకు నభయంబు లిచ్చి
కరుణించి తన విని కాకుత్స్థతిలక!
పరమసంతోషసంపన్నుఁడ నైతి."
నని యర్థిఁబూజించి యతులదివ్యాస్త్ర
ఘనశస్త్రకోదండ కవచాదు లిచ్చె.
నిచ్చినఁ గైకొని యినకులాధీశుఁ
డచ్చట సుఖగోష్ఠి నా రాత్రి నిలిచె.
మఱునాఁడు సంధ్యాసమాధులు దీర్చి
పరమాత్ముఁ డమ్మునిపతికి మ్రొక్కంగ
దీవించి పూజించి తెఱఁ గొప్ప రామ
దేవుని వీక్షించి ధీమంతుఁడైన
ఘటసంభవుఁడు భావికార్య మూహించి
పటువాక్యముల రామభద్రుతో ననియె.

1. రక్కసుఁడయికదియ. 2.గాక. 3.వకుళ. 4.చెలఁగుచుఁగిన్నరసిద్ధగానముల. 5.ముని కెఱిఁ 6.చనఁజొచ్చి. 7.మోచి. 8.వర్తింపవచ్చినావర్థి.

"శ్రీరామ! గోదావరీసరిత్పుణ్య
వారి శీతలగంధవాహకుమార
ఘటితనర్తనవనాంగణలతానటికి
జటికృతపూజధూర్జటికి నాపంచ
వటికిఁబో."మ్మన రఘువర్యుఁడచ్చటికి
ఘటసూతి వీడ్కొని కదలిపోవుచును

జటాయుదర్శనము

నడుత్రోవ నొకపక్షినాథుని ఱెక్క
లుడివోని కులగిరియో యనుదానిఁ
గని దైత్యుఁడనుబుద్ధిఁగదిసి:"నీవెవ్వ?"
డనుటయు ముదమందియా పక్షి వలికె:
"గరుడాగ్రజాతుండు కశ్యపతనయుఁ
డరుణసారథియైన యరుణుండు ఘనుఁడు
మా తండ్రి;మఱియు సంపాతి మాయన్న;
మీ తండ్రిసఖుఁడఁ జుమీ యేను రామ!
యితరుఁడఁగాను; మీ హితకార్యపరుఁడ
నతులసాహసుఁడ, జటాయువన్వాఁడ;
నీ వనంబును నసురేంద్రసేవితము;
కావున వైదేహిఁ గావు; మేమఱకు."
మనవుడు దశరథునట్లకా నతని
మనమున యోజించి మైత్రిఁబూజించి

పంచవటీప్రవేశము

యట పంచవటి కేఁగి యందున్న మునులఁ
బటుతపోధనుల సంభావించి మ్రొక్కి
కరమర్థి వారు సత్కారముల్ సేయ
ధరణీతనయఁజూచి తమ్మునిఁజూచి:
"పొలుపొంద నెందును బుణ్యాశ్రమములు
గలయఁబెక్కులు వొడఁగందుముగాని
యీ గౌతమీగంగ యీ సరోవరము
లీ గిరు లీ తరు లీ యాశ్రమములు
నెందునుఁబొడఁగంటిమే;[1]యిట[2]మీఁద
నిందుండుదము మన[3]మింపొంద."ననుచు
నానందమునఁబొంది యందున్నమునుల
యానతి గైకొని యా ప్రొద్దె కడఁగి
తాను సౌమిత్రియుఁ[4] దగఁబర్ణశాల
నూనినక్రమముతో నొప్పారఁగట్టి
తమ్ముఁడుఁదానును దానిఁబూజించి
యమ్మహీసుతఁగూడి యనురాగ మెసగ
నా పర్ణశాలయం దాఱుమాసములు
దీపించుపేర్మి వర్తింపుచు నుండె.

హేమంతవర్ణనము

నంత నీహారధరాక్రాంత దశ ది
శాంతమై హేమంత మవనిఁబర్వుటయు
వేకువ నొకనాఁడు వెలఁదియుఁదానుఁ
దేకువ గౌతమిఁ దీర్థమాడంగఁ
[5]జనుచోట రాముఁడు సౌమిత్రిఁజూచి:
"కనుఁగొంటివే శీతకాలంబు మహిమ!

1.యిలమీఁద. 2.గ్రింద. 3.మీ పొంత. 4.తగుపర్ణ. 5.జనుచు రాముఁడు మైత్రి.

దెసలెల్లఁజలికి భీతిలి వెలిపట్టు
ముసుఁగు వెట్టినయట్లు ముంచె హిమంబు.
హేమంత మనుమేఘ మెల్లెడఁ[1]బర్వి
[2]వ్రామిగా వడగండ్లు వర్షించె ననఁగఁ
గురిసిన పెనుమంచు గుంభిని యెల్ల
నెరసి యొప్పారె ఘనీభవించుచును.
ఉర్విపై నా మంచు నొక్కొకచోట
దూర్వాంకురంబులతుదలఁజూచితివె?
పచ్చ[3]మిన్నసలాకపొజుపై వేడ్కఁ
గ్రుచ్చినముత్యాల [4]క్రోవలై యొప్పెఁ.
గాముసమ్మోహన కాండంబు లనఁగ,
హైమంతవాయువు [5]లలవుమై సోఁక
వెఱపున వణఁకెడు విరహిణు లనఁగఁ
దెఱఁగొప్పఁగదలు పూఁదీగ లీక్షింపు.
మంచునఁదారుతామరలు కన్నీరు
ముంచినవిరహులమోములఁగేరుఁ.
బొదిగొన్నయకరువుల్ పొట్టుగా మీఁదఁ
గదలు తేఁటులు పొగల్గాఁ జలిగొన్న
కొలనుదేవతలకుఁగుంపట్లువోలె
విలసిల్లుకెందమ్మివిరులఁజూచితివె?
అడవియేనుఁగులు నీ రాన నీ నదికి
దుడిదుడి వచ్చి తత్తోయంబుఁదొడికి
నడిఁకి గిఱ్ఱనుచుఁ దుండములు వేవేగ
ముడిచి పాఱెడిని తమ్ముఁడ! విలోకింపు.
మిట్టికాలంబున నే నున్నయట్లు
పట్టంబు నా మీఁది భక్తిమై మాని
నారచీరలు జడల్ నవ[6]యుచుఁదాల్చి
నా రాకఁగోరుచున్న మహామహుండు
పరమపావనుఁడు సౌభ్రాత్రభావనుఁడు
వరపితృవాక్య మద్వాక్య తత్పరుఁడు
చిరకీర్తినిరతుఁడాశ్రిత [7]లాభరతుఁడు
భరతుఁడు షఃకాలపరిచితి నెట్లు
స్నానంబుసేయునో సరయువులోన?
మౌనియై యెట్లొకో మహిఁబవ్వళించు?
నా తండ్రిసత్యంబు నా పూన్కి యతని
చేత నెంతయుఁబ్రకాశించె లోకముల.
నే తల్లిపంపున నెల్ల సంయముల
చేత దీవనలు గాంచితి నేను వేడ్క
నట్టికైకను నొవ్వనాడునో తెలియ!
దట్టేల గావించు ననఘాత్ముఁడతఁడు
పట్టంబుఁదొలఁగి తాపసినైతి నేను;
పట్టంబు గలిగి తాపసి యయ్యె నతఁడు
అన్నదమ్ములపాడి యా పుణ్యుఁజూచి
యెన్న నెవ్వరికైన నిఁక నేర్వవలయు.
నట్టి యా భరతుని ననుఁగుఁదల్లులను
జుట్టాల నెన్నఁడు సూతుమో?
మనము"
అని వారిఁదలఁపుచు ననివారితముగఁ
దని వారునిష్ఠ గౌతమివారిఁ గ్రుంకి
యినునకు నర్ఘ్యంబు లెత్తి గాయత్రి
పనుగొని యజియించి బ్రహ్మయజ్ఞంబు
తమ్ముఁడుఁదాను సీతయుఁ బర్ణశాల
కిమ్మెయిఁ జనుదెంచి హితగోష్ఠినుండె.

1. నిండి. 2.వామి. 3.మన్నసలార. 4.కోపులై. 5.లతికమై. 6.తమై. 7.లోక.

[1]జంబుమాలి వృత్తాంతము

నొకనాఁడు లక్ష్మణుండుదయకాలమున
నకలంక చిత్తుఁడై యన్నకు మ్రొక్కి
కందమూలఫలాదికములు దెచ్చుటకు
నందంద వనముల నరయుచు నరిగి
యున్నతంబగుచున్న యొక గిరిఁగాంచి
మిన్నక యచ్చోట మెలఁగుచున్నంత:
మహియెల్ల దేదీప్యమానమై వెలుఁగ
నహిమాంశుకల్పితంబగు ఖడ్గమొకటి
భీషణ జలదగంభీర ఘోషంబు
[2]ఘోషించి,యిది యేమొకోయనఁబలికె.
"నందుకొ మ్మింక దైత్యాధీశతనయ!
పొందుగా నీ తపంబునకుఁ దామెచ్చి
భానుండు వనిచె నీ పగ నీఁగ నన్ను;
[3]మానుగఁగొను."మన్న మఱివాఁడువల్కె.
[4]"మెల్లనె తా వచ్చి మెచ్చి నా కీక
యొల్లఁబోకలు సేసె; నొల్లఁ[5]బో నిన్ను;
నలఘుతపంబెల్ల[6]నాఱడి, గలసె;
వలసినకడ కేఁగు వనజాప్తహేతి."
యని పల్కి తొల్లింటియచలసమాధిఁ
దనరఁగనుండె.[7]నంతట లక్ష్మణుండు
విపులాద్భుతమునొంది వెస దానిఁజూచి
యుపమతో డగ్గఱి యొడిసి[8]చేపట్టి
నిపుణుఁడై పరికించి నృపకుమారుండు
"తపసుల కెల్ల నాధారమైనట్టి
ఫలవృక్షములుద్రుంపఁబాడిగా."దనుచు
గలయఁగ్రుమ్మరుచునగ్గలిక [9]నొక్కెడను
విలసిల్లునొకగొప్పవెదురుజొంపంబు
మలసి ఖండింపఁదన్మధ్యభాగమునఁ
దెగి యొక్కమౌని మేదినిఁగూలుటయును
నిగుడెడుమూర్ఛ మునింగి సౌమిత్రి
యట గొంతసేపున కల్లనఁదెలిసి:
"కటకటా! సకలలోకములు నిందింప
బ్రాహ్మణుఁజంపితిఁబరికింపలేక;
బ్రహ్మహత్యాదోషభరితుండ నైతి.
నే నేలవచ్చితి నింతదవ్వులకు?
నేనేల యీ ఖడ్గ మిట్లు గైకొంటి?
ననుపమధర్మాత్ముఁడగురామచంద్రు
ననుజుఁడ నగు నాకు నధికపాపంబు
సమకూడె; నీ మునీశ్వరుఁడెవ్వఁడొక్కొ?
సమయఁజేసితి; నింక జానకీవిభుఁడు
విని నన్ను నేమని విడనాడునొక్కొ?
పెనుపేది మునులు శపింతురో పట్టి?
చెప్పకుండఁగ రాదు; చెప్పకపోదు;
తప్పెఁగార్య!"మటంచు"దైవమా!"యనుచు
నడలుచు నల్లన నడుగులు వడఁక
సుడివడి బ్రమయుచుఁజొప్పుదప్పుచును

1. జంబుమాలివృత్తాంతము వాల్మీకి రామాయణమున లేదు; భాస్కరరామాయణమునఁ గలదు.
2.ఘోషించుచునువచ్చి కోయని (యనఁ)బలికె. 3.మానకకొను. 4.తెల్లమిగాఁగాంచి తెచ్చి. 5.నే
6.నవనిపైఁ. 7.నత్తఱి. 8.రాఁదిగిచి. 9.మైనచట.

నడతెంచి:"దశరథునకు గురు[1]భక్తుఁ
బడనేసి చంపినపాపంబు వచ్చెఁ
దండ్రికివలెనె నందనునకుఁగలిగె
నంద్రు భూజనులెల్ల."నని తల్లడిలుచుఁ
దమయన్నఁజేరి గద్గదకంఠుఁడగుచుఁ
గ్రమమేది వడఁకుచుఁగడఁగి మ్రొక్కుటయు
ననుజుని నెత్తి యొయ్యనఁగౌఁగిలించి
కనుఁగవ నీరు గ్రక్కనఁజేతఁ దుడిచి
యనుకంపమదిఁబర్వ ననియె రాఘవుఁడు
"అనఘ!నేఁగలుగ నీ కడల నేమిటికి?
ధర్మవర్తనుఁడ;వు[2]దార [3]శీలుఁడవు;
నిర్మలాత్మకుఁడవు; నీతిమంతుఁడవు;
దశరథక్ష్మాపాలతనయమాన్యుఁడవు;
పశుపతివిక్రమప్రకటశౌర్యుఁడవు;
నన్న! నీ మొగమేల యటు సిన్నవోయి
యున్నది;యేర్పడ నొగిఁజెప్పు."మనిన
జయశాలియైనలక్ష్మణుఁ డిట్టులనియె.
"భయనివారణ! నీదు పంపునఁబోయి
వన[4]మూలఫలములు వల[5]యునన్నియును
గొని యేను మెలఁగుచోఁగ్రూరఖడ్గంబు
ఒక్కటి[6]మింటరా నొడిసి చేపట్టి
వెక్కసమగు నొక్క వెదురుజొంపంబు
నఱకితి; దాన నున్నతుఁ డొక్కమౌని
యొఱలుచు ధరఁగూలె[7]నుగ్రుఁడోయనగ
నా నేరమికిఁగుంది నరనాథచంద్ర!
రా నేరకుండియు రా నేరవలసె."
ననవుడు రఘురాముఁడాశ్చర్యమంది
యొనరఁగార్యము మది నూహించుచుండె.
నంత నక్కడిమును [8]లందఱుఁగూడి:
"యెంతయు నీ తెఱంగెఱిఁగింత."మనుచుఁ
జనుదెంచి రఘురామచంద్రు దీవించి
ఘనతరమృదువాక్య గరిమ నిట్లనిరి:
"అఖిలేశ!వినుము,నీ యనుజన్ముఁడిప్పు
డఖిలలోకద్రోహియైన రావణుని
చెలియలికొడుకు నేచినజంబుఁడనెడు
తులువ నిర్జించె; నే దోషంబు లేదు;
మునులెల్ల సంతసంబునఁబొంది రధిప!'
యనవుడు రఘురాముఁడనియె మౌనులకు
"నే వేల్పుఁగొల్చి వాఁ డిట్టితపంబుఁ
గావించె; ఖడ్గమెక్కడనుండి వచ్చె?
నంతయునెఱిఁగింపుఁ."డనిన నా భూమి
కాంతునితో మునిగ్రామణులనిరి:
"తొల్లి దశాస్యుండు దోర్బలశక్తి
నెల్లదిక్కులు గెల్వ[9] నేఁగుచో మదిని
[10]ఒరుల నమ్మఁగలేక సోదరిమగని
నురుపరాక్రముని విద్యుజ్జిహ్వుఁబిలిచి,
మన్నించి;"లంక యేమఱుకుమీ!"యనుచు
సన్నుతిఁగావుంచి చనియె. నంతటను,
"ఏను మాయలు నేర్చి యీ దశకంఠు
రా నీక లంకాపురంబుఁగైకొందు."

1.పుత్రు. 2.దాన. 3.శూరుఁ. 4.ముల. 5.సి. 6.మిడిసి. 7.నుగ్రవేగమున. 8.లాతెఱంగెల్లఁ, గొంత నిరీక్షించి కూడి యందఱును. 9.నెచ్చోట. 10.సొరిది.

ననుచు విద్యుజ్జిహ్వుఁ[1]డంతఁబాతాళ
మున కేఁగి రాక్షసముఖ్యులదండ
మహితమాయోపాయమంత్రవాదములు
గ్రహవాద,ఖిలవాద,గారుడక్రియలు
విషవాద,రసవాద,కృతకృత్యములుఁ
దృషదీరఁగా నేర్చి ధీరుఁడై మఱియుఁ
బాయక వారిచే బహుళంబులైన
మాయలు నేర్చుచు మదవృత్తినుండ;
నచ్చట రావణుం డఖిలదిక్పతుల
విచ్చలవిడి గెల్చి వెస లంకఁజొచ్చి
[2]కనలి విద్యుజ్జిహ్వుకథలెల్లఁదెలిసి
కనుఁగవలను నిప్పుకలు నివ్వటిల్ల:
"నా యాజ్ఞ నుండక నలిరేఁగి వీఁడు
పోయి మాయలు నేర్వఁబోవుఁగాకేమి?
మాయలన్నియు నేఁడు మాయమైపోవఁ
జేయుదు."నంచు నజేయుఁడైఁయరిగి
అస్మయనగరవాసాసురుల్ బెగడ
విస్మయకోపుఁడై వెస హేతిఁబెఱికి
"మఱఁది! నా చెలియలిమగఁడీతఁ."డనక
తఱిమి విద్యుజ్జిహ్వుతలఁ ద్రెవ్వనేసి
క్రమ్మఱ వేగ లంకకు నేఁగుదెంచి
"ర."మ్మని చెలియ శూర్పణఖ నూరార్చి
[3]యనియె:"నీ విచ్ఛావిహారిణి వగుచు
మనమున నీకు సమ్మతమైనపురుషుఁ
బొందుచు వెఱవక పూని లోకముల
యందుఁజరింపు,పొ."మ్మనిన నార్నెలల
గర్భిణియై యున్న కతనఁ బైనెలలు
నిర్భరగతి నిండ నెలఁతుక గాంచెఁ
జటులోగ్రబలుఁడైన జంబుకుమారు.
నటవాఁడు వెద్దయై యా తల్లిచేతఁ
దన జనకుని చావు దప్పక తెలియ
విని తండ్రిపగ దీర్ప వెరవు చింతించి:
"బ్రహ్మనుగూర్చి తపంబు సేసినను
బ్రహ్మవరంబీఁడు; భవునిఁగొల్చినను
అతనిభక్తుఁడుగాన యలుగఁడాతనికి;
నతులితగతి విష్ణు నర్థింతునేనిఁ
జాల నాతఁడుమెచ్చి చనుదెంచి వరము
పాలించు టెపుడు! నా పగదీఱుటెప్పు!
డరయఁద్రిమూర్తులౌహరిహరబ్రహ్మ
లరవిందహితరూపమై యుందురంద్రు.
కావున, రవిఁగూర్చి ఘననిష్ఠఁదపముఁ
గావించి మెప్పించి కదనరంగమున
దనుజనాయకుఁడైన దశకంఠుఁద్రుంతు.
నని యెంచి తపము సేయఁదొడంగె.నంత;
వనరుహాప్తుఁడు మెచ్చి వరఖడ్గ మొకటి
పనిచె దానవునకుఁ బగనీఁగుటకును.
దానిఁగైకొనఁడయ్యె దర్పాంధుఁ[4]డగుచు
నా నిమిత్తమున నీ యనుజున కబ్బె
నా హేతి. యటుగాక యసురచేఁబడిన
సాహసంబున నేఁచు జగములన్నియును
దైవకృతంబున దైత్యుండు [5]వొలిసె.
నీ విచారంబేల యినవంశతిలక!
కలన రావణుగెల్చెఁగార్తవీర్యుండు;
చలమొప్ప నాతనిఁజంపె భార్గవుఁడు;

1. డంతఁబాతా. 2.ఘనత. 3.అనయంబు స్వేచ్ఛా. 4.డగుట. 5.గెడసె.

నట్టిభార్గవరాము ననిలోనఁబట్టి
కొట్టితి బీరంబుఁగ్రొవ్వును నణఁగ.
[1]నట్టి నీచే రావణాదిరాక్షసులు
గట్టిగా దురమునఁగడతేఱఁగలరు."
అనవుడు రఘురాముఁడాశ్చర్యమంది
వినతుఁడై మౌనుల వేడ్కతో ననిచె.

శూర్పణఖావృత్తాంతము

నంత శూర్పణఖ నిత్యము దెచ్చునట్లు
వింతగా నన్నంబు వివిధభక్ష్యములు
పొసఁగ నించినబోనపుట్టికఁగొనుచు
వెసవచ్చి తునిసిన వెదురుజొంపంబు
నడుమ ఖండంబులై నలిఁబడియున్న
కొడుకుఁగనుంగొని కుంభిని వ్రాలి
తెలిసి యా తునుకలు దృఢముగాఁగూర్చి
పలవించి పలవించి పడఁతి యిట్లనియె:
"నోకుమారకచంద్ర! యుచితమే నన్నుఁ
గైకొని చూడవు గన్నులు దెఱచి!
తగుమామ యనక ప్రతాప లంకేశుఁ
డగు రావణునిఁజంప నాత్మఁగోరినను
నీ కొనఁగూడునే! నేరవై తకట!
యా కార్తవీర్యుచే నణఁగెనే యతఁడు!
అనరణ్యుశా[2]పాగ్ని నణఁగెనే యతఁడు!
వనజసంభవుశాపవహ్నిచేఁదెగెనె!
నలకూబరునిచేత నలఁగెనే యతఁడు!
అల నందికోపానలార్చులఁ[3]దెగెనె!
శాండిల్యమౌనిరోషంబునఁజెడెనె!
ఒండేల: ధననాథుఁడుండెనే లంక!
బలవద్విరోధంబు పాడిగా దనెడు
పలుకు నెమ్మదిలోన భావింపవైతి?
ప్రాపింప దతనికిఁబంచత్వ మిపుడు.
'పాపీ చిరాయు.'వన్‌పలుకు వమ్మౌనె?
పగ వలదన్న నా పలుకు గైకొనక
తెగితి; రావణుఁడేల తెగును నీ చేత?
ధర్మదేవతమాట తల్లిమాటంద్రు.
నిర్మలాత్మక! విననేరవై తకట!
గంధర్వసురసిద్ధగణములు సెఱల
నంధులై యున్నార లసుర మీఱుదురె?
కోరి విద్యుజ్జిహ్వకులదీపకుండ,
భూరితపోనిధి! పుణ్యమానసుఁడ!
తపము[4]వండె ననంగఁదగ నీకు బుద్ధి
కపటించె; దైవంబుకత లేల యింకఁ?
బతిహీనఁ[5]నైనట్టి పాపాత్మురాల;
సుతునైనఁగన్నులఁజూడంగ నైనఁ
గొంతశోకము మానుఁ; గులముద్ధరించు
సంతతి ముఖ్యంబు సతులకు నందు."
రనియని శోకించి యక్కుమారకునిఁ
గనుఁగొని యగ్నిసంస్కారంబు సేసి
యనతిదూరంబున నచలసమాధిఁ
దనరుచునున్న పెద్దలఁ జేరఁబోయి:

1. రావణుండాదిగా రాక్షసవరులు – కావున నీచేతఁగడతేఱఁగలరు. 2.కోపాగ్ని. 3.బడెనె. 4.పండిననైన. 5.నేనెట్టి.

[1]"యోరి!కన్నులు మూసి యుడుగనినిష్ఠ
ఘోరతపంబుఁగైకొని సేయురీతిఁ
దలల మోపెఁడుజడల్ ధరియించి భూతి
యలఁది జన్నంబుల నందఱుఁగూడి
తొలఁగక మేఁకపోతుల మెడల్ విఱిచి
పొలుపార నుడికించి పొట్టల నింద
నెట్టన[2]భుజియించి నెఱిఁగళాసములు
గట్టి యేమియు నెఱుంగనియట్టులుండి
క్రొవ్వి నా శిశువును గుమతులై పట్టి
యెవ్విధిఁజంపితి? రెఱిఁగింపకున్నఁ
దాపసాధములార! తాపంబు దీర
వే పట్టిమ్రింగుదు విడువక మిమ్ము."
నని కహ కహ రావ మదర డగ్గఱిన
మునులెల్ల భీతిల్లి ముదిత కిట్లనిరి:
"విను శూర్పణఖ! మునివేషుఁడొక్కరుఁడు
సనుదెంచి నీ పుత్త్ర సమయంగఁజేసి
ఫలములు గొని యల్లపర్ణశాలకును
జలియింప కేఁగి యచ్చట నున్నవాఁడు.
ముక్కుమో[3]మేర్పడు మొగిఁగార్యమునకు;
దిక్కు గల్గితిగాన తెఱవ,యందరుగు."
మని చూపి చెప్పిన నా దుష్టబుద్ధి
గనలుచు నపుడు లక్ష్మణుఁడు [4]సన్నట్టి
యడుగులచొప్పున నరుగ నమ్మునులు
పొడమినభీతిచేఁ:"బులి నాకి విడిచెఁ;
దప్పక దీనికిఁ దగినట్టి బుద్ధి
సెప్పి పంపుదురింకఁ జెలఁగి రాఘవులు.
నాదట సకలదైత్యక్షయంబునకు
నాదికారణమిది." యని ముదంబంద
విధి బలవంతమై వెసఁద్రిప్పికొనుచు
నధిక వేగంబున నట గొనిపోవ
నత్తఱిఁ[5]దఱి వేచి యసురేశుచెలియ
లుత్తుంగనాసికం బుగ్రభాలంబు
గురువిలోచనములు గోరదౌడలును
బరపైనకడుపును బల్లవెంద్రుకలుఁ
దెఱనోరుఁగఱిమేను దీర్ఘజిహ్వయును
వెఱపైనరూపును విషమదృష్టియును
నరుదుగా ధరియించి యాఁడురూపమునఁ
గర ముగ్రముగ వచ్చు గరళమో యనఁగ
నొడిసి లోకములెల్ల నొగిమ్రింగఁగడఁగి
పొడమినయొక మహాభూతమో యనఁగఁ
దఱి[6]వేచి దైత్యసంతతి నాశకాల
మెఱిఁగి భూస్థలిఁదోచుమృత్యువో యనఁగ
నడుఁకక [7]వెస శూర్పణఖ యను నాతి
కడఁకతో రాముడగ్గఱఁ[8]జేర[9]వచ్చి
యిందీవరశ్యాము నినకోటిధాము
సౌందర్యజితకాము జగదభిరాము
రాము దైతేయవిరాము నీక్షించి
కామభూతము సోఁకఁగనుఁగొన రాక
తామసగుణ మేచి తన్ను లోకాభి
రామఁగాఁదలఁచి యారక్కసి నిక్కి

1.ఓర. 2.నమలియెండినకళా. 3.మేర్పడ ముని కార్యమునకు (మొనసినీకనిన). 4.డేఁగినట్టి. 5.వెసనేచి, నెసరేగి. 6.లేచి. 7.యట. 8.వచ్చిపలికె. 9.ఁబోయి.

తనమొద్దు మొగము నాతనిముద్దుమొగలీరి
తన మహోదరము నాతనితనూదరము
తన త[1]ప్పకన్ను లాతనిగొప్పకన్ను
లెన.'యంచుఁ'దన కితఁడే తగు.'నంచు
మొగము[2]చేఁటంతగా ముసిముసినగవు
లిగురింప రఘురాము నీక్షించి పలికె:
"శరచాపములు పూని చరియింపనేల
యరుదైనయడవుల నతివయు నీవు?
నీ వేషమున నుండ నేమిగారణము?
నీ వెవ్వఁడవు? మఱి నీకుఁబేరేమి?"
యనవుడు విని రాముఁడల్లన నవ్వి
దనుజకామినితోడఁ దగ నిట్టులనియె:
"రామాభిరామ! యోరామ! నా పేరు
రాముఁడు; దశరథరాజు మా తండ్రి;
యా పర్ణశాల నున్నతఁడు నా తమ్ముఁ;
డీ పద్మలోచన యిల్లాలు [3]సీత;
యేను[4]దండిరి వంప నీ యరణ్యములఁ
బూని చరింతుఁదపోవృత్తి[5]నిపుడు.
నీ వెవ్వరెలనాఁగ? నీకుఁ బేరేమి?
నీవేల వచ్చితి నేఁడు మాకడకు?
నీ విలాసంబును నీ వయోరూప
లావణ్యమును నింతులకు నెందుఁగలదు?"
నా విని యా శూర్పణఖ రాముఁజూచి
వావిరిఁబల్కె దుర్వారయై నిలిచి:
"ఆ విశ్రవసుకొడు కఖిలకంటకుఁడు
రావణుఁడుగ్రవిక్రమయశోధనుఁడు;
ఆ పటుసత్త్వుని యనుఁగుఁజెల్లెలను;
నా పేరు విను శూర్పణఖ యంద్రు దెలియ.
నీ రూపరేఖలన్నియు సరిచూచి
కూరిమి నీకు నాకును దగునంచు
గామించి వచ్చితిఁ;గడు నొప్పురూపు
గామించినప్పుడే కైకొననేర్తు;
నెందైనఁజననేర్తు; నే వస్తువైనఁ
బొందుగాఁదే నేర్తు; భోగింప నేర్తు;
నున్నదియేల? నా యొప్పు భావింపు;
నన్నుఁబాణిగ్రహణమ్ముఁగావింపు;
మిది కులగుణహీన; యిది వికృతాంగి;
యిది నీకు మఱి తగునే? యటుగాన
యీ మెలఁతుకఁబట్టి యిప్పుడే మ్రింగి
రామ! నీ కోరినరతి సల్ప నేర్తు."
[6]నని యది దనుఁజేర నా సీతఁదిగిచి
కొని రాఘవుఁడు దానికోర్కికి నవ్వి
కొంతహాస్యము సేయఁగోరి యా దనుజ
కాంతవికారంబు గనుఁగొని పలికె:
"నే నింతిగలవాఁడ; నిది నన్ను నమ్మి
పూని నాతో వనంబునకు నేతెంచెఁ;
దగిలి నీ కొప్పింపఁదగ దీ లతాంగిఁ;
బగగొనుసవతితోఁ బడఁజాల వీవు;
నీ నాతి లేకున్న నింతకమున్నె
యే నిన్నుఁగైకొందు; నిప్పుడేమాయె?
వాఁడె నా తమ్ముడు వర[7]సత్త్వధనుఁడు;
[8]వాఁడు నాకంటెను [9]వరరూపధరుఁడు

1.కప్పకన్ను. 2.చాటింత. 3.నాకు. 4.దండ్రివనుప. 5.మోచి. 6.అనవుడు. 7.తపో. 8.గా. 9.గడు.

తన కొక్కచక్కని తరలాయతాక్షి
ననుకూలవతిని నిత్యము గోరుఁ;గాన
నినుఁబొంద నాతఁడు నేర్చు[1]నీ వరుగు."
మనవుడు"నౌఁగాక."యని డాయఁబోయి
నెలకొని:"లక్ష్మణ!నిన్నుఁగామించి
కలయ వచ్చితి నన్నుఁగైకొను."మనుడు
నా రామునుద్యోగ మతఁడును దెలిసి
ధీరుఁడై దానితోఁదెఱఁగొప్పఁబలికె:
"మెలఁత! మా యన్నఁగామించితి తొలుతఁ
దలఁపున; నటుగాన తగదునిన్ బొంద.
సీత నిన్ బోలదు చెలువంబునందు;
నీ తరితీపును నీ మురిపంబు
భాతి నింకొకసారి పరికించెనేని
సీత నొల్లక నిన్నుఁజెందు రాఘవుఁడు;
రాము[2]నిఁబ్రార్థింపు;రమణి!పొ."మ్మనిన
సౌమిత్రిమాటలు సత్యంబులనుచుఁ
దామసి[3]తనరోఁత దలఁపక మఱియు
రామునికడ కేఁగి రతికిఁబ్రార్థింప
"వలవ; దాతనిఁబొందు వనిత! నీ."వనిన
జలజాక్షి మగుడి లక్ష్మణునిఁబ్రార్థింపఁ
దమ్ముఁడన్నను, నన్నదమ్మునిఁజూపఁ
ద్రిమ్మరి తనకోర్కి[4]తిరితీపులాడ
మఱియు మన్మథసూత్రమహిమచేఁదిరుగు
[5]వెఱబొమ్మయో యన వెస నడియాస
[6]విరసవర్తనలచే వెలఁది యిబ్బంగి
నిరువురిసన్నిధి కెడ దాఁకి తాఁకి.
వేసరి యన్యోన్య వి[7]రస [8]వాక్యముల
గాసిల్లి యెంతయుఁ గలుషించి పలికె:
"నోరిమానవులార! యొకపేదరాలిఁ
గారించు [9]గతి నన్నుఁగారింపదగునె?
యేను గోపించిన నింద్రాదిసురుల
నైనను మ్రింగుదు, నట మర్త్యులెంత?
పొదివి యీ యింతితో భువనంబులెల్లఁ
జదిపి మ్రింగెద."నని [10]సంరంభ మెసగ
నదియు మృత్యువుఁబోలె నట్టహాసంబు
పొదల దగ్గఱ [11]వచ్చుపూనిక సూచి:
"జానకి దలఁకెడు సౌమిత్రి; యింక
దీనిమేలము చాలు; దీని శిక్షింపు."
మనిరాఘవుఁడు వల్క[12]నపుడు
లక్ష్మణుఁడు
ఘనవిషజ్వాలోరగము పుట్టవెడలు
ననువున నొఱఁబాపి [13]యదరులు సెదరఁ
దనఖడ్గ మంకించి దానవురాలి
ముక్కును జెవులును మొద[14]లంటఁ[15]బట్టి
యొక్కటఁద్రెంచిన నుఱక రోఁజుచును
శృంగముల్ [16]వోయినజేగుఱుఁగొండ
భంగి రక్తము లొల్క భయమంది పాఱి
చని చతుర్దశసహస్రనిశాచరేంద్ర
[17]జనవిరాజిత జనస్థానంబు నైన

1.నందరుగు. 2.సన్నిధికినో. 3.మదిఁగొంత. 4.తీదీపులాడ, తీగలుసాఁగ. 5.తెఱ... దిరిగెఁ బేరాస. 6.విరహ. 7.వశవర్తనల. 8.భావముల. 9.తెఱఁగున. 10.సంభ్రమంబెసగ. 11.ఁజూచు. 12.నడరి. 13.యసువులు. 14.లంటిరాఁగఁ-నొ. 15.గోయ-వెక్కుచు వేసారి వివశాత్మ యగుచు. 16.వగిలిన. 17.జననవిరాజిత స్థానంబునైన.

ఖరదూషణాది హననము

ఖరుని[1]నివాసంబు [2]కడకు వచ్చుటయు
ఖరుఁడును దానియాకారంబుఁజూచి
వెఱఁగంది:"యిదియేమి వెలఁది! నీ రూపు
వెఱవక యెవ్వఁడీ వికృతంబు సేసె?
నెవ్వఁడు కాలాహి నెఱిఁగియుఁద్రొక్కె?
నెవ్వఁడు మృత్యువు నిత్తఱిఁజెనకె?
వాని నా కెఱిఁగింపు; వానిరక్తములు
వాని మాంసంబులు వడి నీకు నిత్తు."
నని పేర్చి ఖరుఁడు దన్నడిగినఁజూచి
వినుటకు వ్రేఁగైన వికృతస్వరమున
మునుకొన్నసిగ్గున మో మరవాంచి
వినుపింపఁదొడఁగె నవ్వెలఁది యేడ్చుచును:
"విను మరణ్యములందు విపులసాహసులు
మునివేషధారులు మోహనాకృతులు
రామలక్ష్మణులను రాజనందనులు
కామించి యేను డగ్గఱుటయుఁజూచి
పటుశక్తి నన్నంటఁబట్టి నా వేష
మిటుసేసి విడిచిన నేను దుఃఖించి
నినుఁగానవచ్చితి. నీ వింకఁబోయి
యెనసినకడిమి నయ్యిరువురఁ జంపి
వారి మాంసంబులు వడి నాకుఁబెట్టి
వారని నాలోనివగలార్పు."మనుడు:
"నింతమాత్రమునకై యే నేల?వారి
పంతమదెంత? నా పంపు[3]గొంపొమ్ము."
అని పదునలుగుర నంతకోపముల
ననలోగ్రతేజుల నప్పుడు పిలిచి:
"యీ శూర్పణఖ వెంటనేఁగి యా నరుల
నాశంబు నొందించి నా సహోదరికి
వారి శోణితముఁద్రావఁగఁజేయుఁ"డనిన
వారును దుర్వార వారివాహములు
గాలితో వచ్చినకరణి నాజంత
తో లోలశూలకాంతులు మెఱుపులుగఁ
జనుదెంచి రామలక్ష్మణ సూర్యచంద్రు
లను గప్పి గర్జితాలాపముల్ సూప
దినకరకులుఁడంత దేదీప్యమాన
ధనురాదిసాధనోద్దాముఁడై యెదిరి
వారును దనమీఁద వైచిన యశని
దారుణశూలముల్ ధారుణిఁగూల్చి
వారినందఱి భూరివజ్రానుకారి
నారాచములఁగంఠనాళముల్ [4]దునుమఁ
బరిపక్వఫలశిరోభాగముల్ వాసి
నిరుపమాశుగహతి [5]నిట్టఱాళ్లనఁగఁ
బుడమిపైఁగెడసి.రప్పుడు చుప్పనాతి
[6]మడమెత్తుపరుపున [7]మఱియును బాఱి
ఖరునకు లోకభీకరునకు వారి
మరణంబు రఘురాముమహితరణంబు
నుగ్గడించుటయు నాహుతివెగ్గలమున
బగ్గుబగ్గన మండుపావకుఁడనఁగఁ
గోపించి ఖరుఁడు మిక్కుటమైనకడిమి
దీపింప దూషణత్రిశిరులు మొదలు

1.యాస్థానంబు. 2.కడఁకఁజొ. 3.గైకొమ్ము. 4. ద్రుంప, చిదుమ. 5.నీడుదా, నిట్టతా. 6.మిడిమెత్తి. 7.మెలఁతుక – వా.

వీరులు పదునాల్గువేలరాక్షసులు
ఘోరసత్వులు గొల్వఁగొమరు దీపించి
తెరలినసురలతో దివి తల్లడిల్లఁ
బొరలి గిరులతో భువి పెల్లగిల్ల
రణభేరి వ్రేయించి రత్నశైలాభ
గణనీయ శబలాశ్వకలితవైడూర్య
మణికూబరసువర్ణమయచక్రదశక
రణజయప్రద ధనుర్బాణాసిపూర్ణ
రణితకింకిణియైన రథమెక్కి వెడలె.
రణబలోదగ్రుఁ[1]డై రఘురాముమీఁదఁ.
ద్రిశిరుండు కంకపత్త్రిశరుండు విలస
దశనికల్పుఁడు దిక్కు లగల నార్చుచును
[2]వాసరవల్లభోజ్జ్వలభాసమాన
భాసుర రాసభప్రకర సంభరిత
హాటక స్థగితశతాంగంబు నెక్కి
మేటికయ్యమునకు మే నుబ్బి వెడలె.
బర్హిణవర్ణనిబర్హణపవన
గర్హణచణ కాంతిఘనవేగతురగ
సందోహసంభృత స్యందనోత్తమము
ముందుగాఁదోలించి ముద మగ్గలింప
సేనాముఖంబునఁజెలఁగి దూషణుఁడు
నానా [3]విధంబుల నలువొప్ప నడచెఁ.
బ్రేమతో మఱి పృథుగ్రీవుండు శ్యేన
గామియు నవ్విహంగముఁడును మేఘ
మాలియుఁదగు మహామాలియుఁబ్రళయ
కాల కాలానల కల్పుఁడౌ సర్ప
ముఖుఁడును గాలకార్ముకుఁడు దుర్జయుఁడు
మఖశాత్రవుండును మఱి పరుషుండు
కారుణ్యదూరుఁడౌ కరవీరనేత్రుఁ
డా రుధిరాశనుండన నొప్పువాఁడు
ద్వాదశదైత్యు లత్తఱి ఖరుఁగొల్చి
ద్వాదశాదిత్యప్రతాపులై చనిరి.
త్రిశిరుండు మఱిప్రమాథియు రణోదగ్ర
యశమునఁబేర్చు మహాకపాలుండు
స్థూలాక్షుఁడును రణోద్యోగులై సేన
నాలుగుముఖముల నడచి రేమఱక.
భీషణకరిఘటా బృంహిత తురగ
హేషా రథస్వ నానేక పదాతి
పటుతరహుంకారపటహభాంకార
పటకేతుపటపటస్ఫారనాదములఁ
గ్రుంగె భూతలము; దిక్కులువ్రక్కలయ్యె.
బొంగెఁబయోధులు;భూతముల్ వడఁకె.
బలములపెంధూళి భానుమండలము
గలదులేద [4]నఁగప్పె గగనంబునిండ.
ఖరుని కేతనముపై గ్రద్దలు వ్రాలెఁ.
దురగముల్ [5]మ్రొగ్గె; నెత్తురువాన గురిసె;
నక్కలు[6]సేనలో నడచి వాపోయెఁ;
జుక్కలు డుల్లెఁ; బక్షులు చుట్టు నఱచె.
మఱియు నుత్పాతముల్ మహినాకసమునఁ
దఱచుగాఁదోప [7]నెంతయు భీతి లేక
ఖరుఁడీ తెఱంగునఁ గడఁకమై నడచి
యరుదుగా నా దండకాటవిఁజొచ్చె.

1.డౌ. 2.వాసవవారణో...మైన. 3.ముఖంబుల. 4.నుమాడ్కిగగనంబుగప్పె. 5.మ్రగ్గె. 6.వాపోయె నభముభేదిల్లె. 7. నింతయు.

ననుపమాకృతి రాముఁడక్కలకలము
విని పర్ణశాలకు వెలుపల నిలిచి
యవనిపై దివముపై నపశకునములు
వివిధముల్ గనుఁగొంచు వెసఁ దమ్ముఁబిలిచి:
"సౌమిత్రి!సమరసూచకనిమిత్తములు
భూమిపైఁబెక్కులుపుట్టుచున్నవియు;
రట్టడిముక్కిఁడిరక్కసి మఱియు
దిట్టయై బలములఁదెచ్చెఁగావలయు.
నదె సైన్యఘోషణంబట్ల కానొప్పు;
నదె మహాబలధూళి యఖిలంబుఁగప్పె;
నవమైనరణ మబ్బు నా;కట్లుగాన
యవహితమతిఁబూని యాలస్య ముడిగి
జనకజ యిందుండఁజనదు; నీ వింకఁ
గొనిపోయి పర్వతగుహనుండు."మనిన:
"నినవంశవల్లభ! యే నెట్లుపోదు
నినుడించి; యటుగాన నీవు సీతయును
బర్వతగుహఁజేరి పరికింపుఁ; దేను
దుర్వారదనుజులఁద్రుంతు నీ కృపను."
ననవిని:"వీరితో నాలంబు సేయ
నినిచె వేడుక నాకు; నీ వుండవలదు.
జనకజ దలఁకెడుఁజను."మన్న సీతఁ
గొనిపోయి పర్వతగుహఁజొచ్చియుండె.
నంత రాముఁడు ప్రళయాంతకుపగిది
నెంతయుఁగోపించి యేపు దీపింప
నవితమునిప్రాణమగు కృపాణంబుఁ
గవచంబు [1]ఘనవైరికవచంబుఁబూని
శరశరాసనములు చతురుఁడై తాల్చి
యురుతరతూణీరయుగళంబుఁ[2]బూని
కొండ[3]విల్లుగ వంచు కుండలికుండ
లుండన విల్లు వెల్లుగ నెక్కువెట్టి
యగణితధ్వనుల మిన్నంతయుఁబగులఁ
దగిలి చాపము గుణధ్వని సేయుచుండె.
నింద్రాది దిక్పతు లెల్లదేవతలు
సాంద్రరత్నవిమానసహితులై యపుడు
చదలెల్లనిండి: "యెంచఁగ రాముఁడొకఁడు
పదునాల్గువేల నప్రతిమవిక్రముల
ఖరదూషణాదిరాక్షసుల నే రీతిఁ
బొరిగొనునో చోద్యముగఁజూత."మనుచుఁ
గనుఁగొనుచుండిరి."కపటదానవుల
ఘనుఁడు రాముఁడు ద్రుంచుఁగా."
కంచు సారె
దేవర్షిగణములు దివి నుండి రాము
దీవించుచుండిరి [4]తివిఱి పల్మాఱుఁ.
బదివేలకోటులభానుతేజములు
పొదిగొని లోకముల్ పొదివినయట్లు
రామునితేజ మరణ్యభూజములు
భూమియు నభము నబ్ధులుఁగప్పుటయును
జడమతులై సర్వసంభ్రమంబుడిగి
మిడుకుచుఁగన్నులు మిఱుమిట్లు గొలుపఁ
గడు [5]దీనులైన రాక్షసకోటిఁ జూచి
కడఁకతోఁబలికె నా ఖరుఁడు దూషణుని:
"నిది యేమి దూషణ! యీ సేన నడవ;
దెదిరెనో పరసేన? [6]యే అడ్డపడెనొ?"

1.వైదిక. 2.బిగిచి. 3.విల్లన. 4.దివిజులుఁదారు. 5.నంధు. 6.ద,మ.

యనిన దూషణుఁ[1]డు దా నంతయుఁదెలిసి:
"దనుజేశ! రామునుద్దండ తేజంబు
కలయఁబర్వుటయును గతి దప్పె."ననుడు
నలుకమై ఖరుఁడు సైన్యములఁదిట్టుచును
అరద మత్యుగ్రత నట దోలుకొనుచు
నరుగుచో రాక్షసులందఱుఁ గూడి
భుజబలాటోప విస్ఫురితప్రతాప
[2]గజ రథ భట వాజికలితులై యొకట
మండుకార్చిచ్చుపై మలయుచు మిడుత
తండంబు లొక్కటఁ దార్కొన్నకరణిఁ
గడునుగ్ర[3] వేగులై కాకుత్స్థరాము
వడిఁజుట్టుముట్టి దుర్వారులై కదిసి
శరజాల పట్టిస శక్తి త్రిశూల
కరవాల కుంత ముద్గర భిండివాల
పరశు తోమర గదా పాశ చక్రములు
గురిసి యార్చిరి దేవకోటి భీతిల్ల.
నప్పుడు రఘురాముఁడంబుదపంక్తి
గప్పినచండాంశుగతిఁగానఁబడక
కొంతసేపునకు రక్షోగణముక్త
కుంతాదిబహుశస్త్ర కుటిలాస్త్రతతుల
నన్నియు మాయించె నైంద్రజాలికుని
చెన్నునఁదను సురశ్రేణి [4]గీర్తింప.
మఱియుఁదోడ్తో దైత్యమండలి గురియు
తఱుచుశస్త్రములనస్త్రములఁద్రుంచుచును
ముందట నిరుపార్శ్వములఁబిఱుందటను
సందడించిన దైత్యసైన్యంబుమీఁదఁ
గరలాఘవము మీఱఁ[5]గా దొనలోని
శరములన్నియు నొక్కసారి సంధించి
పదియు నూఱును వేయుఁబదివేలు లక్ష
పదిలక్ష పదికోట్లుఁబదినూఱుకోట్లు
మండితపరివేష మధ్యందినార్క
మండలపరివేషమహితానుకారి
కుండలీకృతచండకోదండదండ
భండనాత్యుత్సాహ బాహుఁడై వ్రేయఁ
దునియుగంభీరవేదులును జోదులును
తునియలై పడెడు వీతులును రౌతులును
త్రుంగెడు బహుపదాతులును హేతులును
ముంగలఁబడు శిరంబులు శరంబులును
మ్రొగ్గెడు యోధాంగములు రథాంగములు
మ్రగ్గెడు సగుణధర్మములు వర్మములు
తూలెడు రథికజాతులును సూతులును
గూలెడు వెలిగొడుగులుఁబడగలును
నలియైనమాంసఖండములు ముండములు
గలిగి లోకైక భీకరమయ్యె రణము.
అంత భానునిదీప్తి నంధకారంబు
పంతమంతయుఁబటాపంచలైనట్టు
లతులవిక్రమధాముఁడగు రామునకును
హతశేషమగు సైన్యమంతయు విఱిగి
ఖరునకు'శర'ణన్న ఖరుఁడును వారిఁ
బురికొల్పి దూషణుఁబోరికై పనుప
వాఁడును హతశేషవాహినుల్ దాను
వేఁడిమిఁజూపుచు వేవేగ పొదివి
తాలసాలశిలావితాన నానాస్త్ర
జాలవర్షము రామచంద్రుపైఁగురిసెఁ:

1.దేఁగి,యటు సూచి వచ్చి. 2.గజవాజిరథరాజి. 3.తేజులై. 4.వర్ణింప. 5.గవ.

గురిసినఁ దనమేనఁ గ్రొన్నెత్తురొలుక
నరుణారవిందాక్షుఁడై రాముఁడలుక
గాంధర్వశరము రాక్షసులపై నేయ
సైంధవ సింధుర స్యందన సుభట
వీరుల కమ్మహావిశిఖ రాజంబు
తేరిచూడఁగ రాక దేదీప్యమాన
ధారాకరాళమై దనుజవర్గములఁ
గారించి [1]మించి చీకాకు గావించి
దండించి ఖండించి తల లుత్తరించి
చెండాడుచో రణక్షితియెల్ల నిండి
యెందుఁజూచినఁదురంగేభఖండంబు,
లెందుఁజూచిన నింగి కెగయుముండములు
నెందు,జూచినఁబ్రేవు లెఱచియు మెదడు
నెందుఁజూచిన నెత్రుటేఱులైయుండె.
శాకినీ భూతపిశాచ భేతాళ
ఢాకినుల్ దండతండంబులై యప్పు
"డేనుఁగుతలకాయ లెసగుకుండలుగఁ
బూనియందలిముత్యములు తండులముగ
దండి రామునిరణధర్మసత్రమున
వండినా రిదె రండు వరుస భుజింప."
నని వేడ్కమైఁగొన్ని యధికారముద్రఁ
గొని రొద గాకుండఁగూర్చుండఁబెట్టి
రక్తచందన నవరక్తాక్షతములు
రక్తసంకల్ప పూర్వంబుగాఁ దాల్చి
పదరక చర్మరంభాపలాశములు
పదనైన పునుకదొప్పలు చుట్టమర్చి
శరవహ్నిపక్వమాంసంపుటన్నమును
చొరలెడు మెదడుపప్పును గ్రొవ్వులందు
వఱదలౌనాజ్యప్రవాహముల్ కండ
లెఱచి కారిజము లనేక శాకములు
పాలప్రేవులు సేవెపాసెముల్ మేలి
వాలుగుండెలు పిండివంటలు క్రొత్త
నెత్తురు తీయనినీరుగాఁ దలఁచి
యత్తఱి విప్రయోగ్యాహార [2]మనుచు
నా కంఠతృప్తులై యధికసమ్మదము
సేకొని సభగూడి" శ్రీరామచంద్ర
తే విజయో"స్తని దీవించి కొన్ని
యావలఁగొన్ని "తథా"స్తని పలుక
నింతలో మఱికొన్ని యేనుఁగు జీవ
దంతముల్ చేత లాతములుగాఁ బూని
పొలసుటెమ్ములసంకుపూసలపేర్లు
కళుకు [3]కామాక్షులుగా ధరియించి
కరిఘంటికాతాళగతుల కుబ్బుచును
దరిబేసికోపులత్తఱిఁదనవంటి యోధులను
విజయశీలుర నైదువేలఁ బంపుటయుఁ
ద్రిజగముల్ వడఁక నెదిర్చి వా రపుడు
చాపవిద్యాప్రౌఢి సకలంబుఁజూపఁ
జూపులఁగోపంబు సూపుచు నృపుఁడు
నొక్కొక్కశరమున నొక్కొక్కదనుజుఁ
దక్కక నొంచి విదారించి వైచెఁ
గొందఱ నందంద గుదులుగాఁగూర్చి
యందఱఁదెగటార్చి యార్చినఁజూచి

1.నొంచి. 2.మగుచు. 3.గాకంఠమాలికలు ధరించి.

దూషణుఁడప్పుడత్యుగ్రుఁడై పరుష
భాషణుండై రాముపైఁదేరు వఱపి
దశదిగంతంబులు దట్టంబుగాఁగ
నశనికాలాహితుల్యంబులై యొప్పు
నమ్ములు నిగుడింప నవి ద్రుంచి నాలు
గమ్ముల నరదంబు హయములఁగూల్చి
వెరవొప్పనొకకోల విలుద్రుంచుటయును
దురమున విరథుఁడై దూషణుం డలిగి
దారుణప్రాణవిదారణ విజయ
కారణాంతక గదాకల్పమై యొప్పు
పరిఘంబుఁద్రిప్పుచుఁబఱతేర రాముఁ
డురుశరద్వయమున నురుబాహుయుగము
నరుదుగాఁదెగనేసి యామ్యబాణమున
నుర మేయుటయుదైత్యుఁడొఱలుచుఁగూలె
దంతముల్ విఱిగిన దారుణ భద్ర
దంతావళేంద్రంబు ధరఁగూలుపగిదిఁ.
గూలినఁజూచి ముగ్గురుదండనాథు
లాలోఁబ్రమాథి మహాకపాలుండు
స్థూలాక్షుఁడును బరశువుఁ[1]గృపాణంబుఁ
గేలఁబట్టిసము లంకించి వైచుటయు
వారిశస్త్రంబుల వారిమస్తముల
శ్రీరాముఁడొక్కటఁజెండు [2]బెండాడె.
నప్పుడు ఖరుఁడు సేనాధినాయకుల
ముప్పిరిగొను క్రోధమునఁబురికొలుప
వారు పన్నిద్ద ఱవార్య శౌర్యమున
వీరు రాఘవుఁదాఁకి వేర్వేఱ పోరఁ
గులిశధారాకార ఘోరబాణముల
కలిమిఁజూపుచు శ్యేనగామి నుక్కణఁచి
కాలకార్ముకుఁద్రుంచి కరవీరనేత్రుఁ
దూలించి సర్పాస్య త్రుళ్లడఁగించి
యా విహంగముఁద్రుంచి యజ్ఞశాత్రవుని
చేవ యడంచి శిక్షించి దుర్జయునిఁ
గేలి మహామాలిఁ గెడపి యా మేఘ
మాలిని వధియించి మర్దించి పరుష
పృథుకంఠకంఠంబుఁబృథివిపైఁ గూల్చి
రుధిరాశనునిఁజంపి రోషంబు మిగుల
దిక్కేది ఖరుఁడును ద్రిశిరుండుఁదక్కఁ
దక్కినవారి నందఱ నేలఁ గూల్చె.
నీ లీల రాముచే నెల్ల సైన్యములు
గాలిచేఁ దూలినకారాకులట్ల
కూలినఁగోపంబుగొని కాలఁద్రిశిరుఁ
డా లోన రాముపై నరదంబు వఱపి
సింహనాదము సేసి సింధురోత్తమము
సింహంబు నెదిరిన చెలువున నెదిరి
గుణనాద మెసగ రక్షో[3]వీరుఁడొకట
గణనాపరంపరల్ గడవ నందంద
నతులబాణము లేయ నలిగి రాఘవుఁడు
ప్రతిబాణతతులేసి బలువిడిఁ ద్రుంచె.
వాఁడును దనపేరువాఁడి [4]వాఁడిమిని
మూఁడుబాణముల రాముని భాలమేసె.
నవ్వాఁడిబాణంబు లలికంబు దాఁక
నవ్వుచు [5]నలుకమై నలినాప్తకులుఁడు

1.ద్రిశూలంబు. 2.మెండాడె. 3.వీరకటక - గణనా పరంపరగ్రమ్మ. 4.వేఁడిమి. 5.ఁగినుక.

త్రిశిరుని నేసినఁద్రిశరముల్ కుసుమ
దశఁదాల్చె. "నిఁకఁజతుర్దశభువనములు
దూరిన నినుఁబట్టి తునుమాడునట్టి
దారుణతర చతుర్దశసాయకముల
నే నేయువాఁడ సహింపుమీ."యనుచుఁ
దా నేసెఁబదునాల్గుదారుణాస్త్రముల.
నవి రొమ్ముఁగొని కాఁడి యవ్వల వెడలి
యవనీస్థలము గాఁడె. నంత రాఘవుఁడు
నరదమ్ము మఱినాలుగమ్ములఁజదిపి
యురువడిఁ బదియింట నుర మేయు
టయును
సురవైరి కోపించి శూలంబువైవ
నరనాథుఁడది ద్రుంచె నాలుగస్త్రములఁ.
ద్రుంచి మూఁడమ్ములతో మూఁడుదలలు
ద్రుంచినఁద్రిశిరుండు దురమునఁగూలె
మూఁడుగొమ్ములతోడ మొదలంటఁద్రివ్వి
పోఁడిమి సెడి కూలుభూజంబుకరణిఁ
ద్రిశిరుఁడు గూలుట దృష్టించి ఖరుఁడు
దశరథరాముచేఁతకుఁ జోద్యమంది
మఱిచాలఁగోపించి మహనీయరథముఁ
దఱిమి యుగ్రాస్త్రసంతతులేయఁ జూచి
శరలాఘవము [1]పేర్చి జానకీవిభుఁడు
ఖరునిపైఁబ్రతిసాయకము లేయుటయును
ఖరుని బాణములు రాఘవునిబాణములు
ధరణీతలము వియత్తలమును [2]నిండె
నప్పు[3] డర్కుని దీప్తులన్నియు మాసెఁ;
గప్పెను నిబిడాంధకారంబు దిశల.
ఖరుని రాఘవుఁడు రాఘవుని నా ఖరుఁడు
సరకుఁగాగొనకాజి జయకాములగుచుఁ
[4]గాసరయుగళంబుఁ గలభద్వయంబుఁ
గేసరియుగళంబుఁగెరలి యొండొండ
పోరెడుగతి దోప భుజబలాటోప
భూరిప్రతాపులై పోరాడుచోట
ఖరుఁ[5]డంత నల్గి రాఘవుచేతివిల్లు
సరిద్రుంచె వెస నర్ధచంద్రబాణమునఁ.
ద్రుంచి జోడును ద్రుంచి తోడ్తోన మఱియు
ముంచె రామునిదేహమును నంపవెల్లి.
నా యంపతండంబు [6]నాతని సరకు
సేయక తను సురశ్రేణి గీర్తింప
నుష్ణాంశుకులుఁడగస్త్యునిచేతఁగొనిన
వైష్ణవచాపంబు వడి నెక్కు వెట్టి
శింజిని మ్రోయించి శితసాయకముల
భంజించె రాక్షసప్రవరు కేతనము.
మఱివాఁడు రాముమర్మము లుచ్చిపాఱఁ
గఱకుటమ్ములు నాల్గు[7]కడిమి నేయుటయు
రక్తసిక్తాంగుఁడై రాఘవుఁడంత
నక్తంచరుని నొంచి[8]నానాస్త్రనిహతి
పటు[9]బాణ మొకటఁజాపముఁద్రుంచివైచి
యటనాలుగిట వానిహయములఁగూల్చి
సారథిఁ బడనేసి సాయకవహ్ని
నా రథమపుడు పూర్ణాహుతి [10]సేయ
విలుఁగోలుపడి యట్లు విరథుఁడై ఖరుఁడు
ప్రలయకాలాంతకప్రతిముఁడై కేలఁ

1. మెచ్చి. 2. బొదివె. 3. దర్కుఁడు గ్రుంకె నగ్నియు. 4. కాసార. 5. డప్పుడల్గి. 6. నాతఁడు, నాతఱి. 7. గద్దించియేయ. 8. నారాచ. 9. భల్ల. 10. సేసె.

జలమునఁ గదఁగొంచుఁజనుదెంచుటయును
జలియించె గిరులతో జగతియంతయును.
నప్పుడు రఘురాముఁ డా దుష్టదైత్యుఁ
దప్పక కనుఁగొని దర్పించి పలికె:
"నోరి రాక్షస! వినరోరి నీచాత్మ!
శూరత నీ కేలచొప్పడు నింక?
నీ బలంబులు [1]సచ్చె; నీ వారు దెగిరి;
నీ బాణసంపద నిర్మూలమయ్యె;
నరుదుగా నీ దండకాటవిఁ దొల్లి
పెరిగి సన్మునులఁజంపినపాపఫలముఁ
గుడువఁగాలము వచ్చెఁ; గుడుతుగా కింక;
నడరి వధింతు ఘోరాజిలో నిన్ను."
ననవుడు ఖరుఁడప్పుడారాముఁజూచి
కనలుచుఁబలికె దోర్గర్వంబు మెఱసి:
"యేలరా [2]రాఘవ! యింతగర్వంబు?
నాలంబులోఁగొందఱల్పులఁ జంపి
కెలయుచు నిను నీవ కీర్తించుకొనెదు!
కులజుండు తనుఁదానె కొనియాడుకొనునె?
యిదె గదాధరుఁడనై యేతెంచినాడఁ;
గదిసి పోరాడు; నా కడిమియుఁజూడు;
దేవాసురులకైన [3]దృష్టింపరాదు
నీవు నా ముందఱ నిలువ [4]శూరుఁడవె?
యొండొండ కడఁగి నీ యొడలిమాంసంబు
చెండాడి నేఁడు నా చెలియలికిత్తు."
నని [5]తనగదఁద్రిప్పి యదరివైచుటయు
ననిలునివేగంబు నర్కుతేజంబు
ననలునివేఁడిమి యశనిబెట్టిదము
ఘనగదారూపమై కదిసినయట్లు
చనుదేర నుద్దండచండకాండముల
గనెలుగా రాముఁడాగదఁద్రుంగ నేసి
"యోరి! నీ గర్వోక్తులుబ్బును మదముఁ
దీరెనే."యనుడు గద్దింపుచు వాఁడు
గ్రక్కన వృక్షమొక్కటి పెల్లగించి
చిక్కనిభుజశక్తి జిఱజిఱఁ ద్రిప్పి
"చావు"మంచును వైవ సరభసవృత్తి
నా వృక్షమునుద్రుంచి యపుడు రాఘవుఁడు
ఖరునిపై [6]ఖరకరకరసహస్రాభ
శరసహస్రము లేసి చాల నొప్పించె.
నొచ్చియు వాఁడు తనువు రక్తధార
పిచ్చిలఁదెచ్చికోల్బీరంబు మీఱ
నెదురుగాఁజనుదేర నీక్షించి రాముఁ
డదయుఁడై భువనంబులన్నియుఁగలఁగ
నురువడి నైంద్రాస్త్ర మొనర సంధించి
యుర మేయుటయు దైత్యుఁడుబ్బెల్లఁబొలిసి
పిడుగడిచినకొండ పృథివిపైఁగూలు
వడువున ఖరుఁడంత వసుధపైఁగూలె.
నని ముహూర్తము ముహూర్తార్ధంబులోనఁ
దను నెదిర్చినచతుర్దశసహస్రముల
ఖరదూషణాదిరాక్షసుల నీ రీతిఁ
బొరిగొనుటయు రాముఁబొగడిరి సురలు;
మునులు దీవించిరి; మొగిఁబుష్పవృష్టి
యనిమిషుల్ గురియించి రా రాముమీఁద.

1.నీల్గె. 2.రాఘవ, నీకు నింతగర్వింప. 3.దెగి నిల్వరాదు, తీరదు గెలువ. 4.శక్యంబె. 5.మహాగద. 6. మఱిఖరకరనిభంబైన.

ఘనశైలగుహనుండి [1]కడువేగమునను
జనకజఁగొనివచ్చి సౌమిత్రి మ్రొక్కి
యభినుతులొనరించి యా రామభూమి
విభునిచే శోభిల్లు విల్లందుకొనియె.[2]
నూనినసంతోష ముల్లంబు నిండ
జానకీపతి పర్ణశాల కేతెంచి
[3]కలనిలోఁదెగినరాక్షసుల భూమిజకుఁ
దెలియఁజెప్పుచు వినోదించుచునుండె.

లంకలో నకంపన రావణ సంభాషణము

నపు డకంపనుఁడు రయప్రకంపనుఁడు
విపులార్తి లంకకు వేగంబ పోయి
యా రావణునిఁగాంచి:"యసురాధినాథ!
వీరులు పదునాల్గువేల రాక్షసులు
ఖరదూషణాదులు కాకుత్స్థరాము
శరవహ్ని [4]నీతైరి; సత్యం."బటన్న
నక్కజంబునఁబొంది యయ్యకంపనుని
దిక్కు చిక్కని రోషదృష్టిఁజూచుచును:[5]
[6]"ఏమిరా! యోరి?యెట్టెట్టురా,యోరి?
రాముఁడెవ్వడు?రాజరాజొ?స్వారాజొ?
యమధర్మరాజొ? వారైనను గూడి
యమర మా ఖరదూషణాదులగెల్వఁ
జాల; రట్టిప్రతాపశాలుల నొక్కఁ
డే లీల [7]గెలిచె? మా కెఱిఁగింపు తెలియ;
నిదె యభయంబు నీ కిచ్చితి."ననినఁ
బదరక మఱి యకంపనుఁడు రాఘవుని
చరితంబు ధైర్యంబు శౌర్యంబు నతఁడు
ఖరదూషణాదులఖండించుటయును
సౌమిత్రిచందంబు జానకి చంద
మా మూలముగఁదెల్ప నతఁడు రోషించి
యుద్ధంబుసేయ నుద్యోగించుటయును
బద్ధమైత్రిని నకంపనుఁడిట్టులనియె.
"రాక్షసేశ్వర! విను రఘురాముగెల్వఁ
బక్షివాహన,శూలపాణులవశమె?
మాటమాత్రంబున మహియు నాకసము
మీటను[8]నూఁట నమ్మేటియే నేర్చుఁ;
గార్చిచ్చునైనను గరువలినైన
నార్చను నూర్చను నాతఁడె నేర్చు;
భువనంబులన్నియు బూది గావింప
నవి ప్రోదిగావింప నాతఁడె నేర్చుఁ;
బాల్పడి బ్రహ్మాండభాండంబునైన
నిల్పఁబగుల్ప నా నిపుణుఁడె నేర్చు;
జలరాసులన్నియుఁజల్లి యింకింప
నలవడ నిండింప నాతఁడే నేర్చు;
గ్రహతారకావళిఁగడువడితోడ
మహి రాల్ప నవి నిల్ప మహిపతి నేర్చు;[9]

1.కడఁకతోనంత. 2.సునిశితాస్త్రక్షతశోభితవక్షుఁ – గని సీత రాము వేడ్కను గౌఁగిలించె, నూనిన... 3.కలహించి. 4.ఁగూలిరి. 5.బొమముడితో నేత్రముల నిప్పు లురల – నమితోగ్రగతి నట్టహాసంబు సేసి, ఏమిరా... 6.ఏమేమి! యిది వింతయెట్టురా! 7.గెల్చెనో యెఱుఁగంగఁజెప్పు. 8.నాఁటఁ. 9.గానున్న కార్యంబుఁగాకుండఁజేయఁ – గాని కార్యంబైన ఘటియింపఁజేయ, ననఘుఁడాతఁడె యోపు నా జోదుతోడ – మొనసేయఁజాల రీ మూఁడులోకముల, నదిగాన.

నదిగాన యొకయుపాయంబు సెప్పెదను.
కదనంబు వలవ దా కాకుత్స్థరాము
దేవి లావణ్యవార్ధినిఁ దెచ్చితేని
నా వియోగాగ్నిచే హతుఁడగు నతఁడు.'
నా విని రాక్షసనాయకుండదియ
భావించి యాతనిఁబదినోళ్లఁబొగడి
హాటకరథమెక్కి యపు డబ్ధిదాటి
తాటకేయుని మంత్రిధౌరేయుఁజేరి
యతనితో ఖరదూషణాదిరాక్షసులు
హతులౌటయును దాను నా రాముదేవి

మారీచహితబోధ

సీతఁదెచ్చుటకు నాశించి వచ్చుటయుఁ
బ్రీతిఁజెప్పుటయు మారీచుఁడిట్లనియె:
"నిది యేమి రావణ!యెల్లభోగములు
కొదలేనిసుఖమునఁగుడిచికూర్చుండి
యిట్టిదుర్బుద్ధి నీ కెట్లొకో పుట్టె?
నెట్టి దుర్మంత్రి నీ కీ బుద్ధి సెప్పె?
వాని నీ వటు పగవానిఁగాఁజూడు;
మే నీకుఁబోరానిహితమంత్రిఁగాని
యితరుఁడఁగాను; నీకిది బుద్ధిగాదు.
క్షితిఁబతివ్రతలఁనాశించుట దగదు.
ఆశించి తేని నీ యన్వయంబెల్ల
నాశిల్లుఁ; గాన దానవనాథ! మఱలి
చనుము లంకకు; సుప్రసన్నుండ వగుము.
కనుము సౌఖ్యము నీదుకాంతలవలన."
ననిన మారీచువాక్యంబు లప్పటికి
విని లంక కేతెంచె వింశతిభుజుఁడు.

రావణునితోఁ జుప్పనాతి మొఱ్ఱ

అంతట ఖరదూషణాది రాక్షసులు
పంతంబుసెడి రాముబాణాగ్నిఁబడుట
యంతయునట సూచి యా చుప్పనాతి
సంతాపమందుచుఁజని లంక సొచ్చి
యా సుధర్మాస్థానియందుఁజింతామ
ణీ సింహపీఠి నుండెడి యింద్రుఁడనఁగ
మానితంబగు సభామంటపవేదిఁ
బూని సింహాసనంబున నున్నవాని
గరుడోరగామర గంధర్వయువతు
లురుమతిఁగొలువఁగ నున్న రావణుని
నైరావతోగ్ర దంతాగ్రసంఘట్టి
తోరస్థలస్థగితోరు భూషణుని
సకలలోకైకభీషణుని సంగ్రామ
వికటభాషణుని విద్వేషిదూషణునిఁ
గని మ్రొక్కి యేడ్చుచుఁగరములుమొగిచి
తనలోని ఘనవిషాదము దోపఁబలికె:
"నసురేశ!లోకంబులన్నింటియందు
నసమానసత్త్వుండ ననుకొందు వీవు;
కడిమిమై మూఁడులోకంబుల రిపులఁ
[1]గడఁగి చంపితినని గర్వింతు వీవు;
కడఁక నా రాజ్యమకంటకంబనుచు
నుడివి పెల్లుబ్బి వినోదింతు వీవు;

1.గడచి.

నీ విక్రమంబును నీ భుజాబలము
నీ విభవంబులన్నియు మున్నెకాక
యింకఁజెల్లునె? యిది యెట్లంటివేనిఁ;
గొంకక విను: భానుకులపావనుండు
తన తండ్రి దశరథధరణిపాలకుఁడు
తనుఁబంప రాముఁడు దాపసవృత్తిఁ
దనకుగాదిలిసహోదరుఁడు లక్ష్మణుఁడు
దనదేవి సీతయుఁ దాను నేతెంచి
మును దండకాటవి ముదమొప్పఁజొచ్చి
యనుకంప మునులకు నభయంబులిచ్చి
వచ్చి యిమ్ములఁబంచవటి నున్నచోట
నిచ్చలోఁగామించి యేను దగ్గఱినఁ
గరమల్గిననన్నిట్లు గాసిసేయుటయు
ఖరునితోఁజెప్పిన ఖరుఁడు బిట్టలిగి
రోషించి లయకాలరుద్రుండువోలె
దూషణత్రిశిరులతో దండువెడలి
నరభోజనులు పదునాలుగువేలు
వరవీరభటులతో వడి నేఁగుదెంచి
బలువిడి రఘురాముబాణాగ్నిశిఖల
బలములు దానును భస్మమైమడిసె.
నటుగాన నా భంగమంతయు నీఁగ
నిట నీవె కాక దిక్కెవ్వరు గలరు?
ఇదె నాదుముఖభంగ మీక్షింపు; నాదు
కొదవ నీ కొదవగాఁగోర్కి భావింపు."
మనిన నచ్చెరువంది యాత్మఁజింతించి
దనుజాధినాథుఁ డా దానవి కనియె:
"జ్ఞాతివధంబు నీచన్నవిధంబు
ఖ్యాతి వింటిని;గంటి; నది యట్టులుండె.
నోరామ! యా రామునురుసత్వమెంత?
యే రూప; మే ప్రాయ; మెంతటివాఁడు?
అతనితమ్మునిరూప మది యెట్టి?దతని
సతియైన సీత కేచందంబు రూపు?
చెప్పుమా చూచివచ్చిన తెఱంగెల్ల.
దప్పి దీఱుతు రక్తధారల నీకు."
నావుడు నా శూర్పణఖ యిచ్చఁబొంగి
రావణుతోడ నేర్పడఁజెప్పఁదొణఁగె:
"నున్నతోరస్స్థలుఁడుత్పలశ్యాముఁ
డిన్నిలోకములకు నెక్కుడు వాఁడు
మిగులఁజక్కనివాఁడు మిహిరమండలముఁ
దెగడు తేజమువాడు ధీరవర్తనుఁడు
ఆజానుబాహుఁ డుదగ్రవిక్రముఁడు
రాజీవనేత్రుఁడు రామచంద్రుండు.
అతఁడెపో ఖరదూషణాది రాక్షసులఁ
గృతమతి నొంటిగా గెలిచినజోదు.
హేమవర్ణుఁడుగాక యిన్నిచందముల
సౌమిత్రి రఘురాముచందంబువాఁడు.
వాఁడెపో తన కీ యవస్థ గావించి
నాఁ.డింక సీతసౌందర్యంబు వినుము:
తెఱఁగొప్పఁజూచితి దేవకామినులఁ
దఱిగొని చూచితి దనుజకామినులఁ;
గేలిమైఁజూచితిఁగిన్నరాంగనలఁ;
బోలించి చూచితి భోగికామినులఁ,
గలఁగొనఁజూచితి గంధర్వసతుల;
నలవడఁజూచితి యక్షకాంతలను;
జూచితిఁబార్వతిఁ; జూచితి లక్ష్మి;
జూచితి భారతిఁ; జూచితి రతిని;

జూచితిరంభను; జూచితి శచిని;
జూచితిఁద్రిభువనసుందరీజనుల;
మునుకొని చూచితి మునులకామినులఁ
బనివడి చూచితి బ్రాహ్మణస్త్రీల;
నా చన్ను లా కన్ను లా ముద్దుఁబల్కు
లా చెక్కు లా ముక్కు నా సోయగంబు
నాతరు లా కురు లా వాలుఁజూపు
లా తొడ లాయొడ లా యొయారంబు
లా మందహాసంబు లా విలాసంబు
లా మందగమనంబు లా వివేకంబు
నే ముందుఁబొడగాన నేయింతులందు.
భూమిజ నేమని భూషింతుఁజెపుమ?[1]
నెగడ లోకములేలు నీయట్టిపతికిఁ
దగుఁగాక యా యింతి తగునె యన్యులకు?
నా యిందుబింబాస్య యా చకోరాక్షి
యా యెలజవ్వని యా కుందరదన
యా మత్తగజయాన యా లతకూన
యా మానినీమణి యా పుష్పగంధి[2]
యా యింతి నీ యింతియై యుండెనేని
నీయాన దనుజేశ! నీ రాజ్యమొప్పు."

రావణుఁడుమఱల మారీచుకడకేఁగుట

ననిన రావణుఁడు కామాతురబుద్ధి
మును నకంపనుమాట ముదితమాటయును
వినవొక్క తెఱఁగంచు విస్మయంబంది
గొనకొన్న వేడ్కతోఁగొలువు సాలించి
తనపాలివిధి తన్నుఁదగిలి ప్రేరేపఁ
జని యేకతంబున సారథిఁబిలిచి
"యరదంబుఁదె"మ్మన నతఁడట్ల సేయ
ఖరకరసదృశంబుఁగామచారంబు
ననుపమాయుధపూర్ణమగు రథంబెక్కి
దినకరకోటిసందీప్తుఁడై మెఱసి
గగనమార్గమున సాగరమధ్యసీమఁ
దగిలి వస్తువిశేషతతులు సూచుచును
తమకించి వడి సముద్రము దాటిపోయి
క్రముక మరీచికాగరు నారికేళ
సాల తక్కోల రసాల విశాల
వేలావనంబులు వేడ్కఁగన్గొనుచు
గరుడుఁడు మును సుధాకలశంబు దేరఁ
గరమర్థిఁ బోవుచో గజకచ్ఛపముల
భక్షించుకొఱకునై పద మూఁదినట్టి
వృక్షంబు పక్షీంద్రకృతలక్షణంబు
శతయోజనాయతశాఖంబు మౌని
వృతము [3]సుభద్రాఖ్య వెలయువటంబు
సుముఖుఁడై కనుఁగొంచు సురుచిర
మహిమ
నమరిన యా సుచంద్రాశ్రమభూమిఁ
గ్రమమొప్ప జడలు వల్కలములుఁ దాల్చి
సమచిత్తుఁడై కడుసౌమ్యభావమున

1.నే పల్కినట్టి కన్నెలటెక్కులెల్ల – రూపింపఁగాలిగోరును బోల వరయ, నెమ్మేన వెలుఁగొందు నిద్దంపుమణుల – సొమ్ములకును దానె సొమ్మయి తనరు; నెగడ.....
2.ఆ కోకిలాలాప యా నీలవేణి – యా కోకవక్షోజ యా కోమలాంగి, యా పక్వబింబోష్ఠి యా ముద్దులాడి – యా పసిండిసలాక యా ఘనజఘన, యా యింతి... 3.సుచంద్రాఖ్య.

భూరితపోనిష్ఠఁ బొలుపొందుచున్న
మారీచుఁ జేరి సన్మానంబు వడసి
యతిదీనవదనుఁడై యా పంక్తికంఠుఁ
డతనితోఁదనదుకార్యము సెప్పఁదొడఁగె:
"మారీచ! నీవాప్తమంత్రివి గాన
వారక మఱియును వచ్చితి మిటకుఁ;
దరణివంశ్యుఁడు రామధరణీశ్వరుండు
ధరణి యేలఁగనీక తండ్రి వొమ్మనిన
ననుజన్ముఁడును దాను నతివయుఁగూడి
వనములఁదపసులై వర్తింప వచ్చి
తన[1]సత్త్వమునపేర్మి దండకారణ్య
మునులకు నభయమిమ్ముల నిచ్చి నిల్చి
[2]నడుఁకక మనశూర్పణఖ ముక్కుఁజెవులుఁ
గడునల్గి కోసె నక్కడ నకారణము;
ఖరదూషణాది రాక్షసుల వధించెఁ;
దరమిడి మఱి చతుర్దశ సహస్రముల
తెగినబంధులకుఁబ్రతీకార మేను
నెగడి చేయకయున్న నెంజిలి వోదు.
నీవు మున్ గఱపిన నీతి నట్లున్న
నావల నభిమానహాని గాకున్నె.?
తగ నటుగాన యాతనిదేవి మాయఁ
బొగడొందఁగొనితేరఁబోవుచు నుండి
యలవడ నొక యుపాయముఁగంటి; నీవు
దలకొన్న నది నాకుఁ దగిలి సిద్ధించు:
నడరెడు కడఁకతో నా పర్ణశాల
కడ కేఁగి మాయామృగంబవై నీవు
చెలఁగుచు వర్తింప సీత నిన్ జూచి
మెలుపొంద రామసౌమిత్రులఁ [3]బిలిచి
నినుఁబట్టి తెమ్మన్న నీవును వారిఁ
గొనిపోయి మృగవృత్తిఁగుశలత మెఱసి
పోయి దుర్గాంతరంబులఁగాడుపఱచి
మాయమై నీ యాశ్రమము వచ్చి చొరుము.
ఏనును జానకి నిట లంకలోని
కూనినవేడుక నొగిఁదెచ్చుకొందు.
నా రాముఁడును విరహాగ్నిచే మ్రందఁ
గోరి యేనును గోర్కి గొనసాగ నుందు.
నిది యిట్లు గావింపు; మేను నా రాజ్య
పదమున సగపాలు పంచి నీ కిత్తు."

మారీచపునర్బోధము

ననవుడు మారీచుఁ డా నీచుఁజూచి
ఘనభీతి నేచి శోకసముద్రవీచి
మునిఁగిమూర్ఛిల్లి లేచి మోమోటద్రోచి:
"దనుజేశ! మఱియు నీతలఁపెట్టువుట్టెఁ?
గూడునే యిటువంటికొఱగానిత్రోవ?
యోడక నీ కెవ్వఁ డుపదేశ మిచ్చె?
సుకసుకంబున నుండి సుత సోదరాప్త
సకలబాంధవులతోఁ జావఁగోరెదవు?
కటకటా! యెవ్వనిఁగాఁజూచినావొ?
కుటిలరాక్షసకోటికుల భీము రాము.
నేను బాల్యమునందునెఱుఁగుదుఁ గొంత:
యా నిత్యకల్యాణుఁడసమసాహసుఁడు;
అదరివిశ్వామిత్రుయాగంబుఁగావఁ
గడఁగి యాతఁడు వచ్చి కాపున్నచోట

1.సత్యమున. 2.నడుకంగ. 3.జూచి.

బలిమిమై నేను సుబాహుండుఁబోర
నలుక సుబాహు నొక్కమ్మునఁద్రుంచె;
నొకకోలఁబుచ్చి పయోధిమధ్యమునఁ
బ్రకటితగతి నన్నుఁబడవైచె నుఱక;
యకృతాస్త్రుఁడై బాలుఁడై పిన్ననాఁడె
యకలంకుఁడిట్టి శౌర్యముఁజూపినాఁడు;
నేఁడస్త్రబలశౌర్యనిధియైన యతని
వాఁడిమిఁజెనకి యెవ్వరు నిల్చువార?
లిప్పటిశౌర్యంబు నెఱుఁగుదుఁగొంత;
దప్పక విను ముగ్రదానవాగ్రణుల
నిరువురఁదోఁకొని యేఁబూర్వరోష
భరమున వ్యాఘ్రరూపముదాల్చి యతని
దపమునఁగృశుఁగాఁగఁదలచుచుఁబోవ
నపు డేమిచెప్ప మూఁడంబకంబులను
ముగ్గురి నేసిన మ్రొగ్గి యిద్దఱును
మ్రగ్గి; రాయుశ్శేషమహిమ యెట్టిదియొ?
యే నొక్కవిధమున నిక్కడఁ గూలి
ప్రాణంబు లుండుటఁబట్టిచూచుకొని
యంతనుండియు రామునతులవిక్రమముఁ
జింతించి నా లోనిచేవ వో విడిచి
రవమన్న రథమన్న రమణీయమన్న
రవియన్న రతియన్న రత్నంబులన్న
మఱియు రేఫాదినామముల లెవ్విన్నఁ
దఱచైనభీతి నాతనిఁగ నెన్నుచును
నీ విధిఁదపసినై యిందున్నవాఁడ.
రావణ! యెఱుఁగవు రాముపౌరుషముఁ!
దలఁపదు తనరోఁత; తనుఁజూడదింత
నలిరేఁగి మనశూర్పణఖ తానుబోయి
యనుపమగుణధాము నభిరాము రాముఁ
గనుఁగొని యీ రీతిఁగామింపఁదగునె?
తనకు నా వేషంబు తానె కావించు
కొనియె; నిందుకు మదిఁగ్రోధించి పోయి
పరుషత రఘురాముబాణాగ్ని శిఖల
ఖరదూషణాదిరాక్షసులు నీఱైరి.
వీరికై నీ వేల విపరీతబుద్ధి
శ్రీరాముఁబగగొని చెడఁదలంచెదవు?
ఇది విచారంబుగా; దిది బుద్ధి గాదు;
ఇది నీతిగా; దింక నీతలం పుడుగు.
నీవు లంకకుఁబోయి నెమ్మది నుండు;
మే విధంబుననైన నిది యకార్యంబు;
కావున నిపుడేను గడఁగిపోయినను
బోవ రామునిచేతఁబోవుఁబ్రాణమ్ము;
లేను నీ కపకారమెన్నఁడు సేయ;
నేను నీ కొక కీడు నిచ్చఁజింతింపఁ;
బూని నీవిపుడు నా బుద్ధిఁబాటింపు;
మే నేమిచెప్పిన హితవుగాఁగొనుము;
"ఒచ్చె మెంచక కార్యమొనరించితేని
నిచ్చెద [1]సగరాజ్య [2]మే."నంటి విపుడు
చెచ్చెర రఘురాముఁజెనకి యే బ్రదికి
వచ్చుట కిందునెవ్వఁడు పూఁట చెపుమ?
యని యిట్లు మారీచుఁడాడు వాక్యములు
విని రావణుఁడు క్రోధవివశుఁడై పలికె.
"లోకైకభర్తఁ; ద్రిలోకభీకరుఁడ;
నా కెక్కుఁడని యొక్కనరునిఁజెప్పెదవు;

1.సవ. 2.మీవంటి.

కడుఁబ్రాణభయమునఁగాఱు లాడెదవు;
విడువక నాకొక్క వెఱపు సెప్పెదవు;
నన్ను రాజనుచు మనంబునఁగొనవు;
చిన్నపుచ్చెద వేను జెప్పినపనులు;
నీ వేమిటికి నాకు? నినుఁదోడు [1]పిలువ
నీ విధి వచ్చెనే యిప్పుడు నాకు!"
నని[2]చంపఁగడఁగిన నతనికోపంబుఁ
గనుఁగొని మదిలోనఁ గడు విచారించి
మారీచుఁ"డీ నీచ మరణంబుకన్న
నా రాముచేఁజచ్చుటది యొప్పు."ననుచు
దనుజాధిపతిఁజూచి: "తగునీతి నీకుఁ
గొనకొని [3]చెప్పినఁగోప మేమిటికి?
మఱి బుద్ధిసెప్పిన మంత్రులఁబట్టి
నఱుకఁదలంచుభూనాయకుల్ గలరె?
నీ వేమిచెప్పిన నీ చెప్పినట్ల
గావింపఁగలవాఁడఁ గడముట్ట."ననిన
ననురాగమునఁబొంది యతని మన్నించి
తనరథ మెక్కించి తద్దయుఁబ్రీతి
నసమానవేగుఁడై యతఁడును దాను
నసురాధిపతి వచ్చెనట పంచవటికి.
నట్టిద కాదె కామాతురబుద్ధి
యెట్టును జెడుత్రోవ నేటికి [4]రోయు?

మారీచ మాయామృగము

నా యెడ మారీచుఁడరదంబు డిగ్గి
యా యసురాధిపుఁడపుడు ప్రార్థింప
మాయావిగాన యమానుషమహిమ
మాయామృగాకృతి మది విచారించి
మేలైన కనకంబు మేనును నింద్ర
నీల నీలాయతనేత్రయుగ్మంబుఁ
బవడంపుబొమలును భాసిల్లువజ్ర
నివహకర్ణములు నీలవాలంబుఁ
బొలుచుపచ్చలశృంగములు ముత్తియముల
తొలకులు రత్నబిందువులైనపొడలు
రాజిల్లు నవపద్మ రాగోదరంబు
రాజతఖురములు రమ్యమై మెఱయ
జగతిపై రోహణాచల మొప్పుమిగుల
మృగరూపమున వచ్చి మెలఁగుచున్నదియొ;
ఒండేని రాహువు కులికి రాకేందు
మండలమృగ మూర్పి మలయుచున్నదియొ;
కాదేని రాక్షస క్షయము గావింప
నాదటఁజింతించి యబ్జసంభవుఁడు
మెఱుఁగులెల్లను గూర్చి మృగముఁగావించి
కఱటియై పుత్తేరఁగా వచ్చినదియొ?
జానకి నెఱివేణి శక్రనీలముల
నా నాతిదంతంబు లాణిముత్తెముల
భామినికెమ్మోవి పవడంపులతలఁ
గామిని చెక్కులు కళుకువజ్రముల
వైదేహితనుకాంతి వైడూర్యమణుల
నా దేవినూఁగారు హరిరత్నముల
భామ పాణిద్యుతుల్ పద్మరాగములఁ
గోమలి నఖకాంతి గోమేధికములఁ

1.వేఁడ. 2.చంద్రహాస మొయ్యననొఱఁబెఱుక. 3.చెప్పితిఁ. 4.మాను.

బటుతేజమునఁజాలఁబరి [1]హసించుటయు
నటులఁగీడ్పడి వచ్చి యఖిలరత్నములు
రత్నగర్భాత్మజారత్నంబు నలఁప
యత్నంబుతో మృగమై వచ్చినవియొ?
"సీతకై తనవిల్లు సేకొని విఱిచె;
నీ తఱి రఘురాము నెలయింతు."ననుచు
హరుఁడు పుత్తేరఁగా నాతనిచేతి
హరిణమిచ్చోటికి నరుదెంచినదియొ?
సీతమోమున కోడి సీత భ్రమింప
శీతాంశుఁడనుప వచ్చిన మాయలేడొ?
యనఁ జిత్రవర్ణంబులైన దీధితులు
పెనఁగొని యొండొండ పేర్చి శోభిల్లఁ
గపటసారంగమై[2]కదియ నేతెంచి
యుపమింప నరుదైన యొప్పుల [3]నొప్పి
[4]నెమకుచుఁబులుమేయు; నిజవాలరుచుల
రమణమై వనమయూరముల నాడించుఁ
[5]దఱిమిడి యొకమాఱు తన[6]దేహరుచులఁ
బఱపైన వనమెల్లఁబసిఁడి గావించుఁ
గుదియించి యొకమాఱు కుప్పించిదాటి
త్రిదశేంద్రుచాపంబు తెఱఁగు గావించు;
నొకమాఱు చెంగున నుప్పరంబెగసి
ప్రకటించు నతులశంపాలతా [7]తతులఁ
దఱిగొని యొకమాఱు తనపార్శ్వరుచుల
నెఱిఁజంద్రకాంతముల్ నీరుగావించు;
మృగయూథములఁగూడి మెలఁగి పుల్మేయు
మృగముల బెదరించు; మెల్లనడాగు;
నంతంతఁబొడసూపు; నట చేరవచ్చు;
నంతలో బెదరి [8]బిట్టడరి కుప్పించుఁ
దరులనీడల కేఁగుఁ;దగఁబర్ణశాలఁ
జొరఁబాఱు;నంతంత స్రుక్కి క్రేళ్లఱుకు;
వసుధ మూర్కొని చూచు; వాలమల్లార్చు
దెసలకుఁజెవిసేర్చి తెలియనాలించు;
గంచుమించై పాఱుఁ; గ్రమ్మఱఁజేరుఁ;
గుంచితాకృతిఁజెవికొనఁగదలించుఁ;
బచ్చికపట్లపైఁబవళించు లేచు;
మచ్చిక నచ్చోటిమౌనులఁ జేరు;
ఖురములఁజెవి గ్రోఁకుఁ; గొమ్ములతుదల
విరులతీగఁగదల్చి విరులెల్ల రాల్చు;
నందంద యందమై యా పర్ణశాల
ముందఱ మృగమిట్లు మోదించి మెలఁగ
నా వేళ సీతయు నలరులఁజిదుమ
లావణ్యసీమ యల్లనఁ బర్ణశాల
మంజుల శింజానమంజీరరవము
రంజిల్ల వెడలి [9]సౌరభములఁబొదలు
పొదలు డాయుచు విరుల్ పొసఁగఁ గోయుచును
మదికి విస్మయమైన మాయంపులేడిఁ
గనుఁగొని వైదేహి కడుఁజోద్యమంది
యినకులాధీశున కిట్లని పలికె:
"నీ పొంత వింతయై యిది యొక్క మృగము
భూపాల!చూచితే[10]పొలయుచున్నదియు.
నెన్నఁడుబొడగాన మిన్నిచందముల
వన్నెలమృగముల వనభూములందు.

1.భవించుటయు. 2.కడఁకతో వచ్చి. 3.న నిలిచి. 4.నెమరుచు. 5.దఱిగొని. 6.పార్శ్వ, మేని. 7.రుచుల. 8.బిట్టదరి. 9.సంరంభంబు పొదలి. 10.పొదలు.

జగతీశ! యీ మృగచర్మంబునందుఁ
దగిలి సుఖింప నెంతయు వేడుకయ్యె.
దిననాథకులనాథ! దీని వెన్ తగిలి
చని యేసి వెసఁ[1]జింపి చర్మంబు దెమ్ము.
అదియేల? యే యుపాయంబు[2]న దీనిఁ
[3]జెదరక పట్టి [4]తెచ్చెదవేని మిగుల
మంచిది ప్రాణేశ! మన వనవాస
మెంచఁగ నీడేరె; నీ పైఁడిమృగముఁ
బురికి వేడుకఁగొనిపోయి యత్తలకు
భరతాదులకు వేడ్కపఱుపంగవచ్చు."
నని సీత ప్రీతిమై నాడు వాక్యములు
విని లక్ష్మణుఁడు రామవిభుఁజూచి పలికె:
"మృగరాజునకు నిట్టిమేను లే దుర్వి;
మృగమాత్రమున కిట్టి మే నెందుఁగలదు?
మాయామృగంబిది; మది నమ్మవలదు;
మాయావు లసురుల మాయ గానోపు.
నదియుఁగాకిచటిసంయములు"మారీచు
డదయుఁడై మాయావియై యిందు
మెలఁగు."
నని పల్క వినవె? యా యసుర గానోపు
మనల భ్రమింప నీ మాడ్కి నేతెంచెఁ.
జిత్తంబు దీనిపైఁజిక్కించి [5]మీర
లుత్తలపడి [6]పట్ట నూహింపవలవ.
దా రయ వైదేహి యతిముగ్ధ[7]యైన
మీరును ముగ్ధలే మేదినీనాథ!"
యనిన రాముఁడు సీతయాననాంబుజముఁ
గనుఁగొని నవ్వి లక్ష్మణుఁజూచి పలికెఁ
"జలియింప నేటికి సౌమిత్రి! యింత?
యిల రాక్షసులమాయ లెదురునే నన్ను?
మృగమేనిఁగొనివత్తు; మేటిరక్కసులఁ
దెగనేసి పొలివుత్తుఁ; దెలిసి యీరెండుఁ
దెంపుమై లక్ష్మణ, దీని వెన్‌తగిలి
చంపి చర్మముఁదెచ్చి జనకజ కిత్తు;
నిన్నినాళ్లకు సెలవీ కోర్కి వేఁడఁ
జిన్నవుత్తునె? సీతచెప్పిన చేఁత!
హితమతివై పూని యీ పర్ణశాల
నతివ నేమఱకుండు." మని యప్పగించి

రాముఁడు మాయామృగము వెంటాడుట

యల్లన రఘురాముఁ[8]డతనిచే నున్న
విల్లంది మోపెట్టి వెఱవొప్ప వెడలి
యాగమృగంబు మున్నర్థి వెన్కొనిన
యా గజాసురవైరి యనఁజెన్నుమీఱి
కొంకుచుఁ,బొదమఱుంగునఁబొంచిపొంచి
క్రుంకుచు, నంతంత గూడఁ[9]బాఱుచును;
మగుడి చూచుటయును మాటున నిలిచి
తగులుచుఁ, బట్టంగఁదమక మందుచును,
విల్లునమ్ములు వెన్క[10]వ్రేలిచి పట్టి
యల్లనఁజరణంబు లవనిపై నిడుచుఁ,
జప్పుడుగాకుండఁజనుచుఁ;బట్టుటకుఁ
జొప్పును నొప్పును జూచి డాయుచును,

1.జంపి. 2.లనీవు. 3.వదలక ... తేవలతేని 4.చెచ్చెరఁదెచ్చితేని. 5.దీను. 6.చంప. 7.గాక. 8.డనుజుని చేతి. 9.దాటు (రు)చును. 10.వేర్చిచే.

"నదె చేరెఁబట్టెద; నదెచేరె; [1]వచ్చె;
నదియె లోఁబడియె నా."కని చెలంగుచును
ఇవ్విధంబునఁబోవ నేచి యా మృగము
దవ్వులఁబొడసూపుఁ; దనుఁజేరవచ్చుఁ;
బట్టబోయిన మిట్టిపడి [2]దాటిపోవుఁ;
గట్టల్క [3]నారాముఁగని యట్టె నిలుచు;
లలి దెసలకుఁబాఱు; లాలతోఁగూడ
సెలవులఁబులు రాల్చుఁ; జేష్టలు మఱచు;
నెసగి[4]క్రేవల వచ్చు; నెగసి క్రేళ్లుఱుకుఁ
బసిపట్టి మిన్నులపైఁబాఱుచుండుఁ;
గుప్పించిదాటి చంగునఁదీగమెఱుపుఁ
ద్రిప్పినగతి జిహ్వ ద్రిప్పునందంద;
కొఱవిఁద్రిప్పినరీతిఁగుమ్మరిసారె
తెఱఁగున బ్రమరిగాఁదిర్దిరఁదిరుగు;
బడలినగతి మ్రొగ్గుఁ; బజ్జ కేతేర
వడి సాళువంబుకైవడి మింటి కెగయు;
నలసిరాముఁడు వెఱఁగంది నిల్చుటయుఁ
గెలఁకులఁబొడసూపుఁ[6]గికురించితొలఁగుఁ
దెగి యేయఁదలఁప నదృశ్యమై పోవు;
మగుడిపోఁదలఁచిన మఱి మ్రోల నిలుచు;
గలఁగొన నిబ్బంగిఁగాకుత్స్థరాము
నలయించి యలయించి యవలకుఁగదలఁ
గొనిపోయి కొనిపోయి ఘోరదుర్గములఁ
గనుబ్రామియట[7]పోవఁగడఁగినఁజూచి
మాయామృగంబని మది రాముఁడెఱిఁగి:

"దాయ, నీ వెక్కడ దప్పిపోయెదవు?
అగపడి."తంచు బ్రహ్మాస్త్రంబు [8]దొడిగి
నగములు వడఁక నర్ణవములు గలఁగ
జగములు బెదర దిక్చక్రంబు లదరఁ
దెగఁగొని దృష్టి సంధించి యేయుటయు
నా లోన నొఱలుచు నా రూపముడిగి
"హా లక్ష్మణా!"యను నార్తరావమున
దెసలద్రువఁగ మహాదీర్ఘదేహమున
నసువులఁబెడఁబాసి యసురయై పుడమిఁ
గూలె రాక్షసలక్ష్మి కూలె, రావణుఁడు
కూలె, లంకాపురి కూలె, నన్నట్టు.
లంత మాయామృగంబవనిఁద్రెళ్లుటయు
సంతోషమునఁబొంది జానకీవిభుఁడు
గనుఁగొని మారీచుఁగా నిశ్చయించి
తనతమ్ముమాటలు దలఁచి మెచ్చుచును:
"సౌమిత్రి సీత యీ చపలరాక్షసుని
యీ మహారవమున కెంత [9]పొక్కెదరొ?
యని తలంచుచు నుండె. నా యార్తరవము
విని సీత[10]భీతిల్లి వెస నుర్విఁద్రెళ్లి
తెలిసి దిక్కులు సూచి ధృతి[11]దల్లడిల్లి
లలిఁదూలి యెలుఁగెత్తి లక్ష్మణుఁ[12]జూచి:
"సౌమిత్రి! యిదియేమిచందమో నేఁడు
రాముఁడు నిన్నార్తరవమునఁజీఱె!
ననఘ! నీ వా పలుకాలించి వినవొ?
విన నొల్లవో!కాక, వినరాదొ నీకు?

1.ననుచు. 2.పాఱి. 3.రామునిఁగన్నంతనిలుచు. 4.వీక్షించుఁబెల్లెగసి. 5.బసమించి. 6.గ్రేడించి. 7.మీఁదఁగదలినఁ. 8.పుచ్చి. 9.వేఁగెదరొ? 10.మూర్ఛిల్లి. 11.దూరడించి? 12.జీఱి.

నులుకవు; భీతిల్ల; వొకయింత గలఁగ;
వలయవు; శోకింప; వదియేమి నీవు?
నానావిధంబుల నా యంతరంగ
మూనినవగలఁ[1]బె ల్లుడుకుచున్నదియు.
నడవుల కొంటిమై యట పోయినాఁడు;
తడవాయెరాఁడు; యుద్ధంబున నేఁడు
కడిఁదిరక్కసుల కెక్కడఁజిక్కినాఁడొ?
తడయక పోవయ్య, ధరణీశు [2]కడకు."
నని యత్రుపూరంబు లందంద యొలుకు
జనకనందనకు లక్ష్మణుఁడిట్టులనియెఁ:
"దల్లి! నీ వేటికిఁదలఁకెదు? రామ
వల్లభునకుఁగీడువచ్చునే యెందు?
నెఱుఁగవే నీ కూర్మిహృదయేశుమహిమ?
యెఱిఁగియు వెడమాట లిట్లాడఁదగునె?
నివ్వటిల్లెడివగ నిన్నింత గలఁప
నెవ్వఁడో యొక దైత్యుఁడిటు చీఱెఁగాక.
చలియించునే రాజజగతీశుఁడింత
తలఁకి పల్కెద; వింతదైన్యమేమిటికి?
నినకులాధిపుఁడేడ? యీ దైన్యమేడ?
జనకజ! నీవేల చంచలించెదవు?
తలమీఱి రఘురామధరణీశుఁదొడరి
పొలియక నిలుతురే పోరి రాక్షసులు?
మిడుతలు కార్చిచ్చుమీఁద గర్వించి
పడి నిల్వనేర్చునే భస్మమౌఁగాక!
కావున రామాజ్ఞఁగడచి నిన్ డించి
పోవఁజూచుట నాకు బుద్ధిగా దింక.
నీ కానలోన నిన్నిటు డించిపోవ
నే కీడు వుట్టునో; యేఁ బోవ వెఱతు.
నలయక నా మాటలాత్మలో నమ్మి
తలఁకకు."మనవుడు ధరణీతనూజ
యొలసినరోషాగ్నులొగిఁ బర్వుచుండ
నలయుచు సౌమిత్రి నట దూఱఁబలికె:
"నీవు రామునిదెస నెఱయ భక్తుఁడవు;
నీవేల నేఁ డింతనీచుండ వైతి?
శ్రీరాముఁడిట నిన్నుఁజీఱుట వినియు
దారుణగతిఁబగదాయచందమున
నెమ్మదినున్నాఁడ; విది నీకుఁదగునె?
"తమ్ముఁడు ప్రాజ్ఞుఁడుత్తముఁడీతఁ"డనుచు
భూపతి నిను నమ్మిపోయినచోట
నీ పాపవర్తన మేల గైకొంటి?
వగు; నెఱుంగుదు; రాముఁడసురులమాయఁ
దెగుట నిక్కముగాఁగఁ దెలిసి నీ వర్థి
ననుచితమతిఁబూని యనుమాన ముడిగి
ననుఁబొందఁదలచెదొ నాన వో విడిచి?
కాదేనిఁగొనిపోయి"కైకేయిసుతుని
కాదట నొప్పింతు."నని తలంచెదవొ?
యేను నా దగుజీవ మీశరీరమునఁ
బూనఁ దలంచుట బుద్ధిగాదింకఁ;
దడయక పోయి గోదావరిలోనఁ
బడి ప్రాణములు వాతుఁబలుకు లేమిటికి?
ననిబెట్టిదపుమాట లవనిజ వలుక
విని లక్ష్మణుఁడు సాల వేదనఁబొంది
రాముఁబేర్కొని కర్ణరంధ్రముల్ మూసి
దీమసంబున నాల్గుదిక్కులు సూచి:

1.బెల్లులుకు. 2.వెదక.

"పలు[1]పాపములు సీత పల్కుచున్నదియు
దెలియవింటిరె? వనదేవతలార!
మీరిందఱును సాక్షి; మేదినీతనయ
ఘోరభాషల నన్నుఁగ్రూరతఁబలికె."
నని బాష్పలోచనుండై లక్ష్మణుండు
దనమది"నిఁక నిల్వఁ[2]దగవుగా."దనుచుఁ
"దల్లి! యే నిదె పోయి తడయక నీదు
వల్లభుఁగొనివత్తు వగవకు."మనుచు[3]
జగతీతనూజకు సద్భక్తి మ్రొక్కి
పొగులుచు రాముచొప్పునఁబోయె. నంత,

సీతాపహరణము

నత్తఱి రావణుం[4]డతిసంభ్రమమున
నుత్తలంబునఁజిత్త [5]ముడుకుచునుండఁ
గరమున దండంబు ఘనకమండలము
నురులలాటంబున నూర్ధ్వపుండ్రంబుఁ
గొలఁదులౌవ్రేళ్లను గుశపవిత్రములుఁ
బొలుపొందు పేరురంబున జందియములు
నరుదుగా వలచేత నక్షమాలికయు
సరిఁబూనియున్న కాషాయవస్త్రములుఁ
దులసిపూసలపేర్లతోడ ముందఱికి
వలనొప్ప నొకకొంత వ్రాలినమెడయు
బడుగుదేహంబును బావలుఁజింపి
గొడుగున వెడ ముడిగొన్నట్టిశిఖయు
నలవడఁగపటసన్న్యాసివేషంబు
విలసిల్ల వెడవెడ వ్రేళ్లెన్నికొనుచుఁ
గొన్నిమంత్రంబులు గొణుఁగుచు మునులు
ద న్నెఱుంగుదురని తత్తఱింపుచును
దలకొన్న ముదిమిచేఁదల వడఁకంగ
నలయుచు సొలయుచు నరసిచూచుచును
నంతంత నిలుచుచు"హరిహరీ!"యనుచు
శ్రాంతిఁబొందుచుఁబర్ణ[6]శాలకు వచ్చి
తనుఁజూచి"వనదేవతలు జగద్రోహి
చనుదెంచె వీఁ."దని సభయులై యొదుఁగ
నిక్కంపు[7]మునివోలె నిలిచినఁజూచి
గ్రక్కన వైదేహి గడుభక్తి[8]మెఱసి
యక్కపటాత్ము సంయమిగాఁగఁ దలఁచి
మ్రొక్కి హస్తాంబుజంబులు ముకుళించి
పొలఁతి యభ్యాగతపూజ [9]గావింపఁ
గలఁగుచుఁ[10]గైకొని కమలాక్షి కనియె:
'నో భామ! నీ విట్టియుగ్రదుర్గముల
నే భంగిఁజరియించె దిట్లొంటి నిలచి?
రతివొ; శ్రీసతివొ; భారతివొ; కాకున్న
క్షితి మర్త్యసతులకీ చెలువంబు గలదె?
నీ మోము[11]పండువెన్నెలపిండుఁదెగదు
నీ మోవి కెంపుఱానిగ్గులఁదెగదు;

1.మరు పాపముల్ పలుకు. 2.దరము. 3.నినుఁదల్లి మాఱుగా నేను భావింతు – ననుఁజిత్త మెరియ మిన్నక యాడితిట్లులే; యేను బోయెద నమ్మ, యిది నీకుఁగీడు – కానోపు ననుచు నిక్కముగాఁగఁ బలికి; జగతీ.... 4. దరుదారవేచి, దయ్యెడవేచి. 5. ములుకుచు. 6. శాలాంతరమున 7.యతి . 8. లేచి, వచ్చి. 9.గావించి – క. 10. నట్లున్నఁగల్యాణిఁజూచి. 11.నిండు.... నిగ్గుఁ.

నీ మేను సౌదామనీలతఁ గేరు;
నీ మాట సుధ తేటనీటుల మీఱు;
నీ వేణి జలధరనికరంబుఁదఱుము;
నీ విలాసంబు వర్ణింప నా తరమె?
తరుణి! నీ కౌఁగిటఁ దవిలి సుఖించు
పురుషుఁడు తలపోయఁబురుషోత్తముండు.
కామిని నీ పొందుగలవాఁడె పూర్ణ
కాముఁ;డాతఁడు నిత్యకల్యాణుఁడరయ.
నిచ్చట నీ యున్కి కెంతయు [1] వగపు
నచ్చెరు వయ్యెడు నబ్జాక్షి! [2]మాకు
నెలఁత! నీవెవ్వరు?[3]నీ వేలయింత
నలిఁగెద విక్కాననమ్మునఁ జిక్కి
యంతయు నెఱిఁగింపు."మనుటయు సీత
యెంతయు భక్తితో నేర్పడఁ బలికె:
ననఘాత్మ! రఘురామునతివ; మాతండ్రి
జనకుండు; మామ దశరథేశ్వరుండు;
నాపేరు సీత; యున్నతకీర్తి రామ
భూపతి తమతండ్రి పొమ్మన్న వెడల
కాననంబుల నుండఁగడఁగి వచ్చుటయు
నేనును లక్ష్మణుండేఁగుఁదెంచితిమి.
ఈ యాశ్రమంబున నేము ముప్వురముఁ
బాయని నియతిఁదాపసులమై యుండ
నొలసి మా ముందఱ నొకపైఁడిమృగము
పొలయుటయును నేను భూనాథుఁజూచి
దాని[4]నేగతినైనఁ దగిలి తెమ్మనినఁ
బూని రాముఁడు వోయెఁ.బోయినవెనుక
"హాలక్ష్మణా!"యను నార్తరావంబు
శూలమై నా చెవిసొచ్చి కాఁడుటయుఁ
బొగిలి లక్ష్మణు నేను బొమ్మన్నఁబోయె;
మగుడిరాఁ;డిదియేమిమాయయో యెఱుఁగ."
ననిచెప్పి మునిఁజూచి:"యనఘ!నీపేరు
వినుపింపు మిట కేల,విచ్చేసి?"తనుదుఁ.
గొంకక తనదైన కుహకత్వ ముడిగి
లంకాధినాథుఁ డాలలన కిట్లనియె:
"వనజాక్షి! విను, మేను వనధిమధ్యమున
నెనయ లంకాపురంబేలెడివాఁడ;
రాక్షసాధిపుఁడ; విశ్రవసునందనుఁడ;
యక్షేశుననుజుండ; నఖిలదిగ్జయుఁడ;
రావణుండనువాఁడ; రణమున నెదిరి
దేవాసురులనైనఁ దెగటార్చువాఁడ;
వనిత! నీ రూపలావణ్యసంపదలు
విని చూడవచ్చితి వేడ్క లుప్పొంగ.
నవయుచుఁ బేదమానవునితోఁగూడి
యువిద! యీ యడవుల నుండనేమిటికి?
నా రాజ్యమంతయు నలినాయతాక్షి!
కోరి యేలుచు నీవు కొమరు దీపింపఁ
బొగడొందుపెంపునఁ బుష్పకంబాది
యగు విమానములందు హర్మ్యంబులందు
సుర గరుడోరగాసుర సిద్ధ సాధ్య
వరకన్యకలు గొల్వ వర్తింతుగాక!
నీ యంఘ్రిరుచులు నా నిలయభూములకు
మాయని మణికుట్టిమములగుఁగాక!
చెలువ! నీ చూపులసిరులు నా మేడ
కలువతోరణముతోఁగలహించుఁగాక!

1.మాకు. 2.యిపుడు. 3.వింతయేల? 4.చర్మము నాకుఁదగిలి.

నీ మందహాసంబు నిత్యంబునాదు
ప్రేమాంబునిధికిఁజంద్రిక యగుఁగాక!
రమ్ము నా లంకాపురమ్మున."కనిన
[1]నమ్మాట విని సీత యతిభీత యగుచు
ధీర గావున వానిఁదృణముగాఁజూచు
తీరునఁ దన చేతితృణముఁజూచుచును[2]
"సారపతివ్రతాచారగా యనక
యోరి! నన్నిట్లాడ నుచితమే నీకు?
ననిమిషయోగ్యపూర్ణాహుతి శునక
మునకు దుర్లభమైనపోల్కి భావింప
శ్రీరామచంద్రునిఁ జెందిననన్నుఁ
గోరి కామింప నీకును నెన్నితలలు?
పొమ్ము గుట్టున నీదుపురవరంబునకు;
నెమ్మదిఁ బోక దుర్నీతి యే మేనిఁ
దలఁచితివేని, నా ధవుఁడు రాఘవుఁడు
విలసితశస్త్రాస్త్ర విదితలాఘవుఁడు
హరచండకోదండ హరణవినోది
ఖరదూషణాది రాక్షసశిరశ్ఛేది
నిన్ను నీ వంశంబు నీఱు గావించు.
నెన్నంగ నీకు నా యినకులాగ్రణికి
నక్కకు సింహంబునకును, దోమకును
దిక్కరికిని, బయోధికిఁగాలువకును,
వాయసంబునకును వైనతేయునకు,
నే యంతరువు పెద్దలేర్పఱింపుదురు;
ఆ యంతరువు గల దటుగాన నీవు.
ధీయుక్తి లంకకుఁదిరిగిపొమ్మింక."

ననవుడు రావణుం డాగ్రహోదగ్ర
జనితోగ్రదృష్టిమై జానకిఁ జూచి
యనుపమాటోపుఁడై యా రూపముడిగి
తనమనోవీథిఁ గందర్పాగ్నిమండఁ
బదియవస్థలు దోచి భాసిల్లుపగిదిఁ
బదితలల్ మణిజూటపంక్తుల నొప్ప,
నా యవస్థలఁగోర్కులవి యిన్మడింపఁ
బాయనిగతి నొప్ప బాహు లిర్వదియుఁ
గొన లిన్మడింపఁగోర్కులు పల్లవించె.
నన రక్తరుచులైన హస్తంబు లొప్ప,
లలిఁదోచు కోర్కిపల్లవములఁ బుష్ప
ములువోలె నాయుధంబులు పొల్పుమిగులఁ
బరగ దివ్యాంబరాభరణైక కాంతు
లరుదార మదనాగ్నులై మండుచుండ
నతిభీకరాకారుఁడై నిల్చుటయును
ధృతి దూలి సీత భీతిల్లి మూర్ఛిల్లె.
వడగాలిఁ బడియున్న వనలతవోలెఁ
బడియున్నఁగనుఁగొని పంక్తికంధరుఁడు
గ్రమ్మియశ్రువులొల్కఁగౌఁదీగ[3]యుల్కఁ
గ్రుమ్ముడి [4]బిగియూడఁ, గుచములల్లాడ
నందంద దెగి రాల హారరత్నములు,
పొందినభయశోకముల మేను వడఁక,
నచ్చారులోచన నదయత నెత్తి
తెచ్చి రథంబుపైఁదెఱఁగొప్పఁబెట్టి.
దైవంబు ప్రేరేపఁ దనపాలిమృత్యుఁ
దేవత గొనిపోవు తెఱఁగు [5]నఁ బేర్చి,

1.నమ్మానవతి సీత. 2.ఆ నాతి శ్రీరాము నాత్మలోఁదలఁచి – దానవుఁజూడక తరుణి యిట్లనియె, సార.... 3.నులియ. 4.వీడంగఁ. 5.దీపింప.

యమరారి గొనిపోవ నాకాశవీథిఁ
గమలలోచన దేఱి కనువిచ్చి చూచి
పెదవులు దడుపుచు బిగిచన్నుదోయిఁ
బ్రిదిలినపయ్యెద బిగియఁజేర్పుచును[1]
ఎలుఁగెత్తి [2]కొదమకోయిల [3]గ్రోల్చినట్లు
పలుమాఱు విధి దూఱి ప్రాణేశుఁజీఱి
యలఁతయుఁగోపంబు నతివిషాదంబు
వెల [4]వెలపాటునై విలపింపఁదొణఁగె:
"నో రాఘవేశ్వర! యోరామచంద్ర!
నీరజహితవంశ! నీ దేవి, నన్ను
ననదచందంబున నక్కటా! నేఁడు
కొనిపోవుచున్నాఁడు కుటిలరాక్షసుఁడు;
వేవేగ చనుదెంచి వీని [5]మర్దించి
కావవే నా లజ్జఁ; గావవే నన్ను."[6]
"నేలరా, రాక్షస, యీ నింద నీకు?
నీ లంక నేలరా, నీవె [7]కాల్చెదవు?
తగదురా నీకు నీ దారుణక్రమము.
తెగటార్చురా, నిన్నుఁదివిఱి రాఘవుఁడు."
"కనకమృగంబేల కనుఁగొంటి నొంటి?
నినవంశవల్లభు నేల పొమ్మంటిఁ
గాదన్న పలుకేల కైకొననైతి
మేదినీవిభుఁడేల మృగముఁదేఁబోయె?
జగతీశులా వేల చర్చింపనైతిఁ?
బొగిలి లక్ష్మణునేల పొమ్మంటిఁదిట్టి?
యీ పల్కులేమిటి? కిటు సేయకున్న
నా పాలివిధి యేల నన్నుఁబోనిచ్చు?"
"నన్న, లక్ష్మణ!నిన్ను నభిమానధన్యుఁ!
గన్నతల్లిగ నన్నుఁగరమర్థి నెన్ను
నున్నతగుణమాన్యు, నుదితసౌజన్యు
నన్నిచందముల నే నాడినఫలముఁ
గుడిచితిఁజేసేతఁ; గోపంబు దక్కి
కడువేగమున వచ్చి కావవే నన్ను."
"నక్కటా! కైక! నీ వడిగినవరము
లిక్కడఁజేకూడెనే? యిటమీఁద
నీ కుమారుండును నీవును గూడి
యేకాతపత్ర మీ యిలయెల్ల నేలు."
మని రామవిభుఁజీఱి యసురేశుదూఱి
తనచేఁతఁదెగడి యా దైవంబుఁబొగడి
కాకుత్స్థతిలకు లక్ష్మణుఁగొనియాడి
కైకఁబోనాడి శోకంబున మఱియు:
"మిథిలేశుకూఁతుర! మేదినిఁబంక్తి
రథునకుఁగోడల, రామునిదేవి,
వలఁతులై కావనెవ్వరు లేనిచోటఁ
బొలదిండి సెఱగొని పోవుచున్నాఁడు;
తరులార! నా సహోదరులార! మీరు
ధరణీశునకు నిది దగఁజెప్పరయ్య!"
"సురలార! మీరైన సురవైరిఁదాఁకి
వెరవొప్ప నా చెఱ విడిపింపరయ్య!"

1.వేడ్కఁజకోరముల్ వెన్నెల గ్రక్కు – మాడ్కిఁదమ్ముల జారుమకరంద మనఁగ, నాననశశిఁ దోచునమృతబిందువుల – పూనిక కన్నీరు పొటపొటఁదొరుగ, నెలుఁగెత్తి... 2.తొగరుఁగో. 3. గూసి. 4.వెల్లఁబాటు 5.భంజించి, నిర్జించి. 6.ననిపిల్చుచును మగ్గలంబైనఁ – శోక గనలుచు సీత యాకఠినాత్ముకనియె. 7. మ్రింగెదవు.

నిండినభక్తితో ని న్నాశ్రయించి
యుండుదు ననుఁగావ నుచిత మీవేళ;
దగిలి నీవైన గోదావరీదేవి!
[1]జగతీశునకుఁజెప్పఁజనుఁజెప్పవమ్మ"
"బ్రల్లదుచే[2]ది లోఁబడి చిక్కువడితిఁ
దల్లి! నీవైనను దయఁజూడవలదె?
భూదేవి! రఘురామభూపాలమణికి
నీ దురవస్థ పెంపెఱిఁగింపవమ్మ!
"వీరువారనక యీ విధమునఁజీఱి
నోరెండె; ధృతి దూలె: నొచ్చెఁబ్రాణములు;
ననుఁగావరయ్య, కిన్నరులార! పుణ్య
ధనులార! ఘనులార! తాపసులార!
కృతులార! హితులార! ఖేచరులార!
వ్రతులార! యతులార! వనజాక్షులార!
కరులార! హరులార! గంధర్వులార!
నరులార! గిరులార! నాగేంద్రులార!"
యనిపెక్కు తెఱఁగుల నమ్మహీతనయ
పొనుపడి శోకింప భూదేవి వడఁకె;
గౌతమి పాఱక గ్రక్కన నిలిచె;
నా తఱి సకలభూతాక్రోశ మెసగె;
"నన్యాయమన్యాయ!"మని మునుల్ కపట
సన్న్యాసి రావణుచందంబుఁదెలిసి
పొగిలిరి శోకాశ్రు[3]పూరంబు లొలుక.
మృగములు నిలుచుండె మేఁతలుమఱచి;
పక్షులు వాపోయెఁబవనంబు లణఁగె;
వృక్షముల్ వాడె; నా విలమయ్యె నభము
దిక్కులు వగిలెను దినమణి నొగిలె;
"దిక్కేది?"యని ధర్మదేవత పొగిలె;
వనదేవతలు సాల వగచిరి; సాధు
జనులెల్ల నేడ్చిరి జానకిఁజూచి.

జటాయుయుద్ధము

యత్తఱి విహగేంద్రుఁడరుణతనూజుఁ
డుత్తమసాహసుండొక కొండనుండి
యుక్కలుండగు జటాయువు బిట్టు వినియె
నక్కటా! రఘురామ!"యనునార్తరవము.
విని సంభ్రమించి నివ్వెఱఁగంది దిశలు
గనుఁగొని మోమెత్తి గగనంబు సూచి:
"యదయుఁడై రావణుండా రాముదేవిఁ
బొదివి యిమ్ములఁగొనిపోవుచున్నాఁడు.
నాఁ డీ వనంబున ననుఁగన్న మొదలు
పోఁడిమి ఘనమైత్రిఁబ్రోచు రాఘవుఁడు.
తగదింక వర్జింప; దైత్యునిర్జించి
తెగువమై వైదేహిఁదెత్తు; [4]నొండేని,
నినకులాధిపునకై యింకఁబ్రాణంబు
లనిమొన నొప్పింతు."నని నిశ్చయించి
కులిశంబుధార తాఁకునకు నెబ్బంగి
నలవిగా కెగయు మహాద్రిచందమున
[5]నురుశక్తి మెయివెంచి [6]యూఁకించి
యెగసి
పొరిఁబొరి గిరిశృంగములు నుగ్గుగాఁగ,

1.జగతీశ్వరునితోడఁజని తెల్పవమ్మ! 2.ఁజెఱఁబడి. 3.పూరముల్ దొరుగ. 4.ఁగాదేని. 5.నురువడి. 6.యుడువీధికెగసి.

మరలించి పుక్కిటిమాంసఖండములు
ధరణిపై నుమిసి యుదగ్రభావమున
ఖరనఖంబులనున్న కరి సింహ శరభ
శిరము లంతంతన చిద్రుపలై తొరుగఁ,
బటుతుండరోచులు పక్షదీధితులు
చటులకోపోగ్రలోచన [1]రుచుల్ వర్షఁ
బక్షానిలంబులఁ బర్వత[2]శిఖర
వృక్షముల్ విఱిగి[3]దిగ్విపరంబు నిండఁ,
బరగురావణతమఃపటలంబు నడఁప
నరుదెంచుమధ్యందినార్కుచందమున
నాసన్న[4]ఖలరావణాదిత్యు మ్రింగ
రాసి యుగ్రతవచ్చు రాహుచందమున,
వడిఁబేర్చి [5]పఱచురావణరాహుమ్రింగఁ
దడయక చనుదెంచు తార్క్ష్యునిపగిది:
"నిలునిలు పోకుము; నిలు పోకు పోకు;
నిలునిలు; రఘురామనృపచంద్రుదేవిఁ
గుటిలరాక్షస! యెందుఁగొనిపోయె దింక?
నెటపోయె; దెటపోయె; దెందుఁబోయెదవు?
పోయినఁబోనీను [6]పొరిగొందునిన్ను;
వ్రేయుదు,ఖండింతు,విదళింతుఁ,ద్రుంతు,
దండింతుఁ[7]దుండింతుఁదలలుత్తరింతుఁ
జెందుబెందుగ." నంచు సీత నీక్షించి:
యోడకోడకు దేవి! యుగ్రరాక్షసుని
నీ డాడి నీ చెఱ నే విడిపింతు."
ననిన యా పల్కు మహానిదాఘమున
వనమయూరికి ఘనధ్వనియునుబోలి
వాడినచేనికి వానయుఁబోలి
వేడుక గొంత గావించిన నలరి
యా సీత వల్కె: "జటాయువా! నన్ను
నీ సురకంటకుండెత్తి యుద్వృత్తి
మాయచే రామలక్ష్మణుల వంచించి
యో యన్న! కొనిపోవుచున్నవాఁ."డనిన
నలుకమై రథమున కడ్డంబు వచ్చి
ప్రలయాభ్రనిర్ఘోషపటుభాషణములఁ
బలుమాఱు దశకంఠు భర్జించి మించి
నిలిచి యిట్లనియె నూనిన కోప మెసగఁ
"బరమపావనుఁడైన బ్రహ్మమన్మఁడవు;
వరపుణ్యనిధి విశ్రవసు తనూజుఁడవు;
ధనదానుజుండవు; దానవాగ్రణివి;
విను మిట్టికృత్యంబు విహితమే నీకు?
జగదేకపతి రామచంద్రుని దేవిఁ
దగదోరి! కొనిపోవఁదగిలి యిబ్భంగి.
ముదలించి తేక రాముని డాఁగురించి
సుదతి నీ భంగిఁదెచ్చుట బంటుతనమె?
నీ లంకయును నిన్ను నీ బంధుజనులఁ
గాలుచు నోరి! రాఘవుకోపవహ్ని.
యెఱిఁగియు విషమిటు లేల క్రోలెదవు?
ఎఱగొన్న పెనుబాము నేల త్రొక్కెదవు?
అఱువదివేలేండ్ల యతివృద్ధు నన్ను
నెఱఁగుదో యెఱుఁగవో యే జటాయువను.
ఈ పుణ్యసాధ్వి నీవిప్పుడొప్పించి
పోపొమ్ము; పోకున్నఁ బోరిలో నిన్నుఁ

1.ములుదనర (చెదర). 2.తాగ్రముల. 3.దిగ్వీథులునిండ. 4.బలు. 5.కదియు. 6.బోరిలో, బోనీను. 7.నినుబట్టితల.

దుండాగ్ర [1]ధారలఁదునియలు సేసి
మండిత [2]చర్మమర్మములు భేదించి
యడరి నీదైన ప్రాణాభిమానములు
విడిపించి జానకి విడిపింతు." ననుడు
నరదంబు నిలిపి యుదగ్రుఁడై దైత్య
వరుఁడల్గి విలు గుణధ్వని సేసి యార్చి
ఘోరబాణము లేయఁగోపించి విహగ
వీరుఁడు తద్బాణవితతులు ద్రుంచి
యురుపక్షయుగమున నురము దట్టించి
పొరి ఫాలములు సీఱి భుజములు వొడిచి
దరమిడి ఖరనఖతతుల నొప్పింపఁ
గరముఁగోపించి రాక్షసకులేశ్వరుఁడు
ఖగరాజు నెఱకలు గాఁడనుగ్రంబు
లగు బాణములు [3]వది యడరి
యేయుటయుఁ
దుండాగ్రమున విల్లు దునియలుగాఁగ
ఖండించి వడిఁబతాక[4]ము నేలఁగలపి
దనుజేశుమకుటముల్ ధరఁ[5]బడఁదన్ని
పెనఁచి సారథిఁబట్టి ప్రేవులు [6]సీఱి
తలమీఱి దనుజురథ్యములఁజెండాడి
చలమొప్ప నరదంబుఁజదియ
మోఁదుటయు
విరథుఁడై రాక్షసవిభుఁ[7]డు [8]గంపించి
ధరణిపైఁబడి లేచి ధరణిజఁగొనుచు
మాయాబలంబున మఱి మింటి కెగసి
పోయెఁ.,బోయినఁజూచి పోనీక [9]మఱియు
నడ్డగించి జటాయు వాకాశవీథి
నొడ్డినగతిఁదాఁకి:"యోరి, పాపాత్మ!
జుణిఁగి యే లోకంబుఁజొచ్చిననైనఁ
దృణముగాఁబట్టి వధింతు ని"న్ననినఁ
దిరిగి రోషమున దైతేయవల్లభుఁడు[10]
కరముగ్రమైన ముద్గరము వైచుటయు
నది తుండమునఁద్రుంచి యతనిమస్తములు
సదియంగ నడిచి కేశములు [11]రాల్చుటయు
సురవైరి గోపించి స్రుక్కక కదిసి
యురువడిఁబక్షీంద్రు నొడిసి రాఁదిగిచి
మొగిఁబట్టి యందంద ముష్టి[12]ఘట్టనలఁ
దగిలి నొప్పింప నుద్ధతశక్తి మెఱయ
దనుజేంద్రవిహగేంద్రదారుణయుద్ధ
మనిమిషాదులు సూచి యచ్చెరుపడిరి.
అరుదైనకడమిమై నంత రావణుఁడు
కర ముగ్ర[13]గతి మించి ఖడ్గమంకించి
యెఱకలుపదములు [14]నెగిచి త్రుంచుటయు
నెఱిదూలి ఖగపతి నేలకువ్రాలె[15]
నంత సంతోషించి యవనిజఁగొనుచు
నెంతయు రయమున నేఁగె రావణుఁడు
అప్పుడు బ్రహ్మాదులగు సురల్ మునులుఁ
"దప్పదు రాముచే దశకంఠుఁ డీల్గు;

1.మునవిల్లు. 2.వర్మ. 3.వడినడరి (నదర –నే). 4.యు... గూల్చి. 5.డొల్ల (ద్రెళ్ల, డుల్ల) నేసి. 6.చీల్చి. 7.డంతలోన. 8.గోపించి. 9.పేర్చి. 10.తరము గాకున్కి నద్ధరణిజ డించి – పరుషరోషానల ప్రభ లుప్పతిల్లఁ; గరముగ్ర.... 11.ద్రెంచుటయు. 12.ఘాతముల. 13.మైనట్టి. 14.నెరయఁ ద్రుం. 15.వ్రాలిన వైదేహి వగ నొక్కవృక్ష – మూలంబుఁజేరి రామునిఁబేరుకొనుచు, వాపోవుచుండ, ✓ రావణుఁడంకసీమ – నా పరమపతివ్రతాంగన నునిచి, యంత...

మన మనోరథములు మనకు సిద్ధించు."
నని చెప్పికొని యుబ్బిరందఱుఁబ్రీతి.
ననిమిషపథమున నంత రావణుఁడు
చనురయంబున సీతచరణ నూపురము
సురవైరి కుత్పాత సూచకం[1]బగుచు
నురువడిఁ[2]బఱతెంచునుల్కయై పడియె.
జగతిపై జాహ్నవి జలధార లొలుకు
పగిదియై యాకాశపథమున నుండి
చెలువకుచంబులఁజెలువొందుహార
ములు ద్రెవ్వి యందంద పుడమిపైఁబడియెఁ.
నా లోన సీత"హాహా"రవంబెసగ
లోలోనఁగడు నడలుచుఁబోయి పోయి
యట ఋశ్యమూకంబునందు వానరులఁ
బటుసత్త్వులేవురఁ[3]బరికించి కాంచి
తన [4]వస్త్రమునఁగొంత [5]దగఁజించిపుచ్చి.
తనభూషణంబులు దాన బంధించి
"వీరైన రామభూవిభున కీ వార్త
లారయఁదెలుపరే."యను బుద్ధినపుడు
తడయక రాముచే దశకంఠుఁడింకఁ
జెడునంచు ముడియ వైచినబాగు దోప
వారి మధ్యంబున వైచుచుఁ[6]బోవ
వారును దాఁచి[7]రి వడిఁదానిఁబుచ్చి.
దనుజాధిపతి యంత దశరథాత్మజులు
'దనవెంట వత్తు' రన్‌తల్లడంబునను
వెలవెలఁబాఱుచు వెనుకఁజూచుచును
దలఁకుచు వడి సముద్రము దాటిపోయి
జడిగొను[8]మరణసూచకనిమిత్తములు
పొడ[9]సూచుచును రయంబునలంకఁజొచ్చి

లంకలో సీతనుంచుట

యనుపమవివిధభోగాస్పదంబైన
తన నగరికి వచ్చి తగు రాజసమున
జనకజకును దన సకలసంపదలు
మునుకొని యెంతయు ముదమొప్పఁజూపి
"యివె నా నివాసంబు; లివె నా ధనంబు;
లివె నా తురంగంబు;లివె నా గజంబు;
లివె యేను దివిజులనెల్ల భంజించి
తివుటమైఁదెచ్చిన దివ్యరత్నములు;
నిదె కుబేరుని గెల్చియేను గైకొన్న
మది కింపుగావించుమణిపుష్పకంబు;
వీరె నా కుడిగముల్ వేర్వేఱ సేయు
చారణామరసిద్ధసాధ్యకన్యకలు;
వారె నా మాట గర్వమునఁగైకొనక
కారాగృహంబుల గాసిల్లుసతులు;
నవె నాట్యశాల; లల్లవె కేళివనము;
లివె చంద్రశాల లోయిందీవరాక్షి!
కరమర్థి నింతకుఁగర్తవై నీవ
యరుదుగా భోగింపు మఖిలసంపదలు."
ననవుడుఁదృణఖండ మతివచేఁబట్టి
కొని పల్కె వానిఁగైకొనక యెంతయును

1.బనఁగ. 2.జనుదెంచి యుర్విపైఁబ. 3.బద్మాక్షి. 4.పుట్ట. 5.దడయకచించి. 6.బోయె. 7.రవ్వల నది పుచ్చి. 8.సమర. 9.సూపఁగను.

"ఓరి! నీ కీ పాప మూరకపోదు
ఘోరాగ్నియై నిన్నుఁగొని కాల్చుఁగాని;
నిడివిగా బ్రదుకరు నీవు నీ వారు;
చెడిపోవఁగలవారు; సిద్ధ[1]మీ పలుకు.
రాముబాణానల రాశిలోఁగూలి
నీమేను వడిఁగాలి నీఱు గాకున్న
ఘనమైన యీ పాతకము లొంటఁదీర."
వని పల్కి వైదేహి యందంద పొగిలి
"యిట్టిదుర్వాక్యంబు [2]లేను నా చెవులఁ
బెట్టితి; నేఁడు నాపెంపెల్లఁ[3]బొలిసె;
[4]నామాన మిటుసేసి నన్నింతసేసె;
నేమని పలవింతు[5]నేను నా విధికి?"
నని మహారోదన మందంద సేయఁ
దనమదిఁగోపించి దనుజవల్లభుఁడు
తెఱఁగొప్ప నప్పుడు త్రిజటాదులైన
తెఱవలఁబిలిచి ధాత్రీపుత్రి[6]ఁజూపి:
"యెందునేమఱకమీరిందఱుఁ[7]గూడి
పొందుగా[8]ననుఁబొంద బోధించుకొనుచు
నెనసిన కడఁక నీ యింతి నశోక
వనమున నిడుకొని వర్తింపుఁ."దనుచుఁ
బనిచి కాపుగఁబెట్టి పంక్తికంధరుఁడు
తనమది మదనాగ్ని దరికొన నుండె.

శ్రీరామ దుఃఖము

మాయామృగంబైన మారీచుఁజంపి
యా యెడ శ్రీరాముఁడన్యమృగంబుఁ
జంపి తన్మాంసంబుఁజర్మంబుఁగొనుచు
నింపొంది మరలి తా నేతెంచుచోట
మ్రోయుజంబుక రవంబునకుఁ
గుందుచును
నాయాసమందుచు నట వచ్చివచ్చి
రామభూపాలుఁడరణ్యమధ్యమున
సౌమిత్రిఁబొడగని చాల భీతిల్లి:
"యకట! లక్ష్మణుఁడ! నా యాజ్ఞగైకొనక
వికలధైర్యమున వివేకివై యుండి
యత్తన్వి సీత నయ్యడవిలో డించి
వత్తురే? యిట్లేలవచ్చితి వీవు?
జగతిపైఁగలుగు రాక్షసులెల్ల మనకుఁ
బగయౌట యెఱుఁగవే పలుమాఱు నీవు!
కులహాని గుణహాని గురుధర్మహాని
తలపోయవలవదే తమ్ముఁడా! నీవు!"
అనవుడు లక్ష్మణుండతిభీతిఁబొంది
యనయంబుఁగంపించి హస్తముల్ మొగిచి:
"జగదీశ! నాకిటు చనుదేరఁదగదు;
తగ [9]కుంట నెఱుఁగుదుఁద్రైలోక్యనాథ;
మాయామృగాకృతి మఱి మిమ్ముఁద్రిప్పి
పాయక మీ దివ్యబాణాగ్నిశిఖలఁ
గూలుచునుండి యాకుటిలరాక్షసుఁడు
"హా లక్ష్మణా!"యన్నయార్త[10]రవంబు
సీతామహాదేవి [11]చెవిసోఁక మిగుల
భీతిల్లి నీదైనపెంపెల్ల మఱచి:

1. మీమీఁద. 2.లీవు. 3.దూలె. 4.నాపాలికర్మమే. 5.నింక – నేఁడు. 6.నిప్పుడె. 7.గాచి. 8.ఁదను. 9.కున్కియె. 10.ఘోషణము. 11.చిత్తంబుసోఁక.

"యన్న, మీయన్న చొప్పరయఁబొమ్మన్న;
యెన్నఁడు [1]నెలుఁగింపఁడిటుదీనవృత్తి
సౌమిత్రి."యన[2]వుడు జానకిఁజూచి:
"భూమిజ! నీకింత పొగులంగ వలదు.
పనివడి మనయందు భయము వుట్టింప
నని రాక్షసుఁడు క్రూరుఁడై చీఱెఁగాక!
యినకులాధిపుఁడేడ? యీ దైన్యమేడ?
జనకజ! నీవేల చంచలించెదవు?"
అనవుడుఁగోపించి యా దేవి, నన్ను
వినరానిపలుకులు [3]వెస దూఱి పలుక
నేను నా మదిలోన నెంతయు వగచి
దానికి వనదేవతల సాక్షివెట్ట
యిట కేను వచ్చితి నిక్ష్వాకుతిలక!
యటుగాన తప్పుగా నవధరింపకుము."
అని బాష్పలోచనుండై మ్రొక్కి యున్న
యనుజన్ముఁగరముల నల్లన నెత్తి
కనుఁగవఁదొరిగెడు కన్నీరు దుడిచి
యనయంబు వగచి యిట్లనియె రాఘవుఁడు:
"ఆజన్మశుద్ధుఁడై యఖిలజ్ఞుఁడైన
యా జనకునిపుత్రియై వార్తకెక్కు
నా[4]పడఁతుక నిన్ను నాడుటలెల్ల
నాపదలకు మూలమని విచారించి
నిలువక వత్తురే? నీ[5]యట్టివాని
కలుగుట దగునయ్య, యతివమాటలకు!"
ననుచు సౌమిత్రినూరార్చి[6]యేతెంచి
జననాథుఁడ[7]టనిజాశ్రమభూమిఁజొచ్చి:

"యిదియేమి లక్ష్మణా! యీ యాశ్రమంబు
తుదిముట్ట శూన్యమైతోచుచున్నదియు;
వనదేవతానంద వచనఘోషములు
వినరావు; చెలఁగవు విహగనాదములు.
ఏలకో మునివరు లిట సంచరింప?
రేలకో సీత నాకెదురుగా రాదు?
కడుదీనమై బుద్ధిగలఁగెడు నాకు
నెడమ కన్నదరెడు నేలకో నేఁడు.
ఇక్కానలోపల నీవును నేను
నక్కటా! యేదుఃఖ మనుభవించెదమొ!"
యని పర్ణశాలకు నటు సేరవచ్చి
దినకరరుచిలేని దినలక్ష్మిఁబోలి
రేరాజుకళలేని రేయునుబోలి
శారిక లేని పంజరమునుబోలి
యెనయఁగోవిలలేని యెలమావిఁబోలి
కనుఁగొన విన్ననై కడుఁబాడువాఱి,
యున్నచందముఁజూచి యుల్లంబు గలఁగి
విన్ననై ధృతిఁదూలి వెలవెలవాఱి
పన్ని శోకరసంబు ప్రవహించె ననఁగఁ
గన్నుల బాష్పాంబుకణములు దొరుగఁ
బెదవులు దడుపుచు భీతిఁబ్రాణములు
సెదరఁదమ్మునిఁజూచి శ్రీరాముఁడనియె:
"బోలఁజూచితి నేను భూమిజ పర్ణ
శాలలోపల నున్నచందంబు లేదు;
పొదలఁబూవులు గోయఁబోయెనో! కాక
వెదక నొండొకజాడ వెడలెనో!కాక,

1. నెఱిఁగింపఁడీదీన. 2.నేను. 3.విడిచిపల్కుటయు. 4.పుణ్యవతి యెగ్గులాడుటయెల్ల. 5.యంతవాని. 6.యెంతయును. 7.దంత.

సరసులఁగ్రీడింపఁజనియెనో! కాక,
కరముగ్రమగుభీతిఁగ్రాఁగెనో! కాక
డాసి న[1]వ్వులకునై డాఁగెనో? కాక,
యీసునఁగొని యెక్కడేఁగెనో! కాక,
యే చందమో నాకు [2]నింతయుఁదెలియ?
దే చందమున సీత యిందులో లేదు?"
అని వితర్కించుచు నా పర్ణశాలఁ
జని చొచ్చి లోపల సకలంబు వెదకి
జానకి నా పర్ణశాలలో[3]పలను
గానక ప్రాణముల్ గలఁగి కంపింప
మనమెల్లఁజెడి మేను మ్రాన్పడి[4]బోధ
మను రవి శోకాబ్ధి నస్తమించుటయు
భ్రాంతి యన్‌చీకటి ప్రబలమై పర్వి
యంతరంగముఁగప్పి యక్షులు గప్పి
మఱలెడుధృతిఁగప్పి మానంబుఁగప్పి
నెఱసి[5]న వికలుఁడై నేలకు వ్రాలి;
"వదలక సీతకై వగచెడి నన్నుఁ
బ్రిదిలి పోనీక నొప్పించె నెవ్వగలు.
ఈవగ నాకిప్పు[6]డే త్రోవవచ్చె?
నే వెంటఁదరియింతు నింక నీ వగలు?
నే మెయి వచ్చితి మీ కాననముల?
కే మాటలాడుదు నితనితో నింక?
నే నన్న నితనికి, నతఁడు నా తమ్ముఁ
డేను నీతఁడుఁగూడి యెట్లు వేఁగెదమొ?
యనువిచారము బుద్ధి నణుమాత్రమైన
ననుపనేరక రాముఁడుల్లంబు గలఁగి
మదనవేదనల నున్మత్తుచందమున
బెదరి చూచుచుఁ దన పెంపెల్ల మఱచి
"తనుమధ్య! నీ వింత దడవెందుఁబోయి."
తని చూచు "నిందుర."మ్మని చేరఁబిలుచుఁ;
బ్రియమొప్పఁబయిఁబడి పెనఁచి
రాఁదిగుచు
బయలు గౌఁగిటఁజేర్చిపలుమాఱువగచు
నొయ్యన నూరార్చు; నొకకొంతవడికి
నొయ్యనఁదనలోన నొకకొంత దెలియు.
"నక్కటా! సౌమిత్రి! యవనీతనూజ
యెక్కడవోయెనో యేమైనయదియొ?
వెలి నడుగులచొప్పు వెదకియుఁగాన;
జలజాక్షి యా పర్ణశాలలో లేదు
ఏ దెసఁబోయెనో యిందీవరాక్షి?
యీ దెసఁగాదొకో? యిది పర్ణశాల
కాదొకో? యిది దండకావనభూమి
కాదొకో? రాముఁడఁగానొకో నేను?
నైన నా ప్రాణంబు లకట! యీ బొంది
లోనెట్టులున్నవి లోలాక్షిఁ బాసి?
పూని యీ యెడఁబ్రాణములతగుల్ రోసి
తా[7]నును దివికేఁగఁదలఁచితినేని
"వ్రతము[8]సెల్లింపక వచ్చె వీఁడెట్టి
సుతుఁ!"డంచు నను గణించునె దశరథుండు?
కాదేని వ్రతము సాంగంబుగాఁదీర్చి
మేదినిఁబాలింప మిన్నక పురికిఁ
జనినచో మిథిలుఁడచ్చటికి రా నతనిఁ
గనుఁగొనఁగా సిగ్గు గాదొకో నాకు?

1. పులులకై. 2.నేమియు. 3.నెందుఁ. 4.ధైర్య. 5.నిర్విణ్ణుఁడై. 6.ఁడీ. 7.నైన. 8.నిడిం.

నటు[1]గాన నన్ను నీ[2]యడవిలో విడిచి
పటుబుద్ధిఁబురికేఁగి భరతునిఁగాంచి
"తనయనుమతి సర్వధరణిఁబాలింపు"
మనిచెప్పి కైకకు నా సుమిత్రకును
కౌసల్యకును జనకజ సన్నతెఱఁగు
నా సుద్దియును దెల్పు; నను మది నిల్పు."
మని రాఘవుఁడు రెప్పలల్లన వ్రాల్చె.
జనకజ మును బర్ణశాలలో నుండి
పోయినగతి[3] మనంబుననుండి వెడలి
పోయెడు నని యడ్డముగఁజేర్చె ననఁగ.
నప్పుడు లక్ష్మణుఁడన్న చందంబు
తప్పక చూచి యెంతయు శోకమంది
"యే తల్లి పనిసేసి, యే తల్లిఁగొలిచి?
యే తల్లి తల్లిగా నిటమీఁద [4]నడతు?
నినకులాధిపుశోక మే[5]త్రోవ మాన్తుఁ?
దనకుఁదల్లులకును దన సోదరులకు
నెనయ నీతనితోడిదే లోకమగుట
[6]మనువంశమంతయు మడిసెఁ
బొ."మ్మనుచు
నందంద విలపింప నంతలో రాముఁ
డొందినమూర్ఛఁ దా[7]నొకకొంత దెలిసి
తలకొన్నవగలతో [8]దండకావనముఁ
గలయ నాలోకించి కన్నీరునించి
వనజాక్షిఁజింతించి వగలు రెట్టింపఁ
దనమది శోకించి [9]దైవంబు దూఱి:
"పోయితే సీత! నా బొందితోఁబాసి
పోయితే ననుఁబ్రాణములతోడ డించి!
పొరి సురాసురలోకపూజార్హ[10]మనక
హరువిల్లు[11]విఱిచితి నతివ! నీ కొఱకు.
బరునిఁగాఁదలపోసి బ్రాహ్మణుఁడనక
పరశురాముని భంగపఱచితిఁగడఁగి.
నీరజలోచన! నీకునై పూని
యీ రెండునిందల నేను గైకొంటిఁ.
గడపట నినుఁబాపెఁ[12]గష్టదైవంబు.
పడఁతి! నిందలఁబడఁబాలైతి నేను.
నీ వేడుకలు సూచి"నీ కేను బ్రియముఁ
గావింతు"ననిపోయి కపటమృగంబుఁ
జంపి తెచ్చితి దాని చర్మంబుఁగడఁగి
యింపార నెవ్వరి కిత్తు నే నింక?
మది నెల్లసుఖములు మఱచి కానలకు
వదలక నను నమ్మి వచ్చినచోట
నినుఁగావలేనైతి; నీ చన్నత్రోవఁ
గని రయంబున వచ్చికదియలేనైతిఁ;
బరువడి జగమెల్లఁ బాలింపఁజాలు
వరశక్తి గలిగినవాని చందమున
మునుకొని శరచాపములు దాల్చి ఘోర
వనదుర్గభూముల వర్తింప వచ్చి
పెడమఱి మా వారి పెంపెల్లఁదక్కి
పడఁతుక! నినుఁగోలుపడితి నేనింక.
నేణాక్షి! నినుఁబాసి యీ శరీరమునఁ
బ్రాణంబు లెబ్బంగిఁబట్టుదు నింక?

1.గాక. 2.వ. 3.ఁబ్రాణములుదనమేనఁ బోయినగతిగాఁగ బుద్ధిఁజింతింప – (మూర్ఛఁబొందె రాఘవుడు.) 4.దలఁతు,జూతు. 5. రీతి. 6.మన. 7.నొయ్యన. 8.ఁదమ్మునిఁజూచి. 9.ధైర్యంబుడించి. 10.మైన. 11.మోపెట్టి తతివ. 12.గడిఁది.

మేదినీతనయ! నీ మేనితోఁబాసి
యేదెస భరియింతు నీ దేహమింక?
నెలఁత! యీ విరహాగ్ని నీదు లావణ్య
జలధిలో మునుఁగక చల్లార్పరాదు.
తగిలి యీ శోకాబ్ధిఁదరుణి! నీ మేను
తగు తెప్ప గాకెట్లు తరియింపవచ్చు?
మగువ! నీ పాలిండ్లమఱుఁగు లేకున్న
నొగిఁగాముశరవృష్టి కోర్వంగరాదు?
పడఁతి! నీ ముఖచంద్రుప్రాపు లేకున్నఁ
గడతేరవశమె దుఃఖతమంబుచేత?
మటుమాయదైవంబు మత్సరంబూని
కటకటా! కపటమృగవ్యాజమునను
నన్నటు కొని చని నలినాక్షి! పిదప
నిన్నిటు గొనిపోయె; నేఁడిట్లు మనల
నిరువురఁబాపిన యీ దైవమునకు
నరుదెందుఁగల! దసాధ్యములెందుఁగలవు?
కోమలి! నిన్నెత్తుకొనిపోవు నప్పు
డేమని విలపించి? తేమంటి నన్ను?
నే దేశమున కేఁగి? తెందున్న దాన?
వే దుఃఖముల వేఁగె? దేమి సేసెదవు?
ఎవ్వరు గొనిపోయి? రేత్రోవఁబోయి?
[1]తెవ్విధి వాటిల్లెనే నేఁడు మనకు?
నీ యట్టిచదురాలు నీ యట్టిముగ్ధ
నీ యట్టి లావణ్యనిధి యెందుఁగలదు?
కలదొకో యొకనాఁడు గరమర్థి నిన్నుఁ
గలసి వినోదింపఁగమలాక్షి నాకు?[2]
జలజాక్షి! నినుఁగూడి సాకేతపురము
గలవాఁడ నని కాని, కాన నొండొకటి
కలకంఠి! నినుఁగూడి కనకహర్మ్యములు
గలవాఁడ నని కాని, కాన నొండొకటి
యలివేణి! నినుఁగూడి యఖిలభోగములు
గలవాఁడ నని కాని, కాన నొండొకటి
నెలఁతుక! నినుఁగూడి నిఖిలసౌఖ్యములు
గలవాఁడ నని కాని, కాన నొండొకటి
యిది మహారణ్యమై యిప్పుడు తోచె;
నిది పర్ణశాలయై యిప్పుడు తోచె;
నిది నాకుఁదపమని యిప్పుడు తోచె;
నిది నాకు దుఃఖమై యిప్పుడు తోచె;
నేలె మహీపుత్రి, యేలె మృగాక్షి,
యేలె సరో[3]జాక్షి, యేలె లతాంగి,
యేలె వధూమణి, యిన్నిచందములఁ
గాలుచునున్నాడఁ;'ఁగటకటా!"యనవు.
అలసయానము[4]లబాగంచల కిచ్చి
లలితాంఘ్రిరుచి ప్రవాళంబుల కిచ్చి
వరకుచోన్నతి చక్రవాకుల కిచ్చి
కరములకెంపు పంకజముల కిచ్చి
మెయిచాయ [5]క్రొక్కారుమెఱుఁగులకిచ్చి
నయనవైభవము మీనములకు నిచ్చి
చల్లనిముఖదీప్తి చంద్రున కిచ్చి
తెల్లని నగవు చంద్రికలకు నిచ్చి

1.తి. 2.దొరకునే యొకనాఁడు తొగరులేఁజిగురు – దరుము నీ మోవి సుధారసమాన, హరిణాక్షి, యొకనాఁటి కబ్బునేనాకుఁ – దఱచైన నీ చక్కఁదనము వీక్షింప జలజాక్షి.... 3.జాన్య. 4.రాజహంసల. 5.తొలుకారు.

చెలువంపుఁబలుకులు చిలుకల కిచ్చి
యలకలనునుఁగాంతి యళులకు నిచ్చి
రదములయొప్పు వజ్రంబుల కిచ్చి
పొదలుమైతావులు పూవుల కిచ్చి
సన్నపు నడు మాకసంబున కిచ్చి
[1]నిన్ను దైవము మ్రింగెనే? నేఁడు [2]సీత!
హా వామలోచన! హా పద్మగంధి!
హా వారిజానన! హా సీత!" యనుచు
వివశుఁడై రామభూవిభుఁడు పల్వగలఁ
దవిలి దీనతఁబొంది తమ్మునిఁజూచి:
"యే దెసఁబోయెనో? [3]యిందీవరాక్షి,
పోదమా! లక్ష్మణ! భూమిజ వెదక?
నొలసి యే పొదలలో నున్నదో పోయి
పిలుతమా? లక్ష్మణ! పృథ్వీతనూజ
నీ తరుజాతంబు లెఱుఁగునో యడిగి
చూతమా? లక్ష్మణ! శుకమంజువాణి
ఎత్తమ్మికొలఁకుల కేఁగెనో యరసి
వత్తమా? లక్ష్మణ! వనజాక్షి"ననుచు
ధరియింపరాని వేదనలతో రామ
ధరణి వల్లభుఁడు గౌతమిఁజేరఁబోయి
"ఓ లోకపావని! యో లోకమాత!
యీ లోకపావని నెఱుఁగవే సీత?
నో లోకబాంధవ! యో కర్మసాక్షి!
యే లీలనైన నీ వెఱుఁగవే సీత?
నో సర్వసంచార! యోజగత్ప్రాణ!
యా సీత నెఱుఁగవే యనఘ! నీవైన?
నెలదీగ! కానవే? యెలదీగబోఁడి
జలజంబ! కానవే? జలజాతవదన
హరిరాజ! కానవే? హరిరాజమధ్యఁ
గరిరాజ! కానవే? కరిరాజగమన
హరిణంబ! కానవే? హరిణాయతాక్షిఁ
బరభృత! కానవే? పరభృతవాణి
నలినాథ! కానవే? యలినీలవేణిఁ
దిలకంబ! కానవే? తిలకాంచితాస్యఁ
జందన! కానవే? యలినీలవేణిఁ
గుందంబ! కానవే? కుందాభరదన?"
ననుచుఁబరిభ్రాంతుఁడై యందునందుఁ
జనిచని యడుగుచుఁజాలిఁదూలుచును
నెడపక యిబ్భంగి నెందు వైదేహిఁ
దడవి కానక జనస్థానంబు వెడలి
విన్నవై విర[4]హార్తివివశుఁడై యున్న
యన్న నీక్షించి యిట్లనియె లక్ష్మణుఁడు:
"అన్న! నీ వఖిలలోకారాధ్యవరుఁడ,
వున్నతచిత్తుఁడ, వురుబలాఢ్యుఁడవు,
ఇంతికై [5]విభ్రాంతి నిన్ని చందముల
నింత శోకింతురే? యినకులాధీశ!
ఈ మోహశోకంబు లిటు నీకు [6]గలవె?
తామసమోహనార్థము[7]గాదె జగతి?
నరుదుగా నీవు విల్లందితివేని
సురలైన నీ దిక్కు చూడనోపుదురె?
యసమానసత్త్వుండ వఖిలేశ! నీవు;
వసుధేశ! నా [8]యట్టివాఁడు నీ బంటు.

1. మిన్నక దైవంబు మ్రింగెనే సీత. 2.భామ. 3.యీ వనంబులను. 4.హాగ్ని. 5.పనివడి (వెనుబడి) యి. 6.దగునె. 7.గాక. 8.యంత.

అక్కటా! నీ కసాధ్యము లెందుఁగలవు;
తక్కక నీ పేర్మిఁదలఁపవుగాక?"
యనిన రాముఁడు శోకమంతయు నుడిగి
తన మదిఁదెలివొంది తమ్మునిఁజూచి:
"యే నింక నిటమీఁద నెన్నిచందముల
జానకిఁబెడఁబాసి సైరింపఁజాల.
వారక నాదు దుర్వారబాణముల
ధారుణీతలము విదారించి చొచ్చి
పాతాళవాసులఁబట్టి బంధించి
శీతాంశుముఖియైన సీత సాధింతుఁ;
గాదేని, సప్తసాగరములు గలఁచి
మేదినీధరములు మెఱమి నుగ్గాడి,
యీరసంబున దిగ్గజేంద్రకుంభములు
దారించి, మేదినీతనయ సాధింతుఁ;
గాదేని, నష్టదిక్పాలమర్మములు
భేదించి, యాదిత్యబింబంబుఁ [1]ద్రుంచి,
పొరిఁబొరి నక్షత్రములు దుల్ల నేసి,
ధరణిఁజీకటి సేసి తరుణి సాధింతుఁ;
గాదేని, సకలరాక్షసులు భస్మంబు
గా [2]దీప్తబాణముల్ కడఁకతో నేసి
యవని నరాక్షసమై యుండఁజేసి
తివుటమై[3]నేఁడు వైదేహి సాధింతుఁ;
గాదేని, బ్రహ్మలోకంబెల్లఁగలఁచి
యాదిమబ్రహ్మసంహారంబు సేసి
బలసి జీవులకెల్ల భయము వుట్టించి
నెలకొన్న [4]కడిమిమై నెలఁత సాధింతు.
నీ రీతి భుజశక్తి నేఁజూపకున్నఁ
జేరి మిన్నక సురల్ సీతఁజూపుదురె?
యదె చూడు నాదుబాణానలశిఖలు
పొదువుచు నున్నవి భువనంబు [5]లెల్ల.
నిదెచూడు వైదేహి నే విజృంభించి
త్రిదశులు మెచ్చ సాధించెద."ననుచు
నొదవి లోకములకు నుత్పాతకేతు
వుదయించె నన బొమ[6]లుఱక నిక్కించి,
బలసి జీవులతోడ బ్రహ్మాండ [7]తలము
నలిసేయుసంకర్షణస్వరూపంబు
రూపించి, లయకాలరుద్రుండువోలెఁ
గోపించి, విల్లందికొనినమాత్రమునఁ
దలఁకె భూతములు; భూతలమెల్ల వడఁకెఁ;
గలఁగెఁబయోధులు; గగనమల్లాడె;
బ్రహ్మాండభాండముల్ వగిలినట్లయ్యె
బ్రహ్మమంత్రము దప్పె; [8]రవి దప్పినడచె;
నక్షత్రములు దుల్లె; నభవుండు వెఱచె;
యక్షదేవాసురులాత్మఁ జేడ్పడిరి.
అత్తఱిసౌమిత్రి యా రాముఁజూచి
చిత్తంబు భయమందఁజేతులు మొగిచి:
"కాకుత్స్థ! నీ వతికారుణ్యనిధివి;
లోకైక రక్షణ లోలచిత్తుఁడవు.
జనకజకై పూని సకలలోకములు
మునుమిడి నిర్మూలములు సేయఁదగునె?
యొండొండ వనములు నొగి సముద్రములు
నిండినపురములు నిఖిలదేశములు

1.గలఁచి. 2.దివ్య. 3ఁబేర్చి. 4.కడఁకతో. 5.లదర. 6.లుదరి. 7.మెల్ల. 8.ప్రభలెల్ల మాసె.

నలయక వైదేహి నరసి లేకున్నఁ
జలముపెంపున మఱి సాధింతుగాని."
యనిన తమ్ముని మాటలన్నియుఁబ్రీతి
విని కోపముడిగి తా వి ల్లెక్కు డించి
యఖిలేశుఁడగు రాముఁడట దక్షిణాభి
ముఖుఁడయి తానుఁదమ్ముఁడు వోవుచుండె.
నాతఱిఁదెరువున నందంద నలఁగి
సీత కొప్పుననుండి చిందినవిరులు,
నా తన్వివక్షోజహారరత్నములు
నాతతమణిమయంబైన యా నాతి
పదనూపురము లుర్విఁబడియున్నఁజూచి
ముదము శోకంబును మూర్ఛయుఁగదుర
నప్పుడు రఘురాముఁడాత్మఁజింతించి:
"తప్ప; దెవ్వఁడొ క్రూర దానవుండొకఁడు
కుటిలకుంతల నెత్తుకొని పోయినాఁడు;
కటకటా!"యని త్రోవఁగనుఁగొంచుఁబోవ

జటాయుమరణము

నంత నా తెరువున కనతిదూరమున
నంతంత రాక్షసునడుగులచొప్పు,
రాలినయెఱకలు, రక్తపంకమునఁ
గూలిన సూతుపైఁగూలిన తేరుఁ,
దేరుక్రిందటఁబడి తెగినయశ్వములు
ధారుణిఁబడిన పతాకఖండములు,
విఱిగి ముందట నున్న వింటితున్కలును
నఱిముఱిఁబడియున్న యస్త్రశస్త్రములు
గని లక్ష్మణుఁడు సూపఁగడుఁజోద్యమంది
"ఘనులెవ్వరో యిందుఁగదనసౌఖ్యంబు
ననుభవించినవార." లని యవ్విధంబుఁ
గనుఁగొనుతలఁపునఁగాకుత్స్థకులుఁడు
తెరు వంతకంత శోధించుచు ముంద
అరుగుచో రఘురాముఁడా సమీపమున
నెలమియంతయుఁదూలి యెఱకలు దునిసి
కలయ నెత్తుటఁదోఁగి కాళ్లను విఱిగి
పవిచేతఁగూలిన భర్మాద్రి పగిది
వివశుఁడై పడియున్న విహగేంద్రుఁజూచి:
"సౌమిత్రి! చూచితే చపలరాక్షసుఁడు
భూమిజ మ్రింగి తాఁబొడసూప వెఱచి
చలియించి పక్షివేషమున నున్నాఁడు.
పెలుకుఱ వీనిఁజంపెద." నంచు నలిగి
ఘనచాపహస్తుఁడై కదిసిన రాముఁ
గని పక్షివిభుఁడు గద్గదకంఠుఁడగుచు
నెత్తురు గ్రక్కుచు నిట్టూర్పు లెసగఁ
గుత్తుకఁబ్రాణముల్ గుది[2]యంగఁబలికె.
"ధరణీశ!'యేను మీ తండ్రికి సఖుఁడ;
బరగంగఁగశ్యపబ్రహ్మపౌత్రుఁడను;
అరుణనందనుఁడ, జటాయు వన్‌వాఁడఁ
జరియింతు నడవుల శైలశృంగముల;'
నని నాదు వృత్తాంతమంతయు నీకు
వినుపింప నే మున్ను విశదంబుగాఁగ.
'నట్టివానికి నిట్టియాపద యెట్లు
వుట్టె? నటన్న నో పుణ్యాత్మ! వినుము:
వలనొప్ప నేఁడు రావణుఁడు [3]వైదేహి
నెలమి మ్రుచ్చిలికొని యేఁగుచో నేనుఁ

1.పరాచె. 2.వడఁ. 3.నీ దేవి.

బోనీక యడ్డమై భూరిసత్త్వమున
వానితోఁబోరాడి వసుధఁగూలితిని.
అదె వాని కేతుసూతాశ్వసమేత
విదితరథం బాజి విఱిగె నా చేతఁ.
జలము[1]న నుడువీథిఁ జపలరాక్షసుడు
నెలఁతుకఁగొనిపోయె; నీవు రావైతి.
వేను నీ కీవార్త యెఱిఁగింపఁగంటిఁ
బూని నీ శుభమూర్తిఁబొడఁగానఁగంటి
నతిపుణ్యకృతి నైతి." నని విన్నవింప
మతిలోన శోక మిన్మడిగ రాఘవుఁడు
విల్లటు పడవైచి వివశుఁడై ధరణిఁ
ద్రెల్లి సౌమిత్రి బోధింపఁగాఁదెలిసి
"యయ్యో! మహాత్మ! జటాయువా!నీకు
నియ్యవస్థలు వచ్చెనే మదర్థముగ."
నని జటాయువు దేహ మందంద తడవి
తను రక్తమంతయుఁదానె పోఁదుడిచి
తమ్మునిఁజూచి "యీతఁడు మనకొఱకు
నిమ్మాడ్కి రావణు నెదిరి పోరాడె.
నిటువంటిపుణ్యాత్ముఁడెందైనఁగలఁడె?
యటుగాన దివి కితఁడరుగకమున్నె
రావణుఁడేలెడి రాజధానికిని
ద్రోవయు, వాని బంధురపరాక్రమము
నన్నియు నడుగు మీ."వన్న లక్ష్మణుఁడు
గ్రన్నను రఘురామకార్యసహాయు
నా జటాయువు నిర్జరాదివిధేయు
నోజఁదద్విధమెల్ల నుచితోక్తి నడుగఁ
గొన్నిమాటలు పేరుకొనుచుఁ గుత్తుకను
గ్రొన్నెత్తు రొల్కఁ బల్కుల కెడలేక
యతులపుణ్యోదయుండగురాముఁజూచి
మతిలోన నతని [2]నామంబు నేమఱక
మోక్ష[3]పదానందమునఁబులకించి
పక్షివల్లభుఁడంతఁబ్రాణముల్ విడిచె.
ధరణీశసుతు లంత దశరథాధీశు
మరణంబుకంటెను[4]మదిఁజాల వగచి
విహగవల్లభునకు వేదోక్తయుక్తి
దహనాదికృత్యముల్ దగ నాచరించి
యంత [5]వేవేగక్రౌంచారణ్యమునకు
నెంతయుఁగడఁకతో నేఁగి యచ్చోట
నానాలతావృక్ష నగ మృగోదగ్ర
మైనట్టి యొకకోన [6]యం దేఁగుచోట
నెఱసినకురులును నిడుదకోఱలును
బఱపైన కడుపును బడ[7]బాకినోరు
మిడిగ్రుడ్లకన్నులు మీఁగాళ్లదాఁక
విడివడ్డ చన్నులు వెఱ్ఱిచిన్నెలును[8]
నలర నయోముఖి యనుదైత్యవనిత
కలితసౌందర్య[9]లక్షణుని లక్ష్మణునిఁ
గనుఁగొని కామించి కరమంటఁబట్టి
"తనుఁబొంద ర"మ్మని తరితీపు సేయఁ
జుప్పనాతికి నెట్టిసుఖ మిచ్చె దాని
కప్పాటు నసిధార ననువార నొసగి

---

1. సత్త్వము నొప్పఁ. 2.సంస్మరణమే. 3.సదా. 4.బల్మఱు శోకమంది. 5.ఁగ్రౌంచావటమను నాశ్రమమున – కెం. 6.నరుగుచో నచట. 7.బొక్కి. 8. కుదియ గట్టిన మెడ గొప్ప పిక్కలును – మొదలంట బలిసిన మొద్దు పెందొడలు, నలర.... 9.విగ్రహుని.

కబంధహననము

దుందుభిపటహాదితూర్యనాదముల
క్రందునకంటె[1]వెగ్గలముగా[2]ఁబొదలి
ముందఱ నొకమ్రోఁత మ్రోయంగ దాని
చందంబుఁగనుఁగొని చనుచు రాఘవులు
యోజనాయతబాహు లొగి బారసాచి
యే జంతువులనైన నేపుమై నొడిసి
యఱిముఱి మ్రింగుచు [3]నాఁకలిచిచ్చుఁ
జుఱవుచ్చి మస్తకశూన్యుడై నిలిచి
యుదరంబు నోరుగా నున్నకబంధు
విదళితబహుజీవవితతకబంధుఁ
ద్రిదశనిర్బంధు సందీప్తమదాంధుఁ
గదిసి రాముఁడు సూచి కడుఁజోద్యమందె.
వాఁడును దన కరద్వయమున వారి
వేఁడిమి [4]వడిఁబట్టి వేవేగఁదిగువ
నన్ననుజూచి యిట్లనియె లక్ష్మణుఁడు:
"నన్ను వీనికి భక్షణము సేసి మీరు
సీత నన్వేషించి చేకొని సకల
భూతలం బేలంగఁబొం." దన్న నతఁడు
చింతించుచును వానిచేతులవెంటఁ
గొంతదూరము వోయి కూర్మితమ్ముఁడును
దానును బుద్ధి నెంతయు విచారించి
పూనిక మీఱ గొబ్బున నొఱల్ వెఱికి
కడు వాఁడిఖడ్గముల్ గైకొని వాని
కడిఁదిచేతులు రెండు ఖండించుటయును
నుబ్బెల్లఁజెడి దైత్యుఁడొఱలుచుఁగూలి
గొబ్బునఁదెలివి గైకొని వారిఁజూచి
"మీరెవ్వ?"రనుడు సౌమిత్రి సర్వంబు
శ్రీరాముచరితంబు సెప్పినవాఁడు.
[5]వినుకలిచే నంత విజ్ఞాన మొదవఁ
దనదువృత్తాంతమంతయుఁజెప్పఁదొణఁగె:
"దనువనుదివ్యుఁడ ధరణీశ! యేను;
ఘనమైన మునిశాపగతి నిట్టులైతిఁ.
గనకగర్భునిచేతఁ గామరూపత్వ
మును జిరంజీవిత్వమును గాంచి క్రొవ్వి
యిట్టి రూపముఁదాల్చి యెల్లసంయములఁ
బట్టి బాధింపంగఁబరమ కోపనుఁడు
స్థూలశిరుండు నా శోభిల్లు మునికి
నీ లోకమునఁదొల్లి యెగ్గు గావింప
నతని శాపంబున నా క్షణంబునను
నతిఘోరరూపుండనై యేను మరల
నతనిఁబ్రార్థించిన నతఁడు మీ వలన
నతులశాపవిముక్తి యగు నంచుఁబలుక
నదియాదిగా నిట్టియాకృతిఁ బూని
త్రిదశేంద్రు నాజి కే తెమ్మన్న నతఁడు
కంఠంబు తలతోడఁగడుపులోఁబోవఁ
గుంఠితంబుగ సేసెఁగులిశపాతమున."
ననిన రాఘవుఁడు:"దశాననుచంద
మనఘ! నీవెఱుఁగుదే?"యనిన వాఁడనియె:
"నెఱుఁగుదుఁ;గాని మౌనీంద్రుశాపమున
నెఱుక చాలదు నాకు; నీ శరీరమున
ననలంబు దరికొల్పుఁ; డామీఁద మీకు
వినిపింతుఁదెలియ నివ్విధ."మన్నవారు

1. న. 2.నపుడు. 3.నావులించుచును. 4.సెడఁ. 5.వినుటచే నంతట.

దనువు శరీరంబుఁదగ సంస్కరించి
యనలున కా దేహ మాహుతి సేయ
నతఁడంత దివ్యుఁడై యాకాశవీథి
నతులవిమానంబునందుండి పలికె:
"నో రఘురామ! యా యోధనోద్దామ!
కారుణ్య తారుణ్యగాంభీర్యధుర్య!
కాకుత్స్థవర్య! నీ కారుణ్యదృష్టి[1]ఁ
గైకొంటి నా తొంటి కమనీయతనువు;
విను; మింక రావణువిధమెల్ల నేను
వినుపింతుఁదేటగా వివరించి; యతఁడు
ధనదానుజుఁడు; పులస్త్యబ్రహ్మకూర్మి
మనుమఁడు; తన తపోమహిమ మెప్పించి
నలువచే వరము లున్నతిఁగాంచినాఁడు;
చెలఁగి దిగ్విజయంబు చేసినవాఁడు;
తొలివేలుపులకెల్ల దొరయైన వాఁడు;
కలవేలుపులకెల్లఁగంటైనవాఁడు;
బలుతలల్ పదియును బాహు లిర్వదియుఁ
గలవాఁడు; లవణసాగరఖేయమైన
లంకాపురంబు పాలనసేయువాఁడు;
బింకాన రజతాద్రిఁబెఱికినవాఁడు."
అని చెప్పి రావణుండట సీతఁగొనుచుఁ
జనినమార్గము [2]సెప్పి సరగ నా దనువు
మఱిత్రోవ గుఱుతులు మార్గంబునందుఁ
దఱచైన వస్తువుల్ దప్పక చెప్పి
"[3]మేరగాఁబంపాసమీపంబునందు
నా రూఢమతి మతంగాశ్రమంబొప్పు;
నమ్ముని శిష్యురాలైనట్టి శబరి
మిమ్ముఁబూజించు; నమ్మెలత యున్నెడకు
[4]మీరు పొం;డట[5]మీఁద మిహిరసూనునకుఁ
గూరిమిచెలిమి గల్గును;దానివలన
జానకి[6]బొందెదు; సామ్రాజ్యపదవిఁ
బూని కాంతు."వటంచుఁబోయె నద్దివికి.
దను వటు దివ్యపదంబున కరుగ
మనువంశతిలకులు మఱునాఁడు కదలి

శబరీసందర్శనము

పంపాసరోవర పశ్చిమస్థలిని
సంపూర్ణతరులతాసంపదఁబొదలి
ప్రబలపుణ్యములకుఁబట్టైనయట్టి
శబరియాశ్రమవనస్థలికిఁ బోవుటయు
నెదురుగా వచ్చి యయ్యింతి సద్భక్తిఁ
బదములకును సాగఁబడి మ్రొక్కి లేచి:
"దశరథవరపుత్త్ర! తాటకాజైత్ర!
కుశికసంభవయాగకుశలప్రయోగ!
చిరమునిధ్యేయ! శిక్షితతాటకేయ!
పరమగంగాతీర పాదసంచార!
పదరజోనైర్మల్యపాలితాహల్య!
విదళితహరచండవిపులకోదండ!
భీమ భార్గవ రామ బిరుదవిరామ!
కామిత పితృవాక్యకరణసుశ్లోక!

1.పైకొన నాతొంటి పదమందఁగంటి. 2. చూపి. 3.మీరింక? 4.మీరలు వోవ నమ్మిహిర. 5.మీకు. 6.బొందును.

ప్రకటాపరాధవిరాధనిరోధ!
సకలమునిత్రాణ సత్యప్రవీణ!
ఖరదూషణాదిరాక్షసశిరచ్ఛేద!
మరణార్థి మారీచ మర్దినారాచ!
సీతావియోగసూచిత మోహరాగ!
ఖ్యాతఖగాధ్యక్ష కల్పితమోక్ష!
యలఘువిక్రమధామ! యతిపుణ్యనామ!
నెలకొన్న వేడుక నినుఁజూడఁగంటిఁ;
బరికింప నా తపఃఫల మందఁగంటి;
నరుదైన పుణ్యంబులన్నియుఁగంటిఁ;
గాకుత్స్థ! తెరువునఁగడు దస్సి; తెందుఁ
బోకు; మా యాశ్రమంబున నేఁడు నిలువు;
మనఘాత్మ! నా గురుండైన మతంగ
మునిచేత నీ కథల్ మును వినియుందు;
నీ వాద్యుఁడవు సర్వనిగమవేద్యుఁడవు
గావున నిను నుతుల్ గావింపఁదరమె?
యిది యా మతంగమునీంద్రు నాశ్రమము
విదిత తపశ్చర విశ్రాంతికరము."
నని యా మహత్త్వంబు లన్నియుఁదెలిపి
వనమూలఫలములు వలనొప్పఁదెచ్చి
యిచ్చిన భుజియించి యెలమిమై రాముఁ
డచ్చటఁ బ్రీతితో నా రాత్రి పుచ్చి
ఘనజటాబంధైకకబరి నా శబరిఁ
గనుఁగొని మఱునాఁడు కాకుత్స్థుఁడనియెఁ;
"దరమిడి నన్ను సీతావియోగాగ్ని
దరికొన నెంతయుఁదలఁకుచున్నాఁడ;
నొకచోట నిలువలే కుడుకుచున్నాఁడ;
వికచాబ్జముఖి సీత వెదకఁబోవలయుఁ;
బనివినియెద."నన్నఁ బరమసంతోష
మునఁ బొంది శబరి రామునిఁజూచి పలికె:
"దను వనుఘనుఁడు ముందఱఁజేయఁదగిన
పనులెల్లఁదెల్పె నేర్పడ మున్నె మీకు;
నైనను మఱియు నే నదియె తెల్పెదను
మానవనాథ! నీ మది కెక్కునట్లు:
రావణుఁజంపెదు రామ! నీకూర్చు
దేవిఁగూడెదవు; సందేహంబు వలవ
దైన నేకాకులై యట పోవఁదగదు
భానుకులాధీశ! పగఱపై నెపుడు,
నినకులాధిప! విను మిట ఋశ్యమూక
మను పర్వతమునకు నరుగుము ప్రీతి;
సునిశితమతి సూర్యసుతుఁడు సుగ్రీవుఁ
డను వానరాధీశుఁ డా కొండ నుండుఁ;
దన వధూరత్నంబుఁదన రాజ్యపదముఁ
దన యన్న వాలిచేఁ దాఁ గోలుపోయి
యతఁడు శోకాతురుఁడై యున్నవాఁడు
అతనికిఁ గపిసేన లప్రమాణమ్ము.
లతనికి విశ్వాస మాత్మఁబుట్టించి
యతనికి నుపకార[1] మలవుమైఁజేసి
యతఁడు నీవును గూడి యటు లంక కరిగి
యతిసత్త్వు రావణు ననిలోనఁజంపి
బలవిక్రమంబులు ప్రస్తుతి కెక్కఁ
జెలువొంద నీ దేవి సీతఁగైకొనుము."
అని [2]ప్రీతి శబరి కార్యములెల్లఁ[3]దెలిపి
తన గురువాక్యముల్ దలఁచి యా క్షణమె

1.మలవడఁ. 2. యొప్ప. 3. జెప్పి.

యనలంబు దరికొల్పి యా యగ్నిలోనఁ
దన శరీరము వేల్పఁ దా సమకట్టి
యా సమయంబున నంతరిక్షమున
వాసవప్రముఖగీర్వాణులందఱును
మణిఘృణి దేదీప్యమాన విమాన
గణసమారూఢులై కనుఁగొనుచుండ
నారద సనకసనందన ప్రముఖ
[1]సారమునీంద్రులు సంతోషమందఁ
బరముఁబరంధాముఁ బరమకల్యాణుఁ
బరిపూర్ణుఁబరమాత్ముఁబరమేష్ఠి వినుత
నవ్యయు నవికారు నఖిలాంతరాత్ము
నవ్యక్తు నఖిలేశు నాద్యంతరహితు
భవముఖామరవేద్యు భవరోగవైద్యు
రవికులాంబుధిచంద్రు రఘురామచంద్రు
దనమది నిలిపి యత్తఱి వలగొనుచు
వినుతించి శబరి యా విభునిసన్నిధిని
ననలునియందు రామార్పణంబుగను
దన శరీరము వేల్చి దైవతానీత
మానిత దివ్యవిమానంబు నెక్కి
నానావిధముల వర్ణనసేయ సురలు
దేవలోకమున కెంతే వేడ్కఁ జనియె
దేవదుందుభులు ధింధిమ్మని మ్రోయ.
ననలముఖంబున నా రీతి శబరి
యనిమిషసౌఖ్యంబు లందిన యంత,

ఋశ్యమూకగమనము

రమణీయమూర్తులు రామసౌమిత్రు
లమితబలోదగ్రు[2] లచ్చోటు [3]గదలి
యనవరతానేకయతగుణానీక
మునిలోకమగు ఋశ్యమూకంబుఁగనిరి.
త్రైలోక్యవిభులైన తమరాకఁజూచి
యా[4]లోన మదిఁబొంగి యానందమంది
యనయంబు నొప్పెడునశ్రుపూరంబు
లన సెలయేఱుల నలరెడుదాని,
నిల మేరుమందరహిమశైల [5]పతుల
నలిమీఱి నగియెడినగవులో యనఁగ
సాంద్రంబులై [6]యుండి చదల దీపించు
చంద్రకాంతోపలచ్ఛాయలదాని,
సరసిజాసనుఁడు భూచక్రంబుమీఁదఁ
బరగఁ బర్వతరాజ్యపట్టంబు గట్టి
శిరసునఁబెట్టినసేసఁబ్రా లనఁగ
నురుశృంగము[7]నఁజుక్క లొప్పెడుదాని,
నురు [8]భీతిఁదనుఁజొచ్చియున్న సుగ్రీవు
బరిభవించినవాలిపై మండుచుండు
గతి సూర్యకాంతముల్ గనకన మండ
నతులప్రతాపోగ్రమై యొప్పుదాని,
మెఱుఁగులు గొమ్ములై మెఱయ నేతెంచి
నెఱసి సానువులపై నీలమేఘములు
పొలుపొందఁ బ్రతిగజంబులు గాఁగఁదలఁచి
మలయుసామజముల మానైనదాని,

1.సార. 2.లటపోయిపోయి. 3.వెడలి. 4. లోలమతిఁబొంది. 5.తతుల. 6.యెందుఁజ. 7.లఁ. 8. మతి.

నంగజహరుమౌళి నలరు నాకాశ
గంగనా నప్పులు గరమొప్పు మిగుల
నా యెడఁ గ్రీడించు హంసమాలికలు
మాయనివిధిశిరోమాలికల్ గాఁగ
బహుశృంగభూరుహపల్లవచయము
విహితజటాజూటవిభవమై యొప్ప
నాసన్నులై సిద్ధులర్థి సేవింప
నా సదాశివమూర్తి యన నొప్పుదాని,
బలభేదిమొదలుగాఁ[1]బరగుదేవతలు
కలయ నంబుధిఁద్రచ్చి కన్నవస్తువులు
పనివడి తమలోనఁబాలువోకున్న
నునిచిరో, యమృతపానోన్మత్తులగుచు
మఱచిరో,[2]యిది గడుమంచితావగుటఁ
దెఱఁగొప్ప దాఁచిరో–దీనిపై ననఁగఁ
గల్పవృక్షంబులుఁ గామధేనువులు
వేల్పుఁగన్నియలును వివిధౌషధములుఁ
జింతామణులు నెందుఁజెడనిపెన్నిధులు
సంతానతరువులు సరినొప్పుదానిఁ
గని దానిమహిమకుఁగడుఁజోద్యమంది
యినవంశవల్లభుఁడెంతయుఁబొగడి.
యఱలేనిభక్తితో ననుజుఁడు గొలువ
మెఱయు నా శైలసమీపంబునందు
దఱచైన తొగల నెత్తమ్ములతెగల
వఱలు పంపాసరోవరమున కరిగి
యందిన నియతితో నా సరోవరము
నందుఁగృతస్నానుఁడై రామవిభుఁడు
పొలుపొందఁ దనకుఁదమ్ముఁడు తెచ్చి యొసగు
ఫలమూలజలములఁబరితృప్తినొంది
తనరారు తత్తీర తరువుల నీడ
ననుజన్ముఁడును దాను నలయుచునుండె.
నారణ్యకాండ మింపార నిబ్భంగి
నా రవి తారార్కమగు నుర్విమీఁద.
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు
నివ్వసుమతి నొప్పు నీ పుణ్యచరిత
మెవ్వరు సదివిన నెవ్వరు వినిన
సామాదిబహువేదచయధామరామ
నామచింతామణి నవ్యభోగములు
పరహితాచారముల్ ప్రభువిచారములు
పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు
ధర్మైకనిష్ఠలు దానాభిరతులు
నాయురారోగ్యంబు లధికసంపదలుఁ
బాయక పాటిల్లుఁ; బాపక్షయంబు
వరపుత్త్రలాభంబు వైరినాశనము
సరినొప్పు; ధనధాన్యచయసమృద్ధియును,
నే విఘ్నములులేక యిండ్లలో నధిక
లావణ్యవతులైన లలనలపొందు,
నన్నలుఁదమ్ములు నభివృద్ధిఁబొంది
మన్ననతోఁగూడి మలసియుండుటయు,
సతతంబు దేవతాసంతర్పణంబుఁ,
బితృగణతృప్తియుఁబెంపొందుచుండు;

1.బలసి. 2.యంతయు (ట).

నిది మోక్షసాధనం, బిది పాపహరము,
నిది దివ్య, మిది భవ్య, మిదియు శ్రీకరము;
రమణీయలీల నీ రామాయణంబుఁ
గ్రమమొప్పఁబూజింపఁ గల్గుఁ బుణ్యములు;
వ్రాసినవారికి వరశుభోన్నతులు
వాసవలోక నివాసంబుఁగలుగు.

నెందాఁకఁగులగిరు లెందాఁక జలధు
లెందాఁక రవిచంద్రులెందాఁకఁదార
లెందాఁక వేదంబు, లెందాఁక దిశలు,
నెందాఁక భువనంబు, లేపు దీపించు
నందాఁక నీ కథ యక్షరానంద
సందోహదోహళాచారమై పరగు.

****

రంగనాథరామాయణము

4

కిష్కింధాకాండ

పంపాసరోవర్ణనము

శ్రీరాముఁడయ్యెడ శీతలవారి
వారిజోత్పలకైరవంబుల నొప్పు
పంపయు మధుమాస[1]ఫలిత తత్తీర
చంపకసహకారచారుకాంతార
సంపదయును జూచి జానకీవిరహ
కంపితుఁడగుచు లక్ష్మణున కిట్లనియె:
"సౌమిత్రి! యీ పంప సకలనిలింప
కామినుల్ జలకేళి కరము[2]గాంక్షింప
నొప్పు; నీ సరసితో నుపమాన మరసి
చెప్పంగ శక్యమే శేషునికైన?
ననుకూలమలయానిలాహతి దీన
జనియించుఁబో బిందుసరము లెన్నైన!
దీని మహత్త్వంబు దెలిసినచోట
మానసంబును నణుమాత్రంబె కాదె?
పావనజీవనాస్పదమైన దీని
కా వేల్పుడిగ్గియయైన సమంబె?
యున్నాళవిస్ఫురితోరుకర్ణికలఁ
దిన్నగా విరిసిన తెల్లనెత్తమ్మి
మరకతస్తంభనిర్మలహేమకుంభ
భరితాతపత్రమై పార్శ్వద్వయమునఁ
దేఁటిఱెక్కలఁగ్రమ్ముతెమ్మెరవలన
నూఁటాడుతరగల నుయ్యాలలూఁగు
విప్పారుఱెక్కల [3]వెలయురాయంచ
లొప్పారఁగా వైచు నుభయచామ [4]రము
లే పొంద నీ పంప యీక్షింప నొప్పె
శ్రీపూర్ణపట్టాభిషిక్తునికరణి.
నామని జవ్వనంబలరిన రుచుల
చే మించుచిన్నారిచిగురుమానికపు
సొమ్ములు దాల్చి నల్ చుట్టును గ్రమ్మి
కొమ్మలీ నిద్దంపుఁగొలఁకుటద్దమున
నిక్కి నీడలు చూచి నిజవిలాసముల
కొక్కింత యౌఁదల లూఁచుచందమునఁ
[5]గొందొక గాలిసోఁకులఁదుదల్ గదల
నొందొరుఁబొగడుచు నున్నచందమునఁ
గీరశారిక లర్థిఁ[6]గెలయు నిచ్చోటి
తీర [7]వనీవాటి దృష్టింప నిపుడు
తాపంబు మరునిప్రతాపంబు కరణి
దీపించె నా మేన ధృతి నటుగాన,
సౌమిత్రి! యిది వనస్థలి గాదు; చూడఁ
గాముని యాయుధాగారంబుగాని;
చింతింప నివి మావిచిగురులు గావు
కంతుని క్రొవ్వాఁడికత్తులుగాని;
భావింప నివి పూవుబంతులు గావు
భావజాతుని [8]బాణపంక్తులుగాని;
యే యెడ భృంగఝంకృతు లివిగావు
డాయు మారుని చాపటంకృతుల్ గాని;

1.ఫలతరుతీర. 2.గావింప. 3.విరి. 4.రలు! దీపింప నీ పంపదృష్టింప. 5. కొందుక. 6.గెరలు. 7.వనాటవి. 8.వాఁడిబాణముల్.

వర్ణింప నివి పికధ్వనులు గావతను
కర్ణకఠోర హుంకారముల్ గాని.
యటుగాన నావంటి యంగనారహితు
లెటువలె వేగింతు రీ కాననమునఁ?
గలకంఠకలకుహూకారనిస్స్వనముఁ
జెలఁగించువనము గర్జిలుఘనాఘనము
కులుకుపుప్పొడి మించుక్రొక్కారుమించు;
తలిరుఁగొమ్మలు శక్రధనువులయనువు,
వసుధ రాలెడు విరుల్ వర్షోపలములు,
ముసరు తేనియసోన ముంచినవాన
గా నొప్పుచు వసంతకాలంబు చూడ
వానకాలముఁ[1]బోలి వసుధ నొప్పియును
జిగురాకుశిఖలతోఁజిట్టాడుతేఁటి
పొగలతోఁబొగడపుప్పొడిబూదితోడ
బూరుగుపూవునిప్పుకలతో నెగడి
యారయ విరహుల కగ్నియై నిగుడి
కంతుప్రతాపాగ్ని కరణిఁగడంగి
యెంతేని నా చిత్త మెరియింపఁదొడఁగె.
రామాశిరోమణి రాజబింబాస్య
నే మార్గమునఁగొని యేఁగెనో యసుర?
వనజాక్షి యెచ్చట వసియించినదియొ?
కని విని యెఱుఁగ మిక్కార్యంబులెల్ల.
నేమిచేయుదు నింక? నెట్లువేగింతుఁ?
గామినీమణి సీతఁగాంతు నెన్నఁటికిఁ?
బంపాసరోవరప్రాంతకాంతార
సంపదతోడ వసంతంబు గూడఁ
[2]గలిగినగతి జనకజతోడఁగూడఁ
గలుగునే నాకు నొకానొకనాఁడు?
ఈ పంపలోఁదమ్ము లేఁజూచినట్లు
భూపుత్రివదన మెప్పుడు [3]చూతునొక్కొ
ఇందు మీనవిహార మీక్షించినట్టు
లిందు వదనచూపులెప్పుడు చూతు?
జలపక్షులిచ్చట జతగూడినట్లు
జలజాక్షి నెన్నఁడు జతగూడువాడఁ?
దేఁటి యిచ్చటఁదమ్మితేనె గ్రోల్కరణి
బోటికెమ్మోవి యెప్పుడు గ్రోలువాఁడ?
నెక్కడి తలపోఁత? లెక్కడి సీత?
యెక్కడి వెడసేఁత? లివి యెట్లు పొసఁగుఁ?
దమ్ముఁడా! నీ వయోధ్యకుఁజనుమింక;
[4]నిమ్మెయిఁబ్రాణంబు లిఁక నిల్పఁజాల."
నని యనాథుని క్రియ నందంద వగవ
విని లక్ష్మణుఁడు రామవిభుని బోధించి:
"యిది యేమి రఘురామ! యెల్లలోకములు
ముదలింపఁబురుషోత్తముఁడవైన నీవు
ఈ మోహశోకంబు లేల తాల్చెదవు?
కామిని వంచనఁ గైకొనిచనిన
రావణుఁజంప నారంభంబు సేయు
మీ."వని తెలుపుచు హితగోష్ఠి నుండె.

1.నాఁటివడువుదోచియును. 2. గలసిన. 3.చూచువాఁని. 4. నిమ్మేనఁ, నిమ్ములఁ.

సుగ్రీవ సఖ్యము

ఆలోన సుగ్రీవుఁడా ఋశ్యమూక
శైలసానువులందుఁ జరియించుచుండి
యా పంపచేరువయందున్న రామ
భూపాలు లక్ష్మణుఁబొడఁగాంచి వెఱచి
యచలంబుపైకి గుండనక[1]చెట్టనక
కిచకిచధ్వనులతోఁగిచకొట్టుకొనుచు
నెగఁబ్రాఁకి యొక్కచో నేకాంతముండి
యగచరులకు వారి నట చూపి[2]చూపి;
"విలు[3]పూని యిద్దఱు వివిధశస్త్రాస్త్ర
కలితులై యదె పంపకడ నున్నవారు;
వినుఁ,డిందుఁ,బ్రచ్ఛన్నవేషులై వాలి
పనుపున మనలఁజంపఁగ వచ్చినారొ?
కాదేని మునులకు ఖడ్గతూణీర
కోదండశరములగొడవ యేమిటికి?
వినుత[4]సాహసులైన వీరివేషములు
గనుఁగొన నా బుద్ధి గలఁగుచున్నదియు.
నెక్కడికైనను నేఁగుట కార్య;
మిక్కడ నుండుట యిది బుద్ధి గాదు."
అని మంత్రివరులతో నాడువాక్యములు
విని హనుమంతుండు విమలుఁడై పలికె:.
"బూని వీరలఁజూడఁబుణ్యమానసులు
గాని కా[5]నేరరు కపటమానసులు;
ఆ రవిచంద్రులోయన నొప్పు వీరు
[6]కారణపురుషులు కడు విచారింప;
నే రూపమున వచ్చి యిందున్నవారొ?
వీరి చొప్పెఱుఁగక వెఱవ నేమిటికి?
ననిన సుగ్రీవుండు హనుమంతుఁజూచి:
"విను వాలిపనుపున వీరలిచ్చటికిఁ
జనుదెంచి రను శంక జనియించె నాకుఁ.
గినిసి యే వేళ నే కీడెంచునొక్కొ?
తన పగతుని నమ్మఁదగ. దటుగాన
చని నీవు వీరలఁజతురతఁగదిసి
వీ రేలవచ్చిరో వీరి లోఁతెఱిఁగి
వీరితో భాషించి వేవేగ వచ్చి
పవనజ! నాలోని భయమెల్ల మాన్పు;
మవిరతగతి నేఁగు."మని వీడుకొలిపి
యలమెడు భీతిమై నందుండ వెఱచి
మలయాద్రి కటువోయె మంత్రులుఁదాను.
[7]వటు వేషధారియై వాయునందనుఁడు
నట పంపకడకుఁ దా నర్థితోఁబోయి
కరమర్థి రామలక్ష్మణులకు మ్రొక్కి
కరములు ముకుళించి కడుభక్తిఁబలికె:
"నవని నింద్రోపేంద్రు, లర్థినాశ్వినులు,
రవిచంద్రులన రూపరమ్యతతోడ
నెగుబుజంబులతోడ నిందుబింబంబు
నగు మొగంబులతోడ నలినపత్రములఁ
దెగడుకన్నులతోడ దివిజులు మెచ్చి
పొగడు విక్రమకళాభుజశక్తితోడ
నరుదైన రాజచిహ్నములతో మీరు
శరచాపహస్తులై చనుదెంచినారు.

1. చ. 2.వీరు, పలికె. 3.కాంద్రురి. 4.తాప. 5.ఁబోలరు. 6.కారుణ్యచిత్తు (రణపురుషు)ల కరణినున్నారు. 7.భిక్షురూపం తతో భేజే అని వా.రా.

భూరితపోవేషములు మీకు నేల?
మీ రెవ్వ?రిచటి కేమిటికి వచ్చితిరి?"
అని సుధామధురవాక్యంబుల నధిక
వినయవిధేయుఁడై విన్నవించుటయు
నతని వాచాశుద్ధి కతనిబుద్ధికిని
నతనిచమత్కృతి కతని యాకృతికి
నతనిమనఃప్రీతి కతని నీతికిని
మతి సంతసిల్లి రామక్షితీశ్వరుఁడు
తమ్మునిఁజూచి:"యీతనియట్లు వలుకఁ
దమ్మిచూలికిని నాతనివధూమణికిఁ
దగుఁగాక యొరులకుఁదరమె? వ్యాకరణ
నిగమశాస్త్రంబులన్నియు నేర్వఁబోలు
నితనిసల్లాపంబు నితనిరూపంబు
నతులలక్షణలక్షితాను [1]భావంబు.
నిటువంటిదూత నా కిపుడబ్బెనేని
ఘటియింపకున్నె మత్కార్యంబులెల్లఁ?
గావున మత్కార్యగతు లీతనికినిఁ
గోవిదాత్మక! పూసగ్రుచ్చినయట్లు
చెప్పుమేర్పడ." నన్న శ్రీరాముతమ్ముఁ
డప్పుడు ప్రియమంది హనుమంతుఁజూచి:
'యేమన్నదమ్ముల మిక్ష్వాకు కులుల;
మీ మహాత్ముఁడు రాముఁ; డేను లక్ష్మణుఁడ
దశరథరాజనందనుల మిద్దఱము.
దశరథుపనుపునఁ[2]దపసివేషముల
దండకావనమునఁదగిలి వర్తించు
చుండ రాముని దేవి నుర్వీతనూజ
మముడాఁగురించి దుర్మదుఁడు రావణుఁడు
క్రమమేదికొనిపోయెఁగపటమార్గమున.
వానిపోయినజాడ వదలక వెదకఁ
గానలనడుమ నొక్కట వచ్చివచ్చి
శబరి సుగ్రీవునిచరితంబు సెప్ప
[3]సబలుఁడాతఁడు మాకు[4]సఖుఁడుగాఁగోరి
వచ్చితి మిచటి,కెవ్వఁడవు నీ? వింక
నచ్చుగా నెఱిఁగింపు మనఘ! నీ తెఱఁగు
అని పల్కు:"హనుమంతుఁడనుపేరివాఁడ;
నినతనూజునిమంత్రి; నే వాయుసుతుఁడ;
నాంజనేయుఁడ; భిక్షుకాకృతి నిప్పు
డంజక మీ చందమరయ వచ్చితిని.
వినుఁడు: సుగ్రీవుఁడు విశ్రుతకీర్తి
వనచరులకు రాజు వరబలాధికుఁడు
భానుసూనుఁడు బృహద్భానుతేజుఁడు
మానభూషణుఁడసమానవిక్రముఁడు
అన్నయౌవాలిచే నపహృతరాజ్య
ఖిన్నుడై యిప్పుడిగ్గిరి నున్నవాఁడు.
[5]ఆర్తుఁడు [6]మీ సఖుఁడై యుండజేయ
[7]నేర్తు."నావుడు రామనృపుచిత్త మెఱిఁగి
మఱియును సౌమిత్రి మారుతిఁజూచి
తెఱఁగొప్ప నతనితో ధీరుఁడై పలికె:
"విను రాఘవుఁడు లోకవిఖ్యాతసత్త్వుఁ
డనుపమదివ్యాస్త్రుఁడసమసాహసుఁడు
కరుణాపయోధి యకారణసుకృతి
శరణాగతత్రాణసద్ధర్మపరుఁడు

1.రూపంబు. 2.దపసులైవచ్చి. 3.ప్రబలు. 4.బంటు. 5. ఆతడు, ఆతని. 6. మీకు బంటై యుండఁ. 7. నేతున్.

జగదేకనాథుం [1]డశరణశరణ్యుఁ
డగణితగుణగణ్యుఁడధికాధికుండు
అతిలోకవిక్రముఁడతిసత్యవాది
హితుఁడనై బంటనై యేను వర్తింతుఁ;
గావున రాఘవక్ష్మాపాలమణికి
లే వసాధ్యంబులు లెక్కింప నెందుఁ
గుటిలరాక్షసుఁడున్నగుఱుతు మున్నెఱిగి
యిట సీత సాధింప నేమ చాలుదుము.
అలవుమై [2]నేకాకులై పోవఁదగదు.
తలపోయ నిది రాజధర్మంబు గాదు.
కాన సుగ్రీవునిఁ గైకొనఁదలఁపు
మానవాధీశ్వరుమది[3]లోనఁగలదు.
ఇటమీఁద నీ కార్య మే వెంటనైన
ఘటియింపు."మనవుడుఁగరువలిసుతుఁడు
నెఱయ సంతసమంది నిజమూర్తిఁజూపి
మఱి తన్ను రామలక్ష్మణులు మన్నింపఁ
దనుఁగృతకృత్యుగాఁదపననందనుని
వనచరరాజుగా వరుస నెన్నుచును
నరిగి రాఘవులవృత్తాంతమంతయును
దొరకొని సుగ్రీవుతో నొప్పఁజెప్పి
రమణీయమూర్తుల రామలక్ష్మణుల
కమనీయగుణములు కడఁగి వర్ణించి:
"జగతిపై నతిశోకసాగరమగ్నుఁ
డగు నీకు రఘురాముఁడనుతెప్ప గలిగె.
బ్రదికితి సుగ్రీవ; పగయెల్లఁదీరెఁ;
దుదముట్టఁగలిగె సంతోషంబు నీకు.
నా దశరథపుత్రుఁడా సుచారిత్రుఁ
డా దయాపరమూర్తి యా సత్యవాది
ఆ పుణ్యనిధి రాముఁడట నీకుఁగర్త!
నీ పుణ్యమేమన నేర్తు సుగ్రీవ!
నిరుపేదవానికి నిధి యబ్బినట్లు
కరమర్థి నీ కిట గల్గె రాఘవుఁడు.
ఆ మహాత్ముఁడు దండ్రియానతి దండ
కామధ్యమున నుండఁగా దశాననుఁడు
తనదేవి మ్రుచ్చిలితనమున నెత్తి
కొనిపోవ వాని మార్కొని త్రుంచివైవఁ
జింతించి నీతోడఁజెలిమి వాటింప
నెంతయుఁదలపోసి యే తెంచె నిటకు."
ననిన సుగ్రీవుండు హర్షంబు నొంది
యనిలనందనుఁజూచి యర్థితోఁబలికెఁ:
"బవనజ! నాలోనిభయమెల్ల నడఁగెఁ;
దవిలి నా చేసినతపమెల్లఁబండె.
నలవడ నాకు నీయట్టి యంజనము
గలుగుటఁగంటి రాఘవనిధానంబుఁ;
గలఁగక నీవంటి కర్ణధారుండు
గలుగుట శోకాబ్ధిఁగడతేఱఁగంటిఁ.
గడఁకతో ఋశ్యమూకమునకు వారిఁ
దొడితెచ్చి నాదైన దుఃఖంబు మాన్పు.
పొ."మ్మనవుడు వాయుపుత్త్రుండు వోయి
నెమ్మితో రఘురామనృపతికి మ్రొక్కి:
"దేవ! సుగ్రీవుండు దేవర[4]బంటు
దేవ! నిన్ దర్శింపఁదివుఱుచున్నాఁడు.
విచ్చేయుఁ."డని విన్నవించిన రాముఁ
డిచ్చలో హర్షించి యేపు దీపించి

1.డు. 2. నేకాంగులై. 3.ఁజాల. 4.సఖుఁడు.

హనుమంతుఁగొనియాడి యతిశుభలగ్న
మున హనుమం[1]తుండు ముందట నడవఁ
దనతమ్ముఁడునుఁదానుఁదగ ఋశ్యమూక
మున కేఁగియానందమునఁబొందెవిభుఁడు
హనుమంతుఁడంత నేకాంతంబునందు
మనుజేశ్వరులడించి మలయాద్రి కరిగి
శ్రీరామదర్శనోద్గ్రీవు సుగ్రీవుఁ
జేరి:"నీ కోరికల్ చేకూరె నింక;
రా దేవ! వచ్చిరి రామలక్ష్మణులు
నాదట ఋశ్యమూకాద్రికి."ననుడు
నినతనూజుఁడు ప్రీతి నిచ్చలో నుబ్బి
మనుజవేషము దాల్చి మకుటకేయూర
ఘనతరశృంగారకలితుఁడై యపుడు
తన మంత్రులును దానుఁదడయ కేతెంచి
[2]దక్కక భక్తితో దాసి రామునకుఁ
జక్కఁజాగిలి మ్రొక్కి సంప్రీతి[3] వెలయ
ముకుళితహస్తుఁడై ముందటనున్న
యకలంకు సుగ్రీవు నధిపతి సూచి
యాలింగనము సేసి యతని కిట్లనియె.
నాలోన దరహాస మమృతమై తొరుగ:
"నీ వాయుసుతునిచే నినసుత! యేను
నీ విక్రమంబును నీ గుణావళులు
విని ప్రీతి నొందితి; వెఱవకు మింక.
నెనసి నీ పగవాని నేనె చంపెదను.
నా కాప్తబంధుండు నమ్మినసఖుఁడు
నీకంటె నొకఁడు గణిం [4]చినఁగలఁడె?"
యని యూఱడించిన నర్కనందనుఁడు
"ననిచినబంటుగా నన్నుఁగైకొంటి;
దేవ! నీ కారుణ్యదృష్టి నన్ సోఁకె.
నేవెంట ధన్యుఁడ నే నింక నెందు.
నలినాప్తకులనాథ! నా యట్టిబంటు
గలిగె నీ; కటుగాన కడిమి నెందు.
"దివిరి రావణుని వధించితిఁ; గడఁగి
యవనిజఁగైకొంటి." నని నిశ్చయింపు."
మని రామసుగ్రీవు లన్యోన్యభాష
లనలు సన్నిధిఁబల్కి యకలంకులైరి.
అపుడర్క సుతునకు నా రాఘవునకు
విపులభూరుహశాఖ విఱిచి వాయుజుఁడు
ఆసనంబుగ వైవ నందుఁగూర్చుండి
యాసక్తిఁబరిణామ మరయుచునుండ

సుగ్రీవుఁడు సీతనగల రామునకొనగుట

నహిమాంశునందనుం డంత రాఘవుల
గుహలోపలికిఁదోడుకొని పోయి ప్రీతి
భూమిజ మును వైచిపోయిన తొడవు
లా మెయిఁగొనివచ్చి యపుడిట్టులనియె:
"దనుజుండు నీదేవి ధరణీతనూజ
వనసీమలోపల వంచన మిమ్ముఁ
గనుఁబ్రామి గగనమార్గంబున నెత్తి
కొనిపోవఁబోవ నీ కొండపై మమ్ముఁ
గనుఁగొని మిముఁబెక్కుగతులఁజీఱుచును
జినుఁగుఁబయ్యెదకొంగు సించి బంధించి

1.తునిమూపులమీఁద. 2.దక్కిన. 3. నొంది. 4.పఁగఁ.

తన తొడవులువైచి తరళాక్షి వోయె."
ననిచెప్పి యిచ్చిన నధిపతి సూచి
మున్నుగా వగలను మున్నీట మునిఁగి
కన్నీట నా సొమ్ము కసటెల్లఁగడిగి
యందంద యురమున నా భూషణములు
పొందించి పొందించి భూమిజఁదలఁచి
పెలుకుఱి లక్ష్మణుఁబేర్కొని పిలిచి
పలికెఁబల్కులఁ దొట్రుపాటు రెట్టింపఁ:
"గంటె లక్ష్మణ! సీత కైసేఁతలెల్ల
మంటిపాలయ్యె నీ మాడ్కి నేమందు?
నీ తొడవులు వైవ నేమి కారణమొ?
యీ తొడవు[1]లతోడ నేమైనయదియొ?
అదిగాక, ప్రాణనాయకియైన సీత
కుదురునిండిన గబ్బిగుబ్బలమీదఁ
బాయని యీ జిల్గుపయ్యెద [2]చీర
కీ యవస్థలు వచ్చె నేమనవచ్చుఁ?
బన్నీట నా పాదపద్మముల్ గడిగి
యున్నతిఁదడియొత్తు లొత్తును దీన;
సురటి గావించి భాసురలీల దీన
భరితశ్రమాంబువుల్ పలుచగాఁజేయు;
[3]వెఱవును నొఱవును వీడ్వడ దీన
మఱి యడుగుల[4]కును మడుఁగులు[5]పఱచు."
ననియని శోకించి యశ్రువుల్ నించి
యనయంబు మూర్ఛిల్లి యంతలోఁదెలిసి
ప్రియభక్తి వినమితగ్రీవు సుగ్రీవు
నయసనాథుఁడు రఘునాథుఁడీక్షించి:

"నా దేవిఁగొనిచన్న నాకేశవైరి
యే దేశముననుండు? నెద్ది పురంబు?
చెప్పుమా సుగ్రీవ! సీత సాధింతు.
నిప్పుడే నా దైత్యు నేపడఁగింతు."
నా విని యా రవినందనుండనియె:
"దేవ! యా ద్రోహిమందిర మేనెఱుంగ.
నెఱుఁగకుండిన నేమి? యిటమీఁదవాని
నెఱుఁగు తెఱంగెల్ల నేను గావింతు.
నీవు శోకము మాని నిశ్చలధైర్య
భావపౌరుషగుణాస్పదుఁడవు గమ్ము.
అతిపరాక్రమశాలియగు వాలిచేత
హృతకళత్రుఁడనయ్యు నే నింత వగవ.
నాపద యనువార్ధి కాత్మధైర్యంబుఁ
దేప సేయునతండు తెలివిమై నుండు.
మావంటి ప్రాకృతమతులచందమున
నీవును శోకింప నీతియే? దేవ!"
యనఁగ నా సుగ్రీవునాప్తవాక్యములు
విని ధీరుఁడై రఘువీరుఁడెంతయును
ఇంతివోయినజాడ యెఱిఁగినపిదప
నంతరంగంబున నడలుచు నునికి
మగపాఁ[6]డి కాదని మది నిశ్చయించి
జగదీశుఁడంతట సంతాప ముడిగి:
"సరసిజాననఁబూని సాధించుపనికిఁ
బరికించి మును వీని పగఁదీర్తు."ననుచు
మీనాక్షితొడవు సౌమిత్రి [7]కందిచ్చి
భూనాథుఁడపుడర్కపుత్త్రునిఁజూచి:

1.లు వైచియేమైన. 2.కొంగు. 3.మెఱుఁగారు మైదీగ మెఱయుచుండంగ. 4.క్రింద. 5.వైచు. 6.టి. 7.చేనిచ్చి.

"యాపదకును సఖుఁడైనట్లు చుట్ట
మాపాటి గానేరఁడారసి చూడ.
గుణవంతుఁడైనను గుణహీనుఁడైన
గణియింప సఖుఁడు సద్గతియంద్రు బుధులు
కావున నీ చెల్మిగల నాకు సౌఖ్య
మేవెంటఁగొదవలే; దిది నిశ్చయంబు.
నీ పత్నిఁగైకొని నినుఁజంపఁగోరు
పాపాత్ముఁడగువాలిఁబరిమార్తునిపుడె.
యన్నదమ్ములమైత్రి నలరుటకన్న
నున్న దా సౌఖ్య; మా యొరిమిక మాని
యగచరాధిపుఁడ! మీ యన్నకు నీకుఁ
బగయైనవిధము దప్పక చెప్పు."మనిన:

వాలిసుగ్రీవుల కలహకథ

"నోరామ! వాలికి నొగి నాకు నైన
వైరానుకథనంబు వర్ణింతు వినుము:
మా తండ్రితరువాత మంత్రులు వెద్ద
యీతఁడంచును వానరేంద్రపట్టంబు
వాలికిఁగట్టి; రా వాలియు నన్నుఁ
జాల మన్నన సేసి సంప్రీతి నడపు.
నతనికి బంటనై యహరహంబేనుఁ
బితృసమానుఁడుగాఁగఁబేర్మి సేవింతు.
నీ రీతి నన్యోన్యహితులమై మెలఁగ
శ్రీరామ! యొకనాఁడు చిరవైర మూని
తొడరినకడఁకతో దుందుభి కన్న
కొడుకు మాయావి యన్నోరరాక్షసుఁడు
నడురేయి కిష్కింధనగరంబు బెదర
వడి నార్చి గర్వదుర్వారుఁడై పేర్చి
యని సేయఁబిలిచిన నలుక దీపింప
ననుపమబలశాలియగు వాలి వెడలి
ననుఁగూడి యుద్ధసన్నద్ధుఁడై వేగ
తన మీఁద నడవ నిద్దఱఁజూచి వాఁడు
ననిసేయ కతిభీతుఁడై పాఱిపోయి
తన గుహఁజొచ్చిన దర్పించి వాలి
గుహవాత నన్నుంచి గుహతానుఁజొచ్చి
గుహలోన నొకయేఁడు ఘోరయుద్ధంబు
[1]కడుకొని సేయ రక్తము వెల్లి విరిసి
యుడుగక గుహవాత నుబ్బినఁజూచి
కనుకని నార్చురాక్షసుని[2] యార్పులును
విని"వాలి రాక్షసవిభునిచేఁజచ్చె.
నిచ్చోట నేనుండు టెఱిఁగిన వెడలి
వచ్చి దైత్యుఁడు పట్టి వధియించు నన్ను."
నని నిశ్చయము సేసి యప్పుడే పోయి
కొనివచ్చి యొకకొండ గుహవాత[3]నునిచి
యచ్చట వాలికి నట తిలోదకము
లిచ్చి కిష్కింధకు నేను వచ్చుటయు
"వాలి వోయినతరువాత నీ రాజ్య
పాలనంబున కీవె ప్రాప్తుండ."వనుచు
వదలక మంత్రులు వానరరాజ్య
పదమున ననుఁదెచ్చి పట్టంబు గట్ట
వానరకులచక్రవర్తినై యేను
నూని రాజ్యము సేయుచుండితి. నంత-

1. కడఁకతోఁజే. 2.బొబ్బలును. 3.నడఁచి.

మనుజేశ! మఱి వాలి మాయావిఁజంపి
ననుఁజీఱిచీఱి యంతట గుహవాత
పెనచివైచినకొండఁబిండిగాఁదన్ని
చనుదెంచి ననుఁజూచి చాలఁగోపించి
తన కేనుజేయువందనముఁగైకొనక
యెనసినకినుకతో నిట్లనిపలికె:
"నోరి! తమ్ముఁడవని యూరడి నమ్మి
పోరాడఁబగతుపైఁబోయిన చోట
ననుడించి చనుదెంచి నా రాజ్యపదముఁ
గొని ప్రీతినిట్లుండఁగూడునే నీకుఁ?
గడుఁబాపబుద్ధివి గావున నిన్నుఁ
దొడరి చంపిన నాకు దోషంబు లేదు."
అనవుడు నే వాలియడుగుల కెఱఁగి
వినయంబు భయమును వెలయ నిట్లంటి:
"నొకయేఁడు మాయావియును మీరుఁబోరఁ
బ్రకటింప రక్తపూరము గుహవాత
వెడలిన భయమంది విపరీతబుద్ధి
వడిఁబారి యిచటి కే వచ్చినఁజూచి
రట్టడిమంత్రు లీ రాజ్యంబు నాకుఁ
గట్టి; రింతియకాని కపట మే నెఱుఁగ.
నాకు నీ యాగమనంబె శోభనము.
నీ కపిరాజ్యంబు నీవె కైకొనుము.
వావిఁదమ్ముఁడఁగాని వాలి, నీ కేను
సేవకుండ, సుతుండఁ,జెప్ప నేమిటికి?
గరుణాఢ్య! నాయెడఁగల్ల గల్గినను
గరుణింపు;"మని పెక్కుగతులఁబ్రార్థింప
నంతకంతకు మండి"యనుజునిపట్ల
నింతేల?"యని మంత్రులెంత సెప్పినను
అనయుఁడై నా పత్నియగు రుమఁబుచ్చి
కొని రాజ్యమును బుచ్చికొని చంపఁగడఁగ
వెఱచి యేకాకినై వెనుకొని వాలి
తఱుమ భూలోకమంతయు నేను దిరిగి
యేపఱ పఱతెంచి యిందున్నవాఁడ
నీ పర్వతము వాలికెక్కరాకునికి."
ననిన రాముఁడు వెఱఁగంది:"యీ కొండ
యినతనూభవ! వాలికెట్లెక్కరాదు?
వినుపింపు." మనవుడు వినతుఁడై నిలిచి
యినతనూజుఁడు ప్రీతి నిట్లని పలికెఁ:
"దొల్లి దుందుభియను దుష్టరాక్షసుఁడు
బల్లిదుఁడై వరబలము రంజిల్ల
ముల్లోకములు దనమొనకు భీతిల్ల
మల్లడిగొని పెనుమహిషమై పోయి
తఱిమి సముద్రునిఁ దనతోడ ననికి
నఱిమి పిల్చుటయు నయ్యంభోధి గలఁగి
ఘనరత్నకోటులు కానుకలిచ్చి
"తునియనిబలిమి నీతోడఁబోరాడ
ఘనమైనతుహినాద్రిగాని యేఁబూని
యని సేయఁజాలఁబొ."మ్మనిన నేతెంచి
జంభారి దోస్స్తంభసంభావితోగ్ర
దంభోళినైశిత్యదర్పభంగముల
నతులశృంగముల హిమాద్రిఁగోరాడ
నతిభీతుఁడై పర్వతాధీశుఁ డనియె:
"నీ సరివాడఁనా నిలిచి పోరాడ?
నో సరింపక [1]నిల్వనోర్తునే యేను?

1. పోర.

ఈ లోకమున నిన్ను నెదిరి పోరాడ
వాలినభుజశక్తి వాలికిఁ గలదు.
బలియుఁడై కిష్కింధఁబాలించునతఁడు
కలహంబుపై వాంఛ గలదేని నీకు
నలఘువిక్రమ! యింక నట కేఁగు"మనిన
జెలఁగి రాక్షసుఁడు కిష్కింధకేతెంచి
విలయకాలాభీలవేళ గర్జిల్లు
జలదంబుగతి నార్చి:"సరిఁదనతోడ
నాలంబు సేయ ర."మ్మని వాలిఁబిల్వ
వాలి కోపించి వెల్వడివచ్చి యార్చి
దుందుభిగతి మ్రోయుదుందుభిఁదాఁకి
"యెందుఁబోవఁగవచ్చు నింక నీ."కనుచు
శిలలు పాదపములు చెచ్చెఱ రువ్వి
తల ముష్టిహతులఁగొందలమందఁజేయ
వాఁడును వానరేశ్వరుని వక్షంబు
వాఁడికొమ్ములఁగ్రుమ్మ వానిఁ గోపించి
య[1]తి ఘోరుఁడై పేర్చి యచలంబు వైవ
గతితప్ప నుఱికి రక్కసుఁడెదిరింప
గండశైలము వుచ్చి కపిరాజువైవ
నొండొండ కొమ్ముల నోసరిల్లుచును
అఱుగ్రమ్మికొని వాలి నదరంట వ్రేయఁ
దఱిమి వృక్షంబునఁదరుచరుండడువ
మాటున నసురఁగ్రమ్మఱ వచ్చి తాఁకి
మోటతా డెత్తుక మోఁద నా వాలి
గదిసి కొమ్ములఁజిమ్మఁగపిరాజు నిలిచి
కదలనిముష్టి వక్త్రంబునఁబొడువ
రక్కసుఁడొడువ మర్కటరాజు పొడువ
దక్కక యిరువురు దర్పించి పేర్చి
గొనకొని నూఱేండ్లు ఘోరయుద్ధంబు
మనువంశవల్లభ! మఱిచేసి వాలి
బలిమిఁగొమ్ములు వట్టి పడవైచి చంపి
తలకొన్న లావుమైఁదన్నెఁ;దన్నుటయు
ముక్కునఁజెవుల మోమున నెత్తురొలుక
నక్కులిశాహతి నద్రియుఁబోలె
నా యుగ్రదైత్యమహాకళేబరము
పోయి యోజనమాత్రమునఁదూలి పడియె.
గైరికనిర్ఝరాకారంబు లగుచు
నా రక్తకణము లీ యద్రిపైఁబడిన
నారసి యిచట నిత్యము తపంబున్న
దారుణశక్తి మతంగుండు గినిసి
యీ పర్వతము వాలికెక్క రాకుండ
శాపంబు గావించె జగదేకనాథ!
కాన, యీ ఋశ్యమూకమునందు వెఱవ
కేను గాఁపురముందు నెల్లకాలంబు.
కడఁగి యా దుందుభికాయంబు వుచ్చి,
పుడమి యోజనదూరమునఁబాఱవైవ
వలనైనభుజశక్తి వాలికిఁగాక
తలపోయ నొరులకుఁదరముగాదధిప!
కైకొని నీ వంతకంటెను దూర
మీ కళేబర మిపుడిట మీటకున్న
నినవంశ! మీ సత్త్వమే నాత్మ నమ్మ."
ననవుడు విని రాముఁడల్లన నవ్వి:
"యా దుందుభిశరీర మల్లన మీటి
నీదు సందేహంబు నేఁడు వాపెదను;

1. యుగ్రుఁడై.

ఇనతనూభవ! దాని నేర్పడఁజూపు."
మనవుడు సుగ్రీవుఁడర్థితోఁజూప
ఘనమేరుమందరాకారమైయున్నఁ
గని కళేబరముదగ్గఱకు నేతెంచి
గొనకొని దానిఁగైకొనక యంగుష్ఠ
మునఁబదియోజనంబులు పాఱమీటి
వైచిన రఘురామువరశక్తి పేర్మిఁ
జూచియు నమ్మక సుగ్రీవుఁడనియె:
"మెలపుమై నిది వాలి మీటెడునాఁడు
దలమైన రక్తమాంసములతో నుండు;
మనుజేశ! నేఁడస్థిమాత్రమై యుండఁ
గని నీవు మీటితిగాక యొక్కింత
వడిఁబేర్చి, నీ లావు వాలిలావునకుఁ
గడు నెక్కుడని నమ్మఁగారాదు దేవ!
(అతఁడదియునుఁగాక యలవోక మీటు
క్షితిధరంబులఁబుట్టచెండ్లకైవడిని;
జతురంబుధులయందు సంధ్యలు వార్చు;
సితికంఠుపదములు శిరమర్థిఁజేర్చు;
వాయువుకన్న జవంబు[1] హెచ్చుగను
దోయధులన్ని దోడ్తో దాటివచ్చు.
వాలికి నిర్జరేశ్వరదత్తహేమ
మాలి కెవ్వరుసాటి? మఱియొండు వినుము:)
ధరణీశ! యీ యేడుతాళ్లను దొల్లి
వరశక్తియుక్తిమై వాలి బిట్టేచి
కరముల నొక్కటిగాఁగూడఁబట్టి
తరమిడి వానిపత్రములెల్లఁద్రుంచు;
నడరి యీ తాళంబులందొక్కటైన
వడిఁగదల్పగ లేరు వాసవాదులును;
దలకొని యొకకోలఁదాళంబు లేదు
నిలువక కాఁడిపో నెఱిఁదెగనేయ
వసుధేశ! నీ లావు వాలిలావునకు
నసమానగతి నెక్కుడని నమ్మవచ్చు.
ధరణీశ! యీ సప్తతాళంబులొక్క
శరమునఁదెగవ్రేయుశౌర్యంబు గలుగు
పురుషునిచే వాలి వొలియు నటంచు
నరసి నాకు మతంగుఁడనుముని సెప్పె."
ననవుడు విని రాముఁడల్లన నవ్వి:
"వనచరాధిప! తాళ్లు వదలక చూపు."
మనవుడు సుగ్రీవుఁ డా రాము వేగ
గొనిపోయి యా తాళ్లు గుఱుతెఱిఁగింప
నశనిసంకాశంబు నసదృశంబైన
నిశితాస్త్ర మరిఁబోసి నిపుణుఁడై నృపుఁడు
ముంచి యొక్కటఁబంక్తిముఖు నాంద్రతాళ్లు
ద్రెంచినగతిఁ ద్రాళ్లు దెగనేయుటయును
అవనిపై వక్రంబులైయున్న తాళ్ల
నవిరళంబుగ వడి నటు గాఁడిపాఱి
చేరువగిరి దాటి చెచ్చెఱఁబోయి
ధారుణి దూరి పాతాళంబుఁజేరి
యలయక తీవ్రత నమ్మహాశరము
తొలఁగక రఘురాముదొన వచ్చి చొచ్చెఁ
జొచ్చినఁగనుఁగొని సుగ్రీవుఁడప్పు
డచ్చెరువునఁబొంది యానందమంది
"సప్తపాతాళసంసక్తమూలములు
సప్తాశ్వమండలాచ్ఛాదిపత్రములు

1. నమించు.

నగుసప్తతాళంబు లస్త్రమొక్కటనె
తెగనేసె; నాదు సందేహంబు వాసె;
వాలి రాఘవునిచే వడిఁజచ్చు నింక;
నేలితిఁగపిరాజ్యమే."నంచుఁబొంగి
కమలాప్తకులనాథుఁగాకుత్స్థుఁజూచి
కమలాప్తసుతుఁడంతఁగరములు మొగిచి:
"దేవ! దేవరమూర్తి దృష్టించి లావు
భావింపనేరక పశుబుద్ధి నైతి.
నినజుండ నేను; నీ వినవంశభవుఁడ;
వని సమబుద్ధివై నపరాధినైతి.
నీ లోకములకెల్ల నేలిక వీవు.
బాలిశు నన్ను నీ బంటుగా నేలి
నా శత్రుఁదెగటార్చి నా రాజ్యమిచ్చి
నా శోక ముడుపవే నరనాథచంద్ర!"
యనవుడు సుగ్రీవు నతికృపాదృష్టిఁ
గనుఁగొని మన్నించి కాకుత్స్థుఁడనియెఁ

వాలిసుగ్రీవుల ద్వంద్వయుద్ధము

"జెచ్చెర నీవు గిష్కింధకుఁబోయి
యచ్చట వాలితో నని చేయుచుండు.
మవలీల నొకకోల నా వాలిఁజంపి
ప్రవిమలకపిరాజ్యపదము నీ కిత్తు.
వెఱవక సుగ్రీవ! వేగపొ."మ్మనిన
నఱలేనికడఁకతో నప్పు డుప్పొంగి
నలుఁడు నీలుఁడు నంజనాతనూభవుఁడు
బలియుఁడు తారుండు బలసి తో నడవ
నాజికి సన్నద్ధుఁడై బల్మి మెఱసి
రాజిల్లి వెనుక రా రామలక్ష్మణులు
(వచ్చి కిష్కింధ కివ్వలనున్న వనము
సొచ్చి గూఢముగ నచ్చోఁదన్నుఁబనుప)
వడిఁబోయి కిష్కింధవాకిట నిలిచి
యడరి సుగ్రీవుఁడుదగ్రుఁడై యార్చి
తడయక తనతోడఁదగిలి పోరాడ
వడి నేఁగుదెమ్మని వాలిఁబిల్చుటయుఁ
గరిబృంహితంబు లాకర్ణించి పెలుచఁ
గరివైరి కోపించుకరణిఁగోపించి
శితికంఠచరణరాజీవాలి వాల
కృతబంధరావణగ్రీవాలి యైన
వాలి సుగ్రీవుని వడి వచ్చి తాఁక
వాలిసుగ్రీవు లవక్రవిక్రములు
సమరూప సమకోప సమజవాటోప
సమసుప్రతాపులై జానుజంఘోరు
జత్రు వక్షోనాభి జఘనదేశములు
చిత్రవైఖరి నొంచి చించి చెండాడి
చెలరేఁగి పూర్వపశ్చిమసముద్రములు
బలువిడిఁబోరాడు భంగిఁబోరాడ
నా యెడ ధృతి రాముఁడమ్ము సంధించి
యేయ నుద్యోగించి యిరువురఁజూచి
వదనముల్, రదనముల్ ,వాలముల్ ,బాహు
లుదరంబు, లధరంబు, లూరులు, బరులు
కక్షముల్, వక్షముల్, కాళ్లును, వ్రేళ్లు,
వీక్షలు, శిక్షలు, వేషభాషలును,
జెక్కులు, ముక్కులు, శిరము, లంసములు
ప్రక్కలు, పిక్కలు, పాదయుగ్మములు,

కర్ణముల్,వర్ణముల్,గళము లంగములు
నిర్ణయింపఁగ నొక్కనెఱియైనఁజూచి
యే తెఱంగునఁజూడ నిరువురియందు
నీతఁడు సుగ్రీవుఁ, డీతఁడు వాలి,
యని యేర్పఱించుట కలవి గాకున్నఁ
దనలోన వెఱఁగంది దశరథాత్మజుఁడు
"[1]ఎడపక యేసిన నీ యమ్ముచేతఁ
దొడిఁబడ నెవ్వఁడు ద్రుంగునో!"యనుచు
నమ్ము వేయకయుండె; నంత, సుగ్రీవుఁ
డిమ్మెయిఁగడు డస్సి యేపెల్లఁబొలిసి
వలఁతియై పోరాడి వాలికి నోడి
బలమేది యాతని బలుముష్టిహతుల
గుల్లలతిత్తియై కుట్టూర్పు లెసగఁ
"జెల్లఁబో నేనేల శ్రీరాము నమ్మి
వచ్చితిఁ? బదివేలు వచ్చెఁ; జాల్చాలు
వచ్చినత్రోవఁబోవఁగవలె."ననుచు
మెలకువ చెడితోఁక మెడమీఁద వైచి
సొలసి నల్గడలఁజూచుచుఁబాఱిపోయి
తన ఋశ్యమూకంబు తడయక యెక్కి
తనమది శోకించుతఱి రాముఁడరుగ
నలఘువిక్రమధాముఁడగు రాముతోడఁ
దలవాంచికొని యర్కతనయుఁడిట్లనియె:
"వసుధేశ! నిను నమ్మి వాలితోఁదొడరి
యసమానబలరూఢి నడరి పోరాడ
నన్నుపేక్షించితి; ననుఁగావవైతి;
మిన్నకచూచి[2]తి; మేకొనవైతి.
జగతిపై సూర్యవంశంబునఁబుట్టి
తగునయ్య! యిట్టియధర్మంబు సేయ?
దేవ! నీ[3]సత్యంబు తేజంబు నమ్మి
యే వాలిఁదొడరితి; నింతియె కాని
యతఁడేడ? నేనేడ? యాహవంబేడ?
బ్రతికివచ్చుట యేడ? భావించి చూడ
నేమిభాగ్యముననో యెప్పటియట్ల
రామ! యీ పర్వతాగ్రము చేరఁగలిగెఁ!
బగతునిచే భంగపాటు, నీ రీతి
నగుఁబాటు, నొదవె నిన్ నమ్మినకతన.
దగవును గృపయును ధైర్యంబు శక్తి
[4]మిగుల నీ యెడఁజూచి మెచ్చి నమ్మితిని
అనవుడు:"సుగ్రీవ! యాత్మలో నింత
యనుమానపడ నేల? యకట! నావలనఁ
దప్పులేశము లేదు; దాయకు నిన్ను
నొప్పగింతునె? విను, మొకమాట దెలియ:
విశ్వమోహనరూపవిఖ్యాతులైన
యశ్వినీతనయులయట్ల యేపట్ల
వరరూప రేఖలు వాలికి నీకు
బెరసి సమంబైన భేదింపరాక
యే నేయ వెఱచితి; నిది యమోఘంబు
గాన నీ విది కీడుగాఁజూడవలదు.
కరమొప్పనింక నీ గజపుష్పమాల
ధరియించి పోయి యుద్ధము సేయుచుండు.
బెదరకు వాలిఁజంపెద; నిశ్చయింపు;
కదలుము కిష్కింధకడకు నీవనుచు
గాదిలితమ్ముచే గజపుష్పమాల
యాదటఁదెప్పించి యతనికంఠమునఁ

1.ఎడఁబడనే. 2.తేమియుఁజేయవైతి. 3 సఖ్యంబు. 4.యగుమూర్తివని నిన్ను నాత్మ.

జొక్కంబుగాఁజేర్ప సుగ్రీవుఁడొప్పెఁ
జుక్కలు పెనఁగొన్న శుభ్రాంశుఁడనగ
సరిబలాకలతోడి సంధ్యాభ్ర మనఁగ
శరదంబుదముతోడి స్వర్ణాద్రి యనఁగ.
నంతఁగాకుత్స్థుండు ననుజుండుఁదాను
సంతసంబున యుద్ధసన్నద్ధులగుచు
నలనీల తారాంజనాతనూభవులు
గెలఁకులఁగొల్వ సుగ్రీవుఁదోడ్కొనుచు
నదులు పూఁబొదలు పున్నాగనారంగ
కదళికాసహకార కాంతారములును
భాసురకైరవ పద్మ కహ్లార
వాసితబహుసరోవర విశేషములుఁ
గాసర కేసరికరివరాహములు
నాసక్తిఁగనుఁగొంచు నటపోయిపోయి
దీప్తవైశ్వానర తేజులై యొప్పు
సప్తజనాహ్వయసంయమీశ్వరుల
యాశ్రమంబీక్షించి యామహత్త్వంబు
సుశ్రావ్యముగ వించు సుగ్రీవుచేత
బలశాలియగు వాలి పాలింప సిరుల
విలసిల్లు కిష్కింధ వీక్షించి విభుఁడు:
"తొల్లిటిచందాన దుర మొనరింప
బల్లిదుండగువాలిఁబరిమార్తు."ననుచుఁ
గృతమతి నంత సుగ్రీవు మన్నించి యతనిఁ
"బొ"మ్మని [1]పంచి యా సమీపమున
ననుజుఁడు సౌమిత్రి యట చేరియుండ
మనుజేశుఁడొక మ్రానిమాటున నుండె.
నహిమాంశునందనుండంతఁగిష్కింధ
గుహలెల్ల భేదిల్ల [2]ఘోషించి యార్చి
తనతోడ యుద్ధంబు దగఁజేయ నింద్ర
తనయుఁబిల్చుటయు నెంతయు బిట్టు గినిసి:
"మానక వీఁడొక్కమగవాఁడువోలెఁ
బూనినభుజశక్తిఁబొంగుచున్నాఁడు.
వీని సైరించుట వెరవుగా; దింక
వీనిఁజంపెద." నంచు వెస నిశ్చయించి
యతి సత్త్వభుజశాలియగు వాలి వెడలఁ
బతిఁజూచి వెస నడ్డపడి తార వలికె:

వాలిని దార వారించుట

"దేవేంద్రనందన! దినపజుమీఁద
నే విచారము లేక యేల పోయెదవు?
అతఁడు నీతో నిప్పు డనిసే[3]సి నొచ్చి
మతిచెడి పాఱి క్రమ్మఱ వచ్చుటెల్ల
నెగడినకడిమిమై నీకంటె నెక్కు
డగు సహాయము లేక యతఁడిందు రాఁడు.
అనిమిషేశ్వరపుత్త్ర! యదియునుఁగాక
యొనర నంగదుచేత నొకవార్త వింటిఁ:
బనివడి తమ తండ్రిపనుపునఁజేసి
వనవాసముగ నుండ వచ్చినచోట
దశరథరాముఁడు తన ధర్మపత్ని
దశకంధరునిచేతఁదాఁ గోలుపోయి
తన తమ్ముఁడునుఁదానుఁ దడయక వెదక
మునివేషు లా ఋశ్యమూకాద్రిఁజేరి

1. పుచ్చి, పొంచి. 2. ఁగోపించి. 3.యనోడి.

[1]పనిగొని సుగ్రీవు బంటుగా నేలి
యని నిన్నుఁజంపెద నని వచ్చినాఁడు.
ఆ రాఘవుఁడు విష్ణుఁడంబుజోదరుఁడు
వైరిభీకరుఁడు కేవలదయాపరుఁడు
ధీరుండు కోదండదీక్షాగురుండు.
వైరంబుగొని గెల్వవశముగా దతని.
నినసుతునకుఁబ్రీతి నీ రాజ్య మిచ్చి
చని నీవు గని రాము సంధి గావింపు.
విను: మదిగాదేని వీరంబు విడిచి
మునివృత్తిఁజని ప్రాణములు గాచికొనుము."
అని తార పలికిన నా వాలి గినిసి:
"విను నాకుఁబత్నివై వెఱవ నేమిటికి?
బలశాలినై యెట్టి బలియునినైనఁ
గలన గెల్చి జయంబు గైకొందుఁగాని
పరులకు నేనోడఁ; బగవాఁడు వచ్చి
పెరిగి యుద్ధముసేయఁ బిలిచినచోట
ధీరత దొఱఁగి సంధికి నియ్యకొనుట
వీరధర్మము గాదు వెలఁది! నాకింక.
నలినవిలోచన! నా యంతవాని
బలియుఁజేపట్టక పట్టె సుగ్రీవుఁ;
గాన రాముఁడు నీతిగలవాఁడు గాఁడు;
గాన రామునిపొందు గైకొనఁదగదు,
తెరలి సుగ్రీవుండు దిక్కులేకుండి
యరిగి రామునకు బంటయి చేరెఁగాక
నా కేల రాముఁడు? నా కేల సంధి?
నా కేమిటికి వేఁడ నలిఁదూలి యొకని?
నా మహితాత్మకుం డతిధర్మపరుఁడు
రాముఁడు నన్ను నూరక యేల చంపుఁ?
బోల వీ[2]మాటలు; పోయి సుగ్రీవు
వాలాయముగఁగ్రూరవజ్రప్రహార
మూలమై యొప్పు నా ముష్టిఘట్టనల
నేలఁగూలిచి వత్తు; నెమ్మది నుండు."
మని తార మరలిపొమ్మని వీడుకొలిపి
యనిమిషేశ్వరపుత్త్రుఁడగు వాలి కడఁగి
కలగొనఁజుట్టినకర్మపాశములు
నెలకొని తిగిచిన నిలువరాకున్న
వెడలుచందంబున వెరవును లావుఁ
గడిమియుఁబెంపు నుత్కటముగా వెడలి
శరధులు గలఁగ భూచక్రంబు వడఁక
గిరు లొడ్డగిల్లఁగిష్కింధ ఘూర్ణిల్ల
గర్జించి చనుదెంచి కదిసి సుగ్రీవుఁ
దర్జించి చూచి యుదగ్రుఁడై పలికె:
"నా తోడఁబోరాడి నా కోడిపాఱి
యే తెంచితే యోరి! యిటు లజ్జమాలి
[3]యేతెంతుగాకేమి? యిప్పుడే యముని
వాతికి నిను నుట్రవడియం[4] బొనర్తు.
బెదరక చెదరక [5]బెట్టు బీరములు
వదరక యొక్కింతవడి నిల్వు చాలు
నాలంబులో ముష్టిహతి నిన్ననేలఁ
గూలిచి ప్రాణముల్ గొందు నే." ననుచు
నుఱుమనిపిడుగుతో నుల్లసంబాడు
కఱకైన తన ముష్టి గట్టిగాఁబట్టి
పఱతెంచి పొడిచిన భానుతనూజుఁ
డొఱగి నెత్తురుగ్రక్కి యొయ్యనఁదెలిసి

1. పనివడి. 2.తలఁపులు. 3.ఏతెంచితే నేమి. 4.బు సేతు. 5.బిట్టు.

ధీరుఁడై నిలిచి గద్దించి యింద్రజునిఁ
గేరడంబాడి సుగ్రీవుఁడిట్లనియె:
"నన్నవు నాకుఁబూజార్హుండ; వనుచు
నిన్నాళ్లు సైఁచితి నింతియకాని
విగ్రహంబున కేను వెఱతునే? తొంటి
సుగ్రీవుఁడను గాను జూచి పోరాదు;
వాలి! ని న్నిప్పుడవశ్యంబు చంపి
పాలింతుఁగపిరాజ్యపదము నే." ననుచుఁ
గడిమిమై సాలవృక్ష మగల్చి తెచ్చి
వడిఁబూన్చి వైచిన వాలి గంపించి
పుడమిపైఁబడి మూర్ఛఁబొంది యొక్కింత
వడిఁదేఱి గర్వదుర్వారుఁడై నిలిచి
ధీరుఁడై శూరుఁడై దివిజులు వొంగ
నా రవిజుని వైచె నడరిశైలమున;
నదరక సుగ్రీవుఁడడఁచె వాలమునఁ;
బదముల నొప్పించె బలియుఁడై వాలి;
కరనఖంబుల వ్రచ్చెఁగడఁగి సుగ్రీవుఁ;
దురుముష్టి నొప్పించె నుగ్రుఁడై వాలి.
అంతటఁదనియక యూర్పులు నిగుడ
నంతకంతకు లావు లడరి యిద్దఱును
ఘనపదాపది కచాకచి నఖానఖిని
జెనసి ముష్టాముష్టిఁజెలఁగి పోరుచును
'హుమ్మ'నిమ్రోయుచు నూర్పు లొండొండ
క్రమ్మ నంగములరక్తము లుబ్బుచుండ
వాలముల్ బాహువుల్ వరుస నొండొండ
కీలించి పెనఁగుచుఁగినిసి తాఁకుచును
బాయుచు డాయుచు బలిమి నొండొరుల,
వ్రేయుచుఁద్రోయుచు విపులసత్త్వముల
దూటుచు దాటుచుఁదోడ్తోన పగలు
చాటుచు మీటుచు సాంద్రమర్మముల
నిరువురుఁగడమిమై నిబ్బంగిఁబోర
సురలోకనాయకసుతునకుఁగాక
తరణితనూజుఁడత్తఱిఁజాల నొచ్చి
గరువంబు దక్కి సంగరభూమిఁజిక్కి
పెదవులు దడుపుచుఁబెంపెల్లఁబొలిసి
కుదిసి భీతిల్లి దిక్కులు సూచుచుండె.
నిగ్రహానుగ్రహనిధి రాముఁడంత
సుగ్రీవుఁ[1]డలవేది స్రుక్కుట సూచి:

వాలి రామాస్త్రహతుఁడగుట

"యీలోన వాలి నే నేయకయున్న
వాలి సుగ్రీవుని వధియించు."ననుచు
జలనిధు లేడును జగము లీరేడుఁ
గలఁగ భూతములెల్లఁ[2] గడఁగి కంపింప
గుణనాద మొనరించి కోరి మైవెంచి
తృణముగా [3]నవ్వాలి దృష్టించి పొంచి
వెస నమోఘాస్త్రంబు వింట సంధించి
యసమానబలశాలియగు వాలి నేసె.
నేయుడు నబ్బాణ మినవహ్నిరుచుల
మాయించి వడి నభోమండలి నిండ
నురుతరానలకీల లొలుక నొండొండ
గరుడోరగామరగంధర్వులదరఁ

1.ఁడలవెల్ల. 2.గంపింప నపుడు. 3.దృష్టించి తెగఁదీసిపోసి.

దన పుత్రు రక్షింప దాయ శిక్షింప
నినుఁడిట్టి యస్త్రమై యేతెంచె ననఁగఁ
దపనపుత్రుఁడుగాన దండధరుండు
కృపఁదమ్ముఁడైన సుగ్రీవునిఁబ్రోవఁ
దనకాలదండ ముద్ధతి వాలిమీఁదఁ
బనిచెనోయన మహాపవనవేగమున
నురువడిఁజనుదెంచి యురము గాఁడుటయుఁ
దరుచరపతి గూలె దర్పంబు గంపింప.
కెరలి దిక్కరులతో గిరులతోఁ బెలుచఁ
దరులతో నందంద ధరణి గంపింప.
నురము గాఁడినబాణ మురువడి వెడలి
ధరఁగాఁడె. నత్తఱిఁ దరుచరేశ్వరుఁడు
నవిరళరక్తసిక్తాంగుఁడై, గాలి
నవనిఁద్రెళ్లిన పుష్పితాశోక మనఁగఁ
బ్రళయకాలంబునఁబ్రభలెల్ల మాసి
యిలమీఁద వ్రాలిన యినునిచందమున
నవశుఁడై ధరణిపై నటు పడియున్న
నవనీశుఁడగురాముఁడటు చేరవచ్చె.
వచ్చినరఘురాము వాలి వీక్షించి
యిచ్చలోపలఁగోప మెసగ నిట్లనియె:

వాలి రామునిదూఱుట

"నోరాఘవేశ్వర! యో రామచంద్ర!
ధారుణిలో నిన్ను ధర్మాత్ముఁడంద్రు;
దమమును ,శమమును, దయయు, సత్యంబు,
సమబుద్ధియును, నీతి, సౌమనస్యంబు
మొదలైన సద్గుణంబులరాశి వగుచుఁ
బొదలిన నీ పెంపు పొల్లగాఁజేసి
యెనసి సుగ్రీవుతో నేను బోరాడ
నను నేయఁదగునయ్య [1]నడుసొచ్చి నీవు?
ఏను నీ కపకార మెన్నఁడుఁజేయ;
నేను నీ కొకదోష[2]మెపుడుఁ జింతింప;
నీకు శత్రుఁడఁగాను; నీ శత్రుఁగూడ;
నీకు శత్రులుసేయు నికృతు లే నెఱుఁగ;
నెఱిఁగి యుపేక్షింప; నిటు సేయఁదగునె?
యెఱిఁగియు నెఱుఁగవై తినవంశతిలక!
శరభకంఠీరవశార్దూలకోల
కరిహరిణాదుల ఖండింపఁగోరి
వసుధ రాజులు వేఁటవత్తురుగాక
యెసగి క్రోఁతులఁబట్టి యెందుఁజంపుదురె?
యర్కసూనుండు నే నన్నదమ్ములము;
కర్కశమతిఁబూని గారవంబెడలి
యడరి మేమెట్లైన నైతిమిగాక
కడఁగి నీ విటు సంపఁగారణంబేమి?
కుందేలు నుడుమును గూర్మంబు నేదుఁ
బంది యాళువయును భక్ష్యముల్ గాని
పంచనఖంబని ప్లవగంబుఁదినరు.
పొంచి నన్నిట్లేసి పొలియించి తేల?
మనుజేశ! యింక నా మాంసరక్తముల
ననుభవింపుము నీవు ననుజుండుఁగూడి.
విశదకీర్తుల జగద్విఖ్యాతుఁడైన
దశరథుపనుపున ధర్మంబు [3]నూఁది

1. నలిరేఁగి. 2.మిచ్చఁజిం. 3.పూని.

వనములఁదపసివై వర్తించుటకును
జనుదెంచి జీవహింసకు రోయవైతి.
ధరణిపై మే మొక తప్పు సేసినను
భరతుండు దగుఁగాక పట్టి శిక్షింప;
నీకుఁగారణమేమి? నీవు భూపతివె?
చేకొన కిట్లు చేసితిగాక నన్ను;
నీ దేవిఁ[1]జెఱగొన్ననీచు రావణుని
నాదట సాధింతు నని యేఁగుదెంచి
నను డించి నీ వర్కనందనుఁబట్టి
యనయంబు నీతి[2]లేవైతి లోకముల
నీ వార్త నీవు నాకెఱిఁగించి తేని
దేవ! నీ దేవి సాధింపనే యేను?
ఆతతబలశాలియై యేఁగుదెంచి
సీతామహాదేవిఁ జెఱగొనిచనిన
వానిని మున్ను నావాలరోమములఁ
బూని బంధించి యంబుధులెల్ల ముంచి
కరుణించి విడిచితి ఘనబాహుశక్తి
సొరిది లోకమెఱుంగు; సుగ్రీవుఁడెఱుఁగు
బెలుకుఱ నన్నుఁజంపెడివాఁడ వకట!
బలిమిమై నా దృష్టిపథమున నిలిచి
ననుఁబేరుకొని పిల్చి నను ముదలించి
జననాథ! కడిమిమైఁజంపలే వైతి.
చలముగైకొని డాఁగి చంపితి నన్నుఁ
దలపోయ నిది రాజధర్మమె?"యనిన,
వాలిమాటలు విని వసుధేశుఁడనియె:
"వాలి! యీ మాటలు వలవదు నీకుఁ.
గపివంశమునఁబుట్టి కపులలోఁబెరిగి
చపలుండవై ధర్మశాస్త్రంబు తెరఁగు
తెలియక నీవు నాదెసఁదప్పులెన్ని
పలికెద; విది ధర్మపద్ధతి గాదు.
నీ వన్నపలుకులన్నిటికి [3]నుత్తరంబు
నా వాక్యములు గొన్ని నయబుద్ధి వినుము.
యనుజునిఁదనుజునియట్లగ్రజుండు
మనుపంగవలె నంద్రు మహిధర్మవిదులు
ఆ మేర దప్పి తీ వపరాధహీనుఁ
దామరసాప్తనందనుఁబురి వెడల
నడిచి వావినిఁగోడలైనట్టి యతని
పడఁతిని రతిఁబల్మిఁబట్టి భోగించి
కామాంధుఁడెందైనఁగలఁడె? నీవంటి
పామరుఁడొకఁడు దప్ప జగత్త్రయమున
నది యటులుండని; మ్మతఁడును నేనుఁ
గదిసి సఖ్యముసేయుకతమున నీవు
జగతిపై నా మిత్రుశత్రుండ వగుట
దెగి నాకు నిన్ను వధించుట [4]దగవు.
అకలంకులయి వేఁటలాడెడిరాజు
లొకటు దీమము[5]నొడ్డి యొకటు[6]జంపుదురు;
(ఒకటితోఁబోరాడుచుండఁజంపుదురు;
ఒక భంగిఁబొదరింట నుండఁజంపుదురు;
ఉరులొడ్డి చంపుదు;రుఱకచంపుదురు;)
ఉరుశక్తి మాటున నుండి చంపుదురు;
తెరలు బోనులు నొడ్డి తెగువఁజంపుదురు
పరికింప దీనఁబాపము లేదు నాకుఁ;
గావున శాఖామృగంబగునిన్ను
[7] నీవిధిఁ జంపిన నెగ్గేల కలుగుఁ?

1. ఁగొనిచన్న. 2.బేలైతి, దేవైతి. 3.యుక్తముగ. 4.దగును. 5.చేసి, చూపి. 6.సేయుదురు. 7.నే.

జతురబాహాశక్తి జగతి కంతటికిఁ
బతియైన భరతుని పనుపున వచ్చి
దుష్టమృగంబుల దుష్టరాక్షసుల
సృష్టిపై నెపుడు శిక్షించుచుండుదుము.
నీ తమ్ముఁడగు వానినెలఁతఁ గైకొన్న
పాతకుఁడవు; గాన పట్టి చంపితిమి.
రాజదండితుఁడు నారకబాధఁబొరయఁ
దోజమైఁగాన నా యుగ్రాస్త్రనిహతి
మనికితపడక నిర్మలుఁడవై యింక
ననిమిషరాజ్యసౌఖ్యముఁబొందు మీవు.'
అనియొప్ప రఘురాముఁడాడు వాక్యములు
విని వాలి కనుమూసి వివశుఁడై యుండి
కొంతసేపునకు [1]నెక్కొన రామచంద్రుఁ[2]
గాంతిరాకాచంద్రుఁగనుఁగొని పలికె:
"నోరామ![3]శుభనామ! యుగ్రాంశుధామ!
తారాధిపానన! తార నాదేవి
దేవరశౌర్యంబుఁదెలిపి[4]నీవనికిఁ
బోవల."దన్న దుర్బుద్ధిఁబాటించి
విధివిహితంబున వినక నే వెడలి
యధికవైరమున నిట్లవనిపైఁబడితిఁ;
బడిన [5]కోపమున దుర్భాషలు గొన్ని
జడమతిఁబలికితి; సైరింపవయ్య!
తనపాటు చింతింపఁ;దారకు వగవఁ;
దనయుఁడంగదునకై తలఁకెద నధిప!
యింతకేమగుదురో యింతియు సుతుఁడు!
నింతటిదురవస్థ యే వచ్చు టెఱుఁగ!"
నని శోకమోహంబులను పయోరాశి
మునిఁగి మూర్ఛిలియుండె[6]మూఁగచందమున
నంతఃపురంబున కావార్తవోవ
నంతలోఁదారాదులైన కామినులు
వాలి గూలినమాట వజ్రమై తమదు
వాలుగుండెలు నాట వసుధపైఁగూలి
యంతలోఁదెలియుచు నట సొలయుచును
వంతలోఁ దాఱుచు వాలిఁజీఱుచును
"'ఓయంగదా! నేఁడయో! వాలి దివికిఁ
బోయెంగదా!"యంచుఁబొగులుచు,నడలు
నంగదుఁదోకొని యతులశోకమున,
[7]బ్రుంగియుఁబొంగి యేడ్పులు నింగి ముట్టఁ
(బదములు దొట్రిలఁబయ్యెదల్ జాఱ
వదలి కొప్పులు వీడ వాతెఱల్ వడఁకఁ
గన్నుల బాష్పాంబుకణములు దొరుగ
నన్నువ గౌఁదీగ లటునిటు బెణఁక,
వేవేగఁగిష్కింధ వెడలి రా నపుడు
త్రోవ వారల నెదుర్కొని కపు లనిరి:
"వాలి రాఘవుచేత వసుధపైఁగూలె;
నేల పోయెదరు? పోయినఁబ్రమాదంబు
రాకమానదు సుమీ! రామసుగ్రీవు
లేకమై యుంట మీ రెఱుఁగరే మొదల.
నీ యంగదునిఁబట్టి యేమిసేయుదురొ?
దాయలమది నమ్ముఁదగ; దటుగాన
యితనిచేఁ గపిరాజ్య మేలింత మింక;
మతిమంతులగుకపుల్ మనకు నున్నారు;

1 నెక్కొని, పేర్కొని. 2.నెంతయుఁగనుఁగొని యిట్లనిపలికె. 3.గుణధామ యురుబాహుభీమ. 4.నేఁడనికి. 5.రోషమున. 6.ముగ్ధ. 7.బొంగియు.

తారశోకించుట

పోవల."దన్న నప్పుడు తార దగవు
భావించి వెస వారిఁబలుమాఱు దూఱి
"యేటి కంగదుఁడు? మీరేటికి? రాజ్య
మేటికి? నాకుఁబ్రాణేశ్వరుఁడైన
వాలిఁజూడక" యంచు వారి వారించి
యాలోనఁ దార తారాధిపవదన
తనమదిలో వాలిఁదలపోసి పోసి
ఘనశోకమునఁజనుఁగవ చూచి చూచి:
"యమరేంద్రసుతురాక నల్లంతఁగాంచి
సమకట్టి డాయుచు సత్క్రీడగోరి
రాసిగఁదా సురరాజేంద్రసుతునిఁ
బాసితి; రింక నా ఫలము చేసేతఁ
గుడువుఁడింతటనుండికుచములా!"రనుచు
గడునల్క వెసనుగ్రగతి మోఁదుకొనుచుఁ
బుడమి గంపింప నద్భుతశోకమదర
నెడపక యిబ్భంగి నే తేరఁదార
హారముల్ దెగిరాల నలివేణి దూలఁ
భారంపుఁ జనుగవఁబయ్యద జాఱ
నీరజంబునను దేనియ గాఱినట్లు
తోరమై కన్నీరు దొరుగ నందంద
బలువడి నే తెంచి పవనవేగమున
లలిఁదూలిపడు పుష్పలతికయుఁబోలి
యా వాలిపైఁబడి యందం[1]దపొగుల
లా వేది తార ప్రలాపింపఁదొడఁగెఁ:
"గపికులాధీశ్వర! కపిరాజచంద్ర!
కపిరాజశేఖర! కపిసార్వభౌమ!
సకలసురాసురసంఘంబులందు
నకలంకసత్త్వుఁడ వధినాథ! నీవు;
అఱిమురి వింధ్యాదులగు మహాగిరులఁ
బెఱికి వేటాడిన బిరుదవు నీవు;
బలియుఁడై త్రిభువనపాలుఁడై వెలయు
కులశైలభేదికిఁ గొడుకవు నీవు;
కోలంబుఁడను పేరి క్రూరగంధర్వు
నేలఁగూల్చిన రణనిపుణుండ వీవు;
నీవు మానవునిచే నీచతఁబొంది
యీ విధిఁబడి తింక నేమనఁగలదు?
ఇనతనూజుఁడు నిన్ను నెదిరి లావేది
యనిలోన నినుఁ[2]గూల్తునని రాముఁదెచ్చె.
"రాముని నని గెల్వరా; దుండు."మంటి
నా మాట వినవైతి; నా మన్కి గొంటి;
"వా మహాత్ముఁడు విష్ణు; వటుపోకు."మంటి
"భీమశౌర్యుఁడతండు బిరు[3]దుడ్గు"మంటి;
నినుఁజంప వచ్చిన నీ పాలిమృత్యు
వనక రాముని[4]చేత నాఱడి వడితి.
వొలసి దేవాసురులొగిఁద్రచ్చి త్రచ్చి
బలమఱి[5] మఱి పాయఁబడియున్నఁ[6]జూచి
యడరి వాసుకి మందరాద్రికిఁజుట్టి
వడి సముద్రము ద్రచ్చి వరశక్తిపేర్మిఁ
ద్రిజగంబులందు నుద్దీపించు నీదు
భుజములు పెంధూళి బ్రుంగెనే నేఁడు?

1. ఱుఁ. 2.గెల్తు. 3.దేలయంటి. 4.నమ్మియా. 5.యట. 6.చోట.

అతి సత్త్వుఁడగు రాక్షసాధీశుఁ[1]గిట్టి
ధృతిఁదూలి వగవ నీ దృఢముష్టిఁ[2]బట్టి
మునుకొని వార్ధులఁ[3]ముంచెత్తునీదు
ఘనవాల మిటు ధూళిఁగలసెనే నేఁడు?
కఱకంఠు శ్రీపాదకమలంబుమీఁదఁ
దెఱఁగొప్ప నీ మౌళి తేఁటియై వ్రాలు
నట్టి నీ మస్తకంబకట! యిచ్చోట
వట్టినేలను గూలవలసెనే నేఁడు?
హృదయేశ! నినుఁబాసి యే నిల్వఁజాలఁ;
గదిసి నీవున్న లోకమున కేవత్తు;
వేదన నిటమీఁద వేఁగఁబాలైతి
నా దిక్కులేమికి నా[4]కును వగవ;
గోత్రారినందన! కోరి నీకన్న
పుత్త్రు నంగదుఁజూచి పొక్కెదఁగాని.
ధూళితోఁదోఁగి నీ తొడలపైఁబొరలు
బాలు నంగదు [5]నేల పాలింప [6]వయ్య?
యురముపైఁదొడలపై నుంచి మన్నించి
శిరము మూర్కొని ముద్దుఁజెక్కులు వుణికి
కరము ముద్దా[7]డి నీ గారాపుఁబట్టి
వరుస నంగదు నేల? వారింప వధిప!"
యని ప్రలాపించుచు నతివ సుగ్రీవుఁ
గనుఁగొని పలికె శోకము వెల్లివిరియఁ
"దలకొని వాలిముందఱ నిల్వలేక
[8]బలమఱి పలుమాఱు పందవై పాఱి
గతిమాలి పోయి రాఘవుఁదోడి తెచ్చి
కృతకంపుజయమునఁగిష్కింధఁగొంటి.
నీ కోరినట్లయ్యె; నీ పగ దీరెఁ.
గైకొని[9]పాలింపు కపిరాజ్యపదము.
నెడమాట లాడి యా యినవంశ్యుఁదేరఁ
[10]గడుహనుమంతుండు గలిగెనే నీకుఁ?
బలుమాఱు బుద్ధులు పరికించి చెప్ప
నల నీల తారు లున్నారులే నీకు."
నని పల్కి రఘురాము నబ్జాక్షి సూచి:
"జననాథ! యీవాలిఁజంప నేమిటికి?
మెఱసి నిన్నిటు సేయ మీ తండ్రితోడఁ
గఱపెనే? రఘురామ! గణుతింప వాలి
వెరవున నీ రాజ్యవిభవంబుగొన్న
భరతుఁడే? రఘురామ!పరికింప వాలి
చెనఁటియై నీ దేవిఁజెఱగొనిచనిన
దనుజుఁడే? రఘురామ! దలపోయ వాలి
వాలి నకారణవైరంబు వూని
యేలయ్య! తెగటార్చి తిబ్బంగిఁబేర్చి?
నీయట్టి సుకృతికి నీయట్టి పతికి
నీయట్టి కారుణ్యనిధి కిట్లు దగునె?
జనకజతోఁగూడఁజనియెనే యెఱుక?
ఘనమైన విరహాగ్నిఁగ్రాఁగెనే యెఱుక?
భూమీశ! నేఁడు నా పుణ్య[11]మిట్లయ్యె
నేమిసేయుదు నింక? నేమందు [12]విధికి?
నీ వాలి నెడఁబాసి యే నుండఁజాల?
దేవ! నన్నును బట్టి తెగటార్పవయ్య!"

---

1. బట్టి. 2.గట్టి. 3.ముంచిముంచెత్తు. 4.కేమి. 5.నేలి. 6.వకట. 7.డు. 8.పలుమాఱు దెసచెడి 9.భోగించు. 10.కడఁక వాయునుతుండు. 11.ట్లుండె. 12.నిన్ను.

యని యురంబును మోము నందందమోఁది
కొనుచువాలినిఁబేరుకొని యేడ్చుచుండె.
నా వేళ హనుమంతుఁడట తారఁగదిసి:
"నీ వెఱుంగని ధర్మనీతులు గలవె?
యాజి వీరస్వర్గ మందినవాలి
కీజాడ శోకింప నేల? యీ పనులు
దైవయత్నము."లంచుఁ దాఁబలుమాఱు
ధీవిచక్షణుఁడిట్లు తెలుపుచునుండె.

వాలి సుగ్రీవునకు బుద్ధులు గఱపి హేమదామ మిచ్చుట

నంతలోఁగనువిచ్చి యమరేంద్రతనయుఁ
డింతింతయనరానియింతిశోకంబు
నంతకంటెనుమించునంగదువగపు
నంతయు నటు సూచి యర్కజుఁజూచి:
"పూని రామునిచేత భువనంబు లెఱుఁగ
భానుజ! నేఁడు నీ పగసాధ్యమయ్యె
క్షితిమీఁద రాజులకృప నమ్మ[1]వలదు
మతి[2]నమ్మి చెడక యేమఱక వర్తింపు
మదరి రామునితోడ నాడినప్రతిన
యెడపక కావింపు మిటమీఁద నీవు.
పాయక నాతోడ బలిమిఁబోరాడి
మాయావి గడిమిమై మడిసిన మెచ్చి
పూనినవేడ్కతోఁబురుహూతుఁడిచ్చె
మానైన యీ హేమమాలికఁదొల్లి.
యిది నీవు ధరియింపు; మీ కపిరాజ్య
పదమున కిది నీకుఁబరగుచిహ్నంబు
ఈ యంగదునిశోకమింక వారింపు;
నాయట్లు గొనియా[3]డి నను మఱపింపు;
మా సుషేణునిపుత్రియైన యీ తార
ధీసార; దీని బుద్ధినిఁబ్రవర్తిల్లు;
మేను జేసిన తప్పులెల్లను మఱవు;
పూని నామెయిఁబ్రాణములు నిల్వ వింకఁ
గైకొను మీ మాలికారత్న." మనుచు
శోకానతగ్రీవు సుగ్రీవుఁబిలువ
నతఁడును రఘురామునానతి వడసి
యతిభక్తిఁదాల్చె నా హైమదామంబు
ననువొప్ప మఱి వాలి యంగదుఁజూచి
తన మదిలో నతిదయ దోపఁబలికె:
"నో కుమారక! శోకముడుగుము నీవు.
శోకింప నేటికి సుగ్రీవుఁడుండ?
నలినాప్తసూనుండు నాకంటె నిన్ను
లలిఁబెంపుమై నుపలాలింపఁగలడు.
సుగ్రీవుఁడెక్కడ శూరతఁజూపె
నగ్రణివై యుండు [4]మక్కడ నీవు.
చిరతరకీర్తులు సిద్ధించు నీకు;
నురుతరసౌఖ్యంబులొగిఁబొందు నిన్నుఁ
బరగఁగిష్కింధకుఁబట్టంబు గట్టి
యరుదుగాఁ జూచు పుణ్యము సేయనైతి.
ననిమిషపురమున కరిగెద నింక."
నని పల్కి రఘురాము నర్థితోఁజూచి
"యోరామ! యేను బెంపొంద సుగ్రీవు
తో రాసి పోరుట తుదిఁబథ్యమయ్యె.

1.ఁదగదుఁ,రాదు. 2.నుబ్బి. 3. డు. 4. మన్న నీవచట.

నారయ నంగదుఁడబలుఁ; డేమైన
నేరముల్ సేసిన నేర్పుగాఁగొనుమ.
యినసుతుతర్వాత నితని రాజుగను
మనువంశతిలకుఁడ! మన్నింపవయ్య!
వేదశాస్త్రంబుల వెదకి నిన్గాన;
రాదిమధ్యాంతంబు లవి నీకు లేవు.
చనుదెంచి ప్రాణావసానకాలమున
నొనర నా కిట తోచుచున్నాఁడ వీవు.
అటుపోయి కనియెదు నామూర్తిఁగంటి.
నటుగాన నేను గృతార్థుండ నైతిఁ.
బంకజహితవంశ! పరమకల్యాణ!
యింకఁబ్రాణములుండ వీయమ్ము వెఱకు."
మనిన రాము[1]నియాజ్ఞ నా దివ్యశరము
పెనుపొంద[2]నీలుండు పెఱికివైచుటయుఁ
గరమొప్పఁదనబాహ్యగతు[3]లు బంధించి
మరలినపవనుతో మనసు సంధించి
యీ మెయిఁబరమమై యింపొందు రాము
శ్రీమూర్తి మనమునఁజెలువొప్పఁజేర్చి
బ్రహ్మపదానందపరుఁడైన వాలి
బ్రహ్మరంధ్రంబునఁబ్రాణముల్ విడిచె.
నా వేళఁదారాదులైన కామినులు
నా వాలిపై వ్రాలి యందంద వగవ,
నంగదసుగ్రీవు లచ్చటిప్లవగ
పుంగవుల్"హా వాలి! పోయితే!" యంచు
విలపించుచుండ నా వేళ సౌమిత్రి
నలినాప్తసుతుని నందఱను వారించి:
"హనుమంత! నీవింక నంబరమాల్య
ఘనగంధసారాదికములు దెప్పింపు."
"శిబిక దెప్పింపుము శీఘ్రంబె తార,
నిబిడహాటకరత్న నిర్మితంబుగను."
అని పంప వారును నట్ల కావింప
వనచరులందఱు వచ్చి రచ్చటికి.
మఱి తారమొదలైన మగువల యడలు
తెరఁగొప్ప వారించె దిననాథసుతుఁడు.
ఆ లోన రఘురామునానతి వడసి
వాలికిఁబరలోకవైదిక క్రియలు
సేసి యా దశరాత్ర శేషకృత్యములు
భాసురగతిఁదీర్చి పరిశుద్ధిఁబొంది
యంగదుఁడును దాను హనుమదాదులును
సంగతి నా రామచంద్రుఁగాంచుటయు
విపులసంతోషంబు విలసిల్ల [4]నంతఁ
గపినాయకులకు రాఘవుఁడిట్టులనియె:

రాముఁడు సుగ్రీవునిఁగిష్కింధకుఁ బట్టముగట్టుట

"మీరింక నా పంపు మేకొని పోయి
శ్రీరమ్యముగను గిష్కింధఁగైసేసి
[5]చిరమైన కపిరాజ్యసింహాసనమునఁ
బరగ సుగ్రీవునిఁబట్టంబు గట్టి
యొంద నీ యంగదు యువరాజ్యపదము
నందుఁబట్టముగట్టుఁ."డని యొప్పఁబలుకఁ
దడయక వానరదండనాయకులు
గెడగూడి యంతఁగిష్కింధ కేతెంచి

1.ఁడుచేరి యా. 2.నేర్పుమైఁబె. 3.లుజ్జగించి. 4.ఁజేసి. 5.స్థిర.

నూత్నశృంగారమనోహరాగార
రత్న వితర్దికారమణీయహీర
రంగ [1]వల్లీ [2]వారరంజితద్వార
రంగద్ధ్వజోదార రమ్యపటీర
నీరపూరితమార్గనిరుపమాకార
పౌరసంచారసంభరితంబు గాఁగఁ
జెలఁగి యా పురము గైసేయించి నగరు
కొలువుకూటంబు మిక్కుటమైన సిరికిఁ
గారణంబుగ నలంకారంబొనర్చి
వారిధి నదనదీ వారియు మఱియుఁ
దగుమంగళద్రవ్యతతులుఁదెప్పించి
మొగినొప్ప శుభతూర్యములు మ్రోయుచుండఁ
[3]బుణ్యాంగ[4]నలు రత్నముల సేసఁజల్ల
బుణ్యాహవాచనపూర్వకంబుగను
సింహచర్మంబునఁజిహ్నితమైన
సింహపీఠిని గపిసింహంబు నునిచి
సుర లింద్రుఁబోలె భాసురలీలఁబ్లవగ
వరు లభిషేకపూర్వకముగాఁగదిసి
లలితపుణ్యోదయలగ్నంబునందు నిలుపఁ
బలియు సుగ్రీవునిఁబట్టంబు గట్టి
యురుసత్త్వ నంగదు యువరాజ్యమునకుఁ
గరమొప్పఁబట్టంబు గట్టిరి ప్రీతి.
నంగదు యౌవరాజ్యమునందు నిలుపఁ
బొంగె వేడుక నంతిపురముఁబురంబు.
నల నీల తారాంజనాతనూభవులుఁ
గలబంధువులుఁబొడగనిరి సుగ్రీవు;
నితరవానరనాథులెల్లఁగేల్మొగిచి
యతిమోదమునఁగొనియాడిరి ప్రీతి.
నంత సుగ్రీవుఁడుదాత్త సంపదల
నెంతయుఁబెంపొంది యింపు సొంపొంది
వనచరబలముతో వడి నేఁగుదెంచి
ఘనరత్నకోటులు కానుక లిచ్చి
యాదటఁబెంపొంద నా రామచంద్రు
పాదపద్మములకు భక్తితో మ్రొక్కి
కరములు ముకుళించి కడుఁబ్రేమ నిలిచి
పరమసమ్మదమున భానునందనుఁడు:
"ఇచ్చోట నేటికి? నింక నా పురికి
విచ్చేయుదురుగాక విశ్వలోకేశ!"

రాఘవులు మాల్యవంతముచేరుట

యనవుడు సుగ్రీవునాననాంబుజముఁ
గనుఁగొని ప్రీతి రాఘవుఁడిట్టులనియెఁ:
"దపసులు పురమునఁదగదు వర్తింపఁ;
దపనజ! కిష్కింధ దగదు మా[5]కుండ;
మహిమీఁద నాషాఢమాసంబు వచ్చె;
నహితులపైఁబోవ [6]ననువుఁగాదింక;
వానకాలము మాల్యవంతంబునందు
నే నుండఁగలవాఁడ నెబ్భంగినైన;
నినతనూభవ! నీవు నీ వానకాల
మొనరఁగిష్కింధలో నుండుము పోయి.

1. వల్లికవాట. 2.హార. 3. పణ్యాంగనామణుల్ పాత్రంబులాడ. 4.నా మణుల్ పొలుపొందఁ జాల. 5.కింక. 6.నలవు.

తలకొని మఱి శరత్కాలంబునందుఁ
బొలుపొందఁబగఱపైఁబోదము కడఁగి.'
యని చెప్పి మన్నించి యతని వీడ్కొలిపి
యనుజన్ముఁడును దాను నచ్చోటు వాసి
వసుధేశుఁడమ్మాల్యవంతంబుఁ[1]జేరి
కుసుమకోమలి సీతగుణముఁబ్రాయంబు
లసమానరూపవిలాస మెన్నుచును
నసమానశోకార్తుఁడై యుండె. నంత–

వర్షాకాలవర్ణనము

ధరణిజ నెడఁబాసి తలఁకెడురాముఁ
బొరిఁబొరి దుఃఖముల్ పొదువుచందమున
నఱిముఱి దివినుండి యంబుజమిత్రు
మెఱయనీ కందంద మేఘముల్ [2]వొదివె.
రావణరాజ్యంబు రఘురాముచేత
నీ విధిఁజలియించు నింక నన్ మాడ్కి
నొలసి[3]యొండొండ విద్యున్నికాయములు
జలదంబులందుండి చలియింపఁదొడఁగె.
"గైకొని యింక నిక్ష్వాకువల్లభుఁడు
నాకారిపై దండు నడచుచున్నాఁడు."
అని సురలకుఁజెప్ప నరిగెనో ధాత్రి
యన వాయువులతోడ నట ధూళి యెగసె.
"నాలంబులో దైత్యునడఁగింపు."మనుచుఁ
గాలుండు దనచేతికాల[4]పాశంబుఁ
బొనర రామునికయి పుత్తెంచె ననఁగఁ
దనరార దివి నింద్రధను వొప్పెఁజూడ.
నమరులు రామునకయి దండు[5]నడవఁ
గొమరార భేరులు ఘోషించుకరణి
నున్నతధ్వనులతో నొండొంటఁబర్వి
మిన్నెల్ల భేదిల్ల మేఘంబు లుఱిమె.
నలరి ప్రావృట్కాల మనుపురుషుండు
లలిమీఱ నాకాశలక్ష్మితోఁ[6]గదియ
నొగి సరుల్దెగి రాలుచున్నముత్తెముల
పగిదిఁదొల్ చినుకులు పడియె నందంద.
యగపడి చెఱవోయె నని కూఁతుఁదలఁచి
వగచి నిట్టూర్పులు వడిఁబుచ్చుచున్న
వెరవున నావులు వెడలె నందంద
ధరణి నెల్లెడల నుదగ్రంబు లగుచుఁ.
జనుదెంచి రామలక్ష్మణపయోదములఁ
గనుఁగొని సురచాతకము లుబ్బుకరణిఁ
గనుకనిఁబర్వెడు ఘనపయోదములఁ
గనుఁగొని దివిఁజాతకము లుబ్బఁదొడఁగె.
ధిమిధిమియనుచు మద్దెల మ్రోయఁబాట
లమర నటీమణులాడుచందమున
ఘుమఘుమయనుచు మేఘుండు గర్జిల్ల
నమలకేకాస్ఫూర్తి నాడె నెమళ్లు.
రాక్షసాంగములపై రాముబాణములు
లక్షింపఁబడు నిట్టిలాగ యన్నట్లు
పర్వతాగ్రములపై భయదఘోషములు
పర్వ నిర్ఘాతముల్ పడియె నందంద.
ప్రకటంబుగా దైత్యపతిమేని మాంస
శకలంబు లిటు రణస్థలి నిండు ననిన

1. నందు. 2.పొదలె, పొడమె. 3.యందంద. 4.దండంబుఁ. 5.కదల వెడల. 6.గలయ.

పరుసన నింద్రగోపము లంతకంత
నరుణారుణంబులై యవనిపైఁబడియె.
రావణుఁజంపుచో రఘురాముమీఁద
దేవతల్ [1]దీపించి దివ్యపుష్పమ్ము
లెడనెడ వర్షింతు రీ క్రియ ననిన
వడుపున మహిరాలె వర్షోపలములు.
రావణుకీర్తిపరంపర లడఁగి
పోవు నింకిట రామభూపాలుచేత
ననినచందమున రాయంచల పిండు
చని క్రౌంచగిరి [2]మీఁదఁజయ్యన నడచె
ననిమొనఁదన పుత్త్రుఁడైన సుగ్రీవుఁ
డనిమిషాధిపసూను [3]నకట చంపించె;
నలుగు నాపై నింద్రుఁడని సూర్యుఁ[4]డిడిన
బలితంపుఁగోటనఁబరివేష మొప్పెఁ.
గుదియనికడఁకతోఁగోరి యాకాశ
నది నాడఁబోయిన నాగ[5]కన్యకలు
[6]చనిచని మగుడ [7]రసాతలంబునకుఁ
జనుదెంచుగతి వర్షజలధార లొప్పె.
వాసిగాఁదమకు జీవనము లవ్వారి
గా సమర్పించినఘనుని వేనోళ్లఁ
బొగడుచందమున నద్భుతవృత్తిభేద
మగపడ భేకంబు లఱచె నందంద.
వెలయమేఘములు ప్రావృడ్వధూమణికిఁ
గలయ మైఁబూసిన కస్తూరి యనఁగ
ధరణి నెల్లెడలను [8]దనర సొంపెక్కి
పరగ నీలచ్ఛాయఁబంక మొప్పారె.

వారాశి నొడఁగూడి వలనేది రాము
ఘోరబాణాగ్నిఁగ్రాఁగుట విచారించి
[9]చఱచి పోవెఱచినచాడ్పున వరద
లఱిముఱిఁజెఱువుల నందంద నిలిచె.
లోకకంటకుదైత్యులో[10]ఁబెట్టుకొంటిఁ;
గాకుత్స్థుఁడిదె నన్నుఁగట్టించు ననుచు
సుడివడి మొఱవెట్టుచును బాఱుకరణి
వడి మ్రోయుచును జొచ్చె వార్ధిఁబెన్నదులు.
అంత వానలు[11]నిల్చె నవని [12]నెల్లెడల;
నంతంత దివినున్న యభ్రముల్ విరిసెఁ
దెలివొంది కిరణముల్ దిశలెల్లనిండఁ
జెలువొంది రవి ప్రకాశించె లోకముల;
ధరణి నిష్పంకమై తనరె నెంతయును;
గరమొప్పఁగొలఁకులఁగమలంబు లలరెఁ
గూలముల్ మదకరుల్ గ్రొచ్చి గోరాడె;
రేలు నక్షత్రచంద్రికలఁబెంపారె;
వచ్చె నంచలు సరోవనికిఁ గాపురము;
మెచ్చెఁదామరతూండ్ల మెసఁగి యుల్లమునఁ
జెఱకు రాజనములచేనుల పంట
తఱచయ్యె; వృషభయూథము అంకెవైచెఁ
గలఁక యంతయుఁబాసి కనుపట్టెఁజలము;
నిల దెరువరులకు నిచ్చె సౌఖ్యంబుఁ;
జదలనిర్మలములై జలదంబు లొప్పె;
నదులెల్ల [13]డొంకి కాల్నడ లయ్యె. నంత
నటమున్న హనుమంతుఁడర్కజుఁగదిసి
"యిట శారదాగమంబేతెంచె; నింక

1.దలయూఁచి. 2.మానసంబుల నణఁగె. 3.ఁడగువాలిఁజంపె. 4.డున్న. 5.సంతతులు. 6.తని సని. 7.బాతాళంబుదూరఁ. 8.దనువు(పు). 9.జఱిగి. 10.విడు. 11.వెల్చె. 12.పైనపుడు. 13.నింకి.

శ్రీరాముకార్యంబు సేయంగ వలయు
వారు వీ రన కెల్ల వానరాధిపుల
రప్పింపు."మనవుడు రవిసూనుఁడలరి
యప్పుడు పడవాలుఁడగునీలుఁబిలిచి:
"వివిధపర్వతనదీద్వీపాధిపతులఁ
బ్లవగగోలాంగూలభల్లూకపతుల
రావింపు మొకఁడైన రాకున్న నాజ్ఞ
గావింపు."మని పంచెఁగడఁకమై.నిచటఁ
దమ్ముఁడు చేయూఁత తనతాల్మికొసగఁ
గ్రమ్మిన వగ వానకాలంబు గడపి
రామభూవరుఁడు శరత్కాలమైనఁ
గోమలిఁజింతించి కోర్కులఁబొదలి
మదనాతురుండయి మదిఁజాల బ్రమసి
యుదయాద్రిపయి నున్నయుడు రాజుఁ
జూచి:
"యిదియేమియుత్పాత? మిదియేమిచంద?
మిదియేమి యీరాత్రి యినుఁడేలపొడిచె
నా మేని తాపమిన్మడి గాఁగఁజొచ్చె;
సౌమిత్రి! ననుఁదరుచ్ఛాయను జేర్పు."
మనినఁ:"జంద్రుఁడుగాని యర్కుండు
గాఁడు;
జననాథ!హరిణలాంఛనమదెచూడు."
మని లక్ష్మణుఁడు వల్కు:"హరిణాక్షిపోయె."
నని సీతఁబేర్కొని యట మూర్ఛవోవ
దశరథాత్మజునకుఁదమ్ముఁ డాలోన
శిశిరోపచారముల్ సేసి తేర్చుటయు
మఱి వివేకముఁబూని మనుజవల్లభుఁడు:
"తఱి లంకపై నింక దండెత్తవలయు.
సౌమిత్రి! చూచితే జలజాప్తసూనుఁ
డేమని భాషించె? నేమని పోయె?
వానకాలముఁబుచ్చి వచ్చెద ననియె.
వానకాలము వోయె; వచ్చుట లేద.
యొదవి నా సేసినయుపకారమెల్ల
మదిలోన మఱచి యున్మత్తుఁడై వాఁడు
తారతో రతికేళిఁదగిలియున్నాఁడొ?
యా రాజ్యమున మత్తుఁడైయున్నవాఁడొ
కాకున్న మత్కార్యగతులు భావింపఁ;
డీ కృతఘ్నత కోర్చి యేటికిఁదడయ?
మతి నుపకారంబు మఱచినవాఁడు,
ప్రతినదప్పినవాఁడు, పాడిమైఁదనదు
చెలికానికార్యంబు సేయనివాఁడు
తలపోయ మానవాధముఁడంద్రు బుధులు
అలవుమై నటువోయి యర్కజుఁబిలువు;
పిలిచిన నిటురాక[1] బిగు వాడెనేని?
"నని వాలిఁజంపినయ మ్మొందువోయె?
నని రమ్ముపొ."మ్మన్న నన్నకు మ్రొక్కి

లక్ష్మణుఁడు కిష్కింధకుఁబోవుట

కనుఁగవఁబ్రళయాగ్నికణములు దొరుగ
ఘనశరచాపముల్ గైకొని వెడలి
నేల యల్లలనాడ నిడుజంగ లిడుచు
గాలివేగమున వృక్షములెల్లఁగూలఁ
గృతమతి నటవోయి కిష్కింధఁజేర
నతిభీతులై కపు లందంద పర్వ

1. బిరుదాడె.

నా పురద్వారస్థులగుకపు లప్పు
డే పఱతెంచి 'వీఁడెవ్వఁడో?యనుచుఁ
గోటవాకిళ్లు గ్రక్కున వేసి ప్లవగ
కోటిఁగావలి వెట్టి కోరి యత్తెఱఁగు
వడి రాజు కెఱిఁగింపవలె నంచు వారు
గడుభీతులై పాఱి కరములు మొగిచి:
వడిఁదారపరిచారవనితలతోడఁ
దడయ కా చందమంతయుఁదెల్ప వారు
"నిది వేళగా."దన్న నెలమి నంగదునిఁ
గదిసి చాగిలి మ్రొక్కి కరములు మొగిచి
"వినవయ్య యువరాజ! విఖ్యాతతేజ!
మనవీటివాకిట మౌనివేషంబు
గనుపడ జడలు వల్కలములుఁదాల్చి
తన కేల బాణకోదండముల్ పూని
యొకఁడంతకుఁడుఁబోలె నున్నాఁడువచ్చి
యకలంకసత్త్వుఁడై."యనిన,నంగదుఁడు
ఆ రామునను జన్ముఁడని నిశ్చయించి
తారాతనూజుండు దడయక వచ్చి
సౌమిత్రిఁబొడగనఁజండకోపమునఁ,
"దామరసాప్తనందనున కంగదుఁడ!
నారాక చెపు."మన్న నతఁడును బోయి
మార వికారాబ్ధిమగ్నుఁడై మిగుల
గారవంబునఁజేరి కరపల్లవముల
నా రుమాసతి యంఘ్రులల్లనఁబిసుకఁ
దారామృదూరులు తలగడ గాఁగ
నూరక సుఖియించుచున్న సుగ్రీవుఁ
గనుఁగొని:"వాఁడె లక్ష్మణుఁడున్నవాఁడు
మనవీటివాకిట మండుచు."ననిన
మది సంశయించుచు మంత్రులఁబిలిచి:
"యిదియేమి సౌమిత్రి! హితమైత్రిఁదప్పి
యీ రీతి వచ్చుట కేమికారణము?
నేరమి నావల్ల నెమకిన లేదు."
అని వితర్కింపఁగా నాంజనేయుండు
దిననాథసుతునితోఁదెలియ నిట్లనియె:
"నా మహేంద్రకుమారు ననిఁగూల్చి నీకు
నీ మాడ్కిఁగపిరాజ్య మిచ్చినయట్టి
రామునికార్య మారడిపుచ్చి యిట్లు
కామోపభోగసౌఖ్యంబులఁబొందలి
యుందురే? యిందుకై యుగ్రభావమున,
సందేహమేటికి సౌమిత్రి యిటకు
వచ్చినాఁ; డమ్మేటి వాకిట నుండ
వచ్చునే? లోకైకవంద్యుఁడాఘనుని
రావింపు; సేవింపు; రాముకార్యంబు
భావింపు; గావింపు పరగ నీ ప్రతిన."
నా విని యా రవినందనుండట్ల
రావింపఁబంచిన రామానుజుండు
భర్మగోపురహర్మ్యపటలంబు విశ్వ
కర్మనిర్మితచిత్రకరకౌశలంబు
కైలాసశైలసంకాశసౌధంబు
కేళీసరోవరాంకితవనాంతరము
దేవగంధర్వావతీర్ణ ప్లవంగ
[1]మావాసతత్పురంబగు తత్పురంబు
చొచ్చి యచ్చోటి నిస్తులవస్తుమహిమ
కచ్చెరువందుచు నట వచ్చివచ్చి

1. సేవితాగ్రంబు కిష్కింధపురంబు.

యింద్రుగేహముతోడ నీడైనవాన
రేంద్రుగేహము సొచ్చి హెచ్చినకినుక
నచ్చర లేమలయందచందములు
మెచ్చనిమెలఁతల మిసిమిపాటలును,
వారి వీణావేణువాద్యమృదంగ
భూరిభూషణరవస్ఫూర్తియు వినుచు
నంతకాకారుఁడై యతికోపుఁడగుచు
నంతఃపురద్వార మటు చేరి నిలువ
నా రాక విని యొంటి నపుడు దా రాక
తారాసమేతుఁడై తడయక వచ్చి
యతనికోపంబును నతని రూపంబు
నతిభీతిఁగనుఁగొంచు నర్కనందనుఁడు
[1]అలరెడు భక్తిమై నడుగుల కెఱఁగి
వలయు నర్చనము లీ వచ్చినఁజూచి:
"యోరి! రామద్రోహి! యోరి! కృతఘ్ను
యోరి! నీ యర్చన లుచితమే నాకు?
జానకీపతితోడ సత్యాత్ముతోడ
"వానకాలము వుచ్చివచ్చెద."నంటి.
రావైతి; తప్పితి; రఘురామునాజ్ఞ,
భావింపలేవైతి; పశుబుద్ధి వైతి.
వాలిఁజంపిన రామవసుధేశుశరము
కాలాగ్నికణములఁగ్రక్కుచున్నదియు;
నిను నీఱుసేయక నిలుచునే యింక?
వనచరాధమ! వెఱ్ఱివాఁడవై చెడితి."
వనినఁదారాదేవి యతిభీతి నొంది:
"యనఘ! మీ దాసుఁడీ యర్కనందనుఁడు;
ఈ రాజ్యసంపద లీ భోగకోటు
లారయ మీ రిచ్చినవియ యీతనికి.
మీరు వెట్టినచెట్టు మిహిరనందనుఁడు;
వైరంబునకు నెంతవాఁడు మీ కితఁడు?
రణవిశారదుఁడైన రామునియాజ్ఞ
గణుతింపకున్నాఁడుగా [2]ఁడర్కసుతుఁడు;
[3]పొలుచు నీ కార్తికపూర్ణిమనాఁటి
కిలమీఁదఁగపిసేనలెల్లను గూర్పఁ
బడవాలు నీలునిఁబంచి [4]తాఁబోదు
నడరెడుకడఁకతో నని యున్నవాఁడు.
కాఁడు రామద్రోహి, కాఁడసత్యుండు,
కాఁడు కృతఘ్నుండు, గాన నీ వితనిఁ
గరుణింపు."మనవుడుఁగలుషంబు దక్కి
నరనాథసుతుఁడర్చనములు గైకొనియెఁ.
గైకొన్నపిమ్మటఁగనకపీఠమున
రాకొమరుని నుంచి రవితనూభవుఁడు
తదనుజ్ఞగైకొని తానుఁగూర్చుండి
మృదుమధురోక్తులు మేకొనఁబలికె:
"సౌమిత్రి! రాఘవస్వామికార్యంబు
నేమఱతునె? యిప్పుడెల్లవానరులఁ
దెచ్చెద; వైదేహి దిక్కుల వెదకఁ
బుచ్చెద; వచ్చెదఁబొదఁడు మీ వెనుక;
నే శరమ్మున వాలి యిలమీఁద వ్రాలె;
నే శరమ్మునఁగూలె నేడు తాళములు;
నా శరమ్మే చాలు నఖిలదానవుల
నాశమ్ము నొందింప; నాతి సాధింప;
నైనను రఘురాము నతిభక్తిఁగొలిచి
యేను గీర్తులకెల్ల నెల్లయై పొలుతు."

1.అలమెడు. 2.య. 3.పొలుపొంద. 4.మిమ్మెల్వ.

సుగ్రీవుఁడు కపియూథములతో మాల్యవంతముఁజేరుట

ననిపల్కి హనుమంతు నతినీతిమంతు
గనుఁగొని: "మనవీటఁగల కపికోటిఁ
జాటించి వెడలింప సమకట్టు ప్రతినఁ
బాటించి; యెడసేయఁబాడి గాదింక.
మన మిప్పు డా రామమనుజేశుఁగానఁ
జనవలె." నని పల్కి సంభ్రమంబెసగఁ
దరణినందనుఁడంతఁదారాదిసతుల
వెరవొప్ప నప్పుడు వీడ్కొని [1]వచ్చి
కలయ దిక్కులనున్న కపియూథపతుల
బలములఁబిలిపించి పయనంబు సేసి
మేదినీభాగంబు మిన్నును దిశలు
భేదిల్లఁబ్రస్థానభేరి వ్రేయించి
ప్రబలకాంచనరత్నరమ్యమౌ నొక్క
శిబికపై లక్ష్మణుఁజెలిమి నెక్కించి
చామరద్వయ సితచ్ఛత్ర చిహ్నంబు
లా మహాత్ముని మ్రోల నరుగనేమించి
సబలుఁడై తానును సౌమిత్రి వెనుక
శిబిక యొక్కటి యెక్కి చిత్రవైఖరిని
ముందుగా శుభతూర్యములు బోరుకొనఁగఁ
గ్రందుగా వందిమాగధనుతుల్ సెలఁగ
నెడనెడఁగపినాథు లేతెంచి తన్నుఁ
బొడగన నుడుగణస్ఫురితేందుపగిది
సకలవానరవీరసైన్య సన్నాహ
మకలంకమై యొప్ప నప్పుడు గదలి
యరుదైన పేర్మితో నవని గంపింపఁ
గరము [2]సొంపెక్కి లక్ష్మణుఁగొల్చి నడచె.
నట మాల్యవంతంబునందున్న రాముఁ
డట మ్రోయుకలకలంబప్పు డాలించి
"యవె వచ్చెఁగపిసేన."లని కోప ముడిగి
రవితనూజునిమీఁద రాగిల్లుచుండె.
నందమై మణికాంచనాంచితంబైన
యాందోళికాద్వయం[3]బల్లంత డిగ్గి
తామరసాప్తనందనుఁడు సంప్రీతి
సౌమిత్రియునుఁదానుఁజనుదెంచి మ్రొక్కి
యవిరళంబగు భక్తి హస్తముల్ మొగిచి
యవనివల్లభున కిట్లని విన్నవించె:
"దేవ! సేనలఁబిల్వ దెసలకుఁబంచి
వావిరి నవి గూడివచ్చునందాఁక
దండెత్తి యిట రాక తడసితిఁగాని
యొండొక్క [4]వెంటమైనున్నాఁడఁగాను."
అనిన నర్కజు రాముఁడతికృపాదృష్టిఁ
గనుఁగొని మన్నించెఁ. గడఁకతో నంతఁ
గైలాసగిరియందుఁ గనకాద్రియందు
నీలాచలమునందు నిషధాద్రియందు
ద్రోణాచలమునందుఁదుహినాద్రియందు
శోణాచలమునందు సోమాద్రియందు
(వృషభాచలమునందు వింధ్యాద్రియందు
ఋషభాచలమునందు ఋక్షాద్రియందు
బారియాత్రమునందుఁబ్రాగ్గిరియందు
నా రత్నగిరియందు నస్తాద్రియందు,
మలయాచలమునందు మంథాద్రియందు
గలగొన వర్తించుఘనబాహుబలులు

1.పుచ్చి , నిలిపి. 2.తెం. 3.బల్లన నెఱఁగి. 4.రీతిమై, పనికినై.

పవమానసూనుండు పనసుఁడంగదుఁడు
గవయుండు నీలుండు గంధమాదనుఁడు
పావకాక్షుఁడు [1]కాలపాశుండు గ్రధనుఁ
డావేగదర్శియు నగ్గవాక్షుండు
నలుఁడు మైందుఁడు మహానాథుండు
దూమ్రుఁ
డలఘుండు [2]జంఘుండు నగ్గిరిభేది
సుముఖుండు కేసరి జ్యోతిర్ముఖుండు
[3]విముఖుండు తారుండు [4]వినతుండు గజుఁడు
జాంబవంతుండును సంపాతి రంభుఁ
డంబు[5]రాజుతనూజుఁడగు సుషేణుండు
శతబలి శరభుండు సన్నాథులనఁగ
నతివీరవరులు వీరాదిగాఁగపులు
తమసుతుల్ దమహితుల్ దమ సహో
దరులుఁ
దమ చుట్టములుఁదాము దట్టమైకూడి
యివి పదులివి నూఱులివి వేలు లక్ష
లివి కోటు లవ్వల నివి శతకోటు
లనరాక పద్మ మహాపద్మ శంఖ
మనఁగఁ బర్వినసంఖ్యలన్నిటిఁగడచి
యెలమిసొంపున నేల యీనినభంగిఁ
జెలఁగి యే దిక్కుసూచిన వెల్లి విరిసి
యేమెయిఁగొలఁదిగా కేపు దీపించి
భూమియు నాకసంబును నిండఁగప్పి
కర ముగ్రగతిఁగ్రాలుకాలదండముల
పరుసున దీపించుబాహుదండములు
[6]గెడగూడి బడబాగ్ని [7]కీలలువోలి
వడిఁబేర్చి దివి[8]రాయువాలపాశములుఁ
బొరిఁబొరిఁగాలాభ్రముల [9]కాంతులనఁగ
నురవడి[10]మైఁగ్రాలునుగ్రదంష్ట్రములు
నలరెడు ప్రళయకాలాదిత్య బింబ
ములుఁ బోలె మండెడుముఖగహ్వరములు
లోలాబ్ధివిపులకల్లోలఘోషములఁ
బోలి ఘోషించు నార్పులు వెల్లివిరియ
బలములతోఁగూడఁబ్లవగవల్లభులు
గలగొనివచ్చునగ్గలికలు సూచి
యిచ్చలోపల నప్పుడిక్ష్వాకుతిలకుఁ
డచ్చెరువడి చూచి హర్షించుచుండె:
నా వేళ సుగ్రీవుఁడధిపతిఁజూచి:
"దేవ! నా సేన లేతెంచుచందంబు
నవధరించితె; వీరలం దొక్కఁడొకఁడు
తివిటి నీ పనులు సాధింప నోపుదురు."
అనిచెప్పి వారల యలవులుఁబేళ్లు
జననముల్ జాతులు సత్త్వసంపదలు
తనువులు వర్ణముల్ దగుభోజనంబు
లునుకులు దేశంబు లోలి వర్ణించి
"యీ వానరాధీశు లిం దొక్కరొకరు
దేవ! నీ దేవి వైదేహిఁదెచ్చెదరు.
ఆనతి యి."మ్మన్న నర్కజుఁదిగిచి
భూనాథుఁడాదరంబునఁగౌఁగిలించి:
"బలసంపదలయందు భానుజ! నీకుఁ
దలపోయ మఱి యసాధ్యములెందు[11]లేవు?
పూని నీ పౌరుషంబును జూచికాక
యే నేల కైకొందు నిటక్రింద నిన్ను."
నని పల్కి,"వైదేహి నరసి రాఁబనుపు."
మనవుడు హర్షించి యర్కనందనుఁడు

1.వాల. 2.జంఘాలియ. 3.క్రమముతో. 4.గజుఁడు గోముఖుఁడు. 5.రాశి. 6.కడుఁబేర్చి. 7.కణములు వోలె. 8.ఁగ్రాలు. 9. మించుల. 1.మెఱసెడు. 11.ఁగలవు.

సీతాన్వేషణకై సుగ్రీవుఁడు వానరులఁబంపుట

ఒనర నుత్తమమైన యొకలగ్నమందు
వినతుఁడన్వానరవీరు నీక్షించి:
"యే వెంట నెచ్చోట నెందు నే మఱక
నీవు నీ సేనలు నెఱిఁదూర్పు నడచి
యా మహీతనయ నా యమునలో వెదకి
యామునగిరిఁజూచి యటమీఁదఁబోయి
సురనదిలోఁజూచి శోణనదంబుఁ
గరమర్థి నరసి యా కౌశికి వెదకి
యల సరస్వతిఁజూచి యట సింధు వరసి
పొలుచుపౌండ్రవిదేహభూములు వెదకి
మాలవ కోసల మాగధ బ్రహ్మ
మాలాఖ్య సీమల మైథిలి నరసి
జలధితీరము సూచి చని మందరాద్రి
నిలయ కిరాతుల నెలవులు వెదకి
తివుటమై నట యవద్వీపంబు గడచి
యవల జంబూద్వీప మట దాటి మీఁదఁ
జెచ్చెర నటు పోయి శిశిరాద్రి వెదకి
యచ్చోటఁగాలోదమను మడుఁగరసి
తనరు లోహితసముద్రము దాటిపోయి
చని కూటశాల్మలిచ్ఛాయల నరసి
మఱిపోయి గరుడాశ్రమంబున వెదకి
వఱలుగోశృంగపర్వతము శోధించి
యందలిశృంగంబులందు వర్తించు
మందేహరాక్షసమండలి నరసి
యట దుగ్ధసాగర మవలీలఁగడచి
యట సుదర్శనమను[1] నబ్ధిలో వెదకి
వలనొప్ప శుద్ధార్ణవము దాటి యచట
బలువైన జాతరూపశిలాద్రి యరసి
యందు వేదలలతో నాసీనుఁడైన
యిందువర్ణు ననంతు నీక్షించి మ్రొక్కి
యొగిఁబదునాలుగు యోజనంబులకు
మిగిలి యవ్వల నున్న మేరువు వెదకి
యా మేరుగిరిచుట్టు నర్కుని కెఱఁగి
యా మెయి వాలఖిల్యాదుల కెఱఁగి
యావల నుదయాద్రియందు శోధించి
రావణు నిలయ మారసి వార్తదెమ్ము.
రవిలేక యంధకారము గ్రమ్ముకతన
భువిమీఁద నవ్వలిభూము లేనెఱుఁగ.
నివిడి నీ విటపోయి నెలలోన రమ్ము.
యవమతి రాకున్న నాజ్ఞ గావింతు."
నావుడు లక్షవానరులతోఁగూడి
యా వాలితమ్మున కర్కవంశ్యునకు
వేవేల తెఱఁగుల వినతుఁడై కడఁగి
వేవేగ వినతుండు వెడలెఁదూర్పునకు
నినతనూభవుఁడంత హితశీలు నీలు
హనుమంతు నంగదు నట జాంబవంతు
గజు గంధమాదను గవయు గవాక్షు
విజయుని మైందుని ద్వివిదునిఁదారుఁ
దగఁబిల్చి: "మీ రింక దక్షిణంబునకుఁ
దగు వానరులఁగొంచుఁదడయక పోయి

1.నద్రి, నళిని ("'సరశ్చ.... నామ్నాసుదర్శనంనామ.... నళినీం అని. వా.రా. సుదర్శననామక నళిని విలసిల్లు" భా.రా.)

యర్మిలి వింధ్యాద్రియాదిగాఁదొడరి
నర్మదయు దశార్ణనగరంబు నరసి
దండకారణ్యంబుఁ దప్పక వెదకి
దండిగా నవల గోదావరి నరసి
వలనొప్ప నట వేత్రవతిలోనఁజూచి
నెలకొని కాళింగ నిషధదేశముల
నారసి కర్ణాటకాంధ్రచోళేంద్ర
చేర కేరళ పాండ్యసీమలనెల్ల
నరసి యమ్మలయాద్రి నరసి కావేరి
నరసి యగస్త్యునియాశ్రమంబరసి
యమ్మహాత్మునిఁగాంచి యతనియనుజ్ఞ
నెమ్మితోఁదామ్రపర్ణీనది దాటి
జలధివేలావనస్థలముల వెదకి
పొలుపొందు నా హేమపురములో వెదకి
యెదిరినకడఁక మహేంద్రాద్రియందు
వెదకి యవ్వల నున్న విషమా[1]ద్రిఁగడచి
యావలఁబుష్పాద్రియందు శోధించి
క్రేవఁగుంజరమనుగిరిఁబరీక్షించి
యచట నగస్త్యుగేహము విశ్వకర్మ
రచితమై తగు నందు రమణి శోధించి
యంజనానది దాటి యవ్వల మణుల
రంజిల్లుఫణులచే రక్షింపఁబడిన
వదలక యా భోగవతిలోనఁజొచ్చి
వెదకి యవ్వలనున్న వృషభాద్రి కరిగి
యందుపై గంధర్వు లప్సరల్ సురలు
నుందు రాచోటుల నోడక వెదకి
తలఁ[2]కక యరిగి వైతరణి లంఘించి
పొలుచువైవస్వతుపురమున కరిగి,
యందు నా సమవర్తియనుమతి వడసి
పొందుగాఁబితృలోకములు గలయంగ
వెదకి సీతాదేవివృత్తాంత మరసి
పదిలులై నెలలోనఁబ్రతివార్త దెండు.
ఆవల నంధకారావృతంబగుట
దేవతలకునైనఁదీర దం దరుగ."
ననిన నా కపినాథు లందఱుఁగూడి
యనుమోద రసవార్ధియందోలలాడి
దిననాథతేజుఁడై దీపించు రామ
జననాథుతోఁదమసత్త్వముల్ మెఱసి:

రాముఁడంగుళీయకమును హనుమ కొసగుట

"జానకి నెబ్బంగి సాధించికాని
మానవేశ్వర! రిత్త మగుడిరా మేము."
అని పల్క రాముఁడు హనుమంతుఁజూచి
యనువుగా భావికార్యము నిశ్చయించి
తన దయాదృష్టి యాతనిమీఁద నుంచి:
"యనిలజ! యిందు ర."మ్మని చేరఁబిలిచి
"జనకజఁ[3]గనుఁగొనఁజాలుదు వీవ.
యనఘ! నీచేతఁగార్యములు సిద్ధించు.
నీ వంతవాఁడవు; నీ బాహుబలము
భావింప నట్టిద పవమానతనయ!
ఇదె నాదుముద్రిక; యిది సీతకిచ్చి
సుదతిచిత్తములోనిశోకంబు మాన్చి

1. ద్ధి. 2. గక. 3. చనుత్రోవసాధింపఁజాలు – ద.

సీతకు మా యున్నసేమంబు సెప్పి
సీతసేమముఁజెప్ప శీఘ్రంబెరమ్ము!"
అని ముద్రిక యొసగ ననిలనందనుఁడు
తన మస్తకంబున ధరియించి మించెఁ
దనరార నుదయాద్రి దనదుశృంగమున
దినమణిఁదాల్చి యెంతే నొప్పుకరణి.
నంత నాహనుమంతుఁడానంద మంది
గంతులు వేయుచుఁగరములు మొగిచి:
"యినకులాధీశ్వర! యెంతదవ్వైనఁ
జని సీతయున్నెడ సాధించి వత్తు;
సోమసూర్యులఁబట్టి శోధించియైన
భూమియు నభము నబ్ధులు సొచ్చియైన
నసమానమగు సత్త్వ మభినుతి కెక్క
వసుధేశ! రావణావాసంబుఁజొత్తు;
నరిగెద,"నని మ్రొక్కి యట దక్షిణమున
కరిగె వాయుజుఁడంగదాదులతోడ.
మఱి సుషేణునిఁజూచి మర్కటేశ్వరుఁడు
"వఱల నీవొక లక్షవానరుల్ గొలువ
సౌరాష్ట్రదేశంబు సనఁజొచ్చి వెదకి
ధీరత బాహ్లికదేశంబు నరసి
శ్రీకరమైయొప్పు సింధు సౌవీర
కేకయదేశముల్ కృతమతి వెదకి
వలనొప్పఁబున్నాగవనములో నరసి
తెలివిఁబశ్చిమవార్ధి దృష్టించి చూచి
లలితమౌ నారికేళవనంబు వెదకి
యలయకపోయి వజ్రాద్రి శోధించి
పారియాత్రవనంబు పరికించి యచటఁ
గూరిమి గంధర్వకోటులఁదెలిసి
బలియు హయగ్రీవుఁబంచజనాఖ్యుఁ
గలన ఖండించి శంఖంబుఁజక్రంబుఁ
జక్రి యెచ్చోఁదొల్లి జతఁగాంచె నట్టి
చక్రవంతంబను శైలంబు వెదకి
మెలఁకువ నటువోయి మేఘాద్రి యరసి
విలసిల్లునఱువదివేల సంఖ్యములు
గల కాంచనాద్రులఁగలయ నీక్షించి
జలజాప్తుఁడెచట నస్తము గాంచు నట్టి
చరమాద్రి నీక్షించి సౌవర్ణ మరసి
పురణించు వరుణునిపురమెల్ల వెదకి
చరితార్థుఁడగు మేరుసావర్ణిమౌనిఁ
బరికించి నెలలోనఁబ్రతివార్తదెండు.
అర్కహీనము నమర్యాదంబు గాన
పేర్కొన నవ్వలిపృథివి నే నెఱుఁగ."
ననిన సుషేణాదులగు మహాకపులు
పనిఁబూని పోయిరి పడుమటి దెసకు.
జలజాప్తసుతుఁడంత శతబలిఁబిలిచి:
"నలి నీవు లక్షవానరులతోఁగూడి
మొదలఁబుళిందభూములు సొచ్చిపోయి
చెదరక యాసౌరసేనంబు వెదకి
భరతభూములనెల్లఁ బరికించి యవన
ధరణీశుదేశంబు [1]తడయక వెదకి
కడఁగి కాంభోజ కొంకణ భూము లరసి
యెడపక యటవోయి [2]హేమంత మరసి
సోమాశ్రమంబులఁజొచ్చి శోధించి
శ్రీమించుకాలాఖ్యశిఖరిని వెదకి

1.తరమిడి. 2.హిమవంత.

యామై సుదర్శనమను నద్రి వెదకి
కామించి యటువోయి కనకాద్రి వెదకి
కైలాసగిరిఁజేరి కౌబేరవనము
నా లోలనయన! మీ రలయక వెదకి
ధనదునిపురము నాతనిసరోవరము
ననుమోదభరముఁబాయక విలోకించి
యందుఁగుబేరుని నడిగి క్రౌంచాద్రి
యందు మీరందఱు నవనిజ నరసి
చని యట మైనాకశైలంబుఁగడచి
యనఘ వైఖానసంబను కొల నరసి
తనరుశైలోదాఖ్యతటిని లంఘించి
గొనకొని యుత్తరకురుభూము లరసి
యచ్చట గంధర్వు లప్సరల్ సురలు
నిచ్చలు నుందు రా నెలవుల వెదకి
నిలువ కుత్తరపయోనిధి దాటిపోయి
సొలయక యటమీఁద సోమాద్రి వెదకి
యచట బ్రహ్మయు శివుఁడర్థి వర్తింతు
రచలితగతి మీరలందుండి మరలి
యొక నెలలోపల నుర్వీశుకడకుఁ
బ్రకటంబుగా మీరు ప్రతివార్తదెండు."
అనవుడు శతబలి[1]యవనీశు వీడు
కొని యుత్తరంపుదిక్కున కేఁగె. నంత-
నప్పుడు రఘురాముఁడర్కజుఁజూచి:
"యెప్పుడు సూచినా వీ భూములెల్ల?"
నావిని:"వాలికి నాఁడేను వెఱచి
వేవేగ యతఁడు నా వెనువెంటఁదగులఁ
గలగొన గుఱుతులుగా మహియెల్ల
నలుదిక్కులును జూచినాఁడ నే."ననియె.
ననిన నచ్చెరువంది యట కొంతకాల
మినజానుజులు గొల్వ నినకులుఁడుండె.
దగఁబూర్వపశ్చిమోత్తరముల వెదక
జగతీశు పనుపునఁజన్నవానరులు
ఇనరశ్మి లెందాఁక నిలమీఁదఁ బర్వు
ననుపమసత్త్వులై యందాఁకఁదిరిగి
నలినాక్షి నెందుఁగానక వచ్చి పతికిఁ
జెలువేది ప్రతివార్త సెప్పి రందఱును.
నట రామసుగ్రీవు: "లంగదముఖ్యు
లిటమీఁదఁబ్రతివార్త లేమి చెప్పెదరో!
యదియేమిచందమో?"యని వారిరాక
కెదురుచూచుచు నుండి రెంతయు వగచి.
యంత నంగదముఖ్యులగు మహాకపులు
పంతంబు లాడుచుఁబరమహర్షమున
సంతతజవసత్త్వసంపదల్ మెఱసి
మంతుకెక్కినహనుమంతుండుఁదాముఁ
జెదరక రవిజుండు సెప్పినయట్ల
మొదల వింధ్యాచలంబునకు నేతెంచి
యందలిగుహల మహాగహనముల
నందంద వైదేహి నరయుచుఁగదలి
యది యాదిగా దక్షిణాశకై నడచి
పొదలుపూఁబొదలందు భూజంబులందు
నదులందు గిరులందు నగరంబులందు
వెదకి జానకిఁగాన వెరవులే [2]కలసి
చింతాసమాక్రాంతచిత్తులై వార
లంతంత గుమురులై యట పోయిపోయి

1. యటరాము. 2. కునికి.

పదియేండ్ల తన కూర్మిపట్టి యచ్చోట
కదలక మెదలక కాలునిపురికిఁ
బోయినఁబొగులుచుఁబుత్త్రశోకాగ్నిఁ
బాయక పడి కాలి పలవించుచున్న

వానరులు కండుమహర్షి
యాశ్రమమునకుఁబోవుట

కండుమహాముని ఘనశాపవహ్ని
మండి నిర్మృగము నిర్మానుషంబగుచు
నుండ నీడయుఁద్రావ నుదకంబు లేక
పండక జనశూన్యపథమైన యడవి
చొచ్చి యెంతేనియు సొలసి లోఁదారు
నచ్చోట నుదకంబు లరయుచున్నంత:
నందొక్కరక్కసుం[1] దడ్డమై నిలిచి:
"యెందుఁబోవఁగవచ్చు నింక నాచేతఁ
జావక మీ"[2]కంచు సంరంభ మెసగఁ
'గో'వనియార్చినఁగుపితుఁడై యప్పు
డంగదుఁడాదైత్యు నదరంట వ్రేయఁ
బొంగి రక్తము వాత బొటబొట వెడల
వసుధపైఁబడె. నంత వానరులెల్లఁ
బొసఁగంగ నొక మహాభూజంబునీడ
నలసికూర్చుండి"తోయంబు లెచ్చోటఁ
[3]గలవొకో" యని దప్పిగదురనున్నంత
దరమిడి యొక బిలద్వారంబు వెడలి
యురువడి జలపక్షులొండొండ యెగయఁ
గనుఁగొని'యుదక మిక్కడ నుండనోపు'
నని వచ్చి బిలములో నందఱు సొచ్చి
కలగొని విపులాంధకారమై తెరువు
తెలియ కొండొరువుల ధృతి [4]నూదికొనుచు
ననుపమసత్త్వులై యట పోవఁబోవఁ
గనుఁగొని నయ్యంధకారంబు విరిసి
యరుదుగా జగదద్భుతాకారమైన
పురమొకఁడచ్చోటఁబొడగాంచి నిలిచి
పసిఁడిగోపురములుఁబసిఁడి [5]మాడువులుఁ
బసిఁడియట్టళ్లును బసిఁడికోటలును
బసిఁడివృక్షంబులుఁబసిఁడిపూఁబొదలు
బసిఁడిపర్వతములుఁబసిఁడితామరలు
నై చూడ నా పురంబతిరమ్యమైనఁ
జూచి యెంతేనియుఁ జోద్యంబు నొంది
"ప్రకటసంపదలచేఁబరగుచుండియును
నకట! నిర్మానుష్యమైన దీ పురము
[6]ఏలొకో? యిట్లయ్యె నీ పురం."బనుచు
నే లీల వెడలుచొప్పెఱుఁగంగ లేక
చాలఁజింతిలుచు నచ్చటఁగొన్నినాళ్లు
పోలఁజరించుచుఁబురమధ్యవీథి
మిన్నులతో రాసి మేటియై యందు
నున్నతంబైయున్న యొకమేడ గనిరి.
కని దాని మీఁదికిఁగపులెల్లఁబ్రాఁకి
కనిరి దపోవృత్తిఁ గడునొప్పుదాని

1. దగచరాధిపుల – ముందఱనీలాభ్రమోయననిలిచి, "ఓరివానరులార యుర్విపై నేను – మారీచు తనయండ మహితవిక్రముఁడ, దేవగంధర్వులుఁ దివిఱిఁ యే నున్న – యీవని దృష్టింప నెవ్వరు వెఱతు, రిందేలవచ్చితి రిందఱుఁగూడి – యెందుఁబో... 2.రంచు. 3.గలవకో. 4.ఁజీరి. 5.మేడలును. 6.ఏలకో.

హరిణాజినాంబరయై యొప్పుదానిఁ
దరుణేందుకళఁబోలి తనరారుదాని
నొకపుణ్యకాంత. నయ్యువిదకు మ్రొక్కి
యకలంక చిత్తుఁడై హనుమంతుఁడనియె:
"నోతన్వి! నీవెవ్వ? రొంటిమై నిచట
నీ తపంబున నుండ నేమి కారణము?
ఏ మహాత్మునిపుర మీ పుణ్యనగరి?
మే మెన్నఁడును గాన మీ విచిత్రమ్ము."

హనుమదాదులు స్వయంప్రభచే సత్కృతులగుట

లనిన నక్కోమలి హనుమంతుఁజూచి
తన పూర్వకథయెల్లఁ దాఁజెప్పఁదొడఁగె:
"దగఁదొల్లి మయుఁడను దానవేశ్వరుఁడు
తగిలి పద్మజునకుఁదపమాచరించి
[1]పసనొప్పునిర్మాణ[2]పటుశక్తి వడసి
[3]పసిఁడి నీ పురమిట్లు పరగ నిర్మించి
యవిరళ [4]గతి హేమయనుదివ్యవనితఁ
గవిసి యాతఁడు పెద్దకాలమిందుండ
నాతని వజ్రధారాహతుఁ జేసి
యా తన్విఁగొనిపోయె నమరవల్లభుఁడు
ఆ తరళాక్షి నెయ్యపుఁ జెలి నేను.
మా తండ్రి సౌవర్ణి మహితమానసుఁడు.
ఆ యింతిపనుపున నతితపోనిష్ఠఁ
బాయకుండుదు స్వయంప్రభ యనుదాన."
నని చెప్పి కందమూలాదు లందఱకుఁ
దనివిదీర నొసగి [5]దాహంబు దీర్చి:
"యనఘ! మీ రెవ్వరిందరుగు దేనేల?
యనిమిషు[6]లకునైన నరుగుదే రాదు.
వినుఁడిందు మీరలెవ్విధిని వచ్చితిరి?"
యన విని హనుమంతుఁడతివకిట్లనియె.
"దన తండ్రిపనుపున దండకాటవికి
మునివృత్తి రాముఁడిమ్ముల వచ్చియుండ
వనజాక్షి నా రామువరపత్నిఁగొనుచుఁ
జనిన రామునివెంటఁజనిచని యేము
జనకజ వెదకుచు జలశూన్యమగుట
ఘనమైన దప్పిచేఁగడు దస్సి[7]యొక్క
బిలములోపలఁజొచ్చి పెద్దచీకటికిఁ
దలఁకక యొక్కట దైవయత్నమున
నీ యాశ్రమంబున కేతెంచి వెడలి
పోయెడిమార్గంబు పొడగానలేక
తిరుగుచున్నారము; ధృతిఁబెక్కుదినము
లురిఁబడియున్నార మొకదిక్కు లేక."
యనిన:"రామునికార్యమై వచ్చినార
లనఘులు పుణ్యాత్ము."లని భక్తిఁజూచి:
"మీ కెద్దియిష్టమిమ్మెయి వేఁడుఁ."డనిన
"మా కీ బిలద్వారమార్గంబు వెడలఁ
జేయుము; వేవేగ సీతను వెదకఁ
బోయెద."మనిన నుప్పొంగి యా మగువ:
"మొగి మీరు కన్నులు మూసికొం."డనుచుఁ
దగఁబల్కి వారలఁదన తపశ్శక్తి

1. కడు. 2. కౌశలంబడిగి. 3. వడసి యీ. 4. మతి. 5. తాపంబు. 6. లైననిందరుగు. 7. యిట్టి.

నెలఁతుక యవలీల నిమిషమాత్రమున
బిలము వెల్వడఁదెచ్చిపెట్టి తాఁబోయెఁ
బోయినఁగపివీరపుంగవులెల్ల
నాయింతిఁబొగడుచు నటపోయి పోయి
యాయతోన్నతబలులందొక్కనరసిఁ
బాయక జలములు [1]పానంబు సేసి
యంత నందఱు మహేంద్రాద్రికిఁబోయి
రంత నంగదుఁడిట్టులనుచు శోకించె.

నీతఁగానమికి వానరులు పలవించుట

"నినజుని మితి దప్పె; నినవంశ్యుదేవి
వనజాక్షిఁబొడగన్న వారముగాము.
ఆజ్ఞాధురంధరుండైన సుగ్రీవుఁ
"దాజ్ఞ దప్పిరి వీర." లంచును మనలఁ
బొడగన్న యప్పుడ భూపతి మెచ్చ
నడిమికి రెండుగా నఱకించు నుఱక.
కావున మనమింకఁగపిరాజుఁగానఁ
బోవుట తగవును బుద్ధియుఁగాదు
వెలువడి మనమిప్డు వెస వచ్చినట్టి
బిలములోపలఁజొచ్చి పేర్మి నుండుదము.
అది యష్టదిక్పాలకాభేద్యమార్గ:
మది పక్వఫలభరితారామమరయఁ
బొందుగా నచటఁగాపురమున్న మనల
నెందు నెవ్వరికైన నెఱుఁగఁజొప్పడదు."
అనఁగొందఱగచరు లాపని కీయ
కొని. రంత మారుతి కోపించి పలికెఁ:
"బెద్దబుద్ధివి నీవు! పినతండ్రి వనుప
గద్దరివై రాము కార్యమై వచ్చి
కపులతోఁగూడి యా గంభీరబిలము
జపలతఁజొచ్చి యచ్చటనుండినపుడె
భానుజుతో మళ్లఁబడుచొప్పు[2]గాదె?
తానును నీలుండు దారుండు నలుఁడు
దీని కెవ్విధి సమ్మతింపము; దక్కు
వానరుల్ దమబంధువర్గంబు వాసి
నినుఁగొల్చి యుండంగ నేరరు సుమ్ము.
విను: మదియునుగాక, వృత్రారి తొల్లి
యర్మిలిఁదన వజ్రహతి నా బిలంబు
నిర్మించె; నటువంటి నిశితవజ్రాస్త్ర
కోటి లక్ష్మణునకుఁగొలఁది కగ్గలము.
మాటమాత్రమున నీ మర్కటాధముల
నిన్ను నీ బలమును నీఱుగాఁజేయ
కున్నె; యీ దుర్బుద్ధులొక్కట విడిచి
"యవనిజఁబొడగానమైతి;"మటంచు
రవిజునికడ కందఱము పోయి మ్రొక్కి
విన్నవింతము; జగద్విఖ్యాతి నతఁడు
నిన్నును మమ్ము మన్నించు [3]మోమోట
నా మీఁద మీ తల్లి కనురక్తుఁడగుట
నీ మీఁద నలుగఁడు; నీవె పుత్త్రుఁడవు
కావునఁగడు నిన్నుఁగట్టుఁబట్టంబు."
నా విని యా వాలినందనుఁడనియెఁ:
"బితృసమానుని వాలిఁబృథ్విపైఁగూల్చి
యతని భార్యవరించి యా మీఁదఁదనకు

1.బలువిడిఁద్రావి. 2.గాన. 3.ఁబాలించు.

నుపకారియగు రామునుద్యోగమెల్లఁ
జపలుఁడై మఱచి లక్ష్మణుఁడాగ్రహింప
మఱికాదె చనుదెంచె మా పినతండ్రి
యెఱుఁగవే యాతనిహీనవర్తనము?
నట్టికామాంధుని నట్టికృతఘ్ను
నెట్టు నమ్మఁగవచ్చు? నిది యది యేల?
శ్రీరాముకార్యంబు సేయక పోయి
యా రవిసూనుచే నట సచ్చుకంటె
నీ యెడఁజచ్చుట యిదిలెస్స; యింక
ప్రాయోపవేశ [1]నపరులు గం."దనుచు
వారును దానును వరదర్భశయను
లై రాక వృథయౌట కాత్మఁజింతించి
తెవులును ముదిమియుఁదీవ్రవేదనయు
[2]నవతయు లేని ప్రాణంబులు గాన
లేచియు మఱి పవ్వళించియు దిశలు
సూచియుఁదమ తమ చుట్టాల[3]సుతులఁ
దలఁచియు:"బాపురే! దైవమా! యిట్లు
చలపట్టి మము వృథా చంప నిచ్చోట
సమకట్టితే?"యంచు సకలవానరులు
గుమురులుగుమురులై కూడి యొండొరులు:
"నలినాప్తకులుఁడు కానలకు రానేల?
[4]కులభామ నసురచేఁగోల్పడ నేల?
యొరసి దైత్యుఁడు జటాయువుఁజంపనేల?
ధరణీశుఁదరుణనందనుఁగననేల?
ధరణిజవార్త యాతఁడు సెప్పనేల?
తరణివంశ్యుడు పంపదరికి రానేల?
సుగ్రీవుకడకు రాసుతుఁడు రానేల?
సుగ్రీవుఁడాతనిసొమ్ము గానేల?
వలనొప్ప వాలి భూవరుఁడేయనేల?
బలిమితోడుతఁగపిబలము రానేల?
యినతనూజుఁడు [5]మమ్ము నిటు పంపనేల?
పనివడి మనకు నిప్పాటు రానేల?
యొక్కొటఁబ్రాణంబు లుఱక పోనేల?
యక్కటా! భువిఁగైక యడిగినవరము
మనువంశయుతముగా మనవంశమణఁచె"
నని యని శోకించి యలయుచున్నంత

సంపాతి సందర్శనము

నాయెడ సంపాతియను పక్షినాథుఁ
డాయత దేహుఁ డత్యంతవృద్ధుండు
ప్రాయంబు ఱెక్కలు బలిమియు లేమి
నా యద్రిగుహనుండి యల్లన వెడలి
మెల్లనఁజనుదెంచి మృతి గోరి ధరణిఁ
ద్రెళ్లినవనచరాధిపుల వీక్షించి:
"దైవంబు కృపసేసెఁదనకు నాహార
మీవేళ."నని చేర నేతేరఁ గపులు
చపలులై మరణనిశ్చయబుద్ధి వగవ
నపుడాంజనేయుతో నంగదుఁడనియె:
"నిది పక్షిగాదు; మమ్మిందఱఁజంప
నదయుఁడై యముఁడిట్టులరుదెంచినాడు
నాఁ డాజటాయువు నరనాథుదేవిఁ
బోడిమిఁజెఱగొనిపోవు రావణునిఁ

1. తత్ప. 2.నవయుట. 3.సతుల. 4.నలినాక్షిఁగొని దశాననుఁడేఁగనేల. 5.మననిటు.

దాఁకి యాతనిఖడ్గధారచేఁజచ్చి
తేఁకువఁబడయఁడే దివ్యపదంబు?
రాముకార్యార్థమై ప్రాణముల్ మనము
నీ మహాపక్షికి నిచ్చుట లెస్స."
యనుచోట నామాట లాలించి యరుణ
తనయుండు శోకగద్గదకంఠుఁడగుచు
నా కపివీరుల నట చేరఁబోయి:
"యో కపులార! యెందుండి వచ్చితిరి?
యా జటాయువు నాకు నర్మిలి తమ్ముఁ
డా జటాయువు నేను నరుణపుత్త్రులము;
నిశితోగ్రనఖుఁడు మానితగుహాముఖుఁడు
దశరథసఖుఁడు సంతత [1]సుఖుఁడాతఁ;
డతఁడేమిటికిఁజచ్చె?"ననవుడు వాలి
సుతుఁడంతయునుఁ జెప్పఁజొప్పడఁదెలిసి
యెంతయు శోకించి యిచ్చలోఁజాల
వంత నొందుచునున్న వనచరు లెత్తి
చెంతనున్నపయోధిఁజేర్చిన నందు
సంతాప[2]మునఁగృతస్నానుఁడై వచ్చి
విపులశోకముతోడ విహగవల్లభుఁడు
కపులతోఁదనపూర్వకథ చెప్పఁదొడఁగె:
"నాలోలగతుల జటాయువు నేనుఁ
గైలాసగిరిఁదొల్లి కవగూడి యుండ,
ఘన జవసత్త్వముల్ కడిమిమై మెఱసి
మొనసి మేమిద్దఱమును మచ్చరించి
యుదువీథి కిద్దఱ ముదయకాలమునఁ
గడఁకతో నెగసి సంగడిఁబోయి పోయి
పరువడి నట పట్టపగలింటికొలఁది
నిరువురు గదిసితి మినమండలంబు.
నుగ్రాంశుకిరణంబు లొండొంటఁదాఁకి
యుగ్రమై వడి జటాయువు [3]మండుటయును
బదిలమై వాని నా పక్షంబులందుఁ
బొదివిన నా పక్షములు గాలిపోయె.
నెఱకలు గాలిన నేపెల్లఁబొలిసి
మఱి వచ్చి యీ యాశ్రమంబునఁబడితి.
నా పక్షినాథుఁడెందరిగెనో యెఱుఁగ.
నీ పల్కు మీచేత నిట వింటి నేఁడు.
వీనుల నీ వార్త విని యున్నవాఁడ
హీనబలుండవై యెఱకలు లేమిఁ.
బక్షముల్ దొల్లిటపగిది నాకున్న
దక్షత నింతకుఁదనసహోదరుని
పగ దీర్చి శ్రీరామభద్రునిఁజేరి
మగఁటిమిఁదేనేర్తు; [4]మాటలకేమి?
నా విని భల్లూకనాథుఁడిట్లనియె.
నా వాయుజుఁడు నంగదాదు లుప్పొంగ
"నా జటాయువు తమ్ముఁడగు నీకు[5]మిగుల
నీ జగంబులలోన నెదురెందుఁగల[6]దు?
నీవు చూడనియట్టి నెలవులు లేవు;
రావణుఁడిప్పుడు రఘురాముదేవి
నెందు దాఁచినవాఁడొ యెఱిఁగింప."మనుడు
సందేహ మెడఁబాయ సంపాతివలికెఁ:

1. సత్యధనుఁడు – అత. 2.పడికృత. 3.మ్రగ్గు. 4.మాటలేమిటికి. 5.మొదల. 6.రు.

సీతజాడను సంపాతి వానరుల కెఱిఁగించుట

"తన తనూభవుఁడు దుర్దమపరాక్రముఁడు
ఘనుఁడు సుపార్శ్వుండు కడుభక్తియుక్తి
రెక్కలు గాలి యీ క్రియనున్ననాకు
నక్కఱతోఁదెచ్చి యాహార మొసగు.
నతఁడొక్కనాఁడు నాకశనంబు దేక
తతివచ్చుటయు,"నేల తడసితి?"వనిన:
"నో తండ్రి! నీకు నే నుపహారమరయ
నాతతగతి మహేంద్రాద్రి సముద్ర
తీరమార్గమున నెంతేఁ[1]బొంచియుండ
నా రవిప్రభవంటియంగనఁగొనుచుఁ
గాటుక నడగొండకైవడి నొకఁడు
ధాటిమైఁజనుదెంచి తనకుఁబ్రియంబు
చెప్పి యేఁ దెరువీయఁజెచ్చెరఁజనియె.
నప్పుడచ్చటి మౌనులందఱు నన్ను
సంతసించుచు:"నేఁడు సావుకుఁదప్పి;
తంతకుండగు రావణాసురుఁడతఁడు;
చెఱఁగొని లంకకు శ్రీరాముదేవి
నుఱక కైకొనిపోవుచున్నవాఁ?"దనిరి.
అందు[2]కై తడసితి."నని వాఁడు వలికె.
సందేహ మేటికి? జనకతనూజ
బలసి రాక్షసవధూపరివృత యగుచు
జలదమాలికలోనిచంద్రికవోలె
నున్నది లంకలో. నొగి శతయోజ
నోన్నతి నా దృష్టి యుర్విఁజరించుఁ;
దెల్లంబు గమనంబు దృష్టియు నాకు
నెల్ల పక్షులకంటె నెక్కుడై పరగు."
నని పల్కి మఱియు నిట్లనియె సంపాతి:
"తన పక్షయుగళంబు దగ్ధమై నప్పు
డే వచ్చి మూర్ఛిల్లి యిచ్చోటఁద్రెళ్లి
చావుకుఁదప్పి యెంచఁగరానిడప్పిఁ
గుట్టూర్పు లెసగంగఁగొన్నేండ్లు గడపి
గట్టిగా నా భాగ్యగతి నొక్కనాఁడు
ఘననిష్ఠఁదపమిందుఁ గావించు సకల
జనతాపహరణ సాక్షాన్నిశాకరుని
నా నిశాకరుని నొయ్యనఁగాంచి మ్రొక్కి
భానుదీప్తులచేతఁబక్షముల్ గాలి
తనయున్నచందమంతయు విన్నవింప
మునిశిఖామణియును మున్ను నన్నెఱుఁగుఁ
గావున నెంతయుఁగరుణించి మీఁదు
భావించి "యా [3]శ్రియఃపతి పరాత్పరుఁడు
విష్ణుండు దశరథవిభునకుఁబుట్టి
యుష్ణాంశుకులుఁడంత నుగ్రాటవులకుఁ
జనుదేర నాతనిసతిని రావణుఁడు
గొనిపోయి చెఱనుంచుకొని [4]యున్నయప్పు
డమృతాన్న మా యింతిక[5]మృతాంశుఁడిడిన
దెమలక యాహారతృష్ణలు వాసి
యుండు; నంతట రాముఁడొయ్యన వచ్చి
చండాంశజునిఁగాచి శక్రజుఁద్రుంచి
యాలోలగతి సీత నరయ వానరుల
నాలుగుదెసల కున్నతిఁబంపఁగలఁడు.
ఆ రాము నిజదూతలగు వారితోడఁ
జేరి నీ వీ కథ సెప్పిననాఁడు

1. జొచ్చి. 2.కేఁద. 3.రమా . 4.యుండు న . 5.మరేంద్రు.

ఘనపక్షయుగళంబు గలుగు నీ."కనుచు
మును నిశాకరుఁడనుముని సెప్పె నాకు
నతఁడానతిచ్చినయట్ల మీ తోడ
హితమతి నీ కథ యెఱిఁగింపఁగంటి.
నివె పక్షములు వచ్చె నిదె చూడుఁ."దనుచు
దివిఱి కుప్పించి యద్దివికి లంఘించి:
"వడి లంకచేరువ వనములో సీతఁ
బొడఁగంటి నదె సీతఁబొడఁగంటి నేను.
అదె శతయోజనంబైన దూరమున
నదె లంకలోపల నదె పుణ్యసాధ్వి.
చాలుఁబ్రాయోపవేశన; మింక లెండు;
పౌలస్త్యపతిలంకఁబరికింపఁబొందు."
అని లంకకై పోవ నట త్రోవ సూపి
చనియె హేమాద్రికి సంపాతి ప్రీతి.
నంత వానరవీరులందఱుఁగూడి
సంతోషచిత్తులై జవమొప్పఁబోయి
చండవాతాఘాతజాతడిండీర
గండూషి తాశావకాశ [1]వాచాల
వీచీసమీచీనవిహరమాణాతి
వైచిత్ర్యకరవాలవరవాలములను
ఘోరనక్రగ్రాహకోటు లుప్పొంగి
పోరాడుచున్న యంభోరాశి డాసి
యందఱు నిశ్చేష్టులై కొంతదడవు
గుందుడెందములతోఁగూర్చుండి యప్పు
"డీ సముద్రము దాట నెవ్వఁడు చాలు?
నీ సత్త్వమెవ్వరి కిందులోఁగలదు?

వానరులు తమతమ పరాక్రమముల నంగదున కెఱిఁగించుట

అని యిట్లు చింతింప నంత నంగదుఁడు
వనచరుల్ తాను నవ్వనధితీరమున
నా రాత్రి వేగించి యమ్మఱునాఁడు
వీరవానరుల వేర్వేఱ యీక్షించి:
"యీ రీతి మీయంతలేసి వానరులు
పౌరుషంబును నేలపాలుగాఁజేసి
జలరాశిలోపల శతయోజనముల
కొలఁది దాటుట కిట్లు గుందెదరేని
యపకీర్తియను పేరియగణితాంభోధిఁ
గపివర్యులార! యే కరణి దాటెదరు?
మీ మీ జవంబులు మీ దాటుకొలఁదు
లీ మాత్ర మని నాకు నిందఱుఁగూడి:
ఘనులార! యొక్కఁడొక్కఁడు చెప్పు."దనుచు
గినిసిన నందఱుఁగృతమతులగుచుఁ
దమతమ సత్త్వముల్ దలపోసిచూచి
యమితసత్త్వోన్నతులందఱుఁగూడి:
"నలిమీఱఁబదియోజనంబులు దాటఁ
గలవాఁడ నే."నని గజుఁడర్థిఁబలికె.
"నెలసినలావుమై నిరువది దాట
సొలయ నే."నని గవాక్షుఁడు వేర్చిపలికె.
"మొనసినకడిమిమై ముప్పది దాట
ఘనశక్తి గల." దని గవయుండు వలికె.
"నాలావు పెంపున నలువది దాటఁ
జాలుదు నే."నని శరభుండు వలికెఁ..

1. నీకాశ.

"బనిగొని జలధి నేఁబది దాటువాఁడ"
నని గంధమాదనుఁడలవుమైఁ బలికె.
"నస మింత డింపక యఱువది దాట
మసల కోపుదు." నని మైందుండు వలికె.
"[1]డిగువనికడిమిమై డెబ్బది దాటఁ
దెగువ నోపుదు." నని ద్వివిదుండు వలికె.
"నెనుబది దాటుదు నేపు [2]దీపింపఁ
దనియక నే." నని తారుండు వలికె.
నోపిన తమలావు నొకఁడును దాఁప
కేపుమై నందఱు నిటు వల్కుచుండ
భల్లూకనాథుండు బహుకాలవృద్ధుఁ
డుల్లోకవిక్రముఁడొకమాట వలికెఁ.
"జిన్ననాఁటిబలంబు సెప్పవచ్చినను
గ్రన్నన హాస్యకారణము[3]లై యుండు;
నైనను వినుఁడు: మున్నమృతంబుకొఱకు
దానవుల్ సురలు యుద్ధంబు గావింప
నమరులకై సహాయంబుగా వచ్చి
యమృతంబు ద్రావితి నర్థి వారొసగ.
నుదధు లేడును దాటనోపు; దస్తాద్రి
నుదయాద్రిపైనుండి యొకజంగ యిడుదు.
నెల్లలోకముల నా కెదు రెందులేదు.
బల్లిదుండగు బలి [4]బంధించునాఁడు
[5]ఇరువదియొక్కమాఱిలఁ బ్రదక్షిణము
[6]దిరిగి త్రివిక్రమదేవునిఁగొల్చు
తఱిఁ[7]గాలువిఱిగె; నాదర్పంబు జవము
పఱిఁబోయె; మఱిజరాభారంబు [8]వొదివె;
నరయంగఁగడువృద్ధ నైతి నిప్పటికిఁ;
బరికింప నేనుఁదొంబదిగాని చాలఁ;
బొలుపొంద నీ త్రోవఁబోయెడు పనికి
వలఁతిగా."నని జాంబవంతుండు వలికెఁ.
"దొంబదియేడు దోడ్తోదాటువాఁడ
నంబుధి."నని నీలుఁడత్తఱిఁబలికె.
నా మారుతాత్మజుఁ[9]డాత్మపౌరుషము
లేమియుఁబలుక కయ్యెడ నూరకుండె.
"వాలిన కడిమిమై వడి నూఱు దాటఁ
జాలుదు; మగుడి రాఁజాలనొ[10]కాని."
యని యంగదుఁడు వల్క నా జాంబవంతుఁ:
"దనఘ! మాకందఱ కధిపతి వీవు;
వాలితనూజ! యీ వారిధి దాటఁ
జాలుదు మగుడిరాఁజాలుదు వీవు.
యువరాజ వీ కపియూథంబులకును;
రవితనూజునియట్ల రాజవుగాన
దగ మమ్ముఁబనిగొనఁదగుఁగాక,యిట్లు
తగునయ్య? నీ కింతదైన్య మేమిటికి?
రామకార్యవరుండు రవిజునిమంత్రి
యీ మర్కటావళికెల్లఁబ్రాణంబు
తక్కక పవమానతనయుండు గలుగ
నక్కటా! నీ కసాధ్యము లెందుఁగలవు?
వల."దని వారించి వాయునందనునిఁ
బిలిచి యాతనితోడఁబ్రియమునఁబలికె:

1. దిగువని, తెగువని. 2.దీపించి. 3.లిప్పటికి. 4.బంధంబు. 5.ఇవన్‌ది. 6.దివిరి. 7.గొండ కాలిలోఁ (మోఁకాల) దనరార (ళముగ) విఱిగి 8.నొదవె. 9. డాపౌరుషంబు. 10.ను.

సముద్రలంఘనమునకై
జాంబవంతుఁడు
హనుమంతునిఁబ్రోత్సహించుట

"మారుతి! నీ పని మా మీఁదఁబెట్టి
యూరక యున్నాఁడ; వుచితమే నీకు?
లలితలావణ్యవిలాససంపదల
వలనొప్పునప్సరోవనితలయందుఁ
బుంజికస్థలయనఁబొలుచు మీ తల్లి
యంజన యట తొల్లి యగ్నిశాపమున
వానరవనితయై వసుధఁగేసరికి
మానినియై యుండి మఱి యొక్కనాఁడు
వనగిరిస్థలులందు వర్తించుచుండ
ననిలుఁడాయంగన యలసయానంబు
దొడలబెడంగును దోరంపుఁబిఱుఁదు
నుదురాజబింబంబు నొరయునెమ్మోముఁ
గలదు లేదనుకొను గబ్బిగుబ్బలును
దలచుట్టివచ్చు బిత్తరికన్నుఁగవయుఁ
గనుఁగొని మోహంబు గడలుకొనంగ
మనసిజశరభిన్నమానసుండగుచుఁ
జేలఁబాయగఁజేసి చెలిమిమై డాసి
యాలింగనముచేయ నంజన యలిగి:
"నాదు పాతివ్రత్యనైపుణిఁజెఱుప
నే దుష్టమతియొకో యిటు సమకట్టె?"
నా విని: "యలుగ కోనాతి! నే వాయు
దేవుండ; నీదు పాతివ్రత్యమునకు
భంగంబు గాకుండఁబరికించి హృదయ
సంగంబు సలిపితి. జలజాక్షి! దీన
బలవేగవిక్రమపౌరుషధైర్య
ములుగల తనయుఁడిమ్ముల నీకుఁబుట్టు
నని పల్కి చనుటయు నా వధూమణియు
వనమున నలరుచు మఱి వాయుదేవు
ప్రవిమలకృప నిన్నుఁబడసెఁగావునను
భువిని వాయువుతోడి భూరిసత్త్వుఁడవు;
వేగవిక్రమకళా విస్ఫూర్తులందు
నా గరుడనికంటె నధికుఁడ వీవు;
వఱలుపంకజగర్భువరమునఁజేసి
మఱి నీకు నాయుధమరణంబు లేదు.
నీ సమానులు లేరు నిఖిలలోకముల;
నీ సత్త్వమెఱుఁగుదు నిజముగా నేను;
జడనిధి లంఘించి జనకజఁగాంచి
కడఁకమై నిటు రామకార్యంబు సేసి
కపులప్రాణములు రాఘవులప్రాణములు
కపినాథుప్రాణముల్ కరుణతోఁగాచి
తడయక యోజగత్త్రాణనందనుఁడ!
పడయు ముత్తమలోకపదములు నీవు."
అనవుడు హనుమంతుఁ:"డవుఁగాక,మీరు
పనిచినఁజేయుదుఁబతికార్యమొప్ప.
నగచరుల్, సూడుఁడు నా శక్తినేఁడు;
జగదేకహితబుద్ధి జలధి లంఘించి
పఱతెంచి సురలడ్డపడిన సాధింతు;
నెఱసి లోకములెల్ల నీఱు గావింతు;
నక్కజంబగుశక్తి నట లంక సొత్తు;
స్రుక్కక వెదకి భూసుతఁజూచి వత్తు;

[1]నా లంకయైనను నగలించి తెత్తు;
వాలాయముగ సీత వసుధేశుఁగూర్తుఁ;
గాకున్న జలధులు గలఁతు నొందేని;
వీకతో నమరాద్రి విఱుతు నొందేనిఁ;
బుడిమి తుత్తుమురుగాఁబొడుతునొందేని;
దొడరి మృత్యువునైనఁద్రుంతు నొందేని;
దీవులన్నియును శోధింతు నొందేని;
[2]దేవేంద్రునైన బాధింతు నొందేని;
దుష్టాసురులనెల్లఁద్రుంతు నొందేని;
సృష్టిఁజీకటి సేసి చెఱుతు నొందేనిఁ;

హనుమంతుని సముద్రలంఘనము మైనాకసందర్శనము

గాని యూరక రాను గడఁగి మీ యొద్ద
కే." నని పూని మహేంద్రాద్రి యెక్కి
యుదధులతోఁగూడ నొగి సృష్టి మ్రింగఁ
గదిసిన లయకాలకాలుఁడో యనఁగ
వెసఁద్రివిక్రముఁడైన విష్ణునిరీతి
నసమానదేహుఁడై యందంద పెరిగి
యంగదాదులచేత ననుమతి వడసి
యంగ [3]మెంతయుఁబొంగ నంతరంగమునఁ
దన తండ్రిఁబవమానుఁదలఁచి శ్రీరామ
జననాథుపదపంకజము లాత్మనిలిపి
యదుగులు [4]దిరముగా నద్రిపై మోపి
మెడయెత్తి యొకయింత మెయిగ్రుంక [5]నిక్కి
బొమలెత్తి కలయ నంభోరాశిఁజూచి
యమరారిపురిమీఁద నట దృష్టి నిలిపి
[6]వఱలంగ నటమీఁద వాల మల్లార్చి
నెఱి కర్ణములు రెండు నిక్కించి[7]మించి
యట యద్రిశిలమీఁద హస్తంబు లూది
పటుజవంబున దాటెఁబవమానసుతుఁడు
అల సుధాహరణార్థమై వైనతేయుఁ
డిల నుండి మును దివి కెగయుచందమున.
నారభసంబున నద్రిశృంగములు
భూరేణువులకంటెఁబొడిపొడియయ్యె
నా రావణుండు మున్నార్జించినట్టి
భూరికీర్తులపెంపు పొడియైనయట్టు.
లా యురువడి మ్రాఁకు[8]లతనితో నెగసి
తోయధిలోఁజొచ్చి తునియలై పడియె
భావి సేతువునకై పవననందనుఁడు
దా వచ్చి శంకువుల్ స్థాపించె ననఁగ.
వెసఁబేర్చి యప్పటివిషమవాయువుల
దెసలకుఁజెడి పాఱెఁదివిఱి మేఘములు
వక్రించె లంకపై వాయుజుండనుచు
శక్రాదులకుఁజెప్పఁజనినచందమున.
నా వడి నబ్ధినీరంతయు[9]ఁబాసి
యావలిపాతాళమటు గానవచ్చె
'జనకజఁదెచ్చి నా జలములో దాఁపఁ'
డని మారుతికిఁజూపె నంభోధి యనఁగఁ

1. చూడఁజొప్పడకున్న సురవైరితోడఁ – గూడలంకాపురిఁగొనివత్తువేగ. 2.చేవమీఱఁగ లంకఁ జేరి యచ్చోట 3.మంతయు 4.సమముగా 5.నిలిచి 6.వఱలు నౌఁదలమీఁద 7.వంచి, పొంచి 8.లవనిపై 9.నెగసి.

దనపతిహితకార్యధైర్యశౌర్యములుఁ
దన వేగలాఘవోదాత్తసత్త్వములుఁ
జూచి యింద్రాదులు సొరిదిఁగీర్తింప
నీ చందమున దాటి యేఁగుచున్నంత;
"నీ నిత్యకృతి జగద్ధితము గాఁగోరి;
పూని యెంతయు దవ్వు పోవుచున్నాఁడు
ఇతనికి విశ్రాంతి యిచటఁగావింప
నితనిఁబుచ్చెద."నని యిచ్చలోఁదలఁచి,
యప్పుడు మైనాకు నంబుధి పిలిచి:
"యిప్పుడు హనుమంతుఁడేతెంచె నిటకు;
నొప్పార నాతిథ్య మొసగు మీ."వనుచుఁ
జెప్పి"పొ"మ్మనుటయు శ్రీఘ్రంబ యెగసి
యురుతరనిజపక్షయుగళసంజాత
మరుదుచ్చలద్వార్ధిమధ్యంబు వెడలి
శ్రీకర కాంచనశృంగసంకలిత
నాకమై యొప్పుమైనాకపర్వతము
ఎదుటఁదోఁచినఁజూచి:"యిది దైత్యమాయ;
కదిసి నా పనికి విఘ్నముసేయఁగోరె.
దానికినేమి? నా దర్పంబుపేర్మి
దీనిఁద్రుంచెదఁగాక తెగి."యంచు నదరి
వర వజ్రకఠినమౌ వక్షంబుచేత
నురువడి హనుమంతుఁ డదరి తాకుటయుఁ
గరువలి సుడిగొన్న కారాకువోలెఁ
దిరమేది ధృతిదూలి దిర్దిరఁదిరిగి
మనుజుఁడై పొడసూపి మైనాకశిఖరి
యనిలనందనుఁజూచి యర్థితోఁబలికె:
"ననిలజ! నీకు నే నప[1]రాధిఁగాను
వనరాశిపనుపున వచ్చితిఁగాని.
యమ్మహాత్ముఁడు నీకు "నాతిథ్యమొసగు
పొ."మ్మన్న వచ్చితిఁ;బూర్వకాలమున
బర్వతంబులకెల్లఁబక్షముల్ గలిగి
గర్వించి మెలఁగ నాఖండలుం డలిగి
పవిధార నొక్కటఁబక్షముల్ దునుమఁ
బవనుఁడు నీ తండ్రి పరికించి నన్ను
నవలీల నీ లవణాంబుధిలోనఁ
గవయించి పక్షముల్ గాచి రక్షించెఁ.
గాన మీ వాఁడను గాని యన్యుండఁ
గాను; శీతాచలాగ్రణికుమారుండ;
నేను మైనాకుండ; నీవు నా యందుఁ
బూనిన ఫలమూలములఁదృప్తిఁబొంది
బడలికలను బాసి పవనకుమార!
కడులావు మీఱ లంకాపురంబునకు
నరుగుము నీ."వన్న నమ్మహాబలుఁడు:
"వెరవుగాదిప్పుడు విశ్రమించుటకు;
జలనిధినడుమ నెచ్చట నిల్వ ననుచుఁ
జెలఁగి మున్ను ప్రతిజ్ఞ సేసినవాఁడ;
నిట రాముకార్యమై యేఁగుచున్నాఁడ;
నటుగాన నిల్వరాదద్రీశ! నాకు."
నని పాణితలమున నయ్యద్రిఁదడవి:
"యనఘాత్మ! నీ పూజలన్నియు వచ్చె."
నని పల్కి పోవుచో ననిలనందనుని
ఘనశక్తి కమరులు కడుఁజోద్యమంది
నానావిధముల నానందించి రంత.
మైనాకగిరి నింపుమై నాకవిభుఁడు

1. కారి.

గనుఁగొని: "శ్రీరాముకార్యమై యేఁగు
హనుమంతునకుఁబ్రియంబాచరించితివి.
అటుగాన నీకు నే నభయమిచ్చితిని.
ఇట సుఖస్థితి నుండు మీ."వంచుఁబలికె.
నప్పుడు గంధర్వు లమరులు మునులుఁ
దప్పక యంజనాతనయుఁజూచుచును
"ఇతని లా వెట్టిదో యెఱుఁగుద."మనుచుఁ
జతురులై సురసనాఁజను[1]నాగమాతఁ
బనిచిన రాక్షసభావంబు వూని
యనిలసూనునకుఁదా నడ్డమై నిలిచి:
"యీ వార్ధిలోనుండి యేఁగు నిన్‌గంటి;
దైవయత్నంబునఁదా నింక మంటి;
ననిలజ! యాఁకొంటి; నటయిట జుణిఁగి
చనక నావక్త్రంబు చనుదెంచి చొరుము
నీ."వనవుడు:"రామనృపుకార్యమునకుఁ
బోవుచునున్నాఁడఁ, బొలఁతి! రారాదు;
ధరణీశుకార్య మంతయు నెఱవేర్చి
తిరిగి యేతెంచుచోఁదీర్తు నీ కోర్కి;
పోయివచ్చెద నింతి! బొంకుగా."దనిన
నా యింతి కోపించి [2]యడ్డమై నిలిచి:
"చననీను; నినుఁబట్టిచంపుదుఁగడిమి."
నని నోరు దెఱచిన ననిలనందనుఁడు
తనమేను వెసఁబెంచె దశయోజనంబు;
లినుమడిగాఁబెంచె నింతి యాననము;
ముప్పదియోజనంబులు వెంచె నాతఁ;
డప్పుడు నలువది యదియునుఁబెంచె;
నొండొరు లిటు శతయోజ[3]నావధికి
దండిమైఁబెంచిరి తనువు వక్త్రములు
నంత నా హనుమంతుఁడసమానబుద్ధి
మంతుఁడై యంగుష్ఠమాత్రగాత్రమున
నతిసూక్ష్ముఁడై వచ్చి యా యింతి వదన
మతిరయంబునఁజొచ్చి యవలీల వెడలె.
ముడిగొన్న సంసారమోహబంధములు
విడఁదన్ని సుజ్ఞాని వెడలినమాడ్కి.
"వెడలి నీ కోర్కి గావించితి; నింకఁ
గడలి దాటెద." నన్నఁగపికులోత్తముని
బుద్ధికెంతయు మెచ్చి పొగడుచుఁ:"గార్య
సిద్ధి నీకయ్యెడు శీఘ్రంబె."యనుచు
నట దివ్యవనితయై యా యింతి ప్రీతిఁ
బటుసత్త్వుననిలజుఁబరగ దీవించె.
నతఁడంతఁబ్రణమిల్లి యట వోవుచుండ
నతిరయంబున వచ్చి యాతనిఁగదిసి
యొలసి దేహచ్ఛాయ లొడిసి రాఁదిగిచి
చెలఁగి జీవులమ్రింగుసింహిక గడఁగి
పదియోజనంబులపఱపును మూఁడు
పదులయోజనములై పరగెడు నిడుపు
నగుచున్న తన నీడ నలమి చేపట్టి
తిగిచి మ్రింగఁగడంగ ధీరుఁడై యతఁడు
ప్రతికూలవాతూల [4]పవనసంఘాత
హతుల నోడయుఁబోలి యటు పోక నిలిచి,
యెడఁద'ఛాయాగ్రాహి యిది' యని తెలిసి
మడపక యటమీఁద మకరివక్త్రంబు
చొచ్చివత్తు నటంచు సూచించునట్టు
లచ్చెరువంది యింద్రాదులు సూడఁ

1. దేవదూత. 2.అఱుక్రమ్మి. 3.నాయతము. నాధికత 4.వాత.

గదుసూక్ష్మరూపుఁడై కలఁగక దాని
కడుపులోపలఁజొచ్చి కడిమిమై వ్రచ్చి
యా దుష్టరాక్షసి నబ్ధిలోవైచి
యాదట సురలెల్ల నానందమంది
వినుతించి వరపుష్పవృష్టులు గురియ
వననిధి యవలీల వడి దాటిపోయి
యా సమీరజుఁడనాయాసంబుతోడ
నా సువేలాచలం బచలుఁడై యెక్కె
ననియాంధ్రభాషభాషాధీశవిభుఁడు
వినుత కావ్యాగమ విమలమానసుఁడు.

* * * * *

నసమాన లలిత శబ్దార్థసంగతుల
రసికమై చెలువొందు రామాయణమున
నవనిఁగిష్కింధాఖ్యమైన యీ కాండ
మవిరళ పదశయ్య నమరంగఁ జెప్పె.
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు

* * * * *

లెందాఁక వేదంబు లెందాఁక దిశలు
నెందాఁక భువనంబు లేపు దీపించు
నందాఁక నీ కథ యక్షరానంద
సందోహ దోహళాచారమై పరగు.[1]

* * * * *

*1. బాలకాండాంత ద్విపదలిక్కడఁగూర్చుకొనునది.

రంగనాథరామాయణము

5

సుందరకాండ

లంకాప్రవేశము

శ్రీరాముకార్యంబు సేయంగఁబూని
వారిధిఁ బిల్లకాల్వయుఁబోలె దాటి
చారుశృంగంబుల సానుదేశముల
భూరి భూరుహలతాపుంజకుంజముల
కైరవబంధూక కహ్లార కుముద
సారస జలచరచయతుంగభంగ
చలిత డోలాకేళిఁ జరియించుహంస
కలకలస్వరములఁ గ్రౌంచనాదముల,
రాజీవ రసమత్తరణిత సద్భృంగ
రాజిచేనొప్పెడు రమ్యదీర్ఘికల
కలిమిచే నొప్పులంకాపురియొద్ద
వెలయు సువేలాద్రి వేడ్కమై నెక్కి
యంత నా హనుమంతుఁ డా యద్రిమీఁద
నెంతయుఁబదిలుఁడై యేపుమై నిలిచి
యటు దక్షిణము సూచి యపుడిటుల్గనియె:
నట త్రికూటాద్రిపై నమరెడుదానిఁ,
గదలక ధర్మార్థకామముల్ మూఁడు
పొదిగొన్న సిరివోలెఁబొలుపొందుదానిఁ,
దనరారుమెఱుఁగులఁదారాద్రిఁబోలి
వినువీథితో రాసి విలసిల్లుదాని,
ఘనతర వజ్ర సత్కాంతులఁదనరి
యనిమిషచయముచే నలరారునట్టి
యమరావతీపురం బబ్ధిమధ్యమునఁ
గమనీయముగ నొప్పుగతిఁదోచుదాని,
సలలిత మకరకచ్ఛపపద్మ నిధులఁ
జెలువొంది యంచితస్థితిఁదనరారు
నలక కుబేరుతో నలుకమై నచట
నెలకొన్న కైవడి నెగడెడుదానిఁ,
గలకాలమును నధోగతి నుండలేక
తెలివిమై భోగవతీనగరంబు
జలరాశి వెలువడి సరిఁద్రికూటమున
వెలసినకైవడి విలసిల్లుదాని,
నంబుధి యావరణాంబువుల్ గాఁగఁ
బంబినప్రభ నొప్పుబంగారుకోట
బ్రహ్మాండవిధముగాఁ బరికింప దనరి
బ్రహ్మాద్యభేద్యమై పరగెడుదానిఁ,
దురగ సామజ రథస్తోమారి భీమ
వరభటానేక దుర్వారంబు నగుచుఁ
బొలుపొందు బహుదివ్యభోగసంపదల
లలితమై యొప్పెడు లంకాపురంబుఁ
గని చాల వెఱఁగంది కనుఱెప్పవెట్ట
కనిలతనూభవుం డందంద చూచి:
"యెల్లలోకంబులు నెక్కటి గెలిచి
బల్లిదుండై పేర్చుపంక్తికంధరుఁడు
ఇట్టి సంపదలచే నెసగు నీ లంకఁ
బట్టాభిషిక్తుఁడై బ్రదుకఁబాలేది?
సకలేశుఁడగు రామచంద్రుని దేవి
వికలుఁడై కొనితెచ్చి వీఁడేల పొలిసె?"
నని వాని దూషించి యట లంకఁ జొరఁగ
ననువు విచారించి యా సత్త్వధనుఁడు

తగ లంక యుత్తరద్వారంబుఁజేరి
తగవును నీతియుఁదలపోసి [1]మఱియు:
"నీ సముద్రముఁ గపు లెట్లు దాటెదరు?
వాసి దాటినవైన వాసవాదులకు
సాధింప మిగుల నసాధ్య మీ లంక;
సాధింప నలవియే సకలయత్నముల?
భీమసాహసమునఁ బేర్చు రావణుని
రాముఁడెట్లు జయించు [2]రణభూమి నిలిచి?"
యని ముహూర్తము దన యాత్మఁజింతించి:
"యెనలేని పొడవైన యీ మేనితోడఁ
బగటున నీ పురిఁబగలు సొచ్చినను
బగయగు రాక్షసభటులకు నాకు.
జానకిఁబొడగానఁజాల నేనట్లు;
కాన సూక్ష్మాకృతిఁగైకొని పోయి
యీ లంక దైత్యులనెల్ల వంచించి
వాలాయముగఁగాంతు వైదేహి."ననుచు
మదిలోన సూర్యాస్తమయ మొప్పఁదలచి
పదిలుఁడై యెంతయుఁబరికించుచుండ
"నవిరళసత్త్వుఁడై యవనీశుదేవి
నవనీతనూభవ నరసిపో వచ్చె;
నే నున్న ననువుగా దీ లంకఁజొరఁగ
వీనికి."నన్నట్లు వెసఁగ్రుంగె నినుఁడు.
అనిలనందనునకు[3]నను విచ్చి దైత్యు
ఘనపాపములు పూని [4]కనుకనిఁబర్వె
ననఁబర్వె[5]దిశల ఘోరాంధకారంబు.
ఘనమైన దైత్యుల కలకలంబడఁగె.
నంత నా కలకలంబడఁగుట నాత్మ
నంతయుఁబరికించి యనిలనందనుఁడు
మార్జాలమాత్రుఁడై మఱి లంకఁ[6]జొరఁగఁ
గర్జ మూహించుచు ఘనుల రాఘవులఁ

లంకిణి హనుమనడ్డగించుట

దలఁచుచు మెలఁగ నత్తఱి విస్మయముగఁ
గలితభయంకరాకారంబుతోడఁ
బెన్నిధి సాధింపఁబ్రీతిమై నరుగు
చున్న సాధకునకు నొగి నడ్డపడఁగ
వడి మహాభూతంబు వచ్చు చందమున
నడరి లంకిణి వచ్చి యడ్డమై నిలిచి
యట్టహాసము సేసి యనిలనందనుని
దట్టించి పలికెఁగ్రోధంబు రెట్టింప:
"నీ వెవ్వఁడవు? మఱి నీకుఁబేరేమి?
నీ వీ పురంబులోనికి వచ్చు టెట్టు?
లెవ్వరు వంచినా రెఱిఁగింపు?"మనిన,
నవ్వాయునందనుఁడచలుఁడై [7]పలికె:
"నీ వెవ్వతెవు? మఱి నీకుఁబేరేమి?
నీవేల యడ్డమై నిలిచితి నాకు?
మున్ను నీ వెఱిఁగింపు ముదిత! యా వెన్క
నున్నట్లు నా తెఱంగొనరఁజెప్పెదను."
అని పల్క:"నేను దశాననునాజ్ఞఁ
బనిపూని యీ [8]పురి బలిమి రక్షింతుఁ?
బేరు లంకిణి యంద్రు; పెఱవారిఁగన్న
బోరనఁబొరిగొందుఁబోనీక."యనిన

1. చూచి యీ. 2.రణములోనెదిరి. 3.ననమిచ్చి. 4.కలఁగొన, కనుఁగొన . 5.ఁగలయ. 6.జొచ్చి. 7.నిలిచి. 8.లంక.

హనుమంతుఁ డయ్యింతికనియె
వెండియును:
"వనిత! యీ పురిఁజూచువాఁడనై యేను
జనుదెంచితిని; వేగ చనఁగని."మ్మనినఁ
గనులఁగోపమున నక్కఱకు రక్కసియు:
"నెక్కడఁబోయెద వింక నాచేతఁ
జిక్కితిగా."కంచుఁ జెలఁగి మై వెంచి:
"కఱకఱి నినుఁబట్టి కదిసి నీ మేను
[1]దఱిగి నీ రక్తముల్ ద్రావెద."ననుచుఁ
గడుఁగోపమెసగ నక్కపినాథు ఱొమ్ము
పొడిచినఁ'బొలఁతిఁజంపుట పాప'మంచుఁ
దడయక మారుతి దాని వక్షంబుఁ
బిడికిటఁబొడిచినఁబెంపెల్లఁ[2] దక్కి
యిలమీఁదఁ బడి కడుహీన [3]సత్త్వమునఁ
బలుమాఱు హనుమంతుఁబ్రార్థించిపలికెఁ:
"గపికులోత్తమ! నన్నుఁగరుణింపుమయ్య!
నిపుణుఁడై యీ పురి నిర్మించునాఁడు
వనజాసనుఁడు నాకు వరమిచ్చినాఁడు;
"వనచరుఁడొక్కఁడు వచ్చి నిన్నెదిరి
యెన్నఁడు నొప్పించు [4]నిది యాదిగాఁగఁ
గ్రన్నన రాక్షస క్షయమగు."ననుచుఁ
గాన నీ తలచినకార్యసంసిద్ధు
లౌ."నంచు దీవించి యీ యింతి సనియెఁ.
దనమది మారుతి దాని మాటలకు
ననువంద నుబ్బి మిన్నంది పెల్లార్చి
'చెడుదురు రాక్షసుల్ సిద్ధ' మటంచు
నెడమకాల్ మున్నుగా నిల నడుగిడుచుఁ.

హనుమ లంకనంతయు వెదకుట

గడు సూక్ష్మరూపంబుఁగైకొని పోయి
యడరి కోటలు [5]వ్రాఁకి యట లంక సొచ్చి
వడిఁగోట [6]కావలివారుఁ దలార్లుఁ
బొడగానకుండ నప్పుడు గూఢవృత్తి
వీథులు వరికించి విపణిమార్గములు
శోధించి రచ్చలు సొరిది నీక్షించి
ఘనగోపురములెక్కి గజశాల లరసి
మునుమిడి వరహర్మ్యములు సంచరించి
దేవాలయంబులు దిరిగి యిల్లిల్లు
భావించి గొందులు పరికించి చూచి
యుప్పరిగలు గాంచి యోవరుల్ వెదకి
చప్పరంబులు డాసి సౌధంబు లరసి
చాలఁజెన్నగు రథశాలలు వాజి
శాలలు శస్త్రాస్త్రశాలలుఁదడవి
మాడువుల్ వరికించి మణిమయమైన
మేడలు వాడలు మిగులఁజెన్నైన
యా విభీషణుగేహ మతికాయు గృహము
దేవాంతకునియిల్లుఁ ద్రిశిరుమందిరము
గంభీరమగు కుంభకర్ణుని నెలవుఁ
గుంభునాలయము నికుంభసద్మంబు
శ్రీమించు నయ్యింద్రజిత్తునినగరు
నా మహోదరునిలయం బాదియైన
దనుజనాథుల నికేతనపంక్తు[7]లొకటఁ
గనుఁగొంచు నద్భుతాక్రాంతుఁడై వారి

1.తఱిఁద్రెంచి. 2.బొలసి, దూలి. 3.స్వరమున. 4.నిల నది మొదలు. 5.దాటి. 6.వాకిలి. 7. లచట.

యంతఃపురంబుల నంతయు వెదకి
కాంతాజనంబులఁ [1]గలయంగ నరసి
వెండియు దనుజులవేశ్మముల్ గలయ
నొండొండ గనుఁగొంచు నొక్కొక్క చోట
నొక కన్ను నొక చెవి యొక కేలుఁగలుగు
వికృత వేషులఁజూచి వెఱఁగుఁబొందుచును
బహుపాద బహుభుజ బహుమస్తకోరు
సహితులఁగొందఱ సారెఁగన్గొనుచు
జపతపస్స్వాధ్యాయ [2]సత్కర్మనిష్ఠఁ
దపసులౌ దానవోత్తములఁజూచుచును
మకరతోరణబద్ధమాల్యజాలములఁ
బ్రకటితధూపసౌరభవిశేషముల
రత్నముక్తాఫల రంగవల్లికల
నూత్నేందుకాంత బంధుర వితర్దికల
మణిగణహాటకమయ కవాటములఁ
[3]బ్రణుతింపఁదగుమంటపప్రదేశముల
మహనీయతర విద్రుమస్తంభతతుల
బహుశిరోగృహముల భవనపాళికల
నాయుధోజ్జ్వలహస్తులైన రాక్షసులుఁ
బాయక యే ప్రొద్దు బలసియున్నట్టి
రావణు నగరు చేరఁగఁబోయి యచటఁ
గావలివారలఁగలయ శోధించి
పెక్కువాకిళ్లు నిర్భీతిమైఁగడచి
యక్కొల్వుకూటంబులన్నియు వెదకి
యంతఃపురముఁజేరనరుగునా [4]లోనఁ
గంతునిమామ సత్కళలకు సీమ
కలువలపైఁ బ్రేమ గల చందమామ
కలితబింబ లలామగతి నుదయించి
జలరాశిఁదేలించి జలజషండములఁ
గలవాసిఁదూలించి గబ్బిజక్కవల
విరహాగ్ని నలయించి వెడవింటివాని
వరకీర్తి వెలయించి వాడిన కలువ
మొత్తంబు నలరించి ముగ్ధజారిణుల
చిత్తంబు [5]దలరించి చిమ్మఁజీకటుల
పంతంబు[6]దఱిఁగించి పదనైన చంద్ర
కాంతంబు గరఁగించి ఘనచకోరముల
విందులఁదనియించి విటవిటీజనుల
పొందుల నెనయించి పూర్ణచంద్రికల
దిక్కులకెల్లను తెలివి [7]దెప్పించి
చుక్కలగమికాఁడు చూపట్టె మింటఁ
బావని వీడెల్లఁబరికింపవలసి
దేవతలెత్తిన దీపమో యనఁగ.

హనుమ రావణాంతఃపురము ప్రవేశించుట

నట్టిచందురుఁజూచి యంతరంగమునఁ
దొట్టినవేడ్క వాతూలనందనుఁడు
నంతఃపురంబెల్ల నరయుచు రత్న
కాంతిమంతము విశ్వకర్మనిర్మితముఁ
గామచారముఁ జిత్రకరకౌశలంబు
సోమార్కనిభమునై సురలోకవైరి
యా కుబేరునిఁదొల్లి యాజిలో గెల్చి
కైకొన్న మణిపుష్పకంబు నీక్షించి

1. గలగొన. 2.షట్కర్మ. 3.గణుతింపఁదగిన బంగరుకుట్టిమముల, గణనాధికోరు (గ్ర) విష్కంభసూత్రముల. 4వేళ 5.లడరించి, నెరియించి 6.దఱలించి. 7.దీపించి.

యా విమానంబులో నంగనామణులు
రావణు సౌఖ్యవారాశిఁదేలించి
పానాభిరతికేళిఁ బరవశలగుచు
మేనుదీగలు సోల మిసిమి పెందొడల
పస బయల్పడ నీవి బంధంబుల్ సడల
వసివాళ్లువాడిన వదనంబు లలరఁ
గమ్మనిట్టూర్పులు గ్రమ్మఁగెమ్మోవు
లెమ్మెలు గైవ్రాల నెలనవ్వు దేర
నరమోడ్పుఁగనుఁగవ లంగజకేళి
పరవశత్వముఁదెల్పఁబాదపద్మముల
నందెలు రొదలు సేయక యాశ్రయింపఁ
జందనతిలకముల్ శ్రమవారిఁగరఁగ
వేణీభరము [1]వీడ విరిదండలూడ
నాణిముత్తెపుఁబేరు లత్యంత కఠిన
వక్షోజపర్వతద్వయిఁజిక్కు వడఁగ
లక్షితాసవ మదాలసచిత్తలగుచుఁ
గటిసైకతంబులఁగచశైవలముల
స్ఫుటనాభిసరసుల భ్రూతరంగముల
స్తనచక్రముల విలోచన మీనతతులఁ
గనుపట్టి సుఖసుప్తి గైకొన్ననదుల
కైవడి నిద్రించు కామినీమణుల
నా వాయునందనుం డందంద చూచి
పరవధూమర్మముల్ పరికించుటకును
బురపురఁబొక్కుచుఁబుణ్యమానసుఁడు:
"స్వామికార్యార్థమై సతులమర్మంబు
లీ మాడ్కిఁగనుఁగొంటి; నింతియెకాని,
కానిచేతల వీరిఁగనుఁగొన్న వాఁడఁ
గా; నింతి నీ యింతిగమిలోన వెదక
వలెఁగాని మఱి పెఱవానిలో వెదక
వలనుగా."దనుచు భావమున నెన్నుచును
జప్పుడు గాకుండఁజనుచు ముందఱను
విప్పైన యొక రత్నవేదికమీఁదఁ
బువ్వుఁబాన్పున నిద్రపోయెడువాని
నవ్వాసవునిభోగ మడఁగించువాని
సంజకెంపులతోడి జలదంబువోలె
రంజితగంధాంగరాగంబువాని
నీటైన సెలయేళ్లనీలాద్రివోలెఁ
దేటముత్తెపుఁబేర్ల దీపించువాని
నైదుమస్తముల ఘోరాహులువోలెఁ
బ్రోది నంగుళిరమ్యభుజములవాని
జిలుఁగువెన్నెలతోడి చీకటివోలెఁ
జలువదుప్పటి మేన జతనొప్పువాని
వెడఁదఱొమ్మున నొప్పు వేల్పుటేనుంగు
కడిఁదికొమ్ములపోటు కైపులవానిఁ
గర్పూర మణిదీప కళిక లిర్వంక
నేర్పుమైఁగదలించునిట్టూర్పు వాని
మకుటకుండల దీప్తిమయ మూర్తివాని
సకలారి గర్వనిస్రావణుండైన
రావణుండను వాని రాక్షసాధిపుని
భావించి యాతనిపార్శ్వభాగముల
నడపంబు గిండియు నాలవట్టములుఁ
గడువేడ్కఁబట్టియుఁగరకంకణములు
రాయంగ వింజామరములు వేసియును
హాయిగాఁ బాడియు నాడియు వీణ

1. వీడి, జాఱ.

మీటియు మద్దెలల్ మృదుమార్గలీల
సూటి వాయించియు స్రుక్కి యొండొరులు
తమ సాధనంబులు దగఁగౌఁగిలించి
తమి నిద్రవోవు గంధర్వకామినుల
దేవకామినుల దైతేయకామినుల
భావించి యంత నా పరమపావనుఁడు
గగనమండలిఁ జంద్రకళయునుఁబోలె
మొగులుచెంత మెఱుంగుమొలకయుఁబోలె
నా రావణునిశయ్య నభినవయౌవ
నారూఢ[1]యౌ దేవతాంగనకరణి
నున్నమందోదరి నొయ్యనఁగాంచి
యన్నెలఁతుక సీతయని [2]నిశ్చయించి
'యవనిజ నేఁగంటి.'ననుచు నానంద
వివశుఁడై గంతులు వేయుచు నచటి
కంబముల్ వ్రాఁకుచుఁగలితవాలాగ్ర
చుంబనం బొనరించుచును నటించుచును
గాపేయ జాతివికారముల్ గొంత
సేపు సూపుచు[3]ఁదన చిత్తంబులోన
మఱి వివేకము పూని"మనుకులేశ్వరుని
తెఱవ పతివ్రతాతిలకంబు పరమ
పావని జనకభూపాలునిపుత్రి
దేవదేవుని రామదేవునిఁబాసి
రావణుఁగోరునే? రాగిల్లి మధువుఁ
ద్రావునే? యిట్టేల తన బుద్ధి భ్రమసె?
నానావిధంబుల నాకుఁజూచినను
దానవిగాని యీ తరలాక్షి సీత
గా"దని తెలిసి యక్కడ నుండ కవల
మేదుర పరికరామ్రేడి తామోద
మానితాసవరక్త మధుమాంసయుక్త
పానశాలా పరంపరలెల్లఁజూచి
గరుడోరగామర గంధర్వసిద్ధ
వరసతుల్ చెఱనున్న వాడలు వెదకి
నీడల నంతంత నిలిచి యేకాంత
మాడెడువారల నటు చేరఁబోయి
యా మాటలెల్లను నాలించి వినుచు
నా మారుతాత్మజుం డల్లన వచ్చి
"యిదినాకుఁజొరఁబోలు; నిదినాకుఁబోల
దిది నాకుఁజొరవచ్చు; నిది నాకు రాదు."
అనక లంకాపురమంతయు వెదకి
మనుజవేషముతోడి మగువ నెబ్బంగి
నెందునుఁబొడగాన కిచ్చలో వగలఁ
బొందుచు నటపోయి పుర[4]సమీపమునఁ

హనుమ రావణుని క్రీడారామముఁ బ్రవేశించుట

బసిఁడి [5]గోడలతోడ భాసిల్లు [6]చున్న
యసమానమైన యుద్యానంబుఁగాంచి
మెల్లన నటపోయి మెలఁగ వీక్షించి
యల్లనల్లనఁబ్రాఁకి యా[7]గోడలెక్కి
చందనపున్నాగ సహకారతరుల
మందారఖర్జూర మాతులుంగములఁ

1. యై. 2.తలపోసి. 3.నంతఁజి. 4.ములోపలను. 5.కోటలచేత. 6.పేర్మి- న. 7. కోట.

బనస పిప్పల నింబ పాటలీ వకుళ
ఘనసార [1]సౌవీరకర్ణికారముల
మల్లికామాలతీ మాధవీ లతల
సల్లకీ కురవక జంబీర తరులఁ
దాల తమాల హింతాల సాలముల
నాళికే రాశోక నాగవల్లరుల
నేడాకుటనఁటుల నేలాలవంగ
దాడిమీ నారంగ తక్కోలకములఁ
గదళికా కేతకీ క్రముక భూజములఁ
బదనైనగోస్తనీ ఫలగుళుచ్ఛములఁ
బరిపక్వ ఫలపుష్పపరిమళమిళిత
భరితమౌ వాయుసంపదల నింపెక్కి
కలకంఠశుక నీలకంఠ శారికలఁ
జెలువొంది యళులచేఁ జెలు వగ్గలించి
కమలాకరమ్ములఁగరము శోభిల్లి
కుముదసంఘములఁగొమరు దీపించి
శశికాంతవేదుల సన్నుతి కెక్కి
విశదచంద్రికలచే వేడ్క సొంపెక్కి
సికతా తలంబులచేఁజెన్ను మీఱి
సకలర్తువిహరణస్థానమై మిగుల
రమణమై నది చైత్రరథమును మించి
యమరేంద్రునందనోద్యానంబువోలె
నలరు రావణువినోదారామభూమిఁ
గలయంగఁగనుఁగొని కడుఁజోద్యమంది
యొప్పునా వనభూమి కొయ్యన డిగ్గి
చప్పుడు గాకుండఁజరణంబు లిడుచుఁ
గొలఁకులయందును గూలంబులందుఁ
బులినదేశములందుఁ బొదరిండ్లయందు
నుర్వీరుహములందు నోలంబులందు
నుర్వీతనూభవ నుడుగక వెదకి
యా వనమధ్యంబునందు రేవగలు
గావలియుండు రాక్షసకోటి కెపుడుఁ
దావలంబై మిన్ను తలదన్ను పొడవు
చే వెలుంగుచు మేరుశిఖరాళిఁగేరు
పసిఁడికుంభములచేఁ బసమీఱి వెలయు
పసిఁడికంబంబులఁబఱపు దీపించి
వరరత్న తోరణావళుల శోభిల్లి
యురుతరంబగుచున్న యొకమేడఁగాంచి
యా మేడలోపల నంతయు వెదకి
భూమిజఁ గానక బుద్ధిలో వగచి:

సీతఁగానమికి హనుమ దురపిల్లుట

"యినవంశవల్లభుఁడే[2]కతంబునను
మును నను రమ్మని ముదమొప్పఁబిలిచి
'జనకజఁ గనుఁగొనఁజాలుదు వీవ.'
యని చెప్పి నాచేతి కానవా లీయఁ
బనిపూని వచ్చితి బంటనై యేను.
గనుఁగొనలేనైతిఁ గమలాక్షి నెందు.
నీ దురాత్ముఁడు తన్ను నిటు దెచ్చుచోట
వేదనఁబ్రాణముల్ విడిచెనో యింతి?
యంబరంబున వేగ నరు[3]దేర భీతి
నంబుధిఁబడియెనో యసురచే తప్పి?

1. సౌవర్ణ . 2. కాంతమునను. 3. దెంచుచోట.

యిచ్చట దనుజుల నీక్షించి బెదరి
చచ్చెనో? విరహాగ్ని సమసెనో? లేక,
కమలాక్షి [1]యొరులకుఁగానరాకుండ
భ్రమపెట్టి మాయలు పన్నెనో వీఁడు?
ఒండు దేశంబుల నునిచెనో? కాక
దండించి చంపెనో తరళాక్షి నసుర?
యేమని మగుడుదు? నే మందుఁబోయి?
యేమిచేయుదు? నింక నిటమీఁద నేను
"వామాక్షిఁగానక వచ్చితి." ననిన
రాముఁడప్పుడె పాయుఁబ్రాణవాయువుల.
నన్నకై సౌమిత్రి యడఁగు; నీ వార్త
విన్నంత భరతుండు విడుచుఁబ్రాణముల;
నతనికై శత్రుఘ్నుఁ డఖిలబాంధవులు
హతులౌదు; రినవంశ [2]మంతయు సమయు;
నది[3]చూచి సుగ్రీవుఁ డా యంగదుండు
మొదలౌ కపులవంశములు నాశమొందుఁ
గాన వానప్ర[4]స్థుగతి మహాటవుల
నేను గాపుండుదు; నిదియుఁగాదేని,
సొద పేర్చుకొని యగ్ని సొత్తు; నొండేని
నుదధిలోఁబడి చత్తు నుసురాస దక్కి
యక్కట! సంపాతి యాడినమాట
నిక్కమ్ముగా నమ్మి నీరధి దాటి
యిచ్చటి కొంటిమై నే వచ్చుటెల్ల
నచ్చుగా వృథయయ్యె. నొఁగాక; యేమి?
త్రిదశులతోఁగూడఁ దెగువమైఁబేర్చి
త్రిదశేంద్రుఁబట్టి బాధింతు నొండేనిఁ;
జెలఁగుకీలలతోడ శిఖి నీటముంచి
యిలఁబ్రామి ప్రభలు మాయింతు
నొండేనిఁ;
గ్రందుగా జమునిఁగింకరులతోఁబట్టి
డెందంబు వగుల దండింతు నొండేనిఁ;
జలమొప్ప నిర్ఋతి రాక్షసులతోఁగూడఁ
బెలుకుఱఁబెలుచ నొప్పింతు నొండేని;
వారిరాసులతోడ వరుణుఁగారించి
ధీరత గెల్చి సాధింతు నొండేనిఁ;
గరువలి నయ్యేడుగాడ్పులఁబెనఁచి
కెరలి యందంద శిక్షింతు నొండేని;
నలిరేగి ధనదుఁ గిన్నరులతోఁబట్టి
చెలువేది కూల భర్జింతు నొండేని;
నెనయఁ సేనానితో నీశానుఁబట్టి
చెనసి యొండొండ నిర్జింతు నొండేనిఁ;
గుతలంబు గిరులతోఁగుమ్మరిసారె
[5]కృతిఁద్రిప్పిత్రిప్పి క్రక్కింతు నొండేని;
నీ లంక దైత్యుల నీ యబ్ధి ముంచి
లీలమైఁగలఁచి గాలింతు నొండేని;
నేనింత చేసిన నెల్ల దేవతలు
నానతులై వచ్చి యతివఁజూపెదరు.
కాకున్న రాఘవుల్ కరుణమైఁదారె
యీ కీడు వలదని యింక మాన్పెదరు.'

హనుమ సీతను గాంచుట

అని నిశ్చయముసేసి యా మేడశిఖర
మనిలనందనుఁడెక్కి యా సమీపమున
వాయువు నెండయు వడిఁజొర రాని
యా యశోకవనాంతరావనిలోన

1. నొ, న. 2. మంతట. 3. విని. 4. స్థ. 5. గతి.... యుక్కడఁతు.

నెలమిఁబొంపిరివోయి హేమవర్ణమున
విలసిల్లు శింశుపావృక్షంబు [1]క్రింద
వ్రతములఁగడుడస్సి వనటలఁగ్రుస్సి
యతిదుఃఖమునఁగుంది [2]యలఁతలఁగంది
విపులాశ్రువులఁదోఁగి విరహాగ్నిఁగ్రాఁగి
కపటవృత్తులఁజిక్కి కడుముట్ట స్రుక్కి
జీవంబుపై రోసి చెలువంబు[3]మాసి
యా విధి మది దూఱి యలసత మీఱి
చెక్కిటఁజెయి సేర్చి చింతల కోర్చి
దిక్కులేమిఁదలంచి ధృతి[4]దూర డించి
యినరశ్మి వాడిన యెలదీగవోలె
ఘనధూమయుత దీపకళికయుఁబోలె
జలదమాలికలోన శశిరేఖఁబోలె
బలుమంచు వొదివినపద్మినిఁబోలెఁ
జెలఁగుపిల్లులలోని చిలుకయుఁబోలెఁ
బులులలో నావునుఁబోలె దుర్వార
ఘోరరాక్షస వధూకోటిలో నున్న
నారీశిరోమణి నళినాయతాక్షి
మలినాంగి వేణీసమన్విత జఘనఁ
గలితభూషణజాల గద్గదకంఠి
(జనితోష్ణనిశ్వాస సతతోపవాస
జనకతనూజాత జగదేకమాతఁ)
బొడగని సీత గాఁబోలుఁబొమ్మనుచుఁ
గడుభక్తి రామలక్ష్మణులకు మ్రొక్కి
కడువేడ్క సురలను గడఁగి వేఁడుచును
నడరెడుముదమున నా మేడ డిగ్గి
మదినుబ్బి యంగుష్ఠమాత్రుఁడై కదిసి
పదిలుఁడై యా శింశుపావృక్షమెక్కి
బాలుఁడై యలవటపత్రంబునందు
వే లీలఁగ్రీడించు విష్ణుండువోలె
శాఖామృగేంద్రుండు జడిగొన్న [5]దాని
శాఖలలో డాఁగి చతురుఁడై నిలిచి
పావనచరితుఁ డా పద్మాయతాక్షి
భావించి భావించి పలుమాఱు చూచి:
"కడఁకతో ఋశ్యమూకమునందుఁగన్న
తొడవులు నీయున్న తొడవులుఁజూడ
నేక ప్రకారంబు; లీ పద్మగంధి
కాకుత్స్థుసతి సీత గాఁబోలు."ననుచు
మఱియునుఁబరికించి మారుతాత్మజుఁడు
నెఱసిన బుద్ధిమై నెలఁత నీక్షించి
శ్రీరాముఁడానతిచ్చిన ప్రకారమున
నా రమణీమణి యవయవ [6]శ్రేణిఁ
గర్ణభూషణమణికరకంకణములు
స్వర్ణాంబరంబును సరిఁబరికించి
వలవంతఁబడి వేఁగువారి చిహ్నములు
వలనొప్పఁగల పతివ్రతల చిహ్నములుఁ
జదు[7]రాంధ్రురగు మర్త్యసతుల చిహ్నములు
జెదరకన్నియుఁజూచి చింతించి మఱియుఁ
గొనకొని రాముఁబేర్కొని ప్రలాపింపఁ
గనుఁగొని మఱి సీతగా నిశ్చయించి
యా విన్ననగుమోము నా కృశాంగంబు
నా విరిసినవేణి నా యున్న యునికి
నా దురవస్థయు నా విలాపంబు
నా దైన్యమును జూచి యాత్మలో వగచి

1. నీడ. 2. యాత్మలో. 3. ఁబాసి. 4. దీర. 5. మ్రాని. 6. శ్రీలు. 7. రుగల్గిన.

"చంద్రునిఁబాసిన చంద్రికరీతిఁ
జంద్రాస్య యా రామచంద్రునిఁబాసి
యుండునే? యీ యింతి నొగిఁబాసి
రాముఁ
డుండునే? యిదిసోద్య మూహించిచూడఁ
గులశీల దాక్షిణ్యగుణవయోధర్మ
లలితరూపము లొక్క లాగౌటఁజేసి
యా రామవిభున కీ యంగనామణియు
నీ రామ కా రామనృపతియుఁదగును.
ఈ కాంతకై కాదె యినకులేశ్వరుఁడు
శ్రీకంఠు విలుద్రుంచెఁ జెఱకు చందమున!
నాకులంబునఁజెంద నడరి యా కపట
కాకంబు శిక్షించెఁ గడిమి వాటించి;
తొలుతఁబట్టినయంతఁద్రుంచె విరాధు;
నలిఁగోసె నా శూర్పణఖముక్కు సెవులు;
ఖరదూషణాది రాక్షసుల ఖండించె;
మరణంబు నొందించె మారీచు నీచు;
వాలి నొక్కమ్మున వధియించెఁ; గపుల
నాలుగుదిశల కున్నతశక్తిఁ బనిచె.
వారిలోపల బలవంతుండ ననుచు
నారూఢగతి నంగదాదులఁగూడి
ఘనపుణ్యనిధియైన కాకుత్స్థునెదురఁ
బనిపూని వచ్చితిఁబంతంబు మెఱసి;
నా పుణ్యవశమున నా కోరినట్ల
యీ పుణ్య [1]సతిఁగంటి నిచ్చోట వచ్చి;
దారుణాసుర వధూతతినట్టనడుమఁ
గారణాకృతిఁజిక్కి కలఁగు నీ సతికి
నెబ్బంగిఁజూపుదు నింక నారూప?
మెబ్బంగి భాషింతు నీ యింతితోడ?
నెబ్బంగి నూరార్తు నీ పుణ్యసాధ్వి?
నెబ్బంగి నిబ్బంగు లెఱిఁగింతు[2]ఁబతికి?"

రావణుఁడు సీతయొద్దఁబ్రలాపించుట

నని యిట్లు చింతింప నంత రావణుఁడు
జనకజఁ జింతించి సంతాప మంది
వేఁకువజామున వేగ మేల్కాంచి
తేఁకువ మనసిజాధీన చిత్తమున
దివ్యమాల్యంబులు దెఱఁగొప్ప ముడిచి
దివ్యగంధంబులు దెఱఁగొప్పఁబూసి
దివ్యాంబరంబులు దెఱఁగొప్పఁగట్టి
దివ్యభూషణములు దెఱఁగొప్పఁబెట్టి
తన కిరీటప్రభాతతు లెందుఁబర్వ
ఘనచంద్రహాస సంకలితుఁడై మెఱసి,
కరమణికంకణ క్వణనముల్ మొరయ
సరస నచ్చరలు వింజామర లిడఁగ,
ఘనకుచ [3]హారముల్ గ్రాల గంధర్వ
వనితాజనము లాలవట్టముల్ పట్ట,
గొడుగులు ధరియించి కుచమూలరుచులు
నడయాడుచుండఁగిన్నరసతుల్ గొలువ,
బాహు[4]పార్శ్వంబులు పరగంగ [5]హస్త
వాహికలై యక్షవనితలు నడవఁ,
బరిమళోదక పానపాత్రముల్ వట్టి
గరుడకామిను లిరుగడల నేతేర,

1. వతి. 2.సతికి. 3.భా. 4.పాశంబులు. 5.ఁజాచి.

నెడనెడ సందడి నెడగల్గ జడిసి
కడఁగి ముందఱ నాగకన్యలు నడవ,
విద్యాధరస్త్రీలు వీణాది వాద్య
హృద్యసంగీతంబు లింపుగాఁబాడఁ,
దన గుణోన్నతు[1]లకుఁదగ సిద్ధసాధ్య
వనితలు సేరి కైవారముల్ సేయ,
బాగొప్ప వరఖడ్గపాణులై కదిసి
రాగిల్లి వెనుక రా రాక్షసస్త్రీలు,
కలగొని కరదీపికా సహస్రములు
వెలుఁగ మందోదరి వేడ్కఁదోడ్కొనుచు
మెఱుఁగులు [2]వెనుకొను మేఘంబువోలె
మఱియును [3]గలసతుల్ మలసి తన్గొలువ,
నురుపాదహతి[4]కోడి యుర్వి గంపింపఁ
బరిహాసరవము లంబరవీథి నిండ,
మంజీర మేఖలా మణిభూషణాది
శింజితంబులు విందుసేయ వీనులకు,
నా యశోకారామ మపుడు సొత్తెంచి
వాయుసూనుఁడు దన్ను వాంఛతోఁజూడ
నిద్రావశేష ఘూర్ణిత దృష్టితోడ
భద్రకేయూరాంక బాహులతోడ
వసుధపై జీరాడు వలెవాటుతోడ
వసివాళ్లు వాడిన వదనంబుతోడ
ఘనతరభీషణాకారంబుతోడ
జనకజముందటఁజనుదెంచి నిలిచె.
నిలిచిన[5]ఁగనుఁగొని నివ్వెఱఁగంది
తలఁ[6]పులో రఘురాముఁ[7]దప్పక నిలిపి
యూరుల నుదరంబు నురుకుచద్వయముఁ
జారుహస్తంబులఁజక్కఁగా [8]మాటి
పులిఁగన్న లేడినిబోలెఁ జిత్తమునఁ
గలఁగుచు [9]నున్నట్టి కల్యాణిఁజూచి
వనితలలోన దుర్వారగర్వమునఁ
దను దైవమాడింపఁ దగవేది పలికె:
"నింతి! నీ[10]తనుమధ్యమిట దాఁచనేల?
కాంత! నీ నెమ్మోముగైర్వాలనేల?
వెడవింటివానికి వెఱచిన నన్నుఁ
గడకంట నిఁకనైనఁగావు మో యబల!
బలిమినైననుఁబట్టి పరకాంతఁబొందఁ
దలఁచుట [11]తమ జాతిధర్మమో యబల!
యైన నీ యానతి యరసి యున్నాఁడఁ;
గాన నా మాటలు గైకొని వినుము.
ఈ రూపమున నుండ నేమికారణము?
'దారుణాటవి దాటి తమ్ముఁడుఁదాను
వనిత! రాముఁడు వచ్చి వనధి బంధించి
ననిచిన కడమిమై నన్ను సాధించి
గొనకొన్న వేడ్కఁ దోఁకొనిపోవు నిన్ను
నని విచారించెద'వాత్మలో నీవు.
అమరేంద్ర యమ వరుణాదులకైన
సమరంబులో నన్ను సాధింప రాదు.
ఈ బేలతన మేల? యిందీవరాక్షి!
నా బాహుశక్తికి నరులెంత వార?
లడవుల [12]ఁగొండల ననదలై తిరిగి
యిడుమలఁబడుచున్న హీనమానవుని

1.లొగి. 2.గలనీల, పొదిగొన్న. 3.గుల. 4.నోలి నుర్వి. 5.భీతిల్లి. 6.ఁకుచు. 7.దలఁపులో. 8.ఁగ్రమ్మి. 9.నట్లున్న. 10.సౌందర్య. 11.మజ్జాతి. 12.నాకులు నలములు నమలి.

పొందేల కోరెదు? పొలఁతి! నన్బొంది
పొంద నొల్లవె రాజ్యభోగంబు లకట!
యనిమిషాధిపుఁడైన నంతకుఁడైన
విను, జలాధిపుఁడైన విత్తేశుఁడైన
ననలనైరృతివాయుహరులునునైనఁ
జనుదెంచి నా లంక సాధింపలేరు.
లంక మానవులకు లక్షింపఁదరమె?
యింక నెక్కడిరాముఁ? డిం దెట్లువచ్చు?
వచ్చి లంకాపురవర మెట్లు చొచ్చుఁ?
జొచ్చి నన్నెబ్బంగి స్రుక్కక యెదురు?
నెదిరి [1]నాతోఁబోర నెబ్బంగిఁగదియుఁ?
గదిసి నా సత్త్వమేగతి [2]సైఁపఁజాలుఁ?
జాలుట యెందాఁక సమకూరఁబోలుఁ?
బోల వీ మాటలు [3]పోవిడు మింక."
నని యిట్లు పలుమాఱు నఱిమి రావణుఁడు
వినరాని పలుకులు వెస దూఱి పలుకఁ
గడునల్గి గద్గదకంఠంబుతోడఁ
బుడుకఁద్రుంచి"యవశ్యముగ రాముచేతఁ
జెడుదు వీ."వని చాటిచెప్పినరీతిఁ
బడఁతుక దృణము చేపట్టి యిట్లనియెఁ:

సీత రావణు దూఱుట

"బాపాత్మ! నీవు నా పతి డాఁగురించి
నీ పురి లంకలోనికి నన్నుఁదెచ్చి
యిది యొక్క కడిమిగా నేల గర్వించె?
దిది యొక్క మేలుగా నేల[4]ప్రేలెదవు?
పరవధూరతిఁగోరు పాపాత్ముకులము
సిరియును నాయువుఁజెడు; నటుగాన
తగవును ధర్మంబుఁదలపోసి నన్ను
మగుడ రామునకిమ్ము మనఁగోరెదేని?
కాదని దుర్బుద్ధి గైకొంటివేని?
కోదండదీక్షాదిగురు [5]నిచే రామ
జననాథుచే నీవు సచ్చుట నిజము.
'వనవాసకృశుఁడు కేవలదుర్బలుండు
ననద రాజ్యవిహీనుఁడసహాయుఁడతఁడు
మనుజమాత్రుఁ'డటంచు మది నెన్నవలదు;
దండకాటవిఁజతుర్దశ సహస్రోగ్ర
చండరాక్షసకోటిఁజంపఁడె తొల్లి?
దండధరోద్దండ దండంబు నొడిచి
చండాంశుకిరణోగ్ర సంరంభ మడఁచి
గణనాపరంపరల్ గడచి యందంద
రణభీషణములైన రాముబాణములు
పరువడి నీ లంకపైఁ బాఱునాఁడు
తరమిడి నీ యురస్థలిఁ గాఁడునాఁడు
రావణ! నీ లావు రఘురాములావు
నీవె చూచెదుగాక! నేఁడేల చెప్ప?
నెండతోఁబ్రాలేయ మెదిరినయట్లు
కొండతోఁదగరు డీకొనిన చందమున
మదహస్తితో దోమ మార్కొన్నకరణి
నుదధితోఁ గాల్వ మొండొడ్డినపగిదిఁ
దర మెఱుంగక రామధరణీశుతోడ
దొరసిన భస్మమై త్రుంగెదుగాక!

1. నన్ బొడగని యె. 2.నోర్వఁ. 3.పొలఁతి పోవిడువు- మని. 4.తూలెదవు. 5.ఁడైన.

యేమిటి కీ గర్వ? మినకులాధిపుఁడు
ఈ మహి నిన్నేల యిట్లుండనిచ్చు?"
ననిన రావణుఁడు మహారోషమెత్తి
జనకజఁజూచి యచ్చలముతో ననియెఁ:
"బరమేష్ఠిఁదపమునఁబరగ మెప్పించి
వరశక్తి నతనిచే వరములు గాంచి
సురపతి మొదలుగా సురల నోడించి
గరళకంధరుతోడఁ గైలాస మెత్తి
కడిమిమై నూర్ధ్వలోకములు సాధించి
వడిఁబేర్చి పాతాళ వాసుల నోర్చి
సకలోన్నతుండనై సడిసన్న నన్ను
వెకలియై తమ తండ్రి వెడలంగఁద్రోవ
వికృతాంగుఁడై తపోవృత్తిమై నున్న
యొక పేదమానవుఁడోపునే చెనక?"
నని రాము నిందింప నందంద పొగిలి
మనమున నొగిలి యుమ్మలికంబు మిగిలి
ఘనశోక గద్గదకంఠయై యప్పు
డినకులాధిపుదేవి యెలుఁగెత్తి యేడ్చె.
ధృతిదూలి నల్గడ దేవగంధర్వ
సతులెల్ల నేడ్చిరి జానకిఁజూచి.
రావణుగర్వంబు రమణిశోకంబు
భావించి కోపతాపంబులు నిగుడ
ననిల తనూభవుఁడప్పు డా దుష్ట
దనుజుపై లంఘింపఁదలపోసి చూచి:
"బిరుదనై వీనిఁజంపితినేని పతికి
ధరణిజసేమంబు దగఁజెప్పఁగలను.
అమరారిచేత నా యలవెల్లఁబొలిసి
సమరంబులోపలఁ జచ్చితినేని
లంకదిక్కెఱుఁగక, లలన నెవ్వగల
నింకుచు నిందున్కి యెఱుఁగఁజొప్పడక,
యేను జచ్చుటయును నేర్పడ వినక,
భానుకులాగ్రణి ప్రాణముల్ విడుచు.
నింతచేసినచేఁత లేమియుఁగాక
యంతయుఁజెడిపోవు నధిపుకార్యంబు.
అనిసేయ నిది సమయము గాదు నాకు.
నని ధీరుఁడై యుండె నా మ్రానిమీఁద.
మఱియు రావణుఁడు గామంబు గ్రోధంబు
వెఱపును నొఱపును వెరవును గదుర
నాడిన మాటల కన్నిటి కాత్మ
నోడక యతినిష్ఠురోగ్రవాక్యములు
వనితలందఱు విన వసుధాతనూజ
తనుదూఱఁబల్కిన దనుజేశుఁడంతఁ
గుటిలభావమున భ్రూకుటిలసన్నిటల
చటులరక్తాక్షుఁడై జాజ్వల్యమాన
లోల కీలాభీల లోకసంహార
కాలాగ్నిరీతి నాగ్రహమున మండి,
ఘోరహుంకారుఁడై క్రూరుఁడై నీతి
దూరుఁడై యా సతిఁ దొడరి భర్జింప

మందోదరి రావణునకు హితోపదేశము చేయుట

ధన్య[1]మందోదరి తగఁజేరి:"యిట్టి
యన్యాయ మేటికి? నబల యీ సీత
యభిమానవతి మానవాంగన; దీని
కభిలాషపడి యింత యలయంగ నేల?

1. ధాన్యమాలిని యని, సంస్కృత, భాస్కరరామాయణములు.

నీ యంతిపురమున నెలఁతలలోన
నీ యింతి చింతింప నెవ్వరిఁబోలు?
ననుఁగూడి క్రీడింపు నాథ! యీ చేఁత
నినువంటివానికి నీతిగా."దనినఁ
గడు సిగ్గువడి చాలఁగలుషించి సీత
కడ నున్న దుష్టరాక్షసవధూజనుల
నతిదీర్ఘతనుల భయంకరాకృతుల
సతత నిష్ఠురవాక్య సమరకర్కశల
వినత నయోముఖి వికట హయాస్య
యనుదాని హరిజట యనుదానిఁద్రిజటఁ
బ్రఘు[1]న మహోదరిఁబాటించి పిలిచి
లఘువృత్తిఁ[2] బలికె నిర్లజ్జుఁడై [3]నిలిచి:
"ప్రియనయోక్తులనైన బెదరించియైన
భయద చేష్టలనైన బాధించియైన
మాసద్వయంబున మగువ నా సొమ్ము
చేసి తెం; [4]డటు మీరు సేయలేకున్న,
నంతటిమీఁద నీ యబ్జాక్షిఁజంపి
యింతలింతలుకండ లిందఱుఁదినుఁడు."
అని యశోకారామ మప్పుడు వెడలి
తన నగరికిఁబోయె దనుజవల్లభుఁడు.

దానవాంగనలు సీతను బాధించుట

అపుడు జానకి దానవాంగనలెల్లఁ
గృపమాలి తమతమకృతకవాక్యముల
బోధించి'రావణుఁబొందు మీ.'వనుచు
బాధించు తఱి శూలపాణియై యొక్క
రక్కసి బెదరించు:"రాముఁడీలంక
దిక్కుసూడఁగలేఁడు; తెఱవ! యా
యాస
విడు."మంచు నొకయింతి వెడమతిఁ
బల్కు
"నిడుమలఁబడియుండ నేల నీ కిట్లు?
వరియింపు దానవేశ్వరునిఁ;గాదేని
పొరిగొందు."నని యొక్కపొలఁతి[5]
మార్మలయుఁ.
"దెండు ఖడ్గము; తల తెగఁగొట్టి దీని
కండలు కమ్మఁగాఁగల్లుతో నద్ది
చవిచూత"మని యొక్కజంత[6]భర్జించు
"నవు నవునిటు సేయుఁ"డని యోర్తువదరు

సీత పనవుట

నీ రీతి బెదరింప నిందీవరాక్షి
ధారుణీతనయ గొదలమంది కుంది
కన్నీరు దొరుగ గద్గదకంఠయగుచుఁ
దన్నుఁగారించు దైత్యస్త్రీలకనియెఁ:
"దలఁప మానవులకు దానవులకును
గలుగునే దాంపత్యగౌరవశ్రీలు?
ఇందఱు దుర్భాష లిట్లాడఁదగునె?
చందురుఁబాయని చంద్రికరీతి,
భానునిఁబాయని ప్రభయునుబోలె,
నేను శ్రీరాముని నెడఁబాయఁజాల.
నా నృపాలుఁడు దీనుఁడైనను రాజ్య
హీనుఁడైనను నాకు నిష్టదైవంబు.

1. స, ట 2.జూచి 3. పలికె, ఁబ్రి 4. డటుమీఁదఁజేయరాకున్న 5.భర్జించు.
6. మార్మలయు.

జలధికన్యక రీతి శర్వాణి భాతిఁ
బలుకుఁదొయ్యలిమాడ్కిఁ బౌలోమిచూడ్కి
రోహిణిసరణి నరుంధతి కరణి
స్వాహాంగనగతిని సావిత్రిమతిని
రతిచందమునఁబతివ్రతనిష్ఠఁబొదలి
పతియైనరఘురాము భజియించుదానఁ
జంపినఁజంపుఁడు; శాతాసి శిరముఁ
ద్రెంపినఁద్రెంపుఁడు; ధృతి రాముఁగాని
యితరుని నేనొల్ల; నిటువంటికల్ల
మతములు నేఁజెల్ల, మానుఁడిం"కనిన
మండుచు మిగుల నా మాటకు వారు
గండక్రొవ్వునఁబెక్కు గతులఁగారింప
ధూళి ధూసరితయై తూలి లోఁదారి
నీలాహిఁబోలిన నెఱివేణి చెదర
నేలపైఁబడి వేఁడినిట్టూర్పు నిగుడ
'హా లక్ష్మణా'!యంచు 'హా రామ'!యనుచు
'హా యత్త కౌసల్య'! యనుచు నెల్గెత్తి
యా యుత్తమాంగన[1]యనదయై యేడ్చె.

త్రిజటా స్వప్న వృత్తాంతము

నంత నా త్రిజటయు నవనీతనూజ
సంతాప మటు చూడఁజాలక తొలఁగి
నెలకొని యొకచోట నిద్రించి లేచి
కలగని రాక్షసకాంతలఁ జూచి:
"యొక కల గంటినే నో యింతులార!
ప్రకటించి చెప్పెదఁబాటించి వినుఁడు:
రాముఁడేనుఁగునెక్కి రాఁజూడఁ గంటి;
సౌమిత్రి భృత్యుఁడై చనుదేరఁ గంటి;
నా మహాగజముపై నవనివల్లభుఁడు
గోమలి నెక్కించుకొని పోవఁ గంటిఁ;
బట్టాభిషిక్తుఁడై బ్రహ్మాదిసురలు
గట్టిగాఁగొల్వ రాఘవుఁడుండఁ గంటిఁ;
గమనీయమగు పుష్పకముమీఁద నుండి
బ్రమసి రావణుఁడుర్విపైఁ గూలఁ గంటి;
గూలినరావణుఁగ్రూ[2]రాసి నొకతె
నీలాంబర[3]ముతోడ నెఱిఁజేరఁగంటిఁ;
జేరి రావణుతలల్ చెలువే [4]ది కూల్చి
భూరిగార్దభములఁబూనిన రథము
నం దుగ్రముగ వైచి యామ్యదిక్కునకుఁ
గొందల[5]పడ నీడ్చికొని పోవఁగంటి;
గురుతరోష్ట్రము నెక్కి కుంభకర్ణుండు
తిరమేది దక్షిణదిశ కేఁగఁగంటి;
దనరారుతోరణతతులతోఁగూడ
వనధిలోపల లంక వడిఁగూలఁగంటి;
దైలధారలఁదోఁగి దానవులెల్ల
నేల నూరక పడి నిద్రింపఁగంటి;
ధవళాతపత్రియై దంతిపై నెక్కి
సవినయుఁడై విభీషణుఁ డుండఁగంటి.
రావణుమరణంబు రఘురాముజయము
నే విధంబున సిద్ధ మిటమీఁద నింక.
నటుగాన మీర లీ యవనీతనూజఁ
బటుదుష్టభాషల భర్జింప వలదు.

1. యార్తియై నే . 2.రత. 3. ంబులునెఱిఁగట్టియపుడు. 4.దఁగూ. 5.పడి యెత్తి.

తొలఁగిపొం"డనవుడుఁ దొలఁగి నిద్రించి
[1]రలసి రాక్షసకాంత[2]లందఱు నంత.
నా సమయంబున నవనీతనూజ
గాసిల్లి భయశోక కంపిత యగుచుఁ
దన్ను రెన్నెల్లకు దయమాలి చంపు
మన్న రావణుమాట [3]లందంద తలఁచి
శోకంబు గ్రమ్మ నశోకంబుకొమ్మ
నా కొమ్మ యూఁతగా నటు లేచి నిలిచి
లోలత నడవులలో నొంటిఁబడిన
బాలికయును బోలెఁబలవింపఁదొడఁగె.
"నక్కటా! దైవంబ! యదయత నన్ను
నిక్కడ చెఱఁబెట్టి యిటు లేఁచఁదగునె?
'ఖలదైత్యుచేఁ జావఁగలవు నీ.'వనుచు
నలినసూతి లిఖించినాఁడొ? నా నొస[4]టఁ;
గాకున్న మఱి దండకావనంబునకుఁ
గాకుత్స్థకులుఁడు రాఁ గారణంబేమి?
పైఁడి మృగంబు నన్ భ్రమియింప నేల?
వీఁడిట్టుచెఱవట్టి [5]వెతఁబెట్టనేల?
నాకేమి చింతింప? నా కూర్మివిభుఁడు
రాకేందువదనుండు రామచంద్రుండు
లోకరక్షణకలాలోలమానసుఁడు
నాకుఁగా ఘోరకాంతారమధ్యమున
సౌమిత్రియును దానుఁజాలిమైఁదూలి
యేమి గాఁగలవాఁడొ; యెట్లున్న వాఁడొ?
యెన్న[6]ఁడు ఘనశౌర్యుఁడిటకెత్తివచ్చు?
నిన్నీచదైత్యుని నెన్నఁడుక్కడఁచుఁ
దుది నన్నునెన్నఁడు దోడ్కొనిపోవు?
నిదియెన్నఁటికిఁగూడు? నిదియెట్లుపొసఁగు
నీ దురాత్మకుచేత నిట చచ్చుకంటె
[7]నాదిఁజచ్చెద నన్న నట విషంబైన
వాలిన దయనిచ్చు వారిందులేరు
హా లక్ష్మణాగ్రజ! హా ధర్మనిరత!
నీకైనయేకపత్నీత్వంబు నేఁడు
చీకాకుపడ హత్యచేఁజత్తు." ననుచుఁ
గెరలిన తన దీర్ఘ కేశపాశముల
నురి వెట్టికొని చావ నూహించి నంత
నా లోన నెడమకన్నదరె నా సతికి
[8]వాలు మీనులచేత వనజంబువోలె.
వలపుఁదెమ్మెరలచే వనలతవోలెఁ
బొలఁతికి మఱి వామభుజమును నదరె.
నయ్యెడ మదహస్తి హస్తంబువోలెఁ
దొయ్యలి డాఁపలి తొడయును నదరె.
ఘోర రాహువిముక్త కువలయహితుని
తీరున ముఖచంద్రదీప్తు లింపెసగె.
శుభసూచకంబు లీ చొప్పున నొదవ
నిభరాజగమన యయ్యెడఁదెంపుమాని
జనకుని శ్రీరామచంద్రుని నతని
యనుజుల నత్తల నట తలంచుచును

1. యలసి. 2.లందఱున్నంత, లందఱుఁబోవ, లంతంతనరుగ. 3.లాత్మఁజింతించి. 4.లఁ 5.వెఱపింప. 6.దారఘురాముఁ. 7.ఁజేఁదుమ్రింగుటమేలు చేఁదునునాకు. 8. వాలగుమీనుచే.

దనుజులచేతి బాధలఁజాల నలసి
తన దిక్కులేమికిఁ దరలాక్షి వగవ
సుదతిచిత్తములోని శోకంబు మాన్ప
నిది నాకుఁదఱియని యిచ్చఁజింతించి

హనుమ రాఘవుల వృత్తాంతము సీతకెఱిఁగించుట

రవికులక్రమమును రాముపౌరుషము
వివిధభంగుల వేడ్క వినుతిసేయుచును
మ్రానిమీఁదనె యుండి మారుతాత్మజుఁడు
"వానరభాష గీర్వాణభాషయును
నీ నాతి యెఱుఁగునో యెఱుఁగదో!"యనుచు
మానవభాషల మగువ కిట్లనియె:
"నో మహీనందన! యో పుణ్యసాధ్వి!
యీ మెయి శోకింప[1]నేటికి నీకు?
మగువ! నీ విభుఁడు సేమమున నున్నాఁడు!
జగదేకపతి రామజనపాలకుండు
వనధి బంధించి రావణు సంహరించి
నినుఁ[2]గొనిపోయెడు; నిక్క మీ పల్కు.
సహజన్ముఁడైన లక్ష్మణుఁడు తన్గొల్వ
మహనీయమహిమతో మాల్యవంతమున
నున్నాఁడు కపిసేన లొగి ననేకములు
తన్నర్థి[3]సేవింప దశరథాత్మజుఁడు."
అనవుడు"నిది యొక్కయశరీరవాణి"
యని శింశుపావృక్ష మవనిజ సూడఁ
[4]బ్రన్ననినీలాభ్ర[5]పటలంబులోని
క్రున్నెలవోలె మెఱుంగునుబోలె
సన్నమై యా మ్రానిశాఖల[6]నడుమ
నున్నమర్కటరూప మొయ్యనఁగాంచి
"కలలోనఁబ్లవగంబుఁ[7]గంటి నే."ననుచుఁ
గలఁగి"యా కల కీడు కాకుత్స్థజులకుఁ
గాకుండుగా!"కంచు ఘనుల దేవతలఁ
బాకశాసన బృహస్పతి వీతిహోత్ర
లోకేశ్వరులను మేల్కొని భక్తితోడ
నా కాంత గొనియాడి యట తెలివొంది
('తలఁగక వేమఱుఁదలఁచినయట్టి
తలఁపును బేర్కొని తన విన్నయదియుఁ
"గల యౌను; నిద్ర రాఘవుఁగాని మదిని
దలఁపను మఱియొండు; ధన్యశ్రీరాము
ననఘుని మత్ప్రియు నహిమాంశువంశు
వినుతవర్తనుఁబాసి విరహాగ్నిఁగ్రాఁగి;)
కంటకాసురకోటి గారించుకతనఁ
గంటికి నిదుర నేఁగాన రేవగలుఁ;
గాన నిద్దురలేని కల యెందుఁగలదు?
పూని యింకొకసారి పోలంగఁజూతు."
నని తన వదనాబ్జ మల్లన నెత్తి
హనుమంతు మఱియును నందంద చూచి:
"యెందుండివచ్చెనో యీ మ్రానిమీఁది
కెందునుఁగడుఁజిత్ర మిది యొక్కకోఁతి!
చెలువొప్ప నరుఁడు భాషించుచందమున
నలినాప్తకులుఁ[8]డు నానాథు సేమంబు

1. నేమి కారణము. 2.దోఁడుకొనిపోవు. 3.తోఁగొల్వ. 4.సన్నుత. 5.జాలంబు. 6.మీఁద. 7.గాంచితి. 8. డైననాథు.

నలవడఁదెలుపుచు నమృతంబులొలుకఁ
బలుమాఱుఁబ్రియమునఁబలుకుచున్నదియు.
వానరజాతి కీ వార్తలు గలవె?
నానావిధంబుల నాకుఁజింతింపఁ
[1]గడఁగిరాక్షసమాయగాఁబోలు."ననుచుఁ
బడఁతియూరకయుండెఁబ్రతిభాషలుడిగి.

అంగుళీయక ప్రదానము

యనిలనందనుఁడంత నవనీతనూజ
మనమునఁదన్ను నమ్మమిఁ[2]జాలనెఱిఁగి
యా[3]తరువటు డిగ్గి యతిభక్తియుక్తి
నాతికి దండప్రణామముల్ సేసి
కరములు మోడ్చి:"యోకల్యాణి! నమ్ము;
పరికింపు మేను నీ పతి కూర్చుబంట;
జనపతి నీకు విశ్వాసంబు పుట్టు
నని యిచ్చి పుత్తెంచె నంగుళీయకము."
ననిచూపి[4] మ్రొక్కిన నవనీతనూజ
హనుమంతుఁగనుఁగొని యతనికిట్లనియె.
"నడరెడుదనుజమాయల[5]ననుగలము
నుడుకులఁబడి వేఁగుచుండుదుఁగాన
యనఘాత్మ! రఘురామునంగుళీయకముఁ
గనియు విశ్వాసంబు గలుగదు నాకు.
నీ వెవ్వఁడవు? మఱినీకుఁబేరేమి?
భూవరునకు నీకుఁబొందెటుగలిగె?
నినకులాధిపురూప మెట్టిది? యతని
యనుజుండు సౌమిత్రి యతఁడెట్టివాఁడు?
కాకుత్స్థుఁడిప్పుడెక్కడ నున్నవాఁడు?
నీకు నేమని చెప్పి నిన్నుఁబుత్తెంచె.
నే చందమున వచ్చి తీ వార్థి దాటి
నా చిత్తమూఱడ నాతోడఁజెప్పు?"
మని యొప్ప నడిగిన యవనినందనకు
హనుమంతుఁడంతయు నట చెప్పఁదొడఁగె:
"వనజాక్షి! వాయుదేవర వరంబడిగి
ఘనుఁడు కేసరియను కపికులాగ్రణికి
ననుఁబుత్రుగా నంజనాదేవి గనియె.
హనుమంతుఁడనుపేర నమరినవాఁడ;
వసుధ సుగ్రీవుఁడన్వానరేంద్రునకు
నసమానమతి మంత్రినై[6]మెలంగుదును
ఆతని రాజ్యంబు నాతని పత్ని
నాతనియగ్రజుండగు వాలి గొన్న
మదమేది నలువురుమంత్రులుఁదాను
నదిమొదల్ ఋష్యమూకాద్రిపై నుండఁ
బటుసత్త్వమున[7]వచ్చి పంక్తికంధరుఁడు
కుటిలుఁడై నిన్నెత్తుకొని పోవుచుండ
నొదవిన [8]యాక్రోశ మూరక వినుచు
సుదతి! నిన్దలలెత్తి చూచుచుండితిమి
నెలఁత! యప్పుడు మమ్ము నీవును జూచి
తొలఁగక [9]నీ మేనితొడవులఁబుచ్చి
నీ వస్త్రమునఁగట్టి నేలవైచుటయు
నా వేళ సుగ్రీవుఁడవి యెత్తి దాఁచె

1. గడిఁది. 2.జూచి యె. 3. తర్వు(రు)డిగివచ్చి. 4. చెప్పిన నమ్మహీపుత్రి. 5.యనేకముల - యు. 6.పనుల్ నడతునా. 7.ఁబేర్చి. 8. నీ శోక. 9. నీవు నీ.

నచ్చుగా రఘురాముఁడట నిన్ను వెదక
వచ్చి పంపాసరోవర తీర భూమిఁ
దానుఁదమ్ముఁడు నున్న తఱిఁజూచి యర్క
సూనుండు వారలఁజూచి రమ్మనిన
నే నేఁగి[1]యంతయు నెఱిఁగి యేతెంచి
భానుజు రామభూపతిఁగానుపింప
నన్నరనాథున కర్కనందనుఁడు
కన్నసొమ్ములు సూపి కడుభక్తి మ్రొక్క
నా తొడవులఁజూచి హర్షించి రాముఁ
డాతని నిజశత్రుఁడగు వాలిఁజంపి
యుపకారశీలుఁడై యొప్పు సుగ్రీవుఁ
గపిరాజ్యపదమునఁగరమర్థి నిలిపె.
నతిభక్తి సుగ్రీవుఁడంత రాఘవునిఁ
బతియుఁగా నిజభృత్యభావంబు మోచి
యక్షీణబలధన్యులైన వానరుల
లక్షయు రెండేసి లక్షలుఁగూర్చి:
"[2]గర్వులౌదైత్యుల కటకంబులరసి
యుర్వీతనూభవ యున్నచో టెఱిఁగి
మసలక నెలలోన మగుడి రం."డనిన
నసమునఁగపులేఁగి రన్ని దిక్కులకుఁ.
బటుశక్తి దక్షిణభాగంబు వెదక
నిట యంగదుఁడు మొదలేము గొందఱము
చనుదెంచి పెక్కు దేశంబులు వెదకి
నినుఁ గాననేరక నివ్వెఱఁగంది
శోకింప నరుణునిసుతుఁడు సంపాతి
మాకు లంకాపురిమార్గంబు సూపెఁ.

జూపుటయును నిన్నుఁజూడ నర్థించి
యేపునఁబఱతెంచి యే నబ్ధి దాటి
మఱినేఁడు సూర్యాస్తమయమున నితరు
లెఱుఁగకుండఁగ వచ్చి యీ లంక సొచ్చి
విలసిల్లు నా మహావేషంబు దాఁచి
సొలవక నిన్నెల్లచోటుల వెదకి
యెందును[3]గానక యిట కేఁగుదెంచి
యిందు నిన్దర్శించి యేర్పడఁజూచి
రవికులాధిపుఁడైన రామునిదేవి
యవునొకో కాదొకో యని విచారించి
సృష్టీశుచే విన్న చిహ్నంబులెల్ల
దృష్టించి పిదప సందేహంబు వాసి
వల[4]నేది యిప్పుడు వచ్చి రావణుఁడు
తలఁ[5]గక నినుఁబల్కుతఱి నున్నవాఁడ
ఘనశక్తి వానితోఁగయ్యంబు సేసి
యని వానిఁజంపెద నని విచారించి
పూని నిన్దర్శించి [6]పొందుగా నీకు
నీ నాథుసేమంబు నిజముగాఁజెప్పి
దనుజుఁబిమ్మటఁజంపఁదలపోసికాని
వనిత! నా ప్రాణముల్ వంచించి కాదు.'
అని చెప్పి రఘురాము నలవుఁబ్రాయంబుఁ
గనుఁగవ చెలువంబు గళమునోయగము
నగుమోముకళయును నఖములతీరు
నెగుబుజంబులబాగు నిఱికౌనులాగు
వెడఁదరొమ్ముబెడంగు వీనులరంగు
నడలయందంబును నాభిచందంబు

1. రాముని. 2.గర్వాంధులగుదైత్య. 3.బొడగాన కిట. 4.నొప్పని. 5.కక. 6. పొందొంద, పొలుపొంద.

ఘన జఘనముపెంపుఁగరముల [1]కెంపుఁ
దనువులక్షణములుఁ దప్పక చెప్పి
యా శౌర్య మా ధైర్య మా బ్రహ్మచర్య
మా శాంతి యా దాంతి యా మహాక్షాంతి
యా శక్తి యా యుక్తి యా పితృభక్తి
యా శీల మా లీల లన్నియుఁజెప్పి[2]
రూపించి లక్ష్మణురూపెల్లఁజెప్పి
యా పుణ్యుఁడంగుళీయక మప్పుడిచ్చె.
నిచ్చినఁగైకొని"యిపుడు ప్రాణములు
వచ్చెఁగా!"యనుచు నెవ్వగ నూఱడిల్లి
రాముఁజూచినకంటె రమణి రాగిల్లి
సేమమేర్పడ భద్రసింహాసనమునఁ
బ్రేమతోఁగూర్చుండఁబెట్టిన కరణి
నా మణిముద్రిక నక్కునఁజేర్చి
యనురక్తి నర్ఘ్యపాద్యము లిచ్చినట్లు
కనుఁగవ హర్షాశ్రుకణములు దొరుగ
ధూపదీపమ్ములుఁదోడ్తోన యొసగి
యేపార సాష్టాంగ మెఱిఁగినపగిదిఁ
బులకించి తిలకించి పొలఁతి మూర్ఛిల్లి
తెలిసి యా హనుమంతుఁదెసఁజూచి పలికెఁ:
"గపివంశవర్య! రాఘవకార్యధుర్య!
యుపకారనిరత! లోకోన్నతచరిత!
పవమానసుత! నాకుఁబ్రాణదానంబుఁ
దవిలి చేసితి; నీకుఁదగఁజేయ లేను
గాకుత్థ్థతిలకుని కరుణ నీ వింక
నా కల్పముగ నుండు."మనుచు దీవింప
నలఘువిక్రమశీలుఁడగు వాయుసుతుఁడు
చెలువ జానకిఁజూచి చేతులు మొగిచి:
"హరునకునైన నింద్రాదులకైనఁ
బరమేష్ఠికైనను బడయఁజొప్పడని
నీ కృప వడసితి; నినుఁజూడఁగంటి;
నా[3]కింతచాలదే నలినాయతాక్షి!"
యనిన సీతాదేవి యనియె వెండియును;
మనుజేశు సేమంబు మఱఁదిసేమంబు
మనమాఱ నడుగుచు మమత రెట్టింప:
"ననఘాత్మ! రఘురాముఁ[4]డసమానబలుఁడు
నను నెడఁబాసియున్నాఁడె ధైర్యమున?
ననుజుండుఁదానును నప్పటప్పటికి
దయ నన్నుఁదలఁ[5]తురే? దండెత్తి యిటకు
రయమున[6]వత్తురే రణకాంక్ష?"ననిన:
"వినవమ్మ, నీ ప్రాణవిభునిసేమంబు:
నినుఁబాసినదిమొదల్ నిత్యవేదనల
నేలపైఁబవళించు; నిద్రయెఱుంగఁ;
డోలి[7]మాంసాహార మొల్ల"డెన్నఁడును.
వాసిమై దండకావనములో నిన్ను
మోసపోవుట యెంచు; మోమరవాంచు;
నిట్టూర్పు నిగుడించు; నించుఁగన్నీరు;
నెట్టన మూర్ఛిల్లు; నేలపైఁద్రెళ్లుఁ;
దెలివిమై లేచు; నల్దిక్కులు సూచుఁ;
గలఁగు; నివ్వెఱఁగందుఁ;గళవళమందు
"హా సీత! హాసీత!"యని ప్రలాపించు;
నా సుమిత్రాపుత్త్రుఁడది చూచి వగచుఁ.

1. సొంపు. 2.కనకవర్ణం బొందుగాని సౌమిత్రి, జననాథుఁడగురాము చందంబె యనుచు రూపించి.... 3.కిది. 4.దభిరామ, దభిమాన. 5.చునే. 6.వచ్చునే. 7.మై నాహా.

గావున మీరలిక్కడ నుండు వార్త
వేవేగ నా చేత విన్నంతఁగదలి
నాకంటె ఘనులైన నగచరాధిపుల
భీకరాకృతుల నభేద్యవిక్రముల
నగశృంగతరుసంఘనఖముఖాయుధుల
నగణితబలుల దేవాంశసంభవుల
సుగ్రీవ నల వాలిసుతులాదియైన
యుగ్రవీరులఁగూడి యుదధి[1]లంఘించి
యెల్లభంగుల వచ్చు నింతి! నీ విభుఁడు;
తల్లి! నిన్ గొని యయోధ్యాపురి కరుగు;
రాముచే రణమున రావణుఁడీల్గు;
నీ మది కోర్కులు నీకు సిద్ధించు.
నైన నీ తడవేల యఖిలైకమాత?
యేను నా వీపున నిడికొని ప్రీతి
యొదవిన కడఁకతో నుదధి లంఘించి
యుదయవేళకుఁబోదు నుర్వీశుకడకు[2]
విచ్చేయు."మనవుడు వెలఁది వాయుజుని
సచ్చరిత్రమునకు సంతోషమంది
"యో సమీరాత్మజ! యోపుదు వీవు.
నీ సత్త్వమట్టిద నిజము చింతింప.
ననఘాత్మ! యేఁబెండ్లియైనదిమొదలు
జనలోక[3]విభు రామచంద్రునిఁగాని
పొలుపేది యెన్నఁడుఁబురుషాంతరంబుఁ
గలలోననైనను గదిసి యెఱుంగ.
నీ నీచమతి నన్ను నిట తెచ్చుచోట
వీనియంటుట కేను వేఁగుచుండుదును.
వెఱవక బలిమిమై వీఁడంటెఁగాక
మఱి యన్యపురుషుల మది నంట నేను.
నా నాథునకు నీవు నమ్మినబంట;
వైనను నిను నెక్కి యరుదెంచు టొల్లఁ.
దన దేవి మ్రుచ్చిలి దైత్యుండు సనిన
నినకులుం డా రీతినే తెచ్చె నండు.
రిది విచారంబుగా; దినకులేశ్వరుఁడు
కొదలేక మును చిత్రకూటంబునందు
నొకనాఁడు తనతొడ నొఱగి నిద్రింపఁ
గ్రకచోగ్రనఖ మొక్క కాకంబు సేరి
చంచుపుటంబునఁజనుఁగవ నడుమఁ
బొంచి చించిన రక్తపూరంబు దొరుగఁ
గాకుత్స్థతిలకుఁడొక్కట నిద్ర దెలిసి
కాకంబుపై నిషీకముఁబ్రయోగింప
నదియు బ్రహ్మాస్త్రమై యఖిలలోకైక
విదితోగ్రశక్తిమై వెనువెంట నంట
నా కాకి యేకాకియై యెందుఁదిరిగి
కైకొని తనుఁ'గావు కావు'మటంచు
మరలి క్రమ్మఱఁదనమఱుఁగు సొచ్చుటయు
శరణాగతత్రాణచరితుండుగాన
దానినేత్రము నిజాస్త్రమున కిప్పించె
నా నిమిత్తంబుగా నలినాప్తకులుఁడు.

1.బంధించి. 2. నీ పనికిటు సంశయించితివేని – భూపక్షి మృగరూపములఁబూని యెట్టి, రూపున నైనను రూఢినిన్ గొనుచు – భూపాలు పాలికిఁబోయెదవేగ, విచ్చేయు... 3.సుతు.

సీతా ప్రతిసందేశము

నాఁటి నాపై ప్రేమ నాఁటియస్త్రంబు
నేఁటికి మఱచెనో! యిది హెచ్చరింపు.
పదివేలభంగుల బా[1]ధల కోర్చి
పదినెలల్ గడపితిఁబతిఁబాసి యేను.
నా యున్కి సూచితి; నా పాటుగంటి;
వేయుపాయంబుల నిం దోర్వరాదు.
ఉడుగనివగలతో నొక్కొక్కదినము
గడచుట యొకవార్ధి గడచుట నాకు.
నరనాథుమదిలోన నా మీఁదఁజాలఁ
గరుణ వుట్టెడునట్లుగా విన్నవింపు.
మా తండ్రి జనకుండు మహిమీఁదఁదన్నుఁ
నే తెఱంగున [2]బొంకఁడితఁడని నమ్మి
తనకు నిచ్చినఁదెచ్చెఁ; దగదు నన్విడువ
నని యేను బల్కితినని పల్కు మీవు.
విలసిల్లు కల్యాణవేదిపై నుండి
వలనొప్ప నగ్ని దేవర సాక్షిగాఁగఁ
గరమొప్ప నన్నెల్ల కాలంబు విడువ
[3]కరసి రక్షించెద నని తెచ్చి నన్ను
నరయ కుపేక్షించి యనదగాఁజేసెఁ
బరికింపుమని విన్నపము సేయు మనఘ!
తన యింతి నొకనిచేఁ దాఁ గోలుపోయి
మన నిచ్చసేయుట మగపాఁడిగాదు;
అటుగాన తన కిది యపకీర్తి యనుచు
నిటు విన్నవించితి; నింతియే కాని
కలఁగక నా మనోగతులు ప్రాణంబు
లొలసి త[4]న్నెడఁబాయకున్నవి యనుము.
చతురాత్మ! మఱి నీవు సౌమిత్రిఁజేరి
యతనితో నొక్క మాటాడుము తెలియ.
ననుఁదల్లిగాఁజూచు; నా పాటు చూడఁ
దన కెన్ని భంగులఁ దగదని పల్కు.
వావిరి దండకావనములోఁబరమ
పావనుండగు తన్నుఁబల్కిన ఫలము
కుడిచితి నని చెప్పు కొఱఁత లేకుండఁ;
దడయకు మని చెప్పు; దయవుట్టఁజెప్పు;
మవసరోచితముగా నంగదు తోడ
రవిజుతోఁదక్కుమర్కటకోటి తోడ
వినయము ల్వల్కి యెవ్విధినైన వారి
నినకులులను వేగ నిటకుఁదోడ్తెమ్ము.
మిక్కిలి తెగువమై మీ రాక వేచి
యొక్కమాసము చూతు; నుండలే నవల.
నీ లోన రఘురాము నెఱ్ఱంగినైన
వాలాయముగఁదెమ్ము; వడి నింకఁబొమ్ము."
అని సీత వల్కువాక్యములెల్లఁదెలియ
విని హనుమంతుండు వినతుఁడై పలికె:
"నవుఁగాక, చెప్పెద నన్నికార్యమ్ము;
లువిద! నీ మనమున నూఱడు మింక.
నచ్చుగా రఘురాము నంగుళీయకముఁ
దెచ్చి యొప్పించితి దేవి! నీ కర్థి.
ధరణిజ! రిక్తహస్తముతోడ మగుడ
మరలుట దూతధర్మము గాదు నాకు;
నతివ! ముద్రారత్న మానతి."మ్మనిన
నతనితోఁదెలియ నయ్యవనిజ వలికె:

1. సల. 2.వీరు. 3. న. 4.న్నటుపాయ నుండవంచ.

"నీవు విచారింప నిసుమంత గాని
లేవు; సముద్ర మేలీల దాటెదవు?
ఆరూఢ బలవిక్రమాస్పదంబైన
నీ రూప మెట్టిదో నిజముగాఁజూపు.
మేను నీ నిజరూప మేర్పడఁజూచి
కాని నా తలమానికము నీకు నీయ."

మారుతి తన విశ్వరూపము సీతకుఁజూపుట

ననిన నా హనుమంతుఁడాకాశమెల్లఁ
దన మేనునిండ నుద్దండుఁడై పెరిగి
మాలతీమల్లికా మాల్యమై మెడకు
నాలోలతర తారహారమై కటిని
గలధౌతమయ ఘంటికాదామ మగుచుఁ[1]
దళుకుఁజుక్కలపిండు దనమేన నలర
నతిభీషణాకారుఁడగుచు నిల్చినను
నతివచిత్తంబున నతిభీతిఁబొంది:
"యసమానగాత్ర! యోయంజనాపుత్త్ర!
విసుమాన మీ రూపు, వెసడాఁపు."మనుచు
హనుమంతుఁగొనియాడి యతనిదీవింపఁ
దన విశ్వరూపంబు తగఁజూచి సురలు
వినుతింప నది దాఁచువెన్నుండు వోలె
ననిలజుఁడంతలో నలఁతియై నిలిచె.
నిలిచినహనుమంతు [2]నెమ్మిమైఁజేరఁ
బిలిచి లోకొంగున బిగి[3]యంగ[4]ముడిచి
యున్న శిరోరత్న మొయ్యన విడిచి
యన్నాతి ప్రీతిమై నపుడొసగుటయు
వనిత శిరోమణి వలనొప్ప నందు
కొని మ్రొక్కి సీత వీడ్కొని వేడ్క నరిగి:
"పంతంబుతోనింకఁబంక్తికంఠునకు
నింతటఁదనరాకయెఱిఁగింతు."ననుచుఁ

అశోకవనవిధ్వంసనము

దన మదిఁ[5]గొండొకతడవు చింతించి
వనభంగ మొనరించువాఁడునై పెరిగి
తొడలందుఁబొడమువాతూలఘట్టనలఁ
బడుగుఁబేకయుఁబోలెఁబడ మహీజమ్ము
లా నిత్యకృతి యశోకారామభూమి
మానైనహర్మ్యముల్ మహిఁగూలఁదన్ని
మొనసి కేళీ [6]గృహంబులు నుగ్గు సేసి
వనమహీరుహములు వడి నేలఁగలపి
కొమ్మలు ఖండించి కుసుమముల్ రాల్చి
కమ్మ[7]ఁదేనెలు సల్లి కాలువల్ [8]సెఱచి
పూవుఁదీగలు ద్రెంచి పొదరిండ్లు సదిపి
బావులు గలఁచి దోర్బలకేళిఁదేలి
కలకంఠ బకబిసకంఠికా క్రౌంచ
కలహంసశుకశారికామయూరాది
వనపక్షు లార్తరావములతోఁ బాఱ
వనపాలకులు పరువడి మేలుకాంచి
హనుమంతుచేఁతకు నగ్నులై మండి
యనికి సన్నద్ధులై యతిశౌర్యమునను

1. లలితమౌ పదయుగళమునకు మువ్వ – లనువారు విధమున నందందు చూడఁ, దనరిచు.
2.నెలమి. 3.యించి. 4.ఁగట్టి. 5.గొండుక . 6.శైలములు. 7.బోదెలు. 8.పూడ్చి.

వినువీథి దిక్కులు వ్రీల నార్చుచును
ననుపమ కరవాలహస్తులై కదియఁ
దనపేరు తనరాక తన పరాక్రమము
వినఁజెప్పి శ్రీరామవిభుకూర్మిబంటు
నొక్కొక్క రాక్షసు నుద్దండ వృత్తి
నొక్కొక్క తరువున నొగిఁగూలనేసి
ప్రథమసంగరకలాప్రారంభుఁడగుచుఁ
బృథివిపైఁబీనుఁగుపెంటలు గాఁగ
భూరిసత్త్వంబునఁబొలుపొందుఘోర
వీరుల నెనిమిదివేల రాక్షసులఁ
బవమానతనయుఁ డప్రతిముఁడై పేర్చి
యవలీలఁదెగటార్చి యార్చిన[1]బెదరి
యేపఱి ధృతిదూలి యినవంశ్యదేవిఁ
గాపున్న రాక్షసకాంతలు పాఱి
రావణు లోకవిద్రావణుఁ గాంచి:
"దేవ! నేఁడొకక్రోఁతి తెగువమై వచ్చి
తొలిఁదొలి వైదేహితో మాటలాడి
కలగొన వనమెల్ల గాసిగాఁబెఱికి
వెనుదన్ని [2]యెనిమిదివేల రాక్షసుల
వనపాలకులఁజంపి వాలుచున్నాఁడు.
వాఁడు రాఘవుఁడంప వచ్చినవాఁడు
గాఁడేని యా సీత గాపుగానున్న
తరువొక్కటియుఁదక్కఁ దక్కినవనముఁ
గరమల్గి పెఱుకఁగాఁగారణంబేమి?
వాని తెఱంగెల్ల వైదేహి నడుగఁ
దా నెఱుంగనటంచు దాఁచుచున్నదియుఁ.
గావున వాఁడు రాఘవుని దూతౌట
యే విధంబున సిద్ధ; మిటమీఁద వాని
నెట్టనఁగడిమిమై నీలావు మెఱసి
పట్టి శిక్షింపుము ప్రాభవంబొప్ప."

రాక్షసుల హనుమ మడియించుట

నావుడు మండి దానవలోకవిభుఁడు
రావణుఁడుగ్ర నిగ్రహ దృష్టిఁజూచి
దీపాగ్ర నిర్గళద్దీప్త తైలంబు
లై పావకజ్వాల లక్షులఁదొరుగఁ
దనకింకరులఁబంచె దండిరాక్షసుల
నెనుబదివేవుర నిద్ధ విక్రములఁ.
బనిచినఁబనిపూని బలియురై వారు
ధనురస్త్ర శూల ముద్గర భిండివాల
ఘనగదాకరవాలకలితులై పేర్చి
యనికి సన్నద్ధులై యార్చుచు వెడలి.
రంత సూర్యోదయంబయ్యె; నౌటయును
నెంతయుఁ గడఁకతో నే పగ్గలించి
యకలంక గతిఁబర్వతాకారుఁడగుచు
మకరతోరణమెక్కి మారుతాత్మజుఁడు
తనుఁదాఁకి శస్త్రాస్త్రతతుల నొప్పించు
దనుజవీరులఁజూచి దర్పించి పలికె:
"నోరి రాక్షసులార! యుర్విపై నేను
శూరత విలసిల్లు సుగ్రీవు [3]బంట;
రామునిదూత నా రాముసేమంబు
భూమిజతోఁజెప్పి పోవుచున్నాఁడ;

1. ఁజూచి. 2. ఎనుబది. 3.మంత్రి.

హనుమంతుఁడనువాఁడ;నతిబలాధికుఁడ;
వినుతవిక్రమకళావిభవ శూరుండఁ;
బూని లంకాపురంబున నున్నమగల
కే నంతకుండనై యిట వచ్చినాఁడఁ;
జెడఁగోరి నన్నేల చెనకెద?"రనుచు
వడిఁబేర్చి యాభీలవాల[1]ంబునందుఁ
బదుల నూఱుల వేల బలియుఁడై పట్టి
త్రిదశారిభటుల బంధించి బంధించి
యారూఢ విక్రమాహవకేళిఁ దేలి
తోరణస్తంభంబుతో వ్రేసి వ్రేసి
పూని యొక్కరునైనఁబోరిలో బ్రదికి
పోనీక నిశ్శేషముగఁజంపి వైచె.
నంతలోఁబణిహారు లమరారికడకు
నెంతయు భీతులై యేతెంచి మ్రొక్కి:
"దనుజేశ! విను క్రోఁతి తనదువాలమున
నెనుబదివేపుర నేపుమైఁజంపి
మలయుచునున్నాఁడు మకరతోరణము
తలదన్ని రణబలోదగ్రుఁడై."యనుడు
నా పంక్తిముఖుఁడు కాలాంతకుపగిదిఁ
గోపించి పింగళాక్షుని దీర్ఘజిహ్వు
వక్రనాసుని నశ్మవక్షుని వైరి
చక్రభీకరుఁడైన శార్దూలముఖుని
వేవేగ పిలిపించి:"వీరులై మీర
లా వానరునిఁదెగటార్చిరం."డనుడుఁ
బనిపూని యేవురుఁబ్రబలసైన్యములఁ
గొని రథారూఢులై క్రూరత వెడలి
పరువడి నార్చుచుఁబవనజుఁదాఁకి
శరవృష్టిఁబొదివినఁజలియింప కాతఁ
డా తోరణంబుపై నార్చుచుఁ బేర్చి
వాతూలసుతుఁడేచి వాల మంకించి
రథముల విఱిచి సారథుల నుగ్గాడి
రథతురంగంబుల రణవీథిఁద్రుంచి
వారణంబులఁగూల్చి వాజులఁగెడపి
యా రాక్షసులసేన లట రూపుమాపి
ధరణికి లంఘించి [2]తనదువాలమున
నురుశక్తి గళమున కురిగా బిగించి
యురువడిఁ గన్నుగ్రుడ్లుఱుకంగఁద్రిప్పి
సురుఁగక వక్రనాసుని వ్రేసి చంపెఁ.
జంపి యంతటఁబోక సమయనికినుకఁ
దెంపుసొంపును బెంపు దీపింపఁగదిసి
[3]పెడపెడ నార్చుచుఁబిడుగున కంటె
[4]బెడిదమై కనుపట్టు పిడికిటిచేతఁ
బుడమిపై నురురక్తములు గ్రక్కి కూల
వడి నశ్మవక్షుని వక్షంబు వొడిచెఁ.
బొడిచి బాహాగర్వమున మాఱులేని
కడఁకఁ దన్ గనుఁగొని కలఁగురాక్షసుల
మొగిఁద్రుంచి శార్దూలముఖు లలాటంబు
పగులంగ వడిఁద్రిప్పి పడవైచి చంపె.
నటు చంపి క్రోధాగ్ను లందంద నిగుడఁ
గుటిల రాక్షసకులక్షోభంబు [5]గాఁగఁ
గ్రూరుఁడై పింగళాక్షునిఁ దోఁకఁగట్టి
కారాకు సుడిగాలి గడువడిఁద్రిప్పు
తీరున వాని దిర్దిర మింటఁ ద్రిప్పి
తోరణస్తంభంబుతో వ్రేసి చంపె.

1. మంకించి. 2. తఱిమి. 3. పెళపెళ. 4. బెళిదమై వెస. 5. సేసి.

వాని నిమ్మెయిఁజంపి వరశక్తియుక్తిఁ
బూని దానవసైన్యములు[1]సొచ్చి కలఁచి
యురువడి దీర్ఘజిహ్వుని వచ్చి తాఁకి
యురుముష్టిసంహతి నుర్విపైఁ గూల్చి
యాలోనఁబవనజుఁడసమానవిజయ
లోలుఁడై వాని నాలుక పీఁకి చంపి
తోరణారూఢుఁడై తొలఁగకయున్న
మారుతిఁగనుఁగొని మది భీతులగుచు
నంతఁజిక్కినదైత్యులట పాఱిపోయి
యంతయుఁజెప్పిన నద్దశాననుఁడు
సోమించి నిజమంత్రిసుతులైన రక్త
రోముని[2]శతజిహ్వు రుధిరలోచనుని
స్తనిత[3]హాసుని శూలదంష్ట్ర దుర్ముఖుని
ఘనసత్త్వుఁడగు వ్యాఘ్రకబళునిఁబిలిచి:
"యిది యొక్క వానరుండేచి రాక్షసులఁ
బొదివి పెక్కండ్రఁజంపుచునున్నవాఁడు
ఆ మర్కటునిఁజంపుఁ."దని పూని పనుప
నా మహాబలగర్వు లార్చుచు వెడలి
చతురంగబలము లసంఖ్యముల్ గొలువ
నతులరథారూఢులై వచ్చి పేర్చి
మకరతోరణముపై మాఱులే కిచ్చ
నకలంకుఁడైయున్న హనుమంతుఁబొదివి
వరదివ్యశస్త్రాస్త్ర వర్షముల్ గురియఁ
బరమ[4]సాహసుఁడైనపవమానసుతుఁడు
జలదసంవేష్టితశక్రునిపగిదిఁ
బొలుపొంది యెంతయుఁబొలివోనికడిమి
నప్పు డా దైత్యుల యస్త్రశస్త్రములు
దప్పించుకొనుచును దనుఁదాఁకకుండఁ
దన నఖాగ్రంబుల దంతకుంతముల
ఘనపాదకూర్పర కర ఘట్టనములఁ
జెలరేఁగి వడి మహాశిలలవృక్షముల
బలముల నలుగడఁబఱపి నుగ్గాడి
కంఠీరవమువోలె గజములపై [5]కిఁ
గుంఠితేతరశక్తిఁ గుప్పించి తాఁకి
పటుమాంసమౌక్తికప్రకరముల్ సెదరఁ
గుటిలోగ్రనఖములఁ గుంభముల్ వ్రచ్చి
లేళ్ల[6]కుఁబులి చౌకళించినకరణిఁ
ద్రుళ్లుగుఱ్ఱములఁదోడ్తో రూపుమాపి
జంతుపారణసేయు జమునిచందమునఁ
బంతంబుతోఁగాలుబలము మాయించి
కులశైలములఁదాఁకి కులిశాయుధంబు
పెళపెళధ్వనులతో భేదించినట్లు
బలువిడి రథములపైకి లంఘించి
పొలుపార రథరథ్యముల నేలఁగలపి
రథులఁజెండాడి సారథుల నుగ్గాడి
పృథుసత్వయుక్తుఁడై [7]పేర్చి లంఘించి
మునుమున్న రక్తరోముని నేలఁగూల్చి
స్తనితహాసునిఁద్రుంచి [8]శతజిహ్వునణఁచి
రుధిరాక్షుఁజంపి దుర్ముఖు విదారించి
[9]క్రధనవిక్రము వ్యాఘ్రకబళు ఖండించి
శూలదంష్ట్ర వధించి శూరత మించి
కాలపాశాభీలఘనవాలుఁడగుచు

1. ద్రుంచి. 2. శర. 3. హస్తుని. 4. పావనుఁడైన. 5. కుంఠితవరశక్తి. 6. పైఁబు. 7. పెరిగి వాలమున, పెఱికి పేటాడి. 8. శర. 9. కథిత.

నురువడి నిబ్బంగి నొక్కొక్క తెగువఁ
దరమిడి పెలుచ నుద్దండ రాక్షసుల
బలములతోఁగూడ భస్మంబు సేసి
[1]తలఁగక మారుతాత్మజుఁడున్నఁ[2]దలఁకి
పోరిలో నిలువక పోయినవారు
వారిచావులు చెప్ప వడిఁగోపమెత్తి
యట ప్రహస్తునిపుత్త్రుఁడగు జంబుమాలిఁ
జటులప్రతాపసంచలితాంశుమాలిఁ
గుటిలారిపర్వతక్రూరదంభోళిఁ
బటుబాహుబలశాలిఁబనిచె రావణుఁడు.
పనిచిన నా దైత్యపతికి మ్రొక్కుచును
ననురక్తి రక్తమాల్యాంబరోదగ్ర
సమరోగ్రశస్త్రాస్త్రసన్నద్ధుఁడగుచు
నమితరథారూఢుఁడై వచ్చి యతఁడు
శింజినీటంకారసింహనాదములఁ
గంజజాండము హల్లకల్లోలముగను
హరిఁదాఁకు నున్మత్తహస్తి చందమున
నరుదైనకడిమిమై హనుమంతుఁదాఁకి
కెరలి మేఘము మహాగిరిమీఁదఁ బోలె
శరవృష్టి గురిసినఁజలియింప కతఁడు
పెనుశిల దైత్యుపైఁబెఱికివైచుటయుఁ
గని దాని శర దశకంబుచేఁదునిమి
హనుమంతు వదనాబ్జ మర్ధచంద్రాస్త్ర
మున నొంచి పదిబాణముల బాహు[3]లురము
నాటించి యొక శక్తి నడునెత్తి వగుల
మేటియై యేసిన మిగుల రోషించి
పవమానతనయుండు బాహుదర్పమున
నవలీల నొకసాల మగలించి వైవ
నాలుగమ్ముల దాని నడుమనె త్రుంచి
వాలిన కడిమి నా వనచరవరుని
శిరమొక్క నిష్ఠురశితసాయకమునఁ
దరమిడి వక్షంబు దశ విశిఖములఁ
బొరి భుజంబుల నైదు భూరి భల్లములఁ
గరము నొప్పించి రక్కసుఁడేపు మెఱయఁ
గాలునిపగిదిఁగన్గవ నిప్పు లురల
నా లోన హనుమంతుఁడా దైత్యురథముఁ
బదములఁబడఁదన్ని పట్టి దంష్ట్రములఁ
గదిసి విదారించి గర్జించి వ్రేసి
పొదివి మహా[4]సాలమున రథ్యసమితిఁ
జదిపిన విరథుఁడై జంబుమాలియును
[5]బలకయు నడిదంబు బలువిడిఁగొనుచు
నలవుఁబెంపును గూడ నార్చుచు వచ్చి
పవమానతనయుని ఫాలంబు వ్రేయ
నవశుఁడై మూర్ఛిల్లి యంతలోఁదెలిసి
పిడుగుతో సరియైన పిడికిటఁ[6]బలకఁ
బొడిచి భగ్నముసేసి పోనీక కదిసి
యొడిసి కైదువు గొని యుగ్రుఁడై కడిమిఁ
దడయక దైత్యుని తల ద్రెవ్వనేయ
ధృతిదూలి యతఁడుర్విఁద్రెళ్లెఁ;ద్రెళ్లుటయు
(నతులసత్త్వమున దైత్యావళిఁదఱిమి
వితతవిక్రమజయవృద్ధిఁబెంపొంది
చతురుఁడై తోరణస్థలి నున్నఁజూచి

1. మలయుచు. 2.జూచి. 3.యుగము. 4.శైలము, వాలము. 5,6. బలుక.

యతిభీతచిత్తులై యందఱుఁబఱచి)
హతశేషు లతనిపాటంతయుఁజెప్పఁ
గడుఁజోద్యమంది రాక్షసమంత్రివరులఁ
దడయక పిలిపించి తగఁగొలువిచ్చి
దనుజనాథుఁడు గొంతదడవు సింతించి
యనిమిషేంద్రునినైన నాజిఁగైకొనని
యలఘువిక్రము విరూపాక్షుఁయూపాక్షు
గలహదుర్ధరు భాసకర్ణాఖ్యుఁ బ్రఘసు
నద [1]యులఁబంచసేనాగ్రనాయకులఁ
గదనకర్కశుల నొక్కటఁజూచి పలికె:
"నే లోకముననైన నిటు మర్కటులకు
నీ లావు గలదె? వీఁడెవ్వఁడో తెలియ
రాదు? మీరేవురు రణబలోదగ్రు
లై దర్ప మేర్పడ నాత్మ నేమఱక
యగణితసైన్యసహాయులై వానిఁ
దెగువమై నిట[2]పట్టితెందు పొం."డనిన
రావణునాజ్ఞ శిరంబునఁబూని
పావకాదిత్య ప్రభాభాసులగుచు
వారలు బహురథవారణతురగ
వీరదైత్యులతోడ వేవేగ కదలి
ప్రాగ్గిరిపై నుండు భానుండువోలె
దిగ్గగనాంతరోదీర్ణ తేజమునఁ
దోరణంబెక్కి బంధురదైత్యవరుల
తో రణంబొనరింప దొరకొనువాని
ననిలసూనునిఁదాఁకి యవనియు దిశలుఁ
[3]జినుఁగంగఁజేయుచు [4]సింహనాదముల
నందఱు దివ్యశస్త్రాస్త్రముల్ గురియ;
నందులో దుర్ధరుండను పేరివాఁడు
ఐదు బాణంబుల ననిలజు[5]శిరము
భేదించుటయు రోషభీషణుండగుచుఁ
గపివీరుఁడార్చి యాకసమున కెగయ
నపుడు దుర్ధరుఁడును నతనితో నెగసి
విలునారి సారించి విలయకాలోగ్ర
జలదంబుకైవడి శరవృష్టి గురియ
నా యుగ్రశరవృష్టి నణఁచి వాయుజుఁడు
నా యెడఁ బొడవుగా నట మింటికెగసి
వడి[6]విడిఁబఱతెంచి వానిపైఁబడినఁ
బొడిపొడియై కూలెఁబుడమి రక్కసుఁడు.
అది సూచి యా విరూపాక్షయూపాక్షు
లదయత ముద్గరహస్తులై యెగసి
యాకసంబున నిల్చి యార్చి పేర్చుటయు
నా కరువలిపట్టి యట తాను నెగసి
వారితోఁబోరాడ [7]వారును నతని
ఘోరముద్గరములఁగొని వ్రేయుటయును
జగతిపైఁబడి లేచి సాలభూరుహము
నగలించి మఱియును నార్చుచు నెగసి
చిక్కనిభుజశక్తిఁ జిఱచిఱఁద్రిప్పి
యొక్క దెబ్బన వారి నుర్విపైఁగూల్చె.
భాసకర్ణుండును బ్రఘసుండు నంత
నా సమీరాత్మజు నదరంటఁదాఁకి
పటుశూలముద్గరప్రహతుల నొంప
నటురక్తసిక్తాంగుఁడై వాయుసుతుఁడు

1.యత. 2.కట్టి. 3.దనుకంగ. 4.దారుణధ్వనుల. 5.నురము. 6.తోడ. 7.వడి వారు.

కోపించి మిక్కిలి కులశైలసదృశ
మౌ పర్వతంబెత్తి యసురులమీఁద
స్రుక్కక వైచినఁజూర్ణమై పడిరి
కొక్కులు బడిగుంటఁగూలుచందమున.
వాయునందనుఁడంత వారి సైన్యముల
నా యంతకుఁడువోలె నడఁగించునపుడు
పడుకరుల్ చెడుహరుల్ పఱచుకాల్బలములఁ
గడతేఱు తేరులుఁగలఁగుశూరులును
మడియుమహారథుల్ మ్రగ్గుసారథులుఁ
బొడియైనశస్త్రముల్ పొలియునస్త్రములుఁ
గూలెడు[1] మావతుల్ క్రుంగురావుతులు
దూలెడు గొడగులుఁద్రుంగుపడగలుఁ
బఱచునెత్తురుటేర్లు బహుమాంసములకు
నఱు గ్రమ్ముభూతంబులై రణంబొప్ప
క్షణమాత్రమున వారిఁజంపి వాయుజుఁడు
రణకాంక్ష మఱియుఁదోరణమెక్కియుండెఁ.
బంచసేనాగ్రగుల్ పంచత్వమంది
రంచును హతశేషు లయ్యెడఁదెలుప

అక్షయకుమారుఁడు హనుమపై నెత్తివచ్చుట

రాక్షసపతి యంత రణబలోదారు
నిక్షుచాపాకారు నిద్ధవిచారు
నక్షీణదోస్సారు నసహాయశూరు
నక్షకుమారు మహావీరుఁబిలిచి:
"యలవుమై నా క్రోఁతి ననిలోనఁజంపి
తలగోసి తోరణస్తంభంబునందుఁ
గట్టిర."మ్మనవుడుఁగడఁకతో నపుడు
నెట్టన శస్త్రాస్త్రనిచయంబుతోడఁ
దురగాష్టకముతోడ ద్రుతగతితోడ
బిరుదుటెక్కెముతోడఁబృథుకాంతితోడ
నుదయార్కనిభమైన యొక రథంబెక్కి
కదలి భూభాగంబు గంపింప నడచె
నరదంబు మ్రోఁతయు హయహేషితములుఁ
గరి బృంహితములు రక్కసులయార్పులును
దన మహాకార్ముకధ్వనియు నొండొండ
ఘనములై యాశావకాశముల్ నిండఁ.
దోరణారూఢుఁడై తొలఁగక చెలఁగు
మారుతి నక్షకుమారుండు దాఁకి
త్రిజగముల్ భీతిల్ల దిశలు ఘూర్ణిల్ల
భుజశక్తి పుంఖానుపుంఖంబుగాఁగ
ఘనబాణతతుల నక్కజముగాఁబొదువ:
"నని వీని మది బాలుఁడని యెంచరాదు;
ఘనపరాక్రమ[2]మహాఖని వీఁ."డటంచు
హనుమంతుఁడచలుఁడై యా బాణతతుల
వాలముఖంబున వడిఁద్రుంచి వైవ
మేలని హనుమంతు మెచ్చుచువాఁడు
బాణత్రయంబునఁ బావనిశిరము
శోణితంబులు గాఱ సూటి నేయుటయుఁ
గీలాల[3]ధారలు కిరణముల్ గాఁగ
బాలభానుఁడువోలెఁబరగఁ జూపట్టి
యాలోనఁబ్రళయకాలాగ్నియై మండి
తాలవృక్షమున రథ్యములు ద్రుంచుటయు

1. మావుఁతుల్. 2. కళా. 3. జాలముల్.

నేలఁబదాతియై నిలిచి వాఁడతని
ఫాలంబు శరములఁబదియింట నొంప
నవశుఁడై తెప్పిఱి యతఁడు వాలమునఁ
దవి[1]లి యయ్యక్షుని తనువు నొప్పింప
నక్షుండు గదగొని యనిలతనూజు
వక్షంబు వ్రేసిన వడిఁదూలి తెలిసి
కుదిసి యగ్గదఁబుచ్చుకొని బిట్టువ్రేయ
బెదరి వాఁడొకవింటిపెట్టోసరించి
తప్పించుకొని వియత్తలమున కెగసె
నప్పుడు [2]పలకయు నడిదంబుఁగొనుచు.
నలవుమై నంతలో నా వాయుసుతుఁడు
తొలఁగక యా దైత్యుతోడనె యెగసి
గద వ్రేయుటయుఁజూచి ఖడ్గమంకించి
గద రెండుతునుకలుగా వ్రేసి డాసి
తొడలు వ్రేయుటయు వాతూలనందనుఁడు
పుడమిపైఁబడి నభంబునకు బిట్టెగసి
ఖగనాథుఁడురగంబుఁగబళించునట్టు
లొగి వాని చరణంబు లొడిసి రాఁదిగిచి
తెగువఁగుమ్మరిసారెతీరునఁద్రిప్పి
జగతిపై వ్రేసిన జవమెల్లఁదూలి
పొలుపఱి తలనున్న బొమిడిక మూడి
కలభూషణము లుర్విఁగనుకనిఁజెదర
గుండియల్ వగిలి ప్రేగులు వాతఁదొట్టి
కండలెల్లెడ రాలఁగనుగ్రుడ్లు సెదర
నగలి యద్దానవుఁడంగంబులెల్లఁ
బగిలి నెత్తురు గ్రక్కి ప్రాణముల్ విడిచె.
వాని చావటు చూచి వాసవాద్యమరు
లానందభరితాత్ములై తన్నుఁబొగడ
నంత నా హనుమంతుఁడసమానవిజయ
వంతుఁడై యార్చి దుర్వారుఁడై యుండెఁ.
జెదరినదనుజు లచ్చెరువుగాఁబఱచి
త్రిదశారిసభ సొచ్చి దీనులై నిలిచి:
"బలియుఁ డా వానరపతి బాహుబలము
దలఁప నచ్చెరు[3]వెందు దానవాధీశ!
పొలిసిరి వనపాలపుంగవుల్;గింక
రులు గీటడంగి రారూఢవిక్రములు;
శతజిహ్వుఁడిలఁగూలె; శార్దూలముఖుఁడు
గతజీవుఁడయ్యెఁ; బింగళనేత్రుఁడీల్గె;
స్తనిత [4]హేసుఁడు సచ్చె; శార్దూలకబళుఁ
డనిఁద్రుంగె;మృతుఁడయ్యె నట జంబుమాలి;
సోమించి వక్రనాసుఁడు మ్రగ్గె; రక్త
రోముండు లయమయ్యె; రుధిరాక్షుఁడడఁగె;
దళములతో శూలదంష్ట్రుఁడు మడిసెఁ;
జెలువేది మఱి దీర్ఘజిహ్వుండు దెగియె;
రూపఱిపోయె దుర్ముఖుఁడు; దుర్ధరుఁడు
ప్రాపించె మరణంబుఁ,బ్రఘసుఁడు వడియె;
నుఱుమయ్యె భాసకర్ణుండు; యూపాక్షుఁ
డొఱగె; విరూపాక్షుఁడుసుఱుతోఁబాసె;
నక్షుండు దెగటాఱె; హతుఁడయ్యె నశ్మ
వక్షుండు; మడిసె దుర్వారసైన్యములు.
నింక నా వానరు నింద్రాదిసురలు
శంకింప కనిమొన సాధింపలేరు.
ప్రలయాంతకునినైనఁబట్టి నిర్జింపఁ
జలమెక్కి యసమానసత్త్వుఁడైనాఁడు.

1. లించియక్షుని. 2.పలుక. 3.వయ్య. 4.హస్తు.

అమరారులను మ్రింగనగచరరూప
మమరఁదాల్చినమృత్యువగు నిజం బరయ."
నావుడు వెఱఁగంది నాకారి వగల
భావించి యక్షునిఁబలవింపఁదొడఁగె:
"హా! కుమారక! యక్ష! హా వీరవర్య!
హా! కపిచే నీవు నణఁగితే!'యనుచుఁ.
దలఁకుచుఁబలవించుతండ్రినిఁ జూచి
తొలఁగక యింద్రజిత్తుఁడు చేరి పలికె:

ఇంద్రజిత్తుచే హనుమ బంధింపఁబడుట

"దేవ! నీకేటికి ధృతిదూలి వగవ?
నా వానరాధము నవలీలఁదాఁకి
వారక యట చంపి[1]వత్తు నొండేని
ధీరత నిట పట్టి[2]తెత్తు నొండేని."
నా విని తన యగ్రనందనుఁజూచి
రావణుఁడనియె ధైర్యస్ఫూర్తి నిగుడఁ:
"జిరకాల మమరేంద్రుఁజెఱఁబెట్టినావు;
పరమమాయాబల ప్రౌఢుఁడ వీవు;
నాకంటె విక్రమోన్నతి మించినావు;
నీ కెదురెవ్వరు నిఖిలలోకముల!
నసమున నటులయ్యు నా వానరేంద్రు
నసదుగాఁదలఁపక యాత్మనేమఱక
బహుదివ్యబాణప్రభావముల్ సూపి
సహజశౌర్యంబున జయము గైకొనుము."
అనఁదండ్రి వీడ్కొని యా మేఘనాదుఁ
డనలార్కసంకాశమగు రథంబెక్కి
యగణిత నిజధనుర్జ్యాఘోషమునకుఁ
బొగిలి దిగ్గజకర్ణపుటములు వగుల
జగములు బెదర దిక్చక్రబంధములు
పగుల నార్చుచు వచ్చి పవనజుఁదాఁకె.
నా సమయంబున నమరులు మునులు
వాసవప్రముఖదిగ్వరులుఁగిన్నరులు
నుప్పరంబుననుండి యొదిఁగి వీక్షింప
నప్పంక్తికంఠుని యగ్రనందనుఁడు
నడరి యాతని దేహమణుమాత్రమైనఁ
బొడ [3]వడకుండ నద్భుతశితాస్త్రములు
గురియ నయ్యస్త్రముల్ క్రూరవాలమునఁ
దరమిడి చిది[4]పియుఁ దప్పించుకొ[5]నియు
[6]నురుభుజనిజవిక్రమోన్నతి మెఱసెఁ
బరువడి నప్పు డప్పవమానసుతుఁడు.
రావణి నిర్జితైరావణి యంతఁ
బావని యసమానబలవేగమునకు
నరుదంది మఱియు దివ్యాస్త్రంబు లేయఁ
బరువడి ఖండించి పవనజుఁడతనిఁ
దరుశైలముల వైవ దర్పించి యసుర
శరముల వాని జర్జరితముల్ సేసెఁ.
జేసినఁగని యింద్రజిత్తుపైఁగవిసి
యా సమీరాత్మజుఁడవలీలఁ దన్ని.
[7]మునుమిడి రథరథ్యములు నుగ్గుసేయ
ననిమొన విరథుఁడై యా యింద్రజిత్తు

1. వచ్చెదనొండె. 2. తెచ్చెదనొండె . 3.గనకుండ . 4.యుచుఁ. 5.నుచు . 6. శరవేగలక్ష్యగోచరుఁడు గాకిట్లు – దుర మొనరించె నద్భుతపౌరుషమున. 7. మొనయుచు.

హనుమంతుకడిమికి నచ్చెరువంది
వినుతోగ్ర [1]గతి వాయ[2]వీ యాస్త్రమేయ
వాయుపుత్త్రుఁడు గాన వానరాధీశుఁ
డా యస్త్రమునఁదూల కచలుఁడై యున్న
నరుదంది రౌద్రాస్త్ర మతనిపై నేయఁ
బెరిగి యాతఁడు రుద్రబీజంబుగాన
కదలక నిలిచినఁ గని యింద్రజిత్తు
మదిలోనఁగోపించి మారుతిమీఁద
సురసిద్ధసాధ్యులు సూచి కంపింపఁ
బరమదుర్జయమైన బ్రహ్మాస్త్ర మేయ
నా యస్త్రరాజంబు నవనియు మిన్ను
రాయుచుఁదనమీఁద రా వాయుసుతుఁడు
బ్రహ్మాస్త్రమునఁబ్రాణభయము లేకుండ
బ్రహ్మచే వరములు పడయుటఁజేసి
బలువిడిఁబఱతెంచు బ్రహ్మాస్త్రమునకుఁ
దలఁకక బ్రహ్మమంత్రము లుచ్చరింప
నది చంపఁజాలక యతని బంధించి
కుదియించి పడవైచెఁ గుంభినిమీఁదఁ.
బడినమారుతిఁజూచి"పట్టుఁడు కట్టుఁ
డడువుఁడు పొడువుఁ"డం చఖిలరాక్షసులు
చుట్టుముట్టి కఠోరసూత్రజాలముల
గట్టిగాఁ గట్టిరి కట్టల్కనిగుడ.
నంతలో హనుమంతుఁడవశుఁడై యున్న
నెంతయు రయమున నింద్రారి చేరి:
"నలువబాణంబుచే నాశంబుకాక
బలియుఁడై యిటు కట్టఁబడి యున్నవాఁడు.
ఎనయ నీ వానరుండెవ్వఁడో? వీని
ననిమొనఁజంపరా."దని నిశ్చయించి
యమిత[3] సత్త్వోన్నతుఁడై పట్టితెచ్చి
తమతండ్రి ముందఱఁదడయక పెట్టఁ
దనమంత్రివరులును దాను వేర్వేఱఁ
దనయు లావునకుఁదద్దయు సంతసించి
'కనుఁగవఁగోపాగ్ని కణములు దొరుగ
హనుమంతుఁజూచియిట్లనియె రావణుఁడు:
"ఓరి, వానరుఁడ! నా యున్నపట్టణము
శూరత నొంటిమైఁ జొ[4]చ్చుటయెట్లు?
నీ వెవ్వఁడవు? మఱి నీకుఁబేరేమి?
యే వెరవున వచ్చి తీ వార్ధి దాటి?
హరుఁడు వంచినవాఁడొ? హరి వంచినాఁడొ?
పరమేష్ఠి నిన్నిట పంచినవాఁడొ?
సుర గరుడోర గాసుర సిద్ధసాధ్య
నర వియచ్చరవరుల్ నా పేరు విన్న
వెఱతురు; నీ విట్లు వెఱవక వచ్చి
తెఱగంటిదొరకైన దృష్టింపరాక
వఱలెడు నా పురి వంచనఁజొచ్చి
పెఱికితి వనమెల్ల బీరంబు మెఱసి.
బడుగురక్కసుల దుర్బలులఁగొందఱను
మడియించితివి మేటిమగవాఁడపోలె.
దీపించు నీ దగు తేజంబు సూడఁ
గాపేయమాత్రుఁడు గావుచింతింప.
నిప్పు డీ నేరంబు లిన్నియుఁగాతుఁ
దప్పక నీ రాక తగఁజెప్పితేని."

1. తర. 2.యువీర్యా. 3.బలోదగ్రుఁ. 4.చ్చితి వీవు.

హనుమ తన రాక రావణున కెఱిఁగించుట

యనిన నా హనుమంతుఁడద్దశకంఠుఁ
గనుఁగొని యెంతయుఁగనలియిట్లనియె.
"నోరి రాక్షస! వినరోరి నీచాత్మ!
దూరీకృతాచార! దుష్టమానసుఁడ!
విశదకీర్తులు మున్ను విశ్వంబునిండ
దశరథేశ్వరునకుఁదనయుఁడై పుట్టి
యరిగి విశ్వామిత్రుయాగంబు గాచి
హరువిల్లు విఱిచి మహాశక్తి మెఱసి
పరశురామునిఁబట్టి [1]భంగించి విడిచి
ఖరదూషణాదిరాక్షసుల ఖండించి
నీ పెంపుఁగుదియించి నినుఁదోఁకఁగట్టి
యేపున జలధుల నీడ్చినవాలిఁ
బొలుపార నొక బాణమునఁగూలనేసి
బలియుఁడై సుగ్రీవుఁబట్టంబుగట్టి
యక్షీణశక్తిమై నతులకోదండ
దీక్షాగురుండనఁదేజంబు మెఱసి
తగిలి రాక్షసకులాంతకుఁడైన రామ
జగ[2]దీశ్వరునిదూతఁ; జతురమానసుఁడ;
హనుమంతుఁడనువాఁడ; నర్కజుమంత్రి;
నినవంశనిధి రాముఁడిట నన్నుఁబనుప
ముదమొప్పఁబతివ్రేలిముద్రికఁగొనుచు
నొదవిన కడిమిమై నుదధి లంఘించి
వచ్చి నీ పురిఁజొచ్చి వైదేహి వెదకి
యెచ్చటఁబొడగాన కెంతయు [3]వగచి
యవనిజ వనములో నారసి కాంచి
యవనీశుఁడిచ్చిన యానవా లిచ్చి
దేవి నీ పురి ను[4]న్న తెఱఁగొల్ల రామ
భూవరునకుఁజెప్పఁబోవుచునుండి
యెనసి నా రాక నీ కెఱిఁగింపఁగోరి
పెనచి నీ వనమెల్లఁబెఱికి పోవైచి
వనపాలురగు దైత్యవరులఁగింకరుల
నెనుబదివేపుర నేపుమైఁ గడఁగి
మడియించి మునుమిడి మంత్రినందనుల
మడియించి యక్షుని మడియించి పిదపఁ
దగిలి నీ యున్న చందములెల్లఁజూచి
మగుడిపోయెద నని మఱి పట్టువడితి.
నా రాము నిజభృత్యుఁడైన సుగ్రీవు
భూరిసైన్యములలోఁబొలుపు దీపింప
నలవున నాకంటె నతిబలాధికులు
కొలఁదిఁబెట్టఁగరాని కోటులున్నార.
[5]లదిమి బ్రహ్మాదుల [6]నైన సాధించు
మదయుతుల్ నీవన్న మందుచుండుదురు.
గొనకొని యా వీరకోటులతోడ
వననిధి బంధించి వచ్చి రాఘవుఁడు
లంకపై విడిసి చలంబు పెంపెక్కఁ
గింకమై నసురుల గీటణఁగించి
నీ తలల్ నుగ్గాడి నిను సంహరించి
సీతఁదోడ్కొనిపోవు; సిద్ధ మీ పల్కు.
నెలకొని నీ వింక నీతిమార్గ[7]మునఁ
దొలఁగక బుద్ధిమంతుఁడవైన వినుము:

1. భంజించి, భర్జించి. 2.తీశునిజ. 3. ఁబోక. 4.న్కి తెఱఁగొప్ప. 5.ఎదిరి. 6. నేని. 7.ంబుఁ.

సీత నొప్పించి యాశ్రితలోక పారి
జాతంబు రఘురాముశరణంబు సొరుము.
వలవదు వైరంబు, వర్జింపు; రిత్త
పొలియక నీ ప్రాణములు గాచికొనుమ."
యని బుద్ధి సెప్పిన హనుమంతుఁజూచి
కనలును బెంపు మొక్కలమును గదుర
ఘనఘనాఘన మేచి గర్జించినట్లు
తనియక భర్జించి దశకంఠుఁడనియె:
"వెఱవక చనుదెంచి వీఁడు నా యెదుర
నఱుక్రమ్మి దుర్భాష లాడుచున్నాఁడు.

దూతఁజంపరాదని విభీషణుఁడు రావణు వారించుట

కొనిపోయి చంపుఁ డీ క్రోఁతికీటంబు."
నని ప్రహస్తునిఁబంప నసురేశుఁజూచి
వినయభాషణుఁడు, వివేకభూషణుఁడు,
ననఘపోషణుఁడు, మత్తారిభీషణుఁడు,
ఆ విభీషణుఁడు కార్యము దీర్ఘచింత
భావించి చూచి యేర్పడ విన్నవించె:
"వలనొప్పఁబతి పంప వచ్చినదూత
[1]లలుకమై నేమైన నాడుచునుందు;
రది దూతలకు ధర్మ; మది విచారించి
మదిఁగోప మొక్కింత మట్టు గావింపు.
తుది దూత లెందు వధ్యులుగారు గాన
పొదివి యీ క్రోఁతిఁజంపుట పాఁడిగాదు.
చలముఁగోపము రామసౌమిత్రులందు
వెలువరింపుము; వీని విడిచి పోనిమ్ము.
మగుడని కిన్క నీ మది నుండెనేని
తగినదండము కొంత దండించి పుచ్చు."
మని నీతి చెప్పిన నతని వాక్యములు
విని రావణుఁడు దైత్యవీరులఁజూచి:

లంకాదహనము

"క్రోఁతులకెల్లను గుఱుతు వాలంబు
బ్రాఁతిగా; నటుగాన ప్రజలెల్లఁజూడ
వీని వాలముఁగాల్చి వీథులఁద్రిప్పి
పోనిండు." నావుడుఁబొదివి రాక్షసులు
బలుమ్రోఁకు లొగిఁదెచ్చి పవనజుఁబట్టి
బలిమిఁజేతులుఁగాళ్లు బంధించి తెచ్చి
"మనవారిఁబెక్కండ్ర మడియించినట్టి
చెనఁటికీటము లెస్సచిక్కెరా."యనుచుఁ
బురవీథులందుఁద్రిప్పుచు నంతనంత
వరుసఁదూర్యంబులు వాయించికొనుచు
నెల్లందు మెలఁగ నయ్యెడ వాయుసుతుఁడు
కల్లరిదనుజులఁగలయఁ గ్రేఁగంటఁ
గనుగొంచు మఱియు లంకాపురంబెల్లఁ
గనుఁగొనుతలఁపున గాసికి నోర్చి
హీనసత్త్వుఁడు వోలె నిటునటు దిరుగ
నానా విధంబుల నగుచుఁ గేరుచును
నా బాలగోపాల మతని వెన్ తగిలి
నా[2]బూమెలకుఁ బుణ్యులాత్మలో వగవఁ
దలకొని యంతఁగొందఱు దైత్యవరులు
చలమునఁ జీర లసంఖ్యముల్ దెచ్చి

1.లలవుమై. 2.బాములకు.

కాలసర్పాకృతుల్గా తిరుల్ దాల్చి
లోలత నవి నూనెలోఁదోఁచితోఁచి:
"యిది యశోకారామమెల్ల ఖండించె;
నిది దానవేశుల నిందఱఁజంపె;
దీనికిఁ దగుశాస్తి దేవారి వెట్టె;
దీనిఁగాల్త."మటంచుఁదెగువ నొండొండ
నొదవిన లంకలో నుత్పాత కేతు
వుదయించె ననఁ[1]బేర్చుచున్న వాలమున
నచ్చలంబునఁజీరలన్నియుఁజుట్టి
చిచ్చు దగిల్చి రచ్చెరువుగా మండ.
దనుజులు సింహనాదములు సేయుచును
వెనువెంటఁదగుల నా వృత్తాంతమెల్లఁ
దప్పక దనుజకాంతలు సూచి పోయి
చెప్పిన నప్పుడు సీత శోకించి:
"యక్కటా! పుణ్యాత్ముఁడైన నీ కిట్టి
యిక్కుపాటును గల్గెనే తండ్రి!"యనుచు
జలముల ముట్టి సుస్థలమున నిలిచి
చెలువొప్ప నగ్నికిఁజేతులు మొగిచి:
"యా రామవిభుఁడు ధర్మాత్ముఁడౌనేని
వారిధి నాకుఁగా వడి దాటునేని
యీ రావణుని రాముఁడిలఁగూల్చునేని
వారక యేఁ బతివ్రత నౌదునేని
జనకభూపతి సర్వసముఁడగునేని
తనరువేదములు సత్యము లగునేని
పవమానమిత్ర! యోపరమపవిత్ర!
సవకేకిశరద! దోషాహ్రదద్విరద!
వరద! వైశ్వానర! వానరోత్తమునిఁ
బరమశీతలుఁడవై పాలింపుమయ్య!"
యని సీత ప్రార్థింప ననిలసూనునకు
ఘలవాల మనుపేరి కాలాహితలను
గనుపట్టు మాణిక్యకళిక నా మెఱసి
యనలుండు గడుఁజల్లనై యుండె. నంత
నా విధంబునకుఁ దా నాశ్చర్యమంది
పావని: "తన తండ్రి పావకసఖుఁడు
గావున నన్నగ్ని గరుణించె నొక్కొ!
దేవతలెల్లఁ బ్రార్థించిరో! రామ
దేవు విక్రమమొ! యేదియుఁగాదు; సీత
దీవన."యంచును దెలివిమై నుండెఁ
బ్రవిమల తత్త్వైకపరులైన [2]నరుల
భవపాశములు వీడు భావంబు దోప
బ్రహ్మమంత్రములు దప్పక యుచ్చరింప
బ్రహ్మపాశము లూడెఁబవనసూనునకు.
నంత నా హనుమంతుఁడసురేశులంక
నంతయుఁగాల్పంగ ననువు సింతించి:
"యలవడఁ[3]దనకునై యగ్ని సూక్తములు
జలములలోఁగ్రుంకి జపియింపవలయు".
నని పోయి మునిఁగిన ట్లపరాంబురాశి
నినుఁడస్తమించిన నేచి వాయుజుఁడు
కనక మహీధరాకారమై యొప్పు
తన మేను డించి బంధములెల్లఁద్రెంచి
కీడాచరించుచుఁ గేలిసేయుచును
వేడుకతోఁ దన వెనువెంట వచ్చు

1. బెర్గు. 2.వారి. 3.దానునయ్య.

దనుజుల [1]నిర్జించి తనదువాలమున
ఘనమైన మేడ కుత్కట[2]ముగా నెగసి
తన వాలవహ్ని లంతట దరికొల్పఁ
దనరి యంతంత కుదగ్రంబు లగుచు
బుగులనఁ[3]బొగవుట్టెఁ; బొగలకు మున్నె
నిగిడి పెన్మంటల నిండె నాకసము;
నాకసంబున మంట లడరకమున్నె
పైకొని యందంద పర్వె నుల్కములు;
నడరి యా యుల్కల కటమున్నె తొలఁగి
వడి దిక్కులకుఁబాఱె వరవిమానములు.
నప్పుడు హనుమంతుఁడదరి యొండొండ
కుప్పించి మఱి కొల్వుఁగూటముల్ గాల్చి
వరశస్త్రశాలలు వడి నీఱుసేసి
[4]పరగ భాండాగారపంక్తులు గాల్చి
పరువడి సౌధముల్ భస్మంబు సేసి
సొరిది చప్పరములు చూర్ణంబు సేసి
మణిచంద్రశాలలు మసిగా నొనర్చి
ప్రణుతశయ్యాగేహపటలి దహించి
రమణీయగజ వాజి రథశాల లోలిఁ
గమలించి దగ్ధముల్గాఁజేసె. నప్పు
డెడపక యెగసిన యెఱమంట తునుక
లుడుగక యుడువీథి నొండొంటఁబర్వె
ఖచరోరగామరగణవిమానములు
ప్రచురవిభాగైక పరతఁ జరింప.
సొరిదిమై రావణాసురుచేటుదెల్పఁ
దొరుగునుల్కములట్లు దోచె నుల్కములు;
రాజన్యనిధిరఘురామభూపాలుఁ
డోజమై దండెత్త నుద్యుక్తుఁడగుచుఁ
బలువిడి లంకలోపలఁబ్రతాపాగ్ని
నెలమిమై నిర్గమమిడియెనో యనఁగ
దహనుండు నిర్భరధ్వనుల బ్రహ్మాండ
కుహరంబు నిండ మిక్కుటముగాఁబర్వె
రావణుఁడట ఘోరరణకళాకేళిఁ
గావలుండగుచు దిక్పాలురనెల్లఁ
బఱచిన తొల్లిటిభంగముల్ మాఱు
పఱపక పోవనుభంగిఁ బెల్లెగసి
బలసి విభీషణుభవనమొక్కటియ
వెలిగాఁగఁ బురమెల్ల వ్రేల్మిడిలోన
దరికొని మండె. నత్తఱి దైత్యవరులు
కరము భయభ్రాంతిఁగంపించువారుఁ;
దలలును జీరలు దరికొని మండ
బలువిడి నల్గడఁ బాఱెడువారుఁ;
దమతమ వారలుఁ దమ బంధుజనులుఁ
గమరుట చూచి శోకమునందువారు;
హాహానినాదంబు లడరించువారు;
నా హనుమంతుపై నలిగెడువారు;
"[5] నా విష్ణుఁడారాముఁ; డతనికి నెగ్గు
[6]గావించె నీ పాపకర్ముఁ."డన్వారు;
"[7]నట్టి కీడొనరించినట్టిరావణుని
[8]కిట్టియాపద వింతయే!"యనువారు;

1. ఁజంపి యా దశకంఠుఁ(దనుజేశుఁ) డున్న. 2. శక్తి. 3. బొగలుపైఁబొలయకమున్న 4. యిరవొంద బండారపిండ్లను గాల్చి. 5. నాదిదేవుఁడు. 6. గాఁదలఁచెను. 7. యంత 8. కింతవింతలు పెద్దలే.

నగుచుండ నెంతయు నత్యుగ్రుఁడగుచు
నగచరవీరుండు నలిఁజెలరేఁగి
యొకచోటు దప్పకయుండ నా లంక
సకలంబుఁగాల్చి యుత్సవకేళిఁదేలి
చనఁజన నా యగచరనాథు వాల
ఘనతరదీప్తాగ్ని కడు నేపు మిగుల
నెడపక పై రాలునెఱమంటతునుక
లుడుగక త్రోయుచు నొగిఁదూలి తూలి
సోలి సురాపానసుఖసుప్తి మునిఁగి
కాలుట యెఱుఁగక కాలెడువారు;
నా యెడ మృదులశయ్యలయందు నిదుర
పోయినట్టులెయుండి బొందులు కమలఁ
దెలివికి నెడమీక తీవ్రాగ్నిశిఖల
మిలమిల మిడుకుచు మృతినొందువారుఁ;
దమతమబంధులఁ దమ వధూజనులఁ
దమతమబిడ్డలఁదమప్రాణసఖులఁ
దమతమవారలందఱఁదోడుకొనుచు
గుమురులు గట్టి యేఁగుచు మ్రగ్గువారుఁ
దెగి యిండ్లసరకులు దిగిచి తేఁబోయి
మగుడి రానేరక మ్రందెడువారు;
సతులఁగౌఁగిటఁజేర్చి సరిఁదెచ్చి తెచ్చి
ధృతిదూలి వాకిండ్లఁ ద్రెళ్లెడివారు;
నై లంక ఘూర్ణిల్ల నంతంతఁగదియ
నా లోకభయదంబులై మీఱిమీఱి
యురుసింహములఁబోలి యుగ్రత మిగిలి
కరికుంభవిదళనగతి మండిమండి
యోజఁబెంపారు రాహుతులచందమున
వాజులమీఁదికి వడి దాటిదాటి
తగ నించువరవిటోత్తముల చందమున
మొగిఁగామినీకుచంబులు ప్రాఁకిప్రాఁకి
భావించి యన్యులఁబ్రహసించువారి
కైవడి నాలుకల్ కడుఁగ్రోసి క్రోసి
తగిలి సంతసమునఁదలకొన్న వారు
మిగిలియుబ్బెడిగతి మిన్నంది యంది
పెలుకుఱి పఱతెంచు భీతులపగిదిఁ
దొలఁగక నిగుడి గొందులు దూరి తూరి
వాలుచు నిబ్బంగి వాయునందనుని
వాలాగ్ని లొగి లంక వడిఁ[1]జుట్టి కాల్చెఁ.
గాల్చిన నుబ్బి దిక్పతులు దేవతలు
"మేల్చుట్టమితఁ."డంచు మెచ్చి తన్‌బొగడ
హనుమంతుఁడంతట నంతరంగమున
జనకజమరణంబు శంకించి బెదరి:
"యీ లంకతోఁగూడ నినవంశుదేవిఁ
గాలిచితిని గన్నుగానక క్రొవ్వి;
యే నింక రఘురాము నేమనికాంతు?
జానకిసేమ మేసరణిఁబల్కుదును?
దప్పెఁగార్య."మటంచుఁదల్లడంబంది
యప్పుడు దనమది నట వివేకించి
"యే తల్లిదీవన నీ ఘోరవహ్ని
నా తోఁక రోమమైనఁగమర్ప వెఱచె.
నట్టి యా దేవికి నగ్నిచే భయము
వుట్టునే? యిది యేటిబుద్ధి?"యటంచు
ధరణిజమదిలోని తాపాగ్ను లార్చు
వెరవున వాలాగ్ని విషధిలో నార్చి

1. బేర్చి.

వెస నశోకారామవీథికిఁబోయి
యసురకాంతలు భయంబంది వీక్షింప
దనుజకాంతలచేతఁ దన సేమమెల్ల
విని మున్నె సంతోషవివశయై యున్న
జనకపుత్త్రికి మ్రొక్కి సన్నిధి నిల్చి
తన పౌరుషములెల్లఁదగ విన్నవించి:
"యిదె పోయి తెచ్చెద నినకులేశ్వరుని,
మదిలోన [1]నీకు నుమ్మలికంబు దీర."
నని:"యింకఁబనివిందు."ననుచు సీతకును
వినయంబుతో మ్రొక్కి వీడ్కొని కదలి
తడయక పశ్చిమద్వారంబునందు
వెడలుచుఁబావని వెస నేపుమిగిలి
తలుపులు వడఁదన్నఁదలుపులు విఱిగి
యిలఁగూలె రాక్షసులెల్ల భీతిల్ల.

హనుమ యంగదాదులఁగూడుట

నురువడి నా లంక యొకటఁగంపింప
బరవసంబునఁబేర్చి పదిలుఁడై వెడలి
వరుసతో నట్టళ్లు వడిఁగూలఁదన్ని
యరిగి సువేలాద్రి నవలీల నెక్కి
కలయ లంకాపురిఁగల దైత్యులెల్లఁ
బెలుకుఱి భీతిల్లఁ బెల్లార్చి యార్చి,
కడఁగి సానువులు భగ్నంబులై యబ్ధిఁ
జెడి కూల వడి గండశిలలెల్ల డుల్ల,
నంగద మైవెంచి యద్రిశృంగములు
క్రుంగఁగుంభినిక్రుంగఁగుప్పించి యెగసి
యటుదాటి బలువిడి నాకాశవీథిఁ
బటుసత్త్వదేహసంపద వచ్చివచ్చి
యరుదైనపేర్మితో నబ్ధిమధ్యమునఁ
బరగెడుమైనాకపర్వతాధీశుఁ
గని యందుఁదనమేనఁ గల డప్పి దీర్చి
కొని పర్వతుని వీడుకొని యట వచ్చి
పొలుపొందఁదనజవంబునుఁ బెంపుసొంపుఁ
దలకొని జలధియుత్తరతీరభూమి
నతిసత్త్వసంపన్నుఁడై వచ్చి నిలువ
నతనిసంతోష చిహ్నములెల్లఁజూచి
యంగదుండాదిగా నగచరోత్తములు
సంగతి నెదురుగాఁజని కౌఁగిలించి
ప్రకటించి యందంద పరిణామ మరసి
యొకట నందఱుఁగూడి యోలిఁగూర్చుండి
పోయినకార్యంబు పొలుపొంద నడుగ
నా యున్నతోన్నతుండందఱఁ జూచి:
"కపులార! యేను మీ కరుణమైఁజేసి
యుపమింప నరుదైన యుదధి లంఘించి
యగణితవైభవంబగు లంకఁజొచ్చి
తగిలి శోధించి సీతాదేవిఁగాంచి
యినకులాధిపుఁడానతిచ్చిన తెఱఁగు
జనకనందనతోడ సకలంబుఁజెప్పి
యింతికి ముద్రిక యిరవొంద నిచ్చి
యింతిశిరోమణి యిట పుచ్చుకొనుచు
వచ్చితి నే."నన్న వనచరాధిపులు
నిచ్చలో హర్షించి యెంతయు మెచ్చి

1. నింక, ఁగల్గు. 2.యింపు సొంపొంది.

హనుమంతు నందఱు నన్నిచందములఁ
గొనియాడి కొనియాడి కోర్కులఁదేలి
యున్నచో నంగదుఁడురుపరాక్రముఁడు
క్రన్నన నుత్సాహకలితుఁడై పలికె:
"జనకజ మనమింక సాధించి తోడు
కొనిపోయి రఘురాముఁగూర్చుట లెస్స.
యటుగాన యిప్పు డీ యంబుధి దాటి
పటుపరాక్రముఁడైన పంక్తికంధరుని
సుతులతో హితులతోఁజుట్టాలతోడ
నతిరయంబునఁజంపి యవనిజఁగొనుచు
వత్తములెం."దన్న వాలిసూనునకు
నత్తఱి ఋక్షేశుఁడనియె భావించి:
"మనల సుగ్రీవుండు మైథిలి వెదకఁ
బనిచినపనులెల్లఁబావని వలన
ననఘాత్మ! సఫలంబులయ్యె; నీ మీఁద
నినకులాధిపునితో నీ వార్త దెలుపఁ
బోవుట దగు."నన్న బుద్ధి నొండొరులు
భావించి దాని కేర్పడ సమ్మతించి
వనచరుల్ నాఁ డెల్ల వార్ధితీరమున
ననిలసూనుఁడుఁదారు నర్థితో నుండి
బహుమూలఫలములఁబరితృప్తినొంది
మహితసత్త్వాధికుల్ మఱునాఁడు గదలి
ధరణిపై మేరుమందరములకంటెఁ
బరపైనదర్దుర పర్వతంబునకుఁ
జనుదెంచి యగ్గిరిసానుదేశముల
వనమూలఫలములు వడి నాస్వదించి
యా యద్రిపతిమీఁద నా రాత్రి నిలిచి
యాయతభుజశక్తులంత వేగుటయు:

మధువనమందు వానరులు విహరించుట

"మనమింక సుగ్రీవుమధువనంబునకు
నెనసినకడఁకతో నేఁగి యందఱముఁ
దనివోవఁదేనియల్ ద్రావకయున్న
మనదప్పి పోదని మది విచారించి:
"యినకులాధిపుపనులెల్ల సాధించి
చనియెద.మటుగాన జలజాప్తసుతుఁడు
మనమీఁదఁగోపించి మర్దింప వెఱచు."
నని నిశ్చయముసేసి యందఱుఁగూడి
హనుమంతు[1]నంగదు నపుడు ప్రార్థించి
యనుకూలముగ వారి యనుమతి వడసి
యాతతబలులు మధ్యాహ్నంబుకొలఁది
కేతెంచి మధువనంబేపుమైఁజొచ్చి
దిక్కుల వెదచల్లు తేనెతావులకు
గ్రుక్కిళ్లుమ్రింగుచు గునిసియాడుచును
గొనసెవుల్ ఱిక్కించి కొక్కిరింపుచును
గినిసి యొండొరులఁదర్కించుచు వేడ్క
లెనయంగఁదమతమ కిష్టంబులైన
వనభూములకుఁబాఱి వనచరాధిపులు
ధీనిధుల్ మఱి పూవుఁదేనియల్ జుంటి
తేనియలును బుట్టతేనె మున్నైన
పలుదేనియలు గ్రోలి ఫలములు నమలి
కలయఁబూవులు రాల్చి కాయలు దుల్చి

1. నుతియించి య.

తలిరుఁగొమ్మలు ద్రుంచి తరుకోటి వంచి
మలయుచుఁగొమ్మకొమ్మకు దాటిదాటి
యొలసి పూఁదీగల నుయ్యల లూఁగి
కొలఁకులఁగ్రీడించి కూడి వర్తింప
నా లోన దధిముఖుండనఁగ నా వనము
పాలించుచుండెడుప్లవగుఁడొక్కరుఁడు
అసమానకోపుఁడై యందఱఁగినిసి
వెసఁదమ్ముభర్జించి"వెడలిపొం."డనుచు
వనపాలకులచేత వరుసఁద్రోయింప
వనచరుల్ వెసఁబాఱ వారి వారించి
వడి నంగదుండును వాయునందనుఁడుఁ
దడయక దధిముఖు ధరణిపై లీలఁ
గెడపి బెట్టుగ మోము క్రిందుగా నీడ్చి
పొడిచి త్రోచుటయును బొలుపేది వాఁడు
కోపించి మొఱవెట్టుకొనుచును బోయి
భూపాలుపదపద్మములకు లక్ష్మణుని
శ్రీపాదములకు సుస్థిరభక్తి మ్రొక్కి
యా పద్మహితసూనునడుగుల కెఱఁగి:
"దేవదానవులకు దృష్టింపరాదు
దేవ! నీ వనమెల్లఁ; దేజంబు[1]మెఱసి
పెనఁగొని వనచరుల్ పెక్కండ్రతోడఁ
జనుదెంచి యసమానసత్త్వులై కూడి
యా మరుత్తనయుండు నా వాలిసుతుఁడు
నీ మధువనములోనికి నేఁడు వచ్చి
తగిలి మ్రాఁకులు వ్రాఁకి తరుశాఖ లలమి
తిగిచి పండులు దిని తేనియల్ గ్రోలి
యిది రాచవనమని యిచ్చ భీతిలక
కుదియక యింత గైకొనకున్నఁజూచి
యెడపక జంకించి యేను మీ యాన
పొడిచి త్రోచుటయును బొడిచిరి నన్ను."
ననివాఁడు మొఱయిడ నలిగి సుగ్రీవుఁ
డెనసి మర్దింప నూహించినఁజూచి
యంత నా వృత్తాంత మంతయు నెఱిఁగి
సంతతజయశాలి సౌమిత్రి వలికెఁ:
"దొలఁగక యంగదాదులు మహాకపులు
నెలకొని సుగ్రీవ! నీ యాజ్ఞ వ[2]నము
తలఁకింతయును లేక తమయంతఁజొచ్చి
నలిఁదేనె ద్రావుచున్నారేని వినుమ!
యాతతభుజశక్తులగు వారిచేత
సీతాధిపతి పనుల్ సిద్ధింప నోపుఁ;
గాకున్న నీ యాజ్ఞ గడవ నోపుదురె?
కైకొని పిలిపింపు కడఁకతో వారి."
నని బుద్ధిసెప్పిన నర్మనందనుఁడు
తన బుద్ధిఁగైకొని దధిముఖుఁజూచి
"శ్రీరాముకార్యంబు సేసిరి; కాన
వారిచేసినచేఁత వారికిఁజెల్లె.
నూరక యీ శోక ముడిగి నీ వింక
వారిఁబుత్తె." మ్మన వాఁడంత నరిగి
హనుమంతు నంగదు నా జాంబవంతుఁ
గని మ్రొక్కి:"తన తప్పుఁగాచి మన్నించి
వనచరోత్తములార! వడి నేఁగుఁడింక;
వనములోపల నుండవలవదు మీరు;
మిమ్ముఁబుత్తెమ్మని మిహిరతనూజుఁ
డిమ్ముల నా కానతిచ్చి పుత్తెంచె."

1. సెఱచి. 2.లన.

ననువార్త సెప్పిన నందఱు నుబ్బి
యినసూనునాజ్ఞకై యెదఁగొంకువాలి
తనయుని నూరార్చి తడయక పేర్చి
వనచరాధీశులు వనభూమి వెడలి
యుప్పొంగుకడఁకల నుప్పరంబెగసి
యప్పుడు మేఘంబులట్ల మ్రోయుచును
వారక చనుదెంచువారి చిహ్నములు
దూరంబునందె సంతోషించి చూచి
యినజుండు గపిసేన నెదురుగాఁబంచి
యనురక్తి రప్పింప నర్థితో వచ్చి

సీతాకుశల వృత్తాంతమును రామునకెఱిఁగించుట

జగతీశుఁడగు రామచంద్రునంఘ్రులకు
నగచరుల్ దండప్రణామముల్ సేసి
తదనంతరము సుమిత్రాతనూజునకుఁ
బిదప నర్కజునకుఁబ్రీతితో మ్రొక్కి
యందఱుఁగొనివచ్చి హనుమంతు నపుడు
ముందఱ నిడికొని ముదము దీపింప
శ్రీరామచంద్రుని సింహాసనంబు
చేరువ నోలి నాసీనులైయుండ;
వలనొప్పఁదమపోయివచ్చిన తెఱఁగు
దలకొని వినఁగోరు ధరణీశుతలఁపు
హనుమంతుఁడెంతయు నాత్మలో నెఱిఁగి
ఘనమైన భక్తితోఁగరములు మొగిచి:
"కమలాప్తకులనాథ! కంటి వైదేహిఁ
బ్రమదాశిరోమణిఁ బరమకల్యాణి
ధరణీశ! నీ యాజ్ఞఁదల మోచికొనుచు
నరుదైన దేశంబులన్నియు వెదకి
చిరశక్తి సంపాతిచేఁద్రోవ యెఱిఁగి
యరిగి సముద్ర మే నవలీల దాటి
యొనర దక్షిణవార్ధి నున్నతమహిమఁ
దనరు త్రికూటాద్రిఁదద్దయు నొప్పి
దానవకులపాలితంబైన లంక
యే నొక్కరుఁడఁజొచ్చి యెల్లచో వెదకి
ధరణిజఁగానక తద్దయు వగచి
యరిగి రావణునియుద్యానంబుఁజొచ్చి
పరికించి రాక్షసభామలు దన్నుఁ
దిరిగి చుట్టును నుండ, దేవ! మీ దేవి
యుపవాసములఁగ్రుస్సి యొక మ్రానిక్రింద
విపులదుఃఖంబులవెల్లిలో మునిఁగి
చెక్కిటఁజేయూఁది చిత్తంబులోన
నెక్కొన్నవగలతో నినుఁదలంచుచును
దనుజుఁడు సనుదెంచి [1]దండించు తెఱఁగు
తన దిక్కులేమికిఁ దలపోసి పోసి
యుడుగక కన్నీళు లోరంతప్రొద్దు
వడియ నిట్టూర్పులు వడిఁబుచ్చి పుచ్చి
మాసినచీరతో మలినయై ధూళి
ధూసరితాంగియై తూలి కైవ్రాలి
తలయూఁచి తలయూఁచి తలకొన్నవగలఁ
బలుమాఱు వ్రేఁగుచుఁబలవింపఁజూచి
మీనాక్షి చిహ్నముల్ మీరు నాతోడ
నానతిచ్చిన జాడలన్నియుఁజూచి

1. తనుఁదెచ్చు.

క్రమమున మఱి సీతగా నిశ్చయించి
కమలాక్షిఁబిదప డగ్గఱిపోయి మ్రొక్కి
తామరసాక్షితోఁ దగుమాటలాడి
లేమకు మీ యంగుళీయకం బిచ్చి
మగువశిరోమణి మఱి పుచ్చుకొనుచు
జగతీశ! యే నిట జలధి లంఘించి
వచ్చితి నే." నని వసుధాధిపతికి
నచ్చుగా సతివియోగాగ్నికీలలకు
మ చ్చిదియన నొప్పు మాణిక్యమిచ్చె
నిచ్చిన నా రత్న మేర్పడఁజూచి
యనురాగమున దాని నల్లనఁబుచ్చు
కొని డెందమునఁజేర్చుకొని మూర్ఛఁబోయి
యొకకొంతప్రొద్దున కొయ్యనఁదెలిసి
ప్రకటధైర్యంబునఁబ్రాణముల్ నిలిపి
నృపతిబాష్పాకులనేత్రుఁడై చూచి
కపినాథు సుగ్రీవుఁ గరమర్థిఁబలికె:
"భానుజ! నా ప్రాణపదమైన యట్టి
మానినీమణి శిరోమణి చూచినపుడె
నా మది కరఁగుచున్నది లక్కవోలె.
నీ మణి మా మామ కిచ్చె నింద్రుండు
యాగసంతృప్తుఁడై యాత్మలో మెచ్చి;
యా గుణనిధి జనకావనీవిభుఁడు
నట్టి యా మణి సీతయౌఁదల వేడ్కఁ
గట్టి పెండిలి సేసెఁగరమర్థి నాకు;
నన్ను లతలమిన్న యైన యా సీత
నెన్నఁడు నెడఁబాయ దీ[1]మణి; నేఁడు
నాతిని నన్ను మన్ననఁగూర్పవచ్చు
దూతిక యన సిరుల్ దులకింప వచ్చె,
ననియని యందందయక్కునఁ జేర్చి
హనుమంతు మఱియును నట చూచి పలికెఁ
"బరమపుణ్యాత్మక! పవనజ! నీవు
మరలి యేతెంచుచో మగువ యేమనియె
జెప్పుమేర్పడ."నన్న శ్రీరాముఁజూచి
చెప్పంగఁదొడఁగె నంచితసత్త్వధనుఁడు:
"ఎడపనివగలతో నే నొక్కభంగిఁ
గడపితిఁబదినెలల్ కాకుత్థ్సుఁబాసి.
చలమూఁది రెండుమాసములకుఁబిదపఁ
బెలుకుఱ నన్నుఁజంపెదనన్నవాఁడు
రావణుఁ;డటు గాన రామభూపతికి
నే విధిఁ దన జీవమిటమీఁద నిలువ
దని విన్నపము సేయు మనియె;మా తండ్రి
తను సత్యధనుఁడని తగ నిచ్చినపుడు
విలసిల్లుకల్యాణవేదిపై నుండి
వలనొప్ప నగ్ని దేవర సాక్షిగాఁగఁ
గరమర్థి నన్నెల్లకాలంబు విడువ
కరసి రక్షించెద నని తెచ్చె; నన్ను
నరయకుపేక్షించె; ననదఁగాఁజేసెఁ
బరికింపఁడని విన్నపముసేయు మనియెఁ.
దక్కక చనుదెంచి తన ధర్మపత్ని
నొక్కఁడెత్తుకపోవ నూరకయునికి

1. మిన్ను.

మహిలోన వీరధర్మము గాదుగాన
విహితమంతయు విన్నవించితిఁగాని,
వలనొప్ప నా మనోవాక్కాయకర్మ
ములు పూని తనయందె పొంది వర్తించు
నెనయంగ నా యొడలెందుండెనే [1]ని
నని విన్నపము సేయు మనియె నద్దేవి.
తనుఁజిత్రకూటాద్రిఁదగ నొక్కకాకి
చెనకుటయును, మనశ్శిలచేత మీరు
లీలతో మకరికల్ లిఖియించుటయును,
శీలించి గుఱుతుగాఁజెప్పి నన్ననిచె."
నని లక్ష్మణునితోడ నర్కజుతోడ
జనకజపలుకులు సకలంబు సెప్పెఁ.
జెప్పినఁగపివీరసింహంబులెల్ల
నప్పుడు దమలోన హర్షించి రంత.
నని యాంధ్రభాష భాషాధీశనిభుఁడు
వినుతకావ్యాగమవిమలమానసుఁడు

* * * *

నసమానలలితశబ్దార్థసంగతుల
రసికమై చెలువొందు
రామాయణమునఁ
బరగనలంకార భావనల్ నిండఁ
గరమొప్పుసుందరకాండంబు సెప్పె.
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు

* * * *

లెందాఁక వేదంబు లెందాఁక దిశలు
నెందాఁక భువనంబు లేపు దీపించు
నందాఁక నీ కథ యక్షరానంద
సందోహదోహళాచారమై పరగు.

****

1. మి–యని.

రంగనాథరామాయణము

6

యుద్ధకాండ

శ్రీ రాముఁడు హనుమఁగొనియాడుట

శ్రీరామచంద్రుఁడాశ్రితహితోదయుఁడు
వారిజబాంధవ వంశవర్ధనుఁడు
ప్రియములయందెల్లఁబ్రియమైనయట్టి
ప్రియవాక్య మంజనాప్రియసుతుచేతఁ
బ్రియమున విని తన ప్రియసతి యునికిఁ
బ్రియము[1]న భావించి ప్రీతితో ననియె:
"హనుమంతు చేసినయంతకార్యంబు
చనునె చేయంగ నిర్జరులకునైన!
నరయ సత్త్వమున నీ హనుమంతుఁడొండెఁ
గరువలియొండె, నగ్గరుడఁడునొండె,
వనధి దాటఁగఁజాలువారలుగాక!
మనమునఁదలపోయ మఱి యెవ్వఁడోపు?
దేవగంధర్వదైతేయ[2] కిన్నరులు
భావించి చొరరాక పగలును రేయు
రాక్షసానీక విరాజిత బాహు
రక్షితంబగు లంక రయమునఁజొచ్చి
ప్రాణంబుతోడన బ్రదికి క్రమ్మఱఁగ
నేణాంకధరుఁడైన నెట్లు రానేర్చుఁ?
గడు[3]మోదమునఁబెద్దగార్యంబు పతికి
వడిఁజేయు నెవ్వఁడు వాఁడుత్తముండు;
ఏలినపతి కార్య మెడరైనయెడను
[4]వాలూర నటు చేయువాఁడు మధ్యముఁడు;
పలుమాఱు[5]మూల్గుచుఁబతివంచుపనికిఁ
దొలఁగఁ[6]బాఱెడువాఁడు దుస్సేవకుండు
ఈ మూవురందును నెక్కువయైన
యా మేలివాఁడయ్యె నఱ యింత లేక
యనురాగమునఁబెద్దయైన నా కార్య
మనుపమంబుగఁజేసె ననిలనందనుఁడు.
కావునఁబ్రత్యుపకార మీతనికి
నే విధంబునఁజేయ నే నేర్చువాఁడ?
నాలింగనంబె నా యర్థ."మంచతని
నాలింగనము సేసె నప్పుడవ్విభుఁడు.
ఈ రీతి మెచ్చి యా యినసూతి వినఁగ
నా రాముఁడనియె నా యాంజనేయునకు;
"ననిలతనూజ! నీ వంబుధి దాటి
జనకజఁగని రాఁగ సంతోష మొదవె.
నిట నాకుఁబొడమిన యీ ముదంబెల్ల
నిటమీఁద మఱి తుద[7]నెట్లొనొ[8]కాని.
యది యెట్టిదంటేని నగ్గలంబైన
యుదధి లంఘింపంగ [9]నోపెడి [10]వెరవు
కపిసేన కెబ్బంగిఁగలుగునో యనుచుఁ
గపినాథ! నా మది గలఁగంగఁజొచ్చె."
ననిపల్కి యటమీఁద నాస్యంబు వంచి
మనుజేశుఁడేమియు మఱి పల్కకున్న

1. రెట్టింప సం, రెట్టించిన ప్రీతి (ప్రియము) 2.ముఖ్యులకు. 3.నెయ్య. 4.వాలాయముగఁజే. 5.మునుకుచుఁ. 6.జారెడు. 7.నెట్టిదో. 8. తెలియ. 9. నోపరెవ్వరును. 10. తెరువు.

శ్రీరామదేవుని చిత్తంబుకలఁక
నా రవిజుఁడు మాన్తు నని విచారించి:
"యిది యేమి దేవ? నీ వితరులభంగి
మదిలోన శోకంబు మాన[1]వెప్పుడును?
దాటరా దననేల? [2]దాటుద; మబ్ధి
దాటి సువే[3]లాద్రి దాటి యా లంక
సాధించి రావణుఁజంపి లోకముల
బాధ మా[4]న్చెదము భూపాలకా! చూడు
మూర్వీశ! కపులెల్ల నుద్యోగ[5]పరులు;
[6]దోర్విభవాఢ్యులు దుర్జయక్రములు.
వీరుండ రాఘవోర్వీనాథ! నీకు
వారక యిబ్భంగి వగవ నేమిటికి?
నుద్యోగి వగుము; సముద్యోగి కెందు
సద్యఃఫలంబులు సకలకార్యములు.
నుత్సాహియగువాని కులుకుదు రహితు
లుత్సాహ రహితున కులుకరు[7]గాని."
యని[8]యతఁడిబ్భంగి నాడు వాక్యములు
విని హనుమంతుతో విభుఁడర్థిఁబలికె:
"వేఁడుదుఁ; గాదేని వెడలు నా యంప
వాఁడిమినైనను వార్ధి నింకింతు;
బంధింతు[9]ఁగాదేని[10]ఁబవనతనూజ!
కంధి దాటుట యెంతగగనంబు నాకు?
నది యెంతపని[11]విను మనిలనందనుఁడ!
పదిశిరంబులవాని పట్టణంబునకు
నెన్నికోటలు? బలమెంత వీక్షింప?
[12]నన్నిటి గవనులు నవి యెవ్వి[13]ధంబు?
కావలియుండు రాక్షసు[14]లెందఱందు?
భావింపఁదద్గృహపంక్తులే తెఱఁగు?
చూచివచ్చితి[15]కాన చూచిన తెఱఁగు
నీ చేత వినియెద నిక్కంబు సెపుమ."
యనిన నంజలి మోడ్చి యాంజనేయుండు
వినయోక్తులెసగ నవ్విభున కిట్లనియె:

లంకావైభవమును హనుమ రామున కెఱిఁగించుట

"నుడు[16]గక మదధార లొలుకుచు నుండఁ
గడు[17]నొప్పుపర్వతాకారంబు లగుచు
రౌద్రంబు మోముల రంజిల్లుచుండు
భద్రదంతావళప్రతతు లగ్గలము.
పెక్కాయుధంబులఁబెరిగి చూడ్కులకు
నక్కజమై ఘోరమై [18]కనుపట్టు
గొడగులుఁబడగలుఁగొమరారు[19]పెక్కు
నడియాలములుఁడెక్కియంబులుఁగ్రాల
భానుబింబప్రభాపటలంబుపగిది
మానైనమణిదీప్తిమహి[20]మ [21]వెలుంగు
రథికసారథిమనోరథములై యుండు
రథములెక్కుడు దశరథరాజతనయ!

---

1. వయ్యెదవు. 2.దాటెద వబ్ధి 3.లయు. 4.న్చెదవు. 5.యుతులు. 6.దోర్విక్రమా. 7.గాక. 8. యినసూనుఁడిట్లా. 9.నొందేని. 10.బాణజాలముల. 11. యిప్పు డనిల. 12.నెన్నిగవను లవి యెవ్విధంబుండు. 13.ధములు. 14.లెవ్వరందు. 15.కదా. 16.గని. 17.ఁగ్రొవ్వి. 18.చెల్లుచుండు. 19. చుండు. 20. వెలుఁగొందు. 21. ఁజెన్నొందు.

ఘనవీరరసవార్ధికరదులో యనఁగఁ
దనరారి యెంతయుఁదఱచువన్నియల
మెఱసి[1]చూడ్కులకును మిఱుమిట్లు[2]గొలుప
వఱలిన హేషారవంబులు సెలఁగ
హరి ఘోటకంబులనైన వేగమున
హరియింప నోపినహరిశక్తి గలిగి
హరులెంతయును మనోహరములై యుండు
హరి[3]వాజు[4]లను మెచ్చనట్టి వగ్గలము.
పిడుగులతోడఁబ్రబ్బిననల్లమొగుళు
లడరి దానవరూపు లయ్యెనోయనఁగఁ
గాదేని హరుఁడు [5]మ్రింగఁగఁబడ్డగరళ
మీ దైత్యకోటియై యెసగెనో యనఁగఁ
బ్రలయకాలమునాఁటి పావకధూమ
మలవడ రాక్షసు లైరొకో యనఁగ
నేర్చి రౌద్రముతోడ [6]నెనయించి నడపు
గూర్చిన నల్లనికొండలో యనఁగఁ
గలిగినయట్టి రాక్షసు[7]లకు సంఖ్య
గలుగదు దేవ! రాఘవధరాధీశ![8]
అజుఁడాదిగా సుర లలమిననైన
భుజబలంబున వారిఁబోలంగ లేరు.
ఉర్వీశ! లంకలో నున్నతంబగుచు
సర్వలోకంబుల సరిపోల్చరాని
మానైనకోటలు మఱి యేడు గలవు
వీనుల కింపుగా విన్నవించెదను:
[9]జుట్టు లోనట్టళ్లు చూపట్టునట్టి.
యిట్టికకో టొప్పు నిక్ష్వాకుతిలక!
యా లోనఁగలుకోట;యం[10]దుక్కుఁగోట;
జాలకంబుల నొప్పుసరిరాగికోట;
దంచనంబులతోడఁదగిలి యిమ్మైన
కంచుకోటొక టొప్పు కమలాప్తవంశ!
యజభవాదులకైన[11]నరిగొనరాని
రజతంపుఁగో టొప్పు రాజేంద్రతనయ!
మణి[12]మరీచులతోడ మానైనమహిమ
ప్రణుతింపఁగల దందుఁబసిఁడికోటొకటి.
కాలునివక్షంబుకరణిఁ[13]బల్పెక్కు
మేలైనతలుపుల మెఱసి యెంతయును
నక్కోటలన్నింటియందును జూడ
మిక్కిలిదీప్తుల మిక్కుటంబగుచు
నఖిలరత్నముల మేలైనవాకిళ్లు
నిఖిలావనీనాథ! నెఱి నాలుగేసి.
వరయంత్రవిధుల దివ్యంబు లైనట్టి
శరచాపచయము లసంఖ్య[14]ంబు లందు[15]

1. నచూడ్కులు. (ల) 2.గొనఁగ. 3.హరాదులు. 4. లును మెచ్చు. 5.గ్రగతి మ్రింగు. 6.నెనసియంగంబు. 7.లు పెక్కండ్రు–గలరందు. 8.దట్టమైయట్టళ్ళఁదనరి చూపట్టు– నిట్టికకోటయు నిరవైన ఱాతి, కోటయుఁబొడవునఁగొమరొందు నినుప–కోటయు నట యుక్కుఁగోటయుఁగంచు, ఁగోటయు మఱి వెండికోటయుఁబసిఁడి – కోటయు నన నేడు కోట లొప్పారుఁ, గాలుని వక్షంబు... 9.చుట్టి(ట్టు) రా నట్టళ్లు చోద్యమై చూడని. 10. దిన్నకో. 11.నటుచొరరాని. 12. కుడ్యముల చేత మానైన యట్టి . 13. బెంపెక్కి . 14. మై యుండు. 15. చుట్టులోనట్టళ్లు ... ఇత్యాదిగా.... పసిఁడికోటొకటి – అను వఱకుగల భాగము కొన్ని ప్రతుల నీ తరవాయి నున్నది.

నా కోటచుట్టును నఖిలలోకేశ!
భీకరమకరసంభృతములై పరగు
నాలు[1]గునడవలు నాల్గగడ్డలును
జాలంగఁబాతాళ[2]సదృశమై యొప్పు.
దేవ! యా నాలుగు తెరువులయందుఁ
గావలి పెక్కురాక్షసకోటులుండు.
నమితశిలాబాణయంత్రజాలములు
తమతమయంతన దాయలఁజంపు.
నవియన్ని యిట్టిట్టివని యెన్ననేల?
యవనీతలేశ! మహావైభవమున
వారక సేనతో వాహ్యాళి వెడలి
యా రావణుండు నిత్యము[3]ఁదోడుసూచు
వాలినమదమున వడిఁగయ్యమునకుఁ
గాలుదువ్వుచు నుండుఁగమలాప్తవంశ!
యగ్గలికయు లావు నడరువైరులకు
లగ్గవట్టఁగ రాదు లంక భూనాథ!
జల వన కృత్రిమ స్థల శైల దుర్గ
ములు[4]నాలుగుండు సముద్రంబులోన
నది యెల్లకాలంబునందును; గాని
కదియఁబోవఁగ రేవు గానంగరాదు.
మృత్యుజిహ్వానుబోలి మెఱుఁగులతోడి
యత్యుగ్రశూలంబు లనిశంబుఁబట్టి
కడు నుగ్రదైత్యులు గాచియుండుదురు
పడుమటివాకిటఁబదివేలసంఖ్య.
లక్షదైతేయు లా లంకాపురంబు
దక్షిణద్వార ముద్ధతిఁగాతు రెప్పు.
డట దూర్పువాకిట నమరారి యుండుఁ
బటుతరచతురంగబలసమేతముగ.
నగణితశస్త్ర సహాయమై యుండుఁ
దగ నొక్క లక్ష యుత్తరపువాకిటను.
జాలురాక్షసులు లక్షయు నిర్వదేను
వేలు దత్పురమధ్యవీథి నుండుదురు.
ఆ లంక మీ కృప నర్కకులేశ!
యే లీలఁజొచ్చితి నింతగైకొనక;
వడిఁజొచ్చి యా నడవలు గూలఁదన్ని
యడరి కోటలు[5]ద్రవ్వి యగడితల్ పూడ్చి
యచ్చెరువుగ లంకయంతయుఁగాల్చి
వచ్చి మీ శ్రీపాదవనజముల్ గంటి.
నడిగి యక్కడికార్యమంతయు వింటిఁ.
దడయ నేటికి? నబ్ధి దాటుద మింక.
దాటినయప్పుడే దశకంఠులంక
మీటివైచెదరు వ్రేల్మిడిలోనఁగపులు."
అనవుడు రఘురాముఁడర్కజుఁజూచి:
"యినసుత! యాలస్య మేటికి? నింక[6]
వెడలింపు కపిసేన విజయలగ్నమునఁ;
గడులెస్స మధ్యాహ్నకాలంబు[7]నందు.
నా యస్త్రమును[8] దక్కనరభోజ[9]నునకు
నే యుపాయముగల? దెందు[10] దాఁగెడిని?"

1. గగడ్తలునాల్గుదిక్కులను. 2.సమితి నొప్పారు. 3.బారుచూచు, దొరయుచును. 4. నాఁగనుండు 5. ద్రోచి. 6. నిది శుభలగ్నంబు; ఈ ముహూర్తమునఁ - గదలుట కార్యంబు కపిరాజ, మనకు 7. మనకు. 8.దక్కి, దక్కు . 9. నుండు. 10. దాఁగినను.

అని నీలుదెసఁజూచి యర్కవంశజుఁడు:
వినుమని బుద్ధిగా వెసఁజెప్పె నపుడు:
"కడు నింపుదనమును గడు నిర్మలంబుఁ
గడు తీపుఁగల [1]నీరు గలుగంగఁజూచి
పరిపక్వఫలములభరితంబులైన
[2]తరువులనీడలు తఱచైన త్రోవ
నడ [3]వుము ముంగలి నలిఁజొరనీక;
వడిఁబరికింపు [4]మొవ్వనిలాతివారి."
ననిన నా రామునియానతి[5]యెల్ల
విని నీలుఁడట్ల కావించె శీఘ్రమున.
నప్పుడు సుగ్రీవుఁడఖిలవానరులఁ
దప్పక రావించి దండెత్తఁబనిచెఁ.

కపిసేనలు బయలు వెడలుట

బనిచిన [6]నందంద పటురభసమున
ఘనగుహలందుండి కపిసేన వెడలె.
భూరిపదా[7]ఘాతమున నుప్పతిల్లు
ఘోరరవంబున గుహలు ఘూర్ణిల్ల
వీరగర్జనములు వీరహాసములు
వీరనాదంబులు వెస నింగిముట్టఁ
బెల్లుగాఁగొందఱు పెడబొబ్బ లిడుచుఁ
ద్రుళ్లుచుఁబటుశక్తితో దాటువారుఁ;
[8]గొందఱు పండినకుజములు మూపు
లందిడి నమలుచు నరిగెడివారు;
'రావణుతోఁగూడ రాక్షసప్రతతి
నే విధంబుననైన నేమె చంపెదము
రామభూపాలక! రణములో.'ననుచు
రామునిముందఱ రాగిల్లువారుఁ;
గెరలిపై నెగురుచుఁగేక వైచుచును
వెరవాఱఁదోఁకలు విసరి యాడుచును
జెచ్చెఱఁబర్వతశిఖరంబు లెక్కి
యిచ్చఁగొందఱు బొబ్బలిడువారు నగుచు;
నప్పుడు కపివీరు లందఱు[9]ఁజెలఁగి
రప్పరమేశ్వరుఁడానందమొంద.
నా రవంబున మ్రోసె నాకాశవివర;
మా రవంబున మ్రొగ్గె నష్టదిగ్గజము;
లా రవంబున భారమయ్యె శేషునకు;
నా రవంబునఁగూర్మ మడఁచె శిరంబు.
నిటు సేన నడవంగ నెగసినధూళి
పటలంబు మిన్నందె బహువర్ణములను
ఆ రవంబున భారమై యిల[10]నెసగు
తోరంపునిశ్వాసధూమంబు లనఁగ.
నప్పుడు ముంగలియై నీలుతోడ
నొప్పెడు సైన్య మత్యుగ్రతుండముగ,
నిరుదిక్కులందును నేపారినడచు
తరుచరబలము లుద్ధతపక్షములుగ,

1. నీటికందువల్‌చూ. 2.తరువులు నా జాడతఱచయ్యెనేని. (చైనత్రోవ) 3.పు ముంగలిసేన నడవుము నీవు. 4.మవ్వలి 5.యల్ల. 6.ఁదమతమ. 7.హతి భువనముల్ గలఁగ. 8. పొందుగాఁ గుజములు మూపుల నెత్తి–యందంద యమరించియ. 9. ప్పొంగి. 10. కెసగు.

స్ఫురణ మొప్పఁగ మధ్యమున వచ్చు రామ
ధరణీతలేశుండు [1]తన యాత్మ గాఁగఁ,
గడిమిసొంపా[2]రి చక్కఁగ వెన్కఁగాచి
వడి వచ్చుసైన్యంబు వాలంబు గాఁగ,
నురగపాశంబుల నొందంగనున్న
తరణివంశ్యుల యవస్థలు తొలంగింప
గరుడుండు భూస్థలిఁగైకొని నడచు
కరణి నొ[3]ప్పారె మర్కటమహాసేన.[4]
సరి ప్రజంఘుండుఁగేసరి దధిముఖుఁడుఁ
బరువడి సందడిఁబాయ [5]ద్రోవఁగను
జనుదెంచి రఘుపతి సహ్యపర్వతముఁ
గని యందు విడిసె లక్ష్మణసమేతముగఁ.
బెంపారువనములఁబెనుతటాకముల
నింపారు[6]నీడల [7]నెడలేని తరుల
విడిదలల్ గైకొని వెలయ నబ్బలము
విడిసె సుగ్రీవుండు [8]విడియంగఁబనుప.
మఱునాఁడు నెప్పటిమాడ్కి లక్ష్మణుఁడు
తఱిమి సేనయుఁదానుఁదద్దయు నడవ,
దొరలు మహీపతిఁద్రోచి యేఁగఁగను
ధరణి గ్రక్కదలంగఁదరుచరుల్ నడవ,
నురువీరరసమున నుప్పొంగి పొంగి
భరితసత్త్వంబునఁ బరపొంది పొంది
తనుకాంతికరదులఁ దనరారి యారి
ఘనమైన మ్రోఁత నాకసమంది యంది
మునుకొని[9]వరశైలముల నొప్పి యొప్పి
మనువంశచంద్రుచే మది నుబ్బి యుబ్బి
యా సముద్రముపెంపు నడఁగింప నడచె
భాసురంబగు కపిబలసముద్రంబు.
ధైర్యాఢ్యు లా మహీధవు లభ్రమధ్య
సూర్యచంద్రులమాడ్కి శోభిల్లి. రంత:
నదు[10]లలోఁజొచ్చి వానరసేన నడవ
నెదురు [11]దొట్టుచు నుబ్బె నెగసి యా నీరు
సహ్యాద్రి మలయాద్రి సందులనడవ
సహ్యమై కపిబలసమితితోఁబొడము
చిఱుగాలిచేఁ దరుశేఖరప్రతతు
లొఱపైన కొమ్మలొండొంటితో రాసి
యగచరావళిమీఁద నలరులు రాల్చెఁ;
దగ నట్టిదయకాదె తలపోసిచూడ
వనలక్ష్మి యా రామవల్లభు[12]ఁజూచి
యెనయఁబుష్పాంజలు లీ కేలమాను.
నప్పుడు కపివీరు[13]లయ్యద్రియెడల
నొప్పెడికొలఁకుల నురువడిఁజొచ్చి
యా నిర్మలోదక మారంగఁ గ్రోలి
యానందమునఁబొంది యందంద కదిసి
కమనీయమృదుకరకమలయుగ్మములఁ
గమలముల్ ద్రుంతురు[14]గములుగాఁబట్టి
"కమలాకరంబ! మా కమలాప్తకులుఁడు
కమలారి యుద్ధతిఁగమలముల్ ద్రుంచు

1. తగనా. 2.రంగఁగడువెన్క గొల్చి, పింగలియునై . 3.ప్పారు మర్కటసేన నడచె. 4.నివ్విధంబున సేన లేపారి నడవ-నవ్వనచరనాథులందఱుఁ గొల్చి, సరి... 5.వ్రేయఁ. 6. కొలఁకుల 7.నిరవైన. 8.విడిసె నంగదుఁడు. 9.వన. 10.లోలిఁ. 11.చొచ్చుచు. 12.నెదుర-నె 13.లాయాయికడల. 14. గమలంగఁ.

క్రమమొప్పఁగా దశకంధరువదన
కమలముల్ ద్రుంచు. "నన్‌కరణిఁజెలంగి.
'తొగలు దట్టింతుము దుష్టారిసతుల
తొగలు జానకి యింకఁదొలఁగంగవైచుఁ
దొగలారా! యిటమీఁదఁదొగ యిట్టి'దనుచు
దొగలెల్లఁజిదిమివైతురు పెచ్చుపెరిగి.
బిరుదులై యసురులప్రేవులు వెఱుకు
కరణిఁబెర్కుదు రోలి ఘనమృణాళముల.
నిటు వినోదించుచు నెల్లవానరులు
తటములమీఁది కుద్ధతశక్తి దాటి
గిరులెక్కి పణఁకులఁగ్రిక్కిఱి యంగఁ
బెరల తేనియ లాని[1]పెన్నీరు గ్రోలి
కడు నుత్సహించి యుత్కటబలాధిపులు
నడచిరి వానర నాయకోత్తములు.

రాముఁడు మహేంద్రాద్రినుండి సముద్రముఁగాంచుట

ఇనవంశ్యుఁడపుడు మహేంద్రాద్రి యెక్కి
యనతిదూరంబున నంబుధిఁగనియెఁ.
గరిమకరంబులు కరిసమూహములుఁ
దరఁగలు గుఱ్ఱపుదళముల పెల్లుఁ
గమఠకర్కటములు ఘనరథావళులు
సమ[2]దజలార్భకసమితి భటాలి
పొలుపారు ఫణిఫణంబులు కేతనములు
లలిఁ[3]జోఱమీలవాలము లడిదములుఁ
జలదురుమీనాళి చామరప్రతతి
తలకొన్ననురువు సితచ్ఛత్రచయముఁ
బెనుపొందు ఘోషంబు భేరీరవంబు
వినుతింప నీరంబు వీరరసంబుఁ
గా'నన్నుఁజొచ్చినకడిఁదిరావణుని
నే నేల చంపంగనిత్తు.'నన్‌మాడ్కిఁ
దన[4]రిన క్రూరసత్త్వస్థితిఁ బేర్చి
తన కెదురై మహోద్ధతి నొప్పుదానిఁ
గని[5]వెఱఁగంది యా గాంభీర్యధనుఁడు
వనధితీరముఁజేరవచ్చె రాఘవుఁడు.
ప్రకటంబుగా సర్వబలముఁగూడుటకు
నొక మంచిచంద్రకాంతోపలస్థలిని
జలనిధిప్రాపునఁ జరియించుచున్న
బలితంపు రావణపాఠీనవరుని
ననుపమంబగు తనయంపగాలమునఁ
గొని తివుచుటకునై కూర్చున్నకరణి
నాసీనుఁడై యప్పు డర్కకులేశుఁ
డాసన్నుఁడైయున్న యర్కజుఁబలికె:
"వచ్చితి మిమ్మహావారిధి డాయ;
[6]నెచ్చోట ఘటియించు నిది దాట మనకు?
నా యుపా[7]యంబు నీ వాత్మఁజింతింపు;
మీ యగచరకోటి నెందుఁ బోనీక
యింపైనయెడ విడియింపంగఁబనుపు
సొంపారఁగాఁ[8]జోటు చూపంగవలయు.'
నని రాఘవేశ్వరుఁ డర్కజుఁ బనుప,
నినసుతుండును నీలు నిటు సేయఁబనిచె.

1. ప్రేలరించుచును. 2.దోగ్రజలచర. 3.బొరల్‌మీన. 4.దైన. 5.పెద్ద (చాల) వెఱఁగంది గాం. 6. నెచ్చొప్పు ఘటియింత మిది... మనము. 7.యము మఱి యాత్మఁజింతింత. 8.దోడు చూడంగ.

నీలుఁడు నప్పుడు నిరతంబుగాఁగ
వాలినసేనల వడి విడియించె.
"వనచరరవము నా వలనను[1]గలిగె
వనచరరవము నీవలననుగలిగి
యునికి సహింతునే యో సముద్రంబ!"
యని యప్పు డా వార్ధి నదలించుకరణి
(వనచరవరఘోష వార్ధి పెల్లెగసె.
నినమండలము దాఁకె నేపుమై కడఁగి)
విడియువానరసేన వెడలెడుమ్రోఁత
యడఁచెఁబెల్లైన యా యంబుధిమ్రోఁత.
నట మూఁడువేలంబులై యా పయోధి
తటవనభూములఁదరుచరుల్ విడియ
నప్పుడు రాముఁడేకాంత[2]ంబునందు
నొప్ప లక్ష్మణునితో నొయ్యనఁబలికె:
"సౌమిత్రి!కంటె యీ జలనిధి నెలవు
నే మెయిఁ దుద నిశ్చయింపంగ వచ్చు!
నిది యింత యంతని యెన్నంగరాదు;
తుదిలేదు [3]గద మనోదుఃఖవారిధికి!"

సాయంసంధ్యాదివర్ణన

నని రామవిభుఁడు శోకాంబుధిలోన
మునుఁగుచుండఁగ మూఁడుమూర్తులు గలిగి
యతనితోడిదె లోకమనిన చందమున
నతివేగమున నినుఁడపరాబ్ధిఁగ్రుంకె.
నినుఁడు గ్రుంకినయప్పు డెల్లలోకములు
పెనుపేది మణిలేని పెట్టియఁబోలె.
మనసిజానలతప్తమానసు రాముఁ
గనుఁగొని తనుపుగాఁ గప్పెడు కొఱకుఁ
[4]జెలువొంద నపరాబ్ధి చెంగావిచీర
నెలమిఁదెచ్చినక్రియ నెఱసంజ యొప్పె.
'నినవంశచంద్రుచే నింద్రారిమోము
లనయంబు నిటు వాడు' ననినచందమున
దలములబిగు[5]వెల్లఁదఱిఁగి యందంద
లలి[6]ఁదక్కుచును గమలంబులు మొగి[7]డెఁ.
జెలువుగా రామునిశీతలక్రియకు
నలిరేఁగి యాశాంగనలు గూడవైచు
లలిత తమాలపల్లవ రాసులనఁగఁ
గలయంగ [8]దెసలఁజీకటి [9]పర్వఁజొచ్చె.
'దిననాథకులుదేవిఁదెచ్చి మోదించు
దనుజనాథు[10]నకు ముదంబులు విరియు'
నని నగియెడిమాడ్కి నప్పుడందంద
దనరారఁగాఁ గుముదంబులు విరిసె.
'శ్రీరామదేవుని శిత[11]మార్గణముల
నా రత్నములు దక్క నంబుధి యింకి
యీ రూపమున నుండు నిఁకఁ' ననుమాడ్కిఁ
దారకావళిచేతఁ దనరారె మిన్ను.
ఆ నిశీథిని రాము నంగతాపంబు
కై నిబిడంబుగా నమరించియున్న
సారంపుమల్లికా శయ్యనా నొప్పి
తారలు ప్రతిబింబితములయ్యె నబ్ధి.

1. గలుగ. 2.మైయుండి యొ. 3.నా. 4. జెలివోలె నపరాశ (ద్రి). 5.లెల్ల. 6.స్రుక్కు. 7. చె. 8. బలువుచీకటు లగ్గలించె. 9. ప్రబ్బ. 10. నిమోముఁదమ్ములు. 11. బాణవహ్ని.

'విరహంబుచే రామవిభుఁడును జిక్కె;
నరిదియే విరహుల మౌటమే!'మనుచు
దెసలకుఁజెప్పెడు తెఱఁగునఁబాసి
వస మఱి వెసఁజక్రవాకముల్ సనియె.
'రాజనై యేను వారాశి యుబ్బింతు;
రాజవై నీవు వారాశి యింకింపఁ
దలఁచుట పాఁడియే ధరణీతలేశ!?
విలసితసత్కళాన్వితుఁడవు నీవు;
నటుచేసితేని దోషాకరత్వంబు
పటువృత్తి నీయందుఁబ్రభవించు.'ననుచు
దూఱవచ్చినమాడ్కిఁదోచెఁజందురుఁడు
మీఱినకరములు మిన్నులుముట్ట.
'జనకజకై రామజననాథతిలక!
ననుఁదలఁదాల్చి మన్నన చేసినట్టి
హరువిల్లు విఱిచిన యా దోషమునను
విరహివైతివి సీతవెఱవున'ననుచుఁ
జందురుఁడట్టహాసము చేసె ననఁగ
నందంద చంద్రిక లతిశయంబందె.
శరనిధి నురువనుచందనంబర్థిఁ
గరమొప్పు వీచికాగణములపేరి
కరములఁ[1]దిగిచి దిక్కాంతలమేనఁ
బొరిఁబొరి [2]నా రాజు పూసెనో యనఁగఁ
దలకొని మఱియును దట్టమై పర్వి
వెలయంగ నచ్చపువెన్నెల యొప్పె.
నప్పుడు వేడుక నా చకోరంబు
లొప్పుచిత్తములఁబెంపొలయంగఁ గదిసి
పొరిఁబొరిఁదమచంచుపుటములు సాఁచి
నిరతంబుగాఁగ వెన్నెల పుక్కిలించి
లలితోడఁదమప్రియలకు నిచ్చి యిచ్చి
యెలమితో నవి యందియాఁగ్రోలిక్రోలి
మలసి యాడుచుఁబలుమఱు సోలిసోలి
పొలుచువెన్నెలరసంబులఁదేలి తేలి
గమిఁబాసి యెడ గలుగఁగఁ దారితారి
కొమరారి యింతులఁగూడి యుండుటయుఁ
గనుఁగొని మదనమార్గణపాతభిన్న
తనుఁడైన రాముఁ డా ధరణిజఁదలఁచి
యంతకంతకు మదనాగ్నిచేఁ[3]గంది
యంతరంగంబున నడలుచు నుండె.
నప్పుడు లక్ష్మణుండన్న సంతాప
ముప్పొంగుటయుఁజూచి యుడుపంగఁ
దలఁచి:
"యిదె యబ్ధి దాటుద, మిదె దాటిపోయి
పదిశిరంబులవానిఁ బటుశక్తి నాజి
భంజించి మిథిలాధిపతికూర్మిపుత్రిఁ
గంజాస్యయగు సీతఁగైకొనె దధిప!
యసమాన[4]వీరుఁడ; వారూఢమతివి;
[5]వసుధేశ! నీ కింతవగవ నేమిటికి?"
ననవుడు తమ్మునియనునయంబునకు
జననా[6]థుఁడెంతయు సంతోషమందె.
నాదట వెన్నెలయందు వానరులు
మోదంబుతోడ నిమ్ముల నెల్లకడల
నా రామదేవుగుణాంకంబు లింపు
లారంగఁబాడుచు నాడెడువారుఁ,

1.బుచ్చి. 2.రే. 3.గుంది. 4.బలుఁడ వీ. 5.వసమఱిమీరిం. 6.యకుండు నాశ్వాసంబు నొందె.

గూడి యా జలనిధికూలంబునందు
వేడుకతో[1]నుబ్బి విహరించువారు,
హరియవతారంబులన్నియుఁ గథల
వెరవున నింపుగా విను[2]పించువారుఁ,
గరఁగిన యా చంద్రకాంతోపలములఁ
బరిణమింపుచు మెచ్చి పవళించువారు,
నయి ప్రొద్దు గడపి ప్రియంబునఁబొదల
రయమున నంతఁబూర్వమునఁగెంపెసగె
జలనిధి రాఘవేశ్వరుఁడేయునపుడు
బలుశిలీముఖములఁబడుదునో'యనుచుఁ
గడువేగ తొలఁగి యా కంపంబునొంది
బడబాగ్ని యుదయాద్రిఁబ్రాఁకెనో యనఁగ.
'రాముబాణాగ్ని వారాశి దహించు
చో మిన్ను ముట్ట నర్చులు పర్వు'ననుచు
వెఱచి తొలం[3]గిన విధమునఁగ్రుంకె
నెఱసిన చుక్కలన్నియుఁ దోడుతోడ.
'నిదియేల తడసెద? వీ యబ్ధిఁగట్టి
వదలక చంపు రావణు రాఘవేంద్ర!"
యని మనుమనికిఁదోడై రేపకడను
జనుదెంచె ననఁగ భాస్కరుఁడుదయించెఁ.
గమలాప్తకులుని రాఘవుని సద్విజయ
కమలయుఁదద్రాజ్యకమలయుఁగీర్తి
కమలయు నెఱిమేలుకనిన చందమునఁ
గమలంబులెల్ల నొక్కట మేలుకనియె.
నప్పుడు దగిన సంధ్యాదికృత్యంబు
లొప్పంగ సలిపి రా యుర్వీశు. లంత

రావణుఁడు మంత్రులతో నాలోచించుట

నక్కడ రావణుండఖిలమంత్రులను
దక్కక రావించి తగవారి కనియె:
"మంత్రకోవిదులార! మర్కటుండొకఁడు
జంత్రంబు చూపిన చందాన వచ్చి
లంకిణిఁజంపి నా లంక శోధించి
పంకజానన సీతఁబరికించి కాంచి
[4]నా వనంబగలించి [5]నా సుతుఁజంపి
[6]నా విక్రమము మీఱి[7]నా పురిఁగాల్చి
పెక్కున నసురులఁబెక్కండ్రఁజంపి
చిక్కియు మనచేతఁ[8]జెచ్చెరఁబోయె;
నదె తెచ్చె వానరుఁడా రాఘవులను
బదిలుఁడై యంబుధిప్రాంతంబునకును.
ఇనకులుఁ డీ యబ్ధి యింకించియైనఁ
దన సేనఁబంచి యుద్ధతిఁగట్టియైన
దాటివచ్చిన మఱి తప్పుఁగార్యంబు.
దాటకమున్నె మీ తజ్జ్ఞత మెఱసి
'యిది కార్య' మని చెప్పుఁడిందఱు[9]ఁగూడి
యదియెచేయుదము మేలగు తెఱంగైన."
నని యడిగిన రాక్షసాధీశుతోడ
ననిరి మంత్రులు గడునల్పజ్ఞులగుచు:
"దివ్యులకైనను దృష్టింపరాని
దివ్యాస్త్రములు పెక్కు దేవరయందు.

1. నొప్పి. 2.చుండు. 3.గునన్ . 4,5,6,7. తన. 8. జిక్కకపో. 9. లెస్స.

గ్రక్కన విషములు గ్రక్కఁగఁబట్టి
యుక్కడఁగించితి వురగాధిపతిని.
రుద్రునిసఖుఁగుబేరుని మదంబడఁచి
భద్రకంబైన పుష్పకముఁ గైకొంటి.
మయునిఁబ్రఖ్యా[1]తిని మర్దించి యతని
ప్రియతనూభవఁబెండ్లి ప్రీతితో నైతి.
వంతకు నెక్కుడౌనంతకుఁబట్టి
యంతకునకు నీవె యంతకుఁడైతి.
వారని[2]బలుఁడైన వరుణుని యాత్మ
నీరు గావించితి నిర్జరారాతి.
చక్రవర్తులరాజ్యచక్రముల్ ద్రిప్పి
చక్రముల్ గొంటి రాక్షసచక్రవర్తి.
శూలాయుధునిఁగిట్టి శూరత మెఱసి
మూలకుఁద్రోయవా ముక్కంటి యనక.
వాసవు నన్నాక వాసులతోడ
వాసి దప్పింపవా వాసికి నెక్కి.
వేఁడికిఁ బలుమాఱు వేఁడిమిఁజూపి
వేఁడిమిఁబాపవా వేఁడికో ననలు.
బలిమినిఁగోణాధిపతి దైత్యనాథు
నలిగి మర్దింపవా యధికదర్పమున.
నిలిచిన[3]చోటను నిలువంగనీక
పలుమాఱుఁబవనుఁదుప్పలఁదూలవైతు.
మనుజుఁడాతఁడు; నీవు మనుజాశనుఁడవు;
మనుజుండు నీ చేత మనుటేలకలుగు?
నీశ్వరుఁగూర్చి మహేశ్వరక్రతువు
శాశ్వతకీర్తిమై సల్పె నీ సుతుఁడు;
సాంద్రానుమోదియై [4]సఫలత నొంది
యింద్రుని భంజించి యింద్రజిత్తయ్యె.
నా యింద్రుఁజెఱఁబెట్ట నజుఁడు వేఁడుటయు
నా యజునకు[5]నిచ్చె నా యింద్రజిత్తు.
ఆతఁడు చాలఁడే యాలంబు గెల్వ?
దైతేయకులనాథ! తగదు చింతింప."

దనుజసైనికులు బీరములు వల్కుట

నని మంత్రులాడుచో నధికదర్పములు
ఘనమైన లావులుఁగల దైత్యవరులుఁ
బ్రళయకాలాంతక [6]ప్రభులైనవారు
సులభశౌర్యుఁడుఁబ్రహస్తుడుఁ నింద్రజిత్తు
శతమాయుఁడును[7]బాహుశాలి దుర్ముఖుఁడు
నతికాయుఁడును మకరాక్షుండు ఖడ్గ
రోముండు వృశ్చికరోముండు సర్ప
రోముండు నగ్నివర్ణుఁడు విరూపాక్షుఁ
డక్షీణబలుఁడు ధూమ్రాక్షుఁడన్వాఁడు
నక్షతోన్నతుఁడు యూపాక్షుఁడన్వాఁడు
రమణీయబలశాలి రశ్మికేతుండు
నమితవిక్రమశాలి యగ్నికేతుండు
వజ్రదంష్ట్రుండనువాఁడుఁ ద్రిశిరుఁడు
వజ్రదేహుఁడు బలవంతుఁడైనట్టి
సుప్తఘ్నుఁడును మఱి శోణితాక్షుండుఁ
బ్రాప్తశౌర్యుఁడు మహాపార్శ్వుఁడన్వాఁడు
నొనరఁ గుంభుఁడు నికుంభుండు సూర్యశత్రుఁ
డును నగ్నికోపనుండును మహోదరుఁడు

1. తుని. 2. బలియుని. 3. కాలను. 4. చలమింత మెఱసి. 5. విద్వఁడా. 6.బలు. 7.బల.

దివ్యుల గెలిచినదేవాంతకుండు
నవ్యయవిక్రముం డా నరాంతకుఁడుఁ
గడు నుగ్రుఁడగు మహాకాయుఁడన్వాఁడు
నదర విద్యుజ్జిహ్వుఁడనువాఁడు మఱియుఁ
గంపనుండును మహాఘనుఁడకంపనుఁడుఁ
బెంపారుచున్నయభేద్య [1]విక్రముఁడు
నాదిగాఁగల్గు మహాదైత్యవరులు
నా దైత్యవల్లభునగ్రభాగమునఁ
గన్నులఁగోపంబు గ్రమ్మి యొల్కంగ
మిన్నులుముట్టంగ మీఱి పల్కుచును
బ్రళయావసరమహాపవన[2]నిర్ధూత
కులపర్వతము లనఁగుంభిని యద్రువ
నొండొరుఁజూచుచు నుద్దండవృత్తి
నొండొరు మెచ్చక యుగ్రత మెఱసి
యూర్పులు నిగుడ నత్యుద్ధతి మ్రోయు
సర్పంబులునుబోలె సరభసవృత్తి
శూలంబు లంకించి సురియలు[3]బిగిచి
వాలముల్ జళిపంచి వడి లౌడులెత్తి
సబళంబు లమరించి చక్రముల్ ద్రిప్పి
ప్రబలంబులగు ముద్గరంబులు దిగిచి
పట్టెంబు లెసగించి ప్రాసముల్ ద్రిప్పి
గట్టివిండ్లను గుణ[4]కంపంబు సేసి
యుడుగక యలుఁగు లొండొంటితో రాసి
మిడుఁగుర్లు మంటలు మిక్కుటంబగుచు
నొండొరు విపుల కేయూరంబు లొరయ
నొండొరు మకుటంబు లుగ్రత రాయ
భాసుర [5]మౌక్తికప్రకరముల్ సెదర
రాసిన[6]భూషణరజములు దొరుగ
సందడింపుచు మహాసంరంభ మెసగ
బృందారకారితోఁబేర్చి యిట్లనిరి:
"దేవగంధర్వ దైతేయకిన్నరులు
దేవ! నిన్ జూడ భీతిల్లుదు [7]రెపుడు;
నరు లెంతవారు–వానరు లెంతవారు
సురవైరి! నినుఁజూచి స్రుక్కక నిలువ
నేము నాఁడొకకొంత యేమఱియుండ
నా మర్కటాధముఁడట్లేఁగెఁగాక!
యింక మా ముందఱ నీ లంకఁజొచ్చి
శంకింప కెవ్వరు చనఁజాలువారు?
వానరులనియెడు వార్త లేకుండఁ
బూని నిర్జించి పెంపున మహీధవులఁ
జంపి యే తెంతుము చయ్యన మమ్ముఁ
బంపు దానవనాథ! పల్కు లింకేల?"
యని గర్వదుర్వారులై పల్కుచున్న
దనుజుల నందఱఁదప్పక చూచి

విభీషణుఁడు రాక్షసవీరులకు హితముపదేశించుట

"యురువడింపకుఁడొ హోహో మానుమానుఁ
డరసి కార్యముచూత."మని విభీషణుఁడు
చిత్తంబులోనఁబేర్చినయింద్రియముల
నొత్తి యడంచినయోగియుఁబోలెఁ,
బరగ గర్జించు నుత్పాత మేఘముల
నిరవునఁబెట్టిన యింద్రునిమాడ్కి,

1. కవచుఁడు. 2.నిర్ఘాత. 3.ద్రిప్పి. 4. కలితముల్. 5.భూషణ. 6. నవహేమ. 7. రనిన.

ననువొంద నెప్పటియట్ల కూర్చుండఁ
బనిచి[1]కార్యము ముట్టఁబలికె వారలకుఁ:
"బెనుపొందఁగా సామ భేద దానములఁ
గొనరాని కార్యంబు గొనకొనెనేని
మఱికదా దండం[2]బుమాయలు దలఁచి
నెఱపుట; మున్నె దుర్నీతి యేమిటికి?
నెసగంగ శాత్రవుఁడేమఱియుండు
దెస శత్రుగెలువంగఁ దీరుఁ; గాదేని
[3]నాతఱి నొక శత్రుఁడతనిపై విడియ
నే తెఱంగుననైన నేతెంచెనేని,
దానిపై నతనికి దైవశక్తియును
హీనమైయున్న నే పెడలింపవచ్చు.
నెన్నఁడు నేమఱఁ; డెదు రెందులేదు;
మున్నె [4]దైవంబు రాముఁడు; కాక మఱియు
హరువిల్లు విఱిచినయట్టి సాహసుఁడు;
పరమవివేకి; దోర్బల జయాధికుఁడు;
మీ చేతసాధ్యుఁడే మిహిరకులేశుఁ
డేచి మీ రీ గతి నెన్ని యాడినను?
గడలేని యా వార్ధిఁగాలువకరణి
వడి దాటిరాఁడె యా వాయునందనుఁడు?
వచ్చి యీ లంకలో వలసిన మాడ్కి
నచ్చెరువంది మీరందఱుఁజూడ
నేమేమిచేసెనో యెఱుఁగరా మీరు?
రామునివీట శూరత్వంబు చూప
నతఁడొక్కవానరుఁ; డట్టి వానరులు
నతనికి నెక్కుడైనట్టి వానరులు
నా వానరుల కెక్కుడైనవానరులు
భావింపఁగా లెక్కపఱుపంగరారు.
మీరు రాఘవుని నెమ్మెయి నోర్చువారు?
వారని కోపంబువలన నేపారి
యెదురును దన్నును నెఱుఁగక పలుకు
టిది వివేకమె దానవేశ్వరులార!
రామలలో నభిరామ యా సీత
రామునిదేవి నరణ్యమధ్యమున
భయమున రామునిఁబలుమాఱుఁజీఱ
రయమునఁదెచ్చె నీ రాక్షసేశ్వరుండు.
మతిలోనఁదలపోయ మనకీడె కాక
యితనికిఁజేసిన యెగ్గేమి యతఁడు?
ఖరదూషణాదులఁగడికండలుగను
ధరణిపైఁ గూల్చెఁగదా యని మీరు
తలఁచెద; రతనిపై దైత్యులపోకఁ
దలఁ[5]పరు; వారిపై దాడిపోఁదగునె?
తమనేరమిని వారు ధరణిపైఁగూలి
యమరలోకముఁజేరి; రది చెప్పనేల?
మేటివానరు లిట మీఱకమున్నె
కోటలు వారిచేఁ గూలకమున్నె
సౌమిత్రిబాణవ[6]జ్రము రాకమున్నె
రామునికోపాగ్ని రాఁజకమున్నె
యా యగ్నిచే లంక యణఁగకమున్నె
యీ యసురావళి యీల్గకమున్నె
సీతఁబుచ్చుట లెస్స శ్రీరాముకడకు.
సీతఁదెచ్చినకీడు చేసేతఁగుడుపు.

1.శౌర్యము పుట్టఁ. 2. పు మాయలఁబెనఁచి. 3.నా తల. 4. రాముఁడు దైవమూలంబు గాన. 5.పుచు. 6.ర్ష.

ధర్మాత్ముఁడా రామధరణీశ్వరుండు;
ధర్మంబువలననె తగ నుండు జయము."
నని పెక్కుభంగుల నవ్విభీషణుఁడు
దనుజవీరులబల్కి దశకంఠుఁజూచి:
"తలపోయ సుఖమును ధర్మంబుఁజెఱుప
వలఁతియై పెరుగు దుర్వ్యసనంబు విడువు;
సుఖముఁగీర్తియుఁజేయు సురుచిరధర్మ
మఖిలనీతిజ్ఞుండ వగుచుఁగైకొనుము;
చలము మానుము; సుప్రసన్నుండ వగుము;
కులమెల్ల రక్షించుకొనఁ జూచెదేని
జనకజ విడువు; మా జననాథుతోడ
మనకేల వైరంబు మదిమది నుండి."
యని విన్నవించిన నతని వాక్యములు
విన బుద్ధిపుట్టక వెసఁగొల్వు విడిచి
రావణుఁడంతఃపురంబున కరిగె.
నా విభీషణుఁడంత నా మఱునాఁడు
ప్రథమసంధ్యావిధుల్ పరిపాటిఁదీర్చి
రథమెక్కి నలుగడ రాక్షసుల్ గొలువ
రమణీయచిత్రతోరణరాజవీథిఁ
గమనీయశిల్పముల్ గనుఁగొంచు వచ్చి
పటుహేషితంబులుఁబటుబృంహితములుఁ
బటహశంఖాదుల పటునినాదములు
సేవా గతాంగనా శింజితంబులును
సావాసులడరించు చండహుంకృతులు
సూతమాగధవంది శుభకీర్తనములు
నాతత భట సంకులాలాపములును
మాతంగనిశ్వాసమారుతోద్ధూత
కేతనాంశుకపటాత్ప్రుతు లోలి బెరయ
బధిరదిగ్భాగమై బహుళోర్మిజలధి
విధమున మ్రోయంగ విశ్వాసులైన
రాక్షసవీరుల[1]రక్షచే నమరి
నక్షత్రపరివృత నవసౌధ[2] మగుచుఁ
దెఱపి లే కిభములుఁదేరులు హరులు
గిఱికొన్న నగరివాకిటఁదేరు డిగ్గి
[3]యాజ్యపాత్రాదుల నర్చితు లగుచుఁ
బూజ్యగుణంబుల భూసురోత్తములు
పుణ్యాహవాచన పూర్వంబులైన
పుణ్యశాంతులు సేయఁబొరిఁగనుంగొనుచు
మనసొప్ప నాస్థానమంటపంబునకుఁ
జనుదెంచి యన్నకు సద్భక్తి మ్రొక్కి
యలరి యాతఁడు సూప నర్హపీఠమున
నెలమిమైఁగూర్చుండి యేకాంత మెఱిఁగి
మంత్రులసన్నిధి మహనీయమంత్ర
తంత్రజ్ఞుఁడనియె నా దశకంఠుతోడ:

విభీషణుఁడు రావణునకు హితోపదేశ మొనర్చుట

నవధరింపుము దేవ! యసురాధినాథ!
యవనిజఁదెచ్చిన యంతనుండియును
దుర్నిమిత్తంబులు దోచుచున్నవియు;
నిర్ణయం బట్టిది నిక్కువంబరయ:
హోమకుండంబుల నున్న త్రేతాగ్ను
లేమియు వెలుఁగవ యీ దివసముల

1.లక్షల. 2.మనఁగ. 3.పాద్యాదివిధుల సంభావితుండగుచు– వేద్యంబుగాఁగ నుర్వీ సుపర్వాళి.

నా గుండములు సొచ్చి యలమిచుట్టియును
సాగిలిపడియుండు సర్పముల్ పెక్కు
ఉడుగని మదముల నొలసి తుమ్మెదలఁ
గడునొప్పు నమ్మదకరులెల్ల నిపుడు
కడు మేను డిల్లమై కంబాలతోడ
మెడలెత్తుకొని[1]స్రుక్కి మెదలకున్నవియు.
నున్నతస్థితిగల యుత్తమాశ్వములు
కన్నుల నొగి నీళ్లు గాఱుచునుండఁ
గవణంబు నీరును గడ్డియు నుడిగి
జవసత్త్వములు[2]దూలి సడలియున్నవియు.
నటుగాన యిన్నింటి కసురాధినాథ!
సట[3]లేల? విను మొక్కశాంతి చెప్పెదను:
శ్రీరామునకు నిమ్ము సీతఁగొంపోయి;
నేరమి వట్టఁ డా నృపకుంజరుండు;
నెందు[4]నీతిజ్ఞున కిది లెస్స కార్య.
మిందఱు నెఱుఁగరా యిది బుద్ధియగుట
దనుజేశ! నీ చిత్తధర్మంబు నూది
వినుమని చెప్పంగ వెఱతురుగాక!
నాకుఁబోరాదు దానవనాథ! కాన
నీకుఁజెప్పితి నిట్లు నీతిమార్గంబు."
నని బుద్ధిచెప్పిన యవ్విభీషణుని
వినుతవాక్యంబులు [5]వీనులు సొరక:
"యెవ్వరిదిక్కున నే భయంబెఱుఁగ;
నెవ్విధంబున సీత నీను రామునకు.
దుర్జయుండగు నాకు దురములో [6]నతఁడు
నిర్జరుల్ తోడైన నిలుచునే?"యనుచుఁ
గోపంబు దీపింపఁగొల్వంత విడిచి
వేపోయె దానవవిభుఁడు లోపలికి.
మఱునాఁడు[7]లేచి క్రమ్మఱ రావణుండు
మఱవక సంధ్యాసమాధులు దీర్చి
యనుజునివచనంబు లాత్మఁజింతించి
తన మంత్రులును దానుఁదలపోయఁదలఁచి
భానుమండలనిభ ప్రభ గలయట్టి
మానైన దివ్యవిమానంబు నెక్కి
కమనీయబహురత్నఖచితంబు లగుచుఁ
గొమరారు [8]నప్పైఁడి[9]కుంభముల్ మెఱయ
వెన్నెల[10] నురువున విరచించి[11]నటుల
నున్నతచ్ఛత్రంబు లొప్పారుచుండఁ
గంకణఝుణఝుణత్కారంబు లెసగ
నంకించి చామర లతివలు వీవఁ
బెక్కుతూర్యంబులు పెల్లుగా మ్రోయఁ
బెక్కండ్రు సుభటులు పెంపారఁగొలువఁ
[12]గ్రందు గాకుండంగఁగట్టికివారు
సందడి జడియ నైశ్వర్యంబు మెఱయఁ
జనుదెంచి బహుమంత్రిసహితంబుగాఁగ
మనుజాశనుఁడు సభామంటపంబునకు
'నర్కవంశజు శరాహతిఁదెగి మీఁద
నర్కబింబముఁజొత్తు'నని తెల్పుకరణిఁ
జొచ్చి సింహాసనస్థుండయి పిలువఁ
బుచ్చె నాయకుల నప్పుడు పడవాళ్ల.

1.క్రుస్సి. 2.మాని. 3.మేది, మేల. 4.నీత. 5. విననింపుగాక. 6. నెదిరి. 7. రేపు. 8. బంగారుకుండలు. 9.గుబ్బలు. 10.నూలున. 11.నట్టి-యు. 12. వందిమాగధులు గైవారంబుసేయ, దండడిగొనక బ్రద్దలువారుసేరి.

వారలుఁదమ రథావళులపై నెక్కి
వారణంబుల నెక్కి వాజుల నెక్కి[1]
తమ తమ తూర్యనాదములతో వచ్చి
క్రమమున మంటపాంగణములయందు
దమ వాహములు డిగ్గి తనరుసింహములు
కొమరారఁగా గిరిగుహఁజొచ్చుకరణి
నా మంటపము చొచ్చి యా దానవేంద్రు
చే మన్ననలుగాంచి చిత్తంబు లలర
నుచితాసనమ్ములనుండి[2]ప్రధాను
లుచితంబు లెఱిఁగింప నుత్తమంబనుచు:
"దేవ! నేఁడెంతయుఁదెలిసియున్నాఁడు
దేవరతమ్ముఁ డుద్దీపితబలుఁడు
ఘనుఁడైన యా కుంభకర్ణుం."డనంగ
విని:"పిల్వుఁ."డనవుడు వేగ వారేఁగి:
"దేవారి సభకు నేతెంచి కొల్వుండి
దేవ! నిన్ బిలువఁబుత్తెంచె."నావుడును
గొడుకులు కుంభ నికుంభులు గొలువఁ
గడువేగమునఁగుంభకర్ణుఁడేతెంచి
మణిమయంబై దివ్యమహిమంబు గలిగి
గణికాసమూహంబు గాననాదముల
నెంతయునొప్పారి యెసగినమంట
పాంతరంబునను సింహాసనస్థలిని
నున్న యన్నకు మ్రొక్కి యొగిఁగొల్వు సొచ్చి
యున్నతాసనమున నున్న యా వేళ
నన్నతోడనె వచ్చి యా విభీషణుఁడు
క్రన్ననఁగూర్చుండెఁగనకపీఠమున.
నప్పుడు రావణుండమరవల్లభుని
యొప్పెల్లఁగైకొనియుండి ప్రహస్తుఁ
గనుఁగొని పలికె:"లంకాపురంబునకుఁ
బనుపడఁగాఁబెట్టు బలువైనకాపు.
మఱియు నీ కడ నెల్ల మార్గంబులందు
గిఱికొన్నకోటవాకిళ్ల నెల్లెడల
జతనమైయుండ రాక్షసవీరవరులఁ
బ్రతిదివసంబు లోపలను వెల్పలను."
అని దానవాధీశుఁ డా కుంభకర్ణుఁ
గనుఁగొని పల్కె నుత్కంఠ దీపింప:

రావణుఁడు కుంభకర్ణునకు సీతానయన మెఱిఁగించుట

"విను కుంభకర్ణ! నీ విన నిది యొకటి;
జనపదంబున కేఁగి చయ్యన నేను
రాము[3]నిదేవి ధరాసుత సీతఁ
గామించి తెచ్చితిఁ గంజదళాక్షి.
మఱి మొన్న నొక హనుమంతుఁడన్కోఁతి
పఱతెంచి సీతకుఁబరిణామ మొసగి
'దేవి! నీ పతి రామదేవుఁడు వచ్చు.'
నావుడు మదిలోన నమ్మి [4]యా సీత
యున్నది. [5]యెంతయు నుద్దండవృత్తి
నన్నరుం డయ్యబ్ధి కవ్వల విడిసె.
వనములలోఁ గలవనచరులెల్లఁ
బెనుమూఁకగాఁగూడఁబెట్టి యేతెంచెఁ.

1. విమలచామరములు వెలఁదులు వట్టఁ, దమ తమ విభవముల్ తగనొప్ప మెఱసి.
2. పడాలు – రు. 3. వంచించి. 4. మోదమునను. 5. యా సీతయు.

జెచ్చెర నని చేసి సీతఁగొంపోవ
వచ్చినాఁడతఁడు. తా వచ్చుఁగాకేమి?
సురనాథసురలను స్రుక్కించినాఁడ;
హరుఁడున్నకైలాస మగలించినాఁడ;
శంభుచేఁజంద్రహాసంబుఁగొన్నాఁడ;
నంభోజభవు వరం బడిగికొన్నాఁడ;
దానిపై నీ లావు తగిలియున్నాఁడ;
మానవుడే నన్ను మర్దించువాఁడు?
రాముఁడెన్నఁడు గెల్చురణములో నన్నుఁ!
గోమలి నెన్నఁడు గొనిపోవు నతఁడు?"
ననవుడుఁగోపించి యా కుంభకర్ణుఁ
డనియె రావణుతోడ నందఱు వినఁగ:
"రాము వంచించి యా రామునిదేవి
నేమఱియుండంగ నేచి యుద్వృత్తిఁ
దెత్తువే? యిదియేల తెచ్చితి కడఁగి?
చిత్తంబులో నీతిఁ జింతింపవైతి;
ధర్మమార్గము నీవు తలపోయవైతి;
వర్మిలిఁగులమెల్ల నణఁగఁజేసితివి.
సీతఁదెచ్చినయప్పె చెడియె నీ లంక.
యే తెఱంగున నైన నిదియె నిశ్చయము.
ఇట్టననేల? యా యినకులేశ్వరుని
నెట్టన శరములు నెఱిఁగాఁడకుండ
బ్రదికివచ్చితి నీదు భాగ్యంబుకతన.
నిది మేలు కీడని యెన్నంగనేల?
పోవచ్చునే యింకఁబూనెదు[1]గాక!
రావణ! యింతకార్యము చక్కఁబెట్ట
నా మీఁదఁబడియె; వానరుల రాఘవుల
నేమియుఁదలఁపక యింక సుఖింపు."
మని పల్కుటయును మహాపార్శ్వుఁడనియె:
"ఘన[2]మైన యెల్లలోకములకు నీవ
పతివట! యా సీత బలిమిని బట్టి
రతి సల్పనేరవా, రాక్షసాధీశ!"
యనవుడుఁజిత్తంబునందు మోదించి
దనుజాధినాథుఁడాతనిఁజూచి పలికె:
"విను మహాపార్శ్వ! యే వేధకొల్పునకుఁ
జనుచోటఁబుంజికస్థలయను నాతి
వలు[3]వూడిపడఁబట్టి వడిఁగుదియించి
బలిమి భోగించితిఁబైఁబడి తొల్లి.
యా మేరలన్నియు నబ్జజుం డెఱిఁగి
నా మీఁదఁ గోపించి నయ మింత లేక:
"యోరి రాక్షస! కడు నుచితంబుఁదక్కి
నారీజనులయెడ నయ మింత లేక
బలిమి నెవ్వతెనైనఁబట్టి భోగించి
నలఁదురఁగాఁజేయునపుడ నీ తలలు
వారక యిల నూఱువ్రయ్యలై రాలుఁ
బోరోరి!" యనుచు శప్తునిఁజేసి విడిచె.
నది కారణంబుగా నంగనాజనుల
హృదయంబు[4]గరఁగక [5]యే నెందుఁ[6]గలయ.
నా లావు గొనక వానరులతోఁగూడి
యీలంకపై రాముఁ[7]డేతెంచుటెల్ల
నిద్రించు సింహంబు నెఱి మేలుకొలుపు
భద్రదంతావళప్రతతి విధంబ."

1.దఁ. 2.భుజ. 3.వ వీఁడగఁబట్టి. 4. గదియక. 5. యేఁబొందవెఱతు. 6.గదియ. 7.డిటవచ్చుటెట్లు

యని పల్కుటయు నవ్వి యవ్విభీషణుఁడు
దనుజనాథునితోడఁ దగ విన్నవించె:
"మొనయునిట్టూర్పులు మ్రోఁగుటగాఁగ
ఘనమైన చింతయె గరళంబు గాఁగ
దారుణంబైన సీతాకాలసర్ప
మే రూపమున నిన్ను నేల పోనిచ్చు
నపకీర్తి[1]యటె; పాప [2]మటె; సుఖంబునకు
విపరీత[3]మటె; యిట్టి విధమేల?యుడుగు."
మని యన్నతోఁబల్కి యంతటఁబోక
సునిశితంబుగఁబ్రహస్తునిఁజూచి పలికె:
"నెఱిపిడుగులఁబోలు నృపునిబాణములు
గఱులంట నీదు వక్షము గాఁడునాఁడె
యెఱుఁగుదుగాకేల యిట్టట్టుపడెదు.
కఱకులాడిన మాడ్కిఁగాదు; మీఁదటను
నీ కుంభకర్ణుండు నీ నికుంభుఁడును
నీ కుంభుఁడును మఱి యీ మహోదరుఁడు
నీ మహాపార్శ్వుండు నీ యింద్రజిత్తు
రాముని గెల్చువారా రణంబునను?
నేపు చూపక యప్పుడెందుఁబోయెదరు?
[4]ప్రాపైన తఱి నడ్డపడుదురుగాక!
కడఁగి యింద్రుఁడు వచ్చి కాచిన నైనఁ
గడు నడ్డపడి [5]సురల్ గాచిన నైనఁ
గాలాగ్నిరుద్రుండు గాచిన నైనఁ
గాలమృత్యువు వచ్చి కాచిన నైన
రావణుఁజంపక రామభూపాలుఁ
డే విధంబుననైన నేల పోనిచ్చు?
దనుజేశుపై విల్లు ధరియించునపుడు
మనచేత[6]సాధ్యుఁడే మనుకులేశ్వరుఁడు?
పిడికిట నడఁగునే పేర్చుకాలాగ్ని?
పుడిసిట నడఁగునే పొంగారుజలధి?
పట్టంగ వచ్చునే పాతాళతలము?
గట్టింపవచ్చునే గగనభాగంబు?
త్రెంపంగ వచ్చునే దిగ్వితానంబు?
త్రుంపంగ వచ్చునే ధూర్జటి[7]విల్లు?
అఱచేత నణఁచిన నణఁగునే సూర్యుఁ
డెఱుఁగని మీతోడ నిట్లాడనేల?
కడుమూర్ఖు నాకారి కామాతురుండు
మడియఁడే మీ యట్టిమంత్రులు గలుగ?
నా బుద్ధి వినునె యీ నాకేశవైరి
మీ బుద్ధిఁజెడుఁగాక మిక్కిలి క్రొవ్వి?"
యని మొగమోడక యాడఁబ్రహస్తుఁ
డనువాఁడు[8]గనుఁగొని యా విభీషణుని:
"సురగులతోఁబోరి యోడ మెన్నఁడును
సురలతోఁబోరాడి స్రుక్క మెన్నఁడును;
యక్షులతోఁగిట్టి యలయ మెన్నఁడును;
రాక్షసావలిచేతఁగ్రాఁగ మెన్నఁడును;
నరుఁడైన యా రామనరనాయకునకు
దురములో మే మోడుదుమె విభీషణుఁడ?
యే చందమున వారి నెఱుఁగుదో [9]కాని
నీ చేత వింటిమి నేఁ[10]డిట్టివింత.

1.2,3 యట. 4. ప్రాపుగామీరడ్డ. 5. బ్రహ్మ. 6. ఁబోవునే. 7.వాలు. 8.గైకొన కావి. 9. కాక. 10. డింత.

ఇంద్రజిత్తు తన పరాక్రమమును విభీషణునకుఁ దెల్పుట

దనుజుల లా[1]వింత తక్కువే?"యనఁగ
ననియె నాగ్రహమెత్తి యా యింద్రజిత్తు
తోరమై పేర్చిన దుర్మదగ్రంథి
యా రాముతమ్ముశరాగ్నిచేఁ గాలఁ
గారణంబట మీఁదఁ గల్గుటఁజేసి
యే రూపమున నీతి నిచ్చలో నిడక:
"విను విభీషణ! నీవు వెఱచెదుగాక!
మనయందు రాక్షసమహిమ నూహింప
హీనుఁడైనను జాలు నింతటిపనికి
మానక రామలక్ష్మణుల నిర్జింప.
మూఁడులోకంబు లిమ్ముల నేలువాని
వాఁడివజ్రము గల వాసవుఁ[2]బట్టి
చెఱఁబెట్టనా? వాని సితకరిఁబట్టి
విఱువనా కొమ్ములు? వింతయే నాకు?
ననలునిఁగారించి యంతకు నొంచి
దనుజు వారించి యాతలివాని నొడిచి
గాలిఁదూలించి యక్ష[3]పుని మర్దించి
శూలి నోడించి నిష్ఠురత వాటించి
యేచిన నాచేత నీ నరుల్ చావ
రా? చెప్పె దుబ్బి వారలఁబెద్దసేసి!
కలఁతునా సప్తసాగరములు సొచ్చి;
మలపుదునా మేరుమందరంబులను;
దాటుదునా ధరాతలమెల్లఁ గడవ;
మీటుదునా నేల మింటితో నంట;
వంతునా జగములు; వనచరకోటి
ముంతునా బెగడొంద మున్నీటిలోనఁ;
బుడమి మోచిన నాగపుంగవుఁబట్టి
పిడుతునా విషమెల్లఁబిచ్చిలివోవ[4];
భూమితో నిప్పుడు భుజశక్తి మెఱసి
ప్రాముదునా చంద్రభానుబింబముల;
వనచరకోటుల వైతునా వట్టి
దినకరబింబంబు దిక్కులు గడవ;
నాలంబులో వానరాలిరక్తములు
గ్రోలింతునా భూతకోటులచేతఁ;
గప్పుదునా యంపగములచే మిన్ను
నిప్పుడమియు దిక్కులిన్నియుఁగూడఁ;
గడునొగ[5]ల్‌వట్టి యాకసమునఁద్రిప్పి
యడుతునా నేలతో నర్కునిరథముఁ;
బెడచేత లోచేతఁబృథివియు మిన్ను
నడఁతునా పొడిపొడియై రాలిపోవ.
దను[6]జాధినాథుని తమ్ముఁడ వగుట
నిను నొండనాక మన్నించితిఁగాని
యొరుఁడైన సైఁతునే[7]యో విభీషణుఁడ!
వెరవిఁడిమాటలు వే యాడ నేల?"

1.వంత. 2.గిట్టి. 3. కు 4. నొక్కటఁదుండంబు లొడిసి రాఁదిగిచి, దిక్కరీంద్రుల నీడ్చి తెత్తునా పూని. 5.ల్ కరములఁ గబళించిపట్టి, లలమి దిగ్గననేలతోడ. 6. జనాథునికూర్మి. 7.యూరకయుండు.

ఇంద్రజిత్తు బీరములను విభీషణుఁడు గర్హించుట

యనవుడుఁగోపించి యా విభీషణుఁడు
గనుఁగొని పల్కె నుద్గాఢవాక్యముల:
"నెవ్వనిఁగాఁజూచి తినకులేశ్వరునిఁ?
[1]గ్రొవ్వులు వలికెదు[2]కూడదు నాక?
గణుతింప నింద్రుండు గాఁడు నీ కోడ
రణభీషణుండగు రాముండుగాని;
గణుతింప ననలుఁడు గాఁడు నీ కోడ
రణగరిష్ఠుండగు రాముండుగాని;
గణుతింపఁగాలుండు గాఁడు నీ కోడ
రణమహోగ్రుండగు రాముండుగాని;
గణుతింప నైరృతిగాఁడు నీ కోడ
రణభీకరుండగు రాముండుగాని,
గణుతింప వరుణుండు గాఁడు నీ కోడ
రణ వినిద్రుండగు రాముండుగాని;
గణుతింపఁ బవనుండు గాఁడు నీ కోడ
రణనిపుణుండగు రాముండుగాని;
గణుతింప ధనదుండు గాఁడు నీ కోడ
రణమహాశనియగు రాముండుగాని;
గణుతింపఁ బశుపతి గాఁడు నీ కోడ
రణవిజయుండగు రాముండుగాని;
వారి నోర్చినయట్లు వచ్చునే యోర్వ
నా రామదేవుని నాలంబులోనఁ?
దలము దప్పినయట్టి తలఁపులు దలఁచి
తలక్రిందువడియెదు తద్దయుఁగ్రొవ్వి.
కులనాశకుండవు కొడుకవా? నీవు
వలయు రావణుపగవాఁడవు గాక.
పావకనిభరామబాణఘట్టనకు
రావణుఁ[3]డే యోర్చు రణములో నిలిచి?
యీ రావణుఁడు తన హితులతోఁగూడ
నా రామచంద్రుని యడుగుల కెరఁగి
మణులతో వారణమణులతోఁదురగ
మణులతో మానినీమణి నిచ్చుటొప్పు[4]"
ననవుడు రావణుం డా విభీషణునిఁ
దన రోషదృష్టిచేఁ దప్పక చూచి:

రావణుఁడు విభీషణుఁ బురి వెడలనడచుట

"పగవానితోనైనఁబాయక కూడి
మిగిలిన యేపుతో మెలఁగంగవచ్చుఁ;
బటువిషంబొలికెడు పాముతోనైనఁ
జటుల[5] నిర్భయవృత్తిఁజరియింపవచ్చుఁ
దనవారివలె నుండి దాయలఁగూడి
మనువారితోఁగూడి మనరాదుగాక.
వారక నీ వట్టివాఁడవుగాన
వైరుల నా యొద్ద వర్ణించె దుబ్బి.
తమ్ముఁడ వని చంపఁదగదుకా; కీవు
తమ్ముఁడవా? [6]నాకు దాయవుగాక."
యనవుడు బ్రహ్మశాపాతిశయంబు
గొనకొనుటయుఁజూచి కుంభకర్ణుండుఁ

1.గ్రొవ్వి పల్కెద వీవు. 2. కొల్వులోపలను. 3.డెట్లోర్చు, డా యోర్చు. 4. నీకున్న రాఘవుఁ డీ యబ్ధిఁగట్టి, యీ కులంబడఁపక యేల పోనిచ్చు – ననవుడు... 5.నిర్భర. 6.పగ.

తమ్మునిమాటలు దగ వన[1]రాక
[2]యిమ్ము లాడెడు నన్న నెట్టనలేక
యగ్గౌరవముతోడ నన్నకు మ్రొక్కి
దిగ్గన గుహకు నిద్రింపంగఁ జనియెఁ.
జనినపిమ్మట విభీషణుఁడు రావణుని
కనియెఁజిత్తంబున నలుక[3]దీపింప:
"నన్నవుగాన నీ యాపద కులికి
యిన్నియుఁజెప్పితి హితవని నీకుఁ;
బొసఁగదు బహుముఖంబులఁగాన నీకు
నసురేశ! చెప్పినయాప్తులబుద్ధి;
హితవుసెప్పెడిమంత్రు [4]లెందుఁబుట్టుదురు?
హితవని విను రాజు లెందుఁగల్గుదురు?
తగు నాకుఁజెప్పుట; తగు నీకు వినుట;
తగు సీత నిచ్చుట తగునీతి నీకు.
(బలమెంత గల్గినఁబరికించి చూడ
నలవెంత గల్గిన నది యేమిచేయుఁ?)
బురుషుని వెరవునఁబోనీక [5]పేర్చి
పరి[6]కింప దైవంబు ప్రతికూలమైన.
దైవంబునా నొందు దైవంబు గలఁడె?
దైవంబు దశరథతనయుండు గాక?"
యని విభీషణుఁడాడ నా రావణుండు
విని బొమల్ ముడివడ వికృతాస్యుఁడగుచు
మిన్నందఁగోపించి మీసంబు లదరఁ
గన్నుల మంటలు గ్రమ్మ నిట్లనియె:
"నెన్నెదు రాముని నిట దైవమనుచు
నన్నరుండే దైవ మయ్యెడు [7]వాఁడు?
వెడఁ[8]గైనతండ్రిచే వెడలంగ[9]ఁగొట్టఁ
బడి యడవులలోనఁబలుమాఱు స్రుక్కి
విను మాకు నలమును వేరు వెల్లంకి
తినియెడువాని నే దేవర యంద్రు?
తన దేవిఁగొనిరాఁగ దైవంబయేని
ననుఁదాఁకవల [10]వదే నన్నెదిరించి?
యలసి తమ్ముఁడుఁదాను నడవులలోనఁ
బలవించి పలవించి పలుమాఱుఁదిరిగి
వచ్చి సుగ్రీవుఁడన్ వానరు మఱుఁగు
సొచ్చుట దైవంబుచొప్పులే తలఁపఁ?
బలుమాఱు నేటికిఁబందమానవునిఁ
జెలఁగి నాతో సరిచేసి చెప్పెదవు?"
అనిన రావణుతోడ ననియెఁగ్రమ్మఱను
దనలోన నవ్వుచుఁదగ విభీషణుఁడు:
"ఎసగి దివ్యులఁబెంప ఋషుల[11]రక్షింప
నసురుల శిక్షింప నవనిఁబాలింప
నాదినారాయణుండర్కవంశమున
నీ దాశరథి గాఁగ నిట్లు జన్మించె.
వనజాసనాదులు వర్ణింప లేరు;
సనకాదులును గూడఁజర్చింపలేరు;
ఆ మహామహిమ నీ కలవియే తెలియ?
రాముఁడు మర్త్యుఁడే?రాక్షసాధీశ!
కాన రామునిఁగని కంజాస్య నిమ్ము
దానవేశ్వర! మనఁదలఁచెదవేని.
మలఁగక యర్థకామంబులవలనఁ
దలఁపగ్గలంబైన ధర్మ మెక్కడిది?

1.లేక. 2.యిమ్ములనాయన్న నెట్లనరాక. 3.రెట్టింప . 4. లెందునుగలరు. 5.పేర్చు. 6.కించి. 7. నేని. 8. గయి. 9. నోటు-వడి. 10. దె క్రన్నన నెది. 11. మన్నింప.

నీ వొల్ల వెన్నఁడు నీతి మార్గంబు;
నీ వారలొల్లరు నీకంటె మున్నె;
కాన కార్యాకార్యగతి యిట్టి [1]దనిన
దానవేశ్వర! నీకు ధర్మ[2]ంబు గలదె?
వచ్చెద రగచరుల్ వారిధి దాటి;
వచ్చి యీ రాక్షసవనితలనెల్ల
మోడ్చినకరముల ముందలల్ వట్టి
యీడ్చెద; [3]రటువలె నీడ్వకమున్న
యొప్పింపుమా సీత నుర్వీశ్వరునకుఁ;
దప్పక చెప్పితి దానవాధీశ!
మండెడునగ్నులమాడ్కి రాఘవుని
దండిబాణంబు లుద్దండత వచ్చి
నీ రొమ్ముగొని కాఁడ నేర్తునే చూడ
నీ రాజ్యగతి సూడ నేర్తుఁగా కేను?
బ్రళయా[4]నిలుఁడు కులపర్వతశిఖర
ములఁ[5]గూల్చుపగిది రాముఁడు భుజనమున
నీ తల లందంద నేలపైఁగూల్ప
[6]నే తెఱంగున నింక నేఁజూడనేర్తు?"
ననిన విభీషణు నదరంటఁజూచి
మునుకొని పదిమొగంబులు జేవుఱింపఁ
గటము లుప్పొంగ నొక్కట నూర్పులెసగ
బటుధూమములతోడిపావకుండనఁగఁ
బదహతి మేదినీభాగంబు వగుల
నదలుపుబెట్టున నాకసంబదర
'నద్దిరా! యితనికోపావేశ'మనఁగ
గద్దియనుండి దిగ్గన [7]డిగ్గనుఱికి
యడిదంబు జడిపించి యటు వ్రేయఁబూని
యుడిగి విభీషణు నుగ్రతఁదన్నెఁ.
దన్నిన వజ్రంబుతాఁకునఁగూలు
నున్నత గిరివోలె నుర్విపైఁబడియెఁ.
బడిన వెండియు వ్రేయఁబాఱఁబ్రహస్తు
డెడ సొచ్చి వలదని యెడలించె వాలుఁ.
గొలువెల్ల నాతనికోపంబుఁజూచి
"తలకొని యెంతవింతలు వుట్టె"ననఁగ
ననలార్చు లక్షుల నదర దైత్యేశుఁ
డనియె నిర్దయతఁబ్రహస్తునిఁజూచి:
"వీనిదురుక్తులు వింటె ప్రహస్త!
వీని నమ్ముదురె యెవ్విధిఁదమ్ముఁడనుచు?
వెడలంగఁద్రోయుము వేగంబె వీని;
నెడనేసి మొగ మోడితేని నా యాన."
యనినఁబ్రహస్తుండు న వ్విభీషణునిఁ
గనుఁగొని పలికె నాగ్రహవృత్తి దోప:
"వల దిట యుండ; నీ వలసినయెడకు
వెలువడి యరుగుము వీటికిఁబాసి."
యనిన విభీషణుఁడతికోపుఁడగుచు
[8]ననలుండు నలుఁడును హరుఁడు సంపాతి
యనువారితోఁగూడి యసురేంద్రుతోడ
ననియె నుద్ధతి గదాహస్తుఁడై నిలిచి:
"మదనాతురుండువు; మఱి పాపములకుఁ
గుదురైనవాఁడవు; క్రూర[9]కర్ముఁడవు;

1. దనవు. 2.మెక్కడిది? 3. రగచరు లీ. 4. నిలంబులు పర్వత. 5. ద్రోచు. 6. నేతున్ నే వీక్షింప నిర్జరవైరి, య 7. లేచివచ్చి. 8."తన మంత్రులు నలనీలహితసంపాతులను వారలు నలువురు".భా.రా 9. చిత్తుఁ.

మున్నెకదా నిన్ను మూర్ఖునిఁబాయ
నున్నాఁడ; నిది గ్రొత్తయును గాదు నాకు
నార్తరక్షకునిఁ గృపాంబుధి దివ్య
మూర్తి జగద్ధితంబుగఁబుట్టినట్టి
సత్యసంధుని రామజనపాలచంద్రు
నిత్యయశోనిధి నిర్మలాత్మకుని
శరణని పోయెద; శరణన్న నతఁడు
కరుణతోఁబ్రోచు నే కాలంబునందు.
నేను బోయిననైన నిటమీఁద నెఱిఁగి
మానైన నీతితో మను దానవేంద్ర!
యట్టిద కాదేని యర్కనందనుఁడు
దట్టించునపుడైనఁదలఁపు నా బుద్ధి;
యట్టిద కాదేని యగచరుల్ లంకఁ
జుట్టినయపుడైనఁ జొనుపు నా బుద్ధి;
యొండేని రఘురాము[1]నుగ్రబాణములు
[2]ఖండించునపుడైనఁగనుము నా బుద్ధి"

విభీషణుఁడు మాతృమందిరమున కేఁగుట

యనిపల్కి యన్నకు నవనతుండగుచు
దన తల్లినగరి కుద్ధతగతిఁ బోయెఁ
జెలఁగెడి సింహంబుచేపడి తప్పి
మలఁగినవగతోడి మదకరివోలె;
భీకరారావ సంస్ఫీతమై పరగి
చేకొని పిడు[3]గువ్రేసిన యద్రిభంగిఁ.
జని[4]యప్పు కైలాస సదృశమైనట్టి
ఘనతరంబుగ విశ్వకర్మచేనైన
గృహమున నుపవాసకృశ[5]తమై [6]మేన
మహితశుక్లాంబరమానిత యగుచు
వెన్నెలరసమున[7] విదలించి[8]తివిచి
మిన్నేటినురువున మెఱుఁగిడ్డకరణి
నరసిన బొమలును నరప చొల్లియముఁ
గరమొప్పి యెంతయు గౌరవంబొలయఁ
బన్నుగా[9]ముదుక కుప్పసములు దొడిగి
చెన్నారఁ[10]బ్రద్దలు సేతులఁబట్టి
ముదిసిన[11]విప్రు లిమ్ముల నెందఱేని
వదలక చేరి సావాసులై కొలువఁ
గరుణ ప్రవాహంబుగా వచోభంగి
సర[12]సంబు కరడులచందంబు గాఁగఁ
బొలుపారు శమదమంబులు తటంబులుగఁ
[13]గలనరలెల్లఁజొక్కపునుర్వు గాఁగ
వెలసినతనయొద్దివేద ఘోషణము
సలలితంబగుచున్న జలఘోష మనఁగ
వినుత బహుద్విజ వితతులతోడఁ
దనరారు నా జహ్ను తనయ నా నొప్పి
బహుపురాణంబులు బహువేదములును
బహుశాస్త్రములు వెక్కు బ్రహ్మరాక్షసులు
బహుభంగిఁజదువంగ బహుమతి వినుచు
బహుళనిర్మలశుభప్రభఁదేజరిల్లు

1.ఁడుగ్ర.....ల. 2.దండించు... దలఁపు.... 3. గడిచిన. 4. యట. 5. మైనమేన. 6.నొగిలి. 7.విరచించి. 8.పుచ్చి. 9.ముదుగు. 10. దర్భలు. 11.బ్రాహ్మ...వచ్చు సావాను... 12.ళత్వమూర్ముల 13. నొలయు పార్శ్వంబులు నుదరం(కం)బు గాఁగఁ,దొలఁకాడు రదన (ధవళ) దీప్తులు మె(ను)రువులుగ.

చుండియు రావణు నొప్పమిఁదలఁచి
కొండంతవగపుఁ జేకొనియున్న తల్లిఁ
గాంచి దండమువెట్టి కన్నుల నీరు
నించి దుఃఖితుఁడైన నివ్వెఱఁగంది
[1]కైకసి నందనుఁ గరములనెత్తి
చేకొని యక్కునఁజేర్చి యందంద:
"లోపలియిండ్ల నాలోకింపరాని
యాపద వుట్టెనో? యటుగాక, [2]మఱియు
బ్రాహ్మణవధము చొప్పడియెనో?కాక,
బ్రహ్మ కోపించెనో? పరికించి చూడ,
హరుఁడలెగ్గెనో? విష్ణుఁడలెగ్గెనో? రాముఁ
డురువడి[3]మైవచ్చెనో సంభ్రమించి?
యిదియేమి నా పుత్త్ర! యింత శోకించె?
దిదియేమి వింత? నీ వింతయుఁజెప్పు;
మడిగెద; నది విన్నయం[4]తకు [5]నాకు
నొడలిలోఁబ్రాణంబు లుండవయ్యెడిని."
అని పల్కుతల్లికి నా విభీషణుఁడు
మునుకొని కరములు మొగిచి యిట్లనియె:
"నవధారు, దేవి! నీ యగ్రనందనుఁడు
రవికులాధీశ్వరురాకకు నేఁడు
మంత్రులుఁదానును మంత్రకూటమున
మంత్ర మిట్టిది యని మదిఁజర్చసేయ,
'నిన్నివిచారమ్ములేల? రామునకు
నెన్నిభంగుల సీత నిచ్చుట లెస్స;
యీకున్న రాఘవుం డీ యబ్ధిఁగట్టి
యీ కులంబడఁపక యేల పోనిచ్చు?'
నని[6]యొత్తి చెప్పిన నా పంక్తికంఠుఁ
డనలుండు మండినయాకృతి మండి
తన్నె గద్దియతోడ ధరఁబడ నన్నుఁ.
దన్ని యంతటఁబోక [7]దానవేశ్వరుఁడు
అడిదంబుఁగొని వ్రేయ నటు ఘనుటయును
జెడక నే బ్రదికి వచ్చితి నొక్క భంగిఁ.
బోయెద నా రామభూవరుఁగానఁ;
బోయి[8] యాయనకృపఁబొంది యుండెదను.
ఈ వీట నాకింక నెవ్వరు గలరు
భావింపఁగా [9]నాత్మబంధువు లొరులు?'
ననవుడు నతిభీతయై మూర్ఛనొంది
ఘనమైనధైర్యంబుకతమునఁదెలిసి
కైకసి నందనుఁగనుఁగొని పలికె:
"నీ కథ మున్ను నే నెఱిఁగినదాన;
నది యెఱిఁగించెద: నమరులు మునులుఁ
ద్రిదశేంద్రుఁడును బ్రహ్మదేవుఁడుఁగూడి
యమృతాబ్ధికడ కేఁగి యచ్యుతుఁగాంచి
తమ పడ్డయిడుమలు దా రెఱిఁగింప:
"నీరసంబున మిమ్ము నేఁచుచునున్న
క్రూరుల రావణకుంభకర్ణులను
[10]జంపెడు కొఱకునై జనియించువాఁడ
సొంపార వర్తించుసూర్యవంశమున."
నని దేవుఁడాడినయట్టి వాక్యములు
వినిపించె మీ తండ్రి విశదంబుగాఁగ.
విని నేను వెఱచి మద్విభున కిట్లంటి:
"నెనయంగ నీ కులంబెవ్వఁడు నిలుపు

1.కైకేసి (అంతటనిట్లే) 2.నేఁడు 3.దండెత్తె 4.దాఁక 5.నాదు 6.యెత్తి. 7. తాలిమిఁదక్కి, య. 8. యవ్విభు. 9. నాప్త 10. జంపుటకై యేను జన్మింతు భువిని.

నీ పుత్రకులలోన నిక్కంబు చెప్పు
మా పుణ్యుఁడెవ్వఁడో? యనఘ, నా."కనుడు:
"సత్యంబు ధర్మంబు శౌచంబుఁగలిగి
నిత్యయశోనిధి నీ కడగొట్టు
కొడుకు రామునికృపఁగోరి యీ లంకఁ
గడు నొప్పఁబాలింపఁగలవాఁడు మీఁద.'
నని చెప్పి తపమున కరిగె మీ తండ్రి
యొనర నమ్మేరునగోపాంతమునకుఁ.
గాన రాముఁడె హరి కంజాప్తకులుఁడు;
మానిని యా సీత మహనీయలక్ష్మి;
విశ్రవసునిమాట వేఱొక్క టగునె?
విశ్రుతకీర్తి! యే విధముననైనఁ
జనుము రామునిఁగని [1]శరణని [2]మ్రొక్కి
మనుము; రాక్షసకోటి మను[3]పఁజింతింపు.'
మని యక్షతలు వెట్టి యర్మిలిఁబేర్మి
తనయుని దీవించి తగ వీడుకొలుప
నతఁడును దల్లికి నందంద మ్రొక్కి
మతిలోనఁబొంగుచు మంత్రులుఁదాను
రావణుతనువునఁబ్రాణంబు లైదు
నీ విధంబున నుండ కెగయు నన్‌మాడ్కి
వేగంబె యాకాశవీథికి నెగయ
నా గుణాఢ్యునిఁజూచి యా లంకవారు
తమ తమ వీథులఁ దమదులోఁగిళ్ల
గుమురులుగాఁగూడుకొని పల్కిరపుడు:
"ధర్మంబు దిగనాడి తమ్ముఁడు నాక
పేర్మిపోఁబల్కి విభీషణు విడిచె.
నీతియు నెయ్యంబు నేర్పుఁగోల్పడియె
నీ తెఱంగున నిప్పుడీ రావణుండు.
చెడియెఁగా కీలంక సెప్పనే?"లనుచు
నుడుగని వగలతో నుండెడు వారు;
"నీ లంక యీతఁడె యేలుఁబొ."మ్మనుచు
బోలించి తమ మనంబుల నెంచువారుఁ;
"గోరి[4]యీతఁడు రాముఁగూడుఁగా కేమి?
యీ రావణుఁడు మ్రందునే?"యనువారు;
"[5]నరనాథుఁడీతని నమ్మునే యచటి
కరిగిన."ననువార లగుచు నుండంగ

విభీషణశరణాగతి

నంత విభీషణుఁడాకాశవీథి
సంతసంబున మంత్రిజనులతో [6]ఁగూడి
వచ్చుట గనుఁగొని వనచరులెల్ల
నచ్చెరువడి చూచిరటు తలలెత్తి
రెత్తినరాముచే నింద్రారి యింక
నెత్తఁడు తలలు; [7]పేటెత్తుఁదత్కులము;
నెత్తెడుభయముఁబోనిడి సురలార,
యెత్తుఁడాత్మలఁ; దలలెత్తు దన్మాడ్కి.[8]

---

1. శరణంబు చొరుము. 2.మ్రొక్కు. 3.టచి. 4. వీఁడారాము. 5. 'కొంద ఱీతని నినకులుఁ డేల నమ్ము, నందుల కరిగిన నరుగుఁగా కేమి' – యని యని పలుమాఱు నా పురజనులు, మనములఁ జాల విస్మయములఁ బొదల (ధర్మంబుదిగనాడి... అన్నచోటనుండి.... లగుచు నుండంగ, అనువఱుకుఁగల యీ పట్టు వ్రాఁతప్రతులతో ననేకవిధములఁ జూపట్టుచున్నది.) 6. నెగసి. 7. పేడెత్తె నన్మాడ్కి. 8. నెత్తిన.

నప్పుడు సుగ్రీవుఁడగచరాధిపులఁ
దప్పక కనుఁగొని తగవారి కనియె:
"వనచరులార! యీ వచ్చు రాక్షసునిఁ
గనుఁగొనుఁ[1]డదె వీఁడఖండవిక్రముఁడు,
ఘనమైన పర్వతాకారంబువాఁడు,
[2]తనరార శస్త్రముల్ దాల్చినవాఁడు,
మిక్కిలి [3]పొడవున మెఱసినవాఁడు[4]
స్రుక్కక యిట వచ్చుచున్నాఁడు వీఁడు."
అనవుడుఁగడఁగి యయ్యగచరాధిపులు
ఘనమైనగిరులు వృక్షములు సేపట్టి
"మముఁబంపుసుగ్రీవ! మముఁబంపు దేవ!
సమరంబులో దైత్యుఁజంపెద."మనుడు
నా విభీషణుఁడనె: "నగచరులార!
మీవాఁడ; నిటు సంభ్రమింపంగ వలదు;
రావణుతమ్ముఁడ! రాక్షసోత్తముఁడ!
భావింప నేను నిష్పాపమానసుఁడ!
శరణని యా రామజనపాలుఁగాన
నరుగుదెంచినవాఁడ నా లంకనుండి
రావణుతో నేను: "రామభూపాలు
దేవి ని."మ్మని పెక్కు తెఱఁగుల నంటి.
ననవుడు నామాట కతఁడు గోపించి
తన సభలోపలఁదన్నె నన్[5]బట్టి.
తన్ని యంతటఁబోక తన వీటిలోన
నున్నఁజంపెద నని[6]యోట లే కాదె.
నేనును వెలువడి యీ రామచంద్రుఁ
గానంగ వచ్చితిఁ; గాని చింతింపఁ
గపటుండఁగాను; నిష్కపటమానసుఁడఁ
గపులార! [7]నా యెడఁగపటం బులేదు.
సభయుండనగు నాకు సంప్రీతి వెలయ
నభయ మిప్పింపుఁడీ యవనీశుచేత."
ననవుడు సుగ్రీవుఁడా రాముఁ[8]ఁగానఁ
జని విన్నపము సేసె సవినయండగుచు:
"రావణుతో[9]నల్గి రాయిడి వుట్టి
దేవ! వీఁడొక్కఁడేతెంచియున్నాఁడు;
మొత్తంబుతో నభంబున నున్నవాఁడు;
చిత్తంబు మీ మీఁదఁ జేర్చియున్నాఁడు;
"అమరారితమ్ముఁడ"ననుచున్నవాఁడు;
విమలవాక్యంబుల వెలసినవాఁడు;
"[10]ఆదిత్యకులనాథ! యభయ మి"మ్మనుచు
మోదవాక్యంబుల మొనసినవాఁడు.
మీ కృపకలిమి యెమ్మెయి నున్నయదియొ?
నాకుఁజూడఁగ వీని నమ్మంగరాదు.
నరనాథ! కపటంబునకుఁబుట్టినిల్లు
లరయ రాక్షసులుగా కన్యులు గలరె?
దనుజాధినాథుని తమ్ముండేమిటికిఁ
జనుదెంచు? నిన్నీచుఁజంపఁగావలయు.
ననుడు నంతటిలోన నాంజనేయుండు
వినయసంభరితుఁడై విభున కిట్లనియె:

1.డా 2.ధనురారి. 3. సేనతో. 4. నిక్కంపుఁజుట్టమై నెఱి వచ్చువాఁడు, మక్కువ నలువురు మంత్రులుఁ దాను – స్రుక్కక... 5. బెట్టు, నిట్టు. 6. యోటిల్ల . 7. మీ...లేల . 8. కడకు. 9.నేఁడు. 10. అధినాథ, యభయ మిమ్మనుచున్నవాఁడు–మధురవాక్యంబుల మానైనవాఁడు.

విభీషణుయోగ్యతను హనుమ రామున కెఱిఁగించుట

"దనుజాధినాథుఁడుద్దండకోపమునఁ
దను సభలోపలఁదన్నె న[1]న్మాడ్కి
నఖిలంబు నెఱుఁగంగ నాడె నీ యసుర
నిఖిలేశ! యా మాట నిజము గానోపు.
నుడుగక మనలకై యుచిత మాడుటయుఁ
వెడలఁద్రోచిన వాని విడిచి వచ్చుటయు
గలుగనోపునుగాని కపటంబు గాదు.
వలవదు శంకింప వసుధేశ! యితనిఁ.
గపటమానుసు లెట్టి క్రమమున నున్నఁ
గపట మింతటిలోనఁగానంగవచ్చు.
నితనిమాటలలోన నేమాటయైనఁ
గృతకమై తోపదు; కీడనరాదు.
మనుజేశ! దనుజులమర్మజ్ఞుఁడితఁడు;
మనదెస నుండుట మానైననీతి.
నను రావణుఁడు వట్టి నాఁడు బంధించి
యెనలేని బాధల నేఁచుట సూచి
యితడు నాకై పెక్కుహితవులు వలికె.
నితనిచిత్తస్థితి యెఱుఁగుదుఁగొంత."
యనినమాటలు దనయాత్మకు నెక్క
వనజాప్తసుతుఁజూచి వసుధేశుఁడనియె:
"నర్మజ!"[2]యితఁడు మేలౌట గీడౌట
తర్కింప నేటికి? ధర్మంబుత్రోవ
శరణనివచ్చిన శత్రువునైనఁ
బరికింపఁగా రాచపాఁడి రక్షింప.
నొక కపోతము డేగ యుద్ధతిఁదఱుమ
వికలభావంబున వేగంబ వచ్చి
శిబిమాటు సొచ్చెఁ; జొచ్చిన డేగ యడుగ
శిబి తను విచ్చి చెచ్చెర గువ్వఁగాచె.
నపకీర్తిఁజెందక యార్తుఁజేకొన్న
కృప యశ్వమేధ[3]సత్కృతిఫలంబిచ్చు.
నీ విభీషణుఁడేల? యింక సుగ్రీవ!
రావణుఁడైన గర్వము దక్కి వచ్చి
శరణన్నఁగాతు నే చందంబు[4]నందు;
మరియాద యిట్టిది మా కులక్రమము
అభయ మిచ్చితి వేగ యర్కజ! పోయి
సభయుని న విభీషణుఁదోడితెమ్ము."
యనవుడు సుగ్రీవుఁడా రాముకృపకుఁ
గను వ్రాల్చియటు శిరఃకంపంబు సేసి
"పరికింప నీవలెఁబగవానితమ్ము
శరణన్నఁగైకొను సత్కృపారసము
నీకుఁగాకెందు నే నృపులకుఁజెల్లుఁ?
గాకుత్స్థతిలక! నిక్కము ధాత్రిలోన"
నని పల్కి సుగ్రీవుఁడాకాశమునకుఁ
దన సేనతో సముద్ధతగతి నెగసి:
"చేకొని యభయంబు శ్రీరాముఁడిచ్చె
నీకు విభీషణ! నిక్కంబు నమ్ము;
ర."మ్మని కపిరాజు రాక్షసరాజు
నిమ్ములఁగౌఁగిట నెనయంగఁజేర్చి
తోడ్కొనివచ్చి సంతోషంబుఁగృపయు
వేడ్కయు నెసగ నవ్విభుఁగానుపింప
నిండ నానందించి నృపుఁజూచి యతఁడు
దండప్రణామంబు దగఁజేసి నిలిచి

1.నన్మాట. 2.దీన. 3. సత్క్రియ. 4.నైన.

విభీషణ స్తోత్రము

"నిత్యసత్యత్రాణ! నిత్యకల్యాణ!
నిత్యజగత్త్రాణ! నిత్యగీర్వాణ!
జగదన్వయాకార! జగదాది వీర!
జగదుదయాకార! జగ[1]దబ్ధిపూర!
సర్వసంగాతీత! సర్వానుభూత!
సర్వజగత్పూత! సర్వ [2]నిర్ణేత!
గురులఘుక్రమరూప! గురుబోధదీప!
గురుమధురాలాప! గురుచారు[3]చాప!
పద్మసన్నిభనేత్ర! బహుజీవసూత్ర!
పద్మాకలితగాత్ర! పరమపవిత్ర!
కవి[4]జనసంవేద్య! కరుణానవద్య!
వివిధ[5]శాస్త్రోత్పాద్య! వేదాంతవేద్య!
పరమాత్ముఁడవు నీవ; పరమంబు నీవ;
పరమవిద్యయు నీవ; పరికింప నెందు.
భువనకర్తయు నీవ; భువనంబు నీవ,
భువనహర్తయు నీవ; భువనైక వీర.
యాగభోక్తయు నీవ; యాగంబు నీవ;
యాగఫలప్రదుండరయంగ నీవ.
చంద్రార్కులును నీవ; జలధులు నీవ;
యింద్రాదులును నీవ; యిలయును నీవ.
మూఁడుమూర్తులు నీవ; మూఁడుమూర్తులకు
బోఁడిగా నవ్వలిపొడవును నీవ.
క్షరమును నీవ; యక్షరమును నీవ;
క్షరసాక్షి వీవ; యక్షరసాక్షి వీవ.
త్రిభువనవందిత! దేవాదిదేవ!
యభయ మీదేవ! నా కఖిలాధినాథ!
జయజయ శతకోటిజలజాప్తతేజ!
జయజయ సంసారసర్పసుపర్ణ!
లలితాగమస్తోత్ర! లక్ష్మీకళత్ర!
విలసద్దయాపాత్ర! విబుధారిజైత్ర!
యలఘుమునిస్తుత! యాద్యంతరహిత!
దళితశాత్రవభీమ! దశరథరామ!
దినకరశశినేత్ర! దివ్యచారిత్ర!
యనుపమశుభగాత్ర! యఖిలైక సూత్ర!
వేనోళ్లుగల భోగివిభుఁడైన నుతులు
పూని నేర్చునె చేయ భూపాల! నిన్నుఁ.?
(బాయనిసద్భక్తిఁబాకారి నుతులు
సేయంగ నేర్చునె శ్రీరామ! నిన్ను?)
నప్పద్మసంభవుండైన నీ మహిమ
నొప్పార నుతియింప నోపునే తవిలి?
యే నిన్ను నెఱుఁగంగ నెంతటివాఁడ?
నే నిన్ను నుతియింప నెంతటివాఁడ?
దానవుండను వృథాతరళచిత్తుఁడను
భూనాథ! నీ వాదిపురుషోత్తముఁడవు[6]
నరనాథ! యార్తుని నన్ను రక్షింపు;
పరమదుర్జను దైత్యపతిఁద్రుంచివైవు.
మఖిలశరణ్యుండ వైన నీ మఱుఁగు
సుఖమని యే వచ్చి చొచ్చితిఁబ్రీతి."
ననిన నాతనిఁగరుణాంబుధిలోన
మనుజేశ్వరుండు గ్రమ్మఱ నోలలార్చి:

1.తీసుధార. 2. సమేత. 3. రూప. 4. మనస్సం. 5.శాస్త్రా. 6.కాన,నిన్నితరులు గానంగ లేరు; – నే నెంతవాఁడను నిజముగాఁ దెలియ.

"నమ్ము! విభీషణ! నాకీశవైరి
తమ్ముఁడవా? నాకుఁ దమ్ముఁడ వీవు;
మఱుఁగకు మింక; లక్ష్మణుకంటె నిన్ను
నఱలేనివానిఁగా నాత్మఁగైకొంటి."
నని భయం బుడిపి దయార్ద్రవాక్యముల
జననాయకుఁడు విభీషణు నాదరించె.
నెయ్యంబుతోడ నా నృపుఁడప్పు డతని
చె య్యూదుకొని వార్ధి సేరంగఁబోయి:
"మాకు నిక్కము సెప్పుమా విభీషణుఁడ!
నాకారిశక్తియు నమ్మినబలము."[1]
ననిన విభీషణుండా రామచంద్రుఁ
గనుఁగొని మ్రొక్కి నిక్కము విన్నవించెఁ:

త్రికూటాచలోత్పత్తికథనము

"దోయజదళనేత్ర! తొల్లి నారదుఁడు
వాయువు[2]కడ నాగవరులావుఁబొగడి
ఫణిరాజుముందఱఁ బవనుని లావుఁ
బ్రణుతింప వారికిఁబగ సేయుటయును
రాసి లావునకు వారలు మచ్చరించి
"భాసురహేమాద్రి ఫణిరాజు చుట్టి
పట్టంగ దానిఁగంపము[3]వుట్ట వీతు!
నెట్టన నే." నని నియమిం[4]చె గాలి.
తన సత్త్వమంతయుఁదగఁబూని శేషుఁ
డనిమిషగిరిఁ[5]జుట్టి యసదృశలీల
వేయుఫణంబుల [6]వేశిఖరముల
నాయతభుజశక్తి నంట[7]ంగఁ బొదివి
చలమునఁబట్టిన సప్తవాయువులు
వెలయంగ[8]ఁబవనుండు వీవంగఁదొడఁగె.
శేషుని భేదింపఁ జేకుఱకున్న
భీషణగతి వీచెఁ.బేర్చి వాయువులు.
నా గాలి నచలంబులన్నియు విఱిగె;
నా గాలి భువనంబులన్నియు వణఁకె:
నా గాలి నంబుధులన్నియుఁగలఁగె;
నా గాలి భూతంబులన్నియు నఱచె;
నా గాలిఁ జలియించె నర్కునిరథము;
నా గాలి [9]నూటాడె నఖిలదిక్కులును[10]
గదిసిన.లోకసంకటమెల్లఁ.జూచి
'యిది మహాపద వచ్చె నిత్తఱి'ననుచు[11]
('నిదిమాన్పు'మని సురలెల్లను గూడి
పదిలంబుగాఁగ నా బ్రహ్మను జేరి
ప్రార్థన సేసిన బరవసంబొప్ప)
నర్థిమై బ్రహ్మాదు లచటి కేతెంచి

1.నుదధిలోఁబురము మున్నుదయించు టెట్లు? వదలక తొలుత నెవ్వఁడు నేలె నందు? ననిన... 2. ముందఱ ఫణిరాజు లావు, 3. నొందఁజేతు. 4. చి. 5. జుట్టెన. 6. వేయుశిఖరము- లా. 7. ఁగాఁబట్టి. 8. నభమున, బలిమిని. 9. ఁదల్లడంబందె దిక్తటము. 10. నా గాలి వృక్షంబులన్నియు విఱిగె - నా గాలిచేఁ బుట్టెనలజడి భువికి, నప్పుడు సురలు బ్రహ్మాదులుఁ గూడి - తప్పక యిది మహోత్పాతం బటంచుఁ, గదిసి... 11. నర్థితో బ్రహ్మాదు లచటి కేతెంచి - ప్రార్థించి పవను మాన్పఁగలేక పోయి, పవనుఁబ్రార్థించిన పవనుండు వినక - వావిరిఁ దనకోపవైభవం బెసగ - ఁబరమ...

పవనునిఁబ్రార్థించి పలుతెఱంగులను
బవనుని ప్రతిన మాన్పఁగలేక పోయి
పరమసాత్త్వికుఁడైన ఫణిరాజుఁ[1]గదిసి:[2]
"యురగేంద్ర! నీవైన నోర్వంగవలయు;
మీ మచ్చరంబున మిహిరుండు[3]గూలె;
మీ మచ్చరంబున మేదిని గ్రుంగె;
[4]మీ మచ్చరంబున మితిమీఱె నబ్ధి;
మా మాట లాలించి మమ్ము మన్నించి
గాలిని గెలిపించి కరుణ వాటించి
కేళిమై మమ్ము రక్షింపవే."యనిన[5]
సురలప్రార్థనకు శేషుఁడు శాంతిఁబొంది
కరువలి[6]కిని వీవఁగా నను విచ్చి
యించుక యొకఫణం[7]బెత్తిన[8]మఱియు
మించినబలిమి సమీరుండు వీవఁ
జెలువేది యందొక్క శిఖరంబు విఱిగి
తలకొన్న గాలిచే దవ్వుగాఁ[9]దూలి
గురుతరగతిని ద్రికూటంబు నాఁగ
ధరణీశ! యబ్ధిమధ్యంబునఁబడియె.
దేవ! యా శృంఖలద్వీపంబునందు
దేవేంద్రుపనుపున దేవతాశిల్పి

రావణు వైభవమును విభీషణుఁడు రామున కెఱిఁగించుట

కరకౌశలమున లంకాపురంబనెడు
పురము నిర్మించెఁ; దత్పురవరంబునకుఁ
గోట లే డొప్పు; నక్కోట కోటకును
వాటమై నాల్గేసి వాకిండ్లు గలవు.
తఱచైనయట్టి కొత్తళములతోడ
నిఱివుగా ముందఱ నిటుక[10]కోటకును
బడుమటి[11]ద్వార మేర్పడఁగాచియుండు
[12]రెడపక రాక్షసు లెనుబదికోట్లు;
దానవు లుత్తరద్వారంబు గాచి
యేనూటడెబ్బది[13]యేడు కోట్లుంద్రు;
తూర్పువాకిలియందుఁదొలఁగ కే ప్రొద్దు
దర్పించి యుందు[14]రు తగ నూఱుకోట్లు
దక్షిణద్వార ముద్ధతిఁగాచియుందు
రక్షీణ[15]దానవు లఱువదికోటు.
లరయ నా లోపలియాఱుకోటలను
నరనాథ! యిరువదినాల్గు వాకిండ్ల
వరుస[16] నీ చెప్పిన వడువున నెపుడు[17]ఁ
దరిగాచి యుందురు ధరణీతలేశ!
తిరమగుచున్నట్టి దిడ్డి వాకిండ్ల[18]
నురుసత్త్వులుండుదు రొక్కొక్కకోటి.

---

1. గాంచి. 2. సురలును మునులును స్తుతియించి రంత – మీ మచ్చరంబుల.. 3.గ్రుంకె. 4. ప్రేమాతిశయమునఁబెంపు మీఱంగ. 5. వెలయంగ దేవతావిభుల మన్నించి – చలము డించియు మఱి సంతుష్టుఁడగుచు, సురల... 6. యటు. 7. బెత్తవే. 8. ఁజూచి, జొచ్చి. 9. గూలి 10. కోటొకటి. 11. వాకి లేర్పడ. 12. రుడుగక పదికోటు లుగ్రరాక్షసులు. 13. యేను. 14. రుద్ధతి, రెంతయు 15. సాహసు. 16. నేఁజె. 17. సరిగాచియుంద్రు రాక్షసకోట్లు చెలఁగి (పెక్కు), గురి మీఱి యా యేడుకోటలయందుఁ– దిరమగు... 18. పరభీకరంబైన పావకులనఁగ.

పురమధ్యవీథి నెప్పుడుఁగాచియుందు
రిరువదిలక్షలు నేళ్నూఱుకోట్లు.
కుంభకర్ణుని నిద్ర గుహచుట్టుఁగాచి
జృంభణమై వసించెద రేడుకోట్లు.
మొనసి యా రావణుమొగసాలఁగాచి
కొనియుందు రొక లక్షకోటి రాక్షసులు.
నొనర నా వాకిట నుండు రాక్షసులు
వినవయ్య! యిరువదివేల కోట్లెలమిఁ.
జెలువంబుగా నింద్రజిత్తువాకిటను
బలవంతు లుందు[1]రు పదివేలకోట్లు.
ఘనులైన యా యతికాయాది వీర
దనుజులవాకిండ్ల[2] దశలక్షకోటి[3]
యెన్నికతో మఱి యినకులాధీశ!
యెన్నరా దాసేన; యెంతయు ఘనము.
వాసవాంతకు లావు వర్ణింపఁదరమె?
యీసునఁగైలాస మెత్తినవాఁడు;
వనజజుం డతనికి వర మిచ్చినాఁడు
దనుజులచేత గంధర్వులచేత
నమరులచేత నా యక్షులచేత
సమరంబులోపలఁజావు లేకుండ;
సమరంబె యేల? యే చందంబునందు
సమయింపరాదు రాక్షసలోకనాథు.
నతఁడు మీ చేతనే యనిఁజచ్చుఁగాని
క్షితినాథ! యన్యులచే నసాధ్యుండు.
కుంభకర్ణుండు గైకొనఁడు చీరికిని
జంభారినైనను సమరంబులోన.
నెత్తినమదమున నెఱుఁగఁ డే భయముఁ
జిత్తంబులో నింద్రజిత్తనువాఁడు;
హరునకుఁబ్రీతిగా యాగంబుసేసి
[4]వరమునఁబడసెను వజ్రకవచము;
నరుదుగా మాయావియై విల్లుఁబట్టి
యరుల నాకాశంబునందుండి గెలుచు.
నతి సత్త్వధనుఁడు ప్రహస్తుఁడన్వాఁడు
చతురుఁ డా రావణుసైన్యపాలకుఁడు;
ఖండేందుధరు చెలికాని సామంతు
భండనంబున మాణిభద్రుని నోర్చె.
దనుజవీరులు మహోదరమహాపార్శ్వు
లనువారు నతికాయుఁడనువాఁడు నధిప!
బలిమిఁగైకొనరు దిక్పాలురనైన;
గెలుతురు రణమునఁగిట్టినయపుడు.
నెత్తుట నంజుట నెట్టనఁదనిసి
మత్తున సంగరోన్మత్తులై చాల
నద టెక్కినట్టి మహాదైత్యవరులు
పదివేలకోటులు బలియురు గలరు.
వారిలావునఁజేసి వసుమతీనాథ!
యా రావణుఁడు గెల్చె నఖిలదిక్కులను.'
అనవుడు రాఘవుండనియె నాతనికి:
"విను విభీషణ! మున్ను విన్నాఁడ నేను;
మీ యన్న యెంతయు మిక్కిలిబంటు;
పాయక యాతని బలిమి యట్టిదియ.

1. రేఁబది. 2.ఁదరలకుండుదురు. 3. తొడరినకడమిమై దుష్టరాక్షసులు – కడు నేచి విడివడ్డ గజములో యనఁగ, నెన్నికతో.... 4. గరిమతోడుత వజ్రకవచంబు వడసె.

వాఁడెంతవాఁడైన వచ్చి నా యెదుట
వాఁడిమిఁబచరింప వాఁడెంతవాఁడు?
హరిహరబ్రహ్మాదు లాదిగాఁగల్గు
సుర లడ్డగించినఁజూర్ణంబు సేసి
వానిఁజంపుదు; నిన్నవశ్యంబు లంకఁ
బూని యేలింతు నిమ్ముల దానవేంద్ర!"
యనిన విభీషణుఁడా రాముఁజూచి
వినయంబుతో మ్రొక్కి వేడ్క నిట్లనియె:
"నా రావణుండెంత? యా లంక యెంత?
శ్రీరామ! నీ బాణశిఖి పర్వునపుడు?
లంకకోటలువ్రాఁకి లగ్గలు వట్టి
కింకతో నసురులఁగిట్టినయపుడు
నా లావుఁజూడుము నరనాథచంద్ర!
కాలాగ్నిరుద్రునిగతిఁ బేర్చువాఁడ."
ననవుడుఁబతి వాని నాలింగనంబు
ఘనముగాఁజేసి లక్ష్మణునకు ననియె:

రాముఁడు విభీషణుని లంక కభిషిక్తుఁజేయుట

"నీ సముద్రమునీట నినజుండు నీవు[1]ఁ
జే సేత[2]వడి నభిషేకంబు సేసి
కట్టు[3]ఁడు వేగ లంకారాజ్యమునకుఁ
బట్టంబు వానికిఁబ్రతి విభీషణుని."
నని యానతిచ్చిన నతఁడును నతని
వనధిజలంబులు వనచరుల్ దేర
నభిషేక మొనరించి"యసురులకెల్లఁ
బ్రభుఁడవు గ."మ్మని పట్టంబు గట్టి:
"తలపోయ నా చంద్రతారార్కముగను
సలలితంబుగ రామచంద్రుని కీర్తి
యెంతకాలము గల్గు నిల విభీషణుఁడ!
యంతకాలమును రాజ్యమునేయు."మనఁగ
నార్చి వానరకోటి హర్షించె. నపుడు,
పేర్చి రాఘవుఁడు విభీషణుఁజూచి:
"యీ యబ్ధి దాటంగ నే యుపాయంబు
చేయుద."మనవుడుఁజేతులు మొగిచి:
"యీ వార్ధిఁగట్టక యింద్రాదులకును
దేవ! యెమ్మెయి దాటఁదీరదు; కాన,
యిది [4]గట్టువడుటకు నినకులాధీశ!
పదిలంబుగా వార్ధిఁబ్రార్థింపవలయు."
నని పల్కుచుండంగ నట దశగ్రీవు
ననుమతి శార్దూలుఁడను దూత వచ్చి
కపిసేనకొలఁదియుఁగపులమాటలును
గపులతో నాడు రాఘవుని వాక్యములు
నరసి క్రమ్మఱఁజని యసురేశుఁగాంచి
కరములు మొగిచి నిక్కము విన్నవించె:
"నుత్తుంగ[5]గాత్రులు నుత్తుంగభుజులు
నుత్తుంగ [6]సత్త్వులు నుత్తుంగమతులు
నగు రామలక్ష్మణు లలవుమై విడిసి
రగచరాధిపులతో నబ్ధితీరమున.
గణుతింప నగు నుడుగణములనైన;
గణుతింప నగు వృష్టికణములనైన;

1.- భూసురాశీర్వాద పుణ్యనాదములఁ,గ. 2.ఁదగ. 3. ము. 4. దాటుటకు నిప్పుడిన. 5. యశులును. 6. వంశ్యులు.

గణుతింప నగు నబ్ధికరదులనైన;
గణుతింపఁగారాదు కపిసేన[1]సంఖ్య.
యుచిత మీ వేళ సామోపాయమునకుఁ
బచరింపఁబంపు నేర్పరులైనవారి."
ననవుడు శార్దూలుఁడను వాని మాట
విని శుకునకు దైత్యవిభుఁడిట్లు పలికెఁ:

శుక సందేశము

"జని వేగ వానరసైన్యంబు సొచ్చి
యినసుతుతోఁబ్రియంబేర్పడఁబలికి
పగలేమిఁజెప్పి యా భానునందనుని
మగుడించి రమ్ముక్రమ్మఱఁ;బొమ్ము; లెమ్ము."
అన విని యతఁడేఁగి యర్కజుఁగాంచి
యనియె రావణుచెప్పినంతయుఁదెలియ:
"వైరంబు సేయ రావణుతోడ నీకుఁ
గారణంబేమి యర్కజ! నాకుఁజెపుమ?
వాలి మీ యన్న నా వలవదు; వినుము
వాలికి నీకును వైరంబు గలదు.
వాలి యా దానవేశ్వరుపగవాఁడు.
చాల రావణుతోడ సంధి నీ కమరు.
రావణుఁ డీ రాము రామఁదెచ్చుటకు
నీ విట్లు రాఁదగునే? కపిరాజ!
యనిఁగుబేరుని నోర్చి యా పుష్పకంబుఁ
గొనిన రావణు నెఱుంగుట లెస్సగాదె?
యట్టేల, హరుతోడ నయ్యద్రి నెత్తి
నట్టిరావణుఁడల్పుఁడా కపిరాజ!
దేవేంద్రుఁడాదిగా దివిజులనెల్ల
నా విధంబున గెల్వఁడా[2]వానరేంద్ర!
కొలఁది మీఱిన హోమకుండంబునందుఁ
దలలు ఖండించి[3]యుద్ధతగతి వేల్చి
జలరుహసంభవుఁజాల మెప్పించి
వెలయంగఁద్రైలోక్యవిజయంబుఁగొనఁడె?
హీనమానవునితో నేటిసఖ్యంబు?
దానవేశ్వరుతోడఁదగఁజేయు సంధి."
ననవుడుఁగోపించి యగచరులెల్ల
వినువీథి కెగయుచు వెస వానిఁబట్టి
బెడిదంబు[4]గాఁబెక్కుపిడికిళ్లఁబొడిచి
కడు[5]మాఱుమసఁగి తెక్కలుద్రుంచివైచి
ముక్కును జెవులును మొగిఁగోసివైవ
నొక్కటఁగడఁగిన నుదరి రాఘవుఁడు:
"దూత నేటికి నింత దొసఁగులఁబెట్ట
బ్రాతిగా వీని నేఁపక పోవనిండు."
అనవుడు రఘురామునానతి కులికి
వనచరులందఱు వానిఁ బోవిడువ
వినువీథి కెగసి యా వినువీథి నుండి
యినసూనునకు శుకుఁడేర్పడఁబలికె:
"రావణుతోఁగపిరాజ! యేమందు?"
నావుడుఁదారాధినాథుఁడు గినిసి:
"[6]తా నెంచ ద్రోహి యీ ధరణీశ్వరునకుఁ
గాన యా ద్రోహినిఁగని సైఁప[7]ననుము.

1.కొలఁది . 2.దైత్యవిభుఁడు. 3.యుద్ధతి వేల్చి. 4.లైనట్టి. 5. దయమాలి. 6. తానుద్రోహుఁడు రామధరణీనాథునకుఁ. 7. ఁడనుము.

సురిగి యే లోకంబుఁజొచ్చిననైనఁ
బొరి[1]గొందుఁగాని [2]యేఁబోవనీ[3]ననుము.
పటుకార్ముకంబు యూపంబుగా నిలిపి
చటులాస్త్రములు పరిస్తరణముల్ సేసి
[4]పరగఁగెంధూళులు ప్రభలు గావించి
తరు[5]చర స్రుక్ స్రువతతులు చేపట్టి
సమరభూవేదికాస్థలమున [6]నుండి
యమరులకెల్లఁబ్రియంబెక్కుచుండఁ
గరమొప్ప వీరాంగకంబులఁబెల్లు
దొరుగుచునున్న నెత్తురు నేయి గాఁగ
మహితగుణధ్వనుల్ మంత్రముల్ గాఁగ
బహురాక్షసశ్రేణి పశుకోటి గాఁగఁ
దనరెడు సింహనాదధ్వనుల్ [7]పేర్చి
యనిమిషావలికి నాహ్వానంబు గాఁగ
విడువని కాహళవితతులమ్రోఁత
కడునింపుగా సామగానంబు గాఁగ
ఘనమైనరామలక్ష్మణుల కోపములు
మునుకొని నా కోపమును గూడఁబర్వి
యనుపమత్రేతాగ్నులై [8]యుండ నందుఁ
దనదుప్రాణంబు లత్తఱి నాహుతులుగ
రణమునఁ దన వీరరసమడంచుటయె
ప్రణుతింపఁగా సోమపానంబు గాఁగఁ
బ్రకటరాక్షసవీరపశుపలలముల
సకలభూతవ్రాతసం[9]తృప్తి గాఁగ
విడువక సంగ్రామవిపులయజ్ఞంబుఁ
గడు నొప్పఁజేయు రాఘవసోమయాజి.
యటు గాకమున్న సీతాంగనఁదెచ్చి
యిటయిచ్చి బ్రదుకుట యిది బుద్ధియనుము."
అని పేర్చి సుగ్రీవుఁడాడు వాక్యములు
విని శుకచారుండు వేగంబె పోయి
యంత వృత్తాంతంబు నా రావణునకు
మంతనంబునఁజెప్పె. మఱి రాముఁడిచట

దర్భశయనము

వనధితీరంబున వరదర్భ[10]శయన
మొనరించి తాత్పర్య మొప్పారుచుండ
నమృతపయోధిలో నహిశయ్యమీఁద
[11]నమలచిత్తంబున నానందమంది
మున్నున్న తన యాదిమూర్తి చందమున
నన్నరనాయకుం డతి కౌతుకమునఁ
బొలుపొంద దక్షిణభుజశాఖఁదనరఁ
దలగడగాఁ[12]జేసి ధరణీశ్వరుండు:
"నే విధంబుననైన నే దాటిపోవఁ
ద్రోవ యిమ్మనియెదఁదోయధి."ననుచు
రామభూవరుఁడు వారక యుపవాసి
యై మూఁడు దివసంబు లటు శయనించి
తెలిడెందమున జలదేవత నిలిపి
పలుమాఱు నిష్ఠతోఁ బ్రార్థింపఁదొడఁగె:
"గడ గానరాని నీ కడిఁది చిత్తంబుఁ
బడయుటకై యేను బడియున్నవాఁడ.
నీ కేను మాన్యుండ; నీరధి! వేగ
నా కిమ్ము త్రోవ యా నాకారిఁజంప."

1. గొనుఁ. 2.నిన్. 3.ఁడనుము. 4.పరగెడుకెంధూళి. 5.చరుల్. 6. నుండ-న. 7. పేర్మి. 8.మండుచుండ . 9.తృప్తులెసగ. 10.శయ్య, యొ. 11.నమరుల చిత్తంబు నానందమంద .12.జేర్చి

రాముఁడబ్ధిపై బ్రహ్మాస్త్రము ప్రయోగించుట

నని వేఁడుకొనుటయు నా రామునెదురఁ
దనరారి యంతకంతకుఁబొంగి పొంగి
తోరంపుఁదెరలచేతులు వీచి వీచి
బోరన నుర్వుతెల్పున నవ్వి నవ్వి
ఘనమీనరుచినాలుకలు గ్రోసి క్రోసి
చనుమ్రోఁత నట్టహాసము సేసి చేసి
తుది[1]నీట [2]దిక్కులతోఁజెప్పి చెప్పి
కదిసినసుళ్ల వక్రతఁజూపి సూపి
యుదధి యా రాముని నొక్కింత[3]గొనఁడ.[4]
యది యట్టిదయకాదె యరసిచూడంగ
జడుఁడైనవాఁడు[5] దుర్జనుఁడైనవాఁడు
కడుఁగ్రూరజీవ[6]నగతి నున్నవాఁడు
మలుఁగక తనలోన మండెడువాఁడు
కులగోత్రమైనఁజేకొని మ్రింగువాఁడు
నెదు రెంతవేఁడిన నెఱుఁగునే? పెద్ద
యొదురుచు నంతంత నుబ్బునుగాక,
గదియంగ వచ్చుచోఁగడిఁదిచిత్తంబు
చెదరంగ విషముపైఁజిలికించుఁగాక.
నడుఁకక తన ప్రార్థనంబుఁగైకొనక
జడధి వొంగుట సూచి జానకీవిభుఁడు
నిడుదకన్నులక్రేవ నిప్పులు రాల
ముడివడుబొమలు గ్రమ్ముచుఁగోపమెసగ
జలనిధిదిక్కును సౌమిత్రిదిక్కుఁ
బలుమాఱుఁజూచుచుఁబలికె రాఘవుఁడు
"వీని గర్వముఁగంటివే? లక్ష్మణుండ!
యే నెంత వేఁడిన నింతఁగైకొనక
పొడసూపకున్నాఁడు; పొడసూపకున్నఁ
బొడ వడఁగింపక పోనేలనిత్తు?
నెడపక క్రోలియు నింకింపలేని
బడబానలంబె నా బాణానలంబు?
అటు సూచుఁగాక నా యస్త్రంబుకొలఁదిఁ
బటుతరమకరసర్పములు మీనములు
గండకంబులుఁగూర్మకర్కటంబులును
మండూకములు నీరు మానిసికదుపు
నురువడి నొండొంటి నొరయంగఁబాఱి
కెరలెడి తిమితిమింగిల తద్గిలములు
దండిరాక్షసులును దఱచు నెగళ్లుఁ
గొండలు మును మాఱుకొని రూపుమాపి
పరగుచునున్న నా బాణాగ్ని శిఖల
నెరసిన తనలోని యెమ్ములో యనఁగ
జలములఁగప్పి తజ్జలచరకోటి
మెలఁగుట మాన్పించి మీఁదఁదేలించి
చిప్పలు గుల్లలుఁజిక్కంగఁదన్ను;
నిప్పుడ ధూళిగా నింకించువాఁడ.
సిరితండ్రి యని పెద్దసేసితిఁగాని
హరిమామ యనుచుఁబాలార్చితిఁగాని
[7]యిందుకుఁదను వేఁడ నేటికి నాకుఁ?
బొందెఱుంగక పేర్చి పొంగెడు జలధి

1.నీరు, నలు, మీఱి, నిరు. 2.కెలఁకులతో. 3. గొనదు. 4. మదవృత్తి మీఱి దుర్మతియును మూఢుఁ, డదయునివిధమెల్ల నాత్మఁజింతింప – నది యట్టి... 5. దుర్జయుఁ. 6. సంగతి. 7. యేఁదన్ను వేఁడంగ నింతనాకేల – మీఁదెఱుంగక పేర్చి మీఱెడి.

న న్నశక్తునిఁగా మనంబునఁదలఁచి
యిన్ని చందంబుల[1] నేఁచె. సౌమిత్రి!
తే విల్లు నమ్ములుఁ;[2]దెగి పొంగియున్న
యీ వార్ధి నా చేత నింకుట చూడు.
వనధిలో [3]జలచరావళిఁ జూఱవుత్తు."
ననుచు రాఘవుఁడు విల్లందుమాత్రమున
బలభేది వడఁకె; దిగ్భాగంబు వగిలె;
జలధులు గలఁగె; నాశాకరు లులికె;
ధారుణి గ్రుంగె; భూధరములు గూలె;
నీరజాసనుఁడును నివ్వెఱఁగందెఁ;
జుక్కలు డుల్లె; శేషుండు భీతిల్లె;
దిక్కులు ఘూర్ణిల్లె; దివి యొడ్డగిల్లె.
నినకులేశ్వరుఁడంత యేపు దీపింప
వినుతులు శోభిల్ల విల్లెక్కువెట్టి,
సమవర్తి సంవర్తసమయదండంబు
సమమైనవాని నుజ్వలమైనవానిఁ
బ్రళయకాలానలప్రభ నొప్పువాని
విల[4]యార్కచండాంశువిధమైనవాని
సాయకంబులు పెక్కు సంధించి[5]పేర్చి
తోయధిలోపలఁ[6]దొడఁగి యేయుటయుఁ.
"గడవఁబొంగితి నన్నుఁగరుణింపు."మనుచుఁ
జెడక వారిధి యోరసిల్లెడుమాడ్కిఁ
గడు మ్రోసి పర్వతాకారంబు లగుచుఁ
గడువేగఁదరగ లాకస మప్పళించెఁ.
బలితంపు రామభూపాలుని బాణ
ములు పెక్కు నాట సముద్రునినోటఁ
గ్రమ్మెడులాలలకైవడి నురువు
లమ్మహావీచులయందుఁబెల్లెగసె
సొరిది నే[7]నెక్కడ చొత్తు నన్మాడ్కి
ధరియింప కా సముద్రము దల్లడిల్లె.
జలనిధియుదక మాస్వాదింప వచ్చి
మలుఁగని రామాస్త్రమహిమకు నులికి
మొగిళులు మగుడి వెమ్ముచుఁబోవు భంగి
బొగ[8]వెక్కసంబుగాఁబొరిఁబొరి నెగసె.
నొఱలుచు రాక్షసు లొఱలుట సూపు
తెఱఁగువ నొఱలె నెంతే జలచరులు.
మనుకులవల్లభుమార్గణవహ్నిఁ
దొనఁకఁజొచ్చిన సముద్రుని చిత్తవృత్తి
ఘనతరంబగు నహంకారాదులెల్లఁ
బెనుపరి నిలువక పెడఁబాయుమాడ్కి
దైతేయులెల్లఁబాతాళంబు విడిచి
భీతిల్లి పాఱిరి పెక్కుదిక్కులకుఁ.
దనచేత నింకక తనరినవార్ధి
ననయంబు నింకింతు నని వచ్చుచున్న
యినకులు బాణాగ్ని కెదురేఁగుదెంచి
ననుపొంద నాలింగనము సేయుకరణి
నుడుగ[9]ని బాణాగ్ని నొడఁగూడి లోని
బడబాగ్ని వారాశిపై మండఁదొడఁగె.
నప్పుడు లక్ష్మణుం డంతకుభంగి
నుప్పొంగి రౌద్రసంయుక్తుఁడైయున్న
యన్న చందముఁజూచి యలుకుచు వచ్చి
మున్నీటి కెడ సొచ్చి మోడ్పుఁగే లొప్ప:

1.నెంచె 2. దే 3. జగ(ల) ములు వడిఁ 4. యోగ్ర 5.మించి 6. దొడరి 7. లోకంబుఁజొ 8. లెడత్రెవ్వకపొ 9. కెంతయు వడి.

"మానవేశ్వర! యిది మథనంబు సేయ
రాని రుద్రునిరోషరసవార్ధి గాదు.
మానవేశ్వర! యిది మథనంబు సేయ
రాని కాలుని[1]కోపరసవార్ధి గాదు.[2]
ఈ నీరు[3]నెఱియింప నిబ్బంగిఁదొడఁగె;
మానక యింక నీ మార్గణవహ్ని
వెలికి నేతెంచి దిగ్వితతితోఁగూడఁ
గలయ లోకంబులు గాల్చునో[4]తుదను.
సర్వజగద్ధితచరితంబుఁబూని
యుర్వీశ! నీ కోప ముపసంహరింపు.
నీ కోపమునకు నీ నీరధి యెంత?
తే కార్ముకము దీనిఁదెగఁగొన కధిప."
యని విల్లువట్టిన నతఁడీక కోప
మినుమడింపంగ సౌమిత్రిఁదా నుడిపి
"యంబకం బేల? నా యంబకంబులనె
యంబుధి నింకింతు."ననిన చందమునఁ
గ్రూరదృష్టులఁగనుంగొని యౌడుగఱచి:
"యోరి! సముద్రుండ! యోడవునాకు.
నీ నీరు నింకించి నీయందుఁగలుగు
వానినన్నింటిని వడి నీఱుసేసి
భర్జింతు; నీ వింక బంటవై నిలువు.
దుర్జనత్వమున నాతో నెదిరించి;
యిదె తొడిగెద బాణ మే నారి." ననుచు
నదలించి యపుడు బ్రహ్మాస్త్రంబుఁదొడుగ
బ్రహ్మయు నింద్రుండు భ్రమఁగానరైరి;
బ్రహ్మాండమెల్లను బగిలినట్లయ్యె;
భువనత్రయములోని భూతంబు లఱచె;
భువనంబులెల్లను బొగిలిన ట్లయ్యెఁ;
గలయంగ దిశలఁజీకట్లగ్గలించె;
వెలుఁగవు[5]రవిచంద్ర విమలబింబములు;
నశనులు వడియె; మహానిల మడరె;
నశరీరి యొఱలె; మిథ్యాగ్నులు మండె;
నుడుగక యొకమ్రోఁత యూరక మ్రోసె
జడధి యప్పుడు గ్రాహసమితియుఁదానుఁ
బొంగెల్ల నెక్కడ పోయెనో యనఁగఁ
దుంగ ఫేనము లెందుఁదూలెనో యనఁగఁ
బటుఘోష[6]మెమ్మెయిఁ బాసెనో యనఁగఁ
జటులోగ్ర విషమెందు సమసెనో యనఁగఁ
బెంపెల్ల నెక్కడ ప్రిదిలెనో యనఁగ
సొంపెల్ల నెక్కడ చొచ్చెనో యనఁగ
భంగంబు లేకయుఁబరికించి చూడ
భంగంబునకుఁ దానె పట్టనఁబరగి
సత్త్వంబు సెడియు నాశ్చర్యంబుగాఁగ
సత్త్వసమగ్రుఁడై చలనంబు[7]నొంది
భ్రమణంబు లేకయు భ్రమణంబు గలిగి
యమితవేగంబున నధికత దక్కి
యా రాముచేతి బ్రహ్మాస్త్రంబు తుదకు
బీరంబు సెడి వచ్చి బిందువై నిలిచె
వరమునఁబెరుగు రావణుమస్తకములు
కర మరుదార నొక్కటఁద్రుంచుకొఱకుఁ

1.వీర. 2.మానవేశ్వర, యిది మథనంబు సేయ – రాని మృత్యువుక్రోధరసవార్ధి గాదు– ఈ నీరు.. 3. నెఱియంగ నిబ్బంగిఁజొచ్చె. 4. తగదు. 5.చంద్రార్కవిపుల. 6.మెక్కడపంపెనో. 7.ఁదక్కి.

[1]గడఁగి రాఘవుఁడంబకము వాఁడిసేయ
బడబాగ్ని నిడి [2]నీటఁబదనిడ్డకరణి,
'చింతింప దేవ! నా జీవనంబెంత
యింతియెకా' కని[3]యెడుభంగి దోఁప.

సముద్రుఁడు రామునిఁబ్రార్థించుట

నా సముద్రుఁడు సురలందఱుఁజూడ
భాసురరత్నప్రభాభాసుఁడగుచుఁ
బ్రజ్వరిల్లెడు పెనుఁబడగలతోడ
నుజ్జ్వలదహికోటి యొక్కటఁగొలువ
గంగాదినదులెల్లఁ గదిసి తోనడవ
మంగళబహుపుష్పమాలికల్ మెఱయఁ
దలఁబూని జలచర తతులోలి నడవ
జలనిధి సనుదెంచి సాష్టాంగ మెఱఁగి
కరపద్మములు మోడ్చి కడు సంభ్రమమున
నరవరాగ్రణికి [5]సన్మతి విన్నవించె:
"నేను మీయలుకకు నెంతటివాఁడ?
భూనాథ! నీ వాదిపురుషోత్తముఁడవు.
వాయుభూజలనభోవహ్నులాదిగను
నీ యాజ్ఞలోనివి నిక్కువంబరయ.
నీ యందునున్న వానికి లెక్కలేదు.
నీ యధీనంబులు నిఖిలలోకములు.
తప్పుసేసితి నని దండింపవలదు;
చెప్పు మే పనియైనఁజేసెద[6]ఁగాని."
యని విన్నపముసేయ నంత నా రాముఁ
గనుఁగొని యప్పు డా గంగాదినదులు
ధర శిరమ్ములు మోవ దండముల్ వెట్టి
కరములు ఫాలభాగమునను జేర్చి:
"శరణార్థులము రామ! జగదభిరామ!
కరుణింపవే మమ్ముఁగరుణాసముద్ర!
యభయంబు వేఁడెదమయ్య యిందఱము.
నభినవంబుగను నీ యబ్ధీశుఁగాచి
శుభగతి మంగళసూత్రముల్ నిలుపు.
త్రిభువననాథీశ్వర! దీనమందార!
యపరాధులను గాచు టదియె నీ[7]గుణము.
కృపఁజూచి రక్షించు గీర్వాణవంద్య!
కామారికార్ముకఖండన! రామ!
నీ మహిమల నెంచనేరవు శ్రుతులు.
దేవతామయుఁడవు దేవదేవుఁడవు;
కావను బ్రోవను గర్తవు నీవు;
భూమీశ! లోకేశ! [8]భూరిప్రకాశ!
భూమిసుతాధిప! పుణ్యస్వరూప.!
యని యిట్లు నదులెల్ల నభినుతి సేయ
విని యప్పుడా రామవిభుఁడు వారలను
మన్నించి:"భయమెల్ల మానుఁ?"డటన్న
నన్నరనాథున కబ్ధి యిట్లనియె:
"సరసిజోదర! మౌనిజననుతచరణ!
శరణాగతార్తరక్షక! దివ్యమూర్తి!
తరుచరసేన[9]నుద్ధతిఁ ద్రోచి నడపఁ;
గరిమకరాదులఁగదలంగనీయ;
నుప్పొంగి క్రయ్యల[10]కొత్తి వెల్విరియఁ;
దప్పిజంఝామారుతము[11]ఁజూచి మ్రోయఁ

1.గడిఁది. 2. నీరుపదనిచ్చు. 3. యిడు. 4. ద్రుండప్పు డఖిలంబుఁ. 5. నున్నతి. 6.నింకన.
7. బిరుదు. 8. పుణ్య. 9. యు... నేఁగునపుడు. 10.కొగి వెలివిరియ. 11. వీవనేను.

గడ[1]లేక మిగుల నగాధమైయుండ
సుడిఁ బొడమింప; నా సొంపు వాటింప;
నలరి సేతువుఁగట్టియైనను నడవు;
మలఘువిక్రమ! యూరకైనను నడవు."
మనిన రాఘవుఁడమోఘాస్త్ర మబ్ధీశు
పనుపున మరుభూమిపైఁబ్రయోగించి
విలసిల్లు నాయంపవేఁడిమిచేత
సొలవ కందుల నీరు శోషింపఁజేసి
యా మరుభూమి కుదాత్తుఁడై సర్వ
కామ సమగ్రంబుగా వరంబిచ్చె;
నది మరుదేశమై యంతనుండియును
వదలక యమ్మాడ్కి వర్తించుచుండె;
మగుడెఁదూణికి నంత మనుజేశుశరము
తగ నబ్ధి పూర్వవిధంబున నుండె.
నప్పుడంభోనిధి యనియె రాఘవున
కుప్పొంగునయమున నొప్పువాక్యముల:[2]
"మీ తండ్రి దశరథమేదినీశ్వరుఁడు
దైతేయ దేవయుద్ధమునఁబెంపొంది
నన్నయోధ్యకుఁగొని నరనాథ! పోయి
మన్నించి యప్పుడు మగుడ వీడ్కొలిపి
పుత్తేర వచ్చితి భూతలాధీశ!
యిత్తెఱంగున మీకు నే దక్కినాఁడ.
దొరకొని కట్టు సేతువు రాఘవేంద్ర;
తరుచరసేన నుద్ధతి నడపింపు."
మనవుడు రఘురాముఁడర్కజుఁజూచి:
"పనుపు సేతువుఁగట్టఁబ్లవగపుంగవుల
రయమున."నన విని రవినందనుండు
ప్రియమునఁబనిచె వార్ధిని గట్టఁగపులఁ.
జని రంగదుండును జాంబవంతుండు
ఘనులైన యా నీలగజగవాక్షులును
బనసుండు నలుఁడును బావకనేత్రుఁ
డును దసనుఁడు దారుఁడును గవయుండుఁ
గరమొప్ప ఋషభుఁడు గంధమాదనుఁడు
శరభుండు ద్వివిదుండు శతబలి మేటి
హరి రోమవక్షుండు నట సుషేణుండు
సొరిదిఁగేసరియును జ్యోతిర్ముఖుండు
దధిముఖుండును వేగదర్శియు మఱియు
నధికులు ప్లవగసేనాధిపులెల్ల
మ్రాఁకులుఁగొండలు మల్లడిగొనఁగ
వీఁకతోఁగొనివచ్చి విషధిలో వైవ
నొకటియు నీటిపై నుండక మునుఁగ
వికలులై కపులెల్ల వెఱఁగంది వచ్చి
పతికిఁజెప్పుటయు భూపతి యాత్మలోన
నతివిస్మయంబంది యబ్ధి కిట్లనియె:
"నిది యేమి కపివీరు లీ భంగిఁదెచ్చి
వదలక తరులుఁబర్వతములు వైవ
నొకటియు నీటిపై నునికిలే?"దనిన
సకలాధిపతికి నా జలధి యిట్లనియెఁ:
"బరమేశ! వినుము! లోపలి కవిపోవఁ
బొరిఁబొరి జలచరంబులు మ్రింగు వాని.

1. లెత్తి 2. జగతి మీ పూర్వపంశజులైనయట్టి – సగరులు సేయంగ సాగరం బనఁగఁ, బరిగిన వాఁడ భూపాలక! యేను – మఱియును మీకును మాన్యుండ వినుము– మీ తండ్రి...

నమరంగ శతయోజనాయతంబగుచుఁ
దిమి యనుమత్స్యంబు దిరుగు[1]చునుండు;
మ్రింగు నా మీనుఁదిమింగిలంబొకటి;
మ్రింగు నా మత్స్యంబు మిగులఁదద్గిలము;
నిటువలె నొండొంటి నెఱగొనుచుండు
చటులసత్త్వంబు లసంఖ్యముల్ దేవ!"
యన విని:"యిట్టి మహాంబుధిఁగట్ట
నను వేది చెప్పవే యబ్ధీశ!"యనుడు:
"నినకులాధీశ్వర! యీ నలుఁబంపు;
ఘనుఁడైన యా విశ్వకర్మనందనుఁడు
భానుకులేశ! యుపాయజ్ఞుఁడతఁడు;
దాను నెంతయుఁదమతండ్రిచే నేర్చె.
వడి వానిచేఁదప్ప వననిధి గట్టు
వడ; దది యెట్లన్న వసుధేశ! వినుము:
శిశువేళ వింధ్యాద్రి చేరువయదవిఁ
బశుకణ్వుఁడను మునిపజ్జ నాడుచును
ముని యనుష్ఠాన మిమ్ములఁజేయఁబోవ
మునివేల్పులను బట్టి మోరతోపునను
వనధిలోపలఁ బాఱవైచె నీ నలుఁడు.
చనుదెంచి యమ్ముని చయ్యన నెఱిఁగి
చాలంగఁగోపించి [2]శాస్తి గావింప
బాలుండు దగఁడని పరగఁజింతించి
తన సొమ్ము పోకుండఁదానె తెచ్చుటకు
ననువుఁజింతించి యా యర్భకుఁజూచి
తన తపోమహిమ నత్తాపసోత్తముఁడు
ఘనతరంబగు నొక్క కట్టడ సేసెఁ:
'దోయధిలోపలఁదృణమాదిగాఁగఁ
బాయక వీఁడేమి పట్టి వైచినను
నవి తేలుఁగా!'కని యా వరంబీయ
నవి యంతలోఁదేల నతఁడు గైకొనియె.
నదిగాన తేలెడు నతనిచే గిరులు;
వదలక నేఁ గట్టువడియెద నపుడు;
ధరణీశ![3]మీ రబ్ధి దాటునంతకును
నురుభక్తిమైఁగొల్చియుండెద; నలుని
రప్పింపు."మనవుడు రఘుకులోత్తముఁడు
రప్పించి యత్యాదరంబునఁజూచి:

సేతుబంధనము

"యో వనచరవీర! యో మహాధీర!
నీ విక్రమంబెల్ల నీ రథిసెప్పెఁ
గట్టు మంభోరాశిఁగడఁకతో నీవు
నెట్టన నీ లావు నేర్పుమై మెఱసి."
యనవుడుఁ గరయుగం బర్థితో మొగిచి
వినయంబుతో రామవిభున కిట్లనియె:
"నుర్విపై నే నిట యుదయించుటకును
నుర్వీశ! కలిగెఁ బ్రయోజనంబిపుడు;
దేవ! యీ జలధి బంధించెదఁబనుపు;
మా వెర[4]వెల్ల నే నట తండ్రిచేత
ధారుణీతలనాథ! తగ నేర్చినాఁడ.
నారయ దేవరయానతిఁ జేసి
నా నేర్పు మీ యొద్ద నరనాథ! చెప్పఁ
గానేల? యిపుడు సాగరము బంధించి

1.నాయందు 2.శాసింపఁదలఁచి 3. యీ వార్థిఁదగఁగట్టునంత - కు 4. నెల్లను మా తండ్రి

చెచ్చెర దేవరచిత్తంబు వడసి
మెచ్చించువాఁడ[1]నెమ్మిగఁబంపు."మనుడు
నలినాప్తకులమణి. నలునిఁబంచుటయు
నలునితోఁగూడ వానరసేనలెల్ల
నేలయు నింగియు నిఖిలదిక్కులును
వాలినయార్పుల ప్రయ్యఁజేయుచును
నా యెడ శైలవృక్షావళిఁదెచ్చి
తోయధిఁగట్ట నుద్యోగించి రపుడు.
రామచంద్రుండను రాజు గణేశుఁ
దా మదిలోపలఁదలఁచి మ్రొక్కుచును
నరయోజనంబైన యద్రి సుగ్రీవుఁ
డురువడిఁగొనివచ్చి యుర్వి గంపింపఁ
గలయంగ దేవతాగణములు వొగడ
నలువునఁదొలుదొల్త నలుచేతి కిచ్చె.
దొరకొని నలుఁడును దోయధియందు
వెరవొప్ప నిలిపె నా విపులశైలంబుఁ
దన చేయుసేతుబంధమునకు రాము
ననుపమకీర్తికి నా విభీషణుని
వినుతపట్టమునకు విశద[2]ప్రభాతిఁ
దనరారు శాసనస్తంభంబుమాడ్కి.
నంత వానరకోటి యాశావితాన
మంతయుఁదానయై యద్రులుఁదరులు
నవలీలఁబెఱుకుచు నవి దెచ్చి నలున
కవసరోచితముగ నందియిచ్చుచును,
ఒక కొండపై నుండి యొక కొండపైకిఁ
బ్రకటజవంబు లొప్పంగ దాటుచును,
[3]గెరలుచు నొక కొన్నిగిరులెత్తి యార్చి
గిరులక్రిందుగఁబెల్లగిలఁగ వైచుచును,
గొండలు తల[4]కెత్తి గునిసి యాడుచును,
దెండని కొందఱఁదిట్టి నవ్వుచును,
గొండపైఁ గొండ యా కొండపైఁ గొండ
యొండొండ యవి డొల్లకుండఁ బేర్చుచును,
నిమ్ముల శైలంబు లిరుచేతులందు
నిమ్మపండులమాడ్కి నిగుడవైచుచును,
ఒకఁడు కొండలు మోచి యురువడి రాఁగ
నొకఁడవి పడఁద్రోచి యుబ్బి నవ్వుచును,
దాటి యా కొండ లుద్దండతఁబట్టి
మీటుదునా నీవు మెచ్చంగ ననుచు,
నీ తరు లీ గిరు లింతవేగమున
[5]వైతునా యా నలువద్దకు ననుచు
నని బాసలిచ్చుచు నగ్గించుకొనుచు
వనచరు లిబ్బంగి వడిఁదెచ్చి తెచ్చి
తరువులు నగములుఁదన కిచ్చుచుండ
దొరకొని నలుఁడు సేతువు గట్టఁదొడఁగ
ముందటిచందమై మునుఁగక యుండె
నందొక్కటైనను నంబుధిలోన.
నట్టి చందంబున నా కపికోటి
గట్టెను, గటకటా కష్టజీవనము
కలిగెనా నాకని కలఁగినమాడ్కిఁ
గలఁగి యంబుధి హల్లకల్లోలమయ్యె.
నలుఁడు నిమ్మెయిఁబదునాల్గు యోజనము
లలవడఁదొలినాఁడె యబ్ధి బంధించె.

1. నమ్మిక 2. విఖ్యాతి 3. గెరలి పైకురుకుచుఁ గికురువెట్టుచును 4. మోచి 5. త్రోతునానలుని చేతులఁబడ ననుచు (దాతునా నలుని యొద్దకుఁ బాఱ ననుచు).

చంద్రోదయ వర్ణనము

నంత సూర్యుడు గ్రుంకె; నా సేతువునకు
నెంతయు బలుకాపు లిడి బలీముఖులు
వచ్చి వేలముల నివాసదేశములఁ
జొచ్చి యెంతేనియు సొంపుతో నుండఁ
గృతకృత్యుఁడగు రాముకీర్తిపుష్పములు
చతురతమై వెదచల్లినయట్లు
కరమొప్పఁజుక్కలు గాన్పించె మింటఁ.
వరకళాయతిసీమ వలరాజుమామ
పొలుపొందుకలువలపోరానివిందు
కలసినజక్కవకవఁ బాపుమందు
పాలవెల్లిని ద్రచ్చి పడసినవెన్న
శూలియౌఁదలపువ్వు చుక్కలనవ్వు
నెఱి చకోరములకు నెలనెలపంట
యుఱవేది విరహుల నుడికించుమంట
గగనంబుతొడవు దొంగల గుండెదిగులు
యొగి నబ్ధిఁబొంగించునూఱటపట్టి
హరిహరబ్రహ్మల యానందసృష్టి
సరసిజరిపుఁడైన చంద్రుండు వొడిచె.
నినుపారి కలశాంబునిధి వెల్లివిరెసె
ననఁగ వెన్నెల వర్వ నట నిద్రలేక
"యెన్నఁడొకో! సేతువేము గట్టెదము?
ఎన్నఁ[1]డొకో లంక [2]యేము సూచెదము?
ఎన్నఁ[3]డొకో దానవేంద్రుండు గూలు?
నెన్నఁ[4]డొకో సీత యీ రాముఁగూడు?
నెప్పుడు వేగునో యీ రేయి యింక
నప్పుడే వచ్చితి మాత్మలో సొలసి?
యేలవచ్చితిమి, రేయెల్ల నందుండి
యోలి సేతువుఁగట్టుచుండక?"యనుచు
నా రేయి గడపి సంధ్యావిధుల్ దీర్చి
చారుతరంబుగా సకలవానరులు
నొండొరుఁజీఱుచు నుత్సాహ మొప్ప
నొండొరుఁగడవంగ నురువడితోడఁ
బృథివీధర్మములు పృథివీజములును
బృథులసత్త్వంబునఁబెఱికి వేతెచ్చి
యంబుధిలోవైవ నపుడు సుగ్రీవుఁ
డంబరవీథికి నరిగి వేగమున
వెరవారఁగాఁబట్టి వింధ్యాద్రిశిఖర
మరయోజనము నిడుపైనది [5]తెచ్చి
యా సుషేణునిచేతి కందియిచ్చుటయు
నా సుషేణుండిచ్చె నా నలునకును.
దారాసుతుండును దర్దురశైల
మారూఢగతిఁదెచ్చి యబ్ధిలో వైచె.
మలయాద్రి శృంగంబు మ్రాఁకులతోడ
నలునకు నీలుఁడున్నతగతి నిచ్చె,
ద్వివిదుండు మైందుండుఁదెచ్చి యా వార్ధిఁ
గవగూడి వైచిరి గ్రావంబు లెత్తి.
గజుఁడు గవాక్షుండు గంధమాదనుఁడు
భుజబలాఢ్యులు శరభుఁడు గవయుండు
నిల చలియింప మహేంద్రాద్రిశిఖర
ములు దెచ్చి వైచిరి మున్నీటిలోన.
నవియెల్ల మునుఁగనీ [6]కంటి నలుండు
తవిలి యంబుధిఁగట్టెఁ. దరుచరులిట్లు

1. జిరకాలమును సీమ శిశువులమామ 2. నేము సొచ్చెదము 3,4, డకో 5. విరిచి 6. కట్టె.

ప్రకటించి తెచ్చు పర్వతములుఁదరులు
నొక కేల నంది పయోనిధియందు
నునుపంగఁగనుఁగొని యుగ్రకోపమునఁ
గనలుచు బలిమిమైఁగరువలిసుతుఁడు
చయ్యన నేడు యోజనములకొండ
నయ్యెడఁ గొనిరాఁగ నది రాముఁడెఱిఁగి
యనయంబు నిరుగేల నంద ననుజ్ఞ
యొనరింప నట్లనె యొనరించె నతఁడు.
నప్పుడు కపిసేన యార్పులమ్రోఁత
యుప్పొంగి వారాశియుబ్బెడి మ్రోఁత
తరుగిరు లొండొంటిఁదాఁకెడు మ్రోఁత
తరుచరు లొండొరుఁదగఁబిల్చుమ్రోఁత
కుదిసిభూతంబులు ఘోషించుమ్రోఁత
వదలి దిగ్గజములు వాపోవు మ్రోఁత
కడు నగ్గలంబుగా గగనంబు ముట్టి
యుడుగక పెల్లైన[1]యులివు చింతింప
బృందారకాసుర బృందంబు లెత్తి
మందరగిరి వైచి మథియించునాఁటి
యమృతాబ్ధిమ్రోఁతయో యనఁగ నా మ్రోఁత
కమలభవాండదిక్తటములు నిండె.
నంతట మధ్యాహ్నమైన వానరులు
[2]శ్రాంతి నొందుటకు వృక్షంబులు సేరి
పలుదెఱంగుల మంచిఫలములు నమలి
నెలవులఁజల్లని నీరొప్పఁద్రావి
నీడల నొక్కింత నిలిచి క్రమ్మఱను
వేడుక రెట్టింప వేగంబు మిగుల
'నా కొండ లెత్తి తే నరుగుఁడు గొంద;
ఱీ కొండలను గొందఱెత్తి తెం.'దనుచుఁ
బెక్కైనతరువులుఁబెక్కైనగిరులుఁ
బెక్కు మొత్తంబులుఁబెక్కువఁ దెచ్చి
యూరక నలునకు నొప్పించువారు
వారిధిలో[3]పల వైచెడువారు
నట యెదురేఁగి పెల్లందుకొన్వారు
నిట తెచ్చి చేరువ నిడియెడువారు
నలుఁడందికొనఁగ వానరు లందియొసగ
బలుతరుల్ గిరులు నిబ్బంగి మర్నాఁడు
నా సేతు విరువదియాఱు యోజనము
లీసున బంధించి. రినుఁడంత గ్రుంకె.
నప్పుడు సుగ్రీవుఁడాదిగాఁగపులు
చెప్పి రప్పనియెల్ల శ్రీరాముతోడఁ.
జెప్పి వేలములకుఁజెచ్చెర నరిగి
యొప్పెడిసుఖనిద్ర నొంది యా రాత్రి
గడుచుటయును రేపకడ బలీముఖులు
వడి నందఱును గూడి వారిధిఁగట్ట
'నేమేమె తెచ్చెద మెల్లకొండలును;
నేమేమె తెచ్చెద మెల్ల భూజములు;'
నని పాఱి తరువులు నద్రులుఁదెచ్చి
వననిధి లోపల వడి వైచువారుఁ,
గొందఱంతయుఁ గనుంగొనుచుండువారుఁ
గొందఱు నీడలఁగూర్చుండువారుఁ
గొందఱు సేతువుఁగొలవెట్టువారుఁ
గొందఱు నిద్రలఁగూర్కెడువారుఁ
గొందఱు [4]తెలినీరు గ్రోలెడువారు
నందఱు నీ క్రియ నలసులైయుండ

1. యురవు 2. శాంతి పుచ్చుటకు 3.ఁబడ 4. వెలినీరు, తేనియల్.

నప్పుడు రవిచంద్రుఁడై తను పొసగె;
నప్పు డింద్రుఁడు నించె నమృతంపుసోన;
నప్పుడు చల్లనై యనిలుఁడు వీచె;
నప్పుడు సౌరభం బానంద మొసగెఁ;
దరుచరులంత నుత్సాహులై శైల
తరువు లంబుధి మహోద్ధతిఁ దెచ్చివైవ.
నా రభసంబున కతిభీతిఁబొంది
వారిధిలోని జీవంబు లన్నియును
దెరలుచు నొరలుచుఁ దిరుగఁబాఱుచును
నెరియుచు నట దలలెత్తి చూచుచును
'ముందటిపగిది నమోఘబాణంబు
మ్రందింపవచ్చెనో మమ్మెల్ల.'ననుచుఁ
దలఁచి యంతటిలోనఁదగిలినభీతిఁ
దెలిసి సేతువు గట్టు తెఱుఁగుగా నెఱిఁగి
మఱి సంతసంబులు మదిలోనఁగలిగి
వఱలు నిజేచ్ఛల వర్తించుచుండె.
బంధురంబుగఁగపిపతులు నాఁదబ్ధి
బంధించి రెలమి నేఁబది యోజనములు.
రవిగ్రుంకె; నంత మర్కటనాథులెల్ల
నవి[1]రళలీల సంధ్యాదులు దీర్చి
'పంతంబు మెఱయఁగాఁ బదియోజనంబు
లింతియ కట్టుట యెల్లి యీ యబ్ధి.'
నని మాటలాడుచు నరిగి వేలముల
ననుపమలీల నిద్రానంద మంది
యుదయావసరమున నుర్వీశుఁజేరి
ముదమునఁగపియూథముఖ్యులు మ్రొక్కి
పని విన్నపము సేసి బరవసంబొప్పఁ
జని తరువులు మహాశైలంబులెత్తి
యనుపమలీలమై నతిశీఘ్రవృత్తిఁ
గొనివచ్చి నలునకుఁగొమ్మని యొసగ
నప్పుడు శ్రీరాముఁడా సేతువెల్లఁ
దప్పక కనుఁగొను తాత్పర్యమొప్ప
వనధీశ్వరుండును వనచరాధిపుఁడు
దనుజనాయకుఁడును దనుఁజేరి కొలువ
సౌమిత్రికరముపై సౌభాగ్యలీల
వామహస్తముఁజేర్చి వడిఁగట్టమీఁద
సన్నపుదరహాసచంద్రిక లొలయ
నన్నరనాయకుఁడటుచూచువేళఁ
దరుచరేశ్వరులెల్లఁ దరులును గిరులు
బిరుదులై వడిఁబేర్చి పెకలించి తెచ్చి
నలుచేతి కొసగ నా నలుఁడవి వుచ్చి
తలకొని కట్టె. నాతఱి నొక్క[2]యుఱుత
"గొబ్బున సేతువు గొనసాగవలయు
ని[3]బ్బల్లిదులకుఁదో డేనుగావింతు."
ననుచు శ్రీరాముని యడుగుఁదామరలు
మనమునఁజేర్చి యా మనుజేశునెదుర
నచ్చపుభక్తితో [4]నల వార్ధి మునిఁగి
వచ్చి తా నిసుకలో వడిఁబొరలాడి
తడయక యట చని తనమేని యిసుక
వడిఁగట్టపై రాల్చి వనధిలో మఱియుఁ
దేలి గట్టున కేఁగి తిరుగంగఁబొరలి
వాలినభక్తితో వచ్చి [5]విదల్చు

1. రళాచారసంధ్యలు దీర్చి యంత 2. యుడుత 3. నిబ్బలియుఱకు 4.నా(నట) 5.విదిర్చె.

నివ్విధంబున నుండ నినకులాధిపుఁడు
దవ్వులఁబొడగాంచి తమ్మునిఁజూచి:
"పొందుగా లక్ష్మణ! [1]పొన్నదె చూడు
ముందఱఁబటుతరు మూషికంబొకటి
నా మీఁద భక్తి నున్నతగతిఁబూని
తామేను జలములఁదడిపి గట్టునకుఁ
జని వేగ యిసుకపైఁజల్లాడి తిరుగఁ
జనుదెంచి [2]కొండలసందున రాల్చి
కర మొప్పుచున్నది. కపికులాధీశు
లురుశక్తిఁదరుగిరు లొగిఁదెచ్చుచోటఁ
దానెంత యని మదిఁదలఁపక ప్రేమఁ
బూని సహాయమై పొదలుచున్నదియుఁ
గనుఁగొంటె."యనవుడుఁ"గమలాప్తవంశ్య!
కనుఁగొంటి భవదంఘ్రికమలముల్ భక్తి
నెవ్వఁడు మది నిల్పి యెసగఁదృణంబు
నవ్వేల్పుగిరిఁబోలు మనినఁగాకున్నె!
కావున భక్తియే కారణంబనఘ!"
నావుడు ముదమంది నలినాప్తసుతునిఁ
గనుఁగొని: "మది దానిఁగనుఁగొను వేడ్క
పెనఁగొనుచున్నది; ప్రేమ[3]నిచ్చటికిఁ
దె."మ్మన్న వేంగంబె తెచ్చి సుగ్రీవుఁ
డమ్మహాత్మునిచేతి కందియిచ్చుటయుఁ
బలుదెఱంగుల దానిఁబ్రస్తుతి సేసి
కలితదక్షిణకరాగ్రమున దువ్వుటయు
నెంతయు సంతోష మినుమడింపంగ
నంత లక్ష్మణుఁడు నయ్యబ్దినాయకుఁడు
[4]దనుజేశుతమ్ముండుఁదరుచరాధిపుఁడుఁ
దనుఁజేరి వీక్షింప దా నట యొసగ
నందంద కైకొని యలరుచునుండఁ
జందన మందార చంపక క్రముక
పున్నాగ సహకార భూరుహప్రతతు
లున్నచో విడిపించె నుర్వీశుఁ.డంత
హనుమదంగద నీలహరిరోమకుముద
పనసాది వానరప్రముఖులు గూడి
కనుఁగొన నాశ్చర్యకరమైనయట్టి
ఘనతరంబైన యా కట్టపై నిలిచి

రాముఁడు సేతువుఁగాంచి సంతసించుట

"బాపురే! యెంత నేర్పరియొకో నలుఁడు
రూపింపఁబెద్దయు రూఢికి నెక్కి
యరుగుఁదీర్చిన మాడ్కి నలవడఁదీర్చె
దొరకొని సేతువుఁదుది[5]దాఁక!"ననుచు
దన విద్యకలిమిని దన బాహుబలిమి
ఘనమైనసేతువుఁగట్టె నీ నలుఁడు
అది శతయోజనంబైనట్టి నిడుపుఁ
బదియోజనంబులపరపును గలిగి
వెలసిన మలయసువేలాచలంబు
లొలసి యెంతయుఁజూడ నొప్పు[6]వహించె.
మెలఁగి యాడెడుగండు[7]మీలుపైఁదఱచు
వెలిఁగెడు చుక్కలవిధమున నుండ

1. పోలంగఁజూడు 2. కట్టపైఁజయ్యన 3. నా మదిని 4. ననయంబు సంతోషమతిశయింపంగ
5.ముట్టుదాఁక 6. వహించి 7. మీలమైరుచులు.

నిరుదెస నల్లనై యేపారునబ్ధి
కర మొప్పుచున్న యాకాశంబు గాఁగఁ
[1]గలయ నున్నతదీప్తి గన్నుల కిచ్చి
వెలసిననక్షత్రవీథి చందమునఁ
దను[2]నట్లు [3]గావింప దయపేర్మిఁజేసి
తనరార మన్నింపఁదగునని రామ
విభుఁ డా సముద్రుని వేడుకతోడ
నభయపట్టము [4]గట్టె నన మించి మఱియుఁ
గప్పారు నా యబ్ధిఁగన్నారఁజూచి
యొప్పారఁగపులెల్ల నుబ్బుచు నుండ
నప్పుడు దేవత లామింట నుండి
యప్పౌరుషముఁగన్నులారంగఁజూచి:
"[5]నిక్కంబు నిట్టిద;[6]నీచు మృదూక్తిఁ
జక్క నేలగు దండసాధ్యుండుగాక!
యటు వేఁడుకొనుటయు నబ్ధిగైకొనమి
నిటు[7]సేయనేరఁడే యినకులేశ్వరుఁడు?
చేకొని యెవ్వఁడీ సేతువుఁదలఁచుఁ
[6]గైకొని యెవ్వఁడు గనుఁగొన నొప్పు
నతనికి విజయంబు నతులకీర్తియును
వితతపుణ్యంబులు [9]వెలయంగఁగలుగు;
నెంతకాలంబేని యీ సేతువుండు;
నెంతకాలంబేని యీ యబ్ధి యుండు
నంతకాలము రాఘవాధీశుకీర్తి
యంతంత కెక్కుచు నానంద మొసగు."
నని మదిలోపల హర్షించుకొనుచుఁ
దనువులఁబులకలు తఱచుగా నెగయఁ
బువ్వులవానలు పొరిఁబొరిఁగురిసి
[10]రవ్వల దేవతూర్యమ్ములు[11]మ్రోయ.
నప్పుడు రఘురాముఁడానంద [12]మొంది
యొప్పుసేతువుఁజూచి యొనర నిట్లనియె:
"నెలమితో నీ సేతువెల్లకాలంబు
నలుపేర[13]ఁబరగుచు నలువొప్పుఁగాక."
యనుటయు నా విభునానతి నలునిఁ
గనుఁగొని పొగడిరి కపివీరులెల్ల.
ముదముతో నపుడు సముద్రుండు రాము
సదనమ్మునకు సైన్యసహితమ్ముగాఁగఁ
బొలుపారఁదోడ్కొనిపోయి దివ్యాస్త్ర
ములును దివ్యాంబరంబులు భూషణములు
నొక వజ్రకవచంబు నురుభక్తి నిచ్చి
యకలంకచిత్తుఁడై యా రాముఁజూచి:
"రామభూపాలక! రాజపుత్త్రులకు
నీ మునివేషంబు లేల యుద్ధమునఁ?
జారువస్త్రములు భూషణములు నిపుడు
మీరు[14]ధరింపుఁడిమ్మెయి నుచితంబు.'

1. కలయంగ దీపించె ఘనసేతు వపుడు. 2. నబ్ధి గాచినదయ 3. గాంచిన తన పేర్మి 4. గట్టినట్టి చందమునఁ 5. అక్కజంబగు (బుగ) నీచుఁడతిమృదులోక్తి 6. నీదు 7. గట్టువడియె నా యినవంశుచేత, ఁజే 8. జేకొని యెవ్వఁ డీ సేతువుఁజూచు 9.వేవేగ నబ్బు 10. రవ్వేళ 11. మ్రోసె 12. మెసగ- నొప్పెడు మోమున నుల్లాస మమర. 13. సేతువుననొప్పుఁగాత 14. ధరించుటె.

రాఘవులు సువేలాద్రికేఁగుట

అనవుడు దివ్యాంబరాభరణంబు
లనుపమ గంధమాల్యంబులు దాల్చి
చారుతేజముల భాస్వన్మూర్తులగుచు
నా రవిచంద్రులో యన వెలుంగుచును
వననిధి[1]యంత దీవనలతో ననుప
[2]ననిలజనీలుర యంసంబు లెక్కి
సకలదేవతలును సన్నుతుల్ సేయ
సకలలోకంబులు జయపెట్టుచుండ
సకలతరంగిణీశ్వరు వీడుకొల్పి
సకలేశ్వరుం డనుజన్ముండుఁదాను
రామణీయకమైన రాక్షసలక్ష్మి
సీమంతవీథిపైఁజెలఁగెడు మాడ్కి
మునుకొని లంకాభిముఖుఁ[3]డౌచు నడచె
ఘనమైన సేతుమార్గంబొగిఁ బట్టి.
తగ విభీషణుఁడు గదాహస్తుఁడగుచు
మొగిఁగపిసేనకు ముందఱ నడచి
తన మంత్రులును దాను దర్పంబు మెఱసి
వినుతవిక్రముఁడు సువేలాద్రి విడిసె.
మిగులమొత్తంబులై మిన్నంది[4]క్రంది
నగచరసేనలు నడవంగఁదొడఁగె.
వడిగొని సేతుక్రేవల నేఁగువారు,
విడువక త్రోవను వెస నేఁగువారు,
వేడుక వినువీథి వెస నేఁగువారు,
నాడకాడకు గుములై యేఁగువారు,
దోయధిలోన నీఁదుచు నేఁగువారు,
బాయలుగాఁ[5]జొచ్చి పఱువిడువారు,
నప్పు డా సేనల యార్పులమ్రోఁత
[6]యుప్పొంగువారాశియురుఘోష మడఁచె:
దివియుఁబాతాళంబు దిక్కులు భువియు
నవిరళంబుగ నప్పుడల్లలనాడె.
గడునొప్ప సేతువుఁగడచి యిబ్భంగి
విడిసె రాఘవుఁడు సువేలాద్రియందుఁ.
జారులచే రామజనపాలురాక
యా రావణుఁడు విని యఖిలదానవులఁ
బిలిపించి నవరత్నపీఠంబునందుఁ
గొలువున్న వేళ నక్కొలువులోపలికిఁ

కైకసి రావణునకు నీతిగఱపుట

[7]గైకసివచ్చినఁగని లేచి మ్రొక్కి
యా కాంత నపుడు దా నర్హపీఠమున
నాసీనఁజేసి తా నాసీనుఁడగుచు
భాసురవినయసంభరితుఁడై పలికె:
"జనయిత్రి! యీ సభాస్థలికి నెన్నఁడును
జనుదేర; వేటికిఁ జనుదెంచి తిప్పు
డెఱిఁగింపు?"మనిన: నే నెఱిఁగిన తెఱఁగు
నెఱిఁగించెదను మది నేర్పడ వినుము;

---

1. యపుడు 2. హనుమదంగదుల నెక్కినట్లు వాల్మీకి – భాస్కర రామాయణములలోఁ గలదు 3. దునై 4.యంది 5.గూడి 6. యుప్పొంగి 7. ఈ కైకసి వృత్తాంతము వాల్మీకి – భాస్కరరామాయణములలో లేదు.

మానవాధిపుదేవి మదిఁగోరి నీవు
కానకుండఁగఁ దెచ్చుకతన నింతేసి
కార్యముల్ వుట్టె నా కమలాప్తవంశ్యుఁ
డార్యరక్షణకునై యఖిలంబు నెఱుఁగ
దశరథునకుఁబుట్టి తాటకఁద్రుంచి
యశమునఁగౌశికు యాగంబుఁగాచి
పదధూళిచే రాతిఁబడఁతిఁగావించి
ముదమున హరువిల్లు మోపెట్టి విఱిచి
జనకభూపతితనూజను బెండ్లియాడి
మొనసినపరశురాముని భంగపఱచి
తన తండ్రి[1]పనుపునఁదగిలి కానలకు
జనకజాలక్ష్మణసహితుఁడై వెడలి
వనములు సొత్తెంచి వనములనున్న
మునులకు నభయ మిమ్ముల నిచ్చి నీదు
చెలియలిముక్కును జెవులుఁగోయించి
యలిగి యా ఖరదూషణాదులఁ[2]గొట్టి
[3]మారీచు మడియించి మాయఁబోనీక
ఘోరాస్త్రమున వాలిఁగూలంగ నేసి
భానుతనూజుని బంటుగా నేలి
తోన వారిధి నంప తుదకు రప్పించి
కపులచే సేతువుఁగట్టించి మించి
యిపుడు సువేలాద్రి కేతెంచినాఁడు.
సురల రక్షింప నసురులశిక్షింప.
[4]ధర మీన కమఠ భూదార మనుష్య
హరి వటు రామ రామాది రూపములు
ధరియించుచుండు నా దానవాంతకుఁడు.
ఆదినారాయణుం డాతని మహిమ
భేదించి చెప్ప నభేద్య మెవ్వరికి.
నినకులుపంపున [5]నేచి యా వాయు
తనయుఁడంభోధి యుద్ధతగతి దాటి
జనకజతో రామజననాథువార్త
వినుపించి యక్షాదివీరులఁజంపి
తనరార లంకయంతయుఁగాల్చి సురలు
వినుతింపఁబోవఁడే విభుఁడున్నయెడకు.
నాతని గెలువలే; వతనియేలికను
నీ తరమే గెల్వ నిర్జరవైరి!
తెలియంగ మీ తండ్రి దివ్యరహస్య
మెలమిఁజెప్పినమాట యెఱిఁగింతు వినుము
మునియక్షగంధర్వముఖ్యులతోడ
వనజసంభవ సురవరు లిందిరేశుఁ
గాంచి:"రావణకుంభకర్ణులబాధ
మించెను; మమ్ము నర్మిలిని రక్షింపు."
మనిన వారలఁజూచి యబ్జనాభుండు:
"నినకులంబున జనియించి రాక్షసుల
దురములో నవలీలఁదునిమెద."ననుచు
వరమిచ్చి సకలదేవతల నీక్షించి:
"వనచరులై మీరు వసుధ జన్మించి
యనిలోన నాకుఁదోడగుఁ."దని పలికె.
నని చెప్పె మీ తండ్రి; యతఁడె యీ రాముఁ
డినవంశుదేవి యా యిందిరాదేవి;

1. వచనంబు దనరార నిలిపి 2.జంపి 3. యదరి మారీచుని నవనిపైఁగూల్చి– కడఁకతో వాలి నొక్కమ్మునఁజంపి 4. ధరమీఁదఁబుట్టె నీ దశరథాత్మజుఁడు – హరి యిట్లు భువి ననంతావతారములు. 5.నేఁగి వాయుజుఁడు –తనర నంభోధి ను.

తరుచరు లా దేవతలు; గెల్వరాదు
దురమున నీకు. నీ దుర్బుద్ధి మాని
జగతీతనూజాత జగదేకమాత
నిగమసన్నుతపూత నిఖిలవిఖ్యాత
నమితగుణోపేతయైన యా సీతఁ
బ్రమదంబుతో నిచ్చి పాపశోషణుని
ధైర్యభూషణుని సంతతసుభాషణుని
నార్యపోషణుఁడైన యా విభీషణునిఁ
బరగ [1]లంకారాజ్యపట్టంబు గట్టి
శరణను మా రామజననాథుఁ బోయి.
శరణన్న నెటువంటిశత్రువునైనఁ
గరుణతోఁగాచు నక్కరిఁగాచురీతి."
నని బుద్ధిసెప్పిన యట్టి కైకసినిఁ
గని దశకంఠుండు కనలి యిట్లనియె:
"నెలమి నా కెవ్వరు నెదురు లేకుండ
బలిమినిఁగలిమి నేఁబదిలక్షలేండ్లు
మనినాఁడ; వేడ్కతో మహితసౌఖ్యములఁ
గనినాఁడ; వెఱతునే కలన నెవ్వరికి!
నరులు వానరులు నెన్నఁగ నెంతవారు!
సురలకన్నఁ దలంప శూరులేవారు!
గెలుతు నవశ్యంబు; గెలువలేకున్న
నిల రాముశరముల నీల్గుదుఁ; గాని
హీన మానవునకు నే మ్రొక్కఁజాల;
మాను మీ మాట ముమ్మాటి కోయమ్మ!
విచ్చేయు నగరికి; వేయుఁజెప్పినను
నచ్చుగా రామున కా సీత నీయ."
నను తనయుని రోసి యచ్చోటు వాసి
చని యంతఁగైకసి సదనంబుఁజేరి:
"యే తెఱంగునఁబోవ దిది దైవకృతము;
నీతి సెప్పిన విననేర్చునే!"యనుచుఁ
దన నిత్యధర్మంబుఁదప్పక యపుడు
మనమునఁదెలిసి సమ్మదమున నుండె.
నట[2]దశగ్రీవుండు నధికదర్పమునఁ
బటుతర నిస్సాణభాంకృతుల్ సెలఁగఁ
జేయించి రాక్షససేన రావించి
యా యోధనోద్యుక్తులై యేపు మీఱి
యున్నమంత్రులఁజూచి యుగ్రుఁడై పలికెఁ
గన్నులఁగోపంబు గడలుకొనంగ:
"శ్రీరామచంద్రుండు సేతువుఁగట్టి
వీరుఁడై వచ్చి సువేలాద్రి విడిసెఁ;
బటుగతి నా మీఁదఁ బగవాఁడు[3]నడవ
నిటు నిద్రవోవుట యే[4]నీతి మీకు?
మి[5]మ్మేమిసేయుదు; మిము మంత్రులనుచు
నమ్మినవీఱిఁడి నను నందుఁగాక!
కాదు పో మీ రుపేక్షాపరులైన
నా దెసఁగీడొందునా యెవ్విధమున!
సామభేదంబులఁజక్కఁగాకున్న
రామునితోఁబేర్చి రణము సేసెదను."
అని రావణుండాడ నఖిలరాక్షసులు
తనికిన సిగ్గునఁ దలలెత్తలేక
యూరకుండిరి.'యూరకుండ నే?'లనుచు
ధీరుఁడై యా వేళ దివిజారియైన

1. లంకకుఁ దెచ్చి పట్టంబు 2.రావణుండును నత్తెఱంగెఱిఁగి 3. రాఁగ 4. నేర్పు 5. మ్మన నేటికి.

రావణుతోడ దర్పంబునఁదనదు
చేవ దోపఁగ నింద్రజిత్తుండు వలికె:
"దేవ! రావణ! సర్వదేవసంఘముల
[1]భావించి విజయంబుఁబాటించు నీకు
నిల యేలఁగానని యీ రామలక్ష్మ
ణులచేత నే కీడు నూల్కొను నింక?
వలదు చింతింప; నే వాలినవాఁడ;
నలవుఁజలంబు ధైర్యముఁగలవాఁడ
నాగపాశంబుల నాకీశుఁగట్టి
యాగతి నేఁపనా యసురాధినాథ!;
కాలకేయాదిరాక్షసవీరవరులఁ
దోలనా దానవోద్ధురసంగరమున!
మనుజులఁగృశులఁ[2]దాపసుల దుర్బలుల
దనుజేశ! దశరథతనయుల నాకుఁ
జంపుట పెద్దయే సమరంబులోనఁ!
జంపెద నీ మది సందియపడకు."
మన విని యతికాయుఁడనువాఁడు వలికె
దనుజేశ్వరునితోడ దజ్జ్ఞులు మెచ్చ:

అతికాయుని హితోపదేశము

"విను దానవేశ్వర! [3]వినుతనీతిజ్ఞుఁ
డనుపెంపుతోడ నీ యఖిలంబు వొగడఁ
బరులసొమ్ముల కాసవడక వర్తించు
నరనాథుఁ డిలయెల్లనాఁడును నేలు.
నిది నీతిగతి యని యిచ్చఁజింతింప
కెదురెందు లేదని యేల చూచెదవు?
ఇనకులోత్తముఁడు నీ కెగ్గేమిచేసె?
దనుజేశ! నీకు నాతని దేవి యేల?
నీదైన లంకయు నిన్నును జెఱుప
నీ దుష్టరాక్షసు[4]లెత్తుకొన్నారు.
కాన యా సీత రాఘవున కర్పించి
మానితంబుగ బుద్ధిమంతుండ
వగుమ."
యని పెక్కుభంగుల నతికాయుఁడపుడు
దనతోడఁబల్కిన[5]దానవేశ్వరుఁడు
అతికాయుమాటఁ దా నాత్మఁగైకొనక
నతిసాహసస్ఫూర్తి నప్పుడు మఱియు
శుకసారణులఁజూచి [6]శూరుఁడై పలికె:
"నొక మానవుండబ్ధి నుఱక బంధించి

శుకసారణులు రాము సేనలఁజూచివచ్చుట

ఘనుఁ[7]డైనవాఁడెందుఁ[8]గలఁ? డిదిచిత్ర
మనయంబు రాముఁడీ యంబుధిఁగ[9]ట్టె
ననుచున్నవారు. మీ రాసేనఁజొచ్చి
ఘనమతులై యెల్లక్రమము వీక్షించి
రం."డని పనిచిన రయమున వారు
దండివానరవేషధారులై వచ్చి
వనములయం దుపవనములయందు
ననుపమలీల మహాద్రులయందు
వరసేతువందు నవ్వార్ధియవ్వలను
గురుగుహాంతరములఁగొమరైన యెడలఁ

1. నా విధంబున గెల్చినంతటిమీకు 2. దామసుల 3.విశద 4. లిట్లు పల్కెదరు 5. దనుజేశుఁ డంత – శుకసారణుల.... 6.సుముఖు. 7.డిట్టి 8.గలఁడె వి. 9.ట్టి, చనుదెంచె నీ సేనఁ జనఁజొచ్చి మీరు.

గలయంగ విడిసిన కపిసేనఁ జూచి
తలలూఁచి వెఱఁగంది తలఁకి యా చరులు
మేనులు గరుపార మెల్లన చొచ్చి
వానరసేనలో వచ్చుట చూచి
యెఱిఁగి విభీషణుండేచి పట్టించి
యుఱక వారల రామునొద్దకుఁదెచ్చి:
"మనుజేశ! రావణుమంత్రులు వీరు;
వనచరవేషులై వచ్చినవారు.
శుకసారణులు; వీరు సొచ్చి యివ్వీట
సకలంబుఁగనుఁగొని చనఁగలవార."
లనవుడు నా చారు లతిభీతిఁబొంది
మునుకొని చేతులు మొగిచి మ్రొక్కుచును:
"దేవ! రావణుఁడు వుత్తెంచినచరుల;
మా విభీషణు చెప్పినంతయు నిజము;
యేచి యా రావణుం"డీ కపిసేన
చూచిరం."దనవుడుఁజూడవచ్చితిమి."
యనుటయు నవ్వుచు ననియె రాఘవుఁడు
"వినుఁడు! రావణుమంత్రివిభులౌట'ఁజేసి'
మిమ్ముఁజంపుట దగు; మిముఁజంపఁగాని
మిమ్ముఁజంపిన వచ్చు మేలేమి మాకు?
నది సెప్పనేల? వీడంతయుఁజూడుఁ
'దదిసూడ మిదిసూడ'మనక మీ రిప్పు
[1]డిట తేరకొనఁగ వీడెంతయుఁజూచి
యట పోయి వెసఁజెప్పుఁడా రావణునకు.
నే లావునమ్మి[2] తా నిట సీతఁదెచ్చె
నా లావుఁజూప రమ్మనుఁ; డాజిలోన
నెల్లి యీ లంకలో నెల్ల రాక్షసులఁ
ద్రుళ్లెడి [3]తన్నును దునుమాడు ననుఁడు;
చనుఁ."దని రావణుచారుల[4]ఁబనిచె
జననాథుడగు రామచంద్రుండు [5]ప్రీతి.
వారు విభీషణువలన నవ్వీ[6]డు
వారక సకలంబు వడిఁజూచి పోయి
రావణుఁగాంచి యా రావణుతోడ:
"దేవ! నీ పంచిన తెఱఁగునఁబోయి
కపిసేన నెంతయుఁ గనుఁగొనుచుండ
నెపమాత్రమున మమ్ము నీతమ్ముఁడెఱిఁగి
పట్టించి కట్టించి భానుకులేశు
కట్టె[7]దిటికిఁదెచ్చి కలుషంబు[8]తోడఁ
జంపింపఁదలఁచిన సదయుండు గాన
చంపింపఁడయ్యె నిక్ష్వాకువల్లభుఁడు.
నీ లంకయును నిన్ను నిఖిలరాక్షసుల
నాలంబులోపల నణఁగించుటకును
రామభూపాలుశౌర్యముఁజెప్పనేల
సౌమిత్రి యొక్కఁడే చాలు లంకేంద్ర!
సురవైరి! సేతువుఁజూచితి మందు
నెరసి వానరసేన నిండియున్నదియు.
నది శతయోజనంబైనట్టి నిడుపు
పదియోజనంబుల పఱపున నొప్పెఁ.
గపిసేన యింతని గణుతింపరాదు.
కపులాడకాడకు ఘనగిరులందు

1. అట... వీడంతయుఁ 2. నీ విట సీతదెచ్చి తాలావుఁజూపెడిదను. 3.నిన్నును 4.తోడ. 5.పలికె 6. టి. సారంబుఁజూచి యిచ్చల నేఁగుదెంచి 7. దిరికి 8. ఁజూపి, చ.

విడిసిన సేనయు విడియు సేనయును
విడిదలపట్లకు వెదకుసేనయును
నుదధికి నవ్వల నుండు సేనయును
వదలక మఱియును వచ్చు సేనయును
నై[1]యుంటకుఁబరాకు నాత్మలో[2]వెఱఁగు
పాయని వెఱపును బ్రభవించె దేవ!
యొక్కొక్క చోటున నున్న యా సేన
[3]లెక్కించి బ్రహ్మయు లిఖియింపలేఁడు.
కాన యా రామునిఁగని సీత నిచ్చి
దానవనాథ! మోదంబున నుండు."
మనవుడు రావణుండా మాటలెల్ల
విన నింపుగాక క్రొవ్వినరోష[4]మెత్తి
దేవగంధర్వు[5]లెత్తిన నైన సీత
నే విడుతునె? [6]యేల యీ పందతనము?
మిమ్ముఁగ్రోఁతులు వట్టి[7]మెదిచిన నొచ్చి
బమ్మెరవోవుచుఁబఱతెంచినారు.
వలవ దోడకుఁడు; దుర్వారులై మిమ్ముఁ
దలఁచి క్రోఁతులురారు[8]ధాటి[9]మై వెనుక."
నని ధీరుఁడై పల్కి యా రావణుండు
చని తనతో శుకసారణుల్ నడవ
మిక్కిలి పొడవైన మేడపై నెక్కి
యక్కపిబలముల నంతయు నపుడు
చూచి యద్భుతమంది శుకసారణులకు:
"నీ చందమున నున్న యీ సేనలోన
నెవ్వఁడు ముంగల నేపారి నడచు?
నెవ్వఁడెవ్వఁడు వెన్క నేమఱుకుండు?
నెవ్వఁడు శూరుఁ? డిందెవ్వఁడు వలఁతి?
యెవ్వనిమాట లాయినసూతి సేయు?
నెవ్వనితో రాముఁడిష్టంబు వలుకు?
నెవ్వనిచే సేన యేపారి యుండు?
నెవ్వరు రేవగ లీ సేనఁగాతు?
రెవ్వరు సామంతు లీ సేనలోన?
నెవ్వఁడు సుగ్రీవుఁ?డెవ్వఁడు రాముఁ.
డెవ్వఁడు లక్ష్మణుం?[10]డే మూర్తివాఁడు?
చూపుఁడా; యేర్పడఁజూపితిరేనిఁ
గోపింప నే వారిగుణములు విన్న."
[11]ననవిని సారణుండా రావణునకు
వినిపింపఁదొడఁగెఁ బ్రవీణత మెఱసి:

సారణుఁడు పేర్పేర వానరవీరుల రావణున కెఱిఁగించుట

"దేవ! పుళింద[12] నదీతీరవర్తి
పావకసుతుఁడైన ప్రబలుఁడీ ధాత్రి
వీఁడె యీ లంకెల్ల వెసఁబెల్లగించెఁ
బోఁడిగా నార్పులు బొబ్బలు సెలఁగ.
గురుతరకపినాయకులు లక్ష గొలువఁ
దరుచరసేన ముందఱ నున్నవాఁడు
అలఘుసత్త్వుఁడు నీలుఁడనువాఁడు దేవ!
జలజాప్తసుతునకు సైన్యపాలకుఁడు.

---

1. యుండుటకుమాకు 2. ఁబెద్ద 3. లెక్కింప... లెక్కింపలేఁడు 4. మెసగ 5. లేతెంచిననైన 6. సీత నేల యీ పలుకు 7. మెదిపిన 8.దాడి 9. మీ 10. డెవ్వఁడంగదుఁడు 11. ననవుడు శుకచారు (నన శుకసారణు?) లా రావణునకు – వినుపించి రవుడ ప్ర 12. దా.

వీఁకతో దిక్కులు వెసఁబెల్లగిల్లఁ
దోఁకఁదాటించుచు దుర్దమవృత్తి
వెఱఁగందఁజేయుచు వేయు పద్మములు
మఱి నూఱుశంఖముల్ మర్కటోత్తములు
[1]బలవంతులగువారు బలసి తన్‌గొలువ
గొలువున్న వాఁడొక్కకొండయుఁబోలి
వాలినందనుఁడల్లవాఁడె యంగదుండు;
వాలికంటెను బలవంతుండు వాఁడు.
అడరిన యా చందనాద్రి వల్లభుఁడు
కడుఁబ్రసిద్ధుఁడు విశ్వకర్మనందనుఁడు
విను ప్లవంగంబులు వేయుఁగోటులును
నెనుబదిలక్షలు నేపారి కొలువ
ఘనమైన సేతువుఁగడఁకతోఁగట్టి
వనచరసేన నివ్వలకు దాటించి
వాలిననలుఁడువో వాఁడు దైత్యేంద్ర!
వాలినందనున కవ్వల నున్నవాఁడు
తరుచరయూథముల్ తనుఁబెక్కు గొలువ
సురలోకకంటక! [2]శూరు[3]డౌవాఁడు.
తన సేనతోఁగూడి తా నొక్కరుండ
మనలంక సాధింప మండుచున్నాడు;
రజనీచరాధీశ! రమణీయకాంతి
రజతాద్రిఁబోలుచు రవిపుత్త్రునెదుర
బలములన్నింటిని బరిపాటిఁదీర్చు
వలఁతి; యా శ్వేతుఁడన్ వానరుఁజూడు.
గురుబలాఢ్యులు వేయుఁగోటులు గొలువ
వఱలు నాతఁడు వేగవంతు డన్‌వాఁడు
చూడుమా మనదిక్కు సూచుచున్నాఁడు
చూడుమా లంకేంద్ర! సుగ్రీవసఖునిఁ.
దగువింధ్య సహ్య సుదర్శనముఖ్య
నగములకెల్లను నాథుండు వాఁడు.
కొమరారుసింగంపుఁగొదమయుఁబోలె
నమరినవాఁడు లంకాధీశ! వినుము.
గాంభీర్యవారిధి కపిలవర్ణుండు
రంభుండు ఘనకేసరంబులవాఁడు
బలువిడి నూటముప్పదిలక్ష లెలమిఁ
గొలువ నున్నాఁడదిగో దేవ! చూడు.
కుముదుఁడన్‌వాఁడు[4] సంకోచనాచలము
నమరంగఁబాలించు నమరారి; యతఁడు
పదికోట్లయగచరపతు లోలిఁగొలువ
మదమున మలయు నా మర్కటుఁజూడు.
[5]రమ్యశైలమునకు రాజైనవాఁడు
రమ్యోరువిస్తృతోరస్స్థలుం డతఁడు
నలువది[6]లక్షలు నాలుగువేలు
గొలువంగ లంకపైఁగోపంబు మీఱఁ
గుదియక యిరుగెలంకులఁజూచువాఁడు
త్రిదశారి! యదె చూచితే శరభుండు.
బలసి తన్నెపుడు నేఁబది[7]లక్షకపులు
గొలువ నున్నతనిఁగన్గొను మల్లవాఁడె

1. నలిఁబద్మసంఖ్య వానర సేనగొల్వ. 2. సుతరుఁడన్వాడు. 3.డై 4.(నామ్నాసంరోచనోనామ నానానగయుతో గిరిః, తత్రరాజ్యం ప్రశాస్త్యేష కుముదోనామ యూథపః, సం) 5. (రమ్యం సాల్వేయపర్వతమ్. సం) 6.కోటులు నాల్గులక్షలును. (రాజన్ శతసహస్రాణి చత్వారింశ త్తథైవచ. సం. – ఏఁబది, లక్షలు యూథపులు గొలువ. భా.రా.) 7. కోట్ల.

పారియాత్రాచలపతి ఘోరసమర
ధీరుండు పనసుండు దేవారి! యతఁడు.
లలినొప్ప నఱువదిలక్షలకపులు
గొలువ నున్నాఁడదె గురుసత్త్వధనుడు
సిందూరపుంజాయఁజెలు వగ్గలించి
యందమై క్రోధనుం[1]డనువాఁడు దేవ!
"యేనె చాలుదు లంక నిలఁగూలఁద్రోయఁ
గా."నని పూని యిక్కడఁజూచువాఁడు.
బలవంతులగు కపిపతులు దన్నెపుడు
లలి నొప్ప డెబ్బదిలక్షలు గొలువ
గవయుఁడన్వాఁడదె కనుఁగొను దేవ!
వివిధ ప్రతాపసంవృతుఁడైనవాఁడు.
కామరూపులు వీరు ఘనఘోర[2]సత్త్వు
లీ మెయి ననిలోన నెక్కుడౌవారు;
తలపోయఁగా దేవదైత్యులకైనఁ
[3]గలఁగనివారు; ముంగలివారు వీరు.
నడుమనెప్పుడును సేనాసమేతముగ
నడతెంచువారి దానవనాథ! వినుము:
ఉరుభుజుల్ వివిధవర్ణోజ్జ్వలు లద్రి
చరులు నానాసహస్రంబులు గొలువ
నీ తోడ నెక్కటి నెఱిఁబోరఁదివుఱు
నాతండు[4]హరుఁడు దేవారి! కన్గొనుము.
నలు వెంతయును మీఱి నానా విధముల
నెలుఁగు లసంఖ్యంబు లేపారి కొలువ
నతినీల మేఘమధ్యస్థుఁడై పొలుచు
శతమఖుఁబోలి యుజ్జ్వలుఁడైనవాఁడు
నర్మదాతీరంబునను ఋక్షనగముఁ
బేర్మితో నేలెడు పృథుబాహుబలుఁడు
వాఁడె ధూమ్రుఁడు జాంబవంతు తమ్ముండు
వాఁడిమి మగఁటిమి వాలినవాఁడు.
నీలశైలంబుల నిలువెల్లఁ దార
యై లీల నొప్పెడు నాకృతుల్ గలిగి
యుల్లసిల్లుచునున్న యొకకోటిసంఖ్య
భల్లూకములు గొల్వ బలసియున్నాఁడు
తొల్లి దేవాసురోద్ధుర [5]యుద్ధకేళి
నెల్లవరంబులు నింద్రుచేఁ బడసి
వాలిన యా జాంబవంతుండు వాఁడె
తూల[6]ఁడు రణములో ధూర్జటికైన.
నుక్కలుం[7]డదె వీని యుభయపార్శ్వము[8]లు
నొక్కొక్కయోజనం[9]బొ[10]డలంతపొడవు;
[11]నలిఁబద్మసంఖ్యవానరసేన గొలువ
సలలితుండగువాఁడు సన్నాదనుండు;
నాకారి! [12]బిరుదు వానరపితామహుఁడు
నాకీశుతోఁబోరి నలి గెల్చినాఁడు.
దహనునివలన గంధర్వకన్యకకు
మహనీయమైన జన్మంబును బొంది
పరపైన యా ద్రోణపర్వతంబేలుఁ
దిరముగా జంబునదీతీరవర్తి

1. డటుచూడు దేవ. 2. మూర్తు 3. దలఁ... దఱివారు 4.హరుఁడను నగ చరోత్తముఁడు
5. సంగరమున 6. ఁడెన్నడు రణధూమ్రలోచనుఁడు 7.డగు 8. ల 9. బొగి మీఱియుండు
10. డలిలోఁబొడవు 11. గల పద్మసంఖ్యలకపులును, నలిఁబద్మకోటివానరులును 12. వీఁడు

వేయుఁగోటులు కపివిభులు దన్ గొలువ
[1]నీ యగచరుఁజూడు మేచినవాఁడు
నీలుని తమ్ముఁడు నిర్జరవైరి!
చాలువాఁడతఁడింద్ర[2]జాలుఁడన్వాఁడు.
కుపితమర్కటులు వేగోటులు గొల్వఁ
గపివీరుఁడదె చూడు క్రథనుఁడన్వాఁడు.
కరము సంప్రీతి గంగాతీరమునను
జరియించువాఁడు శాశ్వత [3]బాహుబలుఁడు
చిర[4]తరలీలమై శిశిరాద్రి వేడ్క
నిరవంద నెప్పుడు నేలెడువాఁడు
పదికోట్లయగ [5]చరుల్ బలసి తన్ గొలువ
నదె చూడుమా గజుఁడనువాఁడు దేవ!
కోటికోటుల [6]వేలు కొమరారుజముని
పాటిగోలాంగూల[7]పతులు దన్ గొలువ
నదె గవాక్షుండను నతఁడాలమునకుఁ
ద్రిదశారి! యౌడులు[8]దీడుచున్నాఁడు.
ధవళవర్ణాంగు లుద్దండవిక్రములు
రవిసన్నిభులు రణరంగభీషణులు
వివిధరూపంబుల విఖ్యాతులైన
ప్లవగ[9]ముఖ్యులు దనుఁబదివేలు గొలువ
నున్న కేసరిఁజూడు మొప్పారు కాంచ
నోన్నత [10]గిరులకు నొడయండు వాఁడు.
బహువర్ణులై పటుభాషణధ్వనుల
మహి[11]యగల్చుచు దంతమండలి వెలుఁగ
సింగంపుఁగొదమల[12]చెన్నగ్గలించి
పింగళాక్షంబులఁబెద్దయు నొప్పి
వేయుఁగోటులకపుల్ వేడ్కతోఁగొలువఁ
బాయక రామకృపారసం బంది
తన ప్రాణములు రామధరణీశ్వరునకు
ననయంబు నీఁగోరు నతులవిక్రముఁడు
అమరారి! వాఁడె యత్యాయతబలుఁడు
సమర[13]కర్కశుఁడైన శతబలి చూడు.
వీఁడె సుషేణుండు వేగోట్లకపులు
వాఁడిమిఁ[14]ద[15]నయట్టివారు దన్ గొలువ
నున్నవాఁడదె చూడు మో దేవ! సమర
సన్నద్ధుఁడై వెక్కసంబైన కడిమిఁ.
బదికోట్లయగచరపతు లోలిఁగొలువ
నొదవు నా కపివీరుఁడుల్కాముఖుండు.
ఇటుచూడు [16]మా వీఁడె ఋషభుఁడన్వాడు
భటముఖ్యులతనికిఁ బదికోటులధిప!
వనచరశతకోటి[17]వాఁడల్లవాఁడె
ఘనభుజస్కంధుండు గంధమాదనుఁడు.[18]
విను మిరువదియొక్కవేయు శంఖంబు
లును మఱి రెండువేల్ నూఱుబృందములుఁ

1. నాయతభుజుఁడైన యగచరుఁజూడు 2. జాను 3. బలాన్వితుఁడు 4.వృత్తి తోడను శిశిరాద్రియందు 5. చరపతులు తన్ 6. లు వేయు 7.బలములు గొలువ. 8. తీ(దీ)టు 9. సమూహంబు బలసి తన్ గొల్వ 10. శిఖరికి. 11. యగల్పఁగ గండ 12. చెలువున నొంది 13. విక్రము 14. గల. 15. న్నుఁగొల్వఁగ నున్నవాఁడు – పదికోట్ల... 16. మమ్మేటి 17. వలనొప్పఁగొలువఁ– దనరునాతనిఁజూడు దానవాధీశ! కనకాద్రిధైర్యుఁడఖండవిక్రముఁడు– ఘన... 18. మొనకు వేకోట్లుగా ముయ్యేడు మొనలు– దనరఁగల్గినవాఁడు దధిముఖుఁజూడు (దధిప)– విను మిరు...

గల యల్లమొన దివాకరసూనుమూల
బల; మావలీముఖప్రముఖులు వేడ్క
లొలయఁగిష్కింధలో నుండెడువారు;
లలి దేవగంధర్వులకుఁబుట్టినారు;
కామరూపముల సంగరకౌతుకముల[1]ఁ
దా మిగిలినవారు దశకంఠ! చూడు.
మమృతంబు బ్రహ్మచే నమరంగఁబడసి
రమరులకంటెను నధికులు చూడు;
వినుతింప మైందద్వివిదులనువారు.
విను దేవ! యేకాంగవీరులు వారు
పది[2]వేలకోటులు ప్లవగులు గొలువ
నుదధితీరంబున నున్నారు వారు
వీరులు సుముఖుండు విముఖుండు ననఁగ
ఘోరవిక్రములు గన్గొనుము లంకేంద్ర!
మృత్యువుకొడుకులు మిక్కిలిచేవ
మృత్యువుకంటెను మీఱినవారు.
మిగిలిన[3]చేవతో మితి మేర లేని
యగచరుల్ దను భృత్యులై కొలువంగ
నున్నవాఁడదె చూడు ముదధి లంఘించి
నిన్ను నీ బలమును నీ వారిఁగొనక
చనుదెంచి వనములో జానకిఁగాంచి
వనమెల్లఁబెఱికి నీ వరసుతుఁజంపి
లంక భస్మము సేసి లంకిణి నొంచి
జంకెతోఁగ్రమ్మఱఁజన్నవాఁడతఁడు.
ఆ వాయుసూనుండు హనుమంతుఁడగుట
నీవును నెఱుఁగుదు నిర్జరారాతి.!
విను చిత్ర మొక్కటి: వీఁడు బాల్యమున
నినమండలంబుదయింపంగఁ జూచి
పెరిగినయాకటిపెల్లున దానిఁ
బరికించి ఫల[4]మని పట్టంగఁదివిఱి
వేగంబుతో [5]మూఁడువేల యోజనము
లా గగనంబున కప్పు బిట్టెగసి
యంతటనుండి పూర్వాద్రిపైఁబడియె
నెంతయు రయమున; నీ వానరునకు
హనువు భగ్నంబయ్యె; నంతనుండియును
హనుమంతుఁడను నామమయ్యె నీతనికి.
వీరలందఱును బృథ్వీతలంబెల్ల
వారక యొక్కింత వడి గెల్చువార.
లిట్టికపీంద్రులనేకులు దేవ!
[6]యెట్టని సంఖ్య దా నెన్నంగవచ్చు?"
నని సారణుఁడు వల్క నసురేంద్రుఁజూచి
సునిశితమతియైన శుకుఁడర్థిఁబలికె:
"వారలకెల్ల జీవనమైనయట్టి
యా రాముఁజెప్పెద నసురేశ వినుము:
నయ[7]రీతి నీలరత్నప్రభాభాతి
మెయిచాయ నెంతయు మెఱసినవాఁడుఁ,
గమలంబులనుబోలుకన్నులవాఁడు!
విమలసత్కీర్తిచే వెలసినవాఁడు,
సత్యంబులోపలి సారమౌవాఁడు,
నిత్యధర్మంబున నెగడినవాఁడు,

1.భీమవిక్రమములఁబెంపారువారు ర, లనికి సన్నద్ధులై యార్చుచున్నారు– కనుఁగొను వారిరాక్షస లోకనాథ! 2.కోట్లప్లవగులు బలసి తన్ 3.తెగువతో 4.బుద్ధిఁబ 5.నేడు 6.యిట్టని... నెన్నంగరాదు 7. మైన.

శస్త్రాస్త్రవిద్యావిశారదుం, డఖిల
శాస్త్రజ్ఞుఁ, డురుకీర్తి సంపదవాఁడు.
దపనునినైనను దమతాత యనక
తపియింపఁజేయు ప్రతాపంబు వాఁడుఁ;
జక్కాడు నభమైన శరజాలములను;
వ్రక్కలుగాఁజేయు వసుమతినైన;
నలిగిన నాతనియలుక వైరులకుఁ
దలపంగ మృత్యువు దశకంఠ! వినుము.
తెగువ నీవా సీతఁదెచ్చితిగాన
జగతీశుఁడిబ్భంగిఁ జనుదెంచె ననికి.
వరశరణాగతవజ్రపంజరుఁడు,
బిరుదులకెల్లను బిరుదైనవాఁడు,
శరణన్నఁ[1]గాని యే చందంబులందు
దొరకొన్న నలుకకుఁ దుదలేనివాఁడు,
మిక్కిలియైన నీ మీఁదికోపమున
నక్కన్ను[2]లందెఱ్ఱ యమరినవాఁడు,
మూఁడులోకంబులిమ్ముల నేలువాఁడు,
వాఁడెపో రాముఁడు వనజాప్తకులుఁడు.
వారక శుద్ధసువర్ణవర్ణాంగుఁ,
డా రామువలపట నట యున్నవాఁడుఁ,
జలమున నీ రేడుజగములనైన
నలుకతో నిర్జింతు నను శక్తివాఁడు,
నా రామునకుఁబ్రాణమైనట్టివాఁడు,
నా రాముతమ్ముఁ, డుదగ్రవిక్రముఁడు,
భావింప[3]నమ్మేర్చి పట్టినవాఁడు
దేవ! యా లక్ష్మణ[4]దేవరఁజూడు.
మలుకమై నిన్ను నుగ్రాజి[5]లో గెలిచి
చలమొప్ప లంక నిశ్శంక నేలుటకుఁ
బట్టంబు రామభూపాలునిచేతఁ
గట్టించుకొని ప్రీతిఁగ్రాలుచున్నాఁడు,
మహనీయ[6]వరధర్మమార్గంబువాఁడు,
మహితనీతిస్థితి మరగినవాఁడు,
నా విభీషణుఁజూడు మసురాధినాథ!
[7]భూవరు[8]వెనుక [9]నేర్పున నున్నవాఁడు.
ఆ రాముతమ్ముని యా విభీషణుని
చేరువ నవ్వలఁజేరియున్నాఁడు,
మానగుణా[10]ధీన మతి నొప్పువాఁడు,
బూని కిష్కింధ[11]యెప్పుడు నేలువాఁడు
[12]మహనీయలక్ష్మీసమగ్రతతోడి
మహిమతోఁబసిఁడితో మాలఁగొన్నాఁడు
గురుభుజు, డత్యంత ఘోరవిక్రముఁడు,
సురవైరి! చూచితే సుగ్రీవుఁడతఁడు.
వీనికిఁగలసేన వివరంబు వినుము
దానవనాథ! చిత్తంబునఁదెలియ:
సంఖ్యలు వెయిగోట్లు చన నూఱువేల
సంఖ్యలు నమ్మహా[13]శంఖనాఁబరగు;[14]
నవిలక్షగూడ మహాబృంద మయ్యె;
నవి లక్ష గూడిన నగుఁబద్మసంఖ్య;

1. గాచునే 2.లెఱ్ఱనై 3.మమ్మేచి 4.దేవుని 5.ఁదున్మించి 6. తర 7.భూవిభు 8.క్రేవ 9. పెంపున 10. ధిక 11. యేపున 12. చిరకపి రాజ్యాభిషేచనహేతు – కర హేమమాలికా కలిత వక్షుండు 13. సంఖ్యన, (శతంకోటి సహస్రాణాం శంకు రిత్యభిధీయతే– సం శంఖము – భా.రా) 14. నవిలక్షగూడిన నగుబృంద సంఖ్య – యని....

యవి లక్ష గూడ మహాపద్మమయ్యె,
నవి లక్షగూడిన నగు ఖర్వగణన;
యవి లక్షగూడ మహాఖర్వ మయ్యె;
నవి లక్షగూడిన నగు సముద్రంబు;
నవి లక్షగూడ మహా[1]భూరి యందు;
రవి లక్షతో[2]మహౌఘాఖ్యమై పరగు;
నవి కోటివో వాలియనుజన్మబలము
వివరించి చూడుము విశదంబుఁగాఁగ.
నిది తుద మొదలని యెన్నంగరాదు
చదురుఁదనంబున సంఖ్య దేరాదు.
కావున రాముతోఁగదిసి పోరాడ
రావణ! [3]రాదు దుర్వార మా బలము."
అని శుకుఁడెఱిఁగింప నా రావణుండు
ఘనమైన కపిసేనఁగలయంగఁజూచి
తనలోన బడబాగ్ని దరికొనుచుండఁ
దనరారు వార్ధిచందంబున [4]నపుడు
వెఱచియుఁదనలోని వెఱ పణఁగించి
వెఱవని[5]గతిఁ గోపవివశుఁడై పలికె:
"మంత్రి యేలికచిత్తమార్గంబు [6]విడిచి
మంత్రంబుఁజెప్పునే మనసెల్ల విఱుగ?
నే తెఱంగెఱుఁగక యెదిరి నా యెదర
నీ తెఱంగునఁబల్కుటిది[7]మీకుఁదగునె?"
యనవుడుఁదలలెత్త కచ్చోట వాసి
చనిరి భీతిలి శుకసారణు లంతఁ.
జనినపిమ్మట [8]నాప్త [9]సచివులుఁదాను
దనుజాధినాథుఁడెంతయును జింతించి
వారి వీడ్కొల్పి దుర్వారుఁడై వైర
మార విద్యుజ్జిహ్వుఁడనువానిఁబిలిచి:

మాయాశిరోధనువులఁ జూపి
రావణుఁడు సీతను వెఱపించుట

"రామునిధనువు శిరంబును బోలె
నీ మాయ నతివేగ నిర్మించి తెమ్మ."
యనవుడువాఁడును నప్పుడు పోయి
తన నేర్పుమీఱ నా ధనువును శిరము
నతివేగ నిర్మించి యర్థిఁదెచ్చుటయు
నతనికి[10]మెచ్చు ప్రియంబును నొసగి
సురుచిరమైన యశోకవనమున
కరిగి యా దనుజేశుఁడవనిజఁ గనియెఁ
"బెల్లైన యీవగఁబెట్టనే కంటి
తల్లి, న!"న్నని వసుంధర దూఱుకరణిఁ
దలవంచుకొని విన్నఁదనమునఁదూలి
సొలవక ధాత్రిఁజూచుచునున్న దాని,
నొడలఁజిత్తమునఁబెంపొందు తాపాగ్ని
నుడికి పొంగుచు వెలి కుఱుకు[11]చునున్న
రాక్షసుపై రోషరసధార లనఁగ
నక్షీణబాష్పధారావళిదానిఁ
"బుత్రి! యీ దురవస్థఁబొందితే."యనుచు
ధాత్రి దానును బరితాపంబు నొంది
యాలింగనము సేసినట్టిచందమున
ధూళిగప్పినమేనితో నున్నదాని,

1.సముద్రంబు -న 2. మహదాఖ్యనాఁబ, గూడ నాఖ్యమై యొప్పు 3.కాదు 4.నతఁడు 5. క్రియరోష 6. దప్పి 7. నీతి యగునె? 8. నాత్మ 9.జనులును 10. నితనికి మెప్పులనేకంబు లిచ్చి 1. చందమున.

"రావణ! నిన్ను నీ రాక్షసకోటి
నే విధంబునఁజంప కేలపోనిత్తు."
నని వానిక్రూరకర్మాధిదైవంబు
గొనకొన్న కైవడిఁగూర్చున్నదాని,
నమరారు లను నీరసావనీజములఁ
దమకించి [1]తావిట తాటంబు సేయ
నని దొర[2]కొను విలయానిలుపగిదిఁ
దనరు నిట్టూర్పులు దఱచైనదానిఁ
గని చెడఁదలఁచి యా కష్టదానవుఁడు
తన దిక్కుఁజూడని ధరణిజ కనియె:
"వెరవు చాలని యవివేకి దానవుల
ఖరదూషణాదుల ఖండించెననుచు
జనకనందన! రాముశౌర్యంబు నమ్మి
నను గణుతింప వెన్నఁడుఁజిత్తమునను.
నసమునఁగపులతో [3]నంబుధి దాటి
యస [4]మఱి యా సువేలాద్రిపై నుండి
యలసి నిద్రింపంగ నగచరసేన
నలమి యీ రాత్రి ప్రహస్తుఁడన్వాఁడు
నా కూర్చుబంటు [5] నీ నాథునిఁజంపి
కాకుత్స్థునురుకార్ముకంబును శిరముఁ
గొనివచ్చె; రామునికూర్మితమ్ముఁడును
వనచరాధిపులును వడిఁబాఱి రోడి.
కాన, కంజాస్య, రాఘవునాస విడిచి
నా నారులకు నాకు నాథవై యుండు."
మనుచు విద్యుజ్జిహ్వుఁడనువానిఁబిలిచి
వనజాక్షిముందర వైవఁబంచుటయుఁ
"దనుమధ్య! యిది రాముతలయును విల్లు."
నని యటువైచి వాఁడరిగె నవ్వుచును;
దలకొని రామభూ[6]తలపతి వచ్చి
తలరు నయ్యాహవతలమున నసుర
తలఁద్రెంచునని వియత్తలవాణివీచెఁ
'దలఁకకు నీ విభుతలచొప్పు గాదు
సాధించు శ్రీరామచంద్రుఁడు నేఁడు
నీ ధర్మగుణముతో నింక' నన్మాడ్కిఁ.
దరలాక్షి! యా తల తప్పక చూచి
కరమొప్పురామునికన్నులు మోముఁ
దలకట్టు మౌళిరత్నప్రభావళియుఁ
బలువరుసయుఁగర్ణభాతియు [7]మోవి
తలపోసి రాముని తలయకా[8]దలఁచి
బలుమూర్ఛపాల్పడి పడియె ధరిత్రి
'నిది బొంకు; నీ పతి కేమియుఁగాదు;
సుదతి! నీ కీ మాయ చూడఁగా.'దనుచుఁ
దన యురస్థలికి నాతన్వంగిఁ దివిచి
కొనియెనో కాక యా కుంభిని యనఁగఁ
బడి యంతఁదనలోనఁబడఁతుక దెలిసి
యడరెడు శోకాగ్ని నలయుచుఁబలికెఁ:
"గటకటా! కైకేయి! కలహంబు వన్ని
యిటు ద్రుంగఁజేసితే యిక్ష్వాకుకులము!

1. వెసవీట 2. కొని 3. నతఁడబ్ధి 4.మానమతి 5. చూర్ణంబుగాఁజేసి. 6.ధవుఁడిప్పు డసుర– తలలెల్లఁద్రుంచు నుద్ధతి రణస్థలిని – ఁదలఁకకు నీ పతితలయు నొప్పారు (తలలని యలవియత్తలము వీతెంచె) నిలధర్మగుణముతో... 7. నాస 8. వగచి.

నీ రాఘవేశ్వరుఁడె గ్గేమిసేసె?
నూరక యడవుల నుండంగఁబనుప?'
"వననిధి బంధించి వచ్చితి; నన్నుఁ
గొనిపోయె దని యేను గోర్కి దీపింపఁ
బెద్ద నమ్మితిఁగదే పృథివీశ! నిన్ను!
నిద్దెస నా దైవ మిటు సేయు టెఱుఁగ?
నాకును నీకుఁబ్రాణము లొకటగుట
కాకుత్స్థ! యిటు బొంకుగాఁజేయఁదగునె!
పతికంటె ముందఱఁబ్రాణముల్ విడుచు
నతివఁ గానైతినే [1]యర్కకులేశ!
యరుగుదుఁగాకేమి; యడరు నీ కడకు
నరనాథ! పుత్తెంతు నాదు ప్రాణములు!
వసుధ నా తల్లి; నా వరుఁడవు నీవు;
వసుధఁగౌఁగిటఁజేర్ప [2]వావియే నీకు?
జనకుచే న న్నగ్నిసాక్షిఁ జేపట్టి
కొనివచ్చి యిటు పాయఁగూడునే నీకు?
నెట్టొకో రామ! నీ విట్లున్న నాదు
కట్టిఁడిప్రాణముల్ గ్రాఁగవయ్యెడిని.
క్రాఁగనియప్పు డే కాకుత్స్థ! నీవు
గ్రాఁగుట నిక్కంబు గా[3]కుండు." ననుచు
నీ విధంబున సీత యేడ్చుచునుండ
దౌవారికులు వచ్చి దనుజేశుఁగాంచి:
"దేవ! కార్యంబు లెంతేనిఁబుట్టుటయు
నీ వరమంత్రులు నిను సభాస్థలికి
నరుగుదెండని ప్రహస్తాదులు వచ్చి
తరమిడియున్నారు ద్వారదేశమున."
నని విన్నవించిన నా రావణుండు
చనియె శీఘ్రంబున సభకు నత్తఱిని.
దనుజుండు సనఁగ నా తలయును విల్లు
విన విస్మయంబుగ వెస మాయమయ్యె
నా రావణుని లక్ష్మి యంతలోపలనె
బోరన మాయమై పోవు నన్నట్టు.
లిదె వచ్చె రాఘవుం డెత్తి పై ననుచుఁ
ద్రిదశారి యెంతయు ధీరుఁడై కడఁగి
వేగులవారిచే విన్నవార్తల[4]కు
వేగ నిస్సాణంబు వ్రేయంగఁబనిచి,
తన సేనఁగూర్ప[5]బ్రద్దలవారిఁబనిచె.
జనకనందన నంత సరమ వీక్షించి:
"యేల మాయమ్మ! నీ విటు ప్రలాపింప?
బోల వీ[6]మాటలు బొంకుగాఁదలఁపు.
వనిత! నీ ముందఱవైచిన శిరము
దనుజునిమాయగాఁ దలపోయవలదె?
వనజాక్షి! యసుర దుర్వాక్యంబులెల్ల
విని నేను బోయితి [7]వెనుకనే యరయ;
నా వార్త విను; రాముఁ[8]డని కెత్తెననుచు
దేవారియెంతయుఁదిరు[9]గుడు పడియె.
నదె విను[10]నిస్సాణహననఘోషంబు;
నదె వినుమా రాక్షసావళి[11]యుగ్ర
రథములమ్రోఁతయు; రథికసారథుల
పృథు [12]ల భాషణములు పెల్లుగా మ్రోసె.

---

1. నర్క 2.వసుధేశ, తగునె 3. కుండమనుచు 4. ను 5.ఁబ్రధానులఁబనిచె 6.వార్తలు 7. వేగమ యటకు 8. డదె వచ్చె 9. గంగఁబడియె 10. నిస్సహణాది ఘోషంబు 11. మ్రోఁత 12. తరాహ్వానముల్ బిట్టు వీతెంచె.

నటుగాన రామున కాపద లేదు;
కుటిలకుంతల! నీవు గుందంగవలవ."
దని చెప్పు[1]చో లంక యగల నార్చుచును
వనచరసేనలు వచ్చుట సూచి
యంతరంగంబు బిట్టగల రావణుఁడు
చింతించి మంత్రులఁజెచ్చెరఁబిలిచి:
"యదె రాఘ[2]వుం డెత్తె ననికి;మీ రిపుడు
విదితవిక్రమశక్తి వేగంబె పోయి
మనుజుల నిద్దఱ మడియించి [3]వేగ
[4]వనచరసేనల వధియించుఁడోలి;
నరుగుఁడు, లెం."దన్న నా రావణునకు
వరనీతిమతి మాల్యవంతుఁడిట్లనియె:

మాల్యవంతుని హితోపదేశము

"నుచితకాలంబున నొప్పును సంధి;
యుచితకాలంబున నొప్పు వైరంబు;
కాన, నయోచితకార్యంబు సేయు
వానికి రాజ్యంబు వర్ధిల్లుచుండు.
నధముతో విగ్రహ, మధికుతో సంధి,
బుధులమతంబు నెప్పుడు సేయు టొప్పు;
వలవదు; మనకంటె వనజాప్తకులుఁడు
బలవంతుఁడగువాఁడు బలవైరి వైరి;
దైవకార్యంబుగా ధరఁబుట్టినాఁడు;
దైవబలంబు నాతనియందె కలదు;
ఆరయ ధర్మాత్ముఁడని [5]చెప్పనేల?
వారక ఋషులదీవనలు గొన్నాఁడు;
సురల బాధించి భూసురుల మర్దించి
యురుపాపబుద్ధివై యుండుదు వీవు.
గెలుపు ధర్మముదెసఁ గీల్కొనుఁగాని
యిల నధర్మముదెస నేల వర్తించు?
నక్కమలజుచేత నటునాఁడు వరము
తక్కినవారిచేతను చావకుండఁ
బడసితి గాని యిబ్భంగి నీ మీఁద
నడతెంచు నరుల వానరులను గెల్వఁ
బడయవు నీ. వెన్ని భంగులనైనఁ
జెడుట తథ్యము వారిచేతను నీవు.
దాని కంతటికిఁబ్రత్యక్షంబు సూడు
మానైన విపులహోమముల ధూమములు
జడిసె; రాక్షసుల తేజంబులు మాసె;
నుడుగక మనవీట నొప్పముల్ వుట్టె.
నటుగాన యాదినారాయణుం డాతఁ;
డిటు సేయుటకుఁబుట్టె నిద్ధరమీఁద.
రామునితోడ విగ్రహ మొప్ప దుడుగు
రాముని బాణపరంపరల్ బెట్టు
వలవదు; రాముని వనిత నొప్పించి
కులమెల్ల రక్షించుకొను దానవేంద్ర!"
యనవుడు దశకంఠుఁడమ్మాల్యవంతుఁ
గనుఁగొని రోషసంకలితుఁడై పలికె:
"మిగులఁబ్రతాపినై మేటినై యెందు
నెగడిన నా యొద్దనే పగవానిఁ
జెప్పెదు; నిన్నేమిచేయుదు నింక;
నెప్పుడు మానవయ్యెదు పందతనము.

1. చుండలం కగల 2. వుఁడు వచ్చె నతనిపై మీరు. (ననిసేయ నిపుడు) 3.రండు, 4. చనఁ జొచ్చి యవ్వనచరసేనతోడ. 5.యెన్న.

సీత నేమిటి కిత్తు? సీత నిచ్చుటకు
భీతి నా[1]కిట మీఁదఁ బేర్చు నింతటను.
నని మీఱి పల్కిన నమ్మాల్యవంతుఁ
డనియె: "నా మాట నీ వాత్మఁగై[2]కొనక
యా రామచంద్రుని నాలంబులోన
శూరత గెలువంగఁ[3]జూచెదుగాక;
యెందువోయెద."[4]వని హెచ్చి కంటకము
లందంద వలుకుచు నలుకమైఁబోయెఁ.
బోయినపిమ్మట బుద్ధిలోఁదలఁచి
యా యసురేశ్వరుం డప్పుడె కడఁగి
యలఘుబలాఢ్యుఁబ్రహస్తునిఁబనిచెఁ
దొలితొలి [5]బలుకాపుఁదూర్పువాకిటికి;
దక్షిణంబున మహోదరమహాపార్శ్వు
లక్షీణబలయుతులై యుండఁబనిచె;
వారక పడుమటి వాకిటనుండ
శూర[6]త నట పంచె సుతు నింద్రజిత్తుఁ;
దనమాఱు గాఁగ నుత్తరపు వాకిటికిఁ
జని యుండుఁడని పంచె సారణశుకుల;
నందఱకును ముఖ్యుఁడై పురమధ్య
మం దుండఁగా విరూపాక్షునిఁబనిచె.
నీ విధంబున లంక కెల్లఁ గాపిడుచు
రావణుఁడంతఃపురంబున కరిగె.
నంత నక్కడ రాముఁడనుజు నర్కజుని
నంతకంటెను[7]హితుండగు విభీషణుని
వాలినందను జాంబవంతు సుషేణు
(నీలుని నలుని ననిలజు గవాక్షు
నాలీల రప్పించి యందఱితోడ)
నాలోచనంబునకై కూర్చి పలికె:
"నవగుణంబులకెల్ల నాలయంబైన
దివిజారిలంక యేతెఱఁగకో యింకఁ
జూతమా యేర్పడఁ; జూడుఁడా యొకని
చేతఁదత్కులమెల్లఁజెడఁగల దింక."

రాఘవులు సువేలాద్రినుండి లంకఁజూచుట

నని పల్కి యా రాముఁడనుజుండుఁదాను
నినసుతుఁడాదిగా నెల్లవానరులు
గొలువంగ వచ్చి నెక్కొను వేడ్కతోడ
నలరుచు నా సువేలాచలం బెక్కి
గుణములు గలవాఁడు గోత్రంబునందు
బ్రణుతికి నెక్కు నిబ్బంగి నన్మాడ్కిఁ
గనియె[8] రాఘవుఁడు లంకాపురం బపుడు
తన చేతఁగడకు సాధ్యంబగుదాని,
ననిలజుపెట్టిన యంతనుండియును
దనరార లోపల దరికొన్నచిచ్చు
నాఁడును మండెడు నా మణిప్రభల
పోఁడిమి గలుగుగోపురములదానిఁ,
గడునేరుపున రాము ఘాతకు నులికి
మిడికెడు రావణమృగముఁబోనీక
విలయకాలుండను వేఁటకాఁడర్థి
వెలివాఱు వాఱిన విధమునఁజూడఁ

1. కేటికిఁబేర్చె నింతటనె 2.కొనవు 3.జూతుము 4. మని 5. కాపుగాఁదూర్పు 6.త్వనిధిఁ బంచె 7. నెక్కు 8. రావణుని లంకానగరంబు.

దనరారు పెద్దకొత్తళములతోడఁ
గనుఁగొన నొప్పు ప్రాకారంబుదాని,
రావణుఁబొరిగొందు, రామ, రమ్మనుచుఁ
జేవీచు[1] గతిని విచిత్రధ్వజముల
మహనీయతోరణమంగళ[2]సూత్ర
మహిమతో నంబరమణిసంగమమునఁ
దళతళవెలుఁగు [3]మధ్యంబుల నొప్పి
చెలువారఁగాఁ దట్టుచేతులు గలిగి
పగలును రేయును బాయక [4]కూడు
మగలచే నొప్పు కొమ్మలు గలదాని,
నెసగినరాముకట్టెదుటికిఁగాలుఁ
డసురేశుఁడను లులాయముఁబట్టితేర
నొఱపుగాఁద్రవ్విన యోదంబు లనఁగ
నెఱసినపరిఖల నెలకొన్న దానిఁ,
గైలాస మమరారి క్రమ్మఱఁబెఱికి
మేలైన పేర్మి నిర్మించినమాడ్కిఁ
దనరారి యల మిన్నుఁదాఁకి తెల్పునను
గనుపట్టుమేడలు గల్గినదాని,
ఘనలక్ష్మి యెదురుకోఁగడఁగె రామునకు
నని చెప్పునట్టితూర్యధ్వనిదానిఁ,
జిలుకలపలుకుల చెలువు వహించి
యలులనాదంబుల నానందమంది
కలకంఠరవములఁగడుఁబ్రీతిఁజేసి
పలికెడి శారికాస్ఫారత మెఱసి
పల్లవ[5]చయమనఃపల్లవం [6]బించు
పల్లవంబుల రాగభరితంబు [7]లగుచుఁ
గడివోని పువ్వులగంధంబువలన
నెడపక యందంద యింపులు [8]సూపఁ
జెప్పఁబెక్కగుచు నేచినయట్టితరుల
నొప్పెడువనముల నొప్పారుదానిఁ,
గమల[9]కెందును మనఃకమలంబులైన
కమలాకరంబులఁగరమొప్పుదాని,
నటు చోద్యపడి చూచు నా రాఘవునకు
[10]నట యంచితప్రతాపాతపం [11]బొసగి
యాకాశమణి గ్రుంకె నపరాబ్ధిలోనఁ
గాకుత్స్థమణి నమస్కారంబు సేయ.
నా రాఘవుఁడు సువేలాద్రిపై నుండి
యా రాత్రి గడతేర్చి యంత వేగుటయు
గపులు వినోదంబుగాఁబెల్లురేఁగి
విపినంబులెల్లను వెసఁజొచ్చి చొచ్చి
యందలిశరభసింహాదులనెల్ల
నందంద తోలుచు నార్చుచుఁజెలఁగ
నట్టికోలాహలంబంతయు లంక
ముట్టె రాక్షసులయెమ్ములు [12]వగులింప
నది విని రావణుఁ;"దది యేమిరవము?
పొదఁ."దని వచ్చి గోపురమెక్కి చూచె.
నప్పుడు గోపురం బతనితోఁగూడ
నొప్పెఁజూపఱ[13]కును నుజ్జ్వలంబగుచు.

---

1. పడగలఁజెలువొందు (వైన)దాని 2. తూర్య 3. నద్దంబుల 4. యున్న 5. ఘనచయ, చయములఁ బల్లవంబగుచు 6. బులకుఁబ 7. నగుచు 8. సూపి, (పు) 9. కందువ 10. ఁబటుతరోద్యత్ప్రభాభాతి దానొసగి (గ) 11. బొసగ, నా 12. వ్రక్కలింప 13. చూడ్కికు.

ధవళాతపత్రముల్ దఱచుగాఁబట్ట
ధవళచామరములు దఱచుగా వీవఁ
బొరిఁబొరి సురదంతిపోటులనమరు
నురమునఁబదకంబు లొరయుచుఁగ్రాల
నాయత రత్నసింహాసనాసీనుఁ
డై[1]యుండె నంతఁబెంపలర రావణుఁడు
బహు[2]విధరాక్షస పరివృతుండగుచు
[3]మహితాయుధప్రభామండలంబునను
నపరాచలముమీఁది యర్కునితోడి
యుపమకుఁబాత్రుఁడై యుజ్జ్వలుండగుచు.
మెఱు[4]ఁగుల[5]తో నీలమేఘంబువోలెఁ
దఱచుగా మెఱసి[6]ముదం[7]బులు గురియ
నెసగిన యా దానవేశ్వరుఁడప్పు
డసమానుఁడై యుండె నా[8]గోపురమున.
మహనీయ రావణమహిమచేఁ జేసి
మహితవిద్యుత్ ప్రభామండలంబైన
గోపురస్థలము దృగ్గోచరం[9]బైన
భూ[10]పాలతిలకుఁడద్భుతముఁబొందుచును
"ఆ విభీషణుఁజూచి యల్లనఁబలికె:)
"రా విభీషణ. గోపురంబున[11]వచ్చి
(భావింప నరుదైన ప్రాభవంబునను)
ఈ విధంబుననున్న యితఁడెవ్వఁడొక్కొ?
ప్రళయకాలమునాఁటి భానుబింబముల
వెలుఁగులపొదిఁబోలి వెలుఁగుచున్నాఁడు?
అనిన విభీషణుం డా రాముతోడ
ననియె:"నాతండు మాయన్న రావణుఁడు;
సురనాథు సురలను స్రుక్కించినాఁడు;
సురకామినులఁజెఱఁజొనిపినవాఁడు;
[12]ముల్లోకములుఁజలంబున శౌర్యపటిమఁ
బెల్లుగా గెలిచిన పృథుబాహుబలుఁడు."

రావణసుగ్రీవులమల్లయుద్ధము

అనవుడు సుగ్రీవుఁ డా రాముతోడ
ననియె:"మీ యెదుట నీ యసుర గర్వించి
వైభవంబిటు సూపువాఁడె శ్రీరామ!
యే భంగమొనరింతు నిప్పుడ."యనుచు
గుటిలవర్తనుఁడును గ్రూరుండు నగుచు
నటు దలలెత్తిన యసురాహిమీఁద
నకుటిలశౌర్యసమగ్రుఁడై[13] నట్టి
ప్రకటదివ్యాంగ[14]సువర్ణుఁడై పేర్చి[15]
మస్తకకోటీర మహితశృంగముల
[16]విస్తరోరస్స్థల విపులసానువుల
గుఱుకొని వాఁడొక్కకొండయైయున్న
బిఱబిరఁబడ వచ్చు పిడుగుచందమున

1. యెంతయును బొలుపారి యయ్యెడను 2. వీర 3. మహనీయశస్త్రాస్త్ర మహిమతో నొప్ప - న 4.వులుగల 5. లో 6.మ 7. బున నొప్పు 8. మేడమీఁద 9. బగుడు 10. పాలుఁ డప్పు.... మంది పలికె. 11. నెక్కి 12. ముల్లోకములు నుగ్రమూర్తిచే హల్ల - కల్లోలముగ ఁ బడఁ (వడిఁ) గారించినాఁడు. 13. మెఱసి .14. సంపన్నుఁడై 15. సకలేశుఁడగు రామచంద్రుని యెదుర - నకలంక సాహసవ్యాప్తిచేఁ బొదలి - మస్తక...16. విస్తృతో.

వెస నగ్గలముగ సువేలాద్రినుండి
యసురేశ్వరునిమీఁది కర్కజుండెగసి
దేవారి రావణుఁదృణముగాఁజూచి:
"రావణ! విను మేను రామునిబంట;
మాకు నీ వైభవమా చూపె"దనుచు
వీకతో మకుటముల్ వెస డొల్ల వ్రేసె.
వ్రేసిన[1]నమ్మెయి వెలుఁగుల[2]డొల్లు
భాసురకోటీరపంక్తి యొప్పారెఁ
గాలరుద్రుఁడు మిన్నుఁగద[3]ల వ్రేయుటయు
రాలు తారాగ్రహరాజి చందమునఁ.
జాలఁగోపించి దశగ్రీవుఁడంత
వాలి తమ్మునిఁబట్టి వడిఁబడవైచె.
నంతటిలోన నయ్యర్కతనూజఁ
డెంతయురయమున నేచి పెల్లెగసి
యసురఁజేతుల[4]తోడ నంటంగఁబట్టి
దెసలు గంపింపంగ ధృతి దూలవైచెఁ;
గటములు నుదురులుఁగంధరంబులును
విటతాటములు సేసి వీపెల్లఁజీఱి
కడకాళ్లు మెడలతోఁగదియంగఁబట్టి
వడి గోపురంబుతో వైచి నొప్పించె.
నిటు పోరుచో వారలిద్దఱు[5]డస్సి
పటుగతి నేలపైఁబడ[6]వచ్చి వచ్చి
యా నేల మోవక యతిలాఘవమునఁ
బూనిక నెగసి గోపురము[7]మీఁదటను
బెనఁగిరి; పెనఁగుచుఁబృథులసత్వము[8]నఁ
గొనినవిన్నాణ[9]ముల్ గొనక త్రోయుచును
డాసి మోఁకాళ్ల[10]దట్టనలు సేయుచును
బాసి క్రమ్మఱ[11]వచ్చి బలము సూపుచును
బదముల గుండెలు పగులఁదన్నుచును
గదిసి మోఁచేతులంగముల నొత్తుచును
గరవలయంబులఁగడఁగి యౌఁదలలు
పొరిఁబొరి నెత్తురుల్ పొడమ వ్రేయుచును
దడఁబడఁబెక్కు విధంబులఁబెనఁగి
కడఁగి యెప్పటి తానకములు గైకొనుచు
నుబ్బునూర్పులతోడ నొక కొంతసేపు
నుబ్బ[12]రింపక పట్టి యూరకుండుచును
నిమ్మెయిఁబోరుచో నిరువురుమేనఁ
గ్రమ్మి పెల్లెగయు రక్తప్రపూరముల
జేగుఱుటేఱులఁ జెలువైనగిరుల
బాగున నెంతయు భాస్వరులగుచు
నున్నచో రావణుండురువడి మాయఁ
బన్ని తన్నప్పుడు పట్టఁజూచుటయు
నెఱిఁగి యాకసమున కెగసి వేగమునఁ
గఱకురాక్షసులు వెక్కసమంది చూడఁ
గపులెల్ల నార్వ నుత్కటసంభ్రమమునఁ
గపిరాజు వచ్చి రాఘవునకు మ్రొక్క
భక్తిమై రణరజఃపటలసమ్మిళిత
రక్తపంకము నిజోరస్థలంబంటఁ
గపిరాజు రాముఁడు గౌఁగిటఁజేర్చి
కృప దళుకొత్త వీక్షించుచుఁబలికె:

1.నురుము(రవు)లై వెలుఁగుచు రాలు 2. డుల్లు 3. వ్రేయుటయును 4.లోన నడఁగంగ 5.దప్పి 6.ఁగ వచ్చియును - నా 7. న నిలిచి 8. లఁ-గొనక. 9. మెక్కుడుగఁద్రో. 10. గట్టనలు 11. ముష్టి 12. డిం,లిం, రింపుచు ఁబ.

"వాసవాంతకుని రావణునిఁగైకొనక
యీ సాహసము సేయ నిటు నీకుఁజెల్లు
"నే వానిఁజంపెద; నీ విభీషణుని
నా వీట నిలిపెద." నను బాసకొఱకు
వానిఁజంపక నీవు వచ్చుటే లెస్స.
యేను మెచ్చితి నిన్ను నినసూతి. నీవు
వాలి తమ్ముఁడవు రావణుని నిర్జింపఁ
జాలవే?[1]తలఁపంగ సైరించుటెల్ల
నది నాకుఁబాలిడి యవని నా కీర్తి
వదలక[2] చెల్లింప వచ్చితి." వనుడు:
"దేవ! యా ద్రోహినిఁదెఱఁగొప్పఁజూచి
యే విధంబునఁగోప మే[3]ను సైరింతు."
నని యర్కజుఁడు వల్క నతనిమాటలకు
మనమున హర్షించి మఱి యిట్టులనియె:
"స్ఫురితతారకము భాసురరక్తకృష్ణ
పరివేషమును నగు భానుమండలము
వల[4]న మంటలు దెగి వ్రాలుచున్నవియు
జలదముల్ వెక్కు రాక్షసరూపములను
జెలఁగుచు నెత్తురుల్ సి[5]లుకుచున్నవియుఁ;
గలయంగ నొకట భూకంపమయ్యెడిని;
మేటిగాడ్పులను భూమీధరకోటి
కూటముల్ ధరణిపైఁ గూలుచున్నవియు;
బెగడక దినకరాభిముఖంబు లగుచు
నిగుడి వాపోయెడి నెరి జంబుకములు;
సారెకు నిట్లు రాక్షసకులప్రళయ
కారణోత్పాతముల్ గానంగఁబడియెఁ;
దిరముగా నాంగికాస్తికశుభప్రకర
వరసూచకంబు లీ వలనఁగన్పట్టె;
మనకు జయం బనుమానంబులేక
యొనగూడు; నిఁకఁ దడయుట
గా."దటంచుఁ

వానరులు లంకలోఁబ్రవేశించుట

గరువలిసుతునిపైఁగర[6]మొప్ప నెక్కి
వరపుణ్యనిధి జాంబవంతుఁడంగదుఁడు
సౌమిత్రియును విభీషణుఁడు నలుండు
భీమవిక్రమకళాభేద్యులై కొలువ
నా నగస్థలి డిగె. నతులవిక్రముఁడు
వానర[7]పతులును వడిఁ[8]దోడుచూపఁ
దాను ముందఱ దనుర్ధారియై నడచెఁ
దోన యా లక్ష్మణాదులు చేరి కొలువఁ.
దక్కినసేన లుద్దండవేగమునఁ
బెక్కుభంగుల నొక్కపెల్లుగాఁ[9]దోడ
నడవ నెంతయుఁబేర్చి నలినాప్తకులుఁడు
కడుఘోరమైన రాక్షసకోటి[10]చేతఁ
దనరిన లంకయుత్తరపు వాకిటను
[11]విన విస్మయంబుగా విడిసె రాఘవుఁడు.
ద్వివిదమైందులతోడఁ దివిఱి నీలుండు
నవిరళభుజశక్తి నమరులు పొగడఁ
బరువడిఁ గపిసేన బలసి తన్ గొలువ
వరమతి విడిసెఁ బూర్వద్వారమునను.

---

1. యిటువలె 2.వెలిఁగింప 3. నడంపుదును 4. ను 5.ను. 6.మును వైచి 7. సేనలు 8. దోడ నడవ, దోవ. 9. గదలి 10. తోడ, బెదర 11. వినుతవిక్రమమున.

గజుఁడు గవాక్షుండు గవయుండు భూరి
భుజుఁడైన ఋషభుండుఁబొంకంబుతోడఁ
దనతోడఁగూడి రా దక్షిణద్వార
మున వాలిపుత్త్రుండు ముదమొప్ప విడిసెఁ.
బసతో సుషేణునిఁబవననందనుఁడు
వెసఁగూర్చుకొని బాహువిక్రమంబొప్ప
వాఁడెపో యీ లంక వడిఁగాల్చినట్టి
వాఁడు నాఁబడుమటివాకిట విడిసె.
మే[1]టులు పెద్దనమ్మినముప్పదాఱు
కోటులు కపినాయకులు[2]తన్నుఁగొలువ
వెస రాముపడుమట విడిసె నర్కజుఁడు.
పసగల భల్లూక[3]పతులు దన్ గొల్వ
నసమానబలయుతుఁడై ఋక్షవిభుఁడు
వసుధేశునకుఁదూర్పువంకను విడిసె.[4]
మనుజేశుఁడపుడు లక్ష్మణవిభీషణులఁ
గనుఁగొని పలికె నుత్కంఠ దీపింప:[5]
"వనచరపతుల నవారితబలుల[6]ఁ
బనుపుఁడు మఱియును బై దళంబుగను
నెక్కడ నేమియు నేమఱకుండ
నొక్కొక్కపద్మ మొక్కొక్క [7]వాకిటికి."[8]
"ననలుండు నలుఁడును హరుఁడు సంపాతి
మనము మూవురమును మార్తురతోడ
మిగిలి రాక్షసకోటిమీఁదఁబెల్లెగసి
తగిలి[9]యిక్కడనె యుద్ధంబు సేయుదము.
క్రందైన సందడి కయ్యంబులోన
నిందు నందును మన కెఱుఁగంగవలయు."
నని పల్కి రాముఁడా యగచరాధిపులఁ
గనుఁగొని యపుడొక్క కట్టడ సేసెఁ.
"గపిరూపములె కాని కామరూపములుఁ
గప[10]టరూపంబులుఁగాకుండుఁ"డనుచు.
నిటు రామునానతి నెల్లవానరులు
నటు లంకచుట్టు నత్యంతవేగమున
నిశ్చల[11]సత్త్వులై నెలకొని పూర్వ
పశ్చిమోత్తరయామ్యభాగముల్ నిండి
పదియోజనంబుల పరపున విడిసి
పదిలమై యుండి యప్రతిమవిక్రములు
వికృతవాలంబులు వికృతాననములు
వికృతదంష్ట్రంబులు వికృత[12]కాయములు
నమరంగఁదరుశైలహస్తులై పేర్చి
సమరంబు సేయంగ సన్నద్ధులైరి.
వారి[13] యదల్పులు వారి యార్పులును
వారి హుంకారరవంబులుఁజెలఁగ

1. టియై 2. సుట్టు విడియ 3.బలములుఁదాను 4. నెక్కడ నేమియు నేమఱకుండ –మిక్కిలి కడిమిమై మెఱసి రాఘనులు. 5. వినుత (శస్త్రాస్త్ర ప్రవీణతమెఱసి) మహాబలవిక్రమంబొప్ప– పననుని (పనుపుఁడు) ఁగపిసేన పై దళంబుగను 6. వెనుకొనియుండఁ బ్రవీణతఁబనిచె. 7. వాకిటను 8. ననవుడు శ్రీరామునానతిఁజేసి – పనిచిరి యట్లనే పటుసత్త్వధనులఁ, బంపిన రామభూపాలుండు సౌరి– నింపారఁగనుఁగొని యిట్లని పలికె 9. యొక్కటన, యొక్కెడనె 10. టంబు లేమియుఁగాకుండుఁ డనుచు 11. చిత్తు 12. నఖాళి 13. యద్భుతములు.

భీమమై లంకలోఁబేర్చి యా దైత్య
భామినీజనులగర్భంబులు [1]వగిలె.
నట్టికోలాహలంబంతయుఁజూచి
నెట్టన రాక్షసనికరంబు [2]బెదరె.

అంగదు రాయబారము

మనుజేశుఁడప్పుడు మంత్రుల[3]తోడ
ననుమతిఁగైకొని యంగదుఁబిలిచి
(యెలమితో రాఘవుండిట్లని పలికెఁ:
"దలఁగక నీవేఁగి దశకంఠుతోడ)
నరసి రావణ! నీవు నజునిచేఁగొన్న
వరగర్వమున మునివరుల దేవతల
[4]నడిచి బాధించినయటు[5]గాదు; నేఁడు
విడిసె[6]నీపై రామవిభుఁ."దని పలుకు;
"మే లావు నమ్మి నీ వెలనాఁగఁదెచ్చి
తా లావుజూప ర."మ్మను మాజిలోన;
"[7]బంటవై శ్రీరాముబాణఘట్టనల
గెంటక రణములోఁగీల్కొను."మనుము;
"అటుచేయ వెఱచితే నవనిజఁదెచ్చి
యిట యిచ్చి బ్రదుకుట యిది బుద్ధి."
యనుము;
"పరగ లంకారాజ్యపట్టంబు[8]నందుఁ
గరుణ విభీషణుఁగట్టినాఁ."డనుము;
"చంపెడు రాఘవేశ్వరుఁడిదె నిన్నుఁ;
జంపకముందఱ సకలబంధువులఁ
జూడుము; లంకయుఁజూడు మేర్పడగఁ;
జూడుము నీ కూర్మిసుందరీమణులఁ;
దనయులుఁదమ్ములుఁదగ బంధుజనులు
ననిఁజావకుండఁగా[9]నటు కావు."మనుము;
నీవు నీ బంధువుల్ నిశ్శేషముగను
జావంగఁగలవారు; సచ్చినమీఁద
కార్యంబు లిప్పుడు గావించుకొనుము;
కార్యమిట్టిది దశకంఠ! నీ."కనుము."
అని యిట్లు శ్రీరాముఁడానతిచ్చుటయు
మనమున హర్షించి మర్కటోత్తముఁడు
కడుదుష్టరాక్షసగహనముల్ గాల్ప
నడరినవిలయకాలాగ్నియుఁబోలి
యెగసి యా సభలోన నింద్రారిఁజంపఁ
దగిలినమృత్యుదూతయుఁబోలి నిలువఁ
గనుఁగొని యపుడు రాక్షసకోటియెల్ల
"నినజుండు గ్రమ్మఱనేతెంచె."ననుచు
నాయుధసన్నద్ధులై సంభ్రమింప
నా యసురులనెల్ల హస్తముల్ సాచి
"వలవ దోహో!"యని వారణ సేసి
పలికె నంగదుతోడఁబంక్తి కంధరుఁడు:
"నీవెవ్వఁ?"డనుటయు:"నెఱుఁగవా యోరి
రావణ! యేను రా రామునిబంట;"
"రాముఁడెవ్వఁడు?"పరాక్రమశక్తిఁబరశు
రాముని గెలిచిన రణవిచక్షణుఁడు;

1. గలఁగె. 2.చెదరె. 3.ఁజూచియ. 4. నడరి. 5. వలెఁగాదు. 6. నిప్పుడు. 7. సందీప్త రామాస్త్ర చయఘట్టనలకు– బందవైయెందునుఁ బాఱకు మనుము. 8. నకును. 9. నరసికొమ్మనుము– కార్యంబు మునుపడఁగైకొనుమనుము–శౌర్యంబు మాని వంచన నుండకనుము.

"అతఁడెవ్వఁ?""దుద్ధతుఁడై కార్తవీర్యు
నతివీరుఁజంపినయతుల విక్రముఁడు;"
"అతఁడెవ్వఁ?""డెఱుఁగవా యాజిలో నిన్ను
జితుఁజేసికొనిపోయి చెర నిడినతఁడు;"
"ఎవ్వని తనయుండ?""వెఱుఁగవా నిన్ను
నివ్వార్ధి ముంచిన యింద్రునితనయు
నా వాలి మఱచితే యకట! యింతటనె?
యే వాలిసుతుఁడెట యెఱుఁగవా యోరి!
అంగదుఁ[1]డనువాఁడ నసురేశ! వినుర;
సంగరస్థలి నన్నుఁజాల నెర్గెదవు;
నడరి నీ చెలియ లత్యాసక్తి డాయ
నడచిన నా శూర్పణఖముక్కు సెవులు
వడిఁబట్టి కోసినవరఖడ్గధార
వడియునెత్తురు దుడువంగ రోసి రోసి
ఖరదూషణాంగరక్తంబులఁగడిగి
కర మొప్పఁజేసిన కాకుత్స్థతిలకు
నెఱుఁగవా రాముని? నేటికిఁబ్రేలె?
దెఱుఁగుదుగాక నీ వెందుఁబోయెదవు?
మూఁడులోకంబులు ముట్టి గర్వమున
మాఁడించి నిన్ను నమ్మనుజవల్లభుఁడు
తునిమెడు, నుగ్రతఁదొలఁగక నిలిచి
యనిసేయు బంటవై; యంతియ చాలు.
లంక నీ కింక నేలఁగ లేదు వినుము;
లంకకుఁబతిసుమ్ము లలి విభీషణుఁడు.
ఇన్నియు నేటి?[2]కా యినకులేశ్వరుని
కున్నతమతి సీత నొప్పించి బ్రదుకు.
తొడరినబలవంతుతో సంధియగుట
పుడమి రాజులకెల్ల బుద్ధియెసుమ్ము."[3]
అనవుడుఁగోపించి యా రావణుండు
ఘనబాహుబలుని నంగదుఁబట్టి కట్టఁ
బనిచినఁగొందఱు బలితంపుటసురు
లనయంబు నుద్ధతులై పట్టుటయును
సొలవక తన శక్తి సూపెడి కొఱకుఁ
దొలఁగ నొల్లక యంగదుఁడు వట్టువడియె.
నటు పట్టువడి యతఁడాకసంబునకుఁ
బటుశక్తి నెగసి యుద్భటవృత్తి మెఱసి
విద్రిచినఁబదివేలవీరులు ధాత్రి
యద్రువంగ నుగ్గునూచై త్రెల్లి; రంత,
నలిగి యంతటఁబోక యంగదుఁడసుర
కొలువున్న మేడయుఁగూలఁదన్నుటయు
నది వజ్రహతిఁదుహినావనీధరము
తుదిఁగూలుపగిదిఁ దుత్తునియలై రాలె.
వెండియు"నంగదు విడువక పట్టఁ
బొం."డని దైత్యులఁబుచ్చె రావణుఁడు.
[4]పుచ్చిన వారును బొదివి యంగదుని
నచ్చెరు వడరంగ నాకాశమునను
బరశు పట్టిస భిండిపాల శూలములఁ
గరవాల తోమర గదల నొప్పింపఁ
బిడికిటిపోటులఁబ్రేవులు వెడల
బెడిదంబుగా నొంచి పృథివిపైఁగూల్చి

1. డన్వాఁడ నా హవవార్ధి-నంగదనిను ముంతు నా తండ్రివోలె. 2. కి నిన. 3.అని పల్కు నంగదు నాద శాసనుఁడు- తన రోషదృష్టిని దప్పక చూచి-యనయంబుఁగోపించి... 4.పంచిన వారును బట్టి యంగదుని, నంచెలంచెల నెత్తి యాకాశమునను.

యరుగుచునుండ నయ్యంగదుఁజూచి
ఖరసూతి[1]సుకరుండు కార్ముకంబెత్తి:
"నిలునిలు మంగద! నీవెందుఁబోవఁ
గల."వని పెల్లార్చి కాండంబు లైదు
నుదురు నాటఁగ నేసి నొప్పించి మఱియుఁ
బది తీవ్రశరముల బాహు[2]వు లేయ
నలుకతో[3]ఁబిడికిట నంగదుం[4]డసుర
తల పెక్కువయ్యలై ధరఁ[5]గూలఁబొడిచె.
దానికి దైత్యులు తల్లడపడఁగ
దానవేశ్వరుఁడు చింతా[6]మగ్నుఁడయ్యెఁ.
దారాతనూజుఁ[7]డత్తఱి నేఁగుదెంచి
[8]యా రామునకు మ్రొక్కి యంజలి మోడ్చి:
"దేవ! మీ యానతి తెఱఁగునఁబోయి
రావణుతో[9]నమరంగఁజెప్పితిని;
జెప్పిన[10]మాటలు చెవిఁబెట్టఁడాయెఁ.
జెప్పఁగాఁగలవెల్లఁజెప్పితి దేవ!
ఘనమైన నీతిప్రకారంబు గాఁగ.
జననాథ! వినుము నీ సాయకంబులకు
బ్రాణంబు లీఁగోరి పంక్తికంధరుఁడు
పోణిమితోడ నిప్పుడు నున్నవాఁడు;
గట్టిగాఁజావుకుఁగడుఁదెంపు సేసి
యుట్టిఁగట్టుక యూఁగుచున్నాఁడు దేవ!
దినములన్నియుఁదీరె దివిజాంతకునకు.
నినకులనాథ! నీ వీ దశగ్రీవు
ననిలోన మడియింపు మఖిలలోకేశ!
యనఘాత్మ! సకలసురాదు లుప్పొంగ."
ననుచు నా వృత్తాంత మంతయుఁదెలియ
వినుపించె నెంతయు విశదంబుగాఁగ.
జననాయకుండును సంతోషమందె
ఘనతరంబైన యంగదు సత్త్వమునకు.
నట రావణునితోడ నసురులందఱును
బటుతరవాక్కులై పలికి రయ్యెడను:
"ఇదియేమి దేవ! నీ విట్లూరకునికి!
యదె కపిసేనతో నా రాఘవుండు
విడిసినాఁడీలంక [11]వెలువడి నీవు
కడిమి యెన్నఁడు చూపఁగలవాఁడ[12]వింక!
మముఁబంపు రామలక్ష్మణుల వానరుల
సమరంబులో[13]గెల్చి చనుదెంతు."మనుడు

రావణుఁడు తన వైభవమును మెఱయించుట

వీనుల కరుదుగా విని దశాననుఁడు
భానుజాదులకును భయము పుట్టంగఁ
దన వైభవము రామధరణీశ్వరునకు
ఘనముగాఁజూపెదఁగాకంచుఁదలఁచి

1.సుఖరుండు. 2.లురెండు. 3. నేసిన. 4. డతని. 5.బడమోఁదె. 6. రతుఁ. 7. డంతట. 8. శ్రీరాము... చేతులు. 9.సమరంబు. 10.నా మాట. 11. వేధించు నింక, ఁగ. 12. వీవు. 13. ఁజంపి.

ఈ కథాభాగము సంస్కృతమునను, భా.రా.లోను లేదు. రంగనాథరామాయణము వ్రాఁత ప్రతులందును గొన్నింటనే కలదు.

సాంద్రప్రతాప నిస్తంద్రుఁడై తొల్లి
యింద్ర ధనేంద్ర నాగేంద్రుల గెలిచి
కప్పముల్ గైకొన్న ఘనవస్తువితతిఁ
దెప్పించి మేలైన దీధితుల్ నిగుడఁ
జీనాంబరంబులు చెలువారఁగట్టి
నానాదిశల వాసనలు వెదచల్లు
మృగమద ఘనసారమిళిత మనోజ్ఞ
మగు దివ్యచందన మలఁది యంగమున
సరసమంజుల పారిజాతప్రసూన
విరచిత మాలికావితతులు ముడిచి
పంకజరాగాది బహురత్నఖచిత
కంకణముద్రికాంగద భుజాభరణ
ఘనతరగ్రైవేయ[1]కము లాదియైన
వినుతభూషణములు విలసిల్లఁదాల్చి
గుండలంబు[2]లమెండు[3]కొను మణిప్రభలు
గండమండలములఁ[4]గడలుకొనంగఁ
జండాంశు మండలోజ్జ్వలములై దిక్కు
లొండొండ వెలిఁగించు నురుకిరీటములు
దశశిరంబుల [5]మించు దహనుఁడోయనఁగ
దశశిరంబుల లీల ధరియించి మఱియు
సురవరానలయమాసురనాథ వరుణ
మరుదర్థ నాయక స్మరసంహరులను
గండడంచి జయించి కైకొన్నబిరుదు
గండపెండెంబు డా కాల ధరించి
శర శరాసన పట్టిస ప్రాస చక్ర
పరశు తోమర భిండిపాల త్రిశూల
కరవాల పాశ ముద్గర చంద్రహాస
పరిఘాదులగు[6]బహుప్రహరణశ్రేణు
లిరువదికరముల నేపారఁబట్టి
పరిచారకులు వెంట బలసి యేతేర
గొబ్బున నుత్తరగోపురంబునకు
గబ్బు నుబ్బును మీఱఁగదలి శూలాది
హస్తులై [7]యెడ గల్గి యాప్తరాక్షసులు
విస్తరంబుగఁబరివేష్టించి కొలువ
స్ఫురిత భూషణవస్త్రభూషితులగుచు
నిరువంక మంత్రులనేకులు గొల్వఁ,
దుదలేని రత్నపంక్తులు దాఁపినట్టి
పెదపెద్ద పసిఁడికుప్పెలు మీఁద నొప్ప
వివరింప నెనుబదివేల సంఖ్యలగు
ధవళాతపత్రముల్ దనుజులు పట్ట,
నల శేషఫణములో యన[8]నన్నివేల
సలలిత వ్యజనముల్ సకియలు పూన,
నిందురశ్ములఁబోలు నెనుబదివేలు
చందనగంధు లప్సరస లిర్వంకఁ
దళుకు వెన్నెలల చందమున నా సంఖ్య
గలచామరంబులు గడు సంభ్రమమునఁ
గంకణ ఝుణఝుణత్కారంబు[9]లొలయ
నంకించి వేడుక నల్లన వీవ,

1. ఘంటికానేక – వినుత హారంబులు విపులంబులైన, పదకంబు లాదిగా బహుభూషణములు– పదక శుద్ధిగ వన్నె పచరింపఁదాల్చి. 2. లు 3.కొని చెలు వొప్ప. 4. గాంతులు నిండ (నిగుడ) 5. దీప్త. 6.వర. 7. దగ్గఱి, (ముందఱ నలరుచు నాప్ర – హస్తాది ముఖ్యు (మంత్రు)లు నలరి సేవింప. 8. నొప్పుమీఱు. 9. బెరయ.

సురల గెల్చిన జయస్ఫురణ[1]లంతంత
బిరుదు లెత్తుచు వందిబృందముల్ పొగడ,
[2]మంద్ర మధ్యమ తార మానభేదములఁ
జంద్రాస్య లెదుర నెచ్చరికలు పాడ,
సన్నుత[3]మాణిక్యజాల ప్రభాస
మున్నత సింహాసనోపరిస్థలిని
నపరాచలముమీఁది యర్కునితోడి
యుపమకుఁబాత్రుఁడై యొగి రావణుండు
వలనైన తన వైభవం[4]బెల్ల మెఱసి
కొలువుండె నుత్తరగోపురం [5]బునను.
నా గొడుగుల నీడ యాదిత్యుఁగప్ప
వేగంబె చీకటి విలసిల్లుటయును
నా వేళ మాయా మృగాజినంబునను
దేవేంద్రమణికాంతి దీపించుమేని
వామభాగము మోపి వామభుజాగ్ర
సీమఁగపోల మూర్జితముగాఁజేర్చి
యుగ్రాంశుబింబ సముజ్జ్వలుం[6]డైన
సుగ్రీవుతొడలపై సొరిది సౌందర్య
సంపద[7]దొలఁక రాజస[8]ముగా నొఱగి
పెంపారు మహిమచేఁబ్రియభక్తుఁడైన
పవనుజు తొడలపైఁబాదపద్మములు
సవర[9]గాఁజాప నిశ్చలభక్తి నతఁడు
మృదురీతి నొత్త, నర్మిలి నంగదుండు
కదిసి దక్షిణభుజాగ్రంబిరుగేల
నంది యంగుళము లొయ్యనఁబట్టుచుండ,
వంది బృందంబులవైఖరి నిలిచి
నల నీల భల్లూకనాయక ప్రముఖు
లలరుచు:"సకలలోకారాధ్యచరణ!
జానకీహృదయాంబుజాత షట్చరణ!
దీనార్తి హరణ! కీర్తితకృపాభరణ!
హరనుతనామ! సూర్యకులాబ్ధిసోమ!
యరిభీమ! రఘురామ!"యని సన్నుతింపఁ,
గందని పూర్ణరాకాచంద్రుఁబోలు
మందస్మితానన మండలంబునను
నవిరళకరుణామృతాపూర్ణ మగుచు
ధవళారవిందసౌందర్యంబు[10]ఁదెగడు
తెలిగన్నుఁగవకాంతి దెసలెల్ల[11]నిగుడ,
లలితావలోకవిలాసచంద్రికలు
వెదచల్లఁగాఁ గరద్వితయసన్నిహిత
వదనుండు రాక్షసవరమర్మవిదుఁడు
నగు విభీషణుతోడ నతిరహస్యంబు
లగు మాటలాడుచు నప్పటప్పటికి
రమణీయలీల శ్రీరాఘవేశ్వరుఁడు
నమరదక్షిణముఖమై యున్నవాఁడు
కావున రావణుఁగాంచి యిట్లనియె:
"నో విభీషణ! చూడు మున్నతంబైన
యా గోపురమునఁగొల్వైయున్నవాఁడు
బా గొప్ప వానికిఁబట్టినయట్టి
శరదభ్రవిభ్రమచ్ఛత్రసంఘములఁ
బరగెడు నీడ భూభాగంబుఁగప్ప;

1. లు మెఱయ, లెల్లెడల... 2. తానమానములు వింతలుగా ననూన-గానంబు సురకన్యకలు వినిపింప. 3. మణిదీప్తిజాలముల్ పర్వ-నున్నత. 4.బుల. 5.స్థలిని. 6.డగుచు. 7. లొలుక. 8. మొప్ప. 9.ణఁ. 10. లైన. 11. నిండ.

నీ రీతి నున్నవాఁడెవ్వఁడో?"యనిన
నా రాముఁజూచి యిట్లని విన్నవించె:
"దేవ! రాఘవ! వీఁడు దేవారియైన
రావణుఁ,డమరవిద్రావణుం; డఖిల
దివిజులచేఁగొన్న దివ్యభూషణము
లవిరళంబుగఁబూని యాప్తులైనట్టి
దనుజముఖ్యులు గొల్వఁదనకు నిండార
బనుపడఁగా నెనుబదివేలసంఖ్య
గలగొడుగులు పట్ట ఘనచామరంబు
లలవుమై వీవంగ నాలవట్టములు
పూనంగఁదనదుపెంపును రాజసంబుఁ
దా నిట్టి దనుచు మోదమున మీ యెదురఁ
జూపంగఁదలఁచి భాసురవైభవమున
గోపురోపరిసీమఁగొలువున్నవాఁడు."

రాముఁడు రావణుచామరాదులపై నస్త్రప్రయోగ మొనర్చుట

నా విని నవ్వి మానవకులేశ్వరుఁడు
దేవారిగర్వంబు దీర్పంగఁదలఁచి
వెనుకొని"లక్ష్మణ!విల్లుదె."మ్మనుచుఁ
దనకుఁబిమ్మట నున్న తమ్మునిచేతి
ధనువు డాచేత నెంతయు[1]వేడ్క నంది
కొని దక్షిణాంఘ్రియంగుష్ఠాన వింటి
గొనయంబుఁబూని గ్రక్కున నెక్కువెట్టి
కనదర్ధచంద్రమార్గణ మరిఁబోసి
ధీలక్షితోల్లాసి తెగ నిండఁదిగిచి
యా లీల[2]నొఱగినయట్లనె యుండి[3]
యలచామరవ్యజనాతపత్రౌఘ
ములమీఁద నేసె నద్భుతశక్తి. రాము
శరమొక్కటియుఁ బదిశరములై నూఱు
శరములై పదివేలశరములై మఱియు
లక్షలై కోటులై లక్షించి చూడ[4]
నక్షణంబున సంఖ్యలన్నియుఁగడచి
తాలవృంతంబులు దాల్చుచేడియల,
మేలిచామరములు మెఱయించుసతుల,
సంగీతములు సేయుసరసిజముఖులఁ,
బొంగుచుఁగైవారములు సేయుచెలుల,
ధవళాతపత్రముల్ ధరియించుదైత్య
నివహంబులను, గొల్చి నిల్చినభటుల,
కరములు ద్రుంపక గళములు ద్రెంప
కురములు నాటక యురుకిరీటములు
ధరడొల్లఁజేయక తలలు ఖండింప
"కరు దరు దిది!"యని యమరులు వొగడఁ
గత్తిరించుకపోయెఁగంఠ[5] సూత్రముల.
[6]నత్తఱిఁద్రెళ్లిన యా చామరములు
నాలవట్టంబులు నాతపత్రములుఁ
దేలుచు జల్లన దివి నిండ నెగసి
కొలువులోఁగొన్ని దిక్కులయందుఁగొన్ని
కొలువులోపలి దైత్యకోటిపైఁగొన్ని
లంకలోఁగొన్ని యా[7]లవణాబ్ధిఁగొన్ని
లంకేశుపైఁగొన్ని లఘులీలఁబడియె.

1. వేగనంది. 2.పవళించిన. 3.మానితచ్ఛత్రచామరలపై నేయ – మానసవేగ మమ్మార్గణంబరిగి, నలవట్టంబులు... 4. నక్షయబాణంబు లయ్యెనో యనుచు – వీక్షించి దేవతల్ విస్మయం బంద, నాలవట్టంబులు...ఇత్యాది. 5. మా. 6. కత్రించుకొనిపోయె... ఁజిత్రమైత్రెళ్లినసిత. 7. ళ్వరులపై

నలవుమై నటుసేసి యా దివ్యశరము
తొలఁగక రఘురాముదొనఁజొచ్చె.నంత
మహితాతపత్రచామరతాలవృంత
రహిత దండధరాసురశ్రేణి నడుమ
నున్న రావణుఁడప్పు డొప్పఱి చూడఁ
దన్నుఁగొంపోవ నుద్ధతి వచ్చియున్న
దుర్వారులగు యమదూతలనడుమ
గర్వంబుచెడి యున్న గతినుండి చాల
వెఱఁగంది రఘురామువిలువిద్యపెంపు
తఱిగొని తలపోసి తల లూఁచియూఁచి
బట్టుకైవడి మెచ్చి పటుతరధ్వనుల
[1]బెట్టెత్తి రఘురాముఁబేర్కొని పొగడె:

రాముని ధనుర్విద్యాకౌశలమును రావణుఁడు గొనియాడుట

"నల్లవో రఘురామ! నయనాభిరామ!
విల్లువిద్యగురువ! వీరావతార!
కరశరలాఘవక్రమకళానిపుణ!
స్ఫురదురుచాపసంశోషితకృపణ!
భుజసారదృఢ [2]ముష్టిభువనవిఖ్యాత!
విజిత రిపువ్రాత! విజయసమేత!
మానవ రాజకుమారకంఠీర
వా! నవ్యదివ్యశస్త్రాస్త్ర సంపన్న!
స్ఫారఘోరాక్షయబాణతూణీర!
వీరాగ్రగణ్య! యో విశ్వశరణ్య!
బాపురే! రామభూపాల! లోకముల
నీ పాటి విలుకాఁడు నేర్చునే కలుగఁ.
బాటించి పురములపైఁబడ్డహరుని
యే టొప్పు; [3]నిందు నీ యేటొప్పుఁగాక."
యనియని పదినోళ్ల నందంద పొగడ
విని మంత్రు లా దైత్యవిభున కిట్లనిరి:
"పగవాని నీ రీతిఁబంతంబు విడిచి
పొగడుదురే దైత్యపుంగవ? యిట్లు
పొగడిన భయ మందఁబోలు నటంచుఁ
బగవారుఁదనవారుఁబలుచఁగాఁజూతు;
రది[4]గాక, రాచకార్యముగా."దటన్న
మది నవ్వి యమరారి మంత్రుల కనియె:
"విలువిద్య[5]పెంపును విక్రమక్రమముఁ
గలితనంబును బాహుగర్వ[6]రేఖయును
నాదియౌగుణముల నధికుఁడైనట్టి
కోదండ దీక్షాదిగురునితో రాజ
వరునితో రామభూవరునితో[7]సురలు
హరిహరబ్రహ్మాదులైన నెంతయును
సాటియే యీ మూఁడు జగములయందు?
మేటి శూరులపెంపు మెచ్చంగవలదె?"[8]
యని నీతి సెప్పుచు నచ్చోటు వాసి
దనుజేశ్వరుఁడు వోయె. దనుజనాయకులు
తెగిపడ్డగొడుగుల తెఱఁగొప్పఁజూచి
మిగిలిన భీతిమై మెల్లనఁజనుచు

1.బిట్టెత్తి. 2.దృష్టిముష్టి. 3. ఁగడిఁది, నేఁడు. 4. గాన. 5. నేర్పును. 6. రాజసము. 7. నొరులు – పరికించి చూడ నే పట్టుననైన, సాటి... 8. పగవాని మగఁటి మేర్పడఁ బొగడుటయు (మి పతి యెంచుటెల్ల)– ఁదగ దాపురమునుమ్ము ధాత్రిలోఁదనకు– నని...

నట రాముశౌర్యంబు నతులవిక్రమము
పటుగతిఁబొగడుచుఁబలుదెఱంగులను:
"నా రాఘవుఁడు కరుణాంబుధి గాన
ఘోరబాణంబున గొడుగులే త్రుంచె
నటువంచివ్రేసిన నందఱతలలు
పటు[2]తరంబుగ నుచ్చి పాఱవే?"యనిరి

వానరులు లంకను
విధ్వంస మొనర్చుట

ఇట నంత మఱి రాఘవేంద్రుండు కార్య
ఘటనాప్ర[2]యత్న సంగతచిత్తుఁడగుచు
ననుజవిభీషణార్యమజాదులైన
తనవారి యనుమతిఁదగు ముహూర్తమునఁ
బనిచె లంకకు లగ్గపట్ట వానరులఁ.
బనిచిన వానరబలములు లంక
ఘనగతి నిక్కడక్కడఁబడ నార్చి
వనజాప్తకులు రామవల్లభుఁజూచి:
"దేవ! మా[3]శౌర్యంబు తెఱఁగొప్పఁజూడు;
మే విధిఁబ్రాణంబు లిత్తుము నీకు."
నని పర్వతంబులు నవనీరుహములుఁ
గొని వేలు లక్షలు కోటానఁగోటు
లక్షౌహిణులు గుములై కూడి వచ్చి
యా క్షణంబున[4]ముట్టి రా లంకకోట.
ముట్టిన"గెలుపు రామునకు నౌ."ననుచు
దట్టించి పేర్చి యుదగ్రులై కవిసి
బహుకాష్ఠ పాషాణ [5]పాదపావళుల
నహితదుర్వారులై యందంద[6]పేర్చి
తరమిడి యా యగడ్తలు పూడ్చునప్పు
డురుశక్తిఁ గపివీరులున్న విధంబు
పొలుపార నపుడు చంపుడు[7]గట్టుమీఁద
దలముగా నున్నచందము నివ్వటిల్లెఁ.
గుముదుఁడత్తఱిఁబదికోటులతోడ
సమదుఁడై తూర్పుమోసాలకు నరిగెఁ.
బై దళంబై యుండి బలసి రాక్షసులు
పై[8]దాఁచి రాకుండ బలిమిఁజూపుచును
గొనకొని యెనుబదికోటుల కపులు
తనతోడఁబేర్చి యుద్దండత నడవ
ఘనబాహుబలుఁడు లంకకు దక్షిణమునఁ
జనియుండె బలియుఁడై శతబలి. యంతఁ
బడుమటిదెసకును బదికోట్లకపులు
నడవ సుషేణుఁడున్నతి నేఁగి యుండె.
రామలక్ష్మణులును రాక్షసేశ్వరుఁడు
నా మర్కటేశ్వరుఁడాయుత్తరంపు
వాకిట నుండిరి. వనచరోత్తము[9]ల
నా కోట[10] లెక్కించి యడరి యార్చుచును
గజుఁడును గవయుండు గంధమాదనుఁడు
భుజబలాఢ్యుఁడు శరభుఁడు నుగ్రవృత్తి
దట్టించి కోట[11]యంతటికిని లగ్గ
పట్టించుచుండిరి పలుమాఱుఁదిరిగి.
కోపించి వానరకోటులు గవిసి
యోపినంతంత నొండొరులఁ[12]ద్రోయుచును

1.రయంబునఁద్రుంచి (దెగి) పారదే యనిరి. 2.మత్త. 3. కయ్యంబు (కార్యంబు). 4.ఁజుట్టి. 5.పాంసుజాలముల. 6.వైచి. 7.కట్ట. 8.ఁద్రోచి. 9.లు. 10.లెక్కియు నడరి. 11.లం. 12. బ్రాముచు.

నిది [1]కొత్తడము కోట యిది దానికొమ్మ
యిది యది యని యేమి యెఱుఁగరాకుండ
వడిఁగోట లెక్కి[2] యాళ్వరులపై కుఱికి
పెడబొబ్బ లిడి తమ పేరు వాడుచును
నుడుగక[3] తమతోఁక లొడిసెలల్ సేసి
వడి ఱాలు లోనికి వైచి యార్చుచును
మ్రాఁకుల తుదలు సమంబుగాఁబట్టి
వీఁక లోపలియిండ్లు విఱుగవైచుచును
గుడులు నట్టళ్లును గోపురంబులును
బడఁదన్ని కోటపైఁ[4]బరువులెత్తుచును
నట్టళ్లతోడన యసురవర్గంబు
నెట్టనఁగూలిన నిలిచి నవ్వుచును
నిమ్ముల రూపించి యిదె చూడుఁడనుచుఁ
గొమ్ములు విఱుగంగ గుండ్లు వైచుచును
దోరణావళులుఁగైదువులు రాక్షసులుఁ
జారుపతాకాధ్వజచ్ఛత్రములును
[5]గోటలుఁగొమ్ములుఁగూలుటచూచి
[6]వ్రేటున దిక్కులు వ్రీల నార్చుచును
ముంచి కొండలు కరమ్ముల బిట్టువట్టి
[7]దంచనంబుల కివి దంచనా లనుచుఁ
గ్రచ్చఱ నటు విఱుగంగవైచుచును
మచ్చరంబునఁబలుమాఱును గపులు
వడినిట్లు తమచేతివాటులచేతఁ
గడుబెట్టిదముగ లంకాపురిలోనఁ
గూలెడు మేడలుఁగ్రుంగువాడలును
వ్రీలెడుగోడలు విఱుగుమాడువులు
నుఱుమైనయిండ్లును నుగ్గునూచైన
తఱచు[8]గుళ్లును ననంతంబులై పడఁగ
దానవక్షయకరోత్పాతంబు లనఁగఁ
బూని యెంతయు భీతిఁబుట్టించుటయును

దనుజవానరుల సంకులసమరము

"నిటు గాననేర మేమెన్నఁడు."ననుచుఁ
జటులతరాట్టహాసములు సేయుచును
నార్చువానరులపై నా దైత్యులెల్లఁ
బేర్చి యెంతయును గోపించి శూలములఁ
బొడిచియుఁగరవాలములను వ్రేసియును
గడుబెట్టిదంబుగా గదల మోఁదియును
జొచ్చి తన్నియుఁబరశువుల వ్రచ్చియును
గ్రుచ్చి యగడ్తలఁగూలఁద్రోచియును
దంచనగుండ్లచేఁ[9]దాటించి[10]కడిమి
ముంచినలగ్గ యిమ్ముల విడిపిం[11]చి
యలరి రాక్షసు[12]లార్వ, నా కపులార్వ
నిలయు దిక్కులుఁజలియించె నెంతయును;
గలఁగి దిక్కరులు ఘీంకారంబు లిచ్చెఁ;
బెలుకుఱి యానింగి బీఁటలువాఱెఁ;
గ్రాఁగిన యెసరులగతి నబ్ధి లుడికె;
వేఁగె భూభాగంబు; వెఱచె భూతములు;

1.తోరణము, గోపురము. 2.యవ్వలిమీఁది. 3. నిడు. 4. బరవుపెట్టు. 5. కొమ్ములు కోటలు. 6. క్రమ్మఱ దిక్కులు గలయ. 7. దంచనంబులఁబెల్లు (జిరు) దంచనంబులను. 8. కొమ్ములు చూచి తదనంతరంబు. 9. దాఁకించి. 10. బెట్టు 11.ప-న. 12. లు పెల్లార్చిన భీతి.

కులగిరు[1]లచ్చనగుండులమాడ్కి
నిలమీఁద నందంద యెత్తెత్తి పడియె;
నురగాధిపతి విషంబొలికెఁ; గూర్మంబు
గిరియు నొండొంటితోఁగ్రిందుమీఁదయ్యె.
నాకారి యప్పుడు నడుచక్కి నున్న
భీకరసైన్యంబుఁబిలిచి యుబ్బించి:
"కడిమిసొంపారంగఁగపిసేన[2]కోట
వెడలఁ[3]దాఁకుం."డని వెసఁబురికొలుప
భేరీరవంబులు భీకర కాహ
ళారవంబులును శంఖారవంబులును
బటహారవంబులు బహుతూర్యరవముఁ
బటుతరనిస్సాణ భాంకారములును
దురగ హేషితములుఁదోరంబులైన
కరి బృంహితంబులు ఘననేమిరవము
లత్తఱి నెసగు భుజాస్ఫాలనములుఁ
జిత్తంబు లగలించు సింహనాదములు
నడరి యొండొండ బ్రహ్మాండంబు లవియ
జడిసి దిగ్దేవతాసమితి భీతిల్ల
బలువిడి రాక్షసప్రవరసైన్యములు
వలనొప్ప నాలుగువాకిండ్ల వెడలె
నటు[4]శాంతవక్త్రంబునందుఁదక్కంగఁ
బటుభీ[5]షణాకృతిఁ బ్రళ[6]యరుద్రునకు
నున్నముఖంబుల[7]నుడుగక వెడలు
చున్న మంటలమాడ్కి నొక్కట మెఱసి.
వెడలి వానరసేన వెసఁదాఁకునపుడు
తడయక ద్వంద్వయుద్ధమునకుఁజొచ్చి
కడిమిమై నప్పుడంగదు నింద్రజిత్తు
గదుబెట్టిదంబుగా గదగొని వ్రేసె
వజ్రంబుఁబట్టి పర్వతము[8]న కెగసి
వజ్రి వేసినక్రియ వారణ లేక;
యంగదుండును బేర్చి యా యింద్రజిత్తు
సంగరంబునఁగిట్టి సమశక్తి మెఱసి
భూరిభూధర[9]శృంగమునఁబేర్చి వైచి
సారథి రథ రథ్యచయములఁజదిపె.
వారక యేసె దుర్వారుఁడై మూఁడు
క్రూరాస్త్రములఁబ్రజంఘుండు సంపాతి;
విజయుఁడై యతఁడును వెస నశ్వకరణ
కుజ మెత్తికొని ప్రజంఘునిఁబడవైచె.
వినతుని రంభుని వెస నొంచి పెక్కు
ఘనబాణముల నతికాయుండు పేర్చెఁ;
బూని యయ్యిద్దఱు[10]భూరిశైలముల
వానిసేనను వాని వడి నొంచి రపుడు.
దట్టింపుచును మహోదరుఁడు సుషేణుఁ
గిట్టి యాతని మీఁది కినుకచ్చుపడఁగ
నడరించె బాణంబు లైదును మూఁడు
వెడఁదవక్షంబున విపులఫాలమున;
వాని రథ్యంబుల వాని సారథిని
వాని రథంబుఁబర్వత మొక్కటెత్తి
నలియంగఁ[11]జాపఁజూర్ణంబులై పోవఁ
జెలఁగి యార్చుచు నా సుషేణుండు వైచె.

1. లెత్తిన గుండ్లను. 2. లంక. 3. గొట్టుం. 4.జాత. 5. కరా. 6. యాగ్నిరుద్రుఁ–దున్న (నున్న). 7. నొగి వెడలించు. 8. పై నలిగి. 9. ము నద్భుతముగా. 10. భుజదర్పమునను. 11. బాఱఁ.

మఱి జాంబవంతుండు మకరాక్షుమీఁద
బిఱబిఱఁద్రిప్పుచుఁ బెనుమ్రాఁకువైచె;
నడుమనే యది ద్రుంచి నాటించె నతఁడు
కడుఁబెక్కుశరము లుగ్రస్ఫూర్తి మెఱయ
నతనిభుజంబుల నతనిఫాలమున
నతనివక్షంబున నతిలాఘవమున;
నా జాంబవంతుండు నలుకతో వాని
భాజనంబుగఁజేయఁబర్వతం[1]బొకటి
వైచిన సారథి వరరథాశ్వములుఁ
జూచునంతటిలోన చూర్ణంబు లయ్యె.
శరములు పెక్కింట శతబలిఁగిట్టి
యురులాఘవమున విద్యుజ్జిహ్వుఁడేయ
నతని వక్షము గాఁడ నత్యుగ్రభాతి
శతబలి యొక్క వృ[2]క్షంబున వైచెఁ.
బెక్కండ్రుదైత్యుల పీఁచంబు లణఁచి
పెక్కుచందంబులఁబేర్చిన గజునిఁ
దప్పక[3]ప్రమదుఁడత్తఱిఁజూచి కినిసి
విప్పైన వనచరవిభుని వక్షంబు
శూలంబుఁగొని[4]పొడుచుటయును[5]జూచి
సాలవృక్షమున రాక్షసు నగ్గజుండు
వ్రేయంగ నతఁడును వెస మృతుఁడయ్యె
నా యెడ నగచరులార్చి మోదింప.
ననిఁగుంభకర్ణుని యగ్రనందనుఁడు
ఘనుఁడు కుంభుఁడు ప్లవంగములఁబెల్లదరి
కుత్తుకలో వైచికొనఁగ ధూమ్రుండు
నెత్తి వృ[6]క్షముఁబట్టి యేపుతో వైచెఁ.
గ్రూరుఁడై దేవాంతకుండు గవాక్షు
చారుతరోరువక్షస్స్థలం బైదు
శరముల నేసినఁజాల[7]ంగ నొచ్చి
సరభసవృత్తిమై సాలవృక్షమున
వైచిన వాఁడేడు వాఁడిబాణములఁ
జూచు నంతనె దానిఁజూర్ణంబుసేసి
తొమ్మిది యమ్ములఁ[8]దూలింప వానిఁ
'గొ'మ్మని గిరి యెత్తికొనివైచె నతఁడు.
ఋషభుని ముసలాన నేసె సారణుఁడు;
[9]వృషభుండు సారణు[10]విపులవక్షంబు
వృక్షంబుఁగొని వైవ విల్లు నమ్ములును
నక్షణంబున వైచి యతఁడు మూర్ఛిల్లె.
గిరిఁబోలుగజము నెక్కిన త్రిశిరుండు
శరభుని తల వ్రేసె[11]ఁజని తోమరమున;
శరభుండుఁగోపించి[12]సప్తవర్ణమున
హరి గిరి వ్రేసిన ట్లా త్రిమస్తకుని
వ్రేసి తద్గజమును వ్రేసెఁగూలంగ.
రాసి రాక్షసులకు రాక్షసుండగుచు
ననయంబుఁబేర్చి నరాంతకుండపుడు
పనసునిపైఁ దీవ్రబాణంబు లేయఁ
బనసుండు నాతనిపై వృక్షవృష్టి
ఘనముగాఁగురిసి యుగ్రత చూపె నంతఁ.
బరిఘంబుఁగొని యకంపనుఁడు
వ్రేయుటయు
ధరణిపై మ్రొగ్గి యుద్ధతశక్తి నెగసి

1.బెత్తి. 2.క్షము వూంచి. 3. "ప్రతపనుండు"అని.భా.రా. 'తపనేన గజః'-అని మూ- 4. వేగశూరుఁడై పొడిచె. 5. వ్రేసె. 6. క్షంబు లే దేవు. 7. ఁగోపించి. 8. దూపిడ. 9.ఋ 10.నేసె. 11.శర. 12. సాలవృక్షమున, శైలవృక్షముల.

కుముదుండు పిడికిటఁ గుపితుఁడై పొడువ
బ్రమసి చయ్యన నకంపనుఁడు మూర్ఛిల్లెఁ.
గిట్టి ధూమ్రాక్షుండు కేసరి మీఁద
నెట్టన నంప[1] పెన్నింటను ముంప
వాని సేనలమీఁద వడిఁబర్వతములు
మానక కురియింప మఱివాఁడు విఱిగె.
మండితభుజు గంధమాదనుఁగిట్టి
భండనంబున మహాపార్శ్వుండు దాఁకఁ
దరులను గిరులను దంష్ట్రల వానిఁ
గరమొప్ప నొప్పించె గంధమాదనుఁడు.
తఱచుగా నా వేగదర్శిపై శుకుఁడు
నెఱి నాట నమ్ములు నిగుడించుటయును
వాని రథంబు దుర్వారుఁడై వాఁడు
పూనికతోఁద్రొక్కి పొడిపొడి సేసె.
నడుఁకక తపనుండు నలునకు నెదుర
నడతేరఁగా దొడ్డనగమున నతఁడు
నురువడితోడ గ్రుడ్లఱుకు నట్లుగను
బెరిగి యాతనిఁగిట్టి బెట్టుగా వైవ
వాఁడిబాణంబులు వడి నలుమీఁద
వాఁడేయుటయు వ్రేసె వాని సాలమున.
గురుతరంబగుశక్తిఁగొని జంబుమాలి
యరుదుగా నురమంట హనుమంతు నేయ
నెఱిజవంబున నాంజనేయుండుఁగినిసి
యుఱక రథంబుపై నుఱికి యుగ్రతను
గిరిశిఖరం[2]బున క్రియ నున్నవాని
శిర మఱచేత వ్రేసెను వ్రయ్యలుగను.
శరపరంపర విభీషణుని మిత్రఘ్నుఁ
డురువడి నెత్తురు లురల నేయుటయుఁ
గలుషించి యాతఁడు గదఁగొనివ్రేయఁ
దలఁకి మూర్ఛిల్లె మిత్రఘ్నుఁడెంతయును.
వనచరసేనల వారక పట్టి
కొని యవలీల మ్రింగుడు నా ప్రహస్తు
ఘూర్ణితారుణకటాక్షుండయి సప్త
పర్ణవృక్షంబున భానుజుఁ డడిఁచె.
మొనసి యుగ్రత వజ్రముష్టియన్వానిఁ
బెను[3]పార మైందుండు పిడికిటఁబొడువ
[4]నా లంకగోపుర మవనీ స్థలమునఁ
గూలెనో యన[5]ఁదన్నుకొని కూలె వాఁడు.
వినువీథి సురలార్వ ద్వివిదుండు శైల
మున నశనిప్రభు మొగిఁగూలవైచెఁ.
గరమల్క నీలమేఘము సూర్యుఁగప్పు
కరణి నందంద యుగ్రప్రతాపమునఁ
బరగ దివ్యాస్త్రసంపదలచే నీలు
గురుభుజుండైన నికుంభుండు గప్పెఁ;
గప్పిన నీలుండుఁగదిసి నికుంభుఁ
జప్పరించుచు రథచక్రంబుఁ బుచ్చి
రయమున వైచి సారథితలఁ ద్రుంచె
భయమంది వాఁడు విభ్రాంతుఁడై చూడ.
శర [6]వర్ష మప్పుడు సౌమిత్రిమీఁదఁ
గురియువిరూపాక్షుఁ గొనక సౌమిత్రి

1. పెన్నిట్ట. 2. బను. 3. మోర. 4. నాలోన వజ్రపాతాహతి నద్రి. 5. వాఁడు గూలె ఘోరముగ. 6. పరంపరలు లక్ష్మణుమీఁదఁ గినుకఁ.

యొక్క బాణంబేయ [1]నొగివాడు శక్తి
దక్కి మూర్ఛిల్లె నుద్దండత ధరణి.
రాముపై సుప్తఘ్న రశ్మికేతువులు
నా మెయి[2]నగ్ని కోపాగ్ని కేతువులు
భీమప్రతాపులై పేర్చి యంతంత
వేమఱు గర్జించి వెస విజృంభించి
కెరలి మేఘంబుల క్రియ నంప[3]సోన
గురిసిరి గుణరావఘోరగర్జనల.
నలినాప్తకులుఁడంత నాల్గుబాణముల
నలువురి తల[4]లను నలిఁ ద్రుంచివైచె.

యుద్ధభూమివర్ణన

[5]నెక్కటికయ్యంబు[6]లిటు చెల్లుచుండఁ
దక్కక విఱిగిన తఱచైనవిండ్లఁ
జిదిసిన శరములఁజిద్రుపలై పడిన
గదలను దునిసిన కరవాలములను
మురిసిన శక్తుల ముద్గరంబులను
బరిసిన పరిఘలఁబట్టిసంబులను
గడికండలైన చక్రప్రాసములను
బొడియైన సురియల భూరిశూలములఁ
[7]దుమురులై పడియున్న తోమరంబులను
రమణఁజూర్ణంబైన రథచక్రములను
గూలి పెల్లుగఁదన్నుకొను ఘోటకముల
వ్రాలి మన్గఱచిన రథచోదకులను
(నేదిక్కు చూచిన నింతనరాక
ప్రోదియై పడియున్న భూషణంబులను)
రాలిన కోటీర రత్నపుంజముల
నేలఁబట్టిన బాహునిచయఖండములఁ
జచ్చిన యసురుల సమరభూభాగ
మచ్చెరువై యుండె. నప్పుడు చూడ
మర్దితారాతి రామక్షితీశ్వరుఁడు
దుర్దాంతశరములఁద్రుళ్లడంచుటయు
మలగొన్న యురుమీనమకరోరగాది
జలచరంబులు సిక్క జలమెల్లనిగిరి
వశగతంబై రామవల్లభు నెదురఁ
గృశమైనయంబుధి క్రియనుండె రణము.
నట్టివిధంబున నవనిజఁదెచ్చి
నట్టిరావణునకు నట్టపై శిరము
లట్టేల నిలుచు నన్నట్టిచందమున
నట్ట లాకసమునందాడంగఁదొడఁగె.
నెఱిగల్గుమజ్జంబు నెఱసిన రొంపి,
తఱచైన వెంద్రుకతండంబు నాఁచుఁ,
బునుకలు చిప్పలుఁ, బొరిఁబొరినున్న
ఘనమైనపలకలు కమఠతండములుఁ,
దుమురులై పడిన కైదువులు మీనములు,
రమణీయతరచామరములు హంసములుఁ
గొమరారు తెల్లనిగొడగులు నురువు,
నమరుభూషణచూర్ణ మందలి యిసుక,

1. నురువడిఁ గాఁడి –తక్కక మూర్ఛచే ధరణిపైఁగూలె. 2. యజ్ఞకోప–మూ. 3. వాన 4. లుక్రన్ననఁ. 5. అక్కడ. 6. లటుచేయు. 7. దుద లేక విఱిగిన... చదిసిన రథముల సామజంబులను.

యొడ్డనంబులు నెగ,ళ్లురుదంతిశవము
లొడ్డిపెంపారిన యొడ్డైన గిరులుఁ,
దరుచరాసుర దేహతతులు వృక్షములుఁ,
దొరిగిన ప్రేవులు దుష్టసర్పములుఁ,
గొఱప్రాణములతోడఁ గుంభిని[1]యందు
నొఱగినరాక్షసు లొఱలుట మ్రోఁత,
గలగొన్న[2]ఘనతురంగములు గ్రాహములు,
నలిఁదూలుపడగలున్నతినందుఁతెరలు.
నివ్విధంబున మీఱి యేఱులనెల్ల
నవ్వుచుఁబటురక్తనది యుబ్బి పాఱె.
నారయఁబాపాత్ముఁడగుఁగాక, యేమి?
యా రామునకు ద్రోహియగుఁగాక, యేమి?
యతిలోకకంటకుండగుఁగాక, యేమి?
యతఁడు నీచాత్ముకుండగుఁగాక, యేమి?
యతులఁజంపినపాపి యగుఁగాక, యేమి?
సతులఁజంపినదురాసదుఁడు గా,కేమి?
యేఁగదా యీ దేహ మిట విడిపించి
లోఁగొని వాని నా లోపల ముంచి
ఖలుఁడైనయట్టి యుక్కలుని రావణునిఁ
బొలుపార ముక్తికిఁబుత్తు నన్మాడ్కి
సంగతి నొప్పారు జాహ్నవి యనఁగ
సంగరస్థలి మహాశ్చర్యమై యొప్పె.
నప్పుడు లంకలో నా దైత్యకాంత
లుప్పొంగుశోకపయోధిలో మునిఁగి:
"గ్రద్దనఁజేయు నా కయ్యంబు దక్కి
ప్రొద్దుగ్రుంకినఁగాని పోఁడు రాఘవుఁడు;
ఎప్పుడు గ్రుంకునో యినుఁడింక."ననుచు
నప్పటకప్పటికి బిట్ట [3]రయుచునుండ
'సంచిత క[4]ఠినపుంఖా[5]స్త్రాంశుసమితి
ముంచి రావణుని తమోగుణం బణఁప
భీమప్రతాపసంస్ఫీతుఁడైయున్న
రాముఁడే చాలు దుర్వారుఁ'డన్మాడ్కి
ఘనతరంబగు తనకరములు మోడ్చి
వనజాప్తుఁడపరదిగ్వనధిలో మునిఁగె.
ఖలుఁడైన యా దశకంఠునిచేటుఁ
దెలుపుటకై [6]నిశీథిని కచభరము
విరళమై జల్లన విరిసెనో యనఁగఁ
బరపొంది చీకటి ప్రబలమై పర్వె.
నప్పుడు బొబ్బలు నార్పులు బెట్టు
చప్పుళ్లు మల్లలు సఱచు[7]బేడిదము
లట్టహాసంబులు నదరి యొండొరులఁ
దిట్టెడు?నెలుఁగులు దీర్ఘహుంకృతులు
ఝుంకారరవములుఁ జప్పరించుటలు
నంకించుపలుకులు నాహ్వానములును
రథనేమి రవములు రథికసారథుల
పృథులవాక్యోద్భూత భీమనాదములు
గుణనిస్స్వనంబులుఁగుంజరాంగముల
ఘణిఘణిల్లని మ్రోయు ఘంటాస్వనములుఁ
గరిబృంహితంబులు ఘనతూర్యరవముఁ
దురగోగ్రహేషలుఁదోరమై నిగుడఁ
బ్రొద్దుగ్రుంకిననైనఁ [8]బోవక చలము
పెద్దయై కపులును బేర్చి రాక్షసులు

1.ఁదెరలి–యొ. 2.కరి. 3.దరు, డలు. 4.నక. 5.స్త్రసంతతుల. 6.దేలి దివి. 7. బెట్టి. 8. బోనీక.

నతిభయంకరమైన యని సేయునప్పు
డతినిబిడంబైన యంధకారమునఁ
"బొడు,పొడు,పొడు;పోకు,పోకుఁ;డన్మాట
విడు,విడు; వ్రేయు,వ్రేయుఁ;డన్మాట
చలము డింపక చంపు, చంపుఁ;డన్మాట
తొలఁగక తలద్రుంపు, త్రుంపుఁ;డన్మాట
యెందున్న వాఁ?డేఁడి? యేఁడి?యన్మాట
యిందు రానిమ్ము, రాని;మ్మనుమాట
యటమీఁద హుంకృతుల్ హాసముల్సెలఁగ
నిటు సెల్లుమాట[1]ల నిక్కువ లెఱిఁగి
పోరుచోఁ గెంధూళి బోరన నెగయఁ
బేరి యా చీకటి పెద్ద యౌటయును
బ్రమయుటఁజేసి యేర్పఱుపంగరాక
తమతమవారలఁదామె చంపుదురు.
కోపించి వానరకోటులు గవిసి
యా పాపకర్ముల నసురులఁగిట్టి
రథికులఁజంపి సారథులఁజెండాడి
పృథులరథ్యంబుల పీఁచంబు లణఁచి
కడునొగ లలమి మ్రొగ్గగఁదేరు లెత్తి
యడుతురు నుగ్గునూచై నేలఁగూలఁ;
దుమురుగా జోదుల త్రుళ్లడఁగించి
సమదవారణముల చరణంబులెత్తి
యిరుగేల నమరించి యేచి తాటించి
వరుస నల్లటు పాఱవైతురు చంపి;
చిదురలై దెసలందుఁజెదర గుఱ్ఱములఁ
గదిసి తోఁకలతోడఁగడకాళు లొడిసి
పట్టి బెట్టుగఁద్రిప్పి పడవైతు రెలమి
నెట్టన[2]నేలఁబెత్తురు లొలుకఁ;
గోలెమ్ము లురములు గుండెలు బరులు
వాలినభుజములు వదనదంష్ట్రములుఁ
బునుకలు మెదడును భువిమీఁదఁ జెదరఁ
గనుకనిఁగాల్వురఁగడఁగి చంపుదురు.
అరదాలపెల్లున నడరు ధూళియును
దురగఖురోద్ధూత ధూళియు[3]నెగసి
దానవానీకంబు తలఁపులో నున్న
కానమి యెల్ల[4]ను గ్రమ్మి వెల్విరిసె
ననఁగఁజీకటి కూడి యగ్గలంబగుచు
వినువీథి[5]నడుమెల్ల విపులమై నిండె.
నసురుల యసువులు నగచరాధిపుల
యసువులు నొక్కట నపహరించుటకు
నా మెయి నా రాత్రి యసురేశుచేత
రామునిచేఁగాళరాత్రియై తోచెఁ.
దమ వేళయగుటయు దైత్యులందంద
[6]గుమిగూడి ముట్టి త్రికూటాచలంబు
తమ యార్పులకుఁబ్రతిధ్వను లిచ్చుచుండ
సమరసన్నద్ధులై సరభసవృత్తి
మిగిలి యా రాఘవుమీఁదను గవిసి
గగనంబునిండ మార్గణము లేయుటయు
నా రామవిభుఁడప్పు డగ్ని బాణమునఁ
బేరిన చీకటి పెంపెల్ల నణఁచి
తన్నుఁగిట్టిన మహోదరు మహాపార్శ్వు
సన్నుతబలులైన సారణ శుకుల

1.లు నెసగె నత్తఱిని. 2.ఁదాఁచి. 3.ఁగవిసి. 4.నొక్కట వెల్లివి. 5.నుడులెల్ల. 6. గుమురులై మెట్టి.

నట వజ్రదంష్ట్ర మహాకాయు నేసెఁ
బటువేగమున నాఱుబాణముల్ దొడిగి.
[1]యార్వురు దైత్యులు నవినొవ్వ నాట
[2]బర్వినభీతిమైఁ బాఱిరి దిశల.
కట యున్న రాక్షసు లా రామవిభుని
పటుబాణశిఖి[3] పరంపరలచేఁబడిరి.

ఇంద్రజిత్తు మాయా యుద్ధమొనర్చుట

అరదంబు సూతుండు హరులు నంగదుని
కరముక్త గిరిశృంగకఠినపాతమున
నవనిపైఁగూలిన నాజి[4]వంచించి
సవనశాలకు వేగ చని యింద్రజిత్తు
తగు హోమసాధనతతులు రాక్షసులు
మొగిఁదేరఁగైకొని ముఖ్యమార్గమున
వలనొప్పఁగా రక్తవర్ణంబులైన
తలచుట్టు నుభయవస్త్రములు మాల్యములు
ధరియించి వహ్నికిఁదగఁబరిస్తరణ
మురుతోమరంబులు నుగ్రశస్త్రములు
గఱిలేనిశరములు గావించి నలుపు
గఱిగొన్న ఘనమేషకంఠరక్తంబు
నొగిఁదాడి సమిధలు హోమంబు సేయఁ
బొగలేక మండుచుఁబొడవుగా నిక్కి
యెలమిమై విజయంబు నెఱిఁగింపఁజాల
వలఁతియై దక్షిణవలమానశిఖల
నొప్పుచు ననలుఁడాహుతులు గై[5]కొనియె.
నప్పుడు నిష్ఠతో నా యింద్రజిత్తు
యుక్తక్రమంబున హోమ మొప్పార
భక్తితో నొనరించి పావకువలన
నాలుగు హయములు నానాస్త్రశస్త్ర
జాలంబుఁగలుగు కాంచనమయరథముఁ
బడసె. నా రథమెక్కి బ్రహ్మాండమగలఁ
గడువడి నార్చి యుత్కటకోపుఁడగుచు
నింద్రాది దేవతలెల్ల భీతిల్ల
నింద్రజిత్తుఁడు మరి యేపు దీపించి
చెచ్చెర దానవసేనలతోడ
వచ్చి యదృశ్యుఁడై వడి దివి నుండి
మసలక రామలక్ష్మణులపై నేసె
నసదృశకాండంబు లందంద పెక్కు.
లా రామలక్ష్మణు లాకసంబునకు
భూరిశరంబులు పోవ నేయుటయు
నందొక్కటైనను నా యింద్రజిత్తు
నందుఁదాఁకమి మఱి యా దైత్యవరుఁడు
తనుఁగాన[6]రాకుండ దర్పంబు[7]మెఱసి
వినువీథిఁగడుఁబెక్కువిధములఁదిరిగి
కవిసి యంతటఁబోక ఘనులైనకపుల
నవలీలఁదునుమాడి[8]యందంద పేర్చి
నలుదెస నేయుచో నగచరులకును
నలినాప్తకులులకు నలినాప్తకిరణ

1.యాఱువుర్. 2. బాఱిరి విముఖులై బ్రమసి దిక్కులకు – న. 3. శలభంబులైపడిరి. 4.వర్జించి. 5. కొనఁగ – నప్పుడు పసిఁడితే రయ్యగ్నివలనఁ – బడసి యా తేరెక్కి... 6. రానీక. 7. నెఱపి 8. యసమునఁబేర్చి.

నిభములై పఱతెంచు నిష్ఠురాస్త్రములు
నభమునయందుఁగానఁగవచ్చుఁగాని
యరదంబుమ్రోఁతయు నా ఘోటకముల
ఖురములమ్రోతయు గుణముమ్రోఁతయును
సారథిపలుకు[1]లు ఝుంకారములును
నా రథికునియార్పు నతనిమూర్తియును
నా రథంబును దాని యధికధ్వజంబు
[2]లే రూపములయందు నెటు సూడఁ[3]బడవ.
యా విధ మాసేన కప్పుడు తోచె
నా వాలిఁదునుమాడి యసమునఁబేర్చు
రామునిమీఁద సురప్రభుండలిగి
రామణీయకమహోగ్రప్రకాండములు
నా తనూజునిఁజంపినాఁడంచుఁబేర్చి
యీ తెఱంగున[4] మించి యేసెనోయనఁగ.
నప్పుడు కపిసేనయంగంబులెల్లఁ
జిప్పలు[5]చిద్రుపలై చెదరంగఁజూచి
జనలోకపతితోడ సౌమిత్రి వలికె:
"వినువీథి డాఁగిన వీనిచే నిట్లు
మనుజేంద్ర!చూచితే మర్కటోత్తములు
మన కొఱకై వచ్చి మడియుచున్నారు.
విస్మయంబుగ నింక వీనివంశంబు
భస్మంబు సేసెద బ్రహ్మాస్త్ర మేసి."
యనవుడు నా రాముఁడనుజుతో ననియెఁ:
"జనునె యొక్కరునికై చంపఁబల్వురను!
నెఱుఁగవే రణధర్మ? మెందు రాజులకు
వెఱచి డాఁగినవారి, వెన్నిచ్చువారి,
ముకుళితహస్తులై మ్రొక్కెడువారిఁ,
జకితాత్ములై వచ్చి శరణన్నవారిఁ,
గదనంబులోఁబూరిఁగఱచినవారిఁ,
బిదప నాయుధములు ప్రిదిలినవారి,
నిద్రవోయెడువారి నిర్జింపఁదగునె?
భద్రంబుఁగోరు నా పరమపుణ్యులకు?
నధికమాయలఁబేర్చు నా యింద్రజిత్తు
వధియింపనోపెడు వానరోత్తములఁ
గామచారులఁబంపఁ గా[6]లంబుగాని
సౌమిత్రి! బ్రహ్మాస్త్రసమయంబు గాదు."
అని నీలు నంగదు ననిలనందనుని
ఘను[8]ని శతఘ్నుని గజుని గవాక్షు
భరితవిక్రమధాముఁబనసుఁగేసరిని
శరభుని ఋషభుని సన్నాథుఁగ్రథను
మఱి గవయుని నలుమైందుని ద్వివిదు
నఱిముఱిఁగోపించి యసురపైఁబనిచె.
నటు రాఘవుఁడు పంప నగచరాధిపులు
పటుగతి మిన్నులపై కపు డెగసి
తరుశైలములు వైవ దర్పించిక్రూర
శరపరంపరల రాక్షసరాజసుతుఁడు
వారి నొప్పించిన వార లా దైత్యు
నే రూపమునఁగాన[9]కెప్పటి మగుడి

1.కశాఘాతరవము (ములును). 2.లీ రూపు లని కన నెన్నంగఁ. 3.బడదు. 4.డాసి డాఁగి. 5.చిద్రపలై, గుల్లలై. 6.ఁదగుఁ. 7.ఇది యేమి వీనికై యెల్లరఁబట్టి - చదియంగ మోఁదుట సరవియే మనకు- నని.... 8. జాంబవంతుని గంధమాదనుని. 9. కెప్పుడో.

వచ్చిరి[1]రామభూవరుఁడున్నయెడకు
నచ్చెరువంది యింద్రాదులు సూడ.
విలయమేఘశ్యామవిపులగాత్రంబు
నలుకతోఁగెంజాయ నడరునేత్రములుఁ
గలఘోరరూపంబు గానరాకుండ
మెలఁగుచుఁబలికె నమ్మేఘనాదుండు:
"నరనాథసుతులార! నన్నుఁగయ్యమున
నరుదు లక్షింప సహస్రాక్షునకును;
మీ రెంతవా!"రంచు మిన్నెల్ల నద్రువ
ఘోరమ్ముగా ధనుర్గుణము మ్రోయించి
యశనిసంకాశంబులగు సాయకములు
దశరథాత్మజులపై[2]ఁదఱచుగాఁబఱపి
[3]మఱియును నందంద మర్మంబులందు
గఱులుచ్చిపోఁబెక్కుకాండంబు లేసి
యంతటఁబోవక యా యింద్రజిత్తుఁ
డంతకాకారుఁడై యాగ్రహంబునను
బటుతర నిర్ఘాత పాతభీకరతఁ
జటులతర క్రూరసర్పబాణముల
నినకులేశ్వరులపై నేయంగ వారు
ఘనబాణముల వాని ఖండించి వైచి
వానిమీఁదికి మఱి వరసాయకములు
పో నేయ వానినిఁబొడిసేసి యసుర
వెండియు నందంద వేగంబు మెఱసి
దండిశస్త్రావళి తఱచుగాఁబఱప
"నదె వచ్చె బాణంబులందేయు."మనుచు
"నిదె వచ్చెబాణంబు లిందేయు."మనుచు
నే దెస బాణంబు లేతెంచుచుండు
నా దెస [4]ఁబ్రతిబాణ మందంద యేయ
"నురగసమేతులై యుండుట మీకుఁ
గరమొప్పదొల్లియుఁగల;దటుగాన
తరణివంశజులార! తప్పక యిపుడు
నురగసమేతులై యుండుఁ."డన్ కరణి
బంధురంబుగ నబ్జబాంధవకులుల
బంధించె వెస నాగపాశసంతతుల.
వారును నా బ్రహ్మవరము మన్నించి
తారు రాక్షసునిచేఁదద్దయుఁ[5]దూలి
యాదినారాయణునంశజులైన
మేదినీపతులు నిమ్మెయిఁగట్టువడిరి.
"నేఁడు రాముఁడు [6]గాక నిక్క మూహింప
నాఁడితఁడే వామనస్వరూపంబు
నటు తాల్చి భూదాన మడిగి యా బలినిఁ
బటుకృతఘ్నతఁబట్టి బంధించె. నట్టి
ఫలము రామున[7]కిప్డు ప్రాప్తంబు గాక
పొలియునే మనుజుఁడై పుట్టి[8]యుండఁగను"
[9]నని లోకమునఁబుట్టు నపవాదమునకుఁ
దను సృజించినమాయఁదాఁ గట్టువడియెఁ.

1. రయమున వసుమతీస్థలికి. 2.ఁదద్దయు, దలము. 3.మఱలక యందంద మర్మభోత్తముల. 4. లందు నుదగ్రులై, మగ్నులై యందంద. 5.దగిలి. 6. గాని. 7. కెట్లు. 8. నయపుడు. 9. అని తమలోనఁదారాత్మలఁగుంది – యనిమిషుల్ ఋషులును నాశ్చర్యపడఁగఁ–గనుఁగొని దివిజులు...., అనినచందంబున నర్కవంశజులు – ఘననాగపాశసంకలితులై యున్నఁ– గనుఁ గొని దివిజు...

బన్నుగా మాయావిబంధంబువలనఁ
దన్నుఁదామఱచిన ధరణీశు నపుడు
కనుఁగొని దివిజులు గడు విన్ననైరి;
వనచరోత్తములెల్ల వడి ఖిన్నులైరి.
ఖిన్నుఁడైయున్న సుగ్రీవునకపుడు
సన్నుతమతి విభీషణుఁడిట్టులనియె:
"నిది యేల చింతింప? నెట్టివారలకు
నొదవదే యాపద లొక్కొక్కవేళ?
నినకులేశ్వరులకు నేమయ్యె నిపుడు
ఘననాగపాశముల్ గట్టినంతటనె."
యని పల్కి యతఁడు మాయాదృష్టిఁజూచి
కనియె రావణసుతు గగన మార్గమునఁ.
గని నీరు మంత్రించి కన్నులు దుడిచి
వనజాప్తసుతునకు వలనొప్పఁజూపె.
నా రవిజుండును నా విభీషణుని
చారుమహామంత్రశక్తిచేఁజేసి
యా యింద్రజిత్తుని నప్పుడు గాంచి
యాయతోన్నత[1]మగు నచలంబుఁబెఱికి
యెగసి వ్రేయఁగఁద్రుంచి యింద్రజిత్తుండు
మొ[2]గ దిరిగించె నమ్ములవెల్లి పఱపి.
యినజుండు తిరిగిన నినజుని[3]డాకఁ
గని మున్ను వెఱచు రాక్షసులు మోదింప
నప్పుడు విజయుఁడై యా యింద్రజిత్తు
ముప్పిరిగొనుముదంబునఁదన్నుఁగొలుచు
వారును దానును వడి లంక కరిగి
యా రావణునితోడ [4]నప్పుడిట్లనియెఁ:
"జంపితిఁగపులను సర్పబాణములఁ
గంపింపఁజేసి తిక్ష్వాకువల్లభుల."
నని యొప్పఁజెప్పిన నంతరంగమునఁ
దనయునిచేఁత కెంతయు సంతసించి
రావణుఁడప్పుడు రయమునఁద్రిజట
రావించి యనియె:"ధరాపుత్రి నన్ను
నొల్లదు, రాముని నొడఁగూడు[5]కొనుట
యుల్లంబులో నమ్మియుండుటఁజేసి.
నేఁడింద్రజిత్తుచే నేలకు[6]వచ్చి
పోఁడిమి చెడి రామభూపాలుఁడునికి
సీతఁదోడ్కొనిపోయి చెచ్చెరఁజూపు
మీ తఱిఁబుష్పక మెక్కించి నీవు.
అంత రామునిమీఁద యాసలు దక్కి
చింతింప కిట నన్నుఁజేకొను సీత."

నాగపాశబద్ధులగు రాఘవులఁజూచి సీత శోకించుట

యనవుడు రావణు నానతిఁద్రిజట
దనుజాంగనలుఁదాను ధరణీతనూజ
నెనయఁబుష్పకముపై నెక్కించుకొనుచు
జనుదెంచి సంగరస్థలిఁబడియున్న
కపులను రామలక్ష్మణులను జూపఁ
జపలాక్షియును నట్టిచందంబు సూచి
కన్నీరు ధారలై క్రమ్మనందంద
విన్ననై[7]వగఁబొంది విలపింపఁదొడఁగెఁ:
"గటకటా! రామ! నీ కార్ముకవిద్య
యెటుపాఱె; నీయందె యేర్పడియుండు

1.సానువగునద్రిఁ బె. 2. గిఁ. 3. రాక. 4. ననె నింద్రజిత్తు. 5. కొఱకు-ను. 6.నొఱగి. 7. కడు (ధృతి)దూలి.

హరిహరాదులనైన నదలించు నీదు
శరములశక్తియు సమసెనే నేఁడు?
జామదగ్న్యుని[1]నైన సరకుగాఁగొనవు
ఈ మెయి లావున నీ భువి నీవు!
సకలమునీంద్రులు సర్పముల్ నీకుఁ
బ్రకటితశయ్యగాఁబలుకుచుండుదురు;
అట్టిసర్పంబులే యవనీశ! నిన్నుఁ
గట్టంగఁద్రాళ్లునై కవిసెను నేఁడు!
లాక్షణికులు నన్ను లక్షించి"సకల
లక్షణంబులు మేన లలితంబు లరయ
విలసితరేఖారవిందంబు లంఘ్రి
తలమునఁగలుగుటఁదరలాయతాక్షి!
పట్టాభిషేకంబు పతితోడఁగల్గుఁ;
బుట్టుదు[2]రింపారఁబుత్రులు నీకు;
నైదువవై యుందు."వనుమాటలెల్ల
నాదిత్యకులజ! నేఁడవి బొంకులయ్యె.
"రోలంబకులనీలరుచిశిరోజములు
చాలఁజెన్నారెడు; సన్నంబునడుము;
గది[3]యవొండొంటితోఁగరివంకబొమలు;
కదిసి యున్నవి వజ్రకాంతి దంతములు;
తొగ లింగుకయు లేక తోర[4]ముల్గాక
మిగులవట్రువలునై మించు పెందొడలు
కరములు నిటలంబుఁ[5]గన్నులు[6]మోముఁ
జరణముల్ రుచిరలక్షణసమేతములు;
వరకాంతి నునుపారి[7]వట్రువలగుచు
సరినొప్పు నఖములు సంగతాంగులులు;
ఏచి వృత్తాకృతి నెనసి క్రిక్కిఱిసి
నీచాగ్రమైనది నీ కుచద్వయము;
ఉరుతరస్నిగ్ధంబు లురముఁబార్శ్వములు
గరమొప్పుచున్నది గంభీరనాభి;
కమనీయతర [8]దివ్యకాంతిఁజెన్నొంది
రమణీయమైనది రమణి! నీ మేను.
సౌభాగ్యమున నీకు సరి యెవ్వ!"రనిరి;
నా భాగ్యమిట్లయ్యె నరనాథ! నేఁడు.
"లలన యీ పది[9]యాఱులక్షణంబులును
గలకాంత లత్యంతకల్యాణవతులు."
అని చెప్పునార్యోక్తులవి యెల్లఁదప్పె;
మనుజేశ! నా పుణ్యమహిమగా కిదియుఁ
"గెందామరలభంగిఁ గెంజాయ మెఱసి
యందంబులై యొప్పు నఱచేతులెన్నఁ;
బల్లవారుణకాంతిఁబరగు పాదా[10]గ్ర
పల్లవంబులు సమ[11]స్పర్శంబులరయ;
[12]నడు మొప్పు[13]నెలుఁగొప్పునగు
మొగంబొప్పుఁ
గడునొప్పు నివి కన్యకాలక్షణములు
పరికింప."నని పల్కుపలుకులు దప్పె;
నరనాథ! చూచితే నా నోముఫలము!
ధరణీశ! నను జనస్థానంబునందు
నురువడిఁగొనిపోవునుగ్రదానవునిఁ
బొరిఁబొరి వెద[14]కి నా పోయినజాడ
గరమొప్పఁదెలిసి యా కపిసేనఁగూడి

1.నని. 2. రిరువురు పు. 3. సి యొం, య కొం. 4. ంబులగుచు. 5. గర్ణముల్ మోవి (ముక్కు) 6. చెవులు. 7. వరలు నెన్నడుము. 8.రత్న. 9.యేను. 10. బ్జ. 11. భాగంబు. 12. నడచొప్పు. 13. నెఱువొప్పు. 14. కుచుఁబో.

జలనిధి బంధించి చనుదెంచి పిదపఁ[1]
బొలుపేది గోష్పదంబున[2]మునింగితివె?[3]
యారయ నతిఘోరమగుయామ్యశరము
వారుణబాణంబు వహ్నిసాయకము
నెఱయ బ్రహ్మాస్త్రంబు నెఱిఁబ్రయోగింప
మఱచితివే నేఁడు మనుజలోకేశ!
పగవాఁడు మీ దృష్టిపథమునఁబడినఁ
దెగి నేలఁబడుఁగాక[4]తిరిగి పోఁగలఁడె!
యిది దైవకృతముగా కెల్లచందముల
నెదురంగశక్తులే యెవ్వరు నిన్ను!
మేఘనాదుఁడు మాయ మెఱసి మిమ్మాజి
నీ ఘోరశరముల నిటు గట్టె[5]ననినఁ
గాలంబుఁగడిమిమైఁగడవ నెవ్వరికిఁ
బోలునే తలపోయ భూలోకనాథ!
హా నాథ! హా వీర! హా రామచంద్ర!
యే నాకు శోకింప; నిట నీకు వగవ;
నీకుఁబ్రాణములిచ్చి నిర్మలుండైన
కాకుత్థ్సమణికి లక్ష్మణునకు వగవ;
మనసు గందఁగ నాకు మఱుఁగుచునున్న
[6]జననికి దుఃఖింప; సతతంబు[7]నీకుఁ
జిత్తంబులోపలఁజింతించుచున్న
యత్త కౌసల్యకై యడలెద నధిప!
"యెప్పుడు పదునాలుగేఁడులు చనునొ!
యెప్పుడు వచ్చునో యిట రాముఁ"డనుచు
నీ తెఱంగున నీకు నెదురులు సూచు
నీ తల్లియాశలు[8]నిలిచెనే నేఁడు?"[9]

త్రిజట సీతనూఱడించుట

అని ప్రలాపింపంగ ననియె నా త్రిజట
జనకజ నూరార్చి సదయచిత్తమున:[10]
"రామున కొకకీడు రాదు; నీ[11]కేల
నీ మెయి శోకిం[12]ప నిందీవరాక్షి!
యట్టిదయైన నీ యగచరసేన
యిట్టేల పెద్దయు నేచి వర్తించు?
నదె చూడుమా దేవి! యగచరోత్తములు
పదిలులై నీ విభు బలసియున్నారు.
కాదుపో, యీ పుష్పకంబేల నిలుచు
మేదినీతనయ! యిమ్మేదినిఁబడక!
(విధవల మోవనివిధి దీనియందు
వృథయౌనె నిక్కమై విలసిల్లుఁగాక!)
కాన[13]రామున కొందు గాదు చింతింప;
మానిని! నా మాట మనసున నమ్ము.

---

1. గలయంగలేవైతి కాకుత్స్థతిలక! 2. మున్గి తకట. 3. వెలయ నీ దివ్యాస్త్రవిధు లెందుఁ బోయె? 4. తెగి పోరఁగలఁడె. 5. నేఁడు, ఁగాక – కా. 6. జనకుని, జనకుల. 7. నిన్ను 8. నిండెనే. 9. చెలువొంద నేను నోచిన నోములెల్ల– (ఫలము) – ఫలియించె నేమని పలవింతు విధికి." నని...10. ఎలనాఁగ యీ పాము లీ మూర్తి విడిచి– తొలఁగిపోయెడు నీవు దుఃఖింపవలదు – రామున... 11.వేల. 12. చె దిందీవ. 13. వారల.

లంకేశుఁజంపి యీ లంక[1]సాధించి
పంకజానన! నిన్ను భానువంశజుఁడు
నలిఁదోడుకొనిపోవు; నమ్ము నా మాట.
కలఁగకు[2]మింక నో కల్యాణి! నీవు."
అనవుడు సీత"మాయామస్తకంబు
ననువుగా [3]కిది"యని యాత్మలో[4]నమ్మె
సుందరి త్రిజట యశోకవనంబు
నందుఁగ్రమ్మఱఁదెచ్చి యవనిజ నునిచె.[5]
మనువంశతిలకుండు మదిఁదెలివొంది
తనకుఁజేరువ నున్న తమ్మునిఁజూచి:

రాముఁడు మూర్ఛదేఱి
లక్ష్మణునికై వాపోవుట

"నా తమ్ముఁజూచితే నలినాప్తతనయ!
యా తెఱంగునఁబొంది యిట్లున్నవాఁడు![6]
సీతఁగోల్పడి సీతచెఱ మాన్పలేక
యీతనిఁగోల్పోవు టిటు సంభవించె[7]
సౌమిత్రిఁగోల్పడి జనకజ నాకు
నేమిటి? కిటమీఁద నేల నా బ్రతుకు?
యత్నంబు సేసిన నవనిజఁబోలు
పత్ని[8]నొండొకచోటఁబడయంగవచ్చుఁ
గలరు కాంతలు; సుతుల్ గలరు;బాంధవులుఁ
గలరుగా; కెందును గలరె సోదరులు?
తమ్ముఁడన్ మాత్రమే తలపో[9]సి చూడ;
నిమ్ముల ననుఁగొల్చు నిమ్మహాభుజుఁడు
అరయఁగౌసల్యకు నా సుమిత్రకును
సరియకా వర్తించు సద్భక్తితోడఁ.
దగ లక్ష్మణునికంటె దయతోడ నన్ను
మిగుల మన్నించు సుమిత్ర; నా వలన
వాత్సల్య[10]మెప్పుడు వదల; దా పుత్త్ర
వత్సలయగు తల్లి వగఁబెట్టవలసెఁ.
బురి కయోధ్యకు నేను బోయితినేని
భరతశత్రుఘ్నులు భ్రాతృవత్సలులు:
"ఎట చిక్కె లక్ష్మణుం? డేలరాఁ."డనిన
నట యేమి చెప్పుదు[11]నకట! తమ్ములకు?
వనటమై నే నొంటి వచ్చుట చూచి:
"మనములు గలఁగెడు మాకు నో తనయ;
సౌమిత్రితో నేల చనుదేర" వనిన
నేమని యుత్తరంబిత్తుఁదల్లులకు?
నేమని యూరార్తు నీ మోముతోడ?
నేమని యటపోదు నీ మేనితోడఁ?
బ్రాలేయశైలంబు పగిలిన, నినుఁడు
నేలఁగూలిన, నీరు నిశ్చలంబైన,
వనధు లింకిన, గాలి వర్తింపకున్న,
ననలంబు కడుఁజల్లనైయున్న నైన
నా మాట గడవఁడు; నాకు నప్రియము
లే మాటలును నాడఁడెన్నఁడు నీతఁ;

1.శో. 2.నేఁడెల్లి. 3.ఁబోలని. 4. నమ్మి–తన మదిలోపలఁదలఁకు (గు) చుఁజింత–మునుఁగు చునున్న యా ముద్దియ నపుడు–సుందరి. 5. నంత నప్పుడు కపులార్తులై మిగులఁ–జింత నొందుచుఁ దముఁజేరి శోకింప – మను. 6. ఆతత సౌఖ్యంబులన్నియు మఱచి. 7. నీతని సరితమ్ముఁడెచ్చోట గలఁడు. 8. యొం...బడయఁజొప్పడదె? 9.య భక్తి. 10.మెంతయు. 11. ననుఁగుఁ ద.

డితని చిత్తంబు నాయెడ నొక్క చంద;
మితనిఁబోలెడి తమ్ముఁడెందైనఁగలఁడె?
యితఁడు నా ప్రాణంబు; లితఁడు నా బంధుఁ
డితని నొక్కనిఁబుచ్చి యే నొంటినుండ;
నితఁడెందుఁబోయిన నే నందుఁబోదు;
నితనితోడిదె లోక; మీ లోకమెల్లఁ.
జనుదెంచె నా తోడ సౌమిత్రినాఁడు;
చనియెద[1]నే నేఁడు సౌమిత్రి[2]వెనుక.
హితబుద్ధిఁగార్యంబు లెడపక సేసి
[3]తతులవిక్రమశాలి; వవి నాకు[4]ఁదక్కెఁ
దరుచరాధిప! వాలితనయుఁదోడ్కొనుచు
గిరిచరసేనతోఁగిష్కింధ కరుగు;
మే లక్ష్మణునివెన్క నేఁగినపిదపఁ
బౌలస్త్యజుఁడు మిమ్ము బాధింపఁగలఁడు
జయశాలి యగుచున్న సౌమిత్రి లేని
జయము నా కంధునిచంద్రోదయంబు.
మద్భక్తుఁడై పూని మారుతపుత్రుఁ
డద్భుతకార్యంబు లవి పెక్కు సేసె;
జలనిధి లంఘించి జనకజఁగాంచి
కలనఁబెక్కండ్రురాక్షసుల నిర్జించె.
నీ యంగదుండును నీ సుషేణుండు
ధీయుతులైన యీ ద్వివిదమైందులును
నీ గవయుండును నీ గవాక్షుండు
నీ గజుండును [5]శక్తి నెనయు నీలుండు
మెఱయు సంపాతియు మేటి కేసరియు
మఱియుఁదక్కిన వీరమర్కటోత్తములు
నా కొఱకై వచ్చి నలినాప్తతనయ!
చేకొని లావులు సేసి రందఱును.[6]
నిక్కాల మిక్కడ నిబ్బంగి మమ్ముఁ
ద్రెక్కొన్నవిధి దాటఁదీర దెవ్వరికి?
రణభూమిఁబలువుర రాక్షసపతులఁ
దృణలీలఁ బొలియించి తీవ్రబాణములఁ
బగతుచే నిబ్బంగిఁబడి లోచనములు
మొగిచియు భూ రజంబున బ్రుంగినాఁడు!
వరతల్పమున నుండువాఁడు నేఁడకట,
శరతల్పమున రణస్థలి నున్నవాఁడు.
సంకీర్ణరవికుల జలధిపొం గడఁచి
క్రుంకెనే లక్ష్మణకువలయప్రియుఁడు."

విభీషణాంగదులు వానరులకు ధైర్యము గొల్పుట.

అనుచు విలాపింప నఖిల వానరులు
మనముల శోకాబ్ధిమగ్నులై.రంత
ననికిఁగ్రమ్మఱవచ్చె నా మేఘనాదుఁ
డను బుద్ధి దూరస్థులైన వానరులు
ఘనతరాంజనశైలకల్పుఁడై యున్న
తనుఁజూచి వెరవ గదాపాణి యగుచు
సైన్యమధ్యంబునఁజరియించు కపుల
దైన్యంబుఁబాపుచుఁదగ విభీషణుఁడు
ఏతెంచి రవిసూతి నీక్షించి పలికె:
"నీ తెఱంగునఁమీకు నేల శోకింపఁ?

1.నేఁడు నా. 2. తోడ. 3. రతిభక్తివనచరు లవి. 4. నెక్కె. 5.భక్తి నెసగు. 6. నీచభావము నొంది నేనున్నఁజూచి – యీ చందమున దుఃఖమీఁదుచున్నారు– ఇ.

గైకొని యిది యుద్ధకాలంబు గాని
శోకింప వేళయే సుగ్రీవ, మనకు?
దుర్నివారోర్మిబంధురమైన జలధిఁ
గర్ణధారుఁడు లేని కలము చందమున
మన సైన్యమున్నది; మన కింక వేగ
ననికి నుద్యోగించు టదియె కార్యంబు."
అన విని యంగదుఁడా విభీషణునిఁ
గనుఁగొని: "నీ మాట గడునుత్తమంబు;
నరనాథతనయులు నాగపాశమ్ము
లురువడిఁబెనఁగొన నుర్విపై నొఱగి
బాణక్షతంబుల బలువిడి వెడలు
శోణితంబుల బ్రుంగి సోలియున్నార.
లీ దాశరథుల మీ రేమఱకుండుఁ;
డాదిత్యుఁడుదయాద్రి కరు[1]దేకమున్న
యేను రాక్షసకోటినెల్ల నిర్జించి
జానకిఁదెచ్చెద జననాథు కడకు;
హనుమంతుఁడాదిగా నఖిలవానరులఁ
గొని కవాటములతోఁగోటలతోడఁ
దోరణశ్రేణులతోఁగూడ లంకఁ
దోరంపుఁబిడికిళ్లఁదుమురు సేసెదను;
విస్మయంబుగ బంధువితతితోఁగూడ
భస్మంబు సేసెదఁబంక్తికంఠరుని;
నా విక్రమంబును నా భుజాబలము
భూవరువలన నా పూనుభక్తియును
దెల్లంబుసేయుదుఁ దెగువతో నెల్లి
యెల్ల భూతంబులు నీక్షింపనిమ్ము.
మలయజ కేయూరమహితానుభూతిఁ
బలుమాఱుఁగన్న నా బాహుదండమ్ము
లనవరతంబును నధికదర్పమునఁ
దనరుచున్నవి రఘూత్తముకార్యమునకు;
రావణు నిర్జించి రఘువీరుఁడలర
నీ విభీషణు లంక నెలమి నిల్పెదను;
గాదేని నాజి రాక్షసునిచేఁజచ్చి
పోదును సౌమిత్రిపోయినత్రోవ."
నన విని సుగ్రీవుఁడంగదుఁజూచి:
"తనయ! నీ వింక నీ దశరథాత్మజులఁ
గొనిపొమ్ము కిష్కింధకును వేగ;మేనుఁ
జని యింద్రజిత్తుని సకలరాక్షసుల
రావణు నిర్జించి రఘురాముదేవి
నే విధంబుననైన నేఁదెత్తు వేగ."
ననిన సుగ్రీవుని నా రామవిభునిఁ
గనుఁగొని ఖిన్నులై కపులు భీతిల్లి
మునుకొని శోకాబ్ధి మునుఁగ సుషేణుఁ
డనువాఁడు వలికె నయ్యందఱఁజూచి:
"యీ నాగపాశంబు[2]లెల్లఁబాయుటకు
వానరేశ్వరులార! వలను సెప్పెదను:
దొల్లి దేవాసురోద్ధురసంగరమున
నెల్లదేవతలకు నివి గట్టియున్న
దేవత లప్పుడు దివ్యౌషధముల
చే వాని బాధఁబాసిరి కట్లువీడి.
యా యౌషధము లిప్పుడమృతాబ్ధి కవలఁ
బాయకున్నవి ద్రోణపర్వతస్థలిని.
హనుమంతుఁబుచ్చుఁడీ యాతఁడు వోయి
కొనివచ్చు; మీ రిట కుందంగ వలవ."

1. దెంచునంత, నే. 2. లిపుడు వా, లెలమి.

నారదాగమనము

దనునంత సూర్యసహస్ర సంకాశుఁ
డన నొప్పి కృష్ణమృగాజినం బమర,
మెఱుఁగులు గల శుభ్రమేఘంబుఁబోలె
నెఱయుపింగళజటానిచయంబు వెలుఁగఁ,
బొనర నుదుట నూర్ధ్వపుండ్రంబు వెట్టి,
తనరంగఁగౌపీనదండముల్ దాల్చి,
రమణమై నొప్పునారాయణమంత్ర
మమలమై తనవీణయందొప్ప మ్రోయఁ,
దనతోడి యోగీంద్రతతి నాకసమున
నునిచి, చిత్తంబున నుల్లాస మొదవఁ,
బరమ యోగీంద్రుండు పరతత్త్వవేది
పరమపావనమూర్తి పరమవైష్ణవుఁడు
నారదుఁ డా రామనరనాథుఁగాన
గారవంబున వచ్చి కరములు మొగిచి
వలగొని యా రామవసుమతీశునకుఁ
దలకొన్న భక్తితోఁదగ విన్నవించె:
"దేవ! నిన్ బ్రహ్మాది దేవతలెల్ల
నా వార్ధిమధ్యంబునం దొప్పఁగాంచి
రావణబాధాపరంపరల్ సెప్పఁ
గా విని వారిపైఁగరుణించి నీవు
వారిఁబ్రోచుటకు రావణునిఁద్రుంచుటకు
ధారుణిఁబుట్టితి దశరథేశునకు.
నటుగాన నీ విటు లలమటఁబొంద
నిట తగునయ్య? మహీపాలవర్య!
నీ నామ మాత్మలో నిలిపినంతటనె
భూనాథ! యజ్ఞానములు పొంద[1]వనిన
నీకు నజ్ఞాన[2]ంబునెపమైనఁ గలదె?
చేకొని నిను నీవు చింతింతుగాక!
నారాయణుఁడవు; పూర్ణజ్ఞాన నిధివి;
చారుకౌస్తుభరత్న సహితవక్షుఁడవు;
ననిశంబు లక్ష్మికి నాటపట్టయిన
ఘనతరాంగంబులు గలుగు దేవుఁడవు;
నాదిదేవుఁడవు; సర్వాంతరాత్ముఁడవు;
వేదవేద్యుండవు; విశ్వరూపుఁడవుఁ;
దలఁ[3]చు యోగీశ్వరధ్యానంబులందు
నలువొందు సచ్చిదానందరూపుఁడవు.
ధరణి యంఘ్రులు; వియత్తలము మస్తకము;
పరపైననిటలంబు పద్మాసనుండు;
కన్నులు చంద్రుండుఁగమలమిత్రుండు;
నున్నతంబగుచున్న యూర్పు మారుతము;
వదనంబు శిఖి; ప్రణవంబు
వెలసిన హృదయంబు; వీనులు దిశలు;
మహనీయధర్మంబు మనసు; దేవతలు
బహుజయస్థితిగల్గు బాహుసమృద్ధి;
గొనకొన్న బ్రహ్మాండకోటులు గుక్షి;
తనరారు తొడలు మిత్రావరుణులును;
నశ్వులు నొగిజాను లాత్మలోఁజూడ;
విశ్వంబు నీ రోమవితతి చింతింప.

---

1. వెఱచు. 2.మే నెపమునఁగలదు? 3. ప.

నిదె చూడుమా [1]దేవ! యెల్లదేవతలుఁ
గదిసి కిన్నరయక్షగంధర్వ[2]వరులు
నాదిగా వచ్చి జయంబు నీ[3]కొఱకు
మేదినీశ్వర! కోరి మింట నున్నార.
లకలంక మతివి గ మ్మజ్ఞాన ముడిగి;
సకలరాక్షసులను సమయింపు వేగ.
వారక నరులైనవారు సంసార
పారంబుఁజేరు నుపాయంబు లేక
[4]బాళి నా శాపాశబద్ధులైరేని
నీ లీల[5]యని నటియించుట కాక
నీవేల యీ సర్పనిచయంబుచేత
భావింపఁగాఁగట్టుపడుదు శ్రీరామ!
నీ వాదిమూర్తివి; నీ మూర్తిఁదలఁపు.
నీ వాహనంబైన నీ కేతువైన
గరుడుండు వచ్చిన గరుడనిచేత
నురగపాశములెల్ల నూడు నీక్షణమె."
యని చెప్పి దీవించి యా నారదుండు
చనియెఁ గ్రమ్మఱ సుధాసాగరంబునకు.

వైనతేయాగమనముచే రాఘవులు నాగపాశవిముక్తులగుట

నా నారదుఁడు సెప్పినట్లు రాఘవుఁడు
తా నాదిహరి యౌట తలపోసి చూచి
తెలిసి ధీరుని వైనతేయునిఁదలఁచెఁ.
దలఁచిన నప్పుడు తలఁపు[6]లోఁగూ[7]డ
నారూఢమగు నమృతాబ్ధియుత్తరపుఁ
దీరంబునందుండి దిగ్గన నెగసి
యూ[8]ది మెట్టిన పాదయుగముచే బయలు
[9]పాదైన ధరణిలోపలి శేషుఁడులుకఁ;
గడుఁబెద్దయైన ఱెక్కలగాలి మిన్ను
సుడివడి రిక్కలు[10]సురియలై తూల;
నా మ్రోఁతపెల్లున నఖిలలోకములు
[11]నామ్రేడితమగు భయంబున స్రుక్క;
నెఱకలు విద్రిచిన నెగసినధూళి
నెఱసి చీకట్లుగా నిఖిలంబుఁగప్పఁ;
జనుదెంచునురువడి శైలంబు లురుల;
[12]వననిధుల్ పిండితవారులై కలఁగఁ;
బదివేలసూర్యులప్రభయెల్లఁ గూర్చి
మెదిపి చేసిన క్రియ మెయి ప్రకాశింప;
మెఱుఁగుఱెక్కలతోడి మేరువో యనఁగఁ
బఱతెంచె గరుడఁడంబరవీథిఁబేర్చి.
పఱతెంచుటయు నాగపాశంబులెల్ల
వెఱచి యా నృపతుల విడిచి[13] పెల్లుఱికె
నది యట్టిదయకాదె: యతనిఁజింతింప
వదలుబంధంబు లెవ్వారికినైనఁ;
దనుఁదాను జింతించి తనదు బంధములు
చనఁద్రోవ రాముండు సాలఁడే తలఁప!
నినసుతుఁడాదిగా నెల్లవానరులు
విన విస్మయంబని వెఱఁగంది చూడ

1.వీరె. 2.పతులు, మునులు. 3.దెసకు. 4. బారయా, భారసా....నీ రీతి యని. 5.న. 6.తోఁ 7.డి-యా. 8. నిఁ 9.గానంగ...లోఁగల, పాదైన. 10.సొరుగులై. 1.. నామగ్నులై చేతనము దక్కి స్రుక్క. 12.వనధుల నీరెల్ల వండలై. 13.పెల్లరిగె.

వైనతేయుండును వలగొని వచ్చి
యా నర[1]పతులకు నందందమ్రొక్కి
మెఱుఁగారుఱెక్కల మేనులు దుడిచి
నెఱిఁగరంబులు మోడ్చి నిలిచి యిట్లనియెఁ:
"బాసె మీ[2]కీ నాగపాశబంధములు;
వాసవాంతకుని రావణుఁద్రుంచివైచి
ధరణిజఁగొని యయోధ్యకు నేఁగు వేగ.
ధరణీశ యసురుల దండించునపుడు
మాయలు వెద్ద; యేమఱక వర్తింపు.
మే యుపాయంబుల నిఁక మోసపోకు.
మని ప్రదక్షిణముగా నరిగి యా నృపుల
వినుతించి దీవించి వెసఁగౌఁగిలించి
మ్రొక్కి యా యమృతసముద్రంబుకడకు
గ్రక్కున గమనించెఁగశ్యపాత్మజుఁడు.
పాముల కట్లెల్లఁ బాయుటఁజేసి
రామలక్ష్మణులును రాగిల్లి. రపుడు
వనచరు లా రామవల్లభునెదుర
ననురాగరసమున నందంద తేలి
తనరుచు సింహనాదములు సేయుచును
వినువీథిఁదోఁకలు విసరి యాడుచును
గురువులువారుచుఁగునిసి యాడుచును
నురువడి[3]ఁబాఱుచు నుబ్బి నవ్వుచును
[4]ఘాటించి శైలవృక్షములెత్తి లంక
[5]కోట లువ్వెత్తుగాఁ[6]గొనఁదలంచుచును
మిగిలిన వారి యామిక్కిలిరభస
మగలించె లంకఁ; బెల్లగలించె నభము.
నంత సూర్యోదయం బగుటయుఁజరుల
నంతయు నరయ దశాస్యుండు వనిచెఁ.
బనిచిన నక్కోటపై నుండి వారు
కనిరి సుగ్రీవుండు కదిసియుండఁగను
సవినయుఁడై విభీషణుఁడు గొల్వఁగను
బ్రవిమలమతిఁగపిబలము సేవింపఁ
బోరికి సేనలఁబురికొల్పుకొనుచుఁ
జారువిశృంఖలసమదేభయుగము
గతి నున్న రామలక్ష్మణుల నిక్ష్వాకు
పతుల బంధంబులఁబాసినవారిఁ.
గని విన్నవై వారు గ్రమ్మఱఁబోయి
దనుజేశుతో నా విధంబెఱిఁగింప
విని ఖిన్నుఁడై కడు వెఱఁగంది యపుడు
తన మంత్రివరులతో దశకంఠుఁడనియెఁ
"బన్నగపాశముల్ పాయంగ మగుడఁ
గన్న యా రామలక్ష్మణులచే నింకఁ
జెడఁగల దీ లంక సిద్ధంబుగాఁగఁ,
బడయవచ్చునె?నాగపాశంబు లూడ?
జయ మెక్కడిది నాకు? సమరంబు[7]లోన
రయమునఁజెడుఁగాక రాక్షస[8]లక్ష్మి!
గరుడఁడువచ్చెనో కాక, లేకున్న
నురగపాశము లెట్టు లూడు వారలకు?
గరుడండు ననుగెల్చెఁ[9]గాక లేకున్న
నరు లెంతవారు? వానరు లెంతవారు?'

1.నాథున కందంద. 2.కిట. 3. నెగయుచు. 4. ఘాటంబు. 5. గోటెలు గెత్తుగా. 6. గొట్టఁ జూచుచును. 7.సేయ. 8.కులము. 9. గాకున్న నాకు, గాక నన్ గెలువ.

ధూమ్రాక్షుని యుద్ధము

ననుచు మత్తేభరవానుకారముగ
ఘనమైన నిట్టూర్పు గ్రమ్మధూమ్రాక్షుఁ
బనిచె"నగ్గలమైన బలమును గొనుచుఁ
జను వేగ రామలక్ష్మణులపై."ననుచుఁ
బనిచిన నా దైత్యపతికి మ్రొక్కుచును
ననికెత్తి ధూమ్రాక్షుఁడప్పుడు వెడలె.
వాని బలంబు వెల్వడఁజొచ్చె నపుడు
నానా విధంబుల నలుగడలందు.
వృకసింహముఖముల వెలసినయట్టి
ప్రకటితస్ఫూర్తి తురంగంబు లొప్పఁ
బటపటార్భటిఁజెవుల్ పగులించునట్టి
పటురవంబుల దిశాపటలంబు నద్రువ
వడి భయంకరము దివ్యంబైన దీప్తి
యదర ధూమ్రాక్షుని యరద మొప్పారె.
భేరులు శంఖముల్ పృథుమృదం[1]గములు
భూరి ఘోషణము లద్భుతముగా మ్రోయ
దురమున కటువచ్చుధూమ్రాక్షునకును
బరువడిఁదోచె నొప్పని శకునములు;
నలి నార్చి ముందఱ నడచురాక్షసులు
నిలిచి యెంతయు భీతి నిశ్చేష్టులైరి.
[2]అయ్యును నిలువక యగ్గలికంబు
కయ్యంబుమీఁదను గలిగి యార్చుచును
వచ్చి ధూమ్రాక్షుండు వారిధివోలె
నచ్చెరువైయున్న యగచరసేనఁ
దాఁకిన యసురులఁదరుచరేశ్వరులు
దాఁకిరి మిన్నులు దాఁక నార్చుచును.[3]
దానవావలి యడిదంబుల వ్రేయ,
వానరావలి వ్రేయు వారి వృక్షముల;
దానవేశ్వరులు కుంతంబులఁబొడువ,
వానరుల్ పొడుతురు వడిఁబిడికిళ్ల;
దానవుల్ హరులఁబంతంబునఁద్రోల,
వానరుల్ వానిని వ్రత్తురు గోళ్ల;
దాన[4]వోత్తములు రథంబులు వఱప,
వానరుల్ వానిని వ్రయ్యఁద్రొక్కుదురు;
దానవుల్ మదగజతతుల డీ కొలుప,
వానరుల్ వాని నుర్వరఁగూర్తు రలుక.[5]
నివ్విధంబునఁబేర్చి యిరువాగుఁబోర
నవ్వనచరవీరు లసురులఁగిట్టి
యంతకాకృతిఁగాళ్ల నలమి మదోగ్ర
దంతుల నేలతోఁదాటించి చంపి
వానిఁజేకొని కడువడి వ్రేసి దాసి
దానవానీకంబు [6]దర్పంబుమాపి
యసమునఁగడు నొగ లలమి యందంద
వెసఁద్రిప్పి రథములు విఱుగఁదాటించి
వానినె కొని కడు వడి వ్రేసి వ్రేసి
దానవానీకంబు ధరమీఁదఁ గూల్చి

1. గాది. 2. అయ్యెడ వెఱవక. 3.నంగదాదులకును నసురుల కపుడు– సంగర మతిఘోర సంకులం బయ్యె – దానవావలి... 4.వుల్ రథము లుదగ్రతఁబ. 5. దానవుల్ పరశువుధార వ్రచ్చుటయు – వానరుల్ పైఁబడ వైతురు ఱాళ్ల – నివ్విధంబున... 6. తనువులు నొంచి.

[1]కడకాళ్ల నొడిసి ప్రక్కలమీఁదఁబట్టి
పుడమి బెట్టుగ నశ్వముల వ్రేసి చంపి
వానిన కొని కడువడి వ్రేసి వ్రేసి
దానవానీకంబు తనువులు సదిపి
[2]యెదిరి కాల్బలముల యెమ్ములన్నియును
[3]బ్రిదులంగఁదన్నియుఁబీనుఁగుల్ సేసి
వానిన కొని కడువడి వ్రేసి వ్రేసి
దానవానీకంబుఁదలముగాఁగెడపి
మఱియుఁగ్రందుగఁజొచ్చి మహితదంష్ట్రికలఁ
గఱకు రాక్షసకోటిఁగఱచి చెండాడి
చాఁచినవారి యస్త్రంబులు విఱిచి
మోఁచేతులను వారి మోములు వొడిచి
పడఁద్రోచి చేతుల బలిమిగా నదిమి
మెడలును గాళ్లును మిడుకంగఁబట్టి
మోఁకాళ్ల నూఁది యిమ్ముల దైత్యవరుల
వీఁకఁగోలెమ్ములు విఱుగంగఁ[4]జేసి
కడువడి నిడుదతోఁకలు దగిలించి
యుడుగక మెడలకు నురులు గావించి
యఱిముఱిఁబరవశులై గ్రుడ్లు వెలికి
నుఱికి బెట్టుగఁజావ నొగి బిగియించి
పెల్లుగాఁ బీనుఁగుపెంటలు సేయ
మల్లడిగొని త్రెళ్లె మహిమీఁద నప్పు
డివి తల లివి కన్ను లివి వదనంబు
లివి చెక్కులివి ముక్కు లివి కంధరమ్ము
లివి బాము లివి మేను లివి జఘనంబు
లివి యూరు లివి జాను లివి చరణములు
నని యేరుపడకుండ నసురవర్గములు.
నెనడును మజ్జంబు నెత్తురు మెదడు
నెఱచియుఁబ్రేవులు నెమ్ములుఁదోలుఁ
బుఱియలతోఁబెనుఁబ్రోవులై యుండె.
నప్పుడు ధూమ్రాక్షుఁడా కపిసేనఁ
జప్పరింపుచుఁదాఁకి చతురత మెఱయఁ
దలలు వ్రయ్యలుగ ముద్గరముల వ్రేసి
చలము దీపింపఁ బ్రాసంబులఁబొడిచి
పరిఘంబులను భిండిపాలశూలములఁ
గరవాలముల మహోగ్రతఁబెంపు సూపఁ
గడు నొచ్చి నెత్తురుల్ గ్రక్కుచుఁబడిరి
కడిమికిఁ బెడఁబాసి కపులు పెక్కండ్రు.
తక్కటిక్రోఁతు లుదగ్రత దక్కి
దిక్కులు వఱచిరి ధృతి పెంపు దూలి.
పఱచినఁగోపించి పర్వతం బొకటి
యఱిముఱిఁగొని వైచె హనుమంతుఁడలిగి.
వైచిన గదగొని వారించి యప్పు
డా చావునకుఁ దప్పి యసుర దాటుటయు
నది దానవాధము నరదంబుమీఁదఁ
జదరంబుగా వచ్చి చదియంగఁబడియె.
నంతటఁబోవక యనిలతనూజుఁ
డెంతయుఁ గడఁకతో నేపు దీపించి
యలుకతో జముఁడు బ్రహ్మాండంబు వగుల
బలువిడి నుగ్గాడుపగిదిఁగోపించి
తరుశైలపాషాణతతుల రాక్షసుల
శిరములు నుగ్గాడి సింహవిక్రముఁడు

1.కెడపి కాళ్లొడిసి పక్కెరలతోఁ. 2. యెసగఁగా. 3. నుసుముగాఁదన్ని పీనుఁగులు గాఁజే. 4.బొడిచి.

నడరి వాండ్రను దోలి యగశృంగ మొకటి
తొడిఁబడఁగైకొని ధూమ్రాక్షుమీఁదఁ
గడఁగి యేతేరంగ గదగొని యతఁడు
మడియు మంచును హనుమంతు మస్తకము
వ్రేసిన ధూమ్రాక్షువీఁకయు లావు
నీసును శౌర్యంబు నింత గైకొనక
హనుమంతుఁడుగ్రత నఱచేత నున్న
ఘనతరశైలశృంగంబెత్తి యార్చి
యేచి యద్దానవు నేపెల్లఁ దూల
వైచినఁదల రెండువ్రయ్యలై కూలె.
నప్పుడు గొంద వజ్రాహతిఁగూలు
చప్పుడు దోచెను జగములనెల్ల.
నటు వాఁడు మృతుఁడౌట హతశేషులైన
కుటిలదైత్యులు గాలికొడుకున కులికి
భూచక్ర మదరంగఁ బొరిఁబొరి మగుడి
చూచుచు వెస లంక సొచ్చిరి పాఱి.

అకంపనుని యుద్ధము

యంత రావణుఁడు ధూమ్రాక్షుండు వడుట
యంతరంగము నెరియంగఁ జేయుటయుఁ
గలన దేవతలకుఁగంపింప కునికి
గలిగిన వాని నకంపనాహ్వయుని
దివ్యాస్త్రశస్త్రప్రదీప్తులవాని
దివ్యరథోపరిస్థితి నొప్పువాని
బడిబడి నాజికిఁబడవాళ్లఁబనిచి
వెడలించె బహుబలవితతితోఁగూడ.
మొనసి కాలాంబుదమూర్తియైవాఁడు
తనరి భూషణదీప్తధామంబు లదర
మణిదీధితుల సూర్యమండలంబగుచుఁ
బ్రణుతింపఁగాంచనరథముపై నెక్కి
'యిదె వచ్చె నాజికి నితఁ.'డని చెప్పు
చదురునఁగేతువు చదలఁబెల్లడరఁ
గుటిలరాక్షసవీర ఘోషనిస్వాణ
పటహభేరీభూరిభాంకృతుల్ సెలఁగ
వితతంబుగా లంక వెడలంగఁదోన
చతురంగబలము లసంఖ్యమై వెడల
నగచరసేనయు నార్చుచుఁదాఁకె
గగనంబువగుల రాక్షససేనతోడ.
నుభయసైన్యంబులు నుగ్రతఁబేర్చి
రభసంబుతోఁదాఁకి రణ మొనరింప
నెగసిన కెంధూళి యెల్ల దిక్కులను
గగనభూభాగముల్ గప్ప నాలోనఁ
జీకటి మిగులఁబేర్చిన చందమయ్యె
నా కపిసేనకు నసురసేనకును.[1]
నప్పుడు తమ తమ యడియాలములను
దప్పక రణముఁగొందఱు సేయువారు;
పలుకులసన్నలఁబరులని యెఱిఁగి
తలకొని పేర్చి కొందఱు పోరువారు;
వారు వీరనక యెవ్వరినైనఁదాఁకి
దారుణాకృతిని గొందఱు పోరువారు.
తరుచరావలి వైచు తరులును గిరులు
నురుదైత్యు లడరించు నుగ్రశస్త్రములు

1. గురుతరదుర్వారఘోరమై పేర్చి – పొరిఁబొరి యుద్ధంబు పొలుపొంద నయ్యె.

బెరసి నల్దెసలకుఁబెల్లుగాఁబఱచి
పొరిఁబొరి జలచరంబులభంగి నొంద
మానైన ధూళితమఃపటలంబు
మానితాంభోనిధిమాడ్కిఁగావించె.
నప్పుడు నుభయసైన్యంబులయందు
నుప్పొంగుతనువుల నురులు రక్తమున
ధరణీపరాగంబు దక్కె నా దైత్య
తరుచరపతులు యుద్ధము వేడ్కఁజేయ.[1]
నా వానరులయుద్ధ మగ్గలంబైనఁ
బావకాకృతి నకపంనుఁడు గోపించి
నారి సారించి యున్నతసత్త్వుఁడనియె
సారథితోడ నుత్సాహంబు మిగుల:
"మ్రాఁకులఁగొండల మర్కటసేన
వీఁకతో రాక్షసవితతి[2]నిర్జించె;
నా దిక్కునకుఁదేరు నరయంగఁబఱపు
మా దర్పమున వేగ."ననుడు నా క్షణమె
వాఁడును బఱపిన వాఁడు నగ్గలిక
వాఁడిమిఁదాఁకి యవ్వనచరసేన
బెడిదంపుశరములఁబె ల్లేయుటయును
జెడి వలీముఖులు నిశ్చేష్టితు[3]లయ్యు
హనుమంతుఁడడరిన నతనితోఁగూడ
దనుజసైన్యంబులఁదాఁకిరి బెట్టు.
అప్పుడు మేరునగాకృతి నున్న
యప్పవనజుమీఁద నయ్యకంపనుఁడు
[4]వీరరసస్ఫూర్తి వెల్లువదొట్ట
ఘోరంపుటార్పు నిర్ఘోషమై పరగఁ
గడుఁబెల్లుగా లయకాలమేఘంబు
వడువున నురుశరవర్షంబు గురియ
నవి గణింపక యట్టహాసంబు సేసి
పవననందనుఁడంతఁబ్రళయకాలాగ్ని
రుద్రుని[5]కైవడి రూక్షకటాక్ష
రౌద్రరసంబు ఘోరంబుగా నిగుడ
విగతభయుండునై వేళ్లతోఁగూడ
నగలించి పెఱికి మహాశైల మెత్తి
వైచెను నముచిపై వజ్రి వజ్రంబు
వైచినచందాన వారణ లేక.
దానవుం డర్ధచంద్రప్రదరమున
దాని నుగ్గాడ నుద్ధతశక్తి మెఱసి
మానితంబగు సత్త్వమహిమ దీపింపఁ
గా నగ్నికణములు గన్నులఁదొరుగఁ
జని వేగ వేఱొక్క శైలంబు వెఱికి
కొనివచ్చి యఱిముఱిఁగ్రూరుఁడై యార్చి
కడుబెట్టిదముగ రాక్షసుమీఁద వైవ
వడిగొని తుమురుగా వాఁడది ద్రుంచె.
దానికి మారుతతనయుండు గినిసి
వే నగంబునుబోని వృక్షంబుఁబెఱికి
యడుగులబెట్టన నవని గంపింప
మిడుఁగురుగములు గ్రమ్మెడుకన్ను లొప్ప

1. ఁగ్రందైన సందడికయ్యంబులోన-నందంద చలమొప్ప నని సేయుచుండ- నా వానరుల...
2.మర్దించె, నొప్పించి - రా దైత్యులలర రయంబునఁదోలు- మా దర్ప మేర్పడ మన రథంబనుడు- వాఁడును. 3.లయిరి. 4. దనరంగ విలు గుణధ్వనిచేసి యార్చి- గొనకొని సాయకకోటు లేయుటయు- నవిగణింపక... 5. పగిది నారూఢ.

మసలక తక్కినమ్రాకుఁలు విఱుగ
విసరి యాడుచు దైత్యవితతిపైఁ[1]గవిసి
రథికులఁజంపి రాక్షసులఁగీటణఁచి
రథరథ్యములను ధరాస్థలిఁగెడపి
కొమ్ములు నెమ్ములుఁగుంభస్థలంబు
లమ్మీఁదిజోదులు నంకుశంబులును
[2]బొరిఁబొరి గంటలు భూషణంబులును
జరణ[3]ంబులును గూడ సామజప్రతతి
[4]నడపరగా వ్రేసి యందుఁగొన్నింటిఁ
బొడిపొడిగా వ్రేసి పుడమిపైఁగలపి
తుమురుగా రౌతులతోను గుఱ్ఱముల
సమయించి కాల్పురఁజదియంగ మోఁది
యంతకాకృతిఁబేర్చుహనుమంతు[5]మీఁద
నంతరంగమునఁగోపావిష్టుఁడగుచు
వాటంబుగా దైత్యవరుఁడుచ్చిపాఱ
నాటించి యొక పదునాల్గుబాణములఁ
గరమునఁగల యశ్వకర్ణవృక్షమును
మురియలు గావించి మురియుచు నార్చె
నప్పుడు నెత్తురు లడర నశోక
మొప్పఁబూచినక్రియ నొప్పి యా[6]వేళ
హనుమంతుఁడొక వృక్ష[7]మవలీలఁబెఱికి
తనర నకంపను తల వ్రేయుటయును
బొరిఁబొరిఁబగిలిన పునుకలతోడ
నరభోజనుండు ప్రాణంబులు విడిచె
లోకంబు లగలఁబెల్లునఁ గొండగూలు
నాకృతి బెట్టుగా నవనిపైఁగూలి.
వాఁడుగూలిన నంత వానరోత్తము[8]ల
వాఁడిమి కోర్వక వాఁడు దమ్మె[9]దుర
దనుజులు గనుకనిఁదల లోలి వీడఁ
జని లంక సొచ్చిరి సంభ్రమించుచును;
నగచరేశ్వరులును హనుమంతుకడిమిఁ
బొగడిరి తమమనంబుల మెచ్చిమెచ్చి.
పరులచే నని నకంపనుఁడు సచ్చుటయుఁ
బరితాపమునఁబొంది పంక్తికంధరుఁడు:
"మనుజులఁగపులను మరణమొందించి
చనుదెమ్ము నీ బలశౌర్యముల్ మెఱసి."

మహాకాయుని యుద్ధము

యని మహాకాయుని నప్పుడు పనిచెఁ.
బనిచిన వాఁడును బనిపూని యపుడు
రమణీయతర మయూరధ్వజంబొప్ప
నమితమణిప్రభ లఖిలంబు నిండఁ
బనుగొన్న శస్త్రాస్త్రపంక్తులు మెఱయ
ఘనపిశాచా[10]నన గార్దభప్రతతి
పూనిన యరదంబుఁబొలుపార నెక్కి
నానాస్త్రశస్త్ర సన్నద్ధసైన్యములు
నడవంగ నిస్సాణనాదంబు లెసగ
నడియాలమైన తూర్యంబులు మొరయఁ
దనరిన దక్షిణద్వారంబు నందు
వినుతవిక్రమశాలి వెడలె వేగమున.

1.గినిసి. 2. మురియంగ. 3.ముల్ వెసఁబట్టి. 4. దడఁబడఁ... తఱిమి. 5. ఁజూచి –య. 6.లోన. 7. మగలించి పేర్చి. 8. ని. 9.గువ. 10. స్యయుగ్యసహస్రకంబు.

నప్పుడు గురిసెఁబై నస్థులవాన;
సొప్పడఁబిడుగులు సోనలై పడియె;
గొడగులుఁబడగలుఁగూలెఁ; గూలుటయు
నడరి మహాకాయుఁడవి[1]యుఁగైకొనక
కడిమి వానరసేనఁగదిసి తాఁకుటయుఁ
బుడమి సలింప నప్పుడు వలీముఖులుఁ
దరుశైలవితతులు తఱచుగా మీఁదఁ
గురియుచుఁదాఁకిరి క్రూరదానవుల.

వానర రాక్షసుల భీకరసమరము

నప్పుడు దానవు లా సేనమీఁద
నుప్పొంగు బీరంబు లొప్పుచు[2]నుండఁ
దడఁబడఁగా నరదంబులు వఱపి
కడువేగమునఁగరిఘటల డీకొలిపి
తురగదళంబులఁదోలియు నుగ్ర
తరముగా ముంచి పదాతిఁద్రోచియును
గరవాలములఁద్రుంచి గదల నొప్పించి
సురియల నాటించి శూలాలఁ[3]జించి
పరిఘల విదళించి ప్రాసాల నొంచి
శరపరంపర లేసి చక్రముల్ [4]వైచి
పట్టిసంబుల గ్రుచ్చి పరశుల వ్రచ్చి
కిట్టి ముద్గరములఁగినిసి దండించి
మిగిలినఁ, గపులును మేటిరక్కసుల
నగపాదపముల వానల ముంచి. రంత
నా రభసంబున నవనీపరాగ
మా రవి మండలం బంతయుఁగప్పె.
నారజఃపటలంబునం దిరువాగుఁ
బోరుచో నొండొరుఁబొడగానరాక
తరువులుఁగొండలుఁదఱచు మ్రోయుచును
దెరలంగ మీఁద నేతెంచు చక్కటికి
నురువడి నేయుదు రుగ్రదానవులు
శరపరంపర లాకసంబునఁగప్పఁ.
బరగ శస్త్రంబులుఁబట్టిసంబులును
శరములుఁదోమరచయముఁబ్రాసములు
వడి మ్రోయుచును మీఁద వచ్చు చక్కటికి
విడుతురు తరుశైలవితతులు గపులు.
నంతఁబోవక చెవులందును ధూళి
యెంతయు[5]ఁగప్పిన నిరువాగువారు
మ్రోయుచక్కటికి నిమ్ముల విక్రమంబు
సేయునేర్పులు దక్కఁజేయుచు నపుడు
కపి వీఁడు నాక, రాక్షసుఁడు వీఁడనక
చపలత్వమునఁబెల్లు చంపుదు రేచి.
యటువోరఁదనువుల నడరు రక్తంబు
పటునదులయి రజఃపటలంబు నడఁపఁ
దిమిరంబు వాసియు దీప్త[6]తేజమున
నమరులు వెఱఁగంద నని సేయునపుడు
వెస దైత్యులకుఁగాక విఱిగి యా కపులు
కసి మసియై కనుకనిఁబాఱుటయును
గని యంగదుఁడు పల్కెఁ;"గపివీరులార!
కనుకని నిటు పాఱఁగా నేల యేను
గలుగంగ."నని వారిఁగ్రమ్మఱ ననికిఁ
దలకొనఁజేసి యుత్సాహంబుతోడ

1. యెల్లఁగొనక. 2.నంత. 3.బొడిచి. 4. మీటి. 5. నిండిన. 6.శౌర్య.

నొక మహాపర్వత మురువడి నెత్తి
యకలంకుఁడై రాక్షసావళిమీఁద
నడవ నాతనితోడ నలి నార్చి యార్చి
నడచిరి వానరనాయకు లేచి.
యంగదుండును బేర్చి యసురులఁగిట్టి
యంగదఁదరుపర్వతాదులు వైచి
పెడచేతఁబడఁద్రోచి పిడికిళ్లఁబొడిచి
యడరి ముంజేతుల నంగముల్ మోఁది
మోఁచేతఁబగులంగ మొగములు సదిపి
పూఁచి శస్త్రాస్త్రముల్ పొడిపొడిసేయఁ
గఱకురాక్షసులు నంగదునకుఁగాక
విఱిగి [1]మహోదధి వివశులై తూలి

అంగదుఁడు మహాకాయుని మడియించుట

నలుగడఁబాఱ నున్నతశక్తి వారి
"వలవ దోహో" యని వారణ సేసి
ఖ్యాతిమించిన మహాకాయుని మంత్రు
లాతతమతి రుధిరాశనుండనఁగ
వాలెడువాఁడును వజ్రనాభుండుఁ
గాలదంష్ట్రుండును గాలకల్పుండు
మఱి వపాశుఁడు శతమాయుండు ధూమ్ర
డఱిమురి[2]దుర్ధరుండనువాఁడుఁ గడఁగి
యట్టహాసము సేసి యగచరసేనఁ
గిట్టి నొప్పింప వీక్షించి పృథుండుఁ
బనసుండు, మేఘపుష్పకుఁడు, గవాక్షుఁ
డును ఋషభుఁడు,గజుఁడును,గ్రోధనుండు
శతబలి, తారుండు సబలులై వారి
నతులితగతిఁదాఁకి యని సేయునపుడు
రుధిరాశనుండంత రోషంబుతోడ
నధికబాణములు గవాక్షుపై నేయ
వేగంబె పర్వతవృక్షంబు లెత్తి
యా గవాక్షుఁడు రుధిరాశను వైచె.
వైచిన నడుమనె వాని నన్నిటిని
నేచి చూర్ణంబుగా నేసి గవాక్షుఁ
బడనేసె; మూర్ఛచేఁబడిన గవాక్షుఁ
బొడగని తారుఁడప్పుడు కలుషించి[3]
ఘనమైన సాలవృక్షంబెత్తి వైచె
ననువంద రుధిరాశునరదంబుమీఁద.
నా రుధిరాశుండు నమ్మహీరుహము
బోరన నడుమనె పొడిపొడి సేసి
పదిబాణములఁదారుబడనేసి మించి
కదిసి చలంబునఁగపిసేనఁగిట్టి
కడు నుగ్రుఁడయి లయకాలంబునాఁడు
మిడు[4]క లోకములెల్ల మ్రింగునంతకుని
యాకృతిఁగైకొని యా సేనతోడ
భీకరవృత్తితోఁబేర్చుచు నుండె.
నప్పుడొక్కింత గవాక్షతారులును
దెప్పిరి కనువిచ్చి తెలియంగఁజూచి
యంతలో గదగొని యదరి గవాక్షుఁ
డంతకాకృతి రుధిరాశను తలయు

1. హాహాకార. 2. దుర్దముం. 3. పెడపెడ నార్చుచు బెడిదంబు మిగులఁ – గడు నుగ్రరణబల కౌశలంబమర – ఘనమైన... 4.కు.

వ్రేసిన నసురయు విక్ర[1]తాంగుఁడగుచు
బా[2]సెఁబ్రాణములకుఁ;బడియె[3]ఁదత్తనువు.
నని వజ్రనాభుఁడుదగ్రుఁడై పృథునిఁ
గనుఁగొని పెల్లేసె ఘనసాయకములఁ;
బృథివీధరము వైచెఁ బృథుఁడప్పు;డతఁడు
ప్రథితంబుగా నేసెఁ బది వ్రయ్యలుగను;
బృథుఁడును రోషసం[4]భృతుఁడునై వాని
రథముపై కెంతయురయమున దాటి
విల్లు ఖండములు గావించి గుఱ్ఱముల
డొల్లించి రథము బెట్టుగ నుగ్గుసేసి
యనయంబుఁగోపించి యవ్వజ్రనాభు
ఘనశక్తి వలకేలఁగడకాళ్లు వట్టి
వెసఁద్రిప్పి నేలతో వ్రేసి రోషమున
నసువులఁబెడఁబాపి యా పృథుఁడార్చె.
బరువడి ఋషభునిపైఁగాలదంష్ట్రుఁ
డురు[5]శక్తిఁగొలిపె మహోద్ధత దంతి.
నటు మీఁదఁ జనుదెంచునగ్గజంబునకు
నిటునటు తొలఁగక ఋషభుండు నెగసి
వేగంబ తన పదద్వితయ మొక్కటిగ
లాగించి కుంభస్థలంబుఁదన్నుటయు
మదకరి ఘీంకృతి మానక నిగుడ
నది యొక వింటిపట్టరిగె వెన్కకును.
మఱియును ఋషభుండు మానక మీఁదఁ
దఱిమి యయ్యేనుఁగుదంతంబు వెఱికి
బాగొప్ప వ్రేసి యప్పటుకరిఁజంపి
లాగును వేగంబు లావును మెఱసి
[6]కాలదంష్ట్రునిఁగిట్టి కా లొగిఁబట్టి
కేలిమై ధర వ్రేసి గీటడఁగించె
నసురసైన్యంబు హాహాకార మొంద;
నసమునఁగపిసేన యార్చె నందంద.
కాలకల్పుఁడు నగ్నికల్పబాణముల
పాలు గావించె నప్పనసునిఁగిట్టి;
పనసుండు నరదంబుపైకి లంఘించి
మును బెట్టుగా నశ్వములఁజదియించి
సారథిఁబడఁదన్ని సత్త్వమేపార
నా రథంబెల్ల నుగ్గయి రాలఁగొట్టి
పిడికిట గళసంధి బెట్టుగాఁగిట్టి
పొడిచె నక్కాలకల్పుఁడు దన్నుకొనఁగఁ
బొడిచిన వాఁడు నప్పుడు పండ్లు దుల్లి
[7]దొడదొడ[8]నోర నెత్తురుఁగ్రక్కుకొనుచు
మిడుకుచు గ్రుడ్డులు మిడుకఁబ్రాణములు
విడిచె రాక్షసులెల్ల విస్మయమంద.
బలి[9]యుఁడై కపుల వపాశుండు గిట్టి
చలమున[10]నేచి జర్జరితులఁజేయ
వానిపైఁబాషాణవర్షంబు గురిసె
జానుగా గజుఁడాకసంబెల్ల నింద.
నా వపాశుఁడు వానినన్నింటి నడుమఁ
గావించెఁదునియలుగా నంపగములఁ;
గావించి మఱియును గజు నురుమాడఁ
బావకాభములైన బాణంబు లేదు.

1.తాన్యుఁ. 2.సిప్రా. 3.ధరిత్రి. 4. స్ఫీతుఁడై. 5.వడి. 6.దానిన కొని కాలదంష్ట్రునిఁజంపి – వాని దేహము రణోర్విని‌ఁగూలవైచె – నసుర.... 7.తొడిఁబడ. 8.నేల. 9.మిమైఁ గ. 10. నేసి.

నేసి వెండియుఁగిట్టి యిరువదేనింట
నేసి నూఱింట మే నేసె[1]ఁదూ[2]రంగ.
గజుఁడు నయ్యమ్ములఁగడునొచ్చి వాని
నిజరథంబంతయు నెళనెళ విఱుగ
గరుడనివిధమునఁగడువేగ[3] దాటి
కరి గోపురాగ్ర ముగ్రతఁద్రోచుకరణి
నా వపాశుని తల యట్టకుఁబాసి
పో వైచె నప్పుడు భూమిపైఁబడఁగ.
రోషించి యపుడు ధూమ్రుఁడు[4]దుర్ధరుండు
భీషణాస్త్రముల నొప్పించి వానరులఁ
దఱిమినఁగినుకఁగ్రోధన మేఘపుష్ప
లుఱక రథంబుల కుఱికి వారలను
గరతలంబుల మస్తకంబులఁజఱచి
దురమునఁగెడపి రద్భుతశక్తి మెఱసి.
యటు వారు హతులైన నసురు లందంద
పటురయంబునఁజెడి పాఱిరి భీతి.
నసురులు వాఱుట యప్పుడు చూచి
మసలక వడి శతమాయుండు [5]వేర్చి
[6]కవిసినచోఁబరిఘ మ్ముద్ధరించి
జవమొప్ప ఋషభుండు శతబలి పనసుఁ
డలుక గవాక్ష[7]నలాంగదుల్ గూడి
చలమున నటుతాఁకి సంరంభ మెసగఁ
గడఁగి వృక్షంబుల ఘనశైలములను
[8]మడవక యా శతమాయుపై వైవ
శర తోమర ప్రాస చక్ర గదాసి
వరశస్త్రచయముల వర్షంబు గురిసి
వడి శతమాయుండు వనచరేశ్వరుల
బెడిదంబుగా నొంచి పేర్చి పెల్లార్చె.
వానిచే నటు నొచ్చి వానరాధిపులు
మానక రోషసమగ్రులై కవిసి
యదరి గవాక్షుండు హయములఁజంపెఁ;
గడఁగి ఖండించె నంగదుఁడు పతాకఁ;
బఱియలుగాఁద్రొక్కెఁబనసుండు రథము
నుఱుముగా ఋషభుండు నొంచె సారథిని
నలనొప్ప నలుఁడు శస్త్రాస్త్రముల్ విఱిచె
జలమునఁబిడికిట శతబలి వొడిచెఁ.
బిడికిటిపోటునఁబిమ్మిటిగొనక
కదులఘుత్వంబున గరుడండువోలెఁ
బటు[9]సత్త్వమున [10]వాలుఁబలకయుఁగొనుచుఁ
జటుల వేగంబున శతమాయుఁడెగయ
బరవసంబున వాలుఁబడియున్న బ్రద్ద
పరియును గొని శతబలియుఁదో నెగసె
నెగసి భేరుండంబు లెడ రెండు గవిసి
యొగిబోరు తెఱఁగున నురువడి మిగుల
వ్రేయుచుఁదిరుగుచు వెసఁదప్పికొనుచుఁ
బాయుచు డాయుచుఁ బాటవంబొప్పఁ
గెరలుచుఁదెరలుచుఁగ్రిందుమీఁదగుచుఁ
బొరిఁబొరి నాకసంబునఁబోరుతఱిని

1.నేయుటయు. 2.లం. 3. ఁదాఁకి. 4.దుర్దముండు. 5.గవిసెఁ- గ. 6. కవిసినఁ జేఁ బరిఘం బమరించి (కవిసిచే (న) పరిఘయు గదయు నమర్చి) కవిసెనా (సియా) తనిమీఁద గజుఁడెదిరించి (చె). 7. నీలాం. 8. మడపక. 9. ఖడ్గమును. 10. పెద్దపరిఘంబు.

శతమాయుఁడడిదంబు జళిపించి పూన్చి
శతబలి విపులవక్షము వ్రేయుటయును
సరభసుండై యప్పు శతబలి బ్రద్ద
పరి దప్ప నొడ్డి కృపాణోగ్రధారఁ
జలమునఁదెగవ్రేసె శతమాయుతొడలు
తలక్రిందుగా వాఁడు ధరమీఁదఁబడఁగ
నవిసె దైత్యుని తల యంతంతఁజెదరి
యవనిపై గిరిశృంగ మవియుచందమున
శతమాయుఁ[1]డప్పుడు చచ్చినఁగపులు
శతబలితోడ నచ్చట నార్చుటయును
ధరణి మిన్నును గుణధ్వని బీటలెగయ
నరద మత్యుగ్రరయంబునఁబఱపి
యంగద నపుడు మహానాదుఁ[2]డార్చి
యంగదుమేను మూఁడమ్ముల గ్రుచ్చి
మఱియును వెసనేయ మర్కటేశ్వరుఁడు
వఱలుకోపంబున వానిపైఁగిట్టి
యోజనాయతగిరి యొకటి రథంబు
పై జవంబున వైవఁబడకుండ వాఁడు
నడుమనె గదవైచి నగమెల్లఁబొడిగ
వడిఁద్రుంపఁగోపించి వాలినందనుఁడు
నతనిరథంబున కవలీల దాటి
చతురసత్త్వోన్నతిఁజాపంబుఁద్రుంచి
పట్టి రథంబుపైఁబడవైచి రొమ్ము
మెట్టి గ్రుడ్డులు వడి మిడికి రోఁజఁగను
మెడ నుల్చి త్రెంచి క్రమ్మిననెత్తురొలుకఁ
బుడమిపై[3]వైచె నప్పుడు వాని శిరముఁ.
దమ్ముఁడు సావ నుద్దండ[4]శోకమున
నెమ్ములు వగులంగ నేచి యార్చుచును
మఱియును గనలుచు మహనీయరథము
మెఱయంగ నలుగడ మెఱుఁగులు వారఁ
గదలించి యమ్మహాకాయుఁ డుద్వృత్తి
మదమున సింహంబు మలయుచందమున
గుదులు గ్రుచ్చినమాడ్కిఁగ్రూరబాణముల
నెదిరి ధారుణిఁగూలనేసె వానరుల.
వనచరవీరులు వానికిఁగాక
హనుమంతు మఱుఁగున కందఱుఁజనిరి
సారథిఁజూచి: "యీ చక్కటి మనల
వారక మార్కొనువారలు లేరు;
బోరన రాముపైఁబోనిమ్ము తేరు
నేరుపు వాటించి నీ."వన్న వాఁడుఁ
గడఁగి[5]యశ్వముల పగ్గములు వదల్చి
వడి[6]నదల్పఁగను తీవ్రంబునఁ[7]గదల
నా క్రూరతకుఁగాక యగచరుల్ పఱవ:
"నో క్రోఁతులార! మీ కులుక నేమిటికి?
శివునిచాపముఁద్రుంచి సీతఁజేకొన్న
యవనీశుపైఁగాని యాజి నే నలుగఁ.
బరశురాముని భంగపఱచినయట్టి
నరనాయకుఁడుగాని నా యీడు గాఁడు.
ఆజిలో ఖరుని నుక్కడఁచినయట్టి
రాజుమీఁదనె కాని రాదు నా యమ్ము.

1.డమ్మెయిఁజ. 2.డేచి. 3. వైచియుఁబూని డా చేతఁ-గడునల్కతో వెంద్రుకలు చుట్టి పట్టి-వడిఁద్రిప్పి లంకలో వైచె నా శిరము- తమ్ముడు... 4.కోపమున. 5.సింహముల. 6.ఁగ. 7.గదియ.

ధృతి నమ్ముతుద కబ్ధిఁ దెచ్చినయట్టి
పతితోడఁగాని యే బవరంబు సేయఁ.
ద్రిజగంబులందును దీపించునట్టి
రజతాద్రియెత్తిన రావణుసుతుఁడఁ;
దుది నింక నింద్రజిత్తునకుఁదమ్ముండ;
నిదె మహాకాయుండ నేతెంచినాఁడ."
ననుచుఁజెప్పుచునుండ నంగదుండపుడు
ఘనమైనకడిమితోఁగలుషించి పలికె:
"నోరి! మహాకాయ! యుడుగక రజ్జు
లీ రణస్థలమున నేల ప్రేలెదవు?
మీ తండ్రి గిరి యెత్తి మెఱసె; మా తండ్రి
మీ తండ్రిఁదోఁక[1] నిమ్మెయిఁగట్టి యెత్తె
నీకు నాకును[2]దగు నిష్ఠుర రణము;
కాకుత్థ్స[3] నిధియేల? కపివీరు లేల?"
యని మ్రాఁకు గొనిమీఁద నడరింప నతని
తనువు నిండఁగఁగప్పె దారుణాస్త్రముల
గదిసి వెండియు మహాకాయుఁడంగదుని
గదగొని వ్రేసె నుత్కటకోపుఁడగుచు.
వ్రేసిన నెంతయు వివశుఁడై పడియె.
నా సమయంబున నతఁడు మూర్ఛిల్లఁ
గుతలంబు వగుల నెక్కొన దైత్యులార్చి
రతఁడు మూర్ఛిల్లిన నగచరపతులు
కలసి యందఱు మహాకాయుపైఁగవిసి
శిలలు భూరుహములుఁజెచ్చెఱ వైవ
నవి యెల్లఁదనదు బాణావలిచేత
నవలీలఁదునిమి గవాక్షునిఁబదిటఁ
బృథుని నైదిట[4]నూటఁబృథుసత్త్వు గజునిఁ
బ్రథితంబుగా శతబలి ముప్పదింట
నెనుబది యమ్ముల ఋషభునిఁగినుకఁ
బనసుని డెబ్బది పటుసాయకముల
మెఱసి క్రోధనుని నమ్మేఘపుష్పకుని
నఱువదింటను నూట నదరంటనేసి
యిటు వానరుల నతఁడే పడఁగింప;
నట మూర్ఛనొందిన యంగదుఁడపుడు
తెలిసి మోమునఁగ్రమ్ముదెంచురక్తంబుఁ
బలుమాఱుఁగరములఁబాయఁద్రోయుచును
నుదరుచు నప్పు డయో[5]మయంబైన
గదయెత్తుకొని మహాకాయుని రథము
పయికి లంఘించి యుద్భటశక్తితోడ
జయశీలుఁడై వాని సారథిఁజంపి,
వెస విల్లుఁబెళ్లన విఱుగంగఁగొట్టి,
యసమున హయముల నన్నింటిఁజంపి
తలవ్రేసె; వ్రేసిన దైత్యపుంగవుని
తలబొమిడిక మూడి ధరణిపైఁబడియె.
నా మహాకాయుండు నరదంబు డిగ్గి
భీమగదాదండభీషణుండగుచు
నంగదునంగంబు నదరంట నేసె;
నంగదుండును వ్రేయ నతఁడు దప్పించి
యంగదుమస్తక[6]ంబలుకతో మఱియుఁ
బొంగి గదాదండమున డాసి వ్రేసె.
నా ఘాతమున నెత్తు రదరిననైన
రాఘవుబంటు శౌర్యంబింత సెడక

1.నెమ్మెయి. 2.గాక. 3.పతి(కులు)యే (డే) ల కలవీరు. 4.మూఁట. 5.ముఖం. 6.మతఁడు రోషమున.

గద పుచ్చుకొని మహాకాయుని వ్రేసె
నుదురు భగ్నముగాఁగ నుతశక్తి మెఱసి
యెదిరినఁదమ తండ్రి నీతని తండ్రి
విదితంబుగాఁబట్టి వేమాఱుఁదొల్లి
మున్నీటిలోపల ముంచుట దలఁచి
[1]మున్నిటిపగకునై ముంచెనో యనఁగ
నసమేది దనుజుఁడా యంగదుఁ[2]గిట్టి
వెసఁబేర్చి నెత్తురువెల్లిలో ముంచె;
ముం[3]చె రావణుఁబట్టి మున్నబ్ధి వాలి
ముంచినగతి వాని ముంచెరక్తమున.
నిటు మహాకాయుండు నింద్రుమన్మఁడును
బటుగతిఁబోరుచోఁ బరగురక్తముల
జే[4]వుఱుటేఱులఁ జెలువైన గిరుల
[5]భావంబు చేకొని భాస్వరులైరి.
గదయును గదయు నుగ్రంబుగాఁదాఁకి
చిదురుపలగుటయుఁజెచ్చెఱవారు
[6]బలుఁడును నిర్జరపతియును దొల్లి
కలసి పెనంగినకైవడి దోప
బలుధూళి[7]యిద్దఱ పదహతి నెగయఁ
దలపడి మల్లయుద్ధము సేయుచోటఁ
జతురతమై'వనచరవీరుఁ డీతఁ;
డితఁడు రాక్షసుఁ.'డని యెఱుఁగంగరాక
కీలుబొమ్మలు పోరు[8]క్రియలను దోచి
వాలిసుగ్రీవుల వడువు[9]నఁబోర
నాదటఁగపులెల్ల నంగదుఁజూచి:
"యీ దుష్టరాక్షసు నేల పాలార్చ?
వాలినందనుఁడవు; వాలికైవడిని
వాలినవాఁడవు వరభుజశక్తి;
వాలిదుందుభియును వడిఁబోరుచోట
వాలి దుందుభి నింతవడి నిల్వనీఁడు;
వేవేగ చంపు మీ విబుధకంటకుని
నీ విక్రమక్రమనిపుణత మెఱసి."
యని జయశబ్దంబు లడరింప నతఁడు
దనుజుని తల ముష్టిఁదాటించె బెట్టు.
పిడికిటిపోటున బిట్టుగాఁదిరిగి
పడియె నా దైత్యుండు బల మఱి నేలఁ.
బడియున్న రాక్షసపతి రొమ్ము ద్రొక్కి
మెడ నుల్చి తలఁద్రెంచి[10]మీఁదికి వైచి
యంగదుఁడార్చె; నయ్యంగదుఁజూచి
[11]యంగద నార్చి రయ్యగచరపతులు.
విచ్చి దానవులును వెస నేఁగి లంకఁ
జొచ్చియు వారిధిఁజొచ్చియు నాల్గు
దెసలకుఁబాఱియు దీనతఁబొంద
నసమున నుతియించి రంగదుఁగపులు;
నుతియించి సీతామనోనాథుకడకు
నతనిఁదోడ్కొనిపోయి యత్తెఱంగెల్ల
వినుపింప రఘుపతి విని సంతసమున
ఘనముగా నుప్పొంగి కౌఁగిటఁజేర్చి

1. మున్నిట్టివగకునై. 2. బట్టి. 3. చి. 4. గు. 5. బాగున నెంతయు. 6. బలియును. 7. యందంద. 8. క్రియలును దోప క్రిందు మీఁదగుచు, క్రియయునై తోచె. 9. నై తోచె. 10. మింటికి. 11. పొంగుచు దానవపుంగవు లార్చ, నంగదు... నంగదు నూరార్చి రగచర...

కరుణాకటాక్ష మంగదుమీఁద నునిచి
సరస[1]ంపు మందహాసంబున నొప్పె.
హతశేషులగు రాక్షసావళి చెప్ప
గతపడ్డ యమ్మహాకాయునిఁదలఁచి
విన్నై తలవాంచి వెఱఁగంది కుంది
కన్నీరు నించి రాక్షసకులాధీశుఁ
డంతఃపురంబున కరిగి యా రాత్రి
చింతించుచును నిద్ర సెందకయుండె.
మఱునాఁడు పెక్కుసామంతులు గొలువ
మెఱుఁగారునరదంబు మీఁదికి వచ్చి
యరిగి పెంపారిన[2]యలవరి నెక్కి
పరపైన తన కోట పరికించి చూచి
చూచి పాళెంబులు శోధించి మీఁద
నేచిన పయికాపులిడఁబంచి యప్పు
డా రావణుండు ప్రహస్తుతో ననియెఁ.
"బేరెక్కి యెందు నభేద్య మీ కోట;
యెట్టిశాత్రవులకు నెన్నఁడు డాయు
నట్టిది గా; దిప్పు డగచరప్రతతి
వచ్చి[3] భేదించి దుర్వారమై యునికి
యచ్చెరువైనది; యదియునుఁగాక
శ్రీరాముభుజబలశ్రీ యెల్లచోట
నారూఢతరము ప్రహస్త! కావునను
నీవొండె, నదిగాక యేనొండె, రణము
గావింప నా కుంభకర్ణుండు నొండెఁ
దగువార;[4]మిందు నిద్రారతి దనకు
మిగిలి[5] నా తమ్ముఁడు[6] మేల్కొనఁడయ్యె.
బోయెదవో; యేను బోదునే."యనిన
నా యసురేంద్రున కతఁడిట్టులనియెఁ.:
"బోయెద నిదె నాదు భుజబలంబెల్ల
నా యమరులు మెచ్చ నరులఁద్రుంచెదను.
డాసి భూతప్రేతడాకినీ గణము
[7]లాసక్తితో నెత్తు రాని మోదింప
నటు సూడు మాజిఁబ్రహస్తుండు కపుల
నిటు సేయునే యన[8]నేపు సూపెదను.
'బోరికిఁజను;'మన్న బుద్ధులు సెప్ప
నారయఁబాఁడిగా; దైనను వినుము
దనుజేశ!యొకమాట; 'తగ'[9]దంటి;నింక
విను వినకుండు; వివేకించి చూడు;
దానికిఁగాదన దనుజేశ మున్ను
మానైన బుద్ధులు మంత్రులు సెప్ప
వినవైతి; వింకనైన విను; సీత రామ
జనపాలునకు నిమ్ము; సమరంబు వలవ."

ప్రహస్తుని యుద్ధము

దనుచు రావణునిఁబ్రహస్తుండు వీడు
కొనివచ్చి తాఁదనకోలలవారిఁ
బనిచి యప్పుడు నాల్గుబలము[10]ల వారిఁ
[11]దనుఁగూర్చుకొని మహోద్దండ భావమున
ఘనమైన కపివరాంగంబుల గాలి
తన మీఁద వీచునంతకు మ్రోయుచున్న

1. సల్లాపసంభరితుఁడై యుండె. 2. యా మేడ యెక్కి, యాళ్వరి. 3. వెండించి, వేది. 4.మిపుడు. 5. న యాతండు. 6. మేలుకొనండు. 7.లాసవంబున (బని). 8.నింత వేర్చె. 9.దనకిం (కదియు). 10. లువేగ, తోడ. 11.దనరఁగూర్చుక.

కొమ[1]రున [2]జలద నిర్ఘోషంబుదాని
నమరంగ విహగేంద్రులనఁగపు లెగసి
తక్కక ద్రుంచునంతకుఁగ్రాలుచున్న
చక్కనియురగ ధ్వజస్ఫూర్తిదాని
మణిగణ కింకిణీ మహనీయభూరి
రణన[3]ంబు గల్గిన రథ మప్పుడెక్కి
పెక్కుతూర్యముల గంభీరరావముల
దిక్కులు ఘూర్ణిల్ల, దివి యొడ్డగిల్లఁ,
జుక్కలు డుల్ల, వసుంధర యెల్ల
వ్రక్కలు వాఱఁ బూర్వద్వారమునను
గాలాంతకుఁడుఁబోలెఁ గడఁగి యిబ్భంగి
నాలంబు సేయఁబ్రహస్తుండు వెడలె.
నప్పు డా దైత్యుల యార్పులు, నతని
యొప్పారఁబేర్చిన యుగ్రమూర్తియును
నక్కజంబగుటయు నా విభీషణుని
కక్కడఁజూపి రామావనీశ్వరుఁడు:
"తేజంబు బలమును [4]దీప్తి శౌర్యంబు
రాజిల్లుచున్న యా రాక్షసేశ్వరుని
పేరేమి? సాహసస్ఫీతుఁడై కపుల
పై రాక చెప్పఁజూపఁగఁ జోద్యమయ్యె."
ననుడు విభీషణుండర్కవంశునకు
ననియె:"దేవా! యితఁ డా రావణునకుఁ
గలిగిన సైన్య సంఘంబులకెల్ల
దలవాయి; యీతని దళమందులోన
మూఁడవపా లగు; మూఁడులోకముల
వాఁడి [5]మగంటిమి వాలినవాఁడు;
వరబలాఢ్యుండు; రావణుమాతులుండు;
హరవిక్రముండు; ప్రహస్తుఁడన్వాఁడు.
ఖండేందుధరు చెలికాని సామంతు
భండనంబున మాణిభద్రుని నోర్చెఁ.
దపనకులేశ యీ దైత్యునితోడఁ
గపినాథులకు [6]లెస్స కయ్యంబు గలుగు."
నని చెప్పుచుండంగ నగచరులెల్ల
దనుజు[7]లకెదురుగాఁదరు గిరులెత్తి
యార్చుచు వచ్చిన నసుర [8]సైన్యములు
నార్చుచు మార్కొని యని సేయునపుడు
ప్రళయకాలాగ్నికి బాడబాగ్నికిని
గలుషతఁదలపాటు గలుగదు గాని,
పొడిపొడిగా మిన్ను భువియు నొండొంటి
గడుబెట్టు దాఁకుట గలుగదు గాని,
మొనసి యా బ్రహ్మాండములు దమలోన
ఘనముగాఁదాఁకుట గలుగదు గాని,
కలిగిన నిబ్భంగిఁగపిదైత్యనాథు
లులుకక పోరాడు టుపమింపవచ్చుఁ.
బావకనిభ బాణపంక్తులు దైత్యు
లా వనచరులపై నార్చుచు నేయ
నందు వెండియుఁగొంద ఱసిగదా ప్రాస
సందీప్త ముసలోగ్రచక్రముల్ వైవఁ
దరుచరబలములు దరులును గిరులు
నురల దైత్యులమీఁద నురువడి వైవ
ధరమీఁద దుల్లెడు తలలును వ్రయ్యు
నురములు నుఱుమైన యురుకంధరములుఁ

1.రారు. 2.జలధి. 3. మేపారెడు రథ మొప్పనె. 4.దీప్త. 5. వీరుండు రావణుమాతులుండు-ఖండేందు. 6.బలు. 7. ని. 8.వర్గ.

దొరిగెడు ప్రేవులుఁ దునియు ఫాలములు
మురిసిన యెమ్ములు ముంచురక్తములు
జెదరిన మెదడు విచ్ఛిన్నంబులైన
పదములు మిట్టెడు బాహుదండములు
ముడిఁగి ముద్దలభంగి మురియుపీనుగులు
నడిమికిఁదెగిన యున్నత దేహములును
ద్రెళ్లెడు మేనులుఁదిరిగెడు గ్రుడ్లుఁ
బెల్లుగా నెంతయు భీకరంబయ్యెఁ.
దలఁకక సంగరస్థలమునఁబోరి
కలఁగొనఁబడిన రాక్షసులును గపులుఁ
గలఁగి యంతటఁబోక కలుషించి మించి
చల మగ్గలించి యుత్సాహంబు మెఱసి
బెడిదంబుగా దైత్యబృందంబు మీఁద
నడచి రప్పుడుఁగపినాయకోత్తములు:
ద్వివిదుండు వైచెఁబృథ్వీధరశిఖర
మవిరళశక్తి నరాంతకుమీఁద;
నకలంకుఁడై కుంభహనుఁ బడవైచె
నొక వటంబునఁ దారుఁడుగ్రవేగమున;
వడిఁబెద్దగిరి జాంబవంతుఁ డుద్ధతిని
నడరించి మించె మహానదు మీఁద;
భూరిభూజంబునఁబొరిఁ గూల నేసె
ఘోరంబుగా దుర్ముఖుఁడు సమున్నతుని
వానరనాథుల వాటులచేత
దానవుల్ నలువురు ధరఁద్రెళ్లుటయును
దన ప్రధానులచావుఁ[1]దప్పక చూచి
యనయంబు నలిగి ప్రహస్తుండు గపుల
నొకటఁబదుంద్రను నొకట[2]నిర్వదుర
నొకట[3] ముప్పదురను నొకట [4]నల్వదుర
రథచిత్రగతు లొప్ప రయమునఁబేర్చి
పృథివిపైఁ గూల్చినఁ బేర్చి వానరులు
ద్రుమశైలములఁబ్రహస్తుని సేనలెల్లఁ
జమరినగతి నుండఁజంపిరి కడఁగి.
యప్పుడు వెల్లువలై పాఱఁజొచ్చెఁ
జొప్పడ మిన్నంది శోణితనదులు.
నందులోపలనుండి యసురులుఁగపులు
నందంద యనిసేసి రార్చుచుఁబేర్చి.
యా యగ్గలిక చూచి యఖిలదేవతలు
వేయువిధంబుల వినుతించి రప్పు.
డా ప్రహస్తుండు కాలాంతకాకారుఁ
డై ప్రతిలేక సొంపారి యా వేళఁ
గరములుఁబదములు ఖండించివైచి
యురములు నిటలంబు లుచ్చిపో నేసి
తలలును బాహులు ధరమీఁదఁ గూల్చి
తలఁగక యెమ్ములు దంతముల్ రాల్చి
మురియలుగాఁజక్రములఁద్రుంచి త్రుంచి
పొరిఁబొరి నంకుశంబులఁజించి చించి
కడు నుగ్రముగఁబరిఘలఁగొట్టి కొట్టి
ముడివడ ఘనపాశములఁగట్టి కట్టి
లలిమీఱఁ బరశువులను వ్రచ్చి వ్రచ్చి
పొలుపార బలుశూలములఁగ్రుచ్చి క్రుచ్చి
మునుమిడి పట్టిసంబులఁ జిమ్మి చిమ్మి
గొనకొని కడిమి శక్తులఁగ్రుమ్మి క్రుమ్మి

1. ఁదద్దయుఁజూ. 2. నేఁబంద్ర, నూర్వురను. 3. ఁబదార్వుర. 4. నూర్వురను.

పలలంబు మెదడుఁ గుప్పలు సేసి చేసి
సొలవక యంపరాసులు వోసి పోసి
పటు భూతకోటికి బలి యిచ్చి యిచ్చి
పటపట దిక్కులు పగుల నార్చుచును
సమదవిక్రమకళా[1] సంపదఁబేర్చి
యమితుఁడై మెఱసి ప్రహస్తుఁడే పొందె

నీలుఁడు ప్రహస్తుని మడియించుట

నా కపిసైన్యంబు లణఁగుట చూచి
భూకంపముగ మహాద్భుతవృత్తి[2]నడచెఁ
బెరిగి యుద్భటరణాభీలుండు నీలుఁ
డురుతరాహంకారహుంకారుఁడగుచు;
ధీరుఁడై యపుడు ధాత్రీజంబుఁబెఱికి
యా రాక్షసుని తేరి కవలీల నుఱికి
యఱిమి సారథి నొంచి హయములఁద్రుంచి
యుఱక యా విల్లు మహోగ్రుఁడై విఱువ
ముసలంబుఁగొని యార్చి ముదమొప్ప నప్పు
డసమున రథముఁబ్రహస్తుండు డిగ్గి
నీలుని ముందఱ నిలిచె నెదిర్చి;
నీలుండు నెదిరించె నిర్జింతు ననుచు;
నొండొరు గెలుచునుద్యోగంబు[3]లందు
గండుమీఱిన వృత్రకౌశికు లనఁగ.
నలుక నీలునిఫాల మడిచె నీక్షించి
లలిఁబ్రహస్తుఁడు ముసలంబునఁబగుల;
నడిచిన నందంద యదరునెత్తురులు
దుడిచికొంచును బ్రహస్తుని బిట్టు గిట్టి
వ్రేసె నన్నీలుండు వృక్ష[4]సంహతిని;
వ్రేసిన ముసలాన వ్రేసె నయ్యసుర;
వ్రేసిన సోలి యా వృక్షంబు విడిచి
యా సమయంబున నందంద కదిసి
యార్చుచు నతఁడు ప్రహస్తు మస్తకముఁ
బేర్చి వ్రయ్యఁగ వైచెఁబెనుగిరి యెత్తి.
యా నీలువ్రేటున కా ప్రహస్తుండు
మేనును శిరమును మెయిభూషణములు
జెదరి వృత్రారిచేఁజెలువెల్లఁ బొలిసి
కుదిసి ధారుణిఁగూలు కొండ చందమునఁ
బడుటయు నా కపిబలమెల్ల నార్చెఁ;
జెడి పాఱి లంకఁజొచ్చిరి దైత్యు లంత.
సురుచిరామృతవార్ధిసుతయునుబోలె
హరియుతమైన నిజాంగంబు గల్గి,
వరదానశీలు వాసంబుఁబోలెఁ
గరమొప్ప నధికమార్గణకోటి గల్గి,
దీపించు నేరేడు దీవియుఁబోలె
రూపింప నవఖండరూపంబు గల్గి,
వలచినపతియొద్ద వనితయుఁబోలె
సలలితరాగరసంబును గల్గి,
కడిఁదియై చొరరాని కానయుఁబోలెఁ
గడునొప్పుపుండరీకంబులు గల్గి,
చారువసంతమాసంబును బోలె
నా రక్తఫుల్లపలాశాలి గల్గి,
[5]సడలని మృదునివాసంబును బోలెఁ
గడఁగి యాడెడు భూతగణములు గలిగి

1. సంరంభ మెసగ- న. 2. నడచి. 3. ఁజూచి. 4. ంబుఁబట్టి. 5. జడమగు.

కమలాప్తరుచి నొప్పు గగనంబుఁబోలెఁ
గ్రమముదప్పిన తారకంబులు గలిగి
సరభసంబైన వేసవియునుఁబోలె
సురుచిరాంబర మణిస్ఫురణంబు గలిగి
కలసిన శివుఁడును గౌరియుఁబోలెఁ
దలపోయఁగా నర్ధతనువులు గలిగి[1]
పెక్కుచందంబులఁబెంపు సొంపారి
యక్కజంబయ్యె రణావనీస్థలము.
అంత నీలుఁడు రాఘవాధీశుకడకు
నెంతయు వెసఁజని యెఱగె నంఘ్రులకుఁ.
బొగడిరి కపులెల్లఁబొరిఁబొరి నీలుఁ.
దెగని రాక్షసులు భీతిలి పాఱి చెప్ప
విని రావణుఁడు శోకవివశుఁడై మంత్రి
జనులతో ననియె నచ్చల మగ్గలించి:
"యే వీరు లరిగిన నిటు రాక[2] లేక
యా వానరులచేత నచటఁద్రుంగెదరు.
వైరుల వలని గర్వం బడఁగింప
నే రూపముననైన నేనె పోయెదను."

మందోదరి హితోపదేశము

అని పేర్చి పలుకుచో నా మాటలెల్ల
వినియు మందోదరి వెస మాల్యవంతు
కరము చేపట్టి డగ్గఱి దైత్యవనిత
లిరుదెసఁగొలువంగ, నెంతయు వేడ్క
నతికాయుఁడును దోడ నరుగుదేరంగఁ,
బ్రతిహారు[3]లురువడి బలసి యే తేర,
నాయుధహస్తు లంతంతట గొలువఁ,
బాయక చామరప్రతతులు పొలయ,
సకలభూషణరుచిజాలంబు వెలుఁగ,
సకలమంత్రులు తో[4]న చనుదెంచుచుండఁ,
గడునొప్పు నీలమేఘములోని మెఱుపు
వడుపునఁజొచ్చె రావణుసభాస్థలము.
నాసతి నప్పు డర్ధాసనాసీనఁ
జేసి రావణుఁడు విశేషప్రియోక్తి
నుచితపీఠంబుల నుండంగఁబనిచె
నచలితమతులగు నమ్మంత్రివరుల;
మ్రొక్కినయతికాయు మోదంబుతోడఁ
దక్కక యునిచె నొద్దన గద్దెయందు.
నంత నక్కొలువెల్ల నలబలం బడఁగ
నింతితో నా దానవేశ్వరుం డనియెఁ:
"గొలువులోపలి కిటు కువలయనేత్రి!
తలఁప నెన్నఁడు రాని దానవు నేఁడు
వడవడ వడఁకుచు వచ్చుటయెల్లఁ
గడుఁజోద్యమైనది కారణంబేమి?"
యనిన మందోదరి యాత్మేశుఁజూచి:
"దనుజేశ!నాకు రాఁ[5]దఱి యయ్యెఁగాన
వచ్చితి నేఁడు నావచ్చుట కెల్ల
నిచ్చలోపలఁగడు నెగ్గుసేయకుము.
అనిలోన ధూమ్రాక్షుఁడాదిగాఁగల్గు
మనవారు దనుజేశ! మడియుట కంటె!
యల జనస్థానంబునందు రాక్షసుల
నలిఁదునిమెను బదునాలుగువేల;

1.రమణఁజూపట్టు వారాశియుఁబోలె – సమధికతర వారి సంపదగల్గి –పెక్కు.. 2.లేదు. 3. లిరు దెస. 4. డఁజ.. 5. దరమాయెఁ, దరవాయి, దడవాయెఁ.

సరి ఖరత్రిశిరులఁజంపిన[1] వాఁడు
నరుఁడు గాఁ[2]డంటి నా నరనాథు; రాముఁ
డలిగి వెండియు దండకారణ్యమునను
బలవంతుఁడైన కబంధు నిర్జించె;
మారీచు వధియించె మాయఁబోనీక;
ఘోరాస్త్రమున వాలిఁగూలంగ నేసె;
దేవహితార్థమై తివిఱి రాఘవుఁడు
భూవలయంబునఁబుట్టినవాఁడు;
ఆదినారాయణుం డతఁడు; గాఁడేని
మేదిని నింతటిమిక్కిలి నరుఁడు
గలుగునే? మఱి కఱకంఠుని చాప
మలవొప్ప విఱిచెఁబ్రఖ్యాతంబు గాఁగఁ;
దమ తండ్రిపనుపునఁదపసియై సత్య
సమయంబుతో వనస్థలి[3]నున్నయంత
సీతఁదెచ్చితి వీవు; శ్రీరామచంద్రుఁ
డే తెఱంగున నీకు నెగ్గేమి సేసె?
రామలక్ష్మణులతో రణ మొనరింప
నీ మూఁడుజగముల నెవ్వరు గలరు
నలి సామభేదదానంబులు సూపఁ
గలిగిన [4]దండంబు గాదు పాటింప.
దండంబుఁబాటింపఁ దలఁచెదవేని
దండింపఁ బడుదురె దశరథాత్మజులు?
దేవ! రాముఁడు పరదేవత గాన
నీవు మ్రొక్కుటయెల్ల నేరంబు గాదు.
శరణన్నఁ జేకొను; శర ణన్న నీకు
నురుశుభం బగుఁగాని యొక కీడుఁగాదు.
గుణరూపదాక్షిణ్యగుణ[5]గణకేళి
గణుతింప నలవియే కాకుత్స్థరాముఁ.
డలిగిన నిలువ రింద్రాదిదేవతలుఁ;
దలఁపవయ్యెదు! నీదు తరము గాదెందు.
వలదు; వృథాగర్వవహ్నిఁ గూలకుము;
చల మొప్ప; దొప్పదు; సంతాపముడిగి
యింకనైనను సీత నిచ్చుట మేలు.
లంకేశ! కులమును లంకయు[6] నిలుపు.
మహనీయవాహనమణిభూషణాది
సహితంబుగా నీవు జానకి నిచ్చి
యూపాక్షు నతికాయు నొగి మాల్యవంతు
భూపాలుపాలికిఁబుచ్చు సంధికిని.
మతిమంతుఁడగుచున్న మన విభీషణుఁడు
హితబుద్ధిఁగావించు నీ సంధి మనకు.
వేయు నేటికిఁ? గార్తవీర్యుతో సంధి
సేయవే? యతని గెల్చిన భృగురాము
గెలిచిన రాముండు కీర్తిధాముండు
తలపోయ సంధికిఁదగఁడె చర్చింప?"

మందోదరి హితోపదేశమును రావణుఁడు తిరస్కరించుట

నని దైన్యపాటుతో నాడు వాక్యములు
విని రావణుఁడు కడువేఁడియూర్పుదరఁ
గలయంగ నెఱ్ఱనికన్నులఁగోప
మొలుకుచు నుండ మందోదరిఁజూచి:
"హిత[7]మతివై నాకు నిన్నియుఁజెప్పి
తతివ! నీ మాటలయం దొక్కటైన

1.నాఁడె. 2.డట్టియా. 3. నుండ నతని. 4. మీఁదటఁ గాదె దండంబు. 5. కళా. 6.మనువు. 7. మైత్రివగు, కారివై.

మనసునఁబట్టదు. మగఁటిమి క[1]లిమి
ఘనుఁడనై మూఁడులోకంబులు గెలిచి
దానవయక్షగంధర్వదేవాదు
లైనను వెట్టిసేయఁగ నున్న నన్నుఁ
దుదిఁబోయి[2]యింకఁగ్రోఁతులమర్వుసొచ్చి
బ్రదికెదు నరునకుఁబ్రణమిల్లు మనుచు
నిది యెట్టిమాటగా నీ సభ నాడి
తిది[3]నీకుఁబాఁడియే? యిక్ష్వాకుకులజు
డెఱిఁగి యెఱింగి మున్నెగ్గొనరింప
మఱికదా తెచ్చితి మనుజేశుదేవి.
జడమతి[4]నై పోయి సంధి[5]గావించి
కడఁగి ఖరాదులఁగడతేర్చినట్టి
పగయు నీ మఱఁదలిబన్నంబు నెట్టి
పగిది నీ[6]గుదును! జొప్పడ; దటుగాన
భీమబాణముల విభీషణు నినజు
రామలక్ష్మణుల మర్కటులను ద్రుంచి
గెలుతు నవశ్యంబు; గెలుపు లేదేని[7]
ఁజల మొప్ప దురమున సమయుదుఁ;గాని
మానవేశ్వరుతోడ మఱి చేయ సంధి;
జానకి నీను; నిశ్చయ మిట్టి దతివ!
యా యింద్రజిత్తుఁడుదాత్త విక్రముఁడు
నీ యగ్రసుతుఁడుండ నీ కేలవగపు?
నా కెదురెవ్వరు? నా తనూభవులు
భీకరాకారు లభేద్య విక్రములు."
నన విని చింతించి యవనత యగుచుఁ
జనియె మందోదరి సభ[8]నెడఁబాసి
నీచమైనట్టిదుర్నీతి చేపట్టి
యే చందమునఁ దన్ను నెఱుఁగఁడటంచు
రమణీయతరమైన [9]రావణలక్ష్మి
క్రమమేది తొలఁగెడి కైవడి దోప.

రావణుని ప్రథమ యుద్ధము

నా రావణుండును నప్పుడు గడఁగి
వారక తన పడవాళ్లకు ననియెఁ:
"జిరకాల[10]మేను నా చిత్తంబులోన
దొరకొన్న యలుకకుఁదుదిసేయువాఁడ
నాతనిపాలి కే నల్లరుద్రుండ;
నాతఁడు నా పాలి కంధకాసురుఁడు.
మునుకొని తూణీరములు వెలువడుచుఁ
దనరారు నాయంపతండ మూహింపఁ
గుపసంబు లూడ్చినక్రూరసర్పముల
నుపమింప ననువులై యొడియు రాఘవునిఁ.
గాలంబు ప్రేరేపఁగపిసేన నమ్మి
వాలినమగఁటిమి వచ్చియున్నాఁడు.
ఉరుదివ్యశస్త్రాస్త్రయుక్తంబుగాఁగ
నరదంబుఁదెండు కయ్యంబున."కనుడు
వారు[11]నర్కప్రభా వరరథంబప్పు
డారూఢగతిఁబన్ని యర్థిఁదెచ్చుటయుఁ
దొలఁగక తనదైన దుర్మనోరథము
నెలమి నెక్కిన క్రియ నెక్కి రావణుఁడు

1.డి. 2.యిపుడు. 3. నాకు. 4.నతనితో. 5.చేసినను-గ. 6.గఁగను..నటు. 7.నిల రాముశరముల నీఁగుదుగాని. 8.లోనఁ. 9.రాక్షస. 10.మేచి. 11.రత్న.

దిక్కుల మింటను దీప్తిజాలంబు
లక్కజంబై పర్వ నరదంబుమీఁద
మెఱసినతొడవుల మెఱుఁగులతోడఁ
దెఱఁగొప్ప నప్పుడు దేవారి యొప్పె
నా రామబాణాన లార్చులచేత
[1]నా రథంబును దాను ననిఁగూలుకరణిఁ.
బటుతర నిస్సాణభాంకారములును
బటహభేరీశంఖభయద ఘోషములు
హస్తి బృంహితములు నశ్వ హేషలును
బ్రస్తు[2]తి పాఠకప్రకట రావములు
నరదాలమ్రోఁతయు నార్పుల రవము
ధర పగిలెడు పదతాడన ధ్వనులు
నడరి యొండొండ బ్రహ్మాండంబు నిండఁ
గడు భీకరంబులై కలయంగఁబర్వె
"నల సము[3]ద్రమునకు నలుగుచందమున
నలిగె నిప్పుడు రాఘవాధీశుఁ"డనుచు
మునుకొని లంకాసముద్రంబులోన
ననువేది జీవంబు లఱచుచందమునఁ.
"గొనివచ్చితిమి దైత్యకోటి శ్రీరామ!
కొను."మని యొప్పింపఁగొనిపోవుకరణి
భీమరథంబులు పేర్చి యందంద
రామచంద్రునిమనోరథములై నడచె.
"రామశిలీముఖరాజి మై నాటి
యీ మదంబుడిపెడు; నింతలోపలనె
త్రాగుద మిమ్మదధార."లన్ మాడ్కి
మూగి యాడెడు శిలీముఖములతోడఁ
గరములు గడుభయంకరములై రాము
కరముల కెందు దుష్కరములు గాక
కరమొప్పఁగా [4]సముత్కరములై యపుడు
కరికోట్లు వసుమతి గంపింప నడచె.
"వల[5]నెల్లఁ దప్పె; రావణునకు రణము
వలని జయంబు మా వలన నెక్కడిది!
వలనేది కూలు రావణుఁ"డను మాడ్కి
వలనొప్ప హయములు వ్రాలుచు నడచె.
"వాలిన రాఘవేశ్వరునిబాణాగ్నిఁ
గ్రాలుబలంబెల్లఁ గాలు బలంబు"
ననినచందంబున నార్చుచు నడచె
ఘనతరంబైనట్టి కాలుబలంబు.
కాలమేఘంబులకరణి నొప్పగుచు
శైలంబులోయనఁ జతురత మెఱసి
ప్రలయకాలమునాఁటి భానుబింబంబు
కొలఁది మీఱినమిడిగ్రుడ్డులతోడఁ
గటములు నుదురులు ఘనదంష్ట్రములును
బటుకేశచయము లొప్పఁగఁ జూడ నపుడు
ప్రలయకాలునికైన భయముఁబుట్టించు
చలములు వికృతవేషములును మెఱయఁ
బెక్కాయుధంబులుఁబెక్కు మాయలును
బెక్కు తేజంబులుఁ బెక్కువ నొంది
"యేమేమె రాము జయిం[6]చెద మాజి
నే మేమె" యని యస మెక్కినవారు
రాక్షసవీరులు రాక్షసాధిపులు
రాక్షసేశ్వరునితో రణబాస లిచ్చి

1. నారుదు నిటమీఁద నని చూపు కరణి. 2. త... ప్రకర. 3. ద్రంబుపై. 4. నమ. 5. నొప్పఁ. 6.తు మన్వారు.

పరగంగ నార్చుచుఁబటహనాదములు
నురువడి మ్రోయంగ నురుబలోన్నతిని
నడవంగ నప్పుడున్నతశక్తి మెఱసి
నడునడ[1]నడుఁకి వానరులెల్లఁగలఁగ,
నినవంశునకుఁద్రోవ యిచ్చుట కలిగి
వననిధి నింకింప వడి నేఁగుకరణి,
'నినుఁడ! నీ తనయుండు నీ రాముఁగూడె'
నని యర్కుఁగబళింప నరిగెడుమాడ్కిఁ,
దన యురువడి సముద్రంబులు గలఁగఁ,
దన ప్రతాపంబునఁ దపనుండు మాయఁ,
దెగువయెల్లను ముఖదీప్తులఁ దోప,
మగఁటిమి జయలక్ష్మి[2]ఱి పొందు[3]వాయ,
[4]నారవంబునఁదాను నాజికి వెడలె
నా రావణుం డట్టహాసంబు చెలఁగఁ.
బెక్కాయుధంబుల[5]ఁబేర్చి దీధితులు
మిక్కిలికన్నులు మిఱుమిట్లు గొలుపఁ,
బంబి వాయువులచేఁబడగలు టెక్కి
యంబులు[6]దిశలందు నందంద క్రాల,
ఘనతరభీషణాకారంబు తోడ
ననయంబు నందంద యార్చుచు రాము
బాణానలంబునఁబాల్పడ నున్న
ప్రాణంబులను దృణప్రాయంబు సేసి
వారణ లే కటువచ్చుచునున్న
దారుణాసురసేనఁదప్పక చూచి
రావణానుజుతోడ రఘురాముఁడనియె:
"నీ వచ్చుచున్నవాఁడెవ్వఁడో? వీఁడు
మిక్కిలిసత్త్వసమేతుఁడై కడిమి
పెక్కువ నెంతయుఁబేర్చినవాఁడు?"

విభీషణుఁడు దనుజనాయకులఁ
బేర్వేర రామున కెఱిఁగించుట

అనిన విభీషణుఁడా రాముఁజూచి:
"దనుజనాయకుల నందఱఁబేరువేర
వినుము శ్రీరఘురామ! విన్నవించెదను
దనరంగ."నని వారిఁదగఁజెప్పఁదొడఁగె:
"వాఁడె బంధురగంధవారణేంద్రంబు
వాఁడిమి నెక్కి యుజ్జ్వ[7]లుఁడైనవాఁడు,
నుదయార్కబింబసముజ్జ్వలాస్యమున
నొదవినఘనరోష మొప్పినవాఁడుఁ,
బొరిఁబొరి నంకుశంబున నియమించి
కరి[8]జాళిసేయింపఁగడఁగెడువాఁడు,
నురువడిఁజనుదెంచుచున్నట్టి వీరుఁ
డురుబలాఢ్యునిఁగంటె యూపాక్షుఁడతఁడు.
కడునొప్పు భీకర ఘంటారవంబు
లడరెడు రథమెక్కి యా వచ్చువాఁడు
పోరిలోఁబెక్కండ్రఁ బొరిగొన్నవాఁడు
ధారుణీశ్వర! మహోదరుఁడనువాఁడు.
భరితరత్నప్రభా పటలంబుతోడఁ
బరపైన యరుణంపుఁబక్కెర వెట్టి
గరుడవేగంబుచే ఘనమైనయట్టి
తురగంబు నెక్కి యుద్ధురవృత్తితోడఁ

1. నడకి(రి). 2.తిఁబొం. 3.సేయ, లేక. 4. నారథికులుఁదాను. 5. పెక్కు .6.మిన్నంది యం. 7. లమైన. 8. ధాటి (జాళె–అని శ.ర.).

జనుదెంచువాఁడు పిశాచనాథుండు;
ననికి నీతని కెదురగువారు లేరు.
మిక్కిలి కడిమిమై మెఱసి సింహంబు
నెక్కి శూలముఁబట్టి యేతెంచువాఁడు,
ననిమీఁదివేడుక నలరినవాఁడు,
దినకరకులనాథ! త్రిశిరుండు వాఁడు.
పృథులఘంటారవస్ఫీత మైనట్టి
రథమెక్కి వడి గుణారవము సేయుచును
ఘనసర్పకేతువు గలిగినవాఁడు
ఘననీలతనుఁడు రాక్షసుఁడు కుంభుండు.
కనకమహామణిఖచితమౌ పడగఁ
దనరారు చిత్రరథంబుపై నెక్కి
యరుగుదెంచుచునున్న యా రాక్షసుండు
గురుభు[1]జుండైన నికుంభుండు దేవ.
యనలసన్నిభమైన యరదంబు నెక్కి
ఘనగర్వమున మీఱి కయ్యంబు సేయఁ
గలవాఁడు వాఁడె యీ కపిసేనదిక్కు
సొలవక[2]విషదృష్టిఁజూచుచున్నాఁడు
శర మటువింటితో సంధించుకొనుచు
నరుదెంచువాఁడు నరాంతకుం డధిప.
భీషణరూపమై పేర్చు వాక్యముల
రోష మొల్కెడు మిడిగ్రుడ్డులతోడఁ
గరివక్త్రముల ఘోటకముల వక్త్రముల
హరివక్త్రములఁగిటివ్యాఘ్రవక్త్రముల
నురగవక్త్రంబుల నుష్ట్రవక్త్రములఁ
గరముగ్రులైన రాక్షసు లుత్సహించి
కొలువ భూతంబులు గొలు[3]చు ఫాలాక్షు
నల[4]వాటువాఁడు దేవాంతకుం డధిప!
ఘనమైన ఘోషంబు గల పైఁడిరథముఁ
దనరార నెక్కి యుద్దండ [5]చాపమ్ము
నతితృణీకృతలోకుఁడై గుణారావ
మతిశయిల్లఁగఁ[6] బట్టినంతనుండియును
నెన్నఁడు నోటమి నెఱుఁగనివీరుఁ,
డన్నరభోజను నాత్మసంభవుఁడు,
నరుణచందనము మై నలఁదినవాఁడుఁ
దిరమైన యరుణంపు దృక్కులవాఁడు,
సంధ్యాంబుద[7]ంబు మై చందంబువాఁడు,
వింధ్యాచలముఁబోలి విలసిల్లువాఁడుఁ
గోటానఁగోటులు గొడుగులచేత
మేటిచామరముల మెఱసినవాఁడు
నవధరింపుము దేవ! యతికాయుఁడాతఁ
డవనీశ! యాజికి నధికశూరుండు.
భూరి సితచ్ఛత్రములు పదివేలుఁ
జారుచామీకర చామరావళులుఁ
బరగంగ సింగంపుఁబడగయుఁగ్రాలఁ
బరపైన ఘోటకప్రతతుల నొప్పు
నరదంబుమీఁద గుణారవంబెసగ
భరితశస్త్రాస్త్రసంపద దేజరిల్ల
నజునివరంబున నఖిలదేవతల
భుజబలస్ఫీతుఁడై పోరిలో నొంచి
సురపతిఁ జెఱపట్టి సొంపారునట్టి
వరగర్వమునఁగడువాలినవాఁడు,

1. జబలుఁడు. 2. దృఢ. 3.వ. 4.వొప్పు. 5.భావమున. 6.బుట్టి. 7.మువంటి.

నిచ్చ[1]లో మనమీఁద నిడిన చూపడర
వచ్చుచునున్నాఁడు వాఁడింద్రజిత్తు.
ఇంకఁజూపెదఁజూడు మినకులాధీశ!
లంకాధినాథు నుల్లసితప్రతాపుఁ;
గనకరత్నప్రభాకలిత దండములఁ
బొనరినచామరంబుల నుల్లసిల్లి
సొలవక పండ్రెండు సూర్యబింబములఁ
గలయంగ దశకంబుగాఁగరఁగించి
చేసినపగిది విచిత్రరత్నాంశు
భాసురకోటీరపంక్తి నొప్పారి
మహనీయతరమైన మణికుండలముల
మహిమ దిక్కులనెల్ల మట్టాడుచుండ
రోషమహాదృష్టిరోచులఁ జాల
భీషణాకారతఁ బేర్చినవాఁడు,
హరుఁడున్న కైలాస మగలించినాఁడు
సురకామినులఁజెఱఁ జొనిపినవాఁడు,
లోకంబులెల్లఁబెల్లుగ గెల్చినాఁడు,
బాకశాసను ననిఁబఱపిన వాఁడు,
నైరావతము దంత[2]మాడిన యురము
తో రమణీయమై తోచినవాఁడు,
వాఁడె సేనామధ్యవర్తి యైనాఁడు
వాఁడు వో దేవ! రావణుఁడనువాఁడు."
నని విభీషణుఁడోలి నందఱఁజెప్ప
విని రాఘవుడు కడు విస్మయంబంది:
"యారయఁజిత్ర మీ యసురేశ్వరుండు
సారమైనట్టి తేజంబు రూపైన
యట్టిచందంబువాఁ; డసురులయందు
నిట్టి తేజోధనుండెవ్వఁడు గలఁడు?
కడుఁగ్రూరకర్ముండు గాకుండెనేనిఁ
బుడమికింతటికిని బూజ్యుండు గాఁడె?
పరికింప నందఱుఁబర్వతాకృతులు
నురుశక్తి గలిగిన యోధులుఁ గ్రూర
చరితులు మఱి వీని సైనికులెల్లఁ
గరము భీషణులు రాక్షసవీరు."లనుచు
నుగ్రలోచను పినాకోగ్రచాపంబు
నిగ్రహక్రమకళానిపుణుడై నృపుఁడు
ధరియించెఁగడఁకతోఁదాను, లక్ష్మణుఁడు
వర బాణచయములు వరుస నుప్పొంగఁ
"గోపించి యు[3]ను ధర్మగుణమె చేపట్టి
రీ పార్థివులకు నీ డెవ్వ?"రనంగ.
నా రావణుం[4]డప్పు డఖిలనిశాట
వీరుల వీక్షించి"వినుఁ"డని పలికె:
"నగరివాకిండ్ల నున్నతితోడఁబెద్ద
మొగసాలయందును మోసంబు లేక
కడు సురక్షితముగాఁగావలియుండుఁ
డదరి యీ లంకలో నందఱుఁబ్రీతి.
నేనును మీరును నిటు కయ్యమునకు
మానుగాఁబోయిన మఱి వలీముఖులు
లంకఁజొచ్చిన మన లావేమిసేయు?
శంకింప వల."దన్నఁజని రంతవారు;
చనిన రావణుఁడంతఁజటులవేగమున
ధనువును నస్త్రముల్ ధరియించి మించి
కార్చిచ్చు వనము లుగ్రంబుగాఁగిట్టి
యేర్చుకైవడి దోప నిమ్ములఁగదిసి

1. ట. 2. మానిన. 3. రు. 4. డట న.

జగతీతలము నాకసముఁదాఁకుకరణి
నగచరసైన్యంబు నదరంటఁ దాఁకి
యిది ధరణీభాగ; మిది వియత్తలము;
నిది దిశావలి యని యేర్పడకుండ
నతి నిశితాస్త్రంబు లందంద పఱపి
యతుల బలోదగ్రుఁడై నిశాచరుఁడు
కలఁచి కొందల మందఁగాఁజేసి కపులఁ
జులుకన ఖండించి చూర్ణంబు సేసి
యెమ్ములు మజ్జంబు నెఱచియు మెదడుఁ
గ్రమ్మి నెత్తురు నేలఁగలయంగ నించి
తనరి యార్చుచు గుణధ్వని దిక్కులందు
నినిచి ఘోరాజిలో నెఱయఁబేర్చుటయు
బడియెడు వానరుల్ భ్రమయు వానరులు
మడియు వానరులను మ్రగ్గు వానరులు
నొఱలు వానరులును నులుకు వానరులు
నఱచు వానరులు రూపఱిన వానరులుఁ
గలిగిన సంగరాంగణమును జూచి
తలఁకిరి సురలు చిత్తంబులు[1]చెదరఁ.
గాలకాలానల కాలదుర్వార
కేళీకరాళుఁడక్షీణుఁడై యపుడు
పే[2]ర్చి కోపంబున భీషణుండగుచు
నార్చుచునున్న దశాననుఁజూచి
యతనికి నెదురుగా నరిగి సుగ్రీవుఁ
డతిరయంబున నొక్క యగమెత్తివైవ
నా రావణుండును నది మధ్యమునను
భూరిశరంబులఁబొడి సేసి మఱియు
నొండొండ ఘనదీప్తులొదవ నాకసము
నిండి మండుచునుండు నిశితాస్త్ర మినజు
నురమాడ నేసిన నుచ్చి యా యమ్ము
ధరఁగాఁడె; నత్తఱి దానవు లార్వఁ
దరుచరులెల్ల నుద్గతబాష్పధార
లురలింప నర్కజుఁడొఱలుచుఁగూలె.
భుజబలాఢ్యులు ఋషభుఁడు సుదంష్ట్రుండు
గజుఁడు గవాక్షుండు [3]గవయుండు నలుఁడు
జ్యోతిర్ముఖుండదిచూచి కోపమున
నాతతగతిఁ బర్వతావనీజమ్ము
లడరించి రతనిపై; నవియెల్ల నతఁడు
నడుమనె తునిమి వానరుల నేడ్వురను
నొక్కొక్కయమ్మున నుర్వరమీఁదఁ
గ్రక్కునఁజచ్చినగతి నుండ నేసె.

హనుమ రావణునితో
యుద్ధమొనర్చి మూర్ఛిల్లుట

నా లోన హనుమంతుఁ[4]డా యూథపతులు
గూలుట గనుఁగొని కోపంబుతోడ
నసురాధినాథుని యరదంబుమీఁది
కసమున లంఘించి యతనితో ననియె:
"దేవేంద్రుఁడాదిగా దివిజసంఘముల
రావణ! మఱి యక్షరాక్షసకోటిఁ
ద్రుళ్లడంచితి నని త్రుళ్లెద వీవు:
చెల్లదు; నీలోని చేవడఁగింతు;
నున్నతిఁజిరకాల మూర్విపై బ్రదికి
యున్న నీ మీఁద నా యున్నతంబైన

1. బెదర. 2.ర్చు .3. గంధమాదనుఁడు. 4. దర్శనందనుఁడు.

వలకేలు నేఁడు రావణ! యిదె చూడు
మలమి సాగెడుఁ దన యంతన పేర్చి.
యిదె నిన్నుఁబొరిగొని యేచి యంతకుని
సదనంబు[1]ఁజేర్పక సైఁపదు నిజము."
అని పేర్చి పలికిన హనుమంతుమాట
విని రావణుఁడు క్రోధవికృతాస్యుఁడగుచుఁ
"గలితనంబును లావుఁగలదేని నీవు
నలు[2]వొప్ప నుప్పొంగి నను మున్ను పొడిచి
పేరుకొ మ్మటమీఁదఁ బేర్చిన నీదు
శూరతయును లావుఁజూచి యే నేచి
పొడిచెద."ననుడు నద్భుత[3]శౌర్యుఁడగుచుఁ
గడఁగి మారుతి దశకంఠునిఁజూచి:
"దేవదేవుఁడు రామదేవుండు వనుప
నీ వీటిలో మేదినీపుత్రి వెదకి
తడయక పొడగాంచి తగ విన్నవించి
వెడలి యేఁబోవుచో విక్రమస్ఫురణ
నీ తోఁట నుగ్గాడి నీ లంకఁగాల్చి
నీ తనూభవుఁజంపి నిన్ను దట్టించి
యుక్కఱి నిల్చి దైత్యులు సూచుచుండఁ
జక్క నెప్పటిత్రోవఁజన్న నా లావు
"నేఁడు చూచెద."నని నీవాడె దుబ్బి;
నాఁడెందుఁబోయితి నాకారి, నీవు."
అనవుడుఁగోపించి హనుమంతువక్ష
మనువొప్పఁబొడిచె నయ్యసురేశ్వరుండు
పొడిచిన[4]స్రుక్కియుఁబోవక యతఁడుఁ
బిడికిట రావణు బెట్టుగాఁబొడిచెఁ.
బెనుగాలి పొదివినఁబెద్దగంపించు
ఘనవృక్షమునుబోలెఁ గంపించె నసుర.
యంతట నొచ్చినయసురేశుఁజూచి
యెంతయు[5]నార్చి రయ్యింద్రాదులెల్ల.
దనుజాధిపతియు నంతట మూర్ఛదెలిసి
హనుమంతుఁజూచి యిట్లను:"నీ బలంబు
కడుమెచ్చు వచ్చు; నీ ఘనముష్టిహతిని
గడఁకతోఁబ్రేతలోకముఁజూచివచ్చె
దేవారి."యనుడు నద్ధీరాత్ముఁడనియె:
"రావణ! విను మీవు ప్రాణంబుతోడ
నున్నవాఁడ! విదేల యుఱక నా లావు
సన్నుతించెదు! లజ్జ జనియించె నాకు."
[6]నని పల్కి:"నీవు నన్నట పిడికిటను
గొను మొక్కపో."టన్నఁ"గొను."మని యతఁడు
ననయంబుఁగోపించి యనిలనందనుని
ననుపమాశనికల్పమగు ముష్టి నార్చి
వక్షంబుఁబొడిచిన వడి మూర్ఛనొంది
యక్షణంబునఁద్రెళ్లె నవనిపై నాతఁ.

నీలుఁడు రావణునితోఁబోరుట

డఱిముఱి హనుమంతుఁడటు కూలుటయును
నెఱసి రావణుఁడంత నీలుపైఁగవిసె.
హనుమంతుఁడును మూర్ఛయంతలోఁదెలిసి
దనుజుండు నీలుపైఁదఱుముట సూచి

1.కనుపక. 2.వొంద నిప్పుడు నను నీవు. 3.శౌర్య(కసత్త్వ) ధనుఁడు. 4. ఁగడు స్రుక్కి పోక వాయుజుఁడు. 5. మోదించి రిం. 6. నను వొప్ప.

[1]యటుపోవఁదగదని యంతట నిలిచె.
నటు[2]దన్నుఁగిట్టి పెల్లార్చుచునున్న
మనుజాశనునిమీఁద మలయశృంగంబు
గొని వైచె నీలుండు గోపించి పేర్చి.
నడుమనె తునుమాడె నాకారి దాని
నెడపనికడఁకతో నేడమ్ము లేసి.
వెండియు నీలుండు విపుల[3]వక్షంబుఁ
గొండలుఁదరువులుఁ గొనివైచుటయును
వాని నన్నింటి రావణుఁడు చూర్ణంబు
గా నిశితాస్త్రసంఘంబులుఁదునిమి
నీలునిమేనఁబెన్నెత్తురు లొలుక
వాలినయమ్ములు వడిఁబెక్కు లేసె.
నేసిన నొచ్చియు నింత గైకొనక
గాసిల్లి నీలుండు గడులాఘవమున
[4]ధారుణి దైత్యులు దల్లడం బంద
వీరుఁడై దానవవిభు తేరి కుఱికి
పొలుపొంద నప్పు డద్భుతశక్తి మెఱసి
నిలిచి యచ్చలమున నిగుడి యుప్పొంగి
వడిఁబేర్చి[5] యా రథధ్వజమున కెగసి
పొడిచేసి చాపాగ్రమునకు లాగొప్ప
నెగసి చలంబున నెక్కెడలించి
మగుడి రావణుఘనమకుటముల్ ద్రొక్కి
యురుభుజనిజవిక్రమోన్నతి మెఱసి
సురసిద్ధసాధ్యులు [6]సోద్దెంబు నొంద
నొక మౌళిపై నుండి యొక మౌళి [7]వ్రేసి
యొక మౌళిపై నుండి యొక మౌళియూఁచి
యొక మౌళిపై నుండి యొక మౌళి దుల్చి
యొక మౌళిపై నుండి యొక మౌళిఁదన్ని
మకుటంబులన్నియు మట్టిమల్లా[8]ర్చి
యకలంకుఁడై నీలుఁడంతట పోక
వారక తనుఁబట్ట వచ్చిన సూక్ష్మ
మై రావణునిఁ జూచి యందంద నగుచు
గొడగులు సించి గ్రక్కున మీఁదఁ ద్రోచి
పొడిగాఁగఁ జామరంబులు ద్రుంచివైచి
విఱుగంగ నరదంబు వీఁకఁదాటించి
కఱకఱితోడ నుత్కంఠ దీపింప
దనుజేశు నురుముష్టిఁదాఁచి హారములు
పెనఁచి రాఁదిగిచి యా పృథులవక్షంబుఁ
జఱచి యందంద యుత్సాహంబు మెఱసి[9]
యుఱక యీ గతి నాడుచుండుట చూచి
తరుచరసేనలు దైత్యసేనలును
బొరిఁబొరి నద్భుతంబుగఁజూచుచుండ
వెఱఁగంది రా రామవిభుఁడు లక్ష్మణుఁడు.
మఱి రావణుండును మహితాగ్నిశరము
నయ్యెడ నారితో నలుక సంధించి
యయ్యగ్నిసుతుతోడ ననియె మండుచును:
"నీలాఘవము లెస్స; నిన్ను మెచ్చితిని.
నీలాఘవమె నాకు నెడపక చూపు;
మిదె వచ్చె నా బాణ మినవహ్నిరుచుల;
బ్రదికెడు చందంబుఁబరికించికొనుమ."

1. యెటువోయె దనిపిల్చి యెదురుగా. 2.ము. 3.కోపమున. 4.దారుణ. 5. దానవ. 6. చూచుచుండఁగను. 7. వ్రచ్చి. 8. డి. 9. గిరిశిఖరములపైఁ గెరలి క్రీడించి – యొరపుగా నాడు మయూరంబు కరణి –ఁద.

యని యేయుటయు నీలుఁడగ్ని బాణమునఁ
దనువెల్ల మండుచు ధరణిపైఁబడియె.
నగ్నిపుత్త్రుఁడు గాన యా తీవ్రశరము
[1]నగ్నిచేఁజావక యవశుఁడై యుండె.

రావణుఁడు బ్రహ్మశక్తిచే
లక్ష్మణుఁగూలనేయుట

నంత ధనుర్ఘోష మదర సౌమిత్రి
యంత[2]కంతకుఁబేర్చి యద్దైత్యుఁదాఁక
నగ్గుణారావంబు నతనిసాహసము
నగ్గించి యతనితో ననియె రావణుఁడు:
"పిన్నవై యుండియుఁబేర్చుచు ననికి
సన్నద్ధగతి నీవు చనుదెం[3]చు టొప్పుఁ;
బుచ్చెద నంతకుపురికి లక్ష్మణుఁడ!
యిచ్చ[4]ందమున నిల్వు మించుక తడవు."
అనవుడు విని రాఘవానుజుండనియె:
"దనుజాధముఁడ! యీ వృథాగర్వ మేల?
డాసినవాఁడ; మాటలు[5]పెక్కు లుడిగి
చేసి చూపుదుగాక చెలఁగి నీలావు."
ననిన, సౌమిత్రి నే డమ్ముల నేసె.
దనుజునియమ్ము లుద్ధతి లక్ష్మణుండు
నడుమనె త్రుంచెను. నాకారి యప్పు
డడరెడు క్రోధముదగ్రమై పర్వ
ఘనతరజ్యానాదకలితంబుగాఁగ
ననయమ్ము నిగుడించె నమ్ములవాన.
నా యంపతండంబులన్నియుఁద్రుంచి
వేయేసి శరములు వెస నేసె నాతఁ.
డా యస్త్రములకు మాఱైనయస్త్రంబు
లేయ నేరక యసురేశ్వరుండపుడు
తలకొని యొక బ్రహ్మదత్తబాణమున
లలితవక్షంబేయ లావెల్లఁదూలి
విల్లూఁతగా నిల్చి వేగంబె తెలిసి
పెల్లుగా నార్చుచుఁబేర్చి లక్ష్మణుఁడు
ఘనబాణమొకట రాక్షసనాథువిల్లుఁ
దునిమి యంతటఁబోక దోర్బలంబెసగ
మూఁడగ్నులనుబోలుమూఁడుబాణముల
వాఁడిమి మిగులంగ వక్షంబు నేసె.
వ్రేసిన మూర్ఛిల్లి వేగంబె తెలిసి
యాసన్నసత్త్వసమగ్రుఁడై [6]కదిసి
తన విల్లు విఱి[7]చిన దానికి నసుర
మనమునఁజాల విస్మయమునఁబొంది
కలుషించి నిచ్చలు గంధపుష్పముల
నలవడఁబూజింప నమరినదాని,
నిలయు బ్రహ్మాండంబు నెల్లదిక్కులును
వెలుఁ[8]గొందుమంటల విలసిల్లుదాని,
నడరెడు పదికోటు లశనులఁబోలి
కడుబెట్టిదపుమ్రోఁత గలిగినదాని,
నలినమిత్రుని కిరణంబులకంటె
వెలిఁగెడు నుగ్రంపువేఁడిమి దాని,
ననిమిషుల్ వెఱఁగంద నా బ్రహ్మశక్తిఁ
గొని లక్ష్మణునిమీఁదఁ గ్రూరుఁడై వైచె.
వైచినఁగాలాగ్ని వడువునఁబెద్ద
యేచి వజ్రమునకు నెక్కుడై నిగుడి

1. ఖాగ్ని. 2.కుగతిఁ. 3. చినావు -పు. 4. బెగ్గిలకుండు. 5.చెప్ప కీవు. 6. కినిసి. 7. గి. 8.గుచు.

యనిమిషావలియెల్ల నాహారవంబు
లొనరింపఁబఱతెంచు నుగ్రత సూచి
వారింప నమ్ములవాన లక్ష్మణుఁడు
ఘోరతరంబుగాఁగురియంగఁగొనక
యది వచ్చి భుజమధ్యమందు లక్ష్మణుని
వదలక తాఁకిన వసుధపైఁబడియె.

హనుమ రావణు
నేలఁగూలఁబొడుచుట

నరిగి దశాననుండంత లక్ష్మణుని
నిరువదిచేతుల నెత్తఁబూనుటయు
నాతఁడు విష్ణునియంశజుండగుట
నే తెఱంగున వాని కెత్తరాదయ్యె.
"నెత్తరాకుండిన యేనిఁ గైలాస
మెత్తితి నగలించి యే నట్టు లడరి.
మఱి మేరువైనను మందరంబైన
నెఱయ నెత్తఁగ నోపునిజశక్తి నాకు.
వీఁడింతవ్రేఁగౌట విస్మయం."బనుచుఁ
బోఁడిగాఁగరములఁబూన్చి రావణుఁడు
అతులసత్త్వోన్నతి నందంద యెత్త
మతిలోనఁగోపించి మారుతి కడఁగి
పఱతెంచి నిర్ఘాతపటుముష్టి నార్చి
కఱకు రాక్షసుని వక్షస్స్థల మగలఁ
బొడుచుటయును మూర్ఛఁబొంది రావణుఁడు
కడుఁదూలి యంత మోఁకాళ్లుమోవంగఁ
బడియెఁబిఱిందికిఁబదమిడ లేక.
పడిన రావణుని యప్పటిభంగిఁజూచి
యార్చిరి దేవత; లప్పుడు కపులు
పేర్చిరి; దైత్యులు భీతిఁ[1]జేడ్పడిరి.
పావనియును విష్ణుభక్తుండుగాన
రావణునకు నెత్తరాని లక్ష్మణుని
గురుసత్త్వమున నెత్తికొని పోయి రామ
ధరణీతలేశుముందఱఁబెట్టె నపుడు.
రాముతేజమునఁబరాజితంబగుచు
సౌమిత్రి [2]నాటినశక్తియు[3]నూడి
యసురేశురథమున కరిగె; సౌమిత్రి
యసమానబలశాలియై మూర్ఛఁదెలిసె.

రామరావణుల మొదటి సమరము

నట రావణుండును నమ్మూర్ఛ దెలిసి
చటులబాణాసన సన్నద్ధుఁడయ్యె.
సౌమిత్రి యటు పరిశ్రాంతి నొందుటకు
నా మర్కటులు భీతి[4]నలికి పాఱుటకు
రావణుండేచి పై రాకకు రామ
దేవుండు గోపంబు దీపింపఁబేర్చి
భీకరగుణరవస్ఫీతుఁడై వేగ
నాకారి కెదురుగా నడచుట సూచి
యనిలతనూభవుండనియె రామునకు:
"నినకులాధీశ్వర! యీ రావణుండు
నరదంబుపైనుండు యాలంబు సేయ
వెరవగునే నీకు విభుఁడ! కాల్నడను?"[5]

1. గీడ్పడిరి. 2. ఁదాఁకిన. 3. మరలి. 4. డరి. 5. నా మీఁద వడి నెక్కి నాకారి కెదుర – రామ, విచ్చేయుట రాజధర్మంబు – అనవుడు....

ననవుఁడు గడఁకతో హనుమంతు నెక్కి
యనిమిషకరిమీఁది యమరేంద్రుకరణి
నొప్పి గుణధ్వని యొప్పారఁజేసె
నప్పుడు కోపించి యాటోప మెసగ.
రావణుఁడుగ్రుఁడై రాము నీక్షించి
పావకజ్వాలోగ్రబాణజాలములఁ
గురిసిన, రాఘవక్షోణీశుఁడలిగి
యురుబాణముల నేసె. నురువడి వాని
నింద్రారి దెగనేసె. నేసిన రామ
చంద్రుఁడుద్ధతి నర్ధచంద్రబాణమున
దనుజేశుకోదండదండంబుఁదునిమి
సునిశితభీకరాశుగపంచకమున
మర్మముల్ నొప్పింప, మఱియును నొక్క
ధర్మంబుఁగొని యార్చి దశకంధరుండు
పటుబాణమొక్కటఁబవననందనుని
నిటలతటంబేసె[1]నిజశక్తి మెఱసి.
యనిలజుఫాల ముగ్రాస్త్రంబు దాఁకఁ
గనుఁగొని కోపించి కాకుత్స్థకులుఁడు
భల్లంబు దొడిగి యాపంక్తికంధరుని
విల్లంతలోపల విఱుగంగ నేసి
యొక్కట సారథి నొకట నశ్వముల
నొక్కట నరదంబు నొకటఁబతాక
నొక్కట గొడుగును నొకట[2]ఁజామరల
గ్రక్కున నేసి చూర్ణంబు గావించి
మనుజనాయకుఁడు సమంత్రకశరము
దనుజునివక్షంబుఁదాఁక నేయుటయు
నా రాముశర[3]మున నా రావణుండు
వారక కడునొచ్చి వడవడ వడఁకి
యనికి నిశ్చేష్టితుండగు దశకంఠుఁ
గని యర్ధచంద్రమార్గణ[4]ము సంధించి
దశదిశలందును దనరినదైత్యు
దశ యడఁగించుచందముఁజూపుకరణిఁ
ద్రిదశులు మెచ్చ నుద్దీప్తకోపమునఁ
బదిమకుటంబులుఁబడి డొల్ల నేసె.
నేసిన మదిలోన నెంతయు స్రుక్కి
భాసురమకుటప్రభావళిఁబాసి
[5]గ్రద్దనఁజేయు నక్కయ్యంబుఁదక్కి
[6]తద్దయు నిశ్చేష్ట దశకంఠుఁడుండె.
నప్పుడు రాఘవుం డనియె రావణున:
"కిప్పుడు కపులతో నిబ్బంగిఁబోరి
కడు దస్సినాఁడవు; కాన నిన్ జంప;
విడిచితి; నీ వింక వేగంబ మరలి

రావణుఁడు చిన్నవోయి
లంకకు మరలుట

పో లంక."కనుడు నప్పుడు చిన్నవోయి
యోలిన వేఁడినిట్టూర్పులు నిగుడ
మండెడికోపంబు [7]మలిపి చిత్తమున
దండిగర్వము దక్కి దశకంధరుండు
బలమెల్లఁబొలిసి దర్పము పేర్మిదూలి
వెలువెలఁబాఱుచు విరథుఁడై నడచి

1.నిపుణుఁడై. 2. నస్త్రముల. 3.హతి. 4. మరి వోసి. 5.క్రందుగఁ. 6. చెందిన భీతి నిశ్చేష్టితుండైన. 7. మలిగి చింతించి.

పెదవులు దడుపుచు బిమ్మిటిగొనుచుఁ
గదిరినభీతి గద్గదకంఠుఁడగుచుఁ
జేరి యొండొరులచేతులు సఱచి
బోరన నవ్వుచు భూతంబు లార్వ
గురువులువాఱుచు గునిసియాడుచును
గెరలి వానరకోటి గేలిసేయంగఁ
గఱకెల్ల నుడిగి యొక్కరుఁడును వేగ
పఱచి యా లంకలోపలఁజొచ్చు నప్పు.
డటు లంకలోపలి కరిగి రావణుఁడు
పటుతరంబగుచింతఁబడి తల్లడిలుచుఁ
బంచాననంబుచేఁబడియుఁజావునకు
నించుక దప్పినయేనుఁగుపగిది,
గరుడనిచేఁబడి క్రమ్మఱ బ్రదికి
సురిగిపోయినదందశూకంబువోలె
స్ఫీతవిద్యుత్ప్రభాభీలకీలముల
నాతతబ్రహ్మదండాతిశయంబు
లగు రాముబాణంబు లడరి ప్రాణముల
దెగటార్చుచునికిఁజింతించి చింతించి
యుడుగని వేఁడి నిట్టూర్పులఁబెల్లు
వడగాలిఁ బోలె నెవ్వ[1]ల నైన సుడియఁ
దలకొన్న సిగ్గున ధైర్యంబు వదలి
కొలువులోఁగల దైత్యకోటి నీక్షించి:
"నాలావుకలిమి దానవవీరులార!
నేలతోఁ[2]గలయుట నేఁడువో కలిగె.
సహజపరాక్రమశాలి యొక్కరుఁడు
మహిమీఁదఁబుట్టె రామక్షితీశ్వరుఁడు.
సొరిది యుద్ధంబుల సురసిద్ధసాధ్య
గరుడ గంధర్వ రాక్షస పక్షి యక్ష
కిన్నరోరగ వర కింపురుషులును
నన్ను జయించు టెన్నఁడు లేకయుండ
వరముఁగాంచితి బ్రహ్మవలన నే; నపుడు
సరకుసేయను నరసమితి,[3]వానరుల.
నా మోసమెల్లను నాకుఁబైవచ్చె.
నేమని చెప్పుదు నీ దురవస్థ!
కోట మీ రేమఱకుండి వాకిళ్లఁ
బాటించి [4]యెంతయు బలుకాపు లిడుఁడు.
దురములోపలఁబ్రహస్తుఁడు మొదలైన
యురువీరులందఱు నొగిఁబోరి పడిరి.
మఱి యింక రామలక్ష్మణుల జయింప
నెఱి బిరుదెవ్వఁడు నిజముగా నిందు!
బహుసంగరాంగణ పరిణతుండైన
సహజశూరుఁడు రామజనపాలుమీఁద
నడవ నేర్చినయట్టి నా తమ్ముఁడైన
కడిఁదివీరుఁడు కుంభకర్ణుండుగాక
వినుతింప మఱియొండువీరుండు గలఁడె?"
యనుచు నద్దశకంఠుఁడందఱఁజూచి:

దనుజులు కుంభకర్ణుని
నిద్ర మేల్కొలుపుట

"నెఱయంగ నిరుమూఁడునెలలు నిద్రించి
మఱి మేలుకని సభామంటపంబునకు
నలరి యేతెంచి మంత్రాలోచనంబు
పొలుపారఁగావించి పోయి క్రమ్మఱను

1.రి. 2. గలయంగ నేఁడిటు తెలిసె. 3. మోసమున. 4. నలుగడ.

నేఁడు తొమ్మిదినాళ్ల నిద్రమై నున్న
వాఁడు; శత్రులనెల్ల వధియింపఁగలఁడు.
ఆతని మేల్కొల్పి యతులవిక్రముని
నే తెఱంగుననైన నిటకుఁదెం."డనిన
బహుగంధపుష్పముల్ భక్ష్యభోజ్యములు
బహువిధంబులఁగొని పఱచి రాక్షసులు
నాతతానం[1]తభోగాస్పదంబగుచుఁ
బాతాళమునుబోలెఁ బరగెడుదాని,
మహనీయశతకోటిమహిమచే నింద్రు
మహితాలయముఁబోలె మానైనదాని,
నిఖిలంబునందును నెగడు తేజమున
శిఖినివాసముఁబోలెఁ: జెలువైనదాని,
సమధికంబైన భీషణవృత్తి గలిగి
యమ నివాసముఁబోలె నమరినదాని,
వివిధ మేదోమాంసవితతిఁగ్రవ్యాదు
భవనాంగణముఁబోలె భాసిల్లుదానిఁ,
నిరుపమతరవారుణీయుక్తమగుచు
వరుణాలయముఁబోలె[2]వాలినదానిఁ,
దిరమైన యా సుగంధిశ్వసనముల
మరుదాలయముఁ బోలె మలసెడుదాని,
విలసిత నిధులచే వెలసి కుబేరు
నెలవునుబోలె వర్ణితమైనదాని,
నురువిభూతికినెల్ల నునికిపట్టగుచు
హరునివాసముఁబోలె నలరినదానిఁ,
గలిగిన పద్మరాగ ప్రభావళుల
నలువ యున్నెడఁబోలె నలువైనదాని,
నఖిలాశలఁద్రియోజనాయతంబగుచు
సుఖతరంబగు గుహ సొచ్చి యచ్చోట
[3]నా విపులపుటూర్పు లడరినఁదూలి
లావున నెట్టకేలకుఁజేరఁబోయి
కడునొప్ప నెంతయుగరగరనైన
వెడలుపుగల హేమవేదికమీఁద
నంసంబుతోఁగపోలాం[4]కంబుఁజేర్చి
హంసతూలికతల్పమందు [5]శయించి
యుడుగక తఱచైన యూర్పులతోడ
బెడఁగైన యా ఘర్మబిందులతోడఁ
గరమొప్ప మోడ్చినకన్నులతోడఁ
దరమైన కపురగంధపుఁబూఁతతోడ
నురమున నెంతయు నుజ్జ్వలంబగుచు
నెరసిన మణిహార నికరంబుతోడ
సల్లలితానంద సంపదతోడ
నెల్లప్పుడును దన్ను నెఱుఁగమితోడ
సరస నిద్రాంగనాసంభోగకేళిఁ
బరిణమించినభంగి భాసిల్లువానిఁ
బలుమాఱు దివిజులభం[6]జించునట్టి
కల లర్థిఁగను కుంభకర్ణునిఁగనిరి.
కని"యిట్టివాని[7] కీ ఘననిద్ర యిచ్చె
వనరుహాసనుఁ."డని వగచుచు నప్పు
డాతనిముందర నన్నరాసులును
బ్రాతిగా మహిషవరాహమాంసములుఁ
బోసి యంచితగంధపుష్పార్చనములు
చేసి ధూపంబులు చెలువొప్ప నిచ్చి
పొరిఁబొరి బహుదీపములు నివాళించి
కరములు మొగిచి పొగడ్తలు నెఱపి

1. ద. 2. వఱలిన. 3.నా వీరునిట్టూర్పు. 4. గం. 5. నిద్రించి. 6. గిం. 7. కే గతి.

పిడుగులు మ్రోసినపెక్కువకంటె
నెడప కార్చుచు బొబ్బలిడుచుఁజీఱుచును
నురువడి శంఖంబు లూదుచు బెట్టు
మొరయంగ నిస్సాణములును భేరులును
జెందివ్రేయుచుఁదోనసింహనాదములు
నందంద చెలఁగింప నమ్మహారవము
దక్షతఁబాతాళతలము దిక్కులును
నక్షత్రపథమును నాకంబు నిండె.
నంతకుఁదెలియక యా కుంభకర్ణుఁ
డంతకంతకుఁగడు నగ్గలంబైన
నిదురవోవఁగఁజూచి నిఖిలరాక్షసులుఁ
గదలును ముసలముల్ ఘనముద్గరములుఁ
బెనుపారు[1]పట్టిస భిండిపాలములు
మునుమిడి యందఱు ముసరివ్రేయుచును
బదివేలకుంతముల్ బరులఁగ్రుమ్మియును
వదలక కొండలు వైచియుఁబోక
యురముపై నందంద యుఱికి పాదములఁ
గరము మెట్టియు మేలు కాన్పంగలేక
తడఁబడ సింహనాదములు సేయుచును
గడు బెట్టుగాఁగ శంఖంబు లూదుచును
బటునాదములు గ్రందువడఁగుంభవాద్య
పటహ భేరీభూరిబహుతూర్యములును
దొడరి మ్రోయింపుచుఁదోడన మఱియు
నుడుగక పదివేవు రుగ్రరాక్షసులు
క్రందుగా నిస్సాణఘనత రారావ
మందంద చెలఁగింప నా రభసమున
నీలాద్రియునుబోలి నిశ్చలుండగుచు
నా లోనఁ దెలియక యతఁడున్నఁజూచి
కరుల హయంబుల ఘనతరోష్ట్రముల
నురు లులాయములచే నుఱ[2]కత్రొక్కించి
కొంకక మేనెల్ల గుదియల మోఁది
యంకించి సకలవాద్యములు వాయింప
లంక గంపించి కోలాహలంబయ్యె;
శంకించె నవ్వనచరసేనయెల్ల.
నిటు సేయునప్పుడు నేమియుఁదెలియ
కటునిద్రవోవంగ నఖిలరాక్షసులు
కొందఱు దిక్కులు ఘూర్ణిల్ల భేరు
లందందవ్రేయుచు నధికదర్పమునఁ,
గొందఱు పర్వతగుహలెల్ల నద్రువ
దందడి సింహనాదములు సేయుచును,
గలయంగఁగొందఱు కరములఁబెనఁచి
పెలుచ శిరోజముల్ వెఱికివైచుచును,
గొందఱు ఘనకర్ణకుహరముల్ సొచ్చి
క్రందుగా గూబలు గఱచి పట్టియును,
నటు ఘోరమగుబాధ లడరించి మఱియుఁ
బటుగదా ముద్గర ప్రాస ఖడ్గముల
ముసలంబులను బెట్టు మొగము నురంబు
మసల కందఱుఁబలుమఱు వ్రేయ నేయఁ
దన నిద్ర యించుక దఱిగి యంతటను
మనుజాశనుండొక్క మఱి యావులింపఁ
దఱచు[3]గాఁబెక్కువిధంబులఁజుట్టి
యిఱియమ్రోఁకుల సంధులెల్ల బిగించి

1. బల్లెముల్, పట్టెముల్. 2.ముఁద్రొ. 3. సమ్మెట లురస్స్థలమున వైచి, గా నగ్నులు దరికొనవైచి.

తెరలఁ[1]గ్రాఁగిననూనెఁదెచ్చి కర్ణములఁ
గర ముగ్రముగ వేయుఘటములు వోసి
మునుకొని యాతని ముకుగోళ్లయందు
[2]ఘనమైనపారలఁగనలఁబెట్టియును
నేక యత్నంబున హేమదండముల
భీకరగతిమ్రోయ భేరులు వ్రేయ
విడువక కరిహయవితతి నురంబుఁ
గడఁగి త్రొక్కింప రాక్షసుఁడు [3]శంకించి
చక్క శే[4]షోగ్రహస్తంబులు సాచి
యొక్కింత మేల్కని హుమ్మని నీల్గి
బడబాముఖాభమై పరగిననోరు
కడుఁజూడ వికృతంబుగా నావులించి
"యుఱవైనయట్టి సాయుజ్యపదంబు
నెఱయంగ రాముండు నేఁడు నాకిచ్చు;
నీ[5]రీతి నిద్ర నాకే?"లని దాని
దూరంబుగాఁ[6]బెడఁద్రోచెనో యనఁగఁ.
గనువిచ్చి యసురులు గంపింప మేలు
కని కుంభకర్ణుఁడుగ్రతఁగూరుచుండెఁ
బ్రళయకాలమునాఁటి భానుబింబంబు
చెలువంబుతో మోము జేవుఱింపఁగను,
బటువింధ్యగుహలలోపలనుండి వచ్చు
చటులానిలంబులసరియూర్పు లెసగఁ,
బ్రళయకాలార్కబింబంబులుఁబోలెఁ
గలయంగ నెఱ్ఱనికన్ను [7]లు మెఱయ.
దానవులిట్టు లాత[8]ఁడు మేలుకొనఁగ
దానవేశ్వరునియొద్దకుఁ[9]బోయి నిలిచి:
"దేవ! నీ తమ్ముఁడెంతేనియు బాధ
గావింపఁగా మేలుకనియె; నింతటను
నటు కయ్యమునకుఁబొమ్మందుమో? కాక
యిటు తోడితెత్తుమో? యే తెఱం?"గనుడు
రాగిల్లి"తోడ్కొని రండు.[10]"నావుడును
వేగంబె యా దైత్యవిభునాజ్ఞ వచ్చి
తన కట్టెదుర నున్న దానవప్రతతిఁ
గనుఁగొని యా కుంభకర్ణుండు పలికె:

రాఘవులు దండెత్తుట విని
కుంభకర్ణుఁడు కుపితుఁడగుట

"మీరు నన్నేటికి మేలుకొల్పితిరి?
యా రావణునకుఁగార్యంబేమి పుట్టె?
నది యేమి చెప్పుఁడా?" యనవుడువారు:
"త్రిదశారిచేతనే తెలియు[11]ము నీవు;
నినుఁదోడితెమ్మని నిర్జరారాతి
పనిచె; నింతియకాక, పని[12]యెట్టి దెఱుఁగ".
మనవుడు జలక మింపారంగ నాడి
చనుదెంచి యెంతయుఁజతురత మెఱసి
చారువస్త్రములు భూషణములుఁదాల్చి
భూరికోటీరదీప్తుల నొప్పుచుండ
నతిముదంబున నప్పుడా దైత్యులెల్ల
నతని కనేకభక్ష్యములు భోజ్యములు

1. గాఁచిన. 2.ననలతప్తశలాక లందంద పెట్టి - యేఁ. 2.స్రుక్కియును. 3. షాగ్ర (భ) 5.రిత్త . 6.బడఁ. 7. లతోడ. 8.ని... కొలిపి. 9. బాఱుతెంచి. 10. పొం"డనిన. 11.ఁడు మీరు 12. యిట్టి దనఁడు.

మధువును సూకరమహిషమాంసములు
నధికమౌమెదడును నాజ్యభాండములు
ముదముతోఁగొనివచ్చి ముందఱ నిడిన
మొదల మేదోమాంసములు ప్రీతి నమలి
రుధిరంబు మద్యంబు[1]రూఢిగాఁగ్రోలి
యధికసంతుష్టుఁడై యతఁడున్నఁజూచి
మ్రొక్కి నిశాచరుల్ ముందఱ నిలువ
నక్కుంభకర్ణుఁడిట్లనియె వారలకు:
"మీరు నన్నేటికి మేలు కొల్పితిరి?
వారక రాక్షసేశ్వరునకు శుభమె?
యెడరు పుట్టదుగదా యెవ్వరివలన
నడరి యీ లంకకు? నట్లైన నిపుడ
యడఁచెద[2] నా భయం; బమరేంద్రునైన
వడిఁగిట్టి నాకంబువలనఁబాపెదను;
నార్చెదఁగాలాగ్నినైనను బొదివి;
తీర్చెదఁబగవారి తీవ్రదర్పములు."
ననిన యూపాక్షుండు హస్తముల్ మొగిచి
కనుఁగొని యా కుంభకర్ణుతో ననియె:
"విను నిశాచరవీర! విబుధులవలన
[3]దనుజులవలన గంధర్వులవలన
నే భయంబెన్నఁడు నెఱుఁగ[4]ము;మాకు
నీ భీతిఁబుట్టించి రిప్పుడు నరులు.
దివిజారి జానకిఁ దెచ్చుటకలిగి
రవికులోత్తముఁడైన రామచంద్రుండు
[5]కడిఁదివిక్రములైన కపులతోఁగూడి
[6]విడిసినాఁ డీ లంక [7]వేడించి యిప్పు.
డగచరుండొక్క [8]ఁడే యక్షకుమారు
మొగి సేనతోఁగూడ మున్ను నిర్జించి
లంక భస్మము సేసి లావుమైఁజనియె.
నింక నెవ్వ[9]ఁడు గెల్చు నీ మహాకపుల?
నని లోన దేవాసురా[10]దులకంటె
ఘనవిక్రమఖ్యాతిగల రాముతోడ
నుఱక కయ్యము సేసి యోడి రావణుఁడు
వెఱపునఁబఱతెంచి వెస లంకఁజొచ్చె."
నని విన్నవించిన నా నిశాచరుఁడు
కనుఁగవ విస్ఫులింగంబులు సెదర
యూపాక్షు నీక్షించి యుగ్రకోపంబు
దీపింప నౌదులు దీడుచుఁబలికె:
"సమరంబులో నేఁడు సకలవానరుల
నమితవిక్రములైన యా దాశరథుల
మడియించి కపివీరమాంసరక్తములఁ
దొడరి రాక్షసకోటిఁదృప్తిఁబొందించి
రామలక్ష్మణుల యా రక్తముల్ గ్రోల
కేమనివత్తు నే నింద్రారికడకు?
నటు సేసి వచ్చెద."నన మహోదరుఁడు
నట మ్రొక్కి ముకుళితహస్తుఁడై పలికె:
"[11]ఘనుఁడ! దశగ్రీవుఁగని చేయవలయు
పనియెల్ల విని పోయి పగవారి గెలువు."
మనవు[12]డు నా మాట"కౌఁగాక."యనుచుఁ
దన యొద్ది రాక్షసతతిఁజూడ వారు

1.ఁగ్రోలి చిత్తమున-న. 2. ఁబేర్మితో నట్లైన నింద్రు, నభమైన నమరేంద్రు...3. దనుజకింపురుష గంధ. 4.ని. 5.గాఢ. 6.రూఢితో లంక నిరోధించినాఁడు. 7.వెండించి. 8.రుం డక్ష. 9.రు గెల్తురీ 10.వలి. 11.ఘనుఁడు. 12.డౌఁగాకని యాహారకాంక్ష..

నిరవొందఁగా [1]నప్పుడిరువది యొక్క
పురుషులమాంసంబు ప్రోవుగాఁబోసి
యెనుబదిమహిషంబు లేనూఱజంబు
లును వేయుఁగ్రోడంబులును నాల్గువేలు
ఘనశశంబులును మృగంబు లార్నూఱు
ననువొందఁగాఁదెచ్చి యవి వేఱువేఱ
చంపి సుపక్వమాంసంబులు సేసి
యింపార నాతనియెదుటఁబోయుటయుఁ
దనివోవఁగుడిచి యుద్ధతి రెండువేలు
ఘనఘటంబులలోనఁగల మద్యమాని
పట పట దిక్కులు పగుల[2]ఁద్రేన్చుచును
జటులంబులైన మీసములు [3]దీటుచును
జనుదెంచునురువడి జగతి గంపింపఁ
గనుదోయి ఘూర్ణిల్లఁగా గుహ వెడలె
నల రాహువదనగహ్వరముననుండి
విలయకాలార్కుండు వెడలినమాడ్కి;
బలిఁగిట్టి ధాత్రియు బ్రహ్మాండతలము
వెలయ దట్టించుత్రివిక్రముపగిది.
నా చందమున వికృతాకారుఁడగుచు
నేచినపొడవుతో నేతెంచునపుడు
కోటయవ్వలి కపికోటు లన్నియును
మేటిరాక్షసుఁజూచి మిగిలినభీతిఁ
గొందఱు వెఱఁగందఁ,గొందఱు డాఁగఁ
గొందఱట్టిటువడఁ, గొందఱు వెఱవఁ,
గొందఱు మూర్ఛిల్లఁ, గొందఱు జలధి
యం దుఱుకఁగఁ, గొంద ఱద్దిరా యనఁగఁ
గొందఱు రాముదిక్కున కొదుఁగంగ,
నందఱఁగనుఁగొని యా సమయమున:
"సౌమిత్రి! విల్లును శరముఁదె."మ్మనుచు
రాముఁడు వలికి యా రావణానుజుని:
"నదె యాకసంబును నవనీతలంబుఁ
గదిసిన దేహంబు గలిగినవాఁడు,
ప్రళయాంబుధర తటిత్పటలంబువోలెఁ
బొలయు భూషణరుచిఁబొలుపైనవాఁడు,
మూఁడులోకములు నిమ్ముల మ్రింగునట్టి
వాఁడిమిఁదెఱచిన వదనంబువాఁడు;
కాలుండొ? యటుగాక కాలానలుండొ?
కాలరుద్రుఁడో? లయకాలమారతుఁడొ?
కాలార్కుఁడో? మహాకాలా[4]హిపతియొ?
కాలమృత్యువొ? లయకాలాబ్ధివిభుఁడొ?
కాలకాలుఁడొ? లయకాలభైరవుఁడొ?
కాలరుద్రునకును గాలరుద్రుండొ?
భీమంపురూపు విభీషణ! యిట్టి
దే మెన్నఁడును జూచియెఱుఁగము మున్ను.
దానవుఁడో?వీఁడుదైత్యుఁడో? కాక!
వీని [5]కులం బేమి?వీఁడెవ్వఁ? [6]డిందు
వాఁడె యా పురవీథి వడి నేఁగు[7]చున్న
వాఁ!డెవ్వఁడెఱిఁగింపు? వానిపేరేమి?
వీనిఁగనుంగొని వెఱచిరి కపులు;
వీని చందము[8]గడువెఱఁగయ్యె."ననుడు

1. నూటయిరు... 2. నార్చు. 3. దీర్చు. 4. ధి. 5. విధం. 6. డిట్టి. 7. దెంచు. 8.ఁజూడ.

కుంభకర్ణుని శాపవృత్తాంతము

నా విభీషణుఁడు రామాధిపుఁజూచి:
"దేవ! యీ దైత్యుని తెఱఁగెల్ల వినుము:
వరనందనుఁడు విశ్రవసునకు నితఁడు;
కరముఁగ్రూరుఁడు; కుంభకర్ణుఁడన్ వాఁడు;
రావణుతమ్ముఁడు; రణవీథిఁగిట్టి
దేవసంఘంబుల దిక్పాలకులను
బలుమాఱుఁదోలిన బాహుబలాఢ్యుఁ;
దలఘుశూలాయుధోద్ధతసత్త్వధనుఁడు;
బ్రహ్మాండమైననుఁబగులింప నోపు;
బ్రహ్మాదులకు[1]వట్రపడఁడు సత్త్వమున;
వీఁడుపుట్టినయప్పె వికృతం[2]పునోరఁ
బోఁడిమి చెడ జీవముల మ్రింగఁజొచ్చె.
మునుమిడి యటుజీవముల మ్రింగమ్రింగ
విని వజ్రి కోపించి విపులవజ్రంబు
వీనిపై వైచిన వీఁడు[3]గోపించి
యా నాకగజదంత మ[4]గలించి పెఱికి
సురపతి నేసిన సురసుర స్రుక్కి
సురపతి యప్పుడు సురలతో వచ్చి
యంభోజభవుఁగాంచి హస్తముల్ మొగిచి:
"కుంభకర్ణుండను ఘోరరాక్షసుఁడు
పొలుపారఁబ్రజలఁజంపుచునున్నవాఁడు;
సొలవక సురల నేఁచుచునున్నవాఁడు;
కడఁగి పరస్త్రీలఁగవయుచున్నాఁడు;
తొడరి లోకములెల్లఁ ద్రుంచుచున్నాఁడు;
ఈ నీచుఁ డీ క్రియ నిటమీఁద నున్న
వీని నిగ్రహమున విశ్వంబు వొలియు."
ననవుడు [5]విని యప్పుడంబుజాసనుఁడు
తన మనంబున నల్క దద్దయు మిగుల
రాక్షసావలినెల్ల రప్పించి యందు
వీక్షించెఁ దప్పక వీని రూపంబు;
వీక్షించి యెంతయు వెఱఁగంది:"వీఁడు
భక్షించుఁబో వెస బ్రహ్మాండమైన
వీని చందముఁజూడ వెఱపు నాయందు
నూనెడు; వీఁడింతయుగ్రుఁడైయున్న
వీఁడాజిలోపల విదళింపకున్నె?
మూఁడు[6]గన్నుల వేల్పు ముట్టిననైన!"
నని వీనితో నప్పుడనియె నా బ్రహ్మ
"చన"దని మిగుల నాజ్ఞాపింపఁదలఁచి:
"యా పులస్త్యునియుత్తమాన్వయంబునను
నీ పుట్టు[7]టెల్లను నిఖిలభూతములఁ
బొలియించుకొఱకు [8]నా! భువనంబులెల్ల
నలుకంగ నిట్టిశౌర్యముఁజూపె!"దనుచుఁ
జావుతో సరియైనశాపంబు నిచ్చె:
"నీవు[9]డుగనియట్టి నిద్రఁబొ."మ్మనుచుఁ.
జలిపిడుగునుబోలె శాపంబు దాఁకి
[10]నిలువలే కెంతయు నిద్రితుండయ్యె.
రావణుఁడప్పు డా బ్రహ్మకు మ్రొక్కి:
"దేవ! చూడుము కృపాదృష్టితో వీనిఁ.

1. ఁబట్టువ. 2. బు గాఁగ . 3.గైకొనక. 4.వలీలఁబుచ్చి. 5. ఁగడఁకమై నం. 6. గన్నులు గలముక్కంటినైన. 7. వె . 8. నే, నై . 9. ను గడలేని, ండ కిటమీఁద,. 10. నిలిచిన నిలువున.

దారు పెట్టినచెట్టుఁదారె త్రుంపుదురె?
యే రూపమున నితఁడెంత కీడైనఁ
దగుబుద్ధి సెప్పుట దగవగుఁగాని
తగ దిటువలె శాప[1]దగ్ధునిఁజేయ.
వీని నిద్రకుఁడుది వివరింపు."మనుడు
దానవుతోడ నుత్తరమిచ్చె నజుఁడు:
"నక్కజంబుగ నిద్ర యాఱేసినెలలు;
నొక్కనాఁడెఱు[2]కచే నుండుఁబొ[3]మ్మనియె."
నంతనుండియును వీఁడవ్విధంబునను
జింత సేయక నిద్రఁజెంది మేల్కాంచు.
దేవ! యిప్పుడు నీదు దివ్యబాణోగ్ర
పావకశిఖలఁబాల్ప[4]డ నిల్వ లేక
[5]యనవసరంబున నా రావణుండు
తను మేలుకొలుపంగ దైత్యులఁబనుపఁ
దానునుఁబేర్చి యుద్ధప్రసన్నుద్ధుఁ
డై నేఁడు నగరికి నరుగుచున్నాఁడు.
వెస వీఁడు రావణు వీడ్కొనివచ్చు
నసమున మనమీఁద; నంతకుమున్న
వీని యాకృతిఁజూచి[6]వెసఁబాఱకుండ
వానరసేనలో వడిఁజాటఁబనుపు:
"దనుజుండు గాఁడిటు దారుయంత్రమున
నొనరంగఁజేసిన యుగ్రరూ."పనుచు.
నిటు చాటఁగాఁబంచి యెల్ల వానరులఁ
బటుభీతియును బాపి భండనంబునకు
సన్నద్ధులుగఁజేయ సకలాధినాథ!
మున్నె యానతి యిమ్ము! మోహరింపంగ."
ననవుడు నీలున కానతి యిచ్చి
జననాథుఁడబ్భంగిఁజాటంగఁబనిచె.
నా కుంభకర్ణుండు నట పురాంగనలు
చేకొని పూవులసేసలు చల్లఁ
జని నిండువెన్నెలసదనమో యనఁగఁ
దనరారుచున్న యాస్థానంబు సొచ్చెఁ
బరగిన ధవళాభ్రపటలంబు సొచ్చు
సురుచిరకరుఁడైన సూర్యునిభంగిఁ.
జొచ్చి యన్నకు మ్రొక్కి సొంపార నతఁడు
గ్రుచ్చి కౌఁగిటఁజేర్చి కూర్మి దీపింపఁ
గనకాసనంబిడఁగాఁబనుచుటయు
దనుజాధినాథుని తమ్ముఁడం దుండి
యన్న నాలోకించి:"యసురాధినాథ!
నన్నుఁదెల్పినకారణంబేమి నేఁడు?
ఎవ్వఁడు నీ[7]దెస నెగ్గొనరించె?
నెవ్వనిఁజంపుదు? నే తెఱం?"గనుడు
నా కుంభకర్ణున కనియె రావణుఁడు:
"నీకుఁబెల్లగుచున్న నిద్రపెంపునను
నే కార్యగతియును నెఱుఁగవుగాన
చేకొని యంతయుఁజెప్పెద వినుము:
రాముఁడిప్పుడు దశరథనందనుండు
సోమించి నామీఁద సుగ్రీవుఁ గూడి
వననిధి బంధించి వచ్చి యీ కోట
[8]వెనుకొని బలువిడి విడిసియున్నాఁడు.

1. తప్పునిఁ. 2.ఁగుచు నొగినుండు ననియె. 3. మ్మెపుడు–నెలలాఱునిండక నెఱి మేలు కొల్పఁ–గడు నద్దినంబునఁగడతేరు ననియె– నంత నుండి... 4.డి. 5.యని నోడి చని యట యా. 6. వెఱవకయుం. 7. యెద. 8. మునుకొని ముట్టడి ముంచి.

అనికిఁజొచ్చుటయుఁబ్రహస్తాదివీర
దనుజులనందఱ ధరమీఁదఁగూల్చె.
వానరవీరు లెవ్వరుఁజావ రందుఁ;
గాన యా రామలక్ష్మణుల జయించి
యా వాలిసుత రవిజాదులఁజంపి
లావును జెడకుండ లంక రక్షింపు."

కుంభకర్ణ హితోపదేశము

మని పెద్దకృప వుట్ట నాడు వాక్యములు
విని కుంభకర్ణు డా విబుధారి కనియె:
"మును నాఁటి యేకాంతమున మంత్రులెల్లఁ
గనుఁగొన్న యాకీడె కాక చింతింప
వారక యిది నేఁడు వచ్చిన కీడె?
యే రూపమున నిది యేటికిఁదప్పు?
మదముపెంపునఁజేసి మఱి యెవ్వఁడైనఁ
దుది మొదలెఱుఁగక తొడరుఁగార్యంబు
వాఁడుగదా, యెల్లవలనఁజేటొందు;
వాఁడని చెప్ప నెవ్వఁడు నీవె కాక?
మతిగలమంత్రుల మంత్రానుమతులఁ
గృతకార్యములు [1]పచరించు నే విభుఁడు
నొగిఁబ్రభుమంత్రసముత్సాహశక్తు
లగణిత ఫలదంబులై వాని కమరుఁ.
బతి దేశకాలవిభాగంబు లెఱిఁగి
చతుర[2]జన ద్రవ్యసంపద గల్గి
కార్యంబు[3]నకు మఱి కార్యమూహించి
కార్యవిఘ్నప్రతీకారంబు[4]సేసి
ఫలసిద్ధి గైకొని బహు[5]రాజ్యభోగ
ముల నిత్యుఁడై యుర్వి[6]మోదింపవలయుఁ
బగవాని బలశక్తి[7]భావించి సంధి
తగు బుద్ధిమైఁజేయఁదల[8]పోయవలయు;
రూపింప సమ[9]బలారూఢునితోడ
నేపుమైఁజని నిగ్రహింపంగవలయు;
నటుకాక బల[10]శూన్యుఁడగుట చింతించి
పటుసత్త్వుఁడై శత్రుపై నెత్తవలయు;
విడిసిన[11]బలిమి వివేకించి[12]మీఁద
విడి[13]సి మార్తుర గెల్వ వెర వూఁదవలయు;
వైరు లసాధ్యులై వా[14]లినవారి
లో రెండువుట్ట నాలోచింపవలయు;
నతి సత్త్వులై వైరు లజితు లైరేని
హితబుద్ధిమై నాశ్రయింపంగవలయు;
నీ యాఱుగుణముల నెఱిఁగి వర్తించు
నా యవనీశ్వరుఁడభివృద్ధి నొందుఁ;
బూని యే పురుషుఁడెప్పుడు సామభేద
దానదండము లుచితము దప్పఁజేయు
నెఱయ[15]వానికిఁగల నీతిశాస్త్రములు
కొఱమాలియుండు నిక్కువ మివ్విధంబు
పరధన పరదార పరచిత్తుఁడెవ్వఁ
డరయ నాతఁడు కులమంతయుఁజెఱచు."

1.రికించు. 2.త జనధన. 3. మీఁదగు. 4. లెఱిఁగి. 5. భోగభాగ్య. 6.మొగి నేల వలయు. 7.ఁబాటించి. 8.కొన. 9.బల. 10. హీనుఁ. 11.చోటు. 12. చూచి. 13. ని, చి. 14. లుదురేని – వారిలో భేదింపవలయు రెండుగను. 15.ంగ నాతని.

న[1]ని కుంభకర్ణు[2]ఁడిట్లాడు వాక్యములు
విని రావణుఁడు క్రోధవివశుఁడై పలికె:
"నను నన్న యనుచు మనంబునఁగొనక
కినిసి యిబ్భంగి శిక్షించెదు వచ్చి!
యీ వృథాజల్పంబు లింక నేమిటికి?
నే విధంబుననైన నీ కార్య మేను
గడవంగఁ; జేసితిఁ; గాదన కీవు
కడిమిమై నిది చక్కఁగాఁ జేయు మింక.'
ననవుడు విని యప్పు డా కుంభకర్ణుఁ:
"దనిసేయఁబోయెద; నైన నింకొకటి
విను దానవేశ్వర! వేడుక నొక్క
దినమున నే నిద్రదెలిసిననాఁడు
చేకొని కడుఁబెక్కు జీవుల మ్రింగి
యేకాంత[3]మొక్కచో నే నున్నచోట
కనఘుఁడు నారదుం డరు[4]గుదేఁగూడఁ
జని విన్నవించితి సంయమితోడ:
"నెక్కడనుండి; నీ విటు[5]సంభ్రమమున
నెక్కడపోయెద; వెఱిఁగింపు నాకు."
ననవుడుఁ:"గనకాద్రియందుండి రాక;
విను వార్త లన్నియు వినుపింతు నీకుఁ:
బంకజాసనుఁడును ఫాలలోచనుఁడు[6]ఁ
బంకజోదరుఁడును బాకశాసనుఁడు
ననలుండు[7]యముఁడును నంబుధీశ్వరుఁడు
ననిలుండు యక్షేశుఁడౌ కుబేరుండు
నోషధీపతియును నుష్ణకరుండు
శేషగ్రహంబులు సిద్ధులు మునులుఁ
గిన్నర గంధర్వ గీర్వాణ గరుడ
పన్నగ గుహ్యకప్రముఖసంఘములు
సభగూడి మంత్రవిచారంబు సేయ
శుభమతి నూహించి సురగురుండనియెఁ:
"గ్రోధించి మనలఁగైకొనక లోకములు
బాధించుచున్నాఁడు పంక్తికంధరుఁడు;
శుంభద్బలంబున సుడివడఁజేసి
జంభారి భంజించె సమరంబులోన;
వడి నంతకునిఁదోలె; వరుణు[8]నోడించె;
నొడిచెఁగుబేరుని నురు[9]బలంబెసగఁ;
గట్టల్కతో నతిగర్వంబు మెఱసి
పట్టి ధర్మాత్ములఁబలువురఁజంపె;
దినకరచంద్రుల తేజంబు లణఁచి
తన యాజ్ఞ నడవంగ దట్టించి పనిచె;
గ్రహముల నందంద కారించె;మంత్ర
మహితంబు లగుచున్న మఖములు చెఱిచె;
వఱలు మహోద్యానవాటికల్ వెఱికెఁ;
జెఱవట్టె నుత్తమస్త్రీలఁ బెక్కండ్ర.
నివి లోనుగా బాధలిట్లు సేయుచును
భువనంబులకు భీతి పుట్టించెఁగాన
యదరి రాక్షసులతో నద్దశాననుఁడు
చెడు నుపాయము మీరు చింతింపుఁడింక."
నని బృహస్పతి పల్క నా మాటలెల్ల
విని బ్రహ్మ వల్కె నా విబుధులతోడ:

1.ను. 2.నుదాత్త. 3. మున నెమ్మి నే. 4. దేర సెదురు –చ. 5. సంభ్రమించి – తె . 6. నంకిలి పడుచు నా యమరవల్లభుఁడు. 7. యమనైరృతాంబుధీశ్వరులు. 8. ఁగారించె. 9. బలోజ్జ్వలునిఁ, బలం బడఁగఁ.

"వర మిచ్చినాఁడ నే వానికి మున్ను
సురగరుడోరగాసురయక్షవరుల
చే[1]నైనఁ జావమి సిద్ధంబుగాఁగ.
దీనికి మాఱు చింతించితి వినుఁడు:
తడవఁడు మనుజుల దైత్యుండు; గాన
తడవ నేనును వరదానకాలమునఁ.
గాన రావణుని సంగరరంగమందు
మానవు లోర్తురు; మనుజలోకమునఁ.
జనియింపఁబ్రార్థింపఁజనుఁడాదివిష్ణు
వనజనాభుని లోకవంద్యు ముకుందు."
ననవుడు సురమునులట్ల కావించి;
రనఘుండు హరియు మర్త్యంబునఁబుట్టె"
నని నారదుఁడు సెప్పి యరిగె దైత్యేశ!
దినకరకులుఁడాదిదేవుండు గాని
మనుజుండుగాఁడు రామక్షితీశ్వరుఁడు;
జనకనందన నిమ్ము; శరణను వేగ;
వనచరులెల్ల దేవతలుగాఁదలఁపు;
దనుజేశ! నా మాట తథ్యంబు నమ్ము."

కుంభకర్ణోపదేశమును
రావణుఁడు తిరస్కరించుట

మనినమాటలు విని యద్దశాననుఁడు
తనలోన నధికసంతాపాగ్నిఁగుంది
యొక కొంతతడ వూరకుండి నిట్టూర్పు
ప్రకటంబుగాఁబుచ్చి బహుచింత నొంది
వెఱచియు వెరవని విధమున నప్పు
డఱిముఱిఁగోపించి యనుజన్ముఁజూచి:
"సొలవక[2]యెపుడు విష్ణుఁడు విష్ణుఁడనుచుఁ
బలికెదు; నీ కింతభయ మేలపుట్టె?
విష్ణుఁడైయున్నను వెఱవ[3]ని నేను;
విష్ణుండు మానవవేషుఁడై యున్న
వెఱతునే? నన్నేల వెఱపించె దిట్లు?
వెఱచెదేనియు నీవు వెఱతుగా[4]కింక
నా రాఘవుఁడు విష్ణుఁడౌఁగాక! యింద్రుఁ
డా రాఘవుని తమ్ముఁడౌఁగాక! హరుడు
నా రవినందనుండగుఁగాక; యెందుఁ
బోర వారికి విధిపో యేను దలఁప.
నెఱయంగ నీ వెల్ల నీతిశాస్త్రములు
నెఱుఁగుట నిష్ఫలం బిటు విచారింప;
నతి విరోధము గొన్న యా రాముతోడ
నతి హీనమైత్రికి నాస చేసెదవు?
సమరోర్వి మనలను సమయింప, మునుల
నమరుల రక్షింప[5]నని విచారించి
యంచితదేవత్వమటు మాని వచ్చి
వంచన నిటు మానవత్వంబు నొంది
జగదేకరక్షకై సరసిజోదరుఁడు
జగతిపై రాముఁడై జనియించినాఁడు.[6]
వైరంబు గొని మనవధకొఱకైన
యా రాముతో సంధి యదియేల పొసఁగు?
వాసి దూలఁగఁబోయి వానరాశ్రితుని
నీ సమయంబున నేమని కాంతు?

1.ననిఁ. 2.యతఁడు. 3.ను. 4.కేమిఁ–యా. 5. నటు. 6. జగతీతనూభవఁజని తెచ్చినాఁడ – నగపడునే సంధి యతనికి మనకు – వైరంబు.....

బలి జన్న[1]మునకు నీ పంకజోదరుఁడు
పొలుచువామనమూర్తిఁబొంది తా నరిగి
ధరణి మూఁడడుగులు దానంబు వేఁడి
యరుదారఁగాఁగొని యతని బంధించె.
నొప్పార నుపకార మొనరించునతని
కప్పుడే కావించె నపకార మతఁడు;
పగగొన్నమనలను బరిమార్ప కేల
మగుడు? నెక్కడిసంధి మనకు రామునకు?
నేనును నీవు నా యింద్రలోకంబు
పైనెత్తి చని భుజాబలము లింపార
నిబిడవిక్రములైన నిర్జరేంద్రాది
విబుధులఁదోల నా విష్ణుఁడెం దరిగె?
నిను మేలు[2]కొల్పుట నీతి నీ చేత
వినఁగోరియే? నీకు వెఱ పేల పుట్టెఁ?
బ్రాణభయంబునఁబలుమాట లేల?
ప్రాణంబు తీపైన బ్రదుకు నెమ్మదిని.
ఘనమైనయాయువు గరమర్థిఁగంటి;
మునుమిడి గెలిచితి మూఁడులోకములు;
ననుభవించితిఁబెక్కులగు రాజ్యసుఖము
లను[3]పమంబగుతేజ మంతంత కెసగ;
నతిహీనవిక్రముఁడైన రామునకు
నితరులగతి నింక నే మ్రొక్కఁజాలఁ.
బోరికిఁజనుమన్నఁ బోనోప[4]కీవు
వారక యాడెదు వక్రోక్తు లిట్లు.
నిద్రవోవనె పొమ్ము నెమ్మది నీవు.
నిద్రవోయెడువాని నిర్జింప[5]రరులు.
రామలక్ష్మణులను రవితనూభవుని
భీమవిక్రములైన బిరుదువానరుల
నేనె చంపెదఁ; బెల్చ నెల్లదేవతల
నేనె చంపెద; విష్ణు నేనె చంపెదను;
నోలి యవ్విష్ణునియొద్ది శూరులను
నాలంబులోపల నధికదర్పమున
నెద్దెసఁగదిసిన నేనె చంపెదను.
బెద్దకాలము నీవు పిరికివై మనుము.[6]"
అని పల్కి వెండియు నద్దశాననుఁడు
కనుఁగొని యా కుంభకర్ణుతో ననియెఁ:
"జెలువారఁగా నిటు సీతయై లక్ష్మి
[7]యిలకు జనించుట యే నెఱుంగుదును;
నరయంగ రఘురాముఁ డా విష్ణుఁడగుట
పరికించి యెఱుఁగుదు భావంబులోన;
రాముచే మరణంబు రణములో నాకు
నీ మెయి సిద్ధించు టే నెఱుంగుదును.
నెలమిఁగామంబున నే సీతఁదేను;
బలిమిఁగ్రోధంబునఁబట్టి యేఁదేను;
రణములోపల రఘురాముచే నీల్గి
ప్రణుతింప విష్ణునిపరమపదంబుఁ
దక్కక పొందంగఁదలఁచి యే సీత
నిక్కంబు దెచ్చితి నీ [8]కేమి చెప్ప?"
నని పెక్కు భంగుల నాడు రావణునిఁ
గనుఁగొని యా కుంభకర్ణుఁడిట్లనియె:

1.మణఁప. 2.కాంచుట. 3.దినంబును దేజ. 4.కిపుడు. 5.రొరులు. 6.నెట్టన నీ బుద్ధి నేర్పునఁజేసి – యట్టుండె నామాట లవి సెప్పనేల? యని పల్కి..... 7.యిలను. 8. కేల దాఁప.

"నే నీకుఁగలుగంగ నేల తూలెదవు
దానవనాథ? మోదంబున నుండు;
పగ యడంచెద."నని పలికి యా స్థాన
మొగి నంతయునుఁజూచి యుచితవాక్యముల;
"నేఁడిందులో లేఁడు నిర్మలాచారుఁ
డేఁడి విభీషణుఁ[1]డింద్రారి."యనిన,
"మనమీఁద రామలక్ష్మణు లెత్తివచ్చి
రను వార్త విని సభ నందఱుఁగూడి
యాలోచనము సేయ నంతలో నీవు
వాలిన నిద్రవో వడి నేఁగుటయును
నిష్ఠతో రఘురామునికిఁ[2]బెద్దపూని
నిష్ఠురంబులు నన్ను నెఱి నాట నాడె.
నాడినఁదన్నితి నా విభీషణునిఁ
గూడదు నాకను[3]కోపంబు పేర్మిఁ.
దన్ని యంతటఁబోక తాలిమి దక్కి
"యున్నఁజంపుదు."నని యోటలే కంటి.
ననవుడు ననుఁబాసి యా రాముకడకుఁ
జని యిప్పు డవ్విభీషణుఁడున్నవాఁడు."
అని చెప్పుటయుఁ"గార్యమది తుదముట్టె;
ననికిఁబోవుటయుక్త."మని విచారించి

కుంభకర్ణుఁడు ప్రగల్భములు పల్కుట

'యింకఁబోరా'దని యింద్రారి[4]యెదుట
నంకకాఁడునుబోలె నతఁడిచ్చె బాస:
"కిట్టి భంజించెదఁ గీనాశునైనఁ;
బట్టి[5]మర్దించెదఁబద్మజునైన;
జిఱజిఱఁద్రిప్పెద శేషునినైన;
[6]వెఱఁగందఁజేసెద విహగేంద్రునైన;
బలువిడి మ్రింగెద[7]ఁబ్రళయాగ్నినైనఁ;
జలమునఁగ్రోలెద జలనిధినైన;
[8]వే పాఱఁద్రోలెద విష్ణువునైన;
రూపఱఁ జేసెద రుద్రునినైనఁ
గడఁగి[9] ఖండించెదఁగ్రవ్యాదునైన;
మెడ నుల్చివైచెద మృత్యువునైన;
వడి చెడఁజేసెద వరుణునినైనఁ;
గడుపు సించెద నలకాపతినైనఁ;
బిడికిలించెద రవిబింబంబునైనఁ;
బడఁద్రోచిపుచ్చెద బ్రహ్మాండమైనఁ;
గ్రోఁతులఁబట్టి మ్రింగుదు నను టెంత
లేఁత నా సమరకేళీసముద్ధతికి!
నా మర్కటులనెల్ల నద్రుల కనిచి
యా మనుజులఁద్రుంతు నసురాధినాథ!
నీ మనంబలరంగ నెమ్మది నుండు;
రాముఁడు నా చేత రణములోఁబడిన
సీత యనాథయై చిక్కు;[10]నంతటను;
నీ తలంచినకోర్కి నీకు సిద్ధించు."
ననిన మహోదరుం డా వాక్యములకు
ఘనభుజుండగు కుంభకర్ణుతో ననియె:
"సత్కులంబున నీవు జనియించినాఁడ;
వుత్కటంబగు గర్వముచితమే నీకుఁ!

1. డెట కేఁగె ననిన .2.గాను (ఁగఁ). 3. కనుగోపంబు. 4.తోడ. 5. పాలార్చెదఁ. 6.వెఱచఱఁ. 7.బడబాగ్ని. 8.నేపా... నే విష్ణునైన. 9. ఖండింతు నా ఖండలునైన. 10. నీ చేత.

[1]దగు నయానయములు దలపోయ కిట్లు
పగతుఁజంపుదు నని పలుకు నే ఘనుఁడు?
కోపంబు దీపింప ఘోరసింహంబు
నేపున నున్నవాఁడెసగు తేజమునఁ;
గేవల మానవాకృతి గాదు రాముఁ;
డా విష్ణుఁడీ రూపమై వచ్చినాఁడు;
ఆ వాలి నొక కోల నణఁచినశూరుఁ;
డా వీరవరు గెల్వ నలవియే నీకుఁ?
బ్రకటవిక్రములైన పగవారిమీఁద
నొకఁడ పోవుట మాకు నొడఁబాటుగాదు;
బలముతోఁజని మహాబలుఁడైన రాము
[2]గెలువు మీ."వని దశగ్రీవుతో ననియె:
"నేము గల్గఁగ నీకు నేల చింతింప?
నీ మనోరథసిద్ధి నెఱపంగలేమె?
జానకికొఱకు విచార మేమిటికి?
నేను[3]సంపాతియు నీ[4]ద్విజిహ్వుండు
గంభీరవిక్రమకలితబాహుండు
కుంభకర్ణుండుఁగూడికొనిపోయి రాము
నెలమి గెల్చితిమేని యే యుపాయము[5]ల
వలనొప్ప సిద్ధించు వైదేహి నీకు.
నటుకాక రామనామాంకితబాణ
చటులోగ్రపాతంబు సైరింపలేక
వడి భిన్నతనులమై వచ్చితిమేని
నడరంగ మేము నీ యడుగుల[6]కెఱఁగి
ప్రణుతోగ్రవానరబలముతోఁగూడ
రణభూమిలోపల రామలక్ష్మణుల
వధియించి భక్షించి వచ్చితి."మనుచు
నధిప! చెప్పిన మమ్ము నధిక మోదమున
నాలింగనము సేసి యర్థి మన్నించి
పోలంగ నీ వార్త పురమున నెల్ల
నీవు సాటించిన నిజముగా సీత
భావించి యటమీఁదఁబతియాస విడిచి
మతిఁబూని నీ మాట మఱిచేయు."ననిన
నతనిఁగోపించి యయ్యసురారిఁజూచి:
"యీ బొంకులగు మాటలెల్ల నేమిటికి?
నా బాహు[7]బల మేచి ననుఁజూతుగాక!
నిశ్చయంబుగ రాము నిర్జింతు నేను
[8]నిశ్చింతముగ నుండు నీ విటుమీఁద."
నని కుంభకర్ణుఁడుదగ్రుఁడై పలుక
విని రావణుఁడుఁగడువేడ్క దీపింపఁ
దనకుఁబునర్జన్మతాసిద్ధి గలిగె
నని చాల మోదించి యనుజన్ముఁజూచి:
"చని యాజి రామలక్ష్మణుల నిర్జింతు
వని నమ్మినాఁడ నీ యతులసత్త్వంబు.
శౌర్యంబునందు నీ సరియైనవీర
వర్యులు లేరు; ధ్రువంబివ్విధంబు.
మునుకొని శూలంబు మొదలుగాఁగల్గు
ఘనతరాయుధములఁగయ్యంబు సేయు.'
మని ప్రీతి రెట్టింప నతనికి నిచ్చె
ననుపమ రత్నమయాభరణములు.

1. దగినట్టి నయమతిఁ. 2.గెలుమని మఱి. 3. సింహధ్వజుం డీ. 4.హరిధ్వజుఁడు "అహం ద్విజిహ్వ స్సంహ్లాదీ కుంభకర్ణో వితర్దనః" అని మూ. 5. న. 6.కొఱఁగి. 7. బలిమికి నరులెంతవారు? 8. నిశ్చలంబుగ నుండు నీవు చిత్తమున.

కుంభకర్ణుఁడు యుద్ధమునకు వెడలుట

నా రావణునితమ్ముఁ డా భూషణములు
వారక తాల్చి[1]ప్రజ్వలితాంగుఁడగుచుఁ
దన[2]రారెఁబసిఁడికత్తళ మొప్పఁదొడిగి
వినుతసంధ్యాంబుదావృతగిరివోలె;
బహురత్నమేఖలాబద్ధుఁడై యొప్పె
నహిరాజబద్ధమంథాద్రిచందమున.
నొప్పి రణోత్సాహ ముప్పొం[3]గి పొంగి
యప్పుడు [4]వేడ్క నయ్యసురపుంగవుఁడు
త్రిజగద్భయంకర[5]దీప్తిమైఁబర్వి
విజయప్రదంబునై వినుతికి నెక్కి
శూలిశూలముకంటె సొంపారి మొనల
వాలినమంట లుజ్జ్వలములై నిగుడ
నిప్పులు సెదర మానితమైన పూజ
నొప్పి రత్నప్రభ నుజ్జ్వలంబగుచుఁ
బ్రతివీరశోణితభ్రాజితంబైన
యతులశూలముఁబట్టి యన్నకు మ్రొక్కి
యతనిదీవనలతో నా సభాంతరము
వితత సముద్యోగవేగుఁడై వెడలె
నీ కష్టతనువులో నే మేల నిలుతు
మో కుంభకర్ణ! రణోర్వర దీని
వైతువు ర"మ్మని వాని ప్రాణంబు
లాతతగతి నీడ్వ నరుగుచందమున.
నంత రాక్షసకోటి యా కుంభకర్ణు
నంతంతఁగూడి కయ్యంబున కరిగెఁ;
దురగంబు లెక్కి సింధురముల నెక్కి
యరదంబు లెక్కి సింహంబుల నెక్కి
కాటుకకొండలగతిఁ దనరారి
మేటి దంష్ట్రంబుల మెఱుఁగులు సెదరఁ
గ్రౌర్యమంతయుఁగూర్చి కరువిడ్డభంగి
శౌర్యంబు రూపులై చరియించు కరణిఁ.
గయ్యంబు సేఁతయె కార్యంబు గాఁగ
నయ్యైతెఱంగుల నాటోప మొప్పఁ
బరిఘ పట్టిస గదా ప్రాస కోదండ
కరవాల ముసల ముద్గర భిండిపాల
పరశు చక్రాదిక [6]ప్రకటాయుధములఁ
బరగి పదాతి యుద్భటశక్తి నడచె.
నీ చందమునఁగూడి యెల్ల[7]సైన్యములు
వే చనుదేర గర్వితచిత్తుఁడగుచుఁ
బురకామినీతతి పుష్పవర్షములు
గురియ రణోద్యోగి కుంభకర్ణుండు
చంద్రమండలనిభచ్ఛత్రంబు లొప్పఁ
జంద్రబింబాస్యలు చామ[8]ర లిడఁగఁ
దురగహేషలును సింధురబృంహితములు
వరరథనేమినిస్వన పరంపరలుఁ
బటుతరనిస్సాణభాంకారములును
బటహ భేరీ శంఖ పణవనాదములు
ఘంటా మృదంగ ఢక్కారవంబులును
మింట దిక్కుల నిండి మిగుల మ్రోయంగ

---

1. యుజ్జ్వలకాంతితోడఁ. 2. రారుప(రఁబ)సిఁడి. 3. గెఁబొ. 4. చనుదెంచి య, వెడలె నయ్య
5. ప్తమై పర్వ – విజయసూచకభేరి వేయంగఁబనిచె. 6. ప్రథితా. 7. రాక్షసులు. 8. రల్ వీవఁ

కుంభకర్ణుఁడని కేఁగునపుడు
దుశ్శకునములు పొడసూపుట

వెడలినయపుడు పృథ్వీభాగ మగలె;
జడధులు గలఁగె; దిశావలి వగిలె;
గగనంబు వడఁకె; దిగ్గజములు మ్రొగ్గె,
జగములు బెగడొందె; శైలంబు[1]లురిలె.
"దౌర్జన్యమున దుష్టదానవ! నీవు
పర్జన్యు నేఁచిన ఫల[2]మింకఁగుడువు."
మని రాఘవునకుఁదోడై వచ్చి పేర్చి
తనరార వాని నదల్చినమాడ్కిఁ
గలయంగ నప్పు[3]డు కాలమేఘములు
పలుమాఱుఁబిడుగులు పరగించి మ్రోసెఁ;
"దోరంబుగా నార్చి త్రుళ్లెడు వీఁడు;
ఘోరాహవక్షోణిఁ గుపితుఁడైనట్టి
తారాధిపతిచేతఁ దాను రూపఱుట
కీ రాజవరునిచే నిటగూలుటకును
దారు సాక్షుల."మని తగఁజెప్పుకరణిఁ
దారలు[4]దుల్లుచు ధరణిపైఁబడియెఁ;
"దను[5]మున్ను నొంచినదానికై యనిలుఁ
డనయంబు రామునియాన[6] నీ యసురఁ
బడవైతు."నని[7]పేర్చి పరగినమాడ్కి
వడిగొని ప్రతికూల వాయువుల్ వీచె;
"రాముఁడు సంప నీ రాక్షసాధముఁడు
నా మీఁదఁబడునప్డు నా కెంత[8]వ్రేఁగు
పుట్టునో;"యని భీతి వుట్టి కంపించు
నట్టిచందంబున నవని గంపించెఁ;
"బక్షపాతుల మని పరికింపవలదు
రాక్షసాధమ! నీవు రాఘవేశ్వరుని
ఖగములచేఁజావఁగల."వనుకరణి
ఖగములు సుడివడఁగాఁబాఱఁజొచ్చె.
నవియెల్లఁగొనక సాహసము రెట్టింప
సవరణ యుడుగ కుత్సాహంబు మిగులఁ
"జూపులచేతనే చూర్ణం బొనర్తుఁ
గోపించి వానరకులమెల్ల."ననుచు
మేటియై వచ్చుచు మీఱి కన్గొనియెఁ
గోటయవ్వలి కపికోటులనెల్లఁ.
గపులును నా కుంభకర్ణునిఁజూచి
విపరీతమారుతవిహత మేఘముల
కరణిఁబాఱఁగఁ గుంభకర్ణుండు లంక
యురువడి వెడలి[9]మిన్నులియంగ నార్చె.
నా యార్పు విని వానరావలియెల్లఁ
బాయనిమూర్ఛ పాల్పడి భువిఁద్రెళ్లె;
శరనిధి గలఁగె; భూస్థలి గంపమొందె;
సురలకుఁగడు భీతి సొచ్చెఁజిత్తముల.

వానరకుంభకర్ణుల యుద్ధము

నంత వానరవీరు లంతలోఁదెలిసి
యంతకాకృతిగల యా కుంభకర్ణుఁ
గిట్టి పాదపముల గిరిశృంగములను
బట్టి బెట్టుగ నెదుర్ప[10]డ వ్రేసి యార్చి
పొరిఁబొరిఁబోరుచోఁబోనీక పొదివి
తరుచరసేనపై దానవసేన

1. లదరె. 2.మెల్లఁ. 3. డకాల. 4. మండుచు. 5. నలయించిన దానికి న. 6. చే వీని. 7. వచ్చి ప్రబలిన. 8.బళువు. 9. మిన్నురులంగ. 10. డి యార్చి పేర్చి.

యురువడిఁగదియ నిట్లుభయసైన్యములు వదలక వానరావలిఁజుట్టుముట్టి
బరవసంబునఁదలపడియె నా వేళఁ మదముపెంపునఁబలుమఱుఁగరిఘటలఁ
బ్రలయకాలమునాఁటిపటుసాగరములు బదముల సన్నలఁ బైఁ గదియించి
తలకొని యొండొంటిఁదార్కొన్నభంగి. కడకాళు లొడియించి కరములవలన
నొడళులు నెమ్ములు[1]నూరులు బరులుఁ నెడపక నేలతో నెత్తి వ్రేయించి
బొడిపొడిగాఁజేసి పోనీక మఱియుఁ మెదడునుఁబునుకలు మేదినిఁగలయఁ
దవిలి ప్రేవులు మెడల్ దలలు ఫాలములు బదములఁద్రొక్కించి భయదంబుగాఁగ
నవియంగ[2]బెట్టు రథ్యములఁద్రొక్కించి నోలిఁజూర్ణంబులై యుర్వి[7]నొండొండ
కడ[3]లఁగీలించినకత్తులచేతఁ రాల నుగ్రప్రదరముల నేసియును
గడికండలుగఁజేసి కట్టల్కతోడ గరులపై నున్న రాక్షసు లేపు మీఱి
నంతఁబోవక భూనభోంతరంబెల్ల యురువడిఁగెడపి రత్యుగ్రతఁగపులఁ.
నంతలోపల వాఁడియమ్ములఁగప్పి గపులు నుగ్రంబుగాఁగవిసి యెంతయును
వడిఁబేర్చి రథములవార లిబ్బంగిఁ గుపితులై గజములకొమ్ములు వట్టి
గడిమిఁజంపిరి మహోగ్రముగ వానరుల. కుదిచి రూపణఁచియుఁ గుంభస్థలములు
వానరులును రథా[4]వళులపై కుఱికి పదములఁబఱియలుపాఱఁదన్నియును
పూనిచి వెనుకకుఁబోవఁ దన్నియును బలలంబు రక్తంబు బహుళాస్థిచయముఁ
గడునొగ లలమి బ్రగ్గన నేలతోడ గలయఁగాళ్లొగిఁబట్టి గడఁక వ్రేసియును
నడిచియు విఱిచి యల్లంతవైచియును నా యేనుఁగులమీఁద నలవుఁజలంబు
భయదంబుగా వచ్చి పాదయుగ్మముల వేయుభంగులఁజూపి వేగ[8]ంబు మెఱసి
రయమునఁజదియ సారథులఁద్రొక్కియును పట్టినవిండ్లను బాహు[9]వుల్ తలలు
బెళపెళ[5]నరములు పెనఁచి రాఁదిగిచి నట్టలు మఱువులు నవనిఁగూల్చియును
తల లురువడిఁద్రెంచి ధాత్రి వైచియును నసమునఁగపులు గజారూఢులైన
రథికులై పేర్చినరాక్షసా[6]ధిపులఁ యసురులఁజంపి రత్యంతరౌద్రమునఁ.
బృథుగతిఁజంపిరి పెక్కుచందముల. గూడి దట్టము చేసికొనియు బీరంబు
నది గని రాక్షసు లధికరోషమున లాడుచు హరులఁగ్రొవ్వడరంగఁదఱిమి

---

1. నుర్విపై రాలఁ–గడునొగల్ రథములు గాఁడంగఁబఱపి. 2.ఁబెక్కు. 3.ల(లు) గలించిన. 4. వళిఁగిట్టిమించి. 5. నుర, రథ. 6. వలుల, ధముల. 7. నందంద. 8. దానవులు 9.దండములు

పలుదెఱంగుల బాణపంక్తులేసియును
నలి సెలకట్టియల్ నాట నేసియును
సునిశితఖడ్గవిస్ఫురణ శోభిల్ల
మొన సొచ్చి [1]కడికండములుగ వ్రేసియును
నుక్కలులైన రాహుతు లేపు మీఱి
తక్కక చంపి రెంతయు గిరిచరుల.
గిరిచరవరులును గిట్టి యశ్వములఁ
గరములఁదోఁకలుఁగాళులుఁబట్టి
దెసలకు వైచియు దివికి వైచియును
వసుమతి వైచియు వ్రచ్చివైచియును
బదఘట్టనంబులఁబగులఁ[2]దాఁ[3]చియును
వదలక యామీఁద వ్రాలెడునట్టి
రాహుతులైన యా రాక్షసాధిపుల
సాహసంబున నేలఁజమరిరి కడిమి.
నమ్ముల నేసియు నడరి కుంతములఁ
గ్రుమ్మియు సురియలఁగ్రుచ్చి త్రోచియును
శితఖడ్గసమితి వ్రేసియు ముద్గరముల
వితతచూర్ణములు గావించియు మఱియుఁ
గల యాయుధముల నుగ్రతలు సూపియును
శిలలఁబాదపములఁజెదరఁబాపియును
గడిమి[4]పెంపున నిట్లు కాల్వురు గిట్టి
బెడిదంబుగాఁగఁజంపిరి తరుచరులఁ
దరుచరులును నా పదాతిపైఁగవిసి
[5]పొరిఁబొరి నాయుధంబులు విఱిచియును
నెట్టన పదకరనికరంబు లలమి
చట్టలు [6]వాపియుఁజమరివైచియును
నిరుచేతులందును నిరువురఁబట్టి
[7]పొరిఁబొరిఁదాటించి [8]పొళ్లు సేసియును
నట్టలు శిరములు నమరంగఁబట్టి
దిట్టతనంబునఁద్రెంచివైచియును
నుడుగక చంపి రత్యుగ్ర వేగమునఁ
గడిమి దీపింపఁబెక్కండ్రు రాక్షసుల.
నివ్విధంబునఁబేర్చి యిరువాగుఁబోర
నవ్వనచరులందు నసురులయందు
నిండిననెత్తురు నీళ్లభంగియును,
గండలు విరియు చెంగలువలమాడ్కి
మానితాస్యములు దామరల చందమున
నా నేత్రములు గుముదావళి పగిదిఁ.
దోరంపుఁబ్రేవులు తూఁడుల తెఱఁగుఁ
బేరిన మెదడును ఫేనంబురీతి
మెండువెండ్రుకలు తుమ్మెదపిండు పోల్కి
దండిశస్త్రంబులు తరఁగలవడువుఁ
జామరావళులు హంసంబుల రేవ
భూమిపరాగంబు పుప్పొడియొప్పుఁ
గైకొని యపుడు సంగరమహీస్థలము
భీకరంబయ్యును బెద్దయు నొప్పె
ననిమిషారులపాలి యా మృత్యుదేవి
గొనకొని వర్తించు కొలని చందమునఁ.
[9]గాన కదా యిది కాకుత్స్థరాము
నూనెడు జయలక్ష్మి కునికి పట్టయ్యె.
సురఖేచరులు మెచ్చి సొంపారి రపుడు
దురమున నిరువాగుఁదొడరి పోరాడఁ

1.నవఖండ 2.ద్రొక్కియును 3.కి 4. సొం 5.మురియలుగా శస్త్రములు. 6.చీఱియుఁ 7. యురువడి దాటించి యురుల వైచియును 8.పుడమివైచి 9. మానిత రఘురాము మంగళమూర్తి.

గపికోటి నొచ్చినఁగడఁగి [1]యందంద
కపినాయకులు సూచి కపటరాక్షసులఁ
గెరలి క్రోధంబున గిరి [2]మహీజములఁ
దరమిడి నొప్పింప దానవుల్ బెదరి
కడు వేగమునఁగుంభకర్ణుని వెనుక
కడరి పాఱిరి"శర"ణను పల్కులొప్ప.
నా కుంభకర్ణుండు నా దైత్యవరులఁ
జేకొని దిక్కులు సెదర నార్చుచును
"ఓడ; కోడకుఁ."దని [3]యూఱడించుచును
గూడి పైపై వచ్చు క్రోఁతులనెల్లఁ
జూపులచేతనే చుఱువుత్తుననుచుఁ
గోపించి శూలంబుఁగొని యార్చి పేర్చి
బలితంపుఁగపికోటిపాలిటి విధియొ,
కలుషత నేతెంచుకాలుఁడో; యనఁగ
రావణుతమ్ముఁడు రాక్షసాధీశుఁ
డా వనచరకోటి నడఁగింపఁజొచ్చెఁ.
గఱకైన యా కుంభకర్ణుని[4]యెదుర
నెఱవైన కడిమిని నిలువలే కపుడు
వడి మూర్ఛ నొంది యుర్వరఁబడువారుఁ
గడువడి నెత్తురుల్ గ్రక్కెడువారు,
సేతువుత్రోవకై చెడి పాఱువారు,
వాతూలగతి దివి వడిఁబ్రాఁకువారు,
నగు వానరులఁజూచి[5]యదరి యంగదుఁడు
తగ నప్పు డతిబలోదగ్రుఁడై పలికె:
"నేల వానరులార! యిటు సెడి పార
నేలినపతి డించి యేపు వోకార్చి?
[6]వరకపీంద్రులు మహావంశ[7]సంభవులు
కెరలి పాఱుదురె ప్రాకృతులచందమున?
రామునిముందర రణములోఁబడిన
రామణీయక సురరాజ్యంబు గలుగు;
నటుగాక బ్రతికిన[8]నతికీర్తి గలుగు;
నిటు మగుడుఁడు; పాఱ[9]నేల మీ?"కనుచు
బుద్దులు సెప్పుచుఁబురికొల్పి యొక్క
గ్రద్దన మగుడించెఁగపికోటినెల్ల.
నా కపు లంగదు నతులవాక్యములు
గైకొని యొప్ప నా కర్ణించి మించి
ప్రాణంబు లిత్తుము రామున; కతని
ప్రాణంబుకంటె మా ప్రాణ[10]మే?"మనుచుఁ
గొండలుగొని వచ్చి కో యని యార్చి
కొండఁబోలినదైత్యు గుండెపై వైవ
శూలంబు గొని వడిఁజూర్ణంబుసేసె
నా లోన రాక్షసుఁ డా పర్వతముల;
వదలక యంతఁబోవక రౌద్రమెసగ
గద చేతఁగొని త్రిప్పి కడువడి నేసి
పదియేడుకోటు లేఁబదియేడులక్ష
లదన ముప్పదివేలు నార్నూఱుకపుల
హుంకారరవమున నుగ్రత మెఱయఁ
గింకతో నా రణక్షితిమీఁదఁ గూల్చెఁ;
జెలఁగి యంతటఁబోక చేతులఁగపుల
బలువిడిఁగబళించెఁబటురౌద్ర మెసగ

1.యొండొండ. 2. తరుప్రతతిఁ. 3. యూఱడఁబల్కి. 4. యందు... కడిమికి.. 5. యంగదుఁ డేచి. 6. వాలినమగలు సద్వంశ... కేలి పాఱు... 7. వర్ధనులు. 8. నప. 9.కెలమి మీ రనుచు. 10. మేల, మెంత.

గరుడండు వెస నురగంబుల మ్రింగు
కరణి నెంతయు భయంకరవృత్తి[1]తోడ.
నా క్షణంబున నొక్క యార్నూఱుకపుల
వీక్షించి యిరువది వేవురు కపుల
లక్షించి యెనుబదిలక్షల కపుల
రాక్షసాధీశుండు రయమున మ్రింగె;
మ్రింగి [2]యంతటఁబోక మిక్కుటంబగుచు
సంగరాంగణమునఁజరియించు[3]చుండ
నరభోజనుండు వానరభోజనుండు
ధరణిపైఁ దానయై దర్పించె. నపుడు,
ఘూర్ణిల్లుచును ముకుగోళులయందుఁ
గర్ణరంధ్రములందుఁగపిసేన వెడలె.
వెడలినఁగబళించి వెండియు మ్రింగుఁ
దడయక; మఱియు ముందటితెఱంగునను
జెలఁగుచు వెడలినఁజెదరి పోనీక
సొలవక పట్టి నజ్జుగ[4]ఁజేసి నమలు;
సడలి కోఱలసంధి జాఱి భూస్థలిని
బడినఁజూర్ణంబుగాఁబదహతిఁబ్రాము.
నంత నాతనిగదాహతిఁబడ్డక్రోఁతు
లెంతయుఁ దమ మూర్ఛలెల్లను దెలిసి
యార్పులతోఁదరు లద్రులుఁ[5]దెచ్చి
దర్పించి నిలిచి రా దానవునెదురఁ.
గనలుచు ద్వివిదుండు గండశైలంబుఁ
గొని యప్పు డసురవక్షోవీథి పగుల
నడరింప నది దాఁకి యల్లంత మిట్టి
పడియె రాత్రించరబలములు సదియ.

హనుమ కుంభకర్ణునితోఁబోరుట

నప్పుడు హనుమంతుఁడధికరోషమున
నిప్పులు రాలెడు నేత్రంబు లొప్ప
గిరిపాదపంబులు గిఱికొన వైవ
నురువడి దైత్యుఁడత్యుగ్రశూలమునఁ
దుమురుసేయుచును బైఁద్రోచిరా మఱియు
నమరులు మెచ్చంగ నాంజనేయుండు
నసురపై వైచె మహాపర్వతంబు
నసమానబలుఁ[6]డితండన తన్నుఁబొగడ.
దానిచే నా దైత్యుతనువు గంపిం[7]ప
మేనెల్ల నెత్తురు మిక్కుటంబయ్యె.
దాన నెంతయు నొచ్చి దానవేశ్వరుండు
మానక మెఱుఁగులు మంటలుఁగ్రమ్మ
భూతలంబగల నభోభాగ[8]మవియ
భీతిల్లి నిర్జరబృందంబు వడఁకఁ
గర ముగ్రమైనట్టి ఘనతర శూల
మురువడిఁబూంచి సముల్లాసి యగుచు
మడవక శక్తిఁగుమారుండు పేర్చి
వడిఁగ్రౌంచగిరిమీఁద వైచినకరణి
హనుమంతుపై నెత్తి యతిరభసమున
వనచరుల్ బెదరంగ వైచె నయ్యసుర.
యటు దానవుఁడు వైవ ననిలజు[9]నురము
పటపటఁబగుల నప్పావని యపుడు

1. దోప, మెఱసి–యా. 2. యంతటికంటె మిక్కిలి యగుచు. 3. చుండె. 4. వడి. 5. బట్టి. 6. డితఁ డని కపుల్ వొగడ. 7. చి. 8. మద్రువ. 9. శిరము.

నురుకోపరస[1]మెల్ల నుమియుచందమున
దురములోపలను నెత్తురులు గ్రక్కుచును
బ్రళయకాలమునాఁటిపటుమేఘరవము
బలువున నెంతయుఁబరగ రోఁజుచును
గపులు గంపింప రాక్షసులు మోదింపఁ
గపిశేఖరుఁడు గూలెఁగలలావు దూలి.
యాలంబులో నప్పు డనిలజుపాటు
నీలుండు గనుఁగొని నెఱయుకోపమునఁ
గైకొని వైచె రాక్షసులెల్ల బెదర
నా కుంభకర్ణు మహాపర్వతమున;
వడితోడఁ[2]బై పడవచ్చు పర్వతము
బెడిదంబుగా వాఁడు పిడికిటఁబొడిచెఁ;
బొడిచిన నదియు నద్భుతముగాఁజెదరి
యెడపక చిఱుమంట లెగసి నుగ్గయ్యె.
నమరారిపై నప్పు డాగ్రహవ్యగ్రు
లమితబలోదగ్రులగు మహాకపులు
చలమున ఋషభుండు శరభుండుఁబేర్చి
కలుషత నీలుండు గంధమాదనుఁడు
నగ్గవాక్షుండును నధికరోషంబు
లగ్గలింపఁగ[3]నప్పుడడరి పెల్లార్చి
తరమిడి వానిపైఁదరుల వైచియును
గిరుల వ్రేసియుఁబిడికిళ్లఁ[4]దాఁచియును
బదములఁదన్నియుఁబటునఖప్రతతి
విదళించియును బహువిధములనొంచి
యేచిన నన్నియు నింత గైకొనక
యేచి యద్దానవుం డెసగురౌద్రమునఁ
బటుతరంబుగ నేలఁబడి తన్నుకొనఁగఁ
జటులతఁబిడికిట శరభునిఁబొడిచె.
నురువడి ఋషభుని నొడిసి రాఁదిగిచి
కరములఁగొని ముద్దగా[5]నొగిలించెఁ;
గునికిలఁబడి తన్నుకొని గుండెలవియ
ఘనుఁడైన నీలు మోఁకాల[6]ఁదాటించె;
నసమున నిగుడి గవాక్షునిఁగిట్టి
యసురేశుఁడఱచేత నదరంట నేసెఁ;
గ్రమ్మిన[7]తెగువమై గంధమాదనుని
బిమ్మిటిగొని త్రెళ్లఁబెడచేత వైచె;
రయమున రణరాగరసములు గ్రక్కు
క్రియ నెత్తురులు గ్రక్కి కెడసి రేగురును.
శూలంబుఁద్రిప్పి యార్చుచు నట్టహాస
లోలుఁడై యాలంబులోనఁ గ్రుమ్మరుచు
వితతవజ్రాభీల వృత్రారిభంగి
నతుల దండోద్దండయముని చందమున
గడు భయంకరవృత్తిగాఁగఁబెల్లార్చి
ముడివడు నెమ్మొగంబున నిప్పులురలఁ
బ్రలయ కాలమునాఁటి పటుశూలరుచులు
దొలుకాఁడ నాడు రుద్రుని తెఱంగునను.
మెఱసెఁబొమ్మనుమాట [8]మిక్కుటంబుగను
నెఱవార నందఱ నిర్జించె[9]ఁగాన.

1. మటు లుమియు. 2. దన మీఁద. 3. ఁగోప మదరఁబె. 4. బొడిచియు. 5. ఁగబళించె. 6. ధట్టించెఁ. 7. కినుకమై. 8. మిక్కిలిగాఁగ. 9. నపుడు.

సుగ్రీవుఁడు కుంభకర్ణునితోఁ బోరి మూర్ఛిల్లుట

యప్పుడు సుగ్రీవుఁ"డని సేయ నాకు
నిప్పుడు తఱి."యని యిచ్చఁజింతించి
కులశైలపతిమీఁదఁ గోపించి వచ్చు
బలభేదిపగిది నప్రతిమవిక్రముఁడు
పొరిఁబొరి సర్వాంగములు వెంచి పేర్చి
పరుషరోషానలప్రభ లుప్పతిల్లఁ
గొండలకెల్లను గొండయైనట్టి
కొండనా నొకపెద్దకొండ సేపట్టి
క్రోఁతులనెత్తుటఁ గొమరారఁదోఁగి
మూఁతియుఁదనువును ముదుకయై తోచి
వీక్షింప నరుదైన వేషంబుతోడి
రాక్షసాధీశుపై రయమున వచ్చి:
"న న్నెఱుంగవె యేను నలినాప్తసుతుఁడ;
సన్నుతుండగు రామచంద్రునిబంట;
నీకు నాకును గాక నిష్ఠురయుద్ధ;
మీ కపికోటుల నేల చంపెదవు?"
అని పేర్చి సుగ్రీవుఁడాడు వాక్యములు
విని కుంభకర్ణుండు విపులకోపమున
"సుగ్రీవ! కడు నిన్ను శూరుండ వందు;
రాగ్రహింతురె శూరు లని[1]వేళఁగాక!
శూరత రణమునఁజూపుదుగాని
యూరక వెడమాట లొప్పునే నీకు."
ననిన రాక్షసుమీఁద నర్కనందనుఁడు
కినిసి తాఁదెచ్చినగిరి యెత్తి వైచె.
వైచిన నది వాని వక్షంబుఁదాఁకి
చూచునంతటిలోనఁజూర్ణమై రాలె;
నా[2]బెడిదంబున కార్చె నిర్వాగు.
నా బల్లిదునిచేత నసుర స్రుక్కియును
దడయక యత్యంత ధైర్యంబుతోడఁ
గడుభయంకరవృత్తి గాఁగఁ బెల్లార్చి
వాసికెక్కిన యిరువదివేల తలలఁ
జేసి గంధాక్షతార్చితమూర్తి నొప్పు
శూలంబు, నిర్జరాసురులకునైనఁ
దాలుప వ్రేగైనదాని నా క్షణమె
సుగ్రీవుమీఁద వైచుటయుఁబెల్లేచి
యుగ్రంపుమంటల నుజ్జ్వలంబగుచు
నేలయు నింగియు నిఖిలదిక్కులును
జాలంగ దరికొని సాగి మండుచును
బదివేలపిడుగుల పగిది మ్రోయుచును
వదల కర్కజుమీఁద వచ్చుట సూచి
ఘనవిషజ్వాలోరగప్రభుఁబట్టి
వినతాత్మజుఁడు ద్రుంచువెరవు దీపింప
నెడ సొచ్చి హనుమంతుఁడేపార నొడిసి
కడుఁబెక్కు తునియలుగాఁద్రుంచివైచి
కుప్పించి దాటి యెక్కుడుపేర్మి నార్చె
నప్పుడు వానరు లందంద పొగడ.
శూలంబు విఱుగుట సూచి కోపించి
యాలోన వేగ నయ్యసురేశ్వరుండు
కనలుచు వచ్చి లంకామలయాద్రి
ఘనశృంగ మెత్తి యర్కజుమీఁద వైచె.

---

1. వెలిగాఁగ. 2. బెట్టిదంబున.

నుగ్రంబుగా నది యురముఁదాఁకుటయు
సుగ్రీవుఁడపుడు రోఁజుచు నేలఁబడియె.
నాతఁడు వడుటకు నఖిలరాక్షసులు
చేతోగతులయందుఁజెలఁగి యార్వంగఁ
గుంభకర్ణుం డతిక్రూరుఁడై వచ్చి
కుంభినిఁబడియున్న గురుసత్త్వధనునిఁ
గనుఁగొని:"తలపోయఁగపిబలంబునకు
నినకులేశ్వరునకు నీతఁడే లావు.
ఈతఁడు వడుటయె యెల్ల వానరులు
నాతతగతిఁబడు; టది సెప్పనేల?

అవశుఁడై పడిన సుగ్రీవునిఁ
గుంభకర్ణుండు లంకకుఁగొంపోవుట

సుగ్రీవు మా యన్న సూచుఁగా."కనుచు
నుగ్రుఁడై కొనిపోయె[1]నొనర లంకకును
గాలానిలము వచ్చి కాలమేఘమును
గూలిచి గుహకును గొనిపోవుకరణి;
నట సురావళియెల్ల"నకట! సుగ్రీవుఁ
డిటు పట్టువడిపోవునే?"యని వగవ,
నక్కుంభకర్ణునియలవు[2]ఁజలంబుఁ
దక్కక యందంద దనుజులు వొగడ,
వెనుకొని రవిసుతు విడిపింపలేక
వనచరుల్ హాహారవంబులు సేయఁ.
గరువలిసుతుఁడు నంగదుఁడు నీలుండు
శరభుండు ఋషభుండు జాంబవంతుండు
గిరిభేది సు[3]తరుండుఁ గేసరి పృథుండు
హరిరోముఁడును బావకాక్షుండు హరుఁడు
ద్వివిదుండు మైందుండు వేగవంతుండు
గవయుండు శతబలి గజుఁడు దుర్దముఁడు
సుముఖుండు వాలపాశుఁడు గవాక్షుండుఁ
గుముదుఁడు జ్యోతిర్ముఖుఁడు సుషేణుండు
దధిముఖుండును వేగదర్శి రంభుండుఁ
గ్రధనుండు ధూమ్రుండు గంధమాదనుఁడుఁ
దారుండుఁగ్రోధన తపన ప్రజంఘ
ఘోరాక్షజంఘాలగోముఖవిముఖ
పనస సన్నాథ సంపాతీంద్రజాల
వినుత సుదంష్ట్రక శ్వేత దుర్ముఖులు
వీ రాదిగాఁగల వీర వానరులు
దారుణాకారు లుద్దండవిక్రములు
ధారుణీధరములుఁదరువులుఁగొనుచు
నారూఢభుజసత్త్వులై మింటి కెగసి
యట్టహాసంబుల నార్పుల దిక్కు
లట్టిట్టు గాఁగ బ్రహ్మాండంబు వగుల
"నినసూతి విడిపింతు మెట్లైన."ననుచు
దనుజునిపైఁబడ దమకించుటయును
గరమెత్తి "వల."దని కరువలిసుతుఁడు
వరనీతిమతి గాన వారి కిట్లనియె:
"భానుతనూజుఁడుద్భట [4]శూరవర్యుఁ
డూనినమూర్ఛచే [5]నున్నవాఁడిప్పు;
డా మూర్ఛయెడఁబాసి యాత్మలోఁదెలిసి
యా మహాత్ముఁడు వచ్చు; నటుగాక మనము
విడువ కీ యసురచే విడిపించుకొన్నఁ
గడులాఘవంబునఁగపికులేశ్వరుఁడు

1. నుఱక. 2. జయంబు. 3.రథుండు, తనుండు. 4.శౌర్యధుర్యుఁ. 5. నున్నాఁడుగాని - యా.

మదిలోన నెప్పుడు మఱుఁగుచునుండు;
నిది విచారము కాదు; యించుక[1]సైఁచి
యటుచూడుఁ; డీలోన నతఁడు రాకున్నఁ
గుటిలులౌ రావణకుంభకర్ణులను
జటుల విక్రములైన సకలరాక్షసులఁ
బటుముష్టి నిహతుల భగ్నంబు సేసి
హాటక దీప్తుల నలరెడు నేడు
కోటలు లంకయుఁగూలంగఁ[2]ద్రోచి
ప్రళయంబు నొందించి భానుజుఁగూడి
చలముఁగోపము మీఱఁజనుదెంత మెలమి."
నని యిట్లు హనుమంతుఁడాడు వాక్యముల
[3]మనముల నలరి యా మర్కటేశ్వరులు
వినువీథి నత్యంతవేగులై దనుజు
వెనుకొని పోవ, నవ్విధ మెఱుంగకయె
యట కుంభకర్ణుండు నర్కజుఁగొనుచుఁ
బటుతరంబుగ లంక బలియుఁడై చొచ్చె

సుగ్రీవుఁడు మూర్ఛదేరి కుంభకర్ణుని వికృతునిఁగావించుట

రాజమార్గంబుల రా మేడలందు
రాజిల్లు నా గోపురంబులయందు
నొప్పెడి పురకాంత లొగిఁబుష్పవృష్టి
యప్పుడు గురియంగ నర్కనందనుఁడు
తెలిసి యా పురవీథిఁ[4]దెఱఁగొప్పఁజూచి
వెలవెలనై కడు వెఱుఁగునఁగుంది:
[5]"యిటు పట్టువడితి నే నీ దైత్యుచేతఁ
బటుతరమూర్ఛచేఁబడి యింత తడవు."
నని యటుకరముల నా దైత్యుచెవులు
పెనఁచి తమ్మెలతోడఁబెఱికి రాఁదిగిచి
[6]పుటములతో ముక్కు బోసివోఁగఱచి
పటుగతి మింటికి భానుజుం డెగయ
నిమ్ములఁబోనీక యేచి రాక్షసుఁడు
క్రమ్మఱ నాతని కాళ్లొగిఁబట్టి
నేలతో వ్రేసిన నెగసి సుగ్రీవుఁ
డేలిన పతికడ కేఁగె వేగమున
సుర లాకసంబునఁజోద్యంబు నొందఁ
దరుచరవరులెల్లఁదనుఁజేరి మ్రొక్క.
వారును దానును వచ్చి సుగ్రీవుఁ
డా రామచంద్రుని యడుగుల కెఱఁగ
నాలింగనము సేసె నంత రాఘవుఁడు
నా లోనఁ గపులెల్ల నానందమంద.
నా యసురేశుండు నట ముక్కు సెవులు
పోయిన నెంతయు బుద్ధిలో రోసి

కుంభకర్ణుఁడు వానరులఁజంపుట.

"మును జెలియలి బన్నమునకునై యాత్మ
నెనసిన సిగ్గు[7]న నెగ్గొనరిం[8]ప
వనజాప్తకులునితో వలవనివైర
మున మగంటిమితోడఁబోరాడుచున్న

1. సైఁచుఁ –డటు చూత మీలోన. 2.దన్ని 3. విని మర్కటేశ్వరుల్ విక్రమంబెసగ. 4. దెరకొనఁ
5. యెటు... నో యీ దైత్యు. 6.బొటిమల , బొటముల. 7. ను నెగ్గ రెట్టింప. 8.చి.

నాకారికడకు మానముఁగోలుపోయి
యీ కష్టతనువుతో నేమనిపోదుఁ?
బోరికి నుచితంబు పోవుట."యనుచు
నా రక్తపూరంబు లందంద క్రమ్మి
తను[1]వున నిండ నుద్దండ వర్తనుఁడు
ఘనతరరోషంబు గడలుకొనంగ
జేవుఱుచాయల సెలయేఱు లడరఁ
గా వచ్చు నీలాద్రికైవడి దోప.
నటుఁగాక 'వీఁడు యుగాంతంబు నాఁటి
చటులాగ్ని' యన రణస్థలి కేఁగుదెంచి
యఱిముఱిఁగోపించియగచరసేనఁ
దఱిమి దానవుఁడు నుదగ్రుఁడై మెఱసి
కడునుగ్రముగఁగడకాళ్లొగిఁబట్టి
వడిఁద్రిప్పిత్రిప్పి యుర్వరమీఁద వ్రేయు;
బిఱబిఱఁబ్రేవులు పిడికిట[2]లోనఁ
బెఱికి రాఁగొందఱఁబిడికిటఁబొడుచు;
నిబ్బరంబుగఁదాఁచి నెఱయ గుండియలు
దొబ్బలు నుఱుకంగఁద్రొక్కుఁబాదములఁ;
బిడుగులఁబోలెడు పెడచేతు లెత్తి
కడు[3]నుగ్రముగ మన్ను గఱవంగ నేయుఁ;
దన మీఁదఁబ్రాఁకిన తరుచరావళుల
విన విస్మయంబుగా వెస[4]ను గ్రసించు;
నగపడ్డరాక్షసునైనను బట్టి
తిగిచి వేగమునఁగుత్తికలోన వైచు;
[5]జంకెనచూపుల శవములఁజేయు;
హుంకారరవముల నుసుఱులు వాపు;
దివిజ విమానముల్ తిరుగుడు పడఁగఁ
దివిచి మర్కటులమీఁదికి [6]నెత్తి వైచు;
నెగసినకపులతో నేటు[7]దాఁకంగ
నగచరావళిఁబట్టి యందంద వైచు;
నెమ్ములు నుఱుముగా నేపారఁద్రిప్పి
యిమ్ములఁగొందఱ నెడ గల్గ వైచుఁ
గొందఱ నిరుగేలఁగుదియంగఁబట్టి
యందంద తాటించి యల్లంత వైచు;
'నీ వానరులఁజూడుఁడేర్పడ.'ననుచు
లావునఁగొందఱ లంకలో వైచుఁ;
బెంపారఁ"దనుఁగట్టి పేర్చినకపుల
ముంపుమీ."యని యబ్ధి మునుఁగంగ వైచు.
నివ్విధంబున దానవేశ్వరుఁడేచి
యవ్వానరుల దిక్కులందెల్ల వైవ
మేదినియందును మిన్నులయందు
నే దిక్కులందును నెడములేకుండఁ
బడి చచ్చుకపులును[8]బడి డొల్లుకపులుఁ
బడి కూఁతలిడుకపుల్ పడిపొరల్ కపులుఁ
బడి తన్నుకొను కపుల్ పడిరోఁజుకపులు
బడియున్న కపులును బడియెడు కపులు
నై రణక్షితియెల్ల నగచరాక్రోశ
మా రాక్షసునిచేత నగ్గలం బయ్యె.
నా కుంభకర్ణునియత్యుగ్రభీష
ణాకృతి కాలాంత కాకృతియైన
నడఁగెఁ దారాపతి; యలికె నంగదుఁడు;
నడిఁకె గవాక్షుఁ; డున్నతి దక్కె గజుఁడుఁ;

1. వెల్ల. 2.తోడ .3.ఁగోపమున. 4. నిగ్రహించు. 5. ఝుంకారరవముల. 6. ఁబాఱ. 7.లాడంగ. 8. వడి దొర్లు.

జలియించె ఋషభుండు; శంకించె నలుఁడుఁ;
బెలుకుఱె నీలుండు; బెగడెఁబృథుండు;
వెఱఁగందె శరభుండు; వెఱచె ధూమ్రుండు;
నుఱు కుపమునఁబొందె నొగిఁబనసుండుఁ;
గడుభీతి నొందెను గంధమాదనుఁడు;
నడలుచు వడఁకె నయ్యనిలనందనుఁడుఁ;
జూడ భయంబందె జ్యోతిర్ముఖుండు;
జాడ సేకొని పాఱె జాంబవంతుండుఁ;
నులికిరి వెండియు నున్న వానరులుఁ
గలయ నంతటఁగుంభకర్ణునిఁజూచి.
ఘనబాహుబలుఁడు లక్ష్మణుఁడు గోపించి
చనుమఱ నాటించె శరము లేడింట;
మఱియుఁబెక్కింట లక్ష్మణదేవుఁడేయఁ
గఱకురాక్షసుఁడు లక్ష్మణునిఁగైకొనక
బలువిడి రాఁగ నా పాదమస్తకము
నలమి ప్రాఁకుచుఁగపు లాదైత్యుమేన
[1]నలిగి మీసముల నుయ్యాల లూఁగుచును
గలుషతఁదోఁకలు కలయఁజుట్టుచును
నఱిముఱిఁగవిసి యా యా సంధులందు
వఱల[2]ంగ[3]లాగులు వైచి [4]హత్తుచును
జిందఱవందఱ సేసిన నసుర
డెందంబులోనఁగడింది కోపమునఁ
బటుసత్త్వ[5]ఁడై తనపై నున్న కపులఁ
జటులమత్తేభంబు జాడించుకరణి
జలకేళిఁదనిసిన సమద[6]సూకరము
వెలయ[7]బిందులు రాల విద్రిచినమాడ్కిఁ
బ్రళయకాలమునాఁటి బ్రహ్మాండతలము
దులదులఁజుక్కలు దుల్చుకైవడిని
దనమీఁదఁబ్రాఁకిన తరుచరావళులఁ
దనువు[8]ఁగదల్చి యద్ధరణిపైఁగూల్చె.
నప్పుడు విస్మితుఁడై కుంభకర్ణుఁ
దప్పక కనుఁగొని తన కన్నుఁగొనల
నిప్పులు రాలంగ నిగుడుకోపమున
నప్పన్న గాధీశు నాకృతి గలిగి
కరమొప్పు కాంచనకార్ముకం బెత్తి
నిరుపమబాణతూణీరముల్ [9]బిగిచి
భీమవిక్రమకళాభేద్యుఁడై [10]పెరిగి
రాముఁడు నడచుసంరంభంబుఁజూచి
సమరమహారంభచతురు లొండొండ
దమకంబు నిండ నుద్దండవర్తనులు
పరుషాద్రి పాషాణపాదపావళులు
ధరియించి యుగ్రులై తరుచరోత్తములు
[11]నొగిఁగూర్మ మగలంగ నుదధులు గలఁగ
దిగిభముల్ మ్రొగ్గ మేదిని[12]యల్లఁగ్రుంగ
నదిమి కుప్పించి మిన్న గలఁబె[13]ల్లెగసి
యుదితక్రమంబున నురువిక్రమంబు
సురసిద్ధసాధ్యులు సొరిదిఁగీర్తింపఁ
గరమేచి యపుడు రాక్షసుమీఁద [14]నడవ.

1. నెలమి... నుయ్యేల. 2.ఁగత్తెరరాళ్లు... యెత్తు. 3. నఖములు, రాగెలు. 4. యొత్తు. 5.లై 6.వారణము. 7.ఁజిందులు. 8.విదిల్చి, లగల్చి. 9.తాల్చి. 10.కనలి, మండి. 11.మొగి సప్తపాతాళములును భేదిల్ల – దిగిభేంద్రములు ద్రెళ్ల దివి పెల్లగిల్ల (తల్లడిల్ల). 12. యెల్లఁ. 13. ల్లేచి. 14. నడచి – రా.

నా పతిముందర నా విభీషణుఁడు
కోపంబుతో గదగొని [1]బిట్టు నడచె.
నా విభీషణుఁజూచి యనియె నవ్వుచును
రావణుతమ్ముఁడు రాక్షసేశ్వరుఁడు:

విభీషణ కుంభకర్ణుల ప్రసంగము

"విను విభీషణ! నీదు విక్రమంబునకు
ననువైన తఱి[2] యిది యవనీశునెదుర;
నన్నదమ్ములపాఁడి యని స్రుక్కవలవ;
దిన్నరనాథుని హృదయంబె పట్టు;
పూని యెన్నఁడు నిన్నుఁబొంద వాపదలు
భానువంశ్యునికృప పడసితిగాన.
యా రాముదయ గల; దటు[3]మీఁద[4]సిద్ధ
సారదయో[5]దయ[6]శ్లాఘ్యుచిత్తుఁడవు;
లంక సద్గుణగణాలంకృతి నేల
నింక నెవ్వరు గల రిట నీవెకాక!
సాహసబలమహోత్సాహంబు మెఱసి
యాహవంబున వేగ మదరి[7]నన్ గడఁక
మగతనంబును బాఁడి[8]మదిలోనఁదలఁచి
తగ నీవు నాతోడఁదాఁకెద వనుచుఁ
బలికితిఁగాని యీ పట్టున నిలువ
నలవియే బ్రహ్మరుద్రాదులకైనఁ.
దొలఁగుము, తమ్ముఁడా! త్రుంగ; కీవైన
వలయు నీ రాక్షసవంశంబు[9]మనుప."
ననిన విభీషణుఁడన్నతో ననియె:
"దనుజకులంబెల్ల దగ్ధమై పోవు
నను[10]భయంబున మనయన్నతోఁదెలియ
ఘనమైన నీతిప్రకారంబు[11]లెల్లఁ
జెప్పితి నేను నేర్చినయంతపట్టుఁ;
జెప్పిన నా మాట చేకొనఁడయ్యె.
నటుగాన నిన్ను [12]ను నసురేశుఁబాసి
యిటువచ్చి శ్రీరాము నేఁబొడగంటి."
నని యని చెప్పుచు నంతరంగమున
దనుజేశు నవినీతిఁదలపోసి పోసి
కన్నీరు దొరుగ[13]ంగఁ గడుదుఃఖ[14]మదర
నన్నఁజూడఁగ లేక యవ్వలఁదొలఁగె.
నా రాఘవేంద్రుండు ననుజసంయుక్తుఁ
డై రణోద్యోగియై యగచరుల్ దాను
ఘనరౌద్రరసము రాక్షసరూపు దాల్చి
యనికి నేతెంచెనోయనఁదగువానిఁ,
జారుకోటీరభూష [15]ణములవాని,
వీర రసావేశ వేషంబువాని
ధీరుఁడై కపులను దెగఁజూచువానిఁ,
దోరంపునెత్తుటఁ దోఁగినవానిఁ
గనుఁగొని మదిలోనఁ గడు వెఱఁగంది
మనుకులోత్తముఁడు రామక్షితీశ్వరుఁడు:

---

1. శౌర్యమెసగఁ – గడువేగమునఁ గుంభకర్ణునిమ్రోలఁ– బుడమి చలింప నప్పుడు వచ్చి నిలిచె – నా విభీషణుఁ ... 2. చూపు మధిపతియెదుర (యొద్ద) (నిసేయఁదగును). 3. గాన. 4. నీవు. 5. దార. 6.సౌమ్య. 7. నా యెదుర. 8. మగఁటిమి. 9. నిలుప. 10. తలంపున. 11. ఁజూపి–చె. 12. నా యన్నను విడిచి. 13. గద్గద కంఠుఁడగుచు. 14. మంది – య. 15. ణుఁడైన.

"నారికై పుట్టిన నా కోపమెల్ల
నారిచేఁజూపెద నాకారి కిపుడు;
నార్చుచు వచ్చు నీ యసురకోపాగ్ని
నార్చెద శరవృష్టి." నని బిట్టు కినిసి
[1]"కరియాన నిజధర్మగతి[2]ఁజెందు.'ననెడు
కరణి దిక్కరులు ఘీంకారముల్ సేయ
'నింక నీఱుగఁజేయు నీ రామునలుక
లంకేశు.'ననుమాడ్కి లంక ఘూర్ణిల్ల
నెఱయంగఁజగములన్నియుఁ[3]జెవుడ్పడఁగ
గుఱిలేని రవమున గుణము మ్రోయించె.
నా గుణధ్వని విని యలుకమై నెదురు
గా గర్వమునఁగుంభకర్ణుఁడేతేర
మానైన గరువంపుమాట లింపార
వానితో ననియె నా వనజాప్తకులజుఁ:

శ్రీరాముఁడు కుంభకర్ణుఁజంపుట

"దోరి! రాక్షస! నొదుఁగంగ రాదు;
ధీరుండవై యింకఁ దెగువ వాటించి
యమరులు మెచ్చంగ నమరి నా యెదుర
సమరంబు సేయంగఁజక్కఁగా నిలువు.
మటుగాక కపటుండవై మాయ వన్ని
యెటువోయినను నిన్ను నేల పోనిత్తుఁ?
"గావవే!"యని పోయి కమలజుఁగన్నఁ
గావ; నా బ్రహ్మలోకము నాకు నెదురె?
"కావవే!"యని పోయి కఱకంఠుఁగన్నఁ
గావ; నా రుద్రలోకము నాకు నెదురె?
"కావవే!"యని పోయి కమలాక్షుఁగన్నఁ
గావ; నా విష్ణులోకము నాకు నెదురె?"
యని పేర్చి పలికిన నా రాముపలుకు
విని కుంభకర్ణుండు విపుల[4]ంబు గాఁగ
దిగులొంది యగచరాధిపులగుండియలు
పగిలి నిల్వులతోడఁబ్రాణముల్ వోవ
జగతీతలము నాకసము దిక్కులెల్ల
నగల రాక్షసుఁడట్టహాసంబు సేసి
నలువొంద నా రామనరనాథుఁజూచి
పలికె[5]నద్భుతరణప్రౌఢి దీపింప:
"వెడఁగుమాయలు వన్ని వెఱచి నీ చేత
మడియంగ మారీచమనుజాశిఁగాను
రయమున నీ చేత రఘురామచంద్ర!
భయమునఁజావఁ గబంధుండఁగాను.
అనిమొన నొక కోల నవనిపైఁగూల
నినకులాధీశ్వర! యే వాలిఁగాను.
జేతివిల్లిచ్చి నీచే భంగమొందఁ
బూతాత్ముఁడగు భృగుపుత్రుండఁగాను.
గరమొప్ప నీ శరఘట్టనచేత
ధరణిపైఁగూల నేఁదాటకఁగాను.
రావణుతమ్ముఁడ; రాక్షసేశ్వరుఁడ;
దేవకంటకుఁడను; దీప్తవిక్రముఁడ;
నన్నెఱుంగవె రామ! నగచరకోటి
క్రొన్నెత్తు రానిన కుంభకర్ణుండ!
నెఱుఁగ[6]ని బ్రహ్మయు నింద్రుండు నిన్నుఁ
గఱపిన బేలవై గర్వించి పుట్టి

1. గరిమతో (కఱకగు) నీ ధర్మ. 2.కోర్వ మనెడు. 3.జేడ్పడంగ. 4.కోపమున. 5.నుద్భుట. 6.క

యీ తరు[1]చరకోటి నేమని నమ్మి
నా తోడి యుద్ధంబునకు వచ్చితీవు?
ఘనమైన యట్టి రాక్షసభాషణములు
సనకాదియోగీంద్రసన్నుతుల్ గావు;
ఉరువడిఁబఱతెంచునుగ్ర శస్త్రములు
పరిచారచామరప్రతతులు గావు;
చలమున నార్చు రాక్షసభటోత్తములు
నలిఁబాడు తుంబురునారదుల్ గారు;
వ్రాలుచు నీ మీఁద వచ్చు నా గాలి
యాలవట్టంబుల యనిలంబు గాదు;
యుద్ధరంగం బమృతోదధి గాదు;
యుద్ధంబు నీ కొలువుండుట గాదు;
ఇట్టేల పుట్టితి? వీయాజిలోన
నట్టి సౌఖ్యము నీకు నవనీశ! కలదె?
యది సెప్పనేల?[2]ని న్ననియెడి దేమి?
యిదె చూడు నా గద యెట్టిదో రామ!
దీనఁబో గెలిచితి దేవ సంఘముల;
దీనికి సాటియే దివ్యాయుధములు!
బలమును శౌర్యంబు బాహువిక్రమము
గలదేని ఘోరాజిఁగదియుము నన్ను.
నెఱయ నీ[3]యందలి నిజశక్తిఁజూచి
మఱి నిన్నుఁజంపెద మానవాధీశ!
యనుటయు రఘురాముఁడలిగి వేగమున
ఘనశిలీముఖములు గడుఁబెక్కువేలు
ఆ వాలి నేసినయట్టి బాణములు
దేవకంటకుమీఁదఁ దివిఱి యేయుటయు
జలబిందువులు గ్రోలు చాతకం బనఁగ
బలువిడి నా బాణపంక్తులు గ్రోలి
కరముగ్రమైన ముద్గరముఁద్రిప్పుచును[4]
బరువడి వానరపతులఁదోలుచును
నెదురుగాఁజనుదెంచు నింద్రారిఁజూచి
మది లెక్కసేయక మానవేశ్వరుఁడు
కవిసి యుద్భటగదాకలితహస్తంబు
నవలీలఁ[5]దెగసేసె[6]ననిలబాణమున.
దాని పాటునకుఁగొందఱు తరుచరులు
నానా విధంబుల నలుగడల్ చనిరి;
అది మీఱి పాఱంగ నలవి గాకున్నఁ
జిదిసి వానరులు సచ్చిరి దానిక్రింద.
నున్న దాపలిచేత నొక పెద్దవృక్ష
మన్నరభోజనుం డవలీలఁబెఱికి
యింద్రాదు లదరఁబెల్లేతేర రాముఁ
డైంద్రబాణంబున నదియును ద్రుంచె.
నా భూరితర బాహు వమరు లుప్పొంగ
భూభాగ మగల నద్భుతముగాఁదునిసి
పెక్కంద్రుకపులు నిర్భిన్నులై క్రింద
నొక్కటఁబడి కూల నుర్విపైఁబడియె.
నిటు రెండుభుజములు నినకులేశ్వరుఁడు
పటు బాణములఁద్రుంప బల[7]మఱ కపుడు
కడిఁదివజ్రమున రెక్కలు ద్రుంపఁబడిన
నడగొండయునుఁబోలె నలి నార్చియార్చి

1. చరునమ్మి యినకులేశ్వరుఁడ. 2.నిన్నడిగెడి. 3.యందుల . 4. నఱిముఱిఁగోపించి యమరారి మీఁదఁ- గలఁగొన వచ్చెను గడువేగమునను - బలువడి వానర... 5.బడ. 6. యామ్య. 7. భేది చేతఁ - గ.

చేతులు ముక్కునుఁజెవులును లేక
యాతతంబుగ వికృతాకారుఁడగుచు
నరుగుదెంచుచునున్న యా కుంభకర్ణు
నురువడిఁగనుఁగొని యుర్వీశ్వరుండు:
"దురమున నీ నీచుఁ ద్రుంతుఁగా!"కనుచు
సరభసంబున నర్ధచంద్రబాణములు
తెగ నిండ రెండు సంధించి ఖండించె
జగములు మెచ్చఁదచ్చరణయుగ్మంబుఁ.
బదములు దెగియును బాహువుల్ దెగియుఁ
గుదియక యత్యుగ్రకోపుఁడై నడచి
బడబాగ్ని[1] చక్రంబుపగిది నాననముఁ
గడు నేచి వికృతంబుఁగా [2]వించుకొనుచు
బలువిడి భాస్కరుఁబట్టెడు రాహు
నలవాటు గైకొని యా రాముఁగదిసెఁ.
గదిసిన నా కుంభకర్ణునినోరఁ
బొదిలోని నిష్ఠురభూరిబాణముల
నినకులేశ్వరుఁడేసె నేర్పడ నొక్క
దొనకోల లింకొకదొనఁజొన్పుకరణి.
ఘనమైన యా యంపగమి నోరు నిండ
దనుజుండు సింహనాదము సేయరాక
యేపార వికృతంపు టెలుఁగుహుంకృతులుఁ
జూపులజంకెలుఁజూపుచు వచ్చె.
వచ్చిన నా దైత్యవల్లభు[3]మేన
నచ్చుగా దృష్టించి యైంద్రాస్త్ర మేసెఁ.
బ్రదర మిమ్మెయి రఘుప్రవరుఁడేయుటయు
నది ఘర్మమధ్యందినాదిత్యుపగిదిఁ,
దలపోయ నా బ్రహ్మదండంబురీతి
బలితమై నిగుడెడు పవనంబుకరణి
నెఱయ లోకములెల్ల నిండ నొండొంట
నెఱమంట [4]లొలుకుచు నేపుతో వచ్చి
కుంభకర్ణుని రొమ్ముఁగొని యుచ్చిపాఱి
కుంభిని నాటె దిక్కులు మ్రోయుచుండ.
నంతలో మఱియును నా రాఘవేంద్రుఁ
డంతక బాణమత్యంత వేగమున
సంధించి యేసిన సకలదిక్కులును
బంధురంబుగ మ్రోయ బ్రహ్మాండ మవియఁ
బ్రకటంబుగా భూమి పటపటఁబగుల
సకలభూతంబు[5]లు సంచలింపంగఁ
గలయంగ శతకోటికాలచక్రములు
బలుపెక్కి యొక్కటై పఱతెంచుభంగి
వాలిన బడబాగ్ని వడి వచ్చుకరణిఁ
గాలకూటంబు మార్గణమైన పగిది
విచ్చలవిడిఁబర్వి వేగంబు మెఱసి
వచ్చి యా బాణంబు వడిఁద్రుంచి వైచెఁ
బటునీలగిరిశృంగభాతితో నున్న
కుటిలరాక్షస తల ఘోరంబుగాఁగఁ.
బుడమిపై నా దైత్యపుంగవుశిరము
పడక యా లంకలోపల[6]ఁగనుపట్టు
పొడవైన గోపురంబులును మేడలును
బొడిపొడియై రాలిపోవఁ దాఁకుచును
జని మహాధ్వనితోడ జంతుసంతతుల
మునుకొని చదుపుచు మునిఁగె నంబుధిని.

1. వక్త్రంబు. 2. నిచ్చు. 3. ఁజంప. 4. లుమియుచు. 5. ల చైతన్య మెడలఁ. 6. వడిఁ బడియెఁ – బదికోటులగ...

బదికోట్లయగచర పతులోలి మ్రంద
నుదధిలో జలచరయూథముల్ చదియ
వసుధపై సగమును వనధిలో సగము
నసురదేహము గూలె నద్భుతంబుగను.
నా రవంబున నబ్ధులన్నియుఁగలఁగె;
ధారుణి వడఁకె; దిక్తటములు వగిలె;
లంకాధినాథునుల్లము వ్రయ్యలయ్యె;
లంకలోనెల్లఁ గోలాహలంబయ్యె;
జగములు మోదించె; సంతోషవార్ధి
నగచరాధిపు లోలలాడి రందంద.
రవికు[1]లాధీశ్వరు రఘురామచంద్రు
వివిధభంగుల సరల్ వినుతించి రపుడు.
ఘనుఁడు రాముఁడు కుంభకర్ణు[2]డీల్గుటకు
దనలోనఁజిఱునవ్వు దళుకొత్తుచుండ:
"దేవసంఘములకు దిక్పాలకులకు
భావింప నెక్కు డీ పడిన రాక్షసుఁడు.
ఇంక లోకములకు నెన్నండు నొందు
శంకలే."దని మది సంతోషమంది
యప్పుడు కరమర్థి నాహవలక్ష్మి
నుప్పొంగఁగైకొని యుజ్జ్వలుండయ్యెఁ
గడు వడి రాహువు గబళించి పిదప
విడిచిన వెలుఁగొందు విమలార్కుపగిదిఁ.
దదనంతరంబ యా దానవకోటి
మదిలోన నెవ్వగ మల్లడి గొనఁగ[3]
విన్నవై వదనముల్ వెలువెలఁబాఱ
నున్నరావణుఁగాన నురువడిఁబోయి:[4]
"దేవ! నీ తమ్ముడు త్రిదశాంతకుండు
వావిరి నగచరావళినెల్లఁ దోలి
దెసలు భూభాగంబు దివియుఁ దానగుచు
నసమసాహస[5]మహాహవకేళి వ్రాలి
నెలకొని దుగ్ధాంబునిధి మందరాద్రి
కలఁచి యాడెడు క్రియఁగపికులాంభోధి
నిక్కడక్కడ సేసి యింద్రాదులెల్ల
వెక్కస[6]పడఁబోరి వివశుఁడై తూలి
యంత శ్రీరామునియధికబాణాగ్ని
నెంతయు దగ్ధుఁడై యిలమీఁదఁద్రెళ్లె."
నని కుంభకర్ణుఁడయ్యని[7]లోనఁబడుట
దనుజులు సెప్ప నా దానవేశ్వరుఁడు
తనపాటు నింకఁదథ్యంబన్న కరణిఁ
గొనకొన్న మూర్ఛచేఁగుంభినిఁబడియె.
నతికాయుఁ[8]డపుడు శోకాయత్తుఁడయ్యె;
ధృతిదూలి శోకించె దేవాంతకుండు;
దిక్కుదప్పినమాడ్కిఁద్రిశిరుండు నొరలెఁ;
దక్కక యా నరాంతకుఁడు మ్రాన్పడియె;
దనుజవీరులు మహోదరమహాపార్శ్వు
లును మహాశోకవిలుంఠితు లైరి.
బలు మూర్ఛ నంతటఁబాసి రావణుఁడు
పలుమాఱుఁదమ్మునిఁబలవింపఁదొడఁగె:

1. లాంబుధిచంద్రు. 2.నిఁజూచి. 3. నున్నతసింహాసనోరు పీఠమున - విన్నవై... 4.విన్నవించిరి. వారు వినతులై కదిసి - దేవ... 5. బలా. 6.వడి పాఱి వివశులై తూల -నంత... 7. మొనఁ. 8. దధిక.

కుంభకర్ణుఁని మరణమునకై రావణుఁడు శోకించుట

"వడిఁబేర్చి రాఘవ వైరాంబురాశి
నెడవక యే నింక నేతెప్పఁగడతు?
రామలక్ష్మణులను రణములోఁజంపె
దేమెయి నని నమ్మి యే నున్న చోటఁ
జటుల రాఘవమహాశరవహ్నిశిఖల
నిటు నేలఁ గూలితే యేకాంగవీర!
నిద్రారతుండవు నేఁడిట్లు దీర్ఘ
నిద్రఁగైకొంటె[1] నిర్నిద్రవిక్రముఁడ!
కులిశధారకునైనఁగూలనిమేను
నిల నరుద్రేటున నిటు గూలవలసె.
నంతకునకు నీవ యఖిలంబు నెఱుఁగ
నంతకుండన నుంటి వారూఢశక్తి.
నంతటినీకు నీ యని మొన నిప్పు
డంతకుఁడయ్యెనే యకట! రాఘవుఁడు?
నిద్ర మేల్కొని నీవు నిష్ఠురవృత్తి
రుద్రుండవై తమ్ము రూపడం తనుచు
నద్రివిద్రావణుండాదిగా సురలు
నిద్రపో రెన్నఁడు నెఱసినభీతి.
నీ వాజిఁద్రుంగితి; నిర్జరు లింక
నే విధంబున నన్ను నేల కైకొంద్రు?
కులమెల్ల రక్షించుకొఱకు నాతోడఁ
జలమునఁ బలుమాఱు సద్బుద్ధి సెప్ప
వినక విభీషణు వెసఁదన్ని వెడలి
చనుమన్న పాపంబు సైఁచునే నన్నుఁ?
గడుకొని నీవాదిగా బుద్ధిమంతు
లుడుగక చెప్పిన యుచితోక్తు లేను
నెమ్మితో వినవైతి; నిన్నుఁగోల్పడితి
నమ్మినజయలక్ష్మి నా కేలగలుగు?
బలిమిమై నా వలపలి మూపుభంగిఁ
గలహరంగంబునఁగడిమి వాటిం[2]తుఁ.
బటుబాహుబలమఱి పడితి నీవాజి;
నిటమీఁద దిక్కు నా కెవ్వరు గలరు?"
అని కుంభకర్ణుని నందంద తలఁచి
వనరి నిట్టూర్పులు వడిఁబుచ్చిపుచ్చి
పరితాప మనియెడి బడబాగ్ని గలిగి
పెరిగెడు లాల[3]యన్పేనంబు గలిగి
వెడలు కన్నీరను వెల్లువ గలిగి
కడలేని వగపను కరడులు గలిగి
ప్రకటరోదనమను రావంబు గలిగి
చకితత్వ మనియెడి చలనంబు గలిగి
మునుకొని శోకసముద్రుఁడై పెద్ద
వెనుఁబడి యెంతయు వి[4]కలుఁడైయున్న
యా రావణునిఁజూచి యప్పుడొక్కింత
ధీరత వాటించి త్రిశిరుండు వలికెఁ:

రావణు నూఱడించి త్రిశిరఃప్రభృతులని కేఁగుట

"బదిలంబు దప్పి యిబ్భంగి శోకించె;
దిది యేమి దేవ! నీ వితరులభంగి?
వనజాసనునిచేత వరమునఁగొన్న
ఘనశక్తి నీయందుఁగలిగియుండంగ
నవిరళ మంత్రపూతాస్త్రముల్ వజ్ర
కవచంబు నీయందుఁగలిగియుండంగ

1. యున్నిద్ర. 2.చి. 3.ల. 4. వశు.

నురుతరగతిగల యుజ్జ్వలరథము
గరమొప్ప నీయందుఁగలిగియుండంగ
శోకింతురే? నిన్నుఁజూడు మొక్కింత!
నీ కెదురెవ్వరు నిర్జరవైరి!
వేవేగ నవలీల వెడలి రాఘవుని
నీ విక్రమంబున నేలపైఁగూల్పు.
మిట శోక ముడుగు మీ; వింతియచాలు.
నట యేనుఁబోయి మహాజిరంగమున
నతులవిక్రమకళాహంకారవృత్తి
నతిశూరుఁడితఁడన నందంద పేర్చి
గరుడుండు పాముల ఖండించుమాడ్కిఁ
దరుచరావళి నెల్ల ధరణిఁగూల్చెదను.
సురపతి[1]వృత్రుని స్రుక్కించుభంగి
హరుఁడంధకాసురు నణఁగించుకరణి
రామునిఁద్రుంచెద రణములో నిప్పు;
[2]డీ మెయిఁబోయెద నెలమి నన్నంపు."
మనఁగ రావణుతోడ నప్పుడు కడఁగి
ఘనబాహుబలుఁడతికాయుండు వలికె:
"నింతశోకింపంగ నేటికి నీకుఁ?
బంతంబుతో దైత్యబలము[3]లఁగూడి
యేనె పోయెద; నంపుమిట; చిత్రముగను
గాననంబుల నేర్చుకార్చిచ్చు పగిది
విపులబాణంబుల విశదంబుగాఁగఁ
గపులతో రామలక్ష్మణులఁద్రుంచెదను."
నని పల్కునపుడు నరాంతకుఁగూడి
యనుపమబలుఁడు దేవాంతకుఁడనియె:
[4]"నేమిద్దఱముఁబోయి యీ క్షణంబుననె
రామలక్ష్మణుల మర్కటులఁద్రుంచెదము.'
అనిన మాటలకు దైత్యాధీశ్వరుండు
దనశోక[5]ముడిగి మోదంబున [6]నుండి
తనయు[7]లతోడను దద్దయు నొప్పె
ననిమిషగణయుక్తుఁడగు నింద్రుమాడ్కి
నవ్విధంబున నుండి యా రావణుండు
నవ్వుచుఁగొడుకుల నలువురఁ[8]బనిచె:
"రామలక్ష్మణుల మర్కటసైన్యములను
భీమాస్త్రములఁజంపి పేర్చిరం."దనుచుఁ
దన తమ్ములను మహోదరమహాపార్శ్వు
లను వీడుకొలిపె నాలము సేయుటకును
"మాకతంబుననె యీ మనుజాశనుండు
చేకొని సీతకై శ్రీరాముఁదొడరె."
నని యరిషడ్వర్గ మా రావణునకు
మునుమున్న రాము నిమ్ములఁదాఁకఁబోవు
పగిది నా యార్వురు బ్రహ్మాండభాండ
మగలంగ నార్చుచు నని కేఁగునపుడు
భూరి [9]నీలాంబుదస్ఫురణంబు గలిగి
యైరావతేభంబు నంశజంబగుచుఁ[10]
దనరారుచున్న సుదర్శనేభంబు
నినుఁడస్తశిఖరిపై నెక్కినకరణి
నెక్కి మహోదరుండేపారి నడచెఁ.
దక్కక నిశితాయుధంబులు వెలుఁగఁ

1. జంభుని. 2. డేమెయిఁ. 3.తో. 4. నేమందఱముఁ. 5. మంతయుఁదక్కి మోదమునఁ–ద . 6. నొంది . 7. లతోఁగూడి, లు గొలువంగఁదద్ద. 8. జూచి. 9.శారదఘన. 10. ధారుణీధర సముదారోన్నతమున –దారుణంబగుచు మదంబులు గురియఁ–దనరారు.

బటు జవసత్త్వప్రభా[1]వముల్ గలిగి
చటులంబులైన యశ్వంబులఁ[2]బూన్చి
యెసగుచాపంబు నయ్యింద్రచాపంబు
పస మీఱ, సూర్యునిభంగి వెలుంగు
నరదంబుమీఁద నీలాభ్రంబుఁబోలి
తిరమైన వేడ్కతోఁద్రిశిరుండు వెడలె.
వితతధనుర్వేదవిద్యాధ్యుఁడైన
యతికాయుఁడును నప్పుడధిక తేజమున
శరచాపఖడ్గాదిశస్త్రాస్త్రసమితి
గరమొ[3]ప్పు సూర్యప్రకాశమై వెలుఁ[4]గఁ
దనరారుకనకరథంబెక్కి వెడలె
ఘనభూషణద్యుతిఁగనకాద్రి [5]యగుచు.
సురవరఘోటకస్ఫురణఁ జెన్నొంది
యురుభూషణప్రభ నుజ్జ్వలంబైన
యవదాతహయము నరాంతకుండెక్కి
ప్రవిమలతేజోవిభాసితుండగుచు
శక్తి నుద్భటబాహుశక్తిమైఁదాల్చి
శక్తిపాణియుఁబోలి సన్నుతి వెడలెఁ.
దీపితగదఁదాల్చి దేవాంతకుండు
రూపింప విష్ణునిరూపున వెడలె.
గురుగదాపాణియై గుహ్యకేశ్వరుని
పరుసున నట మహాపార్శ్వుండు వెడలె.
గాలచక్రంబులగతి నుజ్జ్వలంబు
లై లీలఁబెక్కైనయరదముల్ వెడలెఁ.
గొండలవడువునఁగోటానఁగోట్లు
గండుమీఱిన మదగర్వ[6]ంబు మిగుల
దండియై వెడలె నుద్దండహస్త
దండంబు లొప్ప వేదండసంఘములు.
హేషారవంబుల నెల్లదిక్కులను
ఘోషింపఁజేయుచు గుఱ్ఱముల్ వెడలెఁ.
గాలకింకరసమాకారంబు[7]లగుచుఁ
గాలుబలంబు లుగ్రత నేచి వెడలెఁ.
జతురంగబలము లీ చందంబు నొంది
యతులితంబగుటయు నప్పుడు నడుమఁ
బ్రళయకాలార్కులభంగి నెంతయును
వెలుఁగొంది రాదైత్యవీరు లార్వురును.
నతిశుభ్ర[8]మగు శరదభ్రంబు లొప్పు
గతి వారి పుండరీకంబు లొప్పారెఁ.
"గడిమిమై గెలుతుము; కాదేనిఁజత్తు;
ముడుగ మెబ్బంగి రణోత్సాహ."మనుచు
నడచిరి కలనికి నానా విధముల
నెడపక పంతంబు లిచ్చుచు వార.
లప్పుడొండొరులయాహ్వానములను
జెప్పఁజోద్యంబైన సింహనాదముల
రథఘోషములను దురంగహేషలను
బృథులదంతావళబృంహితంబులను
గర ముగ్రమగుపదఘట్టనధ్వనుల
నిరుపమధ్వజకింకిణీ నిస్వనములఁ
బటహభేరీ శంఖభయద రావములఁ
బటుతరనిస్సాణభాంకారములను
దిక్కులు ఘూర్ణిల్లె; దివి పెల్లగిల్లెఁ;
జుక్కలు డుల్లె; [9]వాసుకి యొడ్డగిల్లె;
మేరువు గంపించె; మేదిని వడఁకె;
భార మోర్వక దిగిభములు సలించె.

1. వంబు. 2.బూని. 3.ప్పి. 4. గు-ద. 5.భంగి. 6. ముల్ గలిగి - తండమై. 7.లమర. 8.మయి. 9. శేషువునొడ్డ.

వానరు లసురవీరులతోఁదలపడుట

నటు దానవానీక మాకోట వెడలఁ
బటు భయంకరవృత్తిఁబ్లవగ [1]వల్లభులు
భూ నభోంతరము లాస్ఫోటనధ్వనులు
పూని యొక్కట నిండ భూరిసత్త్వములఁ
దలకొని గిరులను దరువులు వైచి
చెలఁగించి రప్పుడు సింహనాదములు.
చలమున దైత్యులు చటులబాణములు
బలువిడిఁగురిసిరి ప్లవగులమీఁద.
నసురావలికిమున్న యా కపివరులు
నసురులఁజంపంగ నడరి పెల్లార్చి.
కపులకు మున్న రాక్షసు లుగ్రవృత్తిఁ
గపులఁజంపుదమని కడఁక వాటించి,
యసమునఁజలము పెంపార నొండొరుల
వసుమతిపైఁబడవైతురు కినుక.
నసురులచేతి శస్త్రాస్త్రంబు లొడిసి
వెసఁబుచ్చి [2]పెళ్లన విఱుతురు కపులుఁ;
గపికోటిచేతివృక్షంబులు గిరులుఁ
గుపితులై విఱుతురు క్రూరదానవులుఁ;
గపులకాళ్ల[3]నుబట్టి [4]కడఁగి రాక్షసులు
కపులతోడనె మహోగ్రముగ వ్రేయుదురు;
అసురులకడకాళు లలమి వానరులు
నసురులతోడన యడుతురు [5]బెట్టు.
అటు[6]పోరి జర్జరితాంగులై నేలఁ
గుటిలదైత్యులుఁగపికోటులుఁ[7]ద్రెళ్లి
దురములోఁబడియు నెత్తురులు గ్రక్కుచును
బొరిఁబొరి మూర్ఛలు పొంది. రంతటను
దెలిసి వానరులును దేవశాత్రవులుఁ
గలసి కయ్యము సేయఁగా నందుఁగపులు
దానవుతో నెత్తి దానవు వ్రేసి
యేనుఁగుతోనెత్తి యేనుఁగు వ్రేసి
తురగంబు తోనెత్తి తురగంబు వ్రేసి
యరదంబుతో నెత్తి యరదంబు వ్రేసి
యరదంబుఁగొని కరి నదరంట వ్రేసి
కరి నెత్తికొని తురంగముఁబడవ్రేసి
తురగంబు నెత్తి దైత్యుని డొల్లనేసి
యురు[8]సత్త్వులై పేర్చి యుగ్రత నార్చి
తరుచరవీరులు దర్పంబు మెఱసి
పొరిఁబొరి నిబ్బంగిఁబొరివుచ్చుటయును
రయమునఁగోపంబు రంజిల్ల దైత్య
చయమును వానరసమితిపైఁగవిసి
ప్రదరంబు లేసి చక్రంబులనేసి
గదల నొప్పించి ఖడ్గంబులఁద్రుంచి
భిండిపాలమ్ములఁబీచమ్ము లణఁచి
ఖండించి సురియలఁగండలు బరులుఁ
గుంతశూలమ్ములఁగ్రుచ్చి వానరుల
నింతలింతలు సేసి యెసగ నార్చుటయు
నంతటఁబోవక యగచరులార్చి
యంతంత కడరి దైత్యావళిఁగిట్టి
తరుషండములుఁ బర్వతప్రకరములు
నురువడి నెత్తి యత్యుగ్రత వైవఁ

1. సంఘములు. 2. పెల్లుగా. 3. ళ్లొగిఁ. 4. కఱకు. 5. గిట్టి. 6. పోర. 7. ద్రెళ్లు – దురుపలు మాఱు. 8. సత్త్వధీరులై.

బడియెడి దైత్యులుఁబాఱు దైత్యులును
నుడుగక యందందయొరలు దైత్యులును
గలయంగ నెత్తురు గ్రక్కు దైత్యులును
బొలుపఱి నేలపైఁబొరలు దైత్యులును
నందంద యట్టలై యాడు దైత్యులును
మ్రంది ప్రత్యర్థు[1]ల[2]మఱచు దైత్యులును
నెక్కిన[3]దైత్యులు నిటయట పడఁగ
లెక్కసేయక కరాళించు గుఱ్ఱములుఁ
బక్కెర లూడంగఁబఱచు గుఱ్ఱములు
దిక్కులు సుడివడఁదిరుగు గుఱ్ఱములుఁ
గీలెడలిన క్రియఁగెడయు గుఱ్ఱములుఁ
గూలి కాళ్లను దన్నికొనెడు గుఱ్ఱములు
వికలంబులై నోరు విచ్చు గుఱ్ఱములు
నొకరూపు నేర్పడకుండు గుఱ్ఱములుఁ;
గరములు దునిసినఁగంపించు కరులు
వెరవారఁగొమ్ములు విఱిగిన కరులు
మరలి లంకకు వెస మగిడెడుకరులుఁ
దిరమేది దిర్దిరఁదిరిగెడు కరులుఁ
గొండలకైవడిఁగూలెడు కరులుఁ
గండతుండంబులై క్రాలెడు కరులు
మదములు దిగజాఱి మ్రగ్గెడు కరులు
సదమదమయి నేలఁజదిసిన కరులు;
రథికసారథిరథరథ్యయుక్తముగఁ
బ్రథితంబుగాఁభువిఁబడు రథంబులును
దోరగండ్లుగఁబడ్డఁ [4]దునియురథములు
నారంగఁ దల[5]క్రిందులగు రథంబులును
గీళ్లెల్లఁ[6]దప్పి మ్రగ్గిన రథంబులును
ద్రాళ్లెల్లఁద్రెవ్వఁబొందని రథంబులును
నాలీల నుగ్గునూచగు రథంబులును
నాలంబులోఁదఱచగుటయుఁజూచి
సురఖేచరాదికస్తోమంబు'చోద్య
తర'మని యాత్మలఁదద్దయు మెచ్చ;
నప్పుడు కినిసి నరాంతకుండార్పు
లొప్ప నిజాశ్వంబు నురువడిఁబఱపి
యసురుల'నోడకుం'డనుచు వానరుల
నసమునఁగిట్టి బిట్టదలించి తాఁకి
నెలకొని యొక్కొక్క నిమిషంబులోన
నిలఁగూల్చె నేడునూఱేసివానరుల.
సురపతి శౌర్యంబు సొంపారుచుండ
గిరుల ఖండించి యేఁగిన త్రోవవోలెఁ
దరుచరకోటులు దఱచుగాఁబడుట
నిరవొంద వాఁడు వోయినత్రోవ యొప్పె.
నే వానరుండైన నేచి కోపమున
భావంబులోఁదన్నుఁబరిమార్పఁదలఁచు
నంతరంగముఁజొచ్చి [7]నట్టిచందమున
నంతకమున్న తా నతనిఁగీటడఁచు.
నే కపియైనఁద[8]న్నెదురంగఁదలఁచి
భీకరుఁడై గిరి పెఱుకంగఁజూచు
నంతలోననె చేరి యధికరౌద్రమున
నంతకమున్న తా నతనిఁగీటడఁచు.
నే బలీముఖుఁడైన నే పగ్గలించి
తా బెట్టుగాఁగఁ బాదప మెత్తఁదలఁచు

1. లై. 2.మరలు, మడియు. 3.రౌతులు. 4. దొఱఁగురథంబు –లారంగ. 5. కెడవగు. 6.ద్రెవ్వ. 7. యరయు. 8. న్నేపడఁగింప.

నంతంత డగ్గఱి యధికశౌర్యమున
నంతకమున్న తా నతనిఁగీటడఁచు.
నంతటఁబోవక హయముఁబైఁబఱపి
యంతంతఁబెనుగుంపులైన వానరుల
ప్రేవులు[1]దొబ్బలుఁబెల్లుగా నుఱుము
గా వివిధములైనగతులఁద్రొక్కించి
గుండెలు వగులంగఁగోలెమ్ములగల
నొండొంటఁదాఁకించి యుర్వరఁగూల్చి
యలుకతోఁబ్రళయకాలా[2]నిలుపగిదిఁ
దలకొని యెందునుఁదానయై[3]యుండి
వానరవరసైన్యవనములు విఱుగ
మాన కుగ్రతఁబలుమాఱుఁజరించె.
వాని శౌర్యంబును వాని శక్తియును
వానరులెల్ల నోర్వఁగ[4]లేక యపుడు
వికలులైయుండిరి విస్మితులగుచు;
సకలదేవతలును జలియించి రపుడు.
పటుభీతిఁబొందినప్లవగసైన్యముల
నటు వేఁచుచున్న నరాంతకుఁజూచి
యనయంబుఁగోపించి యంబుద పటల
మున నుండుసూర్యుండు మొనసినమాడ్కిఁ
గపిరాజతనయుఁడంగదకుమారుండు
కపిసేనలో నుండి కడఁగి యేతెంచి:

అంగదుఁడు నరాంతకుఁజంపుట

"యోరి! నరాంతక! యుగ్రతఁగపుల
నీరసంబునఁబేర్చి యేల చంపెదవు?
ఇంత సేసినను నీ విట బంటవైతె?
యంతశూరుఁడ వైన ననిఁదాఁకు నన్ను."
నన విని నవ్వి నరాంతకుం: "దోరి!
వనచర! నీ వెంతవాఁడవు నాకు?
నఖిలదిక్పాలుర నదటడంచితిని;
నిఖిలదేవతల మన్నింప కేఁచితిని;
నట్టినాతోడ నీవా! యెది[5]రెదవు?
పట్టి చట్టలు [6]చీరి పాఱవైచెదను.[7]
ననుఁజూతుగా!"కన్న నగుచు నంగదుఁడు:
"దనుజ! దశగ్రీవుదర్పంబు మాన్చి
పూని యా ఖరసూతిఁబొరి మాల్చి పిదప
నే నేఁగునపుడు నీ వెఱుఁగవే నన్ను?"
ననుడు దానవుఁడు కాలాహిచందమున
మునుకొని యూర్పులు మ్రోయంగ వచ్చి
ఘనతరవిస్ఫులింగంబులు సెదర
ననయంబుఁదనశక్తి నంగదు వైచె.
గరుడనివక్త్రంబు గదిసినంతటనె
పరిసినకాలసర్పంబును బోలె
నది వజ్రనిభమైన యతని వక్షంబుఁ
గదిసిన యంతనే ఖండంబు లయ్యె.
వజ్రాయుధంబున వరశైల మడుచు
వజ్రిచందంబున వాలి నందనుఁడు

1. ద్రొబ్బలు. 2. నలు. 3.నిండి. 4.రాక. 5. రింపఁ–బ. 6. వాపి. 7. నరయంగముకుపచ్చ లారవు నేఁడు – బిరుదుపిచ్చుకలతోఁ బెనఁగఁ జూచెదవు – ననుఁ జూతు.....

నఱచేత వాని హయంబుమస్తకము
పఱియలువాఱ నిర్భరవృత్తి నేసెఁ.
జెచ్చెర వ్రేయంగఁజేడ్పడి నోరు
విచ్చుచు నాలుక వెడలఁబెట్టుచును
వెరవఱి కాళ్లును వెసఁదన్నుకొనుచు
ధరమీఁదఁబడి చచ్చెఁదత్తురంగంబు.
నటు తురంగము వడ్డ నన్నరాంతకుఁడు
చటులకోపానలజ్వలితా[1]క్షుఁడగుచుఁ
"గెడయు."మంచును బిడికిట మస్తకంబుఁ
బొడిచి యంగదుమూర్ఛఁబొందించు
టయును
నంతనె తెలిసి:"నరాంతక! నీకు
నింతశక్తియుఁగలదే!"యని పేర్చి
పెరిగి[2]యుఁబిడుగైన పిడికిట వాని
వరశైలనిభమైన వక్షంబు వొడిచెఁ.
బొడిచిన నెత్తురు పొరిఁబొరిఁదొరుగఁ
బొడిపొడియై ధరఁబునుకలు సెదరఁ
గడుఘోరమైన సంగరభూమిలోనఁ
బడి నరాంతకుఁడంతఁబ్రాణముల్ విడిచె.
నార్చిరి దేవత లామింట నుండి;
యార్చిరి వానరు లవనీతలమున.
దనుజాధినాథుని తనయునిపాటుఁ
గని మహోదరుఁడుగ్రకరిఁబురికొల్పె.
దేవాంతక త్రిశిరులంగదుఁదలపడుట
ననుజుండు వడుటకు [3]నడలుచు,వాలి
తనయు[4]ఁడేచుటకు నుద్దండకోపంబు
ముప్పిరిగొనఁగ నిమ్ములఁబరిఘమ్ముఁ
ద్రిప్పుచుఁబఱతెంచె దేవాంతకుండు
రవిమండలముఁబోలు రథ ముగ్రభంగి
నవని గంపింప నుద్ధతిఁదోలుకొనుచుఁ
ద్రిశిరస్కుఁడగు నగ్ని తెఱఁగున మెఱసి
త్రిశిరుండు వచ్చె నుద్దీప్తకోపమున.
నప్పు డంగదుఁడు శాఖా[5]యతంబగుచు
నొప్పెడు నొక వృక్ష మురువడిఁబెఱికి
యడరంగ నార్చి దేవాంతకు వైవ
నడుమనె త్రిశిరుండు [6]నఱుముగా నేసె
నేసిన మింటికి నెగసి యంగదుఁడు
గాసిల్లి శైలవృక్షంబులు [7]మిగుల
నడరింప నపుడు దేవాంతక త్రిశిరు
[8]లడఁగించి వాని నుద్ధతశక్తి మెఱసి
పరగించి రతనిపైఁబటు[9]సాయకంబు
లరుదారఁగాఁజేరి యత్యుదగ్రతను.
నంతటఁబోవక యార్చుచు మఱియు
వింతగాఁబొదువుచు వేగంబు మెఱసి
యా వాలిసుతుమీఁద నధికరోషమున
దేవాంతకుఁడు వైచెఁ[10]దీవ్రతఁబరిఘుఁ
దరమిడి సింహనాదంబు సేయుచును
దెరలక శరవృష్టి త్రిశిరుండు గురిసె.

---

1. స్యుఁ. 2. నపిడు. 3. నార్చుచు. 4. నేఁచు, నేచు. 5. యుతం. 6. నజ్జుగా నేసె. 7. మీఁద 8. లెడఁబడఁగాఁ ద్రుంచి యె (రె) ంతయు మెఱసి. 9. తోమరంబు. 10. దీపిత, దీవ్రపరిఘము.

నురుదంతిఁ[1]గొలిపి మహోదరుండేచి
పరగించె నతనిపైఁబటు తోమరంబు.
నెనసి యా మువ్వురిట్లేపు సూపుటయు
ఘనరోష మెసగ నంగదుఁడు మై వెంచి
దంభోళిక్రియ మహోదరుని యేనుంగు
కుంభస్థలము దాఁకఁ గుధరశృంగంబుఁ
గెరలి వ్రేసిన నది ఘీంకార మెసగ
నొరలి గ్రుడ్డులు వెలికుఱికి చచ్చుటయు
జయలక్ష్మి రాఘవేశ్వరుఁబొందఁగోరి
ప్రియమునఁగైసేయఁబెట్టియఁదెఱచె
ననఁగ నా కరితల యటు వ్రస్సి యొప్పె
ననుపమంబైన ముత్యంబులు సెదర.
నంతటఁ బోక దేవాంతకు వ్రేసె
దంతి దంతముఁబుచ్చి తారాసుతుండు.
అటు వ్రేటువడి వాతహతిఁజలియించు
పటుసాలవృక్షంబుపగిదిఁ దూఁగాడి
నెత్తురుఁగ్రక్కియు నెఱి సాహ[2]సమునఁ
జిత్త మొక్కింతగాఁజేసి యయ్యసుర
పరిఘంబుఁగొని వ్రేసెఁ బర్వతతటము
కరణి నొప్పారు నంగదు నురస్థలము.
నంగదుండును దాన నవనిపై మ్రొగ్గి
యంగముతోడ ధైర్యము సిక్కఁబట్టి
కోపించి దేవాంతకునిమీఁద నడవ
దీపితాస్త్రంబులఁద్రిశిరుండు మూఁట
నా వాలితనయుని నాత్మఁగైకొనక
లావున ఫాలస్థలము నాట నేసె.

హనుమదాదులు త్రిశిరః ప్రభృతులఁ జంపుట

నంత నీలుండును ననిలనందనుఁడుఁ
బంతంబుతోఁదోడుపడి రంగదునకు.
నందు నీలుండు మహాశైల మెత్తి
యందంద త్రిశిరుపై నార్చుచు వైవ
నశనిచంద[3]ంబగు నస్త్రంబుఁదొడిగి
త్రిశిరుండు నగ్గిరిఁదెగ నేసె[4]నపుడు.
ధీరత వాటించి దేవాంతకుండు
[5]బారియై యొప్పిన పరిఘఁద్రిప్పుచును
బలియుఁడై చనుదేరఁ బవమానసూనుఁ
డలుకతో రాక్షసు నౌఁదలఁ[6]జూచి
బెడిదంబుగా వెసఁబిడికిటఁబొడిచెఁ.
బొడిచిన నప్పుడు పొరిఁబొరిఁబండ్లు
దుల్లంగ నోరు బెట్టుగ[7]ఁదెఱచుచును
ద్రెళ్లె దైత్యుఁడు గ్రుడ్లు తిరుగవైచుచును.
దేవత లార్చిరి దివినుండి యపుడు.
దేవాంతకునిపాటు దెఱఁగొప్పఁజూచి,
త్రిశిరుండు[8]గోపించి తీవ్రత నేసె
నశనివేగాస్త్రంబు లా నీలుమీఁదఁ.
దగ వెండియును మహోదరుఁడప్పు డుగ్ర
మగునొక్క కరి నెక్కి యార్చుచు వచ్చి
కులగిరిపై వానగురియు మేఘంబు
నలవున నతనిపై నస్త్రంబు లేసె.

---

1. బఱపి. 2. సంబుఁ– జిత్త మొక్కటి గాఁగఁ. 3. ము మీఱు. 4.నడుమ. 5. భారమై యొప్పెడు. 6. బట్టి. 7. విచ్చుకొనుచుఁ. 8. గోప ముద్దీపింప.

నా నీలుఁడును వారియస్త్రసంతతులఁ
దానెంతయును భిన్నతనుఁడయి నొచ్చి
యట మూర్ఛనొందియు నంతన తెలిసి
పటుగతితోడ నభంబున కెగసి
తరువులతోడ నుద్ధతి మీఁదికెత్తి
ధరణీధరము మహోదరుమీఁద వైచె.
వైచిన దానిచే వారణయుక్తుఁ
డై చచ్చెఁ దలవ్రస్సి యమ్మహోదరుఁడు.
ధరమీఁద నమ్మహోదరుఁడు గూలుటయుఁ
దిరమైనకడిమితోఁ ద్రిశిరుండు గినిసి
'సరిగొందు' నని పెక్కుశరములు[1]గురిసె
నరవాయిగొనక యా హనుమంతుమీఁదఁ;
జెచ్చెరఁబర్వతశిఖరంబు విఱిచి
తెచ్చి యా పావని త్రిశిరుపై వైచె;
నది నడుమనె తుమురై రాల నేసెఁ
ద్రిదశులు వెఱఁగందఁ ద్రిశిరుండు వేర్చి;
హనుమంతుఁడును వాని యరదంబు మీఁది
కనువారఁగా దాటి యత్యుదగ్రతను
సింగంబు గజములఁజెలరేగి వ్రచ్చు
భంగి రథ్యంబులఁబటుగతి వ్రచ్చె;
నాతండుఁగినిసి యా హనుమంతుమీఁద
నాతతంబుగ శక్తి నడరించుటయును
బలుమంట లెగయంగఁ బఱతెంచు దాని
బలువడిఁబట్టి యప్పావని ద్రుంచె;
శక్తిఁద్రుంచిన భుజశక్తి వాటించి
శక్తిజిహ్వయుఁబోలు చటులాసిఁగొనుచు
నచ్చెరువైన రయంబు సొంపార
వచ్చి యా హనుమంతు వక్షంబు[2]వ్రేసె;
వ్రేసిన నతఁడును వెస నఱచేత
వ్రేసె నా రాక్షసు విపుల వక్షంబు;
నటు వ్రేటు వడి తనయడిదంబు విడిచి
కుటిలరాక్షసుఁడు గ్రక్కన మూర్ఛఁబొందె.
ననిలజుండును బడ్డ యడిదంబుఁబుచ్చి
కొని బెట్టుగా నార్చెఁగుంభిని వగుల.
నా లోనఁదెప్పిరి యా త్రిశిరుండు
వాలినపిడికిట వాయుజుఁబొడిచె.
హనుమంతుఁడంత నత్యంతరోషమునఁ
దనకటంబులు వొంగ దర్ప ముప్పొంగ
రూపించి యా విశ్వరూపుమస్తకము
లేపునఁద్రుంచుసురేంద్రుచందమునఁ
జెచ్చెర దనుజుని శిరములు మూఁడు
నచ్చెరువైన యా యడిద మంకించి
తెగనేసె నా దైత్యుతీవ్రకర్మములు
దగఁ[3]బుచ్చుకొని త్రుంచు దైవంబుకరణి.
దిశలు భూభాగంబు దివియు[4]ఁగంపింపఁ
ద్రిశిరుండు భూస్థలిఁద్రెళ్లె; ద్రెళ్లుటయుఁ
బటురౌద్రమున మహాపార్శ్వుండు గినిసి
నిటలంబు బొమలును నెరి ముడివడఁగ
నరులనెత్తుటఁదోఁగి యాశాకరీంద్ర
కరభీకరంబును గనకచక్రముల
నురుమణిప్రభల నత్యుగ్రమై యముని
పరుషోగ్రదండంబు పాటిగాఁగలిగి
యరుణపుష్పంబుల నరుణగంధముల
నురుతరం బగుచు నయోమయంబగుచు

1. నేసె. 2. దాఁక. 3. బంచు. 4. ఘోషింప.

నుదయార్క భాసమానోజ్జ్వల[1]ంబగుచు
నొదవు గదాదండ ముగ్రుఁడై తాల్చి
తనకోపశిఖి మండ దర్ప ముప్పొంగ
హనుమంతుమీఁద రయంబున నడవ
నెడ సొచ్చి యొక్క మహీధరంబెత్తి
యెడపక దైత్యుని ఋషభుండు వైచె.
నడరి యంతటిలోన నమ్మహీధరముఁ
దొడిఁబడ గదగొని తుమురుగా నడిచి
చటులత గదఁద్రిప్పి సమదుఁడై ఋషభుఁ
బటుసత్త్వమున మహాపార్శ్వుండు వైచె.
దానిచే వక్షంబు దాఁకి యా ఋషభుఁ
డూనినమూర్ఛ[2]చే నొయ్యన సోలి
యా లోనఁదెలిసి మహాపార్శ్వురొమ్ము
వాలినపిడికిట ప్రయ్యఁదాటించెఁ.
దాటించుటయు గదాదండంబు విడిచి
మేటి[3]సత్త్వము[4]సెడి మేదినిఁబడియె.
నా గదాదండంబు నా ఋషభుండు
వేగంబె కొని యార్చి వ్రేసె నద్దైత్యు.
వ్రేసిన వజ్రంబువ్రేటునఁగొండ
తో సరియై తల తుమురుగాఁ గూలె.
నటు మహాధ్వనితో మహాపార్శ్వుఁడవనిఁ
బటు భయంకరవృత్తిఁబడుటయుఁజూచి
కరువలిచేఁదూలు కారాకు లనఁగఁ
దిరిగి దైత్యులు నలుదెసలకుఁజనిరి.
యా చందమున వారలందఱుఁబడుట
చూచినరోషవిస్ఫురణ శోభిల్ల
మిడికి లోకములెల్ల:"మ్రింగెద."ననుచుఁ
గడఁగిన క్రియ నతికాయుఁడు వేర్చి
వేయుసూర్యులభంగి వెలుఁగుచు మిగుల
నాయతం బయినట్టియరదంబు నెక్కి
తనరార సింహనాదము సెలంగించి
తన పేరు సెప్పి యుద్దండకోదండ
నిష్ఠురారావంబు నిగుడఁగాలాగ్ని
గాష్ఠంబు లడఁగింపఁ గవయుచందమునఁ
గపిసేనపై మహోగ్రంబుగాఁగవియఁ
గపులు నిశాటునాకారంబుఁజూచి
పటురౌద్రలీల నప్పటికుంభకర్ణుఁ
డిట వచ్చెనో యని యెంతయు బెదరి
కొందఱు మూర్ఛిల్లఁ, గొందఱు వెఱవఁ
గొందఱు వెఱఁగు చేకొని చూచుచుండఁ,
గొందఱు వాపోవఁ, గొందఱు [5]గలఁగఁ
గొందఱు:"రామ! చేకొను."మని మ్రొక్కఁ,
బర్వినభీతిమైఁబఱతెంచుకపుల
నుర్వీశ్వరుం:"డోడ కోడకుఁ"డనుచుఁ
గలయ లోకంబెల్లఁగప్పి గర్జించు
ప్రళయావసర మేఘపటలంబుఁబోలె
బెడిదంబుగా [6]నార్చి పృథులవేగమున
నడతెంచుచున్న దానవనాథతనయు
నగ్గలికయు లావు నధికదర్పంబు
నగ్గతియును దవ్వులందె వీక్షించి
యనయంబు వెఱఁగంది యప్పు డా రామ
జననాథుఁ డా విభీషణుఁజూచి పలికెఁ:

1. దీప్త -లొ. 2. మై నొక్కింత నిలిచి. 3.సత్త్వంబేది. 4. దూలి. 5.వగవ. 6. ఁబేర్చి.

"బిడుగు మ్రోసినమాడ్కిఁబెడిదంపు మ్రోఁత
యదరి వచ్చుచునున్న యరదంబుమీఁద
నింద్రచాపముతోడ నెన వచ్చునట్టి
సాంద్రప్రభాయతచాప మొప్పారఁ
బరిఘ గదా ప్రాస పట్టిస శూల
పరశు తోమర భిండిపాల చక్రాది
వరదివ్యశస్త్రనిర్వాహంబుతోడ
నరుదైన సైంహికేయ ధ్వజంబొప్ప
నలువంద నార్చుచు నలువురు సార
థులతోడ నొక వేయితురగముల్[1]వూన్చి[2]
మూడుకన్నులు గల మూర్తియుఁబోలె
వేఁడిమి దిక్కుల వెదచల్లుకొనుచుఁ
గపులఁదోలుచును నిక్కడనె చూచుచును
విపరీతగతి వచ్చు వీఁడెవ్వఁ?"డనిన:

అతికాయుని వృత్తాంతము

"దేవ! యీ దైత్యుండు దేవారిసుతుఁడు
రావణుకంటెను రణగరిష్ఠుండు;
చతురంగములయందు సమరంబు సేయ
నతి నిపుణుండు వీఁడవనీశతిలక!
యరుదైన వేదశాస్త్రాదివిద్యలను
బరిణతుం; డెంతయుఁబరతత్త్వవేది;
లంక యీ వీరునిలావునఁజేసి
శంక లేకెపుడు నిశ్చలవృత్తి నుండు;
ననిమిషు లలిగిన ననిఁజావకుండ
వనజాసనునిచేత వరముఁగొన్నాఁడు;
దివ్యాయుధంబుల దివ్య[3]శస్త్రముల
దివ్యమంత్రంబుల దీపించువాఁడు;
మీఱి యింద్రాద్యనిమిషులను నూఱు
మాఱులు గెలిచిన మగఁటిమివాఁడు;
వాసవు వజ్రంబు వరుణుపాశంబు
నా సమవర్తి యుదగ్రదండంబు
ధనపతిగదయు నీతని [4]శస్త్రసమితి
ననిశంబుఁగడుఁబ్రతిహతములై యుండు;
మనుజాశనుఁడు ధాన్యమాలినియందుఁ
గనినపుత్త్రుం; డతికాయుండు వీఁడు.
ఈ దానవునిచేత నీ కపులెల్ల
మేదినీనాయక! మెదుగక మున్నె
సమరంబులో వీనిఁజంపుట లెస్స
యమితవిక్రమకేళి." నని చెప్పుచుండ
వాఁడంత[5]ఁబటుగుణధ్వని దిక్కు[6]లద్రువ
వాఁడిమిమై నట వచ్చుట సూచి
ఖండనోదగ్రుండు గవయుండు గోము
ఖుండును జ్యోతిర్ముఖుండుఁగుముదుఁడు
మరుదాత్మజుండును మైందుండు నలుఁడు
శరభుండు నీలుండు శతబలి గజుఁడు
నాదిగాఁగలుగు మహాకపివరులు
మేదినీజంబులు మేటిశైలములు
వడి నెత్తికొని యప్డు వానికి నెదురు
నడవఁగా నటు చూచి నవ్వి దానవుఁడు:

1. వూని. 2. యమరినరథ మెక్కి యధికవేగమున – సమరవిక్రమకళాచతురత గల్గి – మూఁడు.
3. వర్మముల. 4. యస్త్ర. 5. విలు. 6. లగల.

అతికాయుఁడు బీరములు పల్కుట

"కలహవిక్రమకళా[1]కలితసత్త్వములు
గలుగవు తొలఁగుఁడు కపులార! మీరు.
త్రిజగంబులును మెచ్చఁదివిఱి వారాశి
నిజశరాగ్రంబున నిలిపిన శూరుఁ
డతఁడెవ్వఁ?[2]డిటు చూపుఁ; డతనిపైఁగాని
యతులితంబైన నా యస్త్రంబు విడువ.
దురమున నింద్రజిత్తుఁడు గట్టినట్టి
యురగపాశంబుల నూడ్చుకొన్నట్టి
యతఁడెవ్వఁ?[3]డిటు చూపుఁ;డతనిపైఁగాని
యతులితంబైన నా యస్త్రంబు విడువ.
మూఁడులోకంబులు మునుమిడి గెలిచి
వాఁడిమగంటిమి వాలిన శూరు
నలఘుబలోదీర్ణు నా కుంభకర్ణుఁ
దలఁద్రెవ్వనేసి యుద్ధతిఁబేర్చియున్న
యతఁడెవ్వఁ?[4]డిటు చూపుఁ;డతనిపైఁగాని
యతులితంబైన నా యస్త్రంబు విడువ.
దేవదానవయక్షదివిజుల కాజి
భావింప నెక్కుఁడై పరగినయట్టి
రావణు[5]నోర్చెద రణములో ననుచు
నీ విధంబున లంక కేతెంచువీరుఁ
డతఁడెవ్వఁ?[6]డిటు చూపుఁ;డతనిపైఁగాని
యతులితంబైన నా యస్త్రంబు విడువ."
నని పెక్కుగర్వంబు లాడుచునున్న
దనుజాధినాథునితనయుని [7]మీఁదఁ
గడిఁదికోపమున వృక్షంబులు గిరులు
నుడుగక కపినాయకోత్తముల్ వైవ
నవి యంతవట్టును నతికాయుఁ[8]డెడను
నవిరళమార్గణాహతిఁద్రుంచివైచి
గురుతరాస్త్రంబులఁగుముదుని మూఁటఁ
గరముగ్ర శరపంచకంబున ద్వివిదు,
నరుదార మైందుని నమ్ము లేడింట,
శరభునిఁదొమ్మిదిసాయకంబులను,
ఘనతరబాణాష్టకంబున గజునిఁ,
గినిసి బెట్టుగ నాలుగింట గవాక్షు,
గవయుని నెనిమిది ఘనసాయకములఁ,
దవిలి జ్యోతిర్ముఖు దశమార్గణముల,
బలుకాండముల శతబలిఁబదేనింట,
నెలమితో నీలుని నిరువదేనింట,
బెడిదంబుగా నేయఁబృథివిపై నొఱగి
కడుమూర్ఛనొంది రా కపివీరులెల్ల.
దివిజులు వెఱఁగంది దివినుండి చూడఁ
దవిలి వెండియును నుద్దండకోపమున
మృగములఁదోలెడు మృగపతిమాడ్కి
నగచరావళిఁదోలె నతికాయుఁడపుడు.
[9]తోలుచుఁదన్ను నెదుర్పని కపుల
నేలపైఁగూల్పక నిగుడి రామునకుఁ:
"బగతోడి భక్తి నప్పరమేశు వలనఁ
దగ ముక్తిఁగందు నెంతయు."నని తలఁచి

1. కఠిన . 2,3,4 డిట. 5. ఁజంపెద . 6.డిట. 7. ఁగిట్టి-క... 8. ఁడడరు-న. 9. తోలియుఁ దన్ను నెదుర్కొను (న్న)కపుల. సరాక్షసేంద్రో హరియూథమధ్యేనాయుధ్య మానం నిజఘాన కంచిత్ అని మూలము.

నిగమార్థముల రామునికి నతికాయుఁ
డగలని తెగువమై ననియె నవ్వుచును:
"రామ! యీ సమరధరాస్థలిలోన
నీ మగఁటిమిఁజూపు నిక్కంబు నాకు.
నెంతటివాఁడవో! యెవ్వరు నిన్ను
నింతటివాఁడని యెఱుఁగ రెన్నఁడును.
మా తండ్రికతమున మానిసి వైతి;
మా తండ్రికతమున మహి రాజవైతి;
వమరేంద్రయమవరుణాది దేవతల
గమిలోన నొకఁడవు కావు[1]న న్నెదురఁ.
గడముట్ట శూరుఁడై కదిసిన వానిఁ
గడిమిమై నెదురంగఁగదియుదుగాక.
యేను నీ మగతనం బెఱుఁగనే[2]ముందు
మానాభిమానముల్ మఱి నీకుఁగలవె?
గణుతింప నన్నెఱుంగవు గాక నీవు.
గుణహీను[3]లకు సత్త్వగుణ మెందుఁగలదు?
ఏ జాతి గలవాఁడ?వేమి చెప్పెడిది?
రాజకులాచార రతుఁడవే నీవు?
అనఘతాపసమానసాటవుల్ [4]దూరు;
ననుఁజేరి పోరాడ నా యీడు గావు.
గొనకొని వేదాద్రిగుహలలో నుండు;
ననుఁజేరి పోరాడ నా యీడు గావు.
సనకాదిమునియోగి [5]జలధులు సొరుము;
ననుఁజేరి పోరాడ నా యీడు గావు.
కాషాయ[6]వస్త్రసంకలితులై విగత
దోషులై భ[7]వరోగదూరులైపోయి
కూరలుఁగాయలుఁగూళ్లుగాఁగుడిచి
నీరసాహా[8]రులై నిష్ఠల డస్సి
ఘోరాటవులలోనఁగ్రుమ్మరుచున్న
వారిలోపలఁబోయి వర్తింతు గాక.
కలహవిక్రమశక్తి కడపట లేదు;
తలపోసి యెఱుఁగుదుఁదగిలి నీలావు.
నొగినొంటి[9]కాఁడవై యుండెడు నీకు
జగతిపై నీ కపిసైన్యంబు గలిగె.
దిక్కెవ్వరును లేక తిరిగెడు నీకు
దిక్కయ్యె నిప్పు డీ దినకరాత్మజుఁడు.
ఎక్కడ గురుఁడని యెఱుఁగని నీకు
నక్కటా! గురుఁడు విశ్వామిత్రుఁడయ్యె!
నొక దేశమును లేక యుండెడునీకు
నకలంకమగునయోధ్యా[10]దేశ మయ్యె.
నివి[11]నీకుఁబెద్దగా నిచ్చలో నుబ్బి
తివుఱకు నీ వింక ధృతిపెంపు దూలి.
చలియించి మీనమై సకలవారిధులు
సొలవక చొచ్చినఁజొత్తుగా కేమి;
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకుఁ;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.
[12]నలువొందఁగూర్మమై[13]నగము క్రిందికిని
సొలవక చొచ్చినఁజొత్తుగా కేమి?
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకు;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.

---

1. ని. 2.కొంత. 3.ఁడవు. 4.చొరుము. 5. సదనముల్. 6. దండ. 7. బంధ. 8. రాది. 9. వాఁ. 10. పురంబబ్బె. 11. నీవు పెద్ద. 12. తల గ్రుచ్చికూ. 13. ధరణి లోపలికి.

యలిగి వరాహంబవై రసాతలము
సొలవక చొచ్చినఁజొత్తుగా కేమి;
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకుఁ;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.
చలమున వికృతవేషమున నెందైన
సొలవక చొచ్చినఁజొత్తుగా కేమి?
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకుఁ;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.
కడు[1]గుజ్జవై నీవు కార్పణ్యవృత్తి
పొడ వడఁకువ సేసి పోదుగా కేమి?
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకుఁ;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.
[2]ధారుణీసుర వేషధారికుఠారి
వై రాజసంహారి వగుదు గాకేమి;
తలఁపు నీ మీఁదిది తప్పదు నాకుఁ;
బలుకు లేటికి నిన్నుఁబట్టెద వెదకి.
యచ్చెరువైన రణాంబుధిలోనఁ
జెచ్చెర నిన్ను మోచియుఁదేలియాడఁ
బరికింప నల వటపత్రంబుగాదు;
కరము భీషణము నా కంకపత్రంబు.
దురమున నను నీకుఁదొడరంగరాదు
వరగర్వమున నెందు వాలినవాఁడ."
నని పేర్చి పలికెడు నయ్యతికాయు
ఘనగర్వమునకు లక్ష్మణుఁడు [3]నవ్వుచును:

లక్ష్మణుఁడతికాయునిఁజంపుట

"ఓరి! నిశాట! యే నుండ రాఘవుని
తోరణంబొనరింప దొరకొన నేల?
నా దెసఁజక్కనై నడతెమ్ము నిన్ను
నాదు బాణముల భగ్నంబు సేసెదను."
అని దానవులగుండె లవియ నందంద
ఘనగుణధ్వని సేసి కదిసిన వాఁడు
నా రభసంబున కాశ్చర్యమంది
క్రూరాస్త్ర మొక్కటి గొని[4]యార్చిపట్టి:
"నిలునిలు లక్ష్మణ! నీవు బాలుఁడవు;
వల, దంతకునికంటె వాలినవాఁడ;
నా వరశరఘట్టనంబు సహింప
నీ వసుంధర యొండె, హిమగిరి యొండె
రావణుఁడెత్తిన రజతాద్రి యొండె,
దేవతలున్న ధాత్రీధరం బొండె,
యంజక హరుని విల్ల [5]వలీల విఱిచి
రంజిల్లు మీ యన్న రాఘవుఁడొండె,
కాక[6]న న్నని మొనఁగదియ శక్యంబె?
నీక నా ముందర[7] నిలువంగఁ దరమె?
యీ వరసాయకం బిప్పుడుగిట్టి
త్రావెడు నీదురక్తంబు సౌమిత్రి."
యని దురహంకృతి నాడిన నతఁడు:
"దనుజుఁడ! నీకు వృథాగర్వ మేల?
పోర నీ లావుఁజూపుదుగాక నాకు;
నీ రిత్తమాట లింకేల నా యెదుర?

1. గుజ్జురూపవై. 2.ధారుణిలో. 3.గోపించి – యో. 4. యేచి. 5. డఁచి గర్వమున. 6. యన్యులు నిల్వఁగలరె చర్చింప. 7. నిలువరా దుడుగు – మీ.

నీవును శస్త్రాస్త్రనిచయంబుతోడ
నీ విధంబున రథమెక్కి యుద్వృత్తి
మానక యిటుపోటుమగవాడువోలెఁ
బూని యున్నాఁడ విప్పుడు నిశాచరుఁడ!"
యనవుడుఁగోపించి యతనిపై నేసెఁ
దన చేతిబాణ ముద్ధతి వాఁడు[1]దొడిగి.
యేసి యార్చిన దివి నింద్రాదిసురులు
నా సమయంబున నాశ్చర్యపడఁగ
వదలక రాఘవేశ్వరుననుజుండు
నది యర్ధచంద్రబాణాహతిఁద్రుంచి
చెలువార బ్రహ్మవాసినవ్రాఁత యింక
వలదని తా[2]బుజ వైచిన కరణిఁ
జటులాస్త్ర మొక్కటి సంధించి వాని
నిటలస్థలము గాఁడ నిపుణుఁడై యేసె.
నేసిన రుద్రునియేటున వడఁకు
భాసురాసురపురప్రాసాద మనఁగఁ
జలియించి:"నాతోడ సమరంబుసేయఁ
[3]గలిగెవీఁ."డని యతికాయుండు[4]వేర్చి
కడిమిమై నరదంబుఁగదియఁదోలించి
తడయక యా రాముతమ్మునిమీఁదఁ
"జలమొక్కటియుఁదక్కఁ[5]జంపుదు."నన్న
చెలువున నొక్క నిశితబాణ మేసె;
"మూఁడంబకంబులమూర్తి గాచినను
బోఁడిమి దక్కింతుఁబొ."మ్మన్న కరణిఁ
జటులవేగంబున సంధించి మఱియుఁ
బటుతరంబుగ మూఁడుబాణంబు లేసె;
"ననయంబుఁబెఱుకుదు నైదుప్రాణములు.".
ననుమాడ్కి వెండియు నైదమ్ములేసె;
"నేడు వార్ధులు సొచ్చి యీఁదిపోయినను
దోడనె[6]చని మీఱి త్రుంతు."నన్నట్టి
కరణి నెంతయు భుజాగర్వంబు మీఱి
యిరవొందఁగాఁదొడి యేడమ్ము లేసె.
నవి వేగ లక్ష్మణుండంత లోపలనె
వివిధఖండములు గావించి పెల్లార్చి
యతికాయుపై నేసె నాగ్నేయబాణ.
మతఁడు మాఱేసె సౌరాస్త్రంబు దొడిగి.
యా రెండుశరములు నడరి యొండొంటి
తో రణంబొనరించి తు[7]నియలై రాలెఁ.
జేకొని దైత్యుఁడైషికబాణ మేసెఁ
గాకుత్స్థతిలకుఁ డా కంపంబు నొంద.
నది యైంద్రమునఁద్రుంచె నడరి లక్ష్మణుఁడు
నది గని దైత్యుండు యామ్యాస్త్ర మేసె.
నది ద్రుంచె నతఁడు వాయవ్యాస్త్ర మేసి.
యదిగాక పెక్కమ్ము లసురపై నేయ
నవి వాని మైమఱు వటుతాఁకి విఱిగి
భువిమీఁదఁ[8]బడిన నప్పుడు లక్ష్మణుండు
వెండియుఁబెక్కేయ విఱుఁగు[9]ట సూచి
"కాండంబు లేమొకో కాఁడవు వీని."
నని యని చింతించి యలయుచు నుండె.
"నెనలేని యీ మర్మమెఱిఁగింతు."ననుచు
నప్పు డాతనితోడ ననిలుండు వచ్చి
చెప్పె: "లక్ష్మణ! బ్రహ్మచే వీఁడు వడసె

1. దొడఁగి. 2.ఁదుడ్చి. 3.గలఁడు. 4. గినిసి. 5. జంప లేనన్న, (నేననిన) 6.చనుదెంచి, నినుఁబట్టి. 7. మురులై . 8.జెదర. 9.టే కాని.

వరము[1]దాఁగోరి యీ వజ్రవర్మంబు;
శరము[2]లేమియు వీనిఁజాలవు నాటఁ;
బలుతునియలు గాఁగ బ్రహ్మాస్త్ర మేసి
పొలియింపు."మనుడు నుప్పొంగి లక్ష్మణుఁడు
నది సమంత్రకముగా నార్చుచుఁదొడిగి
త్రిదశారిసుతుమీఁదఁదెగగొని యేసె.
నేసిన బ్రహ్మాండమెల్లను బగుల
వాసవుండదర దేవతలు గంపింప
ధరణి వడంక దిక్తటము లల్లాడ
శరధులు ఘూర్ణిల్ల శైలముల్ వడఁకఁ
ధరణిచంద్రులు గతి దప్పంగఁజుక్క
లురలంగ రత్నపుంఖోజ్జ్వలంబగుచుఁ
బ్రళయకాలమునాఁటిపావకుభంగి
నెలకొని లోకముల్ నిండి మండుచును
యమదండమునుబోలె[3]ననిల వేగమున
గ్రమమొప్ప నెంతయుఁగడురభసమున
నమ్మెయి బ్రహ్మాస్త్ర మరుదేర దైత్యుఁ
డమ్ములు నిగుడింప నవియుఁగైకొనక
వచ్చుటయును శక్తివైచె;వైచుటయుఁ
జెచ్చెర నా శక్తిఁ[4]జేకొన కదియు
లావున రాఁగ శూలంబున[5]ఁబొడిచె;
నా విధంబును గొన కది మీఱి రాఁగ
గద వ్రేసె; వ్రేసిన గదయును ద్రోచి
యది వచ్చుటయుఁజూచి యడిదాన వ్రేసె;
నది దాటి రాఁ[6]బరశ్వాయుధంబెత్తి
వదలక వ్రేయఁదీవ్రంబున నదియుఁ
గడచి యే తేరంగుఁ[7]గడఁకఁగటారిఁ
[8]బొడిచె; నందునఁబోక [9]బోరన రాఁగ
వలనొప్ప మొలనున్నవంకిని బొడిచెఁ,
జలమున నది మీఱి[10] చటులవేగమున
[11]బిఱుసున నటు రాఁగఁబిడికిటఁబొడిచె
వెఱఁగంది దివిజులు వెసఁజూడ వచ్చి
మండితకోటీరమండలితోడఁ
[12]గుండలంబులతోడఁగూల్చెఁదచ్ఛిరము
నటు వజ్రహతి రోహణాద్రిశృంగము
చటులతఁగూలిన చాడ్పునఁబడిన
యతికాయుతలఁజూచి యతిభీతి నొంది
హతశేషులైన దైత్యాధముల్ [13]పఱచి
లంకఁజొచ్చుటయుఁగెలంకులఁగపులు
నంకించి రెంతయు; నా లక్ష్మణుండు
నరుదెంచి శ్రీరామునడుగుల కెఱఁగఁ
గరము సంతోషించి కౌఁగిటఁజేర్చి
వినుతించి యా కపివీరులతోడ
ననయంబు హర్షించె నవనీశుఁ.డంత
నా దైత్యనాథుండు నయ్యతికాయుఁ
డాదిగాఁగల దైత్యులార్వురుఁ బడుట
విని మూర్ఛపాల్పడి వేగంబె తెలిసి
ఘనముగాఁగన్నీరు గ్రమ్మ నందంద

1. గాఁ. 2.లెవ్వియు. 3.నతుల. 4. జీరికిఁగొనక. 5. వైచె. 6. గుఠారా. 7. గడఁగిక 8.బొడిచిన. 9. పైరాఁగ. 10. చతురత మెఱసి. 11. బోవ కేతెంచినఁబొడిఁచె బిడికిట-దేవతల్ దలలూఁపఁదివిరి యా శరము-మండిత...12. గొండఁగూల్చినయట్లు కూల్చె,. 13. సెదరి.

యతిదుఃఖమునఁ[1]జాల నడలుచునున్న
పతిఁజేరి మయుపుత్రి పలికె నిట్లనుచు:
"ననురేశ!లోకంబులన్నింటిలోన
నసమానసత్త్వుఁడ[2]వైన నీ కిట్లు
పాఁడియే శోకింప;[3]బంటవై నీవు
నాఁడేల తెచ్చితి నరనాథుదేవి;
నొప్పింప నేరవై; తుచిత[4]కాలంబుఁ
దప్పె; నా రామునిఁ దలపడ్డదైత్యు
లరుదెంతు రనుమాట లవియుఁబోవిడువు.
సురవైరి! యాజిలోఁజూపు నీ కడిమి."
ననుమాట లాలించి యాత్మఁజింతించి
వనిత నంతఃపురవాసంబు కనిచి
నినిచినవగపుతో నిట్టూర్పు వుచ్చి
తన మంత్రివరులతో దశకంఠుఁడనియెఁ:
"గటకటా! తమ్ములు గాదిలిసుతులు
నిటు[5]వలెఁగూలి; రింకేమనఁగల[6]దు!
విబుధులకైనను విడిపింపరాని
ప్రబలంబులగునాగపాశ బంధములు
పాసిరి మాయనో బలిమినో మనుజు.
లాస సేసినఁ[7]జెల్ల దది నాకు విజయ;
మా రాముతమ్ముని నాజిలో గెలుచు
వీరుని నెవ్వని వెదకియుఁగాన.
[8]భయ మెన్నఁడును లేక పరగు నీ లంక
భయమునఁబొందె నా బలియుర వలన.
నా రామవిభుని పరాక్రమంబునకు
మేర యెయ్యది? యిటమీఁద నీ లంక
యతనిచేఁబడకుండ నరసి యేమఱక
ప్రతిదినంబును గావఁబంపుఁడీ."యనుచు
నంతఃపురంబున కరిగి యొక్కరుఁడు
నంతరంగంబున నడలుచు నుండె.

ఇంద్రజిత్తు ద్వితీయ యుద్ధము

నప్పుడు చనుదెంచి యా మేఘనాదుఁ
డప్పంక్తికంఠుతో ననియె నొప్పార:
"నే నీకుఁగలుగంగ [9]నిటు వగపేల?
దానవాధీశ్వర! తగదు చింతింపఁ.
బటుతరంబైన నా బాణసం[10]హతికి
నెటు సహింపఁగఁజాలు నీశ్వరుండైన?
నటు చూడు రాముని నాతని తమ్ముఁ
జటులాంబకముల జర్జరితులఁజేసి
యసువులు వెఱికి యయ్యగచరా[11]వళుల
వసుమతిపైఁ గూల్చి వచ్చెదఁగడిమి.
విబుధకంటక! నేఁడు వినుము నా ప్రతిన:
విబుధలోకేశుండు విష్ణుండు యముఁడు
శిఖియును రుద్రుండు సితకరార్కులును
నఖిలసాధ్యులు బలియజ్ఞవాటమున
నేచి విజృంభించునెడఁ ద్రివిక్రమునిఁ
జూచినగతి నన్నుఁ జూతురుగాక!"

---

1. బొందియ. 2. వైయున్న నీకు, వనుకొన్న నీకు – ఁబా 3.ఁబందవై యిట్లు. 4. కృత్యములఁ – దప్పి యా. 5. నేలఁ. 6. ను. 7. గూడ దని. 8. భయము లేనట్టి యీ బలితంపులంక. 9. నేల తూలెదవు? 10. తతికి. 11. ధిపుల.

యని [1]వాయునిభవేగమగు రథంబెక్కి
దనుజేంద్రతనయుఁ డెంతయు సొంపుమీఱి
నడవంగ నప్పుడు నానా[2]ముఖములఁ
గడువేగమున [3]నొక్క కదలుగాఁగదలి
వెడలె రథంబులు; వెడలె నేనుఁగులు;
వెడలె గుఱ్ఱంబులు; వెడలెఁగాల్బలము.
పుండరీకంబులఁబొలుపారువారుఁ
బుండరీకాక్షులఁ[4] బొలుపారువారుఁ
బుండరీకచ్ఛాయఁబొలుపారువారుఁ
బుండరీకోన్నతిఁబొలుపారువారు
బుండరీకోగ్రతఁబొలుపారువారుఁ
బుండరీకముశక్తిఁ బొలుపారువారు
నప్పుడుగ్రతఁ జతురంగసైన్యముల
నొప్పిరి దానవు లుగ్రా[5]ననముల.
నార్పులు బొబ్బలు నతులహుంకృతులు
దర్పితసింహనాదస్ఫురణములు
నేమీరవంబులు నిస్సాణరవము
రామణీయకము[6]నుగ్రంబునై [7]యమర
భాసుర ధవళాతపత్ర మొప్పార
నా సుధాకరుతోడియాకాశ మనఁగఁ
గమలలోచనములు గ్రాల నందంద
ప్రమదాజనము చామరంబులు వీవ
బహుభూషణప్రభాపటలంబు వెలుఁగ
సహజవైభవమహోజ్జ్వలుఁడింద్రజిత్తు
చనుదెంచి రణమహీస్థలమున నిలిచి
[8]ఘనభుజుఁడత్యంతకౌతూహలమున
రక్తవస్త్రంబుల రక్తమాల్యముల
రక్తగంధంబుల రాజితుండగుచు
వరమంత్రముల హుతవహుఁబ్రతిష్ఠించి
శరములుఁదోమర చయములు వరుసఁ
బరిధులు[9]సేసి యొప్పఁగ స్రుక్స్రువములు
కరమర్థి లోహముల్గా సంఘటించి
తనలోన నిష్ఠ యుదాత్తమై యొప్ప
దనుజేంద్రతనయుఁ డథర్వణోక్తముగఁ
జదురుఁడై నెయ్యి లాజలుఁదాడి సమిధ
లొదవంగ వేల్చుచు హోమాంతవేళఁ
గడఁగి కృష్ణచ్ఛాగకంఠ రక్తంబు
నడరెడు వహ్నిఁబూర్ణాహుతి వేల్వ
ననలుండు వొడమూపి హవ్యముల్ గొనియె.
ననలునికరుణ బ్రహ్మాస్త్రంబు రథము
ధనువును గవచంబుఁదద్దయుఁబ్రీతిఁ
గొనియార్చు [10]కొనుచు దిక్కులు పెల్లగిల్ల
దానవుండర్కేందుతారకాసమితి
తో నభం బగలంగ దుర్దాంతుఁడగుచు
రథరథ్యకేతుసారథులతో నెగసి
ప్రథితవేగమున నంబరవీథి డాఁగి
యగణితవిక్రముఁడై యొప్పఁబలికెఁ
దగియెడుబుద్ధిగాఁ దన సేనతోడఁ:
"దరలక నిలిచి యుద్ధము సేయుచుండుఁ:
దురక యేనును దివినుండి ఘోరముగ

1. వీడుకొని దివ్యమగు. 2. విధ. 3.నుర్విగదఁలఁగాఁ. 4. బోలెడు. 5. స. 6. లుగ్రంబులై 7. యసుర. 8. తన సేన కాపుగాఁదనచుట్టు నిలిపి. 9. గాఁజేసి పటుస్రుక్స్రువములు 10.టయును... గిల్లె..

రణమొనరించి యా రామలక్ష్మణుల
గణుతింప[1]కింత వేగమునఁజంపెదను."
అనిన యుత్సాహవాక్యము విని[2]యుబ్బి
దనుజు[3]లు సేనావితానంబుతోడఁ
దరుచరసేన[4]లఁ దాఁకి యందంద
బరవసంబునఁబెక్కుభంగులఁబోర
నా సమయంబున నా దానవుండు
భాసురంబుగఁదన ప్రభఁగాననీక
యా దివినుండి దివ్యాస్త్రంబు లేయ
నా దానవునిదెస కగచరు లెగసి
యగములు వైవంగ నవి ద్రుంచి గుండె
లగ[5]లించి పెక్కండ్ర నవనిపైఁగూల్చి
వేగంబె యొక్కొక్క విషమబాణమున
నేగురఁదొమ్మండ్ర నేడ్గుర నేసె.
మఱియును గడిమిమై మర్కటేశ్వరులు
నెఱయంగ గిరిధరణీజంబు లెత్తి
యా యింద్రజిత్తుపై నడరింప నతఁడు
సాయకంబుల వానిఁజతురుఁడై త్రుంచి
పదునెనిమిది తీవ్రబాణంబు లేసె[6]
మదమెల్లఁజెడ గంధమాదను[7]c;గడిమి;
దీపింప నలుఁదొమ్మిదిట రూపుమాపె;
నేపార మైందుని నేడింట నొంచెఁ;
గదిసి పంచకమున గజుఁబొలియించెఁ;
బదియింట భల్లూకపతి మేను సించె;
నూఁటను హనుమంతు నొప్పించి మించె;
మూఁట గవాక్షుని మొగిఁగాఁడ నేసెఁ;
[8]బదుమూఁట హరిరోము ప్రాణముల్ గొనియె;
నద టణంగఁగ రంభు నాఱింట నేసె;
ననయంబుఁబదిట సూర్యప్రభు నొంచెఁ;
బనసునియంగంబు బదుమూఁటఁగ్రుచ్చె;
ఘనతరబాణాష్టకంబునఁగుముదు,
నెనసి నీలుని ముప్పదేనింట ముంచె;
మసలక మఱి పెక్కుమార్గణంబులను
రసికత దూలఁదారాతనూభవుని,
సునిశితంబైన యాశుగములు[9]మూఁట
దినకరతనయు, నైదిట నింద్రజాలు,
గిరిభేది రెంటను, గెడపి యా ఋషభు
నిరువదిశరముల నిలఁద్రెళ్ల నేసెఁ;
గేసరిఁబదునాలుగిట దధిముఖుని
భాసురంబగు బాణపంచకంబునను,
సుముఖునిఁగ్రథనుని సొరిది నాఱింట,
విముఖుని నాఱింట, ద్వివిదు నేడింట,
శరభుని నేడింట, శతబలిఁబదిట,
సరి నెన్మిదిట హరు, సన్నాదు మూఁట,
నరుదుగాఁదక్కిన యఖిలయూథపుల
వరదివ్యశస్త్రాస్త్రవర్షంబు గురిసి
కడుభిన్నగాత్రులఁగావించి నేలఁ
బడవైచి మఱి గతప్రాణులఁజేసి

1. కెంత, రాని. 2. పేర్చి. 3. ల. 4. లు దరియంగఁజొచ్చి. 5. లంగఁబె. 6. ఏసె. 7. ఇత్యాది భూతకాలక్రియలన్నియును క్త్వార్థకములుగా ఁగొన్నిప్రతులఁగలవు. 7. మీఁద. 8. బదియింట. 9. నూఁట.

ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముచే రామాదుల మూర్ఛనొందించుట

కొందఱ నమ్ములఁగొని కాఁడ నేసి,
కొందఱ గదలెత్తుకొని బిట్టు వ్రేసి,
కొందఱ శూలముల్ గొని తూరఁబొడిచి
కొందఱ శక్తులఁగొని నిగుడించి,
యందఱ నీ క్రియ నవనిపైఁగూల్చి
యందంద పేర్చి తీవ్రాస్త్రఘట్టనల
నిగ్రహించుచు నుండ నెఱి నింద్రజిత్తు
నుగ్రబాణంబుల కోర్వని కపులుఁ
గలఁగఁబాఱెడుకపుల్ కంపించుకపులుఁ
దలఁకెడు కపులును దాఁగెడుకపులుఁ
గలిగి యప్పుడు చూడఁగపిసేనకెల్లఁ
బ్రలయకాలంబైన భంగియై తోచె.
దనుజేంద్రతనయుఁడెంతయుఁబ్రతిలేక
తనరుబ్రహ్మాస్త్రమంత్ర ప్రభావమున
నున్న వానరసేనయును జంపివైచి
యున్నత[1]జయమున నుగ్రుఁడైయార్చె.
గపికోటి నొచ్చినఁగడఁగి సౌమిత్రి
కుపితుఁడై యన్నఁగన్గొని విన్నవించె:
"దేవ! బ్రహ్మాస్త్రంబు దీపింపఁజేసి
రావణసహిత మీ రాక్షసకోటి
నంతయుఁజంపెద నానతియిమ్ము
చింతింప నేటికిఁజెచ్చెర."ననుడు:
"వీనిమాయలఁజేసి వీనిరూపంబుఁ
గానని యప్పుడు కడఁగిలోకములు
భస్మంబు సేయుచు బ్రహ్మాస్త్ర మరుగు
విస్మయంబుగ బలావిర్భావ మొప్పఁ;
గావున వీనికై కడఁగి లోకముల
నీ వేల కాల్చెదు నిష్ఠురవృత్తి?
నీ రాక్షసుఁడు బ్రహ్మ యిచ్చిన వరము
కారణంబునఁజేసి కపి[2]సేనఁజంపె.
ననయంబు మన మింక నా బ్రహ్మవరము
మనమున నొక కొంత మన్నింపవలయు."
ననుచుండ నింద్రజి త్తారఘుకులులఁ
గనుదెఱవనిమూర్ఛ గదురంగ నేసె.
గర్వితుండగు దశకంఠనందనుఁడు
పర్వినీలాభ్రపటలంబు గాఁగ
నదరించు కార్ముకజ్యానినాదంబు
లుడుగక వెస మ్రోయునుఱుములు గాఁగ
వడిఁబూంచి దైత్యుండు వైచుచునున్న
బెడిదంపుశక్తులు పిడుగులు గాఁగ
నగణితదివ్యశస్త్రావళియందు
మిగిలినదీప్తులు మెఱుఁగులు గాఁగఁ
బొరిఁబొరిఁబుంఖానుపుంఖంబు లగుచు
నరుదెంచు బాణమ్ము లతివృష్టి గాఁగ
గఱుల నొప్పిన సెలకట్టియలెల్లఁ
దఱచుగా నాడుచాతకములు గాఁగఁ
గనకరత్నప్రభాకలితమౌ చాప
మనువొంద నింద్రశరాసంబు గాఁగ
[3]నసదృశలీల నయ్యగచరులందు
వెసఁగ్రమ్ము నెత్తురు వెల్లువ గాఁగఁ
బంబి హారములకుఁబాసినమౌక్తి
కంబులు నెఱి వడగండ్లను గాఁగ

1. ర. 2. కోటిఁ. 3. నసురులయందును నగ...

నురలినమకుటమహోజ్జ్వలమణులు
పరగిన యింద్రగోపంబులు గాఁగ
లాలితంబగు కాహళానినాదములు
వాలిన కేకారవంబులు గాఁగ
సమధికపటహోగ్రసన్నాహ రవము
రమణీయమండూక రావంబు గాఁగ
నసమున రఘుపతి హలికుఁడై[1]పేర్చి
యసురుల విపుల దేహక్షేత్రములను
నడరి లోకంబెల్ల నలరంగ[2]ముట్టి
విడువక యమ్ములు వెదవెట్టుకొఱకు
వచ్చిన తొలకరి వానకాలంబు
నచ్చున నొప్పారె నా సమయంబు.
"కాన కదా యింకఁగడఁగి రాఘవుఁడు
మానక బాహుసమగ్రత మెఱసి
కలనికి నద్దశకంధరుఁదెచ్చి
తలకోఁత కోసి యుద్దండత నుఱుయుఁ
దలపోయు."ననినచందమునఁజిత్రంబు
వెలయ దెబ్బదిరెండు వెల్లువలైన
వనచరవరుల భూవరుల జయించి
ఘనతరజ్యానాదకలితుఁడై మగుడి
యాలంబు సాలించి యా యింద్రజిత్తుఁ
డా లంకలోపలి కరిగె నవ్వుచును.
మనుజేశు దురవస్థ మది[3] విచారించి
కనుఁగొనఁజాలక[4]కన్నులు మొగిచి
కొని తొలఁగిన మాడ్కిఁగ్రుంకె నర్కుండు
వనచరవరముఖవనజముల్ [5]ముడుఁగఁ
గపికోటిచే లంక గాలుచో ధూమ
ముపమింప నీ గతి నుండు నన్మాడ్కిఁ
గడు నగ్గలముగ లోకంబెల్ల [6]నిండి
తడయ కెంతయు నంధతమసంబు వర్వె.
నప్పుడు తొడఁగి బ్రహ్మాస్త్రమంత్రంబు
నొప్ప జపింపంగ నొకటియుఁగాక
యున్న విభీషణుం డుర్వరఁగూలి
యున్న సుగ్రీవాదియోధులఁజూచి:
"వనచరులార! గీర్వాణారిసుతుఁడు
వనరుహగర్భునివరమునఁజేసి
పన్ని యేయుటయును"బ్రహ్మాస్త్రశక్తి
మన్నింపఁదగు."నని మనమునఁదలఁచి
వంచించి యా రామవసుమతీనాథుఁ
డించుక సైఁచినాఁడింతియ[7]"యనుడు
వాయుసూనుఁడు బ్రహ్మవరమునఁజేసి
యా యింద్రజిత్తు దివ్యాస్త్రసంతతులఁ
జావకుండుట విభీషణుతోడ ననియె:
"భావింత మిప్పుడు భండనభూమి
నిట పడ్డవారిలో నెవ్వరు గలరొ
పటు బాణహతులయ్యు బ్రదికినవార!"
లని యిద్దఱును గూడి యంధకారమునఁ
గొనకొని మండెడుకొఱవులు[8]వట్టి
కొని కలనెల్లను గ్రుమ్మరు[9]నపుడు
ననయంబు నా సంగరావనిలోన

1. పేర్చు- ననురేశు... మునను. 2. ముష్టి. 3. ఁబరికించి. 4. కరములు ముడిఁచి. 5. మొగుడఁ. 6. ఁగప్పి. 7. కాని- మఱియొండు గా"దని మహితవాక్యముల - వెఱవొప్పఁ బలుకంగ విని యంతలోన -వాయు... 8. వుచ్చి. 9. చుండ.

నందంద యుడుగక యాడునట్టలును
గ్రందుగా మాంసముల్ [1]గఱచుభూతములు
బెడిదంబుగా నార్చుభేతాళములును
నడరెడురక్తంబు లానుడాకినులుఁ
గండలు[2]కబళించు కంకగృధ్రములు
నొండొండ యెలుఁగించు నుడుసృగాలములుఁ
గెడసి నెత్తురులుగ్రక్కెడు భల్లుకములు
నుడుగక యందంద యొరలు క్రోఁతులును
[3]గుదిసి కాళులు దన్నికొనుబలీముఖులుఁ
గదిసిన[4]దంతముల్ గల ప్లవంగములు
లావఱి పడిన గోలాంగూలములును
భావింపరాని రూపముల వానరులుఁ
గీలాలవారిఁదోఁగిన యద్రిచరులుఁ
గేలిమై దూళి బ్రుంగిన నగచరులు[5]ఁ
బదుర[6]నేఁబండ్రను బ్రదర మొక్కటను
గుదులుగ్రుచ్చినక్రియఁగూలినకపులు
నంతంతఁదుత్తుమురైన శైలములు
నింతింతలైన మహీరుహములును
ఖండంబులైన రాక్షసులశూలములు
దండిగాఁదునుకలై ధరఁబడ్డ గదలు
నిండంగ సామజనికరముల్ సమర
మండలిఁబడియున్న మఱి వెఱఁగంది
కనుఁగొని ఖిన్నులై కడుదుఃఖమదర
ననిరి విభీషణహనుమంతు లపుడు:
"వలయుకార్యము జాంబవంతుని నడుగ
వలయుఁ; గార్యంబు లవల నాతఁడెఱుఁగు;
నతఁడున్నయెడ యింక నరయుద;మరసి
యతఁడు సెప్పినత్రోవ నరుగుద."మనుచుఁ
గలనెల్ల వెదకుచుఁగనుఁగొని రపుడు
బలితంపు శరశయ్యఁబడియున్నవానిఁ.
గని జాంబవంతు డగ్గఱి దైత్యనాథుఁ
డనియెను బెద్దయు నార్తుఁడై యపుడు:
"బ్రదికియున్నాఁడవె? పలుకంగఁగలవె?
యిదె ఋక్షరాజ! మమ్మెఱుఁగుదే?"యనిన
దానవుశరహతి దర్పంబు దూలి
హీనస్వరమున ఋక్షేశుఁడిట్లనియె:
"స్వరవిశేషంబు విచారించి బుద్ధిఁ
బరికించి నీ వని పలికెదఁగాని
కన్నుల నమ్ములు గాఁదుటఁజేసి
సన్న దృష్టులు; విభీషణ! కానరావు;
చెవులకు నింపుగాఁజెప్పుము నాకుఁ;
బవమానసూనుండు బ్రదికియున్నాఁడె?"
యనవుడు వెఱఁగంది యా జాంబవంతు
కనియె విభీషణుఁడతి సంభ్రమమునఁ!
"గడువెఱఁగయ్యెడు; ఘనుఁడైన రాము
నడుగక లక్ష్మణు నడుగక యినజు
నడుగక యంగదు నడుగక యతని
నడుగుట యే తలంపగు ఋక్షరాజ!"
యనుడు:"విభీషణ! హనుమంతుఁడొకఁడు
తనువుతో నుండినఁదరుచరులెల్ల
బ్రదుకుదు; రాతఁడు బ్రదుకఁడేనియును
బ్రదికియుండియునైన బ్రదుకరు కపులు."

1.గముచు. 2. వగిలించు. 3. గుదిచి. 4. మూర్ఛలు. 5. నొదిఁగి యూరక పడియున్న వానరులుఁ, బదము లాడక తొట్రుపడు వనచరులుఁ. 6. నిర్వండ్రను.

ననుమాట విని ముదంబంది వాయుజుఁడు
తన పేరుసెప్పి పాదములకు మ్రొక్కె.
మ్రొక్కిన నెఱిఁగి యిమ్ముల ఋక్షరాజు
తక్కక యాత్మ ముదంబునఁబొంది
తనుఁబునర్జాతుఁగాఁదలపోసి యనియె
ననిలనందనుతోడ నర్థి దీపింపఁ:
"దలపోయ వాయునందన! నీవు దక్కఁ
గలుగునే యొక్కఁడీ కపులకు దిక్కు!
అదిగాన నీ విప్పుడంబుధి దాటి
వదలక యా హిమవంతంబుఁగడచి
హేమకూటంబును ఋషభపర్వతము
నా మేరువును రజతాద్రియుఁగడచి
శ్వేతాచలము దాటి శీఘ్రత మెఱసి
యాతతంబగు లవణాంబుధి దాటి
యరిగి శాకద్వీపమవ్వలి కేఁగి
తరఁగల నొప్పు సుధావార్ధి దాటి
చంద్రశైలద్రోణశైలమధ్యమున
సాంద్రదీధితుల నుజ్జ్వలత వహించి
తిరమైన యా యోషధీశైలమెక్కి
కరమొప్ప సంజీవకరణి, విశల్య
కరణియు, సంధానకరణి, సౌవర్ణ
కరణియు, నా నాల్గు గల వౌషధమ్ము.
లవి దెచ్చి యీ వానరావలినెల్లఁ
బవనతనూభవ! బ్రదుకంగఁజేసి
రాగంబు నొందింపు రామలక్ష్మణుల
వేగంబె." యనవుడు విని వాయుసుతుఁడు

హనుమ యోషధీశైలముఁదెచ్చి
మూర్ఛితులఁదేర్చుట

నతని వీడ్కొని సువేలాచలంబెక్కి
చతురుఁడై పదములు సమముగా[1]మెట్టి
లలితశేషాభవాలము మీఁది కెత్తి
నెలకొని భుజములు నిక్కించి పొంగి
రామునిఁదలఁచుచు రయమున నెగయ
నా మహనీయాద్రి యవనిలోఁగ్రుంగె;
దెసలు గంపించె; దిర్దిర ధాత్రి దిరిగె;
నసమానమైనట్టి యా రభసమున.
నతఁడటు లెగసి యయ్యాకాశవీథి
నతిభీషణంబైన యంబుధి దాటి
హరిచక్రమును బోలె నరుగుచు నడుమఁ
దరమిడి పెక్కుచోద్యములు సూచుచును
సాంద్రఫేనామృతజలనిధి దాటి
చంద్రశైల ద్రోణశైలమధ్యమునఁ
దిరమైన యా యోషధీశైల మెక్కి
యరయుచు వచ్చుచో నా యోషధులును
గామరూపులు గాన కపిశేఖరునకు
నేమియుఁబొడగాననీవయ్యెఁ దమ్ము.
ననిలతనూభవుఁడవి గానకుండి
తనలోన[2]నందంద దలపోసి చూచి
యతి వినయంబున నప్పర్వతంబు
నతులగుణోదాత్తుఁడై వేఁడఁ దొడఁగెఁ:
"బ్రాలేయగిరియును బర్జన్యగిరియుఁ
గైలాసగిరియును గైకొన కేను

1. ఁబెట్టి. 2. ఁదద్దయుఁ.

గ్రన్నన వచ్చితిఁ, గార్యాతురుండ,
నిన్ను నుద్దేశించి నిఖిలాద్రినాథ!
నీయందు నిర్జరుల్ నెఱి దాఁచియున్న
యా యౌషధము లెవ్వి, యవి నాకుఁజూపు.
మా రాఘవునకుఁగార్యము వుట్టియున్న;
దే రూపముననైన నిచ్చుట లెస్స."
యనిన నగ్గిరి యట్టహాసంబు సేసి
యనిలనందనుతోడ ననియె గర్వించి:
"పెలుచ నీ విటు వచ్చి పెక్కు లాడెదవు;
తలఁకక యీ యౌషధములు నన్నడుగ
నీ వెంతవాఁడవు? నిన్నుఁదెమ్మనఁగ
[1]నే విధంబున రాముఁడెంతటివాఁడు?
చేకొని సురలు దాఁచిన యౌషధములు
నీకు నిచ్చుటకంటె నేరమి గలదె?"
యని గర్వమాడిన ననిలనందనుఁడు
కినుకతోఁబలికె నగ్గిరితోడఁబేర్చి:
"యే నిన్ను వలెనని యిటు వేఁడుకొనిన
దాని విచారింపఁదగదొకో నీకు?
నగలించి నా భుజాయతశక్తి నిన్ను
నగమ. మూలోన్మూలనంబుగాఁబెఱికి
యిదె కొనిపోయెద; నెఱుఁగని రాము
హృదయంబులో నప్పుడెఱిఁగెదుగాక!"
యని విభీషణంబుగా హనుమంతుఁడద్రి
ననువారఁగాఁబట్టి యగలించి పేర్చి
పెఱికి గంధర్వుల [2]బెదరంగఁద్రోలి
గుఱుతిడ రాకుండఁగొనిరాఁగఁదొడఁగె
ననిలనందనుఁడు సహస్రధారలను
ఘనముగా వెలుఁగు చక్రముతోడి విష్ణు
కరణి నేతేర రాక్షసవీరముక్త
శరహతి నొచ్చి మూర్ఛల నున్నకపులు
వరమహౌషధవాత వశతచేఁదెలిసి
కరము సంప్రీతితోఁగడఁగి యార్చుచును
ననిమొనఁబడిన దైత్యావళిఁగిట్టి
వనధిలోపలఁబాఱవైచిరి చెలఁగి.
హనుమంతుఁడును సువేలాద్రి వేకడచి
చనుదెంచి యా కపిసైన్యంబునడుమ
మహనీయమైనట్టి మందులకొండ
మిహిరప్రతాపుఁడై మెల్లన డించి
తపనవంశజులకుఁ దపనసుతాది
కపిముఖ్యులకును [3]నొక్కటఁబ్రయోగింప
ధీయుక్తి నట మూర్ఛదెలిసిరి వారు
నా యౌషధముల మహత్త్వంబు వలన.
ననిలోనఁదునుకలైనట్టి దేహములు
ఘనమైన సంధాన కరణిచేఁగదిసె.
శరపుంజ మురుశస్త్రచయము విశల్య
కరణిచే నపుడూడి [4]గంటులు పూడె.
సౌవర్ణకరణిచే సకలాంగకములు
సౌవర్ణకాంతి నుజ్జ్వలములై మించెఁ.
గలయంగ సంజీవకరణిచేఁబ్రాణ
ములు వచ్చి చెలఁగుచు మునుపటికంటెఁ
గడు నొప్పి రెంతయుఁగపివీరులెల్లఁ
గడఁకతో నిద్ర మేల్కనిన చందమున.
నప్పుడు కపివీరు లనిలనందనుని
నొప్పార నగ్గించి రుత్సాహ మొదవ.

1. నీ. 2. ఁబెదఁబాయఁ. 3. గ్రక్కనఁ. 4. గండ్లను.

ననిమొనఁ జచ్చినయసురులఁగపులు
వనధి నంతకుమున్నె వైచుటఁజేసి
కదనంబులోని రాక్షసుఁడొక్కఁడైన
బ్రదుకుట[1]లేదయ్యెఁబరమౌషధముల.
నంత సుగ్రీవాదులైనవానరులు
సంతసంబున సూర్యచంద్రులభంగిఁ
గరమొప్పురామలక్ష్మణులకు మ్రొక్కి
యరుదార నుతియించి రనిలనందనుని.
నుప్పొంగి యాంజనేయుండును భక్తి
నప్పుడు మ్రొక్కిన నాదరించుచును
నినకులాధీశ్వరుఁ డిట్లని పలికె:
"మనకు వాసవునాజ్ఞ మన్నింపవలయు;
నీ యోషధీశైల మెప్పటిచోట
వాయుతనూభవ! వైచి ర."మ్మనుడు
మారుతాత్మజుఁడసమానవేగమున
నా రాఘవుఁడు మెచ్చ నగ్గిరీంద్రంబు
నెనయ నెప్పటిచోట నిరవొంద నునిచి
చనుదెంచె రయమున సంగరస్థలికి.
నంత సూర్యోదయంబయ్యె; రాఘవుని
చింతతోడనెకూడఁజీకటివాసె.
నప్పుడు సుగ్రీవుఁడా రామచంద్రు
నొప్పారఁగనుఁగొని యుల్లాస[2]మెసగ:
"వసుధేశ! పొలిసె రావణుబలంబెల్ల
నసమసాహస బలాహవకేళి వాలి.
గుదులు గ్రుచ్చినక్రియఁ గుంభకర్ణుండు
మొదలగు రాక్షసముఖ్యులు[3]వడిరి.
యదిగాన తన[4]సత్త్వమంతయుఁదఱిగెఁ;
ద్రిదశారి కయ్యంబు తెఱఁగొల్లఁడింక.
లంకఁగాల్పంగ గోలాంగూల బలముఁ
బంకజ హితవంశ! పనుపు మీ రాత్రి."

వానరులు లంకఁగాల్చుట

యనుమాట విని కపులందఱుఁగూడి:
"యినమండలము గ్రుంక యెప్పుడో?"యనుచుఁ
దమకించుచుండంగఁదరణి గ్రుంకుటయుఁ
దమము[5]ను బెద్దయై దట్టమై పర్వ
నప్పుడు కపివీరు లధికరోషమున
నుప్పొంగి ధీరత నుగ్రులై చెలఁగి
గునిసియాడుచు మండుకొఱవులువట్టి
కొని జవంబులు మీఱఁగుప్పించి దాటి
వడి లంక ముట్టి యా వాకిళ్లవారు
కడు భయంబునఁబాఱఁగా[6]లంకఁజొచ్చి
'యా రావణునిపురి యడరి కాల్చుటకు
నా రామవిభుని [7]కోపాగ్ని యేమిటికి?
నీ యనలము సాలదే.'యను మాడ్కిఁ
బాయక లంకఁగాల్పంగఁజొచ్చుటయు
ననలుండు దరికొని యందంద[8]యేచి
వినువీథిఁదాఁకి దిగ్వివరముల్ నిండె.
నా యగ్ని బడబాగ్నియై ధూమపటలి
తోయమై [9]మిన్నంది తోయధిఁబోలె.

1. లేద యప్పటి (లేద యప్పరమౌ)యౌ 2. మొదవ 3. దెగిరి 4. గర్వ... నడఁగి – త్రి 5. నంతంతకు... పర్వె 6. లోను 7. బాణాగ్ని 8. పేర్చి, పర్వి 9. మిన్నప్డు.

విస్మయంబుగ మణివితతులు సెదర
భస్మంబుగాఁగాలెఁబ్రాసాదతతులు;
పొడిపొడిగాఁగాలి పొడవెల్ల నడఁగి
పుడమి గంపింప గోపురములు గూలె;
గ్రక్కున మంట లుగ్రంబుగా నెగయ
నక్కజంబుగఁ గాలి యట్టళ్లు వ్రాలె;
మహనీయకాంచనమంటపంబులును
బహురత్నమయగృహపంక్తులుఁగాలె;
నిండినసొమ్ములు నిండినట్లుండ
భండారగృహములు భస్మంబులయ్యె;
వెల లిడఁగా రాని వివిధాంబరములు
దలఁపఁబెక్కైన గంధద్రవ్యములును
బహువిధ రత్నకంబళచయంబులును
మహనీయ మౌక్తికమరకతాదులును
నగరు కుంకుమ మలయజ ఘనసార
మృగ[1]మదాద్యములైన మేలివస్తువులుఁ
దఱగనిబహువిధ ధాన్యరాసులును
మఱియును గలిగిన మహితవస్తువులుఁ
గడు నొప్పు కరితురంగములపక్కెరలు
నెడనెడఁబ్రోవుగా నిడినట్టిజోళ్లు[2]
దొరల ననేకవస్తువులు దైత్యులకుఁ
గరకరిఁజిత్తముల్ గందంగఁగాలె[3]ఁ.
దడయక పైఁడికత్తళములు దొడిగి
వడి నాయుధములు దుర్వారులై పూని

'కపులఁజంపెద.'మని కడఁగెడువారి[4]
విపులరతిక్రియావేశతఁబొంది
పొలఁతులతో సుఖంబున నున్నవారిఁ
దొలఁగంగ నేరక [5]తూఁగెడువారిఁ
బోలింపఁగడు నిద్రవోయెడువారి
బాలురఁగొని భీతిఁబాఱెడువారి[6]
నాలుగుదెసలకు నలి నేఁగువారిఁ
జాల రోదనములు సల్పెడివారి
విడువక ధనములు వెడలంగఁ[7]బెట్టి
కడు సంభ్రమంబునఁ[8]గదిసెడువారిఁ
ద్రోవలు గానక ధూమంబుచేత
నావులించుచు వడి నలఁదురువారి
నార్పంగ నురుమందిరాగ్రంబు లెక్కి
నేర్పున మఱి దిగనేరనివారిఁ
గూడి నివ్వెఱఁగంది గుమురులు గట్టి
వాడవాడలయందు వనరెడివారి
నప్పుడు చూడఁగాలాగ్ని చందమున
నిప్పులు మంటలు నెఱయ నప్పురము
కాలుచు నందంద కడు రభసమునఁ
గాలిచె నగ్ని [9]పెక్కండ్రురాక్షసుల.
లలనల మణిమేఖలారవంబులును
[10]గలయఁజెన్నొందుకంకణరవంబులును
బొలుపారురత్ననూపుర రవంబులును
జెలఁగెడు నా విపంచీ రవంబులును

1. మదంబాదిగా. 2. ఁదరమిడి శస్త్రాస్త్రతను వర్మచయము (ములును)దొరల... 3. మరువశ మరి మదోన్మత్తులై యపుడు (తిగిచి)–తడయక. 4.ఁగపులపైఁబఱతెంచి కదిసినవారిఁ –బొలఁ తులతో... 5. తూలెడు. 6. బాలురకై క్రందు వడియెడు వారి – నోలి మూఁకలు గట్టి యున్నట్టివారి. 7.బట్టి. 8.గలఁగెడు. 9. పెక్కండ్ర. 10. గలసి వీతెంచు.

సురుచిరమధురవచోరవంబులును
నరుదైనన్నృత్తగీతా రవంబులును
గరమింపుగులుకు కేకా రవంబులును
జరియించుచుండు హంసల రవంబులును
సొంపారుపంజరశుక రవంబులును
నింపారు టెంతయు నిలలోనఁ[1]గలసె.
సలలితంబైనట్టి చంద్రికకంటెఁ
దెలుపున నొందిన దీధితుల్ [2]దఱిగి
ప్రణుతికి నెక్కినపద్మరాగాది
మణులచే నొప్పినమహిమలు [3]వాసి
కాలెడి [4]రవములఁగప్పెడిపొగల
వ్రీలి పెల్లెగసెడి విస్ఫులింగముల
నా లంకలోపలి హర్మ్యంబులెల్లఁ
జాల భీషణముగా సమసె నన్నియును.
గాన సుఖంబెల్లఁగ్రాఁగి నీతైరి
మానినీమణు లభిమానంబు [5]దూలి.
చండతరంబైన శబ్దంబుతోడ
మండుచునుండెడిమంటలతోడ
నెఱపైన తోరణనికరంబు లొప్పె
మెఱుఁగుల వెలుఁగొందు మేఘంబు లనఁగ.
వినువారిగుండెలు వీనులుఁబగుల
ననయంబు బెట్టుగా నా [6]పురంబందుఁ
దరమిడి యందంద[7]దందహ్యమాన
పురవధూ రోదనంబులు వినవచ్చెఁ.
గాలి[8]కాలని తమకట్టులు ద్రెవ్వ
నీలిగి[9]విడివడనేరని కరుల
హయములక్రందున నా లంక [10]యుండె
రయమున మును రఘురాముబాణాగ్నిఁ
దలకొని జలచరతతులు సమ్మర్ద
ములఁబ్రఘోషించు సముద్రంబువోలెఁ.
బాఱెడువారినిఁ బఱతెంచువారిఁ
గూఱినవగలతోఁ గుందెడువారి
నొదిఁగెడు వారిని నొకకొంత గాలి
విదిరిచికొనుచును వెడలెడువారి
లంఘించువారి విలాపించువారి
సంఘంబులై నీరుసల్లెడువారిఁ
బట్టి యా మంటలోఁబడఁద్రోసి త్రోసి
నెట్టన నార్తురు నెఱయంగఁగపులు.
అటు వికలతనొంద నా రాఘవుండు
పటుతరకోదండపాణియై కదిసి
త్రిపురముల్ సాధింపఁద్రినయనుఁడలిగి
విపులపినాకంబు వీఁక మ్రోయించు
కరణి నిర్వక్రవిక్రమశాలి రాముఁ
డురుతరజ్యాఘోష మొనరించుటయును
వసుధాతలంబున వడిఁజుక్క లురిలె;
వసుమతి గంపించె; వార్ధులు గలఁగె;
దెసదప్పి రినశశుల్; దివిజాద్రి యొఱగె;
దెసలసంధులు వ్రీలె; దిగిభముల్ [11]గూలె;
నసమాక్షుఁడతివిస్మయంబందె; భూత
విసరంబు ఘూర్ణిల్లె; విధి తల్లడిల్లె;
రయమున రోదోంతరాళంబు మ్రోసె;
భయమంది రెంతయుఁబౌలస్త్యులెల్లఁ.

1. గలసి. 2. గలిగి. 3. బలసి. 4. వనములఁ. 5. లెడలి. 6. లంకలోనఁ. 7. దైన్యంబు మీఱి. 8. కాలియు...ద్రెవ్వి. 9.వెలువడ. 10. లోన. 11.బెదరె.

గోదండరవము రక్షోభట సింహ
నాదంబు వీరవానరులయార్పులును
దిక్కు లొక్కట నిండె. దివిజారి పురము
[1]దిక్కు గోపించుచుఁదీవ్రవేగమునఁ
గైలాసశిఖరంబుకరణిఁజెన్నొందు
నా లంకగోపురం బైదు బాణముల
వడినూఱుతునియలై వసుధపైఁగూలఁ
బడ[2]నేసి మఱియును బహుసాయకముల
నేసె గేహములపై; నేసె సౌధముల;
నేసెఁ దేరులమీఁద. నేయుట సూచి
యా రాక్షసులు పోరి కాయత్తపడఁగ
నా రాత్రి వర్తించె నతిఘోరలీల.
నప్పుడు సుగ్రీవుఁడఖిలవానరులఁ
దప్పక చూచి యుదగ్రుఁడై పలికె:
"లావు నొప్పారంగ లంకవాకిండ్లఁ
గావలియుండు రాక్షసుఁడెవ్వఁడైన
వెడలినఁజంపుఁడు; [3]విడిచితిరేనిఁ
గడుఁదప్పు; సైరింపఁగపివరులార!"
యనవుడుఁగపివీరు లందఱుఁబేర్చి
కనలుచుఁగుజములు ఘనశైలములును
జారువిభీషణరణోత్సాహులై పూని
వారక యక్కోటవాకిండ్ల నుండి
దర్పించి యార్చినఁదరుచరా[4]వళుల
యార్పులు సైరింప కసురవల్లభుఁడు

కుంభనికుంభులు
యుద్ధమునకు వెడలుట

కుంభకర్ణునికొడుకుల నని కనిచెఁ
గుంభనికుంభుల [5]ఘోరవిక్రములఁ;
బనిచె వెండియును గంపనునిఁబ్రజంఘు
ననికిఁదోడుగ శోణితాక్షు యూపాక్షు.
నా రాక్షసులును గజాశ్వరథంబు
లా రూఢి నెక్కి సహాయులై నడవఁ,
బరిఘ గదా ప్రాస పట్టిస శూల
కరవాల కుంత ముద్గర భిండిపాల
శర శరాసనము లుజ్జ్వలభంగిఁదాల్చి
గురుశక్తిదానవకోటులు నడవఁ,
జారుపతాకా నిచయములు గ్రాల
భూరిభూషణదీప్తిపుంజముల్ వెలుఁగ
నధికమైనట్టితూర్యంబులు మ్రోయఁ
గుధరంబులగల దిక్కులు నిండ నార్చి
పరుపడిఁగల్పాంత పవన సంఘములు
దరమిడి కాలాంబుదంబులఁదాఁకి
విఱుచు తెఱంగున వీడెల్లఁగాల్చి
యఱిమురి విహరించునగచరావళుల
నురువడిఁదాఁకి మహోగ్రులై నిలిచి
తెరలించి నొంచి యుదీర్ణవిక్రములు
వాకిండ్లయందు దుర్వారులై నిలిచి
యా కపిసేనల నందంద తోలి
యా లంక వెడలింప నగచరసేన
లోలి వీఁగుట సూచి: "యోడకుఁ."డనుచు

1. దిక్కున దీపించుతీవ్రకోపమున. 2. నేసె. 3. వెఱచితి. 4. ధిపుల. 5. ఁగ్రూరుల మఱియుఁ – బనిచెఁ బ్రజంఘు ఁగంపనునిఁగ్రోధనుని– ననికి.....

నురు బాహుసత్త్వపయోధులై పేర్చి
హరిరోమకేసరు లాదిగాఁగల్గు
వానరు లా దైత్యవర్గంబుతోడ
మానక రోషసమగ్రులై కదిసి
తరులును గిరులును దఱచుగా వైవఁ
గరవాలముల నురుగదల శూలములఁ
బరిఘ పట్టిస భిండిపాల చక్రాది
వరశస్త్రముల నొంచి వాలిన నంత
వారు నఖంబుల వక్షస్థలములు
చీరియుఁ, గర్ణనాసిక[1]ములు ద్రెవ్వఁ
గడిమిమైఁబండ్లను గఱచియుఁ, దలలు
పిడికిళ్లఁబొడిచియుఁ, బేర్కొని యప్పు
డొక వానరుఁడు వచ్చి యొక దైత్యుఁబొడువ
నొక దానవుఁడు వాని నుద్ధతిఁబొడుచు;
నొక రాక్షసుఁడు వచ్చి యొక కపిఁజంప
నొక కపి యా దైత్యునుగ్రతఁజంపు;
నొక కపి సనుదెంచి యొక దైత్యుఁబట్ట
నొక దైత్యుఁడా కపి నురువడిఁబట్టు;
నొక దైత్యుఁ డొక కపి'యుద్ధ మి.'మ్మనిన
నొక కపి వానితో యుద్ధంబు సేయు.
నెడపక యేడ్గురు నెనమండ్రుఁగూడి
పిడికిళ్ల నొక్కనిఁ[2] బేరణఁగింప
నందిందుఁగూలుదు రసురులుఁగపులు.
[3]నందఱు నుగ్రులై యార్చుచు[4]ఁబేర్చి
యిరువాగుఁబోరంగ నింతింతలైన
తరు మహీధరశృంగతరుచరాంగములఁ
గరి హయ దనుజనికాయకాయముల
వరశస్త్రముల రణోర్వర ఘోరమయ్యెఁ.
గడిమిమై నప్పుడంగదునిపైఁబేర్చి
కడఁగి కంపనుఁడుగ్ర గదయెత్తి వైచె;
నంగదుండును నొచ్చి యంతలోఁదెలిసి
తుంగశైలమున దైత్యుని వ్రేయుటయును
నా కంపనుఁడు చూర్ణమై నేలఁ[5]గలిసె
నా కపినాయకుఁడార్చుచునుండ.
నతఁడు సచ్చిన శోణితాక్షుండు గినిసి
గతి దప్ప నరద మంగదు మీఁదఁబఱపి
యక్ష[6]తాస్త్రము లేయ నదరి యంగదుఁడు
రాక్షసుఁడున్న యా రథమున కుఱికి
విల్లుఁద్రుంచుటయును వెస నొడ్డనమ్ము
నుల్లసితాసియు నుగ్రతఁగొనుచు
నాకాశమునకు నయ్యసుర లంఘింప
నా కపివీరుండు నతనితో నెగసి
యా రాక్షసునిచేతియడిదంబుఁబుచ్చి
యా రాక్షసుని వ్రేయ నతఁడు మూర్ఛిల్లె
నంతకుఁడై రాక్షసావలిఁ[7]దునుమ
నంతలోననె శోణితాక్షుండు దెలిసి
గదఁబుచ్చికొనుచు నంగదు[8]మీఁదఁబాఱ
గదిసెనప్పుడు తోడుగాఁబ్రజంఘుండు;
యూపాక్షుఁడును గూడ నొగి రాఁగఁజూచి
యేపున ద్వివిదుండు నేచి మైందుండు
నా యంగదునకుఁదోడై కూడుకొనిరి.
యా యార్వురకు ఘోరమయ్యె రణంబు.

1. లోలిఁ. 2. బెల్లణఁ. 3. నందంద యుగ్రత నా. 4. నిట్టు – లిరు. 5. గూలె. 6. రా, యా. 7. దోల, దఱుమ. 8. ఁగూడ.

నప్పుడు వానరు లగములు గురియఁ
జప్పరింపుచును బ్రజంఘుండు ద్రుంచె.
మఱియు నా మువ్వురు మర్కటేశ్వరులు
దఱచుగా గిరులును దరులును నెత్తి
కరిరథాశ్వములపైఁగడుబెట్టు వ్రేయ
నరుదుగా నడుమ యూపాక్షుండు ద్రుంచె.
విన విస్మయంబుగా ద్వివిదమైందులును
బెనఁగొని వక్షముల్ పెఱికి వైచుటయు
నవియన్నియును శోణితాక్షుండు నడుమఁ
గవిసి చూర్ణములుగా గదఁగొని వ్రేసెఁ.
గలకలధ్వని యొప్పఁగరవాలమెత్తి
జళిపించుకొనుచుఁబ్రజంఘుండు గదియ
మానైన యొక నల్లమద్దిమ్రానెత్తి
వానిపై నడరించి వారక మఱియుఁ
బిడికిట వక్షంబు బెట్టుగాఁబొడువ
నడిదంబు వైచి యయ్యసుర గోపించి
పిడుగుతో సరియైన పిడికిటఁబొడిచెఁ;
బొడిచిన వెస మూర్ఛఁబొందియుఁదెలిసి
సమధికముష్టిఁబ్రజంఘు మైందుండు
తమకించి పొడిచిన [1]ధరణిపైఁగూలెఁ.
బృథివిపై నటు తన పినతండ్రి[2]వడినఁ
బ్రథితంబుగాఁజూచి రథ మటు డిగ్గి
యడిదంబుఁదాల్చి యూపాక్షుండు నడవ
విడువనియలుకతో ద్వివిదుండుఁదాఁకి
వరముష్టిచే వాని వక్షంబుఁబొడిచి
గురుసత్త్వుఁడై పట్టుకొనుటయు నప్పు
డతని తమ్ముఁడు శోణితాక్షుండు వచ్చి
వితతబలంబొప్ప ద్వివిదునిరొమ్ము
పిడికిట నొప్పించి పెనుమూర్ఛఁబుచ్చి
విడిపించుకొనిపోయె వేగ యూపాక్షుఁ.
దెలిసి మైందునితోడ ద్వివిదుండుఁగూడి
సొలవక యూపాక్షశోణితాక్షులను
నటు తాఁకి వారితో నని సేయునపుడు
చటులత ద్వివిదుఁడాశ్చర్యంబు గాఁగ
నలమి[3]యుద్ధతి శోణితాక్షునిఁబట్టి
యిలవైచి ప్రామె రూపేర్పడకుండ.
నడరి మైందుండు యూపాక్షునిఁగిట్టి
బెడిదంబుగాఁదన పిడికిటఁబొడిచి
చలమున ధీరుఁడై చంపె నుగ్రముగ
నలియ నెమ్ములు మేను నలినలి[4]గాఁగ.
నిలమీఁదఁగపులచే నిట్టిచందమున
నలు[5]వురు దానవనాథులు వడిన
నేపఱి రాక్షసులెల్లను బఱవఁ
గోపించి యప్పుడు కుంభుండు వారి
వెఱవకుండని తన[6]వింటి లా వొప్ప
మెఱుఁగుటమ్ముల [7]తోడ మెఱుఁగులతోడి
సురచాప మనఁజాలశోభిల్లు [8]విల్లు
పరగఁబ్రత్యాలీఢపాదుఁడై నిల్చి
తెగగొని యేయుడు ద్వివిదుఁడు భూమి
నగముకైవడిఁగూలె నతిఘోరలీల;
ముందఱ ననుఁగుఁదమ్మునిపాటుఁజూచి
యందంద మైందుండు [9]నసమవేగమునఁ

1.ఁదల వ్రస్సి చచ్చె. 2.పాటు –ప్ర. 3.గ్రమ్మన, క్రమ్మిన. 4. సేసి. 5.వేది యా దైత్య... 6.విల్లుపెల్లడరు... 7.ఁదొడి(డ్గి). 8.దానిఁ, చుండఁ–బ. 9. నధిక.

గుంభునిపై నొక్కకొండ వైచుటయుఁ
గుంభుఁడేనమ్ములఁగుధరమ్ముఁద్రుంచి
మఱియు నొక్కమ్మున మైందుని నేయ
నొఱగె నయ్యగచరుం డుర్వరమీఁద.
ధరమీఁద నీ గతిఁదన మేనమామ
లిరువురుఁగూలిన నేచి యంగదుఁడు
కుంభునిపై వైచె ఘోరభూధరముఁ.
గుంభుఁ[1]డై దమ్ములఁగుధరంబుఁద్రుంచి[2]
మఱి పెక్కుశరముల మర్మంబు లేయ
[3]నెఱయుచుఁగుంభుపై నెగసి యంగదుఁడు[4]
రోషించి వైచె నారూఢశైలముల.
భీషణలీలమైఁ బేర్చి కుంభుండు
నెలకొని వాని నన్నియుఁదెగ నేసి
బలియుఁడై యంగదుఫాలమధ్యమున
నురుశరద్వితయ మేయుడు మోము నిండఁ
దొరుగుచునున్న నెత్తురుఁదుడ్చికొనుచు
ఘనతర తరు వెత్తి కడఁగి యంగదుఁడు
దనుజునివైవ నా తరువును ద్రుంచి
యా కుంభుఁడంగదు నందంద మఱియు
భీకరబాణ[5]సంపీడితుఁజేయ,
నతఁడు మూర్ఛిల్లిన నా రాముకడకు
నతివేగమున వానరావలి పాఱి
యంతయుఁజెప్పిన నధిపతి జాంబ
వంతుఁడాదిగఁగల [6]వనచరోత్తములఁ
బనిచిన వారలు పాదపశిలల
దనుజుల నొంచుచుఁదఱుమఁ గుంభుండు
వారి ననేకతీవ్ర[7]ప్రకాండముల
వారక నొప్పించి వారి వారించె.
నప్పుడు సుగ్రీవుఁ డా కపివరుల
నప్పరుసునఁబడ్డయంగదుఁజూచి
కోపంబు ముడివడఁగుంభునిమీఁద
నేపారఁగాఁద్రోచి యెన్నఁబెక్కైన
ఘనశైలములు నశ్వకర్ణవృక్షములు
వనచరులార్వంగ వైచి పెల్లార్చె.
నవియన్నియును గుంభుఁడంతలోఁద్రుంచి
రవిజునిఁబెక్కుమార్గణముల నొంప
స్రుక్క కాతనివిల్లు సుగ్రీవుఁడొడిసి
యక్కజంబుగఁ[8]బుచ్చి యటుత్రుంచుటయును
దంతంబు దునిమినఁదఱిమి పైవచ్చు
దంతిచందంబునఁదఱిమి కుంభుండు
కడురోషమున మండి కడఁగి సుగ్రీవుఁ
బడవైతునని పాఱి పట్టుకొన్నప్పు
డినజుండు[9]ఁగుంభుండు నిభములు రెండు
పెనఁగినకైవడిఁబెనఁగి [10]రుద్ధతిని
గరలాఘవము లొప్ప ఘనశక్తి మెఱసి
చరణఘట్టనల భూస్థలము గ్రక్కదలఁ
బొగలచందమున నూర్పులు గ్రమ్ము[11]చుండ
మిగిలిన తాఁకుల మిన్నెల్ల[12]ఁబగుల.

1. డేడమ్ముల. 2. నెఱి బాణములు మూఁట నిటలమ్ము నేసి – మఱి.... 3. నెరియు... నేచి. 4. తరువెత్తి వైచె నత్తరువును ద్రుంచి – యా కుంభుఁ.... 5. సంస్ఫీతునిఁ. 6. వానరేశ్వరులఁ 7. ప్రదరముల. 8. ద్రుంచి..... పాఱవైవ. 9. నతఁడును. 10. రిద్ధఱును. 11. దేర. 12. నులియ

సుగ్రీవుఁడు కుంభుని మడియించుట

నప్పుడు సుగ్రీవుఁడా కుంభుఁబట్టి
త్రిప్పి యంబుధి వైచె దేవత లార్వ;
దనుజుఁ డా వారిధి తలము ఘోషంబు
దనరారఁబడియె మందరశైల మనఁగఁ.
బడియు నా దనుజుండు భానుజుఁజేరఁ
గడఁకతోడుత మహోగ్రత నేఁగుదెంచి
బెడిదమ్ముగా రొమ్ముఁబిడికిటఁబొడువ
నెడపక వ్రస్సి యా యెమ్ములు దాఁకఁ
గడిఁది వజ్రము దాఁకఁగనకాద్రివెడలు
మిడుఁగురులో యన మిడుఁగురు లెగసె.
దానికిఁగోపించి తరణినందనుఁడు
దానవాధము నురస్థల [1]మారఁజూచి
యచ్చెరువగ ముష్టి నమరించి పొడువఁ
జచ్చె [2]నుద్భటబాహుసత్త్వంబు దూలి.
వాఁడంత శాంతపావకుఁడునుబోలె
వేఁడిమి చెడి పడ్డ వెఱచి రాక్షసులు
పఱచిరి దివియు భూభాగంబు వగుల
నెఱిదప్పి యెంతయు నీరధి గలఁగ.
నప్పుడు దమయన్న యవనిఁగూలుటయు
నిప్పులు సెదరెడు నెఱిచూడ్కులదరఁ
గొలఁదికి మీఱినకోపంబు తోడ
నలి నికుంభుఁడు సింహనాదంబు సేసి
కనకరత్నప్రభాకలితమై తనరి
యనయంబు గంధపుష్పార్చితంబైన
పరిఘఁద్రిప్పుటయును బ్రహ్మాండమెల్ల
నురి[3]లెడుగతి నుండె నుగ్రభావమున;
నాశలెల్లను[4]వ్రీలినట్లయ్యె; [5]వాయు
పాశంబులును [6]దెగిపడువిధంబయ్యె.
హనుమంతుఁడప్పుడుద్ధతి దైత్యుఁదాఁకి
యినతనూభవునకు నెడసొచ్చి పేర్చె.
ఘోరాజిఁబరిఘ నికుంభుండు ద్రిప్పి
మారుతివక్ష మున్మత్తుఁడై [7]వ్రేసె.
వ్రేసిన నత్యుగ్రవిస్ఫులింగములు
భాసమానంబులై పర్వుచునుండ
నురము[8]లో బెట్టెట్టిదో యన నపుడు
కర మరుదుగఁబరిఘము తుమురయ్యె.
వాలినపరిఘ[9]ంబువాటున నతఁడు
గాలిచేఁదూలు వృక్షంబునుబోలెఁ
దూలియు ధైర్యంబుతోడ నికుంభు
వాలినపిడికిట వక్షంబు వొడిచెఁ.
బొడిచిన నా దైత్యపుంగవు నురము
కడు వ్రస్సి నెత్తురు గ్రమ్ముదెంచుటయు
నతఁడు మహానిలాహతి మహీజంబు
గతిఁగంపమందియుఁగ్రమ్మఱఁదెలిసి
హనుమంతుఁబట్టి యుద్ధతి మీఁది కెత్త
దనుజులార్చిరి వియత్తలమెల్ల నద్రువఁ.
గడువేగముననె యక్కపిపుంగవుండు
విడిపించుకొని రణోర్వీస్థలి [10]కుఱికి

---

1. మాన(డ)ఁ. 2. నద్భుతబహుసత్త్వుండు. 3. మె. 4. తీరి, తెగి. 5. ఁగాల. 6. ద్రెస్సి పలు. 7. యార్చి. 8. లా వెట్టెట్టిదో. 9. పెన్‌వాటున. 10. కెఱఁగి, కెగసి.

కడఁగి నికుంభు నుగ్రత బిట్టు వొడిచి
వడిఁ[1]గబళించి యవ్వసుమతితోడ
విసరి యెమ్ములు రాలవ్రేసి రొమ్మెక్కి
దెస లద్రువఁగఁదలద్రెంచి పెల్లార్చె.
నా రభసంబున నవనియు మిన్ను
వారిధులును దిశావలయంబు మ్రోసె.
హతశేషరాక్షసు లా లంకలోని
కతిరయంబునఁజని యా రావణునకుఁ
గుంభ నికుంభాదిగురుసత్త్వధనులు
కుంభినిమీఁద[2]నార్గురు దైత్యవరులుఁ
గూలుట సెప్పినఁగోపించి యసుర
వ్రాలిన ఖరుని యా వర తనూభవుని
మకరాక్షుఁబిలిచి:"సమగ్రసైన్యములఁ
బ్రకటంబుగాఁగూర్చి పరగంగ నీవు
రామలక్ష్మణుల మర్కటములఁజంపి
రా మగఁటిమి."నని రావణుఁడాడ

మకరాక్షుని యుద్ధము

విని మహోత్సాహియై వేగంబె వాఁడు
"తన తండ్రి పగదీర్పఁదన కబ్బె."ననుచు
ముదమంది తన రెండు మూఁపు లుప్పొంగ
ద్రిదశారి కప్పుడు ధీరుఁడై మ్రొక్కి
వీడ్కొని రథమెక్కి వెడలి కయ్యంబు
వేడ్కతోఁదనయొద్దివీరుల [3]ఁజూచి:
"మీరు సమగ్రత మెఱసి యుగ్ర[4]తను
బోరుఁడు కపులతోఁ[5]బొరిఁబొరి నేను
రామలక్ష్మణుల మర్కటముల నాదు
భీమశరా[6]గ్నుల భిన్నులఁజేసి
యేచెద."ననవుడు[7]నెలమి దానవులు
ద్రోచి తో నడవంగ దుశ్శకునములు
కలిగెఁబె.క్కవియెల్లఁగనియు నయ్యసుర
తలఁకక తూర్యనాదంబులు సెలఁగ
నలి నార్చి కవిసె వానరసేనమీఁద
నిలయు నాకాశంబు నిట్టట్టు వడఁగఁ.
దఱిమి వానరులును దరులును గిరులు
దఱచుగా వైచిరి దైత్యులమీఁద;
దానవులును గదాదండ కోదండ
మానిత[8]ఖడ్గాదిమహితశస్త్రముల
వాని నన్నింటిని వడిఁద్రుంచి మఱియు
వానరకోటిఁదీవ్రత నొంచి యార్చి.
రా సమయమ్మున నమ్మకరాక్షుఁ
డా సర్వకపులపై నతివేగ రథముఁ
బఱపుచుఁగదిసి ముప్పదిట నూఱింట
నఱువ[9]దింటను మఱి యఱువదేనింట
నిరువ[10]దింటను వెస నిరువ[11]దాఱింటఁ
బరగ నాఱింటను బండ్రెంట రెంటఁ
బదిటఁబదేనింటఁబదునెన్మిదింటఁ
బదుమూఁట నాల్గింటఁబదునాలుగింటఁ

1. బడవైచి యవ్వసుమతిమీఁద. 2.నేడ్గురు. 3. కనియె. 4. ముగఁ. 5. బోరిలో నేను. 6. గ్నిచే, గ్ని సంస్పీతులఁ. 7. నేచి. 8. దివ్యాస్త్ర. 9.దేనిట..... దేడింట. 10. దేనిట. 11. దేడింటఁ.

దెగఁగొని మూఁట నైదింట నేడింట
నగలించి తొమ్మిదియమ్ముల నేసె.
[1]నవి సహింపఁగలేక యఖిలవానరులు
భువి తల్లడిల్ల నప్పుడు పాఱుటయును;

రాముఁడు మకరాక్షు సంహరించుట

"హో! మీరు వెఱవకు; డోడకు."డనుచు
రాముఁడు విలుగొని రాక్షసుల్ బెదరఁ
జతురంగబలములఁజంపుట చూచి
యతికోపమున మకరాక్షుండు పేర్చి
యరదంబుఁబఱపించి యా రాము డాసి:
"ఖరసూతి, యేను రాఘవ! మున్ను నీవు
పెరిగి మా తండ్రిఁజంపినదానఁజిత్త
మెరియుచు నుండె నా కింతకాలంబు;
నాకు నీ తోడి రణం[2]బబ్బుటకును
జేకొని చింతింతుఁ; జేకూరె నేఁడు;
తర[3]లకు నీవు; మా తండ్రిసూదునకు
నెరయంగఁబోరాడ నినుఁగంటి నేను.
దుర మొనరింపు నాతో వింటనైనఁ
గరవాలమున నైన గద నైన."ననుడు
వాని[4]తో రాఘవేశ్వరుఁడు గోపించి:
"దానవాధమ! యీ వృథాగర్వమేల?
భాసిల్లు నా బాహుబలము సొంపారఁ
గా సమరంబున ఖండింతు నిన్ను."
ననిన రాముని మకరాక్షుండుఁ[5]గిట్టి
ఘనమైననిశితాంబకంబుల నేసె.
నేసిన నవి రాముఁడెడఁద్రుంచివైచె.
నా సమయమున బ్రహ్మాండంబు దిశలు
నిండె నా యిద్దఱ నిష్ఠురచాప
దండమహాగుణధ్వనులు పెల్లదరి.
సురఖేచరాదులు చోద్యంబునొంద
నరుదార నేయు రామాస్త్రంబులెల్ల
నతివేగమున మకరాక్షుండు ద్రుంచి
యతులబాణంబుల నడరించుటయును
నవి రాఘవుఁడు ద్రుంచి యా మకరాక్షు
వివిధ నిష్ఠురశరావృతుఁజేయ నతఁడు
నవియెల్లఁగడఁగి యత్యంత వేగమున
వివిధఖండములు గావించి పెల్లార్చెఁ.
గోపించి కాకుత్స్థకులుఁడు నద్దైత్యు
చాపంబు వెస నొక్క శరమునఁద్రుంచి
సారథి నెనిమిది సాయకంబులను
నా రథంబును మఱి యన్ని బాణముల
వికలత్వ మొనరింప విరథుఁడై యపుడు
మకరాక్షుఁడొక్క సమగ్రశూలంబు
వైచిన నది వేగ వచ్చిన విభుఁడు
చూచి మూఁడమ్ములఁజూర్ణంబు సేసె.
ననిమిషు లా రాము నగ్గించి రపుడు.
దనుజుండు గినిసి యా దశరథాత్మజునిఁ
బిడికిటఁబొడువంగ బి ట్టేఁగుదేర
నడుమనె యా రామనరనాయకుండు

1. నేసినఁగపులును నెరిసెడి పేర్మి - వాసి దూలఁగఁబాఱ వసుమతీవిభుఁడు - హో....
2. బున కేను. 3. లకనిలువు. 4. పై. 5. గినిసి.

ననలాస్త్రమున హృదయము గాఁడ నేయ
నని మొన నమ్మకరాక్షుండు గూలెఁ.
బ్రథితారుణప్రభాభాసియై యంతఁ
బ్రథమాద్రిపైఁదోచెఁ బద్మబాంధవుఁడు.
హతశేషరాక్షసు లా లంక[1]కరిగి
యతఁడు సచ్చుట సెప్ప నా రావణుండు
కోపంబుఁ జింతయుఁగూడి చిత్తమున
నేపార ననియె నయ్యింద్రజిత్తునకు:
"రణములోఁగపులను రామలక్ష్మణుల
క్షణమాత్రమునఁజంపఁజాలుశూరుండ
వీవెకా కింక నాకెవ్వరు గలరు?
నీ విటు నిజవాహినీసమేతముగఁ
జని యిద్దఱను జంపి చనుదెమ్ము[2]మున్ను
ననిమిషకోటుల ననిఁ[3]జంపుకరణి
రణమున గెల్చి సంరంభంబుతోడఁ
బ్రణుతింప నే తెమ్ము ప్రమదమొప్పార."

ఇంద్రజిత్తు తృతీయయుద్ధము

ననవుడు నింద్రజిత్తా రావణునకు
వినయంబుతో మ్రొక్కి వీడ్కొని కదలి
వాయువేగముగల వాజులఁ[4]బూన్చి
యాయితంబయినట్టి యరదంబు నెక్కి
శరదభ్ర[5]సంభృతశైలంబుకరణి
గురుభజుండై వెలిగొడగులనీడ
రమణీయకంకణరణితముల్ మొరయ
రమణు లిమ్ములఁజామరమ్ములు[6]వీవ
నొలసి మోమున సంగరోత్సాహలీల
దళుకొత్త నేతెంచి తల్లికి మ్రొక్కి
జనని దీవింపంగఁజని తన పత్నిఁ
దనయుల వీడ్కొని తమ్ములచావుఁ
దలపోసి కోపాగ్ని [7]దరికొనఁబేర్చి
యలఘుదర్పంబున నయ్యింద్రజిత్తు
[8]మానక రోషసమగ్రతతోడ
దానవకోటులు[9]దవిలి సేవింప
ఘనకామరూపముల్ గల మంత్రివరులు
తనుఁగొల్వ నుత్తరద్వారంబునందు
నద్రులగతిఁదేరు లఱువదికోట్లు
భద్రగజంబులు[10]పదుమూఁడుకోట్లుఁ
దురగంబు లరయంగఁదుద[11]నూఱుకోట్లు
గురుశక్తి నాల్గేసికొమ్ములకరులు
నారయ నొకకోటి యడరి తో నడవ
భేరుండములువోలెఁబెంపు వహించి
చిలుక[12]వన్నెలతోడఁ జెలఁగుగుఱ్ఱములు
[13]కొలఁదులై నాలుగుకోటులు నడవ
వలుఁద నిస్సాణాదివాద్యముల్ మ్రోయఁ
గలనికి వెడలి లంకాపురినుండి
తనచు ట్టసంఖ్యమై దైత్యులు గొలువ
ఘనతర భీషణాకారంబుతోడ
వానరవీర దుర్వారనాదముల
మానైన రణమహీమధ్యంబు [14]నందు

1. ఁజొచ్చి. 2. తొల్లి. 3. ద్రుంచు. 4. బూని. 5. సంవృత. 6. వెట్ట 7. ఁదన చిత్త మెరియ – న 8. మానిత . 9. దన్ను. 10.పంద్రెండు వేలు. 11. మూఁడు. 12. వన్నియలతోఁ 13. కొలఁది మీరఁగ నాల్గు. 14. ఁజొచ్చి.

ఇంద్రజిత్తు హోమమొనర్చి
కృత్తియను శక్తి వడయుట

నరదంబు డిగి ధీరు[1]ఁడై కాచియుండఁ
దిరిగిరా దైత్యులఁదెరఁగొప్ప నిలిపి
గురుతరవేది త్రికోణమై పెద్ద
పరపొంది దక్షిణప్రవణమై [2]యున్న
భూరిశ్మశానాగ్ని పొలుపొందఁదెచ్చి
ధీరుఁడై వేదిలో దీపింపఁజేసి
రక్తవస్త్రంబులు రక్తమాల్యములు
రక్తచందన మను[3]రక్తుఁడై తాల్చి
దండంబు నుపవీతతతియు మౌంజియును
నిండుమనంబుతో నెఱయంగఁబూని
యలవడ నచట ఖట్వాంగధ్వజంబు
నిలిపి కపాలంబు నిష్ఠతో నెక్కి
పరగంగఁ గంకాళపరిధి గావించి
తిరముగా దక్షిణదిశ స్రుక్స్రువమ్ము
లినుపపాత్రల నుంచి యేర్పడఁగృష్ణ
తనులైనవాని రక్తమును మాంసమును
బొరిఁబొరి నవి నిండఁబోసి మౌనంబు
ధరియించి యప్పు డధర్వణక్రమము
దప్పకయుండ మంత్రము లుచ్చరించి
చొప్పడ నపుడు స్రుక్స్రువములు వట్టి
కమియఁబావకుఁడును గరమొప్పఁదాడి
సమిధలుఁదిలలును సర్పపంబులును
హోమంబు సేయంగ నురుతరంబగుచు
నా మహాధూమ మజాండంబు [4]నిండ
నా యగ్నిలోనుండి యప్పుడు వేగ
నాయితంబైనట్టి యరదంబు[5] వెడలె.
రయమున నుగ్రకరాళకేశములు
భయదరూపంబుఁగపాలపాత్రంబుఁ
దళతళమను కోఱదౌడలు మెఱయ
మలఁగ కార్చుచు నస్థిమాలిక లమర
నెఱమంట లొలికెడు నేత్రంబు లొప్ప
నుఱక హాసముతోడ నొక కృత్తి వెడలి:
"పంపుము పంపు మే పనియైన నన్ను;
సొంపారఁజేసెద సురవైరి.!"యనుడు
నా కృత్తి [6]నెఱఁగి యింద్రారి శస్త్రములు
నా కృత్తిఁగైకొని యాకాశమునకు
నరదంబుతోడన యరిగి వానరులఁ
దిరిగి యేయుటకు నదృశ్యుఁడై యుండె.
నంతట నా రావణాత్మజుసేన
యంతయుఁగ్రమ్మఱి యరిగె లంకకును.
నట యింద్రజిత్తుండు నా కపిసేనఁ
బటుతరశరపరంపరల నొప్పింప
వలియఁదాఁకెడు శిలావర్షంబుచేతఁ
బలుదెసఁజెడి పాఱుపక్షులో యనఁగ
ఛిన్నభిన్నాంగులై చెదరిరి కొంద;
ఱున్నతగతి దప్పి [7]యుండిరి కొంద;
ఱెసగంగ జేవుఱు టేఱులతోడ
వసుమతీధరములు వడిఁగూలుకరణిఁ
బడిరి రక్తంబులు పయిపయిఁదొరుగ
గుడుసుగా నయ్యెడఁగొందఱుకపులు.

1.లై. 2. యుండ. 3 రక్తిమైఁ-దా. 4. నిండె. 5. వెలుఁగ. 6. నడిగి. 7. యొండొండ మఱియు,నె.

అప్పు డా యమ్ముల[1]నంధకారంబు
గప్పి యెవ్వరి [2]కినిఁగానరా [3]కుండె.
నంత వానరవీరు లంతరిక్షమున
నంతర్హితుండగు నయ్యింద్రజిత్తుఁ
బొడగానఁజాలక భూ నభోంతరము
వడి నిండఁబఱతెంచు వాఁడిబాణముల
నదుములు దెగువారు; [4]నఱుమైనవారుఁ;
గడికండలై నేలఁ గలసినవారుఁ;
గడిమిమై నాజికిఁ గైకొన్నతరులు
విడిచి యమ్ములు గాఁడ వెసఁజచ్చువారు;
నదునెత్తిఁబడు ఘోరనారాచసమితి
పుడమితోఁగీలింపఁబొడవులు సెడక
నిలువుచచ్చినవారు; నిఖిలాంగకములఁ
బలుబాణములు గాఁడఁబడి పొరల్ వారు;
మాతంగశవములు మాటుగొన్వారుఁ;
జేతుల గిరులెత్తి చేష్టించువారు;
దృష్టికిఁ దోపక [5]తిరిగి విన్వీథి
దృష్టించి యౌదులు దీటెడువారు;
నఖిలాశుగప్రవాహములపైఁ దొరుగ
ముఖసరో[6]జములకు[7]మురియరాకుండఁ
బొంది మీఁదికి నెత్తి భూరి[8]సేతువుల
చందంబుగాఁబ్రకోష్ఠము లొడ్డువారుఁ;
జిచ్చఱపిడుగులచెలువునఁ జదల
వచ్చుకోలలు గేల వడిఁ[9]ద్రుంచువారు;
వాలంపుఁ[10]బొడుపుల వాలఘాతములఁ
దూలించువారు; నెత్తుటఁదోఁగువారు;
ఘోరాంబకంబులు గొనియు ధైర్యంబు
లారంగ నిశ్చలులై యుండువారుఁ;
బ్రేవులు ప్రోవులై పృథివిపైఁ[11]దొరుగ
నావులింతలతోడ నధికనిద్రలను
గనుమూయువారును; [12]"గడఁగి రామునకు
ననిఁబ్రాణ మీఁగంటి."మని పల్కువారు;
"దుర్లక్ష్యుఁడితఁ; డనిఁ దొడరంగ నేఁడు
దుర్లభం."బని బ్రహ్మ దూషించువారు;
"బ్రహ్మయిచ్చిన శక్తి[13]ఁబది[14]లుఁడై వీఁడు
బ్రహ్మాండమునఁగానఁబడకున్నవాఁడు
బ్రహ్మవరంబెంత? బ్రహ్మాండ మెంత?
బ్రహ్మ యెంతటివాఁడు పార్థివేంద్రునకు?
దలపోయ ననిలోన ధరణీశుఁడేటి
కలుగఁడో?"యనువారు;నై[15]యుండ మఱియు:
నుద్దండకోదండ మొకచోట మ్రోయు;
నుద్దామశరజాల మొకచోట నిగుడు;
నొకచోటఁదనుఁ జెప్పు; నొకచోట నార్చు;
నొక చోట నదలించు; నొక చోట నవ్వు;
నొక చోట హుంకార మొనరించు. నిట్లు
సకల [16]భీకరలీలఁజరియింప నలిగి
యురుభుజుండాంజనేయుఁడు నంగదుండు
శరభుండు ఋషభుండు జాంబవంతుండు

1.యం. 2. కైన, నైన. 3. దయ్యె. 4. నలియైన. 5.తివిఱి. 6.జంబులు. 7. మురియక (ముంపక) యుండ. 8. కే, 9. బట్టు. 10. బొడవుల. 11. బడఁగ. 12. గడిమి. 13. బలియుఁ. 14. లమై. 15. యుండి రంత. 16. దిక్కుల వాఁడు చ.

గజుఁడు గవాక్షుండు గంధమాదనుఁడు
విజయుండు నీలుండు [1]వెస సుషేణుండుఁ
బనసుండు మొదలుగాఁబటు పరాక్రములు
వనచరులందఱు వడిఁ దరుల్ గిరులు
నిగుడి యాకసమెల్ల నిండ వైచుటయు
మొగి వచ్చు శరముల మురియలై చెదరి
జడియ శతానిలచటులవేగమున
నుడుగనిమ్రోఁతతో నురువడి వచ్చి
యా శకలములు పై నందంద [2]తొరుగ
నాశంబుఁగనిరి వానరులు పెక్కండ్రు;
మెఱసినకడిమిమై మేఘనాదుండు
నెఱయంగ నిగుడించునిబిడబాణములఁ.
గొందఱు తునియలై కూలిరి; భీతి
నొంది కొందఱు వాఱి[3]రొదిఁగి దిక్కులకుఁ
బ్రదరపరంపరల్ పఱపుచు నిట్లు
పదికోట్లయగచరపతుల రూపణఁచి
వెండియు నెదిరిన వీర వానరుల
ఖండించె నతిచండకాండ[4]సంతతుల.
నతులవిక్రముఁడైన హనుమంతు వాలి
సుతు శతబలి గవాక్షుని నీలు నలుని
బంధురబలుఁడైన పనసునిఁగుముదు
గంధమాదను ఋక్షకపియూథపతుల
మఱియుఁగొందఱ నుగ్రమార్గణావళుల
నఱిముఱి నిశ్చేష్టులై యుండ నేసి
యాదితేయుల గుండె లవియ నమ్మేఘ
నాదుండు పటుసింహనాదంబు సేయ
మనముల భీతిల్లి మానముల్ దూలి
వనచరుల్ దన వెన్క వచ్చి చొచ్చుటయు
సౌమిత్రియును రామచంద్రునిఁజూచి:
"భూమీశ! యీ మాయపొందున వీఁడు

రాముఁడాగ్నేయాస్త్రముచే నింద్రజిత్తు మాయ మాయించుట

గర్వించి యిబ్భంగిఁ గపివీరబలము
సర్వంబు సమయింప సమకట్టినాఁడు;
[5]మన మింతలో వీని మడియింపవలయు."
ననవుడు శ్రీరాముఁడను[6]జన్ముఁజూచి:
"విను బ్రహ్మవరమున వినువీథి వీఁడు
తనుఁగానకుండ దర్పించినాఁడు;
మనమెంత గినిసిన మనకు లోఁబడఁడు;
వినుము లక్ష్మణ! నేఁడు వీఁడసాధ్యుండు;
అస్త్రంబులేమియు నతనిపైఁగొలుప;
వస్త్రముల్ సెడిపోవు."నని పల్కుచుండ,
నా సమయంబున ననిలుండు వచ్చి
భాసురమృదువచఃఫణతి నిట్లనియె:
"విను వీనిమాయకు వెరవు భూనాథ!
తనర నాగ్నేయమంత్రము జపియించి
నీవు బాణంబేయ నెఱి దప్పి కృత్తి
దేవారిఁబాసి యదృశ్యమై పోవు."
నని యర్థి[7]వినిపించి యనిలుండు[8]ననఁగ
జననాథుఁ డాహవ సంరంభమెసగ
మానితంబగు నగ్ని మంత్రపూతంబు
గా నమ్ము సంధించు కడఁకతో నేయఁ

1. ద్వివిదమైందులును. 2. పడఁగ. 3. రొగి... లకును. 4. ముల్ వఱపి- య. 5. మనము బ్రహ్మాస్త్ర సంహతి సేయ. 6. జుతో ననియె. 7. దీపింప నని. 8. వలుక.

గృత్తి యత్యద్భుతక్రియ నింద్రజిత్తు
నత్తఱి నెడఁబాసి యరిగె నెందేని.
నా యింద్రజిత్తుండు నవని[1]కేతెంచి
యా యెడఁగార్ముకజ్యానాద మమరఁ
గడఁగిన నంత నా కపికులోత్తములు
నడరిన యా మూర్ఛ లందంద తెలిసి
వడిఁగూడుకొని వచ్చి వానిపైఁగవిసి
కడిఁదియౌ శైలశృంగమున వాయుజుఁడు,
గండశైలముల నంగదుఁడు మైందుండు,
దండిమై ఘనపర్వతంబున గజుఁడు,
జయమూలమైన వృక్షమున నీలుండు,
రయమున నశ్వకర్ణమున నలుండు,
నవనీరుహంబున నర్కనందనుఁడు,
నవిరళశాఖిని నట పనసుండుఁ,
గదిసి యుగ్రంబైన గద విభీషణుఁడుఁ
గదురుచు సాలవృక్షమున సంపాతి,
భూజమహాశైలముల వలీముఖులు
నా జాంబవత్ప్రముఖాది వీరులును,
నలి నార్చి మూఁడు బాణముల లక్ష్మణుఁడు
గలయంగ నూఱంబకముల రాఘవుఁడు
వానిపై నడరింప వాఁడంతపట్టు
నానాంబకములఁజూర్ణంబుగా[2]ఁజేసి
యన[3]లోగ్ర ఘోరంబులైన బాణముల
వనచరసేనపై వడి[4]బెట్టు పఱపి
కరలాఘవంబొప్ప గంధమాదనునిఁ
బరుషోగ్రశరములఁబదునెనిమిదిట,
నేడింట మైందుని, నేడింట ద్వివిదు,
నేడింట హనుమంతు, నేడింటఁగుముదు,
వడిఁదొమ్మిదింట నవ్వాలినందనునిఁ,
గడిమి నన్నియ సాయకంబుల నలుని,
నైదింట నీలు, గవాక్షు నేడింట,
నాదిత్యనందను నఱువదేనింటఁ,
బనసుని[5]నిరువది పటుసాయకముల,
నెనయంగ దధిముఖు నేడుబాణముల,
వసుధేశు[6]నేనూఱు వరసాయకముల,
నెసగ లక్ష్మణు డెబ్బదేనంబకముల,
సాయకత్రయమున శతబలి, నూఱు
సాయకంబుల విభీషణుని నొప్పించి
మఱియుఁ దక్కినఋక్షమర్కటేశ్వరులఁ
గొఱప్రాణములతోడఁగూలనేయుటయు
([7]నప్పటి హనుమంతుఁడచలశృంగంబు,
నుప్పొంగి యంగదుండురుగండశిలయుఁ
బనసవిభీషణుల్ బలుగదల్, బలిమి
దనర సంపాతి యుత్తాలతాలమును,
నలుఁడు సాలాశ్వకర్ణములు, నందంద
నలినాప్తతనయుఁడు నగ[8]పరంపరలు,
శక్తివిక్రమకళాశాలి నీలుండు
శక్తియు, ననలుండు సప్తవర్ణమును,
[9]ఖదిరంబు లంది తక్కటిప్లవంగములుఁ
బదపడి శతబలి బదరివృక్షమును,

1.కి వచ్చి. 2. నేసి. 3. లాగ్ర. 4. ఁబెల్లు. 5. నెనిమిది. 6.నఱువది . 7.నప్పుడు కుండలీకృత భాగము నందలి విషయమించుమించుగఁ బునరుక్తి యగుచున్నది. 8.పాదపముల. 9. గడిమిఁ బ్లవంగముల్ ఖదిరముల్ వైచి (గడిమిఁబ్రజంఘుండు ఖదిరంబు వైచె)– నుడువీథి గడవంగ నొక్క పెట్టడరి– సౌమిత్రి....

సౌమిత్రి మూఁడుగ్రసాయకంబులును,
భూమీశుఁడురుశరంబులు నూఱు,వరుస
శరభుండు ఋషభుండు జాంబవంతుండు
నురుభుజుఁడగు గవయుఁడు సుషేణుండు
వెస గవాక్షుఁడు గజద్విదమైందులును
నసమానవిక్రములైన వానరులుఁ
గడు విక్రమంబున ఘనగిరితరులు
నుడువీథి గడవంగ నొక్క పెల్లడరఁ,
దక్కిన[1]వారును దరుశైలతతులు
నక్కజంబుగఁ[2]బేర్చి యందంద వైవ
వానిఁదుత్తుమఱుగా వడిఁగూలనేసి
భానునందను నొక్క భయదభల్లమున
వక్షంబు నొప్పింప వడఁకెఁబెన్గాలి
వృక్షంబు చలియించు విధమున నతఁడు.
నా లోన ఋషభు గవాక్షు సుషేణు
వాలినందను జాంబవంతునిఁగుముదు
మారుతసుతు గంధమాదను[3] నలుని
వీరాదిగాఁగల వీరవానరుల
వివశులఁగాఁ జేసి వివిధబాణంబు
లవనీశుపై నేసి [4]హస్తలాఘవము
విలసిల్ల లక్ష్మణువిలు ద్రెవ్వ నేసి
యలుక విభీషణు నదరంట నేసి
విలయకాలాంబుదవిధమునఁజెలఁగి
పలుమాఱు [5]గర్జించి పలికె నెంతయును;
"జూచితే రఘురామ! సుగ్రీవముఖ్యు
లీ చందమునఁగూలి రే నల్గినపుడు;
నరనాథతనయ! నిన్ నమ్మిన[6]యట్టి
బిరుదు వానర[7]జాతి పీచంబు లడఁగె."
ననుచు వెండియుఁబేర్చి యన్నిశాచరుఁడు
ఘనబాణతతుల నక్కపిసేనమీఁద
నడరించె [8]ఘనభూధరాభదేహముల
నెడలేక యుండ ననేక బాణముల.
నటు లేసి"గెలిచితి."నని యార్చికొనుచుఁ
బటుగతి లంకలోపలి కేఁగి యంతఁ
దన సంగరక్రియ దశకంఠుతోడ
వినుతంబుగాఁజెప్ప విని[9] సంతసిల్లి:
"తనయ!ర."మ్మనుచుఁదద్దయుఁగౌఁగిలించి
కొని:"నాకు నీయట్టి కొడుకుగల్గంగఁ
బగవారిచే నాజిఁబడినబాంధవుల
పగ నీఁగఁగాంచితిఁ; బాసె నా వగపు.
కడిఁదివీరుఁడు కుంభకర్ణుండు మడిసె;
నడఁగె మహాబలుండగు ప్రహస్తుండు;
మృతిఁబొందెఁ ద్రిశిరుండు మేటి వీరుండు;
హతుఁడయ్యె నతికాయుఁడాలంబులోన;
నొగి మహాపార్శ్వమహోదరుల్వడిరి;
తెగిరి నరాంతక దేవాంతకులును;
గుంభకర్ణునిసుతుల్ఘోరవిక్రములు
కుంభుండు వడియె; నికుంభుండు సమసె;
మకరాక్షుఁడనిలోన మడిసెఁ దోడ్తోన;
సకలనిశాచరసైన్యంబు వొలిసె;
లంకఁగాల్చిరి కపుల్లావులు మెఱసి;
యింక నేటికి మాట[10]లివియెల్లఁదలఁచి!

1.వానరుల్. 2.దెచ్చి. 3. నీలు. 4. యస్త్ర. 5.గర్వించి. 6.కతన. 7.కోటి. 8.ఁదిలమాత్రమైన 9.యతండుబ్బి. 10.లిన్నియుఁదలఁప.

రయమునఁజని నీవు రామలక్ష్మణుల
భయదసాయక పరంపరలేసిచంపు.
రణదక్షుఁడవు నీవు; రణములోఁదొల్లి
తృణలీల గెలిచితి తివిఱి దేవేంద్రు;
నీ వేచి నడచిన నిఖిలలోకములు
భావింప నప్పుడె భస్మమై పోవు;
నరు లెంతవారు; వానరు లెంతవారు
పరికింప నీ!"కని పల్కి వీడ్కొలుప

ఇంద్రజిత్తు యాగమొనర్చి రథము వడయుట

నెలమితోఁదన పురోహితునిఁదోడ్కొనుచు
బొలుపార[1]ఁగా రణభూమి కేతెంచి
చెన్నొంద [2]యాగంబు సేయంగఁబూని
యున్నంతఁబరిచరు లొగి వేగమునను
బరగంగ[3]నస్థి కపాలపాత్రికలు
సొరిది నయోమయస్రుక్స్రువంబులును
శస్త్రంబులును దాడి సమిధలు రక్త
వస్త్రగంధాదులు వరుసఁదెచ్చుటయు
రక్తవస్త్రంబులు రక్తమాల్యములు
రక్తగంధంబును[4]రయమొప్ప నతఁడు
ధరియించి మారణతంత్రమార్గమునఁ
బరువడిఁదోమర ప్రాస ఖడ్గములు
సరిపరిధులు వెట్టి సప్రాణకృష్ణ
హరిణంబుమెడఁగోసి యది పుచ్చుకొనుచు
నక్తంచరాధీశ నందనుం డెలమి
నుక్తక్రమంబున హోమంబు సేయఁ
దనరిన ధూమప్రదక్షిణశిఖల
ననలుండు వెలుఁగుచు హవ్యముల్ గొనఁగ
జయనిమిత్తంబులు సాలఁగన్గొనుచు
జయశాలి యా నిశాచరవీరుఁడలరి
నియతి హోమముఁదీర్చి నిరుపమంబైన
హయచతుష్టయముతో నతిఘోర[5]లీల
నురుతరబాణాసనోజ్జ్వ[6]లంబగుచు
సురుచిరాలంకారశోభి[7]తంబగుచు
సరినొప్పు సింహార్ధచంద్రచిహ్నములఁ
బరగుచు వైడూర్యభాసురంబయిన
పడగచే నొప్పుచు బ్రహ్మాస్త్రరక్ష
నడరుచు నని నదృశ్యంబై చరించు
నట్టి యా రథమెక్కి యనికి నేఁగుచును
గట్టల్కఁబల్కె రాక్షసకోటి వినఁగ:
"మీరెల్లఁజూడంగ మీఱి సంగ్రామ
ధారుణిఁగూల్చి యా దశరథాత్మజులఁ
బగ దీర్చి మా తండ్రిఁబంక్తికంధరుని
విగతశోకునిఁజేసి విజయ మే నిత్తు.
భానునందనుముఖప్లవగవల్లభుల
నే నేఁడు సమయింతు నిమిషమాత్రమున.
మఱియుఁ దక్కినయట్టి మర్కటోత్తముల
నెఱయంగఁజంపుదు నేఁడాజిలోనఁ
దెగువతో."ననుచు నదృశ్యుఁడై [8]యచట
నొగి రాక్షసుల నేయుచున్న రాఘవులఁ
బొడగని భీకరభ్రుకుటియై విల్లు
వడి నెక్కువెట్టి దుర్వారవేగమునఁ

1.నధ్వర. 2.హోమంబు. 3. రసి. 4. రక్తవేష్టనము. 5. వైన - యు. 6. లుండ. 7. తుండ. 8. యపుడు.

బ్రళయకాలమునాఁడు బలువృష్టిగురియు
జలదంబువిధమున శరవృష్టి గురిసె.
గగనంబు నిండ నా ఘనులు రాఘవులు
నొగి నేసి రలుకతో నుగ్రబాణముల.
నమరారి యవిద్రుంచి యమ్ములసోనఁ
దిమిరంబు[1]నిండించె దిక్కులం.దపుడు
పృథుచండకోదండభీకరధ్వనియు
రథనేమిరవమును రథతురంగముల
ఖురములమ్రోఁతయు గుణమునిస్స్వనము
నరుదారఁజరియించు నతనిరూపంబు
వినఁగానఁబడకున్న విస్మయంబంది
ఘనవీథిఁబరికింపఁగ్రమ్మఱ నాతఁ
డఖిలాంబకమ్ముల నా రాజసుతుల
నిఖిలాంగకంబులు నిండ నేయుటయు
నా ఖరకరకులుం డా రాఘవేంద్రుఁ
డా ఖరసూదనుం డపుడు కోపించి
వాఁడేయుమార్గణావళు[2]లెందు వచ్చు
వాఁడిభల్ల[3]ములందు వడి నేసి యేసి
యా బాణజాలంబు లందంద [4]తునుమ
నా బాహుబలశాలి యగు నింద్రజిత్తు
బహు[5]విధంబులఁదేరు పఱపుచు నేసె
బహుశరంబుల; నంతఁబార్థివసుతులు
కమియఁబూచిన కింశుకంబులతోడి
సమత నొప్పిరి శరక్షతయుతాంగములఁ
గర ముగ్రమైనట్టి కాలమేఘంబు
కరణి నొప్పిన తన ఘనశరీరంబు
తెలియకుండఁగ యామ్యదిక్కుననుండి
పలికె నయ్యింద్రారి పార్థివోత్తముల:
"నెక్కడ పోయెద? రెందు డాఁగెదరు?
చిక్కితి[6]రిట; మిమ్ముఁజేరి కావంగ
దిక్కెవ్వ రిటమీఁద? దివిజులటన్నఁ
జుక్కవా లీ వంకఁజూడ నోడుదురు.
బక్క క్రోఁతుల[7]ఁగూడి బవరంబునకును
మొక్కలమ్మున వచ్చి మోసపోయితిరి.
పటుతరంబైన నా బాణాగ్నిశిఖలఁ
బెటపెట ప్రేలక ప్రిదిలిపోఁగలరె?
యా విభీషణునివాక్యములె నిక్కువము
గా విని నా శక్తిఁగానలేరైతి;
రిదె మిమ్ముఁదెగటార్చి యేచి యీ ప్రొద్దె
కదలి యయోధ్యలోఁగలవారినెల్లఁ
బరిమార్చి మించి యా భరతశత్రుఘ్ను
లిరువురఁదెగటార్చి యేతెంతు."ననఁగఁ
గడు వెఱగందిరి కపులు నాకపులు.
నడరుకోపంబున నా యింద్రజిత్తు
పడుమటఁదన పేరు పంతంబులాడుఁ;
దడయ కుదీచిని ధనువు మ్రోయించు;
ధీరుఁడై యట దూర్పుదిక్కున నుండి
ఘోరంపుశరవృష్టి గురియించు మించి;
దక్షిణంబున కేఁగి ధరణి గ్రక్కదల
నక్షీణశక్తిమై నడరి పెల్లార్చు.
నిబ్బంగిఁ[8]దిరిగి యనేక మార్గముల
నబ్భానుజాదులు నరుదంది చూడ

1.నొందించె. 2. లెల్లఁద్రుంచి. 3. మ్ముల వానినేయుటయు- నా. 4. తునిమి - యా ... 5.ముఖం. 6. రిల. 7. నమ్మి. 8. దిరుగు చనేక.

శరములు వింటితో సంధించికొనుచుఁ
బరువడి వాఁడేయు బాణజాలములు
జనపతుల్ ద్రుంతురు చటులాంబకముల
ననిమిషు[1]లాశ్చర్యమంది వీక్షింప.
నప్పుడు శతసంఖ్యలతనిచేఁ గపులు
కుప్ప[2]లు కుప్పలై కూలుట చూచి
సౌమిత్రి కోపించి జనపతి కనియె:
"భూమీశ! వీనిచేఁ బొలిసిరి కపులు.
ఇదియేమి దేవ! నీ విట్లూరకునికి!
యిదె చూడుమా భువి నెల్లదిక్కులను
బడి పొర్లుచున్నారు భల్లూకపతులు;
మడిసి రనేకులు మర్కటేశ్వరులు.
జగతీశ! నిను నమ్మి సకలవానరులు
మిగిలిన భక్తితో మేకొని వచ్చి
తగిలి యీ యింద్రారిదారుణాస్త్రముల
నొగిలి నీ నామమె నుడువుచున్నారు.
పగవాడు చేరి నీ బలమెల్లఁజంపెఁ;
దగ దింకఁదెగ[3]కున్నఁ ద్రైలోక్యనాథ!
పగ దెగ నలుగు నీ బాణజాలములు
గగనంబు దిక్కులు గలయంగ నిండి
నిండిన భక్తితో నిజదివ్యతనువు
లొండొండ ధరియిం[4]చియున్నవి వానిఁ.
గై[5]కొని రిపుఁజంపు కమలాప్తవంశ!
నీ కెదురై పోర నేర్తురే రిపులు.
ఇంత శాంతము[6]గలదే నృపులకును?
జింతింప[7]నేల విచిత్రంబుగాఁగఁ?
బరగిన నీ బాహుబలపరాక్రమముఁ
దరుణార్కసమతేజ! తలపోయ [8]వకట!
పరమేశ! నాయట్టిబంటు నీ సేవ
చిరభక్తిమైఁ జేయఁజింత నీ కేల?
యీ నిశాచర[9]కీట మీ యింద్రజిత్తు
నేన చంపెద దేవ! నీ మహత్త్వమున.
నిటమీఁద బ్రహ్మాస్త్ర మేఁ బ్రయోగించి
[10]కుటిలరాక్షసకోటికులమెల్ల నడఁతు."
ననవుడు రఘురాముఁడనుజున కనియె:
"వినుము; లక్ష్మణ! యొక్క వీనికై పూని
చనునె పల్వురఁజంప? సంగ్రామమునకుఁ
జనుదేని వారల సమయింపఁదగునె?
యనిమిష[11]దనుజరుద్రాదులచేత
ననిఁజావఁడితఁడని యబ్జజుండిడిన
వరముఁజెల్లింపంగవలసి యే వీని
నిరవందఁగాచితి; నిఁక నుండెనేని
వీనిఁజంపఁగజాలు వీరవానరుల
నేన పంపెద; [12]వారె హింసింతు రితని.
నటుకాక తక్కిన నమ్మేఘనాదుఁ
డట యింద్రలోకంబునందు డాఁగినను,
నట[13]బ్రహ్మలోకంబునందు డాఁగినను,
నట[14]రుద్రలోకంబునందు డాఁగినను,

1. లప్పు డత్యాశ్చర్యమంద. 2. లై రణభూమిఁ గూలుట. 3. కున్నిత్తె . 4. చుచున్న. 5. కొమ్ము . 6. నీకు నిపు డేల కలిగెఁ? 7. వేల. 8. వలదె. 9. కోటి నీ నీ. 10. కుటిలాత్ముఁడగు వాని. 11.బ్రహ్మ. 12. వారు. 13. రుద్ర. 14. విష్ణు.

ధరణి దూరిన, రసాతలము సొచ్చినను,
శరధిలో మునిఁగిన, జముఁడు గాచినను,
దన తాతయగు ధాత తన వెన్కఁబెట్టు
కొనిన నేఁబోనీక ఘోరాజిఁద్రుంతు."
నని పల్క రఘురామునలుక వాఁడెఱిఁగి
యని సేయ నొల్లక యా లంకఁజొచ్చి
ఘోరనిశాచర కోటితోఁ బోయి
యా రావణునితోడ ననె నింద్రజిత్తు:
"కట్టల్కఁగపులను గయ్యంబునందు
నెట్టన నేసితి నేలపైఁగూల;
మనుజుల నిద్దఱ మానముల్ గొంటి."
ననవుడు రావణుండతనిఁ గోపించి
"యిది యేమిపోక నీ; విది యేమిరాక
యిది యేమిసేఁతగా నెన్ని చెప్పెదవు?
ఒకపరియును జంప కూరక వచ్చి
ప్రకటించె"దందఱుఁబడి"రని నీవు.
నీ వేచి నడచిన నిఖిలలోకములు
భావింప నప్పుడె భస్మమై పోవు.
నది[1]గాన యిది యొక్క యధిక మటంచు
[2]మదిఁదలంపకుము సమ్మదమున నీవు
మగఁటిమి రామలక్ష్మణుల వానరులఁ
దెగటార్చికాని నా దెస కేఁగుదేకు."
మనవుడు"నౌఁగాక!"యని యింద్రజిత్తు
దనుజేంద్రు వీడ్కొని తన మదిలోన:
"నతికాయ కుంభకర్ణాది దైతేయ
పతులెల్ల మడిసి రిబ్భంగి నుగ్రాజిఁ;
గాన యా రామలక్ష్మణుల నే రీతి
నైనను గెల్చెద."నని నిశ్చయించి,

ఇంద్రజిత్తు మాయా సీతను దెచ్చి తలదఱుగుట

సీతచందంబుగాఁ జెలువొంద నొక్క
నాతిని దన మాయ నాకీశవైరి
యట సేసి ప్రీతి మాయాసీతఁగొనుచు
బటుబలసహితుఁడై పడుమట వెడలె.
వానికిఁగాక యా వానరులెల్ల
నానా విధంబుల నలికి పాఱుటయు
హనుమంతుఁడపుడు మహాశైలశృంగ
మనువారఁగాఁబట్టి యసుర మార్కొనఁగ
నరుదార వచ్చుచో నయ్యింద్రజిత్తు
నరదంబుమీఁద మాయాసీతఁగనియె:
వెక్కసంబుగ రామవిరహానలంబు
నిక్కిన నాహారనిద్రలు దొఱఁగి
కడలేనివగ[3]నున్నగతి గానఁబడఁగ
వెడలు నిట్టూర్పుల వెలవెలఁబాఱి
కడుఁగృశంబగు మేనుఁగమలపత్రముల
నొడుచులోచనముల నొలుకుబాష్పములు
జడగట్టి సీమంతసరణిఁజిక్కొదవి
యడగొని మలినంబులగు శిరోజములు
ధరణిరజోలిప్తతనుతరాంగములుఁ
గరము విన్ననిమోముఁగర [4]పల్లవంబుఁ
గదిసినచెక్కునై గాలిచేఁజాలఁ
గదలెడు లతవోలెఁ గంపించుచున్న

1. గాక... కంబుగాను. 2. ఁదుది... సంతోషంబుగాఁగ. 3. ఁబొందు. 4. పంకజమునఁ.

యా మహీసుతఁజూచి:"యకట! వీఁడింక
నేమి సేయునొ రామహృదయవల్లభను!
నీ దీనదశ నాకు నీక్షింప వలసె
హా దైవమా!"యని హనుమంతుఁ[1]డదరి
ఘోరవానరవీరకోటితోఁగూడి
దారుణాకృతిఁబేర్చి తనమీఁద ననికి
నడచుచో నా వాయునందనుఁజూచి
కడుఁగ్రూరుఁడై దశకంఠనందనుఁడు
"నిది యేల వచ్చెద వీ సేనతోడ?
నిదె చూడరా! సీత;యీ సీతకొఱకు
నలజడిఁబడియెద; రటుకాన దీనిఁ
దలఁద్రెవ్వ నేసెదఁదవిలి యే."ననుచు
గలఁగి శార్దూలంబుకడ నున్న హరిణి
పొలుపున నయనాంబుపూర[2]ంబు లొలుక
"హారామ! హారామ!"యను నార్తరవము
లారంగఁజేయు మాయాసీత నొడిసి
తలవెంద్రుకలు వట్టి దట్టించి యీడ్వ
నలిగి యా దైత్యుతో ననియె వాయుజుఁడు:
"తగునె దురాత్మక! దనుజుండవైన
నగుదువుగా కేమి? యా విశ్రవసుని
మనుమఁడ; విబ్భంగి మనుకులేశ్వరుని
వనిత ముందలఁబట్టి వారక యీడ్వ!"
ననవుడుఁగరవాల మంకించి యసుర
తనరు మాయాసీత తలఁద్రెవ్వ నేసి:
"చనుమింక రామలక్ష్మణులకుఁజెప్ప."
నన ఖిన్నుఁడైయుండె ననిలనందనుఁడు
వసుధాతలంబున వడి నెత్తురొలుక
నసిధారఁదెగిన మాయాసీతఁజూపి
హనుమంతుతోడ నిట్లనె నింద్రజిత్తు:
"వనచరోత్తమ! రామువనిత నీ సీత,
ఘనతరంబైన నా కరవాల[3]మునను
దునిమితి; మీ రణోద్యోగంబు [4]లింకఁ
జిక్కెఁబొ."మ్మంచు విజృంభించి పలికి
దిక్కుంభికర్ణముల్ దిశలును బగుల
సంహారఘనఘన స్తనితమో యనఁగ
సింహనాదము సేయఁజిత్తముల్ గలఁగ
నప్పుడు రణములో నా యింద్రజిత్తుఁ
దప్పక కనుఁగొని తనరినభీతి
వనచరుల్ వాఱంగ వాయునందనుఁడు
కనుఁగొని పలికె:"నో కపివీరులార!
సమయవిక్రమములు సాలించి పాఱ
సమయమే? యెఱుఁగరే సమరధర్మంబు?
తలఁప బంధులకెల్లఁ దలవంపుగాఁగఁ
గలనఁబారుట [5]గడుఁగష్టంబు గాదె?
నడచెద నే మున్ను; ననుఁగూడి మీరు
కడిమి వాటింతురుగా."కంచుఁబలుక
నందఱుఁదరువులు నచలశృంగములు
నందంద కైకొని హనుమంతుఁగూడి
రయమున నార్చుచు రాక్షససేన
పయివైచి. [6]రెంతయుఁబవమానసుతుఁడుఁ
జలమున నొక మహాశైల మంకించి
యలుకతో వైవంగ నా నిశాచరుని

1.డలిగి. 2. ముల్ దొరుగ. 3. ధారఁ. 4.లెల్లఁ. 5. కంటెఁ గష్టంబుగలదె. 6. రంత నప్పవ.

సారథి రథ మౌలఁజనఁదోల నదియు
దారుణధ్వనితోడ ధరఁగ్రుంగఁబడియె.
నా లోన వెండియు నగచరుల్ దరులు
శైలశృంగములు రాక్షసులపై వైవఁ
దన సేన విఱిగిన దశకంఠసుతుఁడుఁ
గనుఁగొని కోపించి కపియూథపతులఁ
బటుశూల ముద్గర ప్రాస ఖడ్గములఁ
జటుల వేగంబున సమయించె. నపుడు
మారుతాత్మజుఁడును మదిలోనఁగినిసి
ఘోరవిక్రమకళాకుశలుఁడై పేర్చి
కడిమిమైఁగవియు రాక్షసుల రూపడఁ[1]చి
వడి శిలాతరుఘోరవర్షముల్ గురిసి
యా నిశాచరసేన నవలీలఁదోలి
వానరావలిఁజూచి వాయునందనుఁడు:
"వనచరపతులార! వసుధేశుదేవి
దనుజాధముఁడు సంపెఁ; దప్పెఁగార్యంబు.
సమర మేటికి నింక? జనకజవార్త
కమలాప్తకులున కొక్కట నెఱింగింప
నరిగెద; నటమీఁద నా రాముఁ[2]డెద్ది
వెరవాన[3]తిచ్చు నా విధము సేయుదము.
మీరందఱును సంభ్రమింపక యుండుఁ
డీ రాక్షసుఁడు క్రూరుఁడేమఱవలవ."
దని యటు మగుడిన హనుమంతుఁజూచి
[4]తన మది నప్పుడు దశకంఠసుతుఁడు

ఇంద్రజిత్తు నికుంభిల యాగమొనర్చుట

"ఈ మహాబలుఁడేఁగె; నిటమీఁదఁదనకు
హోమవిఘ్నము సేయ నోప రెవ్వరును."
నని నికుంభిల కేఁగి [5]యా నిశాచరుఁడు
ననలుని రుధిరమాంసాదులఁదనిపి
హోమంబు సేయుచునుండె. నిచ్చటను
రాముఁడా పడుమటి రభసమంతయును
విని జాంబవంతుని వేగంబె పిలిచి:
"విన వచ్చెఁబడుమట విపులఘోషంబు
హనుమంతునికి నెట్టిహాని యైనదియొ?
ఘనమైన యట్టి యా కలకలంబరయఁ
జనుము రయంబున సైన్యంబుతోడ."
ననిన ఋక్షేశుండు నతిశీఘ్రవృత్తి
బలువడి భల్లూకపతు లుగ్రబలులు
కొలిచి యప్పుడు నూఱుకోటులు రాఁగ
వడిగొని పశ్చిమద్వారంబు దెసకు
నడచుచోఁ గనియె నన్నడుమ వాయుజుని.
వాయుజుండును జాంబవంతుని[6]ఁజూచి
యా యింద్రజిత్తు కార్యంబెఱిగించి
"యీ వార్త రామున కెఱిఁగించివత్తు;
నే వచ్చునందాఁక నే నున్న యెడను
గాచి యా వాకిటఁగదలకయుండు
మేచినపగవాని నేమఱవలవ."
దని పంచి వచ్చుచో ననతిదూరమున
హనుమంతుఁబొడగని యా రాఘవుండు
"నితని ముఖస్థితి యేమొకో! కార్య
గతి దోచుచున్నది గనుఁగొన నిప్పు!

1.గ. 2. డెట్టి. 3.తిచ్చె. 4.దనుజేంద్రతనయుండు తనలోననుబ్బి. 5. యచట నిశాటు,ఁడ 6. తోడ – నా.

డిది యే[1]మొకో!"యని యిచ్చఁజింతింపఁ
గదిసి వాయుజుఁడు రాఘవునకు మ్రొక్కి:
"దేవ! యేమెల్లను దెంపుమై దాన
వావలి తోడఁగయ్యంబొనరింప
మాముందఱనె తెచ్చి మది శంకలేక
భూమిజతలఁద్రుంచెఁ బొరి నింద్రజిత్తు.
డా వాకిటికిని ఋక్షాధీశుఁబెట్టి
యీ వార్త సెప్ప నే నేఁగుదెంచితిని."
ననువార్త సెవులలో నడరకమున్నె
ఘనవాతనిహతవృక్షంబును బోలె
నతులితశోకాగ్ని యదరి దహింప
ధృతి దూలి రఘుకులాధిపుఁడు మూర్ఛిల్లి
యవనిపైఁబడియున్న నతిభీతిఁబొంది
ప్లవగవల్లభులెల్లఁ బలవించుచుండఁ
గైకొని యపుడు లక్ష్మణుఁడన్నఁదొడల
పైకి రాఁదిగిచి సంభ్రమచిత్తుఁడగుచు:

లక్ష్మణు శోకము

"నక్కటా! రామ! నీయట్టి యుత్తమున
కిక్కళంకము వుట్టెనే యిట్టిచోట!
తలపోయఁగ 'జయంబు ధర్మంబునందు
గల.'దనుమాట నిక్కము గాకపోయె!
నదియె నిక్కంబైన నకటా! నీయట్టి
సదయచిత్తున కేల సంతాపమొదవు!
నీచేత రావణునికిఁజావు లేక
యీ చందమున నుండ[2]నేమిగారణము?
జానకి కేల యీ చావు సిద్ధించుఁ?
గాన ధర్మంబుకంటె ఘన మధర్మంబు.
త్యాజ్యంబు గాదని తలపోయ కట్టి
రాజ్యంబు విడిచి యరణ్యంబులందుఁ
దిరుగవచ్చితి; మిందుఁదిరిగెడిమనకుఁ
బురుషార్థములు సిద్ధిఁబొందునే[3]యధిప!
యవనీశ! నిర్ధను లగువారు సేయు
వివిధయత్నంబులు వెస నిదాఘమున
నడరెడు సెలయేఱు లడఁగెడుభంగిఁ
జెడిపోవు నని బుధుల్ సెప్పఁగా వినమె?
ధనము లార్జించిన ధర్మకామాదు
లనుపమస్థితితోడ నధిప, సిద్ధించు.
నెసగంగ నర్థంబు లెవ్వానికొదవు
వసుధ వానికి నెల్ల వారుఁజుట్టమ్ము.
లర్థంబు గలవాఁడె యరయంగఁబురుషుఁ
డర్థంబె విద్యయు; నర్థంబె నేర్పు;
నర్థంబె కీర్తియు; నర్థంబె పెంపు;
నర్థంబె కులమును; నర్థంబె గుణము;
నర్థంబె శీలంబు; నర్థంబె బలము;
నర్థంబె పుణ్యంబు; నర్థంబె భూమి;
యర్థంబె ప్రాణంబు; నర్థంబె రూపు;
నర్థంబె ఖ్యాతియు; నర్థంబె నీతి;
యర్థంబె భూతియు; నర్థంబె మతియు;
నర్థంబె యెఱుకయు; నర్థంబె సుఖము;
నర్థంబె శుచియును; నఖిలకా[4]మ్యములు
నర్థసంపన్నున కఱచేతి వరయ.

1.మియో య. 2. నేటికి వచ్చు? 3. యకట. 4. ర్య.

నధికులు వేద[1]వేదాంగ [2]పారగులు
బుధులు [3]దూర్వంబులఁబూతాక్షతముల
నర్థంబు గలవాని నమరఁబూజింతు.
రర్థి మోక్షార్థులై యడవుల నుండు
మునిపుంగవులు కందమూలంబు లిచ్చి
ధనవంతుఁడగువాని దర్శింతు రెలమిఁ.
బాయక మంగళపాఠకా[4]నేక
గాయకకులములుఁగలవానిఁ బొగడు.
నున్నతకుచములు నురునితంబములు
నన్నువనడుములు నలసయానములు
బింబోష్ఠములుఁజంద్రబింబాననములు
నంబుజలలితంబులగు లోచనములు
రోలంబకులనీలరుచిరధమ్మిల్ల
లీలాలకంబులు లేఁతసిగ్గులును
నొయ్యారి[5]వగలును నోరచూపులును
దియ్యమాటలుఁగామదీమంబు లనఁగ
నెలయించు నేర్పులు నెలజవ్వనములుఁ
గలకాంత లర్థంబు గలవృద్ధునైన
మనమార[6]వలతురు మహితభోగేచ్ఛ;
ధనహీను నొల్లరు[7]తరుణునినైన.
లేమియే నరకంబు; లేమియే రుద్ర
భూమియు; లేమియే భూరిశోకంబు;
లేమియే రోగంబు; లేమియే మృతియు;
లేమియే పాపంబు; లేమియే జరయు;
లేమియే కష్టంబు; లేమియే కఱవు;
లేమియే దైన్యంబు; లేమియే వగపు;
లేమియే సకలమాలిన్యంబుఁదలఁప;
లేమియే సర్వంబు లేమి. కావునను,
నచ్చెరువుగ రాజ్యమంతయు విడిచి
వచ్చినప్పుడెకాదె వచ్చె నాపదలు.
జానకిమరణంబు సైరింపఁజాల;
మానవలోకేశ! మార్గణావళుల
విసువ[8]క రాక్షసాన్వితముగా లంక
మసలక [9]యింక భస్మంబు సేసెదను."

ఇంద్రజిత్తుమాయను విభీషణుఁడు రాఘవుల కెఱిఁగించుట

అని లక్ష్మణుఁడు వల్క నా విభీషణుఁడు
తన మది నూహించి దరణీశుఁదేర్చి:
"యా యింద్రజిత్తు మాయయె కాని సీత
కే యపాయంబును నిటుకాదు నమ్ము.
ఖలుఁడైన యా పంక్తికంఠుండు దలఁచు
తలఁపు నే నెఱుఁగుదు ధరణీశ! వినుము:
'జానకి నొప్పింపు జనపతి.' కనుచు
నే నెన్ని చెప్పిన హితవుగాఁగొనఁడు;
జనకనందన నేల చంపించు నతఁడు?
మనుజేశ! యిది వాని మాయగా[10]నోపు.
నట్టిదయైన నో యవనీశవర్య!
నెట్టన పొలియవే నిఖిలలోకములు.
నిది బొంకు; చింతింప నేల? యా సీతఁ
బదిలంబుగాఁజూచి ప్రతివార్తఁదెత్తు."

---

1. శాస్త్రాదికోవిదులు. 2. కోవిదులు. 3. ఁదద్వరమంత్రపూజా. 4. నీక. 5. నగవులు. 6. ఁగొలు (ఁగల) తురు. 7. దర్పకు. 8. కాసురబలాన్వితము. 9. నేసె, నేఁడు. 10. వలయు.

నని రామునను మతి నవ్విభీషణుఁడు
తన రూపమంతయు దాఁచి వేగమున
నలి రూపుగైకొని యసురేశువనముఁ
దలఁకక చొచ్చి సీతను గాంచి మరలి
వచ్చి యా రామభూవరునకు మ్రొక్కి
యచ్చపుభక్తితో నంతయుఁజెప్ప
విని:"విభీషణ! యిట్టివిధ మేల సేసె
ననిలోన నింద్రజి?"త్తన నాతఁడనియె:
"దనుజుఁ డా సురహోమతాత్పర్యబుద్ధిఁ
జనుటకునై యిట్టిచందంబు సేసె.
హనుమంతుఁడాదిగానగచరకోటి
మనములు గలఁచి యిమ్మాడ్కిఁబుత్తెంచి
'తన హోమవిఘ్నంబు తగఁజేయువార
లనయంబు నింక లే.'రని నికుంభిలకు
నరిగినవాఁడు వాఁ;డచట హోమంబు
పరిసమాప్తము గాఁగఁ బటునిష్ఠ నేఁడు
తన హోమతంత్రమింతయుఁజిక్కకుండ
మనుయుక్తి నవధానమతిఁజేసెనేని
దేవదానవులైన దృష్టించి నిలిచి
యా వీరవరు నెవ్వ రని గెల్వఁజాల.
రటుగాన యీ లోన నసురవేలిమికిఁ
బటుగతి విఘ్న[1]ంబుఁబాటింపవలయుఁ.
జనియెద మే మిదె సైన్యంబుతోడ;
మనుజేశ పంపు లక్ష్మణుఁదోడు మాకు.
సౌమిత్రి యనిలోనఁజండకాండముల
భూమిపైఁబడనేసి పొలియించి మించి
నేఁడింద్రజిత్తుని నృపవర! గెలుచు.
వాఁడు నికుంభిలవనములోపలను
దపముఁగైకొన్నాఁడు దశకంఠసుతుఁడు
తపము నిండకమున్నె దండింపకున్న
బ్రహ్మమెప్పించి యా పరమేష్ఠివలన
బ్రహ్మశిరంబను బాణంబు విల్లుఁ
గవచంబు ఖడ్గంబుఁగవదొనల్ మఱియు
నవిరళమంత్రపూతాస్త్రముల్ వడసి
కామగాశ్వయుతంబుఁగమనీయకేతు
భీమంబు మారుతస్ఫీతవేగంబు
నగురథం బా యగ్ని యందు వెల్వడినఁ
దగ నా రథంబెక్కి ధనువందెనేని
నా వాసవారాతి నాలంబులోన
దేవాసురాదులు దృష్టింపలేరు.
వానికి నిమ్ముల వర మిచ్చునప్పు
డా నీరజాసనుండతని నీక్షించి:
"నీవు నికుంభిల నెఱయ హోమంబుఁ
గావించితేని యే గతి నజేయుఁడవు;
కావించుహోమంబు గడమగునేని
రావణాత్మజ! నీవు రణములోపలను
బగఱచేఁ2బడు." దని పలికిన వాఁడు.
జగతీశ యటుకాన[3]సమరయత్నంబు
చేయించి నేఁ డింద్రజిత్తుఁజంపింపు.
మాయావి యగు వీఁడు మడిసినఁజాలు
నమరకంటకుఁడగు నద్దశాననుఁడు
సమరంబులో[4]పలఁజచ్చినవాఁడు."

1.మాపాదింప. 2.జత్తని. 3. సవనవిఘ్నంబు. 4. మున్నె చ.

లక్ష్మణుఁడు యుద్ధమునకు వెడలుట

అని పల్కి రఘురాముఁడపు డనుజన్ముఁ
గనుఁగొని:"యనఘాత్మ! ఘనుఁడింద్రజిత్తు
ఘనతిరోహితతిగ్మకరుభంగి నింగి
ఘనమాయఁ దనగతి గానరాకుండఁ
జరియించు నవ్వీరు శక్రాదిసురలు
దురమునఁగడిమిమైఁదొడరంగఁజాల.
రిమ్మంత్రివరులతో నివ్విభీషణుఁడు
నెమ్మి నయ్యాగంబు నీకుఁజూపెడిని.
హోమమధ్యంబున నుగ్రరాక్షసుని
సౌమిత్రి! నీఁవేగి సమయింపు వేగఁ.
బటుతరభల్లూకబలములఁగూడి
చటులవిక్రముఁడైన జాంబవంతుండు
ఘనతరవిజయవిక్రమధురంధరుఁడు
హనుమంతుఁడును దోడ నరుగుదెంచెదరు."
అని పల్కి రఘురాముఁడనుజన్మునకును
వనధి యిచ్చినయట్టి వజ్రకవచము
ఘనతరఖడ్గంబుఁగవదొనల్ విల్లుఁ
బెనుపొందగా నిచ్చి ప్రీతితో మఱియు
వరభూషణంబులు వలనొప్ప నిచ్చి
యరుదైన పేర్మి నిట్లనుచు దీవించె:
"ననిశంబు జయము శ్రీహరి యొనఁగూర్చు;
ఘనతరశుభము శంకరుఁడిచ్చు;నజుఁడు
నీ కాయు[1]వు ఘటించు; నిఖిల దేవతలుఁ
గైకొని దిశలందుఁగాతురు నిన్ను;
ననలుండు ననిలుండు నభిరక్షణంబుఁ
దనరఁజేయుదురు ముందఱ వెన్క నీకు.'
ననవుడు లక్ష్మణుండప్పు డుప్పొంగి
ధనువందుకొని తనుత్రాణంబుఁదొడిగి
కవదొనల్ ధరియించి ఖడ్గంబుఁదాల్చి
వివిధభూషణముల విలసితుండగుచు
నా రాముఁగనుఁగొని యతిభక్తి మ్రొక్కి
ధీరవాక్యంబులఁదెఱఁగొప్పఁబలికె:
"నలినాకరములో[2]న నలి మరాళములు
గలగొనఁబడునట్టిగతి గానఁబడఁగ
నా తెల్లగఱులబాణము లింద్రజిత్తు
వే తూరి చని నేఁడు వెస లంకఁబడును;
విపులతూలస్తోమవిధమున వాని
నృపవీర! విశిఖాగ్ని నీఱుసేసెదను."
అని యథోచితముగా నా రామచంద్రు
మనమార వీడ్కొని మహిత[3]తేజమున
గరుడని నెక్కిన కమలాక్షుపగిదిఁ
గరువలిసుతు నెక్కి కర మొప్పుమిగిలి
పంబి గోలాంగూలబలములు గొల్వ
జాంబవదాదులు సనుదేరఁగదలి
బలువిడి యటకు ముప్పది యోజనములు
గల నికుంభిల కేఁగి ఘనతరంబుగను
నురుమదేభంబులు నుత్తమాశ్వములు
నరిది రథంబులు నలరు కాల్బలము
స్తోమమై సవనంబుచుట్టును గాచి
భీమమై యెందు నభేద్యమై తనరి
బలములన్నియు నలబలమెల్ల నుడిగి
యలలులేనట్టి యా యంబుధికరణి

1. వొసగును. 2. నినవ. 3. వేగమున.

నికుంభిల హోమవిఘ్నము

నున్న రాక్షససేన నొప్పారఁజూచి
సన్నుతశస్త్రాస్త్రసంపన్నుఁడైన
సౌమిత్రితో విభీషణుఁడిట్టులనియె:
"నీ మహాసైన్యంబు నిషుపరంపరల
నెడల నేసినఁగాని యింద్రారి మనకుఁ
బొడగానరాఁడు; నీ భూరిబాణములఁ
దూలింపు మీసేనఁ దొలితొలి; [1]పిదప
హాలాహలాభీలమైన శరాగ్ని
దొరకొన్నహోమంబు దుదిముట్టకుండ
దురితాత్ముఁడగువానిఁద్రుంపుము వేగ."
మనవుడు సౌమిత్రి యత్యుదగ్రతను
గనుఁగొనలందగ్ని కణములు దొరుగఁ
బలుతెఱంగుల బాణపంక్తులు వఱపె.
నలఘుబలోదగ్రులై పెల్లు రేఁగి
తరుచరాధిపులును దరులును గిరులుఁ
బొరిఁబొరి వైచి రప్పుడు [2]సొంపుమిగిలి.
యసురులు నత్యుగ్రులై వనచరుల
వెసఁబరిఘంబులు విసరివైచియును
గదలచే మోఁదియుఁగరవాలములను
విదళించియును విసరివైచియును
గదలచే మోఁదియుఁగరవాలములను
విదళించియును బహువిధములఁజెలఁగి
మఱియును బెక్కైన మహితశస్త్రముల
నుఱక నొప్పించిరి[3]యుగ్రత నిట్లు
మార్బ[4]డు నసురుల మర్కటేశ్వరుల
యార్పుల నా లంక యట్టిట్టువడఁగ.
నంతఁబోవక రాక్షసావలిఁదఱిమి
యెంతయుఁగడిమి ననేక[5]మార్గములఁ
గపుల నొప్పింపంగఁ గపులును గవిసి
కుపితులై రాక్షసకోటి నొప్పింప
విఱిగి రాక్షసులెల్ల వెస నింద్రజిత్తు
మఱుఁగున కరిగిరి[6]మదమెల్లఁదక్కి.
యా లోన నొక్కొక్క యాహుతిఁబట్టి
యాలోలకీలమహావహ్ని నసుర
పరగంగ నిన్నూటపదియాహుతులకు
దొరకొని యొక నూటతొమ్మిది వేల్చి[7]
యురుతరసత్త్వులై యుగ్రతఁబేర్చి
ధరణి గంపింప నత్తరుచరవరులు
బలువిడి నేతెంచి పై నార్చుటయును
గలుషతఁజిత్తంబు గలఁగినఁజేతి
యాహుతి యటు వైచి యా యింద్రజిత్తు
డాహవోన్ముఖుఁడై మహారోషమెసగఁ
గన్నుల నిప్పులు గ్రమ్మంగ భీష
ణోన్నతి రథమెక్కి యుగ్రకార్ముకము
ధరియించి మించి యుద్ధతి నేఁగుదెంచి
తరుచరసేనలఁ[8]దఱిమి నొప్పింప
దనుజేశుతమ్ముఁడత్తఱి రాముతమ్ముఁ
గొనిపోయి వన మతిక్రూరుఁడై చొచ్చి
సమధికంబగు నీలజలదంబువోలెఁ
గొమరారుచున్న న్యగ్రోధంబుక్రిందఁ
దొడరి యా యింద్రజిత్తుఁడు సేయఁజేయఁ
గడమచిక్కినహోమకర్మంబుఁజూపి

1. మఱియు. 2. పెం. 3. యు నుగ్ర. 4. డ. 5. శస్త్ర. 6. మదిభీతు లగుచు- నా. 7. కడమ యాహుతులు నా కైవడిఁబట్టి -విడువక నిష్ఠతో వేల్చుచునుండి. 8. దగిలి.

"సౌమిత్రి! చూచితే సమరంబుకొఱకు
హోమ మిక్కడ దైత్యుఁడుగ్రతఁజేసి
బలి భూతములకిచ్చి పావకువలనఁ
గలశక్తి నహితులఁ[1]గడఁగి జయించుఁ.
దొల్లియు నిటుచేసి [2]దుర్మదవృత్తి
బల్లిదుఁడై యనిఁబర్జన్యు గెలిచె.
నిప్పుడు నిటు చూడు, మీ హోమవహ్ని
నొప్పార వెడలుచు నున్నది యరద
మరుణనేత్రంబుల నరుణకేశముల
నరుణవస్త్రంబుల నరుణమాల్యముల
జడిగొన్ననల్లనిసారథితోడఁ
గడు నెఱ్ఱనగు తురంగంబులతోడ.
వాఁడు గ్రమ్మఱ వచ్చి వరహోమశక్తి
వేఁడిమి నెంతయు వెడలించి మించి
యీ రథంబెక్కిన నింద్రాదులైన
నా రావణాత్మజు నని గెల్వ[3]లేరు.
కాన, యింతటిలోనఁగడఁగి సౌమిత్రి!
వాని నీ పటుశరవ్రాతంబుచేతఁ
బొలియింపు."మనుడు ,నుప్పొంగి లక్ష్మణుఁడు
తలఁకక కార్ముకధ్వని చెలంగింపఁ
గరవాలహస్తుఁడై కవచంబుఁదొడిగి
యరుదార శిఖివర్ణమగు రథంబెక్కి
తన రూపు సూపిన దశకంఠసుతునిఁ
గనుఁగొని సౌమిత్రి కడు[4]నల్కఁబలికె:

లక్ష్మణేంద్రజిత్తులపరస్పరాధిక్షేపణము

"మాయలపని యేమి? మగవాఁడవైన
నా యెదుటికి వచ్చి ననుఁజూతుగాక!
నిక్కంపులావున నీవు కయ్యమునఁ
జక్క నిల్వుము; నిన్ను జముఁ[5]గూడఁబుత్తుఁ
గపటంబుఁగైకొన్నఁగైకొనకున్నఁ
గపటరాక్షస! నిన్నుఁగడతేర్తు[6]వేగ."
మనవుడు లక్ష్మణు నా యింద్రజిత్తు
గనుఁగొని రోషసంకలితుఁడై పలికె:
"బాలుండవై యిట్టిపంతంబు లేల?
యీ లీల నిలువు మీ వించుకదడవు?
లక్ష్మణ! నిన్ను నాలంబున వీర
లక్ష్మికిఁబెడఁబాపి లా వెడలించి
యసువులు నాదు బాణావలిఁబెఱికి
వసుమతిపైఁగూల్చి వారక వ్రచ్చి
కాకుల గ్రద్దలఁగండలఁదనిపి
భీకరాకారతఁబెంపారువాఁడ.
నుఱక నా కట్టినయురగపాశములు
మఱచితే[7]లక్ష్మణ! మది [8]నింతలోన."
నని లక్ష్మణునిఁబల్కి యవ్విభీషణునిఁ
గనుఁగొని యింద్రారి కడు నల్కఁబలికెఁ:
"బినతండ్రివట నీవు; ప్రియమార నేను
దనయుండ; నా కెగ్గు తలఁపంగ నగునె?
దుర్మతివై కులద్రోహంబు సేయు
ధర్మఘాతుక! నీకుఁదగవేల కలుగు?
నెడరైన బంధుల నెట్టినీచుండు
విడిచి శత్రులఁబోయి వేఁడునే శరణు?

1.గలన. 2.దుర్దమశక్తి. 3. రాదు. 4. నల్గి-ప 5.జూడఁ. 6.నేఁడు- అ. 7. నేఁడు నీ మనమున నదియు. 8. లోన నిపుడె-య.

తగవు దప్పిననైనఁ దన వారిఁబాసి
పగవారి[1]సేవించి బ్రదుకు టే బ్రదుకు?
ఆ నిశాచరనాథుఁ డధిక తేజుండు
నీ నిష్ఠురోక్తులు నీతిగాఁగొనునె?
యన్న కోపించిన నట యింటిమూల
నున్న నేమగు నుండకున్న నేమగును?
నీ లావుబలిమినే నిఖిల[2]దేవతల
నాలంబులో గెల్చె నా దశాననుఁడు!
హితుఁ[3]డవై మర్మ మహితునకుఁజెప్పి
యతనిచేతనె చెడు."మన విభీషణుఁడు:
"నా వర్తనము మేఘనాద! నీ వెఱుఁగు;
దీ వృథాజల్పంబు లేల యాడెదవు?
ఆ తండ్రికొడుకైన యవినీతిమతికి
నీతియు ధర్మంబు నీ కేల కలుగుఁ?
బొసఁగఁజేపట్టిన భుజగంబు భంగి
వెసఁగ్రూరుఁడగు బంధు విడువంగవలయుఁ
బాపాత్ముఁడగు నట్టి పంక్తికంధరుఁడు
నా పలుకులు విన్న నాఁడింతలగునె?
పరధనంబులకును బరకాంతలకును
బరితాపమునఁబొందు పాపకర్ములకుఁ
దగవేల? మే లేల? ధర్మంబు లేల?
జగదేక హితమైన చరితంబు లేల?
మగ్నమౌ నీ మదిమదము గర్వంబు
నగ్నులై కాల్పక యదియేల పోవుఁ?
దలకొని యెప్పు డధర్మవర్తనమె
కలిగి వర్తింతురు కడుఁ[4]గ్రొవ్వి మీరు.
సురల బాధింతురు; సువ్రతులైన
పరమమునీంద్రులఁబట్టి చంపుదురు.
కావున, నా దశకంఠునితోడ
నీవును లంకయు నిఖిలబంధువులు
మాన కిచ్చకమాడు మంత్రులుఁగూడి
సేనలు రాముచేఁజెడుట సిద్ధంబు.
బుద్ధిశూన్యుండ[5]వైతి; స్ఫుటకాలపాశ
బద్ధుండ; వేమైనఁబల్కినఁబల్కు;
మిటమీఁద నీ మాయ లెక్కవు; [6]నీకు
వటముక్రిందికి హోమవాంఛఁబోరాదు;
చనరాదు లంకకు సౌమిత్రిఁదొడరి;
చనవచ్చు నిఁక వేగ జముపురి."కనఁగఁ
బ్రథమాద్రిపై[7]వచ్చు భానునిపగిదిఁ
బృథుగాత్రు హనుమంతుఁబెంపార నెక్కి
యమరినలక్ష్మణు నా విభీషణుని
సమరార్థులగు నగచరుల వీక్షించి
యా రావణాత్మజుండప్పు డిట్లనియె
వారక రోషదుర్వారుఁడై పేర్చి:
"వీరులై నా బాణవృష్టికి మీరు
సైరించెదరుగాక సమరోర్వి నేఁడు.
ఉడుగక నా వింట నొదవుబాణాగ్ని
యడరి మిమ్మందఱ నాహుతి గొనును.

1.తోఁగూడి.... కీర్తి. 2. లోకముల. 3. డయి..... తుకెఱిఁగించి ..... చెడునన. 4.బొట్టక్రొవ్వి. 5. వతి. 6. వినుము. 7. నొప్పు.

ఇంద్రజిల్లక్ష్మణుల ద్వంద్వయుద్ధము

గరవాల పట్టిన ఘనభిండిపాల
శరజాలముల మిమ్ము సమయింతు."ననుచు
రోదసీకుహరంబు మ్రోయంగ సింహ
నాదంబు సేయుచు నానాశుగముల
వెస నేయుచును"బాహువిక్రమస్ఫూర్తి
నెసగు నా ముందఱ నెవ్వండు నిలుచు!'
ననవుడు లక్ష్మణుం డా దైత్యు[1]తోడ:
"దనుజాధముఁడ! యీ వృథాగర్వ మేల?
చేరక యడఁగి మ్రుచ్చిలి పోటు వొడుచు
టే రణంబున పాఁడి; యే మగతనము?
నీ మాయలన్నియు నిరసించి నిలువు;
నా మార్గణములఁబ్రాణములు హరింతు."
ననవుడుఁగోపించి యతనిపై నేసె
ఘనకాలసర్పప్ర[2]కాండబాణముల.
నవి లక్ష్మణునిఁగాఁడి యవ్వల వెడలి
యవనీస్థలముఁగాఁడె నద్భుతశక్తి.
మఱియును వాఁడు లక్ష్మణదేవుమేన
గఱులాడఁగాఁ బెక్కు కాండంబు లేయ
వడి వచ్చి తాఁకి యవ్వల నుచ్చిపాఱ
వెడలు రౌద్రరసంబు వెల్లియపోలెఁ
గడుఁబెల్లు నెత్తు రంగంబుల వెడల
నడరంగ రాక్షసు లార్చుచు నుండ
జంకెలు నట్టహాసములు సేయుచును
లంకేంద్రతనయుఁడా లక్ష్మణుఁ[3]జేరి:
"నరనాథసుత! నేఁడు నన్నాజిఁగదిసి
బిరుదవై యిటు విజృంభించిన నిన్నుఁ
దొలుతఁగత్తళముఁదుత్తునియలు సేసి
తలఁద్రుంచివైచెద దారుణాస్త్రములఁ;
బెనుపేది పడియున్న ప్రియసహోదరుని
నినుఁజూచు రాముఁడు నేఁ డవశ్యంబు'
నని పల్క లక్ష్మణుం డా నిశాచరునిఁ
గనుఁగొని: "యీ వృథాగర్వ మేమిటికిఁ?
బలుకులఁబనియేమి బవరంబులోనఁ
దొలఁగక నాతోడఁదొడరుదుగాక!
మాటలాడక వహ్ని మడియించుకరణి
మాటలాడక నిన్ను మడియింతు నిపుడు;
పనిలేనిపంతముల్ పలుకంగ నేల?"
యనుచు నుగ్రాస్త్రంబు లరిఁబోసి తిగిచి
ఘనతరభీషణాకా[4]రుఁడై పేర్చి
కనుఁగవఁగెంజాయ గడలుకొనంగ
నమరంగఁగోపించి యర్కదీధితులు
గమియంగ దిక్కులు గలయంగఁబర్వ
విలయాగ్నికీలలు విస్ఫులింగములుఁ
గలఁగొనఁ[5]దెరలెడు ఘనతరశక్తి
గలయమ్ము సంధించి కఱకురక్కసుని
యలఘువక్షస్స్థల మటు కాఁడ నేయ
దాన దైత్యుండు రక్తము[6]గ్రక్కి మూర్ఛ
నూని యంతన తెల్విఁనొంది పెల్లార్చి
వాఁడిమి మిగులఁ దీవ్రంబున నేసె
మూఁడుబాణముల రామునితమ్మునురము.
నప్పుడు ధీరులై యధికరౌద్రమున
నిప్పులు గన్నుల నివ్వటిలంగఁ

1.ఁజూచి. 2.కార. 3.జీరి. 4.రతఁబేర్చి. 5.జెదరెడు. 6. గ్రమ్మి.

జెలఁగు నయ్యిద్దఱసింహనాదములు
బలువిడిఁ[1]బఱతెంచు బాణఘట్టనలు
నురుగుణస్వనములు నొక్కట నెసగ
నరయ[2]ఁగాలుని యట్టహాసంబువోలె.
వెలసిన లావున విక్రమంబునను
బొలుపునఁజలమున భూరిరౌద్రమున
ననిశంబు వెలుఁగుచంద్రార్కులుఁబోలె
దనరు చతుర్దంతదంతులుఁబోలెఁ
గొమరారు సింగంపుఁగొదమలుఁబోలె
రమణఁగుమార తారకులునుఁబోలె
నేపారు వృత్రాసురేంద్రులుఁబోలె
రూపింపఁగాఁగాలరుద్రులుఁబోలెఁ
బాయని జయకాంక్ష[3]ఁబ్రబలులై చెలఁగి
యా యిద్దఱును బోరి రప్పుడు చూడఁ.
[4]గోపంబు నుద్దండగుణఘోష మెసగఁ
జాపరథధ్వజసహితంబు గాఁగ
నా మేఘనాదుని[5]నమ్ముల బిట్టు
సౌమిత్రి ముంచిన సైరింప కతఁడు
ప్రతిసాయకము లేయ బలువిడిఁద్రుంచి
వితతంబుగా బాణవృష్టిఁగప్పుటయు
నా యింద్రజిత్తుండు[6]నలవెల్లఁబొలిసి
యా యస్త్రములకు మాఱైనయస్త్రములు
నెఱి నేయనేరక నిట్టూర్పు వుచ్చి
తఱిగొని చూడ నత్తఱి విభీషణుఁడు
సౌమిత్రిఁగనుఁగొని:"జననాథతనయ!
నీ మార్గణంబుల[7]నిర్విణ్ణుఁడగుచు
దశకంఠసుతుఁడున్నదశ చూడుమిపుడు.
దశరథాత్మజ! రణస్థలి[8]నీవు[9]గెలువు."
మనవుడు నుగ్రంబులైన బాణములు
గొని యంగకంబులు గ్రుచ్చిపో నేయ
నొక ముహూర్తము మూర్ఛనొంది[10]వే తెలిసి
"యకట! మున్దేవాసురాదుల గెలిచి
పరికింప దైవంబు ప్రతికూలమైన
నరునకు నిటు నేఁడు నా కోడవలసె.
ననిలోన రాక్షసులందఱుఁబొలిసి
రినవంశజులచేత; నిఁక నేటిబ్రదుకు?"
అనుచుఁగోపమున నయ్యసురకంటకుఁడు
జననాథసుతుఁజూచి చల మగ్గలించి:
"నరనాథనందన! నా విక్రమంబుఁ
బరికించి నీ వింక బంటవై నిలువు."
మనుచు నేడమ్ముల నతని నొప్పించి
హనుమంతుఁబదియింట నదరంట నేసి
వెస విభీషణుమీఁద విశిఖము[11]ల్నూఱు
మసలక నిగుడించి మఱి విజృంభించెఁ.
గాకుత్థ్సతిలకుఁడాకడిమి గైకొనక
నా కీశరిపుఁజూచి నవ్వుచుఁబలికె:
"నధికుండు పంతంబు లాడక గెలుచు;
నధముండు పంతంబు లాడియు నోడు;
ననుచితస్థితి శూరులగువారు డాఁగ
రనిలోన; వంచించు టది[12]బంటుతనమె?

1.బరగించు. 2.మృత్యువున. 3. బలియురై పోర-నా... నొప్పిరప్పు. 4.గోపించి కోదండ 5. సంపవర్షమున. 6. నలు. 7. నిర్వీర్యు. 8. వీని. 9. నొంపు. 10. యుఁదె. 11. లాఱు 12. యొక్క గెలుపె?

కుటిలయుద్ధము సేయుక్రూరాత్మ! నీకుఁ
బటుగతి నిహమును బరము లే."దనుచు
దినకరకరజాలతీవ్రార్చు లడరఁ
గనకపుంఖంబులు గలుగు బాణములు
వానిపై[1]నిగుడించి వడి జోడు ద్రుంచి
మే నుచ్చి చనఁగ నమ్మెయిమఱు వపుడు
కాలోగ్రసర్పంబు కంచుకంబనఁగ
నా లోకనాభీలమై నేలఁబడియె.
వాఁడు వెండియు నొక్క వజ్రాంగిఁదొడిగి
వాఁడిబాణంబుల వడి నేయ నపుడు
పరువడి నొండొరుబాణఘాతముల
నురువడి[2]వెడలెడు నురుశోణితముల
గైరిక నిర్జరకలితంబులైన
భూరిభూధరముల పొలుపుఁగైకొనుచుఁ
గరవేగశరవేగగతుల నేర్పులను
గరమొప్పఁబోరుచోఁగారాకు [3]దుల్లి
పూచిన కింశుక[4]ంబులు గనుపట్టు
నా చందమున నొప్పి రస్త్రఘాతముల.
నమరగంధర్వాదు లచ్చెరువంది
సమరంబుఁజూడ నా సమయంబునందు
గలభవేష్టిత మత్తగజలీల మంత్రి
కలితుఁడై భీకరగతి విభీషణుఁడు
విలు గుణధ్వని సేసి విపులరోషమున
వెలుఁగుమంటలతోడి విశిఖంబు లేయఁ
బిడుగులు సఱచినపృథుల భూజముల
వడువున రాక్షసుల్ వసుధపైఁబడిరి.
అనలుండు మొదలుగా నతనిమంత్రులును
ఘనశూలపట్టిసఖడ్గఘాతముల
నెగడి రాక్షసకోటి నేలపైఁగలపి.
రగచరావలిఁజూచి యవ్విభీషణుఁడు
"నింక నీతనిఁజంపుఁడిందఱుఁబొదివి
లంకేశు బలమన్న లావన్న నితఁడె.
యని నీతఁడీల్గిన నద్దశాననుఁడు
తన సేనతోఁగూడఁ దా నీల్గినాఁడు.
మును బ్రహస్తుని వజ్రముష్టిఁబ్రజంఘు
డనువాని సుప్తఘ్నుఁడనువాని మఱియు
గుంభనికుంభుల ఘోరవిక్రములఁ
గుంభకర్ణుని మహోగ్రుని నతికాయు
వికటు మహాపార్శ్వు వెలయ ధూమ్రాక్షు
మకరాక్షుఁగ్రోధను మఱి శోణితాక్షు
యూపాక్షుఁద్రిశిరు మహోదరు నగ్ని
కోపుని దేవాంతకుని నరాంతకుని
ఖరు జంబుమాలి నకంపను మఱియుఁ
బరుషవిక్రములైన పగతురఁజంపి
యా హవసాగరంబవలీల దాటి
బాహాబలంబునఁబరగితి; రింక
సమయంబు మీకు లక్ష్మణునకు దాట
నమరంగ నింద్రజిత్తనుగోష్పదంబుఁ.
గొడుకుఁజంపఁగ నాకుఁగూడదు;వీఁడు
చెడునుపాయము మీకుఁజెప్పెద వినుఁడు:
హింస గావించిన నెదిరిచేఁబంచి
హింస సేయించిన నివిరెండు [5]సరియె.
యిది రాముకార్యార్థ; మిది లోకహితము;
నదిగాన పాతకంబైనఁ గానిండు;

1.ఁగురియించి. 2. వెలువడు. 3.రాలి. 4. భూజంబులొప్పు. 5. సమమె.

సౌమిత్రిచే నేను జంపింతు వీని.
నే మాయలును గొల్ప విటమీఁద."ననిన
జాంబవంతుఁడు ఋక్షసంఘముల్ గొలువ
నంబరంబగలంగ నార్చి రాక్షసుల
నగశృంగతరుషండ నఖదంతములను
బగతుఱ నవలీలఁబాల్పడి చొచ్చి
నొప్పింపఁగపులచే నొగిలి రాక్షసులు
నిప్పులు సెదరంగ నెఱిఁదారు ఘోర
పరశు ముద్గర శూల పట్టిస ప్రాస
పరిఘ[1]శరాసనపాణులై బెరయఁ
బొరి సురాసురులకుఁబోలె నయ్యద్రి
చరనిశాచరులకు సంగ్రామ మయ్యె.
హనుమంతుఁడా సమయంబునఁగినిసి
ఘనుని లక్ష్మణు డించి కాలునిపగిది
నొక్కొక్క [2]వాటున నొక్కొక్కమాటు
పెక్కండ్రుదైత్యులఁబృథివిపైఁగూల్చి
శైలశృంగంబుల సాలవృక్షముల
లీలమైఁ[3]జంపి బల్లిదుఁడు నై పేర్చె.
సరభసంబున విభీషణుఁడంత నలుక
నురుతరజ్యాఘోష మొనరించి మించి
తన మంత్రులును దానుఁదద్దయుఁగడిమి
దనుజులఁబెక్కండ్రఁదరమిడి చంపి
కరమొప్పు కనకపుంఖప్రదరములు
దొరిగించె నింద్రజిత్తుని మేనుగాఁడఁ.
దరమిడి వాఁడు నుదగ్రుఁడై [4]కినిసి
యరిదిశరంబు లేయఁగ నవి వచ్చి
పొరి విభీషణు నురంబున నుచ్చి పాఱి
ధరఁగాఁడ ధరణియుఁదల్లడపడియె.
దురము విభీషణుతో నింద్రజిత్తు
కర ముగ్రగతి నిట్లు కావించు చుండఁ
గనుఁగొని యపుడు లక్ష్మణుఁడు గోపించి
హనుమంతు నెక్కి తీవ్రాస్త్రసంతతులు
వడి మీఱి రాక్షసవరునిపై నేయఁ
గడు నొచ్చియును భయంకరముగా నపుడు
మగుడ వాఁడుజ్జ్వల మార్గణపంక్తి
మిగులంగ లక్ష్మణుమీఁదఁ బెల్లేసె.
నడరి యయ్యిద్దఱు నతికోపులగుచుఁ
గడిఁదిబాణంబు లుగ్రత నేయ నప్పు
డా యంపతండంబు లడరి యొండొరుల
కాయంబు లందంద కప్పిన నప్పు
డంబుధారలతోడి యంబుదంబులను,
నంబుదంబులతోడి యర్కచంద్రులను
బోలి; రామార్గణంబులు వచ్చుచున్న
యా లోనివేగ మేమని చెప్పవచ్చుఁ.
దొడిగినశరములు తొడిగిన[5]యట్లు
విడువరొకో యనువిధమున నుండె.
నా రెండు తెఱఁగులయమ్ములు గగన
మారంగఁగప్పిన నడరెఁజీకట్లు.
వీరరసావేశ వివశత నెఱుఁగ
రైరి యొండొరుల మహాజిరంగమున.
నా యవసరమున నచ్చెరు వడర
వాయువు రణభూమి వర్తింపదయ్యె;
ననలుండు వెలుఁగొందఁడయ్యె దిక్పతులు
ననిమిష గంధర్వ యక్ష కిన్నరులు

1. గదాఖడ్గపాణు. 2. వ్రేటున. 3. బెంచి. 4. మెఱసి. 5. యట్ల.

సకల దేవతలును శరణంబు సొచ్చి
చకితాత్ములగుచు లక్ష్మణుఁబ్రశంసించి
యా లక్ష్మణునకు[1] జయంబుగా నపుడు
చాల దీవన లిచ్చి సంతోషమునను
"నతిలోకకంటకుఁడైన యా దైత్య
మృతునిగాఁజేయు సౌమిత్రి, నీ."వనుచుఁ

లక్ష్మణునిచే నింద్రజిత్తు మడియుట

బలుకుచునుండ నా భానుకులుండు
పెలుచ నార్చుచు గుణాభీలరావంబు
చెలఁగంగ నా యింద్రజిత్తునిఁగిట్టి
బలుకాండములు మీఁదఁబరగించుటయును
నా రాక్షసుఁడు వేగ నవి ద్రుంచివైచి
ఘోరనారాచముల్ గురిసి పెల్లార్చె.
మదిలోనఁగోపించి మఱియు లక్ష్మణుఁడు
గదిసి యా శాఖామృగంబు లార్వఁగను
జలమున నొక యర్ధచంద్రబాణమున
బలియుఁడై వాని చాపముఁద్రుంచివైచి
పడగ నేడింటను బడ నేసి యొకటఁ
దడయక సారథితలఁద్రెవ్వ నేసి
పదియింట వక్షంబు పగులంగనేసి
యదరంట నేసె రథ్యముల నాల్గింట.
నా రావణునిసుతుండప్పుడు దానె
సారథి రథియునై సౌమిత్రిఁగిట్టి
నెట్టన యేయుచు నిగుడుకోపమున
నట్టహాసము సేయ నా లక్ష్మణుండు
నరదంబుఁగడపుచు ననిసేయుదైత్యు
నరుదార వీక్షించి యదరంట[2]నేసె.
నా వాఁడియమ్ముల నధికంబు నొచ్చి
రావణసుతుఁడు మూర్ఛా[3]గతిఁబొంది
యంతలోఁదెలివొంది యాత్మలోఁబెద్ద
చింతించి:"యిది యేమిచిత్రమో నరుఁడు
నన్ను నొప్పించె; నెన్నఁడు నిట్టి దెఱుఁగ
మున్ను నే యాహవంబులఁబోరునపుడు.
కాల మెవ్వరికినిఁగడవరా."దనుచు
వాలినయుష్ణనిశ్వాసంబు లదరఁ
జాపంబుఁదివియంగ శరము సంధింప
నోపక పరిపంథి నొప్పంగఁజూడ
నేరకయుండిన నిఖిలదేవతలు
నా రాముతమ్ముని నగ్గించి. రపుడు
వెలవెల నగువాని విన్ననిమోముఁ
గలయంగఁగనుఁగొని కపివరులార్వ
[4]వీరాగ్రగణ్యుండు వెసఁబ్రమాథియును
మేరుసన్నిభుఁడగు మేఘనిస్స్వనుఁడు
శరభుండు ఋషభుండు శైలశృంగములు
నరుదార నింద్రారియరదంబు విఱుగ
నటువైచుటయును రథ్యంబుతోడ
విటతాటమై కూల విపులకోపమున
నసురనాయకసుతుం డంత[5]టఁబేర్చి
వెస విభీషణు రామవిభు ననుజన్ము
నుదురును వక్షంబు నోనాట నేసె
వదలక మూఁడేసి వాఁడిబాణముల.

1.ఁబ్రియంబు. 2.నేయ. 3. గతుండగుచు- నం. 4. వీరుండు గ్రథనుండు. 5.బిట్టార్చి.

నేసి గుణధ్వని [1]యెసకంబుగాఁగఁ
జేసి చెలంగించె సింహనాదంబు.
నప్పుడు కోపించి యధికరోషమున
నిప్పులు కన్నుల నివ్వటిలంగ
రావణుసుతుని యురంబుచ్చి పాఱఁ
గా విభీషణుఁడేసెఁ గాండంబులైదు.
ఆతఁడు గోపించి యాగ్నేయబాణ
మా తండ్రిపయి నేయ నది రాఁగఁజూచి
వారుణాస్త్రంబేసె వడి లక్ష్మణుండు.
నా రెండు నటు పోరి యవనిపైఁబడియె.
సురగాస్త్ర మాదైత్యుఁడుగ్రత నేయ
గరుడాస్త్రమునఁద్రుంచె[2]ఁగడఁగి లక్ష్మణుఁడు.
తగఁ గుబేరాస్త్ర ముద్ధతి నాతఁడేయ
నగణితంబుగఁద్రుంచె నైంద్రాస్త్ర మేసి.
దానవుఁడపుడు గంధర్వాస్త్రమేయ
దాని లక్ష్మణుఁడు రౌద్రంబునఁద్రుంచెఁ.
జలమున నిటు వారు సమరంబు సేయ
బ్రళయకాలము నాఁటిభంగియై తోచె.
సౌమిత్రిరణపరిశ్రాంతి[3] మాన్చుటకు
నా మందవాయువు లల్లన వీచె.
నంత లక్ష్మణుఁడు నా యంతకుపగిది
నంతకంతకుఁగ్రూరుఁడై యింద్రజిత్తు
నటు చూచి కార్ముకజ్యానినాదంబుఁ
బటుశక్తితో దిశాభాగంబు వగులఁ
జెలఁగించి మెయి వెంచి సింహనాదంబు
సెలఁగించి దేవేంద్రుచేఁగొన్నయట్టి
యారూఢిమీఱు[4]నైంద్రాస్త్రంబుఁదొడిగి
"యా రామవిభుఁడు ధర్మాత్ముఁడౌనేని,
దేవి యా సీత పతివ్రతయేని,
దేవతాకరుణ నాదెసఁ గల్గెనేని;
యింద్రాదులకునెల్ల హితవగునేని
యింద్రజిత్తుని తల నిమ్మహాశరము
త్రెంచుఁగావుత."మని దృష్టి సంధించి
మించి యేయుటయును మిన్నెల్ల నిండి
పృథుదీర్ఘనిర్ఘాత భీషణంబగుచుఁ
బ్రథన[5]నిష్ఠురతరప్రారంభ మగుచు
బహురత్న పుంఖశోభాయుతంబగుచు
విహగేంద్రసమజవావి[6]ర్భావ మగుచు
నహిముఖానలకణ వ్యాలోల మగుచు
నహిమాంశుబింబప్రభాభీల మగుచు
మండుచు రుచులతో మహియు నాకసము
నిండుచు నత్యుగ్రనిగ్రహోదగ్ర
గతులమైఁబఱచి రాక్షసలోకనాథు
సుతుఁగిట్టి యందంద సురలు మిన్నందఁ
దనరినయమ్మహోద్దండాస్త్ర మతని
యనుపమ మణికుండలాంచితంబైన
లలితారు[7]ణాక్షతాలంకృతంబైన
తల బొమిడికముతో ధరఁగూలఁద్రోచెఁ
గలుషభావమున లంకానిధానంబుఁ
జలమున నుగ్రుఁడై సాధింపఁగోరి

1.యేపుమీఱంగఁ. 2.గళము. 3. పుచ్చుటకు. 4. రౌద్రాస్త్రంబుఁ. 5.వికాసన విక్రమరస 6.ర్భూత. 7. ణేక్షణాలం.

బలియిచ్చుకొఱకు నై పటులులాయంబు
తల ద్రుంచివైచువిధంబచ్చువడఁగ.
ననిలోనఁబడియున్న యా యింద్రజిత్తుఁ
గనుఁగొని జయలక్ష్మిఁగైకొని దిశలు
గలయంగ[1]నపుడు శంఖంబు పూరించి
విలు గుణధ్వని సేసి వెస లక్ష్మణుండు
నలువొప్ప నురుసింహనాదంబు సేయఁ
జెలువొందె నప్సరస్త్రీల లాస్యములు;
వీనులు సొగయించె విశ్రుతశ్రుతుల
మానైన గంధర్వమధురగానములు.
నంత విభీషణుఁ[2]డంతంత కెచ్చు
సంతోషమున గ్రుచ్చి సౌమిత్రి నెత్తి
యాలింగనము సేసె నాలంబులోన
నా లోన వనచరు[3]లందంద చెలఁగ.
నంతలో హతశేషులగు నిశాచరులు
నెంతయు భీతిల్లి యేపెల్లఁబొలిసి
వనచరుల్ దోలంగ వడి ధృతి దూలి
తనరారుపదహతి ధరణి గంపింపఁ
గలగొని చీకట్లు కన్నులఁగవియఁ
దలలు వీడఁగ నాయుధంబులు వైచి
చెందిన భయమునఁజెడి పాఱి లంకఁ
గొందఱు సొచ్చిరి; కుధరశృంగములఁ
గొందఱెక్కిరి; వార్ధిఁగొందఱు వడిరి
కొందఱు [4]ఘనశైలగుహలలో దూరి.
రనలుండు తీవ్రార్చు లడరంగ వెలిఁగె;
దినకరుండుజ్జ్వలదీప్తిఁజెన్నొందె;
జలధు లేడును నతిస్వచ్ఛంబు లయ్యెఁ;
గలయ దిక్కుల కప్పుకావిరి విఱిసె;
గగనప్రసన్నత గలిగె; నిష్కంప
మగుచు భూతల మొప్పె. నప్పుడెంతయును
బవనసూనుఁడు శతబలియును నలుఁడు
జవశాలి పనసుండు శరభుండు ఋషభుఁ
డతులవిక్రమశాలి యా వాలిసుతుఁడు
నతిబలుండర్కజుఁడా [5]దధిముఖుఁడు
గజుఁడును గవయుండు గంధమాదనుఁడు
విజయులైనట్టి యా ద్వివిదమైందులును
దక్కినవానరోత్తములు నేతెంచి
మ్రొక్కి కీర్తించిరి ముదితాత్ములగుచు.
నప్పుడు లక్ష్మణు నఖిలదేవతలు
నొప్పార నుతియించి యొగిఁబుష్పవృష్టి
గురిసిరి. వానరకోటి పెల్లార్చెఁ;
బరిమళయుత మందపవనంబు వీచె;
నా లక్ష్మణుఁడు విష్ణునంశంబుగాన
యాలంబులోపల నతనిచేఁదెగిన
కపటరాక్షసుఁడును గాయంబు విడిచి
యపరాబ్ధిఁగ్రుంకినయర్కుండువోలె
విష్ణుసాయుజ్యంబు వెలయంగ నందె
నుష్ణాంశుకులుకీర్తులొగి దిశల్ నిండ
సౌమిత్రి యట జయస్తంభంబు నిల్పి
రామునియొద్దకు రయమునఁజనియె
సర్వవానర విభీషణ వాయుజులును
బర్వి యెంతయుఁదన్ను బలిసి యేతేర?

1. విజయ. 2. దతి సంభ్రమమున. 3. లానందమంద 4. దూరిరి గురునికుంజముల-న 5. సుషేణుండు.

వచ్చి రామునిపాదవనరుహంబులకు
నచ్చుగా నెఱఁగిన నప్పు డుప్పొంగి
యలరి కౌఁగిటఁజేర్చి యానందబాష్ప
ములతోడఁ దొడలపై ముదమొప్ప నునిచి
పొరి నంగముల వీరపులక లనంగ
నరగఱుల్ సొరఁబాఱినట్టి బాణముల
[1]మునుకొను నా దుఃఖమున మేఘనాదు
డనిలోనఁగూలిన యా సంతసమున
నతిరయంబున మూర్ఛయంతలోపలనె
ధృతి[2]నూలుకొనఁదోన తెలివియుఁగలిగి
యా వేళ రఘురాముఁడర్కసూనునకు
నా విభీషణునకు ననుజన్ముఁజూపి:
"యా యోధనంబున నలవుమై నింత
సేయునే యీతఁడజేయుఁడై నేఁడు!
బహుదివ్యశస్త్రాస్త్ర[3]పరు నింద్రజిత్తు
నహితభయంకరు ననిలోనఁజంపె.
నటుగాన నాచేత ననిఁజచ్చు నింకఁ
బటు శౌర్యధరుఁడైన పంక్తికంధరుఁడు
నాతని విభవంబు నాతని బలిమి
నాతని సుతునితో నట నేఁడు వొలిసె.
నిఖిలశస్త్రంబుల నిపుణుఁడై మెఱసి
యఖిలరాక్షసులకు నాధారమైన
కొడుకుచావున కెల్ల కోర్కులు విడిచి
కడిమిమై నాతోడఁ గయ్యంబు సేయ
సర్వాయుధో[4]జ్జ్వల[5]సన్నద్ధుఁడగుచు
గర్వించి దుర్వారగతి వచ్చెనేని
చతురంగబలదైత్యసంఘంబుతోడ
వితతాహవక్షోణివిశిఖజాలముల
బలువిడిఁదునుమాడి బలి భూతములకు
నలవడఁగా[6]వింతు నద్దశాననుని."
నని సుషేణునిఁజూచి యా రాముఁడనియెఁ
"దనరునోషధిశైలతటవనంబునను
నురుతరప్రభలతో నొప్పువిశల్య
కరణి వే తెచ్చి లక్ష్మణవిభీషణుల
వానరావళి శరవ్రణవేదనలను
వానరోత్తమ! పాపవలయు నీ."వనిన
నాతఁడు నత్తెఱంగటుసేయ వారు
వీతక్షతాంగులై వెస నుల్లసిల్లి.
రినసూనుపనుపున నెల్ల వానరులు
మనమారఁగైసేసి మహిత తేజమునఁ
జంద్ర దివాకరసదృశు లౌరామ
చంద్రసౌమిత్రుల సరిగొల్వ నపుడు
రామలక్ష్మణులును రవితనూజుండు
యామినీచరపాలుఁడగు విభీషణుఁడు
నుతబలుండనిలసూనుఁడు సుషేణుండు
శతమన్యుమనుమఁడు జాంబవంతుండు
నీలుండు మొదలుగా నిఖిలయూథపులు
బౌలస్త్యులకునెల్లఁబట్టుఁగొమ్మైన
యా వీరవరుని చా వధికసమ్మ[7]దము
గావించి సంపూర్ణకాములై. రిటను

1.మునిఁగినయా. 2.దూ. 3. బలు. 4. త్వర. 5.సహితుండు న. 6. నిత్తు. 7.త.

ఇంద్రజిన్మరణమునకు రావణుఁడు శోకించుట

నంత నా రాక్షసులట లంక కరిగి
యెంతయు శోకంబు లెసగ నవ్వేళ
రావణు లోకవిద్రావణుఁగాంచి:
"దేవ! నీ పుత్త్రుండు దేవేంద్రవైరి
తన బాహుబలమునఁదఱిమి వానరుల
దునుమాడి పెక్కండ్ర దురములోపలను
దివిజు లచ్చెరువంద దివ్యాస్త్రకోటి
నవిరళంబుగఁబేర్చి యంతటఁబోక
బలువిడి లక్ష్మణప్రాణముల్ గలఁగఁ
బలుసాయకంబులఁ బ్రౌఢుఁడై యేసి
యా మేఘనాదుఁడుదగ్రవిక్రముఁడు
సౌమిత్రిచేఁజచ్చె సమరమధ్యమున."
ననవుడు రావణుండధిక శోకమున
మునిఁగి పెద్దయుఁబ్రొద్దు మూర్ఛిల్లి తెలిసి
"హా వంశవర్ధన! హా మహావీర!
హా వితరణధుర్య! హా శూరవర్య!
యా శతమన్యుని నవలీల గెలుచు
నా శౌర్య మెవ్వఁడుదగ్రుఁడై యడఁచె?
బలసూదనాది దిక్పతులు ఖేచరులు
[1]బలమఱి నీవన్నఁబాఱుచుండుదురు;
నీ యుగ్రశక్తికి నిలిచి నిన్నెదిరి
యా యోధనంబున నడఁచెనే నరుఁడు?
చటులకోపంబునఁజండకోదండ
పటుబాణపాణివై బవరంబులోన?
నిలిచిన జముఁడైన నీ కోడునట్టి
బలిమి యెక్కడపోయెఁ బరికింప నేఁడు?
వక్రమై దైవంబు వలను గాకున్న
శక్రారి! నీకంటె జముఁడెక్కు డయ్యె;
నక్కజంబుగ మందరాచలంబైన
వ్రక్కలు సేయు నీ వాఁడి బాణములు;
రణభూమిలో[2]నీవు రామలక్ష్మణులఁ
దృణలీల గెలిచితి తివిఱి పల్మాఱు;
నా మహత్త్వము దూలి హా పుత్త్ర! నీవు
సౌమిత్రిచే నేఁడు సమసితే యకట!
యమరులు మౌనులు నమరారి! నీవు
సమరోర్విఁబడుటకు సంతసించెదరు.
సంహారఘనఘనస్తనిత[3]మైనట్టి
సింహనాదము నీవు సేసిన బెదరు
నిఖిలలోకంబులు; నీ వజేయుఁడవు
నిఖిలనిర్జరులకు; నీ[4]పేర్మి దక్కి
యల్పునిగతిఁగూలి తకట! యా బ్రహ్మ
కల్పనఁదప్పింపగా నేరవైతి?
సచరాచరములైన జగము[5] లీ రేడు
సుచిరవిక్రమ![6] వీరశూన్యమైతోచె.
నందన! నీ లావు నమ్మిననన్ను
బృందారకులు నవ్వఁబెడఁబాయఁదగునె?
చెవులార రాక్షసస్త్రీవిలాపములు
వివిధభంగుల నేఁడు విన నాకు [7]వలసె!
నీ యువరాజ్యంబు నీదు లంకయును
నీ యిష్టబంధుల నీ తల్లి నన్నుఁ

1. బలియురు, పలుమాఱు. 2.మున్ను. 3. మో యనఁగ. 4. వవధ్యుఁడవు – అ. 5. లు నేఁడు. 6. రవి. 7. వశమె!

దనయ! నీ పత్నులఁదనయుల డించి
చనఁజాలితే! యెందుఁజనితి నీ వకట!
నాఁడంతకుని గెల్చినాఁడ వాలమున
నేఁడెట్లు పోయితి నీవు దత్పురికిఁ?
బరలోకకృత్యముల్ భక్తితోఁదనయుఁ
డరయఁదండ్రికిఁజేయు టదియెల్లఁబోయి
యే నీకుఁజేయింప నిటు నేఁడు[1]వలసె
నే నింక నేమందు? నేమి చేయుదును?
రామలక్ష్మణులును రవితనూజుండు
యామినీచరపాలుఁడగు విభీషణుఁడు
భీమవిక్రమలీలఁబెంపొందు కపులు
నా మర్మములు దూర నాటియున్నార;
లట్టి నా హృదయశల్యంబు లో పుత్త్ర!
నెట్టన పెఱుకక[3]నీ వెందుఁజనితి?
నా పాలి జయమయ్యు నా తేజమయ్యు
నా పుణ్యఫలమయ్యు నా భాగ్యమయ్యు
నా పెంపుగతి యయ్యు నా కీర్తియయ్యు
నేపార నో పుత్త్ర! యెంచినవెల్ల
నీవయై యుండుదు; నీ యట్టి కొడుకు
చావును జూచితి; జన్మ మేమిటికి?
నీ కష్టశోకాబ్ధి నెడతెగ [4]కీఁద
నాకు [5]నెయ్యది తేప నలినాప్తతేజ!
నినుఁగొని రాముని నిర్జింతుఁబోర;
నని నమ్మి యుండితి నది[6]యెల్లఁబొలిసె.
నాశలన్నియుఁదీరె; నకట! యే నింక
నీ శోకదావాగ్ని నెరియంగఁజాల."

నని యని శోకించి యందంద పొగిలి
మనసు డిందకయుఁగ్రమ్మఱ మూర్ఛఁబొంది
యున్న దశగ్రీవు నుగ్రప్రభావు
నున్నతాత్ములు మంత్రు లొయ్యనఁదెలుప
బలుశోకరోషముల్ బలిసి కన్బొమలు
పలుమఱు ముడివడ బరవసంబొప్ప
నేచినకిన్కమై నే దిక్కు సూచెఁ
జూచిన దిక్కున స్రుక్కి రాక్షసులు
ఘనభీతిఁబఱవ రాక్షసలోకవిభుఁడు
కనదుగ్రదంతసంఘట్టనరవము
నతిభయంకరవృత్తి నప్పు డా దిశలు
ప్రతిరవంబొనరింపఁ[7]బదిముఖంబులను
గనుఁ[8]గవలందగ్నికణములు దొరుగఁ
దన మంత్రివరుల నందఱఁజూచి పలికె!
"విడువనితపమున వేధ మెప్పించి
పడసితి శస్త్రాస్త్రపంక్తులు పెక్కు;
లెన్నఁడు నపజయంబెఱుఁగ యుద్ధముల;
నెన్నడు నే శోక మెఱుఁగఁజిత్తమున;
నిరుపమస్థితి నొప్పునీలాభ్ర మనఁగఁ
బరమేష్ఠి మెప్పించి పడసినజోడుఁ
గైకొని రథమెక్కి కదలితినేని
నాకనాయకుఁడైన నను గెల్వఁగలఁడె?
నలినసంభవుచేత నాఁడు నేఁగొన్న
విలునమ్ములును మీరు వేగంబె తెండు;
వాఁడిమి మీఱంగ వడిఁగిట్టి కలన
నేఁడు నే గెలుతు నా నృపులును గపుల."

1.గలిగె. 2. దూల; గాఁడ. 3.నేఁడెం. 4.నీఁ. 5. నెవ్వరు. 6.యును. 7. బ్రతిముఖంబునను. 8.గొనలం.

నని పల్కి ప్రళయకాలాగ్నియుఁబోలె
మనమున జాజ్వల్యమానుఁడై మండి
దివ్యవాద్యములతో దిక్కులు మ్రోయ
సవ్యబాహాస్ఫాలనంబు సేయుచును
ననికి నిట్లుగ్రుఁడై యధికరోషంబు
పెనఁగొన మఱియును బేర్చి యిట్లనియె:
"నేఁడు నా తమ్ముల నేఁడు నా సుతుల
నేఁడు నా బంధుల నేఁడు నా భటులఁ
జంపెను సీతకై చనుదెంచి కడిమి
పెంపార రాముఁడభేద్యుఁడై పేర్చి.
యా యింద్రజిత్తు మాయాసీతఁజంపె;
నా యుపాయంబు నిరర్థకంబయ్యె.

రావణుఁడు సీతఁజంపఁబోవుట

నే నింక నిజముగా నిప్పుడ పోయి
జానకిఁదెగటార్చి చలము సాధింతు."
నని హస్తమునఁజంద్రహాసంబుఁబూని
తనరిన పదహతి ధరణి గంపింపఁ
జనుచుండ వృద్ధరాక్షసమంత్రివరులు
దనరార నూహించి తమలోన ననిరి:
"దశరథాత్మజుల నీ దశకంధరుండు
నిశితబాణంబుల నిర్జింపలేఁడె?
కైకొన కీతండు కడిమిమై సకల
లోకపాలుర నాజిలో మున్ను గెలిచె;
నోలి మరుత్తుల నుగ్రాహవమునఁ
దోలెను; నలువలఁదొమ్మండ్ర నొడిచె;
నెనమండ్రువసువుల నే పడఁగించె;
ఘనతతోఁ[1]దొమ్మండ్ర గ్రహముల నణఁచెఁ;
దెగువఁబన్నిద్దఱాదిత్యుల నొంచెఁ;
బగ గెల్చె రుద్రులఁ బదియు నొక్కండ్ర;
నరుదార గంధర్వయక్షరాక్షసుల
నురగుల గరుడుల నుగ్రదానవుల
నతిభీతిఁబొందించె; [2]నారసి చూడ
నితనికి నరులన నెంతటివారు?
తమకించి సతిఁజంపఁదగ[3]దుగా."[4]కనఁగ
సమవర్తిఁబోలె నా సమయంబునందు
లోకభయంకరాలోకుఁడై తివిఱి
నా కీశవైరి జానకిఁజంపఁగదిసె.
నప్పు డప్పాపాత్ము నత్యుగ్రదృష్టి
కప్పుణ్య[5]సతి స్రుక్కి [6]యనదచందమున
నొందినభీతితో నుగ్రగ్రహంబు
ముందఱ నిలిచిన మోదంబు దక్కి
పడియున్న రోహిణిపగిది నమ్ముగ్ధ
పడియుండి రావణుభావంబుఁజూచి:
"యీ దురాత్మునిచేత నిటు చావవలసె.
హా దైవమా!"యని యతిభీతిఁబొంది.
"దురమున నింద్రజిత్తుఁడు సచ్చుటెఱిఁగి
సురవైరి చంప వచ్చుచునున్నవాఁడొ?
కాక యా రామలక్ష్మణుల జయించి
చేకొని ననుఁజంపఁజేరుచున్నాఁడొ?
వీనిచేఁజావనా విధి చెఱఁబెట్టె.
నే నేమి సేయుదు[7]నిటమీఁద నింక.

1.దొమ్మిది 2. నా యోధనమున 3.వు గాద 4.కనుచుఁ- దమలోన మంత్రు లత్తఱిఁ బల్కుచుండ 5. వతి 6. యంతరంగమున 7.నిల.

నక్కటా! దైవంబ! యతిపుణ్యధనులఁ
బెక్కుసంకటములఁబెట్టితే తెచ్చి
రామాభిరాముల రామలక్ష్మణుల
నా మీఁదిపగ"నంచు నలినాయతాక్షి
పలవించి పలవించి భావమధ్యమున
నెలకొన రఘురామునిజమూర్తి నిలిపి
పరవశయై తూలి పడి మూర్ఛవోయె.
ధరణిపైఁబడియున్న ధరణిజఁజూచి
ధరణిజదెస నల్గు దశకంఠుఁజూచి
కరము శోకించి రాక్షసులెల్లఁగలయ
హా హా నినాదంబు లడరించి యప్పు:
"ఓహో! దురంత మీ యుగ్రకృత్యంబు"
వెఱపక తన నీతి విభవంబు మెఱసి
తెఱఁగొప్ప నతని బోధించుచుఁబలికెఁ:
"దాత పులస్త్యుండు; తండ్రి ధర్మైక
నీతిజ్ఞుఁడురుయశోనిధి విశ్రవసుఁడు;
నీవు వేదాగమనిధివి; నీ పెంపు
భావింప కేల దుర్భావుండవైతి?
[1]తగు నుత్తమస్త్రీలఁ దగిలి వధింప
నగణితంబగు దోష; మటుగాన[2]వలవ
దీ కోపమంతయు నెల్లి యుద్ధమునఁ
గైకొని రామలక్ష్మణులపైఁ జూపు."
మని చెప్పి యా చంద్రహాసంబు వుచ్చి
కొని సుపార్శ్వుండు దోడ్కొనివచ్చె మగుడ.

రావణుఁడు మూలబలమును బంపుట

నంత నా దశకంఠుఁడధిక [3]శోకమునఁ
జింతించి విన్నవై చిత్తంబు నందు
మఱపువుట్టని పుత్త్రమర[4]ణ శోకమున
మఱుఁగుచు నాస్థానమంటపంబునకుఁ
జనుదెంచి కొలువుండి చటుల[5]వేగమున
గనలెడు సింగంబుగతి వెచ్చ నూర్చి
చలమును బలమును సమరనైపుణియు
గల సైనికులనెల్లఁ గలయ నీక్షించి
"కపులను రామలక్ష్మణుల మీ రేఁగి
నెపమార నిర్జించి నెఱిఁబగ దీర్చి
రండు; పొం."దనవుడు రభసంబుతోడ
నొండొరుఁ[6]గడవంగ నుద్దండలీల
సామజ ఘోటక స్యందన సుభట
సామగ్రితో యుద్ధసన్నద్ధులగుచు
వజ్రసమానేకవరసాధనములు
వజ్రాంగు లాదిగా వలయువర్మములుఁ
గరమొప్పఁగా భయంకరలీల మేన
ధరియించి మించి యుద్ధతులయి పేర్చి
కరిఘటాఘీంకారఘంటికానేక
తురగోగ్రహేషిత దుందుభి శంఖ
పటహ డమామికా పణవాదివాద్య
పటురభస ధ్వజపటపటాత్కార

1.తగదు. 2. తగదు. 3. రోష. 4. ణాతురమున. 5.కోప. 6. గడచుచు.

రథనేమిశింజనీరావసంకులము
మథితాంబుధిధ్వనిమాడ్కి ఘూర్ణిల్ల
బలుధూళి జలరాశిపట్టు గయ్యంపుఁ
గలను సేయఁగ నేఁగుకరణిఁబెల్లెగయ,
భూకంప మెసగ, నార్పులు నింగిముట్ట
భీకరంబుగ నేచి పెడబొబ్బ లిడుచు
బింకముల్ జంకెనల్ పృథుతరఘోర
హుంకారములును నొండొరులపంతములు
నంకించునెలుఁగులు నార్పులు సెలఁగ,
నంకితమణికుండలానేక హార
కంకణకోటీరకాంతులు నిగుడ,
లంకేశుసైనికుల్ లంక వెల్వడిరి
ఘనసత్త్వములఁబేర్చుకపికులాంభోధిఁ
గనుఁగొని బెగడొందఁగా నుత్సహించి
కడఁకతో నపుడు లంకావారి వెడలు
బడబాగ్నికోటుల భంగి శోభిల్లి.
యప్పుడు కపివీరు లార్పులు నిగుడ
నుప్పొంగి చెలఁగుచు [1]నురువడి నడవఁ
గ్రుంగి దిగ్గజములు కుదికిలఁబడఁగ,
నింగికి లంఘించి నేలకు దాటి
బ్రహ్మాండ మగలంగ బాహువుల్ సఱచి
బ్రహ్మాదిదివిజులు పరికించి చూడఁ,
గాటుకకొండలగతిఁ దనరారు
మేటిదైత్యుల[2]ఁజూచి మిగిలినకడఁక
గొండలుఁదరువులుఁగోటానఁగోట్లు
గండోపలంబులుఁ గడువడిఁ బెఱికి
కొనివచ్చి తాఁకిరి క్రూరులై. యంత,
ననిలోన రఘురాము నస్త్రవైచిత్రిఁ
గనుఁగొను వేడుకఁగమలబాంధవుఁడు
జనుదెంచె ననఁబూర్వశైలాగ్ర మెక్కె.
వననిధి వననిధి వడిఁదాఁకునట్లు
దనుజబలమ్మును దరుచరబలము
నొండొంటిఁదలపడి యుగ్రత మెఱయ,
మెండుగాఁగపిసేన మిగులంగఁజూచి
యరదముల్ వఱపుచు హరులఁదోలుచును
గరుల డీ కొలుపుచుఁగదిసి రాక్షసులు
మునుకొని నొప్పింప, మొక్కలంబు[3]నను
వనచరుల్ గిరులెత్తి వైవంగ నపుడు
వాటుల వ్రేటుల వడి నందు నిందుఁ
బోటుల[4]దాటులఁ బొరి నందు నిందుఁ
గరవాలముల భయంకరవాలములను
గరదండముల గదాఘనదండములను
బరశులఁబరిఘులఁ బట్టిసంబులను
గిరులను దరులను గిరిశృంగములను
దరుచరుల్ వైవంగ దనుజులు వైవ
ధరణిపై శోణితధారలు దొరుగ
వనచరుల్ గొండలు వాలయంత్రములఁ
గొని మీఁద వైవ నా కొండలు నడుమఁ
దుత్తుమురై నేలఁదొరుగఁ జక్రంబు
లెత్తి వ్రేసియు గదలెత్తి మోఁదియును
సరిఁబోరి రొండొరుల్ సలమునఁగిట్టి
సుర లద్భుతంబంది చూడంగ. నపుడు
కరులను హరులను ఘనరథంబులను
సరిఁదోలి కపుల రాక్షసులు నొప్పింప

1.నుడుపథం బవియు, నుడుగణంబెడల. 2.మీఁద మించి యుద్వృత్తి .3.గ. 4.గా,నే.

వనచరేశ్వరుఁడును వాలినందనుఁడు నిక్కడక్కడ సేయునెడఁ బెచ్చు[5]పెరిగి
ననిలజుండును నీలుఁడాదిగాఁగలుగు తురగ రిం[6]ఖోద్ధూతధూళి గప్పుటయుఁ
నగచరప్రముఖులు నధికరోషమున దరుచరాధిపులును దానవాధిపులు
నగపాద[1]పంబులు నలుదెసల్ గురియఁ నరు[7]దైన యా నిబిడాంధకారమునఁ
బరియలై పడియెడు బహురథంబులును గరవాలరోచు[8]లు గందువల్సూప
గర ముగ్రగతిఁగూలు కరి సమూహములు వీరు వారును బోర వెడలిన రక్త
నఱిముఱిఁగెడయు వాహనములు నేల ధారామరీచులు తఱుచుగాఁగవిసి
నొఱగుదానవులు నై యుండగఁ[2]గినిసి బలు రేణువను తమఃపటలంబు నడఁపఁ
రథరథ్యవేగంబు రథికు లగ్గింప జల[9]మెక్కి కయ్యంబు సందడియైనఁ
రథములు వఱపి సారథులు బిట్టార్వ గుంజర రథకూల ఘోటక మకర
రథములు దమ మనోరథములకరణిఁ పుంజధ్వజానేకభూరుహ సుభట
బృథివీతలంబెల్లఁ బెల్లుగా నద్రువఁ కరకాండకల్లోల ఖడ్గపాఠీన
గవిసినఁ గడనొగల్ కరములఁబట్టి కరికరోరగ ఖేట కచ్ఛపనికర
యవలీల దివికెత్తి యవనిపై వ్రేసి వికలభూషారత్న విసరవికీర్ణ
తురగముల్ దోలినఁదొలఁగక కపులు శకలసైకత కేశజాల శైవాల
తురగంబుతో నెత్తి తురగంబు వ్రేసి జనితచామరఫేనచయ రక్తనదులు
కరుల డీ కొలిపినఁ గరులపైఁగవిసి వనచరుల్ దనుజులు వడి దాటి దాటి
కరిఁగరిఁ దాటించి గములకు నుఱికి తాఁకుదు; రాలోనఁదరుచరుల్[10]గినిసి
డా కాల నొక్కని డాకేల నొకని వీఁకఁ గోలెమ్ములు విఱుగ[11] నొక్కియును
[3]నీ కాల నొక్కని నీ చేత నొకనిఁ మోఁకాల మోఁచేత ముష్టి నందంద
గుదిచి రాఁదిగిచియుఁగూలఁదన్నియును తాఁకించి పడఁ[12]ద్రోసి తలలు ద్రొక్కియును,
నదరంట నేసియు నంటఁద్రొక్కియును బొట్టలు సీఱియుఁ బోనీక పట్టి
నదిమి నొంచియు వీఁక నదర వ్రేసియును చట్టలు వాపియుఁజదియ వ్రేసియును,
నదలించి దివికెత్తి యవని వైచియును గఱచియు విఱిచియుఁగడకాళ్లు వట్టి
బెక్కువిధంబుల [4]ఁబెనఁచి రాక్షసుల జిఱజిఱ[13]ఁద్రిప్పియుఁజిదియవైచియును,

---

1.పముల వానలు వెసఁ. 2. గదిసి. 3. నా కాల... నాకేల. 4. బెరసి. 5.రేఁగి. 6.ఖాదుల. 7. దారఁగా. 8.లు గగనంబుఁబర్వ, లగ్గలముగా బెరయ, లుకలకలం బెసగ. 9. మరి. 10. గవి(ది) సి. 11.ఁద్రొక్కి. 12. దీ.. 13. నీడ్చి.

బలువిడిఁదలలొగిఁబట్టి వెంద్రుకలు
పెళపెళమనఁ[1]బెల్చఁబెఱికి వైచియును,
నిరుచేతులందును నిరువురఁబట్టి
పొరిఁబొరిఁదాఁకించి పొళ్లుసేసియును,
నెఱసి రంధ్రంబుల నెత్తురుల్ వెడల
నుఱువడిఁబడఁద్రోసి యురములు[3]సఱచి
నఖరదంతంబుల నాసికా కర్ణ
ముఖఫాల[4]పట్టికల్ ముసరి త్రెంచియును,
నొప్పించియును గపుల్ నూర్వు[5]రొక్కొకని,
నుప్పొంగి [6]యొక్కొకండొనర నూర్వురను
బట్టి చంపియుఁజలపట్టి దానవుల
నట్టిట్టు వోనీక యవనిపైఁగూల్చి
చిందఱవందఱ సేయంగ, నప్పు
డందఱు వెసఁజూచి యధికరోషమున
ధరణి గంపింప దిక్తటములు వగుల
శరధులు గలఁగ ముజ్జగములు బెగడ
దారుణాకారులై తద్దయుఁబేర్చి
భేరీమృదంగ గంభీరవాద్యములు
చెలఁగించి యక్కపిసేనపైఁగవిసి
బలసూదనాది దిక్పతులు భీతిల్ల
వికృతమస్తకములు వికృతహస్తములు
వికృతప్రకోష్ఠముల్ వికృతోష్ఠములును
వికృతనఖంబులు వికృతముఖములు
వికృతగాత్రంబులు వికృతనేత్రములు
వికృతహాసంబులు వికృతనాసములు
వికృతవక్షంబులు వికృతకక్షములు
వికృతవర్ణంబుల వికృతకర్ణములు
వికృతపాదంబులు వికృతనాదములుఁ
గల సైనికులు లయకాలాభ్రపంక్తి
బలువిడి విడివడి పఱతెంచుపగిదిఁ
బరిఘ గదా చక్ర పట్టిస ప్రాస
పరశు తోమర భిండిపాల త్రిశూల
కరపత్ర కుంత ముద్గర యష్టి [7]కణయ
కరవాల ఖేటక క్రక[8]చాసినాగ
ముఖ శిలీముఖ చాప ముసలాయుధాది
నిఖిలసాధనములు నెఱయంగఁబూని
నఱకియు నడిచియు నలియమోఁదియును
నుఱువడిఁజిమ్మియు నొనరఁగ్రుమ్మియును
వ్రేసియుఁబొడిచియు వీఁక వైచియును
నేసియుఁ[9]గొట్టియు నీ రీతిఁగపుల
నొప్పింప నెంతయు నొచ్చి భీతిల్లి
యప్పుడు తరుగిరు లవనిపై వైచి:
"మనకేల యుద్ధంబు? మనకేల చలము?
నినకులేశ్వరుఁడేల? యిన[10]సూనుఁడేల?
యడవిలోఁగాయపండాకులు నమలి
కడుపు[11]సాఁకుచునుండఁగానక వచ్చి
మదిమది నిచ్చట మడియంగ నేల?
పదపదం." దని కపిపతులు రాఘవుల
విడిచి, ధైర్యంబులు విడిచి రాక్షసులు
విడువక చలమున వెనువెంటఁదఱుమ

1.బేర్చి పె. 2. దాఁకి. 3.చదిపి. 4. గళములు. 5.రొక్కరుని. 6. యొక్కరుం 7. పరశు. 8. చనారాచ. 9. గోసియు, జంపియు. 10. సుతుఁ. 11. ఁబోసుక యుండఁ.

హనుమదాదులు యుద్ధమునకు వానరులఁ బ్రోత్సహించుట

సేతువు దిక్కుకై చెడి పాఱునపుడు
వాతూల[1]సుత నీల వాలినందనులు
కని సేతు వటుదాటి గ్రక్కున నెందుఁ
జనకుండ మరలింపఁజనుదెంచి భీతి
వనచరుల్ తన వెన్క వచ్చి చొచ్చుటయు
గనుఁగొని రాముండు కపివరుల్ సెలఁగ
దనుజుల మనములు తల్లడంబంద
ధను వందుకొని గుణధ్వని సేసి[2]యార్చి
కరలాఘవము చిత్రగతులొప్ప మెఱయు[3]
శరములు[4]వఱప నిశాచరుల్ [5]బెగడి
తెరువులు గానక తిరుగుడు వడుచుఁ
దెరలియు మరలియుఁదీవ్రకోపమున
ధరణీశుఁగాన రా ధరణీశుఁడేయు
శరముల తఱచున సమరాంగణమున.
రవికులతిలకుండు రభసంబుతోడ
వివిధభంగులఁదన విలువిద్య మెఱసి
యేసినశరము లనేకంబు లగుచుఁ
గాసి సేయుచుఁదాఁకఁగా దైత్యవరులు
నడుములు దెగియు నెన్నడిమికిఁ దొడలు
గడికండలయ్యు వక్షములు వ్రస్సియును
వదనముల్ [6]గాఁడియు వర్ణముల్ సెదరి
పదములు దునియలై బాహువుల్ విఱిగి
గళములు దునిసియుఁగరములు దెగియు
దలలవిసియుఁ దనుత్రాణముల్ దాఁకి
శరములు మెయి నుచ్చిచనఁగ నెత్తురులుఁ
దొరుగ నంగములఁదుత్తునియలై. రపుడు
కెడయు రాక్షసులు బెగ్గిలెడు రాక్షసులు
బుడమిపై మూర్ఛలఁబొందు రాక్షసులు
నొగులు రాక్షసులును నోరులు దెఱచి
దిగులొందు రాక్షసుల్ ధీరత సడలి
వారణంబులవారు వాజులవారుఁ
దేరులవారునై తిరుగుడు వడఁగ:
"నదె రాఘవుండేసె; నదె రాముఁడేసె;
నదె డాసె; నదె[7]డాసె, నదెయిదె."యనుచు
వీక్షింపరా[8]కతివేగంబు మెఱసి
రాక్షసబలములు రయమునఁ[9]బఱవ
నంత[10]లోనన రాఘవావనీనాథుఁ
డెంతయు ఘనరోషమెసగ వెండియును
సమ్మోహనాస్త్రంబు సంధించి[11]పఱపఁ
దమ్ముఁ దామెఱుఁగక దానవుల్ బ్రమసి
దానవుండీతండు, తరుచరుండితఁడు
దా నని తెలియక దనుజుండు దనుజుఁ
గని తాఁకునప్పుడు[12]గాంధర్వ శరము
ఘనమహత్త్వమున రాక్షసులకుఁజూడ
నొక్కొక్కనికి రాముఁడొక్కఁడే యగుచు
నొక్కొక్కనికి రాములొగిఁబదుండ్రగుచు

1. సుతుఁడల వాలినందనుఁడు– గ. 2. డాసి. 3. బరగఁబ్రత్యాలీఢపాదుఁడై నిలిచి – వారణంబులమీఁద వాజులమీఁదను దీవ్రంబుగాఁగ (లైన)– శరములు... 4. గురియ. 5. బెదరి. 6. వాఁడి భావంబులు. 7. యేసె. 8. నట్టి. 9. బఱచె. 10. ఁబోవక. 11. యేయఁ. 12. గంధర్వ.

నొక్కొక్కనికి రాము లొగి నూర్వురగుచు
నొక్కొక్కనికి రాము లొగి వేవురగుచు
నొక్కొక్కనికి రాము లొగి లక్షయగుచు
నొక్కొక్కనికి రాము లొగిఁగోటియగుచు
శతకోటి యర్బుద సంఖ్యలు గడచి
యతులితంబైన యయ్యాజిరంగమున
మఱి[1]సర్వమును రామమయమయ్యె.నపుడు
గిఱికొనియుండ నీ క్రియ నల్కతోడ
వడినేయు నప్పుడు వారక గుడుసు
పడియున్న రఘురాము పసిఁడివిల్ సూచి
"సమరసమాభీలచక్రి యుగ్రతను
నముచిపై నేసిన నాఁటి చక్రంబొ!
కిరణజాలంబుల గిఱికొన్న భాను
పరివేషచక్రమో పరికింప!" ననుచుఁ
దమ మనంబుల నెంచి దైత్యు లయ్యంప
గముల[2]కు నిలువక కలగొని పర్వ
నమరారిసేనలో నప్పు[3]డొక్కొక్క
నిముసంబులోపల నెత్తురువాన
[4]నానినహరులు పద్నాలుగువేలు
నేనుఁగు లొక పదునెనిమిదివేలు
లక్ష తేరులు రెండులక్షలు వీర
రాక్షస వీరులు రణభూమిఁగెడయ;
శరము లరంబులై చాపంబు నేమి
కరణియై గుణరవక్వణితంబు మెఱసి
కిరణ స్ఫులింగముల్ గిఱికొన్న రాము
కరచాప చక్రంబు కాలచక్రంబు
గతి నుల్లసిల్లంగఁగనుఁగొని పెలుచ
హతశేష దైతేయు లతిభీతిఁబొంది
కడుఘోరమైన సంగరభూమి విడిచి
వడి లంకఁజొచ్చిరి వనచరులార్వఁ.
గాలాంతమునఁగాలకంధరుండలుకఁ
గేలి సల్పిన నాఁటి క్రియ నుండె రణము.
వలనైన యట్టి రావణుమూలబలముఁ
జలమున రఘుపతి సమయించునపుడు
పది[5]వేల కరులు నిర్వదివేలహరులుఁ
బది[6]పదు లరదముల్ పద్మంబు బలము
నాలంబులోపల నతిదారుణముగఁ
గూలిన నొక యట్ట గునియుచు నాడు;
నట్టలు కో[7]టాడ నద్దివి కెగసి
బెట్టుగా నొక తల పెడబొబ్బ వెట్టు;
నట్టివి కో[8]టాడ నా రామువింటఁ
గట్టిన యొకగంట ఖణిలని మ్రోయు;
మరగంటలును నాదు మాన కీ రేడు
మొరసె నవ్విభుచాపమున[9]ఁబలుమాఱు.
భావింప రాకుండఁబదునేడు గడియ
లా వీరవరుని బాణాసనవిద్యఁ
గిన్నర గంధర్వ ఖేచర యక్ష
పన్నగామరవరుల్ ప్రణుతించి రెలమి.
నా రామచంద్రుండు నప్పు డింపలర
శూరపుంగవుఁడైన సుగ్రీవుఁజూచి:

1.సమస్తము. 2.మెఱుంగులు గనుఁగొని. 3.డు గురిసె. 4. నానవాజులు పదునాలుగు.....
5.కోట్లకరులును...బదికోట్ల.... బదికోట్ల రథములుఁబ. 6. నూఱు. 7,8. టైన. 9. నరజాము.

"జగదేకభయద మీ సమ్మోహనాస్త్ర;
మొగిఁ బ్రయోగింపంగ నుపసంహరింప
నేనొండె[1]ఁదక్కిన నీశ్వరుండొండెఁ
గాని నేర్పరు లొరుల్ గారు లోకములఁ.
గౌశికుండిచ్చిన ఘన శస్త్రమహిమ
కౌశికాదులకైనఁ గన నశక్యంబు."
అనిన విభీషణుండా రాముఁజూచి
వినయసంభ్రమములు వెలయ నిట్లనియె:
"దేవ! యీ బలములు దేవేంద్రుఁడాది
దేవతలకునైనఁ దెరల వెన్నఁడును.
బౌలస్త్యునకు మూలబల; మిది నేల
పాలయ్యె;నిఁకఁగూలుఁబంక్తికంధరుండు.
తలకొని నీ పెంపుఁదలఁపవు గాక!
తలఁచి [2]చూచిన నీకుఁదరమె యెవ్వరును?"
నని విభీషణుఁడాడినట్టి వాక్యములు
విని యప్పు డా రామవిభుఁడాత్మ నలరె.

రాక్షసస్త్రీలు రావణుని నిందించుట

నంత నక్కడ దానవాంగనలెల్ల
నంతంతఁ బెనుమూఁకలై లంకలోనఁ
బొరిఁబొరి శోకాగ్నిఁబొగులుచుఁబలికి:
"రరయ జగన్నింద్యమగు చరిత్రంబుఁ
బ్రాయిఁడి మోమును బలితరోమంబు
నై యున్న శిరము నత్యాయతోదరము
వికృతవేషంబును వికృతయౌవనముఁ
గ్రకచోగ్రదంష్ట్రలుఁగలుగుశూర్పణఖ
సకలగుణోజ్జ్వలు సత్త్వసంపన్ను
సుకుమారు నురుతేజు సుముఖు నా రాముఁ
గందర్పసురుచిరాకారుఁగామించె.
నందని[3]పంటికి నఱు సాఁపఁదగునె?
యీ లంకలోఁగల యెల్ల రాక్షసులుఁ
గాలగోచరులైన కారణంబునను
భానువంశజు[4]నకుఁబంక్తికంఠునకు
నా నిశాచరి సేసె నధికవైరంబు.
తగవు చింతింపక దాని మాటలకుఁ
బగగొని తెచ్చె నీ పంక్తికంధరుఁడు.
తన చావునకె కాదు, ధరణీశు దేవిఁ
గొనివచ్చె రాక్షసకులమెల్లఁ జెఱుప.
నింతట సిద్ధించెనే సీత దనకు?
నింత తెంపునకుఁదా నితఁడేల [5]తొడఁగె?
మారీచు నొక కోల మడియించె;దండ
కారణ్యమునఁజంపెఁ[6]గనలి విరాధు;
నిది యెఱింగియు రాము నెఱుఁగలేఁడయ్యె
మదిలోన గర్వించి మన రావణుండు.
అనలసమానంబులగు సాయకముల
జననాయకుఁడు జనస్థానంబునందుఁ
బదునాల్గువేవురఁబరిమార్చి రోష
మొదవంగ నేచి యత్యుగ్రబాణములఁ
ద్రిశిరు దూషణు ఖరుఁదృణలీలఁజంపె;
దశకంఠుఁడదియును దలపోయఁడయ్యె.

1.యస్త్రజ్ఞుఁడీశ్వ. 2.న నెదిరింపఁ దరమె యెవ్వరికి? 3.పండుకు, పండ్లకు, నాసింప.
4. లచేఁ. 5.తొడరె. 6.గపటి.

రుధిరాశనుని నతిక్రూర[1]విక్రముని
నధి[2]కయోజనబాహు నా కబం[3]ధకునిఁ
గ్రౌంచవనంబునఁగడ తేర్చి పుచ్చి
రంచితవిక్రములైన దాశరథు.
లిట్టిరాక్షసుల[4]చా వెఱిఁగియుఁదొడరె
నట్టిరాముని గెల్వ; నలవియే తనకు?
జగతీశుఁడగు రామచంద్రుతోఁబోర
మగఁటిమి గలిగెనే మన రావణునకు?
నవలీల వాలి నొక్కమ్మునఁగూల్చి
రవిజుఁగిష్కింధకు రాజుఁగావించెఁ!
గరిసహస్రములు నగ్గలము లౌ పెక్కు
తురగలక్షలు రథస్తోమకోటులును
గణనకు మిక్కిలి కాలుబలంబు
నణుమాత్రముగఁజంపె నాజిరంగమున;
నధికపరాక్రము నా కుంభకర్ణు
వధియించె నెక్కటి వసుధేశ్వరుండు.
నట్టి పరాక్రమంబదియెల్లఁగనియు
"నిట్టివాఁ'డని రాము నెఱుఁగలేఁడయ్యె.
నా మేటి నతికాయు నా యింద్రజిత్తు
సౌమిత్రి యొక్కఁడె సమయించె నాజి.
నింకనైనను రాము నిట శరణనఁడు.
లంక[5]నింటింట విలాపముల్ వుట్టెఁ.
"దమబంధు లీల్గిరి; తమ మగల్ దెగిరి;
తమ సుతుల్ మృతులైరి; తమ సహోదరులు
హతులైరి రణభూమి."నని యెల్లవారు
నతిశోకమునఁబొంది యడలుచున్నారు

దుర్మతియును[6] నీతిదూరుండుఁగ్రూర
కర్ముండునై నాఁడు కపటరూపమున
సీత నీ పురికిఁదెచ్చిననాఁటనుండి
తోతెంచుచున్నవి దుర్నిమిత్తములు.
దశకంఠుఁడింక నీ దశరథసుతుని
విశిఖాగ్నిఁగూలుట [7]వేగంబె నిక్క
[8]మక్కటా! [9]నీతిజ్ఞుఁడగు విభీషణుఁడు
పెక్కు భంగులఁజెప్పెఁబ్రియముతో బుద్ధి
నతఁడు సెప్పిన బుద్ధులన్నియు నాఁడు
హితవుగాఁగైకొన్న నీ లంక చెడునె?
కులశైలవృక్షముల్ కులిశఘాతమున
నలుకమైఁదునుమాడు నా పురందరుఁడొ?
మధుకైటభాదుల మర్దించినట్టి
యధికుఁడా విష్ణుఁడో, యదయుఁడంతకుఁడొ?
ప్రళయకాలమునాఁటి ఫాలలోచనుఁడొ
యిల రాముఁడై పుట్టి యిట చంపఁదొడఁగె!
దశరథతనయుండు దర్పంబు మెఱసి
దశకంఠు ననిలోనఁదగఁజంపునపుడు
ఘనులగు సురలైన గంధర్వులైన
మునులైన వీనికి మును వరంబిచ్చు
వనజసంభవుఁడు శర్వాణీశుఁడైన
వినుఁడు రాక్షసులైన విడిపింప[10]ఁగలరె?
వరమిచ్చు నప్పు డా వనజసంభవుఁడు
నరులచే[11] దెగకుండ నాఁడీఁడుగాన
పరికింపఁగా [12]నిజ[13]బంధులతోడ
ధరణీశుచేఁ జచ్చు దశకంధరుండు.

1.వరనుని. 2.కు. 3.ధునిని .4. చే టె. 5. యిం. 6. గులద్రోహుండుఁ. 7. వెలయసిద్ధంబు 8. అక్కజంబగు ప్రేమ నా విభీ. 9.నీత. 10. లేరు. 11. జా, బడ. 12.సర్వ. 13.బలము.

యిది నిజం; బెట్లన్న: నింద్రాదిసురల
మది దయలేక పల్మాఱు నొప్పింప
నీ రావణునిచేత నెంతయు నొచ్చి
నీరజాసనుఁగాంచి నిఖిలదేవతలు
నభయంబు వేఁడిన నా చతుర్ముఖుఁడు
శుభ[1]తరస్థితి వారిఁజూచి యిట్లనియె:
"నే బాధలును జెంద విటమీఁద మీకు;
మీ బుద్ధి వర్తించి మీరుండుఁడెలమి."
నని వారుఁదాను మహాదేవు కడకుఁ
జని ప్రస్తుతింపఁ బ్రసన్నుఁడై శివుఁడుఁ
గమలాసనాదులఁగరుణ వీక్షించి
"యమరరక్షార్థమై యఖిలరాక్షసుల
సమరంబులోపలఁ జంపించుకొఱకు
నమర నిందిర వుట్టు నా సతీమణికిఁ
బతి యయి ప్రజల నాపద లొందకుండ
సతతంబుఁగావ దుర్జనుల రాక్షసులఁ
జంపంగ విష్ణుండు జన్మించుఁబుడమి
నింపార."నని యానతిచ్చె. రాముండె
యరయంగ నా విష్ణుఁ; డా మహీజాత
పరికింప నిందిర; భావంబులోనఁ
దలపోయ శివుమాట దప్పదు; గాన
మలఁగనిశోకంబు మనకుఁబాటిల్లె;
మనకు దిక్కెవ్వరు? మన రావణుండు
మననేరఁ; డిఁక నేఁడు మఱుఁగంగ నేల?
మనకందఱకు దిక్కు మన విభీషణుఁడు
చని రామచంద్రుని శరణంబు సొచ్చె."

రావణుని ద్వితీయ యుద్ధము

నని పెక్కు భంగుల నసురకామినులు
[2]పనవుచుండఁగ విని పంక్తికంధరుఁడు
చింతాసమాకులచిత్తుఁడై యపుడు
వంత నొందుచుఁగొంతవడి యూరకుండి
చండకాలవ్యాళ సమలీల దోప
నిండుకోపంబున నిట్టూర్పు వుచ్చి
యవుడులు దీటుచు నందంద కన్నుఁ
గవల నిప్పులు రాలఁగా నుగ్రుఁడగుచు
నురువడి నల్గి యుద్ధోన్మత్తు మత్తు
సొరిది విరూపాక్షుఁజూచి:"మీ రెలమి
దందడి సింహనాదములుఁదూర్యములు
నందంద మ్రోయఁగా ననికి నే తేరుఁ"
డని పల్కి భయమున నా నిశాచరులు
విని యూరకున్న నా విధము వీక్షించి:
'యాలంబునకు వేగ యత్నంబు సేయుఁ
డేల యుత్సాహంబు లిటు[3]దక్కియుండ?"
ననిన వారరిగి పుణ్యాహకర్మంబు
లొనరించి సన్నాహ మొప్ప నేతెంచి
యా రాక్షసేంద్రున[4]కవనతులైన
యా రాక్షసులఁజూచి యతఁ[5]డిట్లు పలికె:

1. కర, కరంబుగఁ జూచి సురలకిట్ల. 2. అనయంబు దుఃఖింప నంత రావణుఁడు – తన సైనికుల చావు దనుజులచేత –విని విస్మయం బంది వేదనఁబొంది – చింతా... 3. మాని. 4.కట. 5.డల్కఁబ.

"నానాఁటి కిబ్భంగి నా బలంబెల్ల
హీన[1]మయ్యెను[2]భృత్యులెల్లఁజచ్చుటయు
నమరేంద్రవిక్రముఁడైన యా ఖరుఁడు
నమితబలోదగ్రుఁడగు నింద్రజిత్తు
నా కుంభకర్ణుండు నా ప్రహస్తుండు
నా కుంభుఁడును శూరుఁడగు నికుంభుండు
భీమవిక్రమవిజృంభితుఁడతికాయుఁ
డా మహాకాయుండు నమ్మహోదరుఁడు
నా సురాంతకుఁడును నా నరాంతకుఁడు
భాసురయశుఁడకంపనుఁడుఁగంపనుఁడు
నాకాధిపతినైన నని నోర్చువారు
నాకునై పొలిసిరి; నా గర్వ మడఁగె.
నటుగాన శత్రుల నందఱఁదునిమి
పటుపరాక్రమమునఁబగ నీఁగువాఁడ.
మీఱి నా శరములు మిన్ను[3]లు ముట్ట
నేఱులు జలధులు నెఱుఁగరాకుండ
నఖిలంబుఁగప్పుచు నచ్చెరువార
నిఖిలవానరులను నేఁడు నిర్జింతు.
నేపున నల్క నే నేయుబాణమ్ము
లా పుంఖముగఁగాఁడి యగచరాస్యములు
నాళముల్ [4]గలిగిన నవపంకజములఁ
బోలంగ నేఁ డాజిభూమిఁగైసేతు.
"మగలుఁదనూజులు [5]మఱిసహోదరులుఁ
దెగి రింక నెవ్వరు దిక్కు?మా'కనుచు
లంకాపురస్త్రీలు లలిఁదూలి[6]సోలి
యింక[7] నీ శోకాబ్ధి [8]నెట్లు మున్గెదరు?
మార్తురఁబొలియించి మఱి పురజనుల
యార్తిఁబాపుదు; శోక మడఁచెదఁగడఁగి;
నేఁడాజిఁబ్రతిపక్షనికరసైన్యముల
వాఁడిబాణంబుల వడిఁద్రుంచివైచి
కరమొప్ప ఫేరవకంకగృధ్రములుఁ
బొరిఁబిశాచప్రేతభూతజాలములుఁ
[9]దనివోవ మాంసరక్తంబులఁదృప్తి
యొనరింతు."ననుచు యుద్ధోన్మత్తు మత్తు
నక్షీణబల విరూపాక్షు నీక్షించి:
"యీ క్షణంబున మీరు నెల్లరాక్షసులు
ననికి నేతెందు; నా కరదంబుఁదేరఁ
బనుపుఁడు; నేఁడు నా పటుసాయకము[10]లు
ఘనులైన రామలక్ష్మణులప్రాణములు
గొని వారి రుధిరముల్ గ్రోలఁ[11]గోరెడిని.
శతసంఖ్య లొక్కొక్కసాయకంబునను
మృతినొందఁగపికోటిమీఁద నేసెదను.
ననికి బలాధ్యక్షులగువారిఁజూచి
కొనిరండు సేనలఁగూర్చుక వేగ."
నన వారు పిలిపింప నఖిలరాక్షసులు
వినువీథి యద్రువంగ వీఁక నార్చుచును
గరవాల చక్ర భీకర భిండిపాల
పరశు శూల ప్రాసపట్టి[12]స గదలు
ముసలంబులును గాఢముద్గరంబులును
నెసగెడు శక్తులనేక విచిత్ర

1. మై యుండెడి నిదిగాక మఱియు. 2. బుత్రు. 3. ను దిశలు- నే . 4.వగిలిన, దెగినట్టి. 5.మా .6. తూ. 7. ని 8. నెట్టు లీఁదెదరు. 9. దనరార 10.ల. 11. జేసెదను. 12. సంబులును.

వివిధాయుధంబులు వెలుఁగ నేతెంచి
రవిరళోత్సాహంబు లడరంగ నంత.
దనుజులు నానాస్త్రతతులతోఁగూడ
దినకరప్రభగల తేరుఁదెచ్చుటయు
రమణీయరత్నాంశురాజి విరాజి
తములైన కర్ణావతంసంబు లమరఁ,
బదికంఠముల రత్నపదకముల్ గ్రాలఁ,
బదిముఖంబుల వింతపంతముల్[1]దనర,
మహనీయకేయూరమణికంకణాది
బహుభూషణాంకిత బాహుదండముల
శర శరాసన ఖడ్గ చక్రాసి పరశు
పరిఘాది సాధనప్రకరముల్ మెఱయ,
'దివిజారి చెఱఁబెట్టె దినకరు నొకని;
దివినొక్క దినమణి దిరుగుచున్నాఁడు;
తలఁపఁదక్కిన భానుదశకమో!'యనఁగఁ
దలకొని కోటీరదశకంబు వెలుఁగ
నంత నా దశకంఠుఁ డా రథంబెక్కి
దంతి రథాశ్వపదాతులు నడవఁ
బటుతర నిస్సాణభాంకార వీర
భటసింహనాదాది బహునినాదముల
విలయకాలా భీలవేళ ఘూర్ణిల్లు
జలరాశితో లంక సరిపోలుచుండె.
నవిరళ[2]వందిజనావళివినుత
రవ[3]ముతోడుత నుత్తరద్వార[4]మునను
బలు[5]వడి వెలువడి పౌలస్త్యముఖ్యుఁ
డలుక యుద్ధోన్మత్తు నా విరూపాక్షు
మత్తుని వీక్షించి మహి వ్రయ్యవార
నొత్తిలి యార్చుచు నోలి నా లంక
వెడలంగ రవిదీప్తి వెలవెలఁబాఱె;
నడరి దిక్కులు నిండె నంధకారంబు;
ధరణి గంపించె; రథంబులు విఱిగెఁ;
దురగంబు లొఱగె; నెత్తురువాన గురిసెఁ.
గడుఁగీడు శకునముల్ గానంగఁబడిన
గడిమి డింపక దశకంధరుం డడరె.
లంకేశు నానాబలంబులఁజూచి
పంకజగర్భాండభాండముల్ వగుల
నిగుడు నార్పులతోడ నిఖిలవానరులు
నొగి వీఁకతోఁదాఁకి రుగ్రదానవులఁ;
గలుషించి యాలోనఁ గపిసేనఁ[6]గిట్టి
బలములు నెఱయంగఁబంతముల్ మెఱయఁ
గఱకురాక్షసులు [7]నుగ్రముగ నేయుదురు
నెఱకులు[8]దూరంగ నిశితబాణముల;
ముసల తోమర శక్తి ముద్గర చక్ర
విసరముల్ వైతురు వీఁకఁబెల్లేచి;
యంకుశ కుంత శూలాదులఁబొడుతు;
రంకించి వ్రేయుదు రాభీలగదల;
నడిదముల్ జళిపించి యలుక నంగములు
కడికండలుగఁజేసి కడిమిఁజూపుదురు.
కపులును గుపితులై కడిమి వాటించి
విపులశైలంబుల వృక్షజాలములఁ
బద దంత నఖ వాల పాశహస్తముల
నదయులై యా రాక్షసావలినెల్ల

1.మెఱయ. 2. పంచమహావాద్యతతుల. 3.ళి. 4. మపుడు. 5. విది. 6.జొచ్చి. 7. నా కపుల. 8. దూలంగ.

శిరములు నరములుఁజేతులు మూతు
లురములు బాహువు లోష్ఠకంఠములుఁ
ద్రెంచియు నొంచియుఁదీవ్రవైఖరులఁ
జించియు వంచియుఁజిదిమియు నదిమి
తరమిడి యిబ్భంగి దనుజులనొం[1]పఁ
దరుచరావళిఁజూచి దనుజేశుఁడపుడు
దారుణాకృతి వత్సదంతాశ్వకర్ణ
నారాచభల్లాదినానాస్త్ర సమితి
నగచర రుధిరంబు లవనిపైఁదొరుగ
నిగుడించి యొక్కొక్క నిశితబాణమునఁ
గపిపంచకంబును గపిసప్తకంబుఁ
గపినవకంబును గదనరంగమున
గుదిగ్రుచ్చినట్లుండఁగూల నేసియును,
వదలక తరుచరుల్ వైచు శైలములు
ఘనతరుల్ శకలముల్గాఁజేసి మఱియుఁ
గనలి యే నమ్ముల గంధమాదనుని,
బదునెన్మిదింటను బనసుని, మఱియుఁ
బదియింట నీలు, నేఁబదియింట నలుని
ద్వివిదు నాఱింటను, వినతు నేడింటఁ,
బవననందనుని డెబ్బదిట, గవాక్షు
నైదునైదుల; మైందు నైదిటఁ, గుముదు
నైదింట, గోముఖు నైదింట, ఋషభు
నేడింట, గజునిఁబదేడింట, శరభు
నేడింట, గవయుని నేడింట, రంభుఁ
దరిమి యొక్కుమ్మడిఁదారునిఁగ్రధనుఁ
జెరిమూఁట, సాయకాశీతి నంగదునిఁ,
దక్కిన వనచరతతి నేలఁగూలఁ
బెక్కుబాణంబులఁబేర్చి యుగ్రతను
వెసనేసి [2]మగఁటిమి వీఁకతో మెఱయ:
నసురేశు మునుమున నందంద కపులు
నడుములు నిశితబాణంబుల విఱిగి
పడువారు, [3]నేలను బడి తూలువారు,
నురములు వ్రయ్యలై యొగిఁగూలువారు
జరణముల్ దునియలై సరి మ్రగ్గువారుఁ
జేతులు దెగువారు, శిరములు వగిలి
భూతలంబునఁబడి పొరలెడువారు,
గళము లూరులును జంఘలుఁద్రెవ్వనొచ్చి
బలువిడి మూల్గుచుఁబడి పొరల్వారు,
నంగంబు లివి యవి యని యెంచరాక
సంగరాంగణమునఁజదిసినవారు,
బాణముల్ దాఁకినఁబఱచుచు నడుమఁ
బ్రాణముల్ వోయి యుర్వరఁబడువారు,
నయ్యుండి. రప్పుడయ్యసురేశుఁజూచి
చయ్యన రణమున సైరింపలేక
వానరుల్ వాఱిరి వసుధ గంపింప.
దానవేంద్రుండును దగిలి వెన్వెంట
బలువడి నేతేరఁ:"బాఱ నేమిటికి?
నిలునిలుఁ."డని పల్కి నిలువక పాఱు
సేనలఁగావ సుషేణునిఁ[4]బంచి
భానుసూనుఁడు వృక్షపాణియై [5]నడచెఁ.
దరు[6]శైలహస్తులై తరుచరపతులు
నిరుగెలంకుల వెన్క [7]నేపు దీపించి

1. చు- త. 2. యును మఱి. 3.నిలలేక పడి 4. బెట్టి . 5. నిలిచె. 6. శిలా. 7. నినసూతి (ను)ఁగదిసి.

నడవ నాతఁడు సింహనాదంబు సేసి
తొడరి కాలాగ్ని రుద్రునివిధంబునను
వృక్షతాడనముల వెసఁజంపి చంపి
వృక్షశిలాఘోరవృష్టి నందంద
రాక్షససేనపై రయమునఁ[1]గురియ
రాక్షసవరులు శిరంబులు వగిలి
కులిశోగ్రహతి భగ్నకూటంబు లైన
కులశైలములభంగిఁగూలిరి. మఱియు

సుగ్రీవునిచే విరూపాక్షాదులు మడియుట

రవినందనుఁడు క్రోధరక్తాక్షుఁడగుచు
నవనిధరాభీలహస్తుఁడై నడవ;
నంత విరూపాక్షుఁడధిక రోషమునఁ
బంతంబు[2]మెఱయంగఁబయిఁదేరువఱపి
విలు[3]గుణధ్వని సేసి విపులనిర్ఘాత
తులితంబులగు వాఁడితూపుల నేయ
నవి లెక్కసేయక యరదంబుపైకి
రవిజుఁడు లఘించి రథ సూత హరులఁ
బృథివీధరంబునఁబృథుశక్తితోడఁ
బృథివిపైఁబడనేయఁబృథివికి నుఱికి
విరథుఁ[4]డయ్యును దైత్యవీరుండు వివిధ
శరములేయుచుఁబాదచారియై నిలువ
నమరారిపనుపున నఖిలాయుధములు
సముకూర్చి [5]మావఁతుల్ సుమదసామజముఁ
దెచ్చిన వెస నెక్కి దీకొల్పి కపుల
విచ్చలవిడి నేసి విక్రమంబెసగ
నుగ్రదానవు లార్వ నుగ్రబాణముల
నుగ్రాంశుతనయుపై నుగ్రత నేసె.
నక్కజంబుగ విరూపాక్షుండు మఱియుఁ
బెక్కాయుధంబులఁబెక్కు బాణముల
వసమఱ నేయంగ వసుధ గంపింప
వెసఁబాఱుతనవారి వెఱవకుండనుచు
నలుకతో సుగ్రీవుఁడతని నిర్జింపఁ
దలపోయఁగ్రథనుఁడన్ తరుచరోత్తముడు
విపులవిక్రమమున వృక్షంబు వెఱికి
కుపితుఁడై [6]యేనుఁగుకుంభంబు వైవఁ
దఱచుగా శోణితధారలు దొరుగఁ
బిఱిఁదికి నొక వింటిపెట్టోసరించి
యది మ్రొగ్గ; నేలకు నసురుండు దాటి
కదురుచు ఖేటకఖడ్గముల్ గొనుచు
మర్కటపతిఁదాఁక మార్కొని వాని
నర్కసూనుఁడు వైచె నతులశైలమున;
నక్కొండఁదెగ నేసె నదరి దానవుఁడు;
రక్కసుఁబిడికిట రవిజుండు వొడిచె;
నా లోనఁగరవాల మంకించి యసుర
వాలి తమ్ముని నేసె వడి చెడ[7]కపుడు;
పిడికిటిపోటునఁ బెలుచ దానవుఁడు,
నడిదంబుద్రేటున నర్కనందనుఁడు

---

1. గురిసె– రాక్షసాంగములు శిరంబులు ద్రయ్యఁ– దడయక ముష్టిఘాతలఁ గపుల్ నొంప– నడులుచు బలమఱి (దైత్యులు) య (న) వనిపై నపుడు– కులిశోగ్ర..... 2. నెఱపుచుఁ. 3. నారి సారించి. 4. డై యా దైత్యవీరుఁడాలోన. 5. మా వంతు. 6. యేయంగఁ గుంభంబు వగిలి– త. 7. ఁగపులు.

నొక్కటఁబడి యంత నొక్కటఁదెలిసి
యొక్కలాగునఁబోరి రొగి నుక్కుమిగిలి.
యప్పుడు సుగ్రీవుఁడఱచేత వ్రేయఁ
దప్పించుకొని హేతి దనుజుండు వ్రేసెఁ.
గరవాలనిహతి కగ్గతి దప్ప[1]నుఱికి
కరహేతి జడిసిపోఁగపిరాజు వ్రేసె.
మగఁటిమి నంతలో మల్లయుద్ధమున
మిగిలిన వెరవున మెఱసి పోరుచును,
దినవల్లభులభంగిఁ దేజరిల్లుచును,
గనలుకాలాగ్నులకరణి మండుచును,
బలబిడౌజులమాడ్కి బాహుగర్వమున
వెల[2]యుచు నిరువురు విజయంబు గోర
నక్కజంబగు శక్తి నఱచేత నినజు
మొక్కలంబున వాఁడు మూర్ఛిల్ల నేసి
కరవాలహస్తుఁడై కపులపైఁబాఱఁ
దరణిజుఁడాలోనఁ దన మూర్ఛ దెలిసి
పఱతెంచి నిర్ఘాతపాత[3]ంబుఁ దెలుపు
నఱచేత నా విరూపాక్షువక్షంబు
నెఱలావుతో నేయ నెత్తురు గ్రక్కి
యొఱలుచు ధరఁగూలె నుగ్రదానవుఁడు.
తరుచరుల్ సెలఁగిరి; దానవుల్ గలఁగి
తిరుగుడువడి రంత దీనాస్యులగుచు.
స్రుక్కి యుద్ధోన్మత్తుఁజూచి రావణుఁడు
తక్కనికడఁక యెంతయుఁదోపఁబలికెఁ:
"గంటె, యా సుగ్రీవుకడిమి; మీ యన్నఁ
గంటె విరూపాక్షుఁ; గదనరంగమునఁ
బడి రనేకాసురభటులును; బెక్కు
మడిసెఁగుంజరములు; మ్రగ్గె నశ్వములు;
విఱిగె రథంబులు; [4]విరిసె మూఁకలును
నుఱుకుచు కపులదె యుబ్బుచున్నారు;
సమయంబు నీ కిది సమరంబు సేయ;
సమరాంగణంబున సమయింపు రిపుల."
నన విని యనిఁగూలి యఖిలేశుఁడైన
మనుజేశుఁగలయంగ మది నిశ్చయించి
తరుచరానీకంబు దరియంగఁజొచ్చి
శరగదాఖడ్గాదిసకలాయుధముల
నడరి విరూపాక్షుననుజుండు కపులఁ
గడిమిమై నొప్పింపఁ గని భానుసుతుఁడు
నగ మెత్తి వైచిన నడుమనె దానిఁ
దెగ నేసె దనుజుఁ; డా దినకరాత్మజుఁడు
తనరు[5]శైలము వైచె; దాని దానవుఁడు
దునియలుగా మూఁడుతూపుల నేసి
లక్షించి బాణజాలము లేయుచుండ
రాక్షసు[6]లదరంగ రథముపై కుఱికి
భానుసూనుఁడు వాని పరిఘాయుధమున
వాని కేతువు విల్లు వడిఁద్రుంచివైచి
రథసూతుఁదెగ[7]నేసి రథతురంగములఁ
బృథివిపైఁబడనేయఁబృథుల వేగమునఁ
బృథివికి లంఘించి పెలుచ దానవుఁడు
పృథు గదాపాణియై పృథివిపై నిలువ

1. ఁదొలఁగి . 2.యంగ. 3.మైనట్టి- య. 4. వీఁక మూఁకలను - నుఱక నొప్పించుచు నున్నారు కపులు. 5. సాలము. 6. ల్ భయమంద. 7. నేయ రయమున వాఁడు - పృథు గదాపాణియై పృథివికి దాటి - యిరువురు....

నిరువురుఁబోరాడి రిల చలియింపఁ
బరిఘగదాభీలబాహువుల్ మెఱయఁ
గంఠీరవంబులకరణి గర్జిలుచుఁ
గంఠముల్ వదనముల్ కరము లంసములుఁ
జరణముల్ [1]నఖములు జానుజంఘలును
నురములు వెన్నులు నూరులు వ్రేళ్లు
బరులుఁబిఱుఁదులు జబ్బలు మధ్యములును
శిరములుఁజెవులు నాసికము లోష్ఠములు
వరుసతో నప్పుడు వడిఁదాఁకి తాఁకి
వెరవులు చిత్రముల్ వెసఁజెల్లుచుండ
సరిగాఁగ నత్యంతసాహసలీల
నిరువురుఁబోరి రనేకమార్గముల.
నాలోనఁ బరిఘగదాభీలహతుల
వ్రాలుదు రొక్కట; వ్రాలి యాలోనఁ
గడిమిమై నొండొరుకంటె మున్ దెలిసి
వడి నార్తు రెంతయు వసుధ గంపింప.
దానవుఁడురుగదాదండంబు రెండు
సేనలవారు నచ్చెరువందఁద్రిప్పి.
భానుజుఁబడవైవఁబడిలేచి[2]వచ్చి
భానుసూనుఁడు వైచెఁబరిఘంబుఁద్రిప్పి.
దనుజాంగనిహతిఁదత్పరిఘంబుఁదునియఁ,
గనలుచు దనుజుండు కరవాలమునను
వనచరపతి వైవ వడిఁదత్కృపాణ
మినజుండు గొని దీప్తులెసగ నంకించి
వికలమై ధరడొల్ల వ్రేసె దైతేయు
మకరకుండలదీప్తిమయమస్తకంబుఁ.
గనుఁగొని విఱిగి రాక్షసులు రావణుని
వెనుకకై లంకకు వెసఁబాఱి రపుడు.
బలగర్వ మెసగ సుపార్శ్వుఁడంగదుని
బలుసేన[3]పైఁగిట్టి పటుసాయకముల
వానరశిరములు వడిఁగూలనేసి
తోన హస్తంబులు ద్రుం[4]చెఁగొందఱను
గొందఱబాహువుల్ ఘోరబాణముల
నందంద తునుమాడె. నంత వానరులు
నా నిశాచరునకు ననిఁబాఱఁజూచి
వానితేరికి దాటి వాలినందనుఁడు
పస యేరుపడ వాని పరిఘాయుధంబు
వెసఁబుచ్చుకొని నేల వివశుఁడై తూల
వడివ్రేసె; నట జాంబవంతుండు నొక్క
వెడఁదపాషాణంబు వీఁకతో నెత్తి
యరుదార నంకించి యరదంబు విఱుగ
హరులు సూతుఁడుఁజావ నలుకతో వైచె.
దనుజుఁడాలో[5]ఁదేఱి దశసాయకములఁ
గనలుచు నంగదుఘనభుజంబేసి
యంబకత్రయమున నధికరోషమున
జాంబవంతుని నేసి చలనంబు నొంద
నేసె గవాక్షుని నిషుపంచకమున.
నా సమయంబున నంగదుం డలిగి
కరయుగంబునఁబరిఘముఁద్రిప్పి వైవ
ధరణిపై మూర్ఛిల్లి దనుజుండు వడిన
వాని చాపముఁద్రుంప వాఁడంతఁదెలిసి
వానర వీరునివక్షంబు వగులఁ

1. జానువుల్ జంఘ లూరులును – నురములు వెన్నులు నొగిఁగాళ్లు వ్రేళ్ళు– బరు... 2. పేర్చి 3.వడి (వెస)ఁజొచ్చి. 4. చి కొం. 5. లేచి.

బరశువుఁగొని వ్రేయ బలుమూర్ఛనొంది
సురరాజనందనసూనుండు దెలిసి
వజ్రసన్నిభముష్టి వడిఁగిట్టి పొడువ
వజ్రంబు తాఁకున వసుధాధరంబు
వసుధఁగూలినభంగి వాఁడాజిఁగూల
నెసగ దేవత లార్చి రేచి మిన్నద్రువ.
నంత రాక్షసబలం బతిభీతిఁబాఱ
నంతయుఁజూచి దశాననుం డనియెఁ:
"బరుషవిక్రముఁడు సుపార్శ్వుండు మడిసె;
నురుబాహుబలుఁడు యుద్ధోన్మత్తుఁడీల్గె:
ననిఁగూలె నా విరూపాక్షుండు;మఱియు
ఘనులైన రాక్షసుల్ కడతేఱి; రింక,
బలసమన్వితులైన పార్థివసుతుల
బలువిడి గెలిచి నా బంధులవలన
నెలకొన్న శోకాగ్ని నెరియు నీ లంకఁ
గలవారి వగపెల్లఁగడఁకతోఁదీర్తు.
నవిరళక్షత్రధర్మైకమూలంబు,
నవ[1]జయోన్నతలక్ష్మణప్రకాండంబుఁ,
భానునందనముఖప్లవగ శాఖంబు,
మానవపతి కీర్తి మంజరీకంబుఁ,
బ్రకటసీతానామఫల భాసురంబు,
సకలామరాశ్రితచ్ఛాయంబు నైన
రామద్రుమంబేను రయమునఁబెఱికి
నా మనోదుఃఖంబునకు మందు సేసి
యెసగెద జగములో నే."నంచు నప్పు
డసురేశుఁడధిక రోషాయత్తుఁడగుచు

రావణుఁడు రాఘవులపైఁగవియుట

సారథి కనియె:"నీ చతురత మెఱసి
తేరు రాఘవులపైఁదీవ్రతఁబఱపు;
వారిఁజంపెద నేఁడు; వా రాజిఁబడిన
దారేఁగుదురు విచ్చి తరుచరుల్ సెదరి."
యన విని వాఁడట్ల యరదంబుఁబఱప
ఘననేమిరవము లుత్కటముగాఁజెలఁగ
సాయకాసనఘన జ్యా నినాదంబు
మ్రోయంగ నిస్సాణములు బోరుకలఁగ
వందిమాగధసూతవరనుతుల్ మించ
నందంద నిజసేన[2]నార్పు లుప్పొంగఁ
దరుచరసేనపై దారుణాస్త్రంబు
లరుదార నిగుడించె నద్దశాననుఁడు.
అజనిర్మితంబు లౌ నా బాణతతుల
భుజబలంబులు దూలి భూరేణు వెసగ
నేలఁగూలిరి పెల్లు నిఖిలవానరులు.
నా లోన రఘురాముఁడనుజుండుఁదాను
గోదండపాణులై కోపించి నిలిచి.
రా దశాననుఁడును నలుక మార్కొనఁగ
నుడువీథి[3] యవియంగ నుదధులు గలఁగఁ
గడుఁబేర్చి దిక్కుంభికర్ణముల్ వగుల
నడరురాముని ధనుర్జ్యాఘోషమునకుఁ
గడుమానసంబులు గలఁగి రాక్షసులుఁ,
గుపిత దశగ్రీవకోదండ ముక్త
తపనోగ్రసాయక ధ్వనికి వానరులు

1. వ. 2. యార్పు. 3. యద్రువంగ.

భయమంది ధరణిపైఁబడిరి యుక్కణఁగి.
రయమార నాలోన రామలక్ష్మణులు
రవి సుధాంశుల భంగి రాగిల్లి కదియ
దివిజారి రాహుప్రదీప్తుఁడై [1]కవిసె.
నంత నా లక్ష్మణుండతితీవ్ర విశిఖ
సంతతులేసె దశగ్రీవు మీఁద.
నడుమనె తెగ నేసె నా కీశవైరి
కడిఁదిబాణముల. నుత్కటముగా మఱియు
నొక్కొక్క శర మేయ[2]నుగ్రుఁడైవాని
నొక్కొక్క శరమున నొగిఁద్రుంచి వైచి,
మూఁడేసి శరము లిమ్ముల వడి నేయ
మూఁడు మూఁడమ్ముల మురియలు సేసి,
పదియమ్ము లేసినఁబదియింట వానిఁ
జిదురుపలై ధరఁజెదరిపో నేసి,
నూఱేసి యేసిన నూతన గతుల
నూఱు[3]నూఱమ్ముల నుగ్గు గావించి,
సౌమిత్రి నటు రణస్థలిఁజిక్కుపఱచి
రామచంద్రునితోడ రణము సేయుటకు
దనుజాధినాథుఁడుద్ధతి నేఁగుదేరఁ
గనుఁగొని సమవర్తిఁగని పాఱుకరణిఁ
గనుకని బెదరి మర్కటు[4]లనిఁబాఱఁ
గని కన్నుఁగవఁగెంపు గదుర రాఘవుఁడు
విల్లంది దివిజులు[5]వినుతింప ధరణి
దల్లడపడఁదాఁకె దానవేశ్వరుని;
ముఖములఁగోపంబు ముడివడ నతఁడు
నఖిలలోకాతిభయంకరంబుగను
రామునిఁదాఁకె. నా రామరావణులు
భీమాట్టహాసముల్ బెరయించి మించి
సైన్యద్వయంబున సరి నార్పు లెసగ
నన్యోన్యకార్ముకజ్యానినాదములు
పరువడి దశదిశాభాగంబులందు
మొరయఁబరస్పరముక్తబాణ[6]ములఁ
బరగంగ నాకాశపథమెల్లఁగప్పి
గురుతరఘోషముల్ ఘూర్ణిల్లఁజేయ
నొండొంటితోఁదాఁకు నుగ్రబాణముల
మండుమంటలు నభోమండలి నిండ
సరినొప్పు నిరువుర శరలాఘవముల
కరలాఘవంబుల[7]కరణి నొండొరుల
మెచ్చుచు నొండొరు[8]మీరు వైచిత్రి
కచ్చెరు వందుచు నని సేయునపుడు
క్షోణీశుపై నొక్క ఘోర తమిస్ర
బాణంబు నిగుడించెఁబంక్తికంధరుఁడు.
ఆ కాండ మడరిన నఖిలవానరులుఁ
జీకటి గప్పి నిశ్చేష్టితు లైరి.
అప్పుడు కన్నుల నలుక కెంజాయ
లొప్పార రఘురాముఁ[9]డుగ్రబాణములు
పదిపదు లేసినఁబటుభల్ల సమితిఁ
ద్రిదశారి వానినిఁదెగనేసి మఱియు

1. కదిసె. 2. నొగి దశముఖుఁడు. 3. శర. 4. లెల్లఁ,లును. 5. వెఱఁగంద. 6. ములు– నొండొంటి... ను గ్రంపురవము. 7.కడిమి. 8.మీఱి వైచుటకు–న. 9. దుగ్రత మెఱసి– యురుతర సౌరాస్త్ర ముప్పొంగితిగిచి– తిరముగా వెస సేసి తిమిరాస్త్రమణఁచెఁ– గరకౌశలంబున ఘనుఁడు రాఘవుఁడు – నురువడి మఱియును నుగ్రబాణములు– పదిపదు....

నిశితబాణము లేయ నృపుఁడర్ధచంద్ర
విశిఖంబు లడరించి వేగంబె త్రుంచి
యసురేశు నిఖిలావయవములుఁదూర
నసదృశంబుగ ననేకాస్త్రముల్ వఱపె.
రౌద్రబాణం బంత రావణుండేయ
రౌద్రబాణంబున రఘురాముఁడేసె.
నవి రెండు నన్యోన్యహతములై పడఁగ
నవనీశ దనుజేశు లాలోనఁగినుకఁ
దివిరి యొండొరు లేయుతీవ్రబాణములు
దివి నిండఁగప్పినఁదిమిరంబు గప్పె.
రణములో నప్పుడు రయమున మ్రోయు
గుణరావములచేత ఘూర్ణిల్లుచున్న
యురుచాపసాగర యుగమున నెగయు
శరవీచు లొగిఁబరస్పర ఘట్టనముల
[1]బెరయ, దైతేయుఁడాభీలకోపమున
నరనాథు నుర మేసె నారాచసమితి;
నది యొప్పె నీలోత్పలావళికరణిఁ.
గదిసి రాముఁడు చండకాండముల్ దొడిగి
కవచంబు సించి వక్షముఁగాఁడ నేయ
దివిజారి[2]యప్పుడెంతే[3]నియు నొచ్చి
యహిశిలీముఖముల నడరింప [4]ఁదోన
యహిమాంశుకులనాథుఁడవి ద్రెవ్వ నేసె.
నా సమయంబున నమరేంద్రవైరి
యా సురసాయకంబడరింపఁబెక్కు
ముఖముల శార్దూలముఖములు నుష్ట్ర
ముఖములు సూకరముఖములు నురగ
ముఖములు ఘన దంతిముఖములు గృధ్ర
ముఖములుఁగరవైరి ముఖములుఁదనరు
ఘనశిలీముఖము[5]లు కడుఁబెక్కు నిగుడఁ
గని వానిఁదునియలుగా నేసి మఱియు
జననాథుఁ డాగ్నేయసాయకంబేయఁ
గనుఁగొన[6]నందు నుల్కాముఖాస్త్రములు
మహితవిద్యున్ముఖమార్గణంబులును
గ్రహముఖంబులు గల్గుఘనసాయకములు
మిహిరముఖంబులు మెఱయుబాణములు
దహనముఖంబులు దనరుశస్త్రములు
నగుచు నచ్చెరువుగా నడరంగ వానిఁ
దెగ నేసి యపుడు దైతేయవల్లభుఁడు
మయునిచేఁబడసిన మాయాశరంబు
రయమున సంధించి రాముపై నేసె.
నేసిన దాన ననేకంబు లగుచుఁ
బ్రాస తోమర గదా పరిఘంబు లడరె.
గాంధర్వశరమంత ఘనకార్ముకమున
సంధించి నిగుడించె జనలోకవిభుఁడు.
నాదిత్యతులితంబులైన చక్రంబు
లా దివ్యబాణంబునందనేకములు
జగములు భయమంద జనియించి రుచులు
నిగుడి యాకసమెల్ల నిండఁబెల్లడరి
యా మార్గణంబున నడరిన పరిఘ
తోమరాదులనెల్లఁ దునియలు సేయ
దశకంఠుఁడంత నా ధరణీశుమీఁద
నిశితనారాచముల్ నిగుడించె నలుకఁ;

1.విరియంగ దైతేయవిభుఁడు కోపించి. 2. యెంతయు దీపించి మఱియు-న. 3. నొచ్చి మఱియు-న. 4. నడుమ-న . 5.లై . 6.నంత.

బొరిఁబొరిఁబుంఖానుపుంఖముల్ గాఁగఁ
బరగించె నృపుఁడును బ్రతిసాయకములు.
జగతీశ దనుజేశ శరపరంపరలు
గగన[1]భాగంబెల్లఁగప్పె. నా లోన
నెడ సొచ్చి లక్ష్మణుండేడు బాణములఁ
బడగయు వి ల్లొక్క పటుసాయకమున
సారథిశిర మొక్కశరమునఁద్రుంచి
యా రావణునివక్ష మైదింట నేసె.
నీలధరాధరనిభతురంగములఁ
గూలంగ[2]నేసె మార్కొని విభీషణుఁడు.
విరథుఁడై దైతేయవిభుఁడంతలోన
ధరణికి లంఘించి తరుచరుల్ బెదర
భ్రూకుటిదశకవిస్ఫురితాస్యుఁడగుచు
భీకరశక్తి విభీషణు వైవ
నడుమనె మూఁడుబాణంబుల దాని
మిడుఁగురుల్ మంటలు మింటఁబెల్లెగయ
ధరణిపైఁబడనేసెఁ దరుచరులార్వ
ధరణీశుననుజుండు. దశకంఠుఁడంతఁ
గడునల్గి మయునిచేఁగన్న యా శక్తి
వడి విభీషణుమీఁద వైవ[3]నంకింప
"శరణాగతత్రాణసద్ధర్మపరులు
శరణాగతులచావు సైఁతురే?"యనుచు
దనుజేశుతమ్మునిఁదన వెన్కఁదిగిచి
కొని రాముతమ్ముఁడు క్రూరబాణములు
పరగింప నప్పుడు పంక్తికంధరుఁడు;
"బిరుదవై వచ్చి విభీషణు వెన్క

రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట

నిడుకొంటి లక్ష్మణ! యీ శక్తిహతికిఁ
గడిమిమై నీ వోర్తుగా."కంచుఁబలికి
ప్రళయకాలాదిత్యపరివేష ఘోర
వలయమై దీపింప వడిఁద్రిప్పి వైచె.
నది కింకిణీఘంటికానేక రవము
లొదవంగ మ్రోయుచు నుదధులు గలఁగ
వడిఁగులాచలములు వడఁకాడ దిశలు
[4]బెడఁక దివాకరబింబంబు[5] గదలఁ
బిడుగులు దొరుగంగఁబృథివి గంపింప
నుడుపథం బవియంగ నుడుపంక్తి చెదర
మిడుఁగురు లెగయంగ మింటఁబెన్మంట
లడరంగ శేషజిహ్వ[6]కార మగుచు
రయమునఁబఱతెంచి రాముఁ"డా లోక
భయదసాధనముచేఁబ్రాణభయంబు
సమకొనకుండెడు సౌమిత్రి."కనఁగ,
నమరులు మింట హాహా కృతుల్ సేయ
నెడనెడ వడి నేయు నిషుపంక్తిఁజదిపి
వడి వచ్చి లక్ష్మణువక్షస్థలంబు
భీకరతరశక్తిఁ బెల్లుగాఁ గాఁడ
రాకుమారుఁడు దూలి రణభూమి వ్రాలెఁ
గాలావసానంబు గదియఁబెంపేది
కూలు మహామేరుకుధరంబుపగిది.

1. భూభాగముల్. 2.నడఁచె. 3.నుంకింప, నూహింప. 4. బెడయ. 5. వగుల, గలఁగ. 6. భీల.

ధరణిపైఁబడియున్న తమ్మునిఁజూచి
దరికొన్న శోకాగ్నిఁదన చిత్త మెరియఁ
గనుఁగవ బాష్పముల్ గ్రమ్మఁ బై నిగుడు
దనుజేశుపటుబాణతతులు గైకొనక
పృథుతరవక్షంబు పెల్లుగా నాటి
పృథివిఁగాఁడినయట్టి భీకరశక్తిఁ
బఱతెంచి వనచరపతులెల్లఁగూడి
పెఱుకఁజాలకయున్నఁబెఱికి పోవైచి
యర్కజానిలసుతులాదిగాఁగలుగు
మర్కటేశులఁజూచి మనుజేశుఁడనియె:
"శౌర్యంబుసలిపెడి సమయంబుగాని
కార్యంబు[1]విడుచుశోకమువేళ గాదు;
ఘనులార! మీరు లక్ష్మణుఁగాచికొనుఁడు;
వినుఁడు నా పలికెడు వీరప్రతిజ్ఞ:
వెనుకకు రాజ్యంబు విడుచుట, బంధు
జనులఁబాయుట, వనస్థులఁగ్రుమ్మరుట,
బాణబాణాసన పాణినై యుండి
ప్రాణంబు దానైన పత్నిఁగోల్పడుట,
కడిఁది మాయావిరాక్షసులతో ననికిఁ
దొడరుట మొదలైన దుఃఖంబులెల్ల
ఘోరాజిలోఁబాపుకొనువాఁడ[2]నేఁడు
దారుణకర్ము నీ దశకంఠుఁదునిమి.
సమరోర్వి నీతనిఁజంపెడికొఱకు
నమితవిక్రముఁడైన యా వాలిఁజంపి
కపిసేనకై దినకరతనూభవునిఁ
గపిరాజ్యపట్టంబు గట్టితి[3]ఁ బ్రీతిఁ;
జండతరగ్రాహసంకులంబగుచు
నొండొండ మిన్నందునూర్ములు గలిగి
కడలేని వారిధిఁగట్ట[4]గావించి
కడచి వచ్చితి మహాకపిసేనతోడ;
వచ్చి లంకాపురవరము వే[5]ష్టించి,
యిచ్చట సౌమిత్రి నిటు గోలుపడితి.
నా దశాననుఁడేచి యాలంబులోన
నా దృష్టిమార్గంబు[6]నకు వచ్చెనేని
దృష్టివిషంబునఁదీవ్రసర్పంబు
దుష్టజంతువుఁగాల్చు తెఱఁగుఁజూపెదను;
[7]బ్రదికిపోనీ నింకఁబంక్తికంధరునిఁ;
బ్రదరపరంపరపాలు సేసెదను;
గిరులెక్కి నేఁ[8]డింక గిరిచరవరులు
సొరిది మారణకేళిఁ జూతురుగాక!
లోకపాలురు నెల్లలోకముల్ నేఁడు
నా కార్ముకప్రౌఢి నలువారఁజూచి
రణములోపల నేను రఘురాముఁడగుట
ప్రణుతవిక్రమలీలఁబరికింప నిండు.
సురకంటకుఁడు డాఁగి సురలోకమునకు
నరిగిన నబ్ధిమధ్యమునఁగ్రుంకినను
ధరణిఁదూరిన రసాతలముఁజొచ్చినను
బొరివుత్తుఁగాకేల పోనిత్తు[9]నింక.
భువి నర్కకులమునఁబుట్టితినేని
రవితేజుఁడగు దశరథునూజుండ
నై[10]తినే రాముఁడ నైతినే [11]నింక
దైతేయపతి రణస్థలి నిల్చెనేని

1. లడఁచు. 2. నేను. 3. నెలమిఁ. 4. గట్టించి. 5. ఁడించి. 6. నను నిల్చె. 7. బదరి. 8. డెల్ల . 9. నేను, ఁదన్ను. 10. తేని. 11. నియును.

నే విధంబుననైన నిపుడ నిర్జింతు
రావణుఁడయ్యెడి, రాముఁడయ్యెడిని
యిల రామరావణులిరువురయునికి
కలుగంగనేరదు కదనరంగమున."
ననుచు నారాచంబు లందంద తిగిచి
దనుజేశుపై నేయ దశకంధరుండుఁ
బ్రతిశిలీముఖపరంపరలు పైఁబఱప
నితరేతరాశుగానేక సంఘముల
మండుమంటలు నభోమండలి నిండ
నొండొంటితోఁదాఁకునుగ్రరావంబు
గురుతరకోదండగుణనినాదములు
[1]బెరసె నొక్కట లోకభీకరగతుల.

విభీషణాద్యుపదేశములఁదలఁచి రావణుఁడు చింతించుట

నంత జర్జరితాంగుఁడై రామువిశిఖ
సంతానవేగంబు సైరింపలేక,
గజవైరిఁగని పాఱుగజముచందమున
రజనీచరేంద్రుండు రణభూమి విడిచి
కచభారములు వీడఁ, గమనీయరత్న
ఖచితభూషణములు గనుకని[2]ఁజెదరఁ,
(జేరి యొండొరువులఁజేతులు సఱచి
బోరన నవ్వుచు భూతంబు లార్వ,)
ఘనపాదహతి నేల కంపింపఁబాఱి
వనచరు లార్వంగ వడి లంకఁజొచ్చి
కొలువుకూటంబునఁగూర్చుండి బుద్ధిఁ
దలపోసి తనకు ముందర విభీషణుఁడు
చెప్పిన బుద్ధులు చిత్తంబులోన
నప్పుడు తలఁచుచు నా రాముఁడేయు
నేటులు దలఁచుచు నెల్లందు సుభట
కోటులు గొనియాడఁగుంభకర్ణుండు,
నతికాయుఁడును ఘనుఁడా యింద్రజిత్తు
మృతులౌట దలపోసి మిగులఁజిత్తమునఁ
గవిసినశోకాంధకారంబువలన
నవశభావముఁబొంది యా లోనఁదెలిసి
యంతఃపురంబున కంత నేతెంచి
యంతరంగమునఁజింతాక్రాంతుఁడగుచు
దన సతి రావించి తలవాంచి పలికె:
"విను రాముజగదేక విక్రమక్రమము;
నేమని చెప్పుదు? నిదె నాకు నెదుర
రామసహస్రముల్ రమణి! తోచెడిని.
ఎక్కడఁజూచిన నీ లంకలోన
నక్కడ రఘురాముఁడై యున్నవాఁడు.
ఇంక జయోపాయ మెద్దియు లేదు.
శంకరుచరణముల్ శరణంబు నాకుఁ.
ద్రిపురంబు లే దేవు దివ్యోగ్రబాణ
విపులాగ్ని నీఱయ్యె విస్మయం బెసగ;
నిందుఖండంబున నే దేవు మకుట
మందమై విలసిల్లు నభినవస్ఫురణఁ;
దనర నే దేవు హస్తములఁబినాక
సునిశిత ఖడ్గ త్రిశూలముల్ మెఱయు;
నే దేవుఁ డఖిలలోకేశుఁ; డే దేవుఁ
డా దక్షు మర్దించి యాగంబు సెఱిచె;

1. బెరసియు...కరంబయ్యె. 2.రాల.

నలుకతో నే దేవుఁడంధకాసురునిఁ
బొలియించె; నే దేవుఁబొగడు వేదములుఁ:
దెలియ నే దేవుండు దేవాదిదేవుఁ;
డెలమి నా దేవుని నే భజియింతు."
నని కృతస్నానుఁడై యగ్రజన్ములకుఁ
దనియంగ బహువిధదానంబు లొసగి
మదిలోన మద[1]దర్పమానముల్ విడిచి
పదిలుఁడై సాత్త్వికభావంబుఁబూని
రక్తాంబరంబులు రక్తమాల్యములు
రక్తోపవీతముల్ రక్తగంధంబు
రక్తాక్షసూత్రముల్ రాజిల్లఁబరమ
భక్తితో మంత్రజపంబు సేయుచును
నీశ్వరాలయమున కేతెంచి రాక్ష
సేశ్వరుం డచలితహృదయుఁడై యచటఁ
దగ వేదిఁ గావించి దర్భాంకురంబు
లొగిఁజేర్చి తనకుఁగా నుగ్రదానవుల
"నన్నిదిక్కుల నుండుఁ'డని పంచి వేల్వ
నున్నంత నెఱిఁగి మందోదరి వచ్చి
కనుఁగొని:"యో పంక్తికంధర! నీకుఁ
జనునె? దీనునిభంగి శౌర్యంబు విడువ?
నుఱక నీ వలిగిన నుదధులు మ్రోయ
వెఱతు; సమీ[2]రంబు వీవంగ వెఱచు;
ననలుండు తీవ్రార్చు లడరింప వెఱచు;
వినువీథి నర్కుండు వెలుఁగంగ వెఱచు;
జగములు నీవన్నఁజలియించు; నేల
మగఁటిమి సెడి[3]యిట్టిమతముఁగైకొంటి?
నేఁడింతధైర్యంబు నీకు లేకున్న
నాఁడేల తెచ్చితి నరనాథుదేవి?
మారీచుమాటలు మదిలోన[4]నాఁడు
నేరముల్గాఁగొంటి; నీతి గావంటి.
నీతి విచారించి నీచేటు సైఁప
కాతత ధర్మాత్ముఁడగు విభీషణుఁడు
తొడరి పల్మాఱును:"దోషాచరేంద్ర!
చెడుత్రోవ లేటికి? సీత నీ పైని
విడుచుట గడుమేలు విడు."మంచు నీకు
విడువక చెప్పఁడే వినవైతిగాక.
మాతామహుండైన మాల్యవంతుండు
నీతి[5]గాఁజెప్పిన నీవు గైకొంటె!
తప్పక మీతల్లి తగ[6]వు సింతించి
చెప్పినమాటలు సెవి యొగ్గి వింటె!
"జననాథుతో నేల శాత్రవం?"బనినఁ
గనలవే[7]మఱి కుంభకర్ణుమాటలకు.
వల దని[8]చెప్పిన వారి వాక్యములు
తలకూడెనే నేఁడు దనుజలోకేశ!
భుజవిక్రమంబెల్లఁ[9]బోవంగ విడిచి
నిజముగా మునివృత్తి [10]నీవుగై[11]కొంటి!
విం(ద్రుండె యనినోడ నెఱుఁగవు రామ
చంద్రు గెల్వకయున్న జనులెల్ల నగరె?
యనిచేసి గెలుతుగా కసురేశ! నీకు
ననదచందములేల?"యని [12]తూలఁబలుక

1. గర్వ. 2.రుండు ..... నళుకు.... లడరింప నోడు వెలుఁగ శంకించు.... 3.విప్ర. 4.నీవు. 5.దాఁ. 6. బుజ్జగించు. 7.మదిఁగు. 8. పలికినవారి మాటలును -ద. 9. బొల్లుగా. 10.నేఁడు. 11. కొంటె-యి 12. దూఱఁదూఱ.

నెలకొన్న సిగ్గున నిట్టూర్పు వుచ్చి:
"నెలఁత! నీ మాటలు నిజమగు; నైన
రామచంద్రుని కింక రమణి! నే వెఱవ.
హోమంబుఁగావించి యుద్ధ[1]రంగమున
జననాథ[2]సుతులను జంపెద; నీవు
చను."మన్న మ్రొక్కి బాష్పంబు లందంద
తొరుగ మందోదరి దుఃఖించి లోని
కరుగుచో నాడిన[3]యార్తవాక్యములు
విని సిగ్గుపడి వేల్మి విడిచి రావణుఁడు
చనియె[4]సెజ్జకు. నంత జననాథుఁడిచట

లక్ష్మణు మూర్ఛకు రాముఁడు శోకించుట

నొడలు నెత్తుటఁదోఁగి యూర్పులుసడలి
పడియున్న శేషాహిపతిఁబోలియున్న
యనుఁగుఁదమ్మునిఁజూచి యాలోన ధృతికి
జొనుపనిమతితోడ శోకింపఁదొడఁగె:
"నిబ్బంగి సౌమిత్రి యిలమీఁద నుండ
నెబ్బంగిఁబ్రాణంబు లేను నిల్పుదును?
లలి రణంబొనరింప లావెట్లు కలుగు?
బలుముష్టి విల్లెట్లు పట్టంగవచ్చు?
గన్నుల బాష్పముల్ గ్రమ్మంగ నెట్లు
పన్ని పైఁబఱతెంచు పరిపంథిఁజూతు?
నా కన్నులెదుటను నా సహోదరుఁడు
నా కూర్మిబంధుండు నా ప్రాణసఖుఁడు
నాకుఁబ్రాణము లిచ్చి నను డించిపోయె
నాకు సిగ్గయ్యెడి నా శౌర్యమునకు!
నాకేల రణ? మింక నాకేల జయము?
నాకేల రాజ్యంబు? నాకేల సీత?
నాకేల శౌర్యంబు? నాకేల బ్రదుకు?
నాకు నీ తోడిద[5]నాకంబు గాక.
జయశాలివై మున్ను శరభశార్దూల
భయదాటవులలోనఁబాటించి తెచ్చి
యరు[6]దైన తుచ్ఛదైత్యాటవిలోనఁ
బరునికైవడిఁగాడుపఱచితే నన్ను?
నున్నతోన్నత[7]శక్తి నోరంతప్రొద్దు
నన్నుఁగాచుటకుఁగాననభూములందు
నిద్రపో వెన్నఁడు; నేఁడిట్లు దీర్ఘ
నిద్ర[8]పోవుట నీకు నీతియే తండ్రి?
పలుమాఱు నిబ్బంగిఁబనువుచుఁ బిలువ
నెలుఁగెత్తి 'యో'యన వేమి లక్ష్మణుఁడ!
యింక నెవ్వరుగల? రే నెందుఁజొత్తు?
నింకఁబాలైతిఁగా యీ శోకవహ్ని?
శుభలక్షణోపేత సురుచిరాకారుఁ
డభిరామబలుఁడు నా కతిభక్తిపరుఁడు
ప్రియసహోదరుఁడు గంభీరుండు సమర
జయశాలి నా ప్రాణసఖుఁడు లక్ష్మణుఁడు
ఇతఁడు నాతోఁగాన కేతెంచె; నిప్పు
డితనితో నేఁగెద నే నింద్రుపురికిఁ!
గల[9]రెందు బంధులు; గలరెందు నింతు;
లిల నిట్టిసోదరులెక్కడ గలరు?
యత్నంబుసేసిన నవనిజఁబోలు
పత్ని నొండొకచోటఁబడయ[10]ంగ వచ్చు.

1. మధ్య. 2. వరులను. 3.యార్ద్ర. 4. సజ్జ. 5.లోక. 6. దుగా దుష్ట. 7.బుద్ధి .8. గైకొంటె నిర్ణిద్రవిక్రముఁడ .9. రింతు లెందును గలరు బాంధవులు–నిల. 10.ఁజొప్పడును.

నిట్టి సద్గుణశీలుఁడిట్టి దయాళుఁ
డిట్టి [1]మహాబలుండిఁక నెందుఁగలఁడు?
తమ్ముఁడన్మాత్రమే తల[2]పోసి చూడ!
నిమ్ముల ననుఁగొల్చు నిమ్మహాభుజుఁడు
ఇతఁడె నా పౌరుషం;బితఁడె నా శాంత
మితఁడె నా కీర్తియు; నితఁడె నా స్ఫూర్తి;
యితఁడె నా శౌర్యంబు; నితఁడె నా ధైర్య
మితఁడె నా నయమును; నితఁడె నా జయము;
భావింప నా పాలిభాగ్యంబు నితఁడె;
[3]పావనంబగు రాజ్యపదవియు నితఁడె.'
యని పెక్కుభంగుల నడలుచు నుండ
విని సుషేణుఁడు రామవిభుఁజూచి పలికె:
"నిది యేమి దేవ!నీ[4]కింత శోకింప!
హృదయంబుఁ[5]గుందింపకిదె చూడు మితని;
నొడలఁబ్రాణములు లేకున్న నాననము
కడు నొప్పియుండునే కళలుదేరుచును?
గన్ను లిందీవరకమనీయ కాంతిఁ
జెన్నొందియుండునే చెలువంబు మిగిలి?
యందంబులైయున్న వఱచేతు లెలమిఁ
గెందామరలభంగిఁగెంజాయ మెఱసి?"
యని పల్కి రఘురామునడలు వారించి
హనుమంతుఁగనుఁగొని యతనితో ననియె:
"మును జాంబవంతుండు ముదముతోఁజెప్ప
వినినాఁడ వౌషధవిధమెల్లఁదెలియఁ.
బొలుచుమహాద్రోణభూధరంబునను
జెలువొందు దక్షిణశిఖరంబునందుఁ
బరికింప దీప్తులఁబరగువిశల్య
కరణియు, సౌవర్ణకరణియు, మఱియు
సంధానకరణియు, సంజీవకరణి
బంధురతరశుభప్రభ నొప్పుచుండు.
నాలుగౌషధములు నలిఁదెమ్ము వేగ;
మీ లక్ష్మణునిప్రాణ మెత్తంగ వలయు.
బంబి దేవాసురుల్ బలువిడి తొల్లి
యంబుధి మథియించి యమృతంబు వడసి
యందు దాఁచుటఁజేసి యమృతంబు వలన
నందు జనించె నా యౌషధ లతలు
లవణసముద్రంబు లంఘించి పోయి
యవలఁగుశద్వీప మవలీలఁగడచి
వడి నేఁగి దుగ్ధార్ణవము నాక్రమించి
తడయక పోయి; చంద్రద్రోణగిరులఁ
కందు దేవేంద్రునియనుమతంబునను
మందరంబును బోలుమహనీయతనులు
గంధర్వులొగి వానిఁగాచియుండుదురు
గంధర్వులకు నీకుఁగలుగుఁగయ్యంబు;
తెరువున రాక్షసుల్ దిరుగుచుండుదురు;
వరుస మాయావులు వారి నేమఱకు;
ద్రోణాద్రి[6]కవలీలతో[7]నేఁగి యితని
ప్రాణ మెత్తుము రఘుపతి సంతసింప.
నిరుమూఁడులక్షలు నిరువదివేలుఁ
బరికింప[8]నిన్నూటపదియోజనములు

1. బాహా. 2. పోయభక్తి. 3. కావున నితనిఁ నేగతిఁ బాసి నిలుతు -నని... 4. విట్లడలు దువె? 5. బరికించి యిదె, గదియింపు మిదె. 6. నవ. 7. ఁదెచ్చి. 8. మఱియును బ, నార్నూట, నన్నూట.

వాయునందన!నీవు వాయు వేగమునఁ
బోయి రమ్మిట ప్రొద్దుపొడువకమున్నె.
భానుండు వొడిచినఁబ్రభఁదూలి[1]శక్తి
హీనంబులై పోవు నీ యౌషధమ్ము.
లటమీఁద లక్ష్మణునాయు[2]వెత్తుటకు
ఘటియిల్లనేరదు; గాన యా లోన
వానరోత్తమ! నీవు వడిఁబోయిరమ్ము.
వాని లక్షణములు వలయు నీ కెఱుఁగ;
హరితఫలంబులు నరుణపుష్పములు
నరుదారఁదెల్లనియాకులు నమరు.
జననాథసుతు విభీషణు జాంబవంతు
నినసూను నంగదు నెలమి వీడ్కొనుము.'
అని సుషేణుఁడువల్క "నౌఁగాక!"యనిన
యనిల నందనుఁజూచి యవనీశుఁడనియె:
"బడియున్న లక్ష్మణు ప్రాణంబు లెత్తి
పడయుము త్రిభువన ప్రఖ్యాతకీర్తి.
ననుజులు మును మువ్వు రరయ నా;కిప్పు
డనిలనందన! నల్వు రైరి నీతోడ."

సంజీవనికై హనుమ
ద్రోణాద్రికరుగుట

నన విని:"నీ బంటు హనుమంతుఁడుండ
నినకులోత్తమ! నీకు నేల చింతింప?
నీ యాజ్ఞఁదల మోచి నృపసింహ! వేగ
నా యేడుదీవులకవల నుండినను
నినుఁడుదయాద్రికి నే తేరకమును
కొనివత్తు నౌషధ కుధర మే."ననుచు
నడుగుల కెఱఁగిన హనుమంతు నెత్తి
నడుగ్రుచ్చి యాలింగనము సేసి విభుఁడు
"నింద్రుఁడు నీ శిరమినుఁడు నీ ముఖముఁ
జంద్రుండు నీ మది, శక్తి నీ పిఱుఁదు,
ననిలుండు నీ వెన్ను, హరుఁడు నీ వాల,
మనలుండు నీ యంఘ్రు, లజుఁడు నీ బుద్ధి
వరుణుండు నీ శక్తి, వాణి నీ వాణి,
గరుడకేతనుఁడు నీ ఘనబాహుయుగముఁ,
గుంజరాననుఁడు నీ కుక్షి రక్షింతు;
రంజనాసుత! వేగ యరిగి ర."మ్మనిన
సరవి నర్కజ విభీషణ ఋక్షరాజ
పురుహూతపౌత్రులప్పుడు వీడుకొల్ప
మేదిని వడి ప్రయ్య, మెట్టిన నగము
పాదంబులూదిన బలువడిఁగ్రుంగ,
మెయిగాలి మున్నీరు, మిన్నేఱుఁగలఁగ,
రయమున లంకాపురము గోపురములు
వెసఁగూలఁగుప్పించి వినువీథి కెగసి,
లసిత విద్యున్నిభలాంగూల లతయు
నుగ్రబాహార్గళయుగళంబు నెత్తి
యుగ్రాంశుపటుమండలో దగ్రలీల
వదనంబు గడుసముజ్జ్వల లీల వెలుఁగఁ
బదకర్ణసంకోచభంగిఁజెన్నగుచు
బహుపర్వతంబులు బహుదేశములును
బహునదీనదములు బహువనంబులును
బురములు సాగరంబులుఁగనుంగొనుచు
నరుదారఁదుహినాద్రి నవలీలఁగడచి,
దెసలు ఘూర్ణిల్లంగ, దిగ్భాగ మగల,
నసహాయ శూరుఁడై హనుమంతుఁడరిగె.

1.సత్త్వ. 2. వు వడయ.

కాలనేమి కథ

వేవులవార లా విధమెల్లఁ జెప్పఁ
గా విని విఘ్నంబు[1]గావించుకొఱకు
నొంటిమై రావణుండొగిఁ గాలనేమి
యింటికి నడురేయి యేఁగుదెంచుటయు
భక్తితోడుత నర్ఘ్యపాద్యాదు లిచ్చి
నక్తంచరేశ్వరునకు నాతఁడనియె:
"నీ మధ్యరాత్రి నీ విటకు విచ్చేయు
టేమి కారణము? నా కెఱిఁగింపు."మనిన
"నని నేఁడు నా శక్తిహతి మృతుండయిన
యనుజునికై రాముఁడటు తన్నుఁబనుప
సంజీవకరణిచే సౌమిత్రిఁబడయ
నంజనాసుతుఁడిప్పు డరుగుచున్నాఁడు.
చని వేగ హనుమంతుఁజంపు; కాదేని
విను భానుఁగనుదాఁక విఘ్నంబుసేయు.
కలదు దేవాసుర కల్పితంబైన
నలినాకరము ద్రోణనగసమీపమున;
మదముతో నొక మహామకరి యందుండు;
నది దేవతల మ్రింగు; నగచరుండెంత?
యా సరోవరమున కనిలజుండరుగ
మోసపుచ్చుము; వేగముగ నేఁగు."మనిన
మనమున నట నీతిమార్గంబు దెలియ
దనుజేశుతో నాడెఁదగఁగాలనేమి:
"మాయామృగాకృతి మారీచుఁడరిగి
మాయమై పోఁడె; యా మతము పోవిడువు.
ఘోరాజిఁగూలిరి కుంభకర్ణాది
వీరదానవులెల్ల; విను మింకనైన.
మనుజేశునకు సీత మరలంగ నిచ్చి
దనుజేశ! లంక నీ తమ్మున కిచ్చి
యరిగి[2] మృడావాసమైన కైలాస
ధరణీధరమునందుఁదపసివై యుండు.
కాదేని బిరుదవై కదనరంగమున
మేదినీపతిచేత మృతిఁబొంది మీఁద
నొనరంగ విష్ణుసాయుజ్యంబు నొందు."
మని పల్కఁగన్నుల నలుకఁగెంపెసగ
నా యెడ వెసఁజంద్రహాసంబు వెఱికి
వ్రేయఁదలం[3]చె: నా విధమాతఁడెఱిఁగి
"యిదె చనుచున్నాఁడనే."నంచు నచటు
గదలి మనోవేగగతి లావు మెఱసి
చని చూత పున్నాగ చంపక క్రముక
పనస చందన జంబు పాటలీ వకుళ
కదళికా ఖర్జూర కర్పూరతరులు
మొదలుగాఁగల భూజముల సొంపు మిగిలి
బహుశిష్యగణవేదపఠనముల్ సెలఁగ,
మహనీయమణిదీపమాలికల్ [4]వెలుఁగ,
భాసురమంజరీఫల హోమధూమ
ధూసరీకృత లతాదుల నొప్పు మిగిలి,
కలకంఠ శుక [5]నీలకంఠ శారికల
కలహంసకల[6] రవ కలకలంబెసగ,
హుతదానమంత్రస్వరోదీర్ణమైన
కృతకాశ్రమము ద్రోణగిరిసమీపమున

1.ఁజేయఁదలఁచి –యొ. 2. నిరాతంకమైన. 3.చిన. 4.మెఱయ. 5. శారికాచంచరీక. 6. నాద.

నిర్మించి మునివోలె నియతితోఁగపట
నిర్మలాకృతిఁదాల్చి నేత్రముల్ మొగిచి
సన్నంపుటెలుఁగున జపమాల పూస
లెన్నుట మంత్రమై యెదిటికిఁదోప
నా వనంబున నుండ నాకాశవీథిఁ
బోవుచో మారుతపుత్త్రుఁ డీక్షించి:
"యిది యొక్కముని వనంబింత యొప్పగునె?
యిది నాఁడు లే; దిప్పుడెందువచ్చితినొ?
యెక్కడి దుగ్ధాబ్ధి; యెక్కడి మేరు?
వెక్కడి మునివనంబిది; త్రోవ దప్పెఁ.
దెరు విమ్మునీంద్రుచేఁదెలియంగ నడిగి
యరిగెదఁగా;"కంచు నవని[1]కేతెంచి
వనపక్వఫలములు వాంఛఁబుట్టింప
మునిశాపభయమున ముట్ట నోడుచును
మునిఁజేరఁజనుదెంచి మ్రొక్కి కేల్మొగిచి:
"మునినాథ! దుగ్ధసముద్రంబుకడకు
మనుజనాయకశిఖామణి యైన రామ
జననాథుపనుపునఁ జనుచున్నవాఁడ;
హనుమంతుఁడనువాఁడ; నధికమౌతృష్ణ
జనియించె; నిచ్చోట జలములు గలవె?
చెప్పవే."యనవుడుఁజిఱునవ్వు నవ్వి:
"దప్పి వో మా కమండలువుతోయములు
ద్రావు; మీ ఫలములు ద[2]నియంగ నమలు;
నీ వింక నీ రాత్రి నిద్రింపు మిచట.
నగచరోత్తమ! యతీతానాగతంబు
లగు మేర లెఱుఁగుదు నంతరంగమున;
రాము వంచించి యా రామునిదేవి
భూమిజఁజెఱగొని పోవ రావణుఁడు
అవనీశుఁ[3]డును వాలి నవలీలఁజంపి
లవణాంబునిధిఁగట్టి లంకపై విడిసి
యనిలోనఁగుంభకర్ణాదిరాక్షసులఁ
దునుమాడి యింద్రజిత్తును ద్రుం[4]చి వైవఁ
బుత్త్రశోకంబునఁ [5]బుట్టినయలుక
రాత్రించరేశుండు రణభూమిలోన
మయునిచేఁ బడసిన మహనీయశక్తి
రయమునఁగొని సుమిత్రాపుత్త్రు వైవఁ
బడిన యా సౌమిత్రిప్రాణముల్ వడయ
వడి నౌషధములకు వచ్చితి వీవు.
విను[6]ము నీ విప్పుడు వేయోజనంబు
లనిలనందన! వచ్చిత [7]నిల వేగమున.
నన్ను నధర్మాత్మునకుఁగానరాదు;
నిన్ను నుత్తమునిఁగా నిశ్చయించితిని.
జగదేకహితముగా జనియించెఁగాన
జగతీశుపని మీకు సమకూర్పవలయు.
దివ్యౌషధంబులు దీపించునట్టి
దివ్యమంత్రము లుపదేశింతు నీకుఁ;
గంజాప్త నుదయంబుఁగని శక్తి మిగు[8]ల
సంజీవనీ ముఖ్య సకలౌషధములు
కలవు మా వనమునఁ; గనుఁగొని యందు
వలసినయవి గొంచు వడి లంక కరుగు.
కనురెప్పవెట్టెడుకంటె వేగమునఁ
జనియెదు నా మంత్రసామర్థ్యమునను."

1. కి డిగ్గి. 2. దయక. 3. డొక కోల నా వాలిఁ. 4. చెనపుడు – పు. 5. బొదివిన. 6. మిప్పు డిరువదివేల యోజనము, మూడు లక్షలు వేయోజనంబు 7.ధిక. 8.లు.

ననవుడుఁ గపటసంయమిఁజూచి పవన
తనయుండు వల్కె:"నో తాపసాధీశ!
యక్కడ లక్ష్మణుండబ్బంగి నుండ
నిక్కడ నుచితమే యిటు నాకు నిలువ?
ఫలములు నా కేల పతి[1]పంపుకార్య
ఫలముగా సౌమిత్రిఁబడయకమున్న?
నిద్రవోవుట నాకు నీతియే? దీర్ఘ
నిద్ర గైకొని రామనృపుతమ్ముడుండ?
జలము లల్పంబులు సాలవు; లేదె
నలినాకరంబైన నదియైన;"ననుడు
"నున్నది చేరువ నొక దివ్యసరసి;
కన్నులు మూసి యా కమలాకరమున
నమృతోపమానంబులగు నిర్మలోద
కములు ద్రావిన దివ్యకాయుండ వౌదు.
దృగ్గోచరములగు దివ్యౌషధములు;
దిగ్గనఁజను."మంచుఁదెరువు సూపుటకుఁ
గపటసంయమి శిష్యగణముఁబంచుటయుఁ
గపివీరుఁడేతెంచి కనియె నక్కొలను.
మాకంద మందార మాధవీ వకుళ
శాకోట కుటజకుచందనసాల
నీపార్జునాశోక నింబ కదంబ
తాపించ తరులసత్తటములదానిఁ,
గమనీయ కోమల కమల కల్హార
విమలకైరవముల విలసిల్లుదాని,
లలితకల్లోల డోలాకేళి[2]ఁదేలు
కలనాద కలహంస గతులొప్పుదానిఁ,
బటుహంస[3]చంచుచుంబక[4]బక క్రౌంచ
పటల కారండవ ప్రతతులదాని,
వెనుకొని తముఁబిల్చి విరహులమీఁద
బనిచిన గెల్చి నిర్భరవృత్తి గొన్న
విపులాభిమానార్థవితతు లీకున్నఁ
గుపితుఁడై రతిరాజు కొఱ్ఱులఁబెట్టె
ననఁ బక్వబంధంబులై వాఁడి మిగిలి
మొనసిన కైరవ ముకుళాగ్ర శిఖల
మూగి చలింపని మొకరితుమ్మెదల
బాగొప్ప నొప్పుల బలసినదాని,
మఱికొన్ని యెడలను మకరందములకుఁ
దెఱపి సూపక తమ్ముఁ ద్రిప్పుచునున్న
కమలగేహాంతరకమలకుఁబ్రీతి
సమరీతి మంగళాచారగీతములు
నలిఁబాడుగాయక [5]నాయకు లనఁగ
మెలపున నందంద మృదురీతి మ్రోయు
మధుపానరసమత్త మధుకర[6]తతుల
బధి[7]రాబ్జపుట సమీపము లొప్పుదానిఁ,
గాము నుగ్రాక్షుచేఁగ్రమ్మఱఁబడయఁ
గామించి [8]తీరమాకందబృందములు
నలరు నగ్నులలోన నాజ్యహోమములు
చెలువంద నందంద చేయు చందమునఁ
జిలుకలు చంచులఁజించినఁ దొరుగు
ఫలరసధారలు పర్ణాగ్రవీథిఁ
దొలఁగక యురిలి చెందొవలలోఁదొరుగు
పొలు పెంతయునుజూడఁబొసఁగెడుదాని,

1.పంచుకోర్కి. 2. లోల. 3. వేష. 4. పిక. 5. నాదంబు. 6. రుతుల. 7. రదిక్తట. 8. రతియు.

ఫలరసంబులు వచ్చి పైపయిఁదొరుగ
నొలసి చెందొవలలో నుండరాకున్నఁ
దొలఁగునుజ్జ్వలహోమధూమంబు లనఁగ
నలు లాకసంబున [1]నమరెడుదాని
నా కంజపత్రంబులను పల్లెరముల
శీకరాక్షతములు సెలువొంద నునిచి
కొల నప్పుడుత్ఫుల్ల కువలయవలయ
దళవిలోచనములఁదనరాక కెదురు
చూచు తెఱంగున శోభిల్లుదానిఁ,
జూచి దగ్గఱ వచ్చి సుఖకేలిఁదేలి
యడరుసమ్మదమున నానందమంది
కడువిస్మయము నొంది కన్నులు మూసి
యక్కొలనికి డిగ్గి హనుమంతుఁడంత
నెక్కొన్నతృష్ణతో నీరు గ్రోలంగఁ

మకరి హనుమఁగబళించుట

బొలుపార సంసారభూరివారాశి
[2]మలయుచు వర్తించు మాయావధూటి
విషయరసంబులు వేడ్కతోఁగ్రోలు
తృషితునిఁగబళించు తెఱఁగు దీపింప
నురువడి నందుండి యొక మహామకరి
హరినాథుపాదంబు లలమి పట్టుటయుఁ
దగిలిన యంఘ్రులుద్ధతశక్తిఁదిగిచి
తిగువఁజాలక చాలధీరుఁడై నిలిచి
యిది[3]యెట్టిదో యని యేర్పడఁజూచి
మది వాయుసూనుండు మకరిగా నెఱిఁగి
యంత[4]కంతకు మది నలుక రెట్టింప
నంతలో నతినిష్ఠురాకారుఁడగుచు
వేవేగ రఘురామవిజయవల్లరుల
కావాలమై వాలు నా వాల మెత్తి
రాగరసోద్రేక రావణయోగ
భోగసంచితపాపములు దుల్చుపగిది
వాలమంకించి దుర్వారుఁడై విజయ
లోలుఁడై మకరిపం[5]డ్లను దుల్ల నేసె.
సంతతముని [6]వరశాపరోగమున
కంత మీ యౌషధ మని మ్రింగుకరణి
నఱిముఱి మకరి మహారోష మెత్తి
మెఱసి యా హనుమంతు మ్రింగఁ
[7]జొచ్చుటయు,
"నక్కటా! రాము కార్యము [8]చిక్కువడియె
నిక్కడ దీనిచే నిట్టి చందమునఁ
దెగిపోదునో? యింకఁదెఱఁగేది?"యనుచుఁ
దగ విచారించి యుద్ధతి వాయుసుతుఁడు
"కడుపులోపలఁజొచ్చి కడతేర్తు."ననుచు
నొడిసి మ్రింగుచునున్న నూరక యుండి
పదిలుఁడై యంధకూపముఁబోనిమకరి
యుదరంబుఁజొచ్చె నా యురుబాహుబలుఁడు
అంత నా మకరియు నాహారబుద్ధి
సంతోషమునఁబోయె జలమధ్యమునకు.
నా వీరవరుఁడంత నలుకతో దాని
ప్రేవులు నరములు పెనఁచి త్రెంచుచును
నడరినకడఁకతో నమ్మహామకరి
కడుపులోపల విషకబళంబువోలె

1.నలరెడు , నాడెడు. 2. మలఁగు. 3. యేమిటో. 4. కాంతకనిభుం డలుక. 5. డులు. 6.కృత. 7. జూచు. 8. నిల్వఁబ.

నఱుగక తిరుగుచు ననలంబు భంగిఁ
జుఱువుచ్చఁదొడఁగిన స్రుక్కి యమ్మకరి
దేహంబులోపల ధృతి దీర డించి
దాహంబుపెంపున ధరియింప రాక
వఱువట్లు[1]వట్టెడు వదనగహ్వరము
తెఱచి ని[2]ల్పుటయు నత్తెరువున వచ్చి
క్రూరునక్రగ్రాహఘోర[3]ప్రవాహ
వారిపైఁబడుటయు వాయునందనుఁడు
పెనఁచి త్రెంచిన దాని ప్రేవులు ముద్ద
గొని వచ్చి చెచ్చెఱఁగుత్తుకఁదుఱిమె.
నా లోన మకరియు"నాహార మఱుగఁ
బోలదు పొ."మ్మని బుద్ధిఁజింతించి
పరవశ యగుటయుఁ బవననందనుఁడు
దరిఁజేర్చి మకరి నుద్ధతి వ్రచ్చి వెడలి
[4]కోరి చూడఁగ నొప్పె ఘోరాంధకార
దారుణనిర్ముక్తతరుణార్కు పగిదిఁ.
బ్రళ[5]యారుణోదగ్రబడబాగ్ని శిఖలు
కలయఁబర్విన [6]నాఁటి ఘనపయోరాశి
కరణి నమ్మకరి రక్తములతోఁబెరసి
యరుణమై [7]కనుపట్టె నప్పు డా సరసి.
యంత నా మకరియు నమరియై యమరి
యంతరిక్షమున నుద్యద్విమానమున
జలదంబులోపలఁ జపలత మాని
మెలపొందు తిరమైన మెఱుపుచందమున
నిలిచి మారుతిచేత నిజశాపముక్తి
గలిగిన ముదమంది కపిముఖ్యు[8]ఁజూచి
"యో కపికుంజర! యో వానరేంద్ర!
నీ కతంబున శాపనిర్ముక్తిఁగంటి;
నే నింకఁబోయెద నింద్రలోకమున;
కేను నీ కొకవార్త యెఱిఁగింపవలయు.'
నని మున్ను హనుమంతు నా[9]కొలనికినిఁ
బనిచిన కృతకతాపసిఁజూపి పలికె:
"వానరోత్తమ! మునివరుఁడు గాఁ[10]డితఁడు;
వీని నమ్మకుమయ్య; వీఁడు రాక్షసుఁడు.
చలమున దానవేశ్వరుని యోగమున
బలియుఁడై నినుఁజంపఁబనిపూని వచ్చి
యే నిందులో నున్కి యెఱిఁగి నాచేతఁ
బూని నిన్ జంపింపఁ బుత్తెంచినాఁడు.
వీఁడు[11]వధ్యుఁడు నీకు; వీని నమ్మకుము;
వీఁడొప్పఁ;డిట వీని వేవేగ చంపి
పొ మ్మౌషధములకు భుజశక్తి మెఱసి;
యిమ్ముల ద్రోణాద్రి కిదె త్రోవ నీకు."

ధాన్యమాలినికథ

నన విని హనుమంతుఁడాశ్చర్యమంది
వనితఁగనుంగొని [12]వలనొప్పఁబలికె:
"మదిరాక్షి! మును నీవు మకరివై యిపుడు
త్రిదశభామినివైన తెఱఁగేమి?"యనిన:
"వినవయ్య! పావని! వీరాగ్రగణ్య!
కనకాద్రిసమధైర్య! గాంభీర్యధుర్య!

1.గట్టిన. 2.ల్చు . 3.దుర్వార. 4. యా సమీరాత్మజుఁడంధకారంబుఁ – బాసిన బాలార్కుపగిది దీపించెఁ. 5. యకాలమునాఁటి. 6.యట్టి. 7. కడునొప్పె. 8. కనియె –నో. 9. సరోవనికిఁ 10. దరయ. 11. నీకును వైరి. 12. వరసత్త్వధనుఁడు.

ధాన్యమాలిని యనఁదనరు గంధర్వ
కన్యక; నా పూర్వకథ యెఱిఁగింతు:
నఖిలలోకారాధ్యుఁడగు సదాశివుఁడు
సుఖగోష్ఠి రజితాద్రి శోభిల్లుచుండ
నరుదార నేఁబాడి యాడి మెప్పించి
హరుచేత నసమానమగు విమానంబు
వడసి యిక్కొలనిలోపల జలక్రీడ
లెడపక కావింప నేఁగుదెంచుటయు
శాండిల్యుఁడనుముని చనుదెంచి నన్ను
[1]నిండిన ప్రేమంబు నెలకొనఁజూచి
యా లోనఁదనలోన నానందకేళి
నాలోకనాలోలుఁడై తేలి తేలి
కొనకొని తూఁకొన్న కోర్కుల [2]వ్రాలి
మనసిజ జ్వరమున మానంబు దూలి:
"యేను బుణ్యాత్ముఁడ, నేతపోధనుఁడ,
నే నేడ, యెలనాఁగ లేడ పొ."మ్మనక
యూని నన్ గామించుచున్నక న్నెఱిఁగి:
"యేనేడ; నీవేడ; యీ దృష్టి యేడ?
నీవు తపస్వివి; నీవు పుణ్యుఁడవు;
భావింప నిది తపఃఫలవిఘ్నకారి."
యన విని మునినాథుఁడతికాముఁడగుచు
ననుఁజూచి మదిలోనినానఁబోవిడిచి
"యిది తపఃఫలసార మెలనాఁగ! నాకు;
నిది పుణ్యఫలసార మెలనాఁగ! నాకు
నిది స్వర్గసోపాన మెలనాఁగ! నాకు;
నిది మోక్షసాధన మెలనాఁగ! నాకు;"
ననిన"రజస్వల నటుగాన నేఁడు
మునినాథ! నను నీకు ముట్టగా రాదు.
ఇమ్మూఁడుదివసంబు లేను[3]మీ యింట
నెమ్మితో వసియించి నిజశుద్ధిఁబొంద,
మఱి పొందు."మని గంధమాదనంబునకు
నెఱి నేఁగి మునియింట నిష్ఠతో నుండ
దిక్కులు సాధించి తివిరి రావణుఁడు
నక్కొండ సబలుఁడై యా రాత్రి విడిసె
నా పర్వతాగ్రంబునందు నేఁబాడ
నా పాట విని దశాననుఁ డేఁగుదెంచి
తన పెంపుఁ దన సొంపుఁదన ప్రతాపంబుఁ
దన పేరు నెఱిఁగించి తగ బుజ్జగించి:
"వనిత! నీ రూపయౌవనవిలాసములు
మునుమిడి తుదముట్ట ముట్టవే నన్ను."
ననినఁ"బరాధీన, నటుగాన నీవు
నను ముట్టఁదగ."దన్న నరభోజనుండు
"నరయ రజస్వలలైన కామినులుఁ
బరకామినులు సూవె భామ! నామెచ్చు;
వనిత, నన్ గాఱింపవలదు ర."మ్మనుచు
ననుఁబ్రియోక్తులఁదేల్చి నాతో రమింప
నతికాయుఁడుదయించె. నంత నా పుత్త్రు
నతివేగమున దానవాగ్రణికిచ్చి
దివసత్రయంబును దీరినవెనుక
ప్రవిమల తనుశుద్ధిఁ బాటించి యేను
మునిగణాధీశ్వరుముందఱ నిలువఁ
గనుఁగొని నా యున్న గతి వివేకించి
నా యింటిలో నుండి నను డాఁగురించి
పోయి నీవెవ్వనిఁబొందితి ప్రీతి?

1.నిండు జవ్వనమున నెలకొన్న. 2. మించి. 3. నిచ్చోట.

నింతి! నీ యౌవనంబెవ్వఁడు గొనియెఁ?
జింతింప కిట్లేలచేసితి వీవు?
పరమపరిజ్ఞాన భావమార్గమున
నరసిచూచిన నది యట్టిదకాదె?
పరహిత మేయూరు; పడఁతు లేయూరు?
గురుశీల మేయూరు; కొమ్మ లేయూరు?
జలజాక్షు లేయూరు; సత్య మే యూరు?
కలకంఠు లేయూరు; కరుణ యేయూరు?"[1]
అని[2]తూలఁగోపించి యమ్మునీశ్వరుఁడు
ఘనశాప మిచ్చెను గరుణ పోవిడిచి:
"యీ సరోవరమున నీ విలాసంబు
గాసిగాఁబడి[3]నీవు [4]గ్రాహమై యుండు.
మెందును గడుఁబుణ్యహీనుఁడై నిన్నుఁ
బొందినవాఁడును బుత్రమిత్రాది
బలములతోఁగూడ భస్మమై పోవఁ
గలఁడింక నీ పాతకంబున."ననుచు
శాపమిచ్చుటయును జలనంబు నొంది
యా పుణ్యనిధిమ్రోల హస్తముల్ మొగిచి
"యో మునివల్లభ! యో మునిచంద్ర!
యో ముని సింహమ! యో ముని శ్రేష్ఠ!
యీ శాపజలరాశి నేతేపఁగడతు?
నీ శాపదావాగ్ని నే నీట నార్తుఁ?
గరుణింపవే దయాకర! నన్ను."ననుచు
నురుభీతి నొందుచు నున్న నన్జూచి
తిరమైన సుజ్ఞానదృష్టి నూహించి
పరమకృపామూర్తిపరుఁడునై పలికెఁ:
"గామిని! యొక కొంతకాలంబు సనఁగ
రాముకార్యార్థమై రానున్నవాఁడు
హనుమంతుఁడిచటికి; నతనిచే నీకు
ఘనశాపనిర్ముక్తి గలుగుఁబొ."మ్మనుచుఁ
బోయె గంగాతీరమునకు నమ్మౌని;
పోయె శాపం; బేనుఁబోయెద నింక."
నని చెప్పి దీవించి యా సరోజాక్షి
యనిలజు వీడ్కొని యరిగె నద్దివికి.

కాలనేమిహననము

నెడపనికడఁకతో నిట కాలనేమి
కడ వచ్చి నిలిచె నా కపికులోత్తముఁడు.
నప్పు డప్పాపాత్ముఁడచల సమాధిఁ
దప్పకయున్న చందమునఁగూర్చుండి
[5]యొడలిపూరంబుతో నురమెల్ల విచ్చి
నడుము నిక్కించి యానన మొప్ప వంచి
కపటచింతావృత్తిఁగన్నులు మూసి
జపమాల వరుస పూసలు త్రోసి త్రోసి
నిక్కంపుజపముగా నెఱి నోరు గదల
[6]నక్కలిఁగను విచ్చి హనుమంతుఁజూచి:
"యీ యున్న మదు వేడ; యీ తడవేడ?
పోయినపని యెంత; ప్రొద్దెంతవోయె?
నొలసి నీ మదిలోన నుపదేశవాంఛ
గలదేని గురుపూజ గలదె యేమైన

1.గతిదప్ప నడచిన కాంతల జముఁడు - నతిబాధలను బెట్ట కతఁడేలమాను - నని...
2. తూఱ. 3. క్రూర, జల. 4. గ్రాహివై . 5. యదరి నాసికతుద నట దృష్టి నిలిపి. 6. నక్కిలి.

మాకిప్పు"డనవుడు మారుతాత్మజుఁడు:
"నీకిదె గురుపూజ; నెమ్మిఁగొ."మ్మనుచుఁ
బ్రథననిష్ఠురుఁడు నిర్భర[1]వృత్తి వాని
పృథుబాహుమధ్యంబుఁ బిడికిటఁబొడిచె.
నక్షణంబున దైత్యుఁ డా రూపముడిగి
పక్షియై రణవీథిఁ బావనిఁగదిసెఁ.
గదియుటయును బట్టి కడిమి దీపింపఁ
జదిపి ఱెక్కలు రెండు సరి ద్రుంచి వైచె.
నా రూపముడిగి మాయాశక్తి మెఱసి
ధీరసింహాకృతి దివికి లంఘించి
గర్జించి దంష్ట్రలఁగదు నుగ్రుఁడగుచుఁ
దర్జించి రణవీథి దర్పించె నసుర.
యలయక హనుమంతుఁడక్కాలనేమి
తల బిట్టువగుల నుద్ధత[2]ముష్టిఁబొడిచెఁ;
బొడిచిన నా రూపుఁబోనిచ్చి యసుర
కడఁగి సుగ్రీవుఁడై కదియ నేతెంచి:
"యిది యేమి మారుతి! యిచట నేమిటికిఁ?
బద పద, లక్ష్మణుప్రాణముల్ వచ్చెఁ.
దొలఁగక నీవింక ద్రోణాద్రి కరుగ
వల దౌషధంబులు వలదింక[3]మనకు.
ననవుడు హనుమంతుఁడతఁడు సుగ్రీవు
డని చూచి తెలిసి కాఁడని నిశ్చయించి
యలిగి రాక్షసు[4]నుర మదరంట వ్రేయ
నిలఁగూలి మూర్ఛిల్లి యింతలోఁదెలిసి
యతఁడును శతశృంగుఁడై విల్లు దాల్చి
యతిశాతశరముల[5]నడరి నొప్పింప
ముష్టిఘట్టనముల మొగిఁబాదహతుల
నష్టసత్త్వునిఁజేసి నలిఁజిక్కువఱిచి
యమితసత్త్వక్రీడ[6]నవలీలఁదిగిచి
కమలనాళముఁద్రెంచు గంధసింధురము
పరుసున రాక్షసప్రవరు మస్తకముఁ
దెరలిచి వెస నుల్చి త్రెంచిపో వైచి
నలి నేచి వెస సింహనాదంబు సేసి
తొలఁగక మారుతి ద్రోణాద్రి కరిగె.
నరిగి యా గిరిమీఁద నౌషధలతలు
పరికించి పరికించి పవననందనుఁడు
బహు[7]దివ్యలతికా విభాభాసమాన
మహిమయు నిర్మలమణిగణప్రభల
దీపవృక్షంబులదీప్తులఁ బర్వి
దీపించు నక్కొండఁద్రిమ్మరి చూచి:
"హితపుష్పగంధంబు లివె లత."లనుచు
నతఁడు డగ్గఱిపోవ నవి డాఁగిపోయె.
నంత నా హనుమంతుఁడంతరంగమునఁ
జింతించి సంతాపచిత్తుఁడై పలికె:
"నో పర్వతాధీశ! యో యద్రిరాజ!
యో పుణ్య[8]వర్తన! యో గిరిచంద్ర!
యనఘుండు రఘురాముఁడౌషధంబులకుఁ
బనిచిన వచ్చితిఁబనిపూని యేను.
నిన్నిలోకములకు హితవైన పనికి
నన్నేలవంచింప నగరాజ! నీకు?
నడరి నీ యందున్న యౌషధలతలు
పొడసూపు వేవేగఁబోఁబని గలదు.

1,2. శక్తి. 3. మగుడు-మన. 4.తల యద. 5. హనుమంతు నొంప. 6. నడరి లంకించి. 7.దీప. 8.వత్సల.

ఇమ్ముల నిది లోకహితకార్యమగుట
మిమ్ము వేఁడెద; [1]మీరు మీ ప్రభా[2]వములు
దీపింపుఁడీ యోషధీలతలార!
చూపుఁడీ నాకు మీ సురుచిరాకృతుల!"
నని పల్క వంచన నపుడు తేజములు
పొనుపడఁదన కవి పొడసూపకున్న:
"నగకులోత్తమ! నీవు నా రాక సూచి
తగుఁబ్రియం బొనరింపఁ; దగ దూరకునికి."
నని తన్నుఁబ్రార్థించి యడుగుచునున్న
తనకు నౌషధములు ధరణీధరంబు
చూపకుండుటయును జూచి యెంతయును
గోపించి వానరకులవజ్రపాణి:
"యే నెంతవేఁడిన నేల నీ మనసు
నానదు నాయెడ నగకులాధముఁడ!
తలకొని ఱాలకు దయగల్గు[3]మన్నఁ
గలుగునే గుణశూన్యకఠిన[4]మూర్తులకు?'
నని యుగ్రకోపాగ్నులంగరోమములఁ
గనదగ్నికీలలై క్రమ్మ[5]నందంద
రాముతో నెదిరిన రావణాచలము
నీ మెయిఁబెఱుకుదు నిఁక ననుమాడ్కి
దశయోజనముల విస్తారంబుఁబంచ
దశయోజనోన్నతత్త్వంబును గలుగు
నాభీలతరశైల మవలీలఁబెఱికె
భూభాగ మగల నభోభాగ మద్రువ.

చిత్రసేనాదులు హనుమనడ్డగించుట

నపు డా గిరి సురేంద్రుననుమతిఁగాచు
తపనతేజులు త్రయోదశకోటిసంఖ్య
గలచిత్రసేనాదిగంధర్వ [6]పతులు
బలశౌర్యములు మీఱఁబావనిఁజూచి:
"యిది దివ్యగణవాస; మిది మేరుతుల్య;
మిది జగజ్జీవనం; బిది నీకు వలదు.
నీ కిది దక్కదు నెఱి డించి పొమ్ము;
పోకున్నఁబ్రాణముల్ పోకుండ."వనినఁ
గదనోగ్రసమవర్తి కపివీరుఁడలిగి
వదలనికడిమిమై వారి నీక్షించి
బంధురంబగు వాలపాశంబుతోడ
బంధించి బంధించి [7]బలువిడి ద్రిప్పి
యలుకమైఁగొందఱ నబ్ధిలో[8]వైచె;
నలుకమైఁగొందఱ నడరి [9]కారించె;
నలుకమైఁగొందఱ నదరంట[10]వ్రేసె;
నలుకమైఁగొందఱ నవనిపైఁ[11]గూల్చె.
నా మహావీరునుద్ధతశక్తిఁజూచి
సోమింపరాదని స్రుక్కి కేల్మొగిచి:
"యో కపికుంజర! యో వానరేంద్ర!
యీ కొండఁగొని యేఁగు మెలమితో నీవు."
నని వాయునందను నర్థి దీవించి
వినుతించి గంధర్వవీరులు దొలఁగ

1.నేను. 2.వంబు – దీపించు దివ్యౌష. 3.న. 4. చిత్తు. 5. ఁబైఁగ్రమ్మి. 6. వరు. 7. వడిఁ ద్రిప్పిత్రి..... 8.వైచి– య. 9. కారించి–య. 10. వ్రేసి–య. 11. గూల్చి– యలుకమైఁ గొందఱ నందంద మోది– యలుకమైఁ గొందఱ నడరి నొప్పింప.

నధికసత్త్వోన్నతి ననిలనందనుఁడు
కుధరంబు బిట్టెత్తికొని [1]మింటి కెగసి
కడువేగమున భయంకరవృత్తి దోప
నడరి జితారాతియై సొంపు మిగిలి

భరతుని స్వప్నము

భూచరఖేచరాద్భుతవేగుఁడగుచు
నా చందమునఁబోవ నా మధ్యరాత్రి
భామిత్రమిత్రు[2]లు భరతుస్వప్నమున
రామసౌమిత్రులు రణభూమిలోనఁ
దల నూనియలతోడఁదనువులు డస్సి
బలహీనులై [3]క్రుస్సి పంకమధ్యమునఁ
బడి పలవించుచు బహురోదనంబు
లుడుగక కావించుచున్న బిట్టులికి
భరతుండు మేల్కని పాపంపుఁగలకుఁ
బరితపించుచు వెలుపలి కేఁగుదెంచి
కలలోన రామలక్ష్మణులున్న తెఱఁగుఁ
దలపోసి తలపోసి తలఁకుచు నుండఁ,
దొడఁగి దానికిఁదోడు దుర్నిమిత్తములు
గడఁగి పెక్కులు దోపఁగా భీతినొంది:
"యిది యేమిపాపమో! యిదియేమి తెఱఁగో!
యిది యింక నిటమీఁద నేమిగాఁగలదో!
రామసౌమిత్రు లరణ్యమధ్యమున
నేమైరో! జానకి యేమైనయదియొ!
యెన్నంగఁబదునాలుగేండ్లును నిండు
చున్నవి; వినఁగరా దొక వార్తయైన.
నా సత్యధనులకు నా యుదారులకు
నా సదాచారుల కా కృతార్థులకు
నే కీడు రాకుండ నేను నా సుకృత
పాక మిచ్చితి."నని భరతుండు పలికి
భావించి వేదతత్పరుల భూసురుల
వేవేగ రావించి వేదోక్తయుక్తి
సకలదానంబుల సకలధర్మముల
సకలహోమంబుల శాంతి చేయించె.
నా లోన హనుమంతుఁడాకాశవీథి
నా లోన బాలార్కుఁడై వచ్చి వచ్చి
బలిసిననిష్ఠతో భరతేశుఁ[4]డున్న
పొలుచు నందిగ్రామపురిఁజేర వచ్చి
ఘనజటాభారవల్కలములతోడ
ఘనఘనశ్యాముఁడై కమలాప్తకులుఁడు
భరతుఁడా రఘురాముభంగిఁదోచుటయుఁ
గర మద్భుతంబంది కపిముఖ్యుఁడపుడు:
"సౌమిత్రి మృతుఁడైన జానకి డించి
రాముఁడొక్కరుఁడిటురాఁబోలు."ననుచు
"నడుగుదునో!"యంచు,"నడుగఁబొ."మ్మనుచు
గడఁకతోఁదలపోసికపికులోత్తముఁడు
శరణాగతత్రాణ [5]సద్ధర్మనిరతుఁ
డరయఁగ రఘురాముఁడభిరామబలుఁడు
తన సూనృతము డించి తన పేరుడించి
తన కులసతి డించి తమ్ముని డించి
యంగదుసుగ్రీవు లాదిగాఁబ్లవగ
పుంగవకోటులఁ బోరిలో డించి

1.మీఁది. 2.ఁడొ. 3.స్రుక్కి, యుండి. 4. డుండఁ-బొ. 5.చరితార్థచరితు.

మొనసి రావణుఁబ్రాణములతోడ డించి
తన మేనుఁదెచ్చునే దశరథాత్మజుఁడు?
మానవసామాన్యమతిఁజేసి రాము
నే నేల చూచితి నీ పిన్నచూపు?
ఒలసి రామునిఁబోలు నొక తపోధనుఁడు
కలిగినాఁ; డింతియకాఁబోలు!"ననుచు
నతివేగమున లంక కరిగెడుత్రోవ
నతులబలో[1]దాత్తుఁడై పోవఁబోవఁ
గలగన్న భరతుఁడాకాశంబుఁజూచి
యలఘుఁడై చనుచున్న హనుమంతుఁగాంచి
"యిట తోప నేలకో యీ దుర్గ్రహంబు
పటుబాణముల దీనిఁబడనేయవలయు.'
నని శరచాపంబు లాటోప మొప్ప
ఘనసత్త్వుఁడప్పుడు కైకొన్నఁజూచి.
కాకుత్థ్సతిలకుఁడాకర్ణించుకొలఁది
నాకాశమున నొక్క యశరీరి పలికె:
"నితనిదిక్కున నీవు హితబుద్ధి సేయు;
మీతఁడు మీ బంధుఁ; డీ వల్గ వలవ."
దని యొప్పఁబలికిన యశరీరిపల్కు
విని శరచాపముల్ విడిచె[2]నా ఘనుఁడు.

మాల్యవంతుఁడు హనుమతోఁబోరుట

నంతన నా హనుమంతుఁడంభోధిఁగదియ
నంతలో రాక్షసు లక్షీణబలులు
నుదితబలోదగ్రు లుగ్రవిక్రములు
పదివేలకోటులు బలిసి తన్గొలువ
రావణుపనుపున రణజయస్ఫురణ
వావిరి నమ్మాల్యవంతుండు వచ్చి
చదల నెదుర్పడి జలధిమధ్యమునఁ
బొదివి యా హనుమంతుఁ బోనీక కదిసెఁ.
గదిసిన నక్కొండ ఘనబాహుశక్తిఁ
బదిలంబుగాఁబట్టి పవననందనుఁడు
దాఁకిన, ఘనభుజాదర్పంబు[3]మెఱసి
వీఁకతో రాక్షసవీరు[4]లుఁగదిసి
పరశు తోమర చక్ర పట్టిస ప్రాస
కరవాల శూల ముద్గర భిండిపాల
తతుల నొప్పింప, నుద్ధతిఁబెచ్చు పెరిగి
యతుల[5]విక్రమదక్షుఁడవి లెక్కగొనక
యమరు లచ్చెరువంద ననిలనందనుఁడు
సమర[6]లీలాభీలచటుల [7]వాలమునఁ
గడఁకతో నొడిసి రాక్షసవీరవరుల
వడిఁ[8]బట్టి చుట్టి యవ్వనధిలో వైచె.
భంజించెఁగొందఱఁబదతాడనముల;
భంజించెఁగొందఱ భయదనాదముల;
భంజించెఁగొందఱఁబటువాలహతుల;
భంజించెఁగొందఱఁ బరుషోగ్రదృష్టిఁ
గొందఱఁబడఁద్రోసెఁ; గొందఱఁజంపెఁ;
గొందఱఁగారించెఁ; గొందఱనొంచె:
నంత రోషాయత్తుఁడై మాల్యవంతుఁ
డంతకాకారుఁడై హనుమంతుమీఁద

1.దగ్రు. 2. నవ్విభుఁడు. 3. పేర్మి. 4. లందఱును- బ. 5. బలాధ్యక్షుఁడవి. 6.లోలా. 7.వేగ. 8. జుట్టి త్రిప్పి.

నెనయ బాణములు [1]వేయేసి యేయుటయు
ఘనవాలమున వాని ఖండించివైచి
యలుక విల్విఱిచి యల్లటుపాఱవైచి
బలుతోఁకచేఁ గాళ్లు బంధించి యెత్తి
వడి వైచుటయు మాల్యవంతుండు [2]మగుడి
పొడిచె నమ్మారుతపుత్రుశూలమున.
నది లెక్కసేయక యతఁడున్నఁజూచి
యదరులు సెదరంగ నత్యుగ్రశక్తి
నురము నొప్పించిన నురుశోణితంబు
లురువడి దొరుగంగ నొక్కింత నిలిచి
యలుకతో[3]ఁగపివీరుఁడసమున వాని
తలఁ[4]దాఁచి చని వియత్తలమున [5]నిలిచెఁ.
దలకొని దివిజులు తలలూఁచి పొగడఁ
దలఁదన్నుటయు వాని తలబిట్టు వగిలి
యోలిఁగీలాలంబు లొలుక లోఁదారి
యాలోన మూర్ఛిల్లి యంతలోఁదెలిసి:
"కదనరంగమున నిగ్గదఁగదా నీకుఁ
దుద."యంచు గద యల్కతో బిట్టువైచి
తడయక యది దాఁకుతఱి మంటలెగయ
వడిఁజూచి యమ్మాల్యవంతుండు వలికె:
"నోరి వానరుఁడ! యీ యుదధిలో నద్రి
బోరనఁబడవైచిపో; నిన్నుఁజంప;
మొనసేసి తొల్లి సముద్రమధ్యమున
వినతాత్మజుని నెక్కి విష్ణుండు వచ్చి
నా తోడ యుద్ధంబు నలిఁజేసి చేసి
భీతుఁడై చాలక పెనుపేది పోఁడె.
లోకంబు లెఱుఁగు;[6]నుల్లోక మీ కడిమి.
నీ కోర్వఁగా రాదు నెఱిఁబోర నన్ను."
ననవుడు హనుమంతుఁ డామాల్యవంతుఁ
గనుఁగొని పలికె నుత్కటకోపుఁడగుచు:
"యుద్ధమధ్యమున మహోద్ధతి మెఱసి
వృద్ధరాక్షస! నీవు వెఱవక నన్నుఁ
గదియ నెవ్వఁడ?"వని [7]కదియు నవ్వీరు
మదభాషలకు నల్గి మాల్యవంతుండు
ఘన[8]చంద్రహాసోగ్రఖడ్గ మంకించి
హనుమంతువక్ష ముద్ధతశక్తి వైవ
నదివజ్రనిభకాయుడగు నాంజనేయు
విదితంబుగాఁదాఁకి వెసఁబెల్లు విఱిగె.
ననిలజుఁ డా ఖడ్గహతి[9]కింత నొచ్చి
కినిసి నిశాచరుఁగిట్టి బిట్టలిగి
భూతభయంకరాద్భుత వాలమెత్తి
యాతనిమెడఁజుట్టి యలుకతోఁబట్టి
చెలఁగి యాకసమునఁజిఱిఱిఁద్రిప్పి
యలఘువిక్రమశీలుఁడబ్ధిలో వైచె.
వైచినఁబడి మాల్యవంతుఁ డా త్రోవ
వే చని పాతాళవివరంబు చొచ్చె.
హతశేషరాక్షసు లన్నిదిక్కులకు
ధృతిదూలి పఱచిరి దివిజు లుప్పొంగఁ.
గొండంతగెలుపుతోఁగొండతో నమర
మండలి వొగడ ధీమండనుండరిగెఁ.

1.నూఱేసి (సెనే) 2. గినిసి. 3. హనుమంతుఁడచలుఁడై. 4. దన్ని. 5. కెగసె. 6.నాలో నున్న కడిమి. 7. కడిఁదియ. 8. సత్త్వమునఁబేర్చి. 9.ని.

లక్ష్మణునికై రాఘవుఁడు శోకించుట

బర్వతదీప్తిప్రభాతవిభ్రాంతిఁ
బర్వినభీతిమై భానువంశజుఁడు
సమరలక్ష్మీరతిశ్రమ నిద్రఁబొందు
క్రమమునఁ జెలువుఁడై రణశయ్య నున్న
తమ్మునిఁ గనుఁగొని:"తమ్ముఁడా! నీవు
తమ్ముఁడవై యుండఁదప[1]మూననైతి.
నిల జీవులకునెల్ల నిదె వేగెఁబ్రొద్దు;
పొలుపేది నా పాలి ప్రొద్దస్తమించె.
నఱిముఱి నడవిలో నాలిఁగోల్పడితి;
నెఱయ నేఁడాజిలో నిన్నుఁగోల్పడితి.
గెడ నాకు నైన దుష్కీర్తిపంకంబు
కడుగ దిక్కెవ్వరు గలరు సౌమిత్రి!
"మానపయోనిధి మహనీయశీలు
నా నోచికన్న యున్నతపుణ్యలోలు
నేను నీచే నమ్మి యిచ్చి[2]న నకట!
కానలఁగొనిపోయి కడతేర్చి తన్ను;
యే నేమిచేయుదు నిటమీఁద."నన్న
నేను సుమిత్రతో నే మన నేర్తుఁ?
దుదిఁబోయి భరతశత్రుఘ్నులు నన్నుఁ
గదియ[3]ంగ వచ్చి"లక్ష్మణుఁడేఁడి?"యనిన
నేమని చెప్పుదు; నేమని పోదు
నా ముఖంబునను దైన్యము దోప నింక!
[4]దీనికిఁజింతింప; [5]దీనికి వగవ;
నేను జింతించెద నిట దీర్ఘచింత;
ఖలుఁడైన రావణుగతులకుఁజేసి
తలపోసి మదిరోసి తమయన్నఁబాసి
హితభృత్యవృత్తిమై నీ విభీషణుఁడు
చతురుఁడై నను వచ్చి శరణంబు సొచ్చెఁ.
జొచ్చినఁబ్రీతి రక్షోరాజ్యమెల్ల
నిచ్చితి నీకని యే నూఱడించి
పట్టంబుఁగట్టితిఁబ్రతినతోఁ; బలుకు
నెట్టన నిండింప[6]నేర్పు లేదయ్యె.
నిదె వేగుచునువచ్చె; నింక లక్ష్మణుఁడు
బ్రదుకఁడు; నా కింకఁబ్రాణముల్ వలదు;
దురితదూరుఁడు వీనితోడిదె లోక;
మరసిచూచిన నింక నడ లోర్వరాదు;
శరణన్నవారి నెచ్చట వీడరాదు;
ధరణిపై క్షత్రియ [7]ధర్మంబు గాదు;
తారు నొచ్చిననైనఁ దమ్మాశ్రయించు
వారల రక్షింపవలయు రాజులకు.
(నీ విభీషణుఁగొంచు నీ వేఁగి పుణ్య
భావుఁడైనట్టి మా భరతునితోడ
నరయ నిక్కడి కార్యమంతయుఁజెప్పి:
"పరగంగ లంకకుఁబ్రతిగాఁగ నితని
వెలయ నయోధ్యకు విజయలగ్నమున
ఫలసిద్ధి పెంపారఁబట్టంబు గట్టు."
మని యేను జెప్పితి నని యొప్పఁజెప్పి
యొనరంగ నందుండి యుచితంబుతోడ)

1.ము లేదయ్యె. 2.తి. 3. నే తెంచి. 4, 5. దే . 6. నేర లేనయితి. 7. ధర్మ మూహింపఁ –దా.

వానరేశ్వర! నీవు వాలినందనుఁడు
సేనలఁగొంచుఁ గిష్కింధకు నరుగుఁ."
దని దైన్యపాటుతో నాడ భీతిల్లి
వనచరాధీశుండు వలనొప్పఁగదిసి:
"పరికించి చూడఁబ్రభాతంబు గాదు;
నరనాథ! యిప్పుడు నాలవజాము
చొచ్చె నింతియ; వాయుసూనుండునిపుడ
వచ్చు; సంతాపింపవల."దంచుఁదేర్చెఁ.
[1](దేర్చిన నెంతయుఁదెలియక మఱియు
బేర్చిన శోకాగ్ని పెల్లున మిగులఁ
బొరిఁబొరి భూమిపైఁబొరలుచు వగలఁ
బురపురఁబొక్కుచు భూవరతనయుఁ
"దన్న, నే జనకాజ్ఞ నడవి కేతేర
నిన్నుఁ బొమ్మనకున్న నీవు నా వెనుక
చనుదెంచి యిడుమలఁజాలంగఁ బడఁగఁ
గనుఁగొని మనములోఁగరము శోకింతు.
నేఁడు నీ వొరుచేత నీలావు దూలి
పోఁడిమి చెడి యిట్లు భూమిపై నుండ
నేనెట్లు బ్రదుకుదు? నేమని వగతు?
నే నిను డించి యెట్లేఁగుదుఁబురికి?
సీత నా కేటికి? జీవ మేమిటికి?
నో తండ్రి! నాకింక నుర్వి యేమిటికి?
నా తండ్రి పంచిననాఁటనుండియును
నా తండ్రిక్రియ నన్ను నరయుచుండుదువు.
నా విధి నిను నేఁడు నాకారిచేత
నీ విధి నిటు సేసె నీ రసంబెత్తి.
దేశదేశముల సతీజనంబులను
దేశదేశములందుఁదివిఱి బాంధవుల
నరసి కానఁగవచ్చునట్టి దేశములఁ
బరగఁదమ్ముని నెందుఁబడయంగవచ్చు?
నని యచేతనుఁడగు ననుజుపై వ్రాలి
కనుఁగొని దిక్కులు కడుధైర్య మెడలి
"యన్నరో! నీవు న'న్న'న్నని పిలువ
నెన్నఁడు వినఁగల్గు నింక వీనులకు?
సీత సుమిత్రఁగా స్థిరమతిఁజూతు;
చూతు నన్దశరథక్షోణీశుఁగాఁగ;[2]
నాతత విషమ ఘోరారణ్యభూమిఁ
బ్రీతి నయోధ్యగాఁబెంపారఁజూతు.
పూవులపాన్పునఁబొందించు మేను
నీ వెట్లు చేర్చితి నేఁడు ఱానేలఁ?
[3]బడియు నిద్రించుట పరిణామ మనుచుఁ
బుడమీశనందన! పొలుపుతో నీవు
పదునాలుగేండ్లను బాయ[4]క నిద్ర
పదిలంబుగా డించి పరువడి నడవి
నరసి నన్రక్షించి యాజిమధ్యమున
నరులఁజంపక పోవ నగునయ్య నిద్ర;
నిద్ర నీవిట్లున్న నిజమయ్యె దీర్ఘ
నిద్ర మీ యన్నకు నృపనందనుండ!
మీయన్న కెప్పుడు మిక్కిలిభక్తి
సేయుదు; నేఁడేల చింతింప[5]వకట!

1.కుండలీకృతవిషయము పునరుక్తముగాఁ దోచుచున్నది. 2. నెప్పుడు నాతోడ నెడఁబాయకుండు, దిప్పుడు పాఁడియే యెడఁబాయ నన్ను– నాతత... 3. పడియు నిద్రించెదు పరిణామమొందు– పుడమిపై నందనపొలుపొంద నీవ– పదునా... 4. ని. 5.వదియు.

[1]మన్నన [2]సేయుదు మమత నా మాట
లిన్ని[3]యూహంబులు నేల పెట్టెదవు?
"రావణాసురుఁబట్టి రణమునఁగూల్చి
భూవర! యెంతయు భూమిజఁగూర్తు."
నని నాదు వీనుల కసలారఁబలుక
కునికికి[4]ఁగత మేమి యో పుణ్యమూర్తి!
యిప్పుడ మేల్కని:"యేమి శ్రీరామ!
తప్పఁబల్కఁగ నీకుఁదగునయ్య?"యనుచు
నొప్పెడు మాటల నూఱడఁజేసి
తప్పక కనువిచ్చి తగఁజూడు."మనుచు
రాసుతుకెంగేలు రమణమైఁదిగిచి
భాసురంబుగ [5]గండపాళికఁజేర్చి
"ననుఁదేర్పవే!"యని నరనాథుఁడపుడు
మనమునఁదెలియక మహిమీఁదఁబడియెఁ.
బడియున్న యా రఘుపతి మూర్ఛ దెలిపి
యడలు వారించి రయ్యగచరాధిపులు.")

హనుమ ద్రోణాద్రిఁగొనివచ్చుట

నంతఁబ్రభామండలాభీలుఁడగుచు
నంతలో హనుమంతుఁడరుగుదెంచుటయుఁ
దేజంబు పెంపున దృష్టింపరాక
తేజోదివాకరదీప్తుఁడైయున్నఁ
గపులెల్లఁగలఁగి యుత్కట[6]భీతిఁబొంది
విపులతరభ్రాంతివివశు[7]లై తూల
నాలోనఁగమలాప్తుఁడని చూచి విభుఁడు
కాల కాలోదగ్రగతి నిండ మండి
కపివల్లభుని నెల్లకపుల వీక్షించి:
"కపులార! సూర్యునిఁగంటిరే[8]మింటఁ;
జేకొని బహుపుణ్యశీలంబులందు
మా కులంబునకెల్ల మహిఁగర్తయైన
యంధకారారాతి యకట! యీ పద్మ
బంధుండు నేఁడు నా పగవానిఁగూడి
యుదయించుచున్న వాఁడుగ్రత మిగిలి
యిదె పడి సౌమిత్రి యిబ్భంగి నుండ.
నీ సూర్యమండలంబిలమీఁదఁ గూల
నేసెద."ననుచు నహీనసాహసుఁడు
బ్రహ్మాండకోటులు భంగింపఁ[9]బూని
బ్రహ్మాదు లదరంగఁబ్రళయకాలంబు
నాఁడుగ్రవృత్తిఁబినాకి విల్లంది
వాఁడిమి మెఱయు నా వడుపు దీపింప
నా పూర్ణభుజనైపుణాటో[10]పుఁడగుచు
నా పినాకియుఁదానె యగుటఁదెల్పుచును
విల్లంది భుజబలవిస్ఫూర్తి మెఱయఁ
బెల్లు[11]గోపించి సంభృత[12]వేగుఁడగుచుఁ
జటులరౌద్రాస్త్రంబు సంధింపఁదివుఱు
పటుశక్తిఁగనుఁగొని భయ[13]వృత్తిఁగలఁగి
యసమానసత్త్వు[14]ఁడై యలుకతో నున్న
వసుధేశుతో జాంబవంతుఁడిట్లనియె:

1.యున్నవంతయుఁదూలియుండెడు మాట-లన్నియుఁబొంపిరి యేల పల్కెదవు,రావణు... 2.లెంతయుమాని 3. యు మనమున 4.గతి 5. ఁదనఫాలంబు 6. భీతులైరి 7.ఁడై తూలి, యా- (యున్న) 8. మీరు-చే 9. బొంగి 10. పకోపుఁ-డా 1.గాఁగోపించి పృథు 12. చిత్తుఁ 13. మందిక 14. తో నతికోపుతోడ.

"నగణితశక్తిమై నలుక దీపింప
జగతీశ! నీ విటు శరము సంధింప
ధృతిదూలి నలుగడ దేవగంధర్వ
పతులెల్ల భీతులై పాఱుచున్నార.
లిది యేమి? రాఘవ! యిచ్చలో నీవు
పదిలుండవై చూచి భావింపలేవు.
వెలుఁగొందు బహుదీపవృక్షదీధితులఁ
దొలఁకాడు నుజ్జ్వలద్రోణాచలంబుఁ
గొని వచ్చుచున్నాఁడు గురుసత్త్వుఁడైన
యనిలసూనుఁడు గాని యర్కుండుగాఁడు.
భాను[1]సన్నిభునకుఁబవనసూనునకు
భూనాథ! యెదురుగాఁబుచ్చు వానరుల."
ననుటయు రఘురాము[2]ఁడానతిచ్చుటయు
హనుమంతునకు నెదు రరిగిరి కపులు.
నాకాశముననుండి హనుమంతుఁడంత
నా కొండఁగొనివచ్చి యవనిపై డించి
జననాథుఁడగు రామచంద్రున కర్థి
వినతుఁడై కరములు వెరవొప్ప మొగిచి:
"యుర్వీశ!నేఁబోయి యొగి నౌషధములు
పర్వతంబునఁబెక్కు భంగుల వెదకి
పనివడి కానక పర్వతంబెల్లఁ
గొని యిట వచ్చితిఁగువలయాధీశ!
యదరి మీ యానతి నట పోవునపుడు
నెడపని[3]కడఁకతో నిట వచ్చునపుడుఁ
గడఁగి విఘ్నము లనేకములయ్యె నడుమఁ;
దడయుట దప్పుగాఁదలపోయవలవ."
దనవుడు రాముఁ డా హనుమంతుఁజూచి
ఘనతరసంతోషకలితుఁడై పలికె:
"నీ కేటితప్పులు? నీచేత నిలిచెఁ
గాకుత్స్థ[4]తిలకులగౌరవోన్నతులు.
సురుచిరశక్తిమై సురలకునైన
నరుదైనపని సేసి." తని ప్రీతిఁబొందె.

సంజీవకరణిచే లక్ష్మణుఁడు మూర్ఛదేఱుట

నా సమయంబున నర్క[5]తనూజుఁ
డా సుషేణునిఁజూచి యర్థి దీపింప:
"నిక్కొండఁదడయక యీవు వానరులు
నెక్కి మహౌషధు లేర్పడఁదెచ్చి
భావించి లక్ష్మణప్రాణముల్ వడయు
వేవేగ."ననవుడు విని సుషేణుండు
పనిఁబూని యప్పుడు బరవసంబొప్ప
వనచరసహితుఁడై వడిఁగొండ యెక్కి;
"యమరేంద్రుఁడిక్కడ నర్థితోఁదొల్లి
యమృతపానము సేసె నమరులుఁదాను;
నిచట విష్ణుఁడు జగద్ధితవృత్తిఁబూని
యచలుఁడై నిజచక్రహతిఁద్రుంచి వైచె
నురురాహుమస్తకంబుగ్రుఁడై."యనుచుఁ
దరుచరవరులకుఁదవిలి చూపుచును
నొగిఁబర్వతమున మహౌషధుల్ దెచ్చి
తగఁబ్రయోగింప నంతన వానిశక్తి
తగిలి నాటిన బాణతతు లోలి వెడలి
మగుడెఁబ్రాణములు లక్ష్మణకుమారునకు.

1.ప్రభాభాసిప. 2. నానతి వడసి. 3. కడిమిమై. 4.కులశీల. 5. వంశజుఁడు –నా.

నప్పుడు వానరు లానందమంద
నెప్పటి[1]పేర్మితో నినవంశ్యుకడకుఁ
జనుదేరఁగౌఁగిట సౌమిత్రిఁజేర్చి
కనుఁగవ హర్షాశ్రుకణములు దొరుగ
నా[2]సమీరజుఁజూచి:"యతులపుణ్యాత్మ!
యీ సుమిత్రాపుత్రు నిచ్చితినాకుఁ;
[3]గాకుత్స్థకులమిత్రుఁ గమనీయగాత్రు
నీ కతంబునఁగంటి [4]నేఁడు లక్ష్మణునిఁ.
బడిన నా తమ్ముని ప్రాణంబు లెత్తి
పడసితి [5]నిపుడు నా ప్రాణముల్ మగుడఁ;
బ్రాణంబు లన నాకుఁబరికింప నితఁడె.
ప్రాణబంధు[6]ండవు; పరమబంధుఁడవు;
తరుచరోత్తమ! [7]నీవ తలఁప;నీచేయు
పురుషార్థ మొరులకుఁబోలునే చేయ.
నుపకారమునకుఁబ్రత్యుపకార[8]మెలమి
గపివీర! చేయుట గడు నుత్తమంబు.
నీకుఁబ్రత్యుపకృతి నేఁజేయనేర;
నీ కాపదలు లేవు నిఖిలలోకముల."
నని పల్కి రఘురాముఁడంత[9]సుషేణుఁ
గనుఁగొని [10]కొనియాడికౌఁగిటఁజేర్ప
ముదితాత్ముఁడగుచు నిమ్ముల సుషేణుండు
నుదధిపొంగిన క్రియ నుబ్బి యా రాము
ననుమతి రణములో నట పడియున్న
వనచరోత్తముల జీవములును బడసె.

నంత వానరవీరు లంతరంగముల
సంతోష మెసగ నా శైలంబుఁగదిసి
సకలరత్నోజ్జ్వల[11]సానుశృంగముల
నకలంకరుచి నొప్పు నా సొంపుఁజూచి
యవనీశుననుమతి నగ్గిరి యెక్కి
వివిధస్థలంబుల వేడ్కతోఁదిరిగి,
పరిపక్వఫలములఁబరితృప్తి నొంది
పెరల తేనియలాని పెన్నీరు గ్రోలి
యవరోహణము సేసి రందఱు. నంతఁ
బవననందనుఁజూచి పలికె రాఘవుఁడు:
"నెప్పటిచోటనె యేర్పడఁబెట్టు
మిప్పర్వతాధీశు నింక నీ."వనుచు
రాముఁడు వనుప సంరంభంబు మెఱసి
యా మహాశైలంబు ననిలనందనుఁడు
నలఘుఁడై కొనిపోవ నాకాశవీథి
జలధిమధ్యమున రాక్షసులు వీక్షించి
పఱచి యత్తెఱఁగెల్లఁ బరువడిఁదనకు
నెఱిఁగింప నేర్పడ నెఱిఁగి కోపించి
లంకాధిపతిజయాలంకారధనుల
శంకుకర్ణస్థూలజంఘులతోడ
నట మహానాదుని నట మహావక్త్రు
నట చతుర్వక్త్రుని నట మేఘ[12]జిత్తు
నట హస్తికర్ణు[13]మహావీరజైత్రుఁ
గటు వాక్యశాలి నుల్కాముఖుఁబిలిచి:

1.కడఁక. 2.సుషేణుని. 3. రాకాసుధాకరు రమణీయగాత్రు. 4. నేను. 5. వి, నేఁడు. 6. ఁడ వీవు పరికింపనాకుఁ – ద. 7. నీవు తలకొనిచేయు. 8. మేను. 9. వాయుజుని. 10. ముదమారఁగౌ 11. చారు 12.వర్ణు 13. ని నమ్మహావీర్యుఁ, నాయత బాహుశాలిఁ (కేశిఁ).

"యలవుసొంపున మీర లడ్డంబు దాఁకి
బలియు నా హనుమంతుఁబట్టి తెండొండెఁ;
గొనిపోవుచున్న యా కుధరంబు వుచ్చి
వనధిలోపలఁబాఱవైచి రండొండె;
నీ రెండు తెఱఁగుల నేర్పడ నొకటి
ధీరులై చేసి యేతెంచినఁజాలు
నచ్చుగా నతనికి నర్మిలి వెలయ
నిచ్చుమై సవరాజ్య మిచ్చెద నిపుడె."
నా విని విపులసేనాసహస్రముల
తో వారు వెడలి బంధురసత్త్వధనులు
దానవామరవేషధారులై కినుక
నూని రణోదగ్రు లుగ్రవిక్రములు
క్షురికాసి తోమర శూల కోదండ
పరశు కుంతాయుధ ప్రముఖశస్త్రములు
ధరియించి మించినదర్పంబు మెఱసి
యురుత[1]రహంకారహుంకారులగుచుఁ
గనుకని గర్జించి కాలమేఘములు
పొనుపడ సూర్యునిఁబొదువుచందమునఁ
బొదివి యా హనుమంతుఁబోనీక [2]కదిసి
మదమున[3]ఁబేర్చి దుర్మతులు బిట్టార్చి
"దేవాసురుల మమ్ము దృష్టింపకోరి,
పోవుచున్నాఁడవు భుజశక్తి మెఱసి.
యీ కొండఁగొనుచు; నీ వెట పోయె."దనిన.
నా కపివీరుఁ డా యసురులఁజూచి
విలయకాలానలవిస్ఫులింగములు
దొలఁకాడ నుజ్జ్వలదుర్జయాభీల
కాలచక్రాకారఘనవజ్రకఠిన
వాలచక్రముఁద్రిప్పి వడి వ్రేయఁదొడఁగె.
నప్పుడు రాక్షసు లడరి యెంతయును
నొప్పింప[4]వాయుతనూభవుం డలిగి
భంజించెఁగొందఱఁబదతాడనముల;
భంజించెఁగొందఱబలవాల హతుల
భంజించెఁ గొందఱఁబ్రకటోగ్రముష్టి;
భంజించెఁ గొందఱఁబటు నఖప్రతతి;
భంజించెఁగొందఱ భయదనాదముల;
భంజించెఁగొందఱ [5]బరుషోగ్రదృష్టి;
ఘనసత్త్వుఁడిబ్భంగిఁగయ్యంబు సేసి
వినుతవిక్రమ [6]జయవృద్ధిఁబెంపొంది.
తోయజాప్తుఁడు పేర్చి తుప్పలఁదూలఁ
దోయదంబులఁ[7]దొల్గఁద్రోచుచందమున
రాక్షసవీరుల రణ[8]మున నోర్చి
నక్షత్రవీథి నున్నతశక్తి మెఱసి
పోవుచు నుండ నా భుజశక్తిఁజూచి
దేవగంధర్వులు దివినుండి [9]యపుడు
పొరిఁబొరి నతనిపైఁబూవులవానఁ
గురియించుచుండిరి కొలఁది కగ్గలము.
నంతలో హనుమంతుఁడతివేగుఁడగుచు
నంతరిక్షంబున నరిగి యక్కొండ
మున్నున్నచోటనే ముదమొప్పఁబెట్టి
క్రన్నన రఘురాముకడకు నేతెంచి

1.రాహంకార. 2.తాఁకి. 3.పేర్మి. 4. నెంతయు నొచ్చివాయుజుఁడు, మారుతి నొవ్వక యపుడు.
5. బాహుపాశముల. 6. మున విజయంబునంది. 7. దూలఁ. 8. వీథినొడిచి. 9. తివిఱి.

వినతుఁడై తన [1]పూర్వవృత్తాంతమెల్ల
వినుపింప శ్రీరామవిభుఁడు హర్షించి
యా వాయునందను నాలింగనంబు
గావింపఁ గనుఁగొని కపివీరు లపుడు
వచ్చి లంకాపురవరమెల్లఁ[2]గలయఁ
జెచ్చెరఁ జేసిరి సింహనాదములు.
భూరి దశాననుపుణ్యచిహ్నములు
బోరన[3]నందంద పోవుచందమునఁ
దఱిగి యాకసమునఁదార లొండొండ
యఱిగి పోవఁగఁజొచ్చె; నట వేగెఁబ్రొద్దు;
దారుణస్ఫుటరోషదైత్యగర్వాంధ
కారంబుతో నంధకారంబు విరిసె;
నలి మీఱ వానరాననసరోజాత
ములతో సరోజాతములు వికసించెఁ.
[4]దమపెంపు[5]పోఁదూలుదనుజాస్యకైర
వములతో భువిఁగైరవమ్ములు మొగిడె.
భానువంశాధీశబహుళప్రతాప
భానుతో భానుండు ప్రాగ్దిశఁదోచె.
జానకీవిభుఁడంత సౌమిత్రిఁజూచి
యూనిన సంతోషముల్లంబు నిండ
"సదమలగుణశీల! సౌమిత్రి! నీవు
బ్రదికితి; నా పాలిభాగ్య మెట్టిదియొ!"
యనియని కొనియాడు [6]నతులవాక్యములు
విని లక్ష్మణుఁడు రామవిభు[7]నకు మ్రొక్కి:
దేవ! ప్రాకృతుఁడవె; దేవ! దీనుఁడవె;
దేవ! [8]నిర్ధనుఁడవె; దేవ! యల్పుఁడవె;
యీ భంగి నానతి యీనేల[9]మీకుఁ
బ్రాభవ[10]ంబును బెంపుఁబరికింప మఱచి;
మును దండకారణ్యమునులకు సాధు
జనుల కిచ్చిన ప్రతిజ్ఞలు విచారించి,
యిచ్చలో మిము నమ్మి యీ విభీషణుఁడు
వచ్చిన నిచ్చినవరము చింతించి,
యినుఁడస్తశిఖరికి నే[11]ఁగకమున్న
యని రావణునిఁజంపు మఖిలలోకేశ.!"
యన విని రఘురాముఁ"డౌఁగాక!"యనుచు
ఘన[12]రణవిక్రమక్రమశక్తి మెఱసె.

రావణుఁడు శుక్రునొద్ద మొఱవెట్టుట

నంత నా వృత్తాంతమంతయు నెఱిఁగి
యెంతయుఁజింతించి యిచ్చలో[13]ఁగలఁగి
విక్రమక్రమశక్తి విడిచి రావణుఁడు
శుక్రుసన్నిధి కేఁగి స్రుక్కుచు [14]మ్రొక్కి:
"[15]చుట్టాల భృత్యుల సుతుల సోదరుల
నెట్టన రఘురాముని శితబాణాగ్ని
దరికొని కాలిచి దగ్ధులఁజేసి
పరిగి యమోఘమై ప్రళయాగ్ని పగిది
నున్నది; మాన్పరాకున్నది; పోర
నన్నియుఁదెగటాఱె; నన్నియుఁబొలిసె;

1. పోవు. 2. గలఁగఁ. 3. నొండెడ. 4. జుంబితరణమదాసురమత్తకైర–వంబులతో... 5.లొగిఁ దూలి. 6.నతని. 7. ఁజూచి పలికె. 8. యీ శోకవృత్తినిఁబొందఁదగవె. 9.నీకుఁ,నిపుడు – ప్రా. 10. తేజఃప్రభావముల్ మఱచి. 11.తేక.12. తర. 13. వగచి. 14. ఁబలికె. 15. యున్నత రథముల నురుజవాశ్వముల – నెన్నిక కెక్కిన యేనుఁగుగములఁ –జు.

నేను బ్రాణములతో నెబ్బంగి నిలుతు
నానతి యి"మ్మన్న నా శుక్రుఁడనియె:
"నలఘుసంగరమున నరుల సాధింపఁ
గల వుపాయంబులు; గలఁగ నేమిటికి!
నే విఘ్నములు లేక యీవు హోమంబు
గావించుపుణ్యంబు గలిగినఁజాలు!
భీమసంగ్రామగంభీరంబు లగుచు
హోమాగ్ని ముఖమున నుండి నీ కడకు
నురురథాశ్వంబులు నుగ్రఖడ్గములు
శరచాపకవచముల్ చనుదెంచు వేగ.
నవి సాధనములుగా నరుల సాధింపు;
మవి నీకు జయసిద్ధు."లనుచు నాతనికి
హోమమంత్రములెల్ల నుపదేశమిచ్చి
హోమకృత్యములెల్ల నొగి నేర్పఱించి
పొమ్మన వీడ్కొని పోయి రావణుఁడు
క్రమ్మినకడఁకతోఁ గడు నుగ్రుఁడగుచుఁ
బుర వప్రరక్షకు భూరిసత్త్వులను
బరికించి చతురంగబలములఁ[1]బనిచి
యవధానతత్పరుఁడై వేగ లంక
గవనులు[2]వేయించి కలయ శోధించి
యంత విద్యుజ్జిహ్వుఁడనుమహావీరు
నంతకాకారు నుద్ధతశూరుఁబిలిచి:
"నీవు నీ బలముతో నిష్ఠమై నగరుఁ
గావు; మేమఱకుము; కదలకు;"మనుచుఁ

పాతాళ హోమము

బనిచి యనుష్ఠాన[3]పద్ధతిఁబొంది
చని మృత్యువక్త్రంబుఁజనఁజొచ్చు భంగిఁ
బాతాలగుహఁజొచ్చి పదిలుఁడై నిలిచి
యాతతహోమకృత్యమునకుఁదగిన
రక్తవస్త్రంబులు రక్తమాల్యములు
రక్తచందన మనురక్తుఁడై తాల్చి
బంధురదక్షిణప్రవణవేదికకు
గంధపుష్పాక్షతల్ గరమొప్ప నిచ్చి
యా[4]మహావేదిలో నగ్ని సంధించి
[5]హోమమంత్రములెల్ల నొగి నుచ్చరించి
వెరవొప్ప నా హోమవేదిలోఁగలయఁ
బరికించి నిశితాస్త్రపరిధులు చేర్చి
శ్రీవృక్షభల్లాతసిత ముఖ్యసమిధ
లావృత్తిఁగైకొని యంతట మఱియు
నోజ సర్షపములు నొనర దూర్వములు
లాజలుఁదగ గుగ్గిలంబును నగురు
నేయి తేనియ కల్లు నెత్తురుఁబెరుగుఁ
బాయసాన్నంబు దర్భలుఁబ్రవాళములుఁ
దగరులు మీలు గ్రద్దలు వరాహములు
నొగి విని మొదలుగా నొప్ప వేల్చుచును
నాశ్చర్యకరమైన యా[6]మహావేది
నిశ్చలిత ధ్యాననిరతుఁడై యుండె.
బలువిడి రావణు[7]పాపంబులెల్లఁ
గలసి పెల్లెగసినకైవడి దోప

1. బుచ్చి. 2. పెట్టించి. 3.ఫలసిద్ధి (శుద్ధి) 4.హోమ. 5. యా హోమపాత్రికలటు సంస్కరించి – కామిత సిద్ధిసంకల్ప పూర్వముగ. 6. హోమవేది. 7. ప్రాణంబు.

నా మహాగుహనుండి యప్పు డత్యుగ్ర
ధూమంబు లురుతరస్తోమంబు లగుచుఁ
బటుతర నిర్ఘాతపవనసంఘాత
చటులంబులై నిక్కి చదలఁబర్వుటయు,
వెఱచిరి దివిజులు; వెఱచిరి మునులు;
వెఱచిరి దిక్పతుల్; వెఱచిరి కపులు.
నా మహాధూమంబు లప్పుడు చూచి
[1]రాముతో ననియె నా రావణానుజుఁడు:
"నెలకొని రణమున నిను[2]ఁదాఁకి యెదుట
నిలువనేరక పోయి నేఁడు రావణుఁడు[3]
కపటకర్మారంభ గంభీరవృత్తి
విపులజయా[4]ర్థియై వేల్చుచున్నాఁడు;
అవధరించితె పొగ లాకసంబునను
నివుడుచు నున్నవి నిండి యొండొండ.
హోమంబు నిర్విఘ్న యోగమై యితఁడు
కామించురీతినిఁ గడముట్టెనేని
రావణు లోకవిద్రావణుఁ బోర
దేవాసురులకైన [5]ఁదెగి గెల్వరాదు.
కావున హోమవిఘ్నము సేయవలయు;
వేవేగ వానరవీరులఁ బనుపు."
మనవుడు రఘురాముఁ"డౌఁగాక!" యనుచుఁ
బనిచినఁ బనిపూని బలువిడిఁగడఁగి
గురుబలాఢ్యుఁడు గవాక్షుండుఁ దారుండు
శరభుఁడుగ్రథనుండు శతబలి నలుఁడు
గవయుఁడు మైందుండు గంధమాదనుఁడు
బవమానసూనుండుఁబనసుఁడంగదుఁడు
గుముదుండు జ్యోతిర్ముఖుండు గోముఖుఁడు
గ్రమమున వీరాదిగాఁగల కపులు
పది[6]కోటులుద్భట ప్రథనవిక్రములు
విదితప్రతాపులు విపులకోపనులు
గగనమార్గమున లంకకు నేఁగుదెంచి
యగణితహుంకారులై పెచ్చుపెరిగి
పదఘట్టనముల భూభాగంబు వగులఁ,
జదియ దిగ్గజములు, చదలు గ్రక్కదల,
నార్పులు బొబ్బలు నడరఁబెల్లడరి
దర్పితనిర్భరోత్సాహసాహసులు
నలిఁదాఁకి రావణునగరి కాపున్న
బలియురఁబెక్కండ్రఁబట్టి చెండాడి,
క్రూరులై దౌవారికులఁబట్టి చంపి,
భూరిసత్త్వమునఁ దల్పులు వీడఁదన్ని,
నగ రుద్దవిడిఁ జొచ్చి నగరూపధరులు
నగచరుల్ వడి దశానను రోయువారుఁ,
బృథురథశాలలు బిరుదులై చొచ్చి
రథములు విఱుగ నుర్వర వ్రేయువారు,
గజశాల లొగిఁజొచ్చి ఘనముష్టిహతుల
గజమస్తకములు వ్రక్కలు సేయువారు,
హయశాల లొగిఁజొచ్చి హయశరీరములు
భయదోగ్రనఖములఁబడ వ్రచ్చువారు,
సొరిది శాలలఁజొచ్చి జోడుపక్కెరలు
దరమిడి చించి చిందఱ లాడువారుఁ,

1. రాముఁడువలికె... నుజుని- నో విభీషణ! చూడు ముగ్రంబులగుచు-నీ విధిధూమంబు లిటు దివిఁబర్వె- నేమకోయనవుడు నింపు రెట్టింప-నెలకొని... 2. నెదురించి. 3. శుక్రానుమతి నిట్లు సురుచిరగరిమ- విక్రమశాలియై వేవేగ యిపుడు-కపట. 4.ర్థమై. 5.దృష్టింప. 6.కోట్లు భండనప్రచుర.

జలమొప్ప నాయుధశాలలు సొచ్చి
కలయశస్త్రాస్త్రముల్ ఖండించువారు,
నేచి బండారపుటిండ్లలోఁ జొచ్చి
ఊచి యర్థములు సూఱలు సల్లువారు,
నురుసత్త్వగతు లొప్ప నుప్పొంగి పొంగి
వరుసఁదోరణములు వడిఁద్రెంచువారుఁ
బసిఁడిగోపురములు భర్మహర్మ్యములు
వెస నుర్విఁగూలబల్విడిఁ[1]ద్రోయువారుఁ,
గట్టల్కఁగొందఱఁగని:"జగద్రోహిఁ
బట్టితెం."దని పట్టి బాధించువారు,
వనితలు సుతులును వాపో[2]వుచుండ
జనను లడ్డము[3]రాఁగ సదనముల్ సొచ్చి
నెట్టన వెలి కీడ్చి నెఱసి రాక్షసుల
దట్టించి తలలూడఁ దాటించువారు;
వాసిమై నిబ్బంగి వనచరుల్ గూడి
గాసిపెట్టుచునుండఁగా భీతి నొంది
దీనదశాతురస్థితిఁ దూలపోయి
దానవు వీడు విధ్వస్తమై కలఁగె.
హరిపీడితానేక హయహేషితములుఁ
గరిఘటానేక భీకరబృంహితములు
వృద్ధబాలాంగనా విల విలాపములు
సిద్ధవిక్రమ కపి సింహనాదములుఁ
గలయఁబర్విన లంక కల్పాంతకాల
ములఁబేర్చుబడబాగ్ని ముఖముఖార్చులకు
నులికి వాపోవుపయోధిచందమునఁ
గొలఁది కగ్గలముగా ఘూర్ణిల్లఁదొడఁగె.
నంత సూర్యోదయంబయ్యె; రావణుని
నంతటఁబరికించి యతఁడున్నచోటు
కానక చింతించి కడుసంభ్రమమున
వానరుల్ వెదకంగ వారి నీక్షించి
చతురతమై విభీషణుపత్ని సరమ
పతిహితంబాత్మలో భావించి యపుడు
వడి నంగదునకు రావణుఁడున్నచోటు
చిడిముడిపాటుతోఁజేసన్నఁ జూపెఁ.
జూపుటయును జూచి సుభటదంభోళి
కోపించి యప్పు డగ్గుహవాత నున్న
శిల నుగ్గుగాఁదన్ని చెచ్చెఱఁ జొచ్చి
యలఘువిక్రమకళాయతకేలి వాలి
పొలుపొంద భుజసత్త్వమునఁబెంపుమీఱి
కలఁగి రాక్షసులెల్లఁగడుభీతిఁబొందఁ
జని హోమనియతి నిశ్చలుఁడైన వాని
ఘనమంత్రతంత్రసంగతుఁ డైన వాని
రావణు[4]నమరవిద్రావణుఁ గాంచి:
"రావణుఁబొడగంటి; రండు రం."దనిన
ననిలతనూభవుం డాదిగాఁ గలుగు
వనచరాధిపులెల్ల వడిఁగూడ ముట్టి
యగ్గుహారక్షకులైన రాక్షసుల
నుగ్గు నూచము సేసి నుతశక్తి మెఱసి
యొక్కఁడ వేల్చుచునున్న యద్దనుజు
నక్కడ పొడగని యలుక దీపింపఁ:
"దోడెవ్వరును లేక తుది నొంటిపడియెఁ
దోడు వేలుత." మని దొరకొని కపులు
సొరిది నవ్వేదిక చుట్టుల నున్న
పరిధులు సమిధులు బహుకలశములు

1. దాఁచు, ద్రోచు. 2.వఁగన్న. 3. సొర. 4. లోక.

హస్తి కుక్కుట జంబుకాశ్వోష్ట్ర శునక
మస్తక[1]ంబులు ఘృతమధుపాత్రతతులు
నఱిముఱిఁబుచ్చి హోమాగ్నిలో వైచి
నెఱసి యార్చిరి దైత్యనికరంబు బెదర.
నప్పుడు పాపాత్మునంగంబులందు
నిప్పులు[2]సల్లియు నిగుడి యందంద
గుండంబులో మండుకొఱవులు[3]వట్టి
యొండొండ వ్రేయుచునుండిరి కపులు.
చేతిస్రుక్స్రువములు చెనసి రాఁదిగిచి
వాతూలసుతుఁడు రావణు నేసి డాసె.
నిత్తెఱంగునఁగపు లేచి కారింపఁ
జిత్తంబులో నిష్ఠ చెద[4]రంగనీక
కినియక కదియక కృతనిష్ఠ నుండె
గొనకొని నిద్రించుకొండచందమున.

అంగదుఁడు మందోదరిని రావణునొద్ద కీడ్చుకొనివచ్చుట

సంగరక్రమకళాసంగుఁడభంగుఁ
డంగదుం[5]డంగద నంచితాంగదుఁడు
నంతఃపురంబున కరిగి యాదైత్యు
కాంతానివాసంబుఁ గరమర్థిఁ జొచ్చి
పరికించి రోహిణిఁబాసిన చంద్రుఁ
దరుణపల్లవశయ్యఁదగఁ జేర్చుకరణిఁ
గందిన ముఖచంద్రుఁ గరపల్లవమునఁ
బొందించి వగలచేఁ బొగిలెడుదాని,
"ఘోరాహవంబునఁగుంభకర్ణాది
వీరులు సుతులును విషమవిక్రములు
నుక్కిరందఱు; విభుండొక్కఁడే చిక్కె
నెక్క[6];టి రఘురాము నితఁడేమిగెలుచు?"
ననియని రావణు నపజయంబునకుఁ
దన బంధువులుఁదానుఁదలఁకెడుదానిఁ,
జిత్తంబులో నింద్రజిత్తుచావునకు
నొత్తిలి యేడ్చుచు నున్నట్టిదాని,
రమణీయ[7]మణిమందిరమునఁగొల్వున్న
రమణి మందోదరి రాజాస్యఁ గదిసి
యొలసినగతి రాహు వొడిసిపట్టుటకుఁ
జలదిందుమండలచంద్రికవోలెఁ
దిగిచినఁబెడమఱఁ దిరుగువేగమున
మృగనేత్ర మొగమున మెఱుఁగులు సెదర,
నెఱుఁగమితోఁగూడ హృదయంబుగలఁగు
తెఱఁగున నలివేణిఁదిగిచి పట్టుటయుఁ
గమ్మసౌరభములు గలుగుసంపుల్ల
ధమ్మిల్లమల్లికాదామముల్ [8]నలఁగఁ,
గెడఁగూడి రావణుకీర్తిపుష్పములు
కడివోయి భువి రాలుకైవడి దోపఁ,
సేసముత్తియములు సెలువంబు వాసి
గాసిల్లి వసుధపైఁ గనుకనిరాల
వలనేది చెడిన రావణురాజ్య[9]లక్ష్మి
చెలువున నెఱి దప్పి సీమంతవీథిఁ
గృతకంపు దైత్యలక్ష్మీముఖాంభోజ
శ్రితచంచరీకముల్ సెదరుచందమున

1. ఘృతపయోమధు. 2. చూపులు నిగుడంగఁబట్టి. 3. వుచ్చి . 4. రక యతఁడు. 5. దును వేగ నధిక రోషమున, న. 6. డి... ముఁడిత. 7. మంటపాగ్రమునఁ. 8. సడల. 9. పదవి.

నాలోలలోల ముఖాంభోజ [1]నీల
నీలాలకంబులు నెఱి దప్పి చెదర,
నురుమంగళంబులై యొప్పెడు నాత్మ
వరభూషణములు రావణులక్ష్మి చెవుల
నుండనికైవడి నొండొండ కర్ణ
[2]కుండలంబులు విడి కుంభిని బడఁగ,
దనుజేశు నపకీర్తిధారలో యనఁగఁ
గనుఁగవఁగాటుకకన్నీరు దొరుగ,
నొగి దైత్యపతికి మహోల్కలు దుల్లు
పగిది భూషణమణిప్రకరముల్ [3]దుల్ల,
వరధర్మనిర్మలావరణంబు[4]దొరుగ
నిరవేది రావణు నిహపరోన్నతులు
చలియించుతెఱఁగునఁ జనుకట్టు దొలఁగి
చలియింప నున్నత స్తనకలశములు,
కొమరేది సురవైరిగుణవల్లి నులియు
క్రమమున నెంతయుఁగౌఁదీగ నులియ,
నిర్మలుఁడగు రామనృపతిచే[5]ఁదెగిన
కర్మబంధములు రాక్షసలోకపతికి
వదలు నీ క్రియ ననువడువున నీవి
వదలుచు మేఖలా[6]వలి[7]వీడుచుండఁ,
[8]బ్రమదరాక్షసరాజ్యపద[9]సంధి రోసి
విమలవర్ణావలి వీడుచందమున
నుదితరావంబులై యొండొంటిఁగడవఁ
బదనూపురము[10]లూడిపడి మ్రోయుచుండ,
వెఱచి రాక్షసవధూవితతి శోకింపఁ,
జెఱ నున్న నిర్జరస్త్రీ లుత్సహింప,
నీరసంబునఁబట్టి యీడిచి తెచ్చె
వారక రాక్షసేశ్వరుని ముందఱికి.
నంత మందోదరి[11]యసురేశుఁజూచి
యంతరంగమున శోకాగ్నులు నిగుడ
"నింద్రునిగెల్చిన సత్త్వమెక్కడవోయెఁ?
జంద్రహాసమువాఁడి సమసెనే నేఁడు?
ఫాలలోచనుతోడఁబ్రమథులతోడఁ
గైలాస మెత్తిన గర్వమెందడఁగె?
మూఁడులోకంబులు మునుమిడి గెలిచి
నేఁడేల తూలెదు నీ పేర్మి విడిచి?
యింద్రజిత్తుండు నన్నిట పాఱవైచి
యింద్రలోకంబున కేఁగక యున్న
నన్నిట్లు చూచునే? నా[12]కొడుకున్న
నిన్నీచదుర్దశ యేను బొందుదునె?
సిగ్గు లజ్జయు లేని చెనఁటివో? నన్నుఁ
బగ్గించుచున్నారు పగతు లిబ్భంగి
నీ హోమ మేటికి? నిష్ఠ యేమిటికి?
నాహుతుల్ నిన్నుఁబూర్ణాహుతిఁజేసెఁ.
బటుబుద్ధివై రాముబాణాగ్నిఁబడుము;
కుటిల[13]క్రియల కింకఁగొలఁదిగా; దుడుగు."
మన విని దశకంఠుఁడలుక దీపింపఁ
దన చేతియాహుతి ధరణిపై వైచి
యురుతరంబగు నిష్ఠురోగ్రకోపాగ్నిఁ
బొరిధూమతోరణంబులు వోని బొమలు

1.వీథి. 2.మండనంబులు మహీమండలి రాల. 3.రాల. 4.దొలఁగ, కలఁగ. 5.జీవ. 6.వల్లియు వీడ. 7.జారు. 8.బ్రభవ... విభవభోగావళుల్ విడుచు. 9.సిద్ధి, శుద్ధి. 10.లుర్విఁ బడి. 11.యాత్మేశు. 12. తనూజుండు. 13.బుద్ధుల కింక.

ముడివడ సమవర్తిమూర్తియై పేర్చి
కడఁకమై నత్యుగ్రఖడ్గ మంకించి
యతులరత్నాంగదు నంగదు వ్రేసి
వితతవిక్రముఁడింతి విడిపించి పుచ్చె.
వీడిన నెఱివేణి వెన్నునఁజార
వాడినమోముతో వగలఁదూలుచును
నంతఃపురంబున కరిగె దైత్యేశు
కాంత చింతించుచుఁగడుఁజిన్నఁబోయి.
యప్పుడు హనుమంతుఁడత్యుగ్రముష్టిఁ
దప్పక దశకంఠుతల బిట్టు వొడిచె.
నా వాలిసూనుండు నంతలోఁదెలిసి
రావణు వ్రేసి విక్రమకేలి వ్రాలెఁ.
దోరంపునెత్తుటఁదోఁగి యెంతయును
గ్రూరుఁడై జేవుఱుఁగొండచందమున
నతిఘోరకోపాట్టహాసంబు లెసగ
నతులసత్త్వోదాత్తుఁడై దశాననుఁడు
నంగదు గద వ్రేసె; ననిలనందనుని
భంగించె నిశితాసిఁ బటుశక్తి మెఱసి;
నలుని నారసమున నలునొప్ప నొంచె;
నలవున గజునొంచె నంకుశనిహతి;
మొగి నీలు దండించె ముసలఘాతమునఁ
దగ శక్తి శతబలి దర్పంబు మాపెఁ;
బవితుల్యముద్గరప్రదరముల్ వుచ్చి
ద్వివిదుని మైందుని[1]వ్రేసె; వ్రేయుటయు,
వానరవరులు దుర్వారులై తమదు
సేనలఁజొచ్చి రచ్చెరువుగా. నప్పు
డనిలసూనుఁడు రాఘవాధీశుకడకుఁ
జని మ్రొక్కిహస్తాంబుజము లొప్ప మొగిచి:
"రామావనీశ్వర! రాక్షసేశ్వరుని
హోమంబుఁజెఱిచితి; మొప్ప వచ్చితిమి.'
యనవుడు[2]రఘురాముఁడంతరంగమున
ననయంబు హర్షించె. నట దైత్యపతియు
గడువేగమునఁబోయి ఘనశోకవహ్ని
నుడుకుచునున్న మందోదరిఁజూచి:
"యతివ! నీ మనమున నక్కటా! దైవ
కృతమున కింత శోకింప నేమిటికి?
ననిమొన నేఁడు రామావనీనాథుఁ
దునిమెద; నటుగాక దురములో నతఁడు
నను సమయించిన నలినాయతాక్షి!
జనకనందనఁజంపి సాహసంబొప్ప
వేవేగ నగ్ని ప్రవేశంబు సేయు
నీ."వనుటయు నింతి నిజనాథుఁజూచి

రాఘవు మాహాత్మ్యము మందోదరి రావణున కెఱిఁగించుట

"యో దశానన! నీకు యుద్ధమధ్యమున
రాదు జయింపంగ రఘురామదేవు;
నీవొక్కఁడవె యేల? నెఱసి రాఘవుని
దేవాసురులకైనఁదీరదు గెలువ.
నీ మది రాజుగా నిర్ణయింపకుము:
రామచంద్రుండు పురాణపూరుషుఁడు;

1. ధృతి దూలనేసె. 2.విని.

ఆ మేటి తొల్లి మత్స్యావతారమున
సోమకు నిర్జించి శ్రుతులుద్ధరించె.
ఘనమంథశైలంబుఁగమఠమై యతఁడు
దన వీపుఁగుదురుగా ధరియించెఁదొల్లి.
భూమి వరాహమై పొలుపొంద నెత్తి
రాముఁడు మున్ను హిరణాక్ష్యుఁజంపె.
నతఁడు నృసింహుఁడై యలుకతోఁదొల్లి
పతితుదైత్యునిఁజంపి ప్రహ్లాదుఁగాచె.
నలిగి యాతఁడు వామనావతారమున
బలి నర్థియై వేఁడి బంధించెఁదొల్లి.
జమదగ్ని రాముఁడై జన్మించి తొల్లి
విమలశౌర్యునిఁగార్తవీర్యునిఁజంపె.
[1]వీకమైఁజేకొన్న విశ్వమంతయును
నా కశ్యపబ్రహ్మ కర్థితో నిచ్చెఁ.
దన సత్త్వమంతయుఁదలకొన వచ్చి
నినుఁజంప నిప్పుడు నిష్ఠతోఁబూని
దిశలఁదేజంబులు దీపింప మెఱసి
దశరథేశ్వరునకుఁదనయుఁడై పుట్టె.
నా మహామహిము నత్యద్భుతక్రియల
నేమని చెప్పుదు నేను వాక్రుచ్చి!
యలఘువిక్రమకళాయతశక్తి మెఱసి
బలియుఁడై రాముఁడు బాల్యంబునందు
గౌశికప్రముఖదిక్పతులెల్లఁబొగడఁ
గౌశికుం డొనరించు క్రతువు రక్షించె;
శతసహస్రాయుత సంఖ్యలు గడవ
నతనిచేఁబడసె దివ్యాస్త్ర సంతతులు;
జనకుఁడు మెచ్చ నార్జవ మొప్ప నిలిచి
ఘనశక్తి విఱిచె శంకరుశరాసనము;
దైవయోగంబునఁదనకుఁబట్టంపు
దేవిగాఁబూని వైదేహిఁగైకొనియె;
సోమించి నిజబలస్ఫురణంబు చూపి
రాముఁ డా భార్గవరాము భంగించెఁ;
దన తండ్రి పనుపునఁదప మొప్పఁబూని
మునివృత్తి వనవాసమునకు నేతెంచె;
సన్నుతశక్తిమైఁజంపె విరాధుఁ;
బన్నుగాఁబేర్చి శూర్పణఖ శిక్షించె;
నడుగుల నా దండకారణ్య భూమిఁ
గడుఁబుణ్యభూమిగాఁగావించె నతఁడు;
ఖరదూషణాది రాక్షసవీరవరుల
ధరఁగూల్చె మఱి చతుర్దశసహస్రముల;
మారీచుఁదునుమాడె మాయఁబోనీక;
ఘోరరూపుఁగబంధుఁగూలంగ నేసె;
నీ[2]గొంటుతనమెల్ల నిలిపి ధట్టించి
లాగొప్ప నిన్ను వాలమున బంధించి
చతురబ్ధిజలములఁజలమున ముంచి
యతులసత్త్వక్రీడ నడరి కారించి
విడిచిన యా వాలి వెస నొక్క కోలఁ
బడనేసి సుగ్రీవుఁబట్టంబు గట్టె;
నలవుమైఁదనదు బాణాగ్ని కీలలను
జలనిధి నింకించె జగములు మెచ్చఁ;
గలనిలోపలఁగుంభకర్ణు ఖండించెఁ
జలమున నఖిలరాక్షససమేతముగ.
సమరంబులోపలఁ జంపె లక్ష్మణుఁడు
నమర నయ్యతికాయు నయ్యింద్రజిత్తు.

1.లోకంబు లెఱుఁగ భూలోకమంతయును. 2. గండు (గర్వ) గుణ.

నలుగఁ డెన్నఁడును రామావనీనాథుఁ;
డలిగిన నిలువ రింద్రాదులు నెదుట.
మదిమదినుండి యా మనుజేశుదేవిఁ
ద్రిదశారి! వంచనఁ దే నీకుఁదగునె?
నీ వెఱుంగవె రాము నిత్యసత్త్వమ్ము!
నీ వెఱుంగవె రామనృపు మహత్త్వంబు!
రాముసత్త్వస్థితి రావణా! నీకు
నేమి పాపముననో యెఱుఁగఁ జొప్పడదు;
నీ వింక రఘురామునిష్మరబాణ
పావకజ్వాలల భస్మమై పడక
జనకనందనతోడ సకలరాజ్యంబు
నెనయ రాఘవునకు నిమ్ము వేవేగ.
మరలి తపోవృత్తి మన మరణ్యములఁ
జరియింత మింతియచాలు భోగములు.
నీవు తీరిన నాకు నీతోడఁగూడఁ
బావకుముఖమునఁబడి కాలరాదు:
మున్ను మా జనకుండు ముదిమియుఁజావు
నన్నుఁజెందక యుండ నాకిచ్చెవరము.
వరభోగ మేనొల్ల; వలవ దీ త్రోవ;
తరము గా దింక దుస్తరము తద్వరము;
సరమకు నొండె, నా జనకజ కొండె,
వరువుడ నై యేను వర్తింపవలసె."
ననవుడు దశకంఠుఁ డా కలకంఠిఁ
గనుఁగొని పలికె నుత్కటకోపుఁడగుచు:
"[1]నింతేల చింతింప నెలనాఁగ! నీకు?
నింతకు వచ్చితినే యేను [2]నేఁడు?
చుట్టాల భృత్యుల సుతుల సోదరుల
నెట్టనఁజంపించి నేఁడింకనాకు
దేవదానవభయోద్భృత్తిఁబోనాడి
యీ వట్టిప్రాణంబు లేల రక్షింప?
దురమున నింద్రజిత్తునివంటి కొడుకుఁ
బరులచేఁజంపించి బ్రదుక నేమిటికి?
గరుడోరగామరగంధర్వవరులఁ
బొరిగొంటిఁ; బెఱిచితిఁబుణ్యగేహినులఁ;
దపసులఁజంపితిఁ; దరుణి! యే నింకఁ
దపసినై పోయినఁ దపసులు నగరె?
కావు నీ మాటలు; కార్యంబు తెఱఁగు
భావింపనేరవు పద్మాయతాక్షి!
యే నెల్లభంగుల నింక రాఘవులఁ
బోనీక చంపుదు; భూమిజ నీయ
నారూఢబలుఁడ నై, యటుగాక యేను
శ్రీరాముశరములచేఁజత్తునేని
నాకవాసులు మెచ్చ నా కోరుచున్న
వైకుంఠ మెదురుగా వచ్చు నిచ్చటికి.
లలన! నీ వేటికి? లంక యేమిటికిఁ?
దలకొన్న ముక్తిసత్పథముఁగైకొందు.
నెలనాఁగ! నీవింక నేను లేకున్నఁ
గల పుణ్యలక్షణకళలెల్లఁ[3]బాసి
కమలబంధుఁడు లేని కమలినివోలెఁ
గొమరారు శశిలేని కుముదిని వోలె
నుండుము నీ."వన్న నొండాడ వెఱచి
యుండె మందోదరి యుదరి లజ్జించి.

1.నింతయుఁజింతిప వెలనాఁగ నాకు (నీవు). 2. నీకుఁ-జు. 3. బొలిసి, దఱిగి.

రావణుని తృతీయ యుద్ధ ప్రస్థానము

యంత దశగ్రీవుఁ[1]డాహవోద్యోగ
సంతోషపోషితోత్సాహుఁడై మెఱసి,
యాదిత్యు లడర, బ్రహ్మాండభాండంబు
భేదిల్లఁ బటురణభేరి వేయించి
కలహవిక్రమకళాకలితుఁడై తివిఱి
బలములఁబన్నింపఁబడవాళ్లఁబనిచి
యుదయార్కబింబసముజ్జ్వలప్రభలఁ
బదికిరీటంబులు పదిలమై యొప్ప,
నాయత భుజశాఖలన్నియు రత్న
కేయూరకంకణాంకితములై తనర,
నిరవొంద డాకాల నింద్రాదిభయద
బిరుదభీషణగండపెండేర మొప్పఁ,
గరము లన్నింట భీకరచంద్రహాస
శర శరాసన గదా చక్రాదు లమరఁ,
బటు రోషదృష్టి ప్రభావహ్ను లెందుఁ
జటులంబుపై పర్వఁజనుదెంచి యపుడు
స్ఫుటబంధ బంధురషోడశచక్ర
ఘటితకోటిద్వయఘంటికారావ
భయదోగ్రసంపుల్ల భల్లూకచర్మ
హయసహస్రోదగ్రమగు రథంబెక్కి
కాకుత్స్థశరములఁ గడతేఱి మీఁద
వైకుంఠ రథమెక్కువడువు దీపింప,
నెలకొని రథకళానిధి కాలకేతుఁ
డలఘుబలోదారుఁడా తేరు గడప,
దీపించువెన్నెలతేటలై మీఁద
నేపారుగొడగు లనేకంబు లొప్ప,
మండితమార్తాండమండల చంద్ర
మండలకబళనోన్మదసముద్యోగ
రాహుత్రయముఁబోలె రహి మిన్నుముట్టి
సాహసరాహుమస్తక సుప్రశస్త
బిరుదధ్వజంబు లాభీలమై మూఁడు
దరలంగఁబటపటధ్వనులతో వెడలె.
భేరీమృదంగాది భీమగంభీర
భూరిభాంకృతుల నంభోధులుప్పొంగ
నుప్పొంగు కడఁకల నుర్వి గంపింప
నప్పుడు కరులును హరులుఁదేరులును
బలసముద్భటమహాభట కదంబములు
బలువిడి వెడలె దిగ్భాగంబు నిండఁ.
బ్రళయకాలమునాఁటి భానులభంగిఁ
దలకొని వెడలి రుదగ్రులై ఖడ్గ
రోముండు వృశ్చికరోముండు సర్ప
రోముండు నగ్నివర్ణుఁడుఁగయ్యమునకు.
నప్పుడంభోనిధు లన్నియుఁగలఁగె;
నప్పుడు లోకంబు లన్నియు బెదరె;
నప్పుడు దిగ్దంతులన్నియు మ్రొగ్గె;
నప్పుడు కులగిరు లన్నియు వడఁకె.[2]
నెడపనికడఁకతో నిబ్బంగి వెడల
నుడువీథి సురలు దా రొండొంద నిండి
రావణోద్యోగసంరంభంబుఁజూచి:
"దేవారి యిటక్రింద దేవ దేవారి
యోధులపైఁబేర్చి యుద్వృత్తి నెత్తి
క్రోధించి మించి [3]పేర్కొని పోవునాఁడు

1. డాటోపకోప. 2. నప్పుడు నభమెల్ల నల్లలనాడె; నప్పుడు రవిమండలాకృతి చెదరె. 3. మా.

నీ రీతి యీ భావ మీ రణోద్యోగ
మీ రోష మీ వేష మెన్నఁడు లేదు.
నేఁడు లక్ష్మణసమన్వితుని రాఘవునిఁ
బోఁడిమితోఁ దాఁకి పోరాడకున్నె?"
యని రత్నమయ విమానారూఢులగుచు
ననిమిషు లనిమిషులై చూచుచుండ
రాసి వానరబలారణ్యంబుఁగాల్పఁ
గా సొంపుతో వచ్చు కార్చిచ్చు పగిది
నడతెంచు నసురసేనాసహస్రములఁ
బొడగని కపివీరపుంగవులెల్ల
నంగదుతోఁగూడి యట్టహాసములు
పొంగ నుప్పొంగి యార్పులు నింగిముట్టఁ
దరమైన తరులు నుద్ధతమైన గిరులు
గిరిశృంగములుఁగొని గిరిసమాకృతులఁ
దరమిడి బలువడి దనుజసైనికులఁ
దరుమ నయ్యిరువాఁగుఁ దాఁకె నొండొంటి
నక్షీణబలము లేపారంగఁదాఁకు
దక్షిణోత్తరసముద్రములచందమున.
నప్పుడు దానవు లా సేనమీఁద
ముప్పిరిగొని రోషములు మండుచుండ
నార్పులు జంకెలు నతులుహుంకృతులు
నేర్పులుఁగడఁకలు నిండ నొండొండ
కటమదోత్కటదంతిఘటల డీ కొల్పి,
పటుజవాశ్వంబుల బలువడిఁదోలి,
యలవొప్ప నరదంబు లఱిముఱిఁబఱపి,
నలుగడఁగాల్పుర నలిఁగవియించి,
కరవాల ముసల ముద్గర భిండిపాల
పరశు తోమర శర ప్రాస చక్రములఁ
గనుకని వైచియుఁగాఁడఁ బొడిచియుఁ
దునిమియు మెఱమియుఁ దూలనేసియును
వ్రచ్చియు మోఁదియు వసుధఁగూల్చియును
గ్రుచ్చియుఁగపులఁబేర్కొని విదళింప,
మొనసి వానరవీరముఖ్యులుఁగడిమిఁ
గినిసి యుద్భటరణక్రీడమై[1]ఁగదిసి
యుఱికి సమీపమందున్న శైలములుఁ
దఱచైన గిరిశృంగతతు[2]లు వృక్షములు
శిలలు మెండుగఁబట్టి చెలరేఁగ వ్రేసి
తలమీఱి గుఱ్ఱపుదళముల కుఱికి
యుదితోగ్రసత్త్వంబు లొప్పఁగుప్పించి
కుదియంగ రౌతులఁగూలఁదన్నియును,
గర ముగ్రులై కరిఘటలపైఁగవిసి
సొరిది శైలము లెత్తి జోదులు బెలుచఁ
గుంభమధ్యంబులఁగ్రుంగ నేనుఁగులఁ
గుంభిని నొక్కటఁగూలనేయుదురు;
రథములతోడ సారథుల రథ్యముల
రథుల నొక్కట నెత్తి రణమధ్యవీథిఁ
బెలుకుఱ నందంద పృథివి గంపింప
నలువున నటు వ్రేసి నలియఁజేయుదురు;
ధరణీధరంబులఁదరుకదంబముల
నురువడిఁగాల్పుర నుఱక మోఁదుదురు;
కఱతురు పండ్లను; గరతలాగ్రములఁ
జఱతురు; పదములఁజదియఁ బ్రాముదురు;
వ్రత్తు రుజ్జ్వలనఖావలుల; వాలముల
మొత్తుదు; [3]రలఁతురు ముష్టిఘట్టనలఁ.

1. దెసల-కు. 2. లురుగండ -శిలలను వడివ్రేసి..... మఱియుఁ-ద. 3. రడఁతురు.

బనస నీలాంగదప్రముఖులు మఱియు
వనచరవరులు దుర్వారులై యెగసి
తనియని కడిమి నుద్దండదానవుల
మొనలపై నాకసంబున నుండి నిండి
భూరి ధారాధరంబులు లయవేళ
ఘోరనిర్ఘాతముల్ గురియుచందమున
గురుశైలపాషాణకోటు లందంద
కురియ నుద్భటరణక్షోణి నెల్లెడలఁ
గూలునేనుంగులుఁ, గుంభమధ్యముల
వ్రాలు మావుతులుఁ,బ్రేవ్రాలు [1]టెక్కెములు,
విఱుగువిండ్లనుఁ; గూలు వీరరాక్షసులు,
నొఱలునశ్వములుఁ, బై నొఱగురావుతులు
జదియు రథంబులు, సమయు సారథులుఁ
జిదియుపీనుంగులుఁ,జెదరుమాంసములుఁ
బడు కిరీటంబులుఁ, బగులు మస్తకము,
లడరు నెత్తురులుఁ, బెల్లవియు గాత్రములుఁ
దొలఁకాడు ప్రేవులుఁదునియుఖడ్గములుఁ
గలిగి యప్పుడు రణాంగణ మొప్పెఁజూడ
బహుభోగపర్జన్యభాగ్యంబపోలె
మహితాభ్రమాతంగమద [2]సిక్తమగుచు;
నతిరౌద్రరుద్రవిహారంబపోలె
హతగజాసురపిశాచానంద మగుచు;
నక్షీణ రామకటాక్షంబపోలెఁ
బ్రేక్షణహృష్టవిభీషణం బగుచుఁ;
గలియుగాంత్యోదగ్రకాలంబపోలె
బలశూన్యవిధ్వస్తబహుధర్మమగుచు;
గతదోషసంఫుల్ల కమలినివోలె
శ్రిత శిలీముఖపుండరీకౌఘ మగుచుఁ;
జారుశుభోదారసదనంబపోలె
నా[3]రక్తఘనమార్గణాకీర్ణ మగుచు;
స్థిరపుణ్య[4]మూలనదీభర్తవోలె
హరిసత్త్వనిర్మథితాభీల మగుచు;
ననఘక్రమాగమ యాగంబ పోలె
ననిమిషలోకచిత్తాభీష్ట మగుచు.
నొప్పునారణములో నుగ్రభావమున
కుప్పతిల్లుచు సుర లొగిఁజూచుచుండఁ
దొడ[5]ఁగి నెత్తుటఁదొప్పఁదోఁగిలోఁ గలయఁ
బడియున్న ప్రేవులు పవడంపుఁబొదలు,
రథములు యానపాత్రము, లూడిపడిన
రథచక్రతతులు కూర్మములమొత్తములు,
మొగినున్న శవములు మొసళు[6]లుఁ,గలయఁ
దెగిపడ్డ భుజములు దీర్ఘసర్పములు,
నాయుధరజ మిస్ము, హస్తిసమూహ
మాయతశైలంబు, లతులదంష్ట్రములు
తిమి తిమింగిలములు, దీర్ఘఘోటకము
గములు సముల్లోలకల్లోలతతులు,
వివిధాశ్వలాలలు వెలినుర్వు లందు,
ధవళాతపత్రసంతతులు హంసములు,
బహుకిరీటప్రభల్ బడబాగ్నిశిఖలు,
మహిమీఁదఁ జెదరినమాంసముల్ మణులుఁ,
బ్రీతనిశాచరప్రేతబేతాళ
భూతాట్టహాసముల్ భూరిఘోషములుఁ,

1. దంచనలు. 2. ర(యు)క్త. 3.రత్న. 4. లీల. 5. రి. 6. లగములు.

జంద్రుండు రఘురామచంద్రుఁ, డవ్విభుని
సాంద్రహాసద్యుతుల్ చంద్రికలగుచు
నడరెడు రక్తాబ్ధి యబ్ధితోఁదొరసి
యుడువీథితో రాసి యుప్పొంగుచుండె.

ఖడ్గరోముఁడాదిగా రాక్షసులు వానరవీరులతోఁబోరి మడియుట

నప్పుడు హనుమంతుఁడసురేశుమీఁద
నుప్పొంగి కవియు నుద్యోగంబు సూచి
[1]యచలనిభాకారుఁడసమసాహసుఁడు
రుచిరఖడ్గుడు ఖడ్గరోముండు గినిసి:
"యందెందుఁగడఁగెద? వం దేల నీకు?
నిందుర మ్మనిలజ! యే నున్నవాఁడ."
ననవుడుఁగుప్పించి యతనిపై కుఱికి
తను రోమశితఖడ్గధారల మునిఁగి
యొక భంగి వెడలి మహోగ్రుఁడై నిగుడి
ప్రకటసత్త్వోన్నతిఁ బవమానసుతుఁడు
కులశైలమును బోలుకొండఁజేఁబూని
పెలుచ నార్చుచు వచ్చి పృథివి గంపింప
వానిపై నురువడి వైచె; వైచుటయు
దాని వాఁ డురురోమధారాభిహతిని
ఖండించి ప్లవగుల ఖండించికొనుచు
దండి నప్పవమానతనయుఁదాఁకుటయుఁ
బావనియును మహాపర్వతంబెత్తి
వేవేగ దానవవీరుపై వైవఁ
గులిశధారాహతిఁగూలుశైలంబు
పొలుపునఁగూలె నప్పుడు రక్కసుండు.

సర్పరోముఁడు [2]తీవ్ర[3]సర్పోగ్రుఁడగుచు
దర్పించి కడఁకమైఁదాఁకి యంగదునిఁ
దనురోమసర్పసంతతుల నొప్పింప
ఘనమైనకడిమి నంగదుఁడు కోపించి
గ్రద్దన లయకాలకాలుఁడై మండి
యద్దైత్యుమస్తకం బఱచేత వ్రేయ
దనుజుని శిరమటు తద్దయుఁబగిలి
ఘనరక్తధార లొక్కటఁగ్రమ్ముచుండ
రోషాగ్ను లొలుకుచు రోమసర్పముల
భీషణాకారుఁడై పేర్చి[4]యందంద
యంగదునంగంబు లదరంట నేయ
నంగదుం డధికరోషాయత్తుఁడగుచు
నసురశిరోమధ్య మతిఘోరముష్టిఁ
బసచెడఁదాటించి పడవైచి త్రొక్కి
తల ద్రుంచివైచి యుద్ధతశక్తి వాని
బలువిడి నిర్గతప్రాణుఁగావించె
భీషణరణకళాభీలు నన్నీలు
రోషించి వృశ్చికరోముండు దాఁకి
ఘన విషజ్వాల లొక్కటఁ బిక్కటిల్లఁ
దను రోమవృశ్చికతతుల నందంద
యేచి నొప్పింప సహింపక నీలుఁ
[5]డాచి యద్దానవు నాత్మఁగైకొనక
విరథులై రాక్షసవీరులు పఱవ
నురుసాలతరువున నురువడి వ్రేసె.
వ్రేసిన దనుజుఁ డా వృక్షంబుఁద్రుంచె
గాసి[6]ల్లి [7]విషరోమకంటకా[8]గ్రములఁ.

1. యచలాచలాకారుఁడతి బలోన్నతుఁడు. 2.శేష. 3. సర్పాంగుఁ. 4. యద్దనుజుఁ-డ. 5.డేచి... నిచ్చ. 6. ల్ల. 7.తన. 8. స్త్ర..

ద్రుంచినఁగనుఁగొని తోరంపుఁగడిమి
నంచితజయశీలుఁ డా నీలుఁడలిగి
ఘోరబాహాశక్తిఁగుశలుఁడై [1]పేర్చి
భూరిశాఖల నొప్పుభూజంబు వెఱికి
కొని వచ్చి వాని వక్షోవీథి వ్రేసి
యనిమిషు లుప్పొంగ హతజీవుఁజేసె.
భగ్నారివీరుఁడభగ్న ప్రతాపుఁ
డగ్ని వర్ణుఁడు కడు నాగ్రహవృత్తి
వడి మహాటవుల దుర్వారతఁబేర్చి
కడఁగి యుగ్రత నేర్చుకార్చిచ్చుకరణి
నగణితస్ఫుటవహ్ను లంగంబులందు
నిగుడించి క్రోఁతుల నీఱుసేయుచును
బ్రళయాగ్ని యునుబోలెఁ బఱతెంచుచుండ
నలుకమై వీక్షించి యవనీశ్వరుండు
బలిముఖప్రవరులపరిభవక్రమముఁ
దిలకించి కరుణావిధేయుండుగాన
తలఁపున నోర్వక దనుజునుగ్రతకుఁ
దలయూఁచి దశకంఠుతమ్మున కనియె:
"నో విభీషణ! నాకు నూహింపఁదెలియ
దీవచ్చుచున్నవాఁ డెవ్వఁడో [2]చూడ?
నా రావణుఁడు పంప ననిసేయఁగోరి
ధీరుఁడై యనలుఁడేతెంచుచున్నాఁడొ?
వీఁడొక రాక్షసవీరుఁడో? కాక
వీఁడెవ్వఁ? డేర్పడ వివరింపు నాకు."
ననవుడు: "దేవ! వీఁడగ్ని వర్ణుండు;
తన మేనిమంటలు దరికొనఁ జేసి.
పర్వతంబులనైన భస్మంబు సేయు;
గర్వదుర్వారుఁ, డఖండవిక్రముఁడు."
ననిన నచ్చెరువంది యర్కవంశజుఁడు
ఘనమైన వాని యుగ్రతఁజూచి యలిగి
[3]వాసవనుతుఁడంత వరుణాస్త్ర మేసె.
నేసిన నది మింట నెడ మీక నిండి
కప్పారు మేఘముల్ గప్పి యార్భటము
లుప్పొంగ జడివాన లుడుగక కురిసి
యల[4]వేది మంటల నార్చి పెల్లార్చి
ఖలు నగ్నివర్ణు నొక్కట నేలఁగూల్చె.
నాలంబులో నప్పు డగ్నివర్ణుండు
కూలుట గనుఁగొని క్రూరుఁడై పేర్చి
కోప[5]ంబు పేర్మి నక్షుల నిప్పు లురలఁ
జూపుల లయకాలసూర్యుఁడై మండి
రాముఁగనుంగొని రాక్షసేశ్వరుండు;
"రామ! న న్నెఱుఁగవే! రణమధ్యవీథిఁ
గ్రూరనిష్ఠురవజ్రఘోరదుర్వార
ధారావిదారితోద్ధతకులాచలుఁడు
దేవేంద్రుఁడుద్వృత్తి దేవసంఘముల
తో వచ్చి యెదిరినఁద్రుంతు నే నాజి.
ని న్నేల కైకొందు? నీచకాపేయ
సన్నాహమే నన్ను సాధించు [6]నింకఁ!
బదిలమై [7]మగపాఁడి పాటింతుగాక!
తుదిముట్ట నన్ను నెదుర్కొందుగాక!
త్రోచి శస్త్రాస్త్రపంక్తుల నొంతుగాక!
యేచి నీలావు నాకెఱిఁగింతుగాక!"

1. తివిఱి. 2.వీఁడు. 3. వలనొప్ప నురువడి వరుణాస్త్రమేసి– బలువిడి నిర్గతప్రాణుఁ గావించె– నాలంబులో.... 4.వేఁడి. 5. ఘూర్ణీకృతాక్షుల. 6. నహహ. 7. మగఁటిమి.

యనవుడు రఘురాముఁడాదురాత్మకుని
చెనఁటిమాటలు విని చిఱునవ్వు నవ్వి
గంధసింధురము ఘీంకార మాలించు
సింధురాంతకమత్తసింహంబపోలె
నూరకుండుటయు మహోగ్రుఁడై కినిసి
యా రాముతమ్ముఁడయ్యసురారిఁదాఁకి
ఘోరనారాచముల్ గురియఁదద్బాణ
ధారలఁద్రుంచి యాతని లెక్కగొనక
భానుపై నడచుస్వర్భానుచందమున
భానువంశాధీశుపై నప్పు డదరి
దారుణ స్ఫుటవజ్రధారానుకారి
నారాచతతుల నన్నరనాథుఁగప్పెఁ.
గప్పిన నప్పుడా కాకుత్స్థుఁడలిగి
నిప్పులు రాలెడు నిష్ఠురాస్త్రముల
నుగ్రుఁడై యేయంగ యుద్ధమద్యమున
నిగ్రహింపఁగఁజొచ్చె నెఱసి రావణుఁడు.

ఇంద్రుఁడు మాతలిచే రామునకు రథమంపుట

నా సమయంబున ననియె మాతలికి
వాసవుఁడా రామవల్లభుఁజూ[1]చి:
"దేవహితార్థమై తివిఱి రాఘవుఁడు
పోవక దనుజుతోఁబోరుచున్నాఁడు;
వాఁడె పదాతియై వసుధ నున్నాఁడు;
వాఁడు రథస్థుఁడై వాలుచున్నాఁడు.
ఎందు లోకోన్నతుండితఁడు దుఃఖముల
డింది యక్కుమతికి దిగువ నున్నాడు.
వేదపల్లవముల విహరించుసౌఖ్య
వేది కర్కశరణవీథి నున్నాఁడు;
కమలామనోరథగతుల నున్నతుల
నెమకెడుసుఖి నేల నిలుచున్నవాఁడు.
ఇనకులాధిపునకు నీ దివ్యరథముఁ
గొనిపొమ్ము వేవేగఁగుంభిని."కనుడు
ననిలమనోవేగ మలరునశ్వముల
గనకదండాబద్ధఘనకేతనముల
మహనీయరుచిరోరుమణికదంబముల
మహితమై బాలార్కమహిమ దీపింపఁ
దనరారు రథము మాతలి[2]యొప్పుమిగులఁ
గొనివచ్చి వేడ్కతోఁగుంభిని నిలిపి
యా రాముముందఱ హస్తముల్ మొగిచి
యారూఢబలశాలియై విన్నవించె:
"దేవ! రాఘవధరాధీశ! సమస్త
దేవతారాధ్య! వందితభక్తసాధ్య!
శరచాపకవచాదిసన్నాహరథముఁ
బురుహూతుఁడిదె మీకుఁబుత్తెంచినాఁడు.
కాకుత్స్థ! నీవింకఁగౌశికుపనుపుఁ
గైకొని యీ వజ్రకవచంబుఁబూని
యీ దివ్యరథమెక్కి యీ యాయుధముల
నీ దుర్మదాంధుని నెదిరి [3]సాధింపు;
మేను సారథిగాఁగ నింద్రుండు సకల
దానవావళి గెల్చె ధరణీశ! తొల్లి."
యనవుడు విని రాముఁడవ్విభీషణుని
యనుమతితోఁగూడ నా రథంబునకు

1. పి. 2. మహీస్థలికిఁ..... లు కొనసాగనప్పు- డా. 3. నిర్జింపు.

వలగొని వచ్చి యుజ్జ్వలతనుప్రభలు
పొలయంగ, నీ రేడుభువనంబు లలరఁ
జదల నొక్కటఁబర్వ జయజయధ్వనులు
పొదివి శాఖామృగంబులు మిన్నుముట్ట
నురువడిఁగమలాప్తుఁడుదయాద్రి నెక్కు
కరణి నా రథమెక్కెఁగమలాప్తకులజుఁ.
డప్పుడు నభమెల్ల నల్లాడుచుండ
నుప్పతిల్లుచునుండె నొండొండ [1]నిండి
శరదభ్రసంధ్యాభ్రచయసమానములు
గరుడోరగామరగణవిమానములు.
సరి[2]చూచుసురలు ఖేచరులుఁగిన్నరులు
పరమసమ్మదమును భయము ను[3]ప్పొంగ
"నిది పర్వతద్వంద్వ; మిది యబ్ధియుగళ
మిది పావకద్వయ; మిదినభోయుగము;
కదిసిపోరాడంగఁ[4]గవిసెఁబో నేఁడు
ఇది సమానస్కంధ; మెట్లొకో?"యనుచుఁ
గంపింప జగము లాకంపింప గిరులుఁ
గంపింప నిరువాగుఁ గంపింప[5]ఁగడఁగి
రణజయోదగ్రులై రామరావణులు
రణజయవ్యగ్రులై రామరావణులు
కదిసిన, దృష్టినిర్ఘాతపాతములఁ
జదిసిన మెఱుఁగులు చదలిపైఁజెదరఁ
జెలఁగె సేనలరెంట సింహనాదములు;
గలఁగె నాకాదిలోకంబు లన్నియును.
ఆ మేటి విలుకాండ్రు నన్యోన్యవిజయ
కాములై రథచిత్రగతు లొప్పుమెఱయ
దినకరానలకల్పదీర్ఘనిర్ఘాత
ఘనశాతశరసముత్కరపరంపరలఁ
గరములు గళములుఁగక్షముల్ భుజము
లురములు నిటలంబు లూరులు బరులు
నేసి నొప్పించుచు నిరువురుఁగదిసి
త్రాసులై దొరసి విత్రాసులై బెరసి
యంపకయ్యము సేయునప్పుడొండొరుల
సొంపుఁబెంపును దెంపుఁజూడ నచ్చెరువు.
ఫలితవిక్రమసమప్రారంభు లగుచుఁ
'దొలఁగక చేతులు దొనలయమ్ములకుఁ
జాఁచిరి, తివిచిరి, సంధించి, రేయఁ
[6]బూఁచిరి, యేచిరి పొ!'మ్మంచుఁదెలియ
రాకుం[7]డె! నప్పు[8]డా రామరావణుల
భీకర[9]కరశరాభీల వేగములు
గణనల క్రమములుఁగడచి యందంద
రణచండకోదండరవిమండలము[10]లఁ
బ్రేంఖచ్ఛరాంశులఁబేర్చి పుంఖాను
పుంఖంబు[11]లగుటయు బొంకుగావించి.
బాణ బాణా సనప్రౌఢు లక్షీణ
తూణీరు లేయుచోఁదొడరి యొండొరులఁ
బ్రతిసేసి యొకటికిఁబదియింటి వెనుక
నుతశక్తి దానికి నూఱింటివెనుక
వెనుకొని దానికి వేయింటివెనుక
ప[12]నుగొని దానికిఁబదివేలు వెనుక

1. కడఁగి. 2. నుండి చూచుఖేచరసంతతులకుఁ -బ. 3. గదుర. 4. గలిగెఁ, గదిసెఁబో పోర-నిది. 5. నేచి. 6. జూచిరి వ్రేసిరి (రేసిరి పోయె) సుమ్మంచుఁ. 7. డ .8. డు. 9. తర. 10. లు- ప్రేం. 11. లేయుచో, లనుమాట. 12. ని.

యుడుగక దానికి నొక లక్ష వెనుక
మడువక దానికి మఱి కోటి వెనుక
నేసిన శరము మున్నేసినశరము
రాసిన యొక్కట దాఁకు రామరావణుల.

రాముఁడు రావణుని బాణములకుఁ బ్రతిబాణములేయుట

నలి నప్పు డమరారి నారి సారించి
తలకొని దేవగంధర్వబాణములు
పరువడి[1]నేయంగఁబఱతెంచుచునికిఁ
బరికించి చూచి యప్పరమాస్త్రవేది
తడయక దేవగంధర్వబాణములు
వడి నేసి పొడిసేసె వసుధేశుఁ. డంత,
నలుకమై రావణుం డా రాముమీఁద
బలువిడి రాక్షసబాణ మేయుటయు
మిడిగ్రుడ్లు నిడుదలై మెఱయుకోఱలును
సుడిగొన్న కఱకుజుంజుఱు వెంట్రుకలును
నసదృశోన్నతి మించునట్టి కాయములుఁ
బొసఁగ దానవరూపములతోడ నిగుడఁ
గనుఁగొని రఘుకులాగ్రణి యల్క మదిని
దనరంగ వైష్ణవాస్త్రముఁబ్రయోగించి
తరణిదీధితి యంధతమసంబు నడఁచు
కరణి రాక్షసబాణగౌరవం బడఁచె.
నంత రావణుఁ డురగాస్త్రంబు వింట
నెంతయు సంధించి యేసె; నేయుటయు
నా మహాబాణంబునందు బాణములు
భీమసర్పంబులై పేర్చి[2] యందంద
పదియు నిర్వదియును బండ్రెండు రెండుఁ
బదుమూఁడు మూఁడును బదునేను నేను
దలలతోఁ దలలపైఁ దళతళరుచులు
గల మహామణులతోఁగడఁకమైఁబేర్చి
గరుడవాహనుఁడని కాకుత్స్థుమీఁద
బరవసంబున వచ్చుపాఁపదండనఁగఁ
జదల నత్యుజ్జ్వలజ్వాల లెల్లెడల
వెదచల్లుచును వచ్చు విధము వీక్షించి
కాకుత్స్థకులభర్త గారుడాస్త్రంబుఁ
గైకొని సంధించి కడిమి నేయుటయుఁ,
గడుకొని గారుడాకారబాణములు
వడి నందుఁబ్రభవించి వసుధ గంపింప
[3]వరపక్షసంఘాతవాతవిధూత
ధరణీధరంబులై తడయక నిగుడి
నడుమన త్రుంచె నన్నాగబాణముల
నుడువీథి సురలుండి యుప్పొంగి యార్వ.
వెండియు నా దైత్యవిభునిపై నగ్ని
కాండంబు నిగుడించెఁగాకుత్స్థుఁడలిగి.
యది ధూమవిస్ఫులింగాక్రాంతదిశము,
నది శిఖాదగ్ధసురాధీశవనము
నగుచు నేతేర సురారాతి యుగ్ర
మగువారుణాస్త్ర ముద్ధతి నేయుటయును
ఘనసమూహంబు లాకసమెల్లఁగప్పి
పొనర[4]నంపాజాలముగ వాన గురిసి
యనల సాయకము పెం పడఁచి గర్జిల్లఁ
గనుఁగొని రాముఁడా కాండంబు మీఁద

1. నేసిన. 2.యొండొంద. 3. ఁగలఁచురెక్కలతోడి గాడ్పులఁదూలి – కులగిరులూటాడఁ గుదియకనిగుడి, నడుమనె..... 4. శంపాజాలముల.

వాయవ్యశర మేసి వారించె. దనుజుఁ
డాయెడ దంతిముఖాస్త్రంబుఁ బఱపె.
దానఁబెక్కగుదంతి [1]తతి గళద్బహుళ
దానజంబాలితధాత్రియై కదియ
శ్రీరాముఁడును నారసింహాస్త్ర మేసె.
బోరనఁదద్బాణమున సింహచయము
దారుణతర సటాదారిత సకల
నీరదనివహమై నిజఘోరనాద
చలితదిగ్ద్విరదమై చటులత నిగుడి
కులిశోగ్రనఖములఁగుంభముల్ [2]ప్రచ్చి
హస్తిసంతతిఁద్రుంచె. నయ్యెడ సురలు
ప్రస్తుతి చేసి రా పార్థివోత్తమునిఁ.

రావణుఁడు రామునిపై శూలము ప్రయోగించుట

గలుషించి యప్పుడు కల్పాంతవహ్ని
తులితమై మంటలు దొలఁకాడుచుండ
నా లోకలోకభయంకరాకార
శూలంబుఁగొని రాముఁజూచి రావణుఁడు
వసుమతి గంపింప వారిధుల్ గలఁగ
దెసల నెల్లందుఁబ్రతిధ్వనుల్ సెలఁగ
బిట్టుల్కి భూతముల్ బెదరఁగట్టల్క
దట్టించి సింహనాదము సేసి పల్కెఁ:
"[3]బన్నుగా రామ! యీ పటుశూలవహ్ని
నిన్ను నీ తమ్ముని నీఱు గావించి
పోర నన్నెదిరించి పోరాడి చన్న
వారినారుల బాష్పవారి వారింతుఁ
జూడుము నీ." వంచు శూల మంకించి
యోడక రాముపై నుంకించి వైవ
దానిపై రాముఁడుదగ్రుఁడై కినిసి
వానలు కల్పాంతవహ్నిపైఁగురియు
వురుహూతుపగిది నద్భుతశితాస్త్రములు
గురియంగ నది దానఁగుదియక వాని
నుఱక నీఱుగఁజేసి యుగ్రవేగమునఁ
బఱతెంచుగతిఁజూచి భానువంశజుఁడు
దేవేంద్రుఁడర్థిఁబుత్తెంచిన శక్తి
వావిరిఁగైకొని వైచె; వైచుటయు
నది నిర్గళద్ఘంటికారావ మగుచు
నది విస్ఫురత్పావకారంభ మగుచు
నది యక్షసురఖేచరానంద మగుచు
నది రాక్షసాలోకనాభీల మగుచు
వఱలు మనోవేగవాయువేగములఁ
బఱ[4]తెంచు శూలంబు భస్మంబు సేసె.
నప్పుడు రావణుండలుక చిత్తమున
ముప్పిరిగొనఁగఁ గార్ముకదశకంబు
ధరియించి పేర్చి యుదగ్రుఁడై యార్చి
శరవృష్టి ముంచిన జననాథ [5]సుతుఁడు
తా నేక కోదండధరుఁడయ్యుఁదునిమె
వాని యస్త్రములెల్ల వారనికడిమి.
మదము మత్సరమును మానంబుఁ[6]జలముఁ
గదురఁగన్నుల నిప్పుకలు నివ్వటిల్ల
రావణుఁడెంతయు రఘురాముమీఁద
వావిరి నమ్ములవానలు గురిసి

1. దారుణబహుళ. 2.చీఱి. 3. బ న్నిరా. 4. చి యాశూలం. 5. వరుఁడు. 6. గడిమి-గ.

కుదియనికోపంబు కొలఁదికి మిగులఁ
బదియింట మాతలిఁబదియింట హరుల
విక[1]లసత్త్వులఁజేసి విషమాస్త్రమొకటఁ
బ్రకటంబుగాఁద్రుంచెఁబటుకేతనంబు.
విపులచింతాభరవివ[2]శులై తూలి
కపులు నా కపులు [3]నొక్కట విన్ననైరి.
భువనముల్ శంకించె; బుధుఁడు వేధించె
జవమున రోహిణీశకటంబునందుఁ;
బటుతరతేజంబు భయదంబుగాఁగ
నట విశాఖకు వచ్చె నంగారకుండు;
చటులోగ్రతరభంగి జలధు లుప్పొంగ
నటదూర్మిమాలికల్ నభమంది పొరలె;
నెగయు నౌర్వానలనిష్ఠురశిఖలు
పొగలచందము గాఁగఁ బొగయంగఁదొడఁగె;
నుగ్రాంశుబింబంబు నొరయుచు వచ్చి
యుగ్రదీప్తులతో మహోల్కలు దుల్లె;
నవిరళతరతేజ మటు[4]మాఱుపడఁగ
రవియును గడుమందరశ్మియై తోచె.

రామున కగస్త్యుఁడాదిత్యహృదయ ముపదేశించుట

నలి నప్పు డేచి మైనాకంబుపోలెఁ
దలఁగక యందంద దశకంఠుఁడేయు
శరవేగగతిఁ జూచి జనలోకనాథుఁ
డరుదంది చింతింప నట యగస్త్యుండు
చనుదెంచి యా రామచంద్రు నీక్షించి:
"విను మహాభుజబలవీర! యో రామ!
వితతంబుగా నాజి విజయంబు సేయు
నతి గోప్యమగుచున్న యట్టి మంత్రంబు
నెలమితో నాదిత్యహృదయంబు హృదయ
మలర ననుష్ఠింపు మవనీశచంద్ర!
యిమ్మహాజపమున నిప్పుడే నీవు
సమ్మదం బడరంగ శత్రు గెల్చెదవు.
ఇది[5]యాయు వొనరించు; నిది దుఃఖమణఁచు;
నిది సర్వమంగళహేతుభూతంబు.
వెలయ సురాసుర[6] వినుతుఁడై పొలుచు
జలజాప్తుఁ బూజింపఁ జను నీకు నధిప!
యీ లోకలోచనుం డెల్లలోకములఁ
జాలరశ్మలు నిండఁజరియించుచుండు.
బ్రహ్మయు విష్ణుండు ఫాలలోచనుఁడు
బ్రహ్మకల్పాదిని భానుఁడైనాఁడు.
మది సర్వదేవతామయునిఁగా నెఱిఁగి
కదనంబునందు నీ కమలబాంధవుని
నెవ్వఁడు కీర్తించు నింపుసొంపార
నవ్వీరునకుఁగల్గు నాహవ విజయ."
మనుచు నమ్మునివరుం డాశ్రమంబునకుఁ
జనుటయు నా సౌరజప మాచరించి
యప్పు డత్యున్నతుఁడై రాఘవేంద్రుఁ
డుప్పొంగి రావణోద్యోగంబు సూచి
[7]ఘోరావలోకనాగ్నులు మండుచుండ
భూరి[8]ధూమ్రాయతభ్రుకుటి నిక్కించి

1. లత్వ మొనరించి. 2. శతఁదూలి. 3. ను గడుఖిన్నులైరి. 4. మాఁగు. 5. జయం బొనరించు.
6. వినతుఁ. 7. ఘోరకోపాగ్నులొల్కుచుఁగన్నులదర. 8. ధూమముఁబోలె (లన)బొమలు.

పెరిగి రావణురథాభీల ఘోటముల
నురుతరాస్త్రంబుల నుఱక నొప్పించి
వరశరత్రయము రావణు లలాటమున
సరిగ్రుచ్చి యురురక్తసంసిక్తుఁజేసె.
నప్పుడు రక్తసిక్తాంగుఁడై చూడ
నొప్పె లంకేశ్వరుం డొగి రామచంద్ర
శర వసంతాగమసమయ సంఫుల్ల
తరుణారుణాశోక తరువు చందమునఁ.
గుపితుఁడై యంత రక్షోభర్త రాము
విపులవృక్షం బేసె వేయిబాణముల.
'నధమప్రయుక్తంబులై సురద్రో[1]హ
విధి కోసరింపక విషశక్తి మెఱసి
నిర్మలగుణయుక్తి నెఱిఁ బెడఁబాసి
ధర్మంబు విడిచి యుద్ధతశక్తి నిగుడి
చనుదెంచి రాఘవేశ్వరుని నొప్పించి[2]
చన నధోగతిగాక సద్గతి గలదె!'
యనిన చందంబున నద్దశాననుని[3]
ఘనబాణ[4]ములు వచ్చి కాకుత్స్థుఁగాఁడి
జగదద్భుతంబుగాఁజని భూమిదూరి
తగులక నిగుడి పాతాళంబు సొచ్చె.
నురుశరక్షతముల నుఱక పెల్లుబ్బి
తొరుగునెత్తుటఁదొప్పఁదోఁగి రాఘవుఁడుఁ
బ్రళయకాలాభీల పావకజ్వాల
లలవుమై నిట్లుండు నన నిండ మండి
మండు చిచ్చుఱకంటిమంటలు మింట
నొండొండపర్వుకాలోగ్రుఁడో యనఁగఁ
జండతేజమునఁబ్రచండమార్తాండ
మండలకిరణసమానాసమాన
మానితశరపంరపరలోలిఁ బఱ[5]పి
మానగర్వముఁదొంటిమదమును[6]నుడిపి
యని సేయఁ గాలుసేయాడక యుండఁ
దనువెల్ల జర్జరితంబుగాఁ జే[7]సి
పర్వెదురఘురాముబాణవేగమున
నిర్విణ్ణుఁడై యుండె నిల్చి రావణుఁడు.
దశరథసుతుఁడు ప్రతాపభాస్కరుఁడు
దశకంఠుఁజూచి యుదగ్రుఁడై పలికె:

రామరావణుల పరస్పరాధిక్షేపణము

"నేలరా రావణ! యిట్లు నిర్విణ్ణ
శీలుఁడవై యుండఁజేష్టలు మఱచి?
"యోడ నెన్నఁడు."నని యుగ్రాహవముల
నాడుదు బీరంబు లవి యెందుఁబోయెఁ.
బెరిగి మీ యన్నఁ గుబేరుఁగారించి
పరుని చందమునఁబుష్పకముఁదెచ్చుటయు,
మఱి యరణ్యములందు మము[8]డాఁగురించి
చెఱగొని లంకకు సీతఁదెచ్చుటయు
నివి వీరకృత్యంబులే దశగ్రీవ!
యివి పౌరుషములని యేల గర్వింప?
వడిఁ బురాకృతదోషవశుఁడవై చిక్కు
పడి నేఁడు నా దృష్టిపథమునఁబడితి.

1. హి. 2. పఁ-జన. 3.ఁడు. 4. తతు లేయఁగా. 5. ప. 6. నుడుగ-న. 7.యఁ-బ.
8. గాడు పఱిచి.

పడితి గా;కింక నీ ప్రాణముల్ గొనక
విడుతునే; నిన్నేల విడుతునే లంక.
హరిహరబ్రహ్మాదులడ్డమై రేనిఁ
బొరిగొందుఁ; బోనీను, బో[1]రిలో నిన్ను.
రావణ! నేఁడు నీ రక్తమాంసములు
సేవింపఁజేయుదుఁజెలఁగి భూతములఁ.
గష్టచిత్తుఁడ వతికామాతురుఁడవు
దుష్టబుద్ధివి సురద్రోహివి గాన[2]
పదిలమై నిలువక పాఱితేనియును
బొదివి నిన్ జంపుట పుణ్యంబు నాకు.
నాసన్నమృత్యుండవైన నీతోడ
నీసు మాటలు వల్క [3]నింక నేమిటికి?
నీ విక్రమంబును నీ భుజాబలము
నీ వైభవంబును నేఁడు వాపెదను.
గలన నీ తమ్ముని ఖరుఁడనువానిఁ
బొలియించు టెఱుఁగవే భువనభీకరుని?
నింక నొక్కటి నీకు నెఱిఁగిం[4]తు వినుము:
శంకింపవలవదు; జనకజ నిచ్చి
శరణను గాచెద; సమరంబు[5]సేయ
నురుజయం[6]బేది? నీ కోటమిగాక?
యాయువు వరశక్తి నధికంబు వడసి
మాయా విధంబులు మఱిపెక్కు లెఱిఁగి
సమరోగ్రశస్త్రాస్త్రసామగ్రి గలిగి
యమరేంద్రుఁడాదిగా నఖిలదిక్పతుల
మూఁడులోకమ్ము[7]లు మునుగెల్చియున్న
వాఁడివీరుని నిన్ను వధియింతు నేఁడు.'
అనుచున్న రఘురాము నత్యుగ్రభాష
లనలార్చులై తన్ను నడరి కాల్చుటయు
నలుకమై నులుకుచు నద్దశాననుఁడు
బలియుఁ[8]డా జానకీపతిఁజూచి పలికె:
'దురమునఁగొందఱు [9]తుచ్ఛరాక్షసులఁ
బెరిగి చంపితి, నని[10]పేర్చెదు కడఁగి;
నన్నెఱుంగవు నీవు; నాలావు కొలఁది
మున్నెఱుంగవు; నేను మునుమిడి తొల్లి
యతిలోకకృతులైన యక్షగంధర్వ
పతుల దేవతల దిక్పతులఁబెక్కుండ్ర
బలువిడి గారించి భంగించి నొంచి
చెలఁగి వర్తింతు విశృంఖలవృత్తి.
సమబలప్రౌఢి విచారింప కేను
సమరంబులో నిన్ను సరకుసేయుదునె?
నిన్ను నీ తమ్ముని నేఁడాజిఁజంపి
కన్నులపండువుగాఁజూచి కాని
యీ లంకఁజొర నింక నే." నంచు మించి
కాలాగ్ని కల్పుఁడై కడఁగి రావణుఁడు
మహియు నాకసమును మండ రాఘవుని
బహుదివ్యశస్త్రాస్త్రపంక్తులఁబొదివెఁ.
బొదివినఁగోపించి భూపాలుఁడేసెఁ
బొదిగొనఁ బ్రతిబాణములు సహస్రమ్ము

1. రసాధింతు. 2.కీడైన నిను దశగ్రీ,వ పోనీక – పీడించి వ్రేళ్లతోఁ బెఱికివైచెదను– మెయిమెయిఁ బోరాడు మెఱసి నా యెదుర – నయిన నీ దిక్కేది యది చూచుకొనుము. 3. నేమి కారణము. 4. పవలయు. 5.లోన. 6. బిది నీకు నోటమిగాదు. 7. లిమ్ముల. 8. డై. 9. దుష్ట.10. ప్రేలెదు.

లప్పు[1]డు రఘురాముఁడధికసంతోష
ముప్పొంగ రెట్టించి యురుపరాక్రమము
చెనఁటియౌ తాటకఁజీఱిననాఁడు
ముని యిచ్చు దివ్యాస్త్రములు మదిఁదలఁపఁ
దలఁపులోననె వచ్చి తమ మూర్తులొప్ప
విలసితజయ[2] లింగవిస్ఫులింగముల
నమర దివ్యాస్త్రంబు లవి వెలుంగుటయు
సముచితస్థితి వాని సంధించి మించి
కొండపైఁబిడుగులు కురియుచందమునఁ
జండత సవ్యాపసవ్యంబు లేసి
తనియక మఱియు నుద్ధతశక్తి మీఱ
ఘన బాణచయవృష్టి గప్పి నొప్పించి
కడఁక[3]మైఁబోరాడఁగాఁబొడసూడ
నడుమీక దశకంఠు నలిఁ జిక్కువఱిచె.

రావణుఁడు మూర్ఛిల్లుట

నా రాముశర[4]హతి నవశుఁడై దనుజుఁ
డా రథమధ్యంబునందు వ్రాలుటయుఁ
గనుఁగొని భీతుఁడై కాలకేతుండు
గొనిపోయె నరదంబు ఘోరాజి వెడల.
సుర లప్పు[5]డెంతయుఁజూచి యార్వంగఁ
దరుచరయూథ[6]ముల్ దగ నుత్సహింప
నొలసినలావుమై నొక కొంతవడికి
బలశాలి రాక్షసపతి మూర్ఛ[7]దెలిసి
ప్రథనవిక్రమసమప్రారంభుఁడగుచు
రథముపై నిలిచి సారథిఁజూచి పలికె:
"నోరి! రాముఁడు నవ్వ నురుకీర్తి ద్రెవ్వఁ
దే రింత[8]యెడ దవ్వు! దెత్తురే?"యనిన
"నోడినవాఁడ[9]నైయొండె నీ పగతుఁ
గూడినవాఁడనై కొనిరాక గాదు;
రథికుసంకటము సారథి గన్నచోట
రథము మరల్చుట రణధర్మ మెందు;
నటుగాన తెచ్చితి." ననవుడు వాని
పటువివేకమునకుఁ బలుమాఱు మెచ్చి
పరమసమ్మదమునఁ బసదనంబిచ్చి
సురవైరి యప్పుడు సూతు నీక్షించి:
"రాముఁడున్నాఁడదె రణమధ్యవీథి;
రాముని రథముపై రథముఁ బోనిమ్ము."
నావుడు నరద మన్నరనాథుఁ గదియఁ
ద్రోవ నక్కాలకేతుఁడు బిట్టు పఱపె:
దశకంఠునరద ముద్ధతి రాఁగఁజూచి
దశరథసుతుఁడు మాతలిఁ జూచి పలికె:
"నదె రావణునిరథ మరుదెంచుచున్న;
దదె మన రథమును నట పోవనిమ్ము;
దృష్టి చలింపక తీవ్రబాణముల
దృష్టించి వెఱవక తిరుగుడువడక
వదలక కుదియక వరుసఁబగ్గములు
పదిలంబుగాఁ బట్టి పఱపు రథ్యముల.
మాతలి! హయముల మనసు నీ వెఱుఁగు;
దాతతరథవేగ మతిచిత్ర[10]ముగను

1.డా రామున కధిక... రెట్టించెను. 2.సిద్ధి .3. నేర్పడఁజూచి కడఁగి పోరాడ. 4. ముల నా రావణుండు – నా రథ. 5.దది చూచి సొరిది నా. 6.పుల్. 7. దేఱి. 8.దవ్వుగాఁ 9.వైయుండ. 10. గతుల.

సారథ్య మొనరింపు; సకలంబు నీవు
నేరనియది లేదు[1] నీ కేమిచెప్ప?"
ననవుడు నపసవ్యమగు త్రోవ నాతఁ
డనిమిషారాతిపై నరదంబు వఱప,
లోకకంటకుఁడు త్రిలోకభీకరుఁడు
భూకంప మెసగ నద్భుతశితాస్త్రములు
రథముపైఁగప్పి సారథిఁజిక్కువఱచి
రథవాహముల నొంచి రౌద్రంబు మించి
కాండ మొక్కట విల్లు ఖండించి పెక్కు
కాండంబు లేసి రాఘవుని నొప్పించె.
నొప్పింప నొచ్చి మనోవీథి నలుక
ముప్పిరిగొన నుగ్రమూర్తియై కడఁగి
దేవేంద్రుఁడర్థిఁ బుత్తెంచినవిల్లు
వావిరి రామభూవరుఁ డెక్కువెట్టి
నెఱసిన ఘనశింజినీ నినాదములఁ
బఱియలై బ్రహ్మాండభాండంబు వగుల
దానవగర్వాంధతమసం[2]బు లణఁప
భానుభాసురములై పరగుబాణములు
శతములు వేలు లక్షలుఁగోట్లు మఱియు
శతకోటు లర్బుదసంఖ్యలు గడ[3]చి
వాసవప్రముఖగీర్వాణు లుప్పొంగ
నీసున నింద్రారి నేసె; నేయుటయుఁ,
గడుఁబాపకర్ముండుఁగష్టుఁ డస్థిరుఁడు
వెడమాయములప్రోవు; వీనిలో నునికి
ధర్మప్రయుక్తిమైఁదనరెడు[4]మనకు
ధర్మంబు గాదని తలపోసి రోసి
పోవుపోలిక నుచ్చిపోవుచునుండు
రావణుఁగొని కాఁడి రాముబాణమ్ము.
"లెడ[5]లేదు; రావణుండిటఁగూలునింక;
నడలకుండిటమీఁద."నని ముద[6]మొదవ
ధరణికి సురలకు ధరణినందనకుఁ
బొరిఁబొరి నెఱిఁగింపఁబోవుచందమున
నొక కొన్ని ధరణికి నొక కొన్ని దివికి
నొక కొన్ని లంకకు నురువడిఁబోవుఁ
బావకోగ్రప్రభాభాసమానములు
రావ[7]ణుఁగొని కాఁడి రాముబాణములు.
నెఱసి యిత్తెఱఁగున నిబిడంబు లగుచు
నఱిమురి జడిగొన్న యంపసోనలకుఁ
దెరలక మరలక దివిజారి తివిఱి
ధరణీశు నురుశరోత్కరముల నొంచె.
ఘన[8]బాహువిక్రమక్రమకలాపములఁ
బెనఁగి రిబ్బంగి నభేద్యవిక్రములు
సమసత్త్వసమవేగసమబాణవిభవ
సమసమరారంభచతురులై కదిసి.
నెఱసిన [9]కినుకలు నిండి యొండొండ
చెఱవిడి పోరాడు సింగంబు లనఁగ
నేడహోరాత్రంబు లేపు దీపింప
రూడిఁబోరాడి రారూఢవిక్రములు.
అత్తఱి రావణునరదంబుమీఁద
నెత్తురు వర్షించె నిలిచి మేఘములు;
ఘనరథాశ్వములతోఁకల నిప్పు లురిలె;
నినరుచిచ్ఛాయ లనేకంబు లయ్యె;

1.నేఁజెప్పనేల? 2.బు లుడుప, సం బడంగ. 3. వ. 4.మాకు. 5. పక. 6. మొప్ప. 7. ణోరః స్థలిరయమునఁగాఁడి . 8.బాణ. 9. కడఁక.

"నిలువవు; చచ్చెదు నేఁడు నీ." వనుచుఁ
బలికె రావణుఁజూచి[1]బలిసి భూతములు;
"గెలిచెదు రాఘవక్షితిప! నీ."వనుచుఁ
బలుమాఱు నశరీరి భాషించె మింటఁ.
దనకైన దుర్నిమిత్తములటు సూచి
యనిమిషా[2]రాతియు నాస వోవిడిచి
ధృతిపెంపు దీపింపఁదివిరి కాకుత్స్థు
నతిశాతశరముల నడరి నొప్పించి
కరవాలములు మహాగదలు [3]శూలములుఁ
బరిఘలు[4]శక్తులుఁబ్రాసముల్ వైచె.
వైచిన వానిపై వజ్రసన్నిభము
లై చండకాలానలాకృతులైన
సాంద్రార్ధచంద్రాస్త్రచయ మేసి రామ
చంద్రుండు నడుమన చక్కగావించె.
నా రావణుండప్పు డత్యుదగ్రతను
ఘోరనారాచముల్ గురియించె మఱియుఁ
జలమున రాఘవేశ్వరుఁడును వాని
నలి నర్ధచంద్రబాణము లేసి త్రుంచె.
నా రీతి నిద్దఱు నన్యోన్యసమర
ధీరులై జయకాంక్షఁదెగి పోరుచుండ
సమరంబులో నద్రిచరనిశాచరులు
తమ తమ యుద్ధసాధనములు[5]గొనుచు
రణవిచక్షణులైన రామరావణుల
రణకేళిఁ గనుఁగొంచు రణకేళి మఱచి
పరువడిఁజిత్రరూపంబులో యనఁగ
నరుదంది చూడంగ, నద్దశాననుఁడు
తన చావు నిక్కంబు దా నెఱింగియును,
గినిసి రాముఁడు తన గెలుపెఱింగియును,
నెంతయుఁదెగువతో నిరువురుఁజలము
లంతకంతకు నెక్కుడై పోరుతఱిని
గనలి కాలానలకల్పుఁడై రోష
మునఁగన్నుఁగవల నిప్పుక లుప్పతిలఁగ
నింద్రారిరథకేతు విలఁగూల్చె రామ
చంద్రుండు నిశితార్ధచంద్రబాణమున;
నా రావణుండును నధికరోషమున
ఘోరబా[6]ణముల నెక్కొ[7]ని రథాశ్వముల
మాతలినేయు నా మార్గణనిహతు
లాతతాంబుజనాళహతులచందమున
నా రాఘవేంద్రుని నా తురంగముల
సారథి నొప్పింపఁజాలక యుండ
హాసంబులును నట్టహాసముల్ సెలఁగ
వాసిగఁగపులు రావణుని మార్కొనినఁ
దరుచరసేనపైఁదన మాయ మెఱసి
సురకంటకుఁడు మహాశుగవృష్టి గురిసెఁ.
గురిసినఁదద్బాణకోటులచేతఁ
దరుచరుల్ జడిసి. రత్తఱి రామవిభుఁడు
సారథి రథరథ్యసహితుఁగా దైత్యు
భూరిమార్గణములఁబొదివి నొప్పింప
దశరథసుతునిపై దశకంధరుండు
విశిఖజాలంబులు వృష్టిగా నపుడు
కురిసినఁగనుఁగొని ఘోరబాణముల
నరుదుగా సంధించి యమరులు వొగడ

1. పంచ. 2.రియు మనునాస. 3.చక్రములు. 4. శస్త్రముల్. 5.దాల్చి. 6.ణంబులఁగొని. 7. న.

నతని నాకాశంబు నవనీతలంబు
నతిరయంబున రాముఁడమ్ములఁగప్పెఁ.
దనరు మహేంద్రమందరమహీధరము
లొనరుధైర్యంబున నొప్పుచందమున
నలిఁదిరంబై నిల్చి నభముతో నభము
జలధితోజలధియు సరిఁబోరుకరణి
'రామరావణుల సంగ్రామంబుతోడ
రామరావణుల సంగ్రామంబెపోలు;'
ననుటకుఁదగి మహోదగ్రకోపములు
దనరార నిరువురుఁదమకించి పోర
జలదగర్జితధనుర్జ్యాఘోషములను
గలహనిష్ఠురశరఘట్టనధ్వనుల
జితవర్మసమరోగ్రసింహనాదములఁ
జతురరథాశ్వహేషావిరావముల
నుదధులు ఘూర్ణిల్లె; నుల్కలు డుల్లెఁ;
ద్రిదశు లుప్పొంగిరి; దిక్కు లల్లాడె
బెగడె భూతంబులు; పృథివి గంపించె;
దిగిభంబు లూటాడెఁ; దిరిగె లోకములు;
నగములు వడఁకెఁ; బన్నగభర్త దలఁకె
నగణితప్రౌఢి నిట్లతిమి పోరా[1]డి
కడఁకలు విడిచి యుగ్రత[2]లుడ్గి కొంత
దడ విద్దఱును బాహుదర్పముల్ సడలి
ఘనబాణసంధానగతు లుజ్జగించి
కనుఁగొ[3]నుచుండిరి కలయ నొండొరులఁ.
దెమలి పై పయిని ఫూత్కృతులు నార్పులును
జెమటల వఱదలుఁజిఱుతహుంకృతులు
నలయికయును ఘటికార్ధానఁ దేఱి
మలుఁగనిచలములు మఱియుఁబ్రేరేప

రాముఁడు రావణు కరచరణముల ఖండించుట

నత్యుగ్రనిగ్రహవ్యగ్రులై కదిసి
రత్యంతకాలకాలాకృతి నప్పు.
డలవు[4] ధైర్యంబును నలుక దీపింపఁ
బ్రళయ కాలమునాఁటి ఫాలాక్షుపగిది
ఘనశాత[5]కర్తరీక్రకచభల్లంబు
నినవంశవల్లభుం డెసగ సంధించి
'యరుదరు!' దనఁద్రుంచె నద్దశాననుని
శిరములు పదియును జేతు లిర్వదియుఁ.
'ద్రుం[6]చుట బొంకొకో, త్రుంచితి!'ననుచుఁ
ద్రుంచిన రాముఁడద్భుతమంది చూడఁ
గరవాల ముసల ముద్గర భిండిపాల
శరచాప కేయూరచయములఁదనరు
కరము లిర్వదియును ఘనకిరీటముల
శిరములు పదియును జెచ్చెర మొలచె.
మొలచినఁగోపించి మొగిఁద్రుంచె మఱియుఁ
దలలుఁజేతులుఁబేర్చి దశరథాత్మజుఁడు.
తల లుద్దవిడిఁద్రుంచుతఱిఁగ్రింద మొలచుఁ
దలలకిరీటముల్ తద్బాణతతులఁ
దాఁకి మ్రోయుట చెవిఁదాఁకకమున్న
తాఁకునత్తలల నుదగ్రహాసములు.

1. డఁ-గ. 2.లూడి. 3. న నొప్పిరి... రులు. 4. మైఁగైకొని (గొనితన) యలుక. 5. కర్కశ. 6. చిన బొంకుగాఁద్రుంచి.

తరమిడి త్రెవ్వినతల లోలి మొలవఁ
బరమేష్ఠిచేఁదొల్లి పడయుచో వరము
గళశరంబులఁదలల్ గనుకని మొలవ
బలియుఁడై యీతఁడు పడసెనో యనఁగఁ
దలలోలి మొలతేరఁదడవఁగుత్తుకల
నలిఁగాఁడి రాముబాణము లుండె నోలి.
మొగిఁద్రెంచుతలలు, నమ్ములతోన మీఁది
కెగయఁద్రోచుచు దివి కెగయునత్తలలు,
దొంతులకుత్తుకల్ దునుము నస్త్రములు
నెంతయు రమ్యమై యెసగెఁజూపఱకు
ఫలితసౌరభరామబాణోత్పలములఁ
గలయ రావణశిరఃకమలసంతతులు
రమణమై రక్తధారా సూత్రతతులఁ
గ్రమమొప్ప నెత్తులు గట్టివేల్పులకుఁ
బొలుపొంద నాకాశపుష్పలావకుఁడు
సొలవక పలుమాఱుఁజూపు చందమున.
దనుజాధిపతి గొంత తడవు చూడ్కులకు
నినకులాధీశ్వరుండేయుచో మఱియుఁ
ద్రెవ్వి[1]రాలెడు నెడత్రెవ్వని తలలు
గ్రువ్వనిపేరులై కొమరొప్ప నప్పు
డనిమిషావలియెల్ల నచ్చెరువంది
కనుఁగొన నద్దశకంధరుం డమరె
లలి శిరోమాలికాలంకృతుండైన
ప్రళయావసర ఘోరభైరవుపగిది.
నా వేళ రఘురాముఁడాగ్రహవ్యగ్ర
భావుఁడై రణబలప్రౌఢి దీపింప
లక్షించి దృఢముష్టిలాఘవగతుల
దక్షుఁడై రావణుతలలు బాహువులుఁ
ద్రెంచుఁగ్రమ్మఱ మొలతెంచు వెండియును
ద్రెంచుఁగ్రమ్మఱ మొలతెంచు; నిబ్బంగిఁ
గరములు శిరములుఁగాకుత్స్థతిలకు
శరపరంపరలచేఁ జటులవేగమునఁ
దెగుటలు మొలచుటల్ దెలియరాకుండె
నగచరావలికి నయ్యనిమిషావలికి.
నా లోన రఘురామునమ్ములఁ[2]ద్రెవ్వి
రాలుచునున్న యా రావణుతలలు
ఆవులింపవు; నొవ్వ; వలసముల్ గావు;
లావు దూలవు; నిజోల్లాసముల్ సెడవు;
గాజువారవు; మిడుకవు; రెప్పవేయ;
వోజ దప్పవు; వైర ముడుగవెంతయును.
బగయొండె బొమముడిపాటొండె నిండు
నగవొండె నార్పొండె నలువుచూపొండెఁ
బలుకొండె మెచ్చొండెఁబైపఁడి పోరు
నలవొండె ధృతియొండె హంకృతియొండెఁ
గలుగని తలలేదు ఘనరణభూమి
తలమునఁబడియున్నతలలలో నెందు.
నే నగ వే గర్వ మే రోషదృష్టి
యా నగ వా గర్వ మా రోషదృష్టి
మొలతెంచు తలలందు మొగి నుర్విఁగూలు
తలలందు సమములై తలకొనుచుండ
దానవాధీశ్వరుతలలు బాహువులు
భూనభోంతరము లద్భుతముగా నిండె.
నిండుట గనుఁగొని నిండఁగోపించి
వెండియు నా రామవిభుఁడేయుచుండెఁ

1. రాలుచు. 2. ద్రెస్సి.

ద్రెంచిన కరములుఁ ద్రెవ్వినతలలుఁ
ద్రుంచినకరములుఁదునిఁగిన తలలు
బలువిడి పుట్టిన బాహుదండముల
నలమి యప్పుడు వట్టి యద్దశాననుఁడు
గణుతింప రాని వేగము లావు మెఱసి
రణరోషదృష్టిమై రాముపై వైచె.
నఱిముఱి దశకంఠుఁడందందవైవఁ
బఱతెంచి శిరములు బాహుదండములుఁ
గువలయహితవృత్తి కుశలుఁడై కళల
నవిరళాకృతి జగదానందుఁడగుచుఁ
గమనీయవానరగ్రహమధ్యవీథి
రమణమై నొప్పెడు రఘురామచంద్రుఁ
గని చంద్రుఁడను బుద్ధిఁగమలషండములు
ఘనరాహుకోటులఁగడఁకతోఁగూడి
యడరి యన్యోన్యసహాయముల్ వడసి
వడిఁబేర్చి తాఁకుకైవడిఁదాఁకుచుండె.
శిరములుఁ గరములుఁ జెలఁగి యేతెంచు
వరుసలుచూడంగ వర్ణింప నొప్పె
శ్రీరామవిజయలక్ష్మీవివాహమున
కారణదేవత లర్థి శోభిల్లఁ
బల్లవరత్నదర్పణతోరణములు
తెల్లమై కట్టిన తెఱఁగు దీపింపఁ.
దరిగెడు తలలు నుద్దామబాహువులుఁ
గురిసెడు శరములు ఘూక కాకాది
ఖగములు జగము లాకంపింపఁబేర్చి
గగనమండలమెల్లఁ గలఁగొన నిండె
గురుతరంబై జముకొల్వుకూటమునఁ
గరముగ్రమగు మేలుకట్లనఁబరగి.
యిది దివ; మిది రాత్రి; యిది సంధ్యయను[1]ట
త్రిదశులకైనను దెలియరాకుండెఁ.
[2]బ్రథితబాణాసనబాణదీప్తులను
[3]బ్రథనంబులోఁబట్టపగలయి తోచె.
నప్పుడు రఘురాముఁడా దైత్యుగెలుచు
చొప్పింతయైనను జొప్పడకునికిఁ
గనుఁగొని శరసంధిగతులు సాలించి
తనలోనఁబలుమాఱుఁదలపోయఁదొడఁగెఁ:
"దెరలక శిరములు ద్రెంచి వేసరితి;
దొరకొని కరములు ద్రుంచి వేసరితి;
నెసగుమర్మంబుల నేసి వేసరితి;
విసువక పలుమాఱు వ్రేసి వేసరితి;
నెబ్బంగిఁ దెగటారఁడీ [4]దుష్టచిత్తుఁ;
డెబ్బంగిఁదెగటార్తు నిద్దురాత్మకుని?"
నని యని తలపోసి యలయుట సూచి
జననాథుతో విభీషణుఁడిట్టులనియె:
"వనజాతజాతునివరమునఁజేసి
యినకులాధీశ్వర! యీతని నాభి
నమృత మున్నది కుండలాకృతి గలిగి
యమృతత్వ[5]మూలమై యది చంపనీదు.
దానవుతలలు నుద్దండబాహువులు
మానక నీ వెన్నిమాఱు లేసినను
మొలతెంచుచుండు [6]నున్మూలముల్ గావు.
తలఁకఁడు దీన నద్దనుజవల్లభుఁడు.

1.చుఁ–ద్రి. 2. బ్రదర... బహుళ. 3. గదనంబుపట్టపగల్ గాఁగఁదోచె. 4. దుర్ణయుండు–నె. 5.మూలంబుగా నదిచావ. 6. నిర్మూ.

తఱిమి యిమ్మెయి నీవు తలలు బాహువులు
నఱుకుచున్నాఁడవు నరనాథ! కడఁగి.
తుదయేది దీనికి?[1]దొరకొని నీవు
చదురొప్ప నాగ్నేయశర మేయుమింక.
నా నాభి[2]వివరమూలామృతం[3]బిగురు.
దానవపతి దాను దాన లోఁదారు.
నిగిడెడు భవదీయనిష్ఠురాస్త్రములఁ
దెగి మఱి చేతులుఁద్రిదశారితలలు
దురములోపల నూటతొమ్మిదిమాఱు
లరుదుగా మొలతెంచు నంతట పొలియు."

ఆగ్నేయాస్త్రప్రయోగముచే రాముఁడు రావణు నిస్సత్త్వునిఁజేయుట

ననవుడు విని లక్ష్మణాగ్రజుండతని
వినయనయజ్ఞానవిశ్వాసభక్తి
భావశుద్ధుల కాత్మఁబలుమాఱు మెచ్చి
దేవత లుప్పొంగ దివిజారి గ్రుంగఁ
గ్రుంగనిధర్మంబు గొనలుసాగంగ
గంగాదినదులెల్లఁ గలఁకదేరంగఁ
దేరనిచిత్తంబు దేరి రాఘవుఁడు
ఘోరంబుగా ధనుర్గుణము మ్రోయించి
కనలెడుదీర్ఘనిర్ఘాతముల్ గురియు
ననలాస్త్ర మరిఁబోసి యలవొప్ప నేసి
యా రావణుని నాభియందున్న యమృత
మారూఢశరవహ్ని కాహుతిసేసి
మఱి నూటతొమ్మిదిమాఱులు ద్రుంచె
దఱిగొని రావణుతలలు బాహువులు.
నిరుపమాస్త్రంబున నృపకులాధిపుఁడు
పరికింప మఱి నూటపదియ[4]వమాఱు
ఒక్కశిరంబును నొగిఁగరద్వయముఁ
[5]దక్కంగఁదక్కిన తలలు బాహువులుఁ
దెగనేసె; నేసినఁద్రిదశులు సెలఁగి;
రగచరవరు లార్చి రందంద పేర్చి.
తల లోలిఁదెగి రక్తధారలు ధాత్రి
నొలుకఁగ దివి కుబ్బి యొప్పె రావణుఁడు
లోక[6]ముల్ గాల్చి యాలోలకీలములు
పైకొని మండెడు ప్రళయాగ్ని పగిదిఁ.
దనువున ఘనరక్తధారలు నిండ
దనుజేశుతనువుపైఁదలయొప్పెఁజూడ
నరుణాతపచ్ఛాయ లడరునస్తాద్రిఁ
బరగెడు భానుబింబంబు చందమున.
నప్పుడు రావణుండా విభీషణునిఁ
దప్పక చూచి యుదగ్రుఁడై యలిగి:
"యెవ్వరు నెఱుఁగని యిట్టి నా మర్మ
మివ్వసుధేశున కెఱిఁగించె వీఁడు;
వీనిఁద్రుంచెద."నంచు విపులోగ్రశక్తి
పూని వైచుటయు నభోవీథినుండి
యఱిముఱి నిగుడి కాలాగ్ని చందమున
నెఱమంట లెగయుచు నేతెంచుచుండ
నా రామవల్లభుండచలుఁడై ఘోర
నారాచముల దాని నడుమనే త్రుంచె.

1. దొసఁగేది, దొసఁగెద్ది. 2. మూల. 3. బింకు. 4. గు. 5. దక్కించి. 6. హవిర్భాగలోల.

జడిగొని రఘురాముశరవృష్టి పర్వి
యుడుగకుండుటయు నం దుండరాకున్న
వలనేది రాక్షసేశ్వరుకోపవహ్ని
పొలుపఱఁబెడఁబాసి పోవు చందమునఁ
బోయె రావణుదేహమున నున్న తేజ
మా యవసరమున నద్భుతంబగుచుఁ.
దలలుఁజేతులుఁద్రెవ్విదశకంఠుఁడొక్క
తలయుఁజేదో[1]యియై దర్పించి యపుడు
వీరరసంపుఁబెన్వెల్లి చందమునఁ
దోరమై తొరుగునెత్తుటఁ దొప్పఁదోఁగి
తడఁబడ నెత్తుటఁదడిసి రణోర్విఁ
బడియున్న తలలును బాహుదండములు
వానిఁజంచులఁ జించువరపక్షి గణముఁ
బూని యొక్కటఁ జూచి భూనాథుఁజూచి
[2]జఱి[3]గొని తనదైనసటలెల్లఁ బెఱుకఁ
[4]జెఱ విడివడి మ్రోయుసింగంబుభంగి
నేపారుతనకోఱలెల్లను బెఱుకఁ
గోపించి పైఁబడు ఘోరాహికరణి
మీసంబు లూఁచిన మిగులఁగోపించి
శాసింపఁగడఁగినజముని చందమున
మెఱసి లోకములెల్ల మ్రింగెడురీతి
నుఱక కోపించి మహోగ్రుఁడై [5]తొంటి
యన్నిచేతులఁగల యా సత్త్వమెల్ల
నున్న చేతులరెంట నుగ్రమై తోప
నా సురవరుఁడట్టహాసంబు సేసి
ప్రాస తోమర శూల పరశు ఖడ్గముల
శరముల సురియల శక్తుల గదల
నురువడి నేసియు నుఱక వైచియును
బొడిచియు నడిచియుఁ బోనీక రాము
నుడుగక నొప్పించి యుగ్రుఁడై యేచి
దేవతల్ భయమందఁదెగి మహారణము
గావించుచుండె నక్కజమైన కడిమిఁ.
గడఁకయు లావును గర్వంబు మిగుల
నడరి ధీరతఁ బోరు నమరారిఁజూచి
మాతలి భీతుఁడై మఱి రాము[6]ననియె:
"నీ తడవేటికి నినకులాధీశ!
తలలు బాహువులు నిద్దనుజాధిపతికి
మొలచునో? క్రమ్మఱ మొలవకమున్నె
యెడవక బ్రహ్మాస్త్ర మేసి యీ నీచుఁ
బడవైతుగాక దోర్బలశక్తి మెఱసి."

బ్రహ్మాస్త్రముచే రావణుఁడు మడియుట

యనవుడు విని రాముఁడభిరామబలుఁడు
వినుతవిక్రమ [7]భుజావిభవనిర్భరుఁడు
విదితమౌ శస్త్రాస్త్ర వేదియుఁగాన
"యిది వేళ బ్రహ్మాస్త్ర మెత్తంగ."ననుచు
భూదేవ దేవ తపోధన వేద
వైదికకర్మప్రవర్తనల్ దలఁచి
తన ప్రతాపంబును దర్పంబు మెఱసి
ధనువు మ్రోయించుచు ధరణి గంపింపఁ

1.యునై. 2.జడిగొనఁద. 3. గునఁద. 4.జెడి వడి మ్రొగ్గెడు...పగిది. 5.మించి, మున్ని-టన్ని. 6.కనియె. 7.కళా.

గౌశికకృతమైన క్రతువేళఁ దనకుఁ
గౌశికుఁడిచ్చినఁగైకొన్నయట్టి
యక్షయబ్రహ్మాస్త్ర మప్పుడు దలఁచి
దక్షత వేదమంత్రము[1]లుచ్చరించి
తిరముగా నరిఁబోసి తెగ నిండఁదిగిచి
పరగఁబ్రత్యాలీఢ పాదుఁడై నిలిచి
దేవేంద్రుఁడాదిగా దివిజు లుప్పొంగ
దేవారియురముపై దృష్టి సంధించి
యేసె; నేయుటయుఁబె[2]ల్లేచి యా బాణ
మాసురా[3]లోక కీలాభీల మగుచు
వసువులు కెలఁకుల వనజాతమిత్ర
వసువులగ్రంబున [4]వాసవాదులును
[5]బిఱుఁద ముందటమహాపృథులమారుతము
గఱుల నుజ్జ్వలదివ్యకళలెల్లవెలుఁగ,
సహజంబులై పేర్చి సంతతామోఘ
మహితమై దేదీప్యమానమై సకల
శాఖామృగాభీష్టసఫలమై చతుర
లేఖావలోకనాలీఢమై నిగుడి,
నిలువక విలయాభ్రనిర్ఘాతఘోష
[6]ములు పర్వ రాక్షసముఖ్యులు బెదర,
జయజయధ్వనులతోఁజదలు గ్రక్కదల,
రయమున రావణోరస్థలిఁగాఁడి
యయ్యింద్ర యమ వరుణాదులచేత
వ్రయ్యనిమర్మముల్ వ్రచ్చి, రావణుని
ప్రాణముల్ గొని యుచ్చి పాఱి, యా దివ్య
బాణంబు వెస మహీభాగంబుఁగాఁడె.

"నీ కూఁతుఁజెఱ[7]పట్టి నీచభావమునఁ
గైకొనఁదలఁచిన ఖలునిప్రాణములు
కైకొంటి నే." నని కదిసి భూస్థలికిఁ
బ్రాకటంబుగఁజెప్పఁ బఱచెనో యనఁగ
మహిఁగాఁడి పఱతెంచి మగుడి రాఘవుని
మహిత తూణీర మున్మద వృత్తిఁజొచ్చె
నలి బ్రహ్మమనుమని నాటి చంపుటకుఁ
గలిగినదోషంబు గడతేర్చుకొనఁగ
నే చందమున నెందు నితరంబు లేమి
చూచి రాఘవుమర్వు సొచ్చెనో యనఁగ.
రాఘవాస్త్రక్షత రక్తాంబుధార
లోఘంబులై పర్వ[8]నొఱులుచు నంతఁ
గులిశధారాహతిఁగుంభినిఁగూలు
కులశైలమునుబోలి కూలె రావణుఁడు.
నా దైత్యుభూరి దేహాతిపాతమున
భూదేవి యప్పు డద్భుతముగాఁగ్రుంగెఁ;
గ్రుంగె శైలంబులుఁ; గ్రుంగె దిక్కరులుఁ;
గ్రుంగె భుజంగంబుఁ;గ్రుంగెఁగూర్మంబుఁ;
దలఁకిరి సప్తపాతాళవల్లభులుఁ;
దలఁకిరి హతశేషదైత్యపుంగవులు;
గిరిచరు లార్చిరి; కీర్తించి రమర
వరులుఁ; గిన్నరులు దిగ్వరులు ఖేచరులు;
నా రఘురాముపై నప్సరస్త్రీలు
బోరనఁగురిసిరి పుష్పవర్షములు;
దివ్యదుందుభులును దివ్యకాహళులు
దివ్యశంఖంబులు దివినిండ మ్రోసె;

1.లతోఁబుచ్చి. 2.ల్లెగసి. 3.లోల. 4. వసురత్నతతులు. 5.భిదురమందర... గదల
6.ములసర్వ . 7.గొని. 8. నొరయుచు వచ్చి.

శీతలపరిమళాశ్లిష్టవాయువులు
వీతెంచె; దిక్కులు విమలంబు లయ్యె.
సురమునిఖేచరశోకంబడంచి
పరికించి సకలభూభారంబు డించి
యభిమతజయశీలుఁడై పేర్చి రామ
విభుఁడంతఁదనచేతి విల్లెక్కు డించి
యానందమయచిత్తుఁడగుచు నావిల్లు
జానకీవిభుఁడు లక్ష్మణుచేతి కిచ్చె.
సకలవానరులును సకలఖేచరులు
సకలదిక్పతులును సకలభూపతులు
సకలభూతంబులు సకలదేవతలు
సకలగంధర్వులు సకల సన్మునులు
సకలపన్నగులును సకలసిద్ధులును
సకలలోకంబులు సన్నుతుల్ సేయ
ననిమొన గర్వాంధు నంధకాసురునిఁ
దునుమాడి విలసిల్లుధూర్జటి వోలె
రాముఁడు లోకాభిరాముఁడై విజయ
ధాముఁడై నవసుధాధాముఁడై యొప్పె.
నంత విభీషణుండధిక శోకమున
సంతాపమందుచు సమరమధ్యమున
నలఘుఁడై పడియున్న యగ్రజుఁజూచి
పలుమాఱు నెలుఁగెత్తి పలవింపఁదొడఁగె:

విభీషణశోకము

"నాహవోదగ్రసురాసురభయద
బాహువుల్ పక్షులపాలయ్యె నేఁడు.
సురుచిరమృదుశయ్య సొంపొందుమేను
పరుషసంగరభూమిఁ బడియెనే నేఁడు?
అహితాంధకారబాలార్క బింబములు
మహిఁగూలెనే నేఁడు మణికిరీటములు?
వినయవిక్రమనయవిఖ్యాతులందు
నినుఁబోల రెవ్వరు; నీ యంత వాఁడు
[1]కడుపాపమున మించి 'కష్టుండు ఖలుఁడు
బెడిదుండు వీఁ'డనఁబృథివి[2]ఁబేఁర్పడితి;
తప్పుట తప్పని తలపోయవైతి;
చెప్పినమాటలు చెవిఁబెట్టవైతి;
[3]విమ్మైన నయమార్గమెఱుఁగలేవైతి;
విమ్మన్న జానకి నీ నేరవైతి;
మంతనంబున:"రాము మర్త్యుఁగా నీవు
చింతింపవల."దన్నఁజేకొనవైతి.
నీ మానగర్వముల్ నిన్నింత సేసె;
నేమని శోకింతు నే నింక నీకు?
వలదు రామునితోడి వైరంబు;విడువు;
చల మొప్ప."దని నీకుఁజాటనే తొల్లి;
నిరుపమనయనిధీ! నీ యట్టిసుకృతి
పరసతిఁదల్లిఁగా భావింప [4]వలదె?
జగతిలోఁదగవు విచారింప [5]వైతి;
తగిలి నా మాటలు తలకూడె నేఁడు.?"
అనియని శోకించు, నన్ననేరములు
మనమునఁ జింతించు, మఱియు శోకించు.

---

1. కడపటనరయంగఁగ. 2. నేర్పడితి. 3.వెమ్మెయి. 4.ఁదగదె. 5. వలదె.

పడియున్న రావణు నొద్దకు మందోదరి వచ్చుట

నంత మందోదరి యాదిగా దనుజ
కాంతలు గూడి లంకాపురి వెడలి
యడుగులకెంజాయ లవనిపైఁదొరుగఁ
దడఁబడి మేఖలాదామముల్ సడల,
నఱగౌనులసియాడ, నలసయానము[1]లు
మెఱయ, లోయలఁతల మెయిదీగ లులియ,
హారముల్ దెగిరాల, నక్రపూరములు
తోరంబులై యొల్కఁ,దొలఁగఁబయ్యెదలు,
వీడిన వేణులు వెన్నుల నొరయ,
వాడిన మోములు వఱువట్లు వట్ట,
మొకములు నురములు మొగిమోఁదు
కొనుచుఁ,
బ్రకటరోదనములు బహువిలాపములుఁ,
గుది[2]యక రోదసీకుహరంబు నిండఁ,
గదిరెడుశోకాగ్నిఁ గ్రాఁగుచు వచ్చి,
విఱిగిన రథములు, వికలభావమునఁ
బఱియలై పడిన కపాలకుంభములుఁ,
దునిసినచేతులుఁ, దునియలైయున్న
[3]తనువులు, నుఱుమైన దంతిదంతములుఁ
జిదిసినతలలు, విచ్ఛిన్నంబులైన
గదలును, బొడియైన ఘనకంకటములు
దెగిన గుండియలు, నుద్ధృతమస్తకములు,
బగిలినగళములు, భగ్నశస్త్రములుఁ,
బ్రేవులప్రోవులుఁ,బిశితఖండములు,
జీవముల్ విడిచియుఁజెలువొందు[4]కరులు,
హయములచిద్రుపలు, నద్రిశృంగములు[5]
బయిఁబయిఁబడిన కబంధబృందములు,
నిలువక పాఱెడునెత్తురు[6]టేర్లఁ
గలసి మెండుగఁబాఱుకరటి[7]తుండములు,
నడ్డంబు నిడు[8]పులై యద్రులక్రింద
గ్రుడ్డులు [9]వెలువడఁగూలినభటులుఁ,
జేకొనిశవములఁజిఱ్ఱుముఱ్ఱాడు
కాక ఘూకానేక కంకగృధ్రములు,
రామశరక్షత రక్తపానములు
సోమపానము లని సోలుభూతములు,
రామునిఁగికురించి రాక్షసేశ్వరుఁడు
భూమిజఁదెచ్చుటఁబొగడు భూతములు,
శిరములు వదియను జేతు లిర్వదియు
నరుదార నొకరిత్తయట్టఁ బొందించి:
"దైతేయకులనాథ! తగదు; రామునకు
సీత ని."మ్మని బుద్ధిసెప్పుభూతములుఁ,
గ్రోఁతిబొందులు సొచ్చి క్రోఁతులై వచ్చి
బ్రాఁతిగాఁగరటికబంధముల్ దెచ్చి
వడిఁబేర్చి ఘనరక్తవార్ధిలో వైచి
కడఁకతో సేతువుఁగట్టు భూతములు,
"నారాయణుఁడ నేను; నాకులు మీరు
మీరు రాక్షసు;"లని మేరలు సేసి
పనివడి కరటికబంధంబు దెచ్చి
ఘనతఁబ్రేవులు శేషుఁగాఁ[10]జేసిచుట్టి

1. ల, మెఱుఁగులో యననొప్పు. 2.యంగ. 3. ధనువులు. 4.కపులు, రథులు. 5. భయదమై వడియున్న భటకదంబములు. 6.టేర్లు. 7. తం. 8.ద. 9. వెలికుర్కి . 10. జుట్టిపట్టి.

కోరి రక్తాబ్ధిలోఁగొనితెచ్చి వైచి
ధీరత మించి మథించు భూతములు,
"మా రాముబాణనిర్మథితమాం[1]సముల
కీ రాదె నీ నాక; మేల యిచ్చెదవు
సొలవక మేఁక[2]నంజుళ్లకు?"ననుచు
నలి నింద్రుదెసఁజూచి నవ్వుభూతములు,
"మదిఁజేవ గలిగి కుమారతారకులు
కదిసినసంగరాంగణముఁజూచితిమి;
యదయులై విషకంధరాంధకాసురులు
కదిసినసంగరాంగణముఁజూచితిమి;
త్రిదశేంద్రవృత్రులు దెగువమై మెఱసి
కదిసిన సంగరాంగణముఁజూచితిమి.
యీ మాంసఖండంబు లీ కబంధంబు
లీ మహారక్తంబు లీ వింతచవులుఁ
బొడగానమే."మని పొంగియొం[3]డొండ
యదరుచు[4]ఁదొడరుచు నాడు భూతములు,
రవికులాధిపుఁడైన రాము విక్రమముఁ
దివుటమైఁగడఁగి కీర్తించు భూతములు,
"నీ రామువిక్రమం బేటి విక్రమము?
ఘోరాహవంబులు కోటులు సలిపి
వరమాంసరక్తప్రవాహముల్ వఱపి
పరితృప్తి గావించుపంక్తి కంధరుని
ననిమొనఁదెగటార్చె; నా చవులింక
మన కెందుఁగల!"వని మఱుఁగుభూతములు,
నురుతరధ్వజదండయుగళముల్ నిలిపి
పొరిఁబొరిఁబ్రేవులు పొందొంద ముడిచి
పరమసమ్మదముతోఁబ్రమదలుఁదారు
సరసడోలాకేళి సలుపుభూతములు,
నెమ్ములు నమ్ములు నెడగల్గఁద్రోసి
యిమ్మైనచోటుల[5]నెలమితో నిలిచి
ప్రియమొప్పఁబ్రియులును బ్రియలునుగూడి
ప్రియరక్తపాన సంభృతకేళిఁదేలి
'చెలువొప్ప రాముఁడు సీతతోఁగూడి
వెలయుఁగా!'కంచు దీవించు భూతములుఁ
గలిగి భయంకరాకారమైయున్న
కలహరంగముఁజొచ్చి కదు[6]ఁజోద్యమంది
పనవుచు నేడ్చుచుఁబతిఁబేరుకొనుచుఁ
జనుదెంచి యందు రాక్షసవధూజనము
తునిసి నెత్తుటఁదొప్పఁదోఁగిన కేలు
తనుపారు కిసలయతల్పంబు గాఁగ,
నకలంకతరములై యదరి పైఁబర్వు
మకుటారుణోదగ్ర మణిగణప్రభలు
తనువెక్కఁగప్పినఁదద్దయు నొప్పు
ఘనధాతు వస్త్రనికాయంబు గాఁగ,
నలవడఁబర్వి సర్వాంగంబులందుఁ
దలకొన్న మెదడు చందనచర్చగాఁగఁ,
జతురసంఘట్టనజాతా[7]స్థిరజము
ప్రతిలేనిపుష్పపరాగంబుగాఁగఁ,
దాలసముత్తాలదండముల్ విఱిగి
వ్రాలి[8]తూలెడు రథధ్వజసమూహములుఁ
గోమలవిమలదుకూలఖండములు
వేమఱుఁబై వీచువీవనల్ గాఁగ,

1. సాశి. 2. నంజుదుదిండికనుచు. 3.డొరువు-ల. 4. ముచ్చటలాడు. 5. నెడగల్గ. 6.భీతిఁ బొంది. 7.సి. 8.తూలా (ఁగా) డెడుధ్వజములఁగ్రాలు.

నంతంతఁ జుట్టును నవనిపై నున్న
దంతావళోరుముక్తాఫలావళులు
వరుసతోఁబడిసిపో వైచినఁజెదరి
కరమొప్ప మల్లికాకళికలు గాఁగ,
నరుదుగాఁబర్విన యా రామచంద్రు
శరచంద్రికలచేత సంతాప మంది
వీరలక్ష్మీఘనవిరహాగ్నిఁగ్రాఁగి
ధారుణిఁబడియున్న దశకంఠుఁగనిరి.
కని యంత శోకాబ్ధికరదులఁదేలి
దనుజేశుపైఁబడి దానవాంగనలు

మందోదరీ విలాపము

పనవ మందోదరి పతిమీఁదవ్రాలి
[1]తనరిన శోకాబ్ధిఁదరియింపలేక
కలసి బాష్పంబులు కన్నులఁదొరుగఁ
బలుమాఱు నెలుఁగెత్తి పలవింపఁదొడఁగె;
"హా రాక్షసేశ్వర! హా వీరవర్య!
హా రణాలంకార! హా నాథ!" యనుచు
నలఁతయు బలువగలడలు దీపింపఁ
బలుమాఱుఁబలవించి పతిఁజూచి పలికె:
"లంకేశ□! నేఁడు నీ లంకలోపలికి
శంకింప కినరశ్మిజాలముల్ సొచ్చె.
'నెడరయ్యె నిపు.' డని యింద్రాదిసురలు
నుడువీథిఁజెలరేగి యుబ్బుచున్నారు.
అమరాధిపతి గెల్చి యనలుని గెల్చి
[2]శమనుని గెల్చి రాక్షసరాజు గెల్చి
పాశహస్తుని గెల్చి పవమాను గెల్చి
యీశానసఖు గెల్చి యీశాను గెల్చి
నీ లావు లావుగా నిఖిలలోకముల
వాలుదు; వెందు దుర్వారుండ వీవు.
నీ కిట్టిదుర్దశ నేఁడేలకలిగె?
నీకంటె బలియురు నేర్చిరే కలుగ?
"ధారుణీసుత నిమ్ము; తగదు;రాఘవుఁడు
నారాయణుఁడుగాని నరుఁడుగాఁడాతఁ,"
డని నీకుఁజెప్పి[3]తి; నకట! నా పలుకు
వినవైతి; [4]నీ విధి విన నేలయిచ్చుఁ!
దప మాచరించుచు దశకంఠ! తొల్లి
విపులైకనిష్ఠతో విదితంబుగాఁగ
నీ విందియంబుల నెఱి నిగ్రహించి;
తా వైరమున నిప్పు[5] డా యింద్రియములు
జనకజఁదెప్పించి సమరంబు లోన
నినవంశుచే నిన్ను నిట్లు చంపించె.
సురలకు నెబ్బంగిఁజొరరాని లంక
నురువడి హనుమంతుఁడొక్కఁడే సొచ్చెఁ.
గలఁగక జలరాశిఁగట్ట వానరుల
కలవియే; సురలు వీరంటి నే నపుడ.
తరమిడి యా జనస్థానంబునందు
ఖరదూషణాది రాక్షసులఁబెక్కంద్ర
బలు[6]విడి యొక్కఁడే పటుబాహుశక్తి
నలిరేఁగి చంపిననాఁటనుండియును

1.తనికిన (కెడు) శోకంబుధరియింప. 2. సమవర్తినాజిలో సాధించి మఱియుఁ, బాశ....3.న.
4. విధినిన్ను. 5. డవి యేమఱించి. 6. వడి నొక్క

దలఁకుదు రామునిఁదలఁచి నిన్‌జూచి;
తలఁకుటలెల్లను దలకూడె నేఁడు.
ధర్మతత్పర యరుంధతికంటె, నిత్య
నిర్మలమతి రోహిణీదేవికంటె,
భూరిగుణోజ్జ్వల భూదేవికంటె,
సైరణగలపుణ్యసాధ్వి జానకినిఁ
దెగి తెచ్చినప్పు[1]డే దేవికోపాగ్నిఁ
బొగిలినాఁడవుకదే భువనంబు లెఱుఁగఁ.
గైకొని యెవ్వఁడే కర్మంబు సేయు
నా కర్మఫలము వాఁడందకపోవఁ.
దతినీతిపరుఁడైన యా విభీషణున
కతుల[2]సౌఖ్యము గల్గె ననఘాత్ముఁడగుట;
నేపున లోకంబు లెల్లఁగారించు
పాపికి దురవస్థ పాటిల్లె నీకుఁ.
గలరు సీతాదేవికంటె సౌభాగ్య
కలితలు పెక్కండ్రు కామినీమణులు;
కామాంధకారంబు కన్నులఁగప్పి
నీ మదిఁదెలియంగ నేర[3]వుగాక!
కులరూపదాక్షిణ్యగుణకళాకేళిఁ
దలఁపవైదేహి నా తరముగా దెందు.
నాకంటె నెక్కుడొ, నాతోడ సరియొ,
నీ కానమికిఁజెప్ప నేరఁగా కేను.
మృత్యు వొక్కొక్కనిమిత్తంబువలన
సత్యంబు గలుగుట సకలజీవులకు.
నెడరైన మృత్యువు నిట సేరఁదెచ్చు
వడువునఁదెచ్చి తా వైదేహి నీవు.
భాగ్యంబుగల సీత పతితోడఁగూడి
యోగ్యమౌ సుఖలీల నొంది పెంపొందె.
నాథ! భాగ్యములేని ననుఁజూడు దుఃఖ
పాథోధిలోపలఁబడి మునింగెదను.
బొలుపార నీతోడఁ బుష్పకంబెక్కి
లలితంబులైన లీలావిహారములు
సలిపితి మందరశైలంబునందుఁ
గల ధౌతగిరియందుఁ గనకాద్రియందు
నాతత నందనోద్యానంబునందుఁ
బ్రీతిమై మఱియును బెక్కు దేశముల.
నక్కటా! యా లీల లన్నియు నన్నుఁ
ద్రెక్కొన్నవిధి కడతేర్చెనే నేఁడు?
'మయుఁడు నా తండ్రి నా మగఁడు రావణుఁడు
ప్రియపుత్త్రుఁడాహవప్రియుఁడింద్రజిత్తు
డని గర్వమున నుంటి ననిలోన రామ
జననాథుచే నీవు సచ్చు టే నెఱుఁగఁ.
బిడు గడిచినఁగూలుపృథ్వీధరంబు
వడువునఁజూర్ణమై వసుధపైఁబడితి.
మృత్యువునకు నీవె మృత్యువైయుండి
మృత్యువుపాలైతె మేదినిఁగూలి!
వైరులసతులకు వైధవ్య మి[4]త్తు;
నీ రామలకుఁగల్గె నేఁ డా ఫలంబు."
అని [5]యేడ్చుఁ, బలవించు, నసురేశమోముఁ
గనుఁగొని వర్ణించుఁ, గన్నీరు నించుఁ,
దొడలపైఁదలయిడుఁ, దొరుగుకన్నీటఁ
గడుగు నా ననధూళిఁ,గడుఁజిన్నఁబోవు;

1.డద్దేవి. 2.రాజ్య. 3. వైతకట. 4.చ్చు - నీ. 5. యనిపల.

[1]గీలించి కేలు కెంగేలిలోఁదార్చు,
వాలుడెందము గంద వగచు; నాత్మేశు
తలయెత్తి డా కేల ధరియించి చూచుఁ
దలయూఁచు, వలచేయి ధరణి[2]ఁబొరల్చుఁ
"బోయెఁబొ."మ్మను,"రామభూపాలుఁడింత
సేయునే? నే నేమిసేయుదు నింక?"
నని యలమటఁబొందు; నవని[3]పైఁబొరలుఁ;
దన దిక్కులేమికిఁ దద్దయు వగచుఁ;
దుదిలేని శోకాగ్నిఁదొడరి యిబ్భంగి
వదలక కాలెడు వదినెను జూచి
యడుగులపైఁబడి యంతలో నప్పు
డడ లిన్మడింపంగ ననె విభీషణుఁడు:
"వడితోడఁ బేర్చు రావణపయోరాశి
పడఁతుక! రఘురాముబాణాగ్ని నిగిరెఁ;
బరతెంచి రాఘవప్రళయమారుతము
సరసరావణపారిజాతంబుఁగూల్చె;
బలువిడి రాఘవభయదదావాగ్ని
నలి దశాననకాననము నీఱుసేసెఁ;
బడఁతుక! రాఘవాపరపయోరాశిఁ
గడఁగి రావణదివాకరుఁడస్తమించె;
ఖరతరామోఘ రాఘవ నీలమేఘ
శరవృష్టి రావణసప్తార్చి నార్చె."

రాముఁడు విభీషణునిచే రావణునకుఁ బ్రేతకృత్యములు చేయించుట

నని పెక్కుభంగుల నడలుచునున్న
ఘను విభీషణుఁజూచి కాకుత్స్థుఁడనియె:
"నీ వనితల యేడ్పులింక వారింపు;
మీవును శోకింప నిటమీఁద నుడుగు;
[4]పరిగొని శూరులు బవరంబులోనఁ
[5]బరులచేఁజత్తురు; పరులఁజంపుదురు;
జయ మిద్దఱకు లేదు సమరంబులోన;
జయపరాజయము లస్థలితముల్ గావు;
సకలసుపర్వుల సాధించె నితఁడు;
సకలదిక్పాలుర సాధించె నితఁడు;
ఏకాంగవీరుఁ; డహీనసాహసుఁడు;
లోకైక[6]జితుఁడు; త్రిలోకభీకరుఁడు;
మీ యన్న రణమున మిక్కిలికడిమి
చేయుటఁదెలియఁజూచితిఁగాదె[7]యేను?
నీ చందమున నిల్చి యెవ్వండు పోరు?
నీ చందమునఁదుది నెవ్వండు చచ్చు?
నీ లావు నీ చావు నెవ్వరువడయఁ
జాలుదు? రక్కటా! జయ మేమి సేయు?
ననఘ! మీ యన్న కృతార్థుండు; వగవఁ
బనిలేదు; ధైర్యంబు పాటించి నీవు
కడఁకతో నగ్ని సంస్కారాదివిధులు
తడయక చేయు మీ దనుజాధిపతికి."
ననవుడు భీతుఁడై యా విభీషణుఁడు
ఘనభక్తియుక్తిమైఁ గరములు మొగిచి:
"యెక్కడి సంస్కార![8]మీతఁడు నాకు
నెక్కడి తోఁబుట్టు! వితఁడు నా పగఱ;

1. గీలించుఁ గెంగేలు కేళిలోఁదారు. 2. పైరాయుఁ. 3.మూర్ఛిల్లు. 4. పగ. 5.బగఱచే.... పగఱ. 6. జయుఁడు. 7.నీవు. 8. మెక్కడి క్రియలు.

నీ దేవిఁదెచ్చిననీచుండు, కష్టుఁ;
డీ దుష్టచిత్తున కెక్కడి విధులు?
పరవధూజనుల సంస్పర్శంబు సేయు
పురుషు లధోగతిఁ బొంది కూలుదురు.
అట్టివారల ముట్ట నర్హంబు గాదు;
గట్టిగాఁగనుఁగొనఁగా; దటుగాన,
యీ పాపకర్ముని[1]నే ముట్టుటకును
నోప; వైదికవిధి కుచితుండు గాఁడు."
అనుటయు నమ్మాట లంతరంగమునఁ
జొనిపి విభీషణుఁజూచి రాఘవుఁడు
"అనఘ! నీ చెప్పిన [2]దంతయు నిజము.
దనుజాధిపతి నింకఁదగదు దూషింపఁ;
గడఁకతో సమరగంగాప్రవాహమునఁ
గడిగికొన్నాఁడొగిఁ గల కల్మషముల;
నచ్చుగా నా పనులన్నియు నయ్యెఁ.
జచ్చిన పిమ్మట చనదు వైరంబు.
పరువడి నతనికిఁ బరలోకవిధులు
కరమర్థిఁజేయుము కడఁకతో నీవు."
అనవుడు 'నౌఁగాక!'యని విభీషణుఁడు
తన బుద్ధి వైదికధర్మంబుఁబూని
యచటికి నగ్నిత్రయంబుఁదెప్పించి
యచలమానసుఁడయి యగ్రజన్మునకుఁ
గరమొప్ప నగ్ని సంస్కారాదులైన
పరలోకవిధులెల్ల భక్తితోఁజేసి,
చనుదెంచి యా రామచంద్రునంఘ్రులకు
వినతుఁడై యున్న నవ్విమలాత్ముఁజూచి
ప్రియభాషణంబులఁబెద్ద మన్నించి
దయ పెంపుమీఱ నాతని నూఱడించి
ధరణీశుఁడప్పుడు తమ్మునిఁజూచి
నిరుపమకారుణ్యనిరతుఁడై పలికె:

విభీషణ పట్టాభిషేకము

"నీ వింక లంకలోనికిఁబోయి పుణ్య
భావు విభీషణుఁబట్టంబుఁగట్టి
రమ్ము;పొ."మ్మనవుడు రాఘవానుజుఁడు
నెమ్మితో లంకలోనికిఁ[3]బోయి యపుడు
తడయక తరుచరోత్తములను బనిచి
కడఁక సముద్రోదకములఁదెప్పించి
వారి పురోహితవరుల రప్పించి
వారి సజ్జనమంత్రివరుల రప్పించి
భూరిమంగళతూర్యములు మ్రోయ నతని
నారూఢనియతితో నభిషిక్తుఁజేసి
నంచితమంగళాచారముల్ మెఱయ
నంచితసింహాసనాసీనుఁజేసి
కరమొప్ప నతని లంకారాజ్యమునకుఁ
బరమసమ్మదమునఁబట్టంబు గట్టి:
"యెందాఁక రవిచంద్రు, లెందాఁక ధరణి,
యెందాఁకఁగులగిరు, లెందాఁక నభము,
నెందాక జలనిధు, లెందాఁక దిశలు,
నెందాఁక రాఘవాధీశుకీర్తనము
నారూఢముగఁజెల్లు నందాఁక నేలు
మీ రాజ్య."మని యప్పుడెలమి దీవించి:

1.నేను ముట్టుటకు. 2. యంతకుఁగలఁడు. 3.గొనిపోయి.

"పరగ రక్షోరాజ్యభరణ మెవ్వరికిఁ
బరికించి నడపుట పరమ దుర్లభము.
దీని నేమఱక వర్తింపుము; నిత్య
మైన ధర్మము సేయు;"మని యొప్పఁబలికె.
నంత విభీషణుం డక్షీణరాజ్య
సంతోషమును బొంది చతురమానసుఁడు
తడయక మంగళద్రవ్యముల్ మంచి
తొడవు లంబరములు[1]ఁదోరంపుమణులుఁ
గొని లక్ష్మణునిఁగొల్చి కొమరొప్ప వచ్చి
జననాథునకు నిచ్చి సద్భక్తిమ్రొక్కె.
నల[2]రుచు రఘురాముఁడవియెల్లఁబుచ్చి
యెలమితో మాతలి కిచ్చి వీడ్కొలుప
మాతలి రథమెక్కి మహనీయమహిమ
నాతతరథవేగుఁడై పోయె దివికిఁ.
దదనంతరంబ యద్ధరణివల్లభుఁడు
మదిలో విచారించి మారుతిఁజూచి:
"జనకపుత్త్రికి మనజయము సేమంబు
వినుపింపు లంకకు వేగఁబొ."మ్మనుడుఁ

రామువిజయమును హనుమ సీత కెఱిఁగించుట

జని హనుమంతుం[3]డు సంతోషమొదవ
ఘన వేగమున లంకఁగడఁకతోఁజొచ్చి
యా రామువిజయంబు నాత్మఁజింతిచు
నా రాముసతి నశోకారామవీథిఁ
గని మ్రొక్కి [4]"వచ్చితిఁగల్యాణి!"యనుచు
వినతుఁడై పలికెను వినయంబుతోడ:
"సంతోష[5]మెంతయు జానకి! నీవు
చింతించుపగిదినే సిద్ధించె నీకు.
దేవి! నీ పతి రామదేవుండు వచ్చి
రావణు లోకవిద్రావణుఁజంపెఁ
దొడరి యనేకుల దుష్టరాక్షసులఁ
బొడిసేసి సమర మద్భుతముగావించి
తమ్ముఁడు సౌమిత్రి దనుఁగొల్వఁబరమ
సమ్మదంబున రామచంద్రుఁడున్నాఁడు."
అని చెప్పి యా దేవి యడలార్చి తొల్లి
పనివచ్చి యాడినబాసలు దలఁచి:
"జలజాక్షి! నీ పతి జలధి బంధించు;
లలన! నీ నాథుండు లంకపై విడియు;
రమణి! నీ రమణుండు రావణుఁజంపుఁ
గమలాక్షి! నీ భర్త గైకొను నిన్ను.
నని విన్నవించితి నర్థి నాఁడిచట;
వనిత! నా[6]వచనముల్ వచ్చె నన్నియును
బనివినియెద నింకఁబతిపాలి కేను;
బను లానతి."మ్మన్నఁబవనజుఁజూచి
రావణుమరణంబు రఘురాముజయము
భావించి భావించి పడఁతి హర్షించి:
"తెగి నీ ప్రతాపంబు దీపింప రామ
జగతీశ్వరుఁడు వచ్చి సాధించెఁగాక
ఘనదైత్యగర్వాంధకార మీ లంక
చనఁజొచ్చి పరులకు సాధింప[7]వశమె?
నీ ధైర్యగాంభీర్యనిరవద్యశౌర్య
మాధుర్య[8]పర్యాయమహిమ లేమందు?

1.దూర్వాక్షతములు. 2.ఘుఁడు, వుమై. 3.దస్ఖలితవర్తనుఁడు. 4. నిలిచియోక . 5. మంతయు, మందుము. 6.ప్రతినలు. 7.ఁదరమె? 8. గుణగణ.

నేమని వర్ణింతు నేను నీ చరిత!
మేమని పొగడుదు నేను నీ కడిమి!
నూత్నభూషణజగన్నుతవస్త్రహేమ
రత్నసంపదలతో రాజ్యమిచ్చినను
బరగ నీ చేసిన పౌరుషంబునకుఁ
బరికింప సరిగాదు పవమానతనయ!
సంతోష మందితిఁజాల నీ వలన
నంతరంగంబున."నని సీత వలుక
హనుమంతుఁడత్యంతహర్షంబు దనదు
మనమునఁబెనఁగొన మఱియు నిట్లనియె:
"నన్ను మీ రిటు కరుణాదృష్టిఁజూచి
మన్నించి యాడినమాటలె చాలు;
భావింప దేవేంద్రపదమునకంటె,
నే వస్తువులకంటె నిది ఘనం బరయ."
నని పల్క మఱియును నమ్మహీపుత్రి
హనుమంతుఁగనుఁగొని యతనితో ననియె:
"బలమును శౌర్యంబు బాహువిక్రమము
నలఘుతేజంబును నంచితక్షమయు
శ్రుతము[1]నౌదార్యంబు సుస్థిరత్వంబు
సతతంబు నిశ్చలస్వామిభక్తియును
వినయంబు మొదలైన విశ్రుతగుణము
లనుపమస్థితి నొప్పు ననఘ! నీ.'కనినఁ
గడుభీకరాకృతుల్ గలిగి యద్దేవి
కడ నున్న రాక్షసాంగనల వీక్షించి:
"యా పాపకర్మునియాజ్ఞ వాటించి
యీ పాపమతులు నీకెగ్గు సేయుదురు;
ఘనముష్టినిహతులఁగడతేర్చిపుత్తు."
ననవుడు జానకి హనుమంతుఁజూచి
"యేసినవాఁడుండ నిషు వేమిసేయు?
దాసీవధంబెందుఁదగదు చింతింపఁ.
దొల్లి నేఁ జేసిన దుష్కర్మఫలము
లెల్లను గంటి వీ రేమిచేయుదురు?
అనఘచారిత్ర! పాపాత్ములందైన
ఘనులు దయాబుద్ధి గలిగియుండుదురు.
కాన, యీ రాక్షసకాంతలఁజంప
వానరోత్తమ! నీకు వల."దన్న నలరి:
"నిర్మలగుణరత్ననిధివి నీ వరయ;
ధర్మపత్నివి గాఁగఁ దగుదు రామునకు.
భూనాథుకడ కింకఁబోవంగ నాకు
నానతి యి."మ్మన్న నద్దేవి పలికె:
"భా[2]వంబు దానని పట్టితిఁబ్రాణ
మే వానరోత్తమ! యింతకాలంబు;
తన్నుఁజూడక యింకఁదడ వోర్వఁజాల
నున్నరూప[3]ని తెల్పు మూర్వీశునకును;
బొ."మ్మని దీవింప భూమినందనకు
నెమ్మితో మ్రొక్కుచు నిపుణమానసుఁడు
చనుదెంచి యా రామజగతీశ్వరునకు
వినతుఁడై పావని వెస విన్నవించె:
"దేవ! నీ సేమంబు, దేవ! నీ జయము
దేవితోఁ జెప్పిన దేవి హర్షిం[4]చె.
వనజాతనేత్ర "దేవరఁజూడవలయు
నని విన్నపము సేయు."మని పంచె నన్ను."
ననిన నించుక తడవాత్మఁజింతించి
జననాథుఁడా విభీషణుఁ[5]జేరఁబిలిచి:

1.మాధుర్యంబు. 2.వింపఁ. 3. ముఁదె. 4.చి. 5. జూచి పలికె.

రామ నియోగముచే విభీషణుఁడు సీతఁ దోడ్కొని వచ్చుట

"జనకజ మంగళస్నానంబుసేయఁ
బనిచి దివ్యాంబరాభరణమాల్యములు
వెలయఁగైసేయించి [1]వేడ్క నిక్కడికిఁ
బొలఁతుకఁదోడ్తెమ్ము పొ."మ్మన్న నతఁడు
సంతసంబున నేఁగి సరమాదులైన
యంతఃపురస్త్రీల కంతయుఁజెప్పి
"జనకజఁదెం."దన్న సంప్రీతి వారు
చని భూమిజకు మ్రొక్కి సద్భక్తితోడ:
"దేవి! నీ పతి రామదేవుండు పిలిచి
యా విభీషణుతోడ నానతి యిచ్చి
పుత్తెంచుటయు మమ్ముఁబుత్తెంచె; నీవు
చిత్తంబులోపలఁజెల్వు వాటించి
యభిమతమంగళాయతుఁడైన రామ
విభుఁడున్నచోటికి విచ్చేయవలయు;
నీ వేష మేటికి నెలనాఁగ! నీకు?
నీవు కల్యాణివి నీరేరుహాక్షి!"
యని మంగళస్నాన మర్థిఁజేయించి
తనులతాతన్వికిఁ దడియొ[2]త్తులొత్తి
దివ్యాంబరంబుల దివ్యమాల్యముల
దివ్యభూషణముల దేవిఁ గైసేసి
యసమానమహిమతో నసురకామినులు
పసిఁడిపల్లకియందుఁబడఁతి నెక్కించి
తొడితెచ్చుటయుఁజూచి తోరంపుభక్తిఁ
[3]గడు నొప్పుమిగుల రాక్షసకులేశ్వరుండు
ప్రకటరాజ్యమునకు ఫాలపట్టమును
నకలంక నియతి[4]కి హస్తవేత్రమును
ధరియించి యత్యంతధన్యతఁబొంది
పరమానురక్తుఁడై బంటు[5]నై కడఁగి
ముందఱ రాక్షసముఖ్యులు నడవ
సందడి జడియుచుఁజతురుఁడై వచ్చి
యనతిదూరంబున నద్దేవి నునిచి
చనుదెంచి యా విభీషణుఁడు రామునకుఁ
జెచ్చెర వినతుఁడై చేతులు మొగిచి:
"తెచ్చితి; విచ్చేసె దేవి."నావుడును
అతిహర్షరోషదైన్యావిష్టుఁడగుచు
మతి[6]లోనఁజింతించి మనుకులేశ్వరుఁడు:
"పిలిచి తె."మ్మనుడు విభీషణుండరిగి
యొలసినకడఁకతో నుచితసంవేది
పావన[7]చరిత నప్పరమపావనుఁడు
దేవి జానకిఁదోడితెచ్చుచోఁగదిసి
ఘనవేత్రహస్తుఁడై కపుల రాక్షసులఁ
గనుఁగొని [8]యదయుఁడై క్రంద వ్రేయుటయు
నా మహాకలకలం బప్పు డాలించి
రాముఁడు రాక్షసరాజు నీక్షించి:
"యోహో విభీషణ! యుచితమే నీకు
నూహింప[9]ఁగా నిట్టియుగ్రకృత్యములు?
వింతవారెవ్వరు వీరిలో మనకు?
నింత నొప్పింతురే యిబ్భంగిఁగడఁగి?
వలవదు వారింప;వచ్చి యందఱును
గలసి చూతురుగాక! కలదె యెగ్గిందుఁ?

1.వేగ. 2.త్తియొత్తి. 3.గడఁక పెంపొంది. 4. తో. 5. కైవడిని. 6. నింతసిం. 7. విధి, నిధియు. 8. సందడిగదుర. 9. నేటికి నుగ్ర.

గాలదేశాంతరక్రమమునఁ జెడని
యీలు వొక్కటి మఱుఁ;గింతియకాక,
యెనసినకోటలు నిండ్లును దెరలు
వనితల కెందు నావరణముల్ గావు.
వ్యసనంబులందు వివాహంబులందు
[1]నెసగుకయ్యములందు నిష్టులయందుఁ
దలకొని చెల్లు నుత్సవములయందు
వలవ దావరణముల్ వారిజాక్షులకుఁ.
నే[2]నిందు నున్నాఁడ; నిది రణభూమి;
గాన యెగ్గేమియుఁగాదు; రానిమ్ము."
అనిన విభీషణుఁడా రాఘవుండు
పనిచిన తెఱఁగునఁబద్మాక్షిఁదెచ్చె.
నప్పుడు కల్యాణి కవనీతనూజ
కుప్పొంగుసంతోష ముల్లంబు నిండి
వెలికి నేతెంచిన విధమునఁజెమట
గలయఁదనూలతఁగ్రమ్మిదైవాఱ
రాకాసుధాకర రామచంద్రావ
లోకనామృతపాన లోలయై తేలి
చిరవిరహాగ్నులఁజెచ్చెర నార్చి
పరమానురాగసంభరితాత్మ యగుచు
నేచినకోర్కుల నెలమి దీపింపఁ
జూచెఁజూడ[3]దనాక; చూచి రాఘవుని
నవనతవదనయై యశ్రుపూరములు
ధవళవిలోచనోత్పలములఁదొరుగ
భయమును బ్రియమును బైపాటు సిగ్గుఁ
బయిఁబడుచుండ నప్పడఁతుక యుండె.
నప్పుడు రఘురాముఁడాత్మలోఁగోప
ముప్పొంగఁదప్పక యుగ్మలిఁజూచి:
"మానంబె ప్రాణంబు మహితవృత్తులకు
మానాభిరక్షణ మతిఁజింతసేసి;
మానిని! వినుము నా మహితవర్తనకు
నే నిన్నుఁదెచ్చితి; నింతియెకాని,
యింతి! నీదెస నాకు నింతకుమిగుల
నంతరంగంబున నాసక్తి లేదు.
కాకుత్స్థకులజులు గాంభీర్యధనులు,
లోకరక్షణకృతుల్, లోకైకనుతులు;
వారి వంశంబున[4]వరుస జన్మించి
భూరివృత్తోన్నతిఁబోకార్చె నంద్రు;
పగవాని యింటిలోపల నున్న నిన్నుఁ
దగిలి వరించుట ధర్మంబు గాదు.
"ఆలిఁగోల్పడి పోయి యక్కటా! మగుడఁ
దేలేఁడితం,'డనుతిట్టుపాటునకు
వెఱచి తెచ్చితిఁగాని వెలఁది, నిన్నొల్ల.
నొఱపైన చోటుల నుండు పొ."మ్మనిన
జననాథుపరుషభాషాసాయకములు
గొని కాఁడి నొప్పింపఁగువలయనేత్ర
యప్పటిసంతోష మంతయు మఱచి
చెప్ప నోరాడక చేష్టలు దక్కి
తాపంబునొంది యుత్తలమంది కుంది
కోపించి వగచి డగ్గుత్తిక వెట్టి
జలజాప్తకులు రామచంద్రునిఁజూచి
యెలనాఁగ యేడ్చుచు నేర్పడఁబలికె:
"దేవ! నా చిత్తంబు దెలియదే నీకు?
[5]నీవు సర్వజ్ఞమనీషివి గావె?

1. నసమాహవములందు యజ్ఞంబులందు. 2.నొద్ద. 3.ఁగనాఁగఁజూచి, దనాఁగ, 4.వచ్చి.
5. భావింపకిట్లేలపలికెద వీవు.

ననుఁదెచ్చి నా పిన్ననాఁటనుండియును
బెనిచి రక్షించి గాంభీర్యంబు [1]నించి
యీ నీచభాషల నేల నొప్పింప?
నే నేడ? నీ వేడ? నీ మాటలేడ?
భూదేవికడుపునఁబుట్టితి; జనకుఁ
డాదట ననుఁబెంచె; నంతటిమీఁద
నృపశిరోమణివైన నీ దేవి నైతిఁ.
జపలవధూవృత్తి సైఁచునే నాకు?
మగవారు నమ్మనిమగువల నాడు
తగవున నాడెదు[2]తగవు వోవిడిచి.
నమ్మనివాఁడవు నాఁడు నన్నరయఁ
బొమ్మని హనుమంతుఁబుత్తెంచునపుడె
చెప్పి పుత్తెంచినఁజెనఁటిప్రాణముల
నప్పుడె విడువనే యడియాస లుడిగి."
యని లక్ష్మణునిఁజూచి:"యనఘ! మీయన్న
యనుమాన[3]ముడిగినన్నాడు చున్నాఁడు;
తగునె యీ క్రియ నాడఁదరమె నా తరమె?
తగనిమాటలు నీకుఁదగ దన[4]ఁదగదె?
కలపుణ్యగుణ[5]ములఁగడచన్నప్రోడ;
[6]వొలసి నీ యెఱుఁగనియుచితంబు లేదు.
నావర్తనముఁ[7]జూడ నాయందుఁగలదె
భావింపఁగల్మష భావ మింతైన?

సీత యగ్ని ప్రవేశము

శంకింప వలదు; విచారంబు సేసి
యింక మీ నిశ్చయ మిట్టిదయేని
యిక్కడ సొద వేర్చుఁ; డిందఱుఁజూడ
స్రుక్కక యనలంబుఁజొచ్చెదఁ;జొచ్చి
పావకుముఖమునఁ[8]బతి కింకఁబరమ
పావనురాలనై బ్రహ్మాదిసురల
మెచ్చించి మిమ్మెల్ల మెచ్చించి భూమిఁ
జొచ్చెద."ననవుడు స్రుక్కి లక్ష్మణుఁడు
రామునిఁగనుఁగొని రాము కన్నెఱిఁగి
భూమిజ కప్పుడద్భుతముగాఁదెచ్చి
సొద వేర్చుటయు మహీసుత సీత ప్రీతి
సొద సూచి ప్రణమిల్లి సొదచుట్టుఁదిరిగి
యభినుతు లొనరించి యగ్ని దేవునకు
నభిముఖియై నిల్చి హస్తముల్ మొగిచి:
"ధర్మదేవతలార! ధర్మంబులార!
నిర్మల[9]మతులార! నియతాత్ములార!
జగ[10]దధిపతులార! చంద్రార్కులార!
నిగమసాధకులార! నిగమంబులార!
సంచితోన్నతులార! సర్వజ్ఞులార!
పంచభూతములార! పరహితులార!
నరవరులార! కిన్నరవరులార!
సురవరులార! భూసురవరులార!
కరుణాఢ్యులార! దిక్పతులార! విమత
హరులార! పాపసంహరులార! యేను
ఘనమనోవాక్కాయకర్మంబులందుఁ
బనిగొన రామభూభర్తకుఁదప్పఁ;

1. నిచ్చి, నుంచి. 2. తగులు. 3. ముడుగకయాడు. 4. రాదె. 5. ములు గడచినచోట. 6. యొ. 7.జూడు. 8.బరికింప, బతికియు. 9. వ్రతు. 10. దేకహితు.

దప్పిన నీ యగ్ని ధరియింప లేక
యిప్పుడ నీతౌదు నిందఱుఁజూడ."
నని యొప్పఁబల్కుచు నమ్మహీపుత్రి
తన చిత్తమున నున్న తాత్పర్యమొప్పఁ
గనుఁగొని బ్రహ్మాండకటకంబు[1]నిండి
యనుపమాకారంబులై పేర్చిపేర్చి
యొండొంట శిఖల మహోదగ్రమగుచు
మండెడునగ్నిలో మానిని సొచ్చె.
నావంతయును గంద[2]దా పూవుఁబోఁడి
పావకసరసిలోఁబదిలమై నిలిచి.
కరచరణాననకమలంబు లొప్ప
వర కుచద్వయచక్రవాకంబు లొప్ప
నవబాహువల్లీ మృణాళంబు లొప్పఁ
బ్రవిమలత్రివళీతరంగంబు లొప్ప
మహితలోలన్నేత్రమత్స్యంబు లొప్ప
సహజ[3]నీలాలక శైవాల మొప్పఁ
గమలిని తెఱఁగునఁ గరమొప్పుచున్న
కమలాక్షిఁగనుఁగొని కపులు రాక్షసులు
శోకింపఁదొడఁగిరి; సురసిద్ధసాధ్య
లోకంబు లెల్ల నా[4]శ్లోకింపఁదొడఁగె.
నా మరుత్తనయుండు నర్కనందనుఁడు
సౌమిత్రియును విభీషణుఁడంగదుండుఁ
దరుచరయూథముల్ దానవాధిపులు
సరమాదులైన రాక్షసవధూజనులు
నధికశోకంబున నడలుచు నుండి;
రధిపతి నిర్విణ్ణుఁడై యుండె. నంత
హరుఁడు వాగ్వరుఁడును నఖిలదిక్పతులు
గరుడగంధర్వులు ఖచరవల్లభులు
వరవిమానస్థులై వచ్చి యందఱును
బరగఁబ్రత్యుత్థానపరుఁడైన రాము
వీక్షించి:"వేదాంతవేద్యుండ వఖిల
సాక్షివి కర్తవు సంవిదాకృతివి
నిర్వాణపరుఁడవు నిత్యపూర్ణుడవు
సర్వసంవేదివి జగదేకనిధివి
అక్షీణపుణ్యుండ వవ్యక్తపరుఁడ
వక్షరత్రయమూర్తి వాద్యంతపతివి;
భువనంబు లబ్ధులు భూతముల్ నదులు
సవనంబు లద్రులు జంతుసంతతులుఁ
దరువులుఁదెరువులుఁదంత్రముల్విధులు
సురలు నక్షత్రముల్ శ్రుతులుశాస్త్రములుఁ
గనుఁగొన వేలు లక్షలుఁగోట్లు గణన
ననుపమశతకోటు లరసి యెవ్వరును
గడ గాన రొక్కొక్క కమలజాండమునఁ
బడి.[5]యట్టిబ్రహ్మాండపంక్తులు గలసి
నీ కుక్షి నుండు; వానికి లెక్క లేదు;
నీ కడఁగానంగ నేర్తురే యొరులు?
భవదీయమాయాప్రభావంబు దెలియ
భవదీయులకుఁగాక పరులకు వశమె?
యొకనిఁజంపితి; గెల్చి; తొకఁడునిన్ గెలిచె;
నొకఁడు సాధ్యుఁడు; నీకునొకఁడెక్కుడనుచు
స్తుతినింద లవి నిన్ను సోఁక వెన్నఁడును
[6]నతిమహత్త్వోన్నతు లట్టివి నీకు;

1. నిండ– నను. 2.కా. 3.రోమావళీ. 4. క్రోశింప, లోకింప. 5. యున్న. 6. నతుల మహామహిమాను భావుఁడవు.

దాసభావంబునఁదక్క నొండొకట
నీ సంవిదాకృతి[1]నిత్యదుర్ఘటము.
నరనాథ! నీ వాదినారాయణుండ;
వరయ నా జానకి యయ్యాదిలక్ష్మి.
లోకైక రక్షణలోలత నీవు
కాకుత్స్థుఁడనఁగఁ బ్రఖ్యాతుండ వైతి.
నిన్నేలమఱచితి? నిష్ఠురవహ్ని
నున్న జానకిఁజూచుచుండుట దగదు.
పిలిపించి గైకొమ్ము; ప్రీతి మన్నింపు;
వలవ దు[2]పేక్షింప వనజాక్షి నింక."
నని పెక్కుభంగుల నఖిలదేవతలుఁ
గనుఁగొని పలుకుచోఁగడఁగి పావకుఁడు:

సీతాపరిగ్రహణము

"వనిత సెమర్పదు; వాడదు మోము;
తనువల్లి గందదు; తలఁక దింతయును.
బొలఁతి ధరించిన పుష్పమాలికలు
నలుఁగవు;[3]తెరలదు నాతి మైపూఁత."
యనుచు దైత్యులు కపు లందంద[4]నిక్కి
కనుఁగొంచు నడలుచుఁగళదశ్రులగుచు
"జగతీశుఁడీ పుణ్యసతి నింతపలుకఁ
దగ"దంచు:"నీ తెంపుదగ."దంచునుండఁ
గోమలిఁదగ నెత్తికొని వచ్చి ప్రీతి
రాముసన్నిధి నిల్పి రాముతో ననియె:
"నీవె దైవంబును; నీవె ప్రాణంబు;
నీవె చుట్టంబును; నీవె సర్వంబుఁ
గానుండు; నొండొకగతిఁజిత్తవృత్తిఁ
గాన దీ కల్యాణి; కడుముద్దరాలు;
రావణుపనుపున రాక్షసస్త్రీలు
వేవురు వేవేలవిధముల వచ్చి
తఱిమి నొప్పింతురు; దారుణక్రియల
వెఱపింతు; రలఁతురు;వెడ్డ వెట్టుదురు;
ఇన్నియుఁజేయంగ నెంతయు సాధ్వి
తన్నింత మఱవదు; తలఁక దెంతయును;
నీ యందె చిత్తంబు నిలిపి సర్వంబు
నీ యధీనము సేసి నిల్చె నీ యింతి.
కైకొమ్ము నెమ్మి నీ కమలాక్షి నింకఁ;
గైకొనకుండుట గాదు ధర్మంబు."
అని పావకుఁడు వల్క నా రామవిభుఁడు
తన మది[5]నొక్కింత దడవు చింతించి
యాది దేవుండు బ్రహ్మాదులు వినఁగ
నా దేవసభలోన నప్పుడిట్లనియె:
"నీ యింతిదెసఁ బాప మింతయు లేదు;
నా యెడఁదప్ప దున్నత చిత్తురాలు;
వెఱపును భక్తియు విమలశీలంబు
నెఱుకయు ధైర్యంబు నీ యింతియందుఁ
గల! దెఱుంగుదు; నటుగాక దైత్యునకు
మెలఁతుకఁగదియరామియునెఱుంగుదును.
"అధిగతబహుదోషుఁడగు దశగ్రీవుఁ
డధికబలోన్మత్తుఁడై కొనిపోయి

1. నెఱయ. 2. పీడింప వామాక్షి . 3. తొలఁగదు. 4. నిలిచి. 5. నెంతయుఁదలపోసి చూచి.

తనవినో [1]దారామతరుమధ్యసీమ
నునిచినజానకి నూరక తెచ్చె
నిలమీఁద రఘురాముఁ[2]డిట్టికాముకుఁడు
గలఁడె?దుష్కీర్తికిఁగలఁగఁడేమియును"?
నని లోకమునఁబుట్టు నపవాదమునకు
జనకజ నిబ్భంగి శాసింపవలసెఁ.
గలశంకలన్నియుఁగడతేఱె; నింక
మెలఁతుకఁగైకొంటి; మీ మాట వింటి".
నని సమీపంబున నా దేవి నుండఁ
బనిచి రాఘవుఁడు చూపఱు సూడ నొప్పె
దివినుండి రోహిణీదేవియుఁదాను
నవిరళప్రభనొప్పు నమృతాంశుపగిది.
నప్పుడు సకలలోకారాధ్యచరణుఁ
డొప్పుమహోల్లాస ముల్లంబు నిండ
శ్రీమహాదేవుఁడాశ్రితకల్పతరువు
రాముఁగనుంగొని రాగిల్లి పలికె:
"నెవ్వఁడుద్యోగించు నింతటిపనికి?
నెవ్వఁడు సాధించు నీ జగద్ధితము?
లోకకంటకుఁడుఁ ద్రిలోకభీకరుఁడు
నాకాదిలోక ప్రణామసాధకుఁడు
రావణుఁడఖిలవిద్రావణబలుఁడు;
రావణు మర్దింపరా దెవ్వరికిని?
వీనితోఁబగగొని వీనిపై విడిసి
వీని నివ్విధిఁజంపి వీనిఁగాల్పించి
బలవిక్రమక్రమప్రౌఢిమ మెఱయఁ
గలరె లోకమున నెక్కడనైన మగలు?
ఆ రావణునిఁజంపి తనఘ! నీ వలన
నీ రేడు జగములు నిటమీఁద బ్రదికె.
మీ తండ్రి దశరథమేదినీ నాథుఁ
డేతెంచె దివినుండి యీ యొప్పు సూడ.
నదె విమానారూఢుఁడై యున్నవాఁడు
త్రిదశగణాధీశదీప్తుఁడై వాఁడె.
యా జగద్ధితకృత్యుఁడగు సత్యనిధికిఁ
బూజానమస్కారములు సేయఁబొమ్ము."

దశరథ సందర్శనము

అనవుడు రఘురాముఁడభిరామశీలుఁ
డనుజన్మయుక్తుఁడై యవనీశ్వరునకు
నిండినప్రేమంబు నిష్ఠయు నిగుడ
దండప్రణామముల్ దగఁజేయుటయును
జిత్తసమ్మదమునఁజేనిండఁగ్రుచ్చి
యెత్తి కౌఁగిటఁజేర్చి యినవంశుఁడనియెఁ:
"గైకేయిమాట లాకర్ణించి నిన్ను
లోకరక్షణకళాలోలుఁ గానలకుఁ
బుచ్చితిఁ; దగ వింతపోలింపనైతి;
నిచ్చలో శుభ[3]కర్మ మెఱుఁగలే నైతి;
నిన్నుఁబట్టముగట్టి నీవు రాజ్యంబు
కన్నులపండువుగాఁజేయుచుండఁ
జూచి లోకంబులు సుఖియించుచునికిఁ
జూచు పుణ్యము నాకుఁజొప్పడదయ్యెఁ.

---

1. దించునుద్యానంబునందు. 2. డెట్టి...కుఁడొ.? కలుగు దుష్కీర్తికిఁ. 3. మర్మ.

బుత్త్రశోకంబునఁబోయిన నాకు
సుత్రామలోకంబు సొరఁబూఁటగలదె!
యా తాపమెప్పుడు నంతరంగమున
నాతతస్ఫుటవహ్నియై మండుచుండు.
నమరలోకంబున నాఱనిచిచ్చు
శమియించె నేఁడు నీ సన్నిధిఁజేసి.
కమలాప్తసమతేజ! కమలాభిరామ!
కమలాప్తవంశ మక్షయకీర్తు లొప్ప
నీ వయోధ్యకుఁబోయి నిఖిలధర్మములు
భావించి [1]సామ్రాజ్య పట్టంబుఁబూని
'రాముఁ[2]డు లోకాభిరాముఁ'డ[3]న్ నుతుల
తో మహియేలు[4]ము తుదముట్ట."ననుచు
సౌమిత్రిఁగనుఁగొని:"సౌమిత్రి! నీవు
రామునివెనుక నరణ్యభూములకుఁ
జనుదెంచి యుత్తమసాహసక్రియల
ననఘుఁడై వర్తించి తతులపుణ్యుఁడవు.
మెలఁకువ నిటమీఁద మీ యన్నమనసు
నలఁగకుండఁగ నీవు నడవుమీ."యనుచుఁ
దన కర్థి[5]తో మ్రొక్కి తలవాంచి యున్న
జనకనందనఁజూచి జననాథుఁడనియెఁ:
"బరమపాతివ్రత్యపదశుద్ధి నీకు
సరి యెవ్వ?రుత్తమసాధ్వివి నీవు.
నిను రాముఁడాడిననిష్ఠురోక్తులకుఁ
గినియకు; నొవ్వకు;[6]కీడ్పడకుండు;
ఘనకీర్తియుతుల రాఘవుఁబోలు సుతులఁ
గనుము; పుణ్యములెల్లఁగైకొని మనుము."
అని ముప్పురను[7]నప్పు డర్థి దీవించి
తనలోన మోదించె దశరథేశ్వరుఁడు.

దివిజాభినందనము

చంద్రశీతలు రామజననాథచంద్రు
నింద్రాదిదేవత లెల్ల వీక్షించి:
"మనుజుండవై నీవు మాకుఁగా వచ్చి
జనియించి రాక్షసక్షయము గావించి
యీ భంగి దుఃఖంబులిన్నియు నోర్చి
భూభారమెంతయుఁబుచ్చి పోవైచి
మమ్మిట రక్షించి మా జీవనములు
నెమ్మితో మాకిచ్చి నిలుకడ లొసగి
పుచ్చుచున్నాఁడవు; పుణ్యాత్మ!వరము
లిచ్చెద; మడుగు మభీష్ట[8]ంబు లెలమి."
ననవుడు రాముఁడా యమరులఁజూచి
తనలోనఁజిఱునవ్వు దళుకొత్తఁబలికె:
"నింపొంద మీ కృపనెల్ల [9]కార్యములు
సంపూర్ణములు మాకు జగములయందుఁ;
దమతమభూములఁ దమమందిరములఁ
దమబంధుజనములఁదమతనూభవులఁ
దమకళత్రాదులఁదగ [10]వొప్ప విడిచి
సమరంబులోపల సకలవానరులుఁ
దెగి తమ్ముడాఁపక తివిరి నా కొఱకుఁ
బగఱతోఁబోరాడి ప్రాణముల్ విడిచి

1. మదిఁబెట్టి. 2.డ. 3. సుతుల. 4. ముద్ధురవృత్తి. 5. మ్రొక్కియొఁదల. 6. కీడ్పడియుండు.
7. మెప్పులలర. 8. మేమైన. 9. కామ్య. 10. విడ్చివచ్చి.

యున్నారు; కపివీరు లున్న తాత్మకులు;
నన్ను మన్నించుట నాకిందు వీరి."
ననవుడు విని దివ్యు"లౌఁగాక!"యనుచు:
"వనచరప్రాణముల్ వచ్చుఁగా!"కనిరి.
యని మహాదేవుండు నబ్జసంభవుఁడు
ననఘు లయ్యింద్రాదులైన దిక్పతులు
మునులును సురలు నిమ్ముల నుతించుచును
జన దశరథుఁడును జనియె నద్దివికి.
ననిలోనఁదెగిపడ్డ యగచరులెల్ల
ఘననిద్రమేల్కను కైవడి దోప
నమరులవరశక్తి నద్భుతంబెసగ
సమరోర్వి నప్పుడు సప్రాణులగుచుఁ
జనుదెంచి యా రామచంద్రుని వేడ్కఁ
గనుఁగొని హర్షించి కలయ మ్రొక్కుటయుఁ
దనరార నందఱ దయతోడఁజూచి
జనలోకనాథుఁడు సంతోష మందె.
నంత విభీషణుం డా రాముతోడ
నెంతయు భక్తితో నేర్పడఁబలికె:
"దేవ! రాఘవధరాధిప! నీవు నింక
వేవేగ లంకకు విచ్చేసి యచట
నవిరళమతితోడ నభిషేక మిప్పు
డవధరింపఁగ వేళ."యనిన రాఘవుఁడు
వరజటాఘనభారవల్కలయుతుఁడు
భరతుఁడక్కడఁదపో[1]భరమున నుండ
నతనిఁజూడక మాకు ననుచితంబిచట
చతురభోగక్రమసముచిత క్రియలు."
అనుటయు నుచితజ్ఞుఁడగు విభీషణుఁడు
ఘనభక్తియుక్తిమైఁ గడఁక దీపింపఁ
గనకపాత్రంబుల గంధాక్షతములు
ఘనరత్నభూషణకనకాంబరములుఁ
బుణ్యనాదములతోఁబుణ్యులతోడఁ
బుణ్యచిహ్నములతోఁబుణ్యభామినులఁ
బనిచి తెప్పించి నిర్భరభాగ్యధనుఁడు
వినయాభిరతి వినువీథి నందంద
సురదుందుభులు మ్రోయ సురలు నుతింప
సర[2]స నచ్చరలు సేసలు నిండఁజల్ల
రామలక్ష్మణులకు రాజీవనేత్ర
భూమినందనకు నప్పుడు గట్ట నిచ్చె.
నంత రాముఁడు నిశ్చలానందుఁడగుచు
నెంతయుఁబ్రియమంది యింపొందఁబలికెఁ.
"గదుఁ[3]బెద్ద కార్యముల్ గలవు మా;కింకఁ
దడయుటగా;దయోధ్యకుఁబోవవలయు."
ననుటయు[4]రాముని నా విభీషణుఁడు
గనుఁగొని భక్తితోఁగరములు మొగిచి

పుష్పకారోహణము

"భీషణరణకేళిఁ బేర్చి రావణుఁడు
రోషించి మును గుబేరునిఁగెల్చి కొన్న
పుష్పకంబున్నది; పురుహూతలోక
పుష్పకక్రమమహాద్భుతవేగ మదియు;
నెలమి నా పుష్పక మెక్కి సమ్మదము
వెలయ నయోధ్యకు వేంచేయు టొప్పు."
నన విని రఘురాముఁడనుమతించుటయుఁ
జని మహాసంభ్రమసంప్రీతు లొప్ప

1. వన. 2.సాక్షతముల.. జల్లి. 3.బెక్కు. 4. నుచితజ్ఞుఁడగు.

నరిది వైభవముల నమరుపుష్పకముఁ
గరమర్థిఁదెచ్చె రాక్షసలోకవిభుఁడు.
'రావణు లోకవిద్రావణుశక్తి
భావించి యెంతయు భయమునఁబొంది
యఱిముఱిఁగదలుప ననిలుండు గదియ
వెఱచునో దీపముల్ వెఱచునో కదల!"
నవరత్నదీపంబు లచలరూపములఁ
[1]బొనరమదానిలంబుల నొప్పుదాని;
ఘనవిమానోదరకలితపుష్పములఁ
గొనకొన్నగంధముల్ గ్రోల నేతెంచి
యులికి లోపలఁజొరకున్న తుమ్మెదల
చెలువున దీప్తుల చెన్నగ్గలించు
నా విమలద్వారహరినీలమణుల
భావింప నెంతయు భాసిల్లుదానిఁ;
దలకొని తోఁటలఁదమపిన్ననాఁడు
వలపించి తముఁబాసి వచ్చినఁజూచి
పొగులుచు షట్పదంబులతోడ వచ్చి
మొగినున్న మల్లికాముకుళంబు లనఁగ
నా నీలమణులతో నలవడఁగ్రుచ్చి
మానైన మౌక్తికమణులొప్పుదానిఁ;
ద్రిభువనములయందుఁ దిరిగినగంగ
యభిరతి విశ్రాంతికై యున్నకరణి
ఖచితహంసావళి కమలదుకూల
రచితవితానంబు రాజిల్లుదాని;
"నెప్పుడు వచ్చునో యిందు శ్రీరాముఁ;
డెప్పుడు చూతుమో యేము రాఘవుని?"
నని యని చింతించి యమరకన్యకలు
తనువు లుజ్జ్వలమణిస్తంభముల్ సేర్చి
నిలిచిన చెలువున నిర్మలస్తంభ
ముల మణిపుత్రికల్ మొగి నొప్పుదానిఁ;
జేకొని వసుధపై సృష్టి రక్షింప
వైకుంఠపతి రామవల్లభుఁడైనఁ
బొలుచువైకుంఠంబు పుష్పకంబైన
చెలువున నెంతయుఁజెలఁగెడుదానిఁ
గనుఁగొని యప్పుడా కాకుత్స్థతిలకుఁ
డనురక్తితో రాక్షసాధీశుఁజూచి:
"రా విభీషణ! వీరు రావణోదగ్ర
పావకు నార్చినపటుపయోదములు;
వీరి నారాధింపు; వీరిఁబూజింపు;
వీరి సంభావింపు విపులసంపదల."
నని వానరులఁజూపి యర్థి దీపింపఁ
బనిచిన రాక్షసపతి విభీషణుఁడు
ధనము లంబరములుఁదగు భూషణములుఁ
గనకముల్ దెప్పించి కడుఁబ్రీతి మెఱసి
జనపతిసన్నిధి సంభ్రమంబొప్ప
వనచరపతులకు వరుసతో నిచ్చెఁ.
బతి రాముఁడపుడు పుష్పకము నర్చించి
సతియుఁదమ్ముఁడుఁదాను సద్భక్తి[2]యుక్తిఁ
గృతకృత్యుఁడై ప్రదక్షిణముగా[3]వచ్చి
యతిహర్షమున నెక్కె నవ్విమానంబు.
నెక్కి సుగ్రీవాదిహితుల వానరులఁ
దక్కక వీక్షించి దశరథాత్మజుఁడు:
"మీరు సేసినయట్టి మిత్రకార్యములు
నేరరు సురలైన నిష్ఠతోఁజేయ;

1.బొనరు. 2. మ్రొక్కి. 3.వించి.

నెల్ల తేజంబులు నెల్ల సౌఖ్యములు
నెల్లయశంబులు నేను మీ వలనఁ
బడసితిఁ;[1]బుణ్యులుఁబరమపావనులుఁ
గడుధన్యులగు [2]దురు; గాన మీ రింకఁ
బొందు మీ మీ దేశములకు."నావుడును
నిండారువేడుక నృపుఁజూచి కపులు:
"ధరణీశ!మే మయోధ్యకుఁగొల్చివచ్చి
పరమానురక్తి మీ పట్టంబుఁజూచి
నిరుపమచరితుల నీ సహోదరుల
భరతశత్రుఘ్నులఁబరమపావనులఁ
జూచి మీ తల్లులఁజూచి మీ పురముఁ
జూచి భాగీరథిఁజూచి వచ్చెదము."
అనవుడు విని రాముఁడంతరంగమున
ననయంబు హర్షించి యా విభీషణుని
భానుజు నంగదుఁబవనజు నీలు
మాననీయాత్ముల మఱియుఁబెక్కండ్ర
వనచరముఖ్యుల వాత్సల్య మొప్ప
నెనయ నా పుష్పక మెక్కఁబంచుటయు
ధరణీశుమన్ననఁ దగ నుత్సహించి
పరమపావనులు పుష్పక మెక్కిరంత.
[3]దనుజాంగనలు మహీతనయకు మ్రొక్కి
చనిరంత నిజనివాసములకు నెలమి.
దశరథాత్మజుఁజూచి దానవేశ్వరుఁడు
విశదంబుగాఁబల్కె:"వినుము శ్రీరామ!
యెలమి నీ పుష్పకమెంద ఱెక్కినను
సలలితంబుగఁజోటు చాలి వెండియును
నొకమూల గడమయై యుండు నేనూటి
కకలంకమహిమతో."నన ముదంబంది
ధరణీశుఁడప్పుడు తరుచరాసురులఁ
గరుణఁబుష్పక మెక్కఁగా నానతిచ్చె.
నప్పు డా పుష్పకం బాకాశవీథి
నొప్పెడువేడుక యుప్పొం[4]గ నెగసి
ఘనమనోవేగంబు గైకొన నిగుడి
వినువీథి దివ్యులు వినుతింపఁబేర్చి
పర్వినప్రభలతో భానుబింబంబు
పూర్వపశ్చిమపథంబులఁబోక మగుడి
దక్షిణంబుననుండి తగ నుత్తరమున
కక్షీణగతిఁబోవునాకృతి దోపఁ
బోవ నప్పుడు నిత్యపుణ్యుండు రామ
దేవుండు జానకీదేవితో ననియె:

రాఘవుఁడు సీతకుఁబ్రయాణదృశ్య విశేషములఁ జూపి చెప్పుట

"శుకవాణి! జానకి! చూచితే లంక
యకలంకలక్ష్ముల నమరుచున్నదియుఁ;
గమలాక్షి! యిది విశ్వకర్మ నిర్మి[5]ంపఁ
గొమరుదీపిం[6]చెఁద్రికూటమధ్యమున.
నీ లంక నిమ్ముల నేలుపుణ్యంబు
చాలక పొలిసె దుర్జనుఁడు రావణుఁడు"
అని రక్తమాంస[7]మజ్జాస్థితండముల
ఘనమైన సమరభాగముఁజూపి విభుఁడు

1. బుణ్యముల్ పర. 2. మీరుగలుగుటఁజేసి, మీరుకపులార, యింక. 3. త్రిజటాదిసతులు ధాత్రీ జకు మ్రొక్కి-నిజగృహంబులకంత నెమ్మితోఁజనిరి. 4.గియెగ. 5. తము. 6. చుఁ. 7.గజాశ్వ.

"కదనవిక్రమశక్తిఁగడఁగి యేతెంచి
మదిరాక్షి! యిక్కడ మడిసె రావణుఁడు.
ఘనసత్త్వుఁడై కుంభకర్ణుఁడు దొడరి
యని ఘోరముగఁజేసి యక్కడఁగూలె.
నహితుఁడై నీలుఁబ్రహస్తుండు దాఁకి
బహుసత్త్వుఁడిక్కడ[1]భగ్నమై [2]పొలిసె.
శూరతఁబవమానసుతుఁడు ధూమ్రాక్షు
నారూఢబలుఁద్రుంచె నతివ! యిక్కడను.
భేదించి యిచట నభేద్యుఁడై మేఘ
నాదుండు మముఁగట్టె నాగపాశముల.
ధృతియు లావును బేర్చి తెగువమైఁబోరి
యతికాయు సౌమిత్రి యక్కడఁ[3]గూల్చె.
నలఘుఁడు మకరాక్షుఁడక్షీణబలుఁడు
బలమేది యిక్కడఁబడియెఁబోరాడి.
భగ్నారివీరుఁ డభగ్నప్రతాపుఁ
డగ్నివర్ణుఁడు గూలె నయ్యెడ నతివ.
కడిమిమైఁబోరాడి గర్వంబు లావు
నెడలి యకంపనుండిక్కడఁగూలె.
నలుకమై సౌమిత్రి యా యింద్రజిత్తు
నలవొప్పఁదెగటార్చె నయ్యెడ నతివ.
యనుపమబలుఁడగు నమ్మహాకాయుఁ
దునిమె నియ్యెడ నంగదుఁడు సరోజాక్షి!
తఱిమి యియ్యెడ మహోదరమహాపార్శ్వు
లఱిమి చచ్చిరి మహోదగ్రవిక్రములు.
క్రూరులై దేవాంతకుఁడు నరాంతకుఁడు
పోరాడి యిద్దఱుఁబొలిసి రిక్కడను.
ఇదె పయోనిధిమీఁద నేపు దీపింపఁ
గదిసి మా కట్టినఘనసేతు వబల!
యిదె గంధమాదనం. బిదె పుణ్యతీర్థ.
మిదె సదాశివసమాహితనివాసంబు.
కమలాక్షి![4]యీ తోచుకాంచనాచలము
రమణీయ మిదియె హిరణ్యనాభంబు.
పవమానసూనుండు పడఁతి! నిన్‌వెదక
జవమొప్ప లంకకుఁజనుదెంచునప్పు
డతనికి నాతిథ్యమర్థిఁ గావించు
మతి నబ్ధి వెడలె నీ మహితశైలంబు."
నని చెప్పుచును రాఁగ నా రాఘవునకు
ఘనతర భీషణాకారంబు తోడ
నేతెంచి దశకంఠుఁడెదుటఁదోచుటయు
భీతిల్లి యపుడు విభీషణు కనియె:[5]
"జలజజుం డాదిగా సకలదేవతలు
పలుమాఱుఁగొనియాడఁబంక్తికంధరునిఁ
దునిమితి ననిలోన దోర్బలశక్తి.
నెనయ నా రావణుఁడేతెంచి యిచట
కదియుచు నా కన్నుఁగవమ్రోల నిలిచె.
నిది చిత్ర! మేర్పడ నెఱిఁగింపు"మనుడు:
"జననాథ! యా బ్రహ్మసంతతియందు
జనియించినట్టిదుర్జనుని రావణునిఁ
దెగటార్చి;తటుగాన దేవ! యా హత్య
దగిలి యేతెంచి ముందట దోచె మీకుఁ.

1. భస్మమై. 2.కూలె. 3. ద్రుంచె. 4. యిదె చూడు. 5. మంచు గప్పినయట్లు మఱి కన్నుఁగవకు, నెంచంగమదిఁదోచె నేమకో యిచట- జలజజుం....

ఇక్కడనుండి 633-ఈ-పుటలో-హిమకరబింబాస్య-అను ద్విపదవఱకుగల గ్రంథభాగము రెండవ అనుబంధమున 832-835పుటలలో ముద్రితమయి యున్నది. అది పొరపాటు.

గడఁక నీ పాప మిక్కడఁబాపి వేగ
కడచిపోయినఁగాని కాదు గార్యంబు.
అవనీశ! నీ యాత్మ నబ్జసంభవునిఁ
దవిలి తలంపుము; తలఁచిన నతఁడు
నతిముదంబున వచ్చి యమరులుఁదాను
మత మెఱిఁగించెడు మనువంశతిలక!"
యనవుడుఁబుష్పకంబవనికి డించి
తన మదిలోపలఁదాత్పర్య మొప్ప
భూమీశుఁడప్పు డంబుజభవు నెలమిఁ
గామించి తలఁప నక్కడి కేఁగుదెంచె
నఖిలదిక్పాలురు నఖిలదేవతలు
నఖిలసంయములును నందంద కొలువఁ.
బ్రేమ నట్లేతెంచి ప్రియపూర్వకముగ
రాముతో ననియె నా రాజీవభవుఁడు:
"దేవ! రాఘవ! యేమి తెఱఁగున నన్ను
రావించి."తనవుడు రఘురామవిభుఁడు
తన మనంబునఁదోచు తత్క్రమంబెల్ల
వినిపింప నాతఁడు విస్మయంబంది:
"దేవ![1]దైత్యుఁడు నాదు తేజంబునందు
నీ వసుమతిఁబుట్టి యిన్ని పాపములు
నురుతరంబుగఁజేసి యుగ్రత మెఱసి
[2]పరికింపఁబిదప నిష్పాపుఁడై పొలిసె.
ధరణిపై విప్రుండు దనకులక్రమము
లరసి తా నిలు[3]వక యన్యవర్తనము
లరయుచు నతులదోషాచరుండైన
గురుదూషకుండైనఁగులశిక్షుఁడైన
నారయ గోబ్రహ్మహత్యాదిఘోర
దారుణకర్ముఁడై తనరువాఁడైన
వధకు నర్హుఁడు కాఁడు వసుధపై నెన్ని
విధములనైనను వివరించిచూడ.
నట్టి దుర్జనునకు నట్టి క్రూరునకు
నట్టి పాపాత్మున కాజ్ఞ యేమనిన:
నతనికులంబున కంత్యంబు సేసి
పతి దనభూమిలోపల నుండనీక
తగ వెడలించుటే[4]ధర్మంబు సుమ్ము.
జగదీశ! యిపుడు విశ్రవసుపుత్త్రుండు
మోక్షంబుఁగోరి నీ ముందఱ నిలిచె;
మోక్షకామునిఁజేయు ముదము దీపింప.
భావించి నీ పేర భవునిఁబ్రతిష్ఠ
గావింపు మున్నీటికట్టపై నొప్ప
రమణమై నొక ముహూర్తములోన."ననుచుఁ
గ్రమమొప్పఁదెలిపి యా కమలజుండరిగె.
నా వేళ రఘురాముఁడాసన్నుఁడైన
పావని వీక్షించి పలికె నిట్లనుచు:
"సన్నుతబలశౌర్య! సాహసధుర్య!
పన్నగాశనవేగ! పరమానురాగ!
మా కార్యమీడేర్చి మము నుద్ధరించి
మా కీర్తి నెగడించి మముఁబ్రోచి తీవు.
వినయవిక్రమధైర్యవిఖ్యాతులందు
నినుఁబోల రెవ్వరు నిఖిలలోకములఁ.
గావున నిపుడొక్క కార్యమీడేర్పు.
మా విధ మెట్లన నది యెఱిఁగింతు:
నగచరాధీశ! యత్యంతవేగమున
నగణితఫలరాశియగు కాశిదాసి
కరమొప్ప నొక్కలింగముఁగొనితెమ్ము.
[5]పరగంగ నిన్నూటపదియోజనములు

1. యీతఁడు విప్రదేహంబు. 2. పరిహరింపఁగలేక పాపియై. 3.పక. 4. దండంబు. 5.పరగ నిన్నూటనల్వది.

గల దిచ్చటికి; రెండు గడియలలోన
నిలువక చనుదెమ్ము. నీ వాహవమున
ధరమీఁదఁబడిన నా తమ్ముని కొఱకు
నిరుమూఁడులక్షలు నిఱువది వేలుఁ
బదియోజనంబులఁబవనవేగమునఁ
గదలి మందులకొండ గ్రక్కనఁదెచ్చి
తిరుగ నెప్పటిచోటఁ దిరముగా నునిచి
యరుగుదెంచితి వప్పు డరజాములోన.
నదిగాన నీ కిది యధికమే?"యనిన
ముదమున నుప్పొంగి మ్రొక్కి వీడ్కొనుచు
నరిగి యప్పుడు మహేంద్రాచలంబెక్కి
యురుతరశక్తిమై నుంకించి యెగసి
ఘనతరంబగు కాశికాపురి డాసి
యనఘతరంగిణి నా గంగఁగ్రుంకి
కాశికానిలయుని ఘను విశ్వనాథు
నీశు దయాలోలు హితపరిపాలుఁ
గని మ్రొక్కి నుతి సేసి కదలి యా ఘనుఁడు
ఘనబుద్ధి నొక్క లింగమును గైకొనుచు
నధికవేగంబున నరుదెంచుచుండె.
బుధజనవినుతుఁడా భూమీశుఁడపుడు
హనుమంతురాకకు నటచూచి చూచి
"తనరంగ నిట ముహూర్తము చేరవచ్చె;
చనుదేఁడదేమొ? రాక్షసుఁడెవ్వఁడైనఁ
జెనఁకిన జగడంబు సేయుచున్నాఁడొ?
ఏమి కార్యమొ?" యని యిచ్చఁజింతించి
"యీ ముహూర్తము దప్పకిట లింగమొకటి
యెనయఁబ్రతిష్ఠింతు నిసుకచే."ననుచు
జననాథుఁడపుడు సుస్థలమున కరిగి
కరమున నొక్కలింగము గాఁగ నిసుకఁ
గరమొప్పఁజేసినఁగంజాక్షి సీత
నందిఁగావించె నా నగజాధినాథు
ముందర నిసుకచే. మొగి రామవిభుఁడు
నాయెడఁ బూజసేయఁగడంగునంత
వాయువేగంబున వాయునందనుఁడు
నరుదెంచి రఘురామునడుగుల కెఱఁగి
ధరణీశుఁడుంచిన దర్పకారాతిఁ
గనుఁగొని ఖిన్నుఁడై కళవళంబంది
తనువు గంపింప గద్గదకంఠుఁడగుచు
నంజనాసుతుఁడప్పు డనియె రామునకుఁ
"గంజాప్తకులనాథ! కాశికి నన్నుఁ
బనిచినఁబనిపూని బ్రహ్మాదిసురలు
గనుఁగొన నచటిలింగమును దెచ్చితిని.
ననుఁబంచి యిచ్చట నగజాధినాథు
ననుపంగ నీతియే యుర్వీశచంద్ర!
యనువొంద నేను దే నర్హుండఁగానొ?
మనమున నా మీఁద మక్కువలేదొ?"
యనుడు రాముఁడు మందహాసంబు సేసి
హనుమంతుఁజూచి యిట్లనియె:"నా కరయఁ
దమ్ములలో నొక్క తమ్ముఁడ వీవు;
నెమ్మితో నీ మీఁద నెయ్యంబు ఘనము
'ఈ ముహూర్తముఁదప్ప నీ'నని శివునిఁ
గామించి యిసుకచేఁ గావించి తేను.
నంతలోనన నీవు నరుగుదెంచితివి.
సంతోషమయ్యె. నీశర్వు నవ్వలికిఁ
దెమలించి నీ తెచ్చుదేవుని నిలుపు
మమరులు వొగడంగ" ననిన వాయుజుఁడు
ముదమంది తనవాలమున నీశుఁజుట్టి
కదలించి కదలించి కదలింపలేక

మదిలోన శంకించి మఱియు నుంకించి
మెదలింపఁజాలక మిగులఁజింతించి
"యక్కటా! మున్ను ద్రోణాచలంబేను
దక్కక యగలించి తనరఁదెచ్చితిని.
భుజగకంకణుతోడ భూతాళితోడ
రజతాద్రి నెత్తిన రావణునకును
ఎత్తంగ నలవిగా కెసగుసౌమిత్రి
నెత్తితి నింద్రాదులెల్లఁగీర్తింపఁ.
దటుకున మేరుమందరములనైన
బొటవ్రేలఁజిమ్ముదు భూరిసత్త్వమున.
నిది కడువ్రేగయ్యె నీ రీతి. నాకుఁ
బదిలంబు దప్పెనో? భానువంశజునిఁ
గినిసి యేఁ[1]దూఱఁబల్కిన పాపముననొ?
కనుఁగొన నిటుగాక కాశీశు నిటకుఁ
జేకొని యేను దెచ్చిన[2]కతంబుననొ?
కాకున్న నిది యేల ఘనమయ్యె?"ననుచుఁ
బదిలంబుగాఁదన బలమెల్లఁగూర్చి
త్రిదశులు వెఱఁగందఁ దివిఱి వెండియును
నగచరేశ్వరుఁడు దైన్యముతోడ నభవు
నగలించలేక బాహాసత్త్వమెడలి
పటురక్తముల్ గ్రక్కి ప్రాణముల్ గలఁగి
యట మూర్ఛతోడ నయ్యవనిపైఁద్రెళ్లె.
నా సమయంబున నా రామవిభుఁడు
భాసురమృదుకరపద్మముల్ సాచి
హనుమంతు నెత్త నొయ్యన మూర్ఛ దెలిసి
జననాథవరునకు సాష్టాంగ మెఱఁగి
"జయ భూమిజాస్వాంతజలజషట్చరణ!
జయ ఘోరకుటిల రాక్షసచయహరణ!
జయ ఖండితోద్దండ శర్వకోదండ!
జయ శోషితాబ్ధి ప్రచండోరుకాండ!
జయ రావణోన్నతశైలామరేంద్ర!
జయ భక్తహితపూర్ణసత్కృపాసాంద్ర!
జయ నిర్మలాత్మ! సజ్జన కల్పభూజ!
జయ పద్మబాంధవ శతకోటి తేజ!
నీ మహిమంబులు నేర్తురే తెలియ
నా మహేశ్వరుఁడైన నమరేశ్యుఁడైన
నాగేంద్రుఁడైన నా నాకేంద్రుఁడైన
వాగీశుఁడైనను వసుధాతలేంద్ర!
ఏ నిన్ను నెఱుఁగంగ నెంతటివాఁడ?
నే నిన్నుఁగొనియాడ నెంతటివాఁడ?
బేలనై మీరు నిల్పిన యీశు నెఱుఁగ
కీ లీలఁదెమలింప నెంచినయట్టి
నా తప్పు లోఁగొని నన్ను మన్నించి
యీ తఱి మీ యాజ్ఞ నేఁదెచ్చినట్టి
యీ యీశునకు వెర వెఱిఁగింపు"మనుచుఁ
బాయనిభక్తితోఁబ్రణుతించుచున్న
హనుమంతుఁజూచి యిట్లనియె రాఘవుఁడు:
"మనమున నీ వేల మఱిఁగెద విట్లు?
నీవు దెచ్చిన కాశినిలయు నిచ్చోట
పావని! నిలుపు. మీ భవునకు మున్ను
ప్రీతిఁబూజ లొనర్తుఁ; బిదప నా యీశు
నాతతభక్తితో నర్చింతు; సకల
భూజనంబులు నిట్లు పూజగావింతు.
రాజాహ్నవీజలం బవనిలో జనము
తెచ్చి నీ తెచ్చిన దేవున కర్థిఁ
జెచ్చెర నిట యభిషేకంబు సేయ
నతఁడొనర్చిన బ్రహ్మహత్యాది లఘుము
లతనిఁబొందవు; కీర్తు లలర సిద్ధించు;

1. మాఱువల్కిన. 2. పాపముననొ.

నతులిత పుత్రపౌత్రాభివృద్ధియును
నతులభోగంబులు నమరంగఁగల్గు."
నని పల్క హనుమంతుఁడతి ముదంబంది
మనమున సంతోష మగ్నుఁడైపొంగెఁ.
బరమాత్ముఁడట యుమాపతిఁబ్రతిష్ఠించి
యురుభక్తిఁదగ షోడశోపచారములఁ
గరమొప్ప మునుమున్ను గాశికావాసుఁ
దరణివంశ్యుఁడు సొంపుదనరారఁబూజ
గావించి పిదపఁదాఁ గావించు శివుని
భావించి యర్చించెఁ బరమహర్షమున.
రమణఁబూవుల వాన రఘురాముమీఁద
నమరులు గురియించి రగచరుల్ చెలఁగ.
నంత విభీషణుం డధిపతి కనియె
సంతోష ముప్పొంగ:"జగతీశ! యిప్పు
డీ కట్ట తెరువుగా నెవ్వరికైన
రాకుండఁజేయు మో రామ! లంకకును'
నావుడు హర్షించి నలినాప్తకులుఁడు
నా విభీషణుఁజూచి"యౌఁగాక!"యనుచు
నడరంగ నట గొన్నియడుగులు మఱలి
నడు సేతుమీఁద నున్నతితోడ నిలిచి
కపులుగ్రముగ మున్ను కట్టినయట్టి
విపులబంధములెల్ల వీడెనో యనఁగఁ
దన సహోదరుచేతి ధనువందిపుచ్చు
కొని వేగమున ధనుష్కోటి గావించి
"పరదారగమనంబు బ్రహ్మహత్యయును
గురుజనద్రోహంబు గోగణవధయు
సోదరీ రతియును సురఁగ్రోలుటయును
వేద దూషణమును విత్తాపహృతియు
సుందరీచ్ఛేదంబుఁజోరసంగంబు
మందిరదహనంబు మాంసభక్షణము
మొదలైన పాతకంబులు సేసియైనఁ
గదిసి యిచ్చట నవగాహంబు సేయఁ
బురుషముఖ్యున కబ్బుఁ బుణ్యసంఘంబు
నరుదార నాయువు నారోగ్య మెపుడుఁ
బరహితాచారసౌభాగ్య సంపదలుఁ
జిరకీర్తులును వేగ చేకూరు."ననుచు
నా రాఘవేశ్వరుండపుడు పుష్పకము
నారూఢగతి నెక్కి యధికమోదమున
నమరులు దీవింప నగచరుల్ వొగడ
నమరంగ నెప్పటియట్ల పుష్పకము
ఘనవేగమునఁజన గగనమార్గమున
మనుకులేశ్వరుఁడంత మహిపుత్రి కనియె:
"హిమకరబింబాస్య! యిదె విభీషణుఁడు
మముఁగన్నచోటు సమ్మదమున వచ్చి.
యిక్కడఁ గుశతల్ప మేను గైకొంటి;
నిక్కడ నుండితి నేకతంబుగను.
బూని బ్రహ్మాస్త్ర మద్భుతశక్తి మెఱసి
యేను బయోధిపై నిక్కడఁదొడుగ,
[1]నదులతో నన్నదీనాథుండు వచ్చి
ముదముతో ననుఁగాంచి మ్రొక్కినచోటు.
అలఘువిక్రమశక్తి నమ్ము సంధించి
జలజాస్య! యిక్కడఁజంపితి వాలిఁ.
బుష్క[2]లబహుఫలాద్భుతకాననంబుఁ
గిష్కింధఁగంటె సుగ్రీవుపట్టణము."

1. వరుణుండు సనుదెంచి వంద్యుఁడై నిలిచి- కరమర్థితో నన్నుఁగాంచె నిక్కడను. 2. ర.

ననియని[1]తెల్పుచో నా లోలనేత్ర
జనకనందన రామచంద్రుతో ననియె:
"జననాథ! సుగ్రీవు సతులతోఁగూడ
వినుఁడయోధ్యకుఁబోవ వేడ్క పుట్టెడిని.'
ననవుడుఁబుష్పకంబయ్యెడ నిలిపి
జనపతి పంచినఁజతురుఁడై యరిగి
తారాధినాథుండు దారాద్రికీర్తి
దారాపథంబునఁ దారాదిసతులఁ
జెలువొందఁదోడ్తేర సీతకు మ్రొక్కి
యెలమిఁబుష్పక మెక్కిరింపార వారు.
నెంతయుఁబదిలమై యేపు దీపింప
నంత నెప్పటిమాడ్కి నరిగెఁబుష్పకము.
నా లోన రఘురాముఁడా ఋశ్యమూక
శైలంబు డగ్గఱి జానకిఁజూచి:
"హితవానరానీక మీ ఋశ్యమూక
మతిలోక. మీ గిరి నర్థితోఁదొల్లి
[2]యలవడ మర్మంబు లరసి లో[3]మెఱసి
చెలువ! సుగ్రీవుతోఁజెలిమి సేసితిని.
ఆసన్నరవికిరణాసక్తకమల
భాసురోద[4]రముఁ బంపాసరోవరము
నిదె చూచితే; యొప్పు నీ పుణ్యసరసి
మృదులతీరంబున మెలఁత నిన్‌బాసి
బహుదుఃఖములఁబొందఁబవమానసుతుఁడు
మహితపుణ్యాత్ముండు మము వచ్చికాంచి
హృదయపద్మమునకు నింపు పుట్టించి
మదిరాక్షి![5]కాన్పించె మర్కటేశ్వరుని.
నొదవు కాననముల నొప్పుచునున్న
దదె శబర్యాశ్రమ మబ్జాయతాక్షి!
యలిగి యిక్కడ మహాహవకేళి వ్రాలి
బల[6]శాలియైన కబంధుఁజంపితిని.
నినుఁజెఱగొనిపోవు నీచు రావణునిఁ
గనుఁగొని పోనీక కడిమిమైఁదాఁకి
మిన్న కయ్యసురతో మెఱసి పోరాడి
యున్న తాయువు జటాయువు గూలె నిచట.
అదె యా జనస్థాన మబ్జాయతాక్షి!
[7]పొదలువనంబులఁబొలుపొందెఁజాల.
నదె శూర్పణఖ నుగ్రుఁడై ముక్కుసెవులు
గుదియంగ సౌమిత్రి గోసినతావు.
అదె చూడు ఖరదూషణాదిరాక్షసులు
మదమెత్తి చనుదెంచి మడిసినచోటు.
ఈ యెడ నన్నొగి నెలయించుచుండె
మాయామృ[8]గాకృతి మారీచుఁడేచి.
మదిరాక్షి! యిక్కడ [9]మఱివాఁడు మడిసె
నిదె పంచవటి సూడు. మిదె పర్ణశాల.
పటుమాయ నిక్కడ పంక్తికంధరుఁడు
కుటిలుఁడై మ్రుచ్చిలి కొనిపోయె నిన్ను.
నదె సుతీ[10]క్ష్ణాశ్రమ మాశ్రమరత్న.
మదె యగస్త్యాశ్రమ మబ్జాయతాక్షి!
యదె శరభంగుని యాశ్రమం బింతి!
యదె యత్రిమౌని పుణ్యాశ్రమభూమి.
యదె నీకు ననసూయ యంగరాగములు
హృదయరాగముతోడ నిచ్చినచోటు.

1. చూపు. 2. శరణాగతుండునై చనుదెంచుటయును- గరుణ సుగ్రీవునిఁ గాన్పించుకొంటి- నా.
3. బెరసి. 4. క. 5. రావించె. 6. విక్రమాంధుఁగ. 7. యొదవుకాననములనొప్పుచున్నదియు.
8. గంబైన. 9. మడిసె నా నీచు- ఇదె. 10. క్ష్ణమునీంద్రునాశ్ర.....

అదె చిత్రకూటాద్రి; యక్కడ నన్నుఁ
బదిలుఁడై భరతుండు ప్రార్థించి చనియె.
విమలకాననముల విలసిల్లుచున్న
యమున యల్లదె కంటె యనతిదూరమున.
ముదమొప్ప బహుదివ్యమునులు సేవింప
నదె చూచితే గంగ యమలతరంగ.
యొదవిన కొలఁకుల నుద్యానతతుల
నదె శృంగిబేర మొప్పారుచున్నదియు.
నదె గుహుండేతెంచి యర్థితో మనల
గదిసి కాంచినయట్టి కమనీయభూమి.
యదె సరయూనది యధికయూపములఁ
బొదిగొన్నతటములఁబొదలుచున్నదియు.
నదె యయోధ్యాపుర; మబ్జాక్షి! మ్రొక్కు
మదె కానవచ్చె నాయతపుణ్యరాశి."
యని భూమిజకు రాముఁడర్థితోఁ[1]జూప
ఘనమైన వేడ్కలఁగపులు రాక్షసులు
బహురత్న కాంచనప్రాసాదతతుల
బహుతోరణంబుల బహుపతా[2]కలను
బహువారణంబుల బహుతురంగముల
బహురథోత్కరముల భటకదంబముల
నమితవైభవముల నతులమై యొప్పి
యమరావతియుఁబోలె నమరునప్పురము
నినిచిన వేడ్కల నెఱి నిక్కినిక్కి
కనుఁగొనఁ దొడఁగిరి కడఁకతో. నంతఁ

భరద్వాజు నాతిథ్యము

బదునాలు[3]గేండ్లను బరిపూర్ణమైన[4]ఁ
బదపడి యా శుద్ధపంచమినాఁడు
అశ్రాంతశుభతేజుఁడగు భరద్వాఁజు
నాశ్రమోపరివీథి నా విమానంబు
ధీయుక్తి రాముండు దివి నిల్పి డిగ్గి
యా యాశ్రమంబున కర్థి నేతెంచి
యమ్మునిపాదంబులందు మోదంబు
గ్రమ్మఫాలస్థలి గది[5]యించి మ్రొక్కి
మునిచేత దీవనల్ ముదమొప్పఁబడసి
వినయరసావేశవివశుఁడై పలికె:
"నేను మీ దగుసేమ మేమియు నరయ
గానఁ;[6]గానకుఁబోయి కాలంబు దడసెఁ.
గలవుకదా? మీకుఁగందమూలములు,
ఫలములు, జలము; లపాయంబు లేక
యెల్లతెఱంగుల నెప్పుడు సెడక
చెల్లుఁగదా? మీకు శిష్టకృత్యంబు."
లనవుడు మునినాథుఁడా రామచంద్రు
వినయవాక్యంబులు నిష్ఠఁబాలింపఁ
గలవె సంకటములు; గలవె దుఃఖములు;
గలవె బాధలు పుణ్యకర్ముల కెందు?
నిత్యసత్యోన్నత! నీ ప్రసాదమున
నత్యంతసుఖుల మై యఖిలధర్మములు
సలుపుచు వేదోక్తసముచితక్రియలు
సలుపుచుఁ దపములు సలుపుచందుదుము.

1. జెప్ప. 2. కముల. 3. గవయేఁడుఁ. 4. వదలకప్పు శుభకృద్వత్సరమందు- మదిలోన నుప్పొంగి మాఘమాసమునఁ-బదపడి.... 5. యంగ. 6. క పోయిన.

నీ విందు విచ్చేసి నెమ్మి నేఁబనుపఁ
గా వీడుకొనిపోయి క్రమ్మఱ నిందు
విచ్చేయు నీ లోని వృత్తాంతమెల్ల
నచ్చుగాఁబొడగంటి నధ్యాత్మదృష్టి.
నరయ నీ చేసిన యద్భుతక్రియల
నరిది యనుష్ఠింప నా దివ్యులకును.
నీవరణ్యములకు నిష్ఠ దీపింపఁ
బోవుట మొదలుగా భోగంబు లుడిగి
ఘనజటాభారవల్కలము[1]లు దాల్చి
పనివడి భరతుండు భక్తి వాటించి
నీ పాదుకలయందు నిఖిలరాజ్యంబు
రూపించి నిలిపె నారూఢమానసుఁడు;
చెప్ప నక్కజమైన చిత్తానురక్తి
నెప్పుడు నీ రాక కెదురు వీక్షించు.
నీవు నీ తమ్ముని నెయ్యంబుఁదలఁచి
వేవేగఁ[2]బ్రోవ భావింపంగవలయు.
వనవాసమున డస్సి వచ్చినవాఁడ,
వనఘ! మా యాశ్రమమందు నేఁడుండి
భూపాల! నీ వెల్లిప్రొద్దునఁగదలి
మాపంపు గైకొని మఱిపొమ్ము; విందు
గావింతు."నని చెప్పి ఘనతపోమహిమ
నా వేళ రాముఁ డత్యాశ్చర్యమంద
నా మహామునివరుఁడాత్మలోపలను
గామధేనువుఁగుతుకముతోడఁదలఁప
మిలమిలమెదలెడిమృదుతరాన్నమును
ఫలములు ఘృతము సూపము లపూపములు
సరవితో శాకముల్ శర్కరల్ పెరుఁగుఁ
బరమాన్నమును నాన[3]వాలును జుంటి
తేనియల్ [4]శిఖరులుఁదియ్యఁజూఱులును
బానకంబంబళ్లుఁబచ్చళ్లు జున్ను
వరుగులు వడియముల్ వాసనోదకము
లురుతరరుచి నొప్పునూరుఁగాయలును
మొదలైన వా వేల్పు మొదవు గల్పింప
ముదమునఁగపిదైత్యముఖ్యులతోడ
నచ్చపుభక్తితో నా రామచంద్రుఁ
డిచ్చ మెచ్చుచు భుజియించి[5]యున్నంత
నా భరద్వాజుఁడిట్లనియె రామునకు:
"శోభనగుణధామ! సుగుణాభిరామ!
యేము నీకొక వరంబిచ్చెద [6]మిపుడు;
కామింపు మనుటయుఁగరములుమొగిచి:
"పోఁడిగా సాకేతపురము చుట్టునను
మూఁడుయోజనములు మునినాథ!వినుఁడు:
ఏచి తలిర్చుచు నెల్లకాలమును
బూచుచుఁబండుచు భూజంబు లుండ
వరమిందు; మఱియొండువరము నేనొల్లఁ
గరుణింపు."మనవుడుఁగరుణించెమౌని.
యాయాగిఁజరితార్థులైరి వానరులు
మాయని హృదయసమ్మద[7]మునఁబొంగి
యప్పుడు రఘుపతి యనిలనందనునిఁ
దప్పక చూచి యుదాత్తుఁడై పలికె:

1. లతోడఁ–బని. 2. బోయి. 3. బాలును. 4. సిగరలుఁ. 5. చెయ్యార్చి–యున్నతఁ జంద్రకాంతోపల స్థలిని–నున్న శ్రీరాముని నొసర వీక్షించి –యా భర.... 6. మీవు. 7.లీలఁబొదలి.

"నతులసత్త్వోన్నతి నత్యంతవేగ
రతి శృంగిబేరపురంబున కరిగి
భూరిమానసు గుహుఁబుణ్యాత్ముఁగాంచి
మారాక యతనికి మఱి యెఱిఁగించి
యా యున్నతాత్ముచే నట వోవుత్రోవ
ధీయుక్తి నెఱిఁగి నందిగ్రామమునకు
నరిగి మా భరతున కతిశుభవ్రతున
కురుదయారతునకు నున్నతాత్మునకు
నేము వచ్చితి మని యెఱిఁగించి రమ్ము;
పో, మారుతాత్మజ! పొమ్ము."నావుడును
మారుతాత్మజుఁడును మానుషవేష
ధారియై యరిగి యత్యంత వేగమున
గంగాతరంగిణిఁ గడఁకతో దాటి,
శృంగిబేరమునకుఁ జెచ్చెరఁ బోవఁ
బరహితాత్మకుఁడైన పరమేశురాక
యరసి కానక గుహుఁడాత్మలోపలను:
"నన్నేలు శ్రీరామ నరలోకవిభుని
సన్నుతపదపంకజంబులు గొలిచి
పోలేక నిలిచితి భూరిదుర్గముల
నే లీల మెలఁగిరో? యెందున్న వారొ?
శరభభేరుండ రాక్షసవహ్నిభుజగ
గరళబాధలచేతఁగ్రాఁగిరో? కాక
లేకున్న వ్రతము సెల్లినమీఁద మగుడి
రాకయుండునె రఘురాముండు? వలికి
తప్పునె? కార్యంబు దప్పె. నే నింక
నిప్పుడే సొదసొచ్చి యెనయుదు రాము.'
నని మనంబున నున్న యాందోళ ముడిగి
తన సతీసుతులును దమ్ములుఁదాను
సొరిది గుండమునందు సొదఁబేర్చి మిగుల
దరికొల్ప ననల ముదగ్రమై మండ
[1]నరలేనిభక్తితో నా గుహుండపుడు
ధరణీశుఁడగు రాముఁదలఁపులో నిలిపి
యయ్యగ్నిలోఁజొర నరుగుదేరంగ
నయ్యెడ హనుమంతుఁడడ్డమై నిలిచి:
"యుడుగక తన వ్రతంబొనరఁజెల్లించి
పుడమితేఁడిదె వచ్చు; బొంకుగా దెల్లి;
పదపడి యగ్నిలోఁబడిన శ్రీరాము
పదముల యా."నంచుఁబలికిన నాతఁ
డనిలజునకు మ్రొక్కి యా రాముురాక
కనుచరసహితుఁడై హర్షంబునొందెఁ.
బరగ నగ్గుహుడు సంభావింప నరిగి
యురుపుణ్యనిధి సరయూనది దాటి
పోవ నందిగ్రామమున భరతుండు
పావనచరితుండు భావంబులోన:
"నా రామలక్ష్మణు లవనినందనయు
నే రీతినున్నారొ? యేమైనవారొ?
యెన్నిన పదునాలుగేండ్లును నయ్యెఁ;
గ్రన్నన రాముఁడిక్కడికి రాఁడేమొ?
మోసపోయితి; నాఁడె మునివృత్తి రాము
భాసురకోమల పాదపద్మములు
నా సుమిత్రాపుత్రుఁ[2]డర్థితోఁగొలిచి
యాస మీఱఁగఁ దోన యరిగినరీతి
నరుగలేనైతి? నే నా రాముఁబాసి
ధరణి నే విధమునఁదనువు ధరింతుఁ.?

1. నరుదైన. 2.డగు లక్ష్మణుండు – అసమీఱఁగఁగొల్చి.

"బదునాలుగేండ్లను బరిపూర్ణమైన
సదయుఁడై రఘుపతి సనుదేక యున్న
ఘనమైనసౌదఁబేర్చి కడఁకతోఁజొత్తు."
నని నిశ్చయంబుగా నాడినప్రతిన
హితమతి రిత్తవోనిత్తునే?'యనుచు
మతి నిశ్చయము సేసి మంత్రులకనియె:
"శాత్రవమదహారి శౌర్యసంపన్నుఁ
బాత్రు శత్రుఘ్నునిఁబట్టంబుఁగట్టుఁ;
డే నగ్నిలోఁజొచ్చి యేఁగెద రాముఁ
గానంగ:"ననిన నా ఘనుఁజూచి యపుడు
శత్రుఘ్నుఁడిట్లను:"జగతీతలేశ!
ధాత్రి నాకేల? యీ తనువు నాకేల?
నీ పాదములుగొల్చి నీ తోడఁగూడి
యేపారఁగా నేను నేఁగుదెంచెదను."
అని కృతనిశ్చయులైన వారలను
గనుఁగొని భీతులై కలఁగి రందఱును

హనుమ భరతునకు రాఘవుల సేమ మెఱిఁగించుట

నా సమయంబున నధికవేగమున
నా సమీరాత్మజుఁడరుదెంచి భరతుఁ
గనుఁగొని వినతుఁడై కరములు మొగిచి
కొని నిల్వఁగాకుత్స్థకులుఁడిట్టులనియె:
"నీ కులంబెయ్యది? నీకుఁబేరేమి?
చేకొని యిటకు వచ్చినపని యేమి?
యెవ్వండ? వెందుండి యెటవోయె?"దనిన
నవ్వసుధేశుతో ననిలజుండనియెఁ:
"గపి నేను; రఘురాముగాదిలిబంటఁ;
దపనకులాంభోజతపనుఁడున్నతుఁడు
తన పుణ్యచరిత ముత్తములెల్ల మెచ్చ
వనవాససమయంబు వలనొప్పఁదీర్చి
సౌమిత్రియును దాను జనకనందనయు
రాముండు వచ్చి యరణ్యముల్ విడిచి
నెమ్మితో ముందఱ నీ సేమ మరసి
రమ్మన్న వచ్చినరాక యీ రాక!"
యనవుడు భరతుఁ[1]డత్యంతహర్షమునఁ
గొనకొని పులకించి కోర్కి దీపింప:
"రా పుణ్యవత్సల! రా కపిశ్రేష్ఠ!
రా పవనాత్మజ!ర."మ్మంచుఁదిగిచి
నరనాథసుతుఁడు వానరనాథచంద్రుఁ
గరము సమ్మదమునఁగౌఁగిటఁజేర్చి
గజమాల్యమణులిచ్చి గజముల నిచ్చి
గజరాజగమనలఁగరమర్థినిచ్చి
కనకాంబరంబులుఁగడువేడ్క నిచ్చి
వినుతభూషణములు వెలయంగ నిచ్చి
తగుపట్టణము లిచ్చి ధనకోటులిచ్చి
యగణితగుణధీరుఁడనియె మారుతికి:
"నడవుల కరిగి రామావనీవిభుఁడు
దడసిన[2]కాలంబు దలఁప నచ్చెరువు!
ఎందెందు వర్తించె? నెందెందుఁబోయె?
నెందున్నవాఁడిప్పు డినకులేశ్వరుండు?
నీవు రాఘవునకు నిజదూత వగుట
[3]నీ విధంబంతయు నెఱిఁగింపు మనఘ!

1.డు నగ్నిఁజొచ్చుటయు - మనమున వర్జించి మారుతిఁజూచి - రా పుణ్య.... 2. కార్యంబు. 3. యీ.

యిచ్చలోపల నమ్మ నీ పలుకేను;
వచ్చుట నిక్కమా వనచరాధీశ!"
యనవుడు విని నవ్వి యవ్విమలాత్ముఁ
డెనసినభక్తితో నేర్పడఁబలికె:
"మీ తండ్రి దశరథ మేదినీశ్వరుఁడు
భూతలరాజ్యప్రభుత్వంబు మాన్పి
యడవికిఁబొమ్మన్న నన్నరేశ్వరుఁడు
జడలు వల్కలములు శాంతుఁడై తాల్చి
భానుప్రభాభాసి పాదచారమున
జానకీలక్ష్మణసహితుఁడై వెడలి
చిత్తసమ్మదమునఁజిత్రకూటాద్రి
నుత్తమమునిగోష్ఠి నున్నచో నీవు
భూరాజ్యమొల్లక పోయి మీ యన్న
నారాధనము సేసి యర్థిఁబిల్చుటయు
బతి రాకయున్నఁదత్పాదుకాయుగళ
మతిభక్తియుక్తిమై ననురక్తి నడిగి
తలమోచికొని వచ్చి ధారుణీరాజ్య
ఫలభోగ ముడిగి తపస్వి వైతిచట.
కుటిలదానవబలక్రూరదుర్గమున
కట రాఘవుఁడు దండకారణ్యమునకుఁ
జని శరభంగునాశ్రమభూమి నిలిచి
మునుల నూఱడఁబల్కి ముదమొప్పఁబోయి
యా జనస్థానంబునందున్న దైత్య
రాజు చెల్లెలిఁబట్టి రాజసంబొప్ప
నలి మీఱ నా శూర్పణఖముక్కుసెవులుఁ
గొలఁదికి మొదలంటఁగోసి పోవైచి
ఖరదూషణాదిరాక్షసులఁబెక్కండ్ర
నరభోజనులఁబదునాల్గువేవురను
జంపి యక్కడఁబర్ణశాలలో నుండఁ
దెంపుమై రాక్షసాధిపుఁడు ప్రేరేప
మారీచుఁడనియెడు మాయావి యొకఁడు
భూరిమృగాకృతిఁబొడసూపుటయును
మృగనేత్ర సీత యా మృగము నీక్షించి:
"మృగ మొప్పు;నాకు నీ మృగముఁదేవలయు."
ననవుడు శరచాపహస్తుఁడై దాని
వెనుకొని రామభూవిభుఁడొగి నేయఁ
గూలెడు నప్పు డా కుటిల రాక్షసుఁడు:
'హా లక్ష్మణా!'యను నార్తరావమున
నారూఢిఁజీఱిన నతివ భీతిల్లి
యా రాఘవానుజు[1]ననుప నచ్చటకు
మునివేషధారియై ముద్దియ నెత్తి
కొనిపో[2]వు రావణుఁ[3]గూడి పోనీక
ఘనుఁడు జటాయువు గని యడ్డపడిన
ననిమొన భర్జించి యతని నిర్జించి
దనుజాధిపతి సముద్రము దాటిపోయి
తన లంకలోనియుద్యానంబునందు
సీతామహాదేవిఁజెచ్చెర నునిచి
యాతత[4]జయశాలియై[5]యుండె; నంత
మాయామృగముఁజంపి మఱి రామచంద్రుఁ
డాయాసపడి ఖిన్నుఁడై వచ్చి వచ్చి
సౌమిత్రిఁబొడగని:"జానకి డించి
యేమిటి కిట వచ్చి తీ."వంచు[6]వగచి
యతఁడుఁదానును గూడి యా పర్ణశాల
కతిరయంబున వచ్చి యందులో సీతఁ

1. ననిచె నచ్చటను. 2.వ. 3. గొనిపోవ. 4. బల. 5. ప్రీతినుండె. 6.ఁగినిసి.

బొడగాన కిరువురు భూరిశోకమునఁ
బడి[1]యింతి వెదకుచు బహుదుర్గములను
బోవుచో రావణుభుజశక్తిఁదూలి
వావిరి లోఁదాఱి వసుధపైఁ గూలి
యున్నజటాయువు నొయ్యనఁగదిసి
యన్నీచదుర్దశ నద్దశాననుఁడు
గావించి సీత లంకకు నెత్తికొనుచుఁ
బోవుట యతనిచేఁబొందుగా నెఱిఁగి
యా విహంగాధీశు[2]నపుడు దహించి
పోవుచు వనదుర్గభూములు గడచి
ముందట నా ఋశ్యమూకంబు గాంచి
యందు సుగ్రీవునకై వాలిఁజంపి
తారతో నాచంద్రతారార్కముగను
నా రాజ్యమంతయు నాతని కిచ్చె;
నిచ్చిన సుగ్రీవుఁడెంతయు[3]మెచ్చి
విచ్చలవిడి సీత వెదకెడికొఱకు
లక్షల రెండేసిలక్షలఁగపుల
నక్షీణబలుల మహాయశోధనులఁ
బదిదిక్కులకుఁబంపఁబఱచి వానరులు
వదలక వెదకంగ వచ్చి సంపాతి:
"సీత యున్నది లంకఁ; జింతింపవలవ;
దీ తెఱంగిటుసేయుఁడిటమీఁద."ననిన
జలరాశి నూఱుయోజనము[4]లే దాటి
నలిఁగి యశోకవనంబులో నున్న
వైదేహిఁగని యానవాలు నే నిచ్చి
యా దేవి మాణిక్య మర్థి నిచ్చుటయు
నది దెచ్చి యిచ్చిన నవనివల్లభుఁడు
ముదమంది విస్మయంబును బొంది యపుడు
సకలశాఖామృగసహితుఁడై పోయి
యకలంకవిక్రముం డబ్ధి బంధించి
లంకపై విడిసి యలంకృతశక్తి
లంకేశుఁజంపి కళంకంబు లుడిపి
యవ్యయశ్రీయుక్తి నా లంకఁబుణ్య
[5]భవ్యు విభీషణుఁబట్టంబు గట్టి
పావనాత్మకులైన బ్రహ్మాది సురల
చే వరంబులు గొని చెలువగ్గలించి
హితమతి సురలతో నేఁగుదెంచుటయు
నతిభక్తి మీ తండ్రి యడుగుల కెఱఁగి
యనలముఖంబున నతిశుద్ధయైన
జనకజఁగైకొని సమ్మదంబొప్ప
ఖ్యాతి పెంపొంద నా కపులు రాక్షసులు
బ్రీతి సుగ్రీవవిభీషణాంగదులు
బలసి తన్గొలువఁబుష్పక మెక్కి వచ్చి
ఫలితవిక్రమయశోభరితుఁడై విభుఁడు
ఆ భరద్వాజసంయమి యాశ్రమమునఁ
బ్రాభవస్ఫురణ మొప్పఁగ నున్నవాఁడు
చందనచంద్రికాసమచారుకీర్తి;
యిందెల్ల భంగుల నెల్లి విచ్చేయు."
ననవుడు భరతేశుఁడతనివాక్యముల
జనితానురాగుఁడై శత్రుఘ్నుఁజూచి:
"తడయక నీ వయోధ్యాపురంబునకుఁ
గడువేగమునఁబోయి కడఁక దీపింప
నాయతమంగళాయతనమై యొప్పు
నీ యుత్సవము వీట నెల్లఁ జాటింపు;

1. యంత. 2. నచట. 3. నుబ్బి. 4. లు. 5. భా.

గొనకొని మన[1]రాముకొలువు కూటమున
ఘనసేతుబంధాదికథలు వ్రాయింపు;
దేవగేహములు భూదేవగేహములు
నీవు సన్నిధి నుండి[2]నెఱయఁబాటింపు;
వరరత్నతోరణధ్వజ పరంపరలు
పురవీథులందెల్ల భూషింపఁబంపు;
తరుణులఁబిలిపించి తగిన ముత్తెముల
వెరవార మ్రుగ్గులు వెట్టింపఁబంపు;
లలితవస్తువుల నిండ్లకు నెల్లఁబంపు;
కలయఁబౌరులనెల్లఁగైసేయఁబంపు;
శ్రీరామవిభుఁడు వేంచేసిన[3]శుభము
చేరువనృపులకుఁజెప్పంగఁబంపు;
కరితురగాదులక్రందు గా[4]నీక
పరువడిఁజతురంగబలములు[5]గొలువ
నెమ్మి మంత్రులతోడ నీవు వేగము[6]గ
నమ్మలఁగొలిచిర."మ్మని పనుచుటయు
ననఘుఁడు శత్రుఘ్నుఁడత్యంత వేగ
మున నయోధ్యకుఁబోయి ముదముదీపింపఁ
గరమర్థి రాఘవాగమనమంగళము
వరుసతో నిజబంధువరులకుఁజెప్పి
కౌసల్యతోఁ జెప్పి కైకతోఁ జెప్పి
యా సుమిత్రాదేవి కర్థితోఁజెప్పి
భరతుండు దనుఁబిల్చి పనిచినభంగిఁ
బురముసర్వంబును భూషింపఁజేసి
'యది యిది లేదు; కా.'దనకుండ[7]నిండు
చదు రొప్ప[8]నగరులు చక్కఁజేయించి
చందనకర్పూరజలములు గూర్చి
యందంద ముంగిళ్ల నర్థిఁజల్లించి
పురవీథులందు నొప్పుగ నవరత్న
వరతోరణంబులు వరుసఁగట్టించి
యనఘమానసులైన యా వసిష్ఠాది
మునులుఁబురోహితుల్ మునిపుణ్యసతులు
జననులు బంధులు సచివులు హితులు
వనితలు[9]ఁబౌరులు వరవృద్ధజనులుఁ
గొందఱందలములఁగొంద అశ్వములఁ
గొందఱు రథములఁగొంద తేనుఁగుల
నెక్కి యేతేరఁబెంపెక్కి శత్రుఘ్నుఁ
డెక్కుడుమహిమతో నెలమి దీపింపఁ
బంచమహావాద్యపటురవం బెసగ
నంచిత[10]గతి వచ్చె నన్న యున్నెడకుఁ.

భరతుని ప్రత్యుద్గమనము

దల్లులుఁదమ్ముఁడుఁదాను సేనయును
వెల్లియై భరతుండు వేడ్కతోఁగదలి
యెనయ రాఘవునకు నెదు రేఁగుచోట
హనుమంతుఁడనియె నుదాత్తుఁడై[11]భరతు:
"నదె చూడు రాఘవుం డా భరద్వాజు
సదనంబునందుండిచను[12]దెంచువాఁడు;
అదె చూడు పుష్పకం; బదెచూడు రాముఁ;
డదె చూడు కపిసేన; యదె[13]వచ్చెఁజూడు

1. రాజు. 2. నిష్ఠఁబాటించి. 3.విధము. 4. కుండ-ఁబ. 5. పంపు. 6. న. 7. నిండ్లఁజ. 8.నంగళ్లుఁ జక్క. 9. దాదులు. 10. స్థితి. 11.భరత!-యదె. 12.దెంచె వాఁడె. 13.వినవచ్చె.

సరయూప్రవాహ ముజ్జ్వల[1]శక్తి దాటు
తరుచరకలకలోద్ధత [2]పటుధ్వనులు."
నన విని భరతేశుఁడవ్విమానంబుఁ
గనుఁగొని యుబ్బి గద్గదకంఠుఁడగుచుఁ
గన్నంత దవ్వులఁ గడుభక్తి మ్రొక్కి
యన్నకు సాష్టాంగ మక్కడ[3]నెఱఁగి
యుదయాద్రిపై నున్న యుదయార్కుపగిదిఁ
బదిదిక్కులకు బ్రభాపటలంబు బర్వఁ
బుష్పకారూఢుఁడై పొలుపారుచున్న
నిష్పాపు రఘురాము నెఱిఁజేరి మ్రొక్కె.
నంత నా పుష్పకంబవనికి డించి
యెంతయు హర్షించి యినకులేశ్వరుఁడు
నొండొండ కావించె నొనరఁదల్లులకు
దండప్రణామముల్ దాను లక్ష్మణుఁడుఁ.
బరువడి వారును బరగ దీవించి
పరిరంభణముల సంభావించి రెలమి.
భరతశత్రుఘ్ను[4]లు భక్తితో రామ
ధరణివల్లభునకు ధరణినందనకుఁ
జతురత వెలయ లక్ష్మణునకుఁబ్రీతిఁ
గృతమతుల్ మఱియు మ్రొక్కిరి పుణ్యధనులు.
భరతశత్రుఘ్నులఁబరగ దీవించి
పరిరంభణముల సంభావించి రొప్ప.
నత్తఱి సీతామహాదేవి ప్రీతి
నత్తలకెల్ల నాయతభక్తి మ్రొక్కె.
మ్రొక్కినకోడలి మొగిఁగౌఁగిలించి
యొక్కట దీవించి రోలి నందఱును.
రామలక్ష్మణు[5]లును రాగిల్లి మ్రొక్కి
రా మహామునివర్యుఁడగు వసిష్ఠునకు.
నమ్మని దీవించి యాలింగనంబు
నెమ్మిఁగావించె నా నృపనందనులను.
రూపించి భరతశత్రుఘ్నులు ప్రీతి
నా పూర్ణహృదయులై యప్పుడు వచ్చి
తమ తల్లులకు మ్రొక్కి తగుభక్తి దొలఁక
విమలాత్ములై రాము వెనుకనున్నట్టి
యా విభీషణునకు నర్కసూనునకు
నా వాలిసుతునకు నటముఖ్యులైన
కపులకుఁబ్రియములు గావించి వారి
విపులసమ్మదమున వెసఁగౌఁగిలించి:
"యనఘులు నిజభృత్యులై మీరు గలుగ
ఘనకీర్తిజయములు గనియె రాఘవుఁడు;
జయమును గీర్తియు సాధించె రాముఁ
డయనయోదయవృత్తులై మీరు గలుగఁ;
జెలులు భృత్యులును నై చిత్తంబులింత
గలసినబంధువుల్ గలరె మా!"కనుచు
నేకొలందులుగాని హృదయసమ్మదముఁ
గైకొనుచుండిరి.కడఁకతో నంతఁ
దల్లులు బాంధవుల్ దమ్ములుఁగపులు
[6]వెల్లియై బలములు వేడ్క[7]ఁదో నడవఁ
దేజంబు మెఱయ నందిగ్రామపురము
రాజశిరోమణి రాముండు సొచ్చె.
నంతఁబుష్పకమున కర్చన లిచ్చి
యెంతయు భక్తితో నినకులేశ్వరుఁడు:

1. వృత్తి. 2. పద. 3.చేసి. 4. లఁబరగ రాముఁడును - బరిరంభణముల సంభావించె నంత- నత్తఱి 5.లట. 6.వెల్లువ. 7. నేతేరఁ.

"తలఁచినప్పుడు రమ్ము; ధననాథునొద్ద
నలకలోపల నుండు;"మని వీడుకొలిపె.
భరతుఁడప్పుడు రాము పజ్జకుఁజేరి
కరమొప్పఁగరములు గడుభక్తి మొగిచి:
"మీ పాదుకలయందు మేదినీభార
మేపార నునిచి యే నింతగాలంబు
నవధానమతితోడ నాలస్యముడిగి
యవనీశ! నీ రాజ్య మరసితి నొప్ప."
నని చెప్పి పాదుక లర్థి నొప్పించి
వినతుఁడై యత్యంతవినయంబు మెఱసి:
"వెలయ నయోధ్యకు వేంచేయవలయు;
నొలసినమునివేష ముచితంబు గాదు;
రాజమండనములు రమణమైఁబూనుఁ;
డీ జటాభారంబు లీ వల్కలములు
మానుఁడు మీ."రన్న మనుజవల్లభుఁడు
పూనిక నిండుట బుద్ధిలోఁ దలఁచి
"[1]యగుఁగాక;"యనవుడు నప్పుడు గదిసి
తగు నేర్పరులు వచ్చి తాత్పర్యమొప్ప
నొలసినకడఁకతో నురుజటాబంధ
ములు వీడ్వ నభ్యంగములు నాచరించి
తమ్ములుఁదాను నుత్సవజలస్నాన
మిమ్ములఁగావించి యినకులేశ్వరుఁడు
ప్రకటదివ్యాంబరాభరణమాల్యములు
నకలంకచిత్తుఁడై యమరఁగైసేసె.
ధరణీతనూజకు దశరథాంగనలు
కరముఁబ్రియంబునఁగైసేసి రెలమి.
సుదతులు దారాదిసుగ్రీవసతులు
ముదమొప్ప శృంగారములు సేసి రప్పు.
డా లోన హనుమంతుఁడర్థిఁదోడ్తేర
వేలసంఖ్యలు చెంచువిలుకాండ్రుగొలువ
లలితజటావల్కలంబులతోడఁ
గొలఁది మీఱినవేడ్క గుహుఁడేఁగుదెంచి
జవ్వాదిపిల్లులుఁజమరవాలములు
మవ్వంపు గజదంతమౌక్తికంబులును
గిటి[2]దంత వేణుమౌక్తికములు సర్ప
నిటలసంభవ[3]మణుల్ నిబిడశార్దూల
నఖములు భేరుండనఖములు సింహ
నఖములు కృష్ణాజినంబులు మిగుల
నాణెమౌ గోరోచనమును గస్తూరి
వీణెలుఁదేనియల్ వివిధంబులైన
ఫలములకావళ్లు భయభక్తులాత్మ
మొలవఁగానుకలుగా ముందఱఁబెట్టి
పొడగాంచి యానందమున రామునకును
దడయక సాష్టాంగదండంబు వెట్టి
నిటలాగ్రహస్తుఁడై నిలుచున్న గుహుని
జటిలత్వ మీక్షించి జనలోకవిభుఁడు
తన కృపాజలధి నాతని నోలలార్చి
చనవిచ్చి యమృతభాషల నిట్టులనియె:
"సురుచిరతేజ! చెంచులరాజ! నీదు
పిరిగొన్నభక్తియుఁబెంపును దెంపు
సొంపార నీ వాయుసుతునిచే వింటి;
నింపుగా మాలోన నీవు నొక్కఁడవు;

1. యవు.....–వివిధవిధిజ్ఞులు వెరవుభక్తియును –గలవారు కడఁకతో ఘనజటాబంధ....
2.దంష్ట్ర, దంష్ట్రికా మణుల్ కీచకసర్ప. 3. ములు.

కాన, యీ జడలు వల్కలములు విడిచి
పూనుము మా యట్ల భూపచిహ్నముల.'
నని యానతిచ్చిన నరిగి వల్కలము
లును జటాపటలంబులును వేగ విడిచి
సుమహితోదకముల సుస్నాతుఁడగుచు
విమలాంగుఁడై రామవిభునిసన్నిధికి
వచ్చినఁజూచి దివ్యములైన యట్టి
మెచ్చులసొమ్ములు మేల్మివస్త్రములు
నెట్టన నొసగిన నెఱయఁగైసేసి
దట్టంపుభక్తి భూధవుఁగొల్చియుండె.

అయోధ్యాప్రవేశము

నంత శత్రుఘ్నునియాజ్ఞ సుమంత్రుఁ
డెంతయు రయమున హితసమాహితుఁడు
బహురత్ననిర్మలప్రభ నొప్పుమిగుల
మహితార్కబింబసమంచిత రథముఁ
గొనివచ్చి యట రఘుకులభర్తయెదుర
నునిచిన శ్రీరాముఁడున్నతాత్మకుఁడు
తల్లులచరణపద్మములకు మ్రొక్కి
యెల్లవారును నెలుఁగెత్తి దీవింప
ననఘుండు సుముహూర్త మగుట భావించి
మునివసిష్ఠుఁడు తన ముందట నెక్కఁ
బృథుకీర్తులింపెక్కఁబృథివి పెంపెక్క
రథమెక్కె[1]జనమనోరథ మెక్కుకరణి.
నిరుపమతరభక్తి నిరతుఁడై[2]యపుడు
భరతుండు ధవళాతపత్రంబుఁబట్ట,
నా సుమిత్రాపుత్త్రు లర్థి నిద్దఱును
నాసన్నులై పట్ట నాలవట్టములు,
నారూఢపంచమహావాద్యరవము
తో రాసి దేవదుందుభు లోలి మ్రోయ,
వినువీథి సురపుష్పవృష్టులు గురియ,
జనులెల్ల జయజయశబ్దంబు లిడఁగ,
నతులరథారూఢుఁడై మహోదార
గతులొప్ప వెనుక రాక్షసభర్తనడవఁ,
గెలఁకులఁగదిసి సుగ్రీవాదికపులు
బలువారణము లెక్కి పదిలులై నడవఁ,
బరువడిఁజతురంగబలములు నడవ,
వరుసతో[3]నిజబంధువర్గంబు నడవ,
ఘనసేతుబంధాది కథలుగ్గడించి
పెనుపొంద వర వందిబృందముల్ నడవ,
జననులుఁదారాదిసతులు జానకియు
ఘనరథంబులమీఁదఁగర[4]మొప్ప రాఁగ,
నడచె నయోధ్య కానందకందళితు
లెడనెడ దీవింప హితపురోహితులు.
కరిబృంహితంబు లుత్కటరథధ్వనులుఁ
దురగహేషితములుఁదోరంబులైన
భేరీరవంబులుఁబృథులఖడ్గోగ్ర
ధారా[5]గ్రఘట్టనధ్వనులు [6]ఁబెల్లెసగ
నక్షీణకల్యాణుఁడగు రామవిభుఁడు
నక్షత్రపరివృతనవచంద్రుభాతిఁ
దియ్యంబు దీపింపఁదేజంబు మెఱసి
యయ్యయోధ్యాపురం బర్థితోఁజొచ్చె.

1. ఁదన. 2.చేరి. 3. జననాథవరులర్థి. 4.మొప్పి. 5. భి. 6. బిట్టె.

నప్పుడు సంతోష మంతరంగముల
నుప్పొంగ బహుమంగళోన్నతుల్ మెఱసి
పల్లవహస్తలుఁ బల్లవాధరలుఁ
బల్లవారుణపాదపల్లవోజ్జ్వలలు
హరిమధ్యసమమధ్య లమృతాంశుముఖలు
గరిరాజగమనలుఁగమలలోచనలు
నలినీలకుంతల లంబుజగంధు
లెలదీగఁబోఁడు లింపెక్క నందంద
కైసేసి చనుదెంచి కామినీమణులు
ప్రాసాదగోపురప్రతతుల నుండి
పుణ్యావలోకనంబులఁబుణ్యసతులు
పుణ్యపుష్పాక్షతంబులు సల్లుచుండ
మేడలపై నున్న మీనాక్షు లోలిఁ
బ్రోడలై తమ తమ బోటులతోడ:
"నీసునఁబిన్న నాఁడీ పుణ్యధనుఁడు
సేసినచేతఁలు సెప్ప నచ్చెరువు
తను[1]నెదర్చినమాత్రఁదాటకఁజంపె;
ననఘుఁడై కౌశికుయాగంబుఁగాచె;
సర్పకంకణుమహాచాపంబు విఱిచె;
దర్పించి జమదగ్నితనయు[2]భంగించె;
నహితలోకాంతకుండంతటిపనులు
సహజశూరుఁడుగాన[3]ననెఁగాక చేయ
నమ్ముద్దుప్రాయంబునందుఁ[4]గానలకుఁ
బొమ్మన్నఁదపసియై[5]పోయె[6] వేడుకను!
బోయి జగద్ధితపుణ్యకృత్యములు
సేయ నెవ్వఁడు సాలుఁ[7]జేవ దీపింప!
వనధి బంధించి రావణు[8]ఁబోరఁద్రుంచి
దనుజులఁబెక్కుండ్ర ధరణిపైఁగూల్చెఁ.
దన తండ్రిపనుపునఁదవిలి కానలకు
మునివృత్తిఁజనునాఁటిముద్దు[9]చందంబు
[10]నీ పెద్దచందంబు[11]నిన్నిచందముల
దీపించుచున్నవి తెలియఁజూచితిరె?
పర్జన్య నవలీల భర్జించి సురలఁ
దర్జించి భుజశక్తి దర్పించినట్టి
యా మేఘనాదు నుగ్రాజిలోఁజంపె
సౌమిత్రిఁగంటిరే చపలాక్షులార!
పడఁతి! రావణుఁడతిపాపాత్ముఁడైన
విడిచి లంకాపురీవిభుఁడయ్యె నితఁడు.
వనజాక్షి! యీతఁడు వాలిసోదరుఁడు.
వనిత! యీ పుణ్యుండు వాలినందనుఁడు.
తడయక యంబుధి దాటి యా సీతఁ
బొడగని వచ్చిన పుణ్యాత్ముఁడితఁడు.
కలకంఠి! యవలీలఁగంధిఁబంధించి
నలి లంకపై రాము నడపించె నితఁడు.'
నీరేరుహానన! [12]నిఖిలౌషధములఁ
బోర లక్ష్మణుప్రాణములు దెచ్చె నితఁడు.
అని[13]తన్నుఁదమ్ముని నసురను గపులఁ
గొనియాడుచును జెప్పికొనుచుండ వచ్చి
నగరుఁబ్రవేశించి నలినాప్తకులుఁడు
జగదేకనిధి రామచంద్రుండు దాను

1. నెదిరించిన తాటకఁజంపి- యన. 2.భర్జించె. 3. ననఁజేసెఁగాక .4. గైకేయి-పొ. 5. పోయి కానలకు, భోగంబులుడిగి-పో. 6.నీ ఘనుఁడు-పో. 7. జెలువు. 8. సంహరించి. 9.ప్రాయంబు. 10. లీ. 11. లెన్ని. 12. నెఱినౌషధ. 13. తమ్ముఁదమలోన.

భరతశత్రుఘ్నులఁబనిచి దైత్యేంద్ర
తరుచరప్రముఖులఁ దగుమందిరముల
విడియించి యిష్టాన్నవివిధ భోజ్యములు
కడఁకతోఁబుత్తెంచెఁగారుణ్య మొప్ప.
సురుచిరమతి నంత సుగ్రీవుతోడఁ
బరమసమ్మదమున భరతుఁడిట్లనియె:
"నెల్లి రేపభిషేక మినవంశమణికి
నెల్లతెఱంగు లాయితము సేసితిమి.
సంగతిఁ జతురబ్ధిజలములు వలయు;
గంగాదితీర్థోదకంబులు వలయుఁ;
దెప్పింపు."మనవుడు దిననాథసూనుఁ
డప్పుడు పరమహర్షాంచితు డగుచు
వలనొప్ప గజు జాంబవంతు సుషేణు
నలఘువిక్రమవేగుఁడగు వేగదర్శిఁ
గమనీయ[1]ఘనరత్నకలశంబు లిచ్చి
క్రమమునఁదీర్థోదకములు దేఁబనిచె.
నలు గవాక్షుని వాయునందను ఋషభు
గలయ సముద్రోదకముల దేఁబనిచెఁ.
బనిచినఁగడిమిమైఁబ్లవగవల్లభులు
వినువీథి నత్యంతవేగులై పోయి

పట్టాభిషేకము

యురువడి మఱునాఁటియుదయకాలమున
'కరుదరు!'దనఁదెచ్చి రఖిలోదకములు.
[2]చేతోవినిర్మల శిష్టు వశిష్ఠు,
గౌతమ జాబాలి కశ్యప కణ్వ
వామదేవాదులౌ వరమునీశ్వరుల
సామాదిబహువేదచతుర[3]బోధకుల
భరతుండు రప్పించి భయభక్తులొప్పఁ
బరమసమ్మద వచోభంగులు మెఱయ:
"శ్రీరామునకు నభిషేకంబు సేయుఁ
డారూఢనియతితో."నని పల్క వారుఁ
బూని మంగళతూర్యములు మ్రోయుచుండ
జానకీరాములఁ జదురొప్పఁ[4]బిలిచి
రమణీయతర[5]మైన రత్నపీఠమునఁ
గొమరొప్ప నిరువురఁగూర్చుండఁ[6]బనిచి
మానితవేదోక్తమంత్రపూర్వకము
గా నభిషేకంబుఁ[7]గరమొప్పఁజేయ
నా రామునౌఁదల నా పూర్ణవారి
ధార డగ్గఱునప్డు [8]తగఁజూడ నొప్పె
గీర్వాణముఖ్యులు గీర్తనల్ సేయఁ
బార్వతీసహితుఁడై ప్రణుతింప నొప్పు
నంగజహరుమౌళి నమలమై తొరుఁగు
గంగానదియుఁబోలెఁగమనీయమగుచు
నా తీర్థ[9]ధారలు నంఘ్రుల[10]కొలికి
భూతలంబున [11]నిండి పొలుపారెఁజూడ
హరిపాదమునఁబుట్టి యయ్యాదిగంగ
ధరణిపైఁబరగువిధం బచ్చుపడఁగఁ.
బరికింప రామభూపాలకుం డపుడు
హరుఁడు విష్ణుఁడుఁదాన యనుమాడ్కి నుండె

1.నవ. 2.ఆతతశుభచిత్తులైన వసిష్ఠ. 3.మానసుల. 4.దెచ్చి. 5.నూత్న. 6.బెట్టి. 7.గ్రమ 8.తద్దయు. 9. జలధార లంఘ్రుల. 10.దొరిఁగి. 11.ఁబర్వి.

మఱి పట్టభద్రుఁడై మనుజవల్లభుఁడు
నెఱయఁబట్టముతోడినిటలంబుతోడ
సరస జటారుణచ్ఛాయల[1]మాని
కరమొప్పు శశిరేఖ గంగవీచికల
సరి[2]దాటి నుదుటికి జాఱిన నొప్పు
హరునిచందంబున నలరెఁ[3]జూపఱకు.
గరుడ వియచ్చర గంధర్వవరుల
సురసిద్ధసాధ్యులు సొరిదిమై నపుడు
చదల[4]నుత్సవపటుజయజయధ్వనులు
గుదియక యందంద ఘోషించి రెలమి;
నప్పుడచ్చరలోలి నాడిరి ప్రీతి;
నప్పుడు పుత్తెంచె నమరవల్లభుఁడు
పారిజాతామలప్రసవ[5]మాలికయు
హారంబుఁబ్రియమున ననిలునిచేత;
నమితమంగళమూర్తి యైన రాఘవుఁడు
గొమరొప్ప వానిఁగైకొనియె నీక్షించి.
వసుధ యెంతయు సస్యవతి యయ్యె[6]నపుడు
కుసుమఫలంబులఁగొమరొప్పెఁదరులు;
ఘన[7]తరగంధముల్ గాంచెఁబుష్పములు;
వినుతింప దిక్కులు విమలంబులయ్యె.
నప్పుడు రఘురాముఁ డక్షీణవిభవ
మొప్ప భూసురులకు నున్నతాత్ములకు
ననుపమతరభక్తి యంతరంగమునఁ
గొనకొని ముప్పదికోటులు ధనము
లక్షగుఱ్ఱంబులు లక్ష[8]యేనుఁగులు
లక్షగోవులు నిచ్చె లలి నొప్పుమీఱ;
లలితదివ్యాంబరాలంకారతతులుఁ
బొలుపొందు కాంచనపుష్పమాలికయుఁ
గొలఁదిమీఱిన ప్రియోక్తులఁజేరఁబిలిచి
యెలమి సుగ్రీవున కిచ్చెఁబెం[9]పొంద;
ఘనవజ్రవైడూర్య కనకాంగదంబు
లనఘుఁడంగదునకు నర్థితో నిచ్చె;
మహితోరుకేయూరమకుటంబు లొప్ప
సహజపుణ్యుఁడు విభీషణునకు నిచ్చె;
నమితబలోదాత్తుఁడగు వాయుజునకుఁ
గమనీయరత్నకంకణయుగంబిచ్చె;
నాలోలరుచినిచయానూనమైన
నీలహారముఁబ్రీతి నీలున కిచ్చె;
వలనొప్ప నవరత్నవరహార మొకటి
నలునకు నిచ్చె నానందముప్పొంగ.
నభిమతవేదియై యందఱఁజూచి
విభుఁడు వానరులకు వీరువారనక
ప్రకటదివ్యాంబరాభరణమాల్యంబు
లకలంకమహిమతో నందఱ కిచ్చె;
శారదనిర్మల చంద్రికానూన
హారంబు సీతకు నర్థితో నిచ్చె.
ధరణిజ హారంబుఁ దా వైచికొనక
కరముల ధరియించి కాకుత్థ్సుమోముఁ
జూచెఁ; జూచుటయు సుదతిచూపెఱిఁగి
యా చతురాత్మకుండనుమతించుటయుఁ

1.నూని, ఁబూని. 2. దాఁకి. 3. జూడ్కులకు. 4.నుజ్జ్వలజయజయ శబ్దతతులు. 5.మాలికలు, మంజరుల-హారముల్ ప్రియ 6.ఁజూడ-ఁగు 7.గంధబంధ. 8.యుక్షములు. 9.పెసగ.

దన కృపా[1]రసధార దనర నాహార
మనిలజుకంఠంబునం దొప్పఁబెట్టె.
నా నిర్మలోదారహారంబుఁబూని
యా నిర్మలాత్మకుఁడనిలనందనుఁడు
శారదాభ్రావలి సరిఁ జుట్టియున్న
మేరువుతెఱఁగున మెఱసెఁజూడ్కులకు.
నంత వసిష్ఠుని యనుమతి రాముఁ
డంతఃపురంబున కరిగి తల్లులకు
వరుసతో మ్రొక్క దీవన లిచ్చి;రపుడు
ధరణీతనూజ యత్తలకెల్ల భక్తి
[2]సెలఁగంగ మ్రొక్కిన:"శ్రీదేవి తేవ
నల సరస్వతిభాతి నగజాతరీతిఁ
బతిభక్తి మతియు సౌభాగ్యంబుఁగాంతి
యతులకీర్తియును బెంపలరంగఁగలిగి
యినచంద్రులనఁగాంతి నెనయుపుత్త్రులను
గనుము నీ."వని ప్రేమఁగౌఁగిటఁజేర్చి

ఆప్తసంప్రీణనము

దీవింప! రఘుకులాధిపుఁడు వేడుకలు
గావించు భోజనాగారంబునకును
జనుదెంచి హితులను సకలబాంధవుల
ననుజుల రవిజాదులైన వానరుల
నా విభీషణముఖ్యులగు దైత్యవరులఁ
బావనాత్మకు గుహుఁ బరగ రావించి
యుచితాసన[3]ంబుల నుండంగఁబనిచె
సుచరిత్రు నంజనాసూనునిఁ దనదు
పొత్తున వేడుక భుజియింపు మనియె
నత్తఱిఁజాల నెయ్యముఁదియ్యమమర.
నెనయంగ నవ్వేళ నెలఁతలు దెచ్చి
కనకపుఁబళ్లెముల్ గ్రమమొప్ప నునిచి
పరగఁబాయసము సూపము లపూపములు
వరుగులు వడియముల్ వాంఛఁబుట్టించు
కూరలుఁబచ్చళ్లుఁగొమరొందు[4]సిగర
లూరుఁగాయలును శాల్యోదనంబాత్మఁ
దనిపెడు సద్యోఘృతము వింతరుచులఁ
బెనుపొందు ఫలములుఁబ్రియముతోనిడఁగ
నినకులాధీశ్వరుండింపు రెట్టింప:
"ననిలజ! భుజియింపు."మనుచు[5]ఁదానొక్క
కబళంబుఁగొనిన నక్కపికులోత్తముఁడు
ప్రబలమౌభక్తి నప్పళ్లెరంబెత్తి
తలమీఁద నిడికొని తనర నాడుచును
జెలఁగుచు:"నో కపిశేఖరులార!
రండు; రామునిపళ్లెరముప్రసాదంబు
దండిగా దొరకె నందఱకు నేఁ."డనుచు
మునివృక్షమెక్కి యిమ్ముల దాని దళము
లను వొందఁగాఁద్రుంచి యా ప్రసాదమున
నొనరించి సంతోషముల్లంబు నిండ
ఘనభక్తి నొసగె నా కపినాయకులకు.
వారును దానును వాంఛలు దీర
నారూఢిఁదృప్తులై రా ప్రసాదమున.

---

1. ధారమై తనరారుహార. 2.చెలువార. 3.ములఁగూర్చుండంగ. 4.శిఖర. 5.నందొక్క

ననిశంబు నదిమొదల్ హరివాసరమున
మునివృక్షపర్ణముల్ ముఖ్యంబులయ్యె.
నంత నా రఘురాముఁడంజనాసుతుని
సంతతభక్తికి సంతోషమంది
పరపైన వేఱొక పళ్లెరంబునను
ధరణీశచంద్రుండు దా నారగించి
జలముల నొగివార్చి జతనంబు మీఱ
లలితసుగంధమాల్యము లొప్ప ముడిచి
[1]కర్పూరతాంబూలగంధాక్షతంబు
లర్పింప దయమీఱ నందఱ కప్పు
డినకులోత్తముఁడిచ్చె నెల్లవస్తువులు.
మనమారనప్పుడు మహిమపెంపలర
సకలభృత్యామాత్య సహితుఁడై వేడ్క
నకలంకచిత్తుఁడై యట కొలువుండె.
నప్పుడు సౌమిత్రి ననురక్తితోడ
నొప్ప నిద్రాదేవి యొగిఁబొందుటయును
గొలువులోపలను గాకుత్స్థునియెదుటఁ
గలకల నవ్వినఁగమలాప్తకులుఁడు
జనకజయును విభీషణుఁడు సుగ్రీవుఁ
డును మారుతాత్మజుఁడును వాలిసుతుఁడు
నలనీలశరభసన్నాదతారాది
బలిముఖుల్ శత్రుఘ్నభరతులు భీతిఁ
దలలు వంచిరి యప్డు తమయందుఁ[2]జెంది
లలిమీఱినట్టికళంకముల్ దలఁచి.
యందఱుఁగొలువులో నట్లున్నయెడను
యందఱఁగని రాముఁడను జన్ముఁజూచి;
"వెలయంగ లక్ష్మణ! వివరింపు[3]మీవు
నెలకొని నగి తేమి నిష్కారణముగ?"
ననవుడు భయమంది యా లక్ష్మణుండు
తనకరంబులు మోడ్చి[4]తగ విన్నవించె:
"వనవాసమునకు దేవరఁగొల్చి వచ్చి
వనముల నున్నచో వచ్చె[5]నీ నిద్ర.
వచ్చినఁబదునాల్గువత్సరంబులును
నచ్చుగాఁ[6]జేరకు మన నిద్ర సనియెఁ.
బదునాలుగేండ్లను బరగ నిండుటయు
వదలక యిప్పుడు వచ్చె [7]నా నిద్ర.
యదికారణంబుగా నవనీశతిలక!
యిది నేను నవ్విత; నిదియె నా తప్పు.[8]
ఇది తప్ప నా మది నేమియు నెఱుఁగ
సదయాంతరంగ! మీ చరణంబులాన."
యనవుడు నందఱు నాత్మలలోన
ననుమానములు వాసి యలరి రెంతయును.
నిర్మలకారుణ్యనిధి రాముఁడంత
నర్మిలి నిండార నందఱఁజూచి:
"యెల్ల తెఱంగుల నెల్లకార్యముల
నెల్ల ధర్మంబుల నేమఱ కెపుడు
గొనకొని సేయుఁడీ కోర్కి దీపింప
ననువొంద."ననుచు నత్యాదరంబొప్పఁ
"బొం."డని కడఁకతో బుద్ధులు గఱపి
యొండొండ ప్రియముల నూఱడఁబలికి

1. అప్పుడు గంధాక్షతాది వస్తువులు – తెప్పించి యందఱఁదెఱఁగొప్పఁజూచి. 2. నున్న 3. మిపుడు. 4.ధరణీశు కనియె. 5.ఁజూనిదుర. 6.దగదన్న నా నిద్ర. 7.ఁగా. 8.నీవు సహింపవో నిఖిలాధినాథ – దేవదేవేశ యో దీనమందార!

యనిలజసుగ్రీవు లాదిగాఁగపుల
[1]దనుజ విభీషణుఁదగ వీడుకొలుపఁ
గిష్కింధ కెలమి సుగ్రీవాదికపులు
నిష్కళంకాత్ములై నెమ్మితోఁజనిరి.
చనియె లంకకు విభీషణుఁడర్థిఁదన్ను
దనుజులు గొలువ నుత్సవకేళిఁదేలి.[2]
రాముఁడు మఱి యౌవరాజ్యంబునందు
సౌమిత్రిభరతులఁ జతురమానసులఁ
దగఁబ్రతిష్ఠించి యాతత రాజ్యభూతిఁ
దగిలి సుఖించుచుఁదాను సీతయును
[3]సకలభోగంబుల [4]సౌఖ్యంబు నొంది
యకలంక[5]చిత్తుఁడై యనవరతంబు
వేదోచితాచారవిమలమార్గమున
నాది రాజన్యుల నందఱఁగడచి
పూజితానుష్ఠానములు నశ్వమేధ
వాజపేయాదికవరయాగతతులు
సొలవక చేయుచు సురల భూసురుల
నెలమి రక్షించుచు నేపు దీపింప
నిండారుధర్మైక నిష్ఠతోఁ బదునొ
కొండువేలేండ్లు దా నుర్విఁబాలించెఁ.
బాలించి యేలుచోఁ బ్రజలు దుఃఖములఁ
దూలరు; దురితముల్ దుర్భిక్షతతులు
గలుగ వెయ్యేడలను; గాలదోషములఁ
జలియింప వెన్నఁడు సత్యధర్మములు.

పరహితాచారతాత్పర్యంబు[6]లెల్లఁ
బురుషులయందును బొలుపారుచుండు.
ననియాంధ్రభాషభాషాధీశనిభుఁడు
వినుత కావ్యాగమవిమలమానసుఁడు
పాలితాచారుఁ డపారధీశరధి
భూలోకనిధి గోనబుద్ధభూవిభుఁడు
తమ తండ్రి విట్ఠలధరణీశుపేరఁ
గమనీయ[7]తరధైర్యకనకాద్రిపేరఁ
[8]బనుగొన నరిగండభైరవుపేర
ఘనుపేర మీసరగండనిపేర
నలఘునిశ్చలదయాయతబుద్ధిపేర
లలిత[9]సద్గుణగణాలంకారుపేర
నాచంద్రతారార్కమై యొప్పుమిగిలి
భూచక్రమున నతిపూజ్యమై వెలయ
నసమానలలితశబ్దార్థసంగతుల
రసికమై చెలువొంద రామాయణమునఁ
బరగ నలంకారభావనల్ నిండఁ
గరమర్థి నీ యుద్ధకాండంబుఁజెప్పె.
నారూఢి నార్షేయమై యాదికావ్య
మై రసికానందమై యెల్లనాఁడు
నివ్వసుమతి నొప్పు నీ పుణ్యచరిత.
మెవ్వరు సదివిన నెవ్వరు వినిన
సామాదిబాహు వేదచయధామరామ
నామచింతామణి నవ్యభోగములు

1. దనుజపుంగవుని నత్తఱి వీడు. 2. ఎలమితో గుహునకు హితబుద్ధి సెప్పి – పొలుపొందఁ బనిచినఁ బోయె నగ్గుహుఁడు– రాముఁడు మఱి.... 3. మహనీయ రాజ్యసమ్మదంబునఁబొంది– విహిత భోగంబుల వేడ్కలు సెంది. 4.ఁజతురత మెఱసి. 5. చరితుఁడై. 6.గలిగి–పురుషులెంతయఁ బొలుపొందుచుండుదురు. 7.గుణ. 8. వనజోదరునిపేర వనమాలిపేర. 9.నిర్మలగుణా.

పరహితాచారముల్ ప్రభువిచారములుఁ
బరిపూర్ణశక్తులుఁబ్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు
ధర్మైకనిష్ఠలు దానాభిరతులు
నాయురారోగ్యంబు లధికసంపదలుఁ
బాయక పాటిల్లు; బాప క్షయంబు
వరపుత్త్రలాభంబు వైరినాశనము
సరినొప్పు; ధనధాన్యచయసమృద్ధియును,
నే విఘ్నములు లేక యిండ్లలో నధిక
లావణ్యవతులైన లలనలపొందు,
నన్నలుఁదమ్ములు నభివృద్ధిఁబొంది
మన్ననతోఁగూడి మలసియుండుటయు,
సతతంబు దేవతాసంతర్పణంబుఁ
బితృగణతృప్తియుఁబెంపొందుచుండు;
నిది మోక్షసాధనం; బిది పాపహరము;
నిది దివ్య; మిది భవ్య;మిదియు శ్రీకరము
రమణీయలీల నీ రామాయణంబుఁ
గ్రమమొప్పఁబూజింపఁగల్గుఁబుణ్యములు;
వ్రాసినవారికి వరశుభోన్నతులు
వాసవలోకనివాసంబుఁగలుగు.
నెందాఁకఁగులగిరు లెందాఁక జలధు
లెందాఁక రవిచంద్రు లెందాఁకఁదార
లెందాఁక వేదంబు లెందాఁక దిశలు
నెందాఁక భువనంబు లేపు దీపించు
నందాఁక నీ కథ యక్షరానంద
సందోహదోహళాచారమై పరగు.

****

అనుబంధములు

అనుబంధము 1

రంగనాథరామాయణము వ్రాఁతప్రతులందుఁ గానరాక పూర్వ ముద్రణము నందు మాత్రము గానవచ్చు నధిక భాగములు.

అనుబంధము 2

రంగనాథరామాయణపూర్వముద్రణమునఁ గానరాక వ్రాఁతప్రతులలో లభించిన యధిక భాగములును, పూర్వముద్రణమునఁ గల భాగములకుఁ గొన్నింటికి వ్రాఁతప్రతులయందుఁ గానవచ్చిన రచనాంతరములును.

అనుబంధము-1

పుట- పంక్తి బాలకాండము

1-16
యొకరెండుత్రోవల నొకటిగా మెలఁగి
యకలంక మతితోడ నతిసూక్ష్మముగను
3-15
బలితోగ్రరాజన్యబలవజ్రపాణి
లలినొప్పు వాసవు లలిఁబోలువాఁడు
ప్రత్యర్థినృపవన పావకోజ్జ్వలుఁడు
సత్యంబుచేతను సరిఁదగువాఁడు
3-19
.....
మరు మత్స్యకకరూశ మగధ పుళింద
సరస సుపాండ్యకోసల బర్బరముల
.....
5-21
.....కరుఁడు శ్రీకరుఁడు
భాసురత్రైలోక్యపావనమూర్తి
రాముఁడై యిలఁబుట్టి రాజశేఖరుఁడు
రాము నిమ్మని వేఁడ రాజుపంపఁగను
మౌనివెంటను బోయి మఖమును గాచి
దానవి నటు కూల్చి దైత్యునిఁద్రుంచి
రాతి నాతిని జేసి రాముఁడు వేగ
సీతఁజేకొనుటకు శివువిల్లు విఱిచి
ఖ్యాతిగా సీతను గడుఁబెండ్లియాడి
సీతతోడను గూడి చెలఁగి యయోధ్య
కేతెంచుచోటను గెరలుచు విప్రుఁ
డేతెంచి నిలిచిన నేపునఁగదిసి
వాపోవ నాతని బలువిల్లు దిగిచి
కోపంబుతో మును గొమరొప్పఁదీసి
యేపున నందఱ నెద వేడ్కమీఱ
నా పట్టుననె వచ్చి యప్పురిఁజేరి
5-22
జేసెదనని తండ్రి చెలఁగి యయోధ్య.
.....
5-22
.....
మట్టుమీఱినయట్టి మంధర యపుడు
నెట్టనఁగైకతో నెఱి నాటఁజెప్ప
.....
6-13
తగవును ధర్మంబు తలపోసి మౌని
పగదాయ నబ్బోయపై నల్క వొడమి
6-17
పలికెను శ్లోకంబుపద్ధతిగాను
బలికినపల్కును బలుమాఱు చూడ
7-15
ముని చెప్పగా వారు ముదమున వేగ
చని పర్ణశాలలో సరగనుండుటయు
మోహించి రాక్షస మొనసి వచ్చుటయు
నూహించి దానితో నొగిఁబల్కుటయును

ఆయా (గ్రంథ) భాగముల నా యా సంఖ్యల పుటలలో నా యా సంఖ్యలుగల పంక్తులకుఁ దరువాత చదువుకొనవలెను.

7-22

.....

చాలంగ రాముండు సప్తతాళముల
నేలఁగూలఁగనేసి నెమ్మి మెప్పించి

.....

8-3

లంకను నొప్పించి లలనచే నచట
లంకత్రోవయుఁగని లంకఁజొచ్చుటయు

8-11

వనరాశి త్రోవ యివ్వక క్రొవ్వుటయును
గొనకొని రాముండు గోపించుటయును

8-16

.....యెల్లరు వేడ్కఁ
జెలఁగి యంభోనిధిసేతువుమీఁదఁ
దెలిసి శ్రీకంఠుఁబ్రతిష్ఠసేయుటయు

.....

10-21

అందఱు సకలశాస్త్రాబ్ధిపారగులు
నందఱు శ్రీవిష్ణునతిభక్తిపరులు

10-23

.....

తనకు వాయువు వేగ తగఁబోయె ననుచు
మనమునఁగుందుచు మఱియు నాతండు
తన మంత్రివరుల నందఱను రప్పించి
ఘనముగఁగొలువిచ్చి ఘనతఁగూర్చుండి

.....

11-5

ఈ యాగములచేత హితము రంజిల్లఁ
బాయక పుత్త్రులఁ బడసెద నేను
నని చెప్ప వారలు నతిసంభ్రమమున
మనమున సంతోషమగ్నులై యున్న
నా మంత్రివర్యుల నందఱఁజూచి
తా మది నూహించి తగవొప్పఁబలికె
ననుపమంబుగ నేను నశ్వమేధంబు
వినయంబునంజేసి విబుధులు మెచ్చఁ
బుత్త్రులకొఱకునై పుత్త్రకామేష్టి
నేత్రోత్సవంబుగ నేఁజేయువాఁడ

11-6

నిలిచిన మ్రొక్కుచు నెలమిఁదోడ్తెచ్చి
పలికెను వారితోఁబార్థివోత్తముఁడు
అనఘ వసిష్ఠ! సంయములార! యిపుడు
ఘనమైన హయమేధకంబు నాచేతఁ
జేయించి పుత్త్రైకసిద్ధి నొందుటకుఁ
జేయింపుఁడీ దానిఁ జెచ్చెర నన్న

11-12

యేమిపాపముననో యెఱుఁగఁజొప్పడక
యా మహిలో వర్షమటు కుర్వదయ్యె

11-16

యో మహీపాలక! యో రాజచంద్ర!
యీ మహిపై వానలిటఁ బర్వుటకును
నొక యుపాయమ్ము మే మొగిఁజెప్పువార
మకలంకమతితోడ ననువొందఁజేయు.

11-21

అతఁడు వచ్చుటకును నాత్మఁజింతించి
మతిమంతు లగునట్టి మంత్రులఁబిలిచి
మునులను రప్పించి ముదమొప్ప నడుగ

మునులును మంత్రులు ముదముతోఁజెప్ప
మనమున సంతోషమహిమ శోభిల్ల
మునులమాటలు విని మోదంబు మీఱ
నుండెను భూకాంతుఁడొగి మౌనులనిరి
దండిగ నో రాజ! తలపోసి యిపుడు
వారకాంతలనెల్ల వసుధేశ! పంపు
వారకాంతలచేత వనములకిపుడు
దండిగా భక్ష్యముల్ దగ వారి కిచ్చి
మెండుగ వనముల మేటి వస్తువులు
పెట్టి పంపుము నీవు పెంపుతో ననుచు
గట్టిగాఁగాంతలు కడుఁబ్రౌఢసతులు
తిన్నగ నటుపోయి తెఱఁగొప్పఁగాంచి
మన్ననచే మౌనిమహిమ వీక్షించి
తియ్యనిభక్ష్యముల్ తెఱఁగొప్ప నిచ్చి
నెయ్యంబుచే మది నెఱిఁగరఁగించి
యాటలఁబాటలఁదేటమాటలను
బాటలగంధులు పదిలులై నిలిచి
మనసెల్లఁ గరఁగించి మఱి వెంట నంటి
మనసిజాకారలు మఱిమాయ వన్ని
యచ్చుగ నిటు రాఁగ నతఁడు వెన్దగిలి
వచ్చును నిందుకు వసుధేశ! వినుము
అని చెప్పి మునివర్యులటచని రంత
ఘనముగా నా రాజుకరుణ నా రాత్రి
మన మలరఁగ నుండి మఱునాఁడు లేచి
మునులను దలఁచుచు ముదమొప్ప నంత
12-14
భాగీరథీస్నానపరత మా తండ్రి
యోగిపుంగవులతో నొగి నేఁగి నాడు
(?)ఒండుదేశంబుల నెఱుఁగక యిచట
దండిమైఁదపములు తగవొప్పఁజేసి
కదలక యున్నాఁడు ఘనత మా తండ్రి
సదమలచిత్తుఁడై సద్భక్తి నిపుడు
12-15
మా తండ్రికృపచేత మఱియు నిచ్చటను
నాతతంబుగఁ దపమనువొంద నెపుడు
చేసి యిచ్చట నుందుఁజతురతతోడ
వాసిగా వనముల వరుస మిమ్ములను
గనినయప్పుడు నాకుఁగడుఁజోద్యమయ్యె
ననువొందఁబోద మా యాశ్రమమునకు
12-21
గ్రుక్కిళ్లు మ్రింగుచు గొసరి యడ్గుచును
జొక్కుచు నందంద సొరిదిఁజేసాచి
13-11
కని చాల వెలఁదులు ఘనమునిఁజూచి
మనసులు గరఁగంగ మఱిమఱి పలికి
13-12
విస్తారపథమని వెఱచి పోవమికి
హస్తపల్లవముల నాందోళికగను
13-14
సకలసౌభాగ్యముల్ సలలితంబుగను
నకలంకమతితోడ నా నృపుఁడుండి
యా మౌనిఁగనుఁగొని యతిభక్తియుక్తి
నేమంబుతోఁబూజ నెమ్మిఁగావించి
13-19
అని చెప్పి యా సూతుఁడరిగిన పిదప
మనమున సంతోషమమతలు సెలఁగ

13-20
మునిపతిఁగని మ్రొక్కి ముదముతో ననియె
వినవయ్య మునిచంద్ర!విమలమానసుఁడ
యనువొందఁబుత్త్రుల నడుగుట కేను
మనమునఁ దలపోసి మమత నీకడకుఁ
గొనకొని వచ్చితిఁ గొనుము నీవనుచు
మనమునఁగృపవుట్ట మఱి నుతిసేసి
14-5
నలువొంద తేనియానతిఁబూని చాల
నలరి సంతసమున నా శాంతకపుడు
15-12
స్పృహను శాంతాఋశ్యశృంగులతోడ
.....
17-12
.....
ననువొంద నందఱు నప్పుడే కదలి
యమృతాబ్ధి కడకేఁగి యచ్యుతుఁగాంచి
విమలచిత్తులునయి విబుధులు వేఁడఁ
గరములు ముకుళించి కడుభక్తి మ్రొక్కి
యరుదుగ సురలప్పు డా విష్ణుఁగాంచి
సన్నుతించిరి మది సంతోష మెసఁగ
.....
19-3
నజునివరంబున నవనీతలమున
రజనీచరేంద్రుండు రాజిల్లఁగలిగె
21-6
భవ్యుఁజిదానందుఁబరమకల్యాణు
దివ్యుల రక్షించు దీనార్తిహరణు
గుణగణాలంకారు గురుకీర్తిహారు
ఫణిరాజశయను శ్రీపతి హృషీకేశు
22-18
నామకరణములు నలువుర కిప్పు
డేమఱ కీవు సేయింపు వసిష్ఠ!
యనవుడు నౌఁగాక యని తన మదిని
గనుఁగొని పలికెను గౌసల్యసుతుని
'రము క్రీడ' యని ధాతు రాజిల్లుచుండ
రమయతి యన నొప్పు రామనామంబు
కైకేయితనయుండు ఘనబలాన్వితుఁడు
సుకుమారతనుఁడు సుశ్లోకుండు గాన
భరతనామంబునఁబరగు సుమిత్ర
కిరవైన సుతులకు నింపుసొంపెసగ
లక్షణగుణులు సంలక్షించి చూడ
లక్ష్మణశత్రుఘ్నులను నామ మొదవుఁ
గాన వీరలు మహాఘనపుణ్యమతులు
ఈ నలువురకును నివి నామములన
22-9
[1]మాయావినోదముల్ మరిగి యాడుచును
నా యెడ రఘురాముఁడాప్తులుఁదాను
నిండారుప్రేమతో నెట్టెలు గట్టి
చెండును దండంబు చెలువొప్పఁబట్టి
తరమిడి యాడెడుతఱిని గైకేయి
వరవు డా మంధర వడి నేఁగుదెంచి
చిట్టంటుచేఁతలఁజెందుఁదట్టుటయుఁ
గట్టల్క రాముఁ డా కాష్ఠంబుచేత

1. ఈ కథాంశము కొన్ని వ్రాఁతప్రతులయందు భిన్నభిన్న పాఠములతోఁగనుపట్టుచున్నది.

నడిచిన నొక్క కాలప్పుడే విఱిగెఁ
దడయక యందంద దమకించి రాము
నడరెడు వేడ్కతో నాడంగఁజూచి
తడయక రాముపైఁదగఁగ్రూర ముంచి
విరిగినకాలితో వెసఁ గైక నగరి
కరిగి తద్వృత్తాంతమంతయుఁదెలుపఁ
దరమిడి కైకేయి దశరథాధిపున
కెఱిఁగింప నంతయు నెఱిఁగి భూవిభుఁడు
అలవసిష్ఠుని నయోధ్యకును రావించి
వలగొని మ్రొక్కి యో వరమునిచంద్ర!
వీరికి వేదాదివిద్యలన్నియును
నేరుపుఁడనుచు నా నృపుఁడప్పగింప
ననఘుఁడమ్మునినాథుఁడట్ల కావించె
జననాథుతనయు లాసంయమికరుణఁ
గరిహయారోహణక్రమము లెఱింగి
వరరథారోహణవైఖరుల్ దెలిసి
22-20
.....
నా మందిరము పావనమ్ము చెన్నొంద
భావితమూర్తి యో పరమమునీంద్ర!
.....
24-6
వారి లావెఱుఁగక వచ్చెద ననుచు
మీఱి పల్కితి నింక మెల్లనఁజనుఁడు
25-22
నా రాఘవుండప్పుడరుగుచిత్రముల
వారిపాటుల మహోన్నతశస్త్రములను
మహితతూణీరముల్ మండలాగ్రముల
సహజంబుగాఁబూని సంప్రీతితోడ
31-9
గరుడబాణంబును గౌబేరశరము
నారసింహాస్త్రంబు నాగబాణంబు
వారింపరానట్టి వైష్ణవాస్త్రంబు
వారక నుతికెక్కువైద్యాధరంబు
రౌద్రబాణంబును రాక్షసాస్త్రంబు
భద్రప్రదంబైన పాశుపతాస్త్ర
మొగిఁగర్తరీచక్రములును మేఘాస్త్ర
మగణితంబైనట్టి యస్త్రజాలముల
నఖిలదారుణమైన యమరమోదకియు
శిఖి యనఁదగునుల్లసిలుగద ఖడ్గ
వామన పైశాచ వాయవ్య శస్త్ర
సోమ సౌమ్యాఖ్యానసంవర్తనములు(?)
సామంబు మదనంబు సంతాపనంబు
తామసంబును జగదాస్త్రదారుణము
కంకోల కాహల కరవాల ముసల
కింకిణుల్ మొదలుగాఁగీలితాస్త్రముల
35-8
మున్ను వృత్రాసురు మునుమిడి చంపి
సన్నుతింపఁగ దేవసంఘంబుఁగూడి
వెలుఁగొందు దేవతావిభునిచందమున
బలువిడి రాముఁడు బాహుశౌర్యమునఁ
(?)గడఁగి యజ్ఞారులఁగడఁగి శిక్షించి
విలసిల్లె రాముఁడు విభవంబుతోడ
36-18
నట్టి విల్లునుబట్టి యటు లెక్కువెట్టి
గట్టిగా నెత్తిన ఘనునకు నతఁడు

తన కూఁతు నిచ్చెదఁదప్పక నేను
ననుచున్నవాఁడని యందఱు నపుడు
37-3
మానినీమణులార! మఱి వినుఁడింకఁ
బూని చెప్పెద మీకుఁబొసఁగంగ నిపుడు
41-7
స్వవశంబు గానట్టి శర్వుతేజంబు
పవనపావకులును భరియింపలేక
యంగజహరువీర్య మప్పుడు వేగ
గంగ లోఁగొన నిచ్చెఁగరమర్థితోడ
నిచ్చిన నా యింతి యిరవొందగాను
మచ్చిక ధరియించె మమత రెట్టింపఁ
దనవిభుతేజ మత్తఱిఁదాల్పలేక
తనమది భయమంది తత్తఱపడుచు
గంగాతరంగముల్ గరము భీతిల్లి
పొంగెల్ల నడఁగుచుఁబొదలుచు నపుడు
చిత్తసంక్షుభితయై శీఘ్రంబుగాను
దత్తీరదేశంబు దాఁజేర్చుటయును
శరవణంబునయందుఁ జయ్యనఁజొచ్చి
చిరతరంబున నందుఁజెల్వొందుచుండె
నప్పుడు ఋషిపత్నులందఱుఁగూడి
యొప్పుగాఁదమతమయుచితకృత్యములు
తప్పక తీర్పంగఁ దా మేఁగుదెంచి
రప్పుడు నార్యుఁడు నా గంగఁజొచ్చి
తోయంబు లాడుచుఁదొడరి వేవేగ
పాయక శరవణభవ్యస్థలమునఁ
ద్రేతాగ్నులనుబోలి తేజరిల్లుచును
బ్రాఁతిగాఁబ్రచురమై పరగుచు లెస్స
నున్నవి యీ యగ్నులొండొరుల్ మనము
చెన్నారఁజలిచేతఁజిక్కి స్రుక్కితిమి
మన్నన లింపొంద మనము నిచ్చటను
గ్రన్నన చేకొనఁగడఁగుద మనిన
నీశ్వరతేజంబు నిరవొందఁబుచ్చి
శాశ్వతంబుగ ధర సత్కీర్తి వెలయ
జాతవేదునిఁజేరఁజనిన యింతులకు
నాతతంబుగఁజూచినట్టి యింతులకు
నిర్భరవృత్తిమై నిలిచె గర్భములు
గర్భిణులై వారు కర మొప్పుచున్న
బహుభీతులగుచు నా భామిను లపుడు
తహతహపడి మఱి తన్మయత్వమునఁ
దమతమయిండ్లకుఁ దా రర్థి నరుగ
శమితాత్ములగు మునిసంఘంబు లప్పు
డంత నా వృత్తాంత మా యోగదృష్టిఁ
జింతించి మును లల చెలువల కనిరి
మీ సత్యశీలత మీదుగర్వంబు
మీ సౌఖ్య మిప్పుడు మిమ్మింతచేసె
ననుచు నాగ్రహమున నవని గంపింప
వనితలమీఁద నవార్యకోపమున
మతిహీనులరు మిమ్ము మన్నింపనేల?
పతిదూరు లగుఁడంచుఁ బల్కిన వినుచు
మగుడ జాహ్నవిఁజేరి మగువలందఱును
దగునమ్మ! నీ కిది తగునంచుఁబలికి
తమ తమ బాహుల తాడనంబులును
దమ గర్భములమీఁదఁ దగఁజేసి రొగిని
గరతాడనంబులఁగలఁగి కంపించి
కరమొప్ప గర్భముల్ గరఁగి విచ్ఛిన్న

గర్భంబులై యప్డు కాంతలవలన
నిర్భయంబున జాఱి నెఱయంగ నప్పు
డాఱు ఖండంబులై యవనిపైఁబడియె
జాఱిన యా ఖండచయము గ్రహించి
శరవణంబునయందుఁ జయ్యనఁబెట్టి
యరు దలరఁగ లేచి యా తలోదరులు
తపమున కరిగిరి తద్దయుఁబ్రీతి
నుపమింప నటఁజాల నుగ్రవర్యంబు
47-14
భారతీనేత! ప్రపంచనిర్మాత!
సౌరలోకత్రాత! సత్యసంఘాత!
49-7
శివుఁడు ధరించిన శ్రీగంగ యపుడు
భువిఁబామరులకెల్లఁ బుణ్యంబు నీయ
వచ్చితి నని గంగ వరుసగాఁజెప్ప
వచ్చిన విధమున వరుస ఘోషించి
సురలు ఖేచరులును సుముఖులై చూడ
గరుడగంధర్వులుఁగరము భూషింప
50-10
ఈ మహాగంగ నిట్లీ మునీశ్వరుఁడు
ఈ మాడ్కిఁగ్రోలెనే?యిప్పుడె నీవు
కోపంబు లేకుండఁగోరి యీ మౌని
నీ పట్ల వేఁడిన నిచ్చును గంగ
అని యిట్లు దేవతలందఱుఁజెప్ప
వినయంబుతోఁబోయి వేడ్క నమ్మౌని
గనుఁగొని మ్రొక్కుచు గరములు మొగిచి
వినయసంభరితుఁడై వేడ్క నిట్లనియె
వినవయ్య మునిచంద్ర! విమలచారిత్ర!
ఘనమైనగంగను ఘనమైనతపము
చేసి యుర్విఁకి గంగఁజెలఁగుచు నిపుడు
వాసిమైఁదెచ్చితి వరుస నిచ్చటను
మోసమై మీచేత మొనసి కోల్పడితి
నో సంయమీశ్వర! యో పరబ్రహ్మ!
దయచేసి విడిపింపు ధన్యచారిత్ర!
దయచేయు సంయమీ దయచేయు మనుచు
వినయంబుతోఁబల్క విని మౌనివరుఁడు
మనమునఁగృపవుట్ట మఱియు నిట్లనియె
నో భగీరథచంద్ర! యో మహారాజ!
యీ భంగి గంగను నిలకుఁ దెచ్చుటకు
నీ మహత్త్వంబును నీ తపోమహిమ
నేమని చెప్పుదు నిఁక నీదుకీర్తి
విడిచెద గంగను విడిచెద నిపుడు
పుడమిలో నా కీర్తి పొలుపొందు ననుచు
56-2
యనిన విశ్వామిత్రుఁడాతనిఁజూచి
వినిపింపఁదొడఁగెను వీనులుబ్బంగ
నో రాజకులచంద్ర! యో సుగుణాబ్ధి!
వీరి వృత్తాంతంబు వినుము తెల్పెదను
సరయువుపొంతఁగోసలదేశమునను
నరుదొప్పఁగ నయోధ్య యనుపురి యొప్పు
నా పురి నేలుచు నా దశరథుఁడు
నేపుమై మనుజులనెల్లఁబాలించు
నాతనివరపుత్త్రుఁడైన రాముండు
నితనికి ననుజాతుఁడీ లక్ష్మణుండు
మఖము సేయుటకునై మఱి నేను వేఁడ
సుఖమున నిచ్చెను సుతుల నిద్దఱిని

మా వెంట వేంచేసె మఖమును గాచి
వేవేగఁదాటక వెస సుబాహువును
ఆటోప మొప్పంగ ననిలోనఁగూల్చి
మాటమాత్రంబున మారీచుఁదోలి
యా గంగ నట దాటి యటు మిథిలకును
నేగంగఁదలఁచుచు నిటకు వచ్చితిమి
ఈ రాజశీతాంశు లినవంశకులులు
వీరి సామర్థ్యంబు వినఁగఁ జోద్యంబు
56-6
సలలితపల్లవసంపదల్ గలిగి
వెలయు మామిళ్లును వేరుపనసలు
నారంగ జంబీర నారికేళములు
పారిభద్రంబులు బదరికాతతులు
మాతులుంగ లవంగ మంజీర తరులు
శ్రీతరు సంపంగి సింధువారములు
పొన్నలు పొగడలు పోఁకమ్రాఁకులును
నెన్నంగ నరఁటుల నెఱయుపుప్పొళ్లు
చిత్తజాంబకములై చెలఁగు నశోక
లత్తుక దాడిమ లలితమల్లికలు
తిందుకంబులు శివతిలక శాల్మలులు
చందన కర్పూర సహకారములును
భల్లాత గుగ్గులు బ్రహ్మ కౌశికము
లెల్లచో నల్లిన యేలకీ లతలు
అల్లినమొల్లలు నలరుచేమంతి
చల్లనిపుష్పవాసనలఁజెన్నొందు
కాసారములచేతఁగడురమ్యమగుచు
భాసిల్లు పక్షులపటురవంబులును
56-10
కుక్కుటంబై పోయి కుటజంబు సేరి
కొక్కొరోయని కూయఁగొమరొప్ప మౌని
66-14
తత్తపోబలమునఁ దడయక యెల్ల
సత్త్వము లేఁగెడి సరణిఁబోవుటయు
71-6
నివ్వరిబియ్యంబు నెరినెరిఁదెచ్చి
యవ్వి యన్నియుఁబాకయత్నంబు సేసి
యారయ దేవతార్పణముగాఁజేసి(వించి)
వారవి(క)భుజియింపవడిఁదలంచుటయు
72-21
.....
నతులితంబుగఁజాలునందొప్పు మిగిలి
మందసంబును రాగ మది నుబ్బి చూచి
మందసంబును నేను మమతఁదీయంగ
నతివైభవంబుగా నందులో నపుడు
.....
73-18
జనకునంతఃపురచారులౌవారు
పనివడి దాదులు పరతెంచి వేగ
జానకి నూర్మిళ జనకునిదేవి
కానంగఁజనుదెంచి కని చెప్పి రెలమి
వినరమ్మ చెలులార! విన్నపంబొకటి
మనరాజుసభలోన మరి మునులుండ
గాధినందనుఁడైన కౌశికువెనుక
క్ష్మాధరోత్తముల నాజానుబాహువుల

నమరంగ దేవగంధర్వులకన్న
కొమరైన తేజంబు కొమరొప్పువారి
చెలువైన తేజంబు చెలఁగి వీక్షించి
యలవీరు లెవ్వారలని జనకుండు
అడిగినఁ గౌశికుఁ డతిహర్షమాత్మ
నడరంగ దశరథునాత్మజుల్ వీరు
హరుచాప మెక్కిడ హర్షించి(నరుదెంచి)రిటకు
ధరణీశ! తెప్పింపు తగువారిఁబనిచి
యన నిట్లు కౌశికుననుమతి మీఱ
దన మంత్రులను బిల్చి ధనువు దేఁబనిచె
సోరణగండ్లలోఁజూఁడగవచ్చు
నారయ వేగ రండని నాతి పిలువఁ
గులము శౌర్యము రూపు గుణమునుబొగడఁ
జెలఁగి చెవుల సుధ చిలికినట్లుండఁ
బ్రేమ వెగ్గలమైనఁబృథివీజ కపుడు
రోమాంచమయ్యె నారూఢమై మేనఁ
బ్రియమును భయమును బిరిగొని పొదల
నయమెంచి తలవాంచి ననఁబోణి యుండె
అలివేణి సిగ్గున నట పల్కకున్నఁ
జెలువకుఁబరిచర్య చేసిరి సఖులు
పన్నీటఁగుంకుమ పదనిచ్చి యొకతె
చెన్నార మకరికల్ చెక్కిళ్ల వ్రాసెఁ
దట్టుపునుంగును దగుచందనంబు
దట్టంబుగాఁబూసెఁదరలాక్షి కొకతె
నుదుటఁగస్తురిలేఖ నుతముగాఁదీర్చె
నెదుట నద్దముఁబెట్టె నెలనాఁగ యొకతె
కురులు నున్నఁగ దువ్వి కొప్పమర్చుచును
విరులందు నొక తన్వి వింతగాఁదరిమె
వాసించుబాగాలు వడి నాకు మడుపు
లా సతీజనమణి కందిచ్చె నొకతె
అలినీలవేణికి నందంబుగాను
మొలనూలిఘంట లిమ్ముల మ్రోయ నిడియెఁ
గులుకుఁబాలిండ్లపై గొప్ప ముత్యముల
విలసిల్లు హారముల్ వేసె నొక్కరితె
కాంత గట్టిన చంద్రకావివల్వలను
వింతగా నెరి నొప్ప వెసఁదీర్చె నొకతె
యీ మాడ్కి చెలికత్తె లెలమిఁగైసేయ
హేమపీఠంబున నెలమితో నుండ
నప్పుడు కళ్యాణి నవనినందనను
దప్పక వీక్షించి తల్లి దా నపుడు
కనకసౌధ గవాక్షకలితగా నపుడు
వనజాక్షిఁదోడ్కొని వచ్చె నా యెడకు
నెప్పుడు వీక్షింతు మినవంశజాతు
నెప్పుడు గనుగొందు మేము రాఘవుని
నని వారలందఱు హర్షంబుతోడ
ఘనగవాక్షములందుఁగనుఁగొని రంత
రాముని లోకాభిరాముని దివ్య
ధామునిఁగన్గొని తరలాక్షులపుడు
ఘనశౌర్యరూపముల్ గలిగినవానిఁ
గనకచేలునిమాడ్కిఁగళలొప్పువాని
జోక పువ్వులవిల్లుఁజొనిపినవాని
జ్యాకిణాంకితహస్తజలజుఁడౌవాని
రూపంబు లొక్కట రుచిరవర్ణముల
నేపార వేఱుఁగా నెన్నఁగవచ్చు
శ్రీపతియంశజుల్ క్షితిపాలసుతులు
భూపాలరత్నముల్ పొలుపారుటౌర

జనకజ దగు రామచంద్రున కిరవు
ఒనరుసౌమిత్రికి నూర్మిళయనుచుఁ
దనరుఁగాకని వారు దగనెన్నికొనుచు
ననుపమప్రేమతో నటఁజూచుచుండ
నమరేంద్రసభఁబోలు నా సభనడుమ
నమరంగ మందస మటఁజేర్చి రపుడు
70-1
మాదివరాహమై యవలీల గోఱ
మేదినీతలమెత్తి మెఱసిన నీకుఁ
దనర నీ విల్లెంత తలపోయ ననఘ!
యని యిట్లు మునివరుఁడానతిచ్చినను
మనువంశతిలకుఁడు మఱి వేగఁబుత్తు
నని మునిసభలోన నా రాజుక్రియను
సౌమిత్రియును దాను జయ్యన లేచి
ప్రేమయుఁదమకంబు పెనఁగొనుచుండఁ
జెలఁగుచుఁదనమీఁది చెఱఁగు రాఁదిగిచి
మొలనూలు బిగఁజుట్టి మోహనాకృతులఁ
దిరముగా నిగ్గులు దిశల శోభిల్ల
నరవిందలోచనుం డసమసాహసుఁడు
మొలనూలిఘంటలు మురువుమించగను
మలఁగుచు నవరత్నమాలికల్ పొరల
బాహుపుర్లుంగ రాల్పటుకంకణములు
బాహువులంగుళావళి కాంతు లీన
నమరంగఁగర్ణభూషాదులకాంతిఁ
గొమరారుచెక్కిళ్లు గుదిగొని మెఱయ
నలకలు పెడతల నట నృత్యమాడి
తళుకొందు బంగారుతనుకాంతు లీనఁ
గోటిమన్మథలీలఁగొమరు దీపింప
నీటుగా నటువచ్చి నెఱి యెల్లరెఱుఁగ
జనకునిసభలోన జననుతంబైన
.....
76-9
మునివరనివహంబు ముదమంద జనకుఁ
డనియె మహానంద మలర నాతనికి
76-26
యలరువేడుక నినుఁడస్తాద్రి కరుగఁ
బొలుపొంద నా రాత్రి పోయిన పిదప
77-2
అతనిఁదోడ్తేర నీ వరుగు మనంగ
నతిజవాశ్వములతో నమరు తేరెక్కి
యతివేగముగ నేఁగి యా కుశధ్వజుని
నతులితంబుగఁగని యర్థిమైఁజెప్పి
జనకపుత్త్రికి నేఁడు జననాథవర్య!
మనువంశచంద్రుఁడౌ మన రామునకు
ఘనముగఁ బెండ్లియౌఁగడువేడ్కతోడ
జనకుండు యత్నంబు జరపంగఁగోరి
పతి నిన్నుఁదోడ్తేరఁబనిచె నన్నిపుడు
సతులతో హితులతో సకలసైన్యయుతిఁ
గదలుద మిప్పుడే ఘనత మిథిలకునుఁ
బదమని చెప్పిన బరగ నందఱును
దనరారువేడుకఁ దగ రథంబెక్కి
తనయాద్వయముతోడఁ దానేఁగుదెంచి
77-14
నరనాథ! విను, నిర్గుణబ్రహ్మమైన
హరి సగుణైక లీలాకృతిఁదాల్చి

నిజలీలకై నాభినీరజంబందు
నజునిఁగల్పింపంగ హరికజుఁడొదవె
77-21
నతనికిఁబ్రియభార్య లతిరూపవతులు
సతులిద్దఱుకుఁ బుత్త్రసంతతి లేమి
నంతట నా రాజు నఖిలసన్మునుల
సంతతి కొఱకునై సరగ రప్పించి
యా మహాత్ములకును నర్ఘ్యపాద్యములు
ప్రేమతోఁదగనిచ్చి ప్రియవాక్యములను
ఘనులార! నన్నును గరుణించి మీరు
దనయుల నాకును దయసేయవలయు
నని విన్నవించిన నా రాజునకును
ననువొంద నమ్మును లపు డిట్టులనిరి
ఐంద్రయాగముసేయు మవనీశ! భక్తి
సాంద్రంబుగాఁబుత్త్రసంతతి గలుగు
నన జన్నమున కప్పు డఖిలవస్తువుల
ననువొందఁ దెప్పించె నా క్షణంబునను
నైంద్రయాగంబను నా మఖంబపుడు
సాంద్రానుమోదులై సంయమీశ్వరులు
పుత్త్రలాభంబుకై పొలుపొంద నంత
చిత్రయజ్ఞము దారు సేయంగ నందు
జలములు మంత్రించి జలకుంభములను
నలరార నియతిచే నటు దాఁచియుండ
ధరణీశుఁ డా రాత్రి దప్పితో నంత
మఱపొంది యా యజ్ఞమందిరమందు
గలశంబులో నీళ్లు గ్రక్కునఁద్రావ
జలహీనమగు కలశంబును జూచి
యెవరు ద్రావిరి జలంబెటుపోయె ననుచుఁ
బ్రవిలాత్ములు వారు భావనిరీక్ష
నరసి యా నృపతియే యా నీరు ద్రావు
టెఱిఁగి చోద్యంబంది యిది దైవమాయ
యని చూచుచుండఁగ నా నృపాలకుఁడు
ఘనమగు గర్భంబు గడువేగఁదాల్చె
గర్భ మంతటఁబడి కడుఁజోద్యమలర
నర్భకుండుదయించె నా రాజు చచ్చెఁ
గడఁగుచు ఋషులెల్లఁగడుదుఃఖమంది
సడలనియమ్మంత్రసామర్థ్యములను
బనివడి యువనాశ్వు బ్రతికించి రంత
ననుపమశుభమూర్తియై యుండె నతఁడు
వరుసతోడుతఁజక్రవర్తి చిహ్నంబు
లరుదార నుండెడి యా పుత్త్రుఁజూచి
యితఁ డేడు దీవులు నేలు నటంచుఁ
జతురత ఋషులెల్ల సంతోషపడిరి
అల యువనాశ్వుండు నా మౌనిజనుల
కెలమితో ధనరాసు లిచ్చినఁజనిరి
తల్లియే లేనికతంబున బాలుఁ
డల్లన నాఁకొని యట నేడ్చుచుండ
వరుస నా యింద్రుండు వచ్చి తానప్పు
డరయంగ నా శిశువాఁకలిదీరఁ
బెనుపొందఁగా నోరఁబెనువ్రేలు వేగ
నునిచిన నమృతంబు నొయ్యనఁద్రావ
సుధ గ్రోలుటయుఁజేసి శుభయుతుపేరు
బుధులతో మాంధాతభూమీశుఁడనుచు
నతనికి నామధేయంబటుచేసి
యతివేగమునఁ బోయె నా బిడౌజుండు

అంత నా మాంధాత యలపూర్ణచంద్రు
నంతటిప్రభతోడ నతిశయిల్లుచును
రూఢిగా యౌవనారూఢుఁడై యంత
గాఢశౌర్యస్ఫూర్తిఁ గడుఁదేజరిల్లి
రావణాదుల బహురణముల గెలిచి
భూవలయంబెల్లఁ బొందుగా నేలి
విష్ణునిభక్తుఁడై వెలసి యాగములు
జిష్ణుబలంబునఁజేయుచునుండె
నా రాజునకు విమలాంగి యన్ సతికి
భూరితేజోయుతుల్ పుత్త్రరత్నములు
నరయంగ ముచుకుందుఁ డా సుసంధియును
దరుణు లేఁబంద్రును దగ జనియింప
సుదతులప్రాయంబు సొరిది వచ్చినను
ముదమున సౌభరిమునిపతి కిచ్చె
నతివల కగ్రజుఁడగుముచుకుందుఁ
డతివేడ్క హరిభక్తుఁడై యేఁగె దివికి
నాతనిసోదరుం డా సుసంధియును
నాతత పుణ్యాత్ముఁడై భువినేలె
నతనికి ధ్రువసంధి.....
.....
78-4
యతిఘోరయుద్ధంబు నతులతఁజేసి
యతనినె యనిలోన హతుఁజేసి చనిరి
అంత నాతని సతులతి దుఃఖమంది
మంత్రుల రాజ్యంబు మఱి తీర్పనునిచి
మేలిమి నుండిరి మెలఁత లిద్దఱును
గాళిందియనుసతి గర్భమై యున్న
మేలోర్వలేక యా మెలఁతలందొకతె
చాలంగ సవతిమచ్చరమునఁజేసి
గర్భిణియైయున్న కాళింది కపుడు
.....
78-6
.....
నా విషమున గర్భమట వీడి పడక
తావేగి వేదనఁదల్లడం బంది
.....
78-12
యతిముదంబున నున్న యా శుభాంగికిని
సుతుఁడుదయించెను శుభముహూర్తమున
78-14
.....గాంచి కాళింది
గరముతో ముదమందెఁ గడుసంభ్రమమున
నాతండు శత్రుల నణఁచి రాజ్యంబు
చేతోముదంబునఁజేయుచునుండ
79-7
సద్విజపరమహంసప్రతిపాద్యుఁ
డద్వితీయబ్రహ్మ మైన యచ్యుతుని
నాభిసరోజంబునను బ్రహ్మపుట్టె
నా భూతనిర్మాతయగు ధాతవలనఁ
బుట్టె మరీచి యా పుణ్యవర్తనుని
పట్టియై కశ్యపబ్రహ్మ జనించె
నతనికి దిననాథుఁడాత్మజుండయ్యె
మతిమంతుఁడతనికి మనువు జనించె
నమ్మను నచ్యుతధ్యాన కాలమునఁ
దుమ్మఁగ వైవస్వతుఁడు తుమ్ముమవలన

81-18
కొడుకుల నల్వురఁ గొమరొప్ప నప్పు
డెడతెగనట్టి యా యెల్లవాద్యములఁ
బాటలు పాడుచుఁబరగ నంగనలు
తేటగా నందఱు తెచ్చి పీఁటలను
గూర్చుండఁదలలంటి కుదురుగ వార
లేర్చి నల్వులు పెట్టి యెంతయుఁబ్రీతి
స్నానముల్ సేయించి చక్కఁగా నుదుట
మానవతిలకంబు మఱి భూషణములుఁ
జీనాంబరంబులుఁ జెలువొప్ప నిచ్చి
నానావిధంబుల నలువుగఁబొంగి
దశరథుభార్యలు దశరథేశ్వరుఁడు
విశదప్రతాపుండు వేడ్క నుప్పొంగి
సకలభూషణములు సరసతఁబెట్టి
యకలంకమతితోడ నంతట నుండి
84-19
ప్రమదంబుతోడ దీపాలపల్లెములు
సమదయానలు మహాసంభ్రమంబునను
దలఁబ్రాలు బంగరుతబుకుల నునిచి
కెలఁకుల రమణులు కెరలుచుఁబట్ట
గుడముతో జిల్కర గూర్చి యిద్దరకు
వడి శిరస్సులమీఁద వలనొప్పనుంచి
85-12
అపుడు వసిష్ఠుఁడా యవనీశసుతుల
నుపమింప వైవాహికోక్తమైనట్టి
హోమాంతమున వారియుచితకృత్యములు
నేమంబుతో నగ్ని నెఱిఁబ్రదక్షిణము
సేయించి సప్తర్షి సేవలొనర్చి
యాయతంబుగ దీక్ష నలరుచు నపుడు
కూర్చుండిరందఱు కుదురుగా నందు
నేర్చుచు మౌనులు నెసగుభూసురులు
సరగున నందఱు సంతోష మెసగఁ
బరగ దీవన లిచ్చి పరమపావనుల
శుభలక్షణంబుగా సుందరీజనుల
విభవసమృద్ధిగా విలసిల్ల నప్పు
డాయతంబుగ దీక్ష నలరి మోదమునఁ
జేయించి మఱునాఁడు చెలఁగి సదస్సు
గావించి సంతోషకలితులై యపుడు
దీవించి రందఱు దివ్యచిత్తముల
85-18
ధరణీశులకుఁజాలఁ దద్రాజయుగము
వరభూషణంబులు వస్త్రంబు లొసగ
దమ దేశములకును దగఁజనిరంతఁ
గ్రమమున నర్థార్థిగణములకెల్ల
నపరిమితద్రవ్య మట యిచ్చి పనిచి
నృపయుగ్మ మొప్పెను నెనరొప్పఁగాను
87-9
రాజని మీ తండ్రి రణమునఁద్రుంప
నాజికి వచ్చిన నాకును నోడి
స్త్రీలమఱుంగునఁజెలువొప్పనున్నఁ
గాలవశంబునఁ గాచితి నతని
దాన గర్వాంధుఁడై తద్దయు నిపుడు
మానకయున్నాఁడు మఱి యుబ్బి యిచట
మఱుఁగుఁజొచ్చిననైన మననీయ ననుచు
వెఱవక పల్కిన వెఱపుతో నపుడు

అనవుడు దశరథుఁడతిభీతుఁడగుచు
వినయోక్తి భార్గవు వీక్షించి పలికె
నీవు బ్రాహ్మణుఁడవు నీకు రోషంబు
గావింప నేటికి ఘనముగా నాదు
తనయులు బాలురు దగదు గోపంబు
వినుత శాస్త్రపురాణవిఖ్యాతిఁగనుట
నెఱుఁగనే భార్గవ! యెఱుఁగవే నీవు?
ఎఱుఁగనిమర్మంబు లెందైనఁగలవె?
నీ తోడఁ బోరాడ నిన్నెదిరింప
నాతతంబుగ నుండు నట భవుండైన
నోపునే భార్గవ! యొరు లెదిరింపఁ
బాపవే యీ తఱిఁబరమపావనుఁడ
దేవేంద్రుఁడైన నీ తీవ్రప్రతిజ్ఞ
భావించి యుడుపంగ భవ్యుండు గాఁడు
మన్నించి రక్షించి మమ్మునందఱును
జెన్నుగాఁజనుమని శిరసును వంచి
మన్నింపుమని వేఁడ మఱియు మ్రొక్కినను
గన్నుల కోపంబు గడునొప్పి యుండె
నని తన్నుఁగొనియాడ నతని వాక్యములు
విని యాదరింపక విపులరోషమునఁ
గనలుచు నత్యంతకఠినుఁడై యపుడు
(?)దమియింతుననిమదిఁదలఁచి యిట్లనియె

88-8

బెనఁకువ నది తొల్లి పేటెత్తియుంటఁ
గని నీవు విఱిచితిగాక భూనాథ!
ఆ వింటితోడిదె యరయ నాచేతి
యీ విల్లు నిదె చూడు మినవంశతిలక!

88-19

నన్ను రక్షింపుము నరనాథచంద్ర!
మన్నింపవే రామ! మనుజలోకేశ!

88-22

వలనొప్పఁగాఁబుష్పవర్షముల్ గురిసె
నలినగర్భాదులు నానందమంది
పొగడిరి రామునిఁబొందుగా సురలు
మిగులు తేజంబున మిన్నున నుండి

89-2

నా బలంబును నీవె! నా యాత్మ నీవె!
నా బంధువులు నీవె! నా రామచంద్ర!
నా మాటలన్నియు నాత్మ నుంపకయ
రామ! రక్షింపవే రఘుకులాధీశ!
యనుచుఁబ్రస్తుతిసేసి యానందమంది
మనమున రఘురాముమహిమలెన్నుచును
వరుస శ్రీరాముని వలగొని భక్తిఁ
గరములు ముకుళించి కరముసంప్రీతి
వినయవిధేయుఁడై విభు నటు చూచి
మనమునఁగృపపుట్ట మఱి యిట్టులనియె
సెలవిమ్ము రాఘవ! శ్రీజానకీశ!
సెలవిమ్ము పోయెద సెలవిమ్ము నాకు
నా తప్పులెన్నక నన్ను మన్నించి
యీ తఱి రక్షించి యింపుగాఁబనుపు
మనసు నేకముచేసి మదివెల్గుఁగనుచుఁ
గనుమూసి నినుఁగూర్చి కదలక తపము
లొనరంగఁజేసిన నొయ్యన మునులు
మనముల నానందమగ్నులై యుందు
రనుచుఁబ్రస్తుతిఁజేసి యభినుతుల్ చేసి

యనుపమప్రీతితో నప్పుడే కదలి
89-8
.....
సరసోక్తి నేఁ బునర్జాతుండనైతిఁ
గొమరొప్ప నీవంటికొడుకును గనుట
నమరేంద్రుఁబోలితి నవనిలో నిపుడు
పరమపావనుఁడైన పరశురాముండు
పరమేశుపగిదిని బరగ నిచ్చటికి
వచ్చుట నేఁగాంచి వడలెల్ల వడఁక
నిచ్చలో భయమంది యిఁక నేది త్రోవ
యనుచు భయంబున నాతనితోడ
మనవిగాఁజెప్పిన మఱి వినకున్నఁ
బరవశత్వంబొంది పలుక నేరకయ
పరమమైత్రికి నేను బాల్పడియుంటి
నతనిఁగెల్చుటయె నా కాశ్చర్యమయ్యె
నతులితవైభవం బందితి నేను
బాసెను భయమెల్లఁబ్రౌఢి నీచేత
వాసి కెక్కితి నిల వైభవం బబ్బె
ననుచు రామునిఁజాల నభినుతి చేసి
ముని వసిష్ఠాదుల ముదమునఁగూడి
పరమసమ్మదమున బలములుఁదాను
.....

అయోధ్యాకాండము

95-22
సారవివేకులు (ల) సామంతనృపులు (ల)
.....
98-18
మన మలరఁగఁజూడ మహిపున కపుడు
మనమున దిగులొత్త మఱి యశుభములు
కనుపట్టె నంతటఁగడు భయమంది
తన పుత్త్రకునిఁజూచి తద్దయుఁబలికె
99-4
తన శిష్యు నొక్కనిఁదడయక పనిపి
తనరాక మున్నుగాఁదగ నెఱిఁగించి
101-10
ఘనతర నవరత్న ఖచితమై యొప్పు
తన చేతికడియంబు దానికి వేగ
101-13
వలనొప్ప నేమనవచ్చు నీ గుణము,
కలకాల మీ రీతిగాఁజనఁదొడఁగెఁ
దన్ను మాలినయట్టి ధర్మంబు గలదె?
కన్నుపోయెడునట్టి కాటుక గలదె?
జగతిలో నెందైన సవతినందనుల
కగపడు శుభముల కాత్మఁగోరుదురె?
101-26
శ్రీరాము నడవులఁజేరఁబొమ్మనుచు
నే రీతిఁజెప్పుదు నెలనాఁగ! నేను
102-13
తోడినకార్యంబు దొఱుకు నెల్లెడల
.....
103-5
కనకరత్నకవాట కక్ష్యాంతరముల
ఘనసార చందన కర్పూర గంధ
కలిత నానారత్న కాంతి శోభితముఁ
దులకించు సౌధవేదుల వేగ కడచి
107-2
ఎంతపాపిష్ఠివే? యెంతకట్టడివె?

యెంతమూఢాత్మవే? యెంత రాక్షసివె?
109-13
పరిపరివిధములఁబలుమాఱు నెమకి
పరమపుణ్యుఁడు రామభద్రుండు వలికె
117-15
అభిషేకదినము నేఁడధిప! నీయందు
శుభరాజ చిహ్నముల్ చూడంగ లేవు
117-20
ధరణి పాలింప నా తమ్ముని భరతుఁ
గరమొప్పఁబట్టంబుఁగట్టెద ననియె
117-23
గావునఁబతియాజ్ఞ కానలఁజలిపి
యే వచ్చునందాఁక నిందీవరాక్షి!
గురువుల వగలచేఁగుందక యుండఁ
బరిచర్య లొనరించి భక్తితోఁగొలువు
చిత్తంబులోన నా సేమంబు గోరు
ముత్తమశీలవై యుచితధర్మములు
వనిత! యమ్మలమ్రోల వర్తింపు మనిన
జనకజ యా రామచంద్రునిఁజూచి
119-25
బహుభూషణము లిచ్చి పయిపయి తోన
మహనీయరత్నముల్ మానుగా నిచ్చి
120-1
యిచ్చినఁగైకొని హృదయంబులోన
నచ్చెరు వడరంగ నధికమోదమున
నా రాజమిథునంబు నతఁడు దీవించె
నారంగ రఘురాముఁడప్పుడు మఱియు
నెడపక భండారమెల్లఁ దెప్పించి
తొడరి దీనులకు నర్థులకుఁబేదలకు
120-19
.....
కరమునఁబాషాణకలితుఁడై యపుడు
శ్రీరమాధవు నెంచి శ్రీరాము నెంచి
.....
124-5
విజయచిహ్నాంబుల విలసిల్లుచున్న
.....
124-5
.....
నిజముగా వేఁటకు నేర్చుధీవరుల
124-17
యన విని దశరథుఁడా వాక్యములకు
మనమునఁగడుఁదూలి మఱి కైకఁజూచి
విను మేను రాజ్యంబు విడిచి యీ రాము
వెనుకఁబోయెదను నీ విభవంబుతోడ
భరతు నయోధ్యకుఁబట్టంబుగట్టి
ధరణి యేలుదుగాక తగవేల? యనఁగ
నా మాటలకు రాముఁడధిపుతో ననియె
భూమీశ! నిర్జనభూమియై పరగు
నవ్వనంబును నాకు నర్హమై యుండు
నెవ్వరు నాతోడ నేటి కేతేర
నారచీరలు దెచ్చి నాకిండు వాని
నారంగ ధరియించి యడవులలోన
పదునాలుగేండ్లను బరఁగ నీ యాజ్ఞ
వదలక వర్తించువాఁడను నేను
124-18
ముదమంది మదిలోన మొగమోట లేక
మది చలింపక సభామధ్యంబునందు

124-21
నారచీరలు గట్టె నయముతో నపుడు
.....
125-20
ననయంబు మదిలోన హర్ష ముప్పొంగఁ
గొని యవి ధరియించె గురుని యానతిని
సీత యప్పుడు నారచీరలు మాని(దాల్చి)
యాతతప్రీతితో నట్లున్నఁజూచి
కైక నందఱు.....
129-14
నావులు చన్నియ్యవయ్యెఁ గ్రేపులకు,
నా వీడు కడుశూన్యమై తోచెఁబ్రజకు
130-22
యుప్పరిగలు నేల? యువిదలు నేల?
చప్పరములు నేల? సౌధంబు లేల?
మేడలు మాకేల? మేలమైనట్టి
వాడలు మాకేల? వలదు నీ వరుగ
131-24
.....
వనమూలఫలములు వలయువస్తువులు
132-14
ఆ రాత్రి నిద్ర మాయారూపు దాల్చి
ధీరుఁ డా లక్ష్మణదేవునిఁ జేరి
యేను నిద్రాదేవి యేర్పడఁదెల్పు
మా నాకు నింకెట్లు మానాథ్య యంత
విధి విధించెను వెంటవెంట వర్తింప
విధమేది? నిన్ను నే విడుచుట కింక
అనిన నూర్మిళయందు నహరహంబులును
జనియుండు మంత నీ సమయంబు దీర్చి
వచ్చినఁగైకొందు వరుస నిన్ననిన
నిచ్చ నౌఁగాకంచు నేఁగె నిద్రయును
అలరుచు నీ దేవతానుగ్రహంబు
గలిగె నా కనుచు లక్ష్మణదేవుఁడుండె
132-16
హంసతూలికశయ్యయందుండు భోగి
పాంసుపల్లవములఁ బవళించి యిపుడు
కఱకురా ళ్ళొత్తంగఁ గళవళపడుచు
గురువెట్టి నిద్రచేఁగూర్కి యున్నాఁడు
133-18
నడుమ జానకి గంగ నటుచూచి మ్రొక్కి
కడువేడ్కఁబ్రార్థించి కరములు మొగిచి
దశరథేశ్వరునాజ్ఞ ధరణి వర్జించి
దశచెడి రాముఁడు దండకాటవినిఁ
బదునాలుగేఁడులు భవ్యవృత్తులను
విదితంబుగా నేను వీనితోఁగూడ
సంచరించియు రామసౌమిత్రులంత
నంచితశుభముచే నలరువేడుకల
వచ్చిన నీకును వలనొప్పఁగాను
నిచ్చెద గోవుల నేకముల్ వస్త్ర
దాన మృష్టాన్నాది దానంబు లమరఁ
గాను భూసురులకుఁగానుక లిత్తు
సురఘటల్ వేయింటి శుద్ధాన్నమాంస
మరయఁబెట్టెద నమ్మ యని భక్తిఁగొలిచి
భవభంగ.....
.....

133-20
వనచరమృగముల వరుస జానకికిఁ
గనుపట్టఁజూపుచు ఘనుఁడు రాఘవుఁడు
అనఘుఁడా రాఘవుఁడనియెఁగ్రమ్మరుచు
మునినాథ! సెలవిమ్ము ముదముతో ననిన
రఘుకులోత్తంస! యీ రమణీయమైన
యఘనాశమైన యీ యాశ్రమభూమి
నిలుతురుగాక! యనిన రఘూత్తముఁడు
పలికెఁగ్రమ్మఱ మునిపతి కిట్టులనుచు
నిక్కడ మాకుండనేల? పోయెదము
అక్కట మునినాథ! యదియునుఁగాక
మా తల్లిదండ్రులు మా పురవాసు
లేతెంచి మముఁజూడ నిటవత్తురన్న
నా మాటకలరి యిట్లనియె నమ్మౌని
యీ మాట నిశ్చయంబే రామ! యిపుడు
పదమని సెలవిచ్చి పరమపావనుఁడు
వదలని ముదమున వారల కనియె
జననాథ! మూఁడుయోజనములు నడవ
ననువొందఁజిత్రకూటాఖ్యఁజెన్నొందు
ననవుడు రాఘవుఁడౌఁగాక యనుచు
జనకజాసౌమిత్రిసహితుఁడై యప్పు
143-18
.....
గాంతలయేడ్పు లాకసమెల్ల నిండె
నంత సూర్యోదయంబయ్యె నౌటయును
నెంతయు భయముతో హితులు బాంధవులు
149-8
వందిమాగధులును వరమంత్రివరులు
సుందరీనటనర్తసుకుమారవరులు
150-4
సీత రాముండును జేరి పరుండ
నాతత తృణశయ్య లందుఁగన్పడెడు
తరుచైన కనకవస్త్రముల చిహ్నములు
పొరిఁగనుఁగొని మదిఁబురపురఁబొక్కి
ఘనశోకమును బొంది కడుదీనుఁడగుచు
మును రాఘవుఁడు జటల్ మొనసి ధరించె
నెక్కడ నని భరతేశ్వరుం డప్పు
డక్కడకే మును ననువుగా జటలు

అరణ్యకాండము

173-18
యరుదారఁజిత్రకూటాద్రి కేతెంచి
వరమతి నొక్క సంవత్సరంబుండి
శరభంగమౌని యాశ్రమము కేతెంచి
శరణుచొచ్చిన మునీశ్వరులను గాచి
176-13
భావించి భావించి బాగొప్పఁజూచి
భావంబునందును బ్రమదంబు గొనుచు
నీ ఖడ్గ మిందుండ నేమి కారణమొ?
ఈ ఖడ్గ మిచ్చటి కేల వచ్చినదొ?
యనియని ఖడ్గంబు నాధృతిఁజూచి
పనిగొని దానిఁజేపట్టుచు మఱియు
177-20
చీటికిమాటికిఁజెడుదురే బుధులు?
నాటికి హతుఁడుగా నజుఁడేల వ్రాసె?
ఎంతకాలముసేసె నీ యుగ్రతపము?
సంతుష్టుఁడయ్యెనే సరసిజాప్తుండు?

182-19

.....

విని పర్ణశాలకు వెలుపల నిలచి
పడఁతి! నీ కింతకోపంబేల రమ్ము
కడముట్ట నీకోర్కి గావింతు నిపుడె
యని లక్ష్మణుఁడు వల్క నా శూర్పణఖయు
దన మది నుప్పొంగి డగ్గఱఁజేఱ

182-21

.....

ఘననాసికము చెవుల్ గరమునఁబట్టి
ఏ సీమసరసమో? యిది యన నతఁడు
మా సీమ సరసమౌ మగువరో యనుచుఁ
జేయొడ్డి వలచివచ్చినఁజెవుల్ ముక్కు
పోయె నన్ సామెత పుడమిఁబుట్టించి

183-6

విను మరణ్యమునందు వెఱవక యేను
జనుచోట నా జనస్థానంబునందు
నా సుతుఁడైనట్టి నా కేశసదృశుఁ
డా సూర్యునిఁగూర్చి యట నిష్ఠనుండ
వాని వధించిరి పౌరుష మొప్ప
వానికిఁ గర్మముల్ వడిఁజేసి పిదప

190-16

గద్దించుచును వాఁడు గడువడితోడ
నద్దనుజుండు మహారోషమునను

192-24

చారులయందును జనవరులందుఁ
గోరి బొక్కసమందుఁగోరికలందు
గూఢచారులయందు గుప్తంబులందు
రూఢిగాఁదెలియుచు రూపించువాఁడె
సకలలోకమునకు స్వామి నాఁబడును
వికటంబులైన నీ విద్యలకలిమి

198-24

చూపుల కింపార సొంపు గల్పింప
నేపారి యున్నది యేమిచోద్యంబు

202-4

పర్ణశాలకుఁజుట్టు బరులేడు వ్రాసి
వర్ణించి యీ బరుల్ వడి దాఁటకమ్మ!
ఎవ్వఁడే నీ బరుల్ వెస(?)దాటివచ్చు
నవ్వీరవరు తల లవియు నా క్షణమె
యని పల్కి యనిలుని నపుడె ప్రార్థించి
వనిత నేమరకు నీవని యొప్పగించి

202-18

సౌమిత్రివ్రాసిన చక్కనిబరులు
నమరంగఁగడచియు నతిభక్తితోడ

215-9

అని యిట్టు పలుమఱు నతి దీనవృత్తి
మనమునఁగొని జాలి మఱిమఱి తూలి

కిష్కింధాకాండము

228-24

గనుబంటి యెలుఁగిచ్చె గబ్బుల్గు పలికెఁ
గనుగొని తచ్చెలి కలయంగ రొప్పె
చేకొని చిఱుత దాఁజేరువఁబెట్టె
గైకొందు చెలినని కలయంగ రొప్పె
నెల్లెడ శుభములు నిత్తు మీ కనుచు
బల్లి దీప్తంబుగాఁబలికెఁబో చెవికి

భానుపై వామాక్షి పరుసని యెలుగు
యాని యించుక చెవి యంతయు రొప్పెఁ
దనయాత్మఁగడు మెచ్చి తమ్మునిఁజూచి
యినవంశవల్లభుఁ డిట్లని పలికె
వనచరాధీశుండు వడి నేఁగుదెంచి
ఘనభక్తి మనలను గలయంగఁగలఁడు
కూలు రావణుఁడాజిఁగూడును సీత
నేలుదు లోకంబు లెలమి ధరింప
నని రామసౌమిత్రు లధికసంతోష
మును బొంది సుఖగోష్ఠి ముదమందుచుండ
230-17
ననవుడు హనుమంతుఁ డా రఘుకులులఁ
గనుఁగొని మ్రొక్కి తక్కక విన్నవించె
నెలమి మా తల్లికి నెలమి జన్మించి
వలనొప్ప నొక కొన్ని వర్షముల్ చనఁగ
నొక కారణమునకై యొక బ్రహ్మఁగూర్చి
ప్రకటితమతి నేఁ దపంబు సేయఁగను
పరికించి సరసిజభవుఁ డేఁగుదెంచి
వరము వేఁడు మటన్న వలగొని మ్రొక్కి
వేవేలు విధముల వినుతులు సేసి
యో విమలాత్మ!యీ యుర్విపై నాకు
గతిమోక్షకామ్యార్థకారణంబులకుఁ
బతి యెవ్వఁడతని నేఁ బ్రార్థించికొలుతు
నని విన్నవించిన నబ్జసంభవుఁడు
తన మనోవీథిని దలపోసి చూచి
ఒనరంగ నీ మేని యురుభూషణములు
కనుఁగొన్న యాతఁడె గతియును బతియు
ధాతయు మన కిష్టదైవంబు సకల
భూతజాలములకు భువికెల్లఁగర్త
యతఁడెవ్వఁడనిన వాఁడతఁడె విష్ణుండు
అతఁడె నీ గతి యని యది యాత్మఁదెలియు
మని బ్రహ్మచనియె నే నదియునుఁగాక
ఘనబుద్ధిఁ జరియింతుఁగలయ లోకముల
భూపాలతిలక! నా భూషణావళులు
దీపించఁగా నరు దివిజులందఱును
మఱియును సౌమిత్రి మారుతిఁ.....
.....
231-10
గనుఁగవ హర్షాశ్రుకణములు దొరుగఁ
గొనియాడి కొనియాడి కోర్కిదీపింప
మనమున సంతోషమగ్నుఁడై యపుడు
అనిలజు వీడ్కొల్ప నతిసంభ్రమమున
231-14
యా మహాభుజశాలి యా మహాబలుఁడు
శ్రీ మహావిష్ణుండు శ్రీనివాసుండు
232-18
అటనంగదుండు నుదంచితాంగదుఁడు
ఆటప్రాయము గాఁగ నప్పుడా వనుల
గిరులను వెస వచ్చి క్రియ నాడుచుండి
యా రామసుగ్రీవు లన్యోన్యముగను
నెన్నఁగా ననలు సన్నిధిఁ బల్కు పల్కు
లన్నియు విని వచ్చి యా తారతోడ
విన్నవించిన మది వేఁగుచు నుండి
కొన్ని దుశ్శంకలఁగుందుచు నుండె
236-15
క్రేళ్లురికియుఁబిడికిటఁదోఁకఁబట్టి
యెల్లెడఁగుదియించి యెడపక త్రిప్పి

వడి దూలి యసురయు వాపోవవైవఁ
గడఁగి మర్మముగాంచి కడువడిఁబొడిచి
237-25
నతులితంబగు రవ మాకాశవీథి
నతుల విమానంబునందుండి పలికె
పరమాత్మ యే సురపతికడ నుందుఁ
గరుణావ తనియెడు కన్నికఁదొల్లి
నిరతంబు దుర్వాసు నిందించుటయునుఁ
గర మల్గి శాపంబు గావించె నిట్టి
రూపమై ధరణీశ! రూఢి నీ కతన
శాపమోచనమయ్యెఁజనియెద నింక
ననిచెప్పి కరుణావ తమరేంద్రుపురికిఁ
జనుటయు రఘురాముశరము తాఁదూణి
257-22
బడబాగ్ని ముఖమునఁబడియున్న వైనఁ
గడువేగఁజని యుగ్రగతి యొప్పు మిగిలి
వడిఁబేర్చి యార్చి దుర్వారులై కదిసి
పుడమియు నభము నబ్ధులు చొచ్చియైన
నట మృత్యువక్త్రంబునందున్న వైన
నెట నందుఁబోరానియెందున్నవైన
260-6
నా మహీసుత నింక నారసివత్తు
నీ మహిలోపల నెచ్చట నున్న
260-16
తరణి యెచ్చోట నస్తముగాంచు నట్టి
చరమాద్రి నీక్షించి సౌవర్ణి నరసి

సుందరకాండము

277-18
మొనసి లోకములకు మొన యెక్కు డగుచు
.....
277-19
.....
నలిమీఱ నెక్కుడై యందంద వెలుఁగ
నలిన సంభవుగేహ మన నొప్పునట్టి
.....
278-4
.....
మనమున శ్రీరాముమహిమంబు దెలిసి
యీ సముద్రంబెంత? యీ లంక యెంత?
యీ సురారియు నెంత?యినకులేశ్వరున
కని తిరస్కారంబుగాఁదలపోసి
.....
278-14
మనమున రఘురాము మఱువక నిలిపి
తన తండ్రి వాయువుఁదప్పక వేఁడి
279-21
మంత్రులయిండ్లు సామంతులయిండ్లు
తంత్రిపాలురయిండ్లు దైవజ్ఞులిండ్లు
280-8
స్ఫుటవజ్రకలిత కపోతమాలికల
ఘటితేంద్రనీలప్రకాశదేహళుల
మరకతస్థగితనిర్మలగవాక్షములఁ
గురువిందసందీప్త కుట్టిమస్థలుల
281-11
యిట్టిట్టి సతులుండ నీ రావణుండు
కట్టిఁడియై రాముకాంతను దెచ్చె
282-16
వారి దుఃఖంబులు, వారి యాపదలు
నారంగ వీక్షించి యాత్మలో వగచి

వెఱవకుం డిటమీఁద విను రాముఁడింక
నెఱి రావణుని నాజి నిర్జించి మిమ్ము
విడిపించు నందఱు వెఱవకుఁడింకఁ
దడవు లేదని వారిఁదగ నూఱడించి
285-11
నిఖిలసన్నుతపూత నిర్మలఖ్యాత
యఖిలగుణోపేత యైన యా సీత
287-17
పొలతిఁబల్మిని బట్టి భోగించువాఁడ
నెలఁత!యీ గుణముల నెఱిఁ గనుంగొనుము
వనిత! యీ గుణముల వఱలెదునన్నుఁ
గొనుము నీ యనుమతిఁ గోరి యున్నాఁడ
మానక కైకొందు మగువ నిన్నింకఁ
గాన నా మాటలు.....
288-21
మునుకొని నీ శిరంబులు ద్రుంచునాఁడు
మునుమిడి నీ రక్తములు గ్రోలునాఁడు
288-24
శ్రీతర్వుతో వేము, శ్రీశుతో జోగి,
ధాతతో విప్రుండు, ధనికుతోఁబేద,
జాతిరత్నముతోడ సరి గాజుపూస
భూతలంబున సరి పోల్చినయట్లు
తెగువమై రాఘవాధిపునకు నీకు
మగఁటిమి మదహస్తిమశకాంతరంబు
మిగుల నోరులుగల్గి మీఱి పల్కెదవు?
జగతి రామునితోడ సరియె రాక్షసుఁడ!
ఒకలంక యేలుచు నుబ్బెద వీవు.
సకలలోకములకు స్వామి రాఘవుఁడు.
అఖిలకంటకుఁడ వీ వన్నిలోకముల
నఖిలలోకారాధ్యుఁడా రాఘవుండు
వేదచోరుఁడ నవివేకివి నీవు.
వేదంబులకు నెల్ల వేద్యుండతండు
కర్మపూరిత ఘనకాయుఁడ వీవు
నిర్మలగుణయశోనిధి రాఘవుండు
సర్వజీవాళిభక్షకుఁడవు నీవు
సర్వజీవులకును సముఁడు రాఘవుఁడు
ఉన్నతోన్నతుఁడైన యుర్వీశునకును
ఎన్నిసారెల పెట్ట నెఱుగంగ నీవు(?)
ఇందు సూర్యాగ్ని సురేంద్రులు గారు
ఇందు ధరార్చితుండినవంశజుండు
నిన్నిట మర్దించి నీ రూపమణఁచి
నన్నుఁదోడ్కొని పోవు నమ్ము మింతటికి
నాకు నీకును సాక్షి ననుఁదెచ్చు నపుడు
గైకొని యొక పక్షి కడఁగి యేతెంచి
నీ లావు శక్తియు నీ పరాక్రమము
నేలపాలుగఁజేసి నెఱి వ్రేసి నిలుపఁ
గపటభాషలు పల్కి ఘనపక్షినాథు
నపుడు ఖండించిన యధముఁడ వీవు
288-25
ఏమిటి కెదురుఁద న్నెఱుఁగని మాట
.....
288-25
.....
ఈ మూఁడుజగముల నెందు డాఁగినను
289-6
నతిహీనసత్త్వుఁడై యడవులలోన

బతిమాలి ఫలమూలఁపర్ణాశనముల
289-17
ఎడపక నిటమీఁద నీ దైత్యుతోడ
గడఁగి కయ్యము సేయఁగలవాడఁగాను
దనుజుతోఁబోరాడి దర్పించి గెలుతు
నని తలంచిన గెల్పునది గానరాదు
అని నిశ్చయము చేసి యాత్మలో మున్ను
దనుజుతోఁబోరుట తగవు గాదనుచు
నెలఁతను దర్శించి నిష్ఠతోఁబిదపఁ
గల కార్యములు సేయఁగలవాఁడఁగాని
290-2
బొలిసెనే నీ బుద్ధి పో పొమ్మటంచు
బలిమిఁదొలంగించెఁబతికేలు వాలు
291-21
నతికాయ మకరాక్షు, లా యింద్రజిత్తు
ప్రతనవిక్రము లుర్విపైఁగూలఁగంటిఁ
గనకపీఠంబుపైఁ గారుణ్యమూర్తి
యొనర విభీషణుం డుండంగఁగంటి
299-14
తల్లి! నే నాఁకొంటిఁ దనరఁగ వనము
నెల్లెడ ఫలములు నేను గైకొందు
ననవుడు సీత యా హనుమంతుఁజూచి
యనె రాక్షసావళి యల్ల కాపుండు
గ్రమ్మి రాలినపండ్లు క్రమముతో నమలి
పొమ్ము వేగ మటంచుఁబొందుగా ననుప
305-6
కడికండలైన చక్రప్రాసములును
మడిసినగుఱ్ఱముల్ మ్రగ్గుకాల్బలము
310-8
మగువల బ్రాహ్మల మఱి బాలకులను
జగతి దూతలఁజంప దనుజాధినాథ!
318-2
.....
మగుడక యారామమంతయుఁబెఱికి
కమలాకరంబులఁగలఁచి నిన్ దలఁచి
కమలాప్తసుతునాజ్ఞఁ గడు మదినెంచి
కరిబృందములఁబట్టి కలఁచుసింహంబు
తరి వనపాలక తతి రూపుమాపి
తరమిడి తమ తండ్రితలఁపు దీపింప
నరుదెంచినట్టి యా యక్షయుఁద్రుంచి
చెలఁగి రాక్షసవీరసేనలఁజంపి
యల యింద్రజిత్తుతో నచటఁబోరాడి
రావణిచేఁ జిక్కి రాక్షసేశ్వరుని
కావర మణఁచంగఁ గడఁగి నే వాని
వరమందిరముఁజేరి వలయువాక్యములఁ
బరువడి నేఁ దెల్ప వాఁడు నన్గనలి
వాల మగ్నిఁదగిల్చి వడి నేఁగు మనినఁ
గాలిచి లంకను గడువడిఁ గదలి
యగణితంబైనట్టి యంబుధి దాటి
మగుడ నిన్ గాంచంగ మదిఁదలపోసి
వచ్చితి నేనని.....
.....
319-3
నీతి దప్పిన లోకనియతులు దప్పు
నీతియే తొడవగు నిఖిలనృపులకు
నని విన్నపము సేయు మనియె నా దేవి
యినవంశుతోఁజెప్పి యిప్పుడేదండు

ననువొంద వెడలింపు మని విన్నవించె
.....
319-4
..... జెప్ప
ఘనశోకమును మానె ఘనుఁడు రాముండు

యుద్ధకాండము

332-19
భల్లూకబలములు ప్లవగసైన్యములు
వెల్లువలై వచ్చి విడిసిరి వార్ధి
స్థిరముగా నీ వార్తతెఱగెల్లఁదెలియఁ
జరజనుల్ చెప్పిరి సకలంబు నాకు
337-5
వాని తోఁకలయందు వడి నగ్నిశిఖలు
మానుగా నలుగులమంటలు వెడలు
నరదాలపై నగ్నులట రాలుచుండుఁ
బొరిఁబొరి యుల్కముల్ భువిఁబడఁదొణఁగె
జడిగొని వీరమస్తముల వాయసము
లడరుచుఁబురములో నాడంగఁదొడఁగె
ఖ్యాతిగా శిఖలతోఁగడఁగి కూపముల
భాతిగా మండూకపతు లుద్భవించె
దేవగేహముల భూదేవగేహముల
భావింప శిథిలాధిపంక్తులు పుట్టె(?)
ఇంద్రధనుస్సులు నిట రాత్రులందుఁ
జంద్రధారికి నైన జయము లేదంద్రు
పూని చూడఁగ శుభంబులు గావు మనకు
వీని విచారించి విగ్రహం బుడుగు
338-1
చారుచామీకరచ్ఛత్రంబు లొప్ప
వారకభీషణాకారంబు లొప్ప
344-2
వాతూలసుతుచేత వనము చెడ్డట్లు
సీతచే లంకయుఁజెడఁగల దింక
347-7
ఆయువును శ్రీయు నగుఁగాక నీకు
నా యన్న! పొమ్ము శ్రీనరనాథుకడకు
350-10
శబ్దార్థములు నీవ! శబ్దముల్ నీవ!
యింద్రాదులును నీవ! యిలయును నీవ!
356-19
నవరత్నకటకమండనమండితంబు
వివిధోర్మికామణివిపులరావంబు
నుర్వీతనూజామృదూపధానంబు
గర్వితాహితభిదాకాలదండంబు
ఘోరప్రతాపకుంకుమచర్చితంబు
సారంగమదలేపసంవాసితంబు
నిరతమహాదాననిపుణతానకము
ధరణీభరణధుర్యతా సమంబగుచు
362-19
గాన నీ విపుడబ్ధిఁగడఁకతోడుతను
బూనికఁగపులచేఁబొంకంబు మీఱఁ
దరుగిరు లందఱు తార తెచ్చెదరు
వెర వొప్ప నసదృశవిద్య యేర్పడఁగఁ
364-14
అనుచు నవ్వానరులందఱు నట్లు
మనమునఁజింతించి మక్కువల్ దక్కి
367-12
నల యుడుతకు వెన్క నమరెఁద్రిరేఖ

చులుకనై చూడ్కుల సుఖకరంబగును
372-14
.....
యా విభీషణునకు నట లంక యిచ్చి
యానినభక్తితో నూరక యుండి
.....
378-24
ఆజానుబాహుండు నఖిలేశ్వరుండు
రాజతేజోనిధి రఘుకులోత్తముఁడు
381-10
.....
.....వగచుచునుండఁ
దప్పించుకొని పాఱెఁ దా విభీషణుఁడు
చుప్పనాతిని ముక్కు సురియచేఁగోయు
నా పాపమునఁబాఱె నపుడు నీ మఱఁది
వాపోవుచును జాంబవంతుండు పఱచె
నూరక యంగదుండూడంగఁబాఱె
దారితప్పునఁబోయెఁ దారుండు భీతి
నీలుఁడు, శరభుండు, నిలిచి పోరాడి
వ్రాలిరి మేనులు వ్రయ్యలై జగతిఁ
బోక నిల్చి సమీరపుత్త్రుండు వడియె
మోకాళ్లు విఱిగి రామునిఁబాయలేక
నెత్తురు గ్రక్కుచు నేఁగె సుషేణుఁ
డుత్తలంబున ధూమ్రుఁడుదధిలోఁబడియెఁ
జెయ్యెత్తి మ్రొక్కఁగూల్చిరి దధిముఖుని
మాయచేఁ గేసరి మయి దాచి పోయె
కుముదుండు తల దెగఁగొట్టినఁబడియె
సమసె మైందుఁడు వీగి చనియెను నలుఁడు
పనసుఁడెఱింగి దబ్బర వచ్చె ననుచుఁ
బనసచెట్టును బోలి బ్రమసి తా నిలిచె
నాలంబులోపల నఖిలవీరులును
గూలుటయును జూచి కూడినభీతిఁ
జివ్వఁజాలించి వచ్చిన కపులెల్ల
నవ్వంగఁబఱుగెత్తె నలినాప్తసుతుఁడు
సేతువుఁజూడ వచ్చినకపులెల్ల
భీతిచే నిల్లాండ్ర బిడ్డలఁదలఁచి
ముగిసెఁ గార్యంబని మొదలిటెంకులకుఁ
దగఁగొట్టఁబాఱిరి దైత్యులు దఱుమ
381-12
నా యింట దాసీజనము లైదువేలు
పాయక మణిమయాభరణముల్ దాల్చి
యచ్చర లున్న వా రతివ! నీ సేవ
కిచ్చెద, నీ మనసిమ్ము నా కిపుడు
విరదోఁటలోఁగల్పవృక్షంబు లైదు
తరుణి! నీ ముడిపువ్వుదండల కిత్తు
నమర భూధరరోహణాచలమణులు
రమణి! నీకిత్తు నన్ రతులఁదేలింపు
నా మీఁదఁ గామధేన్వాదిధేనువుల
భామిని! నీ యింటిపాడి కేనిత్తుఁ
గొమ్ము ముప్పదిరెండుకోట్ల చేరువలు
నెమ్మి నందొక్కక్కనికి వేయి వేయి
(?) దానవబలపద్మ మాప్తంబు నాకు
దీనఁబో గెలిచితి దేవతాధిపుల
నా బలంబెల్ల నీ యడుగులు గొలిచి
యో బాల! యిటమీఁద నుప్పొంగఁగూర్తు

389-5
విసువక వీరుఁడై విశదంబు గాఁగ
.....
389-7
అంబుధు లేడొక్కటైన చందమున
జాంబవంతుఁడు రాముసన్నిధి విడిసె
390-2
కమలాప్తకులుఁడప్డు కల్యాణరాముఁ
డమితసత్త్వోన్నతుం డతిదయాశాలి
రావణునొద్దికి రాయబారంబు
పోవను నెవ్వనిఁబుత్తెంత మనుచుఁ
గపికులోత్తముఁడైన కంజాప్తసుతునిఁ
గపిరాజుఁబంపుట కార్యంబు గాదు
బల్లిదుండగు జాంబవంతుఁబంపుటకు
నెల్ల విధంబుల నెఱుఁగఁడు వాఁడు
పరమవిక్రమశాలిఁబవమానసుతుని
మరలను బంపుట మర్యాద గాదు
భుజవిక్రమంబున భూరి వేగమున
భుజగవైరికి సరిపోలు నంగదుని
నంపుట మేలని యతివేడ్క నెంచి
సంపద వెలయంగ సర్వజ్ఞుఁడైన
403-7
హితమతినై యిప్పు డీ దేర్పఁదలఁచి
ప్రతిలేని రఘురాముబాణజాలముల
ధృతిదూలఁగట్టి యా దేవకంటకుని
హితమతి నీ దేహ మిటు విడిపించి
403-8
.....
బా గొప్పఁగలుషముల్ వాపి రక్షించి
409-23
తలఁపులు దైవంబు తలకూడనీక
వెలయఁగ నిటు సంభవించెనే? నాకు
415-23
భానుకోటిప్రభా భవ్యతేజమున
నానందకరమూర్తి యమరులు వొగడ
హీరకిరీటంబు హేమాంబరంబు
గారుత్మతోజ్జ్వల గ్రైవేయకంబు
రత్నకుండలములు రాజీవరాగ
నూత్నమంజీరమనోహరాంఘ్రులును
మౌక్తికమాలికల్ మాణిక్యకవచ
సక్తమై మించు విశాలవక్షంబు
మరకత కేయూర మంజుబాహువులు
నరుణపక్షములు చంద్రాననాబ్జంబు
కరుణావలోకముల్ కంబుకంధరము
నరుణపల్లవకోమలాగ్రహస్తములు
దుందుభిస్వనము లత్తుకచాయమేను
మందరమేరుసమానగాత్రంబు
లలితోర్ధ్వపుండ్ర లలాటపట్టికయు
సెలవులఁ దేరెడు చిఱునవ్వు లొలుక
439-10
ముల్లోకములఁ దన మూర్తిచే హల్ల
కల్లోలమై పడఁ గలఁచినవాఁడు
457-20
వలనొప్ప దేవతల్ వానరు లగుచు
నిలమీఁద జన్మించు టే నెఱుంగుదును

467-15
దిగులొంది యగచరాధిపుల గుండియలు
వగులంగ నిలువునఁబ్రాణముల్ వోవ
జగతీతలము నాకసంబు దిక్కులును
నగల రాక్షసుఁడట్టహాసంబు సేసి
హుంకారరవమున నుగ్రత మెఱయఁ
గింకిణీఘంటికాఘీంకారరవము
514-4
యా శైలములు దరులిప్పుడు దునిసి
.....
514-5
ఆశాకరీంద్రంబు లవని గంపింప
.....
522-13
.....
ఎనసిన నిష్ఠతో నేపు దీపింపఁ
గల్లు నెత్తురు పాలు ఘనకచ్ఛపముల
బల్లులఁబిల్లుల బలుసర్పములను
గారుకోళ్లను మంచి గంధంబుఁదేనె
నారికేళంబుల నల్లనికోళ్లఁ
సూకరంబుల మఱి సొరిది కేశములఁ
గాకులఁ దెల్లని గార్దభంబులను
కాఱెనుపోతుల ఘనమేషములను
నాఱు నాలుగు రెండు నఱువది కరులఁ
గొండగొఱ్ఱెలు వేయికోటుల లక్ష
మండూకములఁగోటి మాణిక్యములను
ముత్తెంపుఁజిప్పలు మూఁడర్బుదములఁ
గాత్యాయనీదేవికడ నిష్ఠ నిలిపి
మనమున నిగమనమంత్రపూతముగ
.....
531-4
.....
గ్రమమొప్ప శంబర కాములఁబోలె
నమరఁద్రినేత్రాంధకాసురుల్వోలె
.....
541-15
.....
తన మంత్రిబాంధవతతుల రప్పించి
కొందల మందుచుఁ గొడుకుచందంబు
మది నుగ్గడించుచు మౌనతనుండె
నంతఃపురంబున నతివలుగూడి
చింతింపఁగా విని శేషునిపుత్రి
యైన సులోచన యాత్మేశుచావు
విని చాల వగచుచు వివశతనొంది
పొలుపొందఁగాఁ బెద్దప్రొద్దుకుఁజెలులు
తెలుపఁగా నొక కొంత తెలివొంది కుంది
నానావిధంబుల నాథునిఁగూర్చి
యాననంబదరఁ బ్రలాపింపఁదొడఁగె
హా ప్రాణనాయక! హా జీవితేశ!
హా ప్రాణనాథ! నీ వాజిలో నెదిరి
యేపార నిన్ను జయించెనే? నరుఁడు!
చూపోపఁజాలక చులకఁగాఁజూచి
పాపపుబ్రహ్మ యీ పట్ల నిద్దఱిని
బాపంగఁదగునె? తాత్పర్యంబు లేక
యెప్పు డెక్కడికైన నేఁగుచోఁబిలిచి
చెప్పిపోదువు నన్ను సేమ ముప్పొంగ

నాకుఁజెప్పిన నీకు నాథ! యీ చావు
చేకూరునే శత్రుచేత నీలాగు?
మా తండ్రి నన్నుఁబ్రేమము మీఱ నీకుఁ
బ్రీతి రెట్టింపంగఁ బెండ్లి గావించు
తఱి నీవు జయకాంక్షఁదలఁచితివేని
సరవిఁగార్యంబులు సతితోడఁదెల్పి
అరిగిన నజహరాదుల కజేయుఁడవు
నరులనఁగా నెంత? నాకేశవైరి!
యనుచు శిరోరత్నమపుడు నా చేతి
కొనరంగ నిచ్చి నా కొకబుద్ధి దెల్పె
తనయ! నీ పతి శత్రుతతిమీఁదఁ బోవ
మానుగాఁదలపయి మణి నివాళించి
పంపినఁబగ దీర్చుఁబగతులనెల్ల
నింపుగాఁజెప్పిన నీ మామమాట
మఱచి యిప్పుడు నీవు మఱి వైరిదివ్య
శరవహ్నిచే రణస్థలిని వ్రాలితివి
అని తన ప్రాణంబు లాత్మేశునకును
మునుకొని మదిఁదారఁబోసి యా క్షణమె
తనయులఁజూచి యా తరళాయతాక్షి
ఘనమైన శోకసాగరమున మునిఁగి
భీతిల నేల విభీషణుండుండ
నాతఁడు మన్నించు నధికతేజమున
వర్ధిష్ణులై తనూభవులార! మీరు
వర్ధిల్లుఁడెప్పుడు వరగుణోన్నతిని
నా కింక నుండుట న్యాయంబు గాదు
ప్రాకటంబుగఁబోదుఁ బ్రాణేశుకడకు
నని ముదమందుచు నన్నిట రోసి
మనమునఁగలవాంఛ మమత రెట్టింప
నలయుచు సొలయుచు నుసురుసురనుచు
లలిఁదూలి యజపుష్పలతికచందమునఁ
జని దశకంఠునాస్థానంబుఁజేరి
తన కన్నులను బాష్పతతులును దొరుగ
మదిరాక్షి యేడ్చుచు మమత రెట్టింప
నొదుఁగుచు మామతో నొయ్యనఁబలికె
పతివియోగంబైన సతియు నా క్షణమె
పతి నంటి యేఁగుట పరమధర్మంబు
అటుగాన పతినంటి యరుగంగవలయుఁ
బటుబుద్ధితోడ నా పతికళేబరము
తెప్పింపు మిప్పుడు తీవ్రంబు గాను
పంపు మిప్పుడు భటవర్గబాంధవుల
ననిన నాతఁడు నాత్మ నల్లఁజింతించి
మనుజాశనుండు నా మగువ కిట్లనియె
విన్ననై యాహవవిముఖమధ్యమున
పన్నుగాఁబడియున్న పడఁతి! నీ విభుని
నేను బో యడిగిన నిత్తురే వారు?
కాన నా చేతను గాదు మృగాక్షి!
నీ మనసటు మీఁద నేనేమి చెప్ప
భామ! నీ వెఱుఁగని పని యేమి కలదు
చెప్పితి నాకుఁ దోఁచిన విధంబనిన
నప్పద్మలోచన యతని కిట్లనియె.
కైలాసనగము వేగమె కేల నెత్తి
ఫాలాక్షునకు నతిభయము పుట్టించి
కడఁకమై మూఁడులోకములను గెల్చి
కడిమి గల్గిన మహాఘనుఁడవు నీవు
సురనాథు గెల్చిన శూరున కిపుడు
నరులెంతవారు వానరు లెంతవారు

నరులలో హీనవానరులలోఁబడిన
గురుసత్త్వశాలి నీ కొడుకుదేహంబు
తే లేను నే నని ధీరత్వ మెడలి
యీ లీలననఁగాలహేతువో యనుచుఁ
గరమొప్పగా బాహ్యకర్మంబులకును
తరుణులు పతిరహితంబైన నగ్ని
సరవితోఁజన ధర్మసరణియుఁగాన
వెరవక నే విన్నవించినమాట
నెగ్గగాఁగొన కానతిచ్చి న న్ననుపు
దిగ్గనఁజని పతిఁదెచ్చుకోవలయు
ననిన నా దశకంఠుఁడతివ వీడ్కొలుప
మానినియును దన మామకు మ్రొక్కి
మెలుపైనఁదొలుకరిమెఱుపుచందమున
కలితమౌ తన మేని కాంతిజాలములు
తలకొని భూనభోంతరమెల్ల నిండ
జలరుహనేత్రి నిశ్చలబుద్ధిచేత
వినువీథి రాఁ గపివీరులందఱును
మనమున నాశ్చర్యమగ్నులై చూడ
వెఱఁగొందుచున్న యీ వెలఁదులు మేటి
సురపురినుండి యీ సుదతీలలామ
దేవత లంపిన జయలక్ష్మి రామ
దేవునికడ కేఁగుదెంచెనో? కాక
తనయుఁడు మృతుఁడైన దశకంఠరుండు
మనమున రోషంబు మఱి యింతలేక
కక్కసం బుడిగి వేగమె సీత రథము
నెక్కించి మగుడ నంపించెనో? కాక
కాక వేఱొక దేవకాంతయు నిందు
రాఁ గారణంబేమి? రయమున ననుచు
అంగదసుగ్రీవు లాంజనేయుండు
సంగరస్థలి నున్న తరుచరాధిపులు
వెరవొప్ప శ్రీరామవిభుఁడు లక్ష్మణుఁడు
దొరకొని చోద్యమందుచు నుండిరపుడు
పరమపావనుఁడైన పవమానసుతుఁడు
వెరవున నాకాశవీథి నేతెంచు
భామినీమణిఁజూచి పరగ రామునకుఁ
దామసింపక వేగఁదగ విన్నవించె
ఈ మానవతి మదినెంచఁగా దేవ!
భామ కాదిది ధరాపుత్త్రియుఁగాదు
మానుగాఁబతిలేని మగువయే కాని
దానికి నదిగొ ప్రత్యక్షంబు గలదు
అప్పడఁతుక యున్న యరదంబుమీఁదఁ
గప్పినధూళి రాఘవ! విలోకింపు
మని, చూచుచుండ నయ్యబ్జాక్షి వేగ
చనుదెంచి యరదంబు చయ్యన డిగ్గి
పుత్తడిబొమ్మయో? పొసఁగంగ మొదల
క్రొత్తగుముత్తెమో? కొదమరాయంచొ?
యనఁగ సన్నపునడు మసియాడుచుండఁ
గనుఁగవలను బాష్పకణములు దొరుగ
నందంద దూలుచు నను రుసురనుచు
మందయానంబున మగువ రాఘవునిఁ
గదిసి సాగిలి నమస్కారంబు సేసి
ముదిత హస్తంబులు ముకుళించి నుదుట
రవికులాంబుధిసోమ! రామాభిరామ!
ప్రవిమలగుణధామ! పరరాజభీమ!
జలదసన్నిభగాత్ర! సారసనేత్ర!
విలసితచారిత్ర! వితతపవిత్ర!

కలశాబ్ధి గాంభీర్య! కనకాద్రిధైర్య!
లలితోక్తిమాధుర్య! లావణ్యధుర్య!
జననాథ! నీ పాద సంసేవకతన
నెనయు నా పాపంబులెల్లను బాసె
నని విన్నవించుచు నరనాథునెదుట
వినయంబుతో నున్నవెలఁది నీక్షించి
మానవేంద్రుని యనుమతిమీఁదఁజేరి
భానుతనూజుఁడాపడఁతి కిట్లనియె.
ఎలనాఁగ! నీ వెవ్వరిచటికి నిపుడు
వెలయంగ వచ్చిన విధమేమి నేఁడు?
వెలఁది! నీ పేరేమి? విభుఁడు నీ కెవఁడు?
పొలుపొంద నెవ్వని పుత్త్రివి నీవు?
చెప్పు మేర్పడ నీదు చందంబటన్న
నప్పు డప్పడఁతి తా నశ్రువు లొలుక
భానుజ! విను భోగపతి నాదు తండ్రి.
యేను సులోచన యిదియ నా పేరు.
నాకు నాథుఁడు మేఘనాదుఁడా పుణ్య
ప్రాకటబహుభోగభాగ్యశీలుండు
అధిక బాహాటోపుఁడధిక తేజుండు
కదనభీకరుఁడు వాసవభంజనుండు
కడిఁదిశూరుఁడు దశకంఠునందనుఁడు
కడఁక మందోదరీగర్భసంభవుఁడు
అని చెప్పి శ్రీరాము నతివ వీక్షించి
మనమున నతిశోకమగ్న యై పలికె
నిట్టిశూరుని రాఘవేంద్ర! రణోర్విఁ
బట్టి చంపితి కృపాపరులయ్యు మీర
లెట్లు చంపితిరయ్య ఇనకులాధీశ!
పుట్టునే యిటువంటి భూరివిక్రముఁడు
పతివియోగాగ్నిచేఁ బడఁతులు మదిని
పరితాప మొందరె? పలుతెఱంగులను
ఎఱుఁగవే? సర్వజ్ఞ! ఏఁ బతిఁబాసి
ధరణి వైధవ్యంబు దాల్పంగఁగలనె
శరణార్థిరక్షక! సదయాంతరంగ!
పరిపూర్ణహృదయ! శోభనకృపాపాంగ!
మరుగు సొచ్చితి కాన మన్నించునట్టి
బిరుదు నీ బిరుదు రూపింప నా విభుని
మరలఁబ్రాణములిచ్చి మన్నించు నాకు
పురుషభిక్షము వెట్టి భువి నన్ను నిలుపు
మనుచుఁ బ్రార్థించిన నవనీశ్వరుండు
ఘనదయాపరమూర్తి గాన నయ్యింతి
పురుషునిబ్రదికింప బుద్ధి నూహించు
టెఱిఁగి మారుతియును మఱి విన్నవించె
నిది యేమి రాఘవ! ఎఱుఁగరే మీరు?
వదలక యా బ్రహ్మవరము తప్పింప
నీతియే? మీరు మానినికిని జెప్ప
ధాతను మన్నింపఁదగును భూనాథ!
అని మారుతాత్మజుఁడాడు వాక్యములు
అన విని తలపోసి యపుడిట్టులనియె
జలజాక్షి! యింకొక్క జన్మంబునందు
కలసెదు భువిఁబెద్ద కాలంబుదాఁక
పెక్కు సంపదలచేఁబెంపుసొంపార
నక్కజంబుగ భోగ మనుభవంబొంది
యా మీఁద వైకుంఠమందు నిర్వురును
కామితార్థోన్నతిఁ గాంతురుగాక!
అనిన సంతోషించి యతి దయాపరుని
వినయపూర్వకముగా వినుతింపఁదొడఁగె

(?)సదయాంతరంగ!శోభనకృపాపాంగ!
సదమలగుణధీర! సాధుసాంగత్య!
పరగ నా పతికళేబరము తెప్పించు
పురమున కతివేగఁబోవంగ వలయు
ననవుడు సుగ్రీవుఁడపు డిట్టు లనియె.
వనజలోచన! పతివ్రత వౌదువేని
నీదు పురుషునితోడ నీ చందమెల్ల
(?)తగఁబల్కు మిప్పుడు తడయక యనినఁ
గడువేగమునఁబోయి కదనరంగమును
దడయక సొచ్చి యా తరలాయతాక్షి
పడియున్నతలఁజూచి పలుతెఱంగులను
అడలుచుఁబతిఁజేర నరిగియు దుఃఖ
జలధిలో మునిఁగి మూర్ఛయుఁబొంది తెలిసి
పలువిధంబులఁబడి ప్రాణేశుమీఁద
నెలుఁగెత్తి హా! యని యేడ్చి ధైర్యంబు
నిలిపి సుస్థిరమున నిలిచి యాలేమ
పలికె సత్యప్రభాభాసిత యగుచు
వలనొప్పు నామనోవాక్కాయకర్మ
ముల యందుఁ బతిభక్తి మొనసితినేని?
సలలిత ధర్మసంచారంబునందు
పతియె దైవంబని భావంబులోన
సతతంబు వ్రతముగా సలుపుదునేని?
చెలఁగి నా విభునకు జీవంబు వచ్చి
యెలమి నాతో మాటలాడుఁగా కనుచు
నని తమ యాత్మమర్యాదలు గొంత
యనినఁగన్విచ్చి దశాస్యనందనుఁడు
నెలఁత చంపినవాఁడు నీ తండ్రి గాఁడె?
తలపోయ నొరులకుఁదరమె నన్ గెల్వ?
నిలిచి యుద్ధము సేయ నిమిషమందైన
బలుచింతపడ నీకు పనిలేదు వినుము
తనదు ఋణానుబంధము గూడియున్న
నెనసియుందురు నరు లింతులఁగూడి
వెలయఁగ యోగవియోగముల్ బ్రహ్మ
వెలయంగఁగల్పించె వెలఁది! జీవులకు
నిటు గాన మఱి కాలహేతువుగాన
కుటిలకుంతల! యిట్లు కూలితి ధరణిఁ
జను మని కన్నులు చయ్యన మూయఁ
గని మదిలోఁజింత గడలుకొనంగ
నప్పుడు బహుదుఃఖయై కొంతసేపు
అప్పొలఁతందుండ కతివేగ వచ్చి
శ్రీరామవిభునకుఁజేతులు మొగిచి
యా రామ వినుతించె నతిమోదమునను
నప్పుడు రఘురాముఁడంగదుఁబిలిచి
యిప్పడఁతుక పతి నిప్పింపు మనిన
తరమిడి యా రామధరణీశునాజ్ఞ
తల నిడి యా యింతి పతికళేబరము
నిచ్చిన నురముపై నిడి రాఘవునకు
నచ్చపు భక్తితో నతివ వీడ్కొలుప
నతివేగమునఁబురి కప్పుడే పోయి
యతివ మందిరమున కప్పుడు పోక
వామాక్షి పతికళేబర ముంచఁదగిన
భూమిని నిల్పి కాపుండఁగాఁజేసి
యంతఃపురంబున కటు చేర నరిగి
చింతించి తన మదిఁజింతించి మఱియుఁ
దన పుత్త్రులను బ్రేమఁదగఁజేరఁదీసి
కనుగవలను బాష్పకణములు దొరుగ

శిరము మూర్కొని ప్రేమఁజెక్కిలి నొక్కి
కరమర్థితోఁదన కౌఁగిటఁజేర్చి
సుతులార! మీ ముద్దు చూడంగ నాకు
హితవు మీఱఁగ దైవ మీయకపోయె
మహిమీఁద నుండ ధర్మముగాదు తనకు
సహగమనంబు నిశ్చయముగాఁగూర్తు
నిక్కడ నుండుట యిది బుద్ధి గాదు
తక్కక పొందు పాతాళంబునకును
స్థిరబుద్ధి మీ రాదిశేషునియింట
వెఱవకుండుఁ డటంచు వేగంబె పంపి
కడువేగమున దశకంఠుసన్నిధికి
గడగడ వడఁకుచుఁగమలాక్షి పోయి
విన్నన్నై వదనారవిందంబు వాంచి
కన్నీరు విడిచి గద్గదకంఠ యగుచుఁ
గరములు మొగిచి యగ్గపుభక్తితోడఁ
బురపురఁబొక్కుచుఁబొలఁతి మామకును
పోయిన వృత్తాంతమును విన్నవించి
కాయముఁదెచ్చిన క్రమమెఱిఁగించి
రామచంద్రునిదయారసము లక్ష్మణుని
ప్రేమాతిశయము విభీషణుకూర్మి
కపికుంజరులపరాక్రమము నా మహిమ
విపరీత మని చెప్ప విని రావణుండు
విన్నన్నై మోమున వేడుక లేక
తిన్నని మోమునఁదెలిసి తెలియకను(?)
యా యింతితెగువయు, నా యింతితెలివి,
నా యింతి సమబుద్ధి, కా మహామహిమ,
కా యింతిపతిభక్తి, కా యింతి వేగఁ,
గాయము దెచ్చిన క్రమశక్తియుక్తి
కేమనఁజాలక యే యుత్తరంబు
కోమలి కీయక కొతుకుచు నున్నఁ
గని సులోచన దైవకారణంబునకు
మనమునఁజింతించి మఱి యేల యింక
నా కానతీవయ్య! నాకేశవైరి!
యేకచిత్తంబున నేఁగెద నింక
ననఁగ వ్యాకులచిత్తుఁడై రావణుండు
తనదు కోడలిమోముఁదప్పక చూచి
యా యింతితెగువయు, నా యింతితెలివి
పాయక యిఁక నిల్వఁబట్టరాదనుచు
నేమి చెప్పుదు నీకు నిందీవరాక్షి!
నీ మదిపూనిక నీ తెఱంగెదియొ?
ప్రియ సుతాగ్రజుఁజంపి భీతులచేత
భయదుఃఖవార్ధిలోఁబడియున్న వాఁడ
నాకేమి తోఁచదు నాతి! యీ మీఁద
నీకుఁదోఁచినజాడ నీ వేఁగు మనిన
తరలాక్షి మ్రొక్కి సంతసమంది మదిని
కరమొప్పఁదనకు భాగ్యము గల్గెననుచు
గృహమున కేఁగి కోకిలవాణి తనదు
సహవాసులౌ పెక్కు సతులు గొల్వంగ
దశకంఠునానతిఁదగు బాంధవులను
దశదిశల్ నిండ మృదంగనిస్వాణ
పటహ భేరీ శంఖ పటుకాహళాది
చటులనాదములు విచ్చలవిడి మ్రోయ
సతత నిశ్చలకృతస్నాతయై యపుడు
నతివేగమునను గార్యార్థియై యచట
సిరిపట్టు పుట్టంబు చెలువొందఁగట్టి
సరసత రత్నభూషణములు పెట్టి

పువ్వులదండలు పొలుపొంద వేసి
యవ్వారిగాఁజుట్టి యాణిముత్తెముల
సూచకంబొనరించి సుందరినొసలఁ
బ్రాచుర్యగంధలేపనము గావించి
తిరమొప్పఁగా నింద్రజిత్తుదేహంబు
గరమొప్పఁగా నలంకారంబొనర్చి
మంచివస్త్రంబులు మహితభూషణము
లంచితశృంగార మలవడఁ జేసి
వరవిమానంబుపై వరుఁదెచ్చి పెట్టి
వరవాద్యతూర్యరావంబులు సెలఁగ
త్రేతాగ్నులును గొంచుఁదిరముగా దైత్య
లాతతంబుగ వెంట నరుగుదేరంగ
వెనుకొని వేదోక్తవిధిపూర్వకముగ
మొనసి యుత్తరభాగమునఁజితిపేర్చి
యాగతలైన ముత్తైదుల కపుడు
బాగైన పసిఁడిశూర్పములు దానముల
నిచ్చి వస్త్రంబు లనేకంబు లొసగి
యచ్చపుభక్తితో నా చితిమీఁదఁ
బరగఁబ్రవేశించి ప్రాణేశునురము
కరమర్థితోఁ దన కౌఁగిటఁజేర్చి
యనలంబు సంధింప నా యింతిమేను
పనిగొని పతిసమర్పణముగాఁజేసి
సకలదేవతలును సన్నుతుల్ సేయఁ
బ్రకటంబుగాఁదన పతితోడఁగూడి
దేవవిమానంబుఁదెఱఁగొప్ప నెక్కి
దేవతాకోటిలోఁదేజరిల్లుచును
గడువేడ్కఁ బుణ్యలోకంబునఁజేరి
పడఁతి యుండెను దన పతితోడఁగూడి
యంతట రావణుండధికరోషమున
నంతయు మూలబలాళి రప్పించి[1]

592-25

రేరాజు లేనట్టి రేయునుబోలె
శారిక లేని పంజరమునుబోలె
ఎనయఁగోయిల లేని యెలమావివోలె
దినమణి లేని యా దినమును బోలె

604-13

మర్కటయూథపుల్ మది సంతసిల్లి
రర్కతనూభవుం డా విభీషణుఁడు
భూవర!జయమును బొందు నీ వనఁగ
రావణు వీక్షించి రఘురాముఁడనియె
(నింక నొక్కటి నీకు నెఱిఁగింతు వినుము
శంకింప వలవదు జనకజ నిచ్చి
శరణను కాచెద సమరంబు సేయ
నురుజయంబిది నీకు నోటమి గాదు)
(పునరుక్తము.)

606-22

బలముల నేర్పుల బాహుగర్వములఁ
దులఁదూగి యిద్దఱు దురములోపలను

608-1

బగలెల్ల నమ్ములపందిరినీడ
నొగి రాత్రి శరదీప్తి నుడుగక యుండి

1. ఈ సులోచన వృత్తాంతమునకు రచనాంతరము లొందు రెండు వ్రాతప్రతులయందుఁగాన్పించి నవి, రెండవ యనుబంధమునఁగలవు.

617-18
.....డవియేమఱించి
యనుకూలశత్రులై యా యింద్రియములు
617-20
నని నీకు హితులెవ్వ రసురాధినాథ!
.....
619-8
గమి విచ్చి పాఱ రాఘవనాగవైరి
సమదరావణసామజంబును జంపె
నతులిత నిశితరామామోఘబాణ
శతకోటి రావణశైలంబుఁ దునిమె
619-15
.....
సకలగంధర్వుల సాధించె నితఁడు
619-16
సకలదిక్పాలుర సాధించె నితఁడు
.....
647-20
నంబరమణిభూషణాదివస్తువులు
జాంబవంతుని కిచ్చె సమ్మదం బొదవ

అనుబంధము-2

బాలకాండము

13-9

ఘనరత్నభూషణకాంతిజాలముల
మనసుకుఁజాలవిస్మయము పుట్టించి
గొనబైన పయ్యెదకొంగులు జాఱఁ
బెనఁగొన్న ముత్యాలపేరు లల్లాడ
గిలుకుమట్టియలు గిల్గిలుకు రనంగ
నలసయానంబుల నందియల్ దివియ
ఘనరత్నమేఖలాఘంటికల్ మ్రోయఁ
గొనగోళ్ల ముంగురుల్ గూడ దువ్వుచును
నిండినయడవిలో నెలఁతలు వివిధ
ఖండశర్కరలతోఁగలపిన భక్ష్య
వరరత్నభూషణావళులు వేర్వేరఁ
దరువులకొమ్మలఁదనరంగఁ గట్టి
మా యాశ్రమముఁజూడుమా మునిపుత్ర!
పాయని బహుపుష్పఫలచిత్రపత్ర
ములు చూడ రమ్మని మోహంబుసూపి
చెలువలు నాడుచుఁజేతులు సాచి
ఫలము లియ్యవి యని భక్ష్యముల్ తెచ్చి
.....
యిచ్చిన నమలుచు నిబ్బంగి నతని
యిచ్చ నిచ్చలు నలయించి యీ రీతి

15-5

సురుచిరతేజుండు సూర్యవంశజుఁడు
నిరుపమోన్నతదాననిధి పంక్తిరథుఁడు
విడిచిన నా హరి వెనువెంటదగిలి
వడితో జయంతుండు వచ్చుచున్నాఁడు
ఘనపరాక్రమములు గలిగిన నృపులు
పనివడి యశ్వంబుఁబట్టుఁడీ యనుచుఁ

22-11

మాయావినోదముల్ మఱగి యాడుచును
ఆ యెడ రఘురాముఁడాప్తులుఁదాను
నిండారుప్రేమతో నెట్టెలు గట్టి
చెండులు దండముల్ చెలువొప్పఁబట్టి
తరమిడి యాడెడితఱిని గైకేయి
వరవుఁడా మంథర వడి నేఁగుదెంచి
చిట్టంటుచేఁతల చెండు పట్టుటయుఁ
గట్టల్క రాముఁడా కాష్ఠంబుచేత
నడిచిన నొక్క కాలప్పుడు విఱిఁగెఁ
దడయక యప్పుడు దశరథేశ్వరుడు
నలరువసిష్ఠు నయ్యెడకు రావించి
వలగొని మ్రొక్కి యో వరమునిచంద్ర!
వీరికి వేదాదివిద్యలన్నియును
నేరుపుఁడనుచు నా నృపుఁడప్పగింప
ననఘుఁడమ్మునినాథుఁడట్ల కావించె
జననాథతనయు లా సంయమికరుణఁ
గరిహయారోహణక్రమము లెఱింగి
వరరథారోహణవైఖరి తెలిసి
యఖిలవేదంబులు.....
.....

38-2

తన మంత్రివరులతో ధరణీశుఁడనియెఁ
బెనుపొంది యున్న నా ప్రియతనూజలకు

బరిణయోత్సవ మింకఁబాటింపవలయుఁ
బరమధర్మంబుల భరితకీర్తులను
అరుదార శమకరుణాదిగుణములఁ
బరికింప నొప్పుభూపాలుఁడెవ్వాఁడు?
వాని నెఱింగింపవలయు నా కనిన
నా నరేంద్రునిఁజూచి యమ్మంత్రులనిరి
మును చూళియనుపేరి మునికులోత్తముఁడు
ఘననిష్ఠఁ దపమర్థిఁగావించుచుండె
నంత చూళీశున కమరగంధర్వ
కాంత తనూభవ కమనీయశీల
సురుచిరలావణ్య సోమద యనెడి
యరవిందముఖి యోర్తు వతనిపాలికిని
జనుదెంచి పెక్కువత్సరములు భక్తి
గొనకొని శుశ్రూష కోరి సేయఁగను
ఆ యింతియెడఁబ్రీతుఁడై దానిఁజూచి
యా యతీశ్వరచంద్రుఁడర్థితోఁబలికె
సోమద! నీయెడ సుముఖుండ నైతిఁ
గామింపు వరమెద్ది కావలె ననినఁ
గడు భక్తితో హస్తకమలముల్ మొగిచి
యుడురాజబింబాస్య యొప్పారఁబలికె
ననఘాత్మ! యేను కన్యకను గావునను
అనువార నన్నుఁబ్రియాంగనగాను
గొనకొన్న వేడ్కఁగైకొని నిన్నుఁబోలు
ఘను బ్రహ్మతేజస్వి కమనీయమూర్తి
నిరుపమోన్నతదాననిధి భూరియశుని
సురుచిరాత్ముని నొక్క సుతుని నీ వలనఁ
గలిగెదునట్లుగాఁగరుణింప మనిన
జలజాక్షితో మనస్సంగమంబపుడు
నెలమితోఁగావించి యిష్టంబు నిగుడఁ
బొలఁతిఁగన్గొని మునిపుంగవుండనియె:
బ్రహ్మతేజుఁడు మహాపరమధార్మికుఁడు
బ్రహ్మదత్తుండనఁ బ్రభవించుటకును
నలరంగ నిచ్చితి ననుచుఁదాఁ బలికి
యలవొప్పఁదపమున కరిగె, నా చెలువ
ఘనశుభగ్రహదృష్టిగల వాసరమునఁ
దనయుని ఘను బ్రహ్మదత్తుని గనియె
నతులితాత్మకుఁడైన యా బ్రహ్మదత్తుఁ
డతిపుణ్యుఁడై జగంబభినుతింపఁగను
బొలుపొందఁగా బిల్వపురవరంబిపుడు
బలియుఁడై పాలించుఁబరమధర్మమున
నా రాజుఁబిలిపించి యవనీశ! నీదు
కూరిమితనయలఁగోరి యిమ్మనిన
దన మది..... దలపోసి చూచి
యనఘాత్ముఁడగు.....
38-8
నలరి యా కూఁతుల నల్లుని ననుప
బలములు గొలువ సంభ్రమ మిగురొత్తఁ
దనపురి కా బ్రహ్మదత్తాఖ్యుఁడరిగి
మనుయుక్తి జనని సోమదఁగని మ్రొక్కి
గొడుకులఁగోడంద్రఁగోరి దీవించి
యడరెడు ముదముతో నా కుశనాభుఁ
జననంబు వంశంబు చారువర్తనము
వినుతయశంబును వెఱవొప్పఁబొగడి
తన కతిభక్తి తాత్పర్యలై సొంపు
దనరు కోదండ్రయుత్తమగుణంబులకు
నలరుచుండెను నంత నా కుశనాభుఁ

డెలమిమైఁ బుత్ర!.....
51-18
జనిచని యెదుట విశాల యన్పురము
కనుఁగవ కింపైన గాధేయుఁజూచి
యీ పురిపేరేమి? యే రాజవంశ్యుఁ
డేపుమైఁ బాలించు? నెఱిఁగింపు మనిన
ఘనుఁడు కౌశికుఁడు రాఘవుఁజూచి పలికె
విను మింద్రుకడ మున్ను విన్నాఁడ నేను
దితిసుతులైన దైతేయులు నదితి
సుతులైన సురలు భాసురలీలఁదొల్లి
నోలిరసంబులు నోషధుల్ నించి
పాలసముద్రంబు పరువడిఁ ద్రచ్చి
క్రమమొప్ప నమృతంబు గైకొందమంచు
సమమైత్రి నా సుధాజలరాశి డాసి
కవ్వంబు తరిత్రాడుగా మందరంబు
నవ్వాసుకిని జేసి యమృతాబ్ధిఁదరువ
వెలయంగ నటఁబుట్టి విషముగ్రమగుచుఁ
గలయ లోకంబులఁగారించి మించఁ
బరగ రోషానలపరుషంబునైన
హరుఁడది గొని మ్రింగె నంత నుమియుట
నురగముల్ ధరియించె నోలిఁదద్విషము
మఱి మఱి తరువంగ మఱియును బుట్టె
వంచన మన్మథావాప్తి లోకముల
ముంచి యెత్తఁగఁజాలు మురిపెంబులమరఁ
గాంచీఝణత్కారఘననితంబములు
నించుక నడుమును నిఱియుఁజన్గవలు
జంచలతనులతల్ సరిదంతచయము
మించుకన్గవయును మెఱయుమోవియును
గోమలభ్రూలతాకోదండుఁడైన
కామునివిలువిద్యగతి చూప నొప్పి
కడగంటిచూపులఁ గక్షదీధితుల
వెడలించు భుజలతావిక్షేపములును
అమర నూతనయౌవనాభిరామముల
నమర నర్వదికోట్ల యప్సరోగణము
లీలమై నచ్చరలేమలనెల్ల
నోలి దేవతలు దైత్యులును గైకొనిరి
వారక దరువ నా వరుణాత్మజాత
వారుణి ప్రభవించె వైభవం బలర
నా సురదితి సుతులపుడొల్లకున్న
నసురులై వర్తిల్లి రవని నెల్లెడల
సుర నాదితేయులు సొరిదిఁగైకొన్న
సురలనఁ బ్రఖ్యాతి శోభిల్లి రపుడు
సంతసంబున రమాసతి దురంగంబు
కాంతి మిన్నగుదంతి కౌస్తుభమణియు
నమృతాంశుఁడును బుట్టె నమృతంబు సురభి
నమరుసుధాపూర్ణమగు కమండలువు
కలిగి ధన్వంతరి కరమొప్పఁబుట్టె
వెలయంగ మఱి పుట్టె విషముగ్రముగను
నంత సురాసురు లమృతంబు కొఱకు
నెంతయుఁదమలోన నేచి దర్పమున
ననుపమస్థితిఁబోర నసురుల సురలఁ
గనుఁగొని సురలపైఁగరుణించి మించి
మానినిరూపమై మధుమర్దనుండు
తా నమృతముఁబంచి తగ నిచ్చువేళ
రాహుకేతువులను రాక్షసులప్పు
డూహించి పంక్తిలో నొగిఁ గూరుచుండి

చెయిఁజాచి పట్టిన జెలఁగుచు సుధను
మెయిచాయఁజూడక మెలఁతయిచ్చుటయు
రవిచంద్రులప్పు డా రమణిని జూచి
కవగూడి యిద్దఱుఁగళవళం బంది
కనుసైఁగనటు చూపఁ గనలుచు విష్ణు
వనువొందఁజక్రంబు నటు ప్రయోగించి
శిరములు ఖండించి సృష్టిలోపలను
కఱకురాక్షసుతలల్ కడుగ్రహంబులుగ
నా మింట నిలిపెను నమృతంబు ద్రావ
నేమియుఁజెడకుండ నెప్పుడు వారి
నాదిగా నెప్పుడయ్యాదిత్యుఁజంద్రు
బాధించుచుందురు పర్వంబులందు
నసురులఁగనుబ్రామి యమృతంబు సురల
కొసగి వారికి జయంబొసగె యుద్ధమున
దైతేయకోటి యందఱఁద్రుంచి యింద్రుఁ
డా తఱిఁ ద్రిజగంబు లర్థిఁ బాలింప
దితి యంత దన సుతుల్ దెగుటకు నొగిలి
పతియైన కశ్యపుఁబ్రార్థించి యింద్రుఁ
జంపఁజాలిన మహాసత్త్వప్రతాప
సంపన్ను నొకనిఁబ్రసాదింపు మనిన
నంగీకరించి సహస్రవర్షంబు
లంగన ఘనశుచివై యుండఁగల్గు
మూఁడులోకంబులు మొగిఁగెల్చువాని
వాఁడిమిమై నింద్రు వధియించువానిఁ
గనియెద వొక పుత్త్రుఁగాంత! నా వలన
నని పల్కి దితిమేను హస్తాంబుజమున
నయమార బరిమార్జనము సేసి మఱియు
దయఁజూచి యతఁడేగెఁదపమాచరింపఁ
జనియె నా దితియును సమ్మదం బెసఁగ
జని యుగ్ర తపమొప్ప సల్పుచునుండె
నంతట మఘవంతుఁడత్తెఱంగెఱిఁగి
చింతించి దితిఁజేరి శిష్యుండువోలెఁ
బాయక కుశసమిత్ఫలమూలభవ్య
తోయాదు లతిభక్తితోడఁదెచ్చుచును
జరణంబు లొత్తుచు సత్కృతుల్ మఱియుఁ
బరిపాటి సేసియుఁబరిచర్య సేయ
నే వేళ నెచ్చట నేమి గావలయుఁ?
గావలసినవెల్లఁ గనుసన్నఁదెచ్చి
యుపచరింపుచు వేడ్క నుండెఁబెక్కేండ్లు
నపుడొక్కనాఁడింద్రు నా దితి చూచి
యలరుచు మది రహస్యము దాఁపలేక
బలభేది వినుము నా పలుకు నీ వొకటి
(ఈ కథాభాగమునకే రచనాంతరము)
.....
గని చాల వెరఁగైన గాధేయుఁజూచి
"యీపురిపేరేమి? యే రాజవంశుఁ
డేపునఁబాలించు? నెఱిఁగింపు మనిన
ఘనుఁడు కౌశికుఁడు రాఘవుఁజూచి పలికె
విను మిందుకథ మును విన్నాఁడ నేను
దితిసుతులైన దైతేయులు నదితి
సుతులైన సురలు భాసురలీలఁదొల్లి
యమృతంబుఁబడయుద మనుచు నన్యోన్య
సమమైత్రి నా సుధాసాగరంబునను
గవ్వంబు తరిత్రాడుగా మందరంబు
నవ్వాసుకిని జేసి యమృతాబ్ధి దరువ
నాది ధన్వంతరి యచ్చరపిండు

శ్రీదేవి యమృతరోచియుఁగౌస్తుభంబు
మొదలైన వస్తువుల్ మొలచె నా వెనుక
నుదయించె నమృత మయ్యుదధి మధ్యమున
దానికై సురలును దానవుల్ పెనఁగ
మానినీ రూపుఁడై మధుసూదనుండు
యసురులకనుబ్రామి యమృతంబు సురల
కొసగి వారికి జయంబొసగె యుద్ధమున
దైతేయకోటి నందఱఁద్రుంచి యింద్రు
డా తఱిఁద్రిజగంబు లర్థిఁబాలింప
దితియంతఁ దన సుతుల్ తెగుటకుఁబొగిలి
పతియైన కశ్యపుఁబ్రార్థించి యింద్రుఁ
జంపఁజాలిన మహాసత్త్వప్రతాప
సంపన్ను నొకనిఁబ్రసాదింపు మనిన
నంగీకరించి సహస్రవర్షంబు
లంగన! ఘనశుచివై యుండఁగలుగు
నీ కట్టి సుతుఁడన్న నెలఁత యట్లుండెఁ
బ్రాకటశుచి కుశప్లవనంబునందు
నంతట మఘవంతుఁడత్తెఱం గెఱిఁగి
చింతించి దితిఁజేరి శిష్యుండపోలెఁ
గావలసిన వెల్లఁ కనుసన్నఁదెచ్చి
.....
యుపచరింపుచు వేడ్క నుండెఁబెక్కేఁడు
లపుడొక్కనాఁడింద్రు నా దితిచూచి
యలరుచు మది రహస్యము దాఁపలేక
బలభేది! వినుము నా పలుకు నీ వొకటి
79-12
దేవరాతుఁడు పుట్టె దేవరాతునకు
భావజ్ఞుఁడగు బృహద్భానుఁడన్వాఁడు
సుతుఁడయ్యె నతనికి సూనృతవ్రతుఁడు
వితతంబుగా మహావీరుఁ డాతనికి
సులభుఁడై పుట్టెను సుధృతి యా రాజ
తిలకంబునకుఁబుట్టె దృష్టకేతుండు
హర్యశ్వుఁడతనికి నమరంగఁబుట్టె
హర్యశ్వునకు మరుఁడనురాజు పుట్టె
వెలయఁ బ్రబుద్ధుఁడా విభునకుఁబుట్టె
నలువార నా రాజునకుఁగీర్తిరథుఁడు
భూవరశ్రేష్ఠుఁడై పుట్టె నాతనికి
దేవమీళుఁడు పుట్టె దేవమీళునకు
జనియించె విబుధుఁడజ్జననాయకునకు
మనమార నుదయించె మనుమార్గవర్తి
అతనికి నయుతుండు నమ్మహీపతికి
నతులవిక్రముఁడు మహారోముఁడనఁగ
సుతుఁడుద్భవించె నా శూరోత్తమునకు
స్వర్ణరోముఁడు పుట్టె సకలలోకముల
వర్ణన కెక్కు నా వసుధాధిపతికి
హ్రస్వరోముఁడు పుట్టె నా నరేంద్రునకు
భాస్వరగుణములఁబ్రణుతింపఁదగిన
యీ జనకుండును నీ కుశధ్వజుఁడు
.....
80-17
నరనాథుఁ డా పురి నతిసంభ్రమమున
మురిగొని శృంగారములు గీలుకొలుప
బడవాళ్లఁబిలిపించి పటుధనంబొసగి
కడువేడ్క నగరు శృంగారింపుఁడనిన
వారు సంతోషించి వైభవంబెసగఁ
జారుమంటపములు చక్కఁజేయించి

పురమును.....
.....
84-14
పరపైన బంగారు పళ్లెరంబులను
సరసత నల్గురిచరణంబు లునిచి
కనకభృంగారుకర్కరికాశిఖాగ్ర
ఘనసార సురభి సద్గంగోదకములఁ
బరువడి నవ్విష్ణుభావన నపుడు
వరుస నల్వురి పాదవనజముల్ గడిగి
చెలఁగి తజ్జలముఁబైఁ జిలికించుకొనుచు
నెలమితో నర్ఘ్యంబు లిచ్చి తోడ్తోన
నాచమనీయంబు లమర వార్పించి
ప్రాచుర్య వేదమంత్రములతోఁగూడ
నా మహాత్ములకు రెండవజన్నిదములు
శ్రీమీఱ ధరియింపఁజేసి యెంతయును
జనకుండు.....
.....
88-1
నా వింటఁద్రిపురంబు లణఁచి రుద్రుండు
దా వీరగర్వముద్రారతుఁడగుచు
నసహాయమున నేను నసురత్రయంబు
వసుధపైఁగూల్చి తెవ్వరు నాకు నీడు
నని పల్కఁ జక్రి బాణాకృతిఁ బూని
తునియించెఁగాక రుద్రునికి శక్యంబె?
అని యెడకెడకును నమరులు మునులు
సనకాదిహరిపార్శ్వచరులును బలుక
విని రుద్రగణములు వినుపింప శివుఁడు
విని రోషమునఁబోర విష్ణునిఁబిలువ
సురగరుడోరగాసురులెల్లఁ గూడి
సరసిజాసనుఁజేరఁజని విచారించి
హరిహరసత్త్వంబు లరయుద మనుచు
మురవైరి కపుడు కార్ముకరాజమిచ్చి
యిరవున కెంతయు నెఱుక సేయుటయు
హరియు రుద్రుఁడుఁబోరి రరుదుగానపుడు
నారాయణుని తీవ్ర నారాచఘోర
ధారచే శివునికోదండంబు సగము
విఱిగి పేటెత్తిన వీక్షించి రపుడు
హరిశక్తి ఘనమని యమరులందఱును
ఇరువుర మాన్పిరి.....
.....
90-2
తాతకు మునులకు ధరణిదేవతల
కాతతభక్తితో ననిశంబు మ్రొక్కు
సురలకా(ని) తలఁచి భూసురులకు వత్స!
పరమప్రియంబునఁబరిచర్య సేయు(సి)
వారియనుజ్ఞ న(వారలచే నశ్వ)వారణస్యంద
నారోహణములుశస్త్రాస్త్రవిద్యలును
నెఱి వేదశా(ఁగి తచ్ఛా)స్త్రముల్ నీతి
శాస్త్రములు
నురుకళావిద్యలు నొగినభ్యసింపు
మేక క్షణంబును నెడపక నియతిఁ
జేకొని నీ మేలు సెప్పి పుత్తెమ్ము
అనవుడుఁదల్లుల.....
90-4
రాజగృహంబున రమణీయమైన
రాజధానికి నేఁగి రఘుకుమారకులు

తాతకుఁదమరాక దగ నెఱిఁగింప
బ్రీతిమైఁబుచ్చ నా (త్తైరఁబ్)పృథ్వీవరుండు
పట్టణంబునఁ దీరుపడఁదోరణములు
గట్టించి బహుపతాకలు గల్పడములు
గలయంగనెత్తించి గంధో(గో)దకములు
పొలుపొంద(పార)ఁజల్లించి పుష్పధూప
(మ)ములు
కరమొప్ప రాజమార్గముల(న)వాసింపఁ
బరిచారకులఁబంచి బలయుతుండగుచు
వనితలు నిజమంత్రివర్గంబు తోడఁ
జనుదేర నెంతయు సంతోష మెసగ
వరుస నానాగీతవాద్యనృత్యములు
పరమశుభాచారభంగుల నమర (మొప్ప)
బ్రీతి నెదుర్కొని ప్రియ మొప్ప(మొంద)వంది
సూతమాగధ జనస్తుతులోలిఁజెలగ
మనుమలఁదోడ్కొని మహిమతో వచ్చెఁ
బనుగొన్న (ను)భక్తితోభరతుండునంతఁ
దమ తాత మొదలుగాఁదగిన పెద్దలకు
గ్రమము దప్పక నమస్కారముల్ సేసి
పొలుపొంద వారిచేఁబూజితుండగుచుఁ
దలుకొత్త వేడుకఁ దాతతో ననియె
ఆర్య! నా కిచట విద్యాభ్యాసమింకఁ
గార్యమాచార్యులై ఘనులైనవారి
(లేఘనులువారికిని)
క(అ)ప్పగింపుఁడుమమ్ము(నన్ను) ననిన
నా రాజు
చెప్పినవారిచే(తో) శిక్షితుండగుచు
నమర విద్యాభ్యాసమంతయుఁజేసి
విమలైకమతి యొక్క విప్రునిచేతఁ
దమ తండ్రి యైనట్టి దశరథేశునకు
సముచితస్థితి నేము (ను)సకలవిద్యలును
జెలువొంద(వార)ఁగా నభ్యసించితి
మింక(నిందు)ఁ
దలఁపుపుట్టెడు మా(నా)కుఁదగమిమ్ముఁ
జూడ(దముఁజూడవలయు)
నని చెప్పుమన నయోధ్యాపురంబునకుఁ
జనుదెంచి యతఁడు నా జననాయకునకు
రాజపత్నులకును రామలక్ష్మణుల
కోజ నెంతయుఁజెప్పె నుల్లంబు లలర
నంత శ్రీరాముండు యౌవరాజ్యమున
నెంతయుఁజతురుఁడైయెల్లవారలకుఁ
బ్రాకటంబుగ నొందుబాధ లేకుండ
నేకప్రబుద్ధిగా(తో) నిట దండ్రిఁగొలిచి
ధారుణిప్రజలకు(పై)దయ యొప్పఁజేసి
(యొనరించి)
వీరు వారనకను విశ్రుతకీర్తి
సమచిత్తుఁడై ధర్మచరితంబుఁబూని
యమరేంద్రవిభవుఁడై యా రామవిభుఁడు
సీతయుఁదాను.....

(ఈ కథాభాగమునకే రచనాంతరము)

చతురంగబలము లసంఖ్యలు గొలువ
నతులితానందాత్ముఁడై క్రమంబునను
నదులును నదములు నగరముల్ గనులుఁ
బొదలుఁబూఁబొదలును బుణ్యతీర్థములుఁ
బొలుపొంద జనపదంబులుఁ బురంబులును
నలవడఁగడచి యేడవ దినంబునను

సురుచిర మాణిక్య శోభితాగార
నిరుపమ హాటక నిబిడకవాట
మణిసాలభంజికా మహితసోపాన
గణనీయ హేమసంఘటితసవప్ర
తురగ సామజ రథస్తోమాతిరేక
వరవీరభటులచే వర్ణన కెక్కి
యగణిత నిధానాయతంబగుచుఁ
బొగడొందఁగేకయపురి సమీపమున
సాల హింతాల రసాల ఖర్జూర
మాలూర కురువక మన్మథ తిలక
ఘనసార పల్లకీ కదళీ తమాల
కనక రంభార్జున కౌశిక పనస
మల్లికా కుంద చంపక పుంద్ర వకుళ
వల్లికా సుమ ఫలావళులచేఁదనరు
వనవాటిలోన సంభ్రమమున విడిసి
యనుమోదభరమున నా యుధాజిత్తు
తాతకుఁదమరాక తగ నెఱింగింపఁ
బ్రీతిమైఁ గేకయపృథ్వీవిభుండు
పురముసర్వంబును బొసఁగఁ గైసేయఁ
బరిచారకుల వేగఁబంచిన వారు
పట్టుపుట్టంబులుఁబసిఁడికంబములు
చుట్టి వితానముల్ సురుచిరంబుగను
కట్టించి బహుపతాకలు కల్పడములు
నెట్టన నొనరించి నిఖిలగేహముల
వివిధశిల్పంబులు వెలయఁజేయించి
యవిరళంబగు వేడ్క నాపణంబులను
గలయఁగా గంధోదకములు చిల్కించి
పొలుపార వరపుష్పములు నిండ నెఱపి
కరము వేగంబునఁగైసేసి రంతఁ
బరువడి చతురంగబలయుతుఁడగుచు
వనితలు.....
.....స్తుతు లోలిఁజెలఁగ
విలసితమతి నంత వెరవు మీఱఁగను
తలకొన్నభక్తి నా దశరథాత్మజులు
తమ తాతమొదలుగా దగిన పెద్దలకుఁ
గ్రమము దప్పక నమస్కారముల్ సేసి
వారిచే దీవనల్ వరుసఁజేకొనుచు
భూరితేజంబున బొలుపొంది చాల
నారూఢసంతోష మాత్మ రెట్టింప
గారవంబునను గేకయ నృపాలకుఁడు
మనుమలఁదోడ్కొని మహిమతో వచ్చి
తనదు పురంబు నత్తఱిఁబ్రవేశింప
రాజగృహంబుల రమణీయమైన
రాజమార్గంబున రఘుకుమారకులు
తమ తాతతోడుతఁ దనరార నరిగి
విమలమౌ నగరుఁబ్రవేశించి యందుఁ
బొలుపొంద నతనిచేఁబూజితుండగుచుఁ
దలకొన్న వేడ్కతోఁ దాత కిట్లనియె
ననఘాత్మ! నాకు విద్యాభ్యాస మింక
నొనరింపగావలె నొక్కమార్గమున
మనమున నా మీఁద మక్కువ యునిచి
వినుతింపఁదగు సర్వవిద్యలయందు
నార్యులెవ్వరు వారి నర్థి రావించి
యార్య! వారికి మమ్ము నప్పగింపగను
గార్యంబు ననఁగఁ గేకయధరావిభుడు
ధైర్యసంపన్నుని ధర్మవర్తనునిఁ

దన పురోహితుని నుత్తమగుణాన్వితుని
ఘనతపోవైభవు గార్గేయుఁబిలిచి
యనఘ! వీరికి సర్వమైన విద్యలును
దనరార నెఱిఁగింపు దయతోడ ననిన
నా మహామునివర్యుఁడట్లకా కనుచు
ధీమతులైన యా దినపవంశ్యులకు
నొప్పారువిద్యలు నొగి సతతంబుఁ
జెప్పిన నతనిచే శిక్షితులగుచు
నమరవిద్యాభ్యాసమంతయుఁజేసి
.....
.....
.....
సీతయుఁదానును.....
.....
91-5
అమితసౌభాగ్యంబు లఖిలభోగములు
నమరంగఁగావించు నమ్మహాత్ములకుఁ
దారకబ్రహ్మమై తనరుమంత్రంబు
శ్రీరామజపమని శ్రీ లుల్లసిల్ల
నతి రహస్యంబుగా నజుఁడు వాల్మీకి
నతిరయంబునఁదెల్ప నాతఁడు నిదియుఁ
జాటించె మోక్షప్రసాదంబుగాను
పాటించి పఠియింపఁబాయుఁబాపములు
ఇది మోక్షసాధనం.....
.....

అయోధ్యాకాండము

99-27
బెరయంగ నిస్సాణభేరీమృదంగ
మురజశంఖాదులు మొరయించువారుఁ
బొలుచు దివ్యసుగంధపుష్పాక్షతములు
వెలయంగఁగైకొని విలసిల్లువారు
104-22
అలర నిచ్చినయందు కవనీశ! వినుము
తలఁప నిన్నడిగెదఁ దగ నర్థితోడ
104-22
తనర నా వరములు దయ నీయవలయు
ననవుడుఁజింతించి యదియేమి(యతివ
నీ) కోర్కి
యిచ్చెద నడుగుమ యే వరంబైన
నిచ్చ నీ వడిగిన నీకుంటినేని
నయశాలి యగు రామునకు భరతునకు
దయమాలి కైకేయి తప్పినవాఁడ
నని పల్క నా యింతి యమ్మాట కలరి
మనుజేశుఁగన్గొని మరుమాట పల్కె
105-2
ఇది నిద్రచందమో యిది మతిభ్రమయొ?
యిదిచూడ వికృతంబు ఇదియేమొ
యనుచుఁ
105-5
గరము నిశ్చలభక్తిఁ గౌసల్య నిన్ను
సరియకాఁజూచు నా సౌజన్యనిధికి
నెగ్గేల చేసెద వెన్నఁడే నేమి?
యెగ్గు చేసినవాఁడె యేల చేసెదవు?
సకల భూజనములు సన్నుతి సేయ
నకలంకుఁడగుచున్న యా రామచంద్రు
కువలయానందంబుకొఱకుఁగావించు
నవిరళోత్సవ మెల్ల నది వమ్ము చేసి

యేమి నేరముఁగని యేను గానలకు
రాముని వినయాభిరాముఁబో నడుతుఁ?
గులదీపకుండైన కొడుకు మన్నించు?
మెలఁత!కౌసల్యాసుమిత్రల నైన
నా రాజ్యమైన.....
.....
వారిజానన! నీవు వనవాసములకు
నా రాముఁబనుపు మన్న ప్పటినుండి
యాతురగతి నాకు నంతయుశూన్య
మై తోఁచుచున్నది యరసి చూడఁగను
అకట! కామాతురుండాలిమాటలకు
సకలభూభువనరక్షణదక్షుఁడైన
యగ్రనందను రాము నడవులకనిచె
నుగ్రాంశుకులకీర్తు లుడిగెఁబొమ్మనుచు
వెఱఁగంది రచ్చల వీడంతఁగలయఁ
దఱుచు మూకలు గట్టి తన్ను దూషింపఁ
గొడుకు నా యాజ్ఞ గైకొని యిట్లు వెడల
నొడలఁబ్రాణంబులు నుండక వెడలు
నావల రాజ్యంబు నర్థిఁగైకొనుఁడు
నీవును భరతుండు నీ బంధుజనులు
ప్రకటగుణాఢ్యుఁడౌ (విక్రమశాలి)
భరతునికంటె
నకట! రాముండు నీ కతిభక్తి సలుపు
107-23
వెలయ మంగళతూర్యవితతి దెప్పించి
లలి మీఱ గంధమాల్యములు దెప్పించి
సరసమౌ శుద్ధివస్త్రములు దెప్పించి
కరమొప్ప రతనాలగద్దె దెప్పించి
గొడుగులు చామరల్ గుఱ్ఱముల్కరులుఁ
గడు నొప్పురథములు గడఁకఁదెప్పించి
109-5
చనునెడఁ బాండుర చ్ఛత్రచామరలు
ననువొందఁగాఁబూని యనుజుండునడవ
111-9
కోమలి కైకేయి కుమతియై రాము
నేమని పొమ్మనె నిట్లు కానలకు?
111-10
.....
దూఱుచు వగలతోఁదూలెడువారు
నా రాము నెడఁబాసి యకట! మేమింక
నే రీతి నుండుదు మెలమితో నిచట?
మరణంబుగా కని మదిలోన నధిపు
దూఱుచు.....?
111-17
.....
వెలఁది రాఘవుఁడున్న వేషంబు చూచి
కలఁగి నివ్వెఱఁగంది కడుఁజిన్నఁబోయి
పలుక నేరక మ్రానుపడి యూఱకుండె
నంత నా కౌసల్య.....
113-13
నని పెక్కుభంగుల నందంద పనపు
జననిఁగనుంగొని సౌమిత్రి వలికెఁ
గాననభూమికిఁ గైకేయి మాట
కై నరేంద్రుండు పొమ్మని సమ్మతించెఁ
గామాతురుఁడు.....
.....యుద్ధముసేయువాఁడ

ఘనపాప తిమిరంబుఁగడు వీఁగ నొత్త
వనరుహబంధుండు వరకుమారుండు
నతులశోకాటవి నడరి ఖండింప
నతులకుఠారమౌ నాత్మసంభవుఁడు
తగుకోర్కె యనుసముద్రముఁబొంగజేయ
జగతిలో సంపూర్ణచంద్రుండు సుతుఁడు
ఇహపరసౌఖ్యంబు లిందును నందు
మహిమ మీఱఁగనిచ్చు మాన్యుండుగొడుకు
ఎఱుఁగక తలకెక్క నిడినమందులకు
మఱచి మోహితుఁడయి మర్యాద విడిచి
యాలికై సుతు.....
.....

114-4

కమనీయకేయూరకంకణాలంకృ
తములు మనోజ్ఞ చందనచర్చితములు
నగు నా భుజములు నిన్నభిషిక్తుఁజేసి
పగతురఁజంపఁబాల్పడుచున్న విపుడు
పాటింప నా వంటిబంటు గల్గియును
నేటికి సామ్రాజ్యమెల్ల వర్జింప
నడవికి నేఁగెద ననునట్టి బుద్ధి
విడిచి కౌసల్యకు వేడ్క పుట్టింప(లుప్పొంగ)
నెట్టన గడిమిమై నిజశక్తి మెఱసి
పట్టంబుఁగట్టుక ప్రజలఁబాలింపు
మనవుడు రాఘవుండనుజన్ముఁ జూచి
మనమునఁదలపోసి మమత నిట్లనియె
సౌమిత్రి! శూరతసమయంబుగాదు
ఈ మాట మెచ్చదు హితబుద్ధి నిలువు
చాలు చా లీపట్ల జగము లేలఁగను
పోలంగ మనకబ్బెఁబొసఁగు కార్యములు
శూరత నిక్కడ చూపంగ నేల?
వైరులయందును వర్తింతు గాని
(ఈ భాగము పూర్వపుటచ్చుప్రతియందు
మాత్రము గలదు.)
యనినఁగౌసల్యయు నా రాముఁజూచి
వినుము నీ తమ్ముని విమలవాక్యములు
శౌర్యంబు చేపట్టు.....
.....

114-11

యుఱక పాపంబున కొరగొని ని(న)న్నుఁ
జెఱుపఁజిత్తంబున జింతింపుచున్న
కైకేయిమాటకుఁ గాంతారమునకు
నీకుఁబోవఁగ నేల నిలువవే తండ్రి?
పరిచర్య సేయుచు(ము)పరమధర్మమున
నరనాథసుత! నీవు నా యొద్దనుండు
జనని గురుండైన జనకుచందంబు
చనదు నే వలదన్నఁజన నో కుమార?
ప్రాణబంధుఁడవైన పట్టి నిన్ బాసి
ప్రాణంబు లేటికిఁబరికింప నాకు?
నీచజీవనమైన నీ వున్న నొప్పు
నా చిత్త మెరియంగ నన్నేల తొరుగఁ?
గొడుక! నీ వేఁగినఁ గూడుగ్గఁబట్టి
విడుతుఁ బ్రాణంబులు విను మంతమీఁద
నీకు నధర్మంబు నెఱయఁ బాటిల్లు
నీ కొఱగానిఁ తెంపేల చేసెదవు?
అంగనా పరతంత్రుఁడైన యా రాజు
వెంగలి మాటలు విన నేటి కనుచు

నందంద విలపింప నా రామచంద్రుఁ
డొందినధృతితోడ నొప్పంగఁబలికె
దేవి! పుత్త్రస్నేహ దీనవై పలికె
దీ విధంబున దీనికింత యేమిటికి?
ధర్మంబుఁగులమును ధరణీశుపనుపు
నిర్మలబుద్ధి మై నెమ్మిఁజింతించి
పనిచినఁజేసెదఁ బతి వాక్యమునకు
నసృతంబుగాకుండ ననుపుము నన్ను
వదలక గురుభక్తి వలయుఁబుత్త్రులకు
నిది నా తలంపొక టేర్పడ వినుము
బలువిడి.....
.....
114-17
దేవి! పుత్త్రస్నేహదీనవై పలికె
దే (దీ) విధంబున నీకు నింత యేమిటికి?
115-1
పదునాలుగేండ్లను బతియాజ్ఞ నెఱపి
మది నీవు ముదమంద మరలి వచ్చెదను
మీకు సుమిత్రకు మిథిలేంద్రసుతకు
నాకు సౌమిత్రికి నరనాథు నాజ్ఞ
సేయంగవలయు నీ చింత పోవిడువు
మో యమ్మ! నీవన్న నుల్లంబులోన
నెప్పటితల్లడంబెసగ మూర్ఛిల్లె
నప్పుడు రాముండు నా దేవిఁ దేర్చి
తండ్రివాక్యము నాకు దైవంబు గాన
తండ్రియానతిఁజేసి ధన్యుండ నగుదు
నరిగి నెమ్మది వచ్చునట్టియనుజ్ఞఁ
గరుణ నీఁదగు నీదు గారవంబొప్ప
నిదె నీకు మ్రొక్కెద నింతట నీవు
హృదయంబు వదలింపు మే వనంబునకు
దేవి! పోయెద నంచుఁ దెగి ప్రదక్షిణము
గావించి మ్రొక్కి లక్ష్మణుతోడ ననియె
మదిలోనఁ దమకంబుమాని రోషంబు
వదలి సంతోషంబు వలనొప్పఁబూని
భూమీశుమాటకు బొంకు గాకుండ
నా మాట విని నీవు నా మాఱుగాఁగ
నే తెఱంగునఁదన హృదయంబులోన
మా తల్లి శోకంబు మఱచి తానుండు
నా తమ్ముఁడవు గాన నరనాథతనయ!
యీ తఱిఁజెప్పితి నిది వర్తనంబు
భూతియు వల్కలంబులుఁబూని కాన
(?)లారయఁబోయెద నలరఁగైకేయి
అరయ దైవాధీన మగుచు లోకంబు
పరగును దైవంబు ప్రతికూలమైన
నేమి సేయఁగవచ్చు? నీ వనవాస
మే మున్ను దలఁచినదే నాకు వచ్చె
ననవుడు దలవాంచి యందంద వగలు
గొనకొన్నఁజింతించి కొంతసేపుండి
ముడివడు బొమలతో.....
.....గాదె తొలుత.
ధృతియును సత్యంబుఁదెంపును లేని
యతఁడు దైవాధీనమని పల్కుఁ గాని
నీకింత దైన్యంబు నృపవీర! తగునె?
కైక యింటికి రాజుగాకున్న నేమి?
నిను మాని యొరు నెట్లు నృపుఁజేయవచ్చు?
ననుమతింతురె?లోకు లన్యాయమునకు

నీ మనంబున రాజనీతి చింతింపు
భూమికి రాజవై ప్రోవు మమ్మెల్ల
గామాతురుఁడు గాన గైకేయిమనసు
గామించి యీ వెంటఁగావించుఁగాక
తగవును ధర్మంబుఁదలపోసి చూచి
తగునని పనిచెనే?దశరథేశ్వరుఁడు
చేకొని యా మాట సేయంగ వలదు
నీకుఁబాపము లేదు నీ రాజ్యమునకు
నలర నే దేవత నయిన రూపణఁతు
మలసి యింద్రాదులు మగుడింపలేని
నీ పట్టముడుపంగ నృపుఁడెంతవాఁడు?
కోపించి దీనికై కూడిన యట్టి
భూపాలలోకంబు ప్రోవులై కూల
నేపారఁ దునుముదు నీ ఖడ్గధార
భటగాత్రఖండముల్ బహుతురంగాంగ
పటలంబు గజకళేబరసమూహములు
రథశకలంబులు రక్తసింధువులు
పృథివిపై నిండింతుఁబృథులవేగమున
నలి నేచి నే నేఁడు నా బాహుబలము
కొలఁదిఁజూపెదఁ గనుంగొనురామచంద్ర!
కమనీయ కేయూర కంకణాలంకృ
తములు.....చూ. (114-4)
.....
పట్టంబు గట్టుక ప్రజలఁబాలింపు
మనిన నవ్వుచు రాముఁ.....
.....
115-19
ఘనమైన భక్తితోఁ గరములుమొగిచి
ఇనకులాధిప! యింక నిట్టిద యేని
యెనయంగ నినుఁగొల్చి యేను నీ తోడ
వనభూములకు వత్తు వలదన్నఁజత్తు
నెమ్మెయి నా మర్మమిట్టిద యనినఁ
దమ్ముని రాక కెంతయు సమ్మతించి
నరనాథనందన! నాకు భక్తుఁడవు
పరమ ప్రియుండవు పాయ కెల్లందు
సమ్మతంబొనరించు సఖుఁడవుగాన
సమ్మతించితి నీవు చనుదెంతుగాక!
యనినఁగౌసల్యయు నా పుత్త్రుఁజూచి
తనయ! నీ వడవికిఁదపసివై పోవ
సవతులలో నుండఁజాల నన్మంట
నవిలోకనావస్థ యను మారుతమున
నలరు విలాపంబులను నింధనముల
నలము కన్నీరను నాహుతుల్ మగుడి
తొడరారు చింత యన్(తను)ధూమంబు
గలిగి
వెడలు నిట్టూర్పను వేఁడిమితోడ
సుడిగొంచుఁబుట్టిన శోకానలంబు
కడుమండు వేసవిఁగార్చిచ్చు బలెను
తరులతాకుంజముల్ దరికొని కాల్చు
కరణి నా చిత్తంబుఁగాల్పంగఁజొచ్చె
నా కులభూషణ!.....
.....
116-23
తవిలి నేఁ జేసిన దానధర్మంబు
లవి నిక్కువంబేని యనఘ!.....

116-27

శరజుఁడు తారకుసమయింపఁబోవు(వ)
నరుదైన సద్భక్తి నా కుమారునకు
నే మంగళము లిచ్చె నింపార గౌరి
యా మంగళములు నీకగు రామచంద్ర!

118-16

.....
గనుఁగొని సీత నిక్కము విన్నవించెఁ
బతులు గావించిన భాగ్యంబులైన
సతులను రక్షించు సమ్మదంబెసగ
నా పాలివిభుఁడన్న నా దైవమన్న
నా పుణ్యగతి యన్న నరనాథ! నీవె
ఘన తప స్స్వర్గ భోగములనేకంబు
లనుభవించుటకంటె నతిభక్తితోడ
నిచ్చలు మనమార నీ పదాంబుజము
లచ్చుగాఁగొలుచుట యది నాకు సుఖము
నృపవర్య! నీవున్న నిష్ఠురాటవుల
యుపవనంబులు నాకు నూహించి చూడ
నెలమి నీ చెంగట నెనసి భుజించు
నల కందమూలంబు లమృతాన్న మరయ
సరసత మిముఁగూడి శయనించు నేల
పరికింపఁ జెంగల్వపాన్పగు నాకు
నుల్లాస మొదవ నీవున్న యా పొదలు
చల్లనై తగు చంద్రశాలలు నాకు
జగతీశ! విను, విష్ణుసముఁడైన నీవు
జగదేక విక్రమశాలివై పరగఁ
గరమొప్ప నీ రక్ష గలిగిన నన్ను
సురరాజుఁదలయెత్తి చూడంగ నోడు
నారచీరలు గట్టి నడచి(నాథ) నీ తోడ
నారంగ నేతెంచి యట నీవు సూప
నమరంగఁజూచెద నద్రులు నదులుఁ
గమలాకరంబులుఁగడువేడ్క తోడఁ
బాయని యందును(కయీయేండ్లు)
పరగనూఱైన
వేయైనఁగానిమ్ము విపినంబులందు
నన్నుఁదోడ్కొని పొమ్ము నాథ! నీ వనిన
నన్నాతిఁగనుఁగొని యా రాముఁడనియె.
ననిశంబు నతిదురంతాయాసమైన
వనవాస మేటికి?వనజాక్షి! నీకు?
నీయందుఁజిత్తంబు నిలిపి నిన్నునిచి
పోయి కావించెద భూపాలు పనుపు
వనమేడ? నీవేడ? వనిత! నిన్నేడ
గొనిపోయి(డు)దుర్గముల్ గుటిలమార్గముల
నారామవనకేళి కర్హంబు (కైమించు)గాని
ఘోరాటవులయందుఁగ్రుమ్మరఁదగునె?
(దగదు)
పెల్లుక్రూరవృకాళి పృథుపుండరీక
భల్లూక సింహాది బహుమృగావళులు
ఘూకకాకానేక ఘోరహుంకార
కాకోలఝిల్లికా కర్కశధ్వనులు
మానక వర్తించు మఱి భయంబొదవ
నీ నీడఁగని యల్కు నీవందు వలదు
నావుడు విని సీత నరనాథుఁజూచి
నీవుండఁగా నాకు నిర్భయం బధిప!
వనభూమి కేఁగెదు వరునితోఁగూడ
నని నాకుఁజెప్పినా రా వేద(దేశ)విదులు

కాన, యీ విధమునఁగాంతారమునకు
భానుకులేశ! నీ పాదముల్ గొలిచి
వచ్చెద నన్ను రావల దనవలదు
న(వ)చ్చిన మదిలోని నా భక్తి(భక్తియు) చూడు
మని పాదములు వట్టి యడలంగ వగచి (వినుచు)
య(న)నుమతింపమిఁజూచి యతిదీన యగుచు
నెఱిఁగి చేసితినేని? నే మున్ను తప్పు
మఱచి చేసితినేని? మన్నింపు నన్నుఁ
బటుశిలాకంటక ప్రచురదేశముల
నట నిన్నుఁగొలిచిరా నలఁతయు లేదు
కరుణమై నీ విచ్చు కందమూలములు
నరుదార నమృతమై యలరు నాకెపుడు
భావించి చూడ నా ప్రాణబంధుఁడవు
నీవె కావున వత్తు నీతోడఁబ్రీతి(కావున వచ్చెదఁగడఁగి నీవెంట)
జనకుఁజింతింప నా జననిఁజింతింపఁ
జన నిష్టులగు బంధుజనులఁజింతింప
జననాథ! సహధర్మ.....
.....
118-23
కరుణమై మీరిచ్చు కందమూలములు
నరుదార నమృతమై యలరు నాకెపుడు
భావించి చూడ నా ప్రాణబంధుఁడవు
కావున వచ్చెదఁగడఁగి నీ వెంట
జనకుఁజింతింప నా జననిఁదలంప
వనవాస మీడేర్ప వచ్చెద నేను
119-13
ఘనమైనభక్తితోఁగరములు మొగిచి
ఇనకులాధీశ్వర!యిట్టిదయేని
యెనయంగ నినుఁగొల్చి యేను నీ వెనుక
వనభూములకు వత్తు వలదన్నఁజత్తు
నిమ్మెయి నా మర్మమిట్టిద యనిన
తమ్మునిరాక కెంతయు సమ్మతించి
యగుఁగాక యనవుడు నప్పు డా రాము
తెగువకు.....(చూ.పు. 124)
ధరణీశుఁడును సుమిత్రాపుత్త్రుఁజూచి
చేర రమ్మని రామచంద్రుఁడిట్లనియె
నాతోడ నీవు గానకు వచ్చెదేని
నాతోడ నినుఁబాసి నానావిధముల
మిడుకు కౌసల్యాసుమిత్ర లెవ్వార
లుడుకార్చి పోషింతు రెవ్వరు? భక్తి
మనమిద్దఱముఁజన్న మన తండ్రి భక్తి
ననుదినంబును నెవ్వ రరయువా రిచట?
మొదలన సవతిపైమ్రొగ్గు(యైమొనయు) గైకేయి
మదిలోన నీ రాజ్యమదమింకనొదవుఁ
బేర్మి సూపుచు దుఃఖపెట్టునో? (నా)కైక
ధర్మంబుఁదలపోసి తగవేల నడపు?
నటుగాన నే వచ్చు నందాఁక నీవు
నిట నుండఁదగు నన్న నెంతయుఁగనలి
యా వేళ లక్ష్మణుండన్న నిశ్చయము
భావించి తన పాణి పద్మముల్ మొగిచి
యప్పుడు నన్ను రా నానతి యిచ్చి

యిప్పుడు వలదను టేమి కారణము?
కౌసల్యకృప రక్ష గాక నా రక్ష
యా సుమిత్రకు నేటి కా తేజమరయఁ
బదివేపురకు ను(మ)న్కిపట్టు నీ వెలుఁగు
ఇది యేల? చింతింప నిట రామచంద్ర!
భరతుండు నీ దెస భయమునఁ(భక్తి)జేసి
తిరముగాఁగౌసల్యదెసఁభక్తిఁజేయుఁ
గరము సుమిత్రకుఁగావించు వినయ
మిరవొంద నటుగాన నే నిందు నిలువ
బాణ బాణాసనపాణినై వెనుకఁ
దూణీరములఁబూని దుర్గమాటవుల
(మార్గముల)
(?)కొంటినేఁగెడు మిమ్ముఁగొలిచిరావలయు
దండ(కంట)కాటవులనుగాకుత్కృతిలక!
పొందుగా మిమ్ము నిమ్ములఁగొల్వవలయు
కందమూలఫలాదికముల దేవలయు
నట తృణపర్ణాదు లరసి మీరుండ
నుటజంబు సెజ్జయు నొనరింప వలయుఁ
బదునాలుగేండ్లును బగలును రేయు
నిదురవోవక సేవ నెఱిఁజేయ వలయు
వచ్చెద నే నన్న వసుధేశుఁడతని
నిచ్చమైఁగైకొని యింపు దళ్కొత్త
వలయు బంధులనెల్ల వరుస వీడ్కొనుము
వలనొప్పఁగా మున్ను వరుణదేవుండు
మన తండ్రి కిచ్చిన మహితచాపమును
ఘన శరశ్రేణులు గల కవదొనలు
గరమభేద్యంబగు కవచంబుఁబసిఁడి
పరుజులఁజెన్నొందు పటుకృపాణములు
గొని రమ్ము నా నేఁగి కొమరార బంధు
జనుల వీడ్కొని శస్త్రశాలకు నరిగి
యాయుధంబులుగొంచు నరుగు
దెంచుటయు
నాయతాత్ముఁడురాముఁడనుజన్ముఁజూచి
మహితపురస్థుల మనకింపులైన
సహజభృత్యుల నర్థిజనుల రావింపు
మా వేళ నర్హుండు నఖిలజ్ఞుఁడైన
యా వసిష్ఠునిపుత్త్రుఁడైన సుయజ్ఞు
మొదలైన పుత్త్రుల ముదము చిత్తమునఁ
బొదలంగ నతిభక్తిఁబూజింపవలయు
మఱియుఁదక్కినవారి మన్నింత మెల్ల
తెఱఁగుల నక్కర దీఱ నర్థులకు
ననవుడు లక్ష్మణుండౌఁగాక! యనుచు
మునిపుత్త్రునింటికి ముదముతో నరిగి
రామువాక్యముఁజెప్పి రమ్మన్న నతఁడు
నేమంబులన్నియు నిష్ఠతోఁదీర్చి
సౌమిత్రిసహితుఁడై చనుదేరఁగాంచి
రాముఁడు వినయాభిరాముఁడై తాను
నెలమిమై సీతతో నెదురుగా వచ్చి
యలఘుతేజోమూర్తియైన మునీంద్రుఁ
గొనివచ్చి గద్దియఁగొమరార నునిచి
వినుతార్ఘ్యపాద్యముల్ వేడ్కతో నిచ్చి
హారకుండలవలయాంగద.....
.....
120-8
ఆ వేళఁద్రిజటాఖ్యుడను విప్రుఁడదరి
జీవనస్థితికి నై చేను దున్నుచును

ఘోరంపులేమిచేఁగుందుటఁజేసి
పేరాసఁ దత్సతి బిడ్డలఁగొంచు
నతిసంభ్రమంబున నచ్చోటి కరిగి
తతి గొని పనిసేయు తద్భర్తఁజూచి:
యేల యీ నాగేలు హృదయంబు చీఱ
నేల యీ గుద్దలి యిట పాఱవైచి
రమ్ము చెప్పెద నేఁడు రామచంద్రుండు
సమ్మదంబున నర్థిజనులకు నెల్లఁ
ద్రవ్వితండంబులు దయతోడ ధనము
నెవ్వ రేమడిగిన నిచ్చుచున్నాఁడు
నీ కుటుంబము సెప్పి నీ పేరు సెప్పి
కాకుత్థ్సపతిచేతఁ గామితార్థంబు
వేవేగ చని నీవు వేఁడుకొమ్మనిన
నా విప్రుకోర్కెలునం(విప్రుఁ
డునుకోర్కెలం) దందనిగుడఁ
జనుదెంచి యా రామచంద్రు నీక్షించి
తనరంగ దీవించి తా నిట్టులనియె
పేదవాఁడను సుతుల్ పెక్కంద్రు గలరు
లేదు ద్రవ్యంబును లేశమాత్రమును
నను నీవు రక్షింప నరనాథ!వలయు
ననిన నా రఘురాముఁడా విప్రుఁజూచి
యావులమంద లయ్యా.....
.....
123-15
నీరేరుహాక్షిపై నిరతంబు నొప్పు
కూరిమితనమునఁగువలయేశ్వరుఁడు
అదయత సతి వల్కినట్టి మాటలకు
నది యిది యని యేమి యనఁగఁజొప్పడక
చితి వేర్చుకొని తన చెల్వఁదోకొనుచు
నతిరయంబునఁబోవ నంత నా త్రోవ
నొక కూపతటమున నొప్పగువేడ్క
బ్రకటితమేషదంపతులొప్ప నుండి
పతిఁజూచి యా మేఁక వల్కె నాకిప్పు
డతిరయంబునఁబోయి యా నూతిలోన
నర్కపత్రంబదె యది దెచ్చియిచ్చి
యర్కతేజుండవై యలరుదు గాక
యనిన మేఁకను జూచి యనియె
నాయజము
మనసు చుఱుక్కన మానిని! యిపుడు
నారయ నొఱకంబు నందున్న దాని
నే రీతిఁగోరితి హిత వింత లేక
కోరెడివారి కేకొఱఁత సాల్ చాలు
తేరానివస్తు వే తెఱఁగునఁదెత్తు?
స్త్రీమాటలకు వృథా చెడి చావఁబోవఁ
గామిని! కేకయకాంతుఁడున్నాఁడు
అని పల్క నా మాట లవనిపాలకుఁడు
విని వివేకించి తా వెలఁదినిఁజూచి
సేమ మారయ కీవు సెడఁదలఁచితివి
కామిని! హిత వేల కల్గు నీ కనుచుఁ
గనదగ్నికీలలు గన్నులఁ గ్రమ్మ
నని రయంబున నప్పుడతికోపుఁడగుచు
నదయతఁబురి వెళ్ల.....
.....
126-14
పుడమిరేఁడప్పుడు భూమినందనకు

వడి నారచీరలు వలదని మాన్చి
యెడపక పదునాలుగేండ్లకుఁ దగిన
తొడవులు వస్త్రముల్ తోడ్తోడ నొసగఁ
దనరంగ జానకి.....
.....
128-14
యనవుడు నగ వార నా రామచంద్రుఁ
డనియె నాతనితోడ నందఱు వినఁగఁ
దాపసవేషంబు దగఁబూని యేము
భూపాలురథమెక్కఁబోలునే యింక?
ననవుడు భూపాలు నానతిగాన
యనఘ! యీ రథమెక్కి యట కొంత
యరుగు
మనుటయు నగుఁగాక యని రామవిభుఁడు
సౌమిత్రియును దాను జనకనందనయు
ఘనరథంబట యెక్కి కరమనురక్తి
ఘనుఁడు రాఘవుఁడంతఁగదలెఁబెంపొంద
నంతఁ బౌరులు.....
.....
129-23
ధరణీశ! నీ పల్కు తగఁగ రక్షింపఁ
బరమపుణ్యుఁడు రామభద్రుఁడి...
130-5
ఏటికి వచ్చితి నేను నీ కడకు?
నేటికి భాషించి తేను నీ తోడ?
130-17
అట యా పురంబున కతిదూరమైన
యట రామభూపాలు నా సీత చూచి
తనలోనఁదలపోసి తరలాయతాక్షి
మనుజేశతిలక! యీ మనపోవుచోటఁ(టు)
యెంత దవ్వది యని యడిగిన రాముఁ
డంతలోఁగన్నుల నశ్రుపూరములు
వెల్లియై తొరుగంగ వెలవెల నగుచు
నుల్లంబులోపల నొయ్యనఁదెలిసి
యంత రాముఁడు.....
.....
130-23
యన నందులో వృద్ధులైన బ్రాహ్మణులు
వెనుకొని రాముండు విన నిట్టులనిరి
రథమునఁగట్టుఁతురంగంబులార!
పృథువేగమున మీరు పోయెదరేల?
రామునిఁగొనితెండు రథము మరల్చి
మా మీఁది కృప నన్నమాట లాలించి
యున్నతాసనమున నుండి పెద్దలను
గన్న లేవకయుండఁగా రాదు గాన
యని రథమటుడిగ్గి యందఱు వచ్చు
దనుకఁగాల్నడ రఘూత్తముఁడొయ్యనరుగ
వారుఁగూడఁగ వచ్చి వచ్చెద మేము
శ్రీరామ! మీవెంటఁజేరి కానలకు
మా యగ్నిహోత్రసామగ్రితో వాజ
పేయ శ్రితచ్ఛాత్రబృందంబు కదలి
శారదసమయహంసంబులలీలఁ
దేర మీ రానీడఁ దిరుగంగవలయు
వేదమంత్రములంటి వెన్నాడుబుద్ధి
మీదు వెంబడి రాక మేకొల్పె మాకు
మముఁదోడుకొని పొమ్ము మా మాట మీకు

నమరకయున్న నియ్యరదంబు ద్రిప్పి
మరలి యయోధ్యకు మా వెంట రమ్ము
సరిచూచుకొను మెద్ది సరణియో? నీకు
నిది ధర్మ మని మది నెఱుఁగవే? ధర్మ
పథముకెల్లను మేలుబంతి నీ నడక
తపములు సేసి యంతయు నిండఁబండి
జపములఁగృశియించి శాంతి వహించి
యుపవాసములఁజిక్కి యూర్ధ్వరేతములఁ
దపియించి యజునివ్రాఁతలు మించి బ్రదికి
తెల్లఁగా నరసి యెంతే జడల్‌వట్టి
పల్లచాయల పొగల్ పట్ట భస్మములు
ధూసరితంబులై ధూళిపైఁబొదివి
డాసి వాహినులనీటను దోఁగితోఁగి
పోరాని పుణ్యంపుఁబుట్టలో యనఁగ
మీరు మా శిరములు మేదిని సోఁక
నీ పాదములచెంత నిలిపి సాగిల్లి
యో పుణ్యనిధి! మ్రొక్కుచున్నాము నీకు
నినుఁబాసియున్న మానిలయంబులెల్లఁ
గొనసాగు మము నెన్నుకొన నేలనేఁడు?
స్థావరజంగ మాత్మకమైన ధరణి
దేవ! నీ రాక యర్థించె మా కరణి
నని యని పలుకుచు.....
.....
131-11
.....
చని వేగవతి దాటి జనకజ వలికె
నెంత దవ్విఁక మన మేఁగుకారడవి
యింతకన్నను దూరమేల పోయెదరు?
మనవారి నింకొక్కమఱి చూడ నాకు
మనసయ్యెఁబురికేఁగ మరలుద మిటకు
దిగులయ్యె ననిన ధాత్రీతనూజాత
మొగము చూడఁబ్రధానముగ నత్రులొలుక
నావల నరుగుచు నవనిజ ముగ్ధ
యేవగఁబదునాలుగేండ్లు సైరించు
నని పల్కి రఘువీరుఁడామ్రోల నున్న
జనపదంబులు కొన్ని చయ్యన దాటి
131-13
.....నదిఁజేరి
పొరిఁబొరిఁబోవఁ జూపుల విందుసేసి
కాంచనదళ రత్నకందళకర్ణి
కాంచిత కమలవనాభిశోభితము
మకరందరసలోల మదచంచరీక
నికర గాయక గాన నిబిడీకృతంబు
శౌనకాది(క)మహాసంయమి శ్రేష్ఠ
మానితాశ్రమ లసమానకూలంబు
మానిత సురతసంభ్రమ రణద్దివిజ
మీనేక్షణా మణిమేఖలా రవము
కలిత లతాడోలికాలోల మౌళి
కులకన్యకా తులాకోటి నిస్వనము
వారి కేళీలోల వైమానికాభి
చా(సా)రికా వీక్షా మృషామీనబలము
కారండవ మరాళికాప్లవభూత
గౌర సారస పరాగ ప్రచురంబు
నగుచుఁదుమ్మెదవాటు లలకలుగాఁగ
మొగడతమ్ములు చన్నుమొలకలుగాఁగఁ
గలితకటీరచక్రము పులినముగ

వలనొప్ప విరిదమ్మి వదనంబుగాఁగఁ
గెందమ్మిదోయి యంఘ్రియుగంబుగాఁగఁ
బొందు బేడిసలు చూపులబాగుగాఁగ
సరసవళీవిలాసము తరంగలుగ
నెరసిననాచు పెన్నెఱిగుంపు గాఁగఁ
గామిని యనఁబోలు గంగానదీ ల
లామంబుఁజూచి యా లక్ష్మణాగ్రజుఁడు
తడయక.....
.....
131-20
.....
.....బోయె వనికి
శ్రీరాము నెడఁబాసి చేరువల్లభుల
నారు లందఱును జెంతలఁజేరనీక
యేల వచ్చితిరి? మీ కీ పట్టణమున
నే లాభ మాసించి యేతేరవలసె?
రామానుజుండు ధర్మస్వరూపుండు
సౌమిత్రి యొక్కఁడే సత్పురుషుండు
మీ కేల యిట్టి యమేయభాగ్యంబు
చేకూరు గృహవధూజీవనాశులకు?
రామునిపదసమాశ్రయమె యెల్లరకు
సేమంబు గాన భజింతము పోయి
ఏము సీతను మీరలెల్ల రాఘవునిఁ
గామించి కొల్వక గతి వేఱెకలదె?
తన బ్రదుకాసించి తన పెండ్లియాడు
పెనిమిటి పుత్రుని పేరు వెంటాడి
కలుషంబునకు నొడిగట్టిన కైక
పొలియింప కెవ్వరిఁబోనిచ్చు నింక?
కారుణ్యశరధి యకల్మషాత్మకుఁడు
సారసపత్రవిశాలలోచనుఁడు
దయగలతండ్రి సత్యపరాక్రముండు
జయశాలి నీతిశాస్త్రవిశారదుండు
పురుషశార్దూలుండు పుణ్యుండు మత్త
కరిరాజ గంభీర గమనుఁడుత్తముఁడు
నట్టి రాముఁడు వనులందుఁజరింప
నిట్టి మీవంటివారిండ్లు చేరుదురె?
అని పురస్త్రీలు నాయకులతో మ్యత్యు
వనఁబోలు కైకచెయ్యునకు శోకింప
139-4
ఈ కొండపడుమర నీ కొండక్రేవ
వాక పట్టున నొక వటవృక్షమందు
సమ్మదంబునఁబర్ణశాల గావించి
యొమ్మిక గురుల నందుంచినవాఁడఁ
గావున.....
(రచనాంతరము)
భూపాల! యీ కొండపొంతఁబశ్చిమపుఁ
గోపున నొక మఱ్ఱి గొమరొందుచుండ
నా వటవృక్షకోటరమందు రేయి
కావడి ఘటియించి కడుసంతసమున
గురుతుగా నేను నా గురుల నందుంచి
యరసి పోషణ సేయ నందున్నవారు
కరమొప్ప గురువుల గ్రక్కున డించి
పరితాప మొందక భయపడకీవు
కావున.....
.....
145-2
.....

దుదముట్ట శూన్యమైతోచె నా కప్పు
డని యనితలఁచుచు నతిభీతితోడ
మనమున ధైర్యంబు మానుగా నిలిపి
పరఁగఁ దమ్మునిఁజూచి ప్రజలెల్ల వినఁగ
భరతేశుఁడిట్లని పలికె నీ పురము
కరి రథ భట తురంగంబుల క్రందు
తరళవిచిత్రకేతనముల క్రందు
వరపుష్పవన ధూపవాసన క్రందు
.....
నకలంకమణిదీపికావళి క్రందుఁ
బ్రకటమంగళతూర్యరవముల క్రందు
(ఘనతర నట పాఠకావళి క్రందు
తనరారు భర్మసౌధంబుల మీఁద)
నారయ మణిపుత్రికావళి క్రందు
చేరిచూపట్టు పెంజిత్తర్వు క్రందు
నలయక కస్తురి నలికియు ముత్తె
ములను బెట్టినయట్టి మ్రుగ్గుల క్రందు
గొడుగుల క్రందును గుంచెలక్రందు
.....
ప్రాకార మకరతోరణముల క్రందు
.....
నుడిగి పురుషుఁడు లేని యువిదచందమున
.....
భావింప విభవ శోభా హీనమయ్యె
నీ వీడు శత్రుఘ్న యేమొకో? నేఁడు
పౌరులు ననుఁ.....
.....
145-18
.....
ఘనమైన భీతిచేఁ గలఁగి కంపించి
తనలోన నూహించి తలపోసిచూచి
.....
150-19
ననిన సంతోషించి యమ్ముని దన్ను(తనకు)
వినుతించి పెట్టిన విందారగించి
మఱునాఁడు మునిచేత మార్గంబు దెలిసి
యఱలేక మునిపతి కర్థితో మ్రొక్కి
యా చిత్రకూటాద్రి.....
.....(చూ.పు.152)
151-9
నెచ్చుసొమ్ము లొసంగి యిరువదివేల
యచ్చరకొమిరెల నని పెక్కుపేరు
లందఱు దేవతాహరిణాంకముఖులు
నందనోద్యానంబునందుండువారు
వాసవుఁడలభరద్వాజాశ్రమంబు
కైసేయ నల సముఖమునకుఁబనిచెఁ
గడమ దిక్పాలుర కడనున్న వేల్పు
పడఁతులఁదారు పంపఁగ వచ్చిరటకు
నజునికొల్వున నున్న యమరకామినులు
రజతాచలముపయి రాజీవముఖులు
నాగలోకమున నున్న మెఱుంగుఁబోండ్లు
వేగంబె భరతుని విడిదికి వచ్చి
యందఱు గుమిగూడి యాటపాటలను
గ్రందుగా నపరంజికాసెలఁగట్టి
తుంబురునారదాదులు రాఘవాంకి
తంబులైనట్టి పదంబులు వాడ
భరతునిముందఱ భరతశాస్త్రముల

గరిమ మీఱఁగఁదత్త(త్ప)కారతాళములఁ
గొందఱు కొమ్ములు కోలాట లాడఁ
గొందఱు పేరణి గులుకుచు నాడఁ
గోల చారిణి సింధు గుజ్జరి దేశి
లీలలు కొందఱు లేమలాడంగ
వేలుపుజవరాండ్రు వినిపించునట్టి
కేళిక రామునకే తగునంచు
మౌని మాయలయందు మనసు రానీక
దా నిర్వికారుఁడై దశరథాత్మజుఁడు
మాయపుమబ్బులు మహిమీఁదఁగొన్ని
పాయనిచినుకొక్క పడతిగాఁగురియ
నురిమిన యురుమెల్ల నొసపరిసతులు
మెఱసిన మెఱమెల్ల మీనలోచనలు
జలచరావళియెల్లఁజంద్రాస్యలగుచుఁ
గలబుద్బుదములెల్లగన్నెలబారు
లెచ్చటచూచిన నెడమీక నిండి
రచ్చట మౌని మాయాకల్పమనఁగ
నంతట మునిమాయ లఖిలజనంబు
సంతసమందంగ సకలవస్తువులు
సారాయి యొకయేఱు సరసుక(గ)పాఱెఁ
బాఱెఁగల్లుగ నొక్క పావనతటిని
తేనియవెల్లి యేతెంచె నందొకటి
యాని యాజ్యప్రవాహము చూపె నొకటి
పాలచే నొక్కటి ప్రవహించె జెఱకు
పాలచే నొకటి నిబ్బరముగా వచ్చె
ఫలరసంబుల మించి పాఱెనందొకటి
తళుకులై పెరుగు ముందల వచ్చె నొకటి
పాయసమయముగాఁబ్రవహించె నొకటి
యా యెడ సూపమయంబుగా నొకటి
యెలనీరుతోఁ బ్రవహించె నందొకటి
జలములవేడ్క లున్నతిఁగాంచె నొకటి
యీ రీతి నదులెల్ల నెల్లెడ నిండఁ
జేరువ పర్వతశ్రేణులు వ్రాలి
యొకకొండ మాంసమై యుప్పరంబందె
నొక పర్వతము మిన్ను నొరసెఁగజ్జములు
నొక దిబ్బ యన్నమై యుండెఁబచ్చళ్లు
నొక గట్టు దిశల నన్నియుఁదానె పోలి
యొక భూధరము మించె నురుశాఖసమితి
నొక దిబ్బ గనుపట్టె నూరుగాయలను
అరువది గడవల కమ్మునీశ్వరుని
కరుణకాలమునకుఁగట్టిరి బొమ్మ
జానపదుల్.....
.....
153-21
.....
ఎఱుఁగవా భరతునిహృదయ మేమియును?
బలపరాక్రమశాలి ప్రాజ్ఞుండు భరతు
నలఁతిమాటలు పల్క నలవియె నీకు?
మన తండ్రిపనుపున మనము కానలకుఁ
జనుదేర నతని దోషములు పల్కెదవు?
భరతునిమీఁదికిఁబనికిరాఁగలమె?
యెఱుఁగ వింతయెకాని యీ సాధనములు
నా మదిలోన నిర్ణయము ధర్మార్థ
కామంబు లేమానఁగావించునట్టి
తమ్ములకే గాని తనమేలు దలఁచి
సమ్మతింపను దివ్యశరములయాన

మిమ్ముఁగాదని నాకు మేదిని యేల?
యిమ్మెయిఁబ్రాణంబు లేటికి నాకు?
సతతంబు నా ప్రాణసదృశుండు గాన
యితఁడయోధ్యకు వచ్చి యిన్నియుఁదెలిసి
నన్నుఁజూడఁగ వచ్చినాఁడేమొ? కాని
యున్నబుద్ధులు వాని కొకనాఁడులేవు
తల్లికై కడునల్గి తండ్రి నూరార్చి
యెల్లరాజ్యంబు నన్నేలింతు ననుచు
నిది పనిగా వచ్చెనేమొ? యా భరతు
హృదయంబునకుఁగలదే చలనంబు?
పదరి యాతని నొవ్వఁబలికితివేని?
యది నన్ను దూషించునట్లుగాఁదలఁపు
మన్నదమ్ములఁదండ్రి నవనిపై నెందు
విన్నామె చంపిన వీరశేఖరుల?
నదిగాక యవనిపై నాశ నిక్కముగ
మది నీకుఁగలిగిన మాటమాత్రమున
భరతుచే నిప్పింతుఁబాలింపు నీవు
ధరణియెంతయును బో దయతీరె మాకు(?)
నతఁడు నామాట గాదని మీఱ వెఱచు
హితుఁడని పలికిన నేమియు ననక
తలవాంచి తనలో తాఁజాలఁగ్రుంగి
వెలవెలనై మాట వెడలక యుండి
యూరకె మాటాడకుండ రాదనుచు
వేఱె తా నొకయుక్తి వెదకి లక్ష్మణుఁడు
గతి గూడుకొని యీసు గనిపించనీక
క్షితిసుతారమణు నీక్షించి యిట్లనియె
దశరథుఁడిచటికిఁదా వచ్చెనేమొ?
కుశలంబు లరసి కన్గన వేఁడి మిమ్ము
జేరవచ్చినను జూచెదముగాకనుచు
నేరుపాటుగ నన్న యింగితంబెఱిఁగి
యెటులనో వీర లీయ(డ)టవులయందు
నిటులుండవచ్చునే? యే బోయి తోడి
తెత్తుఁగా కని యరుదెంచెనో? లేక
మెత్తని మేనిది మేదినీతనయ
యని యెంచి యా సీతనైనను దోడు
కొని పోవ వచ్చెనొకో? జనకుండు
అని పల్కయగు నన్న యనుజునిఁజూచి
జనకజ వినఁగ లక్ష్మణునితో ననియె
154-4
.....
చాలఁజెన్నగు పర్ణశాలలోపలను
నారచీరలును నున్నతి జడల్ దాల్చి
చారువైఖరిఁగుశాస్తరణంబుమీఁద
నచలుఁడై వీరాసనాసీనుఁడగుచు
నుచితప్రసంగంబు లొనరింపుచున్న
లోకైకవిభు నార్తలోకశరణ్యుఁ
గాకుత్థ్సతిలకు రాకాచంద్రవదనుఁ
గరుణాసముద్రు నా కర్ణాంతనయను
నరుణారుణాధరు నాజానుబాహు
నీరదనిభగాత్రు నిత్యకల్యాణు
వీరశేఖరు ధనుర్వేదపారగుని
లాలితపద్మపలాశలోచనుని
నీలమేఘశ్యాము నిరుపమాకారు
హలకులిశాదిరేఖాంకితచరణు
నలఘుసత్యవ్రతు నాద్యంతరహితు
మునివేషధారు సమ్మోహనాకారు

గనుఁగొని.....

154-21

అని పల్క భరతుఁడత్యాపన్నుఁడగుచుఁ
దనజడ లన్న పాదములపైఁబొరలఁ
గ్రమ్మర విలపింపఁగని రఘూద్వహుఁడు
తమ్మునిఁ దనయంకతలమున నునిచి
శిరము మూర్కొని రెండుచేతుల నతని
యుర మప్పళించి మృదూక్తి నిట్లనియె:
మన తండ్రి యిపుడు సేమమున నున్నాఁడె?
వినిపింపు మల్లన విడిచి యిక్కడికి
వత్తురే? మేనులు వసివాళ్లు వాడ
వత్తులై మీ రున్నవైపులు చూచి
కలఁగెడి చిత్తంబు గహనభూములకు
వెలువడి రా నేల? వినిపింపుమన్న
రాదుగదా? దశరథునకుఁగొదువ
లేదుగదా? వాని లెక్కింపఁబురిని
నని పల్క నేమియు ననకున్న భరతు
మనసులో దుఃఖంబు మఱపింపఁదలఁచి
హితము వల్కఁగ మదినెంచి శ్రీరాముఁ
డతనితో మఱియు నిట్లని పల్కె నపుడు

155-2

అనురక్తులైనట్టి యాప్తులు నిన్నుఁ
గని కొల్వ సకలసౌఖ్యముల నున్నావె?
నీవు చెప్పినమాట నిజమని నమ్మి
సేవకు లెపుడు వచ్చి భజింతురయ్య?
యెదుటివారలమర్మ మెఱిఁగి యీ వేళ
కిది యుచితంబని యెంచి భాషింప
వలఁతులౌ వేగులవారు కన్నులుగఁ
దెలియుదువే? యెల్ల దిశలకార్యములు?
పరమహీపాలుర పట్టున నీకు?
నెఱుఁగంగఁదగుఁబదునెనిమి దెట్లనినఁ
దొలుత మంత్రి పురోహితుఁడు యువరాజు
దళవాయి గొల్ల(?)లంతఃపురకర్త
యాజ్ఞాధికుఁడు దీర్చునతఁడు నెచ్చెలియుఁ
దజ్ఞుఁడై సెలవు లేతరిఁజేయునతఁడు?
నగరంబు పాలించునరనాయకుండు?
తగవరి ధర్మశాస్త్రము దెల్పువాఁడు
చనవరియుఁదలారి సాలదుర్గములఁ
దన గతినుండు నాతఁడు ననఁబరగు
వారలతెఱఁగు సర్వంబు నానాఁట
నేరుపాటుగ విందె యే కతంబునను?
వేదశాస్త్రంబుల విడిచి చార్వాక
వాదతర్కంబు లావలఁగొన్ని నేర్చి
దుర్మతి పాషండ దుర్జన శ్రేణి
కూర్మిఁజేరఁగనీవె కొలువులోపలికి?
నిన్ను నమ్మినవారు నిఖిలభోగముల
నున్నారె? వంచన యొకయింత లేక?
యిల్లాండ్రతో మర్మ మెఱిఁగించఁబోక
యపరరాత్రుల.....

.....

155-26

.....

జనపతి కన్నీరు జలజలరాల
భావంబు చెదరి సంభ్రమచిత్తుఁడగుచు?
నా వీరశేఖరుం డడలుచుఁబలికెఁ
గీడైనమాట. కైకేయికుమార!

యాడుదురే? యిట్టు లదరుపాటునను?
ఏగతి నోర్తు నన్నిటు లెడఁబాసి?
యా గుణనిధి తండ్రి యంతరించినను
మనజనకుఁడు వోవ మహియెల్ల నెట్టి
యనువునఁదల్లడమందెనో యపుడు?
దశరథుగతి నయోధ్యారాజధాని
వశమె? యేలంగ నెవ్వారలకైన?
నే లేనిచోఁ దండ్రి యేపెల్లఁదీర్చి
మేలు గైకొంటిరి మీరలిద్దఱును
ఎందుకు నా జన్మమిఁక ననువంటి
నందనుఁడుండి యుండనిచందమయ్యె
నెన్నినాళ్లకునైన నిఁక ననువంటి
చెన్నఁటికి నయోధ్యఁజేరంగఁదరమె?
నన్ను నా తండ్రి నానాఁటికిఁజేయు
మన్నన లే నెట్లుమఱతు నుల్లమున?
నేరుపు నేరమి నెమ్మది నోర్చి
చేరి యెవ్వరు బుద్ధి చెప్పెదువారు?
నను నొక్కపాలును నందనులెల్లఁ
దన కొక్కపాలుగాఁదలఁచు భూవిభుఁడు
వనవాస మీడేర్చి వచ్చిన నన్నుఁ
గనుఁగొని వారింపఁగలతండ్రి వోయె
నెవ్వరు నా రాక కెదురులు చూతు?
రెవ్వరియడుగుల కేను వ్రాలుదును?
గన్నుల నానందకణములు దొరుగ
నన్ను దీవింప నున్నారె యింకొకరు?
పలికి బొంకఁగ లేక ప్రాణముల్ విడిచె
నలఘుసత్యవ్రతుఁడైనట్టి తండ్రి
నన్నుఁదా నెడఁబాసి నా నిమిత్తమున
నెన్నిపాటులు పడియేఁగెనో దివికిఁ?
నొకరైన వారింప నోపలేరైరె?
యకట! గోల్పోయితే యనదను జేసి
నమ్మి యందఱిలోన నరనాథుడించి
పొమ్మనుటకు మోసపోయివచ్చితిని
ఏమందు నని విను మిందీవరాక్షి!
మీ మామ దివి కేఁగె మేదినీతనయ!
విను మన్న లక్ష్మణ! విభుఁడు దిక్కేది?
మనలను నెడఁబాసి మరణంబు నొందె
నని పెక్కుభంగుల నడలుచు రామ
జనపతి మూర్ఛిల్లి.....

157-12

అరయ దైవాధీనుఁడస్వతంత్రుండు
నరునకు కార్యనిర్ణయశక్తి కలదె?
సంపదలెల్ల నాశమునొందుఁగాన
సంపన్నులకుఁగొనసాఁగ నెక్కడిది?
పెరుగుటలెల్లను పెక్కువదక్కి
తరుగుటకై కాక తానేల నిలుచు?
జగతిఁ బుట్టుట యెల్ల సమయుటకొఱకు
పగగొనుటకుఁజెల్మి బలవంతమగుట
పొందుచేయుట పాసిపోవుటకొఱకు
ఎందు ఫలించుట యిల రాలుకొఱకు
కావున నానాఁటఁ గట్టినయిల్లు
భావింప నానాఁటఁ బడిపోయినట్లు
మనుజులెల్లను జరామరణాదికముల
ననుదినంబును లయమందుట నిజము
దరిఁజేరుకరదు లెత్తఱి మల్లిరావు
నరుల వయఃప్రమాణములెల్లఁబోవు

నిన్నటిరాతిరి నేఁటికి రాదు
చన్నట్టిజనులు నెచ్చటమల్లిరారు
జలధిఁగూడిననదీజాలంబురీతి
జలములనెల్ల గ్రీష్మము గాఁచినటులు
రయముతోడుత నహోరాత్రరూపముల
వ్యయమగు నాయువు వసుధనెల్లరకు
నీడకైవడి వెంటనే కాచియుండు
వీడదు మృత్యు వేవెంట మానవుల
నుదయాస్తసమయంబు లూరక చూచి
మదిలోన భోగేచ్ఛ మానక నరుఁడు
ఉప్పొంగుఁగాని యాయువు పోవుననెడి
చొప్పు వివేకించి చూడఁడేమియును?
డాకతో నదిని.....
.....
157-21
దండకావనిమహీస్థలమున నేను
మండితచ్ఛత్రచామరములు నీవు
కందమూలఫలాదికములకు నేను
నందితరసరసాన్నములకు నీవు
క్రమముతో నారచీరలు గట్టి నేను
రమణీయ దివ్యాంబరములకు నీవు
వ(ప)నితజటాకలాపములతో నేను
జననుతరత్నభూషణముల నీవు
ముందఱ వనమృగంబులు గొల్వ నేను
నందఱికిని గొలువిచ్చుచు నీవు
సౌమిత్రియొక్కఁడిచ్చట నుండనేను
సౌమిత్రియొక్కఁడచ్చట నుండ నీవు
రాజత గిరికందరంబుల నేను
రాజగేహపరంపరలయందు నీవు
158-13
నని దర్భశయనుఁడై యవనిపై నున్న
తనదు తమ్ముని నెత్తి తగఁగౌఁగిలించి
భరత! నీ విదియేమి బాలుండవైన
కరణిఁబల్కెదు ధర్మగతి దప్పఁబాఱి
ఘనబుద్ధి నా బుద్ధి గైకొని నీవు
వినుమని రామభూవిభుఁడిట్లు పలికె
నేను దండిరిమాట యిలఁజేయనైతి
నేని దండిరిమాట యెవ్వండు సేయు?
నా తండ్రిసత్యంబు నాకు నిల్పుటయె
నీతియు ధర్మంబు నియతవ్రతంబు
లోకసమ్మతము విలోకించిచూడ
నీకు నిట్టిదకాదె నియతవర్తనము
వరబుద్ధిఁగైకొన్న వ్రతము నిందించి
సురిఁగితిమేని యశోహాని గాదె?
గురుబుద్ధి యేను గైకొని వనంబునకు
నరుగుదెంచెద నేఁగు మా గ్రహంబుడిగి
158-14
పదునాల్గువర్షముల్ పరికింప నెంత?
యిదె తీర్చి వచ్చెద నిందుకై మనము
తుదిఁ దండ్రివాక్యంబు త్రోయంగఁదగునె?
.....
161-9
అల రాహుముఖమున హరిణాంకుపగిది
నిలుకడ చెడు రోహిణీదేవి పోలెఁ
బలుచని నీటిలోపలఁదపియించు
జలజంతువులతోడ ఝరి యనఁబోలె

హవ్యంబుచేఁ దేజమడఁగిన సవన
హవ్యవాహనునిఁబాసిన కీల వోలెఁ
గదనంబులో హరుల్ కరులును బొలియఁ
జెదరియు బెదరున్న సేనయుఁబోలె
మొరయుచు జలధిలో మొలచి నీరంబు
విరియఁబో గడఁగిన వీచియుఁబోలె
మహనీయయాగసమాప్తి యాజకుల
విహరణం బుడిగిన వేదియుఁబోలె
మంద వేగు(లేఁగ)లఁబాసి మఱి యేపులుడిగి
బందెఁజిక్కిన ధేనుపంక్తియ పోలె
నెందు నాయకమణి యెనయకచూడ
నందంబు లేని ముక్తావళిఁబోలె
వరపుణ్యఫలమెల్ల వమ్మయి పోవ
ధరణిపైఁబడియున్న తారక వోలె
జలదమాలికలు నక్షత్రముల్ గప్ప
లలిమాయు నాకాశలక్ష్మియుఁబోలె
సవరణ లేమియుఁజాలక ధన్యుఁ
డవు పురుషుని గాత్రయష్టియుఁబోలెఁ
గడవపెంచులును మొగ్గరములుఁగల్గి
పడిపోవు నడిత్రోవ ప్రభయునుఁబోలె
జలదాగమంబున జలధరశ్రేణి
యలమిన మాయు సూర్యప్రభవోలెఁ
జూడఁగార్చిచ్చులు సుడిగొన్న వగల
వాడిన నవపుష్పవల్లియుఁబోలె
మొగదల మార్జాలములును ఘూకములు
జగడించుపురిఁగని చాలఁజింతించి
తడయక నగరిలో.....
.....

అరణ్యకాండము

165-8

.....
.....బూజసేసి
దేవ!రాఘవ!యేఁగుదెంచు నీ తెఱఁగుఁ
(కేళి)
భావించి యెంతయు భాగ్యుండనైతి
హరియును హరుఁడును నజుఁడునుదొల్లి
యిరవొంద ననసూయ కిచ్చినతొడవు
లవి వేడ్క సీతకే యర్హంబు గాన
దవిలి యొసంగు తాత్పర్యంబుతోడ
నెదురు చూచుచు నుండె నీ పర్ణశాల
(నెపుడనసూయ)
కదెపోయి తొడవులొయ్యనఁదాల్పఁబనుపు
మనవుడు రఘురాముఁడాశ్చర్యమంది
మునినాథ! యా మహాత్ములు మీకు నీక
యనసూయ కొసఁగుట యది యెట్టులనిన
విను రామ! యది దివ్యవృత్తాంత మొకటి
మునులు నేనును శిష్యముఖ్యులుఁగూడి(డ)
చని యనుష్ఠానంబు సలుపుచున్నెడను
అనలార్కనిభతేజులంత నిక్కడను
అనసూయ యనునామ మరసి చూచుటకు
హరియు బ్రహ్మయు బాలహరిణపాణియును
(పురహరుఁడును వేగ)
నరిగి యచ్చటనున్న యనసూయఁగాంచి
కడువృద్ధవిప్రుల కైవడిఁ దోఁప
వడవడ వడఁకుచు వచ్చినఁజూచి
యా రమణియు నప్పుడర్ఘ్యపాద్యములు

గారవంబున నిచ్చి కడఁగి వారలకుఁ
గుశపీఠమొనరించి కూర్చుండఁబెట్టి
కుశలత్వమడిగి యా కులపత్ని యనియె
ఆతత రవితేజులార! మీకిచట
నాతిథ్య మనిన నా యనఘు లిట్లనిరి
నీ పతి యెప్పుడు నెలఁతుక వచ్చుఁ
దాపంబుపెంపున ధరియింప రాదు
ఏ వేల్పు మొదలైన దిది యెవ్వఁ
(యిపుడెప్పు)డెఱుఁగు?
నా వేల్పు దన వేల్పు నర్చించు నె(మ)పుడు?
పోయెద మే మన్నఁ బొలఁతుక భక్తిఁ
బాయసాన్నంబప్పు పక్వంబు సేసి
విచ్చేయుఁడని తమ్ము వేఁడినఁజూచి
యిచ్చలో భావించి యిట్లని రపుడు
ఓయమ్మ! నీవిందు నుచితభోజ్యంబు
పాయసాన్నంబైనఁ బరితృప్తిగాదు
వల్కలంబగు మేనివస్త్రంబుఁబాసి
(మక్కువ వల్కలాంబరముతోఁబాసి)
యల్క దోపక (అక్కజంబగు)భక్తి
నన్నంబు మాకు
నిచ్చుట గలదేని నెసగంగ నీకు
నిచ్చును దైవంబు నిహపరోన్నతులు
అనవిని యనసూయ యగుఁగాక యనుచు
మనమున హర్షించి మది నన్ను
(మాధవుఁ) దలఁచి
యే నత్రిపదపద్మ హితబుద్ధినేని?
నేను దపఃకర్మ మెఱిఁగితి నేని?
నిమ్ముల ధర్మంబు లెఱిఁగితినేని?
నిమ్మువ్వురును బాలురిట యౌదు రనిన
నత్తెఱంగున వారలటు బాలురైరి
అత్తన్వియును నంత నా చందమునను
ఆ బాలురకుఁబాలు నరసి త్రావించి
తా బాలపర్ణముల్ తఱచుగాఁబఱచి
శయనింపఁజేయనంతట నే(నచ్చటికే)
ను వచ్చి
నయముననేడ్చు నన్నాద మాలించి
పరమయోగాభ్యాసభావంబునందుఁ
బరమమూర్తులు గాఁగ భావించి చూచి
హే హరిహరబ్రహ్మ! హితబుద్ధి మిమ్ము
నా హృదయంబున నర్చింప నేను
ఏ మిమ్ముఁబొడగంటి నేము ధన్యులము
ఏము చేసిన తపంబెల్లను బండె
నరుదార మీవల్ల నని నుతిసేయ
హరిహరబ్రహ్మలిట్లనిరి నాతోడ
నో మునినాథ!మిమ్మొక మునీశ్వరుల
నే(కే)మని సరిచేసి యెన్నంగవచ్చు?
నీ వరకులపత్ని నెరపిన సత్య
భావంబు లోకంబుఁబరగించు టొప్పు
ననసూయ నీకును నతివ గావునను
ఎనయఁదపంబున కేల విఘ్నంబు
గానేర్చు నీ సాధ్వి ఘనసత్యశీల
మానితగుణలోకమాన్యయు ననఁగ
నీ యనసూయకు నిట్టినామంబు
పాయక లోకంబు పరగించు టొప్పు
నని యని పలుమాఱు నభినుతి సేసి
మనుజేశ! నీ మూర్తిమయమైన యతఁడు

కరము శోభితమైన ఘనమణిప్రభలఁ
దరుణార్కదీధితి తమము నడంచు
మనమునఁజోద్యమౌ మహితభూషణము
లనసూయ కొసగె నా యంబుజోదరుఁడు
ఇచ్చియు ననుఁజూచి యింపార నీకు
నిచ్చెద నొకవర మేదైన నడుగు
మనవుడు నే నప్డు హర్షంబు నొంది
ఘనభక్తితోఁగరకమలముల్ మొగిచి
యనుమతించుఁడు మిమ్ము నడిగెదనొకటి
యనసూయగర్భంబునందు జన్మించి
కరమర్థిఁబిదప మీ కైవల్య మొసగు
వరమిత్తు రటుగాక వరము నొందొల్ల
నన విని యా ముప్పురౌ(మూర్తులౌఁ)
గాక యనుచుఁ
దన తన యంశంబుదగఁబుట్టిరపుడు
హరుఁడు దుర్వాసుండు నజుఁడు సోముండు
హరియు దత్తాత్రేయుఁడై పుట్టిరంత
మనమున సంతోషమగ్నులై యప్పు
డనఘులు తమయెడ కరిగిరి అంత
నతివ భూషణము లీ యవనిజ కొసగ
నతిముదంబున నుండె నా యనసూయ
కాన, యా తొడవులు గైకొనుటకును
మానవేశ్వర! పంపు మహిపుత్రి నిప్పు
డన విని రఘురాముఁడా మునినాథుఁ
గనుఁగొని పల్కె నుత్కంఠ దీపింప
నో మునినాథ! నీ కుచితమే తలఁపు?
మా మీరెఱుఁగరే మా కులక్రమము?
నిరవంద విప్రుల కిచ్చుట మాని
అరుహమే విప్రార్థ మార్జింప మాకు
నన విని మునినాథుఁ డా రామచంద్రుఁ
గనుఁగొని నరుఁడువు గావు నీ వరయ
నఖిలేశ! మీ తత్త్వ మరసి చూచినను
అఖిలాండములు మీకు నఱచేతిపండు
లటుగాన యీ సీత యఖిలాండమాత
యిటు తోడవ(తొడవి)చ్చిన యీవు
విష్ణుండవు
చటుల శతానల జ్వాలమై యొప్పు
ఘటితారుణంబులఁగల దీప్తులొప్ప
నిర్మలమణిగణ నికర మీ తొడవు
ధర్మంబు రఘురామ! దాల్పంగ దీని
నడవులఁగందమూలాహార నియతి
నెడపక మునులమై యిహవృత్తి మఱచు
తుమేడ?యిది దాఁచుతఱియేడ?మఱియుఁ
దపమునకిది చూడఁదగు విఘ్నకారి
యిది సీత ధరియింప నిప్పుడే పనుపు
కదిసి మా సంతోషకరము గైకొనుము
అన విని రఘురాముఁడవనిజఁజూచి
మనమున సంతోషమహిమతో ననుప
ననలసమానమై యట తన్నుఁబోలి
యనయంబుఁబ్రియమందుననసూయఁ
గాంచి
యడుగుల కెఱఁగిన ననసూయ ప్రీతిఁ
గడువేడ్కతోఁగ్రుచ్చి కౌఁగిటఁజేర్చి
యమ్మునిపత్నియు.....
.....
169-1
ఆ యాశ్రమంబులో నటయున్నమునుల

కాయతమతి రాముఁడభయంబులిచ్చి
వారి వీడ్కొనిపోవ వచ్చి సుతీక్ష్ణు
డా రాముఁగొనిపోయి యర్థిఁబూజించె
ననఘాత్ము చిత్రకూటాద్రికి.....
.....
169-22
వల్కలంబులు చించి వడి జపమాల
లల్కతోఁద్రెంచి పాయఁగఁబాఱవైచి
170-1
ఘనతపోధనులముగాన మా తపము
లెనయంగఁజెడిపోవు నిదిగాక వినుము
170-8
.....
.....జానకి చూచి
మనములో నెంతయు మఱి విచారించి
వినయంబుతోఁజేరి వెసనిట్లు పలికె
ననఘ! రాజ్యము.....
.....
170-19
అని సీత పల్కి యతులవాక్యములు
విని రామచంద్రుండు వెసనిట్లనియె
జానకి! విను, దీనజనుల రక్షింపఁ
గా నైనయట్టి యీ క్షత్రధర్మంబు
తిరముగా నేను క్షత్రియుఁడనై యుండి
వెరవేది మఱి దీని విడువంగఁదగునె?
కడుశాంతులై యెల్లకాంక్షలు విడిచి
యడవులఁగందమూలాదులు దినుచుఁ
బరమతపోనిష్ఠఁ బరగు నీ ఋషులఁ
గరుణతో రక్షించు ఖలుల మర్దింతుఁ
దరుణి! యుత్తమరాజధర్మైక పరులు
శరచాపములు.....
171-12
లయ్యతిచంద్రు నొయ్యనఁజేరి మిగులఁ
దియ్యనితేనె చిందెడి వాతెఱలను
దుమ్మెదచాలనఁదురుము(దొఱఁగు)కీల్జడలు
ఱొమ్మునిండారు మెఱుంగుగుబ్బలును
నడచిన బెళుకుచిన్నారి కౌనులును
వెడఁదలై నిడుదలై వెలయునేత్రములుఁ
గళలూరుచును బాలుగారు చెక్కిళ్లుఁ
దళుకువజ్రంబులఁదఱుము దంతములు
ముదురుచందురుఁగేరు ముద్దుమోములును
మదనుతూపుల గుట్టు మాన్చుచూపులును
అందంబులై తీర్చినట్టున్న బొమలు
గెందామరల నడఁకించు పాదములు
నరఁటికంబముల నొడ్డారించుతొడలు
కరికుంభముల గబ్బిగల పిఱుందులును
ఎపుడు బంగరురంగు నీను మేనులును
గపురంపుఁబలుకులు గ్రమ్ముపల్కులును
దనర ముందఱ నిల్వఁదపసి వీక్షించి
వనజాక్షులార! నన్వరియింపుఁడనిన
విని యొడఁబడకున్న వెస దోసమనుచు
మనమున వ(ద)లచి యమ్మగువ లొక్కటను
అతనికి భార్యలై.....
.....
171-13
.....

పనివడి యాడుచుఁబాడుచుండుదురు
యమరిన యీ ఘోష మా ఘోష మిదియ
రమణమైఁ బంచాప్సరంబనఁబరగు
ననిన విస్మయ మంది యా రామవిభుఁడు
ఘనభక్తి నమ్మందకర్ణికి మ్రొక్కి
173-22
నిచ్చినఁగైకొని.....
..... నా రాత్రి నిలిచి
ఘనభక్తి మఱునాఁడగస్త్యసంయమికి
వినయంబుతో మ్రొక్కి వీడ్కొని కదలి
యట పంచవటి కేఁగి.....(చూ.పు.174)
174-12
తన మది నందుండఁ దగ నిశ్చయించి
పనుపడ నిట్లని పలికె రాఘవుఁడు
177-18
వివర మెట్లన్నను విన్నవించెదము
అవిరళతపముచే నంబుజాప్తుండు
మెచ్చి పుత్తెంచిన మిహిరఖడ్గంబు
వచ్చి జంబునిచేత వర్తించెనేని
జగము లీరేడును సమయించు నతఁడు
తగ లక్ష్మణుఁడు దీని ధరియించుకతన
177-19
ఎవ్వరి పుత్త్రుండు? ఈ తపోధనుఁడు?
ఎవ్వరి పంపున నేపు దీపించి
మువ్వురు వేల్పుల మునుమిడి విడిచి
యివ్విధిఁ ద్రైలోక్యహితు భానుఁగూర్చి(గొల్చి)
యేటికిఁగాఁజేసె నీ యుగ్రతపము?
గాట మై నిలిచిన కర్మేతరునికి
నాఁటికి హితునిఁగా నలువేలవ్రాసె?
.....
182-9
తరుణితో నున్నయాతనిఁగోరి పొందు
కొఱయౌనె? నీ యట్టిగుణశీలురాలి
కిది విచారింపక యిందు రాఁదగదు
సుదతి! లేదతనికి జూడు మిందుండ
182-10
నా లక్ష్మణుఁడు దాని నల్లన నవ్వి
యేల యింతేనియు నెఱుఁగవు నీవు?
పనుపడి యాతనిబంటనై యేను
ననుదినంబును నుందు నతివ! వెన్నంటి
సీతకు దాసినై సేయుదు పనుల
ఖ్యాతి కెక్కినయట్టి ఘనునిసోదరివి
గాన నీ వాతనిఁగవయఁబొమ్మనిన
మానక రాముండు మగుడఁబొమ్మనిన
విరసవర్తనలచే.....
.....
197-21
యటుగాక ధాత్రిపై నఖిలరత్నముల
పటుతేజములఁబేర్మిఁబరిభవించుటయు
రత్నంబు(ముల్)జానకి రత్నంబునలఁప
యత్నంబు(లీ)త్రోవ?మృగమైవచ్చినదియొ
యనఁజిత్రవర్ణంబు.....
200-21
నా యెలుంగున నార్తనాదంబు చేసె
నే యేడ నేమైరొ? యెట్లున్నవారొ?

208-19
యరుదైన కడిమిమై నంత రావణుఁడు
(ప?)సరగ నుపాయత సాధింపఁదలఁచి
యో జటాయువ! నీవు నుత్తమాత్ముఁడవు
నోజమై నా యంబు లొగి నిద్దఱమును
జెప్పక యుద్ధంబు చేర(య)ఁబొమ్మనిన
నప్పుడు విహగేంద్రుఁడసురేంద్రుఁజూచి
యాయంబు రెక్కలయాసందె నాకు
నీ యాయ మెక్కడ నిర్జరవైరి?
యనవుడుఁబాద మా యమ్ము నాకనిన
నొనరంగ ఖగపతి యుగ్రవేగమునఁ
దరమి వ్రేలొడియంగఁ దప్పించి యసుర
కరముగ్రగతి మించి.....
.....
208-19
యరుదైనకడిమిమై నంత రావణుఁడు
వరఖడ్గ మంకించి వడిఁబాఱుతెంచి
యలసి రోఁజుచు నున్న యా గృధ్రరాజు
వలరెక్క తెగవ్రేయ వసుధపైఁబడియె
నప్పుడు బ్రహ్మాదు.....
.....
209-1
అవనిజ నెత్తుక యదలించుకొనుచు
జవమునఁబటుసత్త్వశాలియై యెగసె
209-8
యట ఋశ్యమూకాద్రియందు వానరులఁ
బటుసత్త్వులేవురఁ బరికించి కాంచి
వారి మధ్యంబున.....
.....
217-9
విఱిగినవిల్లును విరిసి నల్గడల
నఱిముఱిఁబడియున్న యస్త్రజాలములు
గని లక్ష్మణుఁడు చెప్పఁగదిసి రాఘవుఁడు
గనుఁగొని మదిలోనఁగడు జోద్యమంది
తెరువు వెండియును శోధించుచుఁగూడి
యరుగుచో.....
223-13
కలయఁగనుంగొని కడుఁజోద్యమంది
విలసిల్లు నొక మావివృక్షంబునీడ
నలసట దీరంగ నపుడు లక్ష్మణుఁడు
సలలిత శైత్యోపచారముల్ సేయ
నీక్షించి రఘురాముఁడేపు దీపించి
వృక్షంబుఁబరికించి వేడ్క నిట్లనియె.
వనవాస మిటు తుద వచ్చినమొదలు
ఘనమైన యద్రులు ఘనపుణ్యనదులుఁ
దరమిడి కంటిమి ధారుణి నిట్టి
తరువెందుఁగాన మీ తరువుకు సవతు
సురపతి మొదలగు సురలెల్లఁగూడి
కరమర్థిఁ దరువును గావించిరొక్కొ?
యజుఁడె యీ తరువున కాయువుఁబోసి
నిజముగా నిక్కడ నిలిపినాఁడొక్కొ?
రవిసుతు తపమున రాగిల్లి బ్రహ్మ
భువిని నీ తరువును బుట్టించినాఁడొ?
సేవించి యమృతంబు చేకొని సురలు
భావించి రవిసుతుపక్షంబు గలిగి
యరయంగ మేలైన యమృతంబువోసి

పురణింపఁదరువుగాఁబుట్టించినారొ?
యినునితో నిష్టంబు లింపొందఁజేయఁ
జను ధర్మమున నుండి శాఖలున్నతము
లష్టదిక్కులకును ననువందఁబాఱి
యిష్టఫలంబుల నీఁ గోరినట్లు
పఱచుశాఖలరుచి ప్రభనొప్పు మీఱి
తెఱచి పర్ణంబులు తేజంబు లొప్ప
రవిదృష్టి చొరనీదు రాత్రులఁబేర్మి
దవిలి యా శశిదీప్తి దనుఁ గాన నీదు
ఫలము లా యమృతపుఫలములకంటెఁ
గల శతగుణములఁగడు నొప్పుదానిఁ
దరురాజవట్ట మీ ధాత్రిపై వేడ్కఁ
గరమర్థి దివిజులు గట్టిరో ప్రీతి?
నని తమ్మునికిఁజెప్పనౌఁగాక యనుచు
వినయోక్తి నా రామవిభుచిత్తమెఱిఁగి
యా లోన సౌమిత్రి యన్నకు భక్తి
శాలియై మృదుపర్ణశయ్య గావింప
సముచితస్థితి మృదుశయ్య రాఘవుఁడు
విమల చిత్తంబున వేడ్క శయింప
సౌమిత్రి రఘురామచరణంబు లొత్త
శ్రీమీఱ నిద్దఱుఁ జెలఁగుచు నుండ
ననఘుని రఘురాము నట లక్ష్మణుండు
గని వెండి యెలుఁగెత్తి గ్రక్కునఁబలికెఁ
గైకొందు చెలినని కలయంగ రొప్పి
చేకొని చిఱుత రాచేరువఁబట్టి
యెల్లెడ శుభములె యెసగు నీకనుచు
బల్లి దీప్తంబుగాఁబలికెఁబో చెవికి
భానునిపైఁబక్షి పరుసుననెలుఁగు
మానుగాఁగూర్చెద మహిపుత్రి! నీకు
ననియు నించుకచేరి యంతయు రొప్పఁ
.....
(ఈ పై రచనలో "అష్టదిక్కులకును
ననువంద బాఱి" అను పాదమునావల
నీ తరువాతి తీరు రచనాంతరము గలదు.)
(.....
యిష్టమౌ ఫలముల నిచ్చెదఁగొనుఁడు
అనుచుఁ జూపినయట్టి హస్తంబు లనఁగ
మనమారఁ బరపుఁగొమ్మలచేత నొప్పి
రవిదీప్తి దూఱదు రాత్రిని బేర్మి
దవిలి యా శశిదీప్తి తనుఁగాననీదు
ఫలము లా యమృతంపు ఫలములకంటె
గల శతగుణములఁగడు నొప్పుమీఱి
గరిమ సుధాపూర్ణకలశంబు లనఁగ
భరిత రసస్వాదుఫలములు గలిగి
చల్లనై వరసౌఖ్య చయములకెల్ల
నెల్లయై యున్నది యీ భూరుహంబు
కనుఁగొన గన్నులకరవు దీరెడిని
అని వినుతింపుచు ననుజన్ముఁజూచి
యెనయంగఁగొంతసేపిటు విశ్రమింత
మనిన సౌమిత్రి యా యన్నకు భక్తి
సమకొని మృదుపర్ణశయ్య గావించి
సముచితస్థితితోడ శయనించి రామ
భూమీశుఁడతిముదంబున నుండుతఱిని
సౌమిత్రి రఘురాముచరణంబు లొత్త
ననఘుండు రఘురాముఁడట యున్నయెడను
గనిబెట్టు ఎల్గెత్తి గబ్బుల్గు పలికెఁ

గైకొ మ్మ దేనని కలయంగ రొప్పి
చేకొని చి(బి)రుత వాచేరువఁబెట్టె
నెల్లెడ సుఖముల నిత్తు మీ కనుచు
బల్లి దీప్తంబుగాఁబలికెఁబో చెవికి
భానుపై వామాక్షిపరుసున నెలుఁగు
లాని యించుక చేరి యంతయు రొప్పఁ)
దన యాత్మఁగడు మెచ్చి తమ్మునిఁజూచి
యినవంశవల్లభుండిట్లని పలికె
వనచరాధీశుండు వడి నేఁగుదెంచి
ఘనభక్తి మనలను గలయంగఁగలఁడు
(గలయు నిచ్చటను)
చనుదుము లంకకు సరగున మనముఁ
.....
గూలు రావణుఁడాజిఁ గూలిన యంత
(గూడును సీత)
నేలుదు సీతను(లోకంబు)నెలమి పెంపొంద
వాలిని వధియించి వగలెల్ల మాన్పి
పాలించి సుగ్రీవు బరగఁగైకొందు
నని రామసౌమిత్రు లధికసంతోష
మునుబొంది సుఖగోష్ఠి ముదమొప్పనుండి
రనియాంధ్రభాష భాషాధీశనిభుఁడు
.....

నారూఢి నార్హేయమై.....
.....

కిష్కింధాకాండము

229-19

అత్తఱి హనుమంతుఁడతిశౌర్యవంతుఁ
డుత్తమగుణశీలుఁ డురుబాహుబలుఁడు
ఖరకరతేజుండు కమనీయమూర్తి
తరుచరులకు రక్ష ధర్మార్థమోక్ష
యతులకు గురుభక్తి యభినవయుక్తి
శ్రుతకీర్తి యంజనాసుతుఁడు దా వేడ్క
నిజ్జగద్ద్రోహుల నెల్లను బాప
సజ్జనులకు ముక్తిసాధన చూప
నమరలోకమునకు నా వాలిఁబనుప
రమణమై సుగ్రీవురాజ్యంబు నిలుప
వావిరి సురలను వరభక్తిఁబ్రోవ
రావణుజయలక్ష్మి రామున కొసగ
నవనిజ ఘనశోక మంతయు మాన్ప
రవిసూనుమనసెల్ల రాణింపఁజేయ
వచ్చెనో యనఁగ నవ్వనచరేశ్వరుఁడు
నచ్చుగా నా గిరి నల్లన డిగ్గి
వటువేషధారియై వాయునందనుఁడు
అటు పంపకడకుఁ దానర్థితోఁబోయి
యనుపమంబగు శూన్యహస్తంబుతోడఁ
జని మహాత్ములఁగానఁ జన దటుగాన
నలరామునకు నీ యనర్హమైనట్టి
ఫలమొక్కటపుడు చేపట్టి వేడుకను
అరుదెంచు ననిలజు నపుడు తాఁజూచి
ధరణీశుఁ డిట్లనెఁ దమ్మునితోడఁ
గనకపు వన్నెయు గరమొప్పుముంజి
ఘనరత్నకుండలకలితకర్ణములు
నురుతరహారంబు లొంటి జన్నిదము
కరమొప్పు గోచియుఁగరకంకణములు
నుపమింప నరుదైన యొప్పుల నొప్పు

గపిరూపు మనుజుఁడు గైకొనెనొక్కొ?
ఈ రూపురేఖయు నిలఁగోరి రుద్రుఁ
డారూఢిగా నితఁడై పుట్టినాఁడొ?
కాక యీ వసుధపైఁ గపిమాత్రమునకుఁ
బ్రాకటంబుగ శుభప్రభ యేల కలుగు?
నని యిట్లు కొనియాడు నవనీశుఁజూచి
తన మేను పులకించి తడయక యిచ్చి
యురుమతి సీతశిరోరత్న మెలమి
గుఱుతుగాఁదెచ్చి గ్రక్కున నిత్తు నన్న
కరణి నా ఫలము రాఘవమహీపతికి
గరిమతోఁ గానుకగా సమర్పించి
దీనశరణ్య! మీ దృష్టి నన్ సోక
నైనవి నా భూషణావళు లింక
నేను గృతార్థుండ నేను ధన్యుండ
నేను మీ భృత్యుండ నెలమితోడుతను
(పై రచనలో"బ్రాకటంబుగ శుభప్రభ...'
అను ద్విపద పాదము తరువాయి
నీ క్రింది తీరు రచనాంతరముకలదు.)
నని రామసౌమిత్రు లన్యోన్యమతుల
ననునయింపుచునున్న నంత వాయుజుఁడు
కొండంతభక్తితోఁగోరి రామునకు
దండప్రణామంబు దగ నాచరించి
రమణ సీతాశిరోత్నంబుఁదెచ్చి
యమర రామునిచేతి కందిచ్చినట్లు
మఱువక తన చేతి మాకందఫలము
కరము రామున కెంతొ కై కాను కిచ్చి
ముకుళితహస్తుఁడై ముందఱ నున్న
నకలంకుఁడై రాముఁడతని కిట్లనియె
వనచర! యెందుండి వచ్చితి వీవు?
నినుఁజూడఁగా మాకు నిఖిలకార్యములు
చేకూరు నీవచ్చు చిహ్నంబులందు
నేకాంగవీరుండ వేమి కావలసి
వచ్చితి? పనియేమి? వాక్రువ్వు మనిన(న్న)
నిచ్చెద నీ కోర్కి యిహపరోన్నతులు
నవయవలక్షణం బాయుష్యమతులు
ప్రవిమల సుజ్ఞానభావభావములు
గురుభక్తిహితమును గోప్యంబుఁబెంపుఁ
బరహితాచారంబుఁబ్రజ్ఞయు లావు
దేవేంద్రమణికాంతి దివ్యదేహంబు
భావింప సరిగారు ప్లవగపుంగవులు
భూషించు నీ మేని భూషణావళులు
శేషాహికైనఁ జర్చింపంగ రావు
నీ తల్లి యెవ్వరు? నీ తండ్రి యెవరు?
నీ తాత యెవ్వఁడు? నీ దాత యెవఁడు?
నీ నామ మెయ్యది? నీ జన్మ మెద్ది?
భూనుతంబగు నీదు పుట్టు వేలాగు?
చెప్పుమా యన విని చేతులు మొగిచి
చెప్పఁదొడంగెను శ్రీరాఘవునికిఁ
బుంజికస్థలమునఁబోయి మా తల్లి
యంజనీదేవి కరాంజలి పట్టి
వాయుదేవునిఁగూర్చి వరపుత్త్రుఁగోరి
పాయక వేయేండ్లు పదిలమైయుండ
శివుఁడును బార్వతి సితగిరినుండి
భువిమీఁదఁదమ యిచ్చఁబోవఁగాఁదలఁచి
నందికేశ్వరుని నానందించి యెక్కి
విందార నాకాశవీథిఁబోవుచును

విద్యోపదేశంబు విలసిల్లుచున్న
యుద్యానమటుగాంచి యువిద యిట్లనియె
జూచితే దేవ! యీ చోద్యంబు తెఱఁగు
పూచిన సహకారభూజంబుక్రింద
మాకందఫలములు మా కందుననుచు
మాకంద శాఖల మాటున నుండి
మగలు నయ్యాంద్రును మానంబు విడిచి
పగలును రతిసేయఁబాటి(ఁడి) యే?
యనుడు
మర్కటులకుఁజెల్లు మహితకృత్యములు
తర్కింప నేలనఁ దలవాంచి గౌరి
క్రీగంట వీక్షించుక్రియ శివుండెఱిఁగి
యా గౌరికోర్కి దా నంతయుఁదీర్పఁ
దర్కింపఁగా నంత దర్పకుండేచె
మర్కటరూపులై మహిషియుఁదాను
నపరిమితానందుఁడై సదాశివుఁడు
నుపరతిఁదలఁచి యా యువిద నీక్షించి
పార్వతిఁజెంత కేర్పడఁ జేరఁబిలిచి
యోర్వని సిగ్గుతో నువిదతోఁగవియ
రేతంబు దిగజారి రివ్వురివ్వనుచు
భూతలంబున కేఁగ భూరిమార్గమున
ఝుణఝుణహుంకారశబ్దంబుతోడ
గణనాపథముఁదప్పు కాలచక్రంబు
కరణి నేతేరఁగాఁగని సంభ్రమించి
కరువలి తన రెండుకరముల దాని
ధరియించుకొని వచ్చి తరుణీలలామఁ
గరుణించి డగ్గఱ గదిసి యందున్న
యంజనీదేవి కరాంజలియందు
సంజీవి యిడుక్రియఁజయ్యన నిడిన
నదిపుచ్చి దిగమ్రింగె నంజనీదేవి
పదివేలయేఁడు లా పద్మాయతాక్షి
గర్భంబు మోయ నక్కాంతాలలామ
యర్భకు ననుఁగాంచె నంతనే యినుఁడు
నుదయించుతేజంబు నుగ్రత చూచి
పదిలమై ఫలబుద్ధిఁ బక్షియుఁబోలె
లక్షయోజనములు లఘులీల నెగసి
భక్షింపఁబట్టినఁ బర్జన్యుఁడలిగి
తన చేతి వజ్రాయుధంబున వైవ
ననఘాత్మ! యేను బూర్వాద్రిపైఁబడితి
హనువు భగ్నంబైన యా నిమిత్తమున
హనుమంతుఁడనుపేర నమరినవాఁడ
మా తండ్రి తనదు సామర్థ్యంబు చూప
భూతలంబున గల భూరిజంతువుల
దేహంబులందు సందేహంబు సేయ
నూహించె దేవత లొప్పమి వుట్టి
కాదని తమలోనఁ గార్యమూహించి
యాదిదేవుఁడు మొదలందఱుఁబోయి
వాయుదేవునిఁగాంచి వలనొప్ప ననిరి
పాయక నీ పట్టి పరవశుండైన
క్రమ్మర రక్షింపఁగా వచ్చినారు
నెమ్మి నీ పుత్రుని నీవు గైకొనుమ
యని దేవతలుగూడి యర్థి నా కడకుఁ
జని చూచినంతనే సప్రాణి నైతి
సరసిజాసనుఁడును శాంభవీపతియు
హరియు దేవతలు నిట్లనిరి నామీఁది
కృపతోడ మా తండ్రిక్రేవ నీక్షించి
యుపకారశీలియై యుర్విఁ బెంపొందు

వాయుదేవుఁడు తన వరపుత్రుమీఁదఁ
బాయనికృపతోడ భక్తి నున్నాఁడు
వరమేమి యడిగిన వాంఛ దీరంగ
వరమిత్తు మనవుడు వాయువు పలికెఁ
బాయక యా పట్టపగలును రేలు
నాయుధమరణంబు నగ్నిభయంబు
ధీయుక్తి క్షుత్తును దృష్ణయు జరయు
.....
లేకుండ వరమిది లెస్స నా కోర్కి
సాకల్యమతిని బ్రసాదింపుఁడనుడు
శూలి యప్పుడు దన శూలాయుధమున
వ్రాలిపోవకయుండ వరమిచ్చె నంతఁ
జక్రి యప్పుడు తన చక్రాయుధమున
వక్రమై పోకుండ వరమిచ్చె నంత
బ్రహ్మ దా వరమిచ్చె.....
.....
..... యమదండ నిహతి
భ్రమనొంది చెడకుండ బహువిధంబులను
నైరృతి వరమిచ్చె నాగపాశములు
నారూఢి బంధించి యనిఁద్రోయకుండ
వరుణుండు కరుణించి వరమిచ్చెనంత
వరదచేఁబోకుండ వరరాజ మొకటి
వాయుదేవుండిచ్చె వరరాజ మొకటి
యాయురారోగ్యుఁడై యవనిపై నుండ
ధనపతి వరమిచ్చెఁ దన భూషణంబు
లనయంబు ధరియించి యవనిపైనుండ
నెలమి నీశానుండు నీశ్వరశక్తి
వలనఁజావక యుండ వరమిచ్చెనంత
మునుమిడి వేడ్కతో మును విశ్వకర్మ
తన చేత నిర్మింపఁదగు నాయుధముల
మరణంబు లేకుండ మది వరంబిచ్చె
వెరవొప్ప దయచేసి వెండియు నిచ్చెఁ
గామరూపంబును గమనవేగంబు
యామినీచారంబు నత్యంతఫలము
బ్రహ్మచర్యంబును బ్రహ్మపట్టంబు
బ్రహ్మను వేఁడిన బ్రహ్మ వీక్షించి
ఘనముగా ననిలజ! కమలబాంధవుని
యనుమతితోఁగూడ నఖిలశాస్త్రములు
గను మని దీవించెఁగరువలి వేడ్క
.....
నకలంక గతితోడ నంతట నుండి
సకలజీవులవెంటఁ జరియింపఁదొడఁగె
ననుచు మా తల్లి నా కానతి యిచ్చె
వినుపించితిని మీకు వెండియు వినుఁడు
ఎలమి మా తల్లికి నే నుద్భవించి
వలనొప్ప నొకకొన్ని వర్షముల్ సనఁగ
నొక కారణంబున నొక బ్రహ్మఁగూర్చి
ప్రకటించి యేను దపంబు సేయంగఁ
బరికించి సరసిజభవుఁడు నా కర్థి
వరమిచ్చు నవ్వేళ వసుధపై నింక
గతిమోక్షకామ్యార్థకారణంబులకుఁ
బతి యెవ్వఁడతని నేఁ బ్రార్థించి కొలుతు
నతఁడెవ్వఁడన విని యబ్జసంభవుఁడు
.....
తన దివ్యదృష్టిచేఁ దప్పక చూచి
మునుకొని నీ మేని భూషణావళులు

నినుఁగాంచినప్పుడెన్నిక మీఱుదృష్టి
తనరారఁగన్న యాతఁడె ధాత్రి నీదు
దాతయు నీ కిష్టదైవంబు ననఁగ
నాతతప్రౌఢిన యతఁడెవ్వఁడనిన
నతఁడు లోకారాధ్యుఁడైన విష్ణుండు
గతి యిచ్చుఁబొమ్మని కరుణించి యరిగె
నది యాదిగా బ్రహ్మయానతిఁజేసి
(?) విదితమై చరియింతు నెల్లలోకముల
భూపాలతిలక! నా భూషణావళులు
దీపించి కానరు దివిజు లాదిగను
దీకొని నీ కృపాదృష్టి నామీఁదఁ
బైకొని పఱతెంచె బ్రదికితి నేను
నేను గృతార్థుండ! నేను ధన్యుండ!
నేను నీ భృత్యుండ! నెలమి దీపింప
నావాసమున నున్నయట్టి నా యిష్ట
దైవంబ! నీ వని తత్ప్రకారమున
(గొన) కొని కొనియాడి కోర్కి దీపింప
నెనయు సంతోషాబ్ధి నెంతయుఁదేలి
యానందబాష్పంబు లందంద రాలఁ
బూనికఁదనమేను పులకించి మించి
తరమిడి సాష్టాంగదండంబువెట్టి
కరములు ముకుళించి కడుఁబ్రీతిఁబలికె
నవని నింద్రో.....
.....

231-9

వినయంబుతో రామవిభునకు మ్రొక్కి
చనె హనుమంతుండు సంతోషమదర
నక్కడ సుగ్రీవుఁ డాప్తులుఁదాను
నిక్కమింతయుఁగాననేరక వగలఁ
బెదవులు దడపుచుఁ బెంపెల్లఁదూలి
వదనంబు వాడించి వాలంబు గ్రుచ్చి
దిక్కు లాలింపుచు దిశలు వీక్షించి
మక్కువ దక్కిన మదకరిభంగిఁ
బడియున్న సుగ్రీవుఁబావని గాంచి
యడరెడు భక్తితో నప్పుడిట్లనియె
వినుము, సుగ్రీవ! నీ వెఱపెల్ల మానె
నినవంశవల్లభుఁడిచటి కేతెంచె
మూఢవివేకంబు మూర్ఖుకుఁదెలివి
గాఢదుర్మతికిని ఘన సుబుద్ధియును
బిరికికి బీరంబుఁబేదకుఁగలిమి
వరపునవర్షంబు వగపున ధృతియుఁ
గబ్బక్కిని చూపకారికి జయము
శవముకు జీవంబు శరునకుఁదపము
మూఁగకు వాగ్ధార ముదిమికి వయసు
తోఁగూడఁగామ్యముల్ దొరకొన్నయట్లు
రమణీయమూర్తులు.....
.....

231-15

సురపతి మొదలుగా సురలెల్లఁగూడి
యెఱుఁగలే రాత్మల నినకులోత్తముని
మునులు తపంబులు మునుముట్టఁజేసి
యనఘ! యా పరమాత్ము నటు గానలేరు
అట్టి యా దేవుండు నవనిపై వేడ్కఁ
బుట్టెను దశరథుపుణ్యఫలమున
ధరణిపై శస్త్రకోదండవిద్యలకు
నరుదైన గురువుల కట మహాగురువు

ఆ మహాత్ముఁడు దండ్రియానతి...
.....
234-7
కడఁగి మందరగిరి కవ్వంబు సేసి
తడయక వాసుకిఁదరిత్రాడు సేసి
వాలియు నేనును వడి నొక్కవంక
వాలితి మొక వంక వాలినవారు
సుర గరుడోరగాసుర సిద్ధ సాధ్య
వరులందఱును క్షీరవారిధిఁదరువఁ
గరళంబు పుట్టి లోకములెల్లఁగాల్ప
హరుఁడదియును మ్రింగ నద్భుతంబనఁగ
నలరంగ జ్యేష్ఠయు నం దుదయింపఁ
గలిరాజు దానిని గైకొనెఁబ్రీతి
ప్రస్తుతికెక్కుచు బహుళంబులైన
వస్తుచయంబు లవ్వారిధిఁబుట్టెఁ
దమ తమ కోర్కెకుఁ దగినవస్తువులు
నమరంగఁగైకొని రందఱుఁబ్రీతి
నలిఁబుట్టె నైరావణము మేషమహిష
ములు మకర కరేణువులు హయవృషము
లవి జనియింప నింద్రాదిదిక్పతులు
వివిధయానములుగా వేడ్కఁగైకొనిరి
(వారుణి యుదయింప వారుణి నపుడు
శూరాగ్రగణ్యశేషుండు గైకొనియెఁ
బోరి(పూని) నిద్రాదేవి పొరి జనియింప
.....
వైనతేయుఁడు దాని వరుసఁగైకొనియె
.....
నలరఁగ జ్యేష్ఠయు నం దుదయింపఁ
గవిరాజు దానిఁదాఁగైకొనె నంత)
మహనీయసౌభాగ్యమహిమలు దనకు
సహజంబులై లక్ష్మి జనియింపఁజూచి
యా మహాదేవి నారాయణుండపుడు
గామించి తన దేవిఁగాఁగఁ గైకొనియెఁ
(గమలనాభుఁడు పద్మఁగైకొన్నపిదప
నమర ధన్వంతరి యమరధేనువును
జింతామణియు నొప్పు చెడని పెన్నిధులు
సంతానతరువు లుచ్చైశ్రవాఖ్యంబు)
చందురుఁడును దేవసతు లుదయింప
నందఱిలోఁదార యను నాతి మాకు
దేవతలిచ్చిన దివిఱి గైకొంటి
మా విధంబున మఱి యందఱుఁదరువ
జనియించె నమృతంబు సకలదేవతలు
ననురాగమునఁ బొంది యా సుధారసము
కామధేనువు కల్పకము లాదిగాఁగ
సోమునిఁగొని తమచోటికిఁజనుచు
నమరులు మమ్మంప నర్థితో వచ్చి
కమనీయపదమునఁగాంతతోఁగూడి
కలసియుంటిమి కొంతకాలంబు దనుక
నలరుసుషేణుని యనుఁగుఁగూఁతురును
జెలువొప్పఁబెండ్లియై చెలఁగు వేడుకల
వలనొప్పు రుమఁగూడి వర్తించుచుండ
మా తండ్రి తరువాత.....
.....
234-16
యధిక గర్వోద్ధతుండగు నట్టి వాని
వధియించి వత్తు నే వచ్చునందాఁక

నిచ్చట నేమఱ కీవు వేఱొకఁడు
చొచ్చి రాకుండ నిచ్చోనుండు మనుచు
గుహవాత.....
.....
236-9
యురువడి నెగసి బిట్టురముఁదన్నుటయు
మరలని కోపంబు మది నిల్పి యపుడు
గండశైలముఁబుచ్చి కపిరాజు వైచె
మెండొడ్డి దైత్యుఁడు మీఁదికి నెగయ
నరిఁగ్రమ్ముకొని వాలి యదరంటవ్రేయ
దరిమి వక్షస్థలి దనుజుండు గ్రుమ్మెఁ
బటుసత్త్వమునఁచేర్చి బలిముఖనాథుఁ
డట సాలతరువున నడిచిన వాఁడు
పదములఁదన్న నప్పాకశాసనియు
వదలని ముష్టిని వక్త్రంబు వొడిచె
రక్కసుఁడొడువ.....
.....
237-11
సరవిగ నొక శిలాసర్పంబునందు
ధరణిపై జనియించెఁదాళంబు లేదు
ధరణీశ!.....
.....
237-20
విలు గుణధ్వని సేసి విపులసత్త్వమున
కలితమౌ తత్పన్నగము తోఁక త్రొక్కి
వెరవును లావును విహితవిక్రమముఁ
బరగఁబ్రత్యాలీఢ పాదుఁడై నిలిచి
నంత రాముని చరణాంబుజమహిమ
నెంతయు జీవసమేతమై యపుడు
రూపింప ఘనశిలారూపంబు మాని
కోపించి యమ్మహాక్రూరసర్పంబు
ధరణిభారంబు నెంతయు సహింపకను
వెరవొప్పఁ బాతాళవివరంబు వెడలి
యరవిందభవునకు నాదిశేషుండు
మొరపెట్టుకోఁబోవు పోల్కి భావింప
మురమురమని కడుమ్రోసి యుగ్రముగ
నురువడి నెగయ నత్యుగ్రత నంత
నశనిసంకాశమై.....
.....నృపుఁడు
నఱిముఱి నడకతో నమ్మహాసర్ప
శిరముతోఁగూడ విచిత్రంబుగాఁగ
ముంచి.....
.....తెగనేయుటయును
నా యహిశ్రేష్ఠంబు నమరియై యమరి
యాయతంబగు విమానాంతరంబునను
మెఱుఁగుకైవడి నిల్చి మిహిరవంశజునిఁ
బరువడి నిట్లని ప్రార్థించి పలికెఁ
బరహితచారిత్ర! భాస్కరవంశ!
శరనిధి పూర్ణిమా! సంపూర్ణచంద్ర!
నీ పాదరజముచే నెమ్మి నహల్య
పాపంబు లెడఁబాసి పరగదే తొల్లి
యటువలె నిపుడు నీ యడుగులు సోఁకఁ
బటుబుద్ధి నా పూర్వపదమందఁగంటి
నమరలోకమునకు నరిగెద నింకఁ
గ్రమమొప్ప ననుడు రాఘవుఁడరుదంది
మును భుజగంబవై ముదిత! నీ విప్పు

డనిమిషాంగన వౌట యది యేమితెఱఁగు?
వినిపింపు మనుడు నవ్వెలఁది శ్రీరాముఁ
గనుఁగొని తన పూర్వకథ చెప్పఁదొడఁగె
గంధర్వ కిన్నర కాంతలలోన
బంధురతర శుభప్రభ నొప్పుదాన
వినుము శ్రీరఘురామ! విన్నవించెదను
అనిమిషపురిఁ గల్గునతివలలోన
వినుత యౌవనకళావిభ్రమగతుల
.....
(?)దింపని కరుణావతియను పేరఁ
బెంపొందియుందును బ్రియము రెట్టింపఁ
దొలుతటియుగమున దుర్వాసమౌని
బలుతపంబొనరింపఁబాకశాసనుఁడు
పనివడి యతనితపంబు విఘ్నంబు
వనజాక్షి! గావింపవలయు నీవనుచు
నను నర్థిఁబనుప నున్నతితోడ వచ్చి
ఘనవిలాసస్ఫూర్తిగా లాస్య మేను
గావింప మునిపతి గనుఁగొని కినిసి
భావింపఁగా శిలాప్రాయసర్పంబ
వై యుండు పొమ్ము! నీవనుచు శపింపఁ
బాయనిభీతిఁ బాల్పడి కేలుమోడ్చి
యో మునీశ్వరచంద్ర! యో దయాసాంద్ర!
యీ మహాశాపాగ్ను లే నెట్టు లార్తు?
ననుఁగరుణింపు మన్నను సంయమీంద్రుఁ
డనువార భావికార్యము చూచి పలికె
నలరు నా త్రేతాయుగాంతరంబునను
జలజాప్తకులమున జలజనాభుండు
జనియించి రాముఁడై చనుదెంచి యిటకు
మునుమిడి నీ శాపమోక్షంబు సేయు
నని చెప్పి తపమున కరిగె నమ్మౌని
ఘనశాపనిర్ముక్తి గలిగెఁగావునను
ననిమిషపురమున కరిగెద ననుచు
ననుపమప్రీతిమై నా దివ్యవనిత
చనియెఁగీర్తింపుచు స్వర్లోకమునకు
.....
నా రీతి శ్రీరాముఁడపుడేయు శరము
దారుణధ్వని మహాత్వరితంబుగాఁగ
నవనిపై.....
.....
239-25
బెదరకు వాలిఁజంపెద నిశ్చయింపు
మదిలోన ననుడును మార్తాండి యనియె
నేను నిన్ మది నమ్మి యింద్రజుఁదొడర
భూనాథ! యతఁడాజిఁబొరిముష్టిహతిని
జంపినపిమ్మట శక్రజు నీవు
చంపకుండిన నేమి చంపిన నేమి?
యనిన రాముఁడు మందహాసంబు చేసి
తనదు తేజము దిగంతములందు నిండఁ
గరవాల పాశ ముద్గర శంఖ చక్ర
శర హల కుంత ప్రశస్త కుఠార
పరిఘ గదా ఖేటపటుభిండిపాల
.....
ముసల కృపాణాగ్ని ముష్టి త్రిశూల
బిసరుహ డమరుక పృథువరాభయద
హస్తముల్ శుభ్రదేహముఁద్రినేత్రములు
బ్రస్తుత తరములై భాసిల్లుచుండ

ధరియింపఁగనుఁగొని తరణినందనుఁడు
కరమద్భుతముగ రాఘవుపదాబ్జములు
శిరము మోపఁగను నంచితభక్తి మ్రొక్కి
కరములు తన మస్తకంబునఁజేర్చి
శ్రీరామ! రఘురామ! సీతాభిరామ!
వారిజ బాంధవ వంశాబ్ధి చంద్ర!
యపరాధి నజ్ఞాని నతిపాపమతిని
గపటుండనగు నన్నుఁగాచి రక్షించు
మనిన నా ఘనరూపమట యుజ్జగించి
యినతనూభవుఁజూచి యిట్లని పలికె
ముదమున సుగ్రీవ! మొన వాలిఁదొడరఁ
గదలుము కిష్కింధకడకు నీవనుచు
243-8
పుణ్యాంతమై దివంబుననుండి కూలి
దైన్యమొందు యయాతిధరణిపు పగిది
243-21
(?)అనపరాధిని నన్యరణసమన్వి
తుని నన్నుఁజంపిన దురితంబులనక
ననిలోన నడుచు దుష్టాత్ముని నిన్ను
వెనుకొని యతితృణాన్వితకూపనిభుని
నిను ధార్మికుండన నేరమి గాదె?
యినకులవర్య! సుధీంద్రులకెల్ల
కుందేలు.....
.....
244-7
రావణాసురుఁబట్టి రయమున నాదు
కేవలమగుతోకఁగినిసి బంధించి
వావిరి నీ సప్తవార్ధులయందు
మోవఁగ రఘురామ! ముంచియుఁదెచ్చి
మించి యంగదునకు మిణుఁగురుఁబుర్వ
టంచుఁదొట్లని గట్టి యాడించినాఁడ
నిటువంటికార్యము లెన్నైనఁగలవు
పటుసత్త్వమును నేలపాలయ్యె నేఁడు
పెలుకుర.....
.....
253-10
.....
నని సీతఁబేర్కొని హా ధరాతనయ!
హా తమోనిభవేణి! హా కోమలాంగి!
హా తరళేక్షణ! హా మంజువాణి!
హా చక్రవక్షోజ! హా కుందరదన!
హా చంద్రబింబాస్య! హా ఘనజఘన!
దనుజవల్లభునిఁచేఁదగిలి నీ విపుడు
గొనకొన్న వగనిట్లు గుందుచున్నావు
చిలుకలకొలికి! నీ సేమ మెంతైనఁ
దెలియ దే మందు నే తెఱఁగున నోర్తుఁ?
బొలఁతి నీ కుచకుంభముల ప్రాపులేక
నెలకొన్న శోకాంబునిధి నీఁదు టెట్లు?
నెలఁత! నీ నగవు వెన్నెల దోపకున్న
బలువగ చీకటి పాయుట యెట్లు?
కలికి! కన్నులవిందుగా నిన్నుఁజూడఁ
గలుగునే నాకు నొకానొకనాఁడు?
వెలఁది నిన్బాసి యే విధినుందు ననుచు?
.....యట మూర్ఛవోవ
260-10
యిర వొప్పనట పోయి హేమాద్రి వెదకి

తరమిడి పారియాత్రంబున వెదకి
యలయక పోయి చంద్రాద్రి శోధించి
మెలఁతుక! నట పోయి మిహిరాద్రి నరసి
చరమాద్రి.....
.....
262-11
గనుఁగొని మారుతి కపులతో ననియె
గొనకొని చూడుఁడీ గుహలోననుండి
కమలార్ద్రపక్ష శీకరములతోడఁ
గమలరజస్సిక్తగాత్రంబు లమర
జలపక్షివిసరముల్ చనుదెంచె నిందుఁ
గలదుగాఁబోలును గమలాకరంబు
నందులకును మనమందఱ మేఁగి
క్రందుగా దప్పి దీరఁగ నీరు ద్రావి
వెస(వచ్చి) సీత నన్వేషింతమనుచు
మసలకందఱు వచ్చి మఱి గుహఁజొచ్చి
రతిఘోరతరమైన యమ్మహాబిలము
గతిగానలేక చీకటఁబడి కపులు
దండిమై నందంద తడవు లాడుచును
నొండొరుఁబట్టుక యోజనమరిగి
వనచరుల్ మనముల వనరుచు నెదుట
గనుఁగొని యయ్యంధకారంబు విరిసి
యరుదంది జగదద్భుతాకారమైన
పురమొక్క టచ్చోట పొడగాంచి రంతఁ
బసిఁడిగోపురములు.....
.....
265-14
వాలి చావఁగ నేల వసుధేశుపనికిఁ?
బోల సుగ్రీవుండు పొమ్మన నేల?
పనివచ్చి మన మిట్లు పడి చావనేల?
మొనసి యింతటికిని మూలమైనట్టి
కడుఁబాపజాతియౌ కైకేయి కతనఁ
బుడమినిఁగపికులంబును బక్షికులముఁ
బనుపడి యిట చావఁబాలయ్యె నకట!
యనియని శోకించి.....
269-12
.....
.....దేవునిఁగొలిచి
చనితి బాల్యమునాఁటి జవమేల గలుగు
నొనర వృద్ధను గాన నొకనాఁడు వినుఁడు
కైలాసగిరిచెంతఁ గడఁకతో ఋషులు
నోలి నందఱుయజ్ఞ మొగిఁజేయ నేను
నట పోయి కూర్చున్న నట బలిసుతుఁడు
చటులత (నొక) మహాశైలంబు వ్రేయ
నది వేగమున రాగ నతులసత్త్వమునఁ
గదిసి యే జానుభాగమున నడ్డముగ
బరువడితో నాఁగి భగ్నంబు సేయఁ
దరిఁగాలు విరిగి నాదలమును జవము
బలమఱె నేను దొంబదిగాని చాలఁ
బొలుపొంద నీ త్రోవఁబోయెడిపనికి
నలయుదు నేఁగుంటినై యున్నకతన
వలతిఁగానని.....
269-22
నని యిట్లు పలుకంగ నట యూరకున్న
ననిలనందనుఁజూచి యా జాంబవంతు
డరుదార వానరులందఱు వినఁగఁ
గరమర్థి మయు నంగదునితోడ ననియె

రామకార్య.....
.....

సుందరకాండము

278-5

రక్కసు లత్యంతరయమున సకల
దిక్కుల కడిమిమైఁదిరుగుచు నన్ను
నిక్కడ గనిన మహీపతిపనులు
చిక్కు నా కిట నింత చెల్లదు నిలువ
నేను దైత్యుఁడనైన నితరజనుండ
నైన, వారింత్రు దైత్యావళు లెఱిఁగి
కరమర్థి వారలు గనకుండ సిరుల
వరలు నే నీ పురవరము చొఱవలయు(?)

282-15

బహువిధ మధుపాన పరవశలగుచు
విహితంబు లెఱుఁగక వెడవెడచేష్ట
సేయుచు వీడినచీరలతోడఁ
బాయక నిద్రించుపడఁతులఁజూచి
కర్పూర కస్తూరికా గంధసార
దర్పిత సౌరభోదారవస్తువులు
పన్నీటితో కదంబము గూర్చినించి
యున్న తావులు తన్ను నుపచరింపఁగను
బొక్కస బండారములయిండ్లు వెదకి
యక్కజంబందుచు హనుమంతుఁడంత
గరుడోరగామర.....
.....

283-22

బనిపూని వచ్చితి బంటనై యేను
వనరాశి యవలీల వడి దాటివచ్చి
వినుతుల నొప్పెడి వీడొగిఁజొచ్చి
ఘనతటాకంబులఁగనకహర్మ్యములఁ
దనరారుచున్న యంతఃపురంబులను
గొనకొని నదులను గొందులఁజరులఁ
గొలఁకుల కెలఁకులఁ గుంజపుంజములఁ
జలువచప్పరముల సైకతస్థలుల
బిలముల వనములఁబెంపొందు గిరుల
సలలితమణిచంద్రశాలల దేవ
సదనంబులను దైత్యసమితిచే నొప్పు
పొదిగొన్న రచ్చల భూరుహంబులను
బానశాలలఁ గేళిభవనజాలముల
నూనినసజ్జల నుపవనంబులను
సొలవక నిలువక చొప్పు దప్పకను
కలయ నల్దిక్కులఁగడిమిమై వెదకి
సుర కిన్నరోరగాసుర సిద్ధ సాధ్య
గరుడకన్యకలను గనుఁగొంటిఁగాని
జనకనందన రామచంద్రునిదేవిఁ
గనుఁగొనలేనైతి.....

285-7

విసువక నివురుపర్విన నిప్పువోలె
మసిపాఁతఁగట్టిన మణియునుఁబోలె

285-11

నిఖిలసన్నుత పూత నిర్మలఖ్యాత
నఖిలగుణోపేతయైన యా సీత

286-12

సైరిభ భల్లూకశార్దూలసింహ
భేరుండ సంచార భీకరాటవుల
సతతంబు రామలక్ష్మణులు రక్షింప

నతులితగతి నొప్పు నక్కటా! నేఁడు
ఘనతరాంగారక గ్రహపీడ నొంది
వెనుబడి రోహిణివిధమున నలిగి
288-3
కలయ లోకములెల్ల గడియలోఁ బేర్చి
చలమున సాధించుసత్త్వంబునాది(మెఱసి)
యమరులదర్పంబు లందంద యణఁపఁ
దమ సత్త్వములు పోయి తమలావు లుడిగి
పుడమిలోఁదమసిరుల్ పోనాడి వచ్చి
యడపంబు వట్టుచు (యడబాల
తనమున) నగ్ని దా (నుండు)
జముఁడును సత్త్వంబు చాలించి వచ్చి
క్రమమొప్ప నా లంకఁగాఁచు నేమఱక
నైరృతి తనబల్మి నలిఁ దూలి వచ్చి
యారయ నగరికి నంగరక్షగను
నురవందఁగాచుక యుండు రేబవలు
వరుణుండు దనబల్మి వడి డాఁగురించి
కరము (గరగ) కావడి మోఁవగాఁగాచి
యుండు
.....
వాయువు దనలావు వసుధఁబోవిడిచి
పాయక కాల్యంపుఁబనులొప్పఁజేయుఁ
గనలేమి శంకరుకాల బొమ్మిడిన
ధనదుండు నా యింట ధనపాలుఁడయ్యె
నే ప్రొద్దు నీశానుఁడేతెంచి నగరు
గాపుండు నెప్పుడుఁగడు వేడ్కతోడ
సూర్యచంద్రులు తమశూరతమాని
యారయ నంగజా లనిశంబు నాకు
(జాలువార నిశంబుమాకు)
నా విరించియు విచారంబులు మాని
భావించి మా కిచ్చు మంత్రాక్షతములు
నిట్టి నా శౌర్యంబు లెఱుఁగక (వు)నీవు
రట్టడితనమున రాముఁబేర్కొనెదు?
ఎచ్చోట నే లావు? నే పౌరుషంబు?
లెచ్చోటఁజేసెనో యెఱుఁగంగఁజెపుమ?
సమరాన నమరులు సరిరా రటన్న
నమరంగ మనుజులు నతివ నాసరియె?
లంక మానవులకు.....
.....
288-15
జననాథుచే నీవు సచ్చుట నిజము
ఒనరంగఁబసిఁడిచే నొరయు నిత్తడియు
గనకాద్రితో నద్రి, ఘనునితో మూర్ఖు,
దిననాథుతో గృహదీపంబు పేర్మి,
శ్రీతరుతో వేము, సిరితోడ లేమి,
బూతంబుతో నక్క పురణించినట్లు
తన్నంటుకొనువారు తనయంతలనుచు
బిన్నబిడ్డలమాడ్కిఁ బ్రేలెద వీవు?
మేర యెఱుంగక మీఱి పల్కెదవు?
నా రఘురాముతో నలవియే నీవు?
ఒకలంక యేలుచు నుండుదు వీవు?
సకలలోకములకు స్వామి రాఘవుఁడు
అఖిలకంటకుఁడ వీవన్నిలోకముల
నఖిలలోకారాధ్యుఁ డా రాఘవుండు
నిర్మల గుణయశోనిధి రాఘవుండు
కర్మసంచార వికారివి నీవు
వేదంబులకునెల్ల వేల్పు రాఘవుఁడు

వేదవేద్యులఁజంపు వెఱ్ఱివి నీవు
గురుజనాశ్రితులకు గురుఁడు రాఘవుఁడు
దొరకొని యట గురుద్రోహివి నీవు
సర్వజీవులకెల్ల సముఁడు రాఘవుఁడు
సర్వజీవముల భక్షకుఁడవు నీవు
ఉన్నతోన్నతుఁడైన యుర్వీశ్వరునకు
నెన్నిసా(ఱు)రెలపెట్టు నెఱుగవు నీవు
ఇంద్రుఁడుఁజంద్రుండు నినుఁడుఁగాఁ
డతఁడు
నింద్రాదివంద్యుండు నినవంశజుండు
నిన్ను మర్దించియు నీ పేరు మాన్చి
నన్నుఁగొంపోయెడి నమ్ము మింతటికి
నాకు నీకును సాక్షి ననుఁదెచ్చు నపుడు
గైకొని యొకపక్షి కడఁగి యేతెంచి
నీ లావు శక్తియు నీ పరాక్రమము
నేలపాలుగఁజేసి నెఱి వ్రేసి నిలువఁ
గపటభాషలు వల్కి ఘనపక్షినాథుఁ
జపలత నణఁచిన చండివి గావె?
అనద రాజ్యవిహీనుఁ.....
.....
.....దొడరి భర్జించి
289-23
చంద్రహాసంబెత్తి జానకి నేయ
నింద్రారి గమనించునెడఁగేలుఁబట్టి
యమలమందోదరి యడ్డమై నిలిచి
కొమరొప్పఁబలికె నా కుమతియౌ విభుని
దండిమై నెదిరిన ధరణిపాలకుఁడె?
ఖండింప నీకు? నీ కాంత దైత్యేశ!
(ఎన్ని చెప్పిన విన వేమి సేయుదును?
నిన్ననఁబని యేమి నీ పురాకృతము)
మ్రుచ్చిలి పరసతి మునుఁదెచ్చుటొకటి
చెచ్చెఱ భువి నిందఁ జెందుట రెండు
తెగువతోడుతఁబట్టి తెచ్చినమొదలు
(సతియు)
పగఁగొని యుండు టేర్పఱుపఁగామూఁడు
నొనర దుర్బుద్ధి నా యువిదను గూడి
యనుభవించెద నను టారయ నాల్గు
కన నుత్తమ స్త్రీలఁ గడఁగి పల్మాఱు
వినరానిపల్కులు వెసఁబల్కు టేను
గామ మణఁపలేక కామిని జంపఁ
దా మది నెంచుట దనుజేశ!యాఱు
తగ వెంచనేర కెంతయుఁజేసి తుదిని
మగఁటిమి వోపుల(వుట)మఱియును
నేడు(?)
నేడు చేటులు నయ్యె నీ యింతివలన
నేడు గడవగరాదు (ని)నిజముగా నెన్నఁ
(బుద్ధినెంత)
బొరిఁబాతకంబులపుట్ట యీ మేను
దొఱఁగిన సద్గతి దొరుకునె నీకు?
బొలిసెనే నీ బుద్ధి? పొలిసెఁబొమ్మనుచుఁ
బలికి తొలగింపఁబతిచేతి వాలు
కడు సిగ్గువడి.....
.....
290-18
కటకటా! పాపపుఁగష్టదైవంబు
నిటు నన్నుఁజేసె నీ యిడుమలఁబడఁగ

నరయంగఁదొలుబాములందు నెవ్వరిని
గరుణ యెంతయు లేక గాసిపెట్టితినొ?
కాకున్న దుష్టరాక్షస వధూజనులు
చేకొని యిటులు భర్జింతురే నన్నుఁ?
దొడరిన దైవంబు దోషకారులకె
తొడఁగు నటంట యిందుఁ బ్రమాణమయ్యె
జగజంతలై నన్నుఁ జంపఁజూచెదరు
తగవొప్ప ధర్మంబు తల గాఁచునంద్రు
ధర్మ మే గొందిని డాఁగెనో నేఁడు?
కర్మపాశముల నిక్కడఁగట్టువడితి
నీ బెట్టిదపుగండ మే రీతిఁదొలఁగు?
నా బాములింక నెన్నఁడు మానుననుచు?
కన్నీరు దొరుగ.....
.....
291-8
.....
యా యుత్తమాంగన యా యశోకంబు
కొమ్మఁగేల నమర్చుకొని రామ!యనుచు
నమ్మానినీమణి హా! యని యేడ్వ
నంత నా త్రిజట.....
.....
292-5
బరివృతయగుచు నిర్భరదుఃఖములను
బరువడి నుండెదఁబరదేశములను
బడిబడి జగములోపల జనులాడు
సడికి లోనైతిని జరియింప కకట!
మాణిక్య భూషణ మహిత సత్కనక
శ్రేణులు ప్రియములు ప్రియహీనకేల?
ప్రాణేశ్వరునిఁబాసి బ్రదుకంగ నాదు
ప్రాణము లేటికి? బ్రదుకేటి కింక?
నక్కటా! దైవంబ.....
.....
292-11
కాకంబు శిక్షించెఁగపటవిరాధుఁ
బోకార్చె ఖరదైత్యు భూరిసైన్యముల
విపులబాహాబలవృత్తిమై నడిచెఁ
గపటసారంగంబు గదిసి పోనీక
అట్టి రాఘవుఁడు నన్నక్కటా! వెదక
కెట్టు లూరకయుండు నిదియేమొ వగల?
దెగెనొ? రావణుమాయఁదీరెనో? లేక
నెగులొందెనో? యతినిష్ఠరాటవులఁ
గ్రన్నన వెదకుచుఁగరము శోకించి
నన్నుఁగానకను సన్న్యస్తాస్త్రులగుచు
సౌమిత్రియును దాను జాలిమై.....
.....
292-20
కరమొప్ప శుకముచేఁగదలింపఁబడిన
పరిపక్వ దాడిమీ ఫలముచందమునఁ
గరిచేతఁగదలెడు కమలంబు పోల్కి
గురుకొని సతివామకుచమును నదరె
292-22
కలయఁదనువునఁపుల్కలు గాఁగ నెదురఁ
దొలఁగక రాముండు దోచినట్లయ్యె
295-23
నలినాక్షి!వినుము, నీ నాథునిరూపు
లలర లక్ష్మణు రూపులన్ని చెప్పెదను

బహుకృ(శ్రు)తుఁడు సమవిభక్తాంగుఁ
డలఘుఁ
డహితభీకరుఁడు దిగ్భావ్యుఁడు ఘనుఁడు
రహిమీఱ సర్వలోకారాధ్యవరుఁడు
విహితవిచారుండు, విశ్వంభరుండు,
ధీరాగ్రగణ్యుండు, దృఢసూనృతుండు,
శూరోత్తముండు, ద్విశుక్లుండు, నయుండు,
స్నిగ్ధవర్ణుఁడు, పంచసేనుఁడు, మఱి ద్రి
స్నిగ్ధరహితుఁడు, ద్రిస్థిరుఁడజేయుండు,
భయభంగరహితుండు, పరమధర్మార్థ
నియతవర్తనుఁడును, నిర్భరభాగ్య
ధనుఁడతిసితచతుర్దంష్ట్రుండు, ప్రాజ్ఞుఁ
డనసూయపరుఁడు, మహేష్వాసుఁడజుఁడు,
నురువైభవుండు, షడున్నతుండమిత
దురితదూరుండు, చతుర్ద్వంద్వుఁడతులుఁ
డసముఁడు, షోడశాక్షుఁడు, చతుర్వేది
యసమానసమతుల్యుఁడమలమానసుఁడు
ఋషివందితుఁడు, చతుఃకృష్ణుండు, పరుఁడు,
సుషమదంతుండు, విస్ఫురితాధరుండు,
కమనీయమూర్తి త్రికాలజ్ఞుఁడలఘుఁ
డమితుఁడగణ్యుఁడవ్యయుఁడు, ద్రితామ్రుఁ
డసదృశదృగ్బలుం డతివిచక్షణుఁడు,
బిసరుహాక్షుఁడు, దుందుభిస్వరస్వనుఁడు,
దశపద్మవంతుఁడు, తతమహాహనుఁడు,
దశవిశాలుఁడు, చతుర్దశసమద్వంద్వుఁ
డాజానుబాహుఁడుదంచితయశుఁడు
పూజనీయుఁడు, రామభూపాలతిలకుఁ
డని చెప్పి రఘురాము.....

.....
296-19

నాదు ప్రాణమున కెన్నఁడు నేను వగవ
నా దశరథసూనుఁడగు రాఘవుండు
మనసులో ననుఁబలుమాఱు చింతించి
మనసిజ శరభిన్నమానసుండగుచుఁ
గనని దుర్దశల నే గతి నున్నవాఁడొ?
యని పొగులుచు నాత్మ ననవరతంబు
వీనులవిందుగా వినఁగంటి రామ
భూనాథుకుశలంబు పొసఁగ నీ వలన
నొనరెడు మైతాప ముడిపితి వీవు
నినుఁబోలఁగలరె యీ నిఖిలోర్వియందు?
మనసులో నా మీఁది మైత్రి చింతించి
ననుజుండుఁదానును నప్పటప్పటికి
దయ నన్నుఁదలఁతురే?.....

.....
297-8

ఈ పనికిటు సంశయించితివేని?
భూపక్షి మృగరూపములఁబూని యెట్టి
రూపులనైనను రూఢి నిన్‌గొనుచు
భూపాలుపాలికిఁబోయెద వేగ
297-11

రిది రాచపాఁడి గాదిది కీర్తిగాదు
మది నింత తలఁపవు మారుతాత్మజుఁడ!
299-21

.....
కను విచ్చి రాక్షసకామిను లెఱిఁగి
బట్టబయల్గాఁగఁబడియున్న వనము

నెట్టనఁ గనుఁగొని నిష్ఠురవృత్తి
కనుఁగవలం దగ్నికణములు దొరుగ
జనకజముందఱ చనుదెంచి నిలిచి
బెట్టు గర్జింపుచు భీకరధ్వనులఁ
గట్టల్కఁ బల్కిరి కడిమి పాటించి
యెక్కడివానరుండిప్పు డిక్కడికి
మొక్కలంబుగ వచ్చి ముగుద! నీ యెదురఁ
బెక్కుమాటలు కొన్ని ప్రేలి వే నేఁగి
స్రుక్కక వనిఁబెర్కఁజొచ్చె నిర్భీతి
నెఱిఁగింపు మిట వాని నెఱిఁగింపకున్న
బొరిగొందు మనవుడు భూమిజ వారిఁ
గనుఁగొని తా నెఱుంగని దానివలెనె
మన మార్పెట్టి మసలక పలికె
మాయావు లసురులు మదవృత్తి నెట్టి
మాయ పన్నుదురొ? నా మానంబు కలఁగఁ
జేయ నా కూహకుల్ సేయుచునున్న
మాయలు నాకు నెమ్మదిఁదెలియవశమె?
భోరున దానవుల్ పొడమిన మాయ
మీరు దైత్యులుగాన మీరెఱుగుదురు
పొరిఁబాము లెఱుగుఁబాములకాళ్ల నితరు
లెఱుఁగంగఁనేర్తురే? హృదయంబులోన?
నేను గలంగుచు నిట్లున్నదానఁ
గానోపు నిదియు రాక్షసమాయ తెఱఁగు
అనవుడు నతివిస్మయభ్రాంత లగుచు
వనిత లందఱుఁబోయి వారక కదిసి
వనపాలకులనెల్ల వడి మేలుకొలుప
.....

300-10
బలభేదిదూతయో? పరికించి చూడ
బలియుఁడై ధనదుండు పంచినదూతొ?
రామభూవిభుఁడుధరాసుత నరయఁ
గామించి యిట పంపఁగా వచ్చినాఁడొ?
300-25
.....
ఘనశత్రుమర్దనకలితమానసుఁడ
రావణకోటులు రణములో నెదిరి
పోవక కదిసినఁబొరిగొందు ననిన
మీ రెంతవారలు మీఱి సంగ్రామ
ధారుణిలో నన్నుఁదాకిఁ మార్కొనఁగ
సురవైరిపురిఁగాల్చి శూరత మఱియు
నరుదంది దానవులందఱుఁజూడ
ధరణిజ కెఱఁగి భూధవుని సన్నిధికి
శరనిధి వడి దాఁటి చనఁగలవాఁడ
నని పల్కుపరుషవాక్యము విని పేర్చి
దనుజులు సంధ్యాంబుదంబుచందమునఁ
దనరారు హనుమంతుఁదార్కొని నిశిత
ఘనసాధనంబులఁగడఁగి నొప్పింప
వారిఁగనుంగొని వాయునందనుఁడు
తోరణనిక్షిప్త దుర్భర క్రూర
ధారాయసంబైన పరిఘంబు గొనుచు
దారుణాసురులఁగొందఱ నేలఁగూల్చి
గరుడనికరమునఁగ్రాలుపన్నగము
కరణి హస్తమునఁబరిఘము నివ్వటిల్ల
నగణితవిక్రముఁడై యేపు రేఁగి
గగనప్రచారత గములకు నురికి

పవిధార నొక్కట పాకశాసనుఁడు
అవని రాక్షసుల రూపడఁచినయట్లు
కలఁగక రాక్షసగణశతంబులును
జెలఁగి నిద్రించి విజృంభించి చూచి
ఘననిభుల్ దైత్యు లుగ్రతనేచి కదియ
గనలి మారుతి వారి గర్జించి పలికె
దానవాధములార! తరణినందనుఁడు
భానువంశజుఁగొల్చి బలిముఖుల్ దాను
జనుదెంచు నిటకు మీ సంరంభ ముడిగి
చనుఁడెటకైనను జనకుంటిరేని
యేడ నుండెదరు? మీ కేడది లంక?
.....
జెడఁగోరి నన్నేల?.....
.....
302-11
భూ నభోంతరములు పొరిఁబొరి నద్రువ
సేనలు దారును జెలరేగి పొదివి
కాంచనమణిచిత్రకార్ముకవితతి
నంచితంబగు నింద్రచాపంబు గాఁగ
సారెసారెకు లీల సారించుమౌర్వి
భూరితటిల్లతా పుంజంబు గాఁగ
భీషణరథవాజి పృథులహేషోగ్ర
ఘోషంబు లభ్రనిర్ఘోషంబు గాఁగ
మేనుల నిండెడు మేచకకాంతు
లూని దిక్కులఁబర్వునురుతమంబులుగ
నిరుపమమేఘసన్నిభ దేహులగుచు
గిరికల్పుఁడౌ కపి కేసరిమీఁద
304-5
.....
ఈ లావు గలదె? యే నెఱుఁగుదుఁదొల్లి
వాలి వార్ధిజు జాంబవంతు సుగ్రీవు
నీల ద్వివిదాది వనచరపతుల
వారి కీ మతియు జవంబు విక్రమముఁ
జారుమూర్తియును నిచ్ఛారూప మభ్ర
సంచారమును బలోత్సాహంబు చల ము
దంచితధైర్యంబు నరసినఁ గలదె?
యలుకమై నాకుఁ గీ డాచరింపఁగను
దలపోసి మది ఘనతపము గావించి
బలభేది యా తపోబలము పెంపునను
అలరులోకములు భయంబున నొంద
వనచరు నిట్లుగా వసుధఁగల్పించి
పనుప వచ్చిన మహాబలిత భూతంబొ?
కిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ సుర సిద్ధ ప్రముఖులు గూడి
కరమల్కఁజెరుప నన్ గల్పించి కృతక
తరుచరమూర్తియై దండధరుండు
చటులకోపమున రాక్షసుల నిర్జింప
నిటవచ్చినాఁడొ? వీఁడెవ్వఁడో? తెలియ
304-7
యగణితసైన్యసహాయులై వివిధ
మగు సాధనంబుల నలవుమైఁబూని
చనుఁడు మీ ముందట శక్రాదిసురులు
ఘనముగాఁగూడి జగంబులవారు
చనుదెంచి నిలిచిన సాధింపఁగలరె?
యనువొంద నిట్లైన నా వానరేంద్రు
ననిలోన నసదుగా నట తలంపకను
వెనుకొని నీతిమై వివిధయత్నముల

తగిలి యుద్ధము సేసి తక్కక వానిఁ
దెగువమై.....
304-18
పిడుగురువడిఁబడఁబృథుల శైలంబు
వడువున రథముతో వలనెల్లఁదప్పి
304-26
కిరణసంయుతమైన కేకిచందమున
వెఱవొప్ప మెఱసి యా విక్రమోజ్జ్వలుఁడు
305-3
.....
నా యంతకుఁడువోలె నందంద కదిసి
కరి హరి రథ యోధగణములతోడఁ
బొరిఁబొరి నుగ్గుగాఁబుడమిపైఁగూలఁ
గరమల్క వైచి చీకాకు గావించి
తరమిడి పోనీక దైత్యులఁబొదివి
యరుదైన కడిమిమై నడఁగించునపుడు
.....
పడుకరుల్.....
.....
305-10
తన మది వెఱఁగంది తాపంబుఁజెంది
కనలును దెంపు నుత్కటముగాఁగదుర
305-15
లలిత తపోబల లబ్ధుండు నగుచుఁ
బొలుపొందు హేమకార్ముకయుతుండగుచు
వరలు సురాసురావార్యుండు నగుచుఁ
గరమొప్పఁగా వ్యోమగామియు నగుచు
బహురత్నపుంజ ప్రభాయుతుండగుచు
విహగేంద్రసమ జవావిర్భావుఁడగుచు
రామణీయమునకు లక్ష్యంబు నగుచుఁ
గామచారముఁజిత్రగతియునై పొదివి
యుదయార్కనిభ.....
.....
305-23
నా లోన మూఁడుసాయకముల నతని
ఫాలంబు నొప్పించి పటుకోపమునను
విలునారి సారించి వెండియు నొక్క
బలుకాండ మొగిఁద్రిప్పి పఱతెంచుచుండఁ
గలఁగె వార్ధులు తారకంబులు రాలెఁ
జలియించె ధరణి భాస్కరుతేజ మడఁగె
వాయువు లణఁగె నభ్రావళుల్ దూలె
నాయతశైలంబు లందంద వడఁకెఁ
బొరి వియత్స్థలి మ్రోసె భూతముల్ బెగడె
బెరసెఁజీకటిదిశల్ పిడుగులు వడియె
నా సమయంబున నందంద గదిసి
యా సురవరవీరుఁ డాశీవిషాభ
కులిశసన్నిభ మహాఘోరనాదాను
కలితమై మంట లుగ్రంబుగా వెడలు
305-24
.....
.....జూపట్ట
వాఁడంత మేఘంబువడువున నిలిచి
వాఁడిబాణంబుల వారక నొంప
నంత నా హనుమంతుఁడధికకోపమున
నంతకాకారుఁడై యక్షునిఁజూచి
ప్రళయకాలాంబుద పటలిచందమునఁ

బెళపెళ నార్చుచుఁబృథులతేజమున
విలసిల్లుఘనబాహు విక్రమస్ఫురణఁ
బొలుపొందఁగనుఁగొని పొలివోనికడిమిఁ
బరుషతరక్రోధభరితాత్ముఁడగుచు
నరుణాక్షుఁడై మారుతాత్మజుఁడక్షుఁ
డురుతరతృణకూప ముద్ధతిఁగరటి
కరమొప్పఁజేరెడు కైవడిఁజేర
నా కీశవల్లభుండాగ్రహంబునను
నాకాశపథమున కలవొప్ప నెగయఁ
దోన నద్దైత్యుండు తొలఁగక యెగసి
పూని యనేకాస్త్రములు బెట్టు గురియ
వాని యస్త్రములెల్ల వారించి కదియ
దానవుఁడనుపమాస్త్రముల నొప్పింప
నొచ్చి వాయుజుఁడు తనూరక్తధార
పిచ్చిలఁ గోపించి భీకరవృత్తి
ననుపమాయుధపూర్ణమగు రథంబెక్కి
వినుతపరాక్రమవృద్ధిఁబెంపొంది
సమరోన్ముఖుండునై సంరంభ మెసగ
నమరుచునున్న యయ్యక్షునిఁజూచి
వీని బాహాబల విక్రమక్రమము
దానవామరులకుఁదలఁప భీషణము
బాలుఁడు తగదని పాడి పాటింప
నాలంబులో వీని నడఁగింపకున్న
మద మేది నాకుఁబ్రమాదంబు వుట్టు
విదితంబుగాఁగ ప్రవృద్ధ కాలాగ్నిఁ
బ్రిదులఁజేయకయ యుపేక్షింప రాదు
మదవృత్తి జగతిలో మఱియు నెవ్వరికిఁ?
గావున వేవేగఁ గడతేర్తు ననుచుఁ
బావని యసమానబలవిక్రమమున
నా లోనఁబ్రళయ.....
.....
305-25
.....
.....రథ్యంబులఁద్రుంచి
దారుణంబగు హస్తతలమునఁబట్టి
క్రూరత మోదిన గుర్వక్షయుగళ
సాయకకూబరసహితంబు గాఁగ
నా యరదంబు వియత్స్థలినుండి
దారుణధ్వనితోడ ధరఁగ్రుంగఁబడియె
నా రీతి నుగ్గైనయరదంబు విడిచి
శరశరాసన పట్టసములు ఖేటకము
ధరియించి మించి యుదగ్రుఁడై యార్చి
నేలఁబడాతియై.....
.....
307-2
అంతఃపురంబున కా వార్త పోవ
నంత మందోదరి యడలు దీపింప
హా కుమారక!.....
.....నణఁగితే తండ్రి!
యెన్నఁడు నే కీడు నెఱుఁగ నీ లంక
కిన్నియుత్పాతంబు లిట గానఁబడియె?
నెంతవింతలు వుట్టె నీ పట్టణమున?
నెంత గాఁగలదొకో యిటమీఁద లంక?
యనుచు మందోదరి యడలుచు నుండ
వనితలందఱు గూడి వారించి రంత
దలఁకుచుఁబలవించు.....
.....

307-8

శస్త్రాస్త్రవిద్యావిశాలుండ వధిక
నిస్త్రాసుఁడవు నీతినిపుణుండవరి వి
నాశనకృతివి భూనాక భయుఁడవు
భాసురబలుఁడవు పద్మజదత్త
వరశరధన్యుండ వతికోవిదుఁడవు
పొరిఁబొరి గాఢతపో రక్షకుఁడవు
గురుఘనభుజవీర్యగుప్తుండ వఖిల
.....
వినుతప్రతాప సంవృతవిక్రముఁడవు
ననవరతంబును నఖిలలోకముల
నని నోర్చి విజయంబు లందినవాఁడ
వనఘుండ వీ విల ననిమిషసేన
పోఁడిమి జెడఁదోలి పురుహూతుఁబట్టు
నాఁడెఱుంగుదును నున్నతబాహుబలము
భూరిశస్త్రాస్త్ర తపోబలంబులను
వారక ననుఁబోలువాఁడ వీ వాజి

307-9

మనసు గుందఁగ జంబుమాలియు మొదలు
దనుజులు పోరి యా తరుచరుచేతఁ
బొలిసిరి యని వానిఁ బొలియింపఁజాలు
బలియు నెవ్వనిఁగాన బలియుండవీవు
కావున దానవాగ్రణులతో నేఁగు
వావిరితోడఁ దీవ్రత జన్యమునకు

307-10

తనయుఁడ! విను, రాజధర్మక్రమంబు
పనుపడ శస్త్రాస్త్రబలము దక్కంగఁ
దక్కినబలములు ధర నిష్ఫలంబు
లక్కజంబుగ వాయు వాశుగమనము
ననలుఁడు కడుతీవ్రమైనట్టి శిఖల
వెనుకొని జగముల విజయంబు నొందు
పగిది నా వానరప్రముఖునిఁగదిసి
యగణితభుజబలం బభినుతి కెక్క

307-11

.....యా మేఘనాదుఁ
డెనసినబంధులనెల్ల వీడ్కొనుచు
ననుపమాశనికల్పమై ఘోరదంష్ట్ర
ఘనసుకళాస్యముల్ గామచారంబు
గరుడవేగంబును గల్గునాభీల
తురగచతుష్కంబుతోడఁబెంపొదవి
పనుగొనుశస్త్రాస్త్ర భరితంబు నగుచు
ననలార్క సంకాశ మగు.....

307-19

జగతీతలము దిశల్ సరిత్రయ్య నార్చి
యగణితవేగుఁడై యట మింటి కెగయఁ
గనుఁగొని దానవాగ్రణి యల్క మదిని
దనరఁగ నప్పుడు ధనువు మ్రోయించి
యాతతరత్నపుంఖాంచితప్రభల
ఖ్యాతి మించిన నేమిఘట్టనోద్ధూత
ధరణీపరాగాంధతమసంబు నణఁపఁ
బొరినొప్పు గరుసముద్భూతవాతూల
ఘాతంబుచే బలాకలు దూల నశని
పాతవేగంబులౌ పటుకాండసమితి
నెఱ తెగగొని వడి నిగుడించుటయును
నఱిముఱిఁగోపించి హనుమంతుఁడపుడు
శరముల కెదురుగాఁజనుచు మహోగ్ర

శరమండలస్థమౌ శరలక్ష్యమనఁగ
గురుతరంబైన జవోన్నతిఁదిరిగి
శరముల నడఁచి ఖేచరుఁడునై మలసి
శరవేగలక్ష్యగోచరుఁడు గాకిట్లు
దుర మొనరించె నద్భుతపౌరుషమున
307-24
అనుపమంబగు రథంబాజిఁగూలుటకు
ఘనబాణతతులు మోఘంబు లౌటకును
దన వ్రేటు పోటును దాఁక కుండుటకు
దన మది కొండొకతడవు చింతించి
యితఁడవధ్యుఁడజేయుఁడే నింక నుఱక
యతివేగ మగుడిన ననుచితంబనుచు
308-11
.....ఁడవశుఁడై తెలిసి
చింతించి యిది యేమి చిత్రమో?తనకు
నీ యస్త్రమున భయం బెఱుఁగక యుండఁ
దోయజాసనుఁడిచ్చెఁ దొలుత వరంబు
ననుచు నా బాల్యమం దాంగిరసాఖ్య
మునికి భార్గవుఁడను ముని శిఖామణికి
వరగర్వి నగుచు నవజ్ఞ గావింప
నఱిముఱిఁగోపించి యమ్మునీశ్వరులు
దనకు బ్రహ్మాస్త్రబంధము ప్రాప్తమగుచు
ననువుగా ఘటికాత్రయార్థము బాయ
శాపించి రదియు నిశ్చలబుద్ధి నెఱిఁగి
పాపదూరులు వారి పలుకొండు నగునె?
ఘటికాత్రయార్థంబు గడచిన పిదప
చటులబంధము లూడు సరి నదిగాక
బ్రహ్మేంద్రమారుతుల్ పాలించునాకు
బ్రహ్మాస్త్రబంధముల్ పాయుటెంతనుచు
నజుని యానతి గొంత యనుసరించుచును
రజనీచరేంద్రుడౌ రావణుకడకుఁ
జని కొన్నిమాటలు సరసత నాడి
తనరారు నతని చిత్తస్థితి గొంత
యారసి చూచెద నాతని కడకు
నీ రీతిఁజనకున్న నిఁక దుర్ఘటంబు
గావున నిపుడె రాక్షసుని పాలికిని
బోవలెఁగాకంచుఁ బొలుపొందుచుండె
పడినమారుతిఁజూచి పట్టుఁడు కట్టుఁ
డడువుఁడు పొడువుఁడంచఖిలరాక్షసులుఁ
జుట్టు ముట్టి కఠోరసూత్రజాలముల
గట్టిగాఁగట్టిరి కట్టల్క నిగుడఁ
బావని రావణుఁబరికింపఁగోరి
వావిరి నొప్పెడువాఁడు గావునను
దనదుబంధము విముక్త మగుట యెఱిఁగి
కనుకని దైత్యులకట్టుల తర్జ
నములను బోటుల నాటుల భర్జ
నముల నందంద వెంబడి విచేష్టుండ
పోలినట్లుండె నార్పులు నింగిముట్ట
వాలు చేఁగొనుచు నవారితశక్తి
నంతకాకారుఁడై యతికోపుఁడగుచు
నెంతయు రయమున.....
308-12
.....
బలియుఁడై తాఁకట్టఁబడియున్నయపుడె(డు)
యితరబాణములవి యెంత దలంప
నితనికి నతిబలాన్వితవిక్రమునకు

308-16

ఎక్కడివాఁడొ? వీఁడెవ్వఁడో? పనుప
స్రుక్కక యీ పురి సొచ్చి రాక్షసుల
నిలఁగూల్చె వీని వధింతము కాల్త
మెలమి మ్రింగుద మంచు నిందును నందుఁ
గట్టి యీడ్చుచును బ్రక్కలు పొడుచుచును
బెట్టుగా నిరసించి బెరయునయ్యెడను
రక్షోగణేశుండు రౌద్రంబు నిగుడ
వృక్షచారుని నతివిస్ఫురితాక్షుఁ
డగుచుఁజూచిన విస్మయభ్రాంతుఁడగుచు
నగణితంబగుచు దివ్యంబులైనట్టి
తతభర్మభూషణోదంచితకాంతి
నుతగతి సౌదామినులయొప్పు మిగుల
రమణీయతనులిప్తరక్తచందనము
విమలమౌ నెఱసంజవిధమునై మెఱయ
మకుటనానారత్నమణిగణదీప్తి
ప్రకటపర్జన్యచాపప్రభల్ నిగుడ
భూరివక్షంబునఁ బొలుపొందు తార
హారజాలము బలాకాళి చెల్వొలయ
భయదహుంకృతి గర్జపగిదినై చెలఁగ
మెయి మేచకాభ్రంబు మెలుపునఁదనర
దృష్టి కక్కజమారుతేజంబెసంగ
సృష్టి భయంబందఁ జేయుచునున్న
వాఁడిట్లు మగఁటిమివాలియు మహిమ
పోఁడిమి నొంది విస్ఫూర్జితపంక్తి
మస్తకోదరబాహుమహితకఠోర
విస్తరోరస్స్ఫలీవికటభ్రూకుటుల
చటులరక్తాస్యప్రజ్వలితవిఘూర్ణ
పటువిస్ఫులింగ విస్ఫార నేత్రోగ్ర
లంబోష్ఠదంష్ట్రా కరాళరక్తాగ్ని
చుంబితదిశుఁడు చక్షుర్భీతికరుఁడు
హాటక శైలశృంగాంచిత దివ్య
జూటరత్నవిచిత్రశోభితాననుఁడు
సకలలోకైక భీషణుఁడు సంగ్రామ
వికటభాషణుఁడు విద్వేషిదూషణుఁడు
చారుదుకూలవస్త్రసమన్వితుండు
నై రూఢికెక్కి యుదాత్తవైఖరులఁ
గరములఁగంకణక్వణనముల్ మొరయ
సరస నప్సరతతుల్ చామర లిడఁగ
నా సుధర్మాస్థానమందుఁజింతామ
ణీసింహపీఠి నుండెడు నింద్రుఁడనఁగ
మానితంబగు సభామంటపవేదిఁ
బూని సింహాసనంబున నున్నవాని
నలరి పార్శ్వములఁబ్రహస్తాదిమంత్రు
లలవుమై సేవింప నటనిటఁజేరి
గరుడోర గామరగంధర్వభర్త
లురుమతిఁగొల్వఁబెంపొందురావణునిఁ
గనుఁగొని యంతరంగంబునఁజాల
వినుతించి మఱియును వెసనిట్టులనియె
నీ రూపవిభవంబు లీ ఘనబాహు
సార మీ ధృతి యిట్టి సౌందర్యమమిత
ధీరగుణంబు నుద్దీపితోదార
మీ రాక్షసేశ్వరు కిట్లొప్పె నొర!
పాతకమూర్తి దుర్బలుఁడును దైత్య
జాతుఁడు గాకున్న శక్రాదిదేవ
వ్రాతంబులకు నధీశ్వరుఁడునై తనరి
యీతఁడు లోకంబు లేలంగఁదగఁడె?

యనునంత రోషతామ్రాక్షుఁడై కనలి
కనుఁగవలం దగ్నికణములు దొరుఁగ
ననయత నపుడు ప్రహస్తుతోఁగూడి
హనుమంతుఁజూచి.....
308-16
దనయులావునకుఁదద్దయు సంతసిల్లె
హనుమంతుఁడప్పు డయ్యసురేశుఁజూచి
వీనికి సరి గద్దె వేతు నన్మాడ్కిఁ
బూని వాలము వెంచి పొసగఁ గూర్చుండి
పటుతరనవరత్న భద్రపీఠమున.....
.....
శిరములు పదియును జేతు లిర్వదియు
వరభూషణంబులు వైభవస్ఫురణ
దశకిరీటద్యుతుల్ దశదిశల్ వెలుఁగ
దశకంధరునిపేరు దనరు నతనికి
నిదిగాక కొడుకులు హితులు సోదరులు
మదమేది బలములు మంత్రులు గొలువఁ
గరకంకణంబులు గల్లుగల్లనఁగ
వరుస వింజామరల్ వనితలు వేయఁ
ద్రిదశులతోఁగూడ దేవేంద్రుపగిదిఁ
ద్రిదశారి సభయందు దీపించె నవుర!
మెఱుఁగుతోఁగూడిన మేఘంబుకరణి
నరుదంది రావణు నమర వీక్షించి
కడఁగి రామద్రోహి కాకుండెనేని
ఒడయండుగాఁడె?యీ యుర్వియంతటికి
నని రాఘవునిచేత నసురేశుఁడల్గ
ననుచు విస్మయమంది యగచరుఁడున్న
గనుఁగవఁగోపాగ్నికణ.....
.....
308-20
సురగణాధీశుండొ? శుక్రుఁడో?దండ
ధరుఁడొ? గృతాంతుఁడొ? దానవేశ్వరుఁడొ?
వరుణుఁడో? వాయువో? వైశ్రవణుండొ?
యిరవార నిటకు నిన్నెవఁడు పుత్తెంచె?
వాని నెఱింగింపు వలను మీఱఁగను
బూనినభయమున బొంకక నీవు
308-26
అనవుడు హనుమంతుఁడతికోపుఁడగుచు
దనుజనాయకునితో దర్పంబునెసగ
వాలంపుగద్దెపై వలనొప్ప నుండి
యా లోనఁబ్రతిమాట లాడఁగఁగడఁగి
యనిలనందనుఁడంత నద్దశకంఠుఁ
గనుఁగొని.....
309-3
.....
పరగ నహల్యాశాపము నివారించి
చరణాగ్రమున నీ భుజాగర్వ మణఁచి
పొరి నొప్పు విమలవిస్ఫురితకేయూర
తరుణజైవాతృకధరుఁడైన యట్టి
.....
309-4
అని నిన్నుఁజెఱఁగొని యమితశౌర్యమున
దనరారు నర్జునుఁదాఁకి జన్యమునఁ
.....
గరసహస్రంబులు ఖండించినట్టి
309-18
వనజాతజాతుచే వరములు గొనిన

నను నాజి దేవదానవులకునైన
వెఱవొప్పఁ దమ బాహువిక్రమస్ఫురణఁ
గరముగ్రశరములఁగట్టఁగా రాదు
అనిశంబు బ్రహ్మరుద్రాదులకైన
మనమునఁజింతింప మఱియొండుగతిని
రావణ! నీదు దర్శన మశక్యంబు
గావున నిటులు నీ కడకు వచ్చితిని
నా రామునిజ.....
.....
309-24
ఇరవొంద రామున కెగ్గొనరించి
హరిహరబ్రహ్మాదులైన నా యనఘు
నిర్ఘాతసంఘాతనిష్ఠురపాత
ఘర్ఘర రణితభీకర తీవ్రశాత
మాణిక్యకాంచనమహితోరుపుంఖ
బాణహతుల్ గాక బ్రతుకంగఁగలరె?
ఉరువడి రాఘవు లుజ్వలామోఘ
శరములర్చులు బర్వఁజనుదెంచి నీదు
కరము లంసంబు లంగములుఁగంఠంబు
నురము నాస్యము లంఘ్రు లూరులు బరులు
శిరములు మర్మముల్ చించుచుఁద్రుంచు
చురక నొప్పించుచు నుచ్చి పాఱుచు
మురియించి నిగుడఁగా మూఁడుజగమ్ము
లురుశక్తిమై నాప నోపునె? తవిలి
సౌమిత్రి యత్యంత చండకోపమున
భీమాశుగశ్రేణి బిట్టుగాఁగురియ
ఖరరుక్మపుంఖసంఘాతమహోగ్ర
సురుచిరరత్న నిష్ఠ్యూతస్ఫులింగ
చటులచ్ఛటోజ్వలజ్జ్వాలలు దిశలఁ
బటుగతి నేర్చుచుఁబఱతేర నెదిరి
బలిమి సప్రాణులై బ్రహ్మాదిసురలు
నిలువలే రనినచో నీ వననెంత?
తురగ సామజరథస్తోమాదిభీమ
తర దానవులచేతఁ దనరారు నీదు
పురిఁగాల్చి నీ భటపుత్రానుజులను
నెరసినకడఁకతో నెత్తురుల్ గ్రక్కి
ధరణిపైఁబడ గ్రుద్ది తక్కక నీదు
శిరములు కరములు చెలరేగి త్రుంచి
సురసిద్ధసాధ్యులు చూచి నుతింప
వరజయశ్రీలొంది వర్ధిల్లుటకును
నేనె చాలుదు దానవేశ! పెంపెక్క
భానుజుఁడాదియౌ ప్లవగుల యెదుర
నిలఁగూల్తు ని న్నని యినకులేశ్వరుఁడు
పలికినయట్టి యా ప్రతినకతమునఁ
జావక మనితి దశగ్రీవ! నాదు
చేవచే మును నీవు సేయు సుకృతమున
నజునివరంబు నీ కమరగంధర్వ
రజనీచరులచేత రణములోపలను
మడియకుండఁగఁగాని మనుజవానరుల
కడిమిఁజూపకయుండఁగాఁగాదు....
ధనుఁడైనయట్టి యా దశరథాత్మజుఁడు
మనుజుండు నినజుండు మర్కటేశ్వరుఁడు
గావున వారిచేఁగడిమికిఁదొఱఁగి
చావఁగలాఁడవు సమరమధ్యమున
మనములోపల నాదు మాటలు నమ్మి
మనువాక్యసరణిధర్మప్రకారమున

సీత నొప్పించి.....
.....
309-25
తనరారు నీదు మస్తకపాళి యశని
ఘనకంఠయుతఘోరకాలపాశంబు
నతులలంకాపురాటన కాళరాత్రి
తతగళపరివృతోదగ్ర కాలాహి
కారాగృహాగత ఘనమృత్యుదేవి
క్రూరంబు మదిని గైకొని పేర్చియున్న
సీత నొప్పించి.....
.....
310-2
శరణన్న నెటువంటి శత్రునినైనఁ
గరుణ మీఱఁగఁగాచు ఘనపుణ్యుఁడతఁడు
సకలలోకముల కీశ్వరుఁడతఁడొకఁడె
యొకపాట నృపతిగా నూహింప కాత్మ
మఱి యాతఁడెంతేని మార్కొనుటెల్ల
కొఱవిచేఁ దలగోఁకికొనుట నిక్కంబు
అది యిది యన నేల యతనికి నీకు
మదిఁదలంపఁగ హస్తిమశకాంతరంబు
యెల్లదిక్కులను జయించితి ననుచు
నుల్లంబులోపల నుబ్బంగ వలదు
మహియెల్లఁగల్పింప మన్నింప నొంప
మహి కెక్కునట్టి దైవవతంసుఁడతఁడు
ఎదిరిఁదన్నెఱుగక యేల త్రుళ్లెదవు?
వదలుము బీరంబు వైరంబు నేఁడు
లలి నీవు బ్రదుకఁ దలంచితివేని
వెలఁది జానకిని వేవేగ నొప్పింపు
కాదని యనిసేయఁ గడఁగితివేని
యా దేవదేవు బాణాగ్ని నిన్ గాల్చుఁ
దప్పదు నా మాట తలఁపులో నిల్పు
చెప్పితి గర్వంబుచేఁ జెడిపోకు
మని బుద్ధిసెప్పిన.....
.....
310-5
మదగజంబులచేత మట్టించియైన
వదలక యుదధిలోపల ముంచియైన
కొదుకక గుదియలఁగొట్టైన పట్టి
మెదలకుండఁగఁగట్టి మెలపుతోడుతను
310-8
దనరు నీకిన్క కీ తరుచరుఁడెంత?
యనిమిషాధీశుఁడొ,యనలుఁడొ,యముఁడొ,
దనుజేశుఁడో, ప్రచేతనుఁడొ,మారుతుఁడొ,
ధనదుఁడొ, యీశుఁడో, తగదొండువినుము
మగువల బ్రాహ్మల మఱి బాలకులను
తగదు దూతలఁజంప దనుజాధినాథ!
310-10
జగతి దూతలకుఁ గశాఘాతనములుఁ
దగ ముండనంబుఁగర్తవ్యంబు గాని
.....గారటంచు
విదితమౌ ధర్మార్థవిదులె యెల్లపుడు
పదపడి యిట్లని పల్కుదుర్ గాన
పొదివి.....
311-5
నప్పుడు కాష్ఠజ్వలజ్జ్వలి తాగ్ని
నొప్పెడు దీప్తుల నుజ్జ్వలుండగుచు
ఘనకీలజాలసంకలితోరువాల

మనయుఁడై దానవావళులపై సారె
నిప్పులు రాలఁగా నిష్ఠురలీలఁ
ద్రిప్పుచు నిండిన తీవ్రదానవుల
పరపైన సందడి వాయఁజూచుచును
నురుభుజా నిజవిక్రమోన్నతి మీఱి
చరియింప నాత్మ విస్మయమంది తన్నుఁ
బరికించి యా పౌరవరులోలిఁజూడ
రోమాంచవృతదేహరుచి మహోద్దామ
భీమోగ్రభంగిమైఁబెనుపొంది మెఱయఁ
గీలజాలంబులఁగెరలుచునున్న
వాలంబు నురు తటిద్వల్లియుఁబోలె
దనరారునంత నా తరుచరేశ్వరుని
వెనుకొని నిస్సాణవితతి కాహళలు
వినువీథి దిక్కులు వ్రీల మ్రోయించి
ఘనమదద్విరదంబుగతి పట్టి కట్టి
దనుజులు సింహనాదములు సేయుచును
.....
311-9
.....
ఆరూఢి సత్యవాక్యవిశేషములను
జారుపుణ్యస్ఫూర్తిఁజరియించునేని?
భూరివిక్రమమునఁబొలుపొందు నేని?
దారుణంబైన నా దైన్యంబువగలు
వారింప వారిధి వడి.....
311-11
గురులకు శుశ్రూష గొనకొని భక్తిఁ
గరము ప్రియంబునఁగావింతునేని?
వెలయు భాగ్యవిశేషవిభవసంపదలు
గలవేని యతిపుణ్యకలితాత్మనేని?
311-12
నిరతంబు శమ దమ నియతి శీలముల
వెఱవొప్పఁదపము గావించితినేని?
యత్తమామలయెడ నతికృపాయత్త
చిత్తనై వారల సేవింతునేని?
మా మామ దశరథమహిపాలవరుఁడు
భూమిలోపల బుణ్యపురుషుఁడౌనేని?
నీవు నాయెడఁ గృపాన్వితుఁడవైతేని?
పావనచరిత! శుభావహనిరత!
దివిజేశవినుత! సందీపితలలిత!
పవమానమిత్ర! యో పరమపవిత్ర!
భవధరాధరపవి! భవఫాలనేత్ర!
సవకేకి.....
311-24
చలమున రాక్షసచయ మొగిఁదిగిచి
బలువుగాఁగట్టిన పాశముల్ ద్రుంచి
యలఘు రయంబున నార్చుచు నెగసి
పొలుపొందుచున్న గోపురమెక్కి యచట
311-25
మును దాను తోరణంబునఁబెట్టియున్న
ఘనతరవరపరిఘంబు చేకొనుచు
311-26
.....
ననుపమ జ్వాలాచయంబులఁ బెలుచ
గిరికొని వెలుఁగునగ్నికిఁదృప్తిగాఁగఁ
గరమొప్పుచున్న లంకావేశ్మపంక్తు
లొనరంగ నాహుతి నొప్పింతు ననుచుఁ
దన మదిఁజింతించి దనుజేశుఁడున్న

312-5

అప్పుడు హనుమంతుఁడడరి నెమ్మదిని
ముప్పిరిగొను నుగ్రమూర్తియై పేర్చి
వినువీథి దిశలఁబర్వెడు చటచ్ఛటల
ఘనతరస్వనము మేఘస్వనంబగుచుఁ
జెలఁగి యింటింటను జిచ్చుదగిల్చి
విలసిల్లు తనవాల విస్ఫులింగములు
పెల్లుగా దిశలను బృథుగతి వెలుఁగఁ
జల్లుచు మంటలు సరి మిన్నుముట్ట
నుప్పొంగు జవమున నురికి యొండొండ

.....

312-19

.....

పరువు లెత్తుచు వచ్చి పంచల నిలిచి
అవె పొగలెగసి నల్గడ మండఁదొడఁగె
నవె విస్ఫులింగంబు లాకసంబంటె
అవె పేర్చి యర్చులు నందంద పర్వె
నవె గజశాలలు నరదశాలలును
అవె హయశాలలు నస్త్రశాలలును
అవె ధనధాన్యరత్నాగారములును
అవె ప్రవీణతనూత్న హైమశాలలును
అవె దైత్యవరుల యుద్యానవాటికలు
అవె దశకంఠుగేహములు శిల్పముల
నవిరళంబగు సర్వమైనశాలలును
అని దానవావళు లట పల్కుచున్న
ననుపమాకారంబులై మహాధ్వనుల
నమరారి నాయుధహతము ప్రఫుల్ల
విమలమంజుల పుష్పవిభవమై, ప్రలయ
సమయ నీరదములచందమై, కింశు
కముల సన్నిభములై,ఘనతప్తలోహ
క్రమములై, రౌప్యసంకాశమై,హేమ
సమములై, ఘనధూపచయములై, వివిధ
వర్ణంబులై,మహావాయుసంకలిత
తూర్ణంబులై, వీతధూమంబులగుచు
నింటింటిమీఁద నిట్లెగసి పావకుఁ
మంట లాకసమంట మసలక కదిసి
భాసుర ధవళాభ్రపటలి చందమున
భాసిల్లు ప్రాసాదపంక్తులు దగిలి
కలిసి పెన్మంట లుగ్రముగాఁగ మెఱయ
వలనొప్పఁ గనకపర్వతపంక్తి భంగి
సముదితజ్వాలల సర్వమౌ వనుల
సుమపల్లవితములై శోభిల్లుచున్న
చందన, సహకార, జంబీర, పనస,
మందార, మరువక, మాధవీ, వకుళ,
కురవక, కింశుక, కుటజ, పున్నాగ,
కరక, దాడిమ యశోకద్రుమావళులు
పొగులుచునుండె నప్పుడు వాయుసుతుఁడు
అగణితవిక్రముఁడై యేపు రేగి
కాలానలజ్వాలగతి నొప్పు తనదు
వాలానలజ్వాల వడి నొగిఁద్రిప్పి
కూలంకషోగ్రసంకుచిత స్ఫులింగ
జ్వాలచ్ఛటాచ్ఛటా జనితమహోగ్ర
ధూమసంచయము వాతూలవ్యాప్తంబు
లై మహాబలమొప్ప నతికాలమృత్యు
సముఁడునై యత్యుగ్రసత్త్వుఁడై కదిసి
విమలమణి స్తంభవితతి సౌవర్ణ
ఫలితమౌ రత్నసోపానమార్గముల
లలితముక్తామణి రచితకుడ్యముల

వినుత రత్నప్రభా విలసితంబగుచుఁ
గనుఁగొన నొప్పెడు ఘనవిమానముల
ననలుని దరికొల్ప నందంద కాలి
ఘనరత్నవిసర ముగ్రముగఁగ్రాలుచును
భువిని గూలెను కృతపుణ్యఫలాను
భవము దీఱినను దివంబుననుండి
ధరణిపైఁగూలు సిద్ధవిమానపంక్తి
వెరవునఁబృథ్వి కంపింప మ్రోయుచును
అపుడు రావణుఁడు దైత్యావళిఁగూడి
విపులశోకంబున వెసఁ బురివెడలి
యక్షీణముగ నుండునట్టి యా మంట
వీక్షింపుచుండెను వెలుపట నిలిచి.
పొరిఁబొరిఁబర్వె నప్పుడు నభస్థలము.
బెరసి దిక్కులనెల్లఁబృథుధూమవితతి
అరుదారఁబర్విన యా ధూమరాజి
కరముగ్రముగఁ దమ కన్నులు గవిసి
తెరువులు గానక తిరుగుడు వడుచుఁ
గరము.....

312-25

రమణీయరత్నతోరణ హర్మ్యసౌధ
విమలగవాక్షుల వెరవొప్ప నిలిచి
తనరారు రాక్షసతరుణులు దన్నుఁ
గనుగొని యాశ్చర్యకలితలై పొగడ
నొకచోటు దప్పక.....
.....

313-11

తమలోన నోపని దైత్యులఁగడఁగి
తమకించి యగ్నిలోఁదగఁద్రోయువారు

313-14

పదములంటుచుఁదొడల్ వ్రాకుచు నేచి
పెదవులఁజేరుచుఁబృథునితంబములఁ
బొదువుచు ఘనకచంబుల గ్రహించుచును
సుదతులయెడ రక్తి చూపి పల్మాఱు
మదనసుఖోచిత మహితసత్క్రీడ
మదిఁదమకింపుచు మక్కువ సల్పి

313-19

.....
.....కాల్వ
శాలలు వెలువడి చనుదెంచి పఱవ
జాలక తెగునశ్వచయమును మఱియుఁ
దుండముల్,కొమ్ములు, తోకలుఁ గాలి
కొండలకైవడిఁ గూలిన కరులుఁ
గక్షముల్,వక్షముల్, కాళ్లును, వ్రేళ్లుఁ,
బక్షముల్ గమలి సుడిబడుచు మడంగి
పడిన కేకీహంసపారావతంబు
లడఁగిన శుకశారికాళి పెంపేది
మ్రందిన తేరులు మసిగాఁగఁగమలి
దందడిఁగూలు పతాకధ్వజంబు
లాతపత్రంబులు నందంద ప్రిదిలి
భూతికైవడిఁబొడిపొడియైన జోళ్లు
నాతతజ్వాలల నందంద కఱఁగు
జాతరూపాంచిత సాలభూషలును
అలవెల్లఁజెడి దగ్ధమైన యట్టళ్లు
లలిఁజెడి చిత్రయంత్రవ్రాతములును
తునిసిన యట్టి కైదువులు నుగ్గైన
సునిశిత కరపత్ర శూలజాలములుఁ

బొగులుచుఁ బొగులుచుఁబొగలెగయంగ
ధగధగయని మండు ధాన్యరాసులును
జూర్ణంబులైనట్టి శుక్తిజంబులును
వర్ణముల్ దప్పిన వజ్ర,వైడూర్య,
మరకత, హరినీలమణి,పద్మరాగ
సురుచిరరత్నముల్ సొంపెల్లఁదరిగి
తనరారు సంజాత ధాతువుల్ చిటిలి
(?)పెనుబడి పొడియైన పృథుతరహర్మ్య
ఘనసౌధగోపురాగారజాలములు
గనుఁగొన నెగులొందఁగాలువస్తువులు
నై చూడ నా పురం బతిశూన్యమైన
నేచి దానవులు సహింపక కదిసి
కరవాల, పాశ, ముద్గర, గదా, ముసల,
పరిఘ, తోమర, శర, ప్రాస,శూలముల
ననిలసూనుని దేహమణుమాత్రమైనఁ
బొనుపడకుండ నద్భుతముగాఁబొదువ
వినువీథి దిక్కులు వ్రీల నార్చుచును
దనుఁదాఁకు శస్త్రాస్త్రతతుల నొప్పించి
దనుజులమీఁద నుదగ్రుఁడై కదిసి
యనుపమాశనికల్పమగు ముష్టిహతులఁ
బొలియించి భుజబలస్ఫూర్తి రాజిల్లఁ
గలఁగక మదిని లంకాపురంబిట్లు
గాల్చిన నుబ్బి.....
.....
313-20
.....
ననుపమానందుఁడై యలరె నక్కడను
జనకనందన రామచంద్రునిదేవి
యనిలనందనునకై యందంద పనవఁ
దానుకాంతులతోడఁదతబుద్ధిఁగదిసి
వీనుల కింపార విమలవాక్యముల
జానకితో విభీషణపత్ని సరమ
మానుగాఁబలికెను మహిజ! నీ వేల?
యనిలజునకుఁగాను నధికవిషాద
మునఁబొందెదవు వినుముదిత యాఘనుఁడు
తనుఁబట్టి కట్టిన త్రాళ్లెల్లఁద్రెంచు
కొని దానవులఁబేర్చి కుంభినిఁగూల్చి
కాలానలజ్వాలగతి నొప్పు తనదు
వాలానలజ్వాల వడి లంకఁగాల్చి
యసహాయశూరుఁడై యమరు లుప్పొంగ
నసమానతేజుఁడై యలరుచున్నాఁడు
కావున నిటు లేల కలఁగెద వీవు?
భావించి నా దగు పల్కు పాటింపు
మన విని సంతోషమాత్మ రెట్టింప
జనకజ చెలఁగె నచ్చట దైత్యులడలఁ
దన చేతఁగాలిన దనుజేశుపురము
కనుగొంచు సంతోషకలితాత్ముఁడగుచు
హనుమంతు.....
.....
313-21
కోపంబు మదిలోన గొనకొని యకట!
యీ పురిలోపల నినవంశుదేవి
భూపుత్రి యునికియుఁబొరిఁదలంపకను
బాపంబు నెమ్మదిఁబాటించి యేను
గాపేయమున స్వామిఘాతినై నీతి
చేపట్ట కిటులు చేసితిఁజేయఁదగునె?

కోపులు నోడరు గురువులవధకుఁ
గోపులు గురునిందకును గొంక రధిక
కోపంబు నాపదకును మూలమంద్రు
కోపంబు పాపసంకులముకు పొత్తు
నపరిమితంబైన నా కోపవహ్ని
విపులక్షమాజలవిషధిలో ముంచి
యుపశమింపఁగఁజేయు నొప్పార నార్యుఁ
డుపమింప నరుఁడైన నుత్తమబుద్ధి
వ్యపగతబుద్ధినై యందంద కదిసి
విపరీతబుద్ధినై వెంగలి నగుచు
313-23
భానుసూనున కెట్లు పడఁతిసేమంబు
మానుగాఁజెప్పుదు మరణంబు దక్కఁ
దక్కొందు లేదు భూధవుమనోరథము
కర్కన్‌శమతి జెఱచుఁగార్యఘాతికిని
313-24
భూసుతకును రామభూపాలునకును
దాసుండనగు దన్ను దారుణశిఖల
గాసిల్లఁజేయఁడు కడఁగి పావకుఁడు
ఆ సతీమణి నేల యడఁచు నదిగాక
ధరణినందన, పతివ్రత సుప్రభావ,
గురుశీలమహిమ, రఘుకులభర్తపుణ్య
గుణభవ్యవిక్రమ కుశలత్వములను
కణఁగి యగ్నికిఁగదియఁగా శక్యమగునె?
యని పల్కునంతలో నా కుశస్థలిని
జనియెడి సురసిద్ధసాధ్యచారణులు
మది సంతసించి పల్మరు నిట్టులనిరి
విదితమౌ ఘనబాహువిక్రమస్ఫురణ
ననిలజుపాటి సమగ్రబలుండు
ననిమిషులందైన నరసినఁగలఁడె?
సకలభూజనములు సన్నుతిసేయ
నకలంకుఁడై దానవావళిఁదునిమి
యనుపమశక్తి దైత్యాధీశుపురము
వెనుకొని యొకఁడె బల్విడిఁగాల్చి పేర్చి
యనలుఁడత్తఱి జనకాత్మజ సీత
తను వించుకైనను దాకఁ దా యింతి
వినుతభాగ్యవిశేషవిభవ మెట్టిదియొ?
యనుచుఁబోవఁగ విని యనిలజుఁడలరి
314-3
.....
.....దగవిన్నవింప
వైదేహి తనదు హృద్వనజంబునందు
మోదించి విభుమీఁది మోహంబుకతన
భూదయితుప్రియు వాయుపుత్రుఁబల్మారు
నాదరంబునఁజూచి యర్థితోఁబలికె
ననిలుండు నొండె యా యహివైరియొండె
హనుమంత! నీవొండె యమితవేగమున
వనధి దాటఁగఁజాలువారలు గాక
మనమునఁజింతింప మఱి యెవ్వఁడోపు?
రాక్షసానీక విరాజిత బాహు
రక్షితంబగు లంక రమణమైఁజొచ్చి
వినుతవిక్రమశక్తి వెస నీకుఁదక్క
ననలుని దరికొల్ప నన్యులవశమె?
రామునిమీఁది పోరామి భక్తికిని
నీ మెయిఁ దక్కొరుల్ నేర్తురే కలుగ?
భీమతరంబగు పృథుతరరజ్జు

స్తోమంబు నీ వెట్టిచొప్పునఁబాసి
యామోదభరమున నతిశయంబైన
సేమ మొందితి వగ్నిఁజిక్కక తండ్రి!
కడుఁగ్రూరులైన రాక్షసకోటి నెట్టి
వడువునఁ దును మిట వచ్చితి నాకు
నడ లుడుపంగ నీ వారూఢగతిని
గడిఁదివారిధి యెట్లు గడచెదో కడిమి?
ఈ యెడ నీవున్న యింతయుఁదడవు
పాయని దుఃఖముల్ పాసితి నింక
వాయునందన! నీవు వారక చనిన
నాయతంబగు దుఃఖమయ్యెడు నాకుఁ
బోఁడిగా నీ దప్పిపో నొందుకడను
నేఁడుండి నీ వెల్లి నెమ్మితోఁజనుము
నేఁడైన నతిశోక నిష్ఠురవహ్ని
మాఁడకుండెద నోర్చి మారుతతనయ!
యనవుడు హనుమంతుఁడమ్మహీతనయఁ
గనుఁగొని భక్తిమైఁగరములు మొగిచి
వనజాక్షి! నేఁడెల్లి వగవకుమమ్ము
ఘనసైన్యములతోడఁగపిపతితోడ
గొనకొని నీ దగు కోరిక లార
నినజానుజులు గొల్వ నినకులేశ్వరుఁడు
చనుదెంచి నిశ్చలసత్త్వుఁడై పేర్చి
యనిమిషమునివరు లభినుతి సేయ
లంకపై విడిసి చలంబు పెంపెక్కి
కింకమై నసురులఁగీటడఁగించి
యుద్దామతరతేజ ముడువీధి ముట్ట
నుద్దండకోదండ మురువడి మెఱయ
ఘనవిస్ఫులింగ భీకరవిషజ్వాల
లనలార్చు లబ్జగర్భాండంబు నిండ
నిరుపమ వజ్రసన్నిభ ఫాలనేత్ర
శరసన్నిభంబులౌ చండకాండముల
వలనొప్పు నీలపర్వత యగ్రశృంగ
ములభంగి నెంతయుఁ బొలుపుదీపించు
పంక్తికంఠుని కంఠపంక్తియు, మకుట
పంక్తియుఁ,దారకపంక్తియుఁ,జలిత
యాహవోదగ్రసురాసురభయద
బాహుశృంగంబులు బలువిడిఁద్రుంచి
రావణు లోకవిద్రావణుఁ జంపి
వావిరి నిన్నయోధ్యాపురంబునకు
భూవల్లభుఁడు గొనిపోయి సౌభాగ్య
శ్రీ విలసిల్ల ధాత్రీస్థలి సర్వ
మైన సౌఖ్యంబుల నలవొప్ప నొంది
భూనాథవంద్యవిస్ఫురిత పాదాబ్జు
డై మహీతలమేలు నర్థి దీపింప
నీ మదిఁగోర్కెలు నీకు సిద్ధించు
నని యింకఁబనివిందు.....
.....
314-4
నినుఁజుట్టి కారించునిష్ఠురాకృతుల
దనుజకామినులసందడి మాన్తు ననిన
కలకలనగి దశకంఠుండు వనుపఁ
గలచెద రిట వీరి ఖండింప నేల?
మన్నింపు మనవుడు మారుతాత్మజుఁడు
మన్నించితిని వారి మది సంతసిలుము
.....
.....దగ విన్నవింప

314-8

.....

యరుదైన నడవలు నావరణములు
పరిఘలన్నియు నూడఁబలువిడిఁద్రుంచి
యరుణాబ్జభాతి ముఖాంబుజం బలరఁ
దెఱఁగుమీఱఁగ నేఁగుదెంచు నావేళ
నిరవొంద నినుఁడుదయింప మోదించి

314-11

యరిగి సువేలాద్రి నవలీల నెక్కి
సరసర నుత్తరాశాముఖుండగుచు
నూని యెగయు పదయుగళవేగమున
నా నాగపతిఫణావళి వ్రస్సి చెదఱ
విపులోరుజవమున విరిగితో నెగసి
చపలతఁదరులు నక్షత్రముల్ చెఱుప
మెయిగాలి మున్నీరు మిన్నేఱు గలఁగ
రయమున నురుమేఘరాజి వేతూలఁ
జటుల ఘనరవభీషణ సింహనాద
పటలిచే బ్రహ్మాండభాండముల్ వగుల
బెదరి సింహంబులు బిలమహీస్థలులు
పదపడి ఘూర్ణిల్లఁబలువిడి మ్రోయ
సానుకందరములు సంధులు వ్రీలి
పూనిక మీఱ గొబ్బున వాయులీల
నటుదాటి.....

314-12

.....

.....గుప్పించి యెగసె
అపుడు గంధర్వ విద్యాధరస్త్రీలు
విపులభయంబున విరులతోఁగూడ
నాకులంబై యంబరావళుల్ వీడ
నా కల్పములు రాల నఖిలదిక్కులకుఁ
బరువడిఁదమతమ భవనముల్ విడిచి
పరవఁగా శిరములు వగుల నాలుకలు
వెడలించి సర్పముల్ విషములు నుమియ

.....

జలధాతుచయములు సెలయేఱు లగుచు
బలువిడి నుప్పొంగి పాఱఁగాఁబృథివి
పెలుచ నాడెడిభంగిఁబృథివి చలింప
శిలలు నల్గడలును జెలువేది కూల
దశయోజనములవిస్తారంబు మఱి ద్వి
దశయోజనోన్నతత్వంబును గలిగి
యలరుగిరి తరు మృగాదులతోడ
నిలఁగ్రుంగె నట నా యహీనసాహసుఁడు
అటు దాటి బలువిడి నాకాశవీథి
జటులత ఘనవిష్ణుచక్రంబుఁబోలె
మెఱయు ఱెక్కలతోడి మేరువుఁబోలె
నఱిముఱి సురియుచు నమరులు వొగడ
ఘనమనోవేగంబుఁగైకొని నిగుడఁ
జనుదెంచుచున్నట్టి చందంబునందు
ననిలనందనుని మహా సింహనాద
మనువార విని యంగదాదివానరులు
పరమహర్షంబునఁ బర్వతాగ్రముల
నురువడిఁదెరల నెక్కుచుఁగనుంగొనఁగ
ఘనచాపనిర్ముక్త కాండంబుపగిదిఁ
జనుదేరఁగనుఁగొని జాంబవంతుండు
అదె వచ్చెఁబవనజుం డాకాశవీథి
మది సంతసింపుఁడు మర్కటులార!

యనవుఁడు నంగదుండాదిగాఁగపులు
అనయంబు హర్షించి రంత వాయుజుఁడు
చటులతేజమున నిశ్చలమానసమునఁ
బటుసత్త్వ.....
314-15
వననిధి వడి దాటి వలనొప్పు మీఱ
ననిమిషపతిపౌత్రుఁ డాదిగాఁగల్గు
వనచరపతులు నవారితబలులు
మనమున సంతోషమగ్నులై పొంగి
తనుఁ జూడఁగాను బతంగునిభంగిఁ
దనుకాంతి నిఖిలదిక్తటములు వెలుఁగ
నిరవొందుచున్న మహేంద్రభూధరము
ధరఁగ్రుంగఁగా సమత్వరగతి నుఱికి
యవరోహణము సేసి యర్థిదీపింపఁ
బ్రవిమలసంతోషభరితాత్ముఁడగుచు
314-20
కనుఁగొంటి రామభూకాంతునిదేవి
జనకతనూజాత; జగదేకమాత;
శోభనగుణయుతక్షోణిసంజాత;
వైభవయుతనీత; వరశుభవ్రాత;
(?)విభవపరాభూత; విశ్వలోపైత;
నభిరామయగు సీత ననువంద ననిన
నాతని పల్కులు నమృతసమంబు
లై తలంచియుఁ దమయాస్యంబులలర
వీనులవిందుగా విని సంతసించి
మేను లుప్పొంగఁగా మింటితో నొఱయ
వాలపాశంబులు వరుసఁద్రిప్పుచును
నూల పెట్టుచు నోలి నుర్విఁగూలుచును
గంతులు వైచుచుఁగరములు చరచి
యంతంత నార్చుచు, నాడుచు, నగుచు,
సొరిది వానరులును సొంపున నపుడు
కరువలిసుతుఁబూజ గావించిరంత
నంగదుండహితసంహారైక విజయ
సంగతుం డప్పు డంజనతనూభవునిఁ
బరిరంభణముల సంభావించి యతని
కరముఁగరమ్మునఁగరమర్థిఁబట్టి
తరుచరవరులమధ్యమునఁగూర్చుండి
యరుసించి మారుతాత్మజుఁజూచి పలికె
వనధి లంఘించి యెవ్వడు బలంబెసగఁ
జనుదెంచు మగుడ నీ పాటియే దివిజు
లనఘాత్మ! రఘురాముఁడానంద మొంద
జనకజఁగని వృక్షచరులప్రాణములు
గాచితి వింక నా కాకుత్స్థుకడకు
వే చనియెదము నీ విమలసత్కృపను
అని యిట్లు వలికెడు నతని వారించి
హనుమంతుఁజూచి ఋక్షాధీశుఁడనియె
శరధి యేగతి దాటి చనితివి? దనుజ
పురమెట్లు చొచ్చితి? భూమిజ నెట్టి
వెరవునఁగంటివి? పృథ్వీజ శోక
భరముచే నేమని పలికె?దానవుల
మొఱఁగి క్రమ్మఱి యెట్లు ముదమున వచ్చి
తెఱిఁగింపు మీ తెఱంగేర్పడ ననిన
వనచరులను జాంబవంతునిఁజూచి
హనుమంతుఁడెంతయు నట చెప్పఁ
దొడఁగె

314-21

యరుదార మైనాకుఁడను గిరిఁగడచి
యురుమతి నరుగ దివ్యులదూత సురస
చనుదెంచి నాదగు సత్త్వంబుచూచి
యనిమిషపురి కేఁగె నటుపోవుచుండ
నొలసి దేహచ్ఛాయ నొడిచి రాఁదిగిచి
చెలఁగి జీవుల మ్రింగుసింహికఁగడఁగి
పొదివి నిర్జించి యంభోరాశిఁగడచి
విదితవిక్రమబలవృద్ధి పెంపొంద
విలసిల్లుచున్న సువేలశైలమున
నిలిచి భానుఁడు గ్రుంక నిశ్చలబుద్ధి
నగణితవైభవం.....

314-24

వనభంగ మొనరించి వనపాలకులను
అనిమొన నిర్జించి యక్షాదిదనుజ
దళములఁద్రుంచి యా దశకంఠసుతుని
బలుబాణములఁబట్టువడిపోయి దైత్యుఁ
దూలపోఁబలుమాఱు తొలఁగక పలుక
వాలిన కినుక రావణుఁడు భర్జించి
వాలపాశంబున వహ్ని రగిల్చి
యా లంకవీథుల నటు నిటు ద్రిప్ప
బోరన బంధవిముక్తుండ నగుచు
నా రావణుని పురంబలుక దహించి
వెరవున వాలాగ్ని విషధిలో నార్చి
వరుస రావణుకేళివనములోఁజొచ్చి
సీతతో భాషించి సింధువు గడచి
యాతతబలముపెంపలరఁ గ్రమ్మఱను

315-3

జానకిఁదోడ్కొని చనక పోరాదు
భూనాథుకడ కటు పో మెచ్చు గలదె?
వనచరవరులార! వారిధిదాటి
చనుదము పదము రాక్షసరాజుపురికి
ననుపమాత్మకులార! యట్లు గాకున్న
వినుఁడు ఇంకొకమాట విశదంబుగాఁగ
మీరేమిటికిఁదోడు మీ పంపు సేసి
వారిధి లంఘించి వడి లంకఁజొచ్చి
దానవావళినెల్ల ధరఁగూల్చి కడిమి
పూనితెచ్చెద నేను భూమీశుదేవి
ప్రకట మహోద్ధతి రావణుఁగడఁగి
యకలంకతరమగు నగ్నిసాయకము
ఘనవారుణాస్త్రంబు గాంధర్వశరము
ననిలసాయకము బ్రహ్మాస్త్రంబు పాశు
పతము నైంద్రము యమబాణంబు మొదలు
ప్రదరముల్ పఱప నా బాణజాలముల
మది లెక్కగొనక యమర్త్యవైరులను
బొదివి నిర్జించి యా భూమిజఁదెత్తు
హనుమంతుఁడొకఁడు మహావిక్రముండు
దనుజులఁబెక్కంద్ర ధరఁగూల్ప నోపు
విజయుండు మైందుండు వృషభుండు నలుఁడు
.....
గవయుండు పవనుండు కఠిన విక్రముండు
ద్వివిదుండు నత్యంతధీరవర్తనుఁడు

అంబుజాసనసూనుఁడై వార్తకెక్కు
జాంబవంతుని నోర్వఁజాలదు రొరులు
315-7
.....
వినుతబాహాబల విను(త)తసంపదను
అనిమిషమునివరు లభినుతిసేయ
దనుజ గజాశ్వరథంబులతోడ
రావణు వధియింతు రణభూమిననుచుఁ
గావించె బ్రతిన యా ఘనుఁడిత్తెఱంగు
నొనరింపఁగలవాఁడు ఒగి నిటమీఁద
నినకులాధిపునితో.....
315-19
తనరారు మేరుమందరములఁబోలి
ఘన ఉన్నతాకార కాంతులు వెలిఁగి
యలరారు మత్తవేదండముల్ పోలి
కలితచండోద్దండగతిఁ జరించుచును
బంబినయంబుదపంక్తులఁ బోలి
యంబరస్థలమెల్ల నాక్రమించుచును
గనుఁగొని గిరితరుల్ గాలఁదన్నుచును
వినుత సాహసముల వెస నేఁగుదెంచి
సారస,బంధూక,సల్లక,కుముద,
చారణ,టిట్టిభ ,చాతక,క్రౌంచ,
కలహంస,భ్రమర,సంగత,సరిత్తులను
ఫల,కుసుమ,సమృద్ధపర్ణముల్ గలుగు
నారికేళ కపిత్థ నాగ తక్కోల
నారంగ లుంగ పున్నాగ లవంగ
పారిజాతామృత పాటలిప్రముఖ
చారుకుద్దాల భూర్జక సప్తపర్ణ
జంబీర పనస సర్జక కర్ణికార
జంబూప్రియాళు విశాల ఖర్జూర
కురవక వట బిల్వ కుంభి పలాశ
మరువక దాడిమ మాధవీ వకుళ
కుంద తాల తమాల కుటజ మధూక
చందన పిచుమంద చంపక క్రముక
మల్లికా సప్తతి మాలతీ నివహ
సల్లకీ సహకార సౌవీరవికచ
తిలక రంభాశోక తిక్తశాఖలును
వలనొప్ప నందనవనమునుఁబోలి
లలితమై నయనాభిరామంబు నగుచుఁ
దొలఁగక యినజుమాతులుఁడు నా ధరణి
తలమునఁబొగడొందు దధిముఖుబాహు
బలిమిచే ననిశంబు పాలితంబగుచు
సురుచిరమతి భానుసూనుని యాజ్ఞ
సురలకైననుఁ జొరఁజొప్పడనట్టి
వనవాటి దవ్వుల వరుసతోఁగాంచి
మనమున సంతోషమగ్నులై పొంగి
315-23
కొలఁదెఱుంగక తేనె గ్రోలి సోలుచును
నిలిచి నీల్గుచు మూల్గి నిద్ర చెందుచును
తెలివిగైకొని లేచి తీవ్రత గిట్టి
చలమునఁదేనె వసంతమాడుచును
తోఁకలు ద్రిప్పి గంతులు లీలవైచి
వీఁకమై నార్చుచు విపులసత్త్వముల
(?)గునిసిపాఱుచు నెగసి కొమ్మల వ్రేలు
చును నేలఁగూలుచు సొలయక మఱియు
(?)మ్రాఁకులెక్కుచు దిగుచు మఱలఁ
బ్రాకుచును

బోఁకలఁబోవుచు భూజభూజమున
కరుదార దాటుచు నడరి యాడుచును
నురువడిఁబాఱుచు నూలవెట్టుచును
జెనసి యొండొరుల శిక్షించి తిట్టుచును
వెనుకొని విహరింప వెస నటునొకఁడు
పండినతరువెక్కి పరిపక్వఫలము
లొండొండ నమలుచు నుండ నొక్కరుఁడు
బలువిడి వచ్చి యా బలిముఖుఁద్రోచి
ఫలములు గొని భూమిఁబడిన వానరుఁడు
పరువడిఁ దా నొరుపం డెత్తికొనుచు
నురువడిఁబాఱ నత్యుద్ధతిఁ దాఁకి
బలిముఖుఁడొక్కఁ డా ఫలములు గొనఁగ
మెలఁకువఁబైఁబడి మ్రింగు నొక్కరుఁడు
ఒక్కని వీపుపై కురికి యొక్కరుఁడు
ఒక్కటఁబడఁదన్ను నొక్కనిఁబట్టి
వాని శిరంబెక్కు వరుస నొక్కరుఁడు
పూనిక మెఱసి నేర్పున దొంతులగుచు
దిక్కుల నాడఁగాఁ దీవ్రత వచ్చి
యొక్కఁడు వారల నొగిఁగూలఁదన్ను
నొక్కఁడు వానిపై నున్నతి నెక్కు
నెక్కుడు భుజదర్ప మెసగ నిట్లేచి
ధీనిధుల్.....
.....

315-25

.....
తలఁగక నిల్చి పత్రములు ఛేదించి
మొలచిన కొమ్మలు మోటు గావించి
మలయుచుఁ.....

316-2

.....
.....వర్తించి
చెలఁగి బల్విడి గాసిచేసి బహుభంగి
తొలఁగక యీ గతిఁద్రుళ్లుచుండగను
నా లోన దధిముఖుం.....
.....

316-3

వనపాలకులఁబిల్చి వనమెల్లఁగలఁచి
చెనసి యీ గతి గాసిసేయువానరుల
వనభూమి వెడలించి వరశక్తియుక్తిఁ
జనుదెంచు పొందన్న సంరంభ మెసగఁ
జనుదెంచి యా వృక్షచరుల వీక్షించి
యినసూను వనమని యిచ్చ భీతిలక
చెలరేఁగి యిటుగాసిసేయ మీ కగునె?
తలఁగిపొందని వారిఁదర్జింపఁగినిసి
వనపాలకులఁబట్టి వరుసతోఁద్రోచి
వనచరుల్ వెసఁబాఱ వారి వారించి
యనిలతనూజుఁడిట్లనియె. మీ మదిని
బెనఁగొని భీతియుఁబ్రిదులఁగానీక
వనచరులార! మీ వలసినయట్ల
తనివార మధుఫలతతు లాస్వదింపుఁ
డనిన నా యంగదుఁడట్లనె పలుక
వనచరుల్ గ్రమ్మఱ వనభూమి చొచ్చి
యనుపమాటోపులై యందంద కదిసి
వనపాలకుల నఖావళి వ్రచ్చి తన్ని
పొడిచియుఁగఱచియుఁబోనీక పొదివి
విడువక మఱి బహువిధముల నొంప

నాతురులై వారలరిగి దధిముఖు
కా తెఱఁగెఱిఁగింప నతఁడు గోపించి
మొనకు వేగోట్లుగా ముయ్యేడు మొనలు
వనచరులును దాను వడి సాలతాల
ఘనశిలాయుధులునై కడిమి నేతెంచి
హనుమదాదులఁదాఁకి యానన ఓష్ఠ
పుటములు గటములుఁబొరిఁబొరి నదరఁ
బెట పెటఁబండ్లను బెట్టు గీటుచును
గొందఱ జంకించి కొందఱ మోఁది
కొందఱఁబడఁద్రోచి కొందఱ నొంచి
316-6
.....
ముడివడి నొగులఁగా మోము నొప్పించి
తడఁబడ మోముతోఁదలఁబ్రామి యురము
పొడిచి.....
316-7
ఒక కొంతవడి మూర్ఛనొంది వే తెలిసి
ప్రకటధైర్యంబునఁబ్రాణముల్ నిలిపి
తన యనుచరులనందఱఁదోడుకొనుచు
వనమొగి వెడలి దైన్యము నివ్వటిల్ల
316-9
నేపారి సొంపెల్ల నెడలి నెమ్మదిని
భూపాలుపదపద్మ.....
.....
వాపోవుకొనుచు లేవకయున్నఁజూచి
ఘనదయాదాక్షిణ్యకలితాత్ముఁడగుచు
నినజుఁడా దధిముఖు కిట్లని పలికె
వెఱవక లెమ్మెవఁడు వీరుఁడై నన్ను
నెఱుగక నిను నొంచ నేర్పడినాఁడు
ఎఱిఁగింపు మంతయు నేర్పడ నన్నఁ
దఱివేచి యినజుతో దధిముఖుఁడనియె
316-13
ఫల మధు పర్ణ పుష్పములు శూన్యముగ
గలఁచి నీ మధువని గాసిగాఁజేయఁ
గనుఁగొని వారలకడకు నేతెంచి
వనభూమి వెడలుఁడు వల దిటులుండ
నిది రాచవనమని.....
.....
316-14
బలియులై మును వనిఁబాలించువారు
విలసితమతి ఋక్షవీరుని యాజ్ఞ
ఫలదళమధుపుష్ప పంక్తులెన్నఁడును
జలనమొందని వనస్థలి నిట్లు మీర
లనుచితస్థితి నురుమాడఁగాఁదగునె?
యనుచు వారలఁగిట్టి యత్యుదగ్రతను
316-22
సౌమిత్రిమాట నిజంబు చింతింప
ధీమంతుఁడై యంత ధీరవర్తనుఁడు
ఆ వాయుజుఁడు తరుణార్క సన్నిభుఁడు
భూవరుసతి సీతఁ బొడగానఁబోలు
నతఁడు లోకోత్తరుం డతఁడు దక్కంగ
నితరుఁడు శక్తుఁడే? యీ పనిసేసి
చనుదెంచుటకు మహీజాత నా సీతఁ
గనుఁగొనకుండిన ఘనబుద్ధిమంతు
లనుపమాత్ములు నంగదాదివానరులు
మును దేవదానవముఖ్యులకైనఁ

జనుదెంచి చొరఁగ నశక్యమైనట్టి
వన మేల చొత్తురు? వరశక్తియుక్తి
వనమెల్లఁజెఱచి యా వనపాలకులను
బెనుపొందఁగడిమి నొప్పింపఁగాఁ
దగునె?
గొనకొని సీతఁగన్గొని ముదంబునను
జనుదెంచు కతమునఁజనవున బలిమి
నా వనచరులిట్టు లలవు పెంపునను
గావించినప్పుడు కమలాప్తకులుఁడుఁ
దన యనుజుండును దానును భాను
తనయుని మాట తథ్యంబని పల్కి
యనుమోదమునఁబొంది రాత్మలో నంత
నినజుండు దధిముఖుకిట్లనె మఱియు
316-23
రాముని కార్యనిర్వాహకు లగుచు
భీమసాహసమునఁ బృథులసత్కీర్తిఁ
గరమొప్పు ననిలజాంగదవీరవరులు
నిరుపమాత్ములు మాననీయులు మనకు
.....
ధీరతఁజని రామదేవుసన్నిధికి
వారలఁబుత్తెమ్ము వరశక్తియుక్తి
నా రామ మీవె పెంపారఁబాలింపు
మనవుడు విని మోదమాత్మ రెట్టింప
జననాయకునకు లక్ష్మణదేవునకును
జలజాప్తసుతునకు సద్భక్తి మ్రొక్కి
వలగొని ప్రణమిల్లి వాఁడంత నరిగి
317-1
.....
యనిలతనూజుని నర్థి మున్దోడు
కొని బలాన్వితులునై కూడి వే కదలి
.....
317-3
భ్రమరములు వారుచుఁబరువులెత్తుచును
.....
బలమేది పటపట పగుల నార్చుచును
శిలలు రాలఁగ శైలశృంగముల్ పెలుచఁ
దుమురు గావించుచుఁదోయదపంక్తి
క్రమము దీరఁగను వాలములు ద్రిప్పుచును
కిలకిలధ్వనులతోఁగెరలి నవ్వుచును
బలియురై యిబ్భంగిఁ బరతేరఁజూచి
యినజుఁడు రఘురాము నీక్షించి పలికె.
మనుకులతిలక! నీ మది చింతవోవ
విడిచి సంతసమున వెలయుము నీదు
కడిమిచే ననిలజాంగదవీరవరులు
వనజాక్షిఁబొడగన్న వారలు గాన
చనుదెంచుచున్నారు సంతసంబునను
కనుఁగొనుమా వారిఁగరమర్థిననుచు
మనుకులాధిపుని సమ్మతిని వారలకు
317-22
వఱపుదాఁకిన పుష్పవల్లియుఁబోలి
సరిఁగృశంబౌ బాలశశిరేఖ పోలె
నలిఁబంకదిగ్ధ మృణాళిక పోలె
నళియుత పుష్పమాల్యంబును బోలె
318-6
.....
.....మూర్ఛఁబోయె.
నప్పుడు సుగ్రీవుఁడాదిగాఁగపులు

తప్పక తమ బుద్ధి తవిలి బోధింప
318-14
.....
మనుకులేశ్వరుఁడు రామక్షితీశ్వరుఁడు
ఇనతనూజునితోడ నిట్లనె మఱియు
వనజాతహితపుత్త్ర! వారక వినుము
ఏ దెసఁజూచిన నెద్ది గన్గొనిన
నా దెసనెల్లను నర్థిఁ దా నగుచు
నా దృష్టిమార్గంబునను మది నెపుడు
వైదేహి పాయదు వరుస నొండెడను
వైదేహిఁ బొడగని వచ్చితి మనుట
వాదమో నిజమొ ధీవర! యదిగాక
మును నిమిషాంతరంబునుఁబాయనట్టి
యనఘాత్మ! మత్ప్రియ యవనీతనూజ
జనకజ యొక్కతె జలనిధిశైల
వనబహుళాంతరావాసిని యందు
నను నెడఁబాసి యున్నది యెవ్విధమున
ఘనవిరహాగ్నిచేఁ గ్రాఁగుచు నచట
జనకజఁ బాసి యిచ్చట నిల్వలేవు
తనువునఁబ్రాణముల్ తడయక యింక
జనకజ యున్న యచ్చటికిఁగొంపోయి
మనములో వగ నుడుపుమర్కటాధీశ!
అనుచుఁబ్రలాపించు నా రామచంద్రు
ననువంద నూరార్చి హనుమంతుఁడనియె.
వననిధి దాటి రావణుఁజంపి జగము
నను మోదమునఁగొనియాడ భూపుత్త్రి
జనకజఁగొనితేరఁజనవలె నింక
మనమున నెవ్వగ మానవె దేవ!
యని తెల్పఁదేఱి రామావనీశ్వరుఁడు
హనుమంతు మఱియును.....
318-20
.....
వినుతి కెక్కినయట్టి విమలవర్తనుఁడు
మా తండ్రి జనకుఁడు మహిమీఁదఁదన్ను
నే తెఱంగునఁబొంకఁడితఁడుర్వియందు
నాతత సత్యాత్ముఁడని మది నమ్మి
నీతియుఁబ్రీతియు నెఱిఁబెనఁగొనఁగఁ
దనకు నిచ్చినఁదెచ్చి తగదు నన్విడువ
నని విన్నపముసేయు మనియె నద్దేవి
319-3
చతురాత్ముఁడగుచున్న సౌమిత్రిఁజేరి
యతనితో నొక్క వాక్యము వల్కు మనియె
ననుఁదల్లిగాఁజూచు నా పాటు చూడఁ
దన కెన్ని భంగులఁ దగదని చెప్పి
వావిరి దండకావనములోఁ బరమ
పావనుండగు తన్నుఁబలికిన ఫలముఁ
గుడిచితి నని చెప్పు కొఱంతలెవ్వియును
దడవకు మని చెప్పు దయవుట్టఁబల్కు
మని విన్నపముసేయు మనియె లక్ష్మణున
కినజుండు మొదలైన గిరిచరులకును
వినయముల్ పల్కి యెవ్విధినైన వారి
నినకులులను వేగ నిటకుఁదెమ్మనియె
319-3
.....
వనచరాధిపులతో వలను మీఱఁగను
గొనకొని మఱి పూసగూర్చినపగిది
.....

యుద్ధకాండము

326-4

ధాత్రీశ! యింటింటఁదప్పక యగ్ని
హోత్రముల్ వెలుఁగుచు నోంకార మెసగు
నని రాఘవుఁడసాధ్యంబని తలఁచి
మనమునఁజింతింప మారుతి పలికె.
సత్యంబు ధర్మంబు శౌచంబు దయయు
నత్యంతశూన్యంబు లసురులయందు
నని పల్కుటయు సాధ్యమౌనని రామ
జనపతి ముదమందఁజతురుఁడై పలికె.
ననిలజ! మఱియు నేమైనను గలవె?
వినిపింపు మచ్చోటివిధమెల్లఁదెలియ
వినవల తనవుడు వినతుఁడై నిలిచి
మనువంశతిలకుతో మారుతి పలికె.

328-5

విరళమై శ్రీరాము వెల్లువ నడవఁ
బరమసంతోషసంభరితాత్ములగుచు
గవయుండుఁదారుండు గంధమాదనుఁడు
బవమానసూనుండుఁబనసుఁడంగదుడు
శరభుండు నలుఁడును జాంబవంతుండు
హరుఁడును మైందుండు నాదిగాఁగలుగు
వనచరపతులును వడి నేఁగుదేరఁ
జనుదెంచి.....

339-10

ఉత్తమస్త్రీలను నుడికించు పాప
చిత్తుండు చెడుట ప్రసిద్ధంబుగాదె?
యీ వెరవునఁగాదె యింద్రాణిఁగవయఁ
బోవుచు నహుషుండు భుజగమై పోయె?
యిట్టన నేల.....
.....

340-2

కోపంబుఁజలమును గోరలు గాఁగ
నేపఱి యుండుట యెఱగొంట గాఁగ
నమరంగఁ జెక్కున హత్తినచేయి
కమనీయ(తర)ఫణిఫణాకారంబు గాఁగ
నిజనఖంబులు మణినికరంబు గాఁగ
భుజయుగమధ్యంబు భోగంబుగాఁగ
దారుణంబైన.....
.....

341-20

సదమదంబుగ దిగ్గజంబులఁబట్టి
విదళింతునా? నభోవీథికై యెగయ
దట్టించి యలదేవతాపట్టణముల
నట్టిట్టు చేయుదునా? రూపణంగ
మూఁడగ్నులను బట్టి మునుకొన్నకడిమి
వేఁడిమి చెడఁజేసి విడుతునా? యిపుడు
వెఱ వగ్గలింప నే వేలుపులైన
నెఱిచెడకాజిలో నిలువంగఁగలరె?
నరులు వానరులును నా కెంతదొడ్డు?
పరికింప విపుడు నా బాహాబలంబు
దనుజాధినాథుని.....
.....

352-7

.....
వలనొప్ప దక్షిణవార్ధిలోఁబడియె.
నది శృంఖలద్వీపమం దనరారె.

నదియ త్రికూటాద్రియనఁ గడుమీఱెఁ.
నచటికి దేవేంద్రుఁ డర్థితో వచ్చి
పచరించి రాక్షసబాధకు వెఱచి
వచ్చి యచ్చట దాఁగవచ్చు నటంచుఁ
గ్రచ్చర నా విశ్వకర్మ రావించి
మెచ్చైనపురము నిర్మింపు మిచ్చటను
చ(చె)చ్చెరననిచెప్పి జరిగిన పిదప
దేవ! యా శృంఖళ (సింహళ)ద్వీపంబునందు
దేవేంద్రుపనుపున దేవతాశిల్పి
కరకౌశలమున లంకాపురంబనెడు(నఁగ)
పురము నిర్మించె నప్పురవరంబునకుఁ
గోటలే డొప్పు నక్కోటకోటకును
వాటమై నాల్గేసి వాకిండ్లు గలవు(డ్లనమరు).
('తఱచైనయట్టి' ఇత్యాదిగా నొక ప్రతి)
గగనంబు ముట్టి చుక్కలు రాయుచుండు.
పగరకుఁ జొరరాని బంగారుకోట
యా కోట లోనుగా నట చుట్టియుండు
వీకతోఁబొడవైన వెండి కోటొకటి
వాటమై యొప్పారు వడిఁగంచుకోట.
మేటియై చూపట్టు మించుక్కుకోట.
యిరవొందగా నొప్పు నిన్నకోటయును.
అరయ బ్రహ్మాభేద్యమౌ రాతికోట.
యెట్టును పగవారి కీక్షింపరాని
ఇట్టుకకోటొకటి (ండు)యీ రీతి నమరు.
నీ లంకఁగైకొని యేలిరి మున్ను
మాలి సుమాలియు మాల్యవంతుండు
బ్రహ్మచే వరములు వడసి గర్వించి
బ్రహ్మాదిసురలను భంజించి మించి
లోకంబులన్నియు లోలత గెలిచి
చేకొని సురలచేఁ జెలువగ్గలించి
యుండంగ దేవత లొగి హరిఁజేరి
మెండైన బాధల మెయి నెఱిఁగింప
వారి బాధలు దీర్ప వనజోదరుండు
సారించి ఘనశంఖచక్రముల్ దాల్చి
వడి వచ్చి రాక్షసావలి నెల్లఁదఱిమి
కడువేగమునను నక్కడ మాలిఁజంపె.
వడి చెడి యమ్మాల్యవంతుండు వేగ
కడఁగి సుమాలియుఁగంపించి పాఱి
వావిరి లంకలో వడి నిల్వలేక
వేవేగ పాతాళవివరంబుఁ జొచ్చి
చని రంత విష్ణుండు సకలదేవతల
దనుజబాధల మాన్పెఁదదనంతరంబ
పాడఱియున్న యా పట్టణం.....
.....
352-9
.....
తిరమైన శృంఖలద్వీపమధ్యమునఁ
గదిసిన మూఁడుశృంగంబులు గలిగి
యది త్రికూటాచలంబనుపేరఁబరగె.
నవిరళసురబాధ యైన చక్కట్ల
దివిజేంద్రుఁ డమరావతీపురిఁ బాసి
గొనకొని యందుండఁగూడుఁబొమ్మనుచు
ఘన త్రికూటాద్రిపైఁగట్టించెఁబురము.
శతయోజనముల విస్తారంబు గలిగి
యతులమై యోజనా లఱువది వెఱుపు
బలితంపుఁగొమ్మల పసిఁడికోటయును

విలసిల్లుమహిమల వెండికోటయును
గవగూడి యొప్పెడు కంచుకోటయును
రవిమండలముఁబోలు రాగికోటయును
గోటయవ్వల నుక్కుకోటయు ఱాతి
కోటయు నిట్టికకోటయుఁగూడి
లలితమై యొప్పెడు లంకాపురంబు
కలయంగ నిది విశ్వకర్మనిర్మితము.
నందులో నవకోటిహరనివాసములు.
పొందు రచ్చలకొట్టములు మూఁడుకోట్లు.
నలిఁబెద్దవీథులు నాల్గులక్షలును.
బొలుపొంద గోపురంబులు లెక్క లేవు.
తమయంతనే పోయి తమయంత డాసి
తమయంత నేసియుఁ దమ యంతఁబొడిచి
నెఱయ శత్రుల గెల్చు నిఖిలయంత్రములు.
తఱచు కోటలకెల్లఁ దగినయట్టళ్లు.
వేలుసూపినఁబట్టి విడువక మ్రింగు
వాలు నక్ర గ్రాహవర్గంబుతోడ
జలములు విషముల సార్థంబు సేసి
కలయంగఁజూడ నగడ్తలు పొలుచు.
మొనసిన (పొనరిన)కోటల పొడవేమి
సెప్ప?
నినుతేరు కొమ్మలయెడల వర్తిల్లు(ంచు)
మానైన మహిమతో మాల్యవంతుండు
భానుకులేశ! యా పట్టణంబేలు.
ననుజద్వయముతోడ నసురేశ్వరుండు
ఘనమందిరము లలంకారముల్ సేసి
(ల లంకాపురినిలచి).
ముగురు నక్కోటల మూఁడు శృంగముల
నొగి నివాసములుగా నున్న కాలమున
ననిమిషేశ్వరుతోడ ననుజన్ముఁడొకఁడు
చెనసి యుపేంద్రునిచేఁజచ్చుటయును
విఱిగిన నిర్జరుల్ వెంట నేతెంచి(వచ్చి)
తఱిమినఁబురి నుండఁ దాలిమి లేక
తన బంధువులతోడఁ దనవారితోడ
దనుజవల్లభుఁడు పాతాళంబు సొచ్చె(దూరె).
పాడఱియున్న యా పట్టణంబపుడు
రూఢిమై మఱి కుబేరుండు గైకొనియె.
నా ధనదునిఁదోలి యనఘ! మాయన్న
క్రోధించి లంకఁగైకొనియె. నెంతయును
(నా వల్లభుని దోలి యనఘ! మాయన్న
లావునఁగొనియె నీ లంకాపురంబు
నా దుర్గసవరణ యది చిత్తగించు
భేదింప శూలి కభేద్యంబు దేవ!)
తఱచైనయట్టి కొత్తళముల.....
.....
353-8
శంభుచేఁజంద్రహాసముఁగొన్నవాఁడు
దంభోళిధరుఁబట్టి ధట్టించినాఁడు.
అంతకు బలవంతుఁ డా కుంభకర్ణుఁ
డంతకు బలవంతుఁ డా యింద్రజిత్తు.
అనిమిషకంటకులైన బల్లిదులు
దనుజేశునకు లక్షతనయులు దేవ!
జ్ఞాతులతో బంధుజనుల లెక్కింప
ధాతకునైనను దరము గా దధిప!
అరయఁగుబేరాదు లరిది గాకున్న
విరచింపవచ్చునే విభవంబు కొలఁది?
వనజుం డతనికి.....

354-18

అనవుడు సుగ్రీవుఁ డా రఘురాముఁ
గనుఁగొని తన నేర్పు కలిమి నిట్లనియె.
శరణాగతత్రాణ చరితార్థయుక్తి
శరణాగతులఁబ్రోవఁజాలు నీ మహిమ
యవనీశ! రావణుం డాజిరంగమున
భవదీయనిర్ఘాత బాణపాతములు
వడలిలోఁదూరి గర్వము దక్కి యభయ
మడిగిన నెట్లగు ననిన రాఘవుఁడు
అట్టిద యైనను నతని నయోధ్య
పట్టంబు గట్టెదఁబ్రతిన యట్టిదయ
యనిన నర్కజముఖ్యులంగదాదులును
మనమున సంతోషమగ్నులై యిట్టు
లని పల్కుచుండంగ.....
.....

360-6

దినకరశశినిభ దేదీప్యమాన
ఘనమణిభూషణకనకాంబరములు
కానుక లిచ్చి గద్గదకంఠుఁడగుచు
మానైనభక్తి నిర్మలచిత్తుఁడగుచుఁ
గర పద్మములు.....
.....

361-15

పనసుండు నలుఁడును బావకనేత్ర
వినతులు నలుఁడును వేగదర్శియును
గవయుండుఁదారుండు ఘనుఁడింద్రజాలుఁ
డవని ధూమ్రుండు సుద్ధతబలశుకుఁడు
నరుదైన పాటలుం డా వృషభుండుఁ
గరమొప్ప హరుఁడును గంధమాదనుఁడు
శరభుండు హరియును శతబలి వెలయు
హరిరోమవక్షుండు నా సుషేణుండు
నురువడిఁగేసరి యుల్కాముఖుండుఁ
దిరముగా మైందుండు ద్వివిదుండు మఱియు
దధిముఖుండును మహోద్ధతి వీరు మొదలు
నధికులు.....

363-4

తరణికులుండగు ధరణీశుపాద
సరసిజంబులకును సాష్టాంగ మెఱఁగి
ఫణిరాజభూషణుఁ బరమేశుపుత్త్రు
గణనాథునకు నమస్కారంబుచేసి
యరయోజనంబైన.....
.....

367-11

.....
కలితదక్షిణకరాగ్రమున దువ్వుచును
ఇది సేయు భక్తికి నేను మెచ్చితిని
వదలక వైకుంఠవాసంబు గలదు
దీనికి నని పల్క దినపసూనుండు
మానుగా సౌమిత్రి మఱి విభీషణుండు
ననఘుఁడైనట్టి యా యంబుధీశ్వరుఁడు
దనుఁజేరి కొల్వంగఁ దామరసాప్త
నందనుచేతికి నలువార నిచ్చి
చందన.....

367-17

పరువడిఁ దరులతాపాషాణశైల
గురుభూజములు దెచ్చి కొమ్మని యిచ్చి

పనిగొని కట్టిరి పదియోజనములు.
గొనకొన నలుఁడును గొనసాగఁగట్టె
నప్పుడు రాఘవుఁ డానందమంది
యుప్పొంగు వేడుక నొనర సుగ్రీవ
సౌమిత్రులంగద సామీరి నీల
యామినీచరవిభులాదులఁ గూడి
కనుఁగొన.....
.....
369-16
తడయక వనచరదళము లేతెంచు
కడుసంభ్రమముఁజూచి ఘనధనుర్ఘోష
మడరింప బ్రహ్మాండ మవిసినట్లయ్యె.
నుడువీథిఁ[1]జుక్కలు నురలె మ్రోయుచును.
బెడిదంబుగా భూమి[2]బెగడొంది యళికె
నుడుకారి వైదేహి యుల్లంబు చెలఁగె.
(నడరి లంకాపురి యట్టిట్టులయ్యె.
వడి భయంపడిరి క్రవ్యాదులందఱును)
ఖండపరశు శిరఃకంపంబు సేసె.
దండిరాక్షసులెల్లఁ దల్లడపడిరి.
(కెరలెడువారాశి క్రిందుమీఁదయ్యెఁ.
దరమిడి ఫణిరాజు తలలటు వాంచెఁ.
దనరిన మేరువు తలక్రిందులయ్యె.
ఘనభీతి దిక్కరుల్ కంపంబు నొందె.
ననయంబు బిట్టుల్కె నాది ఘోణియును.
గొనకొని క్రిందటి కూర్మంబు వణఁకె).
నంత నా వృత్తాంతమంతయు నెఱిఁగి
యంతరంగంబున నలుక దీపింపఁ
జారులచే రామజనపాలు రాక
యా రావణుఁడు విని యఖిల [3]దానవులఁ
బిలుపించి నవరత్నపీఠంబునందుఁ
గొలువున్నవేళ నొక్కొలువులోపలికి
నంత నా వృత్తాంతమంతయుఁ దెలిసి
చింతించి కైకసి చిడిముడిపడుచు
వంత నొందుచు మాల్యవంతుఁబిల్పించి
యెంతయుఁబొగులుచు ననియె నాతనికి.
నలఘువిక్రమశీలుఁ డా రామవిభుఁడు
చలమున వానరసైన్యంబుతోడ
విడిసె సువేలాద్రి వినుమింక లంక
[4]చెడియెఁదప్పదు రాముచే నిటమీఁద
(సరవితో నట బ్రహ్మశతము గాచినను
ఉరువడి రఘురాము ఊరక పోఁడు).
పద[5]పడి మనమింకఁబంక్తికంఠునకు
విదితంబుగా సీత విడుమని బుద్ధి
చెప్పుదమన(ట)మె(యె)న్ని చెప్పిననతఁడు
చెప్పిన బుద్ధులు చెవియొగ్గి వినఁడు.
అనువుగాఁ దలిదండ్రులైనట్టివారు
తనయుండు ధర్మంబు దప్పినయెడల
తగ బుద్ధి చెప్పుట తగవు ధర్మంబు.
నగునంచుఁజెప్పుదు రనఘులు బుధులు
వినుము నాకును మున్ను విశ్రవసుండు
వినుపించె నన్నియు విశదంబు గాఁగ
నని పరమరహస్య మతనికిఁజెప్ప
విని మాల్యవంతుండు వెఱఁగంది కూఁతుఁ
గనుఁగొని యయ్యేవి కా కేల మాను?

1.నుల్కలు. 2. బెట్టుగనదరె. 3.మంత్రులను 4. చెడును దప్పదు బ్రహ్మ శివులు గాచినను. 5. డింక మనము నాపంక్తి

మన బుద్ధి వినఁడని మానంగరాదు.
అమ్మ! నీవును నేను నా దశాననున
కిమ్మహాగోప్యంబు లిన్నియుఁదెలియఁ
జెప్పంగవలయు నేర్చిన నీతులెల్ల.
నిప్పుడే కదలుద మిది వేళ గాన,
వలనొప్పఁగా విశ్రవసబ్రహ్మపలుకు
దలపోయ నెవ్వరు దప్పింపలేరు.
చెప్పుము నీవు నేర్చిన బుద్ధులెల్ల
నొప్పుగా ననవుడు నువిద యా క్షణమె
పసిఁడిపల్లకిమీఁదఁ బసమించనెక్కి
అసముతో నచ్చరలందంద [1]మోవ
ధవ[2]ళాంబరంబులు తరుచుగాఁగట్టి
ధవళ[3]శంఖంబులు తరుచుగా మ్రోయ
ధవళచందనములు ధవళాక్షతములు
ధవళభూషణములుఁదలకొన్న ప్రేమ[4]
నవిరళంబుగ సభ నందఱి కమరఁ
దవిలి దివ్యాంగనాతతి వెన్క నడవ
సుతభృత్యహితమంత్రి సోదరుల్ నడవ
మతిమంతులైనట్టి మంత్రులు నడవ
శ్రుతిపారతంత్రజ్ఞ సూనృతుల్ నడవ
వ్రతధర్మగుణజాల వర్తనుల్ నడవ
కిన్నర గంధర్వ గీర్వాణ యక్ష
పన్నగ ఖగ సిద్ధ భామలు నడవ
వంకృతి యను మాల్యవంతునిదేవి
సంకృతి యనుమాలిసతి[5]కేతుమతియు
మానితంబైన సుమాలి తన్వంగి
దానవాంగనలు గొందఱు వెంట నడవ
ముగ్గురుతల్లులు ముందఱ వెనుక
డగ్గఱి నడవంగ ధవళచామరలు
గరుడగంధర్వాది కాంతలు వీవ
నరుగుచో నాట్యంబు లచ్చరల్ సేయ
బంధురంబుగ మిత్రభ్రాతలైనట్టి
బంధుజనంబులు బలిమితో నడవ
యూపా[6]క్షుఁడతికాయుఁడొగి విరూపాక్షుఁ
డేపున ముందఱ నేచితో నడవ
ముదుక కుప్పసములు ముదమొప్పఁదొడిగి
ముదిసిన రాక్షసముదితలు నడవ
సందడిఁగదుముచు సాహో యటంచు
ముందట ఫణిహారముఖ్యులు నడవ
గురుతరబహువేదఘోషంబుతోడ
సరిలేని యా బ్రహ్మసభతోడ నడచి(వఁ-జం)
చంద్రదీధితులతో శారదాదేవి
ఇంద్రుమందిరమున కేతెంచుకరణి
మందారచంద్రికామల్లికాశ్వేత
[7]కందరహిమశైల కర్పూరహార
చందనగోక్షీర శరదిందు కాంతి
నందమై విలసిల్లు నభినవస్ఫురణ
మందాకినీదేవి మఱి దివి నుండి
బృందారకులుఁదానుఁబృథివి కేతెంచి
విలసిల్లువిధమున వీక్షింప నొప్పి

1. కొలువ. 2. ఖాత పత్రముల్ .. బట్టి. 3. చామరములు ధవళమాల్యములు. 4. పసిఁడిపల్లకి నెక్కి ప్రాభవమొప్ప- నసమున మోచిరా నప్సరస్ స్త్రీలు - యుక్తంబుగాఁగొంద ఱుడిగముల్ సేయ- ముక్తాతపత్రముల్ ముదముతోఁబట్ట- దనుజకామినులంత ధవళచామరము- మన మారఁ గా బట్ట మంత్రిపుంగవులు-చనవునఁ దనుఁజేరి చయ్యన నడవ-గురుతర బహువేద... 5.కేశినియును. 6. క్షరుధిరాక్షులొగి విరూపాక్షు. 7. కందళ.

కలితవిలాసమై కైకసికేల?
వరరత్నమణిగణవలయముల్ మెఱయఁ
గరమొప్ప ముత్యాలకంఠమాలికలు
వెఱవారఁ దనమేన విలసిల్లుచుండ
మెఱుపులఁ దగుశుభ్రమేఘమో యనఁగ?
దీపించునాదిత్య తేజమో యనఁగ?
నేపారి యెంతయు నిభములు నడవఁ
బ్రబలనీలాంబుదపటలమో యనఁగ?
నిబిడమై రాక్షసనిచయంబు నడవ
రథసింధుఘోటకరాజి సైన్యంబు
పృథివి బీటలువాఱఁబెల్లుగా నడవ
వనజోదరునిపుత్త్రి వాహినుల్ గొలువ
నెనయంగ నజుసభ కేతెంచె ననఁగ?
నమృతవారిధి పొంగి యమలతరంగ
విమలమై యట వెల్లివిరిసెనో యనఁగ?
నరిది నక్షత్రంబులన్నియు వచ్చి
గురిగాఁగ నొకచోటఁ గూడెనో యనఁగ?
నుదధిముత్యములెల్ల నొక త్రోవ వచ్చి
పొదిగొని యట మున్ను పొడమెనో యనఁగ?
[1]గురుతైనకప్రంపుఁగొండలో యనఁగఁ?
దిరమైన వెన్నెలతేటలో యనఁగ?
యుక్తంబుగాఁదన్ను నువిదలు చేరి
ముక్తాతపత్రముల్ ముదముతోఁబట్టఁ
బ్రాభవంబొప్ప సంభ్రమమున నప్పు
డీ భంగిఁగైకేసి యింద్రారిసభకు
నభినవస్ఫురణమై నమర నేతేర
విభవ[2]శుభాచారవినుతులు సెలఁగ
శుభలీలఁగైకేసిఁజూచి రావణుఁడు
రభసంబుతో గద్దె రయమున డిగ్గి
ముదమునఁబ్రణమిల్లి మునుకొని మఱియు
ముదితకు నందంద మ్రొక్కి కైదండ
ప్రమదంబుతో నిచ్చి పల్లకి డించి
యమరారి గొనివచ్చి యాస్థానమునకు
తన భద్రపీఠంబు దరియంగ నొక్క
కనకాసనంబిడఁ గైకసి యందుఁ
గూర్చుండి తల్లులఁగూర్చుసోదరులఁ
గూర్చిన భక్తితో గూర్చుండుమనియె.
నంతరాంతరముల నందఱు నిట్టు
లంతంతఁగూర్చుండి రర్హపీఠముల
నంత నా కైకసి యనుమతిఁజేసి
చింతామణీభద్రసింహాసనమున
దానవేంద్రుండును దత్ప్రకారమున
నూనిన సంతోషమొప్పఁగూర్చుండి
[3]యుండి యా రాక్షసయోధులనెల్ల
[4]నొండొండ యాసనయుక్తులఁజేసి
యచలితమతిమంతు నమ్మాల్యవంతు
నుచితాసనంబున నుండఁగాఁబనిచె.
నా వేళ రావణుం డమరవల్లభుని
భావంబుఁగైకొని భాసిల్లుచుండె.
నలయుమ్రోఁతయులేని యంబుధికరణి
నలబలంబుడిగె నా యసురేశుకొలువు
నా లోన నమరారిహస్తముల్ మొగిచి
కైలాసనిభ[5]కాంతి కైకసి కనియె

1. ఇక్కడ కొంతమేర ఒక్కొక్క ప్రతిలో నొక్కొక్క తీరున నున్నది . 2.కులా 3. యొప్పనా, యుప్పొంగు. 4. నొప్పారుగద్దెల నుండంగ.5. మూర్తి

జనని! నీ విబ్భంగి జననులతోడ
నెనయంగ నా సభ కెన్నఁడు రావు
తాలిమితో నేఁడు తలమోచి మీర
లేల విచ్చేసితి రెఱిఁగింపుఁడనిన
నప్పుడు కైకసి యా మాల్యవంతుఁ
దప్పక కనుఁగొని తగ నీతి మెఱసి
ప్రాభవస్ఫురణమైఁబంక్తికంధరుని
శోభనగుణలీలఁజూచి యిట్లనియె.
(మానవాధిపుదేవి మదిలోనఁగోరి
కానకు (ను)ండఁగఁ దెచ్చుకతన నింతేసి
కార్యంబు వుట్టె నా కమలాప్తవంశ్యుఁ
డార్యరక్షణకునై యఖిలంబు నెఱుఁగ
దశరథసుతుఁడునై ధరణి జన్మించె.
విశదంబుగా నీకు వినుపింతుఁదెలియఁ
దొల్లి మీ తండ్రి నాతో నొక్కవార్త
తెల్లంబుగా విచ్చి తెల్పె నా ఘనుఁడు)
తెలియంగ నాకు నీ దివ్యరహస్య
మెలమిఁజెప్పినవార్త యెఱిఁగింతు వినుము.
సురలు బ్రహ్మాదులు సొరిదిమై మునులు
గరుడగంధర్వులు ఖచరవల్లభులు
వరుణకుబేరులు వాయువాదులును
తరుగనిభీతితో[1]ఁదల్లడపడుచు
దమ తమ యిడుమలు తమపాటులెల్ల
(తమ నేలుస్వామియౌ ధాతతోఁజెప్ప
విని యబ్జభవుఁడును వెఱఁగంది సురల
కనియెఁజిత్తంబున నలుక దీపింప
సురలార! మీ కింత స్రుక్కంగ నేల?
గరుడవాహనుఁడును గైలాసవిభుఁడు
మీకు మేల్ సేతురు మీరు నా పల్కుఁ
జేకొని కైలాసశిఖరంబునకును
వైకుంఠమునకును వారక పోయి
మీకున్న బాధలిమ్మెయిఁజెప్పుఁడనుచుఁ
బరమేష్ఠి వారికిఁ బరమరహస్య
కరములు చెప్పి దుఃఖము వాసి మీరు
వేంచేయుఁడనవుడు వెరవొప్ప వారు
నించిన సంతోష మెసగ నేతెంచి
ముని యక్ష గంధర్వముఖ్యులతోడ
వనజసంభవసుతు వరనందికేశు
కని మ్రొక్కి తమకైన గతి విన్నవింప
విని విస్మయంబంది విష్ణునికడకు
పొందు మీ శ్రమ హరి పోఁగొట్టుననుచు
ఖండేందుధరుఁడన్నఁగదలి యా క్షణమె
వారందఱును పాలవారిధికడకుఁ
జేరంగఁబోయి రాజీవలోచనునిఁ
గాంచి దండము పెట్టి కన్నుల నీరు
నించి దుఃఖితులైన నివ్వెఱగంది
యిదియేమి సురలార? యిబ్భంగి మీరు
మొద(పొది) విన శోకాబ్ధి మునుఁగంగనేల?
యనవుడు సురలును నమ్మునీశ్వరులు
వినుపించి రెంతయు విశదంబుగాను
రావణుపనుపున రాక్షసవరులు
ఏ విధి నేతెంచి యెందున్న సురలఁ
గాల్చుచునున్నారు కరుణ లేకింత
కాల్చినపిమ్మటఁ గలుగునె శుభము?)

1. దను జారిఁజేరి.

రావణకుంభకర్ణాది రాక్షసుల
నేవగఁద్రుంచి మమ్మీడేర్పు మనుచు
నభయదానము వేఁడ నా కృపాంభోధి
అభయదానంబిచ్చె నమరులకెల్ల.
నినకులంబున జనియించి రాక్షసుల
ననిలోనఁదునిమెద నవలీల ననుచు
వరమిచ్చి సకలదేవతల వీక్షించి
తరుచరులై మీరు ధరణి జన్మించి
యనిలోన నాకుఁదోడగుఁడని పలికె.
ననిచెప్పె మీ తండ్రి యా రీతి నిప్పు
డమరులు వానరులై పుట్టి రెలమి
నమరకంటక! నిన్నునణఁప శ్రీహరియు(యె)
వనజసంభవుఁడిచ్చువరము[1]హరింప
నినకులంబునఁబుట్టె [2]నిందఱుఁబొగడఁ
జెనఁటితాటకఁజంపెఁ జిన్ననాఁడేచి
మునియాగరక్షణంబును జేసి కాచెఁ.
బదధూళిచే శిలఁ బడఁతిగాఁజేసె.
వదలక జనకభూవరునింటిలోన
ధరణిపై బ్రహ్మ[3]ఇంద్రాదిదేవతలు
(అరుదరుదని వేడ్క నభినుతుల్ సేయఁ
బొరిఁబొరిఁదా నొక్క పుడకకైవడిని)
హరువిల్లు మోపెట్టి యవలీల విఱిచె(చి)
జనకభూపతి తనూజను బెండ్లియాడె(డి).
మొనసినపరశురాముని భంగపఱిచె
తన తండ్రి వచనంబు దనరార నిలిపి(లుప)
జనకజాలక్ష్మణసహితుఁడై వెడలి
వనములఁదపసులై వర్తింపుచుండి
మునులకు నభయంబు ముదమొప్ప నిచ్చి
యెనయ విరాధుని నేచి కబంధుఁ
దునుమాడి విడువఁడే దోషాచరేంద్ర!
వెఱచి తపుడు గాదె వేయుభంగులను?
వెఱవకుండితివేని వేఱే(యే)ల? నీదు
చెలియలిముక్కును జెవులును బట్టి
బలిమి[4]ని గోసిన పగ గెల్వరాదె?
అనిలోన ఖరదూషణాదులవధయు
విని యూరకుండుట వెఱచుట గాదె?
మారీచు నొక కోల మడియించునప్పు
డూరక యొకవంక నొదిఁగి యుండితివి
రాముని[5]ముదలించి రమణిఁదేలేక
యేమఱుపాటున నెలనాఁగఁ గొనుచు
వెనువెన్కఁజూచుచు వెలవెల నగుచు
[6]నెనయ భీతిలి దెసలె(కె)ల్లఁబాఱుచును
వచ్చితిగాక భూవరుల జయించి
వచ్చితే? నీ వోడి వచ్చితిగాక!
నచ్చుగా రఘురాము నబ్జాక్షి నీవు
మ్రుచ్చిలి తెచ్చుట మగతనంబగునె?
(నాఁడె కాల్పవె నిన్ను నరనాథుదేవి
వేఁడికోపాగ్నులు వివరించి చూడ)
వాలాన నినుఁగట్టి వారిధుల్ ముంచు
వాలిఁజంపుట నీకు నోడుటగాదె?
యిన్నేలసుమ్మివి యినకులేశ్వరుఁడు
మున్నీరు బాణాగ్రమునకును దేఁడె?

1.పాలించి-యి. 2. నిద్ధరఁదలఁప. 3.రు. 4. ఁగోసిననాఁడె. 5. నెదిరించి. 6. మనమున బెగడొంది మరలి చూచుచును.

నేఁడోడితే రామనృపశేఖరునకు?
నాఁడోడితివి గాదె? నాకేశవైరి!
మాటిమాటికి బేలుమనుజు లటంచు
నేటి కాడెదు కడు నింత గర్వించి
ఘనతపోమహిమకుఁ గరుణించి నీకు
వనజసంభవుఁడు దా వరమిచ్చువేళ
నరుల నెన్నక తప్పి(ప్పె) నాఁటితప్పెల్లఁ
దరమిడి నేఁడిదె తలకూడె నీకు
గెలుపేది? యిఁక నీకు గీర్వాణవైరి!
చలమునఁగులమెల్ల సమయింతుగాక!
ఏటి కిన్నియుఁజెప్ప నిట కొకక్రోఁతి
దాటి వారిధి మహోదగ్రుఁడై వచ్చి
యినకులుపంపున నేచి యా వాయు
తనయుండు ధైర్యంబు దర్పంబు మెరయ
లంకలోపలఁజొచ్చి లంకశోధించి
లంకలోపలఁగల్గు లావెల్ల నెఱిఁగి
లంకిణిఁబరిమార్చి లలి శంకలేక
లంకెల్లఁగాలించి లఘులీలఁబోయి
జానకిఁబొడఁగాంచి జననాథుసేమ
మూనిన భక్తితో నొప్పంగఁజెప్పి
(ఆనందభరితుఁడై యా ముద్రికపుడు
జానకి కిడి రాము జయమొప్పఁజెప్పి)
మరలి పోవుచు నీదు మధువనంబెల్లఁ
బెఱికి కావలివారిఁబెక్కండ్రఁజంపి
యక్షకుమారుతో నసురాధిపతుల
నక్షణంబున నెందఱైనను జంపి
బలిమి శౌర్యస్ఫూర్తిఁబచరించి నిన్నుఁ
(దొలఁగక సభలోనఁదృణముగా నాడె
తలకొని యా రాత్రి దనుజులనెల్లఁ
బొలుచునిద్రలతోడఁబొరిగొన్నవాఁడు)
ఆ విమానములెక్కి యసురేశ! దివికిఁ
బోవంగ సురవరుల్ పొరిఁబొరి నగరె?
యింతచేసియు మఱి యేపారుశక్తి
నెంతయు నెదురు లే కేచి పెల్లార్చి
నీవును నీ వారు నెఱిచెడి చూడఁ
బోవఁడే యలవాయుపుత్త్రుండు దొలుత
(వాలికి నెక్కు దా వాయునందనుఁడు
వాలాగ్రమున లంక వడిఁజుట్టిపట్టి)
[1]గురుతుగాఁబెకలించికొని పోయి రామ
ధరణీశుముందటఁదడయక పెట్టి
తెచ్చితి[2]కొమ్మన్న దేవేంద్రవైరి!
యచ్చట నీ సత్త్వ మది యేమిసేయు?
నటుగాక యీ లంక నగలించి పట్టి
తటుకున[3]ధరణిపై దట్టించినపుడు
చిందరవందరై[4]చిదిసి పల్వగల
నందఱు మ్రగ్గరే? యమరు లుప్పొంగ
(మిగిలి సత్త్వముతోడ మేరువుఁదెచ్చి
తగు నంచు లంకపైఁదా వైచునేని)
కలయంగ లంకలోఁగలవారలెల్ల
నలియ నడ్చినరీతి నలినలి గారె?
పొంగి యంభోరాశి బొరలంగ లంక
క్రుంగి కూర్మముఁబోయి కూడదే యకట!
తెరలించి యరచేత దీకొని యడువ
మఱియుఁదా నటు రూపుమాయదే లంక?

1. గురుసత్త్వమునఁబెర్కికొ 2.బొ 3. నేలతోఁదాటించెనేని 4. చెదరి.

వరుసతో నిటు పెర్మివైచినఁబోదె?
తెఱఁగొప్ప నీ యేడుదీవులు గడచి
పదముల నులిమిన భస్మమై పోదె?
పొదిగొన్న యీ లంక పొడవెల్ల నణఁగి
ధరణీశ్వరునియాజ్ఞ తలపోసి పోసి
మరలుచుఁబలువగ మారుతసూతి
వలదని యూరక వడిఁబోయెఁగాని
యలిగి యా పుణ్యుండు నటు సేసెనేని
వలదని వారించు వారెందుఁగలరె?
అలర బ్రహ్మయు వచ్చియాఁగిన వినునె?
అతనికి నీ వోడి తసురాధినాథ!
అతని యేలికను నీవని నెట్లు గెలుతు?
వనచ[1]రులని కదా వాలుచున్నావు
వనచరులను గెల్వవశమె యానాఁడు?
వనచరుచేఁ జేటువచ్చుఁ బొమ్మనుచుఁ
గొనకొని నంది దాఁగోపించి [2]నీకుఁ
బాయ కిచ్చిన శాపఫలమెల్ల [3]నీవు
వాయుపుత్త్రునిచేత వాలిచేఁ[4]గనవె?
అసురేశ! వీరు దా రమరులుగాని
కొసరక వసుధపైఁగ్రోఁతులు గారు
కోలాహలాభీల కుపితలాంగూల
వాల నఖ క్రూరవదన దంష్ట్రములు
వాలాయుధములుగా వాలువానరులు
నీలాభ్రకాచల నిబిడకాలోగ్ర
శైలచరాచర చటులాంధకార
తాలాంకసంకాశతనువులు గలిగి
కాల కాలానల కాలరుద్రులను
బోలి చరించెడు భుజపరాక్రములు
ఫాలాక్షుఁడాదిగా బ్రహ్మాదిసురలు
నీ లీలఁబుట్టిరి యిలమీఁద వచ్చి
నీ లంకయును నిన్ను నిఖిలరాక్షసుల
గూలఁద్రోయుటకునై ఘోరరూపముల
భూలోకమున వచ్చి పుట్టిరిగాని
యీలాగు వనచరులెందైనఁగలరె?
అలఘుండవై నీవు నఖిలలోకములు
చలముపెంపున గెల్చి చనుదెంచునపుడు
(?)కిన్నర గంధర్వ కింపురుష యక్ష
పన్నగ గుహ్యక పక్షీంద్ర సిద్ధ
సుర దైత్యమునివర సుదతులనెల్లఁ
జెరఁబట్టినాడవు చెచ్చెర నీకు
వరకాంతలందఱు వడవడవాడి
పరకాంత నెపమున భస్మమై మీఁదఁ
గులముతో బలముతోఁగూ[5]లుఁబొమ్మనుచు
నలిగి శాపంబిచ్చి రది సమకూడె
వాలి మున్నాదిగా వరుసతో నిన్ను
వాలినబాధల వడిఁబెట్టి చనఁడె?
వాలికి నెక్కు డా వాలినందనుఁడు
వాలికి నెక్కు డా వాయునందనుఁడు
వాలికి నెక్కు డా వాలి సోదరుఁడు
వాలి నిన్ రణములో వధియింపలేరె?
వాలిన కణఁకతో వచ్చెద రింక
(నీలా గహంకార మేటికి వినుము
సోమించి యిట బంధుసుతులతోడుతను)
సౌమిత్రి నినుఁబట్టి సమయింపలేఁడె?

1.రుల్ నీవన్న వాలు చుండుదురు. 2.నాఁడు 3.నేడు,నిపుడు 4. గలిగె 5.లిపొ

మఱియొందు చెప్పెద మనుజాశనుండ!
ఇరవంద నీవును నెఱుఁగుదు వినుము
రామలక్ష్మణు లేల? రణము దానేల?
కోమలి యా సీత కోపానలంబె
యరుదుగా బ్రహ్మరుద్రాదిదేవతలు
వరదులై నీ కిచ్చు వరములతోడ
హరుఁడొసగిన చంద్రహాసంబుతోడ
నరయ[1]మూడరకోటియాయువుతోడఁ
గైలాసమెత్తిన ఘనశక్తితోడఁ
జాలస్వర్ణముతోడ సంపదతోడఁ
దక్కక భుజబలదర్పంబుతోడ
దిక్కరి నిభమైన దేహంబుతోడ
రాక్షసకులముతో రావణ! నిన్ను
నీ క్షణంబునఁబట్టి యెరియింపలేదె?
పరమపతివ్రత పతియాజ్ఞ మీఱ
వెఱచి యూరక యుండి వ్రేగెడుఁగాని
మిడుకుచు నీ పాలిమృత్యుదేవతయుఁ
దొడరి నిన్ బ్రేరేచి తోడ్కొనిపోవ
ధర్మపతివ్రత దగ దన కేల?
కర్మవశంబునఁ గైకొని తెచ్చి
యఱిముఱిఁ జెఱఁబెట్టి[2]తా పుణ్య[3]వతిని
పెరిఁగి ముంగొంగునఁబెట్టిన వహ్ని
నిన్ను నీ కులముతో[4]నీ వారినెల్ల
నెన్నిభంగులఁగాల్ప కేల పోనిచ్చు?
నసురేశ! యది యెట్టిదని యంటివేని
విసువక నీవు దిగ్విజయంబు సేసి
యకలంకమతిఁబూని యమరుల గెల్చి
సకలలోకంబులు జరియించునపుడు
ప్రథమయుగంబున బ్రహ్మర్షివరుఁడు
ప్రథితోరుసుజ్ఞానపరమార్థవిదుఁడు
పరమసాత్త్విక కుశధ్వజుఁడనునృపతి
వరపుత్త్రి యగు వేదవతి[5]కన్యయచట
(పరువడి హరిఁదనపతిగాఁగఁ గోరి
స్థిరమతిఁదపమును జేయుచుండఁగను
గరిమ నీ వాసతిఁగలయఁదలంప
మఱి వీతిహోత్రునిమాడ్కిని గెరలి)
పరమపతివ్రత పాపాత్మ! నీదు
వరగర్వమంతయు వమ్ముగాఁజేసి
సుతులతో సతులతో సోదరులాది
హితులతోఁబతులతో నిందఱితోడ
నమితవిక్రముఁడైన [6]హరిచేత నిన్ను
సమరంబులోపలఁజంపింతు ననుచు
నఱిముఱిఁగోపించి యా ధర్మశీల
మఱుఁగుచు శపియించె మఱచిపోయితివె?
ఆ సతి యా సీత యాదిశ్రీలక్ష్మి
భూసుతయై పుట్టె భువనరక్షణకు
నాదినారాయణుండంబుజోదరుఁడు
వేదవేద్యుఁడు రామవిభుఁడై వాఁడు
(అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుఁడు
మఖరక్షకుఁడు రామమనుజేంద్రవిభుఁడు
కరుణాపయోనిధి గాంభీర్యధనుఁడు
అరవిందభవుఁగన్న యాదిదేవుండు
అసురుల మర్దింప నమరులఁబెంప
వసుమతి రక్షింప వచ్చె విష్ణుండు)

1. నేఁబదిలక్షలాయువు. 2. యా. 3. సాధ్వి. 4. నీదు మానమును. 5. ని గలంప, మతిఁగలఁప. 6. యతనిచే.

ఎఱుఁగను నీవును నెంతటివాఁడ
వెఱుఁగరు బ్రహ్మరుద్రాదిదేవతలు
జగములు వెలికిని జతురత నిడుచు
మగుడంగ లోనికి మాయచే నడఁచు
రవిజాలకుడ్యరంధ్రంబులయందుఁ
దవిలి పర్వెడు రేణుదట్టంబుపగిదిఁ
గూడి యొక్కొక రోమకూపంబునందు
వాడవాడలఁ బుట్టి వర్ణనకెక్కి
కొలఁది నజాండముల్ కోటానకోటు
లలవడ నెప్పుడు నాడుచునుండుఁ
బుట్టించుఁబెరిఁగించుఁబొలియించుఁ
బిదప
నిట్టెందుఁదాఁగాక యేకమైయుండు
నతఁడిన్నిటికిఁగర్త యతనితో నెదిరి
ప్రతి నోర్వఁదలఁచినఁబాపంబుగాదె?
చెదరి లోకములెల్లఁజెడిన పిమ్మటను
వదలక యుండెడువాఁడువో యితఁడు
శరణని యున్న యా సామజవరుని
కరుణ లీలాభూతిఁగాచె నీ విభుఁడు
మధుకైటభులతోడ మహిని రాక్షసుల
నధికతేజస్ఫూర్తి నణఁచె నీ ఘనుఁడు
చొచ్చి సోమకుఁద్రుంచి శ్రుతులెల్ల వేడ్కఁ
దెచ్చి బ్రహ్మకు నిచ్చి దీపించె నితఁడు
అమృతాబ్ధిఁ దర్పించి యమృతంబు వడసి
అమృతంబు సురలకు నర్థితో నిచ్చె
భాసురంబుగ దైత్యుఁబట్టి శిక్షించి
భూసతి నెత్తిన పుణ్యుఁడీ ఘనుఁడు
కడఁగి బాలునిఁగావఁగంబంబునందుఁ
బొడమి కాంచనకశిపునిఁ జీఱె నితఁడు
ధరణి మూఁడడుగులు దా నర్థి వేఁడి
పెరిగి యా బలిఁజెఱఁబెట్టె నీ ఘనుఁడు
రాజసంబున భృగురాముఁడై పుట్టి
రాజులఁద్రుంచిన రణదక్షుఁడితఁడు
(ధరణిభారము మాన్ప ధర్మంబు నిలుప
సరగున మీనకచ్ఛపభూమిదార
సరసింహపటురామనామరూపముల
ధరియింపుచుండు నా దశరథాత్మజుఁడు
ఆదినారాయణుండాతని మహిమ
భేదించి చెప్ప నభేద్య మెవ్వరికి?)
తప్పక చెప్పితి దనుజలోకేశ!
ఇప్పుడు దేవతాహితము చింతించి
రాముఁడై యుదయించె రవివంశమునను
తామసగుణ మేచి దనుజేంద్ర! నీకు
నేమి పాపమొ కాని యెఱుక చొప్పడదు
కామాంధునకు ధర్మగతు లేల గల్గుఁ?
గొడుకులచేనైనఁ గూఁతుచేనైన
నడరుఁగీర్తియుఁగాని యపకీర్తిగాని
వచ్చు గోత్రుల కని వరపుణ్యనిధులు
చెచ్చెరఁ జెప్పిరి చెప్పెడిదెల్ల
నరయ నీ నిందలు నటు తలపోయ
మఱి యెవ్వరికి[1]వచ్చు మనకునుగాక!
అది యెట్టి దంటివే?నదియును వినుము
మది రోఁత దలఁపక మనచుప్పనాతి
ఆయన పరమాత్ముఁడనక కామించి
పోయి ముక్కును జెవుల్ పోఁజేసుకొనియె

1. రావు మహి నీకె కాని.

పరకాంతయన కాసపడి పట్టి తెచ్చి
కరకరిఁ గులమెల్లఁ గాల్చెద వీవు
నింతకంటెఁగునింద యిఁక నెందుఁగలదు?
పంతమేలను ఇట్టి పాపమ్ముగలదె?
(కులనాశకుండగు కొడుకునకంటె
నెలమిఁబుత్రులు లేమి యెంతయు మేలు
అని పుణ్యపరులెల్ల నాడు వాక్యములు
వినియు నెఱుంగక విపుల దర్పమున)
బలసి రక్షోరాజ్యప్రముఖులందఱును
నెలమి విష్ణునితోడ నెదురించి కాదె?
అక్కజంబగు చక్రహతి కోర్వలేక
స్రుక్కి పాతాళంబు సొచ్చిరి భీతి.
శంక లే కిటు నీవు జన్మించుకతనఁ
గ్రుంకిన రాక్షసకులమెల్ల నెగడె.
నని మనంబునఁగొంత యలరుచుండితిని
దనుజేశ!నా కోర్కె తలకూడదాయెఁ
జేకొని లోకముల్ చెడినపిమ్మటను
ఏకమై యుదధులు నేడు నుప్పొంగి
మక్కువ నా జలమధ్యంబునందు
నొక్కఁడై తనకుఁదోడొరులు లేకుండ
(ఇన్నన్ని యని లెక్క కెఱుఁగంగరాక
పన్నిన రవిశశిబహువహ్నివిమల
హాటక పటల కల్యాణదీధితులు
కోటానకోటులు కూడినకరణి
జ్యోతిస్స్వరూపమై సురుచిరంబగుచు
భాతి విభూతియై పరగంగ నొక్క)
బాలుఁడై యట వటపత్రంబుమీఁద
(నోలి నంగుష్ఠంబు నొగి నోట నుంచి
చాలవినోదంబు సంఘటించుచును)
నా లోనఁ దేలుచు నందొక్కనాఁడు
కమనీయమగు సృష్టికారణలీలఁ
దమదు చిత్తంబునఁదగఁదలంచుటయుఁ
గమలోదరునినాభిఁ గమలంబు పుట్టెఁ.
గమలంబులోఁబుట్టెఁగమలసంభవుఁడు
కమలాసనుఁడు సృష్టి గల్పించుకొఱకు
నమర నవబ్రహ్మలను వారిఁగాంచె
వరపుణ్యులైనట్టి వారిలోపలను
పరమాత్ము పౌలస్త్యబ్రహ్మర్షివలనఁ
గమలాప్తనిభదీప్తఘనయశోనిధికి
విమలాత్ముడైఁ పుట్టె విశ్రవసుండు.
నరుదార జన్మించి తతనికి నీవు
పరికిం[1]చి చూడఁగా బ్రహ్మవు గావె?
బ్రహ్మసంతతి యేడ? పరదార లేడ?
బ్రహ్మ పాతకములఁబడ జేయఁదగునె?
చేకొని లోకముల్ చెఱుతువు నీవు
లోకరక్షణ కళాలోలురు వారు.
ధర్మార్జకుండవై తనరవు నీవు
నిర్మల ధర్మైక నిరతులు వారు
మీఱిన తపసుల మ్రింగుదు వీవు
భూరితపోధనపోషకుండతఁడు.
చిమిడి పరస్త్రీలఁ జెఱతువు నీవు.
రమణతోఁబరదారరక్షకుల్ వారు.
(మిగులజీవులనెల్ల మ్రింగుదు వీవు.
జగతిజీవోదయచారణుల్ వారు).
వేదబాహ్యుండవై విహరింతు వీవు.
[2]గాదిలి వేదాంతకర్తలు వారు.

1. చనాలవ 2.వేద స్వరూపసంవేద్యులు.

(వరకృపానిధి విశ్రవసునందనుఁడవు
కరముగ్ర మగునట్టి కర్మంబు లేల?
తఱుగని దయ యేడఁదగిలి వర్తించుఁ
బరగ ధర్మంబాడఁబ్రబలుచు నుండు).
ధర్మమెక్కడ నుండుఁదగిలి దైవంబు
నిర్మలస్థితి నట నిజముగా నుండు.
నెక్కడ దైవంబు నేపారుచుండు
నక్కడ జయమును నమరుచునుండు.
దయయును ధర్మంబుఁ[1]దానె యౌఁగాన
జయము గల్గును రామచంద్రునకెపుడు
వరమిచ్చి చనినట్టి వనజజుతోడ
నురగకంకణుతోడ నురగులతోడ
సురసిద్ధఖేచరుల్ సుముఖులై వచ్చి
యతిముతి[2]నీకుఁగా నడ్డంబు వచ్చి
కాచిననైనను కాకుత్స్థకులుఁడు
ఏచిన నిన్ జంప కేల పోనిచ్చు?
నొప్ప దొప్పదు చలంబొప్పదు వినుము
తప్పక చెప్పితి దనుజలోకేశ!
వాలిన వరగర్వ వహ్నిలోపలను
ఏల కాలెదు పడి యెంతయు నేచి?
బద్ధవైరము మాను పరికించి చూడు
బుద్ధి చెప్పితి నాదు బుద్ధి లోఁగొనుము
తల్లిదండ్రులబుద్ధి దలమోచు ధర్మ
వల్లభులకుఁగీడు వచ్చునే తలఁపఁ?
బ్రల్లదంబులు మాని పరికించి వినుము[3]
తల్లి చెప్పినమాట తగదన కీవు
అక్షరుండమృతుండు నఖిలప్రపంచ
రక్షకుం డురుకీర్తిరాశి కారుణ్య
చక్షుండు నక్షీణశరదివ్యశస్త్ర
దక్షుండు త్రైలోక్యధాముండు లక్ష్మి
వక్షుండు వేదాంతవర్ణితమూర్తి
పక్షముల్ గల్గుసుపర్ణనామంపుఁ

1. తనదె కావునను 2. నినుఁగావ.

3..... - యెల్లవైభవములు నెప్పుడు గల్గు
జగతీతనూజాత జగదేకమాత - నిగమసన్నుతపూత నిగమవిఖ్యాత
సమధికగుణజాత సాధుతాపోత - యమితగుణోపేత యగునట్టి సీత
సకల భూషణమణిసహితంబు గాఁగ - సకలజనానందసంస్తుతం బెసఁగ
విబుధవరాభూతవినుతవిశ్రాంత - విబుధాంగనాగీతవిశ్రుతలలిత
శుభగుణోపేత విశుద్ధసంజాత - విభవగుణాన్విత విమలసచ్చరిత
యభిరామ యగు సీత యఖిలైక మాత - ఇభరాజగమన పూర్ణేందు సద్వదన
నకలంకభక్తితో నవనినందనను - సకలేశుఁడగు రామచంద్రుని కిమ్ము
తానొరువరములఁదప్పించుఁగాని - తానిచ్చువర (మొరుల్)దప్పించలేఁడు(రు)
(శరణు పొందుము రామజననాథుపాద - సరసిజంబులు నాత్మసరణిని నిలిపి
శుభగుణభూషణు సుప్రభాషణుని - నభిహతదోషుని ననఘపోషణుని)
గురుధర్మపోషణు గురువిశేషణుని - హరిభక్తపోషణు ననఘతోషణుని
సమరభీషణు సత్యసంతోషకరుని - నమరినమృదుభాషు నా విభీషణునిఁ
బరగ నిప్పుడు పోయి ప్రార్థించి తెచ్చి - కరమొప్పఁ బట్టంబు గట్టుము ప్రీతి

బక్షీంద్రవాహుండు పరమపావనుఁడు
మోక్షమీయఁగఁజాలుమోహనమూర్తి
యాదినారాయణుం డమరులఁబ్రోవ
మోదంబుతో మునిముఖ్యులఁగావ
భూదేవిభారంబుఁబుచ్చి పోవైవ
నా దశరథునకు నాత్మజుండయ్యె.
నే రాజు జలనిధి నింకింపఁజాలు
నే రాజు హరువిల్లు నెలమి మోపెట్టి
తృణలీల విఱిచె[1]ను తేజంబుమెఱయ
గుణరూపదాక్షిణ్యకోదండగురుఁడు
సకలజనానంద సంస్తుతంబైన
సకలలోకములకు స్వామి రాఘవుఁడు
ఇప్పుడె [2]సీతను నెసగ రామునకు
నొప్పిం[3]చు టెంతయు[4]నొప్పునీకనుచు?
నని పెక్కుభంగుల[5] నాద్యంతవేది
ఘనపుణ్యవతియైన కైకసి తనకు
నిర్మలతరపుణ్య నీతిమార్గంబు
ధర్మతత్త్వరహస్యతతులు సెప్పినను
తలలకెల్లను దొలి తలయైన పెద్ద
తలతోడఁగూడిన తలలెల్ల వంచి
దండప్రణామంబు దగ నాచరించి
నిండినభక్తితో నిలిచి తానపుడు
తలకొన్న వేడ్కతోఁదలలెల్ల నెత్తి
తలఁగక యప్పుడు తల్లితో ననియె.
ఎఱుఁగుదు నన్ని నే నెఱుఁగని యట్టి
మెఱుఁగులుగలవె? యీ మూఁడులోకములఁ
దరమిడి నీ పరతత్త్వంబు దెలుప
నెఱుఁగనేరవు నేను[6]నెఱుఁగుదుఁగాక
తల్లిదండ్రులు నెన్ని తప్పులాడినను
ఉల్లాసమున సుతు లూకొనవలయు
నెలమి నాకెవ్వరు నెదురు లేకుండ
బలిమిని గలిమి నేఁబదిలక్షలేండ్లు
మనినాఁడ వేడ్కతో మహితసౌఖ్యములు
గనినాఁడ వెఱతునే కలన నెవ్వరికి?
నరులు వానరులు నెన్నఁగ నెంతవారు?
సురలకన్నఁదలంప శూరులే వారు?
గెలుతు నవశ్యంబు గెలుపు లేకున్న
నిల రాముశరముల నీల్గుదుఁగాని
ఆ మహాత్ముఁడు [7]విష్ణుఁడైన రామునకు
నీ మేని తోడుత నే మ్రొక్కఁజాల
హేయంబుతోడుత నెసగినయట్టి

శ్రీరామచంద్రుఁ డాశ్రితపోషకుండు – వారక తా నిచ్చు వరము నీకిపుడె
ధైర్యభూషణుని సంతతసుభాషణుని – ఆర్యపోషణుఁడైన యా విభీషణుని
గురుధర్మయుక్తుని గుణగణోపేతు – శరణాగతునిఁగాచె శరణొందువాని
నా విభీషణు లంక కనువొందగాను – గావించెఁబతి గాఁగఁ గణఁగి రాముండు
శరణ మొందుము నీవు జనపాలకునకు – శరణన్న నెటువంటి శత్రువుఁగాచు
నిరవుగా నీ ప్రాణ మిట గాచికొనుము – వరపుత్త్ర! యేల దుర్వైరంబు? మాను
తల్లి చెప్పిన మాట.....– .....

1. బార్థివులెల్ల మెచ్చ. 2. కొనిపోయి హితముగా సీత. 3. చి నీ ప్రాణ మొగిఁ గాచికొనుము.
4. నుత్తమకార్య– మని. 5. నధ్యాత్మ. 6. నెఱిఁగిన మాడ్కి. 7. నరు.

కాయంబు మోచుట కష్టంబుగాదె?
తల్లి! నీ వెఱిగిన ధర్మశాస్త్రములు
నెల్ల నిష్ఫలములై యిప్పుడు తోఁచె.
(విచ్చేయవమ్మ నీ వెంత చెప్పినను
అచ్చుగా రామున కా సీత నీను)
చాలు నీ బుద్ధులు చాలు నీ మమత
చాలించవైతేని జనని విచ్చేసి
గొనకొని నీ పిన్నకొడుకును నీవు
నెన లేని సంపద నేలు మీ లంక
నీ లోకసంపద లిన్ని నీ కృపను
నా లోలమతి నేను ననుభవించితిని
నీ బుద్ధిఁబెఱిఁగియు నేర్పుతోడుతను
నేఁబదిలక్షలు నేలితి లంక
నెలమితో నెదురు నా కెవ్వరు లేక
బలిమిఁ జేకొనియును బ్రబలి యిన్నాళ్లు
లంక[1]యేలితి నింతలావున మెఱసి
యుంకువ వానరయుక్తులై నరులు
పై వచ్చి విడిసిన ప్రాభవంబెడలి
యే వంక నరుల[2]తో నిఁక సంధితగదు[3]
సచ్చరిత్రంబులు చాలించి నీవు
విచ్చేయు నగరికి వేగంబె యనిన
నచ్చలంబున మది నజ్ఞాన మొదవ
నచ్చుగా రావణుండాడుమాటలకుఁ

1. శంకింపక లంకచేరువను. 2.కు నే మ్రొక్కఁజాల.
3. ముందు నే నెఱుఁగక మోసంబుతోడ – నందఱుఁ గనుఁగొన నబ్జాక్షిఁ దెచ్చి
తొందరపడి తిర్గి తోడ్కొని పోవఁ – బందని బంధులు పక పక నగరె?
నేరిచి బ్రదుకుట నెలఁతరో!వినుము – నేరక చెడువారు నెందును గలరె?
వారి వారలకర్మవశమున బుద్ధు – లూరుచుండఁగ జయ మెట్లొనొ తుదకు?
సంకటపడ నేల? సకియరో! వినుము – కొంకక తెల్పెద గూఢంబు నీకు
నింకొకజన్మంబు నెత్తనుండఁగను – మంకుతనంబెట్లు మాను నో తల్లి!
అది యెట్టిదంటివా యా నాఁడు మేము – విదితంబుగా జయవిజయనామముల
వెలుఁగుచు వైకుంఠవిభునియానతిని – జెలువుగా ద్వారంబుచెంత నిద్దఱముఁ
గాచి యుండఁగ బ్రహ్మగారాబుతనయు – లా చక్రధరుఁజూడ నరుగుచునుండ
నద్దంబు వచ్చి మే మటు పోకు మనిన – చండక్రవ్యాదులై జన్మించుఁడనుచు
శపియించి రంతట చక్రాయుధుండు – నపచారద్రోహంబు లవి మాన్పరాదు
అనిన మా కే బుద్ధి యానతి మ్మనినఁ – జనవున మీ రేడు జన్మాంతరముల
వొత్తురు పొమ్మన్న నోర్వలే మనుచుఁ – దత్తరపడి దైత్యదమనుకు మ్రొక్కి
మత్తులై పగ నాతొ మడిసియు మూఁట – వత్తురటంచును వైకుంఠుఁడనిన
జలజాక్ష !నిను నమ్మి జన్మింతు మనుఁడుఁ – గలశాంబునిధిశాయి కరుణతోఁజెప్ప
నొక్క ట శేషుండు నొక్క టలక్షి – ఒక్కట చక్రంబు నొగి నమ్మి కిచ్చి
యట దానవాకృతి నవని జన్మింపఁ – దటుకునఁ బరిమార్చె దామోదరుండు.
నిదియు రెండవజన్మ మిలమీఁద మాకు – విదితంబుగా మిమ్ము విష్ణుండు చంపు
నని కృతకార్యంబు లా శుకుచేత – వినినాఁడ నీ వేల వెఱచెద వింకఁ?
గాన మూఁడవ జన్మకారణహేతు – వూనిన పగతోడ నొందంగ వలయు
నటుగాన దెచ్చితి నా యాదిలక్ష్మిఁ – గటకటా! కామాంధకారంబు గాదు

గైకసి మదిలోనఁ గడుఁజోద్యమంది మనమెంత చెప్పిన మానునే వీఁడు?
యా కుమారునితోడ ననియెఁగ్రమ్మఱను అన విని యిట్లనె నమ్మాల్యవంతుఁ
వరతపోనిధి విశ్రవసుఁడానతిచ్చు డెనయంగ నీవింత యేల చెప్పెదవు?
పరతత్త్వ మది యేల పరివోవు ననుచు [1]వనిత! వృథావాంఛ వలవ దేమిటికి
వనిత యప్పుడు మాల్యవంతునిఁజూచి జనని! నీ కొడుకను[2] సంతోషముడుగు

ఇన్ని పూర్వోత్తరయోగంబులెల్ల – నెన్నిభంగులఁదప్పునే? యాశలేల?
ఆదిదేవుఁడు దేవతామోదమంది – వేదవేద్యుఁడు రామవిభుఁడునై పుట్టి
తానె నా కొఱ కవతార మెత్తినను – ఏ నేమిసేయుదు? నెక్కడ సొత్తు?
నెన్ని చెప్పఁగనేల? యిఁక నొక్క మాట – మన్నించి విను తల్లి మాట గాదనక
మానవుఁడైనను మఱి నాకు లొచ్చు – కాన విష్ణుండైనఁగడు మోక్ష మిచ్చు
వానిచేఁజచ్చుట వగపేల వచ్చు? – తానెంతవాఁడైన దైవంబె హెచ్చు.
సచ్చరిత్రంబులు..... – .....
1. వనిత! నీ విటు వృథావాంఛలు మాని – చనుము నీ వచ్చినజాడన యింక
జడున కాచార్యులిష్టము సెప్పిరేని – కడువేడ్క విన నేరఁగానఁడు ప్రీతి
నడరంగ నీతనియజ్ఞానబుద్ధి – పుడకలతోఁగాని పోవునే? యకట!
కానఁడు ఈతండు కార్యంబు తెఱఁగు –మాను మీ మాటలు మానిని వేయు
ననవుడుఁగైకసి యాత్మజుఁజూచి – తనయ! నేఁ జెప్పిన ధర్మతత్త్వంబు
విన వింతయేటికి విపరీతబుద్ధి – మనమున మానితే మన నేర్తు నింక
ధర్మదేవతమాట తలిదండ్రిమాట – నిర్మలజ్ఞానంబు నీ మది వెలసి
సకలలోకారాధ్యచరణుఁడాశిత్రుల – సుకరంబుగాఁబ్రోచు సుస్థిరవ్రతుఁడు
శరణాగతత్రాణసద్ధర్మపరుఁడు – పరహితసుగుణసంపన్నుఁడవ్యయుఁడు
పాపసంహరుఁడు సద్భక్తపోషకుఁడు – ఆపద లెడబాపునట్టి దేవునికి
నీవు మ్రొక్కిన నీకు నీచమే? యకట! – భూవరునకు ధరాపుత్రి నొప్పించి
బ్రదుకుము ఏల నీ భావంబులోన? – వదలవు దుర్బుద్ధి వట్టి గర్వంబు
వలదు నాయన్న! నా వాక్యంబు వినుము – ఇలలోని సౌఖ్యంబు లెల్లను గనుము
సకలవేదంబుల సకలశాస్త్రముల – సకలతత్త్వంబుల సడిసన్ననీకుఁ
దగఁజెప్ప నే నెంతదాన నో తనయ! – తెగక నీ చిత్తంబు తిరిగినఁగాక
యని పెక్కురీతుల నాడినతల్లిఁ – గని పల్కె నా దశకంఠుఁడా వేళ
నిన్నితత్త్వంబులు నెఱిఁగినదాన – వెన్నఁగా మది నొక్క టెఱుఁగు తల్లి!
ఆదిదేవుండగు నట్టి విష్ణుండు – గాదిలి కౌసల్యగర్భంబునందుఁ
బుట్టి రాక్షసులను బొరిగొని తన్ను – గిట్టి చంపుదు నని కిన్కతో నున్న
ఘనుఁడైన యట్టి రాఘవునకుఁబోయి – వినయంబుతో మ్రొక్క విడుచునే నన్ను?
యెఱిఁగెఱింగియు నాకు నేల చెప్పెదవు? – సరగున విచ్చేయు జనని! నీ వనిన
విని మనంబునఁజాల వెతఁబొంది వీని – నెనసినచెడు త్రోవ యేటికి వగవ?

చెడక యాచార్యులు చెప్పినబుద్ధి
కడుఁబ్రీతి విననేరగా బుద్ధి గలదె?
అదరంగ నీతని యజ్ఞానబుద్ధి
పుడకలతోఁగాని పోవునే? యకట!
కాన[1]కామాంధుండు కార్యంబు తెఱఁగు
మాను[2]నే? మాటలుమాని లే లెమ్ము.
అనవుడుఁగైకసి యట్లకాకనుచు
నెనయంగఁజెడుత్రోవ యేటికి మాను
మనమెంత చెప్పిన మచ్చరి కాని
చెనఁటి యొకింతైనఁజెవి యొగ్గి వినఁడు
ఏ తెఱంగునఁబోవ దిది దైవకృతము
నీతి చెప్పిన విన నేర్చునే? యనుచు
నా తన్విపీఠంబు నప్పుడు డిగ్గి
భ్రాతలుఁదల్లులు బంధులుఁగొల్వఁ
జనియెఁగైకసి హజారంబు విడిచి
తన నగరికిఁబోయి ధర్మతత్త్వంబు
క్రమము దప్పక నిండుకారుణ్యదృష్టి
కొమరొప్ప మఱి యాత్మఁగోరుచునుండె
నట దశగ్రీవుండు నధికదర్పమున
.....
371-17
.....
ఆయుధసన్నద్ధులై కూడి యప్పు
డున్నచో రావణుఁడుగ్రుఁడై పలికె.
మన్ననతోనున్న మంత్రులతోడ
శ్రీరాముఁడెన్నఁడీ సేతువు గట్టె?
వీరుఁడై యెపుడు సువేలాద్రి విడిసె?
372-19
.....
వనచరవేషముల్ వలనొప్పఁబూని
వనచరబలములు వడి సొచ్చి పోయి
ఘనమతులై.....
377-17
పటుభయంకరలీలఁబరగుచున్నాఁడు
అట చూడుమా దేవ! యమ్మహామహునిఁ
గామరూపమున సంగరకౌతుకమునఁ
దా మిగిలినవాఁడు దశకంఠ! చూడు
377-21
వీరలిద్దఱు పృథివీతలంబెల్ల
వారక యొక యింత వడి గెల్చువారు
ఇట్టిట్టివార లనేకులు దేవ!
యెట్టని సంఖ్యగా నెన్నంగవచ్చు?
నని సారణుఁడు సెప్ప నసురేశుతోడ
సునిశితమతితోడ శుకుఁడంతఁబలికె.
378-3
.....
రమరులకంటెను నధికులు వారు
విను మిరువదియొక్క వేయుశంఖంబు
లును మఱిరెండువేల్నూఱు బృందములు

నే తెఱంగునఁబోవ దిది దైవకృతము - నీతని కీ నీతు లెక్కునే? యనుచు
భ్రాతలు తుల్లులు బంధులతోడ - నేతేరఁగా మనంబెరియంగఁగదలి
తన నగరికిఁబోయి ధర్మతత్త్వంబు - కని హితరీతితోఁగైకొని యుండె
నట రావణుఁడు (దశగ్రీవుండు).....- .....,2. సంతాప.
1.కానఁడు వీఁడు. 2. ను.

.....
గలయల్లమొన దివాకరసూను మూల
బల మా వలీముఖప్రముఖులు వేడ్క
లొలయఁగిష్కింధలో నుండెడువారు
అనికి సన్నద్ధులై యార్చుచున్నారు
కనుఁగొను వారి రాక్షసలోకనాథ!
వినుతింప.....
.....
378-13
దనుజేశ! యా పుష్పదంతునిచేత
విను మేను నెఱుఁగుదు వినుపింతు నీకు
నాతని జన్మంబు నతిపరాక్రమము
ఆతని వరశక్తి ఆతని యుక్తి
గరళకంధరుఁడును గౌరియుఁదాను
వరియింప నా చిత్రవనమున కేఁగి
వనక్రీడ సలుపుచో వరుస నందంద
ఘనమహోత్సవములఁగడుఁబొంది పొంది
గొనకొన్న పరిమళంబులు గ్రోలిక్రోలి
మనమున నిరువురు మది సొక్కిసొక్కి
యరయంగ సుఖవినోదము లాడియాడి
మరుమనోరథముల మరి కూడికూడి
యెలమి సొంపులచేత నట యేచి యేచి
పలుమారుఁజూపులపసఁజూచిచూచి
కరమర్థి వనలక్ష్మి గారవంబునకు
నరుదార నిరువురు నంతంత కుబ్బి
గొనకొని మర్కటకూటంబు గాంచి
మనమున నరుదంది మగువ యీశునకు
వినుపించి మఱియు నవ్విధము దాల్చుటయు
వనజలోచన కంత వరగర్భమయ్యెఁ
దరుణి యప్పుడు గర్భ మతిభరమైనఁ
బరమేశుతో వ్రేగుపడుచు నిట్లనియె.
నీ వరగర్భంబు నే మోవఁజాల
దేవ! ధరించెడు ధీరత నీకుఁ
గలదని నవ్వుచుఁగమలాక్షి యప్పు
డలవొప్ప నా గర్భమవనిపైఁబెట్టెఁ.
గొంతకాలము మోచి కుంభిని యపుడు
సంతసంబున వచ్చి శరణని యనియె.
నవధారు కులగిరు లంబుధు లేడు
వివిధంబులగు బహువృక్షముల్ నదులు
స్థావరజంగమాదులు నాది గాఁగ
మోవంగ నోపుదు మోదంబుతోడఁ.
దగు గర్భ.... యే ధరియింపఁజాల
నగనిలయ! ధరించి ననుఁగావు మనుడుఁ
జిరునవ్వు మోమునఁ జింది వసింప
మరకువతో గర్భమందుక శివుఁడు
వేయేండ్లు ధరియించి వేడ్కఁ బురారి
వాయుదేవర కిచ్చె వరదుఁడై యంత
(?)ఘనుఁడు కేసరియను కపిరాజు గూర్చి
పెనుపొందఁగామ్యమపేక్షగాఁగోరి
(?)పుంజికస్థలముకుఁబోయి తన పేర్మి
అంజని తప మర్థి నాచరింపఁగను
వరదుఁడై చనుదెంచి వాయుదేవుండు
దరలాక్షిముందటఁ దా వేడ్క నిలిచి
యెలనాఁగ! నీ తపంబెక్కె నా కిపుడు
యెలమిని నిజభక్తి కేను మెచ్చితిని
వర మడ్గు మీ వన వనజాక్షి సుతునిఁ

గరుణింపు మనవుడుఁగరువలి వేడ్కఁ
దన చేతి గర్భంబు తరుణి దోయిటను
అనిలుఁడు నిడి పుత్త్రునధికుఁ గాంచెదవు.
సద్యఃఫలంబనఁ జపలాక్షి మ్రింగె
(?)సద్యోగర్భంబు సన్నిధి నయ్యె
ననిలుఁడు సనియె నా యంజన యంతఁ
దన నివాసమునకుఁ దా నేఁగుదెంచి
ద్వాదశమాసంబుఁ దా వేడ్క సల్పి
యాదట సుతుఁగాంచె నభినవంబుగను
వరమునఁబుట్టిన వాయుజుఁడనుచు
తరుణి యంజనివేడ్కఁ దాఁ బేరువెట్ట
నలరుచుఁ దమ తల్లి నాహార మడుగ
ఫలములెఱ్ఱనివియుఁ బచ్చవి వేడ్కఁ
బలుదెఱంగులఁబ్రీతి భక్షింపు మనుడుఁ
దెలియక తన మది ధీరత మెఱసి
వినుచిత్ర.....
.....
378-15
.....
లాగగనంబునకై బెట్టు నెగయ
నా యురువడి మ్రోఁత నాకాశమెల్లఁ
పాయగొని బెదరి పల్దిక్కు లదర
నా రవంబాలించి యమరపతెఱిఁగి
క్రూరుఁడై వజ్రానఁగూల్చిన నితఁడు
నంతనుండియును బూర్వాద్రిపైఁ
.....
378-18
జలచరంబులు పెక్కు సరి నేఁగుదెంచి
కలయ నీతనిఁ ద్రుంచి కైకొని మ్రింగి
నంతఁ బుత్త్రునిరాక కంజనీదేవి
ఇంతదడవయ్యె నేఁడేమొకో?యనుచు
మనమునఁదలపోసి మసల కాపురముఁ
గనుఁగొని వెదకి యెక్కడఁగాన కరిగి
ఘనకుచ దన పుర్వుఁగాంచి దుఃఖించి
యనిలజుఁడెక్కడి కరిగెనో? రాఁడు
పురములో వెదకియుఁ బొడగాన వేగ
నరయుఁడు మీ రన నతఁడేఁగి యెల్ల
వనములు నద్రులు వసుధఁబురములు
ఘనశక్తితో నొక్క గడియలో వెదకి
కానక శోకాబ్ధిఁగణఁగి యేతెంచి
మానినితోఁజెప్ప మఱి యేడ్వఁదొణఁగెఁ.
దపము పెంపునఁగన్న తన తనూభవునిఁ
గృపమాలి యెవ్వఁడు కూల్చెనో కాక
వనచరపతులు వినమ్రులై కొల్వ
ననవరతముఁ దాల్చినట్లు మారుతికి
నుపమించి యుండుట యుడిగెఁ
బొమ్మనుచుఁ
జపలలోచన కడు సంతాపమంది
ఆహారనిద్రలు నన్నియు మఱచి
యూహించి యనిలుని హృదయాన నిలిపి
తలకొని చేసిన తపమెల్లఁ బండెఁ
బొలిసిపోయెనె నేఁడు భూస్థలిలోన?
వాయుదేవరఁగాంచి వరమడ్గి నేను
బాయకుండినఫలము పరిసెఁబో నేఁడు?
నని పెక్కుభంగుల నతివ శోకింప
ననిలుఁడు సన్నిధి ననియె నంజనికి

వనజాక్షి! దుఃఖింపవల దుద్గుమనుచు
ఘనుఁడు లోకములెల్లఁగలయ వీక్షించి
యతివ! నా చేసెడు నంతయుఁజూడు
మతిలోన యడలుట మాను మింకనుచు
నమరేశుచేఁతఁ దా నాత్మ వీక్షించి
క్రమముతోడన నేడు గాడ్పులు దిరిగి
సుతునకై లోకముల్ స్రుక్కింతు నాదు
ప్రతిన యిట్టిద యని పణఁతితోఁబలికెఁ.
దన గుణాన్వయములు దక్కించుకొనుచు
మనమున సంతోషమగ్నుఁడైయపుడు
(?) అంత ననిలుఁడు వోయె నబ్ధులుదాటి
భ్రాంతిగా నా లోకపర్వతము గడచి
(?)శ్రీధరునిగర్భమున శిథిలుఁడైయుండె.
నాధారులేకున్న నఖిలదిక్కులను(కు)
(?)విశ్వాసిలేకున్న విశ్వములకెల్ల
నుశ్వాసనిశ్వాసములు నుడిగె నంత
పెలుకుర భూతముల్ బెట్టు వాపోయెఁ
గులగిరులదరె నా కుంభిని దిరిగె
(?)జలనిధు లడఁగెను జగములు వణఁకె
నిల మహానదులు ద(హోంబులు దొ)రిగె
నింకెఁబెన్నదులు
పక్షులు రవముడిగెఁబ్రభలెల్ల మాసె
నీ క్షితి నుత్పాత మిటులులుండఁగను
అమరులు భీతిల్లి అమరేశుతోడఁ
గ్రమమిదియని చెప్పఁగడువెఱఁగంది
యమరులు గొలువంగ నమరేశుఁడపుడు
కమలసంభవుఁడున్న కడకుఁదా నరిగి
పరమాత్మ!యిది మహాప్రళయ మని యనఁ
బరమాత్ముఁడాత్మలోఁబరికించి యనియె.
నీ వజ్ర మనిలజు నిట్లు వధింప
నీ విధంబునఁబ్రభలన్నియు నుడిగె.
నీరేడులోకంబు లిట్లున్న భంగి
నారూఢగతి వెదకుఁడనిలుని మీరు
నావుడు దేవేంద్రుఁడమరులతోడ
భావించి యెక్కడఁబరికింపలేక
చనుదెంచి చెప్పిన జలజాసనుండు
తన యాత్మలో నెర్గి తన్నర్థి సురలు
చేరి నల్దిక్కులఁజేరి తన్ గొలువ
వారిధుల్ గడచి పూర్వాచలంబవల
వచ్చి శ్రీధరుచెంత వలనొప్ప నిలిచి
యచ్చుగా మారుతి నర్థిఁబ్రార్థించె.
నరయ జీవములకు నాధార మీవ!
పరికింప సురలకుఁబ్రాణంబు లీవ!
తరమిడి యిలయెల్ల ధర్మంబు నీవ!
యరయ నంబుధులకు నాప్తుండ వీవ!
కులగిరులకు నెల్ల గోత్రుండ వీవ!
చెలఁగి దిక్కులకెల్ల జీవుండ వీవ!
నీవు లేకున్నను నెగడునే నదులు?
నీవు లేకున్నను నిలుతురే ప్రాణు?
లని పెక్కు భంగుల ననిలుఁబ్రార్థింప
విని మనంబున నుండి వేడ్కతో వెడలి
సరసిజభవునకు సాష్టాంగ మెఱఁగి
పరగ నప్పుడు మృదుభాషీయ మలరఁ
బదునాల్గులోకముల్ పరగంగ నంత
నుదయింపఁజేసిన యొజ్జవు గావె?
నీవేల వచ్చితి నీరజగర్భ?

యే వెంటనైన నీ యిలఁగృతార్థుఁడను
నా యొక్క భాగ్యాన నలినసంభవుఁ(డ)
పాయనికృప నన్ను భావించి తయ్య!
అని పెక్కు భంగుల నబ్జసంభవుని
గొనకొన్న భక్తితోఁగోరి స్తుతింప
ఘనసంతసముఁబొంది కరువలిఁదోడు
కొని వచ్చి యంబుధిక్రొత్తున నిల్చి
తడయక రప్పించి తగ వాయుసుతునిఁ
బడయుదమని వరుణుఁబరగ రప్పించు
మనవుడు వరుణుఁ డాయా జలచరులు
చనుదెంచి యెప్పటి చందము నిలిచి
దలఁపును గూర్మంబు దద్గిళ మురము
విలసిల్లుకరములు వింశకముబోరె(ర)?
చరణంబు లూరులు సర్పంబు వాల
(?)మరుదుగాఁగలుగునెమ్ములు నొసలు
ముదమందు గుత్తుక మొగము గన్నులును
వెదగండుమీలును వేడ్క దంతములు
దగిలి కర్కటకముల్ దామెల్ల నొసఁగ
(?)నెగడుదారులు మగుడ్ప నేరక
(నెరుకనే) పోయె
నవియెల్లఁబుచ్చుక యజుఁడు సంధించి
యవయవంబులు ముంద టట్ల కావిం(చి)
యనిలాత్మజుఁబడసె నప్పు డా బ్రహ్మ
దన యాయువంతయు దయచేసి పిదప
తన శస్త్రములచేతఁ దగఁ జావకుండ
వనజసంభవుఁడిచ్చె వర మంత వేడ్క
అమరపతి దనచేతి యాయుధంబులను
సమరమున నితనికిఁజావు లేకుండ
సరసిజాసనుకరుణ సమ్మతి చేసి
వరమిచ్చె నితనికి వరదుఁడై యపుడు.
అగ్ని దేవుండప్పు డగ్ని బాణముల
భగ్నంబు గాకుండఁ బవమానసుతుకుఁ
దన మది తేజంబు దయ పేర్మికాంతి
యనిలజునకు వేడ్క నర్థితో నిచ్చె.
జముఁడు దన శక్తియు సగపాలు పుచ్చి
కమనీయముగ నిచ్చెఁ గరువలిసుతుకుఁ.
నిర్ఋతి దన మాయ నేర్పు గల్గించి
సరగునఁదానిచ్చె సవినయంబుగను.
వరుణుడు తన శస్త్రవధఁజావకుండఁ
గరమర్థిఁ దన సొంపుఁగమనీయపదము.
సురుచిరప్రతిఁబూని సుప్రతిష్ఠముగ
ధరణిపై నతనికి దయచేసె నంత.
(?)వాయుదేవుఁడు సప్తవాయులఁబలిమి
పాయక తన కూర్మిపట్టికి నిచ్చె.
ధనదుండు వేడుకఁ దన మానధనము
గొనకొన్న వేడ్కతోఁగోరి తానిచ్చె.
(?) శశిధరుఁడు తన శస్త్రజాలముచేతఁ
గసుగందకుండంగ ఘట(కపి)నాథుకిచ్చె.
కనకకవచమును గట్టుముంజియును
(?)పెనుపారజన్నిదము పెంపునఁదనకు
వెరవునఁగడు నొప్పు వెండికచ్చడముఁ
గరమర్థి నా విశ్వకర్మ దా నిచ్చె.
శశియుఁదన కాంతియు సఫలమైయుండ
దశదిక్కులంద్లెలఁ పేర్మి నిగుడ
నందఱు సురలెల్ల నర్థితో నొసఁగి
రందఱయనుమతి హనుమంతుఁడయ్యెఁ.

దనయునికోర్కులు దళుకొత్తుచుండ
మనమున హర్షించి మఱియు లోకములఁ
బవనుఁడు దద్గుణప్రభలెల్లఁ బరపి
ప్రవిమలతరకీర్తి ప్రభలెల్ల వెలుఁగ
జలనిధుల్ సొంపెక్కె జగము పెంపెక్కెఁ.
గులనిధు లింపెక్కె కూర్మంబునిక్కె
నిలకుఁదాలిమి పొందె నిటు జయమొందె.
నిలరుహంబులుపూచె నిలమావి గాచె.
(?)వృక్షములపైనున్న పక్షులెలుఁగిచ్చె.
నీ క్షితియెల్ల లక్ష్మీకరంబయ్యె.
నమరులు గడువేడ్క నానంద మంది
తమ నివాసములకుఁదారర్గి రంతఁ.
గరువలి తన కూర్మిగారాపుఁబట్టి
నరుదారఁగొనిపోయి యంజనికిచ్చె.
దనుజేశ! యీతని ధైర్యంబు పేర్మి
యెనయ నింకొక్కటి యెఱిగింతు వినుము
జలజమిత్రునితోడ సకలవేదములు
నలయక పిఱుఁదఁదా నవరోహిచదివె.
సమ్ముఖంబునఁజెప్పఁజదివిన లెస్స
రమ్మని యినుఁడన్న రాగిల్లి యతఁడు
నరదంబుముందటి కర్మిలి వచ్చి
కరములు మోడిచి కమలాప్తుతోడ
(?)వెనక(న)ంజలి(ని)డుచు వేదమవరోహి
కనుఁగొని తాఁబదక్రమములఁజదివె.
సకలశాస్త్రములకు సంగీతములకుఁ
బ్రకటితకావ్యగుణప్రభుఁడితఁడు
కమలాప్తవంశునిఁగట్టిన యలుఁగు
(ఘటనాయకులకు)
సమరమున నితనికి సరియెందు లేదు.
ఇతఁడు నా యినసుతు కిష్టంబుతోడ
నతిముదంబున మంత్రియై యుక్తి నుండు
వారలకెల్ల జీవన.....
.....
385-18
అప్పుడు శ్రీరాముఁడర్కజుఁజూచి
యిప్పర్వతముమీఁద నీ రాత్రి నిల్చి
యొప్పెడు సుఖసుప్తి నుండంగవలయుఁ
జప్పరంబొనరింపఁజను శీఘ్రమునను
అనవుడు సుగ్రీవుఁడట్ల కాకనుచు
వనచరపతులను వలనొప్పఁబనుపఁ
గదళికా పాటలి కర్పూరతరులు
మొదలుగాఁగల భూజములు నీడగాఁగఁ
గుప్పలై పుప్పొళ్లు గొమరు దీపింపఁ
జెప్ప నొప్పిదమైన సెజ్జ గావింప
నందు నిద్రించె నయ్యవనీశ్వరుండు.
నందమై విలసిల్లె నభినవస్ఫురణ
క్షీరసాగరమందు శేషతల్పమునఁ
గారుణ్యసింధువు కమల భూదేవి
కాంతంబులగు పాదకమలంబు లొప్ప
శాంతుఁడై సారూప్యసామీప్యధనులఁ
దన్ను గొల్చినరీతిఁ దరుచరేశ్వరులు
నున్నతంబునఁగొల్చి యున్నచో నంత
మున్నున్న తన యాదిమూర్తినిఁబోలి
యన్నరనాథుండు నన్న గాగ్రమున
సౌమిత్రియును విభీషణుఁడర్కజుండు
నా మరుత్తనయుండు నా వాలిసుతుఁడు
భీమవిక్రమ కళాభీషణుండైన

రామభూవరుఁడను రాజీవనేత్రుఁ
డానందమునఁబొంది యలరుచు నుండి
యా నారదాదులు నంజలి సేయ
నానా విధైక సుందరత వహించె.
.....
గమలాకరంబులకడఁబాసి వచ్చి
భ్రమరంబులందున్న పరిమళంబులను
అర (విచ్చు) విరులను నానంద మెసగ
.....
గరమొప్పు నమ్మధుకరములు నంత
విరుల తేనియలాని వేడ్కతో నళులు
మధుపానములు గ్రోలి మదియించి మ్రోయ
నధిపుఁ డా రఘుపతి కప్పుడు తోఁచె.
దేవగానంబులు తెఱఁగొప్ప నంత
నా వేళఁగపులెల్ల నానందమంద
నా రామవల్లభుఁడందఱిలోన
మారుతాత్మజునితో మఱి యొప్పఁబలికె.
జను నీవు వానరసైన్యంబుకడకు
ఘనవిక్రమఖ్యాతిఁ గాపుండు మనఘ!
అద్రిచరేశ్వరు లలరి యందఱును
నిద్రలో నమరిన నిబిడాంధకార
మై యున్న దిపుడు దేవారి రాకుండ
వాయునందన! నీవు వలనొప్పఁగాపు
పొమ్మనవుడు వాయుపుత్త్రుఁడు పోయి
యమ్మహాసైన్యంబు నప్పుడు తనదు
వాలమె కోటగా వలనొప్పఁజేసి
యోలిని రౌద్రసంయుక్తుఁడై యుండె.
రావణుఁడంత మైరావణుఁబనుప
లావుమైఁబాతాళలంకలోపలికి
మును విభీషణువేషమున వచ్చి వేగ
మినవంశ్యులను గాంచ నేఁగె నత్తరిని.
హనుమంతుఁడెంతయు నలిగి యద్దైత్యు
దునుమాడి తెచ్చి తోడ్తో గిరి నునిచె.
నా రాముఁడును.....
.....
385-22
.....
ముదముతోఁజెప్పుఁడిమ్ముల ననఁజరులు
వెలయ రాఘవుఁడు సువేలాద్రి నెక్కి
సొలవక మనలంకఁజూచుచుండఁగను
గపులెల్ల సేయు న క్కలకలంబనిన
నపుడు తద్గోపుర మతఁడెక్కి యచటఁ
దన ప్రతాపము రామధరణీశ్వరునకు
ననయంబుఁజూపెద నని నిశ్చయించి
దివ్యాంబరంబులు దివ్యగంధములు
దివ్యమాల్యంబులు తెఱఁగొప్పఁదాల్చి
విలయ కాలాదిత్య విస్ఫూర్తితోడఁ
దలలరత్నాంశులు దళుకొత్తుచుండఁ
బది కిరీటంబులు ప్రభనొప్పఁబూని
యుదితరత్న ప్రభ లొప్పుగాఁ జెవుల
మణికుండలంబులు మహిమతో(తమై)
మెఱయ.
గణుతింప నిరువదికరములయందుఁ
గనకేయూరకంకణములు మెఱయ(దొడిగి)
ననువొందగళమున హారముల్ మెఱయఁ
బొరిఁబొరి సురదంతిపోటుల నొప్పు
నురమునఁబతకంబు లొప్పుచుఁగ్రాలఁ
బాకారిముఖ్యదిక్పతులచే వెలయ

డా కాలఁబెండెంబు తళతళ మెఱయఁ
బరిహాసపాఠకబహుళనాదములఁ
గరమొప్పఁబరగు మేఘచ్ఛాయ మెఱయ
వెలిగొడ్గు లెన్బదివేలసేవకులు
వెలయంగఁబట్టంగ వింజామరములు
నాలవట్టంబులు నన్నియుఁబట్టి
పోలువైభవమునఁబురుహూతు మీఱి
యాయతరత్నసింహాసనాసీనుఁ
డై యుండె నంతఁబెంపలర రావణుఁడు
ఆ గొడుగులనీడ నాదిత్యుఁగప్పి
వేగంబె చీకటి విలసిల్ల నపుడు
బహువిధరాక్షస.....
.....
390-16
వినయంబుతో రామవిభునకు మ్రొక్కి
యనురాగమునఁబొంది యమ్మహాభుజుఁడు
ఘనతరపర్వతాకారంబుఁబూని
యనిమిషుల్ గొనియాడ నటు లంక సొచ్చి
390-17
.....
దశకంఠుముందరఁదడయక నిలిచె.
నిలిచిన వెఱఁగంది నిఖిలరాక్షసులు
నలనాఁటియనిలజుండరుదెంచె ననుచుఁ
దలఁకిరి భీతులై దనుజులందఱును
గలఁగె దైత్యాంగనా గర్భంబులెల్లఁ
గడు విస్మయముతోడఁగళవళమంది
వడి నాపదలు నింక వచ్చె నటంచుఁ
గొందఱు పాఱిరి కొందఱు వెఱచి
గొందులు సందులుఁగొని దూరిరపుడు
హల్లకల్లోలమై యా లంకలోనఁ
దల్లులు బిడ్డలుఁదగఁబట్టుకొనుచు
ఘనమైనభీతిని గలఁగి రందఱును
మనమునఁబురిగొని మగుడి రాక్షసులు
పనివడి యాయుధపాణులై నిలిచి
యనిసేయఁజూచిన నందఱ నపుడు
(.....
దగిలిన మృత్యుదూతయుఁబోలి యపుడు
దశరథాత్మజునానఁ దప్పక పూని
దశకంఠుముందఱఁదడయక నిలిచె.
నిలిచిన వెఱఁగంది నిఖిలరాక్షసులు
నలనాఁటి యనిలజుఁడరుదెంచె ననుచుఁ
బనుపడి యాయుధపాణులై నిలిచి
యనిసేయఁ జూచిన నందఱి నపుడు)
వలవదొహో!.....
.....
390-21
క్రొవ్వి వానరుఁడ! యీ కొలువులోపలికి
నెవ్వగ నొందక నేఁడు వచ్చితివి
ఎవరు నిన్ బంచినా రెవ్వండ వీవు?
ఎవనికిఁదనయుండ వేది నీ పేరు?
నివ్వటిల్లెడులంక నీ విటు చొచ్చి
యెవ్వరిపనిబూని యేఁగుదెంచితివి?
వనచర! చెప్పరా వచ్చిన కార్య
మని రావణుండిట్టు లదలించి పలుక
విని క్రోధవివశుఁడై వికృతాస్యుఁడగుచు
వనచరపతి యంత వాని కిట్లనియె

నీవెవ్వఁడని పల్క నెఱుఁగవే నన్ను?
రావణ! యేనురా!.....
391-5
మా తండ్రి యెఱుఁగక మఱి నిన్నుఁబట్టి
యాతతగతి నబ్ధి నటు ముంచెఁగాక
(అది యెంతపెద్దరా యసురేశ! నిన్నుఁ
గదిసి రణాంబుధిఁగట్టి ముంచెదను
అమరంగ నా పేరు అంగదుండగుట
సమరంబు లోపలఁజాలఁజూచెదవు)
అనవుడుఁగోపించి యసురేశుఁడనియె
వనచరాధమ! యోరి! వచ్చినదూతఁ
జెనఁకి నిన్నిట శిక్ష చేయరాదనుచు
ఘనమైన బెడిదంపుఁగారు లాడెదవు
మన్నింపఁగా నీవు మమ్ముఁగైకొనక
యిన్నీచవాక్యంబులేల పల్కెదవు?
వలనుగా నిట మున్ను వచ్చినదూత
అలరంగఁదన పేరు హనుమంతుఁడనుచు
వలనొప్ప నిట వచ్చి వైదేహితోడ
కలవి లేనివి కొన్ని కారులు వలికి
యీ చతురోక్తు లనేకంబు లాడి
మా చేతిదండన మఱి పొంది పోయె
నోరి! యా వానరుఁడున్నాఁడొ లేఁడో?
వీరత్వమునఁబోక వివరింపు మనిన
నారయ నంగదుండసురేశు కనియె
నా రాముసేవలో నా కపులెల్ల
బలిమి నహంకారపటుశక్తి మెఱసి
చెలఁగి యా హనుమంతుచెంపలు గొట్టి
యనిరి రామునితోడ నటు మాటలాడి
పనిపూని లంకకకు బంటవై పోయి
యడరి యింద్రారిచే నాలంబులోన
వడిఁబట్టువడి చిక్కి వనచర! నీవు
తోఁక గాల్పించుక తొలఁగి వచ్చితివి
వీఁకతో రాముని వీటిలోపలను
సరవి నందఱ కపసడి తెచ్చి తనుచు
వెఱ వొప్ప నరుగుము వీటినిఁబాసి
యుండనర్హుఁడవుగా వోరి! పొమ్మనుచు
దండించి తిట్టినఁ దగ వీడు వాసి
యటు వంపఁగాఁబోయె నా వానరుండు
నిటు రాముసేవలో నిద్దఱ మమ్ము
నినజుండు వానరహీనుల నేర్చి
పనుపడ నిటువంటి పనులంపుచుండు
నని యంగదుఁడు వల్క నసురేశుఁడంత
మనమున విస్మయమగ్నుఁడైయుండె.
మనమునఁజలము క్రమ్మఱ దీటుకొలిపి
యనఘుఁ డా యంగదుఁడప్పుడు పలికె.
నేర రాక్షస! రాము నెఱుఁగవా? యోరి!
ఈ రీతి గర్వింప నేటికి నీకు?
లోకవిక్రముఁడు, త్రిలోకభీకరుఁడు,
లోకశరణ్యుండు, లోకరక్షకుఁడు,
వేదాంతవేద్యుండు, వేదగోచరుఁడు,
నాదినారాయణుం డతిసత్త్వధనుఁడు,
నసదృశుఁడభిరాముఁ డారాముఁడనఘుఁ
డసమానశూరుండు, నతులవిక్రముఁడు
అడరి నీ చెలియలత్యాసక్తిడాయఁ
బడఁదీసి పట్టి శూర్పణఖ యన్ దాని
వడి ముక్కుకోసిన వరఖడ్గధార

నడరిన ఖరదూషణాంగరక్తమునఁ
గడిగిన రఘురామఘనుఁడు నీ కడకుఁ
దడయక నీ మీఁదఁదగ దయసేసి
బుద్ధి నీకును జెప్పఁబుత్తెంచె నన్ను.
వద్దురా రాక్షస! వైదేహి నిమ్ము!
మదిమది నుండి రామనృపాలుతోడఁ
గదిసి కయ్యమునకుఁగాలు ద్రవ్వెదవు
రాక్షసాధమ! నీవు రామునిదేవి
నీ క్షితి నెఱుఁగక యెట్లు తెచ్చితివి?
లోకపావనజన్మ లోకైక మాత
నీకుఁదేఁ దగునోరి నీచరాక్షసుఁడ!
నినుఁజూడ దోషంబు నినుఁజూడరాదు
ఘనతరదుష్పాపకర్ముండ వీవు
లోకంబులకుఁదల్లి లోలాక్షి సీత
నీకుఁదల్లియుఁగాదె? నీచ రాక్షసుఁడ!
ఎదిరిఁదన్నెఱుఁగవు ఏమందు నిన్ను?
మదిరాక్షి నటువోయి మాయచేఁదెచ్చు
టివి బంటుతనములా? యిప్పుడు నీకు
నివి రాజసంబులా? యెన్నంగ నీకు
నివి కీర్తులా? నీకు నెఱుఁగలే వైతి
నవివేకమునఁజేసి యవసడి వడితి
విహపరదూరుండ విప్పుడు నీవు
విహితాహితంబులు వివరింప వైతి?
వెడపక శ్రీరాముఁ డెగ్గేమి సేసెఁ?
గడు గర్వమున మీఁదుఁ గానలేవైతి?
వుడుగక బడబాగ్ని నొడిఁగట్టుకొంటి
పుడమిపై భస్మమై పోయెడికొఱకు
నీ పాలివిధి పట్టి నిను మెడఁగట్టి
యీ పాటు సేసె నిన్నీరసంబెత్తి
నీ వేమి సేయుదు? నీ వ్రాఁతఫలము
గావింప నజుఁడు నీ కట్టడ సేసెఁ.
గడిఁది రామునియంపకార్చిచ్చులోన
వడి శలభంబవై వ్రాలెదవెల్లి
చాల నొప్పైన యీ సౌఖ్యంబు లంక
యేల? భాగ్యము లేదు ఏమందు నింక?
సడివోక రఘురాముశరణంబు చొరుము
పుడమిలో నీ ప్రాణములు గాచికొనుము
నీ పుత్రమిత్రాదినిఖిలరాక్షసులు
నే పఱి రాముచే నెరయకమున్నె
కార్యము మునుపడఁగైకొని బ్రదుకు
కార్యమొల్లక పోరు గైకొంటివేని
కదనరంగమునఁజక్కఁగఁబేర్చి నిలిచి
యెదిరి రామునితోడ నేపెల్లఁజూపు
లంక నీకిఁక లేదు రాజసంబుడుగు
లంకకుఁబతిసుమ్ము లలి విభీషణుఁడు
చుట్టాల నింతుల సుతుల సోదరుల
నిట్టె యిందఱఁజూడు మిఁకఁజూడ లేవు
ఎలమి నీకును గల్గు యింతులనెల్ల
వలపులు దళుకొత్త వరుస భోగింపు
వెలయంగ నీ రాజ్యవిభవంబులెల్లఁ
గలయంగ నన్నియుఁగనుఁగొను మింక
హరిహరబ్రహ్మాదు లడ్డగించినను
దురములోపల నిన్నుఁద్రుంచు రాఘవుఁడు
ఇన్నియు నేటికి నినకులేశ్వరుని
కున్నతమతి సీత నొప్పించి బ్రదుకు
మిటు రామునానతి యెఱుఁగఁ జెప్పితిని.

కుటిలదానవ! యేమి గొబ్బునఁజెప్పు
మన రోషచిత్తుఁడై యాదశాస్యుండు
ననియె నంగదుతోడ నప్పుడు కినిసి
రాముచేసిన పరాక్రమ మెన్ని తౌర!
రాముఁడెర్గఁడె? నన్ను రణవిజయుఁడుగ
దివిజేంద్రుఁడాదిగా దేవసంఘముల
బవరంబులోఁదొడరి పఱపినవాఁడ
హరుఁడున్న కైలాస మగలించినాఁడ
నెరియంగఁగాలుని నెదిరినవాఁడ
వరుసతో జగముల వర్తించువాఁడ
సరవి లోకములెల్ల సాధించినాఁడ
వనజాసనునిచేత వరము గొన్నాఁడ
మొనసి దివ్యాయుధంబులు గొన్నవాఁడ
నట్టిశూరుఁడ నేను నా రాము మఱుఁగు
గట్టిగాఁజొచ్చిన ఘనన్నృపుల్ నగరె?
అనుజుఁడు నాతోడ నలి గటుపోయి
జననాథుమఱుఁగు వంచనఁజొచ్చెఁగాక!
యేనుఁజొచ్చిన మఱి హీనత గాదె?
వానరాధమ! నేను వసుమతిలోన
మగపాడి దిగనాడి మానంబు వీడి
పగవానిఁగొల్చుట పంతమే నాకుఁ
బగవాఁడు దండెత్తి పై వచ్చినపుడు
మగఁటిమి చెడి సంధి మఱి చేసినంత
జగతిరాజులు నన్ను సరకుసేయుదురె?
తగదురా సంధి యిత్తఱి వానరుండ!
అని దశాస్యుఁడు వల్క ననియె నంగదుఁడు
ఘనపరాక్రముతోడఁ గయ్యంబు దగదు
దానవ! రఘురాము తరమెఱుంగకయు
పూనియున్నాడ విప్పుడు కావరమున
సురల గెల్చినమాడ్కి శూరురాఘవుని
దురములో మార్కొని తొడరుట యెట్లు?
బలమేది రఘురామ పార్థివునెదుర?
బలముష్టి విల్లెట్లు పట్టంగ వచ్చు?
నొరుల గెల్చినమాడ్కి నోర్చి రాఘవుని
శరముల ముందఱఁజరియించు టెట్లు?
కణఁకతో నీ వెత్తఁగాలేని విల్లు
తృణలీల విఱువఁడే? త్రిజగంబు లెఱుఁగ
వెఱవేది శ్రీరాము విక్రమక్రమము
నెఱుఁగని యవివేకి వేమందు నిన్ను?
జనకనందన నిచ్చి శరణంట లెస్స
యని యంగదుఁడు వల్క ననురేశుఁడనియె
నోరి వానరుఁడ! నీ వోడక నిల్చి
సారెకు రఘురాముశౌర్య మెన్నెదవు?
యా రాము పౌరుష మా రాముకడిమి?
యా రాముభుజబలంబది యెంతపెద్ద?
చలమునఁదాటకఁజంపె నంటేని
తలపోయ నాఁడది దానిపెంపెంత?
జనకుని విలుద్రుంచి జనకపుత్త్రికను
ఘనతతోఁజేకొన్న ఘనుఁడంటివేని
ఆ విల్లు నేఁటిదే యది యెంచనేల?
ఆ విల్లు చివుకుది అది యేమిదొడ్డు?
జమదగ్నిరాముని సమరమధ్యమునఁ
గ్రమమునఁగెల్చినఘనుఁడంటివేని
అని బ్రాహ్మణుని గెల్చుటది బంటుతనమె?
వినఁబోల దీ మాట వీరత్వమగునె?
అలవున ఖరదూషణాదిరాక్షసులఁ

జలమున నొక్కడే చంపె నంటేని
అలర వారలు వృద్ధు లది యెన్ననేల?
తలపోయ కెంచితి తప్పక నీవు
తెగువ మారీచు మర్దించెనంటేని
మృగమాత్ర మది యేమి మెలపు వెగ్గలము?
ఎసగ వాలిని గూలనేసె నంటేని
వసుధలోపలఁగ్రోఁతి వాఁడెంతదొడ్డు?
జవసత్త్వమున వార్ధి శరముఖంబునకుఁ
గవగొనఁదెచ్చినఘనుఁడంటివేని
ఆ వార్ధిజలమాత్ర మది యేమిపెద్ద?
ఏ విధంబున రాము నెన్నెద వుబ్బి?
ఇవి బంటుతనములా? యీ రాఘవునకు
నివి యొక్కగెలుపులా? యీ రామునకును
పూని నాముందఱఁబొడవులు సేసి
వానరాధమ! రాము వర్ణించె దీవు
అని దశాస్యుఁడు పల్క ననియె నంగదుఁడు
పనిగొన నిర్ఘాతబాణు రాఘవుని
నకలలోకారాధ్యు జగదభిరాము
సకలజగన్నుత జయశాలి రాము
సకలంకవిక్రమోన్నతశౌర్యు రాము
నకట! తూలఁగనాడ నర్హమే నీకు?
చెలఁగు నా రఘురాముచిరశౌర్యమునకు
తొలిముద్దయగు ఖరదూషణుల్ సాక్షి
గొనకొని వాలిని గ్రోఁతంటి వకట!
అనఘుఁ డా వాలి గ్రోఁతౌట గాకుంట
కెనసిన యంబుధులేడును సాక్షి
కినుకమై నీ దశగ్రీవముల్ సాక్షి
అలఘువిక్రమశాలి యైన రాఘవునిఁ
జెలఁగి దూషించిన జననాథుపేర్మి
దప్పునే? నీ కేమి ధన్యత వొడమె?
నిప్పుడు రఘురాము నిట్లు దూషింప
నీ రాజసంబును నీదు భోగంబు
దూరమౌ నాయువు తొలఁగు నీ లక్ష్మి
తనరంగ శ్రీరాముఁదలఁచినంతటనె
ఘనమైన పాపంబు గ్రక్కునఁదొలఁగు
రాముపాదము సోఁకి ఱా యింతి యయ్యె
రామరామని పోయి రాశికి నెక్కి
రామ యన్‌కీరంబు రమణి దాఁ[1]బెంచి
యా మేటిసాయుజ్య మా యింతి వడసె
నట్టి శ్రీరాముని నసురేశ! నీవు
నెట్టన దూషింప నీ కేది గతియు?
రామనామస్తుతి రావణ! నీకు
నేమిపాపమొకాని యెఱుఁగఁ జొప్పడదు
అని యంగదుఁడు పల్క ననియె రావణుఁడు
వనచర! రఘురామ వసుధేశుఁ[2]క్రమము
[3]నెఱుఁగుదుఁజెప్పంగ నెఱుఁగుదు నేను
బరమమౌ తారకబ్రహ్మంబనంగ
నాడవలసి మాట లాడితిఁగాక
పోడిమి రాముతోఁబురుణింపఁగలదె?
చలపట్టి రాముతో సమరంబు సేయఁ
గలుగునో యని చాలఁగ్రాలుచున్నాఁడ
నిందు నందును మెచ్చ నినవంశతోడఁ
జెంది కయ్యము సేతు శివుఁడెఱుంగఁగను
అతనితోఁబోరాడి యాజిలోఁజచ్చి
ప్రతిలేని వైకుంఠపదవి[4]గైఁకొందు
నెలమిఁజెప్పఁగనేల యెఱుఁగు దంతయును

1.బిల్చి. 2. శక్తి. 3.నిరవొప్పఁ జెప్పఁగా నే విందునెపుడు. 4. నేఁగందు.

అలఘువిక్రముఁడైన యా రామచంద్రు
నని చెప్పి దశకంఠుఁడనియెఁగ్రమ్మఱను
(దన వివేకము చెడి తామసుండగుచు
ధరణీతలంబెల్లఁ దమ్మునిచేతఁ
బరగంగఁగోల్పోయి పడఁతియుఁదాను
ననుజుండుఁగూడంగ నడవులఁబడుచు
దన సతి నొకనిచేఁ దాఁ గోలుపోయి
వచ్చి సుగ్రీవాది వానరవరులఁ
జొచ్చియు నటమీఁద శూరత చూపఁ
జనుదెంచె రాముఁడు సంగరస్థలిని
ననుఁదాఁక నేర్చునే? నరనాయకుండు
అటుగాన రఘురాముఁడాలంబులోనఁ
బటుతరశౌర్యసంపన్నుండు గాఁడు
మనుజులు క్రోఁతులు మగటిమిచేఁత
తన యొద్దఁజెప్పకు తరుచరాధముఁడ!)
వనచరాధమ! యోరి! వాలికి నీవు
తనయుండవైయుండి దశరథాత్మజుని
ననయంబుఁగొల్చుట యపకీర్తి గాదె?
కొలిచితి బంటవై కొలఁది దిగనాడి
చలమున మీ తండ్రిఁజంపెను రాముఁ
డట్టిరామునిఁగొల్చి తథమవానరుఁడ!
పుట్టితి వాలికడ్పున వృథా నీవు
చంపక మీ తండ్రిఁజంపినరాము
పంపు సేయుచు నిట్లు బంటవై రాము
నెలమితోఁగొలువంగ నీ రాజెకాని
తలపోయ రాజులు ధరణిలో లేరె?
గొనకొని పగవానిఁగొల్చినవాని
నినుఁగాని యెవ్వని నే నెందుఁగానఁ?
గొడుకైన పిమ్మటఁ గులపగలెల్లఁ
గడఁగి తీర్చినవాఁడె గాకంద్రు కొడుకు
ఈ రీతిఁ బందవై హీనమానవునిఁ
జేరి కొల్చుట యెట్లు శ్రీరామచంద్రు?
నిను వాలికొడుకౌట యెటు నమ్మవచ్చు?
వనచర! ఎవ్వరివాఁడవో కాని[1]
యని దశాస్యుఁడు పల్క ననియె నంగదుడు
పనుగొని నగుచు నా పంక్తికంఠునకు
నగు దానవేశ! నీ వాడినయట్టు
లగణితసత్త్వుండునైన కాకుత్స్థు
నేమి కర్మమొకాని యెఱుఁగంగనియదు
భూమీశుతో నృపుల్ పురణింపఁగలరె?
ఎఱుఁగనియవివేకు లీ రామవిభుని
నరుఁడని చూతురు నక్తంచరేశ!
ఇతఁడు మానవమాత్ర మింతియకాఁడు
ఇతఁడు లోకారాధ్యుఁడితఁడప్రమేయుఁ
డితఁ డాదివిష్ణుండు ఈ రాఘవుండు
ఇతఁడు నా తలిదండ్రు లితఁడు నా దాత
యితనిఁగొల్చిన నాకు నెల్లసంపదలు
సతతంబుఁజేకూరు సంతోష మొదవు

1. విను బుద్ధి చెప్పెద వివరంబుగాఁగ – మనుజులఁగొలుతురే? మనుజులు నాకుఁ
బగవారు నీకును బగవారుగాక – నొగి దౌత్యమిటు సేయుచుండుట దక్కి
నన్నుఁగొల్చిన నిన్ను నంగద! యిపుడు – వనచరులకు నెల్ల వరప్రభుగాఁగ
ఘనభూషణంబుల ఘనవాహనముల – మనఁజేతు నిప్పుడు మహిమీఁద ననిన
దనుజాధిపతిఁజూచి తారాసుతుండు – ఘనకోపమునఁజాల గరిమనిట్లనియె

సనకాదు లీతనిఁ జర్చింపలేరు
వనజాసనాదులు వర్ణింపలేరు
దానవాంతకుఁడయ్యు దశరథేంద్రునకుఁ
బూని జన్మించినపురుషోత్తముండు
ఇతరులవలెఁగాదు ఇనవంశకులుఁడు
నితనితో నుద్వృత్తి నెవ్వఁడు నిలుచు?
నితనితో నేర్పడ నెవ్వఁడు పోరు?
నితని బాణాహతి కెవ్వఁడు నోర్చు?
నీ వెఱుంగవు రాము నిపుణవిక్రమము
కావరంబున నేల కారులాడెదవు?
ఎఱుఁగవా? రాముని నేటికైప్రేలె
దెఱుఁగుదుగాకింక నెందుఁబోయెదవు?
ఎఱిఁగెదు శ్రీరాము నెల్లికయ్యమునఁ
గరమర్థి దురములోఁగదలక నిలువు
మూఁడులోకంబులు ముట్టి గర్వమున
మాఁడించు నిన్ను నమ్మనుజవల్లభుఁడు
తునిమెడు నుగ్రత తొలఁగక నిలిచి
యనిసేయు బిరుదవై యంతియచాలు
లంక నీ కింక నేలఁగ లేదు వినుము
లంక[1] యేలఁగఁజాలు లలి విభీషణుఁడు
కణఁకతో నీ వెత్తఁగాలేనివిల్లు
తృణలీలవిఱువఁ డా త్రిజగంబు లెఱుఁగఁ
గర్మపంకంబులు కడ[2]తేరి వాలి
నిర్మలా[3]త్ముఁడు రామనృపతిచేఁజచ్చి
పదపడి వైకుంఠపదవిఁగైకొనియె
నిది నీవు కానవు ఎన్న నేమిటికి?
నితనిఁగొల్చిన నాకు నిహమును బరము
నతులితంబుగఁగల్గు నవనీశుసేవ
నీ మదంబును నుబ్బు నీ రాజసంబు
రామచంద్రుని ఘోరరణరంగమందుఁ
బోయెదు భువిఁగ్రుంగి పొలుపెల్లఁద్రుంగి
వేయుఁజెప్పఁగ నేల? విధి నిన్నుఁబట్టి
యీ పాటు చేసె ని న్నేమననేర్తుఁ?
బాపాత్మ! కులముతో భస్మమై పోదు
పాయక నీ యాత్మబంధులతోడ
నా యత్త ముడిగి యహంకార ముడుఁగు
మిన్నియు నేటికి? నినకులేశ్వరుని.....
.....
391-12
పాయక నీ యాత్మబంధులతోడ
నాయతపడఁజేసె హంకారమేల?
యని పల్క నంగదు నద్దశాస్యుండు
తన రోషదృష్టిని దప్పక చూచి
ఘనమైన లావులు గల దైత్యవరులఁ
బనిచి యా క్రోఁతిని బట్టుఁడు మీరు
ననవుడు రాక్షసులందఱుఁగినిసి
ఘను నంగదుని నంటి కడిమిఁబట్టఁగను
సొలవక తన శక్తి.....
.....
391-14
.....
ఘనబాహుబలుని నంగదుఁబట్టఁదలఁచి
ఘనమైనలావును గల దైత్యవరులఁ
బనిచి యా క్రోఁతిని బట్టుకరండు

1.నీకింక నేలగలేదు వినుము. 2.లేని. 3. త్మకుడయ్యె నృపుచేత.

అనవుడు రాక్షసు లప్పుడు గడఁగి
ఘనుని నంగదు నంటి కదియఁబట్టఁగను
సొలవక తన శక్తి.....
.....

392-19

నాకారి లెండు సన్నద్ధులై రండు
మీ కెదురెవ్వరు? మేదిని నంచుఁ
బురికొనఁజేసి గోపురము కేతెంచి
పరపెక్కి పెద్దయపారమై యున్న
తరుచరసేనల దశరథాత్మజుల
నరుదార నటు చూచి యాత్మఁజింతించి
తలవాంచియున్న యద్దానవేశ్వరుని
నలిఁగోటపైనున్న యసురకోటులను
గనుఁగొని రాముండు కలుషించియపుడు
అనుజ విభీషణార్యమజాదులైన
(చూ.పు. 391)

395-22

.....
.....దివినిండ నెగసె
గొడుగులు పట్టిన గురుసత్త్వధనుల
నడరివింజామర లాడించుసతుల
నాలవట్టంబుల నడరించువారి
నోలిమైఁగొలువున నున్నట్టివారిఁ
గరములు ద్రుంచదు ఘనకిరీటములు
ధర దుల్లఁజేయదు తల లవియింప
దనుపమదివ్యభూషాలిఁ జెన్నొందు
ఘనమైన యురములు గాఁడ దాశరము
అలవుమైఁ గపులెల్ల నానంద మందఁ
బొలుపొంద రాముని పొది వచ్చి చొచ్చె
నటు దివినిండిన యా ఛత్రసమితి
పటుగతి నంబోధిఁబడె నొక కొన్నిఁ
కొలువులో.....
.....

397-21

కడిమి వానరులు వెక్కసముగాఁగోట
లడల నెక్కియుఁగొందఱతి పరాక్రములు
అని చూచుచుండిరి యతిసంభ్రమమున
నని సేయఁదొడఁగె మహాకపిసేన
గజుఁడును.....
.....

409-4

నీ దివ్యశరశక్తి నీ బాహుశక్తి
నీ దుర్దమక్రమనిపుణవిక్రమము
నెక్కడపోయెనో? యేమందు నింక?
నక్కటా! నా విధి యలిగినే నేఁడు?
లాక్షణికులు.....
.....

415-23

నన్నాగసంహరుఁ డందంద చేరి
విన్నపంబిదె దేవ! వెస వచ్చినాఁడఁ
జెలువార నేపని సేయుదు నింకఁ
గలసి లో మును వింటిఁగాదె యీ పనులు
పాసె మీ.....
.....

416-25

చచ్చిన మీ నొగి సరగున మడుగు
సొచ్చినవిధమయ్యెఁజూడుఁడా వారు
చచ్చియు బ్రతికిరో? సమరంబులోన

నచ్చెరువైనది యమరంగ నిపుడు
తలపేది యిఁగ నేటి తలఁపులు మనకు
గలహంబు సేఁతయే కార్యంబు గాక
యనుచు.....
.....

419-19
వీఁకతో రాక్షసవీరులు నిగుడి
తాఁకిన నురువడిఁదరుచరుల్ విఱిఁగి
గొనకొని యంతన కోల్తలఁజేసి
ఘనతరంబుగఁదాఁకఁగ్రందయ్యె రణము
ఎగసిన కెంధూళి.....
.....

427-3
ననుచుఁజెప్పుదు రాఁగ నంబుదపటల
మున నున్నసూర్యుండు మొనసినమాడ్కిఁ
గపిరాజతనయుఁడంగదకుమారుండు
కపిసేనలోనుండి కడఁగి యేతెంచి
వెనుకొని కోపంబు విలసిల్ల నపుడు
ఘనమైన.....

429-7
.....
నారూఢబలశాలియై యేపుతోడ
నురువడి నా మీఁద నుద్ధతితోడ
బెరయ సురాసురాభేద్యమై మెఱసి
కరకునై యొరులకుఁగదియంగ రాక
బిరుదుగా జగములఁబెంపైనకోట
యెట్టి శాత్రవులకు.....
.....

433-23
అనిలోనధూమ్రాక్షుఁ డా యకంపనుఁడు
ఘనబలుండగు మహాకాయుండు
ఘనుఁడు
.....
నట ప్రహస్తుండును నాదిగాఁగలుగు
దనుజుల వెండియుఁదరమిడి నీవు
పనుపంగ వారును బ్రదుకుటకంటె
నల జనస్థానంబు.....
.....

439-11
సారంపుమెఱుఁగులచంద్రహాసంబు
ధీరతఁ గరమున దీపించువాఁడు
వాఁడె సే.....
.....

444-5
అత్తఱి రావణుండంతరంగమున
నెత్తరా కుండిన నేను గైలాస
మెత్తితి (శైలజాధీశ్వరుతోడ)లోకంబు
లెల్లను నెఱుఁగ
నిత్తఱి నా సత్త్వమెల్లను దఱిగె
మఱి మేరువైనను.....
.....

456-15
ఆ రాఘవుఁడు విష్ణుఁడౌఁగాక యేమి?
యా రామునకుఁదమ్ముఁడైన సౌమిత్రి
యారయ శర్వుండె యగుఁగాక యేమి?
యా రవిసుతుఁడింద్రుఁడగుఁగాక యేమి?
(?)సురలమైయుండంగ సొరిది నే వెఱవ

నిరవొంద వీరికి నేనేల వెఱతు?
నెఱయంగ.....
.....
463-7
ఇత్తెఱంగునఁగపు లేచి చంపుటయు
నత్తఱిఁగోపించి యసురవల్లభుల
నప్పుడు రాక్షసు లధికదర్పమున
నిప్పులు కన్నుల నివ్వటిలంగ
నమ్ముల నేసియు.....
.....
473-22
ధరణీశ! మృగమును దలలేని వానిఁ
దరుచరు విప్రునిఁదరుణి జయించి
వాలితి నటువంటివారిలో నొకనిఁ
గా లీల నెంచితో కడఁగి నా లావు
రావణుతమ్ముఁడ.....
.....
492-24
మనమున శోకంబు మల్లడిగొనఁగఁ
దనలోన నిట్లని తలపోయఁదొడఁగె
దానవేశులు వినఁదనయులుఁదమ్ము
లీ నేలపైఁగూలి రేమందు ననుచు
నతిదుఃఖ.....
.....
494-12
తప్పక రణమహీస్థలమున కేఁగి
తప్పక యగ్నిఁబ్రార్థన సేయఁదలఁచి
ఘనతరసంగరాంగణభూమి నిలిచి
తన సేనకాపుగాఁ దడయక నిల్పి
రక్తవస్త్రంబుల.....
.....
495-16
నెనయంగఁగుముదుని నేనింట నొంచెఁ
బనసునియంగంబుఁ బదుమూటఁగ్రుచ్చె
ననయంబుఁబదిట సూర్యప్రభు నొంచె
నెనయ నీలునిఁబదియేడు బాణములఁ
దగిలి యాఱిట వేగదర్శి భంజించె
మిగిలి సుషేణు నెన్మిదిట భంజించె
మసలక మఱి పెక్కు.....
.....
496-2
దనుజేంద్రతనయుఁడెంతయుఁబ్రతిలేక
తనదుమహాస్త్రమంత్రప్రభావమున
నున్న వానరసేనయుం జంపివైచి
యున్నతజయమున నుగ్రుఁడై యార్చెఁ
496-5
ఎలమితో గుహలకు నేఁగెడికపులుఁ
బలవించుకపు లబ్ధిఁబడియెడు కపులు
గాదలపడియున్న కపిశరీరములు
మీఁదికి దిగుచుండ మిడికెడు కపులు
మునుపడ్డ రథచక్రములు చేతఁబట్టి
గొనకొని తల మర్వుగొనియున్న కపులు
వృక్షముల్ చాటు గావించుకొన్ కపులు
రక్షింపవే రఘురామ! యన్కపులు
కలిగి యప్పుడు.....
.....భంగియై తోచె

దండిగర్వంబున దనుజేశసుతుఁడు
కండలు రాసులుగా నేసి యేసి
దనుజేంద్రతనయు.....
.....
498-26
శివునిబీజముగాన చెడఁడతండెపుడు
భువిని వాయువుతోడిభూరిసత్త్వుండు
వాయుతనూజుండు వరసత్త్వధనుఁడు
వేయుభంగుల సర్వవిజయుండతండు
అతనికి సరిఁబోల్ప నవనిపైఁగలరె?
అతనితోఁబోరాడ నట నెవ్వఁడోపు?
నతనిసత్త్వంబున నరిది యెందైనఁ
బ్రతికార మొనరింప బ్రతుకంగఁగలము
అనుమాట.....
.....
500-8
యే నిన్ను వేఁడిన నింత గైకొనక
(యేను... నన్ను నెఱుఁగ కుండినను)
మానితిఁగాక రామక్షమాధిపుని
.....
నెంతవాఁడనుచును నెగ్గులాడెదవు?
ఇంతగర్వంబు నీ కేఁటికి వచ్చెఁ?
జిలిపిఱాతికి నీకు శ్రీరాము నెఱుఁగ
నలవియే పర్వతాధమ! నీకు (?)
నే నిన్నువలె.....
.....
500-19
కపిపతి రామలక్ష్మణులకు మ్రొక్కి
కపిపతులకు నమస్కారంబు సేసె(య)
నయ్యనిలజుని మాహాత్మ్యంబువలన
నయ్యినకులులకు నాహ్లాద మొదవె
(మెసగె)
బలుతెఱంగులు బాణపంక్తులు(బాధలు)వాసి
చెలఁగిరి కపులు సంజీవనివలన(కతన)
దునియలైపడిన క్రోఁతులశరీరములు
ఘనమైన సంధాన.....
505-17
అంతఁగ్రోధనుఁడు క్రోధాయత్తుఁడగుచు
నంతకాకృతి నా(బేర్చి)యంగదుమీఁద
నరదంబుఁబఱపి తీవ్రాస్త్రసంతతులఁ
గుఱిసిన మెఱసిన కోపంబుతోడ
నంగదుఁడొక శైల మదరి యేయుటయుఁ
బొంగుచు నది వాఁడు పొడిపొడిసేయ
వేఱొక్కగిరి యెత్తి విబుధులు వొగడ
సారథిరథరథ్యచయములు చదియ
వైచినఁబలుకయు వాలును గొనుచు
నేచి దైత్యుండు పై నేతేర బలిమి
నొగి వానికైదువు నొడిసి రాఁదిగిచి
నగవైరి పౌత్రుఁడున్నతశక్తి వాని
తలఁద్రెవ్వ నేసినఁదరుచరోత్తములు
చెలరేఁగి మిగులనార్చిరి(దైత్యు) దిక్కు
లద్రువ
నతఁడు సచ్చిన.....
.....
518-6
.....
నిఖిలాంగకంబులు నింక బెల్లేసెఁ(యఁ,సి)
గనకపుంఖములైన కాండముల్ వేగఁ

గొని వీఁక విలు దెగఁగొని రాఘవులను
నిగుడింప నవి వారి నెఱి నుచ్చి పాఱి
మగుడి శోణితములై మహిఁగాఁడి పాఱ
నప్పుడు రాఘవులధిక బాణములు
నొప్పంగ సంధించి యుర్వరనుండి
వాఁడేయు.....
.....

523-1

తన మది శోకసంతప్తుండు నగుచు
ననిమొనఁగుంభకర్ణాదిదానవులఁ
బెక్కండ్ర నేచి చంపినయట్టిబాహు
విక్రమంబెల్లను వృథ యయ్యెనేఁడు
దేవ! యే మెల్లను.....
.....

524-15

ఇంతయు నీ శాంత మింతకుఁ దెచ్చెఁ
బంతమెల్లను వీటిపాలయ్యె నేఁడు
ఏ పట్ల నా మాట యెంచవైతింత(లేవైతి)
పాపపువిధియును బగవారిఁగూడె
నిట్టి యాపదలకునెల్ల మూలంబు
కట్టిఁడి కైకేయి ఘనమాయగాదె?
జానకి!.....
.....

525-26

అనఘ! యింకొకతెఱంగవనీశ! వినుము
వెనుకొని యంతయు విన్నవించెదను
రాజశేఖరునితో రావణి తొల్లి
యాజిలో నను గెల్చునతఁడెవ్వడనుచు
నతిభక్తితోడ సాష్టాంగంబు నెఱఁగ
నతనితో నటవల్కె నా శూలపాణి
పదునాలుగేండ్లును పగలును రేయు
నిదుర యాహారంబు నెఱి లేనియట్టి
సదయుండు నినుఁగెల్చుసమరమధ్యమున
నిది నిజంబిబ్భంగి నేమఱవలవ
దని సదాశివుఁడంత నానతి యిచ్చి
చనె రజితాద్రికి సంప్రీతితోడ.
నా యింద్రజిత్తుండు నట లంకఁజేరి
పాయనిజయకాంక్షఁబరగుచునుండు
నిది పూర్వవృత్తాంత మిక్ష్వాకులతిలక!
కదనంబులో వీని ఖండింపు మనిన
నందుకుఁజింతిలు నా రాఘవునకుఁ
గందువ సౌమిత్రి కరములు మొగిచి
వైదేహితోఁగూడ వసుమతీనాథ!
పాదగువగతోడఁబవళించి నిద్రఁ
బోవుచునుండ నేఁబొసఁగ నడవులఁ
గావలియై మిమ్ముఁగాచియుండఁగను
అపుడు నిద్రాదేవి యావహించినను
ఇపుడు నన్ జేరకు మిందీవరాక్షి!
యే నయోధ్యాపురి నెలమి నున్నపుడు
పూని రమ్మిప్పుడు పొమ్మన్నఁజనియె
నది గాన నిద్రలే దహరహంబులును
పదపడి మీ కేను ఫలములు దేను
పొలుపొందు వనములఁబూనియు వెదకి
ఫలములు గైకొని పఱతెంచి మీకు
నెలమి నర్పించుట యింతియె కాని
యలర నే భుజియించినది లేదు దేవ!
ఇది దైవఘటనచే నిటు సంభవించె.

పదపడి ననుఁబంపు పగర నిర్జింతు
నని మ్రొక్కినిలిచిన యా మాటలెల్ల
విని మూర్ఛనొందియు వేగంబె తెలిసి
తమ్ముని నెంతయుఁదగ గారవించి
అమ్మనుజాధీశుఁ డవ్విభీషణుని
(?)గనుఁగొని.....

526-24

కరవాల శూల ముద్గర భిండివాల
శరశరాసన కుంత చక్ర ఖడ్గాది
దారుణానేక సాధనకోటి దాల్చి
శూరులై వనము ముచ్చుట్టుగాఁగాచి
స్తోమమై.....
.....

535-11

అంతటిలోన నాప్యాయనంబొంది
యంత నప్పుడు లక్ష్మణాస్త్రనిర్ఘాత
భేదితామరవైరి భీమైకభుజము
మీఁదికి జిమ్మిన మెఱపుచందమున
ధరణిమీఁదను రక్తధారలు దొరుగ
గరుడవక్త్రమున వ్రేల్ ఘనసర్ప మనఁగ
ఖేచరమార్గమై క్రిందుగా మరలి
వీచిమాలికి దిగు విషదంబుభంగిఁ
జండతరోద్దండ సమవర్తి కాల
దండంబుచే జారి ధరఁగూలురీతి
విదళితభూవృష్టి విరియలు గాఁగఁ
జెదరి దైత్య స్త్రీలు చెడి భీతిఁబాఱ
నిజగృహాంగణమున నినదమై పడిన
ప్రజలెల్లఁజూచి విభ్రాంతులై రప్పు
దంత లక్ష్మణు.....
.....

536-1

రజనీచరాంగనల్ రవములు చెలఁగ
భుజగేంద్రుఁ బోలినపుడమిహస్తంబు
ముసరి చూచుచుఁజేతిమొండె మెవ్వరిదొ?
వెస సులోచన కిది విదితంబుగాను
తెలుపుద మనుచు నేతెంచి లోపలికి
బలసి నక్తంచర బహువిలాసినులు
పరివారయుక్తులై పాటలాటలను
సరససల్లాపాది సద్గోష్ఠికథలఁ
బరిహాసచాతుర్యపరిభాషణముల
మెఱసి చిత్తంబు రా మెప్పించుచుండఁ
దులలేని యా హంసతూలికయందుఁ
దులఁదూఁగుచున్నట్టిదొరసానిఁగాంచి
మానినీమణిఁజేర మఱి సాగిపోయి
యా నిశాచరభామ లనిరి కేల్మొగిచి
యోయమ్మ! వినవమ్మ! యొక విచిత్రంబు
సాయకచ్ఛేదితాంచద్రక్తబాహు
దండంబు సురుచిరోద్దండచాపంబు
మండిత నవరత్నమయ ముద్రికాదు
లొనరంగ బహుభూషణోజ్వలంబగుచు
మనమందిరాంగణమధ్యభాగమున
(?)నా నీలమయమహాహస్తయుక్తముగఁ
బైనుండిపడెను భూభాగంబు లదర.
నేణాక్షి! తెలియరా దెవ్వరి దనుచు
రాణించుచున్నది రమణి! వాకిటను

వనజాక్షి! యందాఁక వచ్చి చూచెదవొ?
యనువాక్యశరము లా యతివకర్ణములఁ
జొరకుండఁదప్పించు సొంపు వీక్షించి
తిరిగి దాసీజనుల్ దెలుపంగఁదనరి.
మనము గందగఁ దనుమధ్య వల్లభుఁడు
అని చేయఁబోయి రాఁడాయెను మూఁడు
దినములు జెల్లెను దెలియంగ నేఁడు
మన మీఁద సంక్షోభమానసుండగుచుఁ
గైలాసపతి యేమిగల్పించె? ననుచు
లోలాక్షి యపుడు విలోకింత మనుచుఁ
గడువేగమునను నక్కడి కేగుదెంచి
పడియున్న పెనిమిటిబాహుమూలంబు
గురుతుబట్టగ లేక కూర్చుండి యచట
పరమవిచారంబు పడఁతి సేయగను
గలితనానారత్న గణదీప్తులదర
విలసితముద్రికా వేష్టితంబైన
తర్జనిచే వ్రాసె ధరణి పత్రముగ
నిర్జరాంతక వధూనివహంబు జూడ
పెను ప్రాణవల్లభి విశదంబుగాను
ననిలోన రఘురామునను జన్ముఁడైన
యా లక్ష్మణుని బాణహతుఁడనై నిన్ను
లోలాక్షి! యెడఁబాసి లోకాంతరమున
కరుగఁజాలక వామహస్తంబు నీకు
నెఱుకగా నినుఁబిల్వ నే నంపినాఁడ
నందాఁక వైధవ్య మతివరో! నీకు
నందకయుండ నే నాత్మయందొక్క
ప్రాణంబు బిగఁబట్టి పటు కళేబరము
రాణిరో! పడకుండ రణభూమిలోనఁ
గులిశవిచ్ఛేదిత కూటాద్రివోలె
నిలిపియున్నాఁడను నీ రాక కెదురు
వనజాక్షి! చూచెద వడి నేఁగుదెమ్ము.
అనుచు వ్రాసిన పతిహస్తాక్షరములు
లోనభిప్రాయంబు లోలాక్షి చదివి
మానసంబున శోకమగ్నయై చాల
హానాథ! హా నాథ! హా నాథ!యనుచు
నా నాథురూపంబు నాత్మలోఁదలఁచి
కరువలిచేఁదూలు కర్పూరరజము
సరి దోచు ధూళిధూసరదేహయగుచు
నిలవ్రాలె వనితలు నెలుఁగెత్తి యేడ్వఁ
గలకలంబులు వుట్టెఁ గడు లంకలోన
నంతఁబ్రౌఢ స్త్రీలు నా మూర్ఛ దెలిపి
సంతాప ముడుగుము సౌభాగ్య మమరఁ
బొందుగా బతిఁగూడఁబోదు నీ విఁకను
ఇందీవరాక్షిరో! యేల శోకంబు?
వామాక్షి! పనిలేదు వగపు చాలించి
కోమలి! తీర్చుకో కోర్కి నీవనుచుఁ
బడఁతులెల్లరుఁగూడి బలువూరడింపఁ
బడఁతి సాదరమంది పతిబాహుఁగూడి
కాలిగజ్జలు మ్రోయఁ గలితమనోహ
రాలోకమయ తురగారోహ యగుచు
బెరయఁగా నా నికుంభిళపురంబెడలి
తరలె లంకకు నతిత్వర సులోచనయుఁ
గమలాక్షి గుఱ్ఱంబు గ్రక్కున డిగ్గి
యమరంగ నక్తాంచరాంగనా వితతి

కొలిచిరా రావణుకొల్వుకూటంబు
కలధౌతమయకుడ్యఘనతరంబైన

* * * *

రావణు లోకవిద్రావణుఁ గాంచి
దేవేశరిపురాణి దీనాననమునఁ
జని పాదముల వ్రాలి జలజాక్షి నేత్ర
వనములఁదత్పాదవనరుహంబులకు
నభిషేక మొనరింప నా దశాననుఁడు
సభ గనుంగొన సులోచన నెత్తి మూర్ధ్ని
చుబుకించి దయచూపు చూచి యిట్లనియె
నబలరో! నేఁడు నీ కాపద గలుగఁ
బనియేమి? యెవ్వఁడు బాహుశౌర్యమున
నని దంతములు పట్టి యైరావతంబు
ధరణిపైఁబడద్రోసి దంభోళిధరుని
చెఱదెచ్చి దివిజులఁ జెండాడినట్టి
భువనభీకరమూర్తి భూరివిక్రముని
యువతివి ఫాలాక్షుఁడున్నభూధరము
నవలీలఁబైకెత్తి యమరసంఘముల
బవరంబున జయించి పట్టి బంధించి
భీకరగతితోడఁ చేర్చి యీరేడు
లోకంబులన్నియు లోకువపఱిచి
యీసుచేఁ గాంతల నెఱిచెఱవేసి
వాసి కెక్కినయట్టివానికిఁ బెద్ద
కోడలివైన నీకొక రెగ్గసేయఁ
గూడ దెవ్వరి కిట్లు కోమలి! నిన్నుఁ
జెనకిన పరమేష్ఠి శ్రీవాసుదేవు
ఘనసురావలులను ఖగపతినైన
నని ఘోరశరజాలహతులఁబాశముల
విను కట్టి తెచ్చెద వెలఁది! నీ కడకు
దివిజులతోఁగూడ దివి నేల వైతు
భువి క్రిందుమీఁదుగాఁబొరలంగఁద్రోతు
జలరాసు లింకింతుఁజంద్రసూర్యులను
బలుగ్రహంబుల భూమిపై రాలఁజేతుఁ
గులశైలములఁద్రోతుఁ గూర్మశేషులను
బలిమిఁ బీకుచుఁ గడ బాఱంగవైతు
నల కాలమృత్యువు నరకాల రాతుఁ
జలమున నా దిశేశ్వరనివాసములు
కొల్లలాడుచుఁ జేతుఁ గోలాహలంబు
పల్లవాధరి! చెప్పు పలవింపనేల?
ననుచు నీ విధమున నా దశాననుఁడు
తన కోడలికిఁదెల్పఁ దన్వంగి మగని
ఘనబాహుదండంబు గ్రక్కున నెదుట
మనసు మ్రగ్గగఁబెట్టి మఱియు నిట్లనియె
రాక్షసోత్తమ! నిను రణభూమిలోన
నక్షీణవిక్రముండైన నీ సుతుండు
క్షీణవిక్రముఁడయ్యు శ్రీరామవిభుని
ప్రాణబంధుఁడు మహాబలశాలియైన
యా లక్ష్మణునిచేత హతుఁడయ్యె నేఁడు
చాల నీ కోర్కెలు సాంగంబుగాను
అనుమాట చెవులకు నమ్ములై తాఁకి
మనమున శోకాగ్ని మండి పైకొనఁగ
హాపుత్ర! హా పుత్ర! హా పుత్ర! యనుచుఁ
ప్రాపైనయిరువది పాణిపద్మముల
నురుశిరంబులు మ్రోవ నుజ్జ్వలంబైన
గురురత్నమయహారకోటీరదశక
ములు నేలఁబడ మణిముక్తావితాన

కలితహారావళి గాసిల్లి తెగఁగ
శోకోదకములు చక్షువుల రాలఁగను
శోకించియును దేహశుద్ధియు మఱచి
యున్నతాసనముపై నుండి భూరజము
అన్నిమోములు నిండ నంగంబు దూలె.
మనుజాశనుని పట్టమహిషి యైనట్టి
యనుపమచారిత్ర యఖిలైకమాన్య
రమణి మండోదరి రాణివాసమున
నమరంగఁగొలువుండునంత నీ ఘోర
రవములు వినఁబడి రాజాస్య బెదరి
సవతులతోఁగూడి సదనంబు వెడలి
గుండియ లవియఁబైకొంగులు దొలఁగ
నిండుకన్నుల నీరు నిబిడమై జార
సుదతి మండోదరి సురిఁగిలఁబడిన
త్రిదశారిశిరములు తీసి తాఁ దొడల
నుంచి కొంగునఁదుడ్చి యుపచారవిధులు
మంచివిగాఁజేయ మఱి మూర్ఛ దెలిసి
తూలె నా తేజంబు తూలె నా లక్ష్మి
తూలె నా భోగంబు తూలె దర్పంబు
తూలె రాక్షసబలాదులు దీరె నింక
(?)దోలితి పుత్ర! నీ దోర్విలాసమున
నాకేల యుద్ధంబు? నా కేల సీత?
నా కేల రాజ్యంబు? నా కేల లంక?
తనయ! నీతో గూడఁదడయ కీలోన
ననివార్యశరసమూహంబులచేత
దురమున రఘురాముతోఁ దారసిల్లి
సుర లసురులు మహాస్తుతులు సేయంగ
సరిపోలి యతనిచే సంగ్రామభూమిఁ
బరలోకగతుఁడనై పరమకైవల్య
పదము బొందుదుఁగాక ప్రాణంబు లొడల
వదలక బిగఁబట్ట వశమె? నిన్ బాసి
అనియని శోకించు నా దశగ్రీవుఁ
గనుఁగొని యా భుజంగమరాజ తనయ
వినవయ్య! లంకేశ!విబుధేంద్రజిత్తు
తనదు బాహువు నృపోద్దండకోదండ
ముక్తసాయక వినిర్ముక్తుఁడైనపుడె
నక్తంచరాధిప! ననుఁబిల్వఁబనిచెఁ.
బతిలేని సతులకు బ్రతుకేటి బ్రతుకు?
సతమైన సౌభాగ్యసాగమసిద్ధి
యందంగవలయు. నే నతని కర్థాంగ
మెందుకు? నాథాంగ మెడఁబాసియుందుఁ
గావున విను సర్వగాత్రప్రధాన
మా వరుమస్తకం బాహవభూమి
నిలుపక రాముసన్నిధికిఁగొంపోయె
బలియుండు సౌమిత్రి బహుళతేజమున
భర్తృశిరోహీనభామ కేలాగు?
కర్తృత్వ మమరు సాగమసిద్ధి కధిప!
యా విరోధులయొద్ద నతిదీనవృత్తి
జీవితేశుం డింద్రజిత్తు మస్తకము
నున్నది యది రాక యుచితకృత్యముల
నున్నమనోరథంబొదవునె నాకు?
వాసవానోకహవరపుష్పనిచయ
వాసనావాసితోజ్జ్వలమైన యట్టి
నా నాథుతల దెచ్చి నా కిచ్చి వేగ
నా నాథుఁగూడంగ నన్నంపవయ్య!
అనవిని రావణుండనియె దర్పమునఁ

బనిబూని నీ కేల పడఁతి చిచ్చురుక?
నేణాక్షి! విను నీకు నేకాంగమైన
ప్రాణేశుఁడింద్రారిప్రాణంబు లేల?
పోనిత్తు నిపుడు గొంపోవు మృత్యువును
మానక శిక్షించి మళ్లి తెప్పింతు
యముని వేగమెపట్టి యరకాల రాచి
యమపురి వెదకి శక్రారిఁదెచ్చిత్తు
వనజాక్షి! నీ తల వైధవ్య మమరఁ
బనిపూని వ్రాసిన పద్మసంభవుని
దండింతు లోక ముద్దండరోషమున
మండించు కల్పాంత మదనారిఁబోలెఁ
జెండి సంహారంబు సేతుగా కిపుడు
దండింతు ననిన నుద్దండరాక్షసులు
రోమహర్షణఘోరరూపులు సర్ప
రోముండు వృశ్చికరోముండు నగ్ని
వర్ణుండు గజముష్టి వజ్రదంష్ట్రుండు
స్వర్ణనేత్రుఁడు విదూషణుఁడు శంఖుండు
నా మహోదరముఖ్యు లఱువదికోట్లు
భీమవిక్రమపరాభేద్యులతోడ
రణమహోద్యుక్తుఁడై రావణాసురుఁడు
రణభేరి వ్రేయింప రవము లాకాశ
గర్భంబు భేదింప ఖగసమూహముల
గర్భనిర్భేదమై కదలె భూతములు.
నక్షత్రములు డుల్లె నగరంబులోన.
దక్షుఁడై యా సభాస్థానంబు వెడల
నా దశాస్యుని కడ్డమై సులోచనయు
నాదరంబునఁబల్కె నమరారి! వినుము
నీ కసాధ్యంబేది? నీ నఖాగ్రమున
లోకంబు లుండుఁగాలుఁడు దండధరుఁడు
నీ యాజ్ఞఁదలమోచి నీ మందిరమున
సేయరె?పనులెల్ల సేవకు లగుచు
దాసిగా నేలవే దండి మృత్యువును
వాసికెక్కిన నీకు వాసవాంతకుని
లేపి తే నది యెంత లేఖారి! యింక
దాప నేటికిఁ దగ్గె దైవబలంబు
కాలవిపర్యాసగతిఁగాదె? యింత
యేల పుట్టును? చూడు మెన్నిభంగులను
కాలచక్రంబది కడువిచిత్రంబు?
కాలమెవ్వరికైనఁ గడవంగ వశమె?
అదిగాక యిది సేయునందాఁక నేను
నొదుఁగుచు నెటులుందు నొక్క ప్రాణస్థుఁ
డై కళేబరము నాహవభూమి నిలిపి
నా కెదుర్చూచుచు నా ప్రాణవిభుఁడు
బా....విభవానుభవ మొక్కగడియ
యీ ధరకల్పంబు లెన యంత నంటె(?)
వినుము శూలముకైన వెన్నియ్యవచ్చు,
ననలంబు చొరవచ్చు, నచలశృంగంబు
లందుండి భూపాతమైనఁగావచ్చు,
పొందుగా గ్రాసంబు పులికిఁ గావచ్చు,
లోతైన జలములలో దూఁకవచ్చు,
నాతికిఁబతి విహీనతయుఁగారాదు.
భూభారములు గావు భూరుహంబులును
నా భూధరంబులు నబ్ధులు నదులు
వైధవ్యవతియైన వామాక్షిభార
మీ ధరాసతి యోర్వ దేక క్షణంబు
అడవిలో నొక వృక్షమై యుండవచ్చుఁ

బుడమి వైధవ్యంబు పొందంగ రాదు
అదిగాక నన్నిప్పుడంపి యా మీఁదఁ
బ్రదికించి తెచ్చిన పతిఁగూడి రానె?
అన విని దశకంఠుఁడౌఁగాక యనుచు
వనితరో! యిదె పోవువాఁడ నన్నప్పు
డా మాటలన్నియు నా దశాననుని
భామ మండోదరి భావించి వినుచుఁ
దన పెద్దకోడలిఁ దాఁ గౌఁగిలించి
కొని శోక ముప్పొంగఁగొంత సేపేడ్చి
కోడలిచెయి పట్టుకొని లేచి వచ్చి
కూడి రాజస్త్రీలఁ గూడి లోపలికిఁ
బోయి యంతఃపురంబున నున్నవేళ
.....
యీ రాక్షసార్ణవం బింకించు ఘోర
మై రాముబాణాగ్ని యాహవంబునను
ఇక మీఁద దశకంఠుఁడేఁగి యుద్ధంబు
సకలేశుతోఁజేసి సంగ్రామభూమి
నింద్రారి పడురీతి నితఁడీల్గువాఁడు
చంద్రాస్య! సిద్ధంబు శక్రనిర్జయుని
తలఁదెచ్చు టెక్కడ? తరుణి సాగమము
కలుగు టెక్కడ? నీకుఁగఠినయత్నంబు
విను నీకుఁజెప్పెద వెలఁది! నీ కోర్కె
ఘనముగాఁ దీర్చుకోఁగల దానవేని?
అనుమానపడక నీ వతిసత్వరముగ
జననాథుఁడగు రామచంద్రునికడకుఁ
జని భక్తవరదీనజనకల్పతరువు
మనసిజ శతకోటి మహితలావణ్యు
నతి దయాపరమూర్తి నతనిఁబ్రార్థించి
పతిశిరంబడిగినఁ బడఁతి! నీ కిచ్చు
హితము దెల్పెద నేను నింతిరో! వినుము
సతులకుఁబతులతోఁజనునంతకన్న
గతులెందుఁగలవు దుర్గతు లెంచి చూడ
నతివ! కామానలంబది యోర్వలేక
ధవునిఁగౌఁగిటఁజేర్చి దహనతల్పమునఁ
బవళించు సతి తనపతి నుద్ధరించి
యుభయకులంబున నుద్ధరించుటయు
విభవంబు నీతోడ వివరింప వశమె?
యవనిపై ధన్యురాలా పుణ్యసాధ్వి
దివినుండి యెదురుగా దివిజు లేతెంచి
వివిధరత్నప్రభా విస్తారమైన
యవిరళగతి దివ్యమగు విమానమున
నెసగ దంపతులను నెక్కించి తాము
పొసఁగంగ బహువిధపూజోపచార
ములు చేయుచును బుష్పములవృష్టి
గురియ .....
నరయంగఁబంచవాద్యమ్ములు మొరయ
.....
గరుడ కిన్నర యక్ష గంధర్వ నాగ
సుర గుహ్య కాప్సర స్సుర సిద్ధ సాధ్య
విద్యాధరాంగనా వితతి వేష్టించి
యుద్యోగములు సేయ నూర్ధ్వలోకముల
నిందిరారమణియు నింద్రాణి వాణి
యిందుశేఖరురాణి యెనయంగరాని
పదవిఁగైకొనుఁగాదె పడఁతి సిద్ధముగ
విదితలుబ్ధాధమవితత దారిద్ర్య
దుష్టదురాచారదుర్బుద్ధిమూ.....

కుష్ఠరోగి కురూపి కుటిలాత్ముఁడైన
దేవికి బురుషుండు దేవస్వరూపి
భావింపఁ బతి వినా పరమెందుఁగలదు?
పతిలోకములెకాని భామినీతతుల
కితరలోకము గల్దె యిహపరాదులకుఁ
బతియె జీవనమును, బతియె ప్రాభవము,
పతియె ప్రపంచంబు, పతియె సాధనము,
పతి శిరోరత్నంబు, పతి మానధనము,
పతియె సుక్షేత్రంబు, పతియె ఛత్రంబు,
పతియె శృంగారంబు, పతియె భూషణము,
పతి భక్తి, పతి ముక్తి, పతి భుక్తియుక్తి,
పతియె దానంబును, బతియె ధర్మమును,
బతియె తపంబును, బతియె సువ్రతము,
పతియె తీర్థంబును, బతియె భూయాత్ర,
పతియె దేవార్చన, పతి హోమవిధులు,
పతియె సుస్నానంబు, పతి నిధానంబు,
పతి సదా జపమును, బతియె మంత్రంబు,
పతియె పౌరుషము, బతియె పుణ్యంబు,
పతి సర్వసిద్ధియుఁ, బతి భూరియశము,
పతియె నిత్యంబును, బతియె సత్యంబు,
పతియె పానంబును, బతియె పాత్రంబు,
పతియె సంపదయును, బతియె సంతతియుఁ,
బతి బాంధవావలి, పతి సుహృజ్జనము,
పతియు దూరంబైన బాంధవులేల?
యతనిఁబూజింపని యా చేతులేల?
యతనికి మ్రొక్కని యా శిరంబేల?
యతనిఁగన్గొనలేని యా కన్నులేల?
యతని మాటలు నొలయని వీనులేల?
యతని వర్ణింపని యా జిహ్వయేల?
యతనిపైఁ దగులని యా మనంబేల?
యతనిపైఁబాడని యా పాటలేల?
యతనిపై నిలుపని యా బుద్ధియేల?
యతని నుతింపని యా దినంబేల?
యతనిఁ జింతింపని యా చదువేల?
పతి కౌఁగిలించని పణఁతికాయంబు
పవనకుంభితచర్మభస్త్రిగా కేమి?
సవినయంబుగ సారసల్లాపములను
అమరంగఁ బతితోడ నాడని నోరు
ధమధమధ్వనితోడి ధక్కగా కేమి?
వరుసేవ సేయని వరకరాబ్జంబు
తరసాస్థినిర్మిత దర్విగా కేమి?
పురుషు నీక్షింపని పొలఁతి నేత్రములు
ధరఁదనుకుడ్యరంధ్రములుగా కేమి?
పరమ పతివ్రతా భామలక్షణము
లరయంగఁబరపురుషావలోకనము
కార్యంబులకు మంత్రి, కరుణింప దాది,
పర్యంకమున రంభ, పనులకు దాసి,
భోజనాదుల మాత భువి శమాదులను
రాజిత ధర్మానురక్తురాలైనఁ
ధరఁ గుటుంబిని కులోద్ధారిణి యంద్రు.
నిరతంబు పతిభక్తి నిజమనోంతర్య
మున నిల్చి సేవించు ముగ్ధ కా భర్త
మెనయ పునర్జన్మ మెలనాఁగ!.....
పరమపతివ్రతాభామవర్తనము
మఱియును దెల్పెద మానిని! వినవె!
విను మొక్క యితిహాస విధముండుఁదొల్లి

యనుపమంబైన దుగ్ధార్ణవ దేశ
మున నొక్క బ్రాహ్మణముఖ్యుండు సుమతి
యను నామధేయుండు నతి శుచిర్భూతుఁ
డుచితకర్మాచారుఁ డుత్తమానంద
విచరుండు షట్శాస్త్ర వేదవేదాంగ
వేది ధనాఢ్యుండు విశ్రుతంబుగను
మేదిని వర్తించి మెలఁగ నా మీఁదఁ
బరలోకగతుఁడైనఁ బడఁతితో నతని
కరయంగ నొక పుత్త్రుఁడత్యంతరూప
యౌవనంబుల ధృతి యనుపేరఁబరగి
యే వార లెట్లన్న నింతైన వినక
వాఁడును బ్రారబ్ధవశగతుండగుచుఁ
బోఁడిమి చెడి హీనబుద్ధి యేర్పడఁగ
స్నానసంధ్యాహోమజపసురార్చనలు
దానధర్మాది సద్వ్రతవిధానములు
మానుచుఁజాల దుర్మార్గుఁడై దుష్ట
మానవ సహవాసమగ్నుఁడై యిచ్చ
ఘనుల దూషింపుచుఁగపటకృత్యములు
పనిపూని సేయుచుఁబరిహాసకములఁ
దలపడి నవ్వుచు దండోగ్రవృత్తి
బలువిడిఁ జూపుచు బందుబూఁతాడి
ప్రజల నొప్పించుచుఁ బౌరార్భకులను
బ్రజలార్వఁబెనఁగుచుఁబట్టి మోఁదుచును
సొగసులు చేయుచు జూద మాడుచును
బగలురే యనక.... పాఠకులందు
సంగీతసాహిత్య సారంబులెల్ల
నంగీకరించుచు నర్థ మిచ్చుచును
.....

గులసతి నెడఁబాసి కులగోత్రహీను
డవుచు ముక్తికిఁగాక యట బంధుజనుల
కవగూడి నీచవాక్యంబు లాడుచును
దూషింప వారిచే దూషితుండగుచు
దోషంబునకుఁదాళి ద్రోచి సిగ్గెగ్గ
తలపడి పిత్రార్జితంబైన యట్టి
కలపదార్థంబును గాసువీసంబు
నిలుపక కొల్లఁగా నిరతంబుఁదీసి
సెలవుసేయఁగను నంచితముగా నున్న
దంతయు దుర్వ్యయంబై పోవ నతఁడు
నంతట నిర్ధనుండై యిల్లు చేరి
మాపందు నుండని మనసువాఁడగుచు
రూపయౌవనకళా రుచిరలావణ్య
శరధి సత్కులజాత, చారుచరిత్ర,
పరమపతివ్రత, వరభరితాంగి,
వరకుటుంబినిఁగాంచి వసుధామరుండు
మఱి సొమ్ము లడిగిన మారాడ కీయ
నవి దెచ్చి వేశ్యల కర్పించి కొన్ని
దివసముల్ వెళ్లిన దేవపూజయును
చెరవలుఁ జెంబులు సరసవస్త్రములు
వరుసతోఁబశువులు వలసినట్లెల్లఁ
దెగ నమ్మి బ్రతుకెల్లఁదీర నాలయము
తెగువతోఁగ్రయముకుఁదెగటార్చెనంత.
నతిరిక్తుఁడై యున్న యా ధరామరుని
రతికిఁగాఁదమచెంత రాకుండ సతులు
తఱిమిన నెడఁబాయఁ దా నోపలేక
చెఱకువిల్కానిచేఁ జిక్కి వడ్డికిని
వాసి కప్పులు తీయ వారు దెమ్మనుచుఁ

ద్రోసి భూరుహములఁదూగ నేయుచును
బౌరవీథులయందుఁ బాషాణమెత్తి
యూరక యుపవాసముండఁ జేయుచును
గట్టికొట్టుచుఁజాలకష్టంపుఁబాటు
పెట్ట నోర్వఁగ లేక పెండ్లాముకడకు
వృత్తాంత మంపిన విని పతివ్రతయుఁ
జిత్తంబులో నొచ్చి చింతాబ్ధి మునిఁగి
పతి..... హింసాదిక పరితాపదేహ
వతి యన్నపానవివర్జిత యగుచుఁ
బరమఖేదంబున బడఁతి పుట్టింటి
కరిగి తల్లియుఁదండ్రు లరుదంది చూడ
ముగ్ధ యేడ్చుచుఁబాదములమీఁదఁబడిన
దుగ్ధ డెందములొంద దుహితఁదామెత్తి
యొనరఁగౌగిటఁజేర్చి యో యమ్మ!నిన్ను
జెనకెవ్వ రేమైనఁ జేసిరో కీడు?
లేక నీ పురుషుండు లేదు కద్దనుచు
నో కన్య! నో నాడ నోపెనో? కాక
కూఁతుర! విను నీతి కులకాంతలకును
ఈతిబాధల నాథుఁడెన్ని పెట్టినను
అధీనవతియైన యబల కీలాగు
రా ధర్మమగునె? కారణ మేమి? వేగ
తెలుపవే మా కన్నఁదెలుప వల్లభుని
తులువచేఁతలు తుదాదుల కేలపోవు?
నన్నిపోకలు చెప్ప నల్లుఁడు నడచు
చున్న దుర్నీతికి నుపఖేదమంది
ధనవంతు లీయ నా ధనమెల్లఁదెచ్చి
ధనవంతులకు నిచ్చి ధవు విడిపించె.
నంత నా చేష్టల నతఁడు మానకను
వింతగా నప్పులు వేల సంఖ్యలును
దిరిగిసేయుచుఁదీర్ప వెరవు లేకున్నఁ
బరిపరివిధములఁబ్రజలెల్లఁజూడఁ
జాలబెట్టుగ రోసి చాలుఁ బొమ్మనుచుఁ
బ్రాలుమాలక నిండ్లఁబడి దొంగతనము
చేయుచుఁ దనచేతఁజిక్కువస్తువులు
నా యింతులకు నిచ్చి యాసక్తుఁడగుచు
వర్తింప నొకనాఁడు వాసైన పెద్ద
వర్తకునిలు చొచ్చి వారిచేఁదగుల
నగరివాకిట నిల్పి నాసంబు చెవులుఁ
దెగఁగోసి వీథులఁద్రిప్పి పట్టణము
వెడలఁద్రోసినఁబోయి విపినమార్గములఁ
గడుఁగ్రూరుఁడైత్రోవగట్టి బ్రాహ్మణుల
సతుల బాలకులను సాధుసజ్జనుల
నతిసాహసంబున నల్పుఁడై నిచ్చఁ
జంపి దోచుచునున్న జనులార్వ జరులఁ
బంపి రా జాతనిఁబట్టి తెప్పించి
కాలుచేతులుఁదీసి కడు నుగ్రమైన
శూలంబుపై నేయఁజూడ నా వార్త
విని పతి..... వచ్చి వేఁడి కొంగొడ్డి
తనకును బతిభిక్ష దయచేయు మనిన
నా రాజు కరుణించియౌఁగాక! యనుచు
వారింపఁబురుషుని వనిత మంచమున
నెత్తించికొని వచ్చి యింటిలోపలను
మెత్తని పానుపుమీఁద వల్లభునిఁ
బవళింపఁగాఁజేసి పతిమూత్రమలము
లవి యెత్తివైచుచు నంతరంగమున
నితరభావము లేక యీతఁడె దైవ

మతిపావనుండని యనుదివసంబు
పురమందు యాచించి పోషింపుచున్నఁ
బురుషుండు నొకనాఁడు పూఁబోణికనియె.
మహినిఁ బతివ్రతా మస్తకమణివి
బహుగతిఁగాపాడి బ్రతికించి తింక
దేవి! నా కోర్కులు తీర్చెద ననినఁ
గావించు పొరుగింటికాంత నా తోడ
మును బొందుచుండర్థమూలంబుగాను
ధనవిహీనునకు నాదర మెందుఁగలదు?
వృక్షంబులును ఫలవిగతంబులైనఁ
బక్షులు చేరునే? పరగంగ వృక్ష
నిచయంబులెల్లను నిర్గంధమైన
విచరింప షట్పద వితతేలపోవు?
ననలదగ్ధములైన యారామములను
ననువుగా మృగపక్షులందేల నిలుచు?
సారంబు దప్పిన సారసీతటము
చేరునె యంచలచ్చెరువులకైన?
రాజ్యహీనంబైన రాజుఁజేపట్టి
పూజ్యుఁగావింతురే భువిఁబురోహితులు?
నిజముగాఁబురుషుండు నిర్ధనుండైన
భజియించుచును వెలపడఁ తేలకూడు?
నినుఁజూడఁగామిని! నీ సొమ్ములెల్ల
వెనుకటి కేఁగొంటి విడిపుస్తె బొట్టు
ఒకటున్న దది యమ్మి యొకమాడ దెమ్మి
ప్రకటంబుగాకుండఁ బడఁతి మాపైన
గోడ దాటుచు నీవు గొబ్బున నియ్య
యోడక నిను మెట్టి యోలి యావలికి
యనుచు నాడిన పల్కు లంగీకరించి
పెనిమిటి యభిలాష ప్రియమారఁదీర్చె.
నంతట నొక్కనాఁ డబల నీక్షించి
యింతి నేనొక వేశ్య నెడఁబాయకుంటి
నా లతాంగినిఁబాసి యర్ధక్షణంబు
తాళజాలను మనస్తాపంబు పుట్టెఁ.
గావున నా వారకాంతఁబ్రార్థించి
నీవు దెచ్చిన వచ్చు నిరతంబుఁదనకు
నన్నపానాదుల నమరించినట్టు
లన్నియు నా వేశ్య కమరింప నోపి
తేని మనోవ్యాధి దీరు నా కనిన
మానిని పతియాజ్ఞఁ మస్తకంబునను
ధరియించి యా వారతరళాయతాక్షి
నరిగి ప్రార్థించిన నదియు నిట్లనియె
విను మొక్క శపథంబు వేఁడెద నిన్ను
వనిత! నీ పెనిమిటి వశముగానున్న
దినములలో నౌచుఁదిట్టికొట్టుచును
బనులెల్లఁదొత్తుగాఁబాయక సేసె
దని సమ్మతించి .....బాస
లెనయ నిచ్చిన వత్తు నింతి నే ననినఁ
గుసుమకోమలి బాస కొమ్మురమ్మనుచు
వసుధామరుని చేరువకు దానిఁదెచ్చి
యంత నిర్వురను నేకాసనంబునను
సంతసంబున నుంచి సామి నీ కిష్ట
మది తన కిష్టమౌ నని వారసతిని
మది నిజస్వామిని మాఱు భావించి
యుదకంబులను దెచ్చి యుభయవర్గముల
పదములు గడిగియుఁబైటతోఁదుడిచి

* * * *

పొందుగా గంధంబుఁబొల్పార మేన
నందంబుగాఁబూసి యాకులు మడిచి
మడుపుల నిచ్చుచు మాపైన పరుపు
నుడుగక నేసి తా నుండ కచ్చోట
తలుపు మూయుచు వెళ్లి తరల కాలోనఁ
బిలిచినఁబోయి చెప్పినపనుల్ దీర్చి
వెలపట గాపుగా వెస నిద్రగాచి
వలపుల వారుండ వనజాతనయన
యుదయంబు నొకజాము నుండంగ లేచి
పదిలంబుగా నింటిపనులెల్లఁదాను
నతిరయంబునఁదీర్చి యర్కోదయమునఁ
బతిని వేశ్యను లేపి పాన్పు దీయుచును
.....మాన సుస్నానాదివిధులు
కాఁజేసి యాచింప గ్రక్కుననేఁగి
పురము సంచారించి ప్రొద్దుజామయిన
నెరిగి మందిరమున కేతెంచి పాక
మొనరించి పెనిమిటి కొడ్డించి వెనుక
ననువుగా వేశ్యకు నమరంగఁబెట్టి
మిగిలినంతే తి(ని మిగుల కుం)డినను
వగపింతలే కుపవాసియై యుండి
వివిధోపచారముల్ వెలయంగఁజేయ
నవి నిరర్థకముగా నా వేశ్యదిట్టఁ
గొట్టినఁదాళుక కూయక మనసు
పట్టి వర్తించుచుఁబాదయుగ్మంబుఁ
తలమోపి తప్పాయెఁదాళు కొమ్మనుచుఁ
బలుమారు సంతోషపడఁబాటుపడుచుఁ
గురులు నున్నగ దువ్వి కొప్పువెట్టుచును
గురుకుచంబులమీఁద గుత్తంపురవికె
సుదతికిఁదొడిగించి సొమ్ము వెట్టుచును
నుదికి తెచ్చినచీర లొప్పారఁగట్టి
యడిగిన వస్తువు లల తల్లిఁదండ్రి
నడిగి తెచ్చిచ్చుచు నాదరించుచును
బెనిమిటిమనసు నొప్పించ కీలాగు
చనెఁగొన్నిదినము లా సతులసంగమము
(?)సలిపి నత్యుష్ణసౌమనశ్చరణ
వలయాంతరాతటివ్యాపారనిరత
విషదగ్ధదేహుఁడై విభుఁడున్న యట్టి
విషయంబు గన్గొని వెతలఁగుందుచును
వేసార కెప్పుడు వెజ్జుల నడిగి
యా సాస నౌషధంబమరఁజేసినను
వాసిగాకను బాపవశుఁడైన ద్విజుఁడు
చేసినకర్మంబు చేఁజేతఁగుడుప
నా రోగమతిశయంబై గాత్ర మెడలి
పాఱెను సెలలూడిపడె ముక్కుఁజెవులుఁ
గనుగ్రుడ్లుఁజెడి రెండుకాళ్లు హస్తములు
మునుపె పోయెను వట్టిముద్దగానున్న
పెనిమిటి నరచేతఁబెట్టి పోషింపు
చునునుండ నొకనాఁడు శుకవాణి కనియెఁ
జెలియ! నీకేమైనఁ జెప్పు దింతైన
నిలువదు చిత్తంబు నీ మీఁదియాన
వనిత! మృత్యువునైన వంచింపవచ్చుఁ
బెనుగాలి మూటగా బిగబట్టవచ్చు
గతజలంబుల నడ్డుగట్టంగ వచ్చు
నతిచంచలంబల్పమైన యీ మనసు
నా పరాశరశౌనకాదితాపసులు
నోపరు బిగఁబట్ట నొరు లెంతవారు?

తలఁపున వచ్చును దరుణి నా కదియు
బిలువ నింటికి రాదు ప్రేమ నిర్ధనుని
పైనుండునే? వారపద్మనేత్రలకుఁ
గాన, వీపున మ్రోసి గ్రక్కున నన్నుఁ
జేరవేసిన దాని శ్రీపాదములకు
సారెసారెకు మ్రొక్కి సానుకూలంబు
వారకామినిఁజేయువాఁడ దీనతను
మారాస్త్రపీడనోన్మత్తుండ నైన
ఆ వేశ్య మున్పు నా కనుకూలవతియుఁ
గావునఁ గరుణించుఁగదు దైన్యపడిన
నీ రాత్రి గొనిపోయి యింతిన.....
యో రాణి! బ్రతికించు టొప్పు నీ కనిన
నా సుదతియుఁబతియాజ్ఞ మీఱకను
వాసిగా వాకిలి వడి మూఁతవెట్టి
సరిప్రొద్దువేళ నిర్జనవీథులొప్ప
సరసిజానన మహాసాహసంబలర
గాఢాంధకారంబుగాఁగ మేఘములు
(రూఢిగారొ) ప్పుచు రుచిరఘోషములఁ
బిడుగులు పడిరాలఁబెనుప్రవాహములు
పుడమిఁద్రెళ్లఁగ వాన బోరనఁగురియ
వడగండ్లు వడ మహావాతంబు వీవఁ
దడియనీయక భర్త తనువుపై నొక్క
గట్టిగొంగడి గప్పి కరయుగళంబుఁ
బట్టి వీపునఁజేర్చి పదిలంబుగాను
వీథులఁజన నొక్క వీథిలోపలను
(?)బాధకోద్యుక్తమై పరగుశూలంబు
దానిపై నొక తపోధనుఁడు మాండవ్య
మౌని యయుక్తకర్మము లాచరింప
నొడ....రిన యీఁగ నొకచేతఁబట్టి
పొడవైన యీఁగతోఁ బొసగంగ గ్రుచ్చి
ధరణిఁబాఁతిన దండధరుఁడు గోపించి
యురిది యా మునిఁజేర నుర్వి కేతెంచి
యరుణనేత్రంబులం దనలంబు రాలఁ
బరమరోషమునఁదాపసున కిట్లనియె
మఱ్ఱియూ(డలవ)లె మస్తకంబునను
నెఱ్ఱఁగా విడిజడ లెన్నైనఁబెంచి
విఱ్ఱవీగుచు ముక్కు వ్రేళ్లతో నదిమి
యిఱ్ఱిచర్మముఁదాల్చి యెసగఁగంఠమున
మానిసివై నీవు మౌనవ్రతంబు
బూని కన్నులు రెండుఁబొల్పార మూసి
ధ్యానంబు చేసుట దగ్ధంబుగాను
మౌనిలోకేశ! యీ మహిని.....
వినవె మాక్షిక సర్పవృశ్చికాదులకు
జనపీడనములు తజ్జాతికర్మములు
వేధ నిర్మించెను విషయమాత్సర్య
బోధ కామక్రోధ భోగాభిమాన
విగతతాపసులకు విహితమే హింస?
జగతి హింసాపరజను లధోగతికిఁ
బొసఁగఁజెప్పెదు వేదభూరిమార్గములు
దాఁగెనే నీ వొక్క తపసివే చూడ?
శాంతంబు లేనట్టి సంయమితపము
ఎంతైన నిష్ఫల నెఱుఁగవె, నీవు(?)
మోసంబు కొఱగాదు మునులకెన్నటికి
మోసంబుచే మునీంద్రుని తపంబణఁగు
నంతయు నెఱిఁగి నీ యపరాధరహిత
జంతువు కొర్తపై జార నేసితివి

అదిగాన నీవు దివ్యాయుతాబ్దములు
తుదగాక కొరతపైఁదూగుదు వనుచు
శాపమిచ్చిన మండి సంయమీశ్వరుఁడు
పాపాత్మ! నీకిత్తుఁబ్రతిశాపమనుచు
ద్వాపరయుగమున ధరణిపై మర్త్య
రూప మందఁగ మునీంద్రుఁడు శాపమిచ్చె.
నా రీతి వారిద్ద అన్యోన్య శాప
ధారులైరట దండధరుఁడేఁగెఁబురికి
నంత వాహిని గొల్వ నా పురాధిపుఁడు
రంతిదేవుండను రాజు దండెత్తి
ధరణి శాసించుచు దాశార్ణవుండు
మరలి మాండవ్యాశ్రమము చేరవచ్చి
చేరువ బలు తాడిచెట్లున్న యట్టి
ధారుణి నా రాజు దండెల్ల దిగిన
గ్రీష్మర్తువున నర్కకిరణంబు లడర
గ్రీష్మంబుకై వస్త్రగేహంబుబైట
తెరగట్టి యా ధరాధిపుని మంచకము
తరువుక్రిందట వేయఁదరుచుగా మింట
రాణించువెన్నెల రవగాలి విసర
రాణితోఁగూడ నా రాత్రి నిద్రించు
సమయంబునను రాజసతిమెడనున్న
యమలముక్తాహారములు వేగఁదీసి
కోడునఁదగిలించి కుసుమాస్త్రుకేళిఁ
గూడి మైమఱచినఁగుటిలుఁడై యముడు
పక్షిరూపముఁదాల్చి బాగైన తాళ
వృక్షంబుపైఁజేరి వీక్షించుచుండి
ముక్కునఁగబళించి ముత్తేలసరము
గ్రక్కున నెగసి యా గగనమార్గమున
మాండవ్యుఁడున్నట్టి మహితాశ్రమముకు
మెండుగా రెక్కలు మెలఁగ నేతెంచి
ఘనతరాసుండునై కనురెప్పవ్రేసి
ముని తదేకధ్యానమున నున్న నతని
గళమునఁదగులంగ గ్రక్కున విడిచి
తొలఁగె నంబరవీథి తోడనే యముఁడు
ఉదయాన హారంబు నుండకుండినను
బది దిక్కులరసి తాపసు నాశ్రమంబు
కా దూతలరుదెంచి యాశ్చర్యమదిగొ
మా దేవి హారంబు మౌనికంఠమున
విలసితంబై వ్రేలు వీఁడెపో చోరుఁ
డిల మౌనివేషాన నిటులున్నవాఁడు
అని పట్టి కొట్టుచు హస్తయుగ్మంబు
వెనుకకు త్రాళ్లతో విరిచికట్టుచును
నృపునిముందటఁదెచ్చి నిల్పిన నతఁడు
కుపితుఁడై వేయించెఁగొర్తపైనుండ
నంధకారముచేత నరయంగ లేక
గంధేభగమన యా ఘనుఁడున్న కొర్త
తాఁకిన శూలంబు తలకి యాననము
లోఁకువపడెఁబొట్టలో ప్రేవులెల్లఁ
జీకాకుపడి తెగి చిమ్మినట్లుబికి
ప్రాకె మీఁదికిఁగంఠపర్యంతమునకు.
సునిశితంబైన యా శూలనిర్ఘాత
తనుపీడితుండైన తాపసోత్తముఁడు
చండకోపాగ్ని జాజ్వల్యమానముగ
మండి శాపంబీయ మగువకిట్లనియెఁ
గలికి! గోర్చుట్టుపైఁ గాఠిన్యవృత్తఁ
దలఁప రోఁకటిపోటు తాఁకుచందమునఁ

బిడుగులు పడువానిఁబిమ్మట గొరవి
విడువక కొని కాల్చువిధమున నేఁడు
మును శూలవేదనంబునఁబొర్లునాకు
నినుమడిచేసితి విట్టివేదనలు
కావున నతిపాపకర్మిణివైన
నీవు వైధవ్యంబు నిక్కంబుగాను
అందుదుగాకని యతఁడు శాపింపఁ
బొందుగాఁదామోయఁబొరలక వీపు
పైనున్న పెనిమిటిప్రాణముల్ వెడలె.
మా నాయనప్పుడు మగువ నిర్జీవ
జీవితేశుని భువిఁజేర్చక శవము
నా వీపుననె మోసి యత్యుగ్రరోష
మానసయై మహామహునకిట్లనియెఁ.
గానక గాఢాంధకారంబుకతనఁ
దాఁకితి నెఱిఁగి నేఁదాఁకలే దనఘ!
నాకిచ్చు శాప మన్యాయంబు నీకు
నజ్ఞానకృతమైన యపరాధమునకు
సుజ్ఞాను లల్గుట చోద్యంబుగాదె?
అతులితామోఘంబు ననఘ! నీ మాట
మతి ధరించితి మహామహుఁడ నే నిత్తుఁ
బడఁతు లీయఁగ రాదు ప్రతిశాపమైన
నుడుగక పతిభక్తి యొప్పారఁజేయు
సతికి వైధవ్యంబు సల్పగా నుదుట
మతివిహీనత మదోన్మత్తుఁడై వ్రాయు
చతురాస్యుశిరములు శతఖండములుగ
క్షితిఁదూలవే యుపేక్షింతు నెమ్మదిని
పతితుఁడై దూ.....పాఱంగ విడిచి
యతివేగమునను బ్రాణాపహారంబు
చేసిన శమనుండు చెడ కేలపోవు?
మోసంబు చేయు నిర్మోహి కాలుండు
తనకుఁ దా నిలువున దగ్ధుండు గాఁడె?
చన నేల ననక వంచన సేయునట్టి
దురితాత్మ! మృత్యువు ధూళియై పోదె?
మరుమండలముఁబాసి మహిఁబట్టపగలు
రాలవె చుక్కలు రాశిగా నభము?
కూలదె భువిమీఁద గొడుగుచందమునఁ?
గులశైల కానన కుగ్రామ నగర
జలధిసర్వాపగా సహితంబుగాను
క్రుంగదె ధారుణి కులశైలములును?
మంగళవతుల కమాంగల్య మదర
మునినాథ! నేను నీ ముందరఁజేతు
వినుము! నా శపథంబు విశ్వంభరాంబు
పవనతేజోవ్యోమపంచభూతములు
సవితృచంద్రాదులు సాక్షిగా నిప్పు
డనుదినంబును బతియాజ్ఞ మీఱకను
పనివిని మారులు బలుకక నెప్పు
డరలేక ననుకూలనై యుండి యతని
వరుస బుద్ధీంద్రియ వాఙ్మనఃకాయ
కర్మాదులందు నిష్కాపట్యహృదయ
నిర్మలమతి మహానీతితోడుతను
భయభక్తి గలిగి నే భజియింతునేని?
ప్రియుని దైవంబుగా ప్రీతి భావించి
యితరంబెరుంగక యే నుంటినేని?
పతియె సర్వంబును పతి వినా యశము
గతి శూన్యమంతరంగంబునఁదెలిసి
హితయుక్తి వంచనంబింతయు లేక
(?)నతని మనోహర(రథ)ంబను
సరించుచును

బ్రతికూలరహితనై పరమాదరమున
ధరఁ బ్రవర్తించిన దాన నైతేని?
పరమధర్మములతాత్పర్యంబు గలిగి
వరుసన దృఢశీల వర్తి నైతేని?
పరమపాతివ్రత్యభరితాంతరంగ
నిజముగా నే నైన నీరజాప్తుండు
త్రిజగంబులెల్లను దేజరిల్లంగ
నుదయింప నే రీతి నోపుఁజూచెదను?
మది విచారింప నా మాటేల తప్పు?
నిది శిలాక్షరమని యెంచి పీనుఁగును
సుదతి వీపున మోసి సొలవక నిలువ
దివసత్రయంబున దినకరోదయము
భువనంబులకుఁ గాకపోవునంతటను
లోకముల్ వెలుఁగవు లోకాస్తమయము
గా కానవచ్చెను గాఢాంధకార
మంతట వ్యాపించి యధికమై తోఁచె.
నంతకంతకు దట్టమై దిగంతముల
(?)ముయ్యనప్పుడు లోకముల్ తల్లడిల్లఁ
దియ్యకుండెను మూఁడుదినములు తమము
సురలు హవిర్భాగశూన్యులు గాఁగ
నరయంగ నుడిగెను నగ్నికార్యములు
నుడిగె శౌచాదులు, నుడిగె స్నానములు,
నుడిగె సంధ్యార్ఘ్యంబు, నుడిగెనుజపము,
నుడిగె మంత్రంబులు, నుడిగెఁదంత్రములు,
నుడిగె యజ్ఞంబులు, నుడిగెహోమములు,
నుడిగె నధ్యయనంబు, లుడిగె శాస్త్రములు,
నుడిగె పురాణంబు, లుడిగెఁదర్కములు,
నుడిగె వ్యాఖ్యానంబు, లుడిగె శబ్దములు,
నుడిగె దేవార్చనాద్యుత్తమక్రియలు,
నుడిగె దానంబులు, నుడిగె ధర్మములు,
నుడిగె హవ్యంబులు, నుడిగెఁగవ్యములు,
నుడిగె భోజనములు, నుడిగెఁబానములు,
నుడిగె ప్రస్తుతములు నుత్సవాదులును,
నుడిగెను బెండ్లిండ్లు, నుపనయనంబు
లుడిగె సంచారంబు, లుద్యోగవిధులు
నుడిగెఁగృషిక్రియ, లుడిగె నేమములు,
నుడిగెఁదపశ్చర్య, లుడిగె మార్గములు,
రాజకార్యంబులు, రాజధర్మములు,
రాజవర్తనములు, రాజుల కుడిగె
నా యుష్ణ మణఁగిన నఖిలజీవంబు
లాయెడ శీతబాధాధికయుతము
లై నశింపఁగఁజొచ్చె నఖిలలోకములు
పూనినప్రళయంబు పోలికై తోచె.
హల్లకల్లోలమై హాహారవంబు
నెల్లెడ వర్తింప నెఱిఁగి దేవతలు
మొరలు పెట్టిన వారి మొరలాలకించి
హరిహరబ్రహ్మాదులచటి కేతెంచి
సురవృతులై నిల్చి సుదతి కిట్లనిరి.
సరసిరుహానన! సాధ్వి నీ వౌదు
వరపతివ్రతలలోఁబరికించి చూడఁ
దరుణి! మెచ్చితి మింకఁదడవేల వేఁడు
వరములిచ్చెద మన్న వనిత మ్రొక్కుచును
గరములు మొగిచి యా ఘనులకిట్లనియెఁ.
దొలుత నీ మునినాథు దురవస్థఁబాపి
యిల విముక్తునిఁజేయు టిదియొక్కవరము
ప్రథితంబుగా నిచ్చి పరమాదరమున

శిథిలాంగములు యథాస్థితి నుద్భవింపఁ
బతి సజీవునిఁజేసి పతిభిక్ష నాకు
వితరణఘనబుద్ధి విమలాత్మనిష్ఠ
దాన సదాచార ధర్మసుజ్ఞాన
మానితోచితకృత్యమార్గాంగ.....
శ్రేయస్స్థిరాయువు సిరియు సంతతియు
నీ యెడ దయచేయు టిదియొక్కవరము
సతముగా నాకును సౌభాగ్యమమరఁ
బతితోడ సాయుజ్యపద మీయఁజాలు
వరములు మూఁడాయె వనజాక్షు లధిక
తరమాశలకుఁబోవ ధర్మంబు గాదు
వేఁడ బ్రాహ్మణులకు విహితంబు నాల్గు
మూడడుగఁగ రాజముఖ్యుల కగును
వరవైశ్యులకు రెండు వరుసశూద్రులకు
నరయంగ నొక్కటి యడుగంగవచ్చు
ననవిని త్రైమూర్తు లా యింతిమీఁద
ఘనకృపారసనిరీక్షణము లింపార
వనిత! నీ వడిగిన వరములలోన
మునిముఖ్యు నీ నాథుమొదట నీవన్న
విధము నిచ్చితి మమ్మ! వెలఁది! సాయుజ్య
పదమున కర్హులే? పాపిష్ఠిజనులు
కలకాలమును బాపకర్మియై యుండుఁ
గలితమోక్షంబేలకల్గు నీ పతికి?
నన నాతి యాశ్చర్య మఖిలలోకముల
వినుతికెక్కిన వేదవిఖ్యాతమైన
(?)పతితపావనులైన పట్టైన బిరుదు
జితవిదూషణులార! చెడనాడఁదగునె?
సకల పాతకములు స్మరణ మీ నామ
మొకటి చేసినఁబోవు, నుద్దండమైన
పవనభంజితమేఘపటలంబుభంగి
రవిరశ్మిచేఁ దిమిరంబుచందమున
మందాకినీ నీరమగ్నజీవులకుఁ
బొందునే మలినంబు పోవ కెందైన?
దేవేశులార! మీ దివ్యనామములఁ
బోవు పాతకములు పొందుగా మిమ్ము
దర్శింపనిచ్చునే తద్దయు ననిన
హర్షించి యౌఁగాక! యనుచు దేవతలు
తనరారఁగొల్వంగఁదమగేహములకు
వనజసంభవవిష్ణు వామదేవాదు
లరిగినఁబురుషుండు నవయవాంగములు
పరిపూర్ణములు గాఁగఁ బరమసౌందర్య
రూపయౌవనగతరోగుఁడై నిల్చెఁ.
దాపసోత్తముఁడతి దారుణంబైన
శూలవిముక్తుఁడై సుదతి కిట్లనియె.
నో లోకపావని! యో పుణ్యసాధ్వి!
శ్రీమహాలక్ష్మికి శితికంఠుసతికి
వామాక్షి! నినుఁబోల్పవచ్చు నీ కెవరు
సాటమ్మ? నినువంటిసతులెన్న మహినిఁ
గోటి కొక్కతె యుండఁగువలయంబుండు
నంతరిక్షంబుండు నర్కచంద్రాదు
లింతిరో! యుదయింతు రీ జగంబెల్ల
నుదయాస్తమయముల నొప్పారుచుండు
వదలక నెలమూఁడువర్షముల్ గురిసి
యవనియు ఫలితమై యఖిలసస్యముల
యువతి! సుభిక్షమై యుండు నేవేళఁ
బిదుకు గోవులు రాజపీడలు దక్కి

సుదతి! భూప్రజలెల్ల శోకదుర్వ్యాధు
లపమృత్యువులులేక హర్షులై యుండ్రు
నృపులు ధర్మంబులు నియతిఁబాలింపఁ
గలధరామరులు సత్కర్మరులగుచు
సలుపుయజ్ఞంబులు సాంగమై చెల్లు
నడచు సత్కర్మముల్ నాతి! నీవంటి
కడు పతివ్రతలును గల్గ లోకముల
ధన్యురాలవు నీవు తరుణి! నీవలన
మాన్యుండనైతి నే మానె దుర్దశయు
నాయురారోగ్యంబు లష్టసంపదలు
శ్రేయము సంతతక్షేమలాభములు
నుత్సవంబులు గల్గి యుభయదంపతులు
వాత్సల్యమున నుండి వర్ధిల్లుఁడనుచు
దీవించి యుత్తరదిగ్భాగమునకు
దేవి వీడ్కొని దివ్యతేజస్కుఁడగుచు
మునివరేణ్యుఁడు తపోముఖ్యుఁడై చనిన
వనిత యింటికి వచ్చె వరునితోఁగూడ
నంతట సంతతం బభివృద్ధి యగుచు
సంతానములు నతిశయముగాఁగల్గి
తామరతంపరై తనరారుచుండ
నా మహాసంపద లధికంబుగాను
లోకప్రశస్తులై లోకు లెన్నంగఁ
గైకొని సకలయాగములు సేయుచును
సతతదేవద్విజసంతర్పణములు
నతిభక్తితోడుత నతిథిపూజలును
ఉత్తమక్రతువులు నుద్యాపనములు
విత్తమూలములు గావించుచు నెపుడు
సకలదానంబుల సకలధర్మములఁ
బ్రకటంబుగా నిహపరసాధనములు
గలిగియు ధర్మార్థకామమోక్షములు
వెలయ సిద్ధించె సద్విధిఁబ్రవర్తనము
నవనిపై జనులెల్ల నౌనౌ ననంగ
భువిఁగీర్తిమంతులై భోగభాగ్యములఁ
దనివిదీరంగ వృద్ధాప్యమౌ దాఁక
ననువుగా బ్రదికి కాలావసానమునఁ
బరగ విప్రుడు రోగపరిపీడనములఁ
బరలోకగతుఁడైనఁబడఁతి సంపదలు
వారక బహువిప్రవర్యుల కొసగి
భూరిదానంబులు పొలుపారఁజేసి
చితిమీఁదఁ బ్రాణేశుఁ జేతులారంగ
నతిభక్తిఁగౌఁగిట నమరంగఁజేర్చి
ధృతధైర్యచిత్తయై దేదీప్యమాన
హుతవహునందు రామోచ్చారణంబు
చేయుచుఁబవళించి శిఖిశిఖాదగ్ధ
కాయయై స్వప్రాణగమనంబు సేయ
యమదూత లేతెంచి యమలోకమునకు
నమరంగఁగొనిపోవ నవ్విష్ణుదూత
లెడదారి దండించి యెసగదంపతులఁ
దొడవుల మణిగణద్యుతులొప్ప దివ్య
మగు విమానంబున నలర నెక్కించి
గగనమార్గంబున గమనించి పోయి
పరగంగ వైకుంఠపరమధామమున
కరిగిరి సాయుజ్య మమర దంపతులు.
నీ మహాయితిహాస మెవ్వరు వినిన
భామ! వైధవ్యంబు బాధింప వెఱచు
నన విని కోడలిట్లనియె నో యత్త!

మును గల్గఁబతిప్రాణములు విసర్జింప
వెనుక సాగమనంబు వెలఁది చేసినను
.....
అంతలో వైధవ్య మనుభవం బింతి
కింతైన బాధింపదే యమ్మ! యనిన
వినుము, కోమలి! దీని విధము చెప్పెదను
కనుఁగొనఁగాఁ బూర్వకాలంబునాఁడు
తారకాసురుని పుత్త్రత్రయంబైన
ఘోరదానవవీరకులవధూటికల
విహితపాతివ్రత్యవిమలధర్మముల
మహిమచేఁబురములు మహిఁబొందకంత
రిక్షంబుననె నిల్చి రేచి లోకముల
నక్షోభపడ దాడిసల్పి యా వేళ
దివిజభూచరుల నుద్దీప్తతేజమున
నవిరళగతి గెల్చి యసురు లజేయు
లై సంచరింపఁగా నాదివిష్ణుండు
భావి(సి)ంచి కపటరూపంబున నేఁగి
యా మహాత్రిపురాధిపాంగనాత్రయము
నేమరి పతులుగా నెఱిఁగి కామములు
ప్రేమారసల్పి యా పిమ్మటఁదెలిసి
హే మహాపురుష! మాకిఁకమీఁద వచ్చు
పాపంపు వైధవ్యఫలము పాయుటకుఁ
జూపవే మార్గంబు సుశ్లోక! యనిన
సతులార! వ్రతవినాశనమైన కతన
నతిఘోరదుష్కృతం బాత్మవల్లభుల
హతముచేయును మీరు నా లోన పతుల
కతిభక్తిఁబ్రాణంబు లర్పించి పిదప
సతమైన సౌభాగ్యసాగమంబమరఁ
బతులతో నతినిష్ఠ పరగఁజేసినను
మీకు వైధవ్యంబు మేకొనఁ జాల
దాకల్పముగను ముత్తైదువలగుదు
రని యానతిచ్చెఁజక్రాయుధుండపుడు
వినవమ్మ! నీవును విశదంబుగాను
గినిసినకిన్కఁ బంక్తిగ్రీవుఁ డాత్మ
తనయుని తలఁదెచ్చి తగనిత్తు నీకు
ననుమాట లవి కల్ల యది యెట్టులన్న
మును విష్ణుమందిరమ్మున జయవిజయు
లను(వారు)గర్వితులై యున్నయెడల
సనకాదులచటికిఁ జయ్యన వచ్చి
వనజోదరునిఁ జేర వడి నేఁగునపుడు
చనఁబోల దనుటయు సన్మునిప్రవరు
.....మా కొక రడ్డమా? నేఁడు
మది నెఱుంగఁగ లేక మమ్ము వారించు
కతమున మీరు రాక్షసయోనియందు
మతిదప్పి మూఁడుజన్మంబులు నొంది
కడపట విష్ణులోకంబు గాంచెదరు.
ఎడసేయ నేటికి నిది తప్ప దనిన
మునులవాక్యమ్ము లిమ్ములఁదలమోసి
కొని జయవిజయులు కుంభినియందుఁ
గృతయుగంబున దితికిని సంభవించి
రతిపాపవర్తనులై హేమకశిపు
కనకాక్షులనువారు కడునద్భుతముగ.
.....
నందు హిరణ్యాక్షుఁడనువాఁడు గర్వ
మంది ధారుణిఁజంక నలరించికొనుచు
వింతగా విహరింప విష్ణుండు కనలి

యంతట ఘోణియై యాహవంబునను
వాని వధించి యుర్వర నుద్ధరించె.
మానినీమణి! యంత మదమున హేమ
కశిపుండు లోకముల్ గారించుచున్న
విశసించె నరసింహవేషంబుతోడ.
హరిచేత నీ రీతి నంతంబు నొంది
యిరువురు రెండవ యీ జన్మమందు
రావణకుంభకర్ణ స్వరూపములఁ
గావరంబునఁబుణ్యకాంతల మునుల
సుర గరు డోరగాసుర సిద్ధ సాధ్య
నర యక్ష దేవ కిన్నర పన్నగాది
వరుల బాధించిన వారలుఁబోయి
హరితోడ మొరవెట్ట నవ్విష్ణుమూర్తి
ధారుణిలోపల దశరథాధిపుని
సారసాక్షులలోన సాధ్వి కౌసల్య
యందుదయించి దశాననముఖుల
మ్రందింతునని వచ్చి మనుజవేషమున
నిప్పుడు దశరథోర్వీశునియింటఁ
దప్పక జనియించి తాటకఁద్రుంచి
యాగంబు రక్షించి యతిసతిఁగాచి
నాగభూషణువిల్లు నడిమికిఁదునిమి
జానకి వరియించి జమదగ్నిరాము
మానంబుఁగొని తండ్రిమాటకై పూని
తాపసవేషంబు దాల్చి విరాధు
రూపంబు మాపి పౌరుషము చెలంగ
యతివరులకునెల్ల నభయంబు లిచ్చి
రతికాంక్షచేయు శూర్పణఖను ముక్కు
సెవులు ఛేదించి మించిన ఖరాదులను
బవరంబులోపల భంజించి మాయ
నెనసినమృగమును హింసించి గ్రద్ద
కనుపమానందసౌఖ్యంబు నొసంగి
తరమి కబంధుని దండించి శబరి
వరభక్తి కైకొని వనజాప్తసుతుని
మన్నించి వాలిని మర్దించి శరధిఁ
గ్రన్నన బంధించి ఖలదశగ్రీవ
ఘటకర్ణముఖ్యులఁగాలునిపురికిఁ
దటుకున బంచి సీతాసతిఁగూడి
సురలు గీర్తింప రాజులు ప్రమోదింప
సరసులు సేవింప సాకేతపురికిఁ
జేరంగ నేచి తత్సింహాసనమున
నారూఢిగాఁగ రాజ్యము సేయుచుండఁ
బరమత్సరములు నీశ్వరపూజలందు
సరిజాప్య మత్యనుష్ఠానాదులందు
నాతతతీక్ష్ణంబు లస్త్రశస్త్రముల
ఘాతంబు మఖపశుగణములయందు
పరమనిర్దయ రణప్రభృతులయందు
విరసంబు వైరాగ్యవేదులయందు
నవిచారగతులు నత్యర్భకులందు
వివరింపఁగఠినత్వవిధి శిలలందు
వరబంధనము కేశపాశంబులందుఁ
బరపీడనరతిప్రయుతాబ్జనేత్రు
నం దుదాసీనంబు నతులవిరక్తు
నందుఁబ్రవర్తింప నఖిలరాజ్యంబుఁ
బరమసుఖస్థితిఁబరగుచునుండ
నరులెల్ల రాముఁడున్నత పదంబైన
వైకుంఠమునకుఁబోవలసినవేళ

మా కాయములతోడ మముఁగొనిపోవు
దావనేమిటికని తనరి భూప్రజలు
చావక మహినిల్వ సమవర్తిపురము
పాడయ్యె. రుద్రప్రవాసభూస్థలులు
పోడిమి చెడునని పురహరాంతకులు
క్రమమనోరోగసంగతులైన కతన
యమునిదేహంబు నైల్యంబు పాటించెఁ.
బ్రమథాధిపతి పాండువర్ణుఁడై వెలసె.
శమనశంకరులిట్లు సంకటపడుచు
నన్యోన్యులాత్మసద్వ్యవహారధర్మ
సన్న్యస్తులైన సంసారతాపత్ర
యములు దూగకపోవుననిప్రయత్నమున
యముఁడొక్క మహిషంబు నభవుఁడుక్షంబు
నమర సంపాదించి యతిదీనవృత్తి
సమరసబుద్ధి విచక్షులై వారు
విషయభాగురులయి విదితంబుగాను
కృషిజీవనముల కాకృతిఁజేసినారు
మహితరాజ్యభ్రష్టమానవేశ్వరులు
విహితతపంబుల విహరించినట్లు
పొసఁగని వాహనంబులు గావె యనిన
వసుమతి నరహస్తివరశిబికాశ్వ
ఘనవాహనంబులు గల్గియుండఁగను
అనువుగా హీనవాహను లౌట గలదె?
అతివ! రెండవజన్మ మా విధంబైనఁ
ద్రితయజన్మంబిఁకఁద్రేతాయుగంబు
నుడిగిన ద్వాపరయుగము రా వీరు
నుడుగక దానవాంశోద్భవులగుచుఁ
దమఘోషుఁడను చైద్యధారుణీశునికి
నమరంగ శిశుపాలుఁడట దంతవక్త్రుఁ
డను నామధేయులై యవని జన్మించి
వనిత! విష్ణుండు భూభారహరార్థ
మయి ప్రశస్తంబైన యదువంశమందు
నయమార వసుదేవనందనులగుచు
నలరంగ రామకృష్ణావతారములఁ
దలఁప దుష్టాసురదమనులై మెలఁగి
సరగున నిర్జింప జన్మముల్ దొరగి
హరపితామహులకు నందంగరాని
పదవిగైకొని పరబ్రహ్మమందైక్య
పదులౌదు రా విష్ణుపార్శ్వసంచరులు
వినుతభవిష్య మివ్విధమున నుండు
ఘనుఁడైన రామునిఁ గయ్యంబులోన
గెలిచెద నను దశగ్రీవున కెట్లు
గలుగు నా జయములు? ఘనుఁడింద్రజిత్తు
శిరము దెచ్చుట విశేషితవిస్మయంబు
పరగ నసాధ్య మీ పని నాకుఁజూడ.
నమ్మరో! మాటలు నలినాక్షి! వేగ
పొమ్ము రాముని నీవు పొడగాంచి యపుడు
పరమదయాళుండు పతిమస్తకంబు
తరుణి! నీ కొసగును దడయ నింకేల?
ననిన నత్తకు మ్రొక్కి యా సులోచనయుఁ
దన మామకడ కేఁగి తా నప్పుడనియె.
వినుము, రాక్షసలోకవిభుఁడ!నా మనవి
అనికేఁగి వైరుల నణఁచి నీ సుతుని
తలదెచ్చుటయు దీర్ఘతర యత్నమగును
దలచినట్లుండవు దైవయోగములు
కాఁదగునర్థంబు కాకేల పోవు?

నా దేవతలకైన నమరారి! నీవు
తలఁచిన కార్యంబు దప్ప కేలాగు
తలవచ్చు? రాకున్నఁదన కార్యహాని
నిజముగా గెలుపని నెఱ నమ్మరాదు.
విజయాపజయములు వివరింప సమము
తెలియంగ నీశ్వరాధీనంబు గాదె?
చలపట్టి చేయ నౌ సత్కార్యహాని
అదిగాన నీవు నా కానతిచ్చినను
సదయుఁ డా రఘురాము సన్నిధికేను
జని శిరంబడిగెద సౌమ్యభావమున
ననఘాత్ముఁ డా రాముఁడతిదయనిచ్చు
నన విని పౌలస్త్యుఁడంతరంగమునఁ
దనకుఁదానొక కొంతతడవు చింతించి
విను నితంబిని! నీకు విపరీతబుద్ధి
మనసులోపలఁబుట్టె మహిఁగులాంగనలు
నీలాగు పోదురె? యిది యధర్మంబు
లోలాక్షి! యేమని లోకు లాడెదరు?
రచియింప సౌందర్యరాసులైనట్టి
రుచిరయౌవనకళారూపలావణ్య
ములఁ దేలు యువతులమోము వీక్షించి
జలపర్ణవాయుభక్షణులైన మునులు
మనసిజాశుగ భేద మర్మాంగులగుచు
మనసు పట్టఁగలేరు మనుజు లేపాటి?
సరిలేని సౌందర్యరాసులైనట్టి
కోరెక దుస్తరకామకుండాగ్ని మధ్య
పతనుండి నా కింతపని పుట్టెఁగాదె?
హితము గాదిది మాను మెఱిగి శాత్రవులు
సీతకు బదులుగాఁజెలియ! నిన్నాడ
నీతిబాధలకు వేయించరే చెఱను?
బరులచేఁ జిక్కినఁ బరమసంకటము
మఱువు మీ పని యన్న మామ కిట్లనియె.
గుఱుతుగా నిక్ష్వాకుకులపవిత్రుండు
ధరనెన్న దశరథాత్మజుఁడు రాఘవుఁడు
పరమధార్మికుఁ డతిపాపభీతుండు
పరవధూవిషయలంపటపరాఙ్ముఖుఁడు
పరమాత్ముఁ డతఁ డేకపత్నీవ్రతుండు
దురితదూరున కిట్టిదుర్మార్గవృత్తి
కాలత్రయంబునఁ గల్గునే? యతఁడు
ఆ లోకదుర్దోషహరనామకుండు
దోషబాధితుఁడౌట ద్రోణాద్రి రోగ
శేషపీడితుఁడౌట చిత్రభానుండు
పరిలిప్తమక్షికా బంధురుండగుట
సురగంగ మలినభాసురగర్భయగుట
సరిగాదె విడువు మీ సందేహ మతని
వరసోదరుఁడు నిజవంశపావనుఁడు
ధర్మతత్పరుఁ డన్యదారానుజుండు
ధర్మాత్ములని యెన్న ధరమించినారు
పరమపావనులు కృపాళురు వారు
చెఱవేయఁదలతురే చెలుల నెందైన?
ననుమాన ముడిగి నా కానతిమ్మనిన
వనజాక్షి కా పంక్తివదనుఁడిట్లనియెఁ.
జెలియ! నీ కానతిచ్చిన రాముకడకు
బలముతోఁగూడి భద్రంబుగాను
నరిగి నీ విభుశిరంబడుగు వారిత్తు
రెఱుఁగరే? రావణు నినకులాధిపులు
నా భయంబుండును నాకవాసులకు

నో భామ!మనుజుల కుండుటే యరుదు
చెలిమిచే నియ్యక చెలియ పొమ్మనిన
బలిమిచేఁగొనువాఁడ బాహుశౌర్యమున
నెలనాఁగ! యొకవేళ యింతి జానకిని
బిలుపించు విడుతు మా పిమ్మట ననుచు
మారుగా నిల్పిన మనుజవానరులఁ
గ్రూరబాణానల ఘోరకరాళ
జాలనిర్ఘాత జర్జరిత సర్వాంగ
లోలుఁడై నటియింప లోలాక్షి! భయద
రక్తధారావృష్టి రణభూమి గాఁగ
ముక్తజీవులఁజేసి ముగ్ధరో! నిన్ను
విడిపించి తెత్తు నీ విభునిమస్తకము
జడియక పొమ్మన్న శక్రారిభార్య
మనమున సంతోషమగ్నయై వేగ
తనమామకును మ్రొక్కి తడయ కావేళ
నంత రావణుకోడ లాస్థాన మెడలి
కాంతలు గొల్చిరా ఘనవాజి నెక్కి
పతిబాహుదండంబుపై నిడికొనుచు
నతులవాద్యధ్వనులనువుగా మ్రోయఁ
జతురంగ వాహినీసహితయై రాఁగఁ
బ్రతివీథులందెల్లఁ బర్వులెత్తుచును
సుదతులు పురుషులు చూడ వేవేగ
నెదిగి మిద్దెలు మేడలెక్కి వీక్షించి
(?)మానినీమణి యాదిమార్గంబు నడవ
నా నిశాచరజనం బాడుకోఁదగిన
మాటలు తమలోన మమ్మొల్లమనుచు
మేటి మా స్వామిని మీ తోడఁదనకుఁ
బనియేమి యనియెడఁబాసి పతైన
ఘనఘోషఁగూడఁగ ఘనుని రావణుని
వీడ్కొని యనలప్రవేశంబు సేయు
వేడ్క రామునిచేత విభునిమస్తకము
నడిగి తెచ్చెద నని యతిసాహసమునఁ
దడయక పోవు నీ తరుణిఁజూచితిరె?
ఈ గహ్వరీభావమెల్లను దాల్చు
భోగీశు గారాబుపుత్త్రి లోకైక
రావణుండైన యా రావణుండతని
దేవి మందోదరి దీటైన పెద్ద
కోడలింద్రునిఁ బట్టుకొని సంగరమున
నీడకుఁ దెచ్చిన యింద్రనిర్జయుని
పడఁతికిఁగల్గె నీ పాటు పో నేఁడు.
కడు రత్నమయమైన కనకమంచమున
మృదుశయ్యపైఁబూలు మేనొత్త నోర్వ
కొదిఁగిన యొడలు నేఁడొందు గాష్ఠముల
బర్యంకమునఁజేర్చుపగిది నేలాగు
సూర్యుని వేఁడిమిసోఁ కోర్వలేని
దేవి కోమలమైన దేహంబు తాళుఁ
బావకముఖశిఖాస్పర్శ కే విధము?
ప్రాణేశువిరహతాపము కోర్వలేని
ప్రాణ మే విధి నగ్నిపరితాప మోర్చు?
హోమధూమము నోర్వ నువిదనేత్రములు
నా మహానలధూమమందెట్టు లోర్చు?
నీచమే యొడిగట్టి నీరజాసనుఁడు
చూచి వ్రాయక బుద్ధిశూన్యుఁడై నుదుట
నీ చందమున లిఖియించ నేమిటికి?
భూచక్రమునఁ దన పోసరంబునను
అనయ శూర్పణఖ యీ యవనీశుఁజెనకి

తన ముక్కు చెవులును దాను గోల్పోయె.
నదిగాన ఖరదూషణాదిరాక్షసులు
పదునాల్గువే లేక బాణనిర్ఘాత
హతులైరి రాముచే, నంత రావణుఁడు
హితము గైకొనక మారీచదైత్యుండు
మృత్యువందినఁదెచ్చె మిథిలేంద్రపుత్రి
నత్యరిష్టంబుల కాదిగా మొదలఁ
దూలెఁగబంధుండు తునిగె విరాధుఁ
డీ లవణార్ణవంబెగసి మర్కటము
ఏకాకియై వచ్చి యీ లంకఁజొచ్చి
చీకాకుపడి యిండ్ల సీతను వెదకి
కోలాహలంబుగాఁగొల్లలాడుచును
ధూళిగా వనమెల్లఁ దునిఁగిపో వైచి
గట్టిగా రాక్షసాగ్రణుల వాలమునఁ
గట్టి వారిధి ముంచి కడు లంకఁగాల్చి
యక్షాదులను జంపి యది పోయె మరల
నక్షీణతర విక్రమార్జిత మగుచు
విపరీత మిది కన్నవిన్నది లేదు
నెపముగా నంబుధినీళ్లపై రాళు
లే కాలమునఁదేలె? నీ ఋక్షకపులు
మూకలుగాఁగూడి ముట్టడి లంక
యే కాల మేసిరి? యిది కాలవికృతి
గాక సుపర్వారిఘనతరపథ్య
కపిమానవాశనకర్బురోత్తములఁ
గపిమానవులు చంపఁగర్హులై రరిది
కూలెఁబ్రహస్తుండు ఘోరవిక్రముఁడు
తూలె ధూమ్రాక్షుండు దోర్బలయుతుఁడు
తెగె విరూపాక్షుండు త్రిశిరుండు పొలిసె
నెగసె నికుంభుండు నీల్గెఁగుంభుండు
ఘనబలాధికుఁ డతికాయుండు మ్రగ్గె.
దునిసెఁబార్శ్వుండును దునిగె దోర్బలుడు
పడె వజ్రదంష్ట్రుండు బలుఁడకంపనుఁడు
నుడిగె దేవాంతకుండుక్కరి మడిసె
నొరిగె నరాంతకుండొగిఁ గుంభకర్ణుఁ
డరిగెను మకరాక్షుఁడంతకుఁగదిసె
నింద్రజిత్తుఁడు జచ్చె నిటమీఁద రామ
చంద్రునిచే నిశాచరనాథుఁడైన
యా రావణుఁడుఁగూల నట విభీషణుని
యా రాజధానికి నీశుఁగావించి
ధరణిజతోఁగూడి దశరథరాముఁ
డరుగు నయోధ్యకు నానందమలర
నని యిట్లు పౌరజనావళు లాడు
కొన వారి మాటల కోలాహలంబు
కర్ణయుగ్మంబులఁగడువేడ్క వినుచుఁ
బూర్ణేందు ముఖమునఁ బొడినవ్వు చిలుకఁ
దన వృత్తి రామాంఘ్రి దర్శనాపేక్షఁ
దనరంగ లంకయుత్తరపువాకిటను
వెడలె రావణుభాగ్యవిభవైకలక్ష్మి.
వెడలిపోయిన క్రియ వేవేగ రామ
చాపముక్తములైన శరములో యనఁగ
నా పయోధరగర్భ మందుండి జారు
జలబిందువులఁబాసి చరమాద్రిఁబాసి
వెలువడు వాహిని వెల్లువ లనఁగఁ
గడువేడ్కఁగుచముఖగ్రహణంబు సేయ
విడివడ్డ లేగల విధము దీపింప
భయదరాక్షససైన్యపరివార యగుచు

రయమార నడవంగ రాఁజూచి కపులు
చతురంగవాహినీసహితంబు గాఁగ
నతిముదంబున వచ్చి రాహవంబునకు
నదె రాక్షసుల దర్పమణఁపంగవలయుఁ
బదపదండని శైలపాదపౌఘములు
మొదలంటఁబెరుకుచు మొనలు సాగుచును
విదితభూభాగంబు విరియ మిన్నదర
నురుముచు నెదురుగా నురువ డేతెంచి
గిరిచరు లత్యంత కినుకతో యుద్ధ
సన్నద్ధులై నిల్చి సతిరాకసొంపు
కన్నులఁజూచి యా కాంతయెవ్వతెయొ?
లాలితలావణ్యలక్ష్మి గాఁబోలుఁ?
బోలిన యా చతుర్భుజ శంఖ చక్ర
ములును వైష్ణవచిహ్నముల నవియేవి?
తలపంగ నా శక్తి దాక్షాయణైన
హరివాహనము తృతీయాక్షత్రిశూల
కరమేది శారదగాఁబోలు ననిన
జే పుస్తకము వీణె సితగాత్రమేది?
యా పులోమజ(యైన) హస్తీంద్రవాహ
నమదేది తోచు జానకిని రావణుఁడు
సముదయంబులతోడ సాగనంపినను
అదె వచ్చె నా సీతయనుచు సమ్మోద
హృదయులై తమచేత నెనయుసాధనము
లుర్విపైఁబడవైచి యుతికి యా రాఘ
వోర్వీశుకడ కేఁగి యొగి సాగి మ్రొక్కి
వినతులై హస్తారవిందముల్ మొగిచి
యొనరంగ నుల్లాసితోత్కంఠు లగుచు
నో దైవతారాధ్య! యో దైత్యదమన!
నీ దేవి సీతను నేఁడు రావణుఁడు
అవివేక మెల్లను నటుపాఱఁద్రోసి
వివిధమాయాబలవిదుఁడైన యగ్ర
సుతుఁడింద్రజిత్తుఁడు శూరాగ్రగణ్యుఁ
డతులశౌర్యుఁడు సుమిత్రాత్మజుచేత
రణహతుఁడైన కారణమున భీతి
వణఁకుచుఁదన సైన్యపంక్తితో నంపె
నీ యంద మీ చంద మీ చక్కఁదనము
మా యమ్మనే కాని మఱి చూడఁగలదె?
అనవిని రఘురాముఁడల్లన నవ్వి
మనమున భావించి మఱియు నిట్లనియె
మట్టాయెనో దృష్టి మమతతోఁదిరుగఁ
బట్టెనో భూతంబు భ్రమలఁబొందితిరొ?
వనచరోత్తములార! వైదేహి గాదు
ఒనర సూర్యోదయం బొకవేళ నగును
దెలియంగఁబశ్చిమదిగ్భాగమునను
జలనమౌ కనకాద్రి సరి నుదకములు
ఆ జన్మగిరి కెక్కు నంబుధు లింకు,
బీజంబు పాషాణభేదియై మొలచుఁ,
జెదలంటు నగ్ని, యుష్ణించుఁజందురుఁడు,
మృదు వందుఁబవి, నమృతమగు విషము,
జనియించు దృష్టియు జన్మాంధునకును,
విను బధిరుఁడు, గోప్యవృత్తంబు మూక
పాడు సంగీతంబుఁ బల్కనృతంబు
పాఁడి దప్పును సత్యపరిభాషుఁ డితర
పురుషావలోకనంబున సంచలించు
పరమ పతివ్రతాభామచిత్తంబు,
నింత పుట్టినఁబుట్టు నెన్నిభంగులను

సంతాపకోప మాత్సర్యాభిమాన
కుటిలగుంభితమనస్కుండు రావణుఁడు
పటుతరంబుగ మేనఁబ్రాణంబులుండ
వైదేహి నిచ్చునే? వలదేల యనక
కాదు సీతాదేవి కపులార! మీరు
పదర నేమిటికి నీ పడఁతెవ్వరిచట
(?)కెదుగవచ్చినవిధంబెఱుఁగంగ వలయు.
ననునంతలోపల నా విభీషణుఁడు
పనిచియుండినచరుల్ పరగ నేతెంచి
సవినయంబుగ సులోచనరాక దెల్ప
రవికులాధిపుఁడంత రాని రాకుండఁ
జెనక నేటికి మీరు చెనకకుండినను
అని యానతిచ్చిన నౌఁగాకయనుచు
వనచరు లంత నా వారవర్తింప
జనక నా శ్రీరామజనపాలు నాజ్ఞఁ
నూరకుండిరి. ముగ్ధ యురువ డేతెంచి
భూరిసైన్యంబుతోఁబ్రోగుగా బైట
నునిచి యశ్వము డిగ్గి యుత్సాహమెసగ
నొనరంగ సేవికాయువతిసమూహ
పరివారయుక్తమై పదము వీడంగ
పరగ నందెలు మ్రోయ బాహువు లూఁగఁ
గటితట మసియాడ గనకనూపురము
పటుతరధ్వను లీయఁబాలిండ్లు గదల
జఘనముల్ మొరయంగ జడ వీపు నాడ
రఘురామముఖ కళారమణాంశునికర
రత నిజాంబక చకోరములు ప్రాశింప
సతియు నత్తఱి సభాస్థానంబుఁజేరి
సౌమిత్రి నలవిభీషణ గజగవయ
రోమహర్షణ నీల ఋషభ సుగ్రీవ
హరి మైంద కేసరి హంస సుషేణ
శరభ తేజోముఖ శతబలి ద్వివిద
హనుమ దంగద ముఖ్యహరిఋక్షవరులు
తనుఁగొల్చి వేష్టింప దారకామధ్య
మునఁబ్రకాశించుసోమునిభంగిఁదోప
వనధివేష్టితుఁడైన వరుణుఁడో యనగఁ
బ్రమథాది పరివృత పరమేశుభంగి
నమలసన్మునిసేవితాబ్జజుభంగి
నగపరివృత హేమనగము చందమున
ఖగసంయములతో ఖగరాజుఁబోలెఁ
గుసుమశరాన్విత కుసుమేషుభంగి
వెసఁబరీక్షక జనవితతిమధ్యమున
విలసిల్లురత్నంబువిధమున నుండ
బలువిడి చనుదెంచి భావంబు నలరఁ
జండాంశుఁగనుగొను చక్రవాకంబు
పండువెన్నెల కాసపడు చకోరంబు
అంబుదంబును జూచు నలమయూరంబు
అంబుపానము గోరనాతఁడు మడువు
నరయ ధన్వంతరి నతిదీర్ఘరోగి
పరగ నల్పాయువు పరమామృతంబు
నిరుపేద మిగులపెన్నిధిఁగన్నకరణిఁ
బరమపావనమూర్తిఁబరమాత్ము రామ
భద్రునిఁబొడగాంచి పరితోషయగుచు
భద్రేభయాన సద్భక్తి పూర్వముగ
శిరము వంచుక ప్రదక్షిణములు చేసి
గురుతరోన్నతకుచకుంభయుగ్మంబుఁ
బిక్కటిల్లగఁజూచి ప్రీతి రెట్టింప

మ్రొక్కులు మ్రొక్కి రామునిసన్నిధాన
మున నిల్చి సభికులు ముదమంది చూడ
వనజాక్షి గంభీరవచనచాతుర్య
మృదుమధురోక్తుల మెలఁగ నిట్లనుచు
సుదతీశిరోమణి స్తుతియింపఁదొణగె.
దేవాదిదేవేశ ! దేవారినాశ!
రావణాసురకంఠరంభావిభేద!
మశకీకృతారి! దుర్మదదైత్యమథన!
.....
సురమౌనిమౌళి భాసురపాదపద్మ!
హరచాపహరణ! యహల్యావిశేష
శాపమోచన! భూమిజాకరగ్రహణ!
పాపపంకాదిత్య! భవరోగవైద్య!
రాజపూజిత! రాజరాజానుజారి!
రాజశేఖరబాణ! రాజాఘహరణ!
రాజతారారాజ! రమ్యసులపన!
రాజజీవంజీవ! రాజీవనాభ!
క్రమసరయూతీర కల్యాణధామ!
సమదదానవ! మహాజలదౌఘపవన!
కమలసంభవనుత! కపటాపహరణ!
కమలభంజన దివాకరవంశతిలక!
కమనీయశరచాపకరకంజయుగళ!
రమణీయమత్త సారంగేశవరద!
మహితాష్టవర్ణైక మంత్రస్వరూప!
రహితకల్మషమహారణరంగభీమ!
కదనదారిత కుంభకర్ణ ఋష్యాత్మ!
సదన సంతతవాస! సద్దరహాస!
చిదచిద్విశిష్ట! యోచిన్మయాకార!
మదనసన్నిభతేజ! మకరాంకజనక!
బలపరాక్రమ! బాహుబలమహాశౌర్య
అలఘుదయాశీల! ఆర్యానుకూల!
వనజసన్నిభకర! వనవధూచుబుక!
ఘనకుచగ్రహణసంగతచతుర్హస్త!
కమలజభవచిత్త కమలైక తపన!
కమలజాంబక! నీలకమలభృద్వర్ణ!
కమలసంగతదైత్య గర్వాపహరణ!
కమలబాంధవకోటికాంతివిస్ఫురణ!
సతతదానవవధూజనకంఠసూత్ర!
లతికావిభేద సల్లలితోగ్రదాత్ర!
జలములోపలఁబుట్టి జలము భేదించి
ఖలు సోమకాసురు ఖండించినట్టి
నిగమగవేషణాన్వితమత్స్యగాత్ర!
మిగులవేడుక ననిమిషులు దానవులు
మదమున దుగ్ధాబ్ధి మథియింప నగము
కుదురుగాఁదాల్చిన కూర్మస్వరూప!
శతకోటి హరిరుచి దంష్ట్రాగ్రఘోర!
వితత సువర్ణాక్ష విదళనాధ్యక్ష!
వసుధాతలోద్ధార వారాహదేహ!
మెసగ భక్తార్థమై యిల హేమకశిపు
నఖశరంబులఁజీరు నరహరి దేవ!
మఖవిదీక్షిత మహామహుఁడైన బలిని
ధరణి మూఁడడుగులు దానంబు వేఁడి
పరమపాదంబునఁబాతాళమునకు
వరుసతోఁద్రొక్కిన వామనాకార!
గురుతుగా క్షత్రియకులుల మార్కొనుచుఁ
గయ్యంబులోఁ బరాక్రమము దీపింప

ముయ్యేడుమార్లు నిర్మూలంబు చేసి
ప్రణుతికెక్కినయట్టి భార్గవరామ!
రణమున ఘటకర్ణరావణాసురుల
దండింపఁబుట్టిన దశరథరామ!
మెండైన యీ మహామేదినీభార
మంతయు ధరియింపు హలధరమూర్తి!
వింతగాఁబురవధూవిలసద్వ్రతములు
భంగంబు నొనరించు బౌద్ధవిఖ్యాత!
సంగరాంగణవీరసమ్లేచ్ఛహరణ!
కలితహయారూఢ కల్క్యవతార!
తలఁప ననంతావతారుండ వైన
మనుజేశ! నీ మహామహిమ వర్ణింప
.....
జిహ్వలు రెండాయెఁ జెలియ వాగ్దేవి
గహ్వరిపత్రంబుగాఁజేసి మేరు
సమకజ్జలంబును జలధిపాత్రంబు
నమలకల్పనరేఖ నమరంగ సార్వ
కాలంబున ననంతకల్యాణగుణము
లేల వ్రాయుదు పార మేమంచు నాభి
కమలజాతుఁడు బ్రహ్మ గనెనె వేయ్యేండ్లు
విమలోదకంబుల వెదకి వేసారె
నినుఁగొనియాడంగ నే నెంతదానఁ
గనుఁగొన నినువినా కలదె తారకుఁడు
పరగఁ బిపీలికాబ్రహ్మపర్యంత
మరయఁబ్రపంచభూతాదులయందు
నణురేణువులయందు నగ్నిపాషాణ
ఘనకాష్ఠములయందుఁ గలుగుచందాన
పరిపూర్ణుఁడవు నీవు పరమాత్మకుఁడవు
కరిరాజసంరక్ష కరుణాసముద్ర!
శరణు వేడినఁ గాచుస్వామి నీ బిరుదు
మరుగు చొచ్చితి నేను మన్నించు మనిన
విని రాఘవుఁడు కృపావీక్షణుండగుచు
మనమున సంతోషమగ్నుఁడై పలికె.
నీ వెవ్వతెవు? మరి నీకుఁబేరేమి?
రావలసినది యే క్రమ మీడ? కనిన
భామిని రామభూపాల! నావృత్త
మా మూల మడిగితి వాదరంబునను
విను, సరసిజయోని విమలవంశమున
ననుపమతేజుఁడౌ నా విశ్రవసుని
సుతుఁడు వాసవముఖ్యసురదర్పహరుఁడు
నతులవిక్రముఁడు లోకాంతకుఁడైన
రావణుకోడల రణమహోదగ్రుఁ
డౌ వాసవారి కిల్లాల నేఁగానె
పేరు సులోచన ప్రియుఁడింద్రజయుఁడు
ఘోరాహవక్షితిఁ గూల దద్బాహు
చండవిక్రముఁడైన సౌమిత్రి నిశిత
కాండనిర్భేదమై గగనంబు కెగసి
నిజగృహాంగణమున నినదంబు గాఁగ
భుజపతనంబైన భూమీశ! నేను
అనుమానపడిన నీ యవని పత్రమునఁ
దనరుతర్జనివ్రేల తనరు నా వెంట
నరుగుదెమ్మని వ్రాసె నందఱు చూడఁ
బరమాత్మ! నీ పాదపద్మంబులాన
అదిగానఁ పతిశిరంబడుగ మిమ్మిపుడు
సదయాత్మ వచ్చితి సమ్ముఖంబునకు
నన విని రఘురాముఁడంతరంగమునఁ

దనకుఁదా వెఱఁగంది తనుఁగొల్చియున్న
సభికుల వీక్షింప సభికు లారామ
విభున కిట్లనిరి. యో విశ్వేశవంద్య!
యా కళేబరరూపమైన వృక్షంబు
పైకొమ్మ నుందురు పక్షులై జీవ
పరమాత్ము లిద్దఱు పరిపక్వమైన
నరయఁగర్మాకర్మ మను ఫలంబులను
అనుభవించును జీవి యా పరమాత్మ
కనుఁగొన సాక్షియౌ కర్తవ్యఫలము
సర్వజ్ఞుఁడవు నీవు సర్వాత్మకుఁడవు
సర్వప్రపంచాది సాక్షిభూతుఁడవు
నీ వెఱుంగనియది నిఖిలంబు నందు
నే వస్తువరసిన నెందైనఁగలదె?
సరసీరుహాక్ష! నీ చరణాబ్జములకు
వెఱచియుందుమొ? లేక వెఱవక విన్న
వింతుమో? మాకెల్ల వినఁజోద్యమౌను
వింతచర్యలు కన్నవిన్నది లేదు.
నిర్జీవహస్తంబు నిజముగా నేఁడు
తర్జనివ్రేల భూతలపత్రమందు
వృత్తంబు వ్రాయుట వింతగా కేమి?
చిత్తంబులోపలఁజింతించిచూడు
మదిచూడఁదడకపో మగవాని బొంకు
ముదితబొంకదిగోడ మోసంబు గలదె?
వినుము, ప్రాణంబులు విరహితంబైన
ననుదిన మభివృద్ధి యగునె దేహంబు?
కనుపాప లణఁగినఁ గాంతి కన్నులకు
ననువుగా నుండునే యనృతంబు గాక?
వనితమాటల కేమి వచ్చెఁ బొమ్మనిన?
విని, సులోచన రామవిభున కిట్లనియె
నశనిధరస్తోత్ర! హరిమంత్రరూప!
శిశుకాంక శశికోటిశృంగారరసిక!
సశివకార్ముకహస్త! జనకజాలపన!
.....
అఖిలాండకోటి బ్రహ్మాండ నాథుఁడవు
నఖిలప్రపంచభూతాదులయందు
భానుండు ఘటమునఁబ్రతిబింబరూప
మైన చందంబున నంతరాత్ముఁడవు
నిర్వికల్పుఁడ వీవ! నిత్యుఁడ వీవ!
సర్వాత్మకుఁడ వీవ! సర్వంబు నీవ!
యాదిమూలంబీవ! యభవుండ వీవ!
వేదశాస్త్రము లీవ! విశ్వంబు నీవ!
రవిచంద్రతారకారాత్రులు నీవ!
దివి ధరాతల మీవ! దివసంబు నీవ!
క్షరమును నీవ యక్షరమును నీవ
క్షరము కక్షరముకు సాక్షివి నీవ
.....డ వీవ! ద్వీపంబు నీవ!
దివిజసంఘము నీవ! తేజంబు నీవ!
కమలోద్భవుఁడ వీవ! కాలుండ వీవ!
అమరనాథుఁడ వీవ! యంబుధు లీవ!
వసుమరుద్రుద్రదిగ్వరులను నీవ!
అసురరాక్షసులీవ! యపమృత్యు వీవ!
భూధరంబులు నీవ! భూతలంబునకు
నాధారములు నీవ! యబ్జంబు లీవ!
గరుడ పన్నగ యక్ష గంధర్వ సిద్ధ
నర కిన్నరాసుర నరులును నీవ!
యజ్ఞరక్షుఁడ వీవ! యజ్ఞంబు నీవ!

ప్రజ్ఞలు నీవ! ప్రాభవములు నీవ!
యశమును నీవ! యధ్యాత్మయు నీవ!
దశలును నీవ! దుర్దశయును నీవ!
సగుణనిర్గుణములు సత్వాదులైన
త్రిగుణంబులును నీవ! త్రి.... వీవ!
అలజన్మపోషసంహర్తవు నీవ!
పలుమాఱు నా పరబ్రహ్మతేజమున
ధర జనించినరామ! దైత్యవిరామ!
పరమపావన రామభద్ర! నీ వఖిల
కపటనాటకసూత్రకారివి గాని
నృపమాత్రుఁడవు గావు నీ దివ్యనామ
ములు తలంచిన బాపములు ముట్టవెఱచుఁ
గలలోననైనను గారానియట్టి
యనృతభాషణములు నధిప! నీ యెదుట
నన్నృతంబు లాడిన నవి దాగునయ్య!
ప్రాణరక్షణములఁబరిణయాదులను
బ్రాణుల కన్నృతపాపములు బాధింప
వని చెప్పుదురు ఆర్యు లవనీశ! వినుము,
పనిఁబూని యెవరైనఁబాపంబు లనఁగ
నన్నృతంబు లాడిన నాయుష్యహాని
యనృతంబు లఖిలపాపౌఘమూలంబు
లన్నృతంబుచేఁజెడు నఖిలసంపదలు
నన్నృతంబు చేయుఁబ్రాణాపహారంబు
నన్నృతంబు నరకకూపాంధకారంబు
అన్నృతంబు లాడిన నగు మానహాని
యరయంగ మృషకన్ననల్పంబు గలదె?
ధర..... కులశీలధర్మతాత్పర్య
పరమపతివ్రతాపద్మాక్షు లరయ
ధరణీశ! యన్నృతంబు తగ నాడఁగలరె?
అవమానజారచోరాపవాదములు
భువిఁ బతివ్రతలకుఁ బోరానికీడు
రామ! నీ మది విచారము సేయు మనిన
రామ కిట్లనియె శ్రీరామచంద్రుండు.
అరవింద నేత్ర! నీ వన్నృతమాడుదువె?
పరమాద్భుతంబైన పతిబాహుకృత్య
మెఱిగించితివి సత్యమిది లోకములకుఁ
దరుణిరో! తోచదు తథ్యంబుగాను
ఆలింప నవని లోకాపవాదములు
కాలత్రయంబునఁగారాదు మేఘ
నాదుహస్తంబు మార్గణముచేఁ దెగిన
మీఁదికి నెగసి యా మేదినిమీఁదఁ
బడుట కెక్కడ నేమి పడవచ్చు నింకఁ?
బుడమి వ్రాయుట మహాద్భుతముగావిన్న
వారికెల్లను దోచవచ్చుఁదోచినను
వీరిసందేహంబు వెలఁదిరో! పాప
వలసితేనియుఁ బాయువరుని మస్తకముఁ
గలకల నవ్వించఁగల దానవైన
రజనీచరాంగనా రాజిమధ్యమున
నిజముగా వ్రాసిన నీ నాథుశిరము
నగరావళిచూడ నవ్వకుండినను
మగువరో! నగుబాటుమాటలు గావె?
యన విని యహిపుత్రి యనియె శ్రీరామ!
అనుమాన మేల? నీ యద్రిసంచరులు
ననిమిషాదులు చూచి యౌనౌ ననంగ
జననాథ! నీ మహాసంవిధానమున
నా నాథుశిరము నే నవ్వించుదాన

భూనాథ! నా మాట బొంకు గాకుండ
నవ్వు(నా)శ్చర్యమై నాకారి శిరము
ఇవ్విధంబునఁబల్క నింతి కా శిరము
నిమ్మని సెలవీయ నినతనూభవుఁడు
తెమ్మన్న శరభుండు దిగ్గన లేచి
వాసవవానోకహవరపుష్పనిచయ
వాసనావాసితోజ్జ్వలమయంబగుచు
సహితరక్తంబైన శక్రారిశిరము
బహుళలంబితకేశపాశముల్ పట్టి
యట్టహాసము చేసి యార్చుచుఁద్రిప్పి
పట్టుపట్టు మంటంచుఁ బడఁతిముందఱను
బాఱవైచిన ధూళిపైఁగ్రమ్ముకొనఁగ
ధారుణిపైఁబడ్డ ధవుశిరంబెత్తి
తడయక పైటతోఁ దనచేతఁదుడిచి
తొడ నుంచి లోచన తోయబిందువులు
పతిమస్తకముమీఁదఁ బడఁగ నవ్వేళ
నతిఖేదయుక్తయై యబల యిట్లనియె
రాక్షసకులతోయరాశిసంభూత
నక్షత్రపతిసమానంబైన మోము
త్రిజగంబులందును దీప్తతేజమున
విజయంబుగా శత్రువితతి శక్రాది
సురలకుఁగన్నెత్తి చూచెద మనినఁ
బరమదుర్లభవృత్తి బహువికాసించు
జోదులై యా యూర జోగులందఱును
ఆదిశేషునికంఠ మంటుచందమునఁ
దలబట్ట నోపిరే తరుచరాధిపులు?
తొలఁగె రాక్షసలక్ష్మి తోయజాసనుని
విపరీతకృతమైన విధము కేమందు?
నపకీర్తి పాలు నన్నందఱిలోన
రమణఁజేయక నీవు రాముసన్నిధిని
సమదవానర ఋక్షసభికులందఱును
గనుఁగొన హాసంబు గ్రక్కునఁజేసి
ఘనఘోష నా మాట ఘనముగాఁజేయు
ఘనమైన వారింట ఘనముగాఁబుట్టి
వనజాసనుని వంశవర్ధనుండైన
రావణబ్రహ్మ గారాబుకోడలయి
దేవేశవైరి! నీ దేవినై వెలసి
లోకంబులో సర్వలోకు లెన్నంగ
జేకొన్న సుగుణముల్ చెడకుండ బ్రదికి
యశముఁబొందిననాకు నంత్యకాలమున
దశరథాత్మజు రామధరణీశు సభను
నన్నృత....మంటు టది ధర్మ మగునె?
అన్నృతంబులాడిన యతివ లెందైనఁ
బరమపతివ్రతా పద్మాక్షులందు
నరయ నెన్నిక గాంతు రా వల్లభునకు
సతి యర్ధదేహంబు సతియపఖ్యాతి
పతిది గాదే? యిహపరలోకములకు
నిను వేఁడుకొనియెద నీకు మ్రొక్కెదను
ననుఁజిన్నపుచ్చక నవ్వవే నాథ!
నాకధీశుఁడ వీవె! నా దిక్కు నీవె!
ప్రాకటంబుగఁబ్రియప్రాణంబు నీవె!
నా మానవధన మీవె! నా దాతవీవె!
నా మాట చెల్లించు నాథ! నీ విపుడు
తడయ నేమిటికి నీ దాసిపై నేఁడు
కడుకోపమో లేక కారాని యలుకొ?
మున్ను.....మోహంబు దోప

నన్ను నవ్వింతువు.....రేచి
యా మోహ మెటుదాగె? నా రీతినున్న
ప్రేమాతిశయము లే పెంటపాలాయెఁ?
బరిహాసకుల పరిభాషావిశేష
నిరతప్రియుండవు నే నవ్వుమన్న
నవ్వు రా దిదియేమి? నన్నుపేక్షించి
యివ్వగ నగుఁబాటు నిటువంటి సేతఁ
చేయఁగా మదినిఁదోచినదికాఁబోలు
పాయ కెప్పుడ మందపరిహాస మెసగఁ
బున్నమచంద్రునిఁ బోలు నీ మోము
ఖిన్నమైయున్న సంకేత మేమిపుడు?
జగదేకవీరుఁ డా సౌమిత్రిచేత
నగణితవివిధ బాణౌఘమర్మాంగ
నిర్భేద వేదనానిధిలోన మునుఁగ
గర్భపాత చ్ఛేదకంబులై చాలఁ
బరితాపమొందెదో పరమఖేదమున?
సురలు శత్రులు నిన్నుఁజూచి మోదింపఁ
గాక మీ తండ్రి లంకాపురాధిపుడు
లోకువపడుట కాలోచనస్థుఁడవొ?
బల్లిదుఁడను నేను బగవారిచేతఁ
బ్రల్లదంబై పరాభవమైతి ననుచుఁ
దల్లడపడియెదో? తడయ నింకేల?
కల్లచేసితి వౌను ఘనుఁడ నా మాట
చెల్లఁబో బాహువుచేయు కృత్యంబు
నొల్లఁబురాధర యొరులకుఁజెప్ప
నీ రీతి నిందలందేల లోనైతి?
బ్రారబ్ధకర్మంబు పట్టించెఁగాక!
హా నాథ! యనుచితంబాయె నే మందు?
భూనాథుఁడిక నన్నుబొంకెఁబొమ్మనఁడె?
నలువురిలో రట్టు ననుఁజేయఁదగునె?
చెలియకు సిగ్గుల చేటెల్ల నీకు
రమణ తప్పునె మహారాజసన్నిధిని?
అమరాదు లెకసక్కె మాడరే చూచి?
నగుఁబాటు చేసితి నాకంత్యమందుఁ
గలిగి యపఖ్యాతి దలమోయవలసె
నీ పాటు గలుగ నే నేమి నోచితినొ?
నా పాపఫలములు నాకు సిద్ధించె
వగచిన నే మౌను వచ్చుకర్మములు
తగలకుండునె రుద్రధాతలకైన?
మోమిట్టివంకలై మురియగా నద్ద
మేమిసేయును గర్మ మీ రీతినుండ?
సారెకుఁగంఠశోషంబులు గాఁక
నీరదనిర్ఘోష! నిను దూరనేల?
యనుచు నీ విధమున నతిదీనవృత్తిఁ
జననాథునకుఁదోప దాను నేడ్చుచును
అలసి వేసరితి నా కానతిమ్మనుచు
నలినాక్షి వల్లభాననము వీక్షించి
మరియు నిట్లనియె మా మామ రావణుఁడు
పరుషవాక్యములాడి పగవారిమీఁద
నినుఁబంప నీ వెత్తి నిజముగాఁబోవు
మునుగల్గ నాథ! నా ముంద టా మాట
తెలిపిన వేవేగఁ దెత్తునో పోయి
బలశాలి మా తండ్రి ఫణిలోకవిభుని
నతఁడు పాతాళసైన్యావృతుండగుచు
నతివేగముగ వచ్చు నా సహాయముగ
మృతుఁడ వౌదువె నీవు? మీఱి శాత్రవులు

జితము నీ కీయఁడే జిహ్మగాధిపుఁడు?
వాసుకి తక్షక వలయుఁడై శేషుఁ
డీసున రాఁ బుట్టునే యింత చేటు?
అది దప్పెనన విని యా యింద్రజయుని
వదనంబు పకపక వడి నవ్వఁజొచ్చె.
నవ్విన సభనున్న నగచరోత్తములు
నవ్విభు లిరువు రత్యాశ్చర్యపడిరి.
సురవరు లిదియేమి చోద్యమోయనుచు
బరమశంకాభయభ్రాంతులై కూడి
తామెల్లఁ దమ మొనఁదగ నరిష్టంబు
లేమి పుట్టుటకు నీ హేతుభూతంబొ?
అని విచారించిరి అంత టా రామ
జననాథుఁడా సభాసదుల కిట్లనియె.
ఘనులార! మీరెఱుంగకయున్నవారు
వినుఁడు, ఈ సందేహవృత్తి పాపెదను
ఈ చిక్కు మాకెల్ల నెఱుగంగఁజేసి
దాపనేటికి దనతండ్రైన శేషుఁ
డా లక్ష్మణుఁడె కాక యన్యుఁడే?తన్ను
నాలంబులోపల నాతఁడే చంపె.
ననుచుఁబక్కున నవ్వె నమరారి శిరము
మనమున వెఱగంది మగువ మాటలకు
నన విని సభికులొ ననుచు రాఘవుని
వినుతించి రప్పు డా విధము లక్ష్మణుఁడు
అనువుగా విని పల్కె నంతరంగమున
ఘనఖేదయుక్తుఁడై కంట నీరూర
నవనీశ! నా పుత్రియైన యీ నాతి
ధవునిఁజంపితిఁబ్రమాదంబున నేను
జామాతఁజంపిన జడుఁడు లోకమున
భూమీశ! కలఁడె? నా బుద్ధి కేమందుఁ
?
దన హితంబునకుఁగాఁ దనవారి యహిత
మున కొడిగట్టిన మూఢుండు గలఁడె?
మును పెఱుంగకపోతి మోసంబు వచ్చె
జనదూషకుఁడనైతి జగతిపైఁజాలఁ
బగగొని సుహృదులప్రాణంబు గలఁచఁ
దగిన పాపాత్ముఁ డీ ధర నున్నవాఁడె?
నింద మోయుటకంటె నిఖిలశస్త్రాస్త్ర
మందు పతనమైన యా చావు మేలు
జననాథ! తరియింపఁజాల నే నింక
ననినఁదమ్మునిఁజూచి రఘుకులేశుండు
విను, సుమిత్రాత్మజ! విహితమే నీకు
మనమున ఖేదింప మఱియు మూర్ఖుఁడవె?
శ్రుతిచోదితంబులై సృష్టిపై వెలుఁగు
నతిరాజధర్మంబు లవి విచారించు
నీకుఁజెప్పెద రాజనీతులు వినుము
లోకువపడువాని, లోఁగినవాని,
శరణు వేఁడినవాని,.....
.....వాని,యదరినవాని,
శూన్యవాహినివాని, సుడిఁబడ్డవాని,
దైన్యంబుఁబడువాని, దశదప్పువాని,
మఱుఁగు సొచ్చినవాని, మఱి పలాయితుని
దురములోపల మూర్ఛితుండైన వాని,
విరథుఁడౌవానిపై విక్రమించుటయు
నరయ నా క్షత్రకర్మాచారములకు
ననుచితంబులు ధర్మహాని రాజులకు
జనకుఁడైనను మఱి జామాతయైనఁ

దనయుఁడైనను సహోదరుఁడుఁ బోషకుఁడు
ననువుగా బ్రాహ్మణుఁడతివృద్ధుఁడైన,
హితుఁడైన, నలపురోహితుఁడైన, ముఖ్య
పతియైనఁబ్రియుఁడైన, బాంధవుఁడైనఁ
బరగదేవుండైనఁ, బరమాత్ముఁడైన,
నరయంగ నాచార్యుఁడైన, యుద్ధమునఁ
దనరార శస్త్రాస్త్రధారుఁడై యెదుట
మునుకొని సంగరోన్ముఖుఁడయి నిల్చు
వాఁడు పాత్రుఁడు ఆహవంబున నతని
నోడక చంపుట యుచితకర్మంబు.
దశరథాత్మజ! రాజధర్మ మీలాగు
విశదంబుగా నుండు విడువు శోకంబు
నని యివ్విధంబున నన్న దెల్పుటయు
విని సావధానుఁడై వెలసె సౌమిత్రి.
యంతట రఘురాముఁడబలపైఁజాల
సంతోషమున దయాసమదృష్టి నిలిపి
సకలవానర సభాసదు లాలకింప
వికసితవదనారవిందుఁడై పలికె.
నో ధర్మచారిణి! యో పుణ్యసాధ్వి!
సాధు వౌదువు దేవి! సకలలోకముల
బహుధన్యురాలవు భామరో! నీవు
మహినిఁబతివ్రతామణివి నీ సాటి
సతు లెందుఁగలరమ్మ! సర్వవంశంబు
నతులితంబైనట్టి యసురవంశంబు
నుద్ధరింపగఁబూని యుద్భవించితివి.
సిద్ధంబు మెచ్చితిఁ జెలియ! నీ వింకఁ
దడయక నీ కిష్టతరమైన వరము
నడుగుము నే నిత్తు ననిన లక్ష్మణుఁడు
కను గీటె చేసన్న కపిరాజు చేసె.
హనుమంతుఁడులికి హా!హా! యనఁజొచ్చె
సైగఁగా నా విభీషణుఁడంతఁదెల్పె.
వాగీశుఁడట సరస్వతిఁజూచి యపుడు
నిద్ర గోరగఁజేసి నిఖిలదేవతలు
భద్రప్రదంబుగా భయనివారణము
చేసిరి యిపు డింద్రజిత్సతియైన
యా సులోచన జిహ్వయందుండి నీవు
ధవు లేపు మనుచు నీ తన్వంగి నోట
భువనప్రమాద సంభూతమైనట్టి
వచనంబు రాకుండ వంచింపవలయు
రుచిరాంగి పొమ్మన్న రూపలావణ్య
వతి సరస్వతి చతుర్వదనున కనియె.
శతపత్రసంభూత! సకలలోకేశ!
ఘనమునిస్తుత! మేఘకలితనాదుండు
మనుజాశనుఁడు మదోన్మత్తాత్ముఁడసుర
యోనిసంజాతుఁ డా యువతి సుశీల
మానితాఖిలలోకమాన్య, సౌజన్య,
సతతసద్గుణగణ్య, సదమలపుణ్య
వతి పతివ్రత గాదె? వసుధపై నాగ
లోకసత్కులజాత లోకాహితంబు
గా కోరునే భయంకరమైన వరము
జననాథుఁడగు రాముసన్నిధానమునఁ
దన హితంబునకుఁగాఁదగ దేలయనక
నాకుఁదోచదు ఇట్లు నాథ! నీ యాజ్ఞ
చేకొని యిపు డేను జేసెద ననుచు
బొసఁగంగ చెఱకునఁబుట్టెనో పండు
పసిఁడికి వచ్చెనో పరిమళంబనఁగ

శారద యా సులోచననాల్కనుండెఁ.
బ్రారంభమున మంచిపల్కు లాడింప
నంత నా ఫణిపుత్రి యత్యద్భుతముగ
నంతకంతకుఁబుట్టు నా మహోత్పాత
మైన హేతువులెల్ల నాత్మలోఁదెలిసి
యా నాథుశిరమంత నవనిపై నునిచి
వనరుహానన లేచి వసుధేశు రాముఁ
గనుఁగొని పాణియుగ్మము ముకుళించి
ప్రవిమలచిత్తయై పలికె నా వేళ
సవినయంబుగ సభాసదులెల్ల వినఁగ.
జయ నిత్యకల్యాణ! జయ జగత్త్రాణ!
జయ భానుకులభూరిజలరాశిసోమ!
కరిరాజవరద! యో కరుణాసముద్ర!
మఱి యితరాపేక్ష మానసంబునను
గలుగదు నీ పాదకమలంబులాన
తలఁప నా కిహలోకధావంత మేల(?)
యలసి వేసారితి నౌ నింకఁజాలు
నలినాప్తకులనాథ! నా కిత్తుననిన
వరములే నడిగెద వరునిమస్తకము
తిరముగా దయచేసి తీవ్రంబుగాను
పతితోడ నుత్తరపరలోకగతులు
సతముగా నా కిచ్చి సంసారఘోర
కూపంబులోఁబడకుండ రక్షించు
పాపదుష్కర్మాది పాశజాలముల
ఖండించి మోహాంధకారంబు లెల్లఁ
జండించి నీ పదాబ్జాగ్రంబునకును
జేరనీయవె నేను జేసినమనవి
మీఱక కృపఁజూడు మిగులంగ నాకు
దూరస్థులే మీరు? దుహితను గానె?
యారయ పుట్టినిల్లౌట నాకిపుడు
వినఁగఁదేటాయెను విహితకృత్యములు
జనకులు బిడ్డకు సాంగంబు సేయ
సహజంబు గావున సర్వేశ! నేఁడు
మహితవానరులను.....
పొంగుచు బలశౌర్యపురుషార్థములను
సంగరంబునకుఁగా సాగి పోకుండ
మన్నించు వత్తురు మా యత్తగారు
కన్నులారంగ సాగమనంబు చూడఁ
గన్నతండ్రులు గాన కడువేడ్క మిమ్ము
నన్నదమ్ముల.....
నరయ నా పినమామ యగు విభీషణునిఁ
గరమర్థి బ్రార్థింతుఁగరుణతో వచ్చి
మముఁగృతార్థులఁజేయుమది మీకుఁగలదె?
విమలాత్మ! యే పుణ్యవిధము నేనెఱుఁగ?
నీ పాదములమీఁద నే దృష్టి నిలిపి
యాపాదమస్తకాద్యవయవంబు.....
శుభచిహ్నముద్రికాస్ఫురణంబులగుచు
శుభకామ శుభనామ సూనాస్త్రకోటి
తతసురుచిరరూప! తపనప్రతాప!
హతభవసంఘాత! యఖిలైకదాత!
ఆనందమయమంగళాకారమైన
శ్రీనాథ! నీ మహాశృంగారమూర్తి
కనురెప్ప వేయక కన్నులఁజూచి
ఘనపాపహరము మంగళము నీ స్మరణ
సరగఁజేయుచుఁబతిసహవాసమునను
అరుదైన దహనతల్పారూఢ నగుచు

స్ఫూర్తిగా దేవతల్ పొగడుచు నుండ
భర్తతోఁ బవళించి ప్రాణముల్ విడిచి
కృతకృత్య నౌదును క్షితితలాధీశ!
గతదోష నీ యనుగ్రహము పెంపునను
భవబంధనంబులు పాపవే తండ్రి!
.....
శరణు లోకారాధ్య! సద్గుణసీమ!
శరణు పరంధామ! సతతాభిరామ!
శరణు పరబ్రహ్మ! సంపూర్ణకామ!
శరణు సీతారామ! శరణు శ్రీరామ!
యనుచు నీ విధమున నహిరాజపుత్రి
మనవి సేయఁగ విని మదిలోన రాముఁ
డచ్చెలి మాటల కానందమంది
మెచ్చి మస్తకమూచి మేలు మేలనియెఁ
గాచెఁబో భంగంబు గాకుండఁబనులు
చూచితే యీ నాతి సుచరిత్ర మంత
సాధుసాధువటంచు సౌమిత్రి సకల
యోధవానరు లెల్ల యుబ్బి రాహూగ్ర
ముఖముక్తులైన సోములవిధంబునను
ముఖములు విలసిల్లి ముదితాత్ములగుచుఁ
బొగడి రా యువతిని భూరివాక్యముల
జగములు నిండ రాక్షసులు భీతిల్ల
నిర్జరుల్ హర్షింప నించి రా వేళ
గర్జించి జయజయాకారశబ్దములు
స్రష్ట నిర్మాణైక సర్వప్రపంచ
సృష్టిపైఁ దన కీర్తి స్థిరముగా నిలిపె.
నని కొనియాడుచు నంతరంగముల
ఘనతరసంతోషకలితులై రంత
దివి తేటఁబడె నష్టదిశలు శోభించె.
భువి సుస్థిరంబయ్యె భువనత్రయంబు
నుత్సాహమునఁబొందె నూర్జితంబగుచు
సత్సంగములఁజెల్లె సకలరాజ్యములు
నంత నా రఘురాముఁ డబల నీక్షించి
వింత నీ చర్యలు వేయి వక్త్రములు
కలిగిన మీ తండ్రి కాద్రవేయుండు
కలఁడె వర్ణన సేయఁగమలాక్షి! నీవు
నవిరళంబుగ భుజంగాధిపునింట
నవని సుస్త్రీరత్నమై పుట్టినావు
భామ! నీ పుణ్యప్రభావోదయంబు
నేమింప శక్యమే? నిజముగా నుభయ
వంశపావన మాత్మవల్లభాదరణ
సంశయరహితమై సమకూరె నీదు
వరుశిరంబిచ్చెద వనిత! సిద్ధముగఁ
బరమపతివ్రతాభామల కెల్ల
సతమగు సౌభాగ్య సాధనోత్తుంగ
గతిమార్గమైన సాగమనద్వయంబు
సాంగంబుగాఁజేసి సత్కార్యసిద్ధి
మాంగల్యవై మహామహిమ దీపింపఁ
బతితోడ నుత్తమ పరలోకగతుల
కతివ! నీ వధికారి వౌదువుగాక!
నీ పతితలఁగొంచు నీ వాడ కరుగఁ
జూపుల కింపైన సుదతి! నీ కృతము
వరసహోదరకపిప్రజసమేతముగ
నరుదెంచి చూతు మేమందఱుఁగూడి
.....
అని యానతిచ్చిన నతివ సమ్మోద

మున బ్రదక్షిణములు ముమ్మాఱు రామ
జనపాలునికిఁజేసి సాష్టాంగమైన
దండప్రణామముల్ దగ నాచరించి
మండలాఖిలదిశామండనుండనుప
నతని సౌమిత్రిని నసురేశకపుల
నతివేగ వీడ్కొని యసురకామినులు
తనుఁజుట్టి కొల్వఁగా దన యొద్దనున్న
మనుజాశనుని బాహుమస్తకంబులును
వెంటఁబట్టించుక వేవేగ వాలు
గంటి యాస్థానంబు గ్రక్కున వెడలె.
నంతట రఘురాముఁడర్కనందనునిఁ
జెంతనుండగఁజూచి చెలువారఁబలికె
ననఘ! సుగ్రీవ! యీ యబలకార్యంబు
అనుకూలముగఁజేయనగు మాకుఁగాన
నెరవేరునందాఁక నిఖిలవానరులు
పరువులెత్తుచు మహాభండనార్థంబు
లంకదిక్కునకు నల్లనఁబోవకుండఁ
బంకజహితపుత్ర! పనిబూని సేయ
వలెనన్న రామాజ్ఞ వహియించి యపుడు
బలశాలి కపిచమూపతి నీలునికిని
సెలవీయఁజాటింప శీఘ్రతఁబనిచె.
బలములోపల మహాబలు లెఱుంగఁగను
అంత శేషునికన్యయట తేజినెక్కి
యింతులు తనవెంట నెదిగి రా ఘోర
రాక్షసాధిప చతురంగసైన్యములు
నక్షోహిణులు మూఁడు నావృతంబుగను
వివిధ వాద్యధ్వనుల్ వేధోండగర్భ
మవిసి మ్రోయంగను నమ్మహాసమర
భూమి భయంకరాద్భుతశస్త్రసమితి
నా మహాచలపాదపాస్త్రఘాతముల
నందంద పడి పొర్లునవయవాంగములు
చిందఱవందఱై చెదిరిన కురులుఁ
దెరలినపక్షముల్ తెగినబాహువులు
నురుమైన చేతులు నుగ్గైన తొడలుఁ
బగిలిన ఫాలముల్ పడినశీర్షములుఁ
దెగినకొటారముల్ త్రెళ్లినచెవులు
భంగంబులైనట్టి బహుళమధ్యములుఁ
ద్రుంగినదంతముల్ తునిగిన మెడలు
గండతుండములై ఘనపాదములును
మెండుగాఁదొరగిన మృదుకపోలములు
విఱిగిన మోకాళ్లు విఱిగినవ్రేళ్లు
నఱికినముక్కులు నలియైన పెదవు
లవిసిన వీపులు నస్థిసంఘములు
రవలైన పిఱుఁదులు రాలినగ్రుడ్లుఁ
బిండైనవృషణముల్ పెక్కు కాయముల
ఖండంబు లవనిపైఁగలయు.....
చీలినపొట్టలుఁ జెడిననాలుకలుఁ
గూలినజంఘలుఁ గుండలద్యుతుల
నగుచున్న నానావిధముల మోములు
వగరుచుప్రాణముల్ వదలంగలేక
కొట్టులాడెడువారు గురక లంతంత
పెట్టువా రాప్తులఁ బిలిచెడివారు
.....
.....మొఱపెట్టి తిట్టెడివారు
నాడిన నిశితాస్త్ర నానాయుధములఁ
బాడిగాఁబట్టిన పనసపండ్లనఁగ

భూరజంబునఁబడి పొరలాడువారు
భూరుహపర్వతంబులక్రింద నుఱికి
తన్నులాడెడివారుఁదలలెల్ల మిడికి
మిన్నంద నెగయుచు మేదినిమీఁదఁ
బడుచుండు మఱికళేబరవితానములు
నెడనెడఁబాతర లింపుగా నాడ
రవరవ లన నేలరాశిగాఁబడిన
నవిరళమౌక్తి కాయత హరినీల
వరపుష్యరాగ ప్రవాళ వైడూర్య
గురుతర మాణిక్య గోమేధికాది
ఘనదివ్యరత్నసంఘంబు లంతంతఁ
గనుఁగొంచు నా రణాంగణభూమిఁజొచ్చి
మహితసంగరధరా మధ్యదేశమున
విహరించుచును మహావీరలక్ష్యనఁగ
వీథులఁజని యాత్మవిభుఁజేరఁబోయి
సాధుతరాశ్వంబు సరగున డిగ్గి
యంగనామణి చూడ నతిఘోరకదన
రంగమధ్యంబున రాజితంబగుచు
సంగరార్ణవమహాసారనిర్మథిత
శృంగాంగవిచ్ఛేదశేఖరంబైన
మందరనగ మన మస్తకంబూది
యందంబుగా నభమందియున్నట్టి
మొండెంబునకుఁజుట్టుముట్టిమున్మాఱు
దండంబుఁబెట్టి మస్తకమదోద్దండ
బాహుదండంబులు పతియొద్ద నునిచి
రాహువుచెంతఁ దద్రమణిచందమున
నింతి సులోచన యింద్రారిచెంత
నింతులు వేష్టింప నెసగఁగూర్చుండె.

నంత దశాననుం డాత్మజుశిరము
నింతి తెచ్చినవృత్తమెల్ల వార్తికులు
తనకుఁజెప్పిన విని తనర నోష్ఠములు
నెనయ నిర్వదిచేతులెలమిఁద్రిప్పుచును
బదితలలూఁగ దర్పమున నుప్పొంగి
మదమహోద్దండుఁడై మంత్రుల కనియె.
నీ భామకిప్పుడు నింద్రారిశిరము
నా భయంబున నిచ్చి నరనాథసుతులు
సాగ నంపించిరి సహజ మే నింక!
వేగిరంబచటికి వేంచేయవలయు.
ననుచు దిగ్గన లేచి యద్భుతోత్తుంగ
ఘనకేతుశోభిత ఘంటికావలయ
విలసితషోడశ విస్తీర్ణచక్ర
కలశోజ్జ్వల ప్రభా గగననిర్భేద
రోమహర్షణఘోర రూపంబు లైన
పాములచే మహాభయదమై యుండ
భర్మరసోజ్వల ప్రభలొప్ప విశ్వ
కర్మనిర్మిత రత్నగణదీప్తులొప్ప
నురుతరాశ్వంబులు నొక వేయి పూని
వరసారథులు చతుర్వర్గంబు దోల
నమరుచు నున్న శతాంగంబుమీఁదఁ
బ్రమద మందోదరి ప్రాముఖ్యులైన
సర్వకుటుంబినీ సహితుఁడై యెక్కి
పార్వతీసహితుఁడౌ పరమేశుఁడనఁగఁ
దారకావృత హిమధాము చందమున
ఘోరరాక్షసకోట్లు కొలిచి రా మఱియుఁ
బ్రతివాహినీభయోద్భటమహోద్ధూత
చతురంగవాహినీసమితుఁడై వెడలి

పౌరులందఱుఁజూడఁబరువెత్తి రాఁగ
భూరివాద్యధ్వనుల్ భూనభంబునను
భరితమై బ్రహ్మాండభాండంబు చెదర
ధరణి గంపింప దిగ్దంతులు మ్రొగ్గ
నొనర లంకాదుర్గ ముత్తరద్వార
మున బయల్వెళ్లి యా ముమ్మరంబైన
సమరభూభాగంబు సావకాశముగఁ
గమలాక్షి మయపుత్రి కనుగంటఁజూడ
రామబాణానల రాసులు నద్రు
లీ మహి నెడనెడ నెదుగుచందంబు
చెలియ! నే నేమని చెప్పుదు రాముఁ
దలఁప నాశ్చర్య మాతని మహామహిమ
అతివరో!.... పున నా రాజు దోచు
ధృతచాపశరతూణదృఢధైర్యుఁడగుచు
వామభాగంబున వసుధేశుఁడైన
రామచంద్రునిమూర్తి రంజిల్లుచుండు
భామదక్షిణమున పామరుండగుచు
నా మహాత్ముఁడు దోచు నంతకాకృతిని
సన్మతితోఁజూడ సమ్ముఖంబునను
జిన్మయాకారుండు శ్రీరాముఁడుండు
భూనభోంతరములు పూర్ణంబుగాను
మానినీమణి! రామమయముగాఁదోచు
సర్వాత్మ రాముఁడు సర్వమై తాను
సర్వదిక్కుల నుండి సర్వరాక్షసుల
బహుభయంకరమైన భూపాలనేత్ర
దహనంబు లోకనిర్దహనంబు చేయు
కరణి రాక్షసకులఘనకాననంబు
హరియించె నే మందు హరిమధ్య!చూడు
మయపుత్రి! యిక్కడ మనయింద్రజయుఁడు
భయదోగ్రమైనట్టి ఫణిపాశములను
రణవీథిఁగపిబుక్షరాజయుగ్మముల
వనజాక్షి! లోకముల్ వడఁక బంధించె.
సామాన్యుఁడగుచు నీ సమరరంగమునఁ
గోమలి కూలె నీ కొడుకు.....
ననుచు మందోదరి కన్ని దెల్పుచును
జని మేఘనాదుని శవకళేబరము
ఉన్నచోటికిఁబోయి యుండె సైన్యములు
తన్ను వేష్టింపంగ దక్షిణదిశను
అంత నా రఘురాముఁడంతరంగమున
నింతి కిచ్చిన వాక్యమీదేర్పవలయు
.....న్మఁగూడి
వనచరాధిపుఁడాది వనచరోత్తములు
నా విభీషణముఖ్యులందఱుఁగొల్వఁ
బావనిభుజములపైని వేంచేసి
మఱియు మేరువు శింశుమారంబు పోలె
విరమణవాహనవిష్ణుచందమున
వరుసతో సౌమిత్రి వాలినందనుని
పరమోన్నతస్కంధపరివాహుఁడగుచుఁ
దన వెంటరా వేగఁ దర్లి యుద్ధోర్వి
వనధి కేఁగెడు మహావాహిను లనఁగ
నగచరసేన నానా ముఖంబులను
నెగయుచుఁబరచుచు నెలమి బ్రహ్మాండ
మవియంగ నార్చుచు నట్టహాసముల
భువి తల్లడిల్ల నంబుధు లుప్పతిల్ల
నగశృంగములు దుల్ల నరులు మూర్ఛిల్ల
గగనంబు గాసిల్ల ఖగులు భీతిల్ల

నక్షత్రములు దుల్ల నడచి యంతంత
దక్షిణదిగ్భాగ ధరణీతలంబు
నాక్రమించుచుఁద్రికూటాద్రిపైఁజేరి
శక్రారి పడియున్న సంగ్రామభూమి
కెడ....రివార మెనసి వేష్టింపఁ
బొడవున నిల్చి యుప్పొంగుతేజమున
నురగారి వీక్షించు నురగంబు భంగి
హరిదృష్టిఁబారిన హస్తిచందమునఁ
దముఁజూచి రాక్షసు దర్పమంతయును
గమనంబు చేయఁగాఁగమనీయమైన
నవనేత్రదృగ్జాల నలినాప్తరశ్మి
కవిసె రావణహృదయాంధకారంబు.
చూచుచు విలసిల్లు సురరాజుచెంత
వాచస్పతి యనంగ వలపటనున్న
యా విభీషణుఁజూచి యవనీశుఁడనియె.
రావణుసైన్యంబు రణభూమిలోన
నీ వరకింకిన దిది నాక నూట
బావి చందంబునఁ బ్రభవింపుచుండు
బడబాగ్ని దగ్ధ శంబరరాశివోలెఁ
గడమ గానక నీలకంఠునకైన
గణుతింప శక్యమే ఘనుఁడు రావణుఁడు
ప్రణుతింప ధన్యుఁడౌ భాగ్యభోగముల
ముందు నాతనిఁజూపి ముఖ్యరాక్షసుల
నిందులో నెరెవ రెఱిఁగింపు నాకు?
ననిన విభీషణుఁడనియెఁ శ్రీరామ!
వినుము, చెప్పెద నీకు వివరించి నేను
భూవర! త్రైలోక్యభూతిసంగ్రహణ
రావణుండదె చూడు రామ! నీ యెదుట
హిమశైలసన్నిభహేమనిర్మాణ
కమనీయమణిగణ కాంతివిస్ఫురణ
నభము నందిన మహా నాగధ్వజంబు
నుభయభాగంబుల నొగి బహుచ్ఛత్ర
చామరవిలసిత స్యందనారూఢుఁ
డై మహాప్రళయకాలాగ్నిచందమున
బహువిధాయుధ దీప్తిపటలంబు చేత
సహజతేజంబునఁ జాలంగ మెఱసి
ఘోరరాక్షసకోటిగోత్రమధ్యమున
మేరునగంబన మే నొప్పుచుండఁ
బదిమస్తకంబులఁబదికిరీటముల
విదితంబులగు బద్ధవివిధరత్నముల
తేజ మర్కాంశులదీటు భంగింప
నాజానుబాహువు లతిఘోరమైన
.....కృతులుగా వింశతి యొప్ప
ఋషిపత్నియైన యరుంధతివోలె
మహిఁబతివ్రత చారుమతిశీల మయుని
దుహిత మందోదరి తొడలపై మోప
నవయ వసుంధరాత్యంతవిచిత్ర
వివిధభూషణదీప్తి విలసిల్లుచుండ
లక్ష భార్యాసముల్లాసుఁడై మించి
నక్షత్రపరివృత నలినారివోలె
నతఁడే దశాననుండవనీశతిలక!
క్షితినాథ! యీ దశశిరుని దాపునను
సమరనానాకళాసారశోధకులు
రమణీయతర రౌప్యరథముపైఁదోచు
నతఁడు మహోదరుండమరారిమంత్రి
శతమన్యుదంతికి సమగతి నెక్కి

నతఁడు వృశ్చికరోముఁడతిభయంకరుఁడు
అతిఘోరసింహవాహనుఁడైనవాఁడు
సాహసోదగ్రుండు సర్పరోముండు
బాహుబలోదార బహుకాలజీవి
నిర్మలమతి మహానీతికోవిదుఁడు
భర్మరసప్రభా భాసితంబైన
యా తేరిపైవాఁడు నసురాధిపతికి
మాతామహుండైన మాల్యవంతుండు
నెనయంగఁబంచలోహితరథస్థుండు
ననలకల్పుండైన యగ్నివర్ణుండు
భీమంబుగా గండభేరుండ మెక్కి
కామితమాయావి ఖలుఁడు మారీచు
నిజపుత్త్రుఁ డా కాలనేమి యన్వాఁడు
త్రిజగద్భరణ రామ! తేటగాఁజూడు
మసురేశవార్తికు లతిబలక్రూరు
లసమానసాహసులగు కామచరులు
సారమేయము నెక్కు సారణుండుగ్ర
వారాహమందున్నవాఁడు శుకుండు
శరభంబుపైవాఁడు జంభుండు ఘోర
తరమహాభల్లూకధ్వజుఁడుగ్రకేశి
మర్కటారూఢుండు మాణిభద్రుండు
కర్కటవాహుండు కాలచిత్తుండు
ఘోటకారూఢుండు ఘోణినేత్రుండు
హాటకధ్వజుఁడంతకాంతకాఖ్యుండు
శిఖివాహనుఁడు కాలజిహ్వాభిధాన
ముఖవాహనులు కాలముఖ-వారణులు
పంక్తికంఠునిఁమూలబలమేడుకోట్లు
పంక్తికంఠునికంటెఁబటుబలాధికులు
గతమైన దదిగాక కయ్యంబుక
.....సైన్యంబుల నింతంత యనుచు
మితిచేసి తెలియంగ.....
హితముగ వినిపింప నినకులాధీశ!
నాకుఁగాదటుధాతృనాగభూషణులు
చేకొని యా సంఖ్య చెప్పనోపుదురె?
విలయ కాలంబున విశ్వలోకముల
విలయించుఫాలాక్షువిధమున నిపుడు
భువి నాదివిష్ణు సంపూర్ణాంశమునను
అవతారశీలుండవైన నీ చేత
భువనభీకరులైన భూరిరాక్షసులు
హవనమయ్యెను గాక హరవిధాతలకు
నిర్జింప శక్యమే నిజదృష్టిఁజూడ
నిర్జరాధిపవంద్య! నిఖిలలోకేశ!
అన విని తనకుఁదా నాశ్చర్యమంది
మనుజేశుఁడంతట మాఱాడకుండె
నంత నా దేవత లంతరిక్షమున
సంతోషమున సులోచనసాగమంబు
వీక్షింపఁదమ తమ వివిధవాహనము
లా క్షణంబున నెక్కి యతివలుఁదారు
నిబిడంబుగా దివి నిండి రవ్వేళ
ప్రబలబలాయతప్రమథవర్గంబు
కొలువ విషంబుచేఁగుత్తుక మెఱయ
మొలకనవ్వులు మోము ముంచి పైకొనఁగ
శరదిందునిభతనుచ్ఛాయ శోభిల్ల
నురగభూషణములు నొప్పార ఖండ
శశికళాకలిత మస్తకము చెన్నొంద
విశదోక్షవాహన విలసితుండగుచుఁ

జారుచంద్రానన సౌందర్యసార
గౌరీసమేతుఁడై గంగాధరుండు
అరుదెంచి నిల్చె నయ్యంబరవీథిఁ.
బరమ మహామౌని పరివారుఁడగుచు
వివిధ శాస్త్రపురాణ వేదవేదాంగ
నివహంబు వెనువెంట నియతి శోభిల్ల
మణికమండలు దండమండితుండగుచు
బ్రణుతికెక్కిన హంసపరివారుఁడగుచు
వాణితోఁగూడుక వనజగర్భుండు
భూనభశ్చారు లద్భుతమంద వచ్చెఁ.
దనరారఁగా దివ్యతరవిమానములు
పనిఁబూని యెక్కి ముప్పదిమూఁడుకోటు
లనిమిషావళి రాఁగ నైరావతంబు
ననువందఁగా నెక్కి యతివ పౌలోమి
రహిఁగూడ వచ్చె పురందరుండెలమి
బహుభయంకరకాలపాశదండములు
ధరియించి మాహిషధ్వజవాహుఁడగుచు
నిరువంక దూతలు నేఁగిరా మఱియుఁ
తల లుగ్రతేజంబు తరళజిహ్వయును
వెలయుసర్పాకృతి వికటబాహువులు
శుభ్రోరు..... శోణనేత్రములు
బభ్రుకేశంబులు భయదాననంబు
సరి మేష వృశ్చిక సర్పరోమములు
బెరయ నురస్థలిఁబెనుమంట లెసగ
నత్యుగ్రపాశంబు లరుదారఁబట్టి
మృత్యువు తోడరా మెఱసి యంతకుఁడు
నరుదెంచె లేడిపై ననిలుండు వచ్చెఁ.
జరణత్రయంబు మస్తత్రితయంబు
నురుణజటాలోహితాక్షయుగ్మంబు
నురుతరజిహ్వ లేడొప్పార ఘోర
తర మహాధూమకేతనము రంజిల్ల
మఱి గౌరవర్ణతోమరహస్తుఁడగుచు
స్వాహామహాదేవి సకియ మేధయును
దేహప్రభామహాదీప్తులై వెలుఁగఁ
దన పార్శ్వముల నొప్పదహనుఁ డా వేళ
ఘనతరసంతోషకలితుఁడై మేష
వాహనుండై వచ్చె వరుణుండు సింధు.
వాహినీచయపరివారుఁడై మకరి
పై నొక్కియేతెంచెఁ బరగ నైరృతియు
నా నరవాహనంబమర వేంచేసె.
ఘనతురంగంబుపై గ్రక్కున నెక్కి
ధనదుండు గుహ్యకతతి గొల్వవచ్చె.
నమర నాఖువు నెక్కి యా గజాననుఁడు
సముదితోల్లాసుఁడై చనుదెంచె దేవ!
సేనాధిపతి మహాశిఖివాహనంబు
పైనఁగూర్చుండుక పర్వెత్తి వచ్చె.
సప్తఘోటకయుత స్యందనంబెక్కి
తప్తహాటకకాంతి దనర భాస్కరుఁడు
పఱతెంచె నశ్వినీప్రభృతి నక్షత్ర
పరివారుఁడై వచ్చెఁ బంకజాహితుఁడు
సహితకావ్యసురేజ్యశను లాదియైన
గ్రహతారకామరుద్గణవాలఖిల్య
గరుడ విద్యాధర గంధర్వ యక్ష
నర కిన్నరాసుర నాగ కింపురుష
చారణాప్సరసలు సాధ్యసిద్ధాదు
లారయ సద్విమానారూఢులగుచుఁ

బరివారయుక్తులై పఱతెంచి రమిత
హరుషులై తుంబురుం డా నారదుండు
కౌండిన్యముద్గలకపిల వాల్మీకి
మాండవ్య జాబాలి మైత్రేయ జహ్ను
పుండరీ కాగస్త్య పులహ మతంగ
శాండిల్య గౌతమ చ్యవన మార్కండ
వరవిభాండక భరద్వాజ సునాభ
పరమ ఋశ్యశృంగ భద్ర మరీచి
గాలవ కణ్వ మార్కండేయ కాల
గాల పరాశర గర్గ దూర్వాస
గౌతమ బక దాల్భ్య కౌశి కోదంక
సూత శౌనక భృగుసుత జమదగ్ని
వరతంతు కశ్యప వామదే వాత్రి
హరితస వటు వసిష్ఠాంగిర సాది
మునులు భార్యలతోడ ముగ్ధసాగమముఁ
గనుఁగొనఁగా వచ్చి కడ నుండిరంత.
నంగ కుంతల కరూ శాంధ్ర సౌవీర
వంగ కర్ణాటక వత్స సౌరాష్ట్ర
మరహాట కేకయ మగధ నేపాళ
కురు పాండ్య బర్బర కోసల ద్రవిడ
మాళవ బంగాళ మత్స్య పాంచాల
చోళ యుగంధర శూరసేనాఖ్య
కొంకణ కేరళ కుకురు కళింగ
టెంకణ సాల్వ విదేహ శైలూష
కాశ బాహ్లిక మద్ర గాంధార నిషధ
దాశార్ణ పౌండ్ర విదర్భ సుదేష్ణ
కరహాట కాంభోజ కాశ్మీర యవన
వరసింధు ఘోట కావంతి పుళింద
కురు జాంగల వరాట ఘూర్జర హూణ
వరకిరాత త్రిగర్తవరు లాదిగాఁగ
నలర సమస్తదేశావనీశ్వరులు
బలములతోఁగూడి పఱతెంచి రపుడు.
నంత నా శేషుండు నాత్మలోకమున
సంతోషమున సభాసదులెల్ల వినఁగఁ
గొలువుకూటంబునఁగూర్చుండి వార్తి
కులు తేటపడఁదెల్పఁగూఁతువృత్తంబు
విని విచారస్థుఁడై విషధరేంద్రుండు
తన సభికులఁజూచి తడయ కిట్లనియెఁ.
గనుఁగొంటిరే! దైవగతివిచిత్రంబు
ఘనుఁడు మాయాబలగణవిశారదుఁడు
హరవనజాసనాద్యమరసంఘముల
కరయ నవధ్యుండు నఖిలలోకముల
నతిభయంకరమూర్తియగు నింద్రజయుఁడు
మృతిఁబొందె నేఁడు సౌమిత్రి శౌర్యమునఁ
దన బిడ్డ కీపాటు తగునె తానుండ?
మనసు తాళదు మోహమమత బాధింప
నల్లనఁబాతాళ మటు వెళ్లిపోయి
మళ్లి నే లేపెద మణిమహత్త్వమున
నా మేఘనాదుని ననుచు రోషమునఁ
గామరూపంబులు కడు నొప్పఁదాల్చి
ధృతరాష్ట్ర వాసుకి దినకరోదగ్ర
శతజిహ్వ విహ్వల శతమూర్ధ కాల
కాళి తక్షక నాగ కర్కోట కోగ్ర
పాలక ముఖమణిప్రకరంబుతోడఁ
జండతరోద్దండసర్పసైన్యములు
మెండొడ్డి తనచుట్టు మితి లేక నడవ

వలనొప్పఁ బాతాళవల్మీకబిలము
తలకొని యా మహాద్వారంబు వెడలి
భువి క్రిందుమీఁదుగాఁబొరలెనో యనఁగ
నవిరళగతిఁ బేర్చి యహికులాధిపులు
నేల యీనినభంగి నిబిడమై తోఁచె.
భూలోకమంతయు భోగిసంతాన
మయముగా రామాభిమార్గులై చనుచు
రయమార నమ్మహా రణభూమిఁజొచ్చి
దుహితఁజేరఁగఁ బోయి దుస్సహంబైన
సహగమనాతురసచ్చిత్తయగుచు
నొనర శ్రీరామనామోచ్చారణంబు
మనసులోపలఁజేయుమగువ నీక్షించి
యూఅడింపక ఫణాయుతమహోద్ధూత
ఘోరతరోచ్ఛ్వాసఘూర్ణితుండగుచు
భూరివిషానలంబునకుఁదోడనఁగ
మాఱైన క్రోధాగ్ని మఱి ప్రకోపించి
సృష్టిసంహారంబు చేయునో యనఁగ
స్పష్టంబుగా సురప్లవగపుంగవులు
శంకింప నా నిశాచరుతోడఁగూడ
లంకేంద్రునికి మహోల్లాసంబు గాఁగ
భీకరస్వరమున బిడ్డకిట్లనియె.
నో కన్య! నీ విప్పు డుగ్రాగ్ని శిఖలఁ
బనిఁబూని చొర నేల పతివిమోహమున
వినుము నేఁదెచ్చిన విశ్రుతస్ఫురణ
మణి విశేషంబున మగువ! నీ ప్రియుని
క్షణములో లేపెద శత్రుసంచయము
హరిహరకమలజాద్యమరసంఘములు
వరుసతోఁ దాఁకిన వారిలా వోర్తు
నేను గల్గఁగ నేల నిప్పాటు నీకు?
నా నవ్వి యతనికి నాతి యిట్లనియె.
సామాన్యుఁడవె సర్పసచరాధినాథ!
భూమిభారకుఁడవు భుజగలోకాధి
పతివి నారాయణపర్యంకమైన
యతులితాంగుఁడ వనంతాదిశేషుఁడవు
తాత! నీ విట్లాడఁదగునె? నీ వింక
నీ తమోగుణరహితుఁడవై యాత్మ
బ్రాఁతిచే నీ వొకబాగుగా మదిని
జింతించి చూడుమా శేషుఁడెవ్వాడు?
ఆ లక్ష్మణుండెవ్వఁడతనికి నీకుఁ
గాలత్రయంబునఁగలదె భేదంబు?
వినుము, నీ విక్ష్వాకువిమలవంశమున
జననాథు దశరథేశ్వరుని గర్భమున
సృష్టిపై నవతారశీలుండవగుచు
శిష్టరక్షకుఁడైన శ్రీరాముతోడ
జనియించి లోకప్రశస్తంబు గాను
అనుజుండవై దండకారణ్యమునను
జనుదెంచి పదునాల్గు సంవత్సరములు
జనవల్లభునిసేవ సద్భక్తితోడ
ననుదినంబును జేసి యాహారనిద్ర
లనక యింద్రియముల నణఁచి యత్యంత
తాపసవృత్తితోఁ దప మాచరించి
యా పన్నులైనట్టి యమరవర్గములఁ
గాపాడి యఖిలలోకంబుల బాధఁ
బాపెడుకొఱకుఁగా బహుళయత్నముల
శేష! నీ వా యింద్రజిత్తు యుద్ధమున
రోషాధికుండవై రూపుమాపుటయుఁ

దిరిగి లేపుటకు నీ తెల్వేల తప్పె?
సురతాపసులకుఁగా శుభమాచరించు.
ఋషి మహాధ్వరకార్యరూపివై మెలఁగు.
విషమహానిధి! చూడు విజ్ఞానవీథిఁ
బదర నీ కీలాగు పాఁడియే తండ్రి?
వదలు మీ వని యన వ్యాళాధిపతియు
వెలఁది మాటలు రెండువేలనేత్రములఁ
దెలియంగ విని సముదితచిత్తుఁడగుచు
ఫణసహస్రంబును బల్మారు సూచి
ప్రణుతి సేయుచు మెచ్చి పదునూఱునోళ్లఁ
గొనియాడి యంతటఁ గుండలీశుండు
ఘనముగా.....జ్ఞానాంగదృష్టిఁ
గనుఁగొని మాఱాడఁగా లేక తాను
మనమునఁదెలివంది మఱిచూచుచుండె.
నంత రాముఁడు శేషుఁడా దశాననుఁడు
నింతిసాగమముకై యింధనంబులకుఁ
బొమ్మని సెలవీయ భుజగవానరులు
నమ్మహారాక్షసు లతిసత్వరమునఁ
జనుదెంచి వట, బిల్వ, జంబు, జంబీర,
పనస, దేవద్వార, బదరి, శమ్యాక,
మందార, చందన, మాకంద, లోధ్ర,
కుంద, కేతకి, శమీ, కురవకాశోక
నారికేళ , కపిత్థ, నాగ, పున్నాగ,
పారిజాతాగురు ప్లక్ష పాలాశ
కార్జు నామలక చూతాశ్వత్థ నింబ
ఖర్జు కౌదుంబర క్రముక దాడింబ
తాల తక్కోల తమాల హింతాల
సాల సీతాఫల సహకార వేణు
నారదాద్యఖిల నానాజాతి గంధ
భూరుహంబుల శుష్కభూరికాష్ఠములు
ముందు నే నీ వని మోపు లాదిగను
అందఱుఁగొనివచ్చి రచలమో యనఁగ
వేదికపొడవంత వెళపుగాఁబేర్చి
రా దేవతలు వేసి రమరవృక్షములు
దివ్యశుష్కంబులు దివినుండి పడఁగ
భవ్యచారిత్ర యా భామకై చాల
నంత రాక్షసముఖ్య లహికులాధిపులు
నంతకాకారు లైదాఱువే లింద్ర
జిత్తు దేహంబెత్తి చితిమీఁద వ్రేయ
నత్తఱి సతి చితికయి చుట్టుఁదిరిగి
శ్రీరామ! శ్రీరామ! శ్రీరామ యనుచు
నా రామచంద్రుని నాత్మలోఁదలఁచి
యా మహామహుఁజూచి యతిభక్తి మ్రొక్కి
కామినీమణి పల్కెఁగరబద్ధయగుచుఁ.
బరిపూర్ణ సత్కృపాపాంగుండ వగుచు
ధరణీశ! నా కాజ్ఞ దయచేయు మింక
భూపాల! నా మనోబుద్ధి పూర్వకముగ
నీ పాదములకు నీ నిఖిల ఖేచరులు
భూచరాదులు సాక్షిభూతులై వినఁగ
దాచక భావంబు తథ్యంబుగాను
వెల్లనాడెద నేను విన్నపంబొకటి
కల్ల గాదిది విను కాకుత్స్థతిలక!
అరయ నీ పంచభూతాత్మకంబైన
పరమదుర్లభ కళేబరపాత మగుట
నా పంచభూతంబులం దైక్యమగుచు
భూపాల! సరిగదా భూతపంచకము

నైనను ఇతరంబులందుఁగాకుండ
మీనాంకనిభ! నీవు మెలఁగ భూస్థలిని
భూమి భూతంబును బొలుపార నీవు
నేమంబుతోడుత నిరతంబు సేయ
స్నానపానాదుల సలిలంబులోనఁ
బానీయభూతంబు పరగ నీ తేజ
మందు తేజోభూత మంగసంగంబు
మందంబుగాఁజేయు మారుతంబందు
వాయుభూతంబును వసుధాతలేశ!
పాయ కే వేళ నీవైయున్న యట్టి
గగనమధ్యమున నాకాశభూతంబు
మిగులంగఁగలసి లో మెలఁగుచు నుండ
ఘనముగా మోక్షాధికారులఁజేసి
మనుజేశ! నీలోన మముఁగల్పుకొనుము
అరవిందభవవాసవాదుల కైనఁ
బరమదుర్లభ ముక్తిపదము గోరెదము
అనువుగా నుండినయవని తచ్ఛేష
మునకుఁగా నిహలోకమునను జన్మములు
గలుగఁజేసితివేని ఘనుఁడ నీ కృపను
దొలఁగింప వశమె నా దుష్కృతంబెంత?
ననుభవింపకతీరదైన నే మాయె?
జననాథ! నా జన్మజన్మాంతరముల
విలయకాలానల విగ్రహంబైన
బలపరాక్రమ బాహు బలశౌర్యశాలి
మహి నింద్రజిత్తుఁడే మగఁడు గావలయు
బహుబలాఢ్యుండైన పంక్తికంధరుఁడు
మామ గావలె నాకు మయపుత్త్రియైన
భామ మందోదరి ఫణికులాధిపుఁడు
ఆదిశేషుఁడు తండ్రి యతులవిక్రముఁడు
వేద వేదాంగాస్త్రవిదుఁడు సౌమిత్రి
వాసవాంతకునికి వైరి గావలయు
భాసురంబుగ రామభద్రునిమీఁది
భక్తి చిత్తంబున బాగుగా నుండి
ముక్తదేహంబాత్మమోహంబుఁబాసి
ధరణీశ! నీ సన్నిధానంబు గల్గి
పరమోత్సవంబులఁబాఱఁదోలుచును
మరువ కంతమున నీ మహితనామములఁ
బరతరస్మరణచే బ్రహ్మైక్యమందఁ
గాఁజేయవే తండ్రి! కరుణతో ననుచు
రాజేంద్రుఁడైన యా రఘురాముచేత
ధృతసదనుజ్ఞయై దేవి సౌమిత్రి
కతిభక్తి మ్రొక్కి నా కానతి మ్మనుచుఁ
బరమపావన సీతపదపద్మములకుఁ
గరము లెత్తుచు నమస్కారంబు సేసి
భూనాథుకుడిదిక్కు పొలుపారుచున్న
మానితుండగు పిన్నమామ కిట్లనియె.
దశముఖానుజ! మీకు దండ మిమ్మహిని
దశరథాత్మజ!రామ! దయ చాలఁగల్గి
స్థిరముగాఁబట్టాభిషిక్తుండ వగుచు
సరస లంకాపుర సామ్రాజ్యమిఁకను
నిర్విచారంబుగా నీ వేలి యెప్పు
దుర్వీశుపై భక్తి యుడుగకు మనుచు
నతని మన్నించుచు నంత సుగ్రీవు
నతులిత నల మరుదాత్మజ నీల
హరి గజ జాంబవ దంగదాదులను
బరమాదరంబునఁబాఱంగఁజూచి

మీకు మ్రొక్కెద నింక మీరలందఱును
నా కానతీయరే నా యన్నలార!
రాము కార్యమునకై రణదక్షుఁడైన
యా మేఘనాదుని యస్త్రసంతతుల
గాసిల్లి తిరిగెడు కష్టంబులెల్లఁ
బాసి రాఘవకృపాపాత్రులై మీరు
వాసిగా నిఁకమీఁద వర్ధిలుఁడంచు
వేసారకందఱ వేర్వేఱ నడిగి
యంతటఁదండ్రైన యాది శేషునికి
నింతి దండము వెట్ట నిరువేయికనుల
శోకోదకంబులు సుదతిపై రాల
నా కుమార్తెను చూచి యతఁడు దుఃఖింప
నిలు నిలు మీ భ్రాంతి నీ కేల పుట్టె?
పలుమారు వగతురే పాఁడిగా దనుచు
వనజాక్షి! తక్షకవాసుకి ప్రముఖు
లనుపినతండ్రుల నతివేడ్క నడిగి
అత్తమామలకును నతివ యిట్లనియె
విత్తాధిపానుజ! వినవయ్య నీవు
సామాన్యుఁడవు గావు సారాంశమలర
నేమంబు లేర్పడ నిగమఖండములు
బాగుగాఁ జేసితి బ్రహ్మవంశాగ్ర
సాగరోదయుఁడవు శక్రాదిదివిజ
కాలరూపివి లోకకంటకుఁడనఁగఁ
బౌలస్త్యకులనాథ! ప్రఖ్యాతముగను
వెలసినవాఁడవు విభవాస్పదైక
లలిత లంకారాజ్యలక్ష్మిఁ గైకొనుచు
నిఁకమీఁద రావణ! యెన్నిభంగులను
సకలేశుచే ముక్తి సమరరంగమునఁ
గలుగు నవశ్యంబు గర్వాంధకార
జలరాశిలోపలఁజలముచే మునిఁగి
మత్తుండవై పోక మహితాత్మురాముఁ
జిత్తమం దిఁకనైనఁ జింతించి చూడు
నా మీఁద దయయుంచి నా కానతిమ్ము
ఓ మామ! యన నతండుత్కంఠ శోక
చిత్తుఁడై కౌఁగిటఁజేర్చి కోడలిని
ఒత్తిలి యేడ్చుచు నొక కొంతసేపు
మానె మందోదరి మగువ కిట్లనియె.
మానిని! నీ భాగ్యమహిమ కే మందు?
హరపితామహనిర్జరాధీశులకును
పరమగోచరుఁడైన పరమాత్ముఁడితఁడు
నీకుఁగాఁ జనుదెంచి నిఖిలదేవతలు
లోకత్రయంబు నాలోకించ నిలిచి
సాంగంబుగాఁజేయ సార్థకంబాయె.
నంగన! సాగమనాంగకార్యములు
పరమధన్యవు నీవు పౌలస్త్యుకులము
కురగసత్కులమున కుర్విపైఁజాలఁ
గీర్తి దెచ్చితివమ్మ! కేవలంబుగను
భర్తకు ముక్తిసోపానమార్గంబు
కలిగె రాముని పాదకమలయుగ్మంబు
నెలఁత!నీ మనమున నిలిపి యంత్యమునఁ
దెలివి దప్పక రామదివ్యనామములు
పలుకుచు నీవందు పరలోకమనిన
నా మహోదరముఖ్యులైన రాక్షసులఁ
బ్రేమతోఁబ్రార్థించి పిదప సన్మునుల
కతిభక్తి వందనం బాచరించుచును
నుతిచేసి వారిపత్నులకెల్ల మ్రొక్కి

సకలమహీపాలసముదయంబులకు
ముకుళితహస్తయై మొగి సెల్వువడసి
యతివ దేవతలదిక్కభిముఖ యగుచు
శతకోటిసూర్యభాస్వత్తేజ మలర
నతులితవృషభరాజారూఢుఁడగుచుఁ
బ్రతికాంతులొరయంగఁబార్వతీసహితుఁ
డై మహాప్రమథవర్గావృతుండైన
శ్రీ మహాదేవు నాశ్రితపారిజాతు
నకు మ్రొక్కి తనపాణి నలినయుగ్మంబు
ముకుళించి నుతివాక్యములు గాఁగఁబలికె.
జయ నిర్జితానంగ! జయ పాపభంగ!
జయ చితాభస్మాంగ! జయ కృపాపాంగ!
జయ శైలజాధీశ! జగదాదిపురుష!
జయ చంద్రికావర్ణ! జయ జగత్పూర్ణ!
జయ హేమనగచాప! జయ దివ్యరూప!
జయ సోమశేఖర! జయ మహోదార!
జయ భక్తమందార! జయ నిర్వికార!
జయ రవీంద్వనలాక్ష! జయ లోకరక్ష!
జయ భవార్ణవమోక్ష! జయ దుష్టశిక్ష!
జయ వేదమయవేష! జయ చిదావేశ!
జయ భుజంగమభూష! జయ దూరదోష!
జయ విష్ణునుతవేష! జయ దీనపోష!
జయ ధరాస్యందన! జయ పంచవదన!
జయ నందివాహన! జయ శక్తిభవన!
జయ జాహ్నవీధర! జయ తత్త్వసార!
జయ కాలశోషణ! జయ చర్మవసన!
జయ పురత్రయభేద్య! జయ వేదవేద్య!
జయ విధాత్రార్జిత! జయ సర్వవినుత!
యనుచు నీ విధమున నభవుఁబ్రార్థించి
తనువున శారదాధాత్రంఘ్రులకును
బలుమాఱు మ్రొక్కుచుఁబౌలోమితొడను
విలసిల్ల దేవతావితతిమధ్యమునఁ
బొలుపారుచున్నట్టి పురుహూతు నరసి
చెలియ దండము పెట్టి చేతులు మొగిచి
యా దిశాపతులకు ననిమిషాదులకు
నాదిత్యముఖ్య గ్రహాదులకెల్ల
వాసవ యక్ష విద్యాధరాదులకు
నా శారదైకదంతాప్సరలకును
బన్నగాదులకును బక్షీంద్రులకును
గిన్నరాదులకు సత్కింపురుషులకు
హారిగంధర్వుల కా గుహ్యకులకుఁ
జారణవసుసిద్ధసాధ్యాదులకును
నరుల కంబుధులకు నదనదీతతికి
వరమరుద్గణమహావాలఖిల్యులకుఁ
బావనాకృతులైన పంచభూతముల
కా వనస్పతులకు నచలౌఘములకుఁ
బుణ్యతీర్థములకుఁబుష్కరంబులకుఁ
బుణ్యాంగనామణి భూసురాదులకు
వరుసతోడుత మ్రొక్కి ప్రార్థించి.....
తిరముగా ముమ్మాఱు దిరిగి తేరెక్కు
చెలువంద గ్రక్కునఁజితిమీఁది కెక్కెఁ.
దలకొని రామునిఁదలఁచి ధైర్యమునఁ
బటుతర రిపుజాల భర్మకోటీర
ఘటిత నానారత్న గణమహాసమర
రంగశస్త్రాస్త్ర ధారావినిర్భంగ
రంగవల్లీకృతరమణీయభర్తృ

మంగళకరమైన మస్తకంబూని
అంగసంగంబుగా నాలింగనంబు
కాంతునిఁజేసి యా కాష్ఠతల్పమున
నింతి తాఁబవళింప నింధనా లసురు
లాపైనఁబేర్చుచు నాజ్యకుంభములు
నోపినన్నియుఁబోసి యుచితమంత్రాగ్నిఁ
దగిలింప దరికొని తఱచుకాష్ఠములు
పొగ లెగయుచును బ్రస్ఫురితస్ఫులింగ
ముగ భగభగ మండ భూర్యగ్నిశిఖలు
గగనంబు భేదింప ఘనఘోషమహిషి
మతితోడ రామనామంబు లా కంఠ
గతజీవమౌ దాఁక గర్జించుచుండఁ
దడయక శిరమద్భుత స్ఫోటమగుచు
వెడలి ప్రాణంబులు వేగ పైకెగసె.
నా మహాతేజంబు నా రామవిభుఁడు
రాముని తమ్ముఁడు రావణానుజుఁడు
రావణాసురుఁడు తద్రమణి రాజాస్య
దేవి మందోదరి దినకరాత్మజుఁడు
హనుమంతుఁడును దక్క నన్యులెవ్వరును
గనలేకపోయిరి కనువిచ్చి చూడ
నంత రాక్షసులు చింతాక్రాంతు లగుచు
సంతోషమున శైలచరులార్వ మింట
సురదుందుభులు మ్రోసె సురపుష్పవృష్టి
యరుదుగా ధరణిపై నందంద కురిసె.
నప్పుడా దేవత లతివకై దిశల
నొప్పారు వెలుఁగుల వ్యోమమార్గమునఁ
దప్తహాటక కాంతిధగధగద్ధగిత
సప్తార్చినిభ విభాసలలితరత్న
మణిగణోజ్జ్వలమహామండితవలయ
ఘణఘణధ్వనిహేమఘంటికాయుక్త
(?)దివ్యవిమానంబునందు దంపతుల
దివ్యాభిషేకంబు తెఱఁగొప్పఁజేసి
దివ్యభూషణములు దివ్యాంబరములు
దివ్యలేపనములు దివ్యమాల్యములు
కమనీయముగ నలంకారంబు చేసి
యమరంగ నెక్కించి యా విమానమున
గంధపుష్పాక్షత కర్పూరదీప
బంధూకసురతరుప్రముఖ పుష్పములఁ
బూజించి యా దివ్యపుష్పకంబెక్కి
తేజంబు నభమునఁదేజరిల్లగను
జుంగులు బిగఁబట్టి సొగసుగా మోసి
రంగంబు లుప్పొంగ నయ్యష్టవసువు
లమరు లందఱు సేవ లమరంగఁజేయ
బ్రమథులతోఁగూడఁబరమేశ్వరుండు
దీవించి వీభూతితిలకంబు పెట్టి
ఆ వారిజాసనుండఖిలసంయములు
నాశీర్వదించి మంత్రాక్షతల్ వేయ
నా శచీవిభుఁడు వీరాంచితస్వర్గ
మునకుఁగా నవరత్నములఁజేతులార
నెనయంగ నభిషేక మింపారఁజేయ
ముదమొప్ప వరుణుండు ముత్యాలగొడుగు
వదలక పట్టెఁ బావకుఁడెత్తె దీప
మడపంబు ధరియించె నా రాజరాజు
విడువక పావడల్ వీచె మారుతము
ఇరువంకలను నైరృతీశులు సురటు
లరుదారఁబట్ట రంభాదికాప్సరలు

నెడనెడ నృత్యంబు లింపారఁజేయ
నుడుగక గంధర్వు లుచితగానములు
పాటి తప్పక పాడఁబరగఁగిన్నరులు
మీటిరి వీణెలు మేల మేలనుచు
రామకీర్తనలు నారదుఁడు తుంబురుఁడు
నేమరకను యక్షులెల్లను బొగడ
వారిజాహితుఁడును వనజబాంధవుఁడు
బారులేర్పడ బరాబరిచేయుచుండఁ
బరువడిఁబలుమారు బహుపరాకనగ
.....
విద్యాధరులు నంత విద్యావిలాస
మాద్యంతమును జూప నహివైనతేయ
చారణ గుహ్యక సిద్ధ కింపురుష
లారయ సిద్ధాదులందఱు మంచి
యరిగలు పడగలు నాలవట్టములు
నరయ ఘంటలు శంఖ లాచామరములు
మాణిక్యరుచిరోరుమహిమ నా వేత్ర
పాణులై ముందఱఁబరువెత్తుచుండ
నా లోన శ్రీలక్ష్మిహారము ల్వేసెఁ.
బౌలోమి సొంపుగాఁబసుపు తాఁబూసె.
వాణి కుంకుమబొట్టు వలనొప్పఁబెట్టె
రాణింపఁ బాపట రతిదేవి తీర్చెఁ
గొండలదొరచూలు కురులు దువ్వంగ
దండిగా జడవేసె ధారుణీదేవి.
యా వనస్పతిరాణి యఖిలపుష్పముల
సేవసేయఁగఁజొచ్చెఁజెలువంబు మిగులఁ.
గమనీయ నేత్రయుగ్మమునఁగాటుకయు
నమరంగ స్వాహామహాదేవి పెట్టె.
మేధామహాదేవి మెడనిండఁబూసె.
నా ధర్మచారిణి కఖిలగంధములు
రంగైన బంగరు రత్నకుంభముల
మంగళోదకములు మరి చాలఁదెచ్చి
యంగనపాదంబు లత్యాదరమున
గంగ గోదావరి కాళింది సరయు
భవనాశియును దుంగభద్ర పెన్నయును
బ్రవిమలకావేరి వరకృష్ణవేణి
నర్మద మొదలైన నదులెల్లఁగడగ
ఘర్మహారంబుగా గంధర్వసతులు
పసిఁడిగాజులు మ్రోయ బాలిండ్లు గదల
నసదుమధ్యంబసియాడంగ శీత
మంజులానిలములు మైనిండ సోఁక
వింజామరంబులు విసరుచు రాఁగ
నాగ కన్యామణుల్ నలుగులుపెట్టి
రాగంబు లా కిన్నరస్త్రీలు చేయఁ.
గమ్మఁగా వాసించు కపురంపువిడెము
లొమ్ముగా గుహ్యక యువతులందీయ
సలలితతాంబూలసారపాత్రాంబు(?)
పలుమారు నా యక్షభామలు చేయ
నిలువుటద్దమ్ములు నిగనిగ మనఁగఁ
బొలుపారఁజారణుల్ ముదమొప్పఁజూప
మఱియుఁగింపురుషులమగువలందఱును
అరుదారఁగాఁగొల్వ నా సిద్ధసాధ్య
వనితాజనంబు కావలసినపనులు
ననువందఁగాఁజేయ నా మహామునుల
సుదతు లహల్యయు సుచరిత్రయైన
యదితి లోపాముద్ర యా యరుంధతియు

మదవతి యనసూయ మగువ రేణుకయు
మొదలుగాఁగలయన్యమునికదంబముల
యువతులారతులెత్తు నుత్సాహ మలర
దివిజులివ్విధమున దేవి కింపైన
వివిధోపచారసద్విధులాచరింప
నవిరళపంచవాద్యములు మ్రోయుచును
సరసవైభవముల సతిపతుల్ వేడ్కఁ
బరమసామ్రాజ్యైక పదమందిరపుడు.
నంత ఖేచరభూచరాదులత్యంత
సంతోషచిత్తులై స్వస్థానములకు
నేమి పుణ్యము చేసె నీ దైత్యవనిత
రాముండు దా వచ్చి రమణప్రయుక్త
గమనకార్యంబు సాంగముగ సాగింపఁ
గమల యంబిక వాణి ఖగరాజురాణి
యందరా నుత్కృష్టమైనట్టిపదవి
నందెఁబొమ్మనుచును అన్యోన్యులిట్లు
వాదించి చెలఁగిరి వాసుకి తక్ష
కాదులతోఁగూడి యాదిశేషుండు
.....
పాతాళమున కేఁగెఁబంక్తికంధరుఁడు
ముదిత మందోదరి మొగము వీక్షించి
కొదలేక మన పెద్దకొడుకుఁగోడలిని
ఘనముగా నేఁడంపకములు చేసితిమి
యనుచుఁగన్నీరూర నతిఖేదపడుచు
.....నిర్గతమలినంబు
భంగి భాస్కరరశ్మిభంగాంధమయము
చందంబు వెటలీ సంధానమునకు(?)
నందనిమృగపక్షులందంబుగాను
రామసన్నిధిఁబాసి రమణితోఁగూడి
యా మహానక్తంచరావృతుండగుచుఁ
జెచ్చెరఁ గడుఁగ్రూరచిత్తుఁడై లంకఁ
జొచ్చి గర్వముఁదక్కి సొలయుచునుండి
యంత నా దశకంఠు.....
.....
541-13
సుతుచావు వరమయసుత విచారించి
ధృతిదూలి యంతలోఁదెలిసి వేగమున
హా పుత్ర! హాపుత్త్ర! హా పుత్త్ర! యనుచు
వాపోవుచును నాత్మ వదలి కన్నీరు
వరదలై పరగంగ వగచుచుఁబలికెఁ.
బురపురఁబొక్కి యప్పొలఁతి గద్గదిక
నా పుత్త్రరత్నంబ నా కూర్మిపట్టి
నా పాలిభాగ్యంబ ననుడించి యెట్టు
లా రాముతమ్ము శరాగ్నిచేఁబడితి?
ఏ రీతిఁబ్రాణంబు లేను బట్టుదును?
ఈ దుఃఖసాగర మే తెప్పఁగడతు?
ఈ దుఃఖదావాగ్ని యే నెట నార్తు?
నీ ముద్దుతనయులు నీ సతీమణులు
వేమాఱు నేడ్వ నా వెతలెట్లు చూతుఁ?
బట్టి నా ప్రాణముల్ పట్టంగఁజాలఁ
గట్టిఁడి యాయువు గ్రాఁగ దేమందు?
నీవంటి తనయుండు నెఱి లావు దూలి
చావఁగాఁజూచి తీ జన్మ మేమిటికి?
నని యని పలుమాఱు నడల నా దైత్య
వనితలు వారింప వగలు రెట్టింప
నుండె మందోదరి యొగి వేఁడి యూర్పు

లొండొండ నిగుడంగ నూనినవగల
నప్పు డా వృత్తాంత మంతఃపురమున
చెప్పుట విని యాదిశేషుని పుత్త్రి
యైన సులోచనాహ్వయకన్య యపుడు
మనమున వెఱఁగంది మఱి భీతిఁజెంది
పతిచావు విని గుండె పగిలి యుస్సురని
యతిమూర్ఛచే భూమియందును వ్రాలి
ప్రియసఖుల్ తెలుపంగఁబెద్దప్రొద్దునకుఁ
బైకొన్నతనమూర్ఛఁబాసి చిత్తమునఁ
దెలిసియు వగలచే ధృతి దూరడించి
లలి నెలుంగెత్తి ప్రలాపింపఁదొడఁగె
హా ప్రాణనాయక! హా ప్రాణనాథ!
నీ ప్రాణములు తీసెనే నేఁడు నరుఁడు
నీ వాహవమునకు నిజముగాఁగదలి
పోవునప్పుడు నాకుఁబొలుపార నొక్క
మాట సెప్పిన నీకు మరణంబు గలదె?
చేటుకే మీ మామ చెప్పిన బుద్ధి
నీకుఁ దోఁచక పోయెనే నేఁడు నాథ!
నీకు దోఁచిన నాజి నిటు మృతుఁడౌదె?
చేకొని నినుఁబెండ్లిసేసెడునాఁడు
యీ కాంతతోఁజెప్పి యేఁగుమెందైన
దిక్కులు సాధింపఁ దివిరెదవేని
నెక్కొన్న జయలక్ష్మి నీకు సిద్ధించుఁ
జెప్పకపోయినఁజేటొందు ననుచుఁ
జెప్పి యప్పుడు తన శిరసు మాణిక్య
మిచ్చినఁ గైకొని యెలమి నా చేతి
కిచ్చిన బుద్ధి నీ కేల లేదాయె?
నా జనకుఁడు నీకు నమ్మించె నన్నుఁ
దేజమౌ మంత్రోపదేశంబు సేసి
యెందైన నీ పతి యెసఁగ జయేచ్ఛ
పొందుగాఁజేకొనఁబోయెడువేళఁ
బరగ నీ మంత్రంబు పఠియించి మణియు
నిరవందఁగా నివాళించి వీడ్కొల్పఁ
జననేని త్రైలోక్యజయము సిద్ధించు
నని యానతిచ్చిన యట్టి వాక్యంబు
వనర నీ మది నుంచవైతివే నాథ!
అనఘ! యేమాయె నా యనుఁగుఁబ్రాణములు
నినుఁబాసియుండవు నీ వెంట వచ్చు
ననయంబు విశ్వస్తనై యుండఁజాల
నిదియ నిశ్చయమని యెంచి యా లేమ
తదనంతరంబున ధైర్యంబు నిలిపి
తన మామయైనట్టి దశకంఠుఁజేరి
మనమున శోకంబు మల్లడిగొనఁగ
లాలితంబగు పుష్పలత లేకమైన
గాలిచే నల్లాడుకైవడి దోఁపఁ
దూలుచు మితిలేని దుఃఖవారాశి
వ్రాలుచుఁగడు దీనవదనయై పలికె
సతులకుఁబతివెంటఁజనుట ధర్మంబు
(?)యవతరించుక సేయుటది యధర్మంబు
అనుచితంబింక నే నవనిపై నుండ
దనుజేశ! నా పతితనువు దెప్పించు
మన దశకంఠుఁడా మానినిఁజూచి
కనుఁగవ బాష్పాంబుకణములు దొరుగఁ
దనయుని నెయ్యంబు తనమదినుంచి
గుణవంతురాలైన కోడలిమోముఁ
జూచి యెంతయు నాత్మ శోకించి మఱియు

నే చందమునను దెప్పింతు నీ పతిని
బలసియుండెడు కపిబలమధ్యమునను
లలితమౌ తన మేని లావెల్లఁ దూలి
పడియున్నవాని నెబ్బంగిఁదెప్పింతుఁ
బడఁతి! నా చేత నీ పని తీర దన్న
ననిమిషాధిపవైరి కతివ యిట్లనియె
దనుజేశ! చేతగాదంటిరి మీరు
సహవాసమునఁ బోని సహగమనంబు
విహితమే సత్కులవెలఁదుల కెందు?
నింక నా ప్రాణంబు లే నిల్పఁజాలఁ
గొంకక సతి పతిఁగూడంగవలయు
నిచ్చట నేనుండ నిఁకమీఁద ననిన
నచ్చారులోచన కతఁడిట్టులనియె.
నే నేమిచెప్పుదు నీ కిటమీఁద?
మానిని! యింక నీ మనసు పొమ్మనినఁ
గరమర్థి మ్రొక్కి వేగమె మందిరమున
కరిగి కాంచనరత్నఖచితమై యొప్పు
నరదంబుపై నెక్కి యాకాశవీథి
నరుగుదేరఁగను నా నాతి మైకాంతి
భూనభోంతరము నద్భుతముగాఁగప్ప
మానవేశ్వరుఁడును మర్కటోత్తములు
నరుదందిచూడ నా యరదంబుపైన
మెఱుఁగైన తొలకరిమెఱుపుచందమున
వచ్చుచునున్న యా వనితను జూచి
యచ్చెరువంది రామావనీశ్వరుఁడు
ఆ విభీషణుని మార్తాండనందనుని
పావని దెసఁజూచి పలికె రాఘవుఁడు
సుతుఁ డాహవంబున సొరిదిమైఁబడిన
మతి భీతిఁబొంది యా మనుజాశనుండు
పరుసంబు లుడిగి యీ పగిది జానకిని
అరదంబుపై నుంచి యంపెనో లేక
మఱియొక్క గంధర్వమానినీమణియొ
యెఱిఁగింపుఁడా యిదియేమి చోద్యంబొ?
యనుటయు మారుతాత్మజుఁడిట్టులనియె
జనకుని సుతగాదు సరవి గంధర్వ
వెలఁదియుఁగాదు భావించిచూచినను
బెలుకురి యిక్కాంతపెంపు గణింపఁ
బతిరహితంబైన పణఁతి గానోపు
మతిఁదలంపఁగ ననుమానంబు లేదు
అందుకుఁబ్రత్యక్ష మదిగొ యా రథము
ముందఱ ధూమంబు ముసరియున్నదియుఁ
బరికింపుఁడనుచుండఁ బవనవేగమునఁ
బరగ నందఱుఁజోద్యపడి చూచుచుండ
వచ్చి యా రథము నుర్వర డిగ్గి వచ్చి
యచ్చపలాక్షియు నతిదీన యగుచు
నా రామచంద్రునియడుగుల కొఱఁగి
యా రామ ముకుళితహస్తయై నిలిచి
సకలలోకేశ్వర! జననాథచంద్ర!
వికచాబ్జదళనేత్ర! విమలచారిత్ర!
సీతాకళత్ర భాసితదివ్యగాత్ర!
వాతాశనస్తోత్ర! వరభక్తమిత్ర!
పరమయోగీంద్రులు భావంబులోనఁ
దిరముగా నిను నిల్పి తెలివిమైఁజూడఁ
బరమాణురూపుచే భాసిల్లుచున్న
పరమాత్ముఁడవు నీవ పద్మాప్తవంశ!
యని సన్నుతులు సేసి యధికసంతోష

మున నున్నసతిని రాముఁడు గారవించి
యెవ్వతె వెందుండి యిటకు వచ్చితివి?
నివ్వటిల్లఁగఁ జెప్పు నెలఁత నీ విధము
నని యానతిచ్చిన యా రామచంద్రుఁ
గనుఁగొని యా దైత్యకాంత యిట్లనియె
జననాథ! యాదిశేషాహికిఁబుత్త్రి
యైన సులోచనాహ్వయకన్య యంద్రు
నా పతియగు మేఘనాదుఁడన్వాఁడు
చాపవిద్యాప్రౌఢచతురమానసుఁడు
అటువంటివానిఁజంపఁగ నీకుఁదగునె?
ఎటువలె ధరఁబుట్టు నింతటివాఁడు
కావఁబాత్రుఁడతండు కావక యతని
నే విధి ఖండించె నేచి సౌమిత్రి?
భూపాలసుత! నాకుఁబురుషభిక్షంబుఁ
జేపట్టి యొసగుము శ్రీరామచంద్ర!
యనిన రాముఁడు సదయామూర్తిగాన
పనిగొనఁగా వాని బ్రదికింతు ననెడు
తలఁపెల్ల నెఱిఁగి వాతాత్మజుండపుడు
వెలయంగ నా రామవిభునకిట్లనియె
వసుధేశ! యా బ్రహ్మవరము దప్పింపఁ
బొసఁగునే యిదియు మీ బుద్ధిఁజింతింపుఁ
డనవుడు రఘురాముఁ డా తలంపుడిగి
ననుఁజూచి యప్పు డా నాతి యిట్లనియెఁ
గుటిలాత్ములైన యీ కోఁతు లీ తలఁపు
లిట సాఁగనిత్తురే యిక్ష్వాకుతిలక!
నేను నా పతితోడ నేఁగంగవలయు
నా నాథు నిప్పింపు నరనాథచంద్ర!
యనిన సుగ్రీవుఁ డా యతివకిట్లనియె
ఘనమైన పతిభక్తి కలిగిన నీవు
మాటలాడించి ముమ్మాటు నీ పతిని
నీటుగాఁగొనిపొమ్ము నీవు లంకకును
అని పల్కినను విని యా లేమ యపుడు
ఘనుఁడు నా పతి పల్కుఁగాకని పోయి
సమరమధ్యంబున సత్త్వంబు దూలి
సౌమిత్రిశరములఁజచ్చి పడియున్న(?)
(?)నేస్తునిఁగనుఁగొని నెలఁత మూర్ఛిల్లి
భూస్థలిఁబడి కొంతప్రొద్దుకు లేచి
పరిపరివిధములఁబలవించి మోముఁ
బరికించి యిట్లని పల్కె నో నాథ!
యే విధి ధరియింతు నిఁక నన్నుఁబాసి
యే విధంబునఁబ్రాణ మేను బట్టుదును?
ఎటువలె నీఁదుదు నీ దుఃఖవార్థిఁ
గటకటా! యేమందుఁగమలసంభవుని
సకలలోకంబుల జయమునఁబొంది
ప్రకటించి లక్ష్మణుబాణాలఁబడితి
నాతోడఁజెప్పక నాథ! కయ్యమున
నీ తీరునను వచ్చి యిటు గూలఁదగునె?
చెప్ప నే మానవుచే శరంబులను
ఇప్పాటువాటిల్లెనే నేఁడు నాథ!
మా తండ్రి చెప్పిన మతముఁగైకొన్న
నీ తెఱంగున మడియించునే నరుఁడు?
ననిమనంబున వాక్కునందుఁజేఁతలను
దనరంగ నీ యెడఁదప్పనియట్టి
నాతి నే నౌదేని నాథ! కన్విచ్చి
యాతతంబుగ మాటలాడు నాతోడ
నని పల్కుచున్న యా యతివసత్యమునఁ

దన కుడికను విచ్చి దశకంఠసుతుఁడు
తన సతిదెసఁజూచి తనర నిట్లనియె.
మనుజాశనుఁడు సుధామధురవాక్యముల
నేమి మాటంటివి వెలఁది? నాతోను
కామినీమణి! యంత గాననే నేను?
మా తండ్రి సెప్పినమతము గైకొన్న
నీ తెఱంగునఁద్రుంగుదే?యంటి వీవు
చంపినవాఁడెవడు జలజాయతాక్షి!
చంపినవాఁడు మీ జనకుండు గాఁడె?
యతఁడొసంగినమణి యతఁడిచ్చువరము
నితరారు లెదిరిన విజయంబు నిచ్చు
నతఁడిది తప్పింప నరుఁడునై పుట్టి
మతిఁగృపలేక జామాత వధించె.
నని కన్నుమూసిన యమరారిసుతుని
వినుతవాక్యంబులు విని కపులెల్లఁ
గడుఁజోద్యమంది రాఘవున కిట్లనిరి
పడఁతి సత్యవ్రత భావశుద్ధికిని
బరికించిసంతోష భరితులమైతి
మరయ నీ మానినీమణి మనశ్శుద్ధిఁ
బరికించి మీర లీ పరమసాధ్వికిని
వరునికళేబరవరమిచ్చి పనుపుఁ
డనుచును కపులంద ఱాడినమాట
విని రామచంద్రుఁ డా వెలఁదిని జూచి
నీ మనశ్శుద్ధికి నెలఁత సంతోష
కాముఁడనైతి నీ కాంతుదేహంబుఁ
గొనిపొమ్ము నీవన్నఁ గువలయనేత్రి
వినయంబుగా రామవిభునకు మ్రొక్కి
దేవ! నీ సత్యంబు దేవ! నీ కరుణ
భావించి భావించి పరిశుద్ధనైతి
నీ పాదపద్మముల్ నేను దర్శించి
పాపంబులన్నియుఁబాయంగఁదట్టి
మరి నీలతోయదమధ్యసన్నిహిత
వరవిద్యుదాభనీవారశూక మనఁ
బిన్నగు బిలమునఁబీతవర్ణమున
నున్నతచ్ఛోభితాణుస్వరూపమున
కన్నమిన్నగు నా శిఖామధ్యమమునఁ
బన్నుగా వసియంచుపరమాత్మ నీవె.
పరమేశ! సంకాశభరితచిత్కోశ!
గురుస్వప్రకాశ! నిర్గుణ శ్రీ రమేశ!
యని సన్నుతులు సేసి యర్థి దీపింప
వనిత! యా రామభూవరునకు మ్రొక్కి
పోయెద నయ్య యో భపాలచంద్ర!
నాయెడ దయ యుంచు నరనాథ!యనుచు
ముకుళితహస్తయై ముందఱనున్న
వికచాబ్జదళనేత్రి వీక్షించి విభుఁడు
తరుణి! నీ వింకొక్క తనువును గాంచి
పరమేశ్వరునిదయఁబతియును నీవుఁ
గలిసి వేడుక చిరకాలంబు విభుని
వెలయంగ వేడ్కతో విహరింతు వనిన
విని రాఘవునకు నా వెలఁది సాష్టాంగ
మొనరించి యెంతయు ముదితాత్మయగుచుఁ
బనిగొని పతికళేబరము రథమ్ము
పై నుంచి యెంతయుఁబవనవేగమున
నయమున నేఁగె నా రామ లంకకును
బ్రియగృహంబున కేఁగి పెంపారనపుడు
తన సుతులందఱుఁ దరలాయతాక్షి

పినతాతవద్దను బెంపు వహించి
చేరుఁడంచును బుద్ధి సెప్పి వేవేగ
వారక తమ యత్తవద్దకు నేఁగి
పదముల కొఱఁగి యా భామినిచేతఁ
బదఁపడి యానతి వడసి యా మామ
యనుమతిఁగైకొని యందఱుఁదన్ను
వినుతింపఁగా మఱి వెలయుసంపదలఁ
బతిపాదముల మీఁద భావంబు నిలిపి
పతితోడ నా చితిపైకిఁ దా నెక్కి
యతి సంభ్రమంబున నాత్మనాయకుని
మతిలోన నిలిపి సమ్మదముగా విభుని
కౌఁగిట నిగమోక్తకర్మపూర్వకము
గాఁగను శిఖి నిల్పి కాంత ధైర్యంబు
వదలక రామభూవరు నాత్మఁదలఁచి
పొదలి యా యింతి సమ్మోదంబు మీఱ
ననలముఖంబున నాత్మేశుతోడ
దనుజులచ్చెరువందఁ దన మేను వేల్చి
యనిమిష సిద్ధ గంధర్వాదులెల్ల
వినుతింపఁగాఁబోయె వెలఁది సురపురి
కంత నా దశకంఠుఁడధికరోషమున
.....
547-8
నా సత్యవచనంబు లతఁడు వల్కంగ
నా సమయంబున నర్కుండు గ్రుంకె.
నా రాత్రి వానరు లధికమోదమున
నారయ వర్తింప నబ్జబాంధవుఁడు
ననిలోన రఘురాము నధికవైచిత్రిఁ
గనుఁగొందు నేనని కడుసంభ్రమమునఁ
జనుదెంచె ననఁబూర్వశైలాగ్ర మెక్కెఁ.
దన కిరణంబు లంతట నిండి పర్వ
నంత నక్కడ.....
.....
550-21
.....
కొనిరండు సేనల గూర్చుఁడీరనుచుఁ
బలికి వారలఁబంచెఁబంక్తికంధరుఁడు
సలలితంబగు కపిసైన్యంబుమీఁద
నంత నచ్చటఁబాసి యతికోపుఁడగుచుఁ
బంతంబుతో నాతపత్రముల్ వేయి
మూఁగి పట్టఁగ దైత్యముఖ్యులు వెంట
నేఁగుదేరఁగ రౌద్ర మేపు దీపింపఁ
జని యొక్క మహనీయశైలంబుకరణి
నొనర గోపురమెక్కి యొగిఁజూచుచుండఁ
బన్నుగా ధవళాతపత్రముల్ వట్ట
నున్నతగతి యొప్ప నొప్పుచునున్న
దానవుదెసఁజూచి తగ నంతలోన
జానకీపతి విభీషణుదిక్కు చూచి
కనుఁగొను మీ యన్న ఘనశౌర్యధనుఁడు
ననిఁ దన పౌరుషంబంత నిప్పుడును
మనకుఁజూపెద నని మఱిగోపురంబు
కొన వాఁడె తఱచైన గొడగులతోడ
వీనిగర్వంబెల్ల విదళింతు నిపుడు
మానక యీ దివ్యమార్గణంబునను
అని బాణ మరిఁబోసి యర్థి వేగమున
మనుజేశ్వరుండేయ మహనీయశరము
దనుజేశు ఛత్రముల్ తత్క్షణమాత్రఁ

దునిమి క్రమ్మఱఁదన తూణీరమునకు
నేతెంచి వచ్చిన నెల్లవానరులు
నా తెఱంగంతయు నతిసమ్మదమునఁ
గనుఁగొని తమలోనఁగడుఁజోద్యమంది
వినుతించి రమ్మహావీరు రాఘవుని
దశకంధరుండు ఛత్రములు శ్రీరామ
విశిఖంబుచేఁద్రెవ్వ విస్మయంబంది
తలవాంచికొనియున్నతఱి ఛత్రధారు
లల రిత్తకామల నలరి వారపుడు
రామునిచే నీల్గు రావణుండనుచు
నా మహిషధ్వజుఁడనిచిన యట్టి
యమదూత లొగి గుదియలు కేలఁబట్టి
తమకింపుచున్న విధంబు పెంపార
నా రావణునిచుట్టు నట్లున్నయెడను
భూరికోపంబున బొమలు గీలించి
యా గోపురము డిగ్గి యసురవల్లభుఁడు
వేగంబు మిగులంగ వికృతాస్యుఁడగుచు
మున్నున్నయెడకు సమున్నతి వచ్చి
యున్నతసత్త్వుఁడై యున్నంతలోనఁ
దనమున్ను బనిచిన దానవేశ్వరుఁడు
.....
566-10
కాలనేమియు దశకంఠునిఁజూచి
చెలువుగా నొక మాట చెప్పెద వినుము
నా రాక్షసేంద్రుతో నా కాలనేమి
ధీరవాక్యంబులఁదెఱఁగొప్పఁబలికె.
మాయామృగాకృతి.....
.....
579-10
జానకితోఁగూడ జగములయందుఁ
గానఁగా నింకెట్లు గలదు నిన్‌బోలు
ననుజుండుగల్గునే యాజి శూరుండు
ఘననీతియుతుఁడుఁబ్రెగ్గఁడయు మిత్రుండు
579-11
నా తండ్రి చచ్చిన నా తండ్రి వీవు
నా తల్లి క్రియ నీవు నన్నుఁబ్రోచితివి.
నా విధి.....
.....
579-16
తన సుకృతంబును దన జీవనంబుఁ
దన తమ్మునకు నిచ్చుదైవంబుఁదలఁచు
580-4
ఎప్పుడు నా తోడ నెడ సేయకుందు
విప్పుడు పాఁడియే యెడఁబాయనన్ను
581-8
పద్మబాంధవవంశభవునిశ్రీపాద
పద్మంబులకు మ్రొక్కి పవననందనుఁడు
యుర్వీశ!.....
.....
581-24
విగతశల్యత నొంది వేదనల్ మాని
జగము లుత్సవమంద జలజారికరణిఁ
జనుదేరఁ గౌఁగిట.....
.....
583-21
భావించి యాతని పౌరుషంబునకు
వేవేగ మనమున వేడ్క చెలంగ
584-18

వనచరపతులు నవారితబలులు
ఘనమైన గిరులు వృక్షములు సేపట్టి
యనికి సన్నద్ధులై యార్చుచుఁబేర్చి
వినుతప్రతాపులై వెలయునత్తఱిని
దానవముఖపద్మతతులోలి మొగుడ
భానుఁడు పశ్చిమపాథోధిఁగ్రుంకె.
నంత నా వృత్తాంత.....
.....
593-2
యంతరంగంబున నాహవోద్యోగ
మంతకంతకు నెక్కుడై పర్వనపుడు
598-4
మీఱి వచ్చుటయు సౌమిత్రి దవ్వారి
వారక యదలించి వడి నిట్టులనియె.
రావణ! యేనురా రాముతమ్ముఁడను
నీ వింక బంటవై నిలువుము చాలు
నిగుడెడు నా శరనిర్ఘాతములను
బగులింతు నీ శిరఃపర్వతపటలి
ననిన రావణుఁడార్చి యపుడు లక్ష్మణునిఁ
గనుఁగొని పలికె నుత్కటకోపుఁడగుచు
సౌమిత్రి! నాతోడఁ జాలవు పోర
రామునివీర్యవారాశిలోఁతెఱుఁగఁ
గా నిటవచ్చితిగాక నీ వేల
పూనెదు? నాతోడఁబోర ధర్మంబె?
కన్నార రవిఁబట్టఁ గడఁగెడు రాహు
మిన్నక పట్టునే మిణుఁగురుఁబుర్వు
ననవుడుఁగోపించి యద్దశాననుని
తనువునఁదూరి భూతలమున నాట
ఘోరనారాచముల్ గురియ సౌమిత్రి
నా రావణాసురుండాత్మలో నతని
నింతయుఁగైకొన కేచి రావణుఁడు
భానుపై నడచు.....
599-3
డప్పుడంతయుఁగని యసురవల్లభుఁడు
నిప్పులు కన్నులు నెరయఁగోపించి
యమరేంద్రుఁగని పల్కె నమ్మేఘనాదుఁ
డమితబలోదగ్రుఁడతికాయుఁడాది
వీరవర్యులు రణవీథిలోఁగూలి
రీ రావణుండొక్కఁడే చిక్కెననుచు
నక్కటా! నీ విప్పు డాత్మలోఁదలఁచి
యిక్కడ నీ రాము నెక్కు మటంచుఁ
బురుహూత యరదంబుఁబుత్తెంచుటెట్లు?
మఱచితే నేఁడు నీ మదిలోన నన్ను?
నరసి చూచిన నిప్పుడయ్యెడి దేమి?
దురమున నీ రాముదోర్బలంబణఁచి
నీ మీఁది కేతెంచి నీ పుత్రమిత్ర
భామినీసహితంబు పట్టి బంధించి
దనుజులు మెచ్చ నా దర్పంబు చూపి
ఘనమైన నాకంబు గాలిఁదూలింతుఁ
దలపోయ నిప్పుడు తప్పితే యనుచుఁ
దలలెల్ల నూఁచి యెంతయు నౌడు గఱచి
హుమ్మని మ్రోయుచు నుడుగక చూడఁ
గ్రమ్మినభీతిమైఁగలఁగిరి సురలు
అప్పుడు నభమెల్ల.....
.....
599-5
తొలఁగఁద్రోయఁగ రాక తునియనిభీతి

బలువిడి యాకాశపథమెల్ల నిండె
599-6
.....
.....భయమును దోఁప
నప్పుడు పొడగని యసురవల్లభుఁడు
నిప్పులు కన్నుల నెఱసి రాలంగఁ
బురుహూతుఁడిదె తేరు పుత్తెంచెఁగాన
దురములో రాముని దోర్బలంబడఁచి
తన మీఁదఁ గడఁగెద దానఁదప్పేమి?
యనియని తలయూఁచి యా విల్లుగఱచె.
600-9
వాని నుక్కణఁచె నద్దానవేంద్రుండు
పూని తమోబాణమును బ్రయోగింపఁ
గటికిచీకటి గప్పె గాఢంబు గాఁగ
నటు రాఘవుండు సౌరాస్త్రంబు దొడిగి
గురిగొననేయ నక్షుద్రవేగమున
.....
608-7
శరపాతరవముల జ్యాఘోషములను
హరిహేషితంబుల నట్టహాసములఁ
గనలు నిష్ఠురబాణఘట్టనధ్వనుల
ఘననేమిరవములఁ గంఖాణములను
నదలించుసూతులయతులహుంకృతులఁ
జెదరనియన్యోన్యసింహనాదముల
నుదధులు.....
.....
608-19
పరగఁబ్రత్యాలీఢపాదుఁడై నిలిచి
మొరయంగఁగర్ణాంతముగ నారిఁదివియ
బలియుఁ డా రాము డాఁపలిహస్తమంత
వెలుపలిహస్తాన (వినఁగ)నిట్లనియె
ధనువంది యేను ముందఱ నడువంగ
మనుజేశుమఱుఁగుకు మగుడఁబోయెదవు
కుడువఁగట్టను దొడుకొనఁబూయఁగాక
యెడపక యని నిల్వ నెవ్వరితరము?
(?)దారాత్మసుత భోగతతిఁబొందునపుడు
నీ రాజ్యమై యుండు నీ రామునొద్ద
నన విని వలపలిహస్తంబు నవ్వి
వెనుకదీయుటగాదు వినుము నీ మాట
యసుర! నీ యమ్మున నతివేగ చంప
వసుధీశునకుఁజెప్పవలె నని యేను
జెవిఁజేరి విన్నవించెద నంచుఁదలఁచి
భువనరహస్యమై పోయితిఁ గాక
యని కేను వెఱతునే యద్భుతంబుగను
ననుఁజూడు మింతలోననె రామచంద్ర!
విడువిడు మనుచును విస్ఫులింగములు
కడువడిఁజెదర వేగమె లావు మెఱసి
యరుదరు దన.....
.....
609-13
మానుగా వేసవిమధ్యాహ్నకాల
భానుఁడై భుజబలప్రౌఢి దీపింపఁ
గనుఁగొని చీకట్లు కన్నులఁగవయఁ
బెనఁగొన్నభీతిమైఁ బిమ్మిరి గొనుచుఁ
బొలుపరి రాక్షసుల్ భుజబలంబెడలి
తలలు వీడఁగ నాయుధంబులు వైచి

దక్షత చెడి యోడి తద్దయుఁబఱవ
దక్షుఁడై రావణు.....
611-24
త్రుంచిన వెండియు దోర్బలంబొప్ప
నంచిత నుగ్రాస్త్రంబు లేయ శక్తి
612-22
భూదేవదేవుఁదపోధనశీలు
వైదికధర్మ ప్రవర్ధన శీలుఁ
బ్రమథాధిపతిపాదపంకజనిటలుఁ
గమలగర్భసమాను గాధేయుఁదలఁచి
తన ప్రతాపంబును.....
632-7
భామయు నీవును బైనమై రమ్ము
వామాక్షి జానకివాంఛ కటన్న
రమ్మని రాక్షసరాజు పిల్పింపఁ
గొమ్మలు పెక్కంద్రు గొల్చి యేతేరఁ
బెద్దముత్తైదువల్ పెంపుతో రాఁగ
వద్దిక సరమ దా వచ్చె నంతటను
రథమెక్కి యొకచోట రమణి గూర్చుండ
నధికసంతోషంబు నందె జానకియు
633-18
అని చెప్పుచును రాఁగ నా రాఘవునకు
ఘనతర భీషణాకారంబు తోడ
నేతెంచి దశకంఠుఁడెదుటఁదోచుటయు
భీతిల్లి యపుడు విభీషణు కనియె[1]
జలజజుండాదిగా సకలదేవతలు
పలుమాఱుఁ గొనియాడఁబంక్తికంధరునిఁ
దునిమితి ననిలోన దోర్బలశక్తి
నెనయ నా రావణుఁడేతెంచి యిచట
కదియుచు నా కన్నుఁగవ మ్రోలనిలిచె.
నిది చిత్రమేర్పడ నెఱిఁగింపు మనుఁడు
జననాథ! యా బ్రహ్మసంతతియందు
జనియించినట్టిదుర్జనుని రావణునిఁ
దెగటార్చి తటుగాన దేవ! యా హత్య
దగిలి యేతెంచి ముందటఁదోచె మీకుఁ
గడఁక నీ పాప మిక్కడఁబాపి వేగ
కడచిపోయినఁగాని కాదు గార్యంబు
అవనీశ! మీ యాత్మ నబ్జసంభవునిఁ
దవిలి తలంపుము తలఁచిన నతఁడు
నతిముదంబున వచ్చి యమరులుఁదాను
మతమెఱిఁగించెడు మనువంశతిలక!
యనవుడుఁ బుష్పకంబవనికి డించి
తన మదిలోపలఁదాత్పర్య మొప్ప
భూమీశుఁ డప్పు డంబుజభవు నెలమిఁ
గామించి తలఁప నక్కడి కేఁగుదెంచె
నఖిలదిక్పాలురు నఖిలదేవతలు
నఖిలసంయములును నందందకొలువఁ
బ్రేమ నట్లేతెంచి ప్రియపూర్వకముగ
రాముతో ననియె నా రాజీవభవుఁడు
దేవ! రాఘవ! యేమి తెఱఁగున నన్ను
రావించి తనవుడు రఘురామవిభుఁడు
తన మనంబునఁదోచు తత్ క్రమంబెల్ల
వినిపింప నాతఁడు విస్మయంబంది
దేవ[2]దైత్యుఁడు నాదు తేజంబునందు

1. మంచుగప్పినయట్లు మఱి కన్నుఁగవకు, నెంచంగమదిఁ దోచె నేమకోయిచట - జలజజుం....
2. యీతఁడు విప్రదేహంబు.

నీ వసుమతిఁబుట్టి యిన్నిపాపములు
నురుతరంబుగఁజేసి యుగ్రత మెఱసి
పరికింపఁ[1]బిదప నిష్పాపుఁడై పొలిసె.
ధరణిపై విప్రుండు దన కులక్రమము
లరసి తా నిలు[2]వక యన్యవర్తనము
లరయుచు నతులదోషాచరుండైన
గురుదూషకుండైనఁ గులశిక్షుఁడైన
నారయ గోబ్రహ్మహత్యాదిఘోర
దారుణకర్ముఁడై తనరువాఁడైన
వధకునర్హుఁడు కాఁడు వసుధపై నెన్ని
విధములనైనను వివరించిచూడ
నట్టి దుర్జనునకు నట్టి క్రూరునకు
నట్టి పాపాత్మున కాజ్ఞ యేమనిన
నతనికులంబున కంత్యంబు సేసి
పతి దన భూమిలోపల నుండనీక
తగ వెడలించుటే[3]ధర్మంబు సుమ్ము.
జగతీశ!యిపుడు విశ్రవసుపుత్త్రుండు
మోక్షంబుఁగోరి నీ ముందఱ నిలిచె.
మోక్షకామునిఁజేయు ముదము దీపింప
భావించి నీపేర భవునిఁబ్రతిష్ఠ
గావింపు మున్నీటికట్టపై నొప్ప
రమణమై నొక ముహూర్తములోన ననుచుఁ
గ్రమమొప్పఁదెలిపి యా కమలజుండరిగె.
నా వేళ రఘురాముఁ డాసన్నుఁడైన
పావని వీక్షించి పలికె నిట్లనుచు.
సన్నుతబలశౌర్య! సాహసధుర్య!
పన్నగాశనవేగ! పరమానురాగ!
మా కార్యమీడేర్చి మము నుద్ధరించి
మా కీర్తి నెగడించి మముఁబ్రోచి తీవు.
వినయవిక్రమధైర్యవిఖ్యాతులందు
నినుఁబోలరెవ్వరు నిఖిలలోకములఁ.
గావున నిపుడొక్క కార్యమీడేర్పు.
మా విధమెట్లన మది యెఱిఁగింతు.
నగచరాధీశ! యత్యంతవేగమున
నగణితఫలరాశి యగుకాశి డాసి
కరమొప్ప నొక్కలింగముఁగొనితెమ్ము
[4]పరగంగ నిన్నూటపదియోజనములు
గలదిచ్చటికి రెండుగడియలలోన
నిలువక చనుదెమ్ము నీ వాహవమున
ధరమీఁదఁ బడిన నా తమ్మునికొఱకు
నిరుమూఁడులక్షలు నిఱువదివేలుఁ
బదియోజనంబులఁబవనవేగమునఁ
గదలి మందులకొండ గ్రక్కనఁదెచ్చి
తిరుగ నెప్పటిచోటఁదిరముగా నునిచి
యరుగుదెంచితి వప్పు డరజాములోన.
నదిగాన నీ కిది యధికమే యనిన
ముదమున నుప్పొంగి మ్రొక్కి వీడ్కొనుచు
నరిగి యప్పుడు మహేంద్రాచలంబెక్కి
యురుతరశక్తిమై నుంకించి యెగసి
ఘనతరంబగు కాశికాపురి డాసి
యనఘతరంగిణి నా గంగఁగ్రుంకి
కాశికానిలయుని ఘను విశ్వనాథు
నీశు దయాలోలు హితపరిపాలుఁ
గని మ్రొక్కి నుతిసేసి కదలి యా ఘనుఁడు

1. పరిహరింపఁగలేక పాపియై. 2. పక. 3. దండంబు 4. పరగ నిన్నూటనల్వది.

ఘన బుద్ధినొక్క లింగమును గైకొనుచు
నధికవేగంబున నరుదెంచుచుండె.
బుధజనవినుతుఁ డా భూమీశుఁడపుడు
హనుమంతురాకకు నటచూచి చూచి
తనరంగ నిట ముహూర్తము చేరవచ్చె
చనుదేఁడదేమో రాక్షసుఁడెవ్వఁడైనఁ
జెనఁకిన జగడంబు సేయుచున్నాఁడొ?
ఏమి కార్యమొ యని యిచ్చఁజింతించి
యీ ముహూర్తము దప్పకిట లింగమొకటి
యెనయఁబ్రతిష్ఠింతు నిసుకచే ననుచు
జననాథుఁడపుడు సుస్థలమున కరిగి
కరమున నొక్కలింగము గాఁగ నిసుకఁ
గరమొప్పఁ జేసినఁ గంజాక్షి సీత
నందిఁగావించె నా నగజాధినాథు
ముందర నిసుకచే మొగి రామవిభుఁడు
నా యెడఁ బూజసేయ గడంగునంత
వాయువేగంబున వాయునందనుఁడు
నరుదెంచి రఘురామునడుగుల కెఱఁగి
ధరణీశుఁడుంచిన దర్పకారాతిఁ
గనుఁగొని ఖిన్నుఁడై కళవళంబంది
తనువు గంపింప గద్గదకంఠుఁడగుచు.
నంజనీసుతుఁడప్పు డనియె రామునకుఁ
గంజాప్తకులనాథ! కాశికి నన్నుఁ
బనిచినఁబనిపూని బ్రహ్మాదిసురలు
గనుఁగొన నచటిలింగమును దెచ్చితిని
ననుఁబంచి యిచ్చట నగజాధినాథు
నునుపంగ నీతియే యుర్వీశచంద్ర!
యనువొంద నేను దే నర్హుండఁగానొ?
మనమున నా మీఁద మక్కువలేదొ?
యనుడు రాముఁడు మందహాసంబు సేసి
హనుమంతుఁజూచి యిట్లనియె నా కరయఁ
దమ్ములలో నొక్కతమ్ముఁడ వీవు
నెమ్మితో నీ మీఁద నెయ్యంబు ఘనము
ఈ ముహూర్తముఁ దప్పనీనని శివునిఁ
గామించి యిసుకచేఁగావించి తేను
నంతలోనన నీవు నరుగుదెంచితివి.
సంతోషమయ్యె నీశర్వు నవ్వలికిఁ
దెమలించి నీ తెచ్చుదేవుని నిలుపు
మమరులు వొగడంగ ననిన వాయుజుఁడు
ముదమంది తన వాలమున నీశుఁజుట్టి
కదలించి కదలించి కదలింపలేక
మదిలోన శంకించి మఱియు నుంకించి
మెదలింపఁజాలక మిగులఁజింతించి
యక్కటా! మున్ను ద్రోణాచలంబేను
దక్కక యగలించి తనరఁదెచ్చితిని
భుజగకంకణుతోడ భూతాళితోడ
రజితాద్రి నెత్తిన రావణునకును
నెత్తంగ నలవిగా కెసగుసౌమిత్రి
నెత్తితి నింద్రాదులెల్లఁగీర్తింపఁ
దటుకున మేరుమందరములనైన
బొటవ్రేలఁజిమ్ముదు భూరిసత్త్వమున
నిది కడువ్రేగయ్యె నీ రీతి నాకుఁ
బదిలంబు దప్పెనో భానువంశజునిఁ
గినిసి యేఁ[1]దూఱఁబల్కినపాపమునను[2]
కనుఁగొన నిటుగాక కాశీశు నిటకుఁ

1. మాఱువల్కిన. 2. పాపముననొ.

జేకొని యేను దెచ్చిన [2]కతంబుననొ
కాకున్న నిది యేల ఘనమయ్యె?ననుచుఁ
బదిలంబుగాఁదన బలమెల్లఁగూర్చి
త్రిదశులు వెఱఁగందఁదివిరి వెండియును
నగచరేశ్వరుఁడు ధైర్యముతోడ నభవు
నగలించలేక బాహాసత్త్వ మెడలి
పటురక్తముల్ గ్రక్కి ప్రాణముల్ గలఁగి
యట మూర్ఛతోడ నయ్యవనిపైఁద్రెళ్లె.
నా సమయంబున నా రామవిభుఁడు
భాసురమృదుకరపద్మముల్ సాచి
హనుమంతు నెత్త నొయ్యన మూర్ఛదెలిసి
జననాథవరునకు సాష్టాంగ మెఱఁగి
జయ భూమిజాస్వాంతజలజషట్చరణ!
జయ ఘోరకుటిలరాక్షసచయహరణ!
జయ ఖండితోద్దండ శర్వకోదండ!
జయ శోషితాబ్ధిప్రచండోరుకాండ!
జయ రావణోన్నతశైలామరేంద్ర!
జయ భక్తహితపూర్ణసత్కృపాసాంద్ర!
జయ నిర్మలాత్మ! సజ్జనకల్పభూజ!
జయ పద్మబాంధవశతకోటితేజ!
నీ మహిమంబులు నేర్తురే? తెలియ
నా మహేశ్వరుఁడైన నమరేజ్యుఁడైన
నాగేంద్రుఁడైన నా నాకీంద్రుఁడైన
వాగీశుఁడైనను వసుధాతలేంద్ర!
యే నిన్ను నెఱుఁగంగ నెంతటివాఁడ
నే నిన్నుఁగొనియాడ నెంతటివాఁడ?
బేలనై మీరు నిల్పినయీశు నెఱుఁగ
క్రీ లీలఁ దెమలింప నెంచినయట్టి
నా తప్పు లోఁగొని నన్ను మన్నించి
యీ తఱి మీ యాజ్ఞ నేఁదెచ్చినట్టి
యీ యీశునకు వెరవెఱిఁగింపు మనుచుఁ
బాయనిభక్తితోఁ బ్రణుతించుచున్న
హనుమంతుఁజూచి యిట్లనియె రాఘవుఁడు
మనమున నీ వేల మఱిఁగెద విట్లు?
నీవు దెచ్చిన కాశినిలయు నిచ్చోట
పావని! నిలుపు మీ భవునకు మున్ను
ప్రీతిఁబూజ లొనర్తుఁబిదప నా యీశు
నాతతభక్తితో నర్చింతు సకల
భూజనంబులు నిట్లు పూజగావింతు
రా జాహ్నవీజలంబవనిలో జనము
తెచ్చి నీ తెచ్చినదేవున కర్థిఁ
జెచ్చెర నిట యభిషేకంబు సేయ
నతఁడొనర్చిన బ్రహ్మహత్యాదు లఘము
లతనిఁబొందవు కీర్తులలర సిద్ధించు
నతులితపుత్త్రపౌత్రాభివృద్ధియును
నతులభోగంబులు నమరంగఁగల్గు
నని పల్క హనుమంతుఁడతి ముదంబంది
మనమున సంతోషమగ్నుఁడై పొంగెఁ
బరమాత్ముఁడట యుమాపతిఁబ్రతిష్ఠించి
యురుభక్తిఁదగ షోడశోపచారములఁ
గరమొప్ప మునుమున్ను గాశికావాసుఁ
ధరణివంశ్యుఁడు సొంపుదనరారఁబూజ
గావించి పిదపఁదాఁగావించుశివుని
భావించి యర్చించెఁబరమహర్షమున
రమణఁబూవులవాన రఘురాముమీఁద
నమరులు గురియించి రగచరుల్ చెలఁగ

నంత విభీషణుం డధిపతి కనియె.
సంతోష ముప్పొంగ జగతీశ! యిప్పు
డీ కట్ట తెరువుగా నెవ్వరికైన
రాకుండఁజేయు మో రామ! లంకకును
నావుడు హర్షించి నలినాప్తకులుఁడు
నా విభీషణుఁజూచి యౌఁగాక యనుచు
నడరంగ నటగొన్ని యడుగులు మఱలి
నడుసేతుమీఁద నున్నతితోడ నిలిచి
కపులుగ్రముగ మున్ను కట్టినయట్టి
విపులబంధములెల్ల వీడెనో యనఁగఁ
దన సహోదరుచేతి ధనువందిపుచ్చి
కొని వేగమున ధనుష్కోటి గావించి
పరదారగమనంబు బ్రహ్మహత్యయును
గురుజనద్రోహంబు గోగణవధయు
సోదరీరతియును సురఁగ్రోలుటయును
వేదదూషణమును విత్తాపహృతియు
సుందరీచ్ఛేదంబుఁజోరసంగంబు
మందిరదహనంబు మాంసభక్షణము
మొదలైన పాతకంబులు సేసియైనఁ
గదిసి యిచ్చట నవగాహంబు సేయఁ
బురుషముఖ్యున కబ్బుఁబుణ్యసంఘంబు
నరుదార నాయువు నారోగ్య మెపుడుఁ
బరహితాచారసౌభాగ్యసంపదలుఁ
జిరకీర్తులును వేగ చేకూరు ననుచు
నా రాఘవేశ్వరుండపుడు పుష్పకము
నా రూఢగతి నెక్కి యధికమోదమున
నమరులు దీవింప నగచరుల్ వొగడ
నమరంగ నెప్పటియట్ల పుష్పకము
ఘనవేగమునఁజన గగనమార్గమున
మనుకులేశ్వరుఁడంత మహిపుత్రికనియె
హిమకరబింబాస్య!.....
.....
637-11
మతి పలాశనులచే మహిపాలసుతులు
మృతిఁబొందిరో కాక మీనాక్షి సీత
నడవనేరకయున్న నడవులలోన
నిడుములఁబడెదరో యెఱుఁగఁజొప్పడదు
లేకున్న వ్రతము.....
.....
సొదఁబేర్చి యగ్నిలోఁజొచ్చెద నంచు
మది నిశ్చయము సేసి మంత్రులకనియె
బరగ రాజ్యమునకుఁబట్టంబుగట్టుఁ
డిరవార శత్రుఘ్ను నిప్పుడు మీర
లే నగ్నిలోఁజొచ్చి.....
.....
638-8
.....
.....కలఁగి[1]యందఱును
రామలక్ష్మణులును రాజ్యంబు విడిచి
భూమిజఁదోడ్కొని పోయిన పిదప
భరతేశ! మీ పాదపద్మముల్ గొలిచి
యరలేక యుండితి మతిముదంబలర

1. రందఱును - అట గంధతరువుల నర్థిఁదెప్పించి - యట గంధ్రియలు సేసి యంతయు నపుడు, చుట్టుగుండములందు సొదలొప్పఁబేర్చి.

నిరవొందఁగా నేము నిపుడు మీ వెంట
నురుభక్తితో వత్తు మొండన్నఁజత్తు
మనవుడు భరతుండు ననుమతించుటయు
గొనకొని శత్రుఘ్ను గుండంబులందుఁ
దనరంగఁజందనతరులు దెప్పించి
యొనర గంధ్రలు సేసి యొప్పుగాఁబేర్చి
దానాదిసత్క్రియల్ దనరంగఁజేసి
మానుగాఁ దమసుతుల్ మగువలుఁగూడి
చుట్టుగుండములందు సొరిదిగాఁబేర్చి
పెట్టినయనలంబు పృథులమై మండ
మండలాధీశులు మఱి మూలబలము
రండు రండిటమీఁద రాఘవేశ్వరుని
భండారములఁగాచి ప్రజలఁబాలించు
చుండుఁ డయోధ్యలో నొండు గాకుండ[1]
నని కృతనిశ్చయులైన వారలను
గనుఁగొని భీతులై కలఁగి రందఱును
ఆ సమయంబున.....
.....
640-11
.....లేదాటి
నలిమీఱ యా పట్టణద్వారమునను
లంక కావలి యున్న లంకిణిఁజంపి
పంకజాప్తుఁడు గ్రుంకఁబట్టంబుఁజొచ్చి
వేడుకపురములో వివరించి వెదకి
యాడ నశోకవృక్షారామభూమి
తిలకించి తిలకించి తీవ్రవేదనల
నలిగి రాక్షస(సతు)ల్నలిఁజుట్టియున్న
వైదేహిఁగని.....
.....
640-13
నది తెచ్చియిచ్చిన నవనీతనూజ
బ్రదుకుటకును రఘుపతి సంతసిల్లి
విస్మయంబుగ లంక వేయేల యింక
భస్మంబు చేసెదఁబద్మాప్తతనయ
...చ్చిన జయముతో నడతుఁగాఁకనుచు
నిచ్చ రాఘవుఁడు నహీనవిక్రముఁడు
సకలశాఖామృగ.....
.....
641-21
.....
.....వేడ్కతోఁగదలె
నంత నక్కడ రాముఁ డా రాత్రి గడపి
సంతసంబున మునిచంద్రు వీడ్కొనుచు
నలరఁ బుష్పకమెక్కి యతికౌతుకమున
నెలమిమై సొంపుతో నేతెంచుచుండఁ
నెనయ రాఘవునకు.....
.....
643-12
అప్పుడు రఘువరుండతిముదంబలర
నొప్పుగాఁబవనజు నొయ్యనఁబిల్చి

1. (ఎ) అని భరతశత్రుఘ్ను లయ్యగ్ని సొరగ- మనముల నుద్యోగ మాచరింపఁగను. (బి) అని సోదరుఁడుఁ దాను నగ్నిఁజేరుటయు - వినువీథి మారుతి వీక్షించి యనియె, నిలునిలు భరతుండ నీ వగ్ని సొరకు - నలినదళాక్షుండు నలివచ్చు నెల్లి, అని పల్కి యనలంబు నరచేత నార్చి - ఘనభుజు భరతేశు కమలాప్తతేజుఁ, గనుఁగొని వినతుఁడై కరములు మొగిచి.

గుహుఁడున్నయెడకును గొమరొప్పఁబోయి
సహజవిక్రము నిట సరగఁదోడ్తెమ్ము
అనవుడుఁగపివరుం డతిహర్ష మెసగ
ఘనవాయుజవమునఁగదలె నా క్షణమె
647-20
అంబరమణిభూషణాదివస్తువులుఁ
బంబినరత్నప్రభాభూషణములు
జాంబవంతున కిచ్చె సమ్మదంబొదవ
నభిమత వేదియై.....
648-17
నందఱు భుజియించి యతిసంభ్రమమునఁ
బొందిరి యా రామభూపాలుఁడంతఁ
బొసఁగఁగర్పూరతాంబూలంబు లిచ్చి
వెస వారినందఱ విడిదుల కనిచి
వినయవిధేయుఁడై విలసిల్లుచున్న
హనుమంతుఁగౌఁగిట నర్థితోఁజేర్చి
పవనజ! నా మీఁద భక్తి పెంపునకు
వివిధ కార్యములు గావించితి పెక్కు
ఘనుఁడు నీ చేసిన కార్యంబునకును
నెనయఁ బ్రత్యుపకారమేఁజేయలేను
రమ్మని నగరికి రమణఁదోడ్కొనుచు
నమ్మహీసుతతోడ నరుగుదేరంగఁ
గౌసల్య కానందకరము పెంపొంద
భూసుత రామభూవరుఁడద్రిచరుఁడు
పన్నీట జలక మింపొందఁగా నాడి
సన్నంపువలువలు సవరించి వేడ్కఁ
దెలివిగాఁగస్తూరి తిలకంబు దీర్చి
సలలితరత్నభూషణములు దాల్చి
పరిమళంబులు మేన బాగుగా నలఁది
గరిమతోడుత నిత్యకర్మముల్ దీర్చి
కరమొప్ప నవరత్నగద్దియమీఁద
వెరవొప్పఁగూర్చున్న వేళఁగౌసల్య
పసమించుబంగారుపళ్లెరంబునను
రసరసాన్నంబులు రమణి వడ్డింప
నత్తఱి రఘురాముఁడనిలనందనునిఁ
బొత్తులఁగూర్చుండి భుజియింపు మనిన
మంతనంబునఁబొంగి మారుతాత్మజుఁడు
సంతసంబున రామచంద్రునకనియె.
ఓరామ! ముందు మీరొక కబలంబు
నారగించిన నేను నటమీఁద వత్తు
ననవుఁడు రఘురాముఁడట్ల గావింతు
ననుచు వాత్సల్యంబు నాత్మలో మెఱయ
నినకులాధీశ్వరుం.....
.....
649-6
అప్పుడు గంధాక్షతాదివస్తువులు
తెప్పించి యందఱఁ దెఱగొప్పఁజూచి
భరతునిఁబిలిపించి పార్థివేశ్వరుఁడు
పరగంగ యువరాజ్య పట్టంబుగట్టె.
సకలమంత్రులకును సకలభృత్యులకు
సకలబంధువులకు సకలాశ్రితులకు
నినకులోత్తముఁడిచ్చె.....
.....
మనుజేశ్వరుఁడు హనుమంతునిఁజూచి
ఘనముగాఁగొల్వుండఁగావలె నింకఁ
గొలువుకూటంబెల్లఁగొమరు దీపింపఁ

జెలువందఁగాఁజక్కసేయింపు మీవు
అనవుడు హనుమంతుఁ డా సుమంత్రుండు
గొనకొని పరిచారకులను రావించి
తీరుగా శోధించి తీర్థముల్ దెచ్చి
కావరమున.....గైకొనఁజేసి
కస్తూరిచందనకర్పూరములను
విస్తరిల్లఁగఁజల్లి విభవంబెలర్పఁ
గరము వేడుక రత్నకంబళ్లు దెచ్చి
పరువడితోఁగూడఁబఱచి వేవేగ
నవరత్న సింహాసనము నొప్పఁదెచ్చి
యవఘళంబుగ మధ్యమందిడి రొప్ప
రవికులతిలకుండు రామచంద్రుండు
నవధానమతి జలక మర్థితో నాడి
సన్నంపు పైఠాణిసేలువ గప్పి(ట్టి)
తిన్నఁగాఁగస్తూరి తిలకంబుఁదీర్చి
బొందుమల్లెలవిరుల్ పొసఁగంగ జుట్టి
నిందుబుర్సారుమాల్ నీటుగాఁజుట్టి
మేన శ్రీగంధంబు మేలిమి నలఁది
భానువంశజుఁడంతఁబటుసంభ్రమమున
దివ్యభూషణములు దృఢముగాఁబూని
దివ్యతరంబైన తేజంబుతోడ
జలజాక్షు లిరుగడఁ జామర లిడఁగ
వలనుగా సతులాలవట్టముల్ పట్టఁ
దలకొని తమ్ములు తనుఁజేరి యపుడు
సలలితంబుగ సితఛత్రముల్ పట్ట
నంగనల్ పాడ దేవాంగనల్ పొగడ
మంగళతూర్యముల్ మహినిండ మ్రోయ
సూటిగాఁబాఠకుల్ స్తుతియించుచుండఁ
బాటించి తన మూలబలములు గొల్వ
నవధానతత్పరుఁడై వాయుసుతుఁడు
కవగొని ముందట గైకొని నడవ
గురుఁడు వసిష్ఠుండు కుంభినీనాథుఁ
బరికించి దక్షిణభాగాన నమరఁ
జెలువంద మంత్రులు చేరి కొల్వఁగను
కొలువుకూటమునకుఁగొమరొప్ప వచ్చి
నవరత్న సింహాసనంబుపై నొప్ప
నవిరళద్యుతిరాముఁ డాసీనుఁడగుచు
సకలభృత్యామాత్య సహితుఁడై వేడ్క
నకలంకచిత్తుఁడై యట కొలువుండెఁ.
దెలివితో శచిఁగూడి దేవేంద్రుఁడున్న
చెలువున నవరత్న సింహాసనమున
వామభాగంబున వసుధాతనూజ
యా మెయి లక్ష్మణుండర్థితో నుండ
భరతశత్రుఘ్నులు పరమానురక్తి
గరిమఁబిఱుందను గపిరాజు ప్రీతి
సరవి నంగదుఁడును జాంబవంతుండు
నరయ విభీషణుండాదిగాఁగొల్వ
నఖిలసైన్యములలో నాదరంబెసఁగ
నఖిలదేశాధిపు లందఱు వచ్చి
చెలఁగి యా రాజులు సింధురంబులును
బొలుపొందునవరత్నభూషణంబులును
వెరవొప్ప నందఱు వేర్వేఱఁదెచ్చి
ధరణీశునకు నిచ్చి తాత్పర్య మొప్ప.
మనుకులపతిచేత మన్ననల్ వడసి
యనుపమస్థితిఁగొల్వ నంతటిలోన
ఘనుఁడగస్త్యుండు మార్కండేయ గార్గ్య

మునులాదిగాఁగలమునులతోఁగూడ
నజుఁడును దేవతల్ పదిదిక్పతులును
ద్రిజగత్సముల్లాస తేజులై కొల్వ
నేతెంచినను రాముఁడెదురుగా వచ్చి
భాతిగా బ్రహ్మకుఁ బ్రణమిల్లి లేచి
యుచితాసనంబున నొప్పుగా నునిచి
యుచితార్ఘ్యపాద్యంబు లొనరించి వేడ్క
గంధపుష్పాక్షతాగమ మొప్పఁజేసి
సంధిల్లుప్రియము లుత్సవతఁగావించి
క్షేమమే యనుచును జెన్నొంద నడుగ
క్షేమంబు నీవల్ల సిద్ధించె మాకుఁ
గడు నుగ్రుఁడగు దశకంఠు వధించి
పుడమి సంరక్షించు పుణ్యంబుగంటి
మని పెక్కు భంగుల ననిమిషుల్ ఋషులు
ఘనుని రామునిఁబొడఁగని కొల్వులోనఁ
బడవాళ్లు ఎలుఁగిచ్చి బ్రద్దలవారు
జడియ నోహో! యని సంగ(ద)డి మాన్ప
వినయవిధేయుఁడై విభుని సన్నిధిని
ననువుగా నున్నట్టి యవసరంబునను
అప్పుడు సౌమిత్రి ననురక్తితోడ.....
.....

649-12

విన్నవై తలవాంచి వెఱఁగంది మదుల
నున్నకళంకుల నొదుఁగుచు నుండ
చెఱనున్నసతిఁదెచ్చి చెలఁగుచు సభను
సరగున నున్నాఁడు జననాథుఁడనుచు
నని తోచుచుండె నా యవనీశుమదిని
అనరానిమాట నన్నాడి యా రావ
ణునిచేతఁజెఱఁజిక్కి యొదుఁగుచునుండి
.....
నేఁడు నీ సభలోన నిర్మలస్థితిని
బోఁడిగా నున్నది పూఁబోఁడి యనుచు
నవ్వెనో యిప్పుడు ననుఁజూచి యనుచు
నవ్వేళ సీత ఖిన్నాత్మయై యుండె.
నినకులంబునఁ(బుట్టి)యింతైన నీతి
మనమున లేక భూమండలంబేలి
నేఁడు భక్తునివలె నిలిచి సన్నిధిని
నోడక యున్నవాఁడొగి రామునొద్ద
నని నవ్వెనో యని యప్పు భరతుఁడు
మనమునఁగడు ననుమానింపుచుండె.
నాకుఁదమ్ముండైన నయమింత లేక
ప్రాకటరాజ్యవైభవమును గోరి
యుండి రామునియొద్ద నూనిన భక్తి
నిండినవాఁడునై నేఁడున్నవాఁడు
అని నవ్వెనో యని యపుడు శత్రుఘ్ను
మనమునఁదోఁచి యుమ్మలికమైనుండెఁ.
దన వారిమర్మముల్ దగ్గఱనుండి
మనుజేశునకుఁజెప్పి మహినిఁగూల్పించి
యతిభక్తుఁడై చేరి యవనీశునొద్ద
హితవరై యున్నాఁడు యీ విభీషణుఁడు
అని నవ్వెనో యని యతఁడు లజ్జించె.
ననయుఁడై రాముచే నన్నఁజంపించి
యన్న సత్కార్మిభార్యను రమింపుచును
వన్నెవాసియు వావివర్తనల్ మాని
సద్దుసేయక రామచంద్రభూవిభుని
వద్ద నున్నాఁడు యీ వనచరుఁడనుచు

నవ్వెనో యని యర్కనందనుఁడపుడు
నివ్వటిలెల్లడు భీతి నివ్వెఱఁగందె.
జనకునిఁజంపిన జననాథు నొద్ద
.....
నీ రీతి వారివారికిఁ దగినట్టి
ఘోరకళంకులుక్కునఁ దోఁచుచుండ
మొగములు వంచియు మొనసినభీతి
దిగులొందుచుండిరి తెలియనిమతుల
విన్ననైయున్న నిర్విణ్ణులఁ జూచి.
యన్నలినజు డప్పుడాత్మలో నెఱిఁగి
కంపంబు సిగ్గును గడుభీతిఁజింతఁ
దెంపుతో సభకెల్లఁదెలుపంగ వలసి
యింద్రచంద్రార్చితు నినవంశ్యు రామ
చంద్రునిసభలోన సౌమిత్రి నీవు
ఏ విధంబున హాస్యమేమియు లేదు
నీవేల హాస్యంబు నెఱిఁజేసి తనిన?
నప్పుడు రఘురాముఁడాగ్రహవ్యగ్ర
ముప్పొంగుచుండఁ దమ్మునిఁజూచిపలికె.
నిదియేమి? సౌమిత్రి! యెన్నఁడు నీకుఁ
బొదలినయట్టి దుర్బుద్ధులు లేవు
ఏ విచారము లేక యీ సభయందు
నీ విధి నవ్విన దెఱిఁగింపు మనుడుఁ
గరము భీతిలి కరకమలముల్ మొగిచి
వెఱచుచు రామభూవిభుని వీక్షించి
ధరణీశచంద్ర! నా తప్పు సవరించి
యరయ నా విన్నపం బాలించి వెనుక
మఱియు నీక్షింపుఁడన్మానింపవలదు
సరగున నని పల్కి చయ్యన బ్రహ్మ
కనువంద నప్పుడు నా లక్ష్మణుండు
ఘనభక్తి సాష్టాంగకం బొనరించి
దేవ! యీ కొల్వులోఁదేటగా నొందు
భావించి నవ్వినపాటిగా దేను
రామభూపాలుఁడరణ్యభూములకు
భూమిజతోఁగూడి పోవఁగాఁదలఁచి
జనకుని వాక్యము సేయంగఁబూని
వనముల కేఁగుచో వలనొప్పఁద్రోవ
గుహుని యాశ్రమభూమిఁగొమరొప్పఁజేరి
సహజమౌ నొక పూరిశయ్యపై నుండ
నయ్యెడ సంకల్ప మాత్మలోఁజేసి
చయ్యనఁబదునాల్గుసంవత్సరములు
నియమించి యాహారనిద్రలు మాని
ప్రియమునఁగాతు నన్నెనఁగొన్నభక్తిఁ
గమలాక్షు శ్రీరాముఁగాతు నన్వేడ్క
సమకట్టియుండంగఁజయ్యన వచ్చెఁ
దమముఁగప్పుచును నిద్రాదేవి యపుడు
నమరంగ నాకును నాసన్నయగుచుఁ
గన్నులఁదట్టగాఁ గాంత కిట్లంటి.
నెన్నఁగఁబదునాలుగేండ్లు మాయన్నఁ
గావఁగా నని బుద్ధి గావించినాఁడ
నీ వంక నిల్వ కింకేఁగు మటంచుఁ
బూని నిద్రాదేవిఁబొసఁగ నర్థించి
భానువంశజుఁగాతుఁబదునాలుగేండ్లు
దివమురాత్రియు నొక్క దివముగాఁగోరి
తవిలివ్రతంబేను దనరంగఁజేసి
యున్నాఁడ ననవుడు యుగ్మలి నిలిచి
పిన్ననాఁటనునుండి ప్రియమునఁగూడి

యున్న నన్‌బొమ్మన నుచితమే నీకు?
నెన్నాళ్లు గడువు నా కెద్ది సమయము?
వదలక యెన్నఁడు వత్తు నే ననినఁ
గదిసి దానికి నొక్క గడువు సేసితిని.
వనవాస సమయంబు వరుసతోఁదీర్చి
జనకజతో రామజననాథవరుఁడు
మగుడంగఁ బురిఁజేరి మహిఁబుణ్యజనులు
పొగడంగ నేలుచు భూపుత్రితోడఁ
బన్నినవేడ్క సభామంటపమునఁ
జెన్నొంద మణిమయసింహాసనమునఁ
గొలువున్నవేళ నా కొల్వులో రాము
వెలయంగ సేవ గావించుచునున్న
వేళ రమ్మని దాని వీడుకొల్పితిని.
తాళక గడువ దెంతయుఁదప్పకుండ
నది వచ్చి కన్నుల నావహించినను
మదిఁజోద్యమంది యిమ్మాడ్కి నవ్వితిని.
మెచ్చువచ్చినచోట మేదినీరమణు
లచ్చుగాఁగుఱుచసేయుట నీతి గాదు
అనుటయు బ్రహ్మయు నమరులు మునులు
మనుజేశుఁడగు రామమహిపతి భూమి
పతులును వనచరపతులును దనుజ
పతి విభీషణుఁడాదిపతులెల్ల మెచ్చి
తలలూఁచి సౌమిత్రిధైర్యంబుఁబొగడి
విలసిల్లఁగాఁ గొంతవెఱఁగున నుండ
నప్పుడు లక్ష్మణుండగ్రజుఁజూచి
చెప్పితి నవ్వు వచ్చిన విధంబెల్ల
నిది తప్ప నా మది నేమియు నెఱుఁగ
సదయాంతరంగ! నీ చరణంబులాన
యని బాష్పలోచనుఁడైన తనపాద
వనరుహంబులమీఁద వ్రాలినయట్టి
యనుజన్మునెత్తి ప్రేమను గౌఁగిలించి
కనుఁగవ హర్షాశ్రుకణములు దొరుగ
నన్న! నీ వింతకష్టము కోర్చి నన్నుఁ
గన్నట్టి తలిదండ్రిగతిని బ్రోచితివి
యిట్టి సద్గుణశాలి యిప్పుడు నిన్నుఁ
గట్టిఁడిమనసునఁ గడవ నాడితిని
అమరంగ నీ యట్టియనుజు జన్మాంత
రములందు నేను సంరక్షింపగలనె?
యనుచుఁ దమ్మునిఁబ్రియమ్మునఁ
గౌఁగిలించి
ఘనముఁగా దొరిగెడు కన్నీరు దుడిచి
ఘనరత్నభూషణ కనకాంబరములు
తనివారఁగా నిచ్చి తమ్ముని కనియె.
నడవులయందుఁ గష్టంబులచేత
బడలినా వింక నా పంపుఁగైకొనియుఁ
దమ్ముఁడ! వేగ యంతఃపురంబునకుఁ
బొమ్మనుటయు మ్రొక్కి పోయె సౌమిత్రి.
తనదురాకకును సంతతమును నాత్మ
నెనసినభక్తితో నెదురుచూచుచును
ఉన్నట్టి యూర్మిళ నూఱడఁబల్కి
మన్నించి వేడ్కఁబ్రేమను గౌఁగిలించి
యతులితసౌఖ్యవారాశిఁదేలించి
హితవుతో నుండె సౌమిత్రి యక్కడను.
అంత శ్రీరాముఁడౌదార్యతత్పరుఁడు
సంతసంబున నుండె సఖులును దాను
వనధిఘోషముఁబోలి వర్ణించుచుండ

మనుకులపతి హర్షమగ్నుఁడై యుండె.
సౌమిత్రిపైఁ గూర్మి సంపద నిల్పి
రామణీయకలీల రాముఁడున్నంత
నరుదుగా నవరత్నహారముల్ బ్రహ్మ
వరదుఁడై దేవాంగవస్త్రముల్ ప్రీతి
రామలక్ష్మణులకు రాగమింపొందఁ
బ్రేమమై నిచ్చి దీపింప నవ్వేళ
వనజగర్భునకును వాసవాదులకు
ననిమిషులకు వేడ్క నభినవంబొసగ
వినయమృదూక్తుల విలసిల్లఁజేసె.
నసఘుఁడు రఘురాముఁడటు వీడుకొలుప
సురవరుల్ గొలువంగ సురపతి బ్రహ్మ
కరమర్థి దీవించి కదలినపిదప
వందనప్రియపూర్వవచనంబు లొప్ప
నందంద ఋషులకు నానంద మెసగఁ
బరగెడి తేజంబు ప్రబలుచు వెలుఁగఁ
దిరముగా నొకలక్ష ధేనువు లొసఁగి
యఖిలగుణాన్వయుఁ డా రామవిభుఁడు
నిఖిలంబు నెఱుఁగంగ నటు వీడుకొల్ప
సంతోషచిత్తులై చని రంత మునులు.
నంత నా రఘురాముఁడతిగుణధాముఁ
డసమొప్ప నేఁబదియాఱుదేశముల
వసుమతీశ్వరులకు వరుస వేర్వేఱ
మధుపర్కములు నిచ్చి మహిపతి వారి
విధముల నందఱ వీడుకొల్పినను
బతిభక్తి వడసి భూపతులెల్లఁగదలి
యతిరయంబునఁ బోయి రందఱు వేడ్క
నమరు లొసంగిన యట్టి వస్త్రములు
కమలాప్తసుతున కంగదునకుఁబ్రీతి
వనచరపతులకు వాయుసూనునకు
నొనర విభీషణాఖ్యున కొప్ప నిచ్చి
నిర్మల కారుణ్య నిధి.....
.....
649-20
.....నందఱయాత్మలలోన
ననుమానములు వాసె నంతఁబుష్పకము
చనుదేర నిదియేమి? సరగునఁజెప్పు
మనిన రావణుఁ జంపి యా రాఘవుండు
దివిజులు వొగడంగ దివ్యతేజమున
దివిజులచెఱఁబాపి ధృతి విభీషణునిఁ
జంద్రార్కనభములు జలధులు ధరణి
యింద్రదిక్పతులున్న యెల్లకాలంబు
లంకకు విభునిఁగా లలితసత్కీర్తి
యంకించి పట్టంబు నలవడఁగట్టి
ప్రభుఁడు శ్రీరాముఁడు భానువంశజుఁడు
అభయహస్తంబిచ్చె నఖిలలోకులకు.
నా పరమాత్మకుఁడైన శ్రీరామ
భూపాలు నొద్దనె పోయి నీవుండు
మని కుబేరుఁడు నన్నుఁబనుప వచ్చితిని
జననాథ! యనవుడు సెలఁగి భూవిభుఁడు
అచ్చుగా ధనదునియర్థంబ వనుచుఁ
బుచ్చితిఁ గడఁక నిప్పుడు పుష్పకంబ
సచ్చరిత్రముతోడ సకలదేవతలు
నిచ్చలు నినుఁజూచి నీ సేవసేయ
నాది దేవతలకు నావాసమైన
నా దేవపురమున కా సమీపమున
నిమ్ముల నుండు నిన్నెప్పుడుఁదలఁతు

రమ్ము వేగంబప్డు రయమున నీవు
క్రమ్మఱ నిప్పుడు కరమర్థితోడఁ
బొమ్ము నీ వనవుడుఁబోయె బుష్పకము
నిర్మలకారుణ్య నిధి.....
.....
650-2
అంత విభీషణుఁ డా రాముఁజూచి
యెంతయు భక్తితో నిలఁజాఁగి మ్రొక్కి
దేవ! యిచ్చటనె మీ దివ్యశ్రీపాద
సేవ సేయుచు నుందుఁజనఁగ నేనొల్ల
మనుజేశ! నా మది మఱి నిల్వ దచట
యనవుడు రఘురాముఁడతని కిట్లనియె.
నరయఁగా మా స్వామి యగుచున్నయట్టి
శ్రీరంగధాము నిచ్చెద నీవు గొమ్ము
పోయి నీ వందు నెప్పుడు పూజసేయు
మాయందు భక్తియు మఱువకు మెపుడు
ననుచు శ్రీరంగనాయకు నిచ్చె వేడ్క.
ననలొత్త శ్రీరంగనాయకుఁగొనుచుఁ
జనియె లంకకు.....
.....
(రచనాంతరము)
చనక లంకకు విభీషణుఁడు రామునకు
ననియెను నపుడు కరాబ్జముల్ మొగిచి
జననాథ! నేను మీ చరణపద్మములు
ఘనభక్తిఁ గొల్చి యిక్కడ నుండకున్న
మఱచెడివారు రామావనీనాథ!
కఱకురక్కసులు నెక్కడనైన నున్న
ధర్మఘాతకుఁడైన దశకంఠునకును
గూర్మితమ్ముఁడ నని కొదవ లెంచకయ
శరణన్న మాత్రానఁజేకొని లంకఁ
జిరతర పట్టాభిషిక్తుఁ జేసితివి.
అదిగాన లంక కేనరుగంగ లేను
సదయాంతరంగ! నీ చరణంబులాన
యనవుడు విని రాముఁ డా విభీషణుని
ననువంద నా లింగనము సేసి పలికె.
నా మాఱుగా నీవు నయభక్తి మీఱఁ
దామసింపక రంగధాముని నీకు
నిచ్చెదఁగొంపోయి యెలమిఁబూజింపు
మచ్చపుభక్తితో నని యొసంగుటయు
నానంద మొదవంగ నా మందసంబు
శ్రీనివాసునితోడ శిరసునఁజేర్చి
జననాథునకు మ్రొక్కి సంతోష మొదవ
గొనకొన్న వేడ్కతోఁగొనిపోవ నపుడు
రాముఁడిట్లనియె నీ రంగనాయకుని
భూమిని డింపక పొమ్మనుటయును
విని పోవుచుండ నవ్వేళ దేవతలు
మనమునఁజింతించి మఱి లంకలోకిఁ
జేరినపిమ్మట శ్రీరంగధాముఁ
గోరి సేవింపంగఁ గూడదు మనకు
వారిధి దాఁటిపోవకనె వంచించి
చేరిక నుండంగఁ జేయంగవలయు
నని మనంబున సురలర్థితోఁదలఁచి
ఘనతరమూషకగమనుండు రాఁగ
గణపతిఁబ్రార్థించి గణనాథ! నీవు
ప్రణుతింపఁగా వటుభావంబుఁదాల్చి
దనుజునిచే రంగధాముని భూమి

ననువందఁబెట్టించి యరుగుదెమ్మనిన
వెరవొప్ప నుభయకావేరితీరమున
నరుగుచునుండంగ నట చేరఁబోయి
పొడచూప వేగిరమ్మున విభీషణుఁడు
కడు పుబ్బినను వటుగ్రామణిఁజూచి
యీ మందసంబు నీ వించుక సేపు
నోమికతోఁబట్టుకుండు మీ యనిన
నో విభీషణ! తడ వుండక రమ్ము
నీవు వచ్చినదాఁక నేను ధరింతుఁ
దడవు వోయిన నేను దాళనంతటను
జడియక యిప్పుడే చెప్పంగవలయు
ముమ్మాటు పిల్తునే ముదమొప్ప నిన్ను
రమ్మనినంతలో రాకుంటివేని?
గట్టిగా నేను నిక్కడమందసంబుఁ
బెట్టి పోవుదు నని బెదరించి యందె
పోవఁగా నేఁజలంబొదవ ముమ్మాఱు
కావలెనని వటుగ్రామణి పిలిచి
పిలిచి మందస మందుఁబెట్టి నవ్వుచును
బొలుపొందు వేడ్కతోఁబోయె నద్దివికి.

శమశాలి యా విభీషణుఁడు వేవేగ
క్రమమునఁ దన శౌచకర్మంబు దీర్చి
చనుదెంచి శ్రీరంగశాయిమందసము
ననువొంద నెత్తఁజాలక భీతి దనర
దీనచిత్తుండునై దేవాదిదేవు
మానసంబునను బ్రేమంబున నిల్పి
ప్రార్థించుచుండ నా పరమేశ్వరుండు
నర్థి విభీషణు కానతి యిచ్చె.
నిత్యనిత్యము నీవు నిచటికి వచ్చి
యత్యంతభక్తిఁ బూజలు సమర్పింపు
మని యానతిచ్చిన నర్థిఁబూజించి
చనియె లంకకు విభీషణుఁ.

802-2

రామునిచే రంగనాయకుఁ గొనుచుఁ
యామినీచరపాలుఁ డతిముదంబునను
గావేరి చంద్రపుష్కరిణీ తటమున
నా విమానము నుంచి యది రాకయున్నఁ
జనియె మ్రొక్కుచు విభీషణుఁడర్థిఁదన్ను

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠం ద్వారా ప్రచురింపబడిన గ్రంథములు

1.	తెలుగుమెఱుగులు	2008
2.	కావ్యమంజరి	2008
3.	అన్నమాచార్యచరిత్రపీఠిక	2008
4.	సింహావలోకనము	2009
5.	పూలవిందు	2010
6.	ప్రజ్ఞాప్రభాకరము–గురుపూజ	2011
7.	వేటూరిప్రభాకరశాస్త్రి వాఙ్మయసూచిక	2012
8.	కేయూరబాహుచరిత్ర	2012
9.	శ్రీ వేంకటేశ్వర స్తుతిరత్నమాల	2012
10.	వేటూరివారి పీఠికలు మొదటిభాగం	2012
11.	వేటూరివారి పీఠికలు రెండవభాగం	2012
12.	చాటుపద్యమణిమంజరి 1వ భాగము.	2013
13.	చాటుపద్యమణిమంజరి 2వ భాగము.	2013
14.	సుభద్రా కళ్యాణము	2013
15.	సుగ్రీవ విజయము.	2013
16.	బసవపురాణము	
(బసవోదాహరణమును అనుబంధంగా)		2013
17.	శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు.	2013
18.	శ్రీ వేంకటేశ్వర వచనములు.	2013
19.	ఆంధ్రకామందకము	2013
20.	శృంగారామరుకావ్యము	2013
21.	ప్రబంధరత్నావళి	2014
22.	ఉద్భటారాధ్యచరిత్ర	2014